TIGHT BINDING AND TEXT PROBLEM

UNIVERSAL
LIBRARY

OU_204464

UNIVERSAL
LIBRARY



OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T610 / ప్ర 74 A Accession No T3207

Author [illegible]

Title [illegible]

This book should be returned on or before the date last marked below.

అనుభవ

పశువైద్య చింతామణి

కర్తలు:

పశువైద్యాచార్య, ర

యేజెళ్ల శ్రీరాములు చౌ

ఇండియా గవర్నమెంటు ... లో ఎగ్జిబ్ ... లీ ఏ...

లైవ్‌స్టాక్ ... ముంబయి (ఛిర్లీ).

ఆంధ్రజాతీ ... వైద్య కళాశాల ప్రిన్సిపాల్.

సహదేవ ... వైద్య ఫార్మసీ ప్రొప్రయిటరు.

1945

ప్రకాశకులు:

ది మోడరన్ పబ్లిషర్స్, తెనాలి.

[కాపీరైట్] [వెల రు 10-0-0.

తృతీయ ముద్రణ

(*War Addition*)

లోనున్న లైను బ్లాకులను
తొలగించి తీసికొనరాదు.

తెనాలి లక్ష్మీ పవర్ ప్రెస్ నందు
ముద్రింప బడినది.

OPINIONS

Anubhava Pasuvydya Chintamani is a most welcome Telugu work on cattle, their diseases and treatment. The author is Dr. Yejella Sreeramulu Choudari, Founder and Veterinary Doctor-in charge of the Ayurveda Veterinary Hospital and School. He has published several other works in Telugu such as Pasuvydya Vastuguna Deepika, Pasu Netra Chikitsa, Pasu varana Chikitsa, etc. He has also promised to publishe Pasuvydya Sastra by Sahadeva and Aswavydya Sastra in Telugu The present work is a Practical treatise, illustrated, with exhaustive information on several important points generally not dealt with in books written in Indian languages The first chapter deals with maintenance of cattle, cattle-dealers, pastures and such other introductory matters The second chapter deals with important points of cattle in health and what the stock-owners and the doctors should observe in dealing with cattle The third chapter deals with the various breeds of cattle The fourth one deals anatomy and physiology—rare things in the books of this kind in the local languages but very important subjects which every stock owner should know. The fifth chapter deals with the normal condition of cattle and the deviation from this with a view to help the diagnosis. It also gives information as to the different forms and modes of administering medicines. The sixth chapter deals with the disease of blood and the seventh with obstetrics. The eighth chapter deals with the diseases of alemantary tract, liver, etc. The ninth deals with the various diseases of the nervous system. The tenth is devoted to diseases of respiratory system The eleventh deals with those of the head and the twelth with the diseases of eyes The thirteenth chapter deals with diseases of urinary system The fourteenth chapter is devoted to the Oedematus and other swellings of various parts or organs. The fifteenth chapter deals with the various growths, tumours and neoplasms The sixteenth chapter deals with the maintenance of milch cattle and the several diseases affecting them. In the course of this chapter, the milk, its several products, the milkmen and the vessels also receive attention Treatment of wounds is dealt with in the seventeenth chapter.

Feeding and rearing of calves receive attention in the eighteenth chapter. Their diseases also are dealt with in the same chapter. Diseases of throat, ears and teeth are dealt with in the ninteenth chapter. Diseases of locomotor system dislocations and fractures, are dealt with in the twentieth and twenty first chapters respectively Castration by Burdizzo and other methods is dealt with in the twenty-second chapter. Criminal poisoning, its diagnosis and treatment are also found in the same chapter. Skin diseases are dealt with in the twenty-third chapter. Reptiles including various poisonous snakes and insects and their bites are dealt with in the last and the twenty-fourth chapter

The author while dealing in all these aspects has adopted what is best both in the ancient Indian system and modern Allopethy, in his experience. He is himself an agriculturist, and has devoted much of his time, energy and attention to improving, treating and maintaining cattle He has also been training a number of rural veterinary practitioners in his veterinary School at Angalur. An addition of a glossary of several Telugu names of each drug would proved very useful as one and the same drug is known by different names in different parts of the country This book is a store house of useful veterinary knowledge and should therefore prove of great practical value to every Telugu knowing stock-owner, veterinary student and practitioner. This book further proves—if proof is ever required—that it is quite possible to write works in Indian vernaculars on modern scientific subjects, for the benefit of the vast number of people in this country. If this country should derive benefit from the modern veterinary science, a number of such books in the local vernaculars and workers of the type of Dr. Yejella Sreeramulu Chowdari should come up all over the country.

This book in Telugu deserves to find a place in every library, school, panchayat and co-operative society. We have great pleasure in recommending this also to every Telugu knowing Veterinary practitioner and student, to include it in his library.

(*Sd.*) M. S. SASTRY, G. B V. C.,
General Secretary,
All-India Veterinary Association.
who has been awarded a Gold Medal by the
Bombay Veterinary College
Golden Jubilee Celebration Committee
in appreciation of his services Newly elected
Treasurer, the A. I. V. A.

Visited to-day. Very much pleased to see Dr Sriramulu taking interest in the rendering veterinary aid He treats both medicinal and surgical cases of a minor nature I am glad to know from him the interest he takes in educating the ryots regarding the protective measure adopted by the Veterinary Department against the common contagious diseases. He has also shown me to day a few of his publications. He takes great pains to show a great zeal in his attempts to render service to dumb creation He deserves encouragement.

(Sd.) **C. V. RATNAM,**
Dt. Veterinary Officer, Bezwada.

Visited the Ayurvedic cattle hospital conducted by M.R.Ry. Yejella Sriramulu Garu. It is gratifying to note that he has treated 2917 cattle during the year. He takes great interest in cattle welfare and deserves every encouragement.

(Sd.) **K. B. NATESA IYAR,**
Ag Dpt Veterinary Officer, Bezwada.

To-day I have visited the Veterinary Dispensary conducted by M. R. Ry. Yejella Sriramulu Garu. It is the dispensary in which the treatment of cattle is done by Ayurvedic line in a very good and satisfactory manner. He has greatly improved his knowledge in Veterinary science and he is also training up students (about 16 in number) who have come to the institution from different parts. I am very glad to say that the institution has been registered by the Government and as a result of that more students have joined the institution. He is giving a satisfactory treatment in both medical and surgical cases. He has also got a good knowledge about contagious diseases of cattle.

(Sd.) **K. M. PERANNAM,**
Touring Veterinary Asst Surgeon, Gudivada.

We are very much pleased to visit the Ayurvedic Veternary Dispensary and college owned and run by Dr. Y. Sriramulu There are about 16 students in this college who are taught veterinary science on Ayurvedic lines. He is treating cases with great interest. He deserves encouragement,

(Sd.) **N. V. SUBBARAO,** G. M V. C.,
Veterinary Surgeon.

(Sd.) **S. SRINIVASA RAO,**
Municipal Veterinary Asst. Surgeon, Bezwada.

I have visited Ayurvedic Veterinary Dispensary, and am glad to note that it has improved by leaps and bounds in a very short time. I find him doing immense good work to dumb animals He has much improved the Ayurvedic Veterinary Science by contributing many books and deserves encouragement from all quarters.

(Sd.) R. VEERASWAMY NAIDU
Touring Veterinary Asst. Surgeon, Bezwada.

N. B.—Opinions of other eminent persons of high rank such as the Chief Secretary and other Ministers of the Madras Government the Congress Leaders, Rajahs, Provincial and Central M. L. As., District Board Presidents, and officials belonging to the Health, Revenue, Agriculture, and Education Departments, etc. are omitted here, for want of space. Many important resolutions to give full support to this System and treatment, were passed at several meetings, including the All India Kisan Sabha. Testimonials and certificates of genuine thankfullness for the good publications produced and their inestimable value in times of need, are received in an abundant measure Opulent land-lords and Zamindars showed their genuine love and sincerity of support, for the institution, by sending their candidates for training. Advices are even now given orally and through correspondence to many a difficult case. A monthly journal by name "Pasu Samrakshana" has been started and run for many a year, and did much service to Veterinary science, but unfortunately, it has now been stopped from publication, owing to lack of funds and financial backing

శాశ్వతోద్ధారకులు

శ్రీశ్రీశ్రీ శ్రీమంతు రాజా
యార్లగడ్డ శివరామప్రసాద్‌బహద్దర్
జమీందారుగారు, B. A., M. L. A.,
చల్లపల్లి



శ్రీయలవర్తి శ్రీరాములుచౌదరిగారు
ల్యాండు లార్డు,
యలవర్రు (తెనాలి తాలూకా)

శ్రీగుంటుపల్లి సూర్యనారాయణచౌదరిగారు
ల్యాండు లార్డు,
పెదగొట్టిపాడు (గుంటూరు జిల్లా)



డాక్టర్ యేజెళ్ల శ్రీరాములు
ఆయన తండ్రి రాఘవయ్యగారు

పశువైద్యగ్రంథమాల, తెనాలి.

శాశ్వతోద్ధారకులు

మ. రా. శ్రీ శ్రీమత్తు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దర్ జమీందారుగారు, M. L. A., చల్లపల్లి.

,, డాక్టర్ ఉప్పల సుందరరామయ్యచౌదరిగారు, M.B.B.S. బ్యాంకర్, తెనాలి.

,, యలవర్తి శ్రీరాములుచౌదరిగారు, ల్యాండులార్డు & బ్యాంకర్, తెనాలి.

,, గుంటుపల్లి సూర్యనారాయణచౌదరిగారు, ల్యాండులార్డు & బ్యాంకర్, పెదగొట్టిపాడు.

ఉద్ధారకులు

మ. రా. శ్రీ పిల్లుట్ల సీతారామశాస్త్రిగారు, ల్యాండులార్డు, తుంచెపరం.

,, గొట్టుముక్కల రామకృష్ణయ్యచౌదరిగారు, చింతాయపాలెం.

,, వేగేసిన కనకయ్య వెంకట సత్యనారాయణరాజుగారు, ప్రొప్రయిటర్, పాండువ్వ (ప. గోదావరి).

మహారాజపోషకులు

మ. రా. శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు, యడ్లపల్లి.

,, మన్నె సత్యనారాయణగారు, యడ్లపల్లి.

,, ఆలపర్తి సత్యనారాయణగారు, యడ్లపల్లి.

,, వేదాంతం లక్ష్మీనారాయణపంతులుగారు, బి. ఏ., బి. యల్., తెనాలి.

,, కొగంటి సోమయ్య, సన్నపనేని సోమయ్యగార్లు తెనాలి.

,, వేజెళ్ల రాఘవయ్యగారు, తెనాలి.

,, కొగంటి తాతయ్యగారు, మునిసిపల్ కాన్సిలర్—తెనాలి.

,, నిమ్మగడ్డ చంద్రశేఖరరావుగారు, దోసేపూడి.

,, గోవాడ రంగనాయుడుగారు, మాచవరం.

,, ఆచంట బుచ్చిరాయుడుగారు, ఆస్పినిట్ల.

,, పిడికిటి సీతారామయ్యగారు, గుండిమెడ.

,, కొగంటి సూర్యనారాయణగారు, క్రోపు.

,, దొన్నలగడ్డ పుల్లయ్యగారు, క్రోపు. [కొమ్మూరి కొళ్లు.

,, పశువైద్యాచార్య గుంటూరి వెంకట అప్పలనరసింహరాజుగారు,

మ. రా. శ్రీ మద్దూరి నాగిరెడ్డిగారు, బ్రాహ్మణకొట్కూరు.
,, వెనిగండ్ల రామకృష్ణయ్యగారు - దోనెకూడి.
,, మద్దాలి జగపతిరావు పంతులుగారు, మున్నంగి.
,, చోడవరపు వెంకటసుబ్బారావుపంతులుగారు, మున్నంగి.
,, పట్టవైద్యాచార్య జి. లక్ష్మణరెడ్డిగారు, బ్రాహ్మణకొట్కూరు.
,, పాలపుశ్ర వీరరాఘవచంద్రరావుగారు, కిరిపురం.
,, కొల్లిపర వెంకటసుబ్బయ్యగారు, వేనమ్రరు.
,, కోగంటి వెంకటసుబ్బయ్యగారు-తెనాలి.

రా జ పో ష కు లు.

ఘు. రా. శ్రీ డాక్టర్ సి. హెచ్. ముకుందరావుగారు, కోపల్లె.
,, కోగంటి శివయ్యగారు, తెనాలి.
,, కోగంటి తిరుపతయ్యగారు, తెనాలి.
,, రావి వెంకటయ్యగారు, తెనాలి.
,, రావి చినఅమ్మయ్యగారు, తెనాలి.
,, యర్రా వెంకటసుబ్బయ్యగారు, తెనాలి.
,, ఎరకరాజు కనకరాజుగారు, కొణితివాడ.
,, ఆదుర్తి పిచ్చయ్యగారు, యడ్లపల్లి.
,, ఆలపర్తి వెంకయ్యగారు, యడ్లపల్లి.
,, ఆలపర్తి నాగభూషణంగారు, యడ్లపల్లి.
,, ఆలపర్తి వెంకటరత్నంగారు, యడ్లపల్లి.
,, ముమ్మనూరి సుబ్బారాయుడుగారు, [illegible]
,, దాసరి లింగయ్యగారు, యడ్లపల్లి.
,, దాసరి సుబ్బయ్యగారు, యడ్లపల్లి.
,, ఆలపాటి నారాయణగారు, యడ్లపల్లి.
,, ఆలపర్తి వెంకట్రామయ్యగారు, యడ్లపల్లి.
,, గొట్టుముక్కల అబ్బయ్యగారు, మోటుపాడు.
,, కొరుమంచి బసవయ్యగారు, కం. కొండూరు.
,, కొరుమంచి వెంకటసుబ్బయ్యగారు, కం. కొండూరు.
,, గాదిరెడ్డి కృష్ణారెడ్డిగారు, దుగ్గిరాల.
,, పట్టవైద్యాచార్య వేజళ్ల వెంకటనరసయ్యగారు, వేజళ్ళవారిపాలెం.
,, వేజళ్ల వెంకటసుబ్బయ్యగారు, పల్లెకోన.

ము. రా. శ్రీ వేజళ్ళ వెంకటసుబ్బయ్యగారు, రుద్రవరం.
,, వేజళ్ళ వెంకట్రామయ్యగారు, రుద్రవరం.
,, ఎడ్ల సాంబయ్యగారు, చిలువూరు.
,, గడ్డిపాటి కోటయ్యగారు, ప్యాపర్రు.
,, బెల్లం రాఘవయ్యగారు, కేశవరప్పాడు.
,, కొమ్మారెడ్డి బాపయ్యగారు, పోతునూరు.
,, పరుచూరు బసవయ్య చౌదరిగారు, ల్యాంపులారు వడ్లమూడి.
,, మందలపు శంకరరావుగారు, నడిగడ్డపాలెం.
,, ఆస్నే వెంకటనారాయణగారు-చిలువూరు.
,, కోనేరు నృసింహారావుగారు-గొడవర్రు.
,, తలశిల నానుమయ్యగారు, నాగాయలంక.
,, వేమూరు వీరరాఘవయ్యగారు-నేలపాడు.
,, సకృతి ఆంజయ్యగారు, తెనాలి.

శ్రీ ముదునూరు గోపాలరాజుగారి ఎద్దులజత
వెలగదుర్రు — ప. గో. జిల్లా.

ప్రథమముద్రణ పీఠిక

శ్రీ ప్రొఫెసర్ : ఆచార్య : ఎన్. జి. రంగాగారు, ఎం. ఎల్. ఏ.,
(సెంట్రల్) ఢిల్లీ.

ఇంగ్లీషువారికి గుఱ్ఱములు, అరబ్బులకు ఒంటెలు యెంత ముఖ్యమో, మనదేశపు వ్యవసాయములకు పశువులంత ముఖ్యము. పశువులు లేనిచో నీలగిరిజిల్లా తూనూరు తాలూకా రైతులవలె ప్రజలే చిన్నగడ్డపారలతో భూమిని తవ్వికొంచి సాళ్లుగట్టి విత్తనములు వేయుట, మాగాని భూముల దమ్ముచేసి విత్తనములవేయు టాదిగాగల సకల మైన పశుకృత్యముల చేయవలసియుండురు. ప్రజలు మనుష్య కృత్యములు చేయుటకు బదులు పశుకృత్యముల నొనగ్పవలసివచ్చు చెంత యన్యాయమో, అనాగరికస్థితియో, గ్రహించుకొనుట సులభము. అట్టి అనాగరికస్థితినుండి హిందువుల బయల్వెడలదీసి వారికి సాంఘిక మానసిక వికాసమొనగ్చుట కవకాశమిచ్చినందువలనే హిందువులు పూర్వకాలమునుండియు పశువులన్న విశ్వాసపూర్వకమగు ప్రేమను జూపెట్టుచుండిరి.

మనుష్యులకు సర్వసాధారణముగా స్నేహభావముగా నుండదగు జంతువుల ప్రేమించుట పెంచుట వారిపండు సాంఘిక యలవాటులలో నొక్కటైయున్నది. అరబ్బులు గుఱ్ఱములన్న, ఫ్రెంచివారు ఇంగ్లీషువారు పిల్లులు, కుక్కలన్న, రాజులు జమీందారులు లేళ్ళు పిట్టలను, తుదకు మనబైరాగులు కొండ్రులను, ఎట్లుపెంచుచున్నారో! అటులనే మన రైతులు వారి స్త్రీలు ఆవుగూడల సాపటయందు, ఎద్దులను బోషించుటయందుతమ ప్రేమభావములను జూపెట్టుకొనుచున్నారు. ఆవు చిక్కినదన్న, ఎద్దు పడిలేచెబ్బతిన్నదన్న, గేద జబ్బుపడినదన్న, వ్యవసాయవేళ కొందని రైతు, వానిభార్య, తుదకు సుకాన్మకీయుండరు కొన్నిచోట్ల. ఆ చిన్ని కన్నులనుషినుము దూడలు, నూడిపెయ్యల, పడులుటకు మనసొప్పక, కొనుక్కొరాక, తవతవపడుచున్న పల్నాటి రాజ్యప్రధానమంత్రి కాబోలు శ్రీ ఉక్కుమ్నారాయణగారి "నాయకురాలు" పఠితరైతుయొక్క గృహిణీయందును మూర్తీభవించుచున్నది.

ధనికుడగు, ఆదర్శప్రాయుడగు, యోగ్యుడగురైతు ఏగ్రామమునందు చనిపోయినను వానికీర్తి పేరును బహుకాలము నిల్పుటకై మన ప్రజలిక్కడ దేశముల నలుప్రక్కల ఆంబోతెద్దులను వేయుచున్నారు. రైతుల యభిప్రాయమునందింకను పాఠశాలలు, దేవాలయములు బావులు సత్రములు కంటె తమ తమ గ్రామముల పశువుల క్షేమసంరక్షణము జాత్యాభివృద్ధియే పేరు నిల్పుటకు ముఖ్యమగు దాగులు. ఒక ఆబోతెద్దు చనిపోయినప్పుడు జరుగు యుత్సవము ప్రజలందరు ఆయాంబోతెద్దున కొసంగు హారతులు

ఆదినమున గ్రామమునందెల్లెడల వెల్వెడు విచారమును గాంచినవారెల్లరకు ప్రజాసామాన్యమునందు తెలిసి తెలియకయే పశువులపుష్టినిగూర్చి, వాని శుభమునుగూర్చి ఎంతటి యాతురత శ్రద్ధయున్నది గ్రాహ్యముకాగలదు. కాని మన దురదృష్టవశాత్తు యీ కాలపు విద్య నభ్యసించువారు, విద్యాధికులు, రైతులన్నవారికి ప్రియమగు జీవములన్న, వారికి సంపదల పాడిపంట నొసంగు పశువులన్న ఉదాసీనభావముతో నున్నారు. శ్రీ కృష్ణారావుగారి "సంక్రాంతి" నందలి "ధాన్యలక్ష్మి" సంక్రాంతి కొక్క మెరవు మెరసిపోయినది. శ్రీ రామిరెడ్డిగారి కృషీవలునిభార్య మాత్రము ఆధునిక కవీశ్వరుల సృష్టియందు కళకళలాడుచున్నది. కాని పోతన్నగారి రాజులవే గిక్కరించు ఆత్మ గౌరవము సంరక్షణచేసుకొను "మాలిపడు" నుమతిగారి స్వాతంత్ర్యప్రియుడను "వడి గల యెద్దుల గట్టుకొను" రైతునను సరియగు సృష్టి మన ప్రస్తుతపు భావకవీశ్వరుల కల్పనాప్రపంచమునందేలకో కానము. కవిత్వము కాతున్నను రైతుల క్షేమముకై, వారి పాడిపంటల వృద్ధికై, వారి గడపల పసిమికై, వారి స్త్రీల హృదయనికాసమునకై, ఉపయోగపడు ఈ పశువైద్యచింతామణిని శ్రీరాములుచౌదరిగారు యీ రూపముగా నిచ్చినందులకు సంతసము.

ఒకానొకప్పుడు ప్రజలు వెండి బంగారముల నాణెములకు బదులు ముద్రలు వేయబడిన పశువుల నే ధనముగా నుపయోగించుకొనుచుండెడివారు. ఇప్పటికిని ఆఫ్రికా యందలి కొన్నిజాతులవారు మొన్న మొన్నటివరకు భద్రాచలపు టానిగాగల యడవుల యందలి రైతులను మీకెంతధనమున్నది? యను ప్రశ్నకు మాకు నూరు, రెండునూరుల పశువు లున్నవను సమాధానము నిచ్చుచుండెడివారు. భూములు లోహములు ధనముగా పరిగణింపబడకముందే పశువులు ధనమై యుండెడివి.

ఇప్పుడు తదితర వస్తువులే ధనమను యభిప్రాయము. పశువులు ఎనుములు మేకలు భూమివలననే రైతులకు సర్వసంపదల నిచ్చునవి. భూమికి తగునట్లు ఎరువు నొసంగి దానిని శ్రద్ధగా సాగుచేయుచో యెటుల పంటల బొందలేమో అటులనే పశువుల సక్రమముగా మేపి సంరక్షణచేయుచో లాభము నొందజాలము. పైరులకు పట్టిన చీడపురుగుల నున్నభూమిని మున్నగువానితో చంపనిచో నెటుల పంట పండెదో అటులనే పశువులకు వచ్చు జబ్బులకు జాగ్రత్తగా మందువేయనిచో రైతులు నష్టము బొందుదురు. పశుధనమును కాపాడుట వృద్ధిచేయుట, రైతుల క్షేమమునకు ముఖ్యము. కాని మన ప్రజాప్రతినిధులు ప్రభుత్వము యిప్పటికి కూడ నిండుగా యీ విషయములను గ్రహించకపోవుటవలననే కాస్త్రీకముగా తయారుకాబడిన వ్యవసాయమున నుపయోగించు ఎద్దుల నిష్యగలుగు ఆముదెద్దులనుగాని, పాలను పెచ్చుగానిచ్చు ఆవుల నివ్వగలుగు ఆముదెద్దులనుగాని మన ప్రజల కందుబాటులో నుండుటకు ప్రయత్నముచేయుటలేదు.

మన పశువులకు పెద్దరోగము, దొమ్మ, గుడికి గాలివంటు తగిలి వ్యాధివర్ణగము అత్యలకొలది నష్టము కలుగుచున్నను పశువుల చికిత్సలను ఆధునము పరిశీలకార్యాకు సాక్ష్యరైనను ఏర్పరుచుటలేదు. పశువే మూలధనముగా కల్గిన యీ దేశమునందంతటి యత్నాద్ధ పశుసాంక్యశీవృద్ధిగిగూర్చియుండు టెంతయు విచారకరణీయము. ఈ చింతామణిని జదివినవారైనను యీ విషయమును గ్రహించి రైతులకు వారి పశువులకు క్షేమకర మూలగు మార్గముల వెదకుడుగాక !

ఈ గ్రంథమును చదివినవారికి పశువ్యాధులలో తేరుగు జాడ్యములలో వంగడు తొంబది తొమ్మిదిపాళ్ళు అంటువ్యాధులని మిష్యముగా తోచు విషయమూ. రెండవది అపాయకరమగు వ్యాధులు కల్గినను వాని లక్షణముల వెంటనే గ్రహించుట చాలా గుర్లభమని తెలియుచున్నది. అయినను ఈ గ్రంథము ద్వారా తెలియు మరొక్క విషయము జాగ్రత్తగానుండు రైతులకు స్థైర్యము గల్గించునదిగానున్నది. ఏ గొప్పవ్యాధికల్గినను, కలుగబోవుచున్నను, ముందు పశువులకు తీవ్రజ్వరము కలుగుచుండునును. జ్వరము తగులుటయే యాలస్యముగా ఈ గ్రంథమును బాగుగా చదివి యనుభవముతో సైక్యను బొందించుకొనిన రైతుల సాయముతో రోగలక్షణముల కనుగొని దానికి తగు చికిత్సల చేయుట సాధ్యమగును. ఈ మూడువిషయముల నింత సులభముగా తెల్పిశందులకే సోదరిగారు వందనీయులు.

గ్రంథకర్త పడిన శ్రమఫలము సఫలమయినను, పాఠకులు లాభము పొంద పలయునను, జబ్బుపడిన పశువులను తీసికొని పశువులవంకి మూలముగానుండుట పథ్యము ధర్మము. మన రైతులింకవరకు చాల యత్నాద్ధను తెలిపితిమ్మపను గూర్చెట్టుచున్నారు. ఈ మూడ్యాసమును రూపుమాపలయునను పథ్యతి విద్యాధిమమును యీగ్రంథమును చదివి సాధ్యమైనంతవరకు రైతులకు జాడ్యములనాపు సక్రమమగు మార్గముల జూపెట్టుటవసరము.

ఈ గ్రంథమునందు జెప్పబడిన మందులు హెచ్చుభాగము అనుభవముకొందిన రైతులకు తెలిసియున్నవే. ఆవన్నియు పథ్యతి బజారునందును దొరకు చొకయిన మందులు, కాన నిర్వ్యాధిపులు తప్పక యీ మందులను ప్రచారములోనికి ఆధికముగా తెచ్చి సాంఘికసేవను చేయుదురుగాక ! జిల్లాబోర్డులు తమతమ పాఠశాలలయందలి యుపాధ్యాయులందరిచేతను, యీ గ్రంథమును శ్రద్ధగా చదివించి రైతులకు సహాయము చేయించవలయునను. సానికసంఘ సభ్యత్వమునకై వేలకువేలు ఖర్చుపెట్టు రైతాంగపు నాయకులు తమ శ్రమను సార్థకమొనర్చుటకైనను యిట్టి గ్రంథమును పథిలయందు ప్రచారమునకు తెచ్చుట ధర్మము. తుదిమాట గ్రంథకర్త యీ పశువైద్యచింతామణిని ప్రకటించుటద్వారా సాంఘికసేవను అత్యద్భుతముగా చేయగలుగుచున్నారు.

ద్వితీయ ముద్రణ పీఠిక

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు బి. ఏ., సి. బి. ఇ.
ప్రసిడెంటు: మద్రాసు లేజిస్లేటివ్ కౌన్సిల్.

శ్రీయుత యడ్లపల్లి శ్రీరాములుచౌదరిగారు "అనుభవ పశువైద్యచింతామణి" యనుగ్రంథమును రచించి వైద్యసాధ్యమునుగా కేకొనక ఆంధ్రదేశములోని రయితు సముదాయమున కత్యంతసుగు మేలొనగూర్చిరి. కలకాలము ప్రేమపూరితమైన కృతజ్ఞతా పాశములతో రయితు వర్గమును గట్టివైచుకొనిరి. అనుభవము వలన సంపాదించిన జ్ఞానమును వారు కొంతకాలము వార్తాపత్రికల మూలమునను, ఇంతకు పూర్వమే వెలువడిన కొన్నిగ్రంథముల మూలమునను ప్రచురపరచిరి. పశువుచికిత్సయందు వీరికింత యభిరుచి కలదో రయితులకొజ్ఞానమును బోధించుటకును ఆంతే యుత్సాహము కలదనుటకు ఈగ్రంథరచన ప్రనరణములవలన గల్గిన శాశ్వతోపయోగమే తార్కాణము. గ్రంథము తెలుగు ప్రాశస్త్యము ఉపయోగము పరీక్షించినంతటనే విదితమగునుం.

అచ్చటచ్చట గ్రామపాములలోనుండిన పశువుచికిత్సలు పూర్వాచారము వలన కల్గిన శ్రద్ధ్యముచేత స్వకీయానుభవ విజ్ఞానము లోకమునుపయోగ క్షేమము రూపమున శాశ్వత మొనర్పక ఆత్మసంటుబోవుటమే పరంపరాగతముగా నెంచి ఆర్షసంగ్రహణమే విజ్ఞానసంపాదనమునకు పర్యవసానమనితలచి, తద్విజ్ఞానమును గుప్తపుచి మరణింపుటచే, ఆనేకచికిత్సల యనుభవారంభము భగ్నతిథి యైమునకు మర్మగతమైపోయెనం. ఆట్టియనుభవమును గ్రంథస్థ మొనర్చుటకు వలయు భాషాపరిచయరాహిత్యము వలన కొంతజ్ఞానము నిరుపయోగమై శైథిల్యమును బొందెనం.

మనదేశమున పశుగణమెక్కువుగానిలచం. రయితులసంఖ్యయు చాలనిలచు. ఒక చికిత్సుడని స్వయముగ బోషింపగల పశుగణమును పెంచెడి పెద్దరయితుల సంఖ్యయే యెక్కువగానిలచు. ఆట్టివారు తమ పశువులను ధర్మచికిత్స చేయించుకొనగలవారలే గాని ద్రవ్యమొసంగి వైద్యునిపోషణమునకు దొడ్డవనువారరుదుం. విసర్జితమైన వెలలకు పశువులను కొనుటకు పెంచుకపడినట్లు కొన్నిరూకలిచ్చి వానికి చికిత్స చేయించుకొనుటకంకను రయితులు చక్కగా నలవాటుపడిలేదు, ఆదియునుగాక ప్రభుత్వమువారిచే నియమింపబడిన "వెటరినరీ" వైద్యులసంఖ్య మిక్కిలికొంచెముగా నుండుటచే వారి వలన నుపయోగము రయితుల కందరికిని అందుబాటులోలేదు. ఈన్నిచోటు లందును ఆట్టి వైద్యమునకు ప్రోత్సాహము కలుగకున్నది. "వెటరినరీ వైద్యము కేవలము హైందవ

పద్ధతికి విరోధమయినదనయు, అందువలన నిరుపయోగమయినదనియు, నసేతులకు భ్రమయింకను గలదు.

ఈ పరిస్థితులను చక్కబరచుటకు గాబోలు ఆంధ్రరయితు లెప్పుడుగా లాభపడు టకో యన శ్రీరాములుచౌదరిగారిని శ్రీరామచంద్రుడే రచనకు బ్రోత్సాహపరచెను. ఈగ్రంథమయొక్క యుపయోగము త్వరలో నాంధ్రదేశమునకు ఆంధ్రగయితునకు వ్యక్తపడునటుల నిస్సందేహము. ఇయ్యది ప్రతిరయితువద్ద నుండతగినది. ప్రతిగ్రామ పాఠశాల పుస్తక భాండాగారములలోనుండి సైనిక సంఘములు రయితుసంఘమునకు దోడ్పడుట యవసరము. ప్రతిగ్రామోద్యోగి కార్యస్థానమునందు చౌదరిగారి గ్రంథము నుంచి రయితులు కోరినప్పుడు చదువుకొనుట కనువేర్పరచినచో ప్రభుత్వమువారును రయితులు కృతజ్ఞతకు పాత్రులయ్యెదరు.

ప్రతి ధర్మాయుర్వేద వైద్యశాలకును సైనిక సంఘము లీగ్రంథములను సరఫరా చేయుట యుచితము. చౌదరిగారి ప్రయత్నమునకు ఫలము రయితులందరకు ఈగ్రంథము అందుబాటులో నుండుటయే. వారీగ్రంథములుగల గ్రామగ్రంథాలయములు రయితులకు మటింతయుపయోగకారులుగ నుండగలవు.

శ్రీయుత శ్రీరాములుచౌదరిగారికి ఆయురారోగ్యములను దైవము ప్రసాదించి, యింక నిట్టి యనుభవ చికిత్సా గ్రంథములను రచించుటకు ధీసంపదలను గల్గించి దీవించు గాత.

గ్రంథాలయాల కల్పతరువు

పాతని కొత్తని, అన్నిరకములు మంచి గ్రంథాలు, పత్రికల పాతసంచికలు, గ్రంథాలయాల కుపకరించు రిజిస్టర్లు వగైరా కావాలంటే—

గ్రంథాలయ పుస్తకశాల,

పటమట (వయా) బెజవాడ చిరునామాకు వ్రాయండి.

బ్రాంచి : తెనాలి

—• మాపద్ద దొరకు ముఖ్యగ్రంథములు •—

1. బ్రిటిష్ మహాయుగము
2. వైజ్ఞానికలఘువు
3. సఫలత
4. ఆనాస్థప పశువైద్యచింతామణి మున్నగు పశువైద్యగ్రంథములు
5. గోశ్రేటి జోగరాజుగారి వ్యవసాయ శాస్త్రగ్రంథములు
6. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారి అన్ని ప్రచురణములు



ఆంధ్రజాతీయ పశువైద్యకళాశాల విద్యార్థిబృందము — తెనాలి.



శ్రీ గుంటుపల్లి సూర్యనారాయణగారి నద్దా ఎడ్లజత
పెదగొట్టిపాడు, గుంటూరు జిల్లా.



శ్రీ కన్నెగంటి జగ్గయ్యగారి ఆవు.
నాలుగు దూడలను ఒకేపర్యాయము పెట్టినది. అయితానగరం గుం.జి.

తొలిపలుకు

శ్రీ యేటెళ్ళ శ్రీరాములవారిగారు కైతుబిడ్డ వ్యవసాయము పశుసంరక్షణలకు వాక్కుదారుడు. భారతావనిని పోషించుకర్షకవర్గమునకు ఆలంబనప్రాయుడు. ఈయన అనుభవ పశువైద్య చింతామణి రచించడమంటే నిజముగా తన జన్మధర్మాన్ని నెరవేర్చడమే. జీవితాన్ని సుకృత పరచుకోడమే.

ఇది యమూల్యగ్రంథము. పశువుల విషయములో ఇది చింతామణిగా నుపచరించవలెనని శ్రీరాములుగారు చేసికొనిన సంకల్పము పూర్ణముగా నెరవేర్చడానికి వారి రచనలలో బాగా పాటుపడినారు. విషయమొక్కటిహాఁడా పదలకుండా చేర్చడానికి పరిశ్రమ చేసినారు. ప్రాచీన పశుసంరక్షణతో నారంభించి లోకములోని ముఖ్యప్రాంతాల పశుసంపదను వర్ణిస్తూ గ్రంథాన్ని ఇరువదిమూడు భాగాలుగా విభజించి సర్వప్రాచీనర్వాచీన విజ్ఞానాన్ని పుణివారంగా పూర్చి తెలుగు పల్లికి కానుకగా సమర్పించినారు.

ఆసేకపశుసంతతుల శరీరశాస్త్రం, శల్యశాస్త్రం, సిండోత్పత్తిక్రమం; ఆహారక్రమం, ఆరోగ్యనారోగ్యపరిస్థితులు, రోగముల నివారణ చికిత్సలు, చికిత్సాద్రవ్యాల పరికరాల వర్ణనలు మొదలయిన విషయాలేగాక పచ్చికబయళ్ళు, పాడిపరిశ్రమలు, తోళ్ళ పరిశ్రమ, నగరాలలో పాడిపశువుల్లో జరిగే అపచారాలు, సద్వ్యయాన్వయపు వైద్యలక్షణాలు వగైరా విషయాలెన్నిటినో నిరూపించినారు. గ్రంథాన్ని పశువైద్య విజ్ఞానసర్వస్వమని వర్ణించినా తప్పుగాదేమో.

పశువైద్యంలో సర్వోన్నతస్థానం ప్రథమస్థానం మాత్రమిస్తుంది. శ్రీరాములుగారి గారు ఆసదాచారాన్ని ఆలంబించినారు. రోగానికి చికిత్సచేయడానికంటే రోగం రాకుండా చూడడం వైద్యుని నిధియనేది వీరు చక్కగా స్పష్టపరిచినారు. ఇదిహిత శాస్త్ర గుణం. సుశ్రుతులు చరకులు ఆయుర్వేదం మొదలుగాగల శాస్త్రీయాలను విపులీకరించినారంటే ప్రజలు సరిగా ఆర్థంచేసుకొని నిత్యోపయోగంలోకి వచ్చి ఆరోగ్యం పెంచుకోడానికే యనేడము స్పష్టము. ఇది ప్రాచీన వైద్యములో ఇక్కడొక్కటి నిధానానికిమాత్రమే ఆధారమున్నదని వీరు పరిశోధించి నిరూపించినారు. ఆయుశాస్త్రాలలో ఇమిడిన జ్ఞానము విషయంలో వీరికపరిమితమైనట్టి భక్తి. ఇది యసూయ చేసినే వీరు ఆధునిక సహాదేవాంశకులు గాపడటం పొసగింది.

ఆయితే వీరిని అంధపరంపరా నిశ్వాసధోరణిగాదు. వారిమాటలలోనే వారి యభిప్రాయము చెప్పడమయింది. "ఆంగ్లము వైద్యులు తమ శాస్త్రమే ప్రపంచములో నున్నశాస్త్రములకంటె మించినదని ఏవో నిరర్థముగ గుంపు పాడుటకు ప్రయత్నింతురు. ఇట్టి యభిమానము లొంతవరకుండవలసినదేగాని మంచిచెడ్డల నాలోచింపకే తాబట్టిన కుందేటికి మూడు కొమ్ములయనువారికి క్రొత్తనిషయములు బోధించుట చాలకష్టము".

తెలిసీ తెలియక వైద్యము చేసి లోకాన్ని మోసపుచ్చేవారి యెడల హీకిత్సల యీనే దన గ్రంథములో మాటిమాటికి కసుపిన్తూనేవుంటుంది. "ఘోరాతిఘోరమా పశువులకు పశు వైద్యులు తగినంత శాస్త్రజ్ఞానముకలిగి చాల అనుభవముతో చిత్సచేయబడుచున్నవి ... వైద్యమంతానాకే తెలియునను గర్వముతో తెలిసీ తెలియని మూఢులుబోలె చిరపరాధు. అట్లుచంపిన వీకేగాక వీకుటుంబమువారు గూడ నరహింసాపాతకము పట్టుకొందురు" చాటారీయన.

ఇతరవైద్య పద్ధతులను వినియోగించుకొనే విషయంలో వీరి ఉదారబుద్ధి యూ లున్నది. "ఇప్పటికాలపరిస్థితులనుబట్టి అన్నిరకముల వైద్య సారము గ్రహించి ఏయేయుప యోగకరముగా నుండునో దానినే స్వీకరించి" యని వీరి ముఖ్యప్రతిజ్ఞ. కాబట్టే వీరు తమగ్రంథములో సామాన్య పశువుల రోగములు చికిత్సలు నివారించడములోను పాడి పశువులలోగిచికిత్సల సందర్భములోను గుఱ్ఱాల రోగచికిత్సల సందర్భములోనూ వీరు ఆంగ్లేయవైద్యశాస్త్రములోని వివరాలన్నిటినీ కూడ ఇచ్చినారు. ద్రవ్య జ్ఞానము పన్ను గుణ విపరణ భాగంలోని వీరు ఆంగ్లేయవైద్యశాస్త్రాన్ని చేర్చి వర్ణించినారు. ఆపరేషన్ యాలను గురించి వ్రాయడంలో వీరు ఇతర దేశాలలో చేసిన పరిశోధనలు శస్త్రములు వివరించుటకు వెనుదీయలేదు. చిషత్రోత్రాన్ని గురించి వ్రాస్తూ 1903 వ సంవత్సరంలో క్వీన్స్‌లాండులో కలిగిన యుస్టాలను వ్రాసి నాలుగు యొక్క- యుదాహరణగా ఇవ్వడ మవుతుంది. చిత్తాకర్షకమగు సుదామాణపు శైలిలో యివ్వబడినవిషయాలు. సరిగదే ఆవులను రంపంపట్టే పాలెర్ల్ పితికే ట్లు ప్రత్యక్షట. ఇటువంటి వాటిలో ప్రయోగిస్తు న్నారట! చేపని పశువులుగుండ చేయగలిగినట్లు వ్రాస్తున్నట!

రైతులకు వీరిచ్చిన సలహాలు 'అన్నీ ఎప్పుడు ముసురు నేనే. "సామాన్యముగా పశువులకు సంభవించు రోగములలో చాలా వరకు ఎదిక్కేయి లేకుండానే తగ్గిపోవును! అన్నారు. మానవవైద్యంలోకూడా ఇదే జరుగుతుంది. ఎంతోమంది చేసుకొని ఆసుపత్రులు చేరి కొద్దిరోగాలకు ముందులే పనిలేదు. వీరిచ్చిన ఔషధాలు శ్రీరామబంటి బాణానికి యొకరిద్దరేయుండురు.

"ఒక్కొక్క వ్యాధికి ఇన్ని చికిత్సలెందులకా యని ఆనుకూనపకుడామన్నాను. పల్లెగ్రామములలో అన్నిరకముల పస్తువులు అందుబాటులో నుండుట కష్టము. అందు చేత మీకే పస్తువు దొరకునో దానినే తెచ్చి చికిత్సచేయుడురుగాక" మన రైతు మిత్రునికి సన్నిహితంగా ఉండే పస్తువు నుపయోగించమని పోత్సహించేదానికంటే మనము చేయగలిగేది మేలులేదు.

"వైద్యులలో కొంతమంది అతిగర్వముగానుందురు. వారి యింటిదుట్టు తిరిగి నప్పటికి ఒక్కొక్కసమయములో రారు. ఇట్టివారితో వైద్యముచేయించుట పొర

బాలేగాకుండ ఆ రైతునపుగూడ మహాపాతకము చుట్టుకొనును." రైతుబిడ్డ వ్యాధ యంలోనుంచి వచ్చే యీమాటలు ఆన్ని ప్రభుత్వాల వైద్యులు గ్రహించవలసియుండును. వైద్యము విశ్వకర్తృకము. నిత్యసత్యము తావలము కాదగినది. భూతదయశేని వైద్యుని కి నిత్యతరాదని పీరు పలుమారు చాటినారు.

శాస్త్రసమ్మతమయిన పరిశోధన పశుచికిత్సకు ఆధారమని శ్రీరాములుగారు బహుస్పష్టంగా విశదీకరించినారు. మూఢాచారాలను నిర్దాక్షిణ్యంగా ఖండించివైచి నారు. పెద్దరోగమునుగురించి వ్రాస్తూ "ఈ వ్యాధికి గ్రామజాతరలుచేసి జంతువులను బలులనిచ్చుచున్నారనిన ఆశ్చర్యకరమే మారితిపేద" న్నారొకచోట.

రోగనిదానము, మోతాదులు, వగైరాలను గురించి వీరు వ్రాసిన విషయాలు చదివితే సంశోధనబుద్ధి వీరికంత గట్టిగా ఉందో స్పష్టపడుతుంది.

తన్నుగురించి తాను ఏమివ్రాసుకున్నారో చూడండి.

"నా ఇరువది సంవత్సరాల యిటునుంచి ఈ వైద్యములో ప్రత్యేకమున్నది. ఈ వైద్యపరిశోధనలోరము కొన్నివేల పుపాయలు ఖర్చుపెట్టి యెన్నో గ్రంథములు పరిశీలించి తరచు ఉపయోగపడుచున్నప్పటికీ ఇంకా చాలా అనుభవం కావలెనేమోయని అప్పుడప్పుడు సందేహపడుట తటస్థించుచున్నది."

ఇంత వినీతత్వము కలిగిన శ్రీరాములుగారి వైద్యంలో లోపాలు నిత్యసత్యము పట్టి దిశోపయోగార్థము ఆయిన ఈ ఆయుర్వేద పశువైద్యశాస్త్రమును గ్రామాలలోనున్న ఆంధ్ర భూమిని సొప్పు యుద్ధస్తమవలెను. ఈ యుగపురుషుడెయిన యీ వైద్యరాజుకు విశ్వ నిజానమూలమగు నా శ్వేశక్తి మహాప్రసాదము ఎల్లకాలము సంప్రాప్తమగుగాక.

ఈ గ్రంథములో కొన్ని ఘట్టాలు చెదలవలె నశ్రద్ధలై దగుపడకొడానికి ఆస్కారమున్నది. శ్రీరాములుగారి పాండిత్యమేగాక హృదయము కూడా ఆట్టి ఘట్టాలలో పరిస్ఫుటమవుతూవుంటుంది. వారికి పట్టి వైద్యవృష్టిగాక జ్ఞానోదయము సంఘాభ్యుదయ దృష్టియనడం సమంజసమవుతుంటుంది.

మన భారతదేశములో అతిప్రాచీనకాలమునుంచి పరిఢిల్లి శాస్త్రగౌరవమును నిలబెట్టుము నూతన పరిశోధనల ఫలములను తిరస్కారపుకి సత్యాన్వేషణదృష్టితో స్వీకరించు శ్రీరాములు వంటిబోటి నిపుణులు మనకేలము రక్షను బయలుపరుచుగాకయని కోరుదు.

మద్రాసు
26—7—45

నిత్యసత్యాన్వేషి
గా. హరిసర్వోత్తమరావు ఎం. ఏ.,
ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులు.

విన్నపము

"గోవుమాలచ్చిమికి కోటిదణ్ణాలు
మనిసికైనాలేని మంచిపోకిట్లు"

భారతదేశము కృషీవలుల దేశము. వ్యవసాయమే భారతీయులకు ప్రాణాధారము. వ్యవసాయమునకు మూలము పశుసంతానము. పశుసంతానమెంతో వృద్ధిలోనున్న భారతదేశమంత పాడిగంటలతోడంది భాసిల్లును. భారతవర్షము ప్రపంచమునకు బాడియావు. భారతదేశమునకు యిష్టదేవతగోమాత. భారతీయులకున్న ధనము గోధనము. అందుచేతనే భారతీయులు గోవులను శ్రద్ధాభక్తులతో పాలింతురు. పూజింతురు. భారతీయులు గోపాలుర. కృష్ణభగవానుడు గోపాలుడు. గీతామృతమును గ్రోలు భారతీయులు గోసంరక్షణారము దీక్షవహించుట శుభావహము పరమధర్మము. సహదేవుడు పశుపాలనాదీక్షాదక్షుడు. పశువైద్య చికిత్సాప్రవీణుడు.

పశుపాలన యుగము మానవజాతి వికాసమునకు ప్రారంభము. ఆకాలమందు పశువులే భాగ్యము. పశువులే జీవనాధారము. పశువులున్నవారు భాగ్యవంతులు. పశువులులేనివారు గర్భదరిద్రులు. ఆకాలమందు గోదానమే దానములలో గొప్పదానము. పుణ్యకార్యములలో గొప్పపుణ్యకార్యము. ఆకాలమందు గోహత్య ఘోరరాక్షస కృత్యము. తుంభీసరకహేతువు. గోపాలనము గాయత్రీమంత్ర జపతుల్యమని వేదములు కీర్తించెను. ఉపనిషత్తులు బోధించెను. పురాణములు ప్రకటించెను. ఋషులుపాలించిరి. భూతదయ పురుషార్థసాధనము. అహింస పరమధర్మమని మతములు చాటెను. పృగత్వము నశించెను. మానవత్వము లేకొత్తెను.

కలియుగము ప్రారంభమాయెను. సూతవస్తుపుష్టి విలసిల్లెను. మానవవికాసము నకై గ్రొత్తగొత్తమార్గములు త్రొక్కబడెను. కృషివాణిజ్యాదులు ప్రబలెను. పాడిగంటలు పరిఢిల్లెను. యంత్రయుగము లవతరించెను. పశుపోషణము క్షీణించెను. జీవహింస జీవధర్మమాయెను.

ఆయ్యో! ఇంకేమి నెప్పుదును.! మనదేశదౌర్భాగ్యమనితి? జాతీయవికాసమునకు దోడ్పడిన పశుసంతతి, ఆర్థికోభ్యుదయమునకు సహాయపడిన పశుసంతతి, వ్యవసాయమునకు మూలాధారమైన పశుసంతతి, తుదకు ప్రాణాధారమైన పశుసంతతి క్షీణించి నశించు దినములు వచ్చెనుగదా? ఋషులు పూజించిన ధేనువులు కసాయివాని నిశితఖడ్గమునకు గుర్తికావలసి వచ్చెనుగదా? హరిహరా! శ్రీహరీ!! ఎక్కడనున్నావురా! కృష్ణా!!! గోపాలా!!! రాక్షసకృత్యముగా దలంచిన గోహత్య ఘోరపాపకహేతువుగ పరిగణించిన గోవధనేడు నిత్యకృత్యమాయెనుగా! కలికాలము!! వినాశకాలము!!!

మంచిమంచి గోవులు మంచిమంచి కోడెలు తరుణవయస్సులోనున్న మంచిమంచి పెయ్యలు విదేశీయ వధ్యశాసనములందు "ఆంభా" అని అడలుచున్నవి. ఎక్కడమాచిన పశుగోల! కడుపునిండ మేతలేదు. తిరుగుటకు తగిన స్థలములులేవు. నిలువనీడలేదు.

అబ్బుందావనారణ్యము లేమాయెనో! ఆ యాలమందలేమాయెనో! ఆ గోపాలులేమాయెనో! నేడు ఆరణ్యములన్నియు చేఁపబడుచున్నవి. బీళ్ళన్నియు సేద్యములగుచున్నవి. కాని ఆకఁతెములేదు. మనదారిద్ర్యమునకు దరిలేదు. కిరవులకు లెక్కలేదు. పెద్దలు చెప్పినమాట వ్యర్థమగునా? పశుగోలయున్నంతకాలము శిశువులగోలతప్పదు. శిశుగోలయున్న దేశము క్షీణించును. ఒకప్రక్క పశుగోల, మరొకప్రక్క శిశుగోల! ఇంక దేశమెట్లు బాగుపడును? బిడ్డలకు కమ్మనిపాలులేవు. కమ్మనిపెరుగులేదు. కమ్మని వెన్నలేదు. కమ్మనినేయిలేదు. ఇంకజాతి నిర్వీర్యముగాకెట్లుండును? రోగములేల వీడించకుండును? మృత్యుదేవత నృత్యమేలసేయదు? బిడ్డలకు పాలుకొవలసిన డబ్బాపాలు! నేయి కావలసిన క్రొవ్వుతో నిండిననేయి! పశుగోలలేని దేశమే, శిశుగోలదేశమే, స్వర్గతుల్యము. ఆదేశమందు లక్ష్మి తాండవమాడుచుండును. విజ్ఞానమువెల్లి విరియును. స్వాతంత్ర్యదేవత ప్రత్యక్షమగును. ఆజాతి భాగ్యభాగ్యము లనుభవించును. ఇందుకు తార్కాణము జర్మనీ, ఆస్ట్రేలియా, అమెరికా దేశములే.

కాబట్టి మనదేశము స్వర్గతుల్యముగనుండవలెనన్న, సుభిక్షముగ నుండవలెనన్న, పాడిపంటలతో నిండి తులతూగవలెనన్న, బహుసంరక్షణ గావింపవలయును. మంచి మంచి ఆబోతులను పెంచవలయును. అందుపలన పశుసంతానము వృద్ధియగును. బలము గల కోడెదూడలు, అందచందములుగల గిత్తలు, నేడు దొరకుటే కష్టము. కారణము మన ఆశ్రద్ధయే! అలక్ష్యమే! అజ్ఞానమే! పూర్వులు సుతవిధిగా మంచి శుభలక్షణములు గల ఆబోతులను ప్రతిగ్రామమునందును పరమభక్తిశ్రద్ధలతో పోషించెడివారు. ఇప్పుడాశ్రద్ధలేదు. ఆబోతులున్నను వానిని పోషింపక మీదు మిక్కిలి ఏగంగిరెద్దవానితో, ఏలంబాడీలతో, తిరుముదురు. అందుచేతనే మనకీగతిపట్టినది.

పశుపోషణకై ప్రభుత్వమువారు శ్రద్ధవహించుట పరమభగ్నము. పూర్వము చంద్రగుప్తుని రాజ్యములో ఆశోకచక్రవర్తి సామ్రాజ్యములో ప్రతి పల్లెయందును ప్రతి పట్టణమందును గోశాలలు పశుచికిత్సాలయములు నెలకొల్పబడెను. పశువుల మేతకై విశాలమైన బయళ్లుండెడివి. ఇది చరిత్ర ప్రసిద్ధమైన విషయము. ఇప్పుడిప్పుడే మన ప్రభుత్వమువారు కూడ నచ్చటచ్చట జంతువైద్యశాలలనెలకొల్పుచున్నారు. సంతోషము! ఏడులక్షలగ్రామములు గల భారతదేశములో ఏముఖ్యపట్టణములయందో పశువైద్యాలయములను స్థాపించిన ఏమిప్రయోజనమో కొంచె మూహింపుడు. ప్రభుత్వమువారింకను తగు శ్రద్ధవహించి విరివిగా పశువైద్యశాలలను స్థాపించవలసియుండును. ప్రభుత్వము మీద ఆధారపడియుండుటకంటె ప్రజలే స్వశక్తితో నిట్టి కార్యములను బూనుట సర్వవిధముల శ్రేయస్కరమని విన్నవించుచున్నాను. ఈ అనుభవ పశువైద్య చింతామణి, మా ఫార్మసీ మందులతోనే ప్రతి గ్రామమైతు స్వశక్తితోనే వైద్యముచేసికొనవచ్చునని నా అభిప్రాయము. ఇదివఱకు నేను వ్రాసిన గ్రంథములన్నా ఎంతో రైతుసేవ పశుసేవ జరిగినది. నేడు మరల ఈ చింతామణి నూతనరూపముదాల్చెను. మా ఆయుర్వేద పశువుల ఆస్పత్రి తరపున కొన్ని రోగములను మందులను పరిశోధించితిమి. నా దగ్గర తర్బీదైన విద్యార్థులవలనసైతసేమి, ఈ గ్రంథములుచూచి అనుభవము సంపా

దించిన రైతులవలనకాని లేనేమి మన పల్లెలలోనుండు అనుభవపశువైద్యులవలనకాని లేనేమి ఈ 18 సంవత్సరములలో పశువులకుకూడ శాస్త్రసమ్మతముగా వైద్యమున్నదాయనే విషయము ప్రజాభిప్రాయము ఎల్లెడల నిప్పటి పరిస్థితులలో చాటుచున్నది. గవర్నమెంటువారు పశువైద్యమునకు ఖర్చుపెట్టేడబ్బు ఈ సంస్థలకు యిచ్చి పనిచేయు చునండి. ఎంత ఉత్సాహముతో గ్రామపునర్నిర్మాణసేవచేయగలమో చెప్పగలము.

ప్రభుత్వము లక్షలు ఖర్చుపెట్టి చేయుకార్యము ప్రజలు స్వయముగా, సులభముగా, సకాలములో నిర్వర్తించుకొనగలరు. కొంచెము విచారించుడు. కోటి ఖర్చుపెట్టి దేవాలయములు కట్టించినదెవరు? తటాకములత్రవ్వించినదెవరు? ధర్మశాలలు నిర్మించినదెవరు? ప్రజలు! అమాయకులగు ప్రజలు!! ఈ కలియుగమందు సంఘశక్తియే! నిజమైన దైవభక్తి!! ప్రజాశక్తియే!!

కాబట్టి రైతుసోదరులారా! మా సాంఘిక శక్తిని మేల్కొల్పుడు. పశువైద్యాలయముల ప్రతిగ్రామములోన స్వతంత్రముగా స్థాపింపుడు. చీడపార్లు, గురక, రోగములతో వందలు వందలు మృతిసొందుచున్నను, యేమిచేయుటకు దోచకున్నది. సకాలములో చికిత్సచేయుటకు తగిన పశువైద్యులు లేరు. మంచి యుచిమందుమాకులు లేవు. ఇక దైవమునింద భారముచేయుదురు. ఆమ్మవారికి ముడుపులు కట్టుదురు. జాతర! పోలేరమ్మజాతర!! యని కొలుపులు కొలుచుదురు. వేలకవేలు గుప్పదురు. వందలకు పగడల జీవములను కొని పోషింతురు. ఆమ్మవారి సంబరమునకై గణాచారులు పూనుదురు. నిరపాయకరములైన నోరులేని గొఱ్ఱెలను మేకలను దున్నలను కోళ్ళను నిర్దయులై, కఠినాత్ములై, కలుషాత్ములై యమకింకరులవలె దాయన నరుకుదురు. రక్తపుటేరులు ప్రవహించును. గ్రామములు దుర్గంధభూయిష్టములగును. పశుజాడ్యములు పోయినను పోకున్నను కలరాజేసత తిరిగి ప్రత్యక్షమగును. ఇది వాస్తవము. ఇంతకంటె ఘోరరాక్షసకృత్యమేమున్నది? ప్రజలకున్న ఈ మహాధ్యయము! ఈ దురాచారము!! రూపుమాసిపోవుటకు తగిన జ్ఞానమును భగవంతుడు ప్రసాదించుగాక!

మా పశు వైద్య సంస్థలు

1928 వ సంవత్సరములో పశువైద్య చింతామణి 1929 వ సంవత్సరములో పశువైద్య పస్తుగుణదీపిక 1930 లో పశుక్షేత్ర చికిత్స, పశువ్రణచికిత్స 1932 లో పశు పరిశ్రమ, పశుసంరక్షణపత్రిక, 1933 లో అనుభవ పశువైద్య చింతామణి, 1934 నుంచి 1945 వరకు పశువైద్య కళాశాల, విద్యార్థుల క్రైయింగు, 1937 లో పశువైద్యమునకు సంబంధించిన 22 పశువైద్య గ్రంథములు 1938 లో ఆంధ్రజాతీయ పశువైద్య విద్యాపీఠము రిజిస్టరు చేయించుట, 1942 లో ఇండియా గవర్నమెంటువారు వారి ఎగ్రికల్చరల్ రీసర్చిలైబ్ స్టాకు కమిటీకి నన్ను ఆనరరీ మెంబరుగా నియమించుకొనుట, 1943 నుంచి నేటివరకు సహదేవ పశువైద్యఫార్మసీకి సంబంధించిన పశుపుల గుట్టముల మ్రుందులు తేయారుచేయుట మున్నగు పనులు జరిగినవి. చేయవలసిన పని

ఎంతో గలదు. మానవాయుర్వేదమునకు ఎంతోమంది సేవచేయుచున్నారుగాని ఆయుర్వేద పశువైద్యమునకు నేనొక్కడనే నా స్వశక్తితోనే తంటాలుపడుచున్నాను.

యింతియేగాక మాసంస్థలయందు ప్రత్యేకశ్రద్ధ తీసికొని మాకన్నివిధముల సాయపడుచున్న శ్రీ ఆచార్యులుగారు, కల్లూరి చంద్రమౌళి, సన్నపనేని వెంకట్రావుగార్లకు, ఈ చింతామణి ప్రింటింగసకు ఎక్కువ ప్రోత్సాహ పరచిన పట్టణవాస్తవ్యులగు శ్రీ కోగంటి తాతయ్య, యీ శివయ్య, యీ తిరుపతయ్య, ఆలపాటి వెంకట్రామయ్య గార్లకు, ఈ గ్రంథము సహాయముచేసిన తదితర మిత్రులకు మా సంస్థలను తెనాలి పట్టణముజేర్చినదిలగాయతు నేటివరకు ఆత్మోత్సాహముతో తగు శ్రద్ధతో జూచుచు చక్కని సలహాలనిచ్చుచు, ఈ గ్రంథముద్రణకు ప్రోత్సాహమిచ్చిన శ్రీ పాతూరి నాగభూషణం గారికి, ఈ గ్రంథముద్రణకు ఎక్కువ వినాశమిచ్చి ప్రోత్సహించిన శ్రీ యలవర్తి శ్రీరాములు, గుంటుపల్లి సూర్యనారాయణగార్లకు నాయనఃపూర్వకవందనము లర్పించుచున్నాను.

మూడవకూర్పు

పదిసంవత్సరములు అనుభవముమీది మరల తృతీయ ముద్రణ రచింప బూనితిని. ఈ యుద్ధపరిస్థితులలో సకాలమునకు కాగితము దొరకక పోవుటవలన చాలఆలస్యమైనది. ఇదివరకు వ్రాసిన గ్రంథములకంటె పశుసేవ, రైతుసేవఎన్నో రెట్లు చేయగలదని నాకమ్మిక. ఈ గ్రంథమునకు తోడ్పడిన గ్రంథకర్తలకు నానందనములు. బహుకార్య నిమగ్నులయ్యు తెమపీరిక నొసగిన శ్రీయుత గాడిచెర్ల హరిసర్వోత్తమరావు ఎం. ఏ., గారికి మిక్కిలి కృతజ్ఞుడను. ఎంతో ఓర్పుతో కష్టించి ఈ గ్రంథమును ముద్రింపించి, యిచ్చిన లక్ష్మీ ప్రెస్ ప్రొప్రయిటర్ ఈ గ్రంథములోనున్న ఫొటోలుచేసి యిచ్చిన శ్రీ గోలి శేషయ్య, డి. యం. ఇం. యఫ్., ఆర్టిస్టుగారికి నా వందనములు.

త్రోవసడుపువానికే కాలుజారునను న్యాయము ననుసరించి నా యీ గ్రంథములో నసేక పొరబాటులుండవచ్చును. నేనే పెద్దశాస్త్రవేత్తనని గర్వపడుటలేదు. నాశక్తి యున్నంతవఱకు నోరులేని పశువులకు సేవజేయ సంకల్పించుటే నా ప్రతిజ్ఞ.

ఆంధ్రరైతు సోదరులారా! ఈ చింతామణిని ఆదరింపుడు. దీని ప్రయోజనము బాగుగా లోకమునకు వెల్లడింపుడు. జీవకారుణ్యమును ప్రదర్శింపుడు. పశుసంరక్షణకు పూనుడు. పుణ్యాత్ములు కండు. ఇదియే నా తుది ప్రార్థన. భారతవర్షము భాగ్య భోగ్యములతో తులతూగునుగాక. తెరుగని పాడిపంటలతో వఱలుగాక.

ఇట్లు,

గ్రంథకర్త.

విషయసూచిక

ప్రథమ భాగము

	పుట
ప్రాచీన పశు సంరక్షణ.....	1
గోపూజ.....	2
మహమ్మదీయుల పశుసంరక్షణ	6
బుద్ధుని కాలపు సంరక్షణ	9
అశోక కృష్ణదేవరాయల పశుసంరక్షణ	11
సిక్కుల పశుసంరక్షణ	12
పార్శీవారి పశుసంరక్షణ	13
విదేశీయుల పశుసంరక్షణ	18
ప్రాచీన ఋషీశ్వరుల ధర్మసూత్రములు	21

రెండవ భాగము

ప్రాచీన భారత రైతు	24
పశుసంపద - సంవత్సరాదాయము	26
భారతదేశములోని పశుసంఖ్య	27
చెన్న రాజధాని పశువులు	28
ఆంధ్రరాష్ట్రములోని పశుసంపద	30

మూడవ భాగము

స్వస్థవృత్తము	31
ఆహారపానీయములు	32
పశుశాల - విధములు	37
కాలమున ననుసరించి పశుపోషణ	44

నాలుగవ భాగము

పశు గ్రాసము	45
పశువులబీళ్లు	53
పిండులను తయారుచేయుట:	62
గడ్డిజాతులు	65
కాడజాతులు	69

అయిదవ భాగము

పశు జాతులు	71
అమృతమహల్ జాతి	74
ఓంగోలుజాతి	81
కపిలిముక్ జాతి	85
తంజావూరు జాతి	86
కంగాయం జాతి	87
మధుర జాతి	89
గుంమూరు జాతి	91
సింధుజాతి	92
నాగపూర్ జాతి	94
పంజాబుజాతి	95
తార్ పార్కర్ జాతి	96
బొంబాయిజాతి	97
భగ్నారిజాతి	98
హాల్లీకర్ జాతి	99
దేవరకోటజాతి	100
ఆలంబాడి జాతి	100
బర్గూర్ జాతి	101
దోయాబీజాతి	102
కిల్లారిజాతి	103
కృష్ణవెల్లిజాతి	104
మేహవతిజాతి	105
డజ్జాల్ జాతి	106
హరియాన్ జాతి	107
షహీవాల్ జాతి	108
విదేశజాతులు	109
దున్నలు - గేదజాతులు	119

ఆరవ భాగము

పశుపరీక్ష	124
పశువుల కాపరి	125
పశువుల వయస్సు కనుగొనుట	126
ప్రాచీన ఋషుల బోధ	127
ముహూర్త చక్రములు	132
మంచిగోవు లక్షణములు	135

	పుట
వృషభమునకుండవలసిన లక్షణములు	136
గేదె, దున్న కుండవలసిన లక్షణములు	137
ఆక్షేపణ లక్షణములు	138
కొమ్ముల శుభాశుభ లక్షణములు	140
రంగులనుబట్టి శుభాశుభ లక్షణములు	141
సుళ్లపరీక్ష శుభమును కలుగజేయునవి, ఫొటో	143
ఆక్షేపణగల సుళ్లు - ఫొటో	146

ఏడవ భాగము

ద్రవ్యజ్ఞానము	149_189

ఎనిమిదవ భాగము

ఆంగ్లేయ పశువైద్య వస్తుగుణదీపిక	190-199

తొమ్మిదవ భాగము

పశుదేహ నిర్మాణము	200
అస్థిపంజరపు భాగములు	201
కండర మండలము	214
జీర్ణ మండలము	216
రక్తప్రసరణ మండలము	223
శ్వాస మండలము	229
నాడీ మండలము	230

పదియవ భాగము

పశురోగ విజ్ఞానము	234
ప్రాచీన ఆయుర్వేద పశువైద్య చరిత్ర	235
రోగ విజ్ఞాన సూత్రములు	243
వైద్యులవలన ప్రమాదములు	248
తెలిసి తెలియని చికిత్సలు చేయరాదు	249
వైద్యములో కలుగుచుండు మార్పులు	250
వైద్యుడు తెలిసికొనవలసినవ్యాధిచరిత్ర	251
రోగములను పరీక్షింపవలసిన సాధారణాంశములు	252
రోగమునకు పేరు వెంటనే పెట్టరాదు	254
శీతోష్ణ పరిమాణములు తెలిసికొనుట	255
థర్మామీటరుతో పరీక్షించుట	256

	పుట
జ్వరమానము	257
స్టెతస్కోపుతో పరీక్షించుట	259
నాడి పరీక్ష	260
శ్వాస పరీక్ష	262
ఆరోగ్య, అనారోగ్య లక్షణములు	263
ముఖ, నేత్ర, నాలుక పరీక్ష	264
మల, మూత్ర పరీక్ష	265

పదునొకండవ భాగము

భేషజకల్పము	266
ఔషధములు త్రాగించు విధానము	269
ఔషధ నిర్ణయము చేయుటకు సాధనములు	272
రసములు	273
ఔషధములు చేయుట	274
క్షారకర్మ	275
లేహ్యములు, తూనికలు, కొలతలు	276
మోతాదులు, నస్యములు	278
ధూమము, అంజనము	279
గండూషము, శిరోమర్దన, వేడికాపులు	280
చూర్ణములు తయారుచేయుట	281
మాత్రలు చేయుట	283

పండ్రెండవ భాగము

పశువులను పడగొట్టుట	284
మందులు త్రాగించుట	287
ఎనీమాచేయు పద్ధతులు	288
పాతలు వేయు పద్ధతులు	292
పాశ్చాత్య, ఆయుర్వేద ఇంజెక్షన్లు	294

పదమూడవ భాగము

పశువైద్య సూత్రములు	298
సూక్ష్మజీవుల చరిత్ర	303
పశుజాతికి వాని కలుగజేయు రోగములు	309
క్రిములలో పుట్టు క్రిములు	322
లో ఆవయవముల జబ్బులు	326
అంటువ్యాధుల పట్టిక	327

	పుట
పెద్దరోగము	328
దొమ్మరోగము	343
నెత్తడు దొమ్మ	345
పిటి దొమ్మ	346
చలి దొమ్మ	347
నాలి దొమ్మ	348
గాలికుంటు	350
గురక	354
దెబ్బవాపు	357
పరము	359
మశూచి	362

పదునాలుగవ భాగము

ఆజీర్తి	364
కడుపుబ్బు	366
కడుపునొప్పి	369
మలబద్ధకము	370
విరేచనములు	371
రక్త విరేచనములు	373
పాండురోగము	374
జలోదరము	375
గర్భశూల	376
కారిజవ్యాధి	377
మలమూత్ర బంధరోగము	378
గుండ్రని పురుగులు	379
రొమ్ము నొప్పి	380
రక్తశూల	381

పదునైదవ భాగము

శుద్ధ వాతము	382
క్లేశ్లవాతము	385
ఎండు వాతము	386
ఆమ వాతము	387
శిరో వాతము	388
గర్భవాతము	389
పక్ష్మవాతము	390
తిమురువాతము	391
ధనుర్వాతము	392
అండవాతము	393
పక్షవాతము	394

పదునాఱవ భాగము

పతునేత్ర చికిత్స	397
కంటి పువ్వులు	400
కంటి పారలు	402
ఆవిరి	403
కామెర్లు	404
కంటిజబ్బు, కంటితెలుపు	405
కంటిఎఱుపు - నీరు	406
కంటి పుసులు	407
కేడికంటి	408
కండ్లకలక	409
దృష్టితగ్గుట	410
కంటిమూద	411
కొయ్యగండలు - దుర్మాంసము	412

పదునేడవ భాగము

హృయ	414
ఊర్ధ్వశ్వాస	416
న్యూమోనియా	417
దగ్గు	418
రోంప	420
ఉబ్బసము	421
కసిమిరి	423
మూపుబంతి	424
పీనస రోగము	425
యావనసుందమతి	426

శిరోరోగములు

పిచ్చి	427
పాదుగువాపు	429
కొమ్ముడొల్లలు	430
ఎండదెబ్బ	432

	పుట
తుంగోటివెట్టి	433
హిస్టీరియా, నాలుకకేర్లు	435
ఆస్లుపెరగుట - నోటిపూత	437

మూత్రరోగములు

గర్భకుగ్రాము	438
శీఘ్ర మీహావాశము	440
అతిమూత్రము	441
మీస్సష్టము	442
నీరుదరుపు	443

పదునెనిమిదవ భాగము

విషూస్వత్తి	445
శ్రమివృద్ధిచేయు విషధాయోగములు	447
పేగిడి	451
లేతదొన్నతిన్న లక్షణములు	452
విషమూత్రమింది యుండునవి	454
లూతలు	457
సర్పముల చరిత్ర - చికిత్సలు	458

పందొమ్మిదవ భాగము

ప్రసవతోత్రము	467
పశుగర్భ నిర్మాణము	468
ప్రసవకాల ఘట్టిక	473
గర్భములో పిండము తిరుగు విధము	477
చూడి పశువులకు వచ్చు రోగములు	479
పశువు ప్రసవించు రీతులు	482
ప్రసవము, బొడ్డుత్రాడు	488
మావి	489
మీయుదిగుట - చికిత్స	490
మావిని తీసివేయు పద్ధతులు	492
ప్రసవింపలేక పశువు మృత్యువు	493
కవలదూడలు	495
రెండుతలల దూడ	496
గర్భమునందు దూడ చనిపోవుట	499
అకాల ప్రసవము	499
రక్తస్రావము - మైల పడకపోవుట	501

నూతికావాతము - పాలజ్వరము	502

ఇరువదియవ భాగము

పశ్నభృత్యము	504
మూడల పోషణ	506
మూడలపై సంభవించు రోగములు	514

ఇరువదివకటవ భాగము

పాడి పరిశ్రమ	528
పాడిపశువుల కష్టనష్టములు	533
పాడి పశువుల విశ్రాంతి	535
పాడి పశువుల యారోగ్యము	536
పాడి పశువుల పరీక్ష	537
పంతలలో మోసపుచేరములు	538
పాలొండినవి - గొడ్డుబోతువి	539
శ్వాసకుపలన కలుగు వ్యాధులు	540
గ్రామఫోనులు ఉపయోగించుట	541
పలువిధముల పుడితి	542
పాలుపితుకు యంత్రము	544
పాగుసు - క్షీరనాళముల వర్ణన	547
పాలలో నుండు వస్తువులు	548
పాలవర్ణన - విదేశముల పాడి	550
పాలలోని వాసనలు - గుణములు	552
జంతువుల పాల గుణములు	556
వెన్న గుణములు	557
పెరుగు గుణములు	558
పాడినే దెమోద వచ్చు ఆదాయము	559
పాడిపశువుల రోగములు	561

ఇరువదిరెండవ భాగము

శస్త్రవైద్యము	565
గాయములలోని రకములు	577
శస్త్ర, క్షేటు, పంటు గాయములు	580
కట్లు, పట్లు, చికిత్సలు	581
వ్రణములు- పిండికట్లు-పత్తుతొక్కించుట	584
కణుతులు - ఆర్బుదతంతులు	586
ఎముకలు విరుగుట - చికిత్సలు	589

	పుట
ఎముకలు తొలగుట - చికిత్సలు	595
కెబ్బతినడక జారుట	596
కాలు రెల్లపోవుట	597
చెమటగుల్ల	598
పెణుపులు	599
మోర్లుదిగుట	600
మలిమిడి	601
గిట్టల క్రుళ్లుము	602
కాలిగొట్టు - మందగుడి	603
గిట్టలపుండ్లు	604
పురుగు తొలచుట	605
పులిపిరికాయలు, మెడనరములుపట్టుట	606

ఆరువదిమూడవ భాగము

తోకమాద	607
కొమ్ములమాద	608
పాగ్వ్వపుమాద	610
చెవిమూద	611
తలమూద	612
పంపర - చేరువాపు	613
ఆబ్బువాపు	614
గంగడోలు వాపు	615
బుడ్డకొట్టుట - పట్కారుతోపొట్టుట	616
గొంతుకు అడ్డముపడుట	618
చెవిలో చీము	620
దంతిరోగములు	621
తామర - గజ్జి	622
కాలిన బొబ్బలు	623
నసిమిరి - తోకనుసిమిరి	624
పొడలు - వెంట్రుకలూడుట	625
గోమారులు - బుడ్డపుంజులు	626
జోరీగలు - మిన్నల్లులు	628

శుద్ధపత్రము

పంక్తి	పుట	తప్పు	ఒప్పు
2	27	$2\frac{1}{2}$ కోట్లు	25 కోట్లు
3	27	$2\frac{1}{2}$ కోట్లు	$1\frac{1}{2}$ కోటి
14	200	పై పటమునందు	201 వ పేజీలో పటమును
,,	217	జీర్ణకోశము పొటో	ప్రేవుల ఫొటో
19	479	పై పటమున	480 వ పేజీలో జీర్ణకోశము
11	503	32 డ్రామల	3 డ్రామల [ఫొటో
13	503	3 ఔన్సులు	ఒక సేరు
2	525	$\frac{1}{8}$ తులము	$\frac{1}{4}$ తులము
4	525	ఒక చుక్క	6 చుక్కలు
7	589	16 ఔన్సులు	$\frac{1}{8}$ ఔన్సు
6	600	6 తులములు	12 తులములు
6	600	సబ్బు 2 తులములు	1 తులము
9	626	ఫినైల్ ఆర్ధసేరు	2 ఔన్సులు
10	626	కేడిసిరు సేరు	2 సేర్లు

అనుభవపశువైద్యచింతామణి

ప్రథమభాగము

ప్రాచీనపశుసంరక్షణ

"సంపదలగూర్చి వ్యవసాయ సాధకముల
సొంపులంగూర్చి సౌభాగ్య శోభగూర్చి
విమల విఖ్యాతితోగూడి వెలయునట్టి
పసులపోషణ పల్లెకు బాలవెల్లి"

నల్లావు లొకచోట నట్టాడుచుండంగ
గట్టావు లొకచోట గంతులిడగ

పుల్లావు లొకచోట బూరిమేయుచునుండ
వెల్లావు లొకచోట వెన్నువిఱువ

బట్టావు లొకచోట బాతాడుచుండంగ
బయ్యావు లొకచోట బరుగులెత్త

బొంతావు లొకచోట బొంగి పొర్లుచునుండ
మైలావు లొకచోట మసలుచుండ

బాపనావులు నొకచోట నేపుగాప
బొల్లియావులు నొకచోట మ్యంప
సందడింగొల్పు నావుల మంద పుడు
కటకటా! కానిపింపవు గ్రామములను!!—"పల్లెటూరు"

సంరక్షణలన్నిటిలో పశుసంరక్షణమే పవిత్రమైనది.

పశురక్షణ భారతీయుల పవిత్రోత్తమ ధర్మమై యున్నది. ఇయ్యది అత్యంత సనాతనమగు ఆర్యధర్మము. ఈ రక్షణ భారతీయులకు మతధర్మముగా స్థిరముగా నేర్పడి యున్నది. హిందువులు, బౌద్ధులు, జైనులు మున్నగు మతములవారందరును గోవును ఆబోతును పరమభక్తితో నారాధించుదురు. ప్రాచీనులగు నార్యులకు వ్యవసాయమే ప్రధానకృషిగా నుండుటచే వ్యవసాయ పృషభముల సహాయ మత్యవసరమగుటచే పశు వధపలన తమవృత్తికి భంగము కలుగునని నమ్మకముతో గోవధ మహాపాతకమని వారు కఠినముగా విధించిరని కొందరందురు. పాలు, పెరుగు, నెయ్యి, మిగడ మున్నగు గోరసములు ప్రాణాధారముగు నాహారములుగా నేర్పడుటచే నిట్టియుత్తమాహారముల నొసగు గోవధ వర్జించుట మహాపాతకముగా విధింపబడెనని కొందరందురు.

గోమయము మిక్కిలి పరిశుద్ధమనియు క్రిమిసంహారకమనియు మనపూర్వుల కత్యంతనమ్మకముగలదు. గృహాంగణములను శుభ్రపరచుటకు గోమయమిళితమగు ఊద కమునే యిప్పటికిని గ్రామములందు పలువురు వాడుచుందురు. గోమూత్ర మౌషధముగ పరిగణింపబడినది. నంజువ్యాధి, మూత్రకృచ్ఛ్రము వ్యాధులుగలవారు గోమూత్రమును పానముజేసి విగతరోగులగుచున్నారు.

సాలగ్రామము, తులసీవనము, అగ్ని, గోవు ఆనునవి పూర్వాచారపరాయణు లకు పరమపూజనీయములు. ఉదయమున నిద్రలేవగనే గోవును చూచినపిదప గోప్రద క్షిణ మొనరించుట ప్రబలమగు సదాచారముగానున్నది. పుణ్య స్త్రీలు గోవు మహాలక్ష్మియని పసుపుకుంకుమలతో, పుష్పదండలతో నలంకరించి నిత్యము ముఖ్యముగా కొన్ని ప్రత్యేకదినములందు నారాధించెదరు. భక్తులు భక్తిపూర్తులై స్వయముగా లేతపచ్చిక లగ్రహించి శ్రద్ధతో గోవులకగు గోపత్నులకును చేతులారా మేపుదురు. అందువలన తమకు తరుణోపాయము కలుగునని నిక్కువగా నమ్మెదరు. సాక్షాద్భగవదవతారమనియు పురాణపురుషుడనియు, గోరక్షకుడనియు, గీతాచార్యుడనియు, పరమభక్తితో నారా ధింపబడుచున్న శ్రీకృష్ణభగవానునికిని బాల్యలీలల గోవులుండెనట. వారి కథల యందు గోపాలపర్వతుడు గోపాలబాలుడు అనుపవి శ్రీకృష్ణున కన్వర్థనామములైనవి. అకలితమనగూడ గోవులు పరమపూజనీయములైనవి.

ఈదిగ్ఘటనవరించిన ప్రాచీన పురాణముల సూత్రముల గమనింపుడు.

గో పూ జ

గోభ్యో యజ్ఞాః ప్రవర్తంతే గోభ్యో దేవాస్సముత్థితాః
గోభ్యో వేదాస్సముద్భూతా స్సషడంగ పదక్రమాః॥ "భవిష్యత్పురాణము"

గోప్రదానమున యజ్ఞములు నిలుచుచున్నవి. గోవులవలననే దేవత లుద్భవించిరి. గోవులనుండియే వేదములు బయలుదేరినవి.

అనాదేయా తృణం భుక్త్వాస్రవం త్యనుదినం పయః
తుష్టి కృద్దేవతాదీనాం పూజ్యాగావః కథం న తాఃll

ఒకటియనుండగనే ప్రతిదినము గడ్డిమేసి గోవులు క్షీరమును నిచ్చుచుండును. దేవతలు మొదలగువారికిగూడ తృప్తిని కలిగించును. ఆటువంటి పూజలన్నిటిలో గోపూజయే పవిత్రమైనది కాబట్టి గోవు లెందుకు పూజింపతగినవికావు?

యచ్చపాహత భూమేస్తు సూద్యతః పాంసుసంచయఃl
ప్రోధయే పురుషస్యైనో వంద్యా గావఃకథం న తాఃll

గోవుడెక్కలు తగిలి చిమ్ముడి యెగిరిన ధూళి మానవుల పాపము లన్నిటిని నశింపజేయునుగదా! కాబట్టి గోవు లెందుకు పూజింపతగినవికావు?

హరన్తి స్పర్శనాత్పాపం పయసాం పోషయంతియాఃl
ప్రాపయంతి దివం దత్తాఃపూజ్యా గావఃకథం న తాఃll

గోవులు స్పర్శవలన పాపములు పోగొట్టును, పాలిచ్చును, పోషించును దాన మిచ్చినచో స్వర్గము నిప్పించును. ఇట్టిగోవు లెందుచే పూజింపదగినవికావు?



గోవును పూజించుట

గోవులు సంతసించెనేని మనపాపములన్నియు పోవును

ఏకత్రపృథివీ సర్వా సశైల వనకాననా
తథా గౌర్జాయసీ సాక్షాదేక త్రోభయతోముఖా॥

కొండలతోను, జలములను అరణ్యములతోను గూడిన భూప్రదేశమంతయును నొకయెత్తును, గోవు ఒకయెత్తును ఆయినప్పటికి నుభయతోముఖియగు గోవే గౌరవముగా నుండును.

గవాంహితీర్థే వసతీహ గంగాపుష్టి స్తథాసాం రజసిప్రవృద్ధా
లక్ష్మీ: కరీషేప్రణతోను ధర్మస్తాసాం ప్రణామం సతతంచ కుర్యాత్॥

గోతీర్థమున గంగయుండును. గోవుల ధూళియందు పుష్టినొందించు గుణము గలదు. గోమయమునందు లక్ష్మియుండును. గోవులకుచేయు నమస్కారమునందు ధర్మముండును. కాన గోవుల కెల్లవేళల నమస్కరించవలయును.

గామాలభ్య నమస్కృత్య కుర్యాదస్తు ప్రదక్షిణం
ప్రదక్షిణీకృతా తేన సప్తద్వీపా వసుంధరా॥

గోవు కనబడగనే నమస్కరించి ప్రదక్షిణము చేసినవానికి సప్తద్వీపములతో గూడిన భూమికి ప్రదక్షిణముజేసినంత పుణ్యముగలుగును.

వందనీయాశ్చ పూజ్యాశ్చ గావస్సేవ్యాశ్చ నిత్యశ:
గవాంగోష్ఠే స్థితానాం తు య: కరోతి ప్రదక్షిణం
ప్రదక్షిణే కృతం తేన జగత్సదసదాత్మకం॥

గోవుల కెల్లపుడు నమస్కరింపవలయును, పూజించవలెను. సేవించవలెను. గోశాలలోనున్న గోవులకు ప్రదక్షిణముచేసినచో ప్రపంచమునకు ప్రదక్షిణముచేసినంత ఫలితముగలుగును.

తృణాని ఖాదన్తి వసన్త్యరణ్యే, పిబన్తితోయా న్యపరిగ్రహాణి
దుహ్యన్తి వాహ్యన్తి పునన్తి పాపం గవాం ర్షసైర్జీవతి జీవలోక:॥

గోవులు గడ్డితినును. అరణ్యములలో నుండును. తపుంతటనియే నీరు త్రాగును. పాలనిచ్చును. బరువుల మోయును. పాపములనుండి నిముక్తిజేయును. ప్రపంచమంతయు గోమాత వలననే జీవించుచున్నది.

. గోమూత్ర, గోమయ, గోఘృత, గోక్షీర, గోరోచనములు మంగళప్రదములు

తుష్టాస్తు గావశ్శమయంతి పాపం, దత్తాస్తు గావస్త్రిదివంనయన్తి
సంరక్షితా శ్చోపనయన్తి విత్తం గోభిర్నతుల్యం ధనమస్తి కించిత్॥

గోవులు సంతసించెనేని మన పాపములన్నియు బోవును. గోవులను దాన మిచ్చితిమా మనందరిని స్వర్గలోకమునకు గొనిపోవును. గోవులను కాపాడినచో మనకు కావలసినంత ధనము చేకూరును. కాబట్టి గోవులతో సమానమగు ధనములేదు.

గోమూత్రం గోమయం సర్పిఃక్షీరం దధి చ రోచనా
షడంగ మేతత్పరమం మాంగల్యం సర్వదా గవాం॥ ''గోసంరక్షణ''

గోమూత్రము, గోమయము, గోఘృతము, గోక్షీరము, గోరోచనము, ఈ యార్ను మంగళప్రదములు.

గోప్రదానేన స్వర్గమాప్నోతి దశధేనుంగోలోకంశతప్రదశ్చబ్రహ్మలోకం
యథాకథం చిద్దత్వాగాం ధేనుంవాఽధేనుమేవవా
అరోగా మపరిక్లిష్టాం దాతా స్వర్గే మహీయతే॥

ఒక గోవును దానమిచ్చిన స్వర్గలోకమునను, పదిగోవుల దానమిచ్చిన గో లోకములోను, నూరు గోవుల దానమిచ్చిన బ్రహ్మలోకములోను నుందురు. క్రొత్తగా ఏనిన దూడతోగూడిన గోవునుగాని, రోగము లేనిదియు, ఎట్టిక్లేశములు లేనిదియు నగు గోవును ఏరీతిగానైన దానమిచ్చిన దాత స్వర్గమున నుండును.

ఘాసగ్రాసాదికం దేయం నిశి దీపం సభాస్వరః
ఇతిహాస పురాణానాం వ్యాఖ్యానం సోపవీణనం॥

గోవులకు తగినంత ఆహారమియ్యవలెను. బాగుగా కొంతనిమ్ముదీపమును రాత్రుల యందుంచవలయును. గోసన్నిధిని ఇతిహాస పురాణములను జదువవలెను. వీణాదుల గానము చేయుచుండవలెను.

అశక్తస్యేర్ష్యాశక్త్యా సంసేవా చ యథాక్రమం
తాడనా క్రోశభేదాశ్చ స్వప్నేఽపి న కదాచన॥

లోపల సంతోషించును యథాశక్తిగో గోవులకు సేవజేయవలయును. కలలోనైన గోవులను కొట్టరాదు. తిట్టరాదు. ఎవిధమైన దుఃఖమును గోవులకు కలుగఁజేయరాదు. ''మునిభావబోధిని''

మహమ్మదీయుల పశుసంరక్షణ

సీ॥ సదయులౌ నరులార ముదముతో గోమాత
గాంచరే ప్రణతులర్పించువాడ
చండాలసోదరా చంపకు మాతల్లి
బ్రోవవే నీకెంత పుణ్యమబ్బు
తురక సోదరులార దుష్కృత్యములు మాని
రక్షింపరండు గోరాజు నింక
దివిజులారా! మీకిదే నమస్కారంబు
యజ్ఞాల కోయకుడయ్య దీని

గీ॥ మహిత శోభాయశస్సుల మాన్యులార
గోవురక్షణశాలలు కొల్లలుగను
స్థాపనమొనర్చి కావుడీ సారభేయి
ఇహపరంబుల సౌఖ్యంబు లెంతు రేని॥. ''మూగతల్లి''

మతమునందలి గ్రుడ్డినమ్మకము మానవుల వాదశక్తిని దొంగిలించుచున్నది. వివేచనాశక్తిలేని మానవులు మతముచేతిలోని కీలుబొమ్మలు. గోసంబంధమైన హిందూ మహమ్మదీయ కలహములే దీనికి తార్కాణము. మతము విపరీతపట్టుదలలకు కారణమగుచున్నది. మహమ్మదీయులింకను గోవధను సాగింపవలెనని పట్టుపట్టుచో అది కేవలము మూఢ్యమే. బలుల సందర్భమునతప్ప గోవధ యొనగ్పవలెనని ''ఖొరాన్''లో ఎచ్చటను చెప్పబడియుండలేదు. గోహింసవలన హిందువులు తమపై తిరుగబడుదురనియు దానికి ప్రతీకారముగా తాము హిందువుల సొత్తవారిందుట, గృహములను కాల్చివేయుట, మున్నగు క్రూరకార్యములొనర్చుట కనువగునని మనదేశముపై దండెత్తివచ్చిన తురుష్కులు ప్రవేశపెట్టిన మతాచారమేగాని యిది అవాదినుండియులేదు. ప్రస్తుతము హిందూ మహమ్మదీయ స్పర్ధలకు ముఖ్యకారణము గోవునుగురించియే. హిందూ మహమ్మదీయ వైషమ్యములలో సంక్షోభావము కలిగినచో గోసంరక్షణసమస్య పరిష్కరింపబడినట్లే.

గోవును ఆదరించవలెనని యున్నను లేకపోయినను ''బక్రీదు'' మున్నగు పండుగ దినములలో గోవధ తప్పనిసరియని ఖొరానులోలేదు. విద్యాధికులగు కొందుమతముల వారు పరస్పర వైషమ్యములులేక బాగుగనే యున్నారు. కాని యిప్పుడువచ్చిన చిక్కు విద్యావిహీనులతోను, జ్ఞానహీనులతోను వారి మూఢపట్టుదలల వలననే అనేక అత్యా

చారాలు జరిగినవి. "ఇంస్లాం గోరక్షణ" అను గ్రంథములో మహమ్మద్ తనభార్య యగు "ఆయేషాతో" ఇట్లనినట్లున్నది:— గోవుపాలు చాలా ఆరోగ్యకరమైనవి. గోమాంసము రోగహేతువు. దీనినిబట్టి మహమ్మద్‌కూడ గుర్తించెనట.

అబ్దుల్లామునూద్ అను సాధు ఈరీతిగా చెప్పెను:—నలుబదిగోవులను జంపిన వాడొక ఖూనిచేసినవాడగుదున్నాడు. తనసౌఖ్యమునకై ఏజంతువునుగాని జంపునట్టి దురాత్ముడు దేవుని నివాసమగు 'కాబా'ను నాశనపరచినవాడగును.

మహమ్మద్ మతస్థుడైన 'అలీ' అనునతడు ఇజారిహేక్ అనుగ్రంథములో ఈరీతిగాచెప్పెను:—మీ దేవుడు పూజలలోని మాంసమునుగాని పశువుల రక్తముగాని ఒల్లడు. అతడు మీ పవిత్రతను మాత్రమేకోరును. ఏమీ తెలియని మూగజంతువుల అనాథశరీరములను గోరీలుగా చేసికొనకండి. చూచితిరా! మహమ్మదీయు లైనంతనే గోవధ చేయవలెనను విధి యేమియులేదు.

మహమ్మదీయ చక్రవర్తుల గోరక్షణ

ఫాహియాన్:—విక్రమాదిత్యుని కాలమున ఫాహియాన్ అను చైనాదేశపు యాత్రికుడు మనదేశము చూడవచ్చెను. ఈతని కాలములో జంతుచికిత్సాలయముల నెలకొల్పెను. జీవహింస జరుగకుండ కాపాడెను.

ఘియాస్ ఉద్దీన్ బల్బన్:—ఈతని రాజ్యములో పూర్వము జరుగుచుండిన అశోక గురాచారముల నణచెను. వ్యవసాయవృద్ధికై గోహింస నణచుటకై చాలాపాటుపడెను.

ఫిరోజ్‌షాహ్:— మహమ్మద్ తుఘలక్ అనంతరమున ఫిరోజ్‌షాహ్ రాజ్యము చేసెను. ఈతను మంచిసమర్థుడు. రాజ్యపరిపాలన చక్కగా నెరింగినవాడు. పాఠశాలలు, జంతుచికిత్సాలయములు, ఆనకట్టలు కట్టించెను. ఈతని ప్రభుత్వము యిప్పటికిని జ్ఞాపకముంచుకొనతగియున్నది. గోహింస విషయమై చాలా పాటుపడెను.

బాబరు:— ముఘల్ వంశపు మొదటి చక్రవర్తి బాబరు. ఈతను సింహాసనారూఢుడై రాజ్యపాలిన కొలదికాలములో గోహత్యనిషయమై హిందువులయొక్క గాఢమగు పరితాపమును గ్రహించెను. తనపుత్రునిపేర వ్రాసిన మరణశాసనమునందు హిందువుల సుఖోష్ణమను గమనించి గోవధను మానింపుమని ఆజ్ఞాపించెను. బాబరు స్వతంత్రసిద్ధము భారతీయుడుగాడు. అతడు దేశమును జయించి కొంతకాలము పరిపాలించి హిందువుల మన్ననలను సంపాదించి ముసల్మాను రాజ్యమును స్థిరస్థాయిగ నెలకొల్పెను.

అక్బరు చక్రవర్తి

మహమ్మదీయ చక్రవర్తులలో శాంతిపురుషుడు అక్బరు చక్రవర్తి యనవచ్చును. అక్బరు తనరాజ్యమున పశుమాంసమును దినగూడదని ఆజ్ఞాపించెను. వ్యవసాయము పశుపోషణలో శ్రద్ధవహించెను. ఫసలీ అనునది ఈతని కాలములోనే పుట్టినది. ఇతను గోవధను శూర్తిగ నాశనము చేసియు, హిందువులతో సంబంధ బాంధవ్యములు గావిం

అక్బరు గోవధను మాన్పుట

చియు, రాజ్యపరిపాలనలో హిందువులను సైన్యాధిపతులుగను, మంత్రులుగను నియమించియు, హిందువులయెడ సానుభూతి గలిగియుండునట్లు చేసెనని "ఏఐఅక్బరు" అను గ్రంథము తెలుపబడుచున్నది. అక్బరుపాదుషా యనంతరము జహాంగీర్ కాలమునగూడ అక్బరు జన్మదినోత్సవమును, దర్బారు ఉత్సవములు క్రమముగ జరుపుచుండినపుడు జీవహింస వేటకూడ మానెడివారట.

గోహత్యా సుంకము

గోహత్యను మాన్పుటకు కసాయి రాండ్రపై గోవున కొక్కటికి 12 జేటల పన్ను మహమ్మదీయ ప్రభువులు విధించిరి. భోజరాజు చక్రవర్తి కాలమున కటికవాం

జీవహింసను పోగొట్టుటకు బౌద్ధమతమే పుట్టినది

డ్రందరు పీపన్నును తీసివేయుచుని గోలచేయగా గదుపగచెను. ఫిరోజిషా తుగ్లక్ పరిపాలనపు పూర్వము రెండువందల సంవత్సరములకు ముందు ఈ పన్ను అమలులో నుండెను. గోవధ తగదని శాసించుటపు బదులు ఈ పన్ను విధించిరి. దీనినే జిజారిపన్నుయందురు. మహమ్మద్ తుగ్లక్ కాలమున రాజముద్రికము నగరి వంటశాలలో గోమాంసము వండుటగాని, రాజు దానిని భుజించుటగాని, ముఖ్యముగ నుండెను. గ్రంథకర్తలు పెక్కండ్రు మహమ్మదీయ చక్రవర్తుల సువాసులను చక్కగా వర్ణించియుండిరి. గోమాంసమును వాటియందు పచన మొనర్చి నట్లైన్నడును ఎచ్చటను వ్రాయలేదు. రెండవ గయాజుద్దీన్ తుగ్లక్ కాలమున గుజరాతురాష్ట్రమున కధిపతిగ నియమింపబడి పరిపాలనము గావించుచుండిన ఫిర్‌హాత్‌ఖాన్ ముఖ్యులు హిందుగురువుల అభిప్రాయమును మన్నించి గోవధ కంగీకరింపలేదు. ఈ రీతిగా మహమ్మదీయుల పశుసంరక్షణ యున్నట్లు తెలియుచున్నది.

ఐదుని పశుసంరక్షణ

సీ॥ భువి "నహింసాపరమోధర్మ్మ" యనుచును
హింసామతం బెటిగించుచుండె
"జలిచీమనేనియు జాడ్రొక్కరా"దని
జైనులమతము శాసనముసేసె
"సర్వభూతములందు సమబుద్ధినుంట యు
చిత"మని బుద్ధుని మతముదెల్పె
"నొకచెంపగొట్ట వేఱొకచెంప యి"మ్మని
క్రీస్తవనుతము నిక్కనముగజాటె

గీ॥ దక్కిన మతంబులెల్లను బధ్యముగ న
హింసయే శ్రేష్ఠమనుచు నెంచిచె దాన
గలుగు ఫలముల దలపోయగా దరంబె?
యెటిగిమానవుడది యనుస్మింపవలయు॥"

"గోవు"

భారతయుద్ధము జరిగినతరువాత ఆర్యులు పలు సంవత్సరములవఱకు రమారమి క్రీ. పూ. 500 సంవత్సరములవఱకు ప్రధాన ... స్థిర నివాసమునందును పదునాఱు స్వతంత్రరాష్ట్రములున్నట్లు తెలియుచున్నది. మగధపాంచాలములు వీనిలో చేరియున్నను క్రీ. పూ. 600 సంవత్సరముల నాటికి వీరి ప్రాముఖ్యత తగ్గిపోయెను. వీని

స్థానమున కోసల, కాంచి, కౌశాంబి, అవంతి, మగధ మున్నగు రాజ్యములు మిగుల ప్రఖ్యాతిగలిగియుండెను. బుద్ధుడు తనమతమును బోధించుటకు ఆరంభించినపుడు మగధ రాజ్యము గొప్పదశలోనుండెను. ఆ రాజ్యమును బింబిసారుడను రాజు పరిపాలించుచుండెను. ఆతడు బుద్ధుని రప్పించి అందరికి మతబోధ చేయించెను.

బుద్ధుడు తనశిష్యులతో పశుచికిత్సను చేయించుట

"అహింసా పరమోధర్మ:" అను మహావాక్యమే ముఖ్యసిద్ధాంతముగాగల బౌద్ధ జైనమతములు గుర్తించినట్లు మానవ పశుజీవితముల పవిత్రతను మరియేయితర మతమును గుర్తించలేదు. యజ్ఞములు బలులు మున్నగు కాండలేవియు తమమతమునందు లేవు. పశుబలికన్నను ఆత్మబలియే సర్వోత్కృష్టమని బుద్ధుడు చాటెను. బుద్ధునికాలమున పశువు లత్యధికముగ వృద్ధినొందినవి. బౌద్ధమత ప్రచారమువలన పశుమేధము లడుగంటినవి. జైనమతాతిశయమువలనను, ఆశోక సామ్రాట్టులయొక్క ప్రేరణమువలనను జీవదయాభిమానులు అభివృద్ధినొంది మానవ వైద్యశాలలతోపాటు పశువైద్యశాలలు గోసంరక్షణ సంఘములను నెలకొల్పి చక్కని జీవదయచికిత్సలను బుద్ధుడు తనశిష్యులతో దగ్గరయుండి చెప్పుచునాడట. బుద్ధునికాలములోని పశుచరిత్ర చాలాకలదుగాని గ్రంథవిస్తరణమగునని తెలుపలేదు.

పాశ్చీవారికి వృషభయాత్రమే పవిత్రమంతమట

అశోక చక్రవర్తి పశుసంరక్షణ

హిందూమతము ఒకశాఖగా నున్నపుడు బౌద్ధమతమును గొప్పమతముగా అభివృద్ధి జేసినది అశోకచక్రవర్తియే. లోక ప్రఖ్యాతిజెందిన ఇండియా చక్రవర్తులలో అశోక మహారాజే మొదటివాడు. బౌద్ధనీతులను ఆయా దేశ భాషలలో రాతి స్తంభములపైన చెక్కించి స్తంభములను వివిధప్రాంతములందు నాటించెను. వీటినే అశోకశిలాశాసనము లందురు. ఈతని కాలములో పశువుల కాలనిర్ణయము ప్రకారము మేపులలో జాగ్రత్త గలిగియుండెను. గుఱ్ఱములు, ఏనుగులు, చేపలు, ఆటపక్షులు ప్రతి జీవజంతువునకు పశు వైద్యులుండెడివారట. అశ్వదశాధికారి మున్నగు ప్రతియొక్కరు ఈ చక్రవర్తికాల ములో గొప్పపదవిని, గౌరవమును గలిగియుండెడినారు. ఈతని కాలములో ఎద్దులకు బుడ్డలు కొట్టుట మాన్పించెనట. పశుజాతులకు వివిధరకములు పేర్లుబెట్టి వృద్ధిలోనికి తీసి కొని వచ్చెనట. ఋతువుల ననుసరించి అరణ్యముల భాగించి పశువులను మేపుచుండుట, మజ్జిగను పక్కలకు పందులకు పోయించుచుండుట, చోరులచే నపహరింపబడిన పశువు లను తీసికొనివచ్చినవారిని సత్కరించుట, పశువులకు వైద్యసాలలు చేయించుట మున్నగు కార్యములెన్నోగలవు. రాజు తన పశు సిబ్బందికి వేరువేరు పచ్చికబీళ్ళ నేర్పాటు గావించెడివాడు. ఏనుగులకొకబీడు, గుఱ్ఱములకొకబీడు, ఎద్దులకొకబీడు, లొట్టిపిట్టల కొకబీడు, ఈ రీతిగా జంతుజాతిని ప్రత్యేకస్థలములందు నియమించి మంచిపోషణ జరుగు నట్లు ఆజమాయిషీని తీసికొనుచుండెడినాడు. పశువధ చేయరాదనియు ప్రతిపక్షమున మొదటి 8, 14, 15, వ దినములందును, పండుగలందును ఉపవాసదినములందును, ఎద్దులకు గొఱ్ఱెలకు బుడ్డ కొట్టరాదని ఆజ్ఞాపించెడినాడట. ఈ శాసనమునకు వర్ష వర్ధనుని పరిపాలనకు మధ్యనున్న కాలములో ఈ యుద్యమ విషయములో తెగినంత శ్రద్ధ తీసికొనినటుల కన్పట్టదు.

కాశ్మీర దేశమున ఆరవ శతాబ్దమున గోపాదిత్యుడును, తొమ్మిదవ శతాబ్దమున ఆనంతవర్మయు, గుజరాతుదేశమున పంద్రండవ శతాబ్దమున పుణూరపాలుడును పశు రక్షణ విషయమై చాలాశ్రద్ధ తీసికొనిరి. ఛత్రపతి శివాజీ కాలమున గురు ఈ యుద్యమము మంచియున్నతస్థితి యందున్నట్లు "శివదిగ్విజయ" మను గ్రంథము తెలుపుచున్నది. ఇంకను చంద్రగుప్తుని కాలములో గూడ పశుసంరక్షణ బాగుగా నుండెడిని తెలియుచున్నది.

కృష్ణదేవరాయల పశుసంరక్షణ

॥ఏ॥ ఆంధ్రులకు ప్రియతముండయి యలరునట్టి
కృష్ణరాయలు మితిలేని కినుకబూని
గోవధం బాచరించెడి కుటిలమతుల
శమనపురి పాత కాపుల సలుప లేదె? "గోవు"

బళ్ళారిజిల్లాలో తుంగభద్రానదీతీరమున హంపియను నొక పట్టణముగలదు. 1509-1530 వ సం॥ వరకు కృష్ణదేవరాయలు విజయనగరమును పాలించుచుండెను. విజయనగర చక్రవర్తులలో ఇతడు మిగుల యుత్తముడు. ఆసేక రాజ్యములు జయించెను. ఆసేక గ్రంథముల రచించెను. దేవరాయల ఆస్థానమున అల్లసాని పెద్దన్న మనుచరిత్రను, నంది తిమ్మన పారిజాతాపహరణమును, తెనాలి రామకృష్ణుడు పాండురంగ విజయమును ప్రాసినటుల తెలియుచున్నది. శ్రీ చల్లపల్లి రాజాగారితో బళ్ళారి కమ్మ మహాసభకు వెళ్లినపుడు శ్రీ రాజాగారు నేను తెదితరమిత్రులతో కలసి శిథిలమైన నగరము నంతను పరిశీలించితిమి. శిథిలమైన ఇండ్లపు చేలాలు, పాలనింపు రాతితొట్లు, ఇంక నెన్నో చిత్రవిచిత్రపు మందిరములుగలవు. ఈతని కాలములో ప్రతిరోజు నాలుగువేల పశుభమలు ప్రత్యేకముగ పోషింపబడుచుండెడివట. పెద్దపెద్ద తొట్టెలలో పాలుపోసి తెగలకు ఏనుగుల పిల్లలకు, గుఱ్ఱపు పిల్లలకు పాలుపోసి త్రాగించెడివారట.' ఋష్యమూకా పర్వతము దగ్గరనున్న చక్కని ఓషధులతో జంతుచికిత్స వైద్యులతో చేయించెడి వాడట.

శిష్టుల పశుసంరక్షణ

ఆ॥ గోవు భూవధూటి కొంగుబంగారమే
యన్నమాట నేటి కంతరించె
పచ్చితురకయింటి పండుగకోనాడు
పిండివంటయయ్యె పిచ్చితల్లి ! "గోవు"

గోసంరక్షణమై హిందువులకున్న యభిప్రాయమునే శిష్టులుగూడ బలపరచుచున్నారు. గోవుయొక్క పవిత్రతనుగురించి శిష్టుమతగ్రంథమగు "గ్రాందిసాహెబ్" నందు యేమియు చెప్పబడియుండలేదు. వీరికి గోవుపందుగల పూజాభావము హిందువులనుండి వచ్చినదియేగాని వేరొండుకాదు గోవిషయమై వీరియభిప్రాయములు "గ్రాందిసాహెబ్" నందున్న కొన్నికథలనుబట్టి శిష్టుసాంప్రదాయమును బట్టికూడ తెలిపికొనవచ్చును. గోపవిత్రత విషయములో హిందువులకంటె శిష్టులకు మూఢవిశ్వాసముగలదు. గోవధకు విధింపబడవలసిన శిక్ష మరణదండనకన్న యేమాత్రము తక్కువగానుండకూడదని వారినిశ్చితాభిప్రాయము. మహమ్మదీయులకు శిష్టులకువచ్చు ఘోరకలహములకుగల కారణము శిష్టులకువచ్చు పట్టుదలయే. ఈ పట్టుదలవలననే వీరు మహమ్మదీయులతో పోరాడి అల్పసంఖ్యాకులచే ఓడిపోయి తమసామ్రాజ్యమును కోల్పోవలసినవారైరి. శిష్టులకున్న గోసంరక్షణ పట్టుదల, గోపోషణ ఏమతములవారికి లేదనియే చెప్పవచ్చును.

పార్శీవారి పశుసంరక్షణ

"గీ॥ పామ నానాహామును వెసబొఱదోలి
శ్వాసకాసలవిడిచి నిశ్చయముగాగ
నఖిల ముఖ నేత్ర రోగములంటకుండ
స్వస్థచిత్తులెయుండ్రు ప్రజలు ధరిత్రి." "కామధేనువు"

పశుసంరక్షణ విషయమై హిందూమతమున కత్యంతసన్నిహితే సంబంధముగల పార్శీమతమువారి మతగ్రంథము "జెండఆవేస్తా"లో బోధింపబడిన కర్మకాండలు చాలవరకు వైదికకర్మకాండలను పోలియున్నవి. పార్శీమతప్రవక్తయగు జరాతుస్త్రుడు పశువధ మహాపాతకమని బోధించెను. పార్శీమతస్థులు గోవునకన్నను వృషభమే ఎక్కువ పవిత్రమైనదిగా నెంచుదురు. మానవసృష్టికి మూలము పురుషుడని క్రైస్తవమతస్థులు తలచునట్లు పశుసృష్టికి మూలము వృషభమే మొదటిదని పార్శీవారి విశ్వాసము. వృషభ వీర్యముపలన దంపతులు నానిపలన 280 విధములగు తదితరజంతువులు పుట్టినట్లు వారి శాస్త్రమునందున్నది. హిందువులకు గోమూత్రము పైపదార్థములలో చెప్పినరీతిగా ఎంత శుద్ధమైనదో పార్శీలకు వృషభమూత్రము అంతకన్న ఎక్కువ పవిత్రవంతమైనది. శరీరసంబంధమగు అంతశ్శుద్ధిగాని బాహ్యశుద్ధిగాని వృషభమూత్రముపలన చేయవచ్చును. మానవశవమునుగాని జంతుశవమునుగాని తాకినవారు వృషభమూత్రముచే పారిశుద్ధ్యము నొందుదురు.

ప్రసవించిన స్త్రీలు మొట్టమొదట బూడిదతోకలిపిన వృషభమూత్రము 3, 6, 9 చుక్కలను త్రాగుదురు. తరువాత ఆయువతి గుల్లలనుగాని ఆవులనుగాని మేకలనుగాని పాలుపిండి పిరుకలుపని ప్రాతఃక్షీరమును మూడుదినములవరకు తీసికొనవలెను. మూడుదినముల పర్యంతము ఆమె తినబట్టలను, నవధాన్యములను, దేహమును, నోటిని వృషభమూత్రముతో కడుగుకొనవలెను. ప్రాణములేని శిశువుపుట్టిన స్త్రీలకై ఈపద్ధతి మొదట నేర్పరుపబడినను నేడు ప్రసవించిన ప్రతిపార్శీయువతియు ఈరీతిగా దేహపాది శుద్ధ్యము నొందుట యాచారమైపోయినదని "కాప్రాక్టిక్స్" అను ఆంగ్లగ్రంథము తెలుపుచున్నది.

"తే ॥గీ॥ తురకలకు పుణ్యనగరమై వఱలుచుండి
ఘనతనుం గాంచినట్టి మక్కా-పురంబు
నందు వధశాల పైభాగమందు "పశు వృ
షభములందక్క నన్యముల్ చంపుడ"నుచు
వ్రాయబడియున్నదనుట కాహ్లాదమెకద॥" "మూగతల్లి"

బక్రీదుపండుగరోజున మహాత్మాగాంధిగారు ఈ రీతిగా తెలిపిరి. బక్రీదు మహమ్మదీయులకు సంతోషదినము. హిందువులకు దుఃఖదినము. హిందువులకు దుఃఖమేల ? గోమాత హిందువులకు దైవతుల్యము. ఈ సత్యమును మహమ్మదీయులు తెలిసికొని యుండియు వారు గోవులను బలులనుపేర వధించుచున్నారు. హిందువులందరి వలెనే నేనును గోవును ప్రేమించువాడనే. ఈ స్త్రీయపద్ధతులతో గోసంరక్షణము చేయుటకు నేనొక సంస్థనుకూడ స్థాపించితిని. కాని బక్రీదు సందర్భమున మహమ్మదీయులపై హిందువులు కినుకపహించుటలో నే నేకీభవించియుండలేదు. మహమ్మదీయులు గోవులను వధించుటవలన అనవసరముగ హిందువుల మనస్సుకు నొప్పికలిగించుచున్నారు. ఇట్లుచేయుటకు వారి అజ్ఞానమ్, మూర్ఖతయే కారణమనుటలో సందేహము లేదు. బక్రీదునాడు కాని ఏ ఇతరరోజున కాని మహమ్మదీయుడు గోవును వధింపవలెనను మత నియమ మెక్కడనులేదు. హిందువులు గోవును పూజించుచున్నారుకదా ? హిందువులు గోవును పూజించువారైనను వారే దానిని వధించుటకు మహమ్మదీయుల వశము చేయుచున్నారని కొందరు మహమ్మదీయులు వాదింతురు. అట్లయినచో మహమ్మదీయులు అజ్ఞానముగను మూర్ఖముగనున్నను వారు గోవులను వధించుటకు హిందువులే పరోక్షముగ కారణభూతులగుచున్నారు. ఎక్కడచూచినను గోవులను అమ్మువారు హిందువులే. అటితరి హిందువుల దుఃఖమునకు కోపమునకు కారణమగపడదు. సంవత్సరములో ఒక్కరోజున మహమ్మదీయులు వధించుచున్న గోవులకంటె హెచ్చువధలకు హిందువుల అజ్ఞానమే కారణమగుచున్నది.

ఏటేటా జరుగుచున్న పశువధలు, పశువుల స్వాభావిక మరణములను గురించిన హృదయ ద్రావక మగునట్టియు, సప్రమాణ మగునట్టియు లెక్కలను నేను సేకరించితిని. 1935సంll వు పశువుల లెక్కలనుబట్టి నూటికి 80పశువులు స్వభావమగు రోగములచే మరణించుచున్నవనియు 20 పశువులు వధింపబడుచున్నవనియు తేలుచున్నది. స్వాభావిక మరణముల సంఖ్య స్థలభేదములనుబట్టి మారుచున్నది. ఎక్కడ పశుగ్రాసమునకు అవకాశములు బాగుగనున్నవో, ఎక్కడ వ్యవసాయము జాగ్రత్తగ నడపబడుచున్నదో అక్కడ పశువులు స్వాభావిక మరణములు నూటికి 7 కంటెను తక్కువగనున్నవి. కరవు ప్రదేశములలో నూటికి 30 కంటెను హెచ్చుగనున్నవి. 1935 సంll లో బొంబాయి రాజధానిలో 742 లక్షల పశువులున్నట్లు లెక్కలవలన తెలియుచున్నది. వీటిలో 9 లక్షలు (నూటికి 12 వంతున) స్వాభావిక మరణములు పొందినవి. రెండులక్షలు (నూటికి 33 వంతున) వధింపబడినవి. 1935 వ సంll లో బ్రిటిష్ ఇండియా మొత్తము మీద (బెంగాల్, బీహార్, ఒరిస్సాలతో కలసి) 8 కోట్ల గోవులుండెను. 3 కోట్లపైగా గేదెలుండెను. 1935-1930 సంll లెక్కలను పోల్చిచూచిన గోవుల అభివృద్ధి కంటె గేదెల అభివృద్ధి మూడురెట్లు పెరిగినదని కాననగును.

సామాన్యముగ గోవుల యజమానులు హిందువులనుట అందరికి తెలిసిన విషయమే. వీరు త్రుమింపరాని తమ ఆజ్ఞానమును పోగొట్టుకొన్న యెడల స్వాభావిక రోగముల వలన కలుగు అనేక మరణములను సులభముగ నివారింప కలుగుదురు. ప్రతిసంవత్సరము ఇన్ని మరణములు కలుగుటకు కారణమేమి? ఈ సంపదలోని విపరీతప్రబోధాను నివారించుటకు ఏమిచేయగలము, ఏమిచేయవలెను అను విషయములను గురించిన 2 భాగములు ఈ దిగువ నుదహరింపనైనవి. ఒకప్పుడు గోసంపదనుబట్టియే మానవుల విశ్వర్య పరిమితిని నిర్ణయించెడివారు. అట్టి గోసమితి నేటిమానవులకు పెద్దబరువైనది. ఇది నేటి కరన్సీవిలువ దిగతీతవలె నేయున్నది. కాని ఉన్న భేదమిదియే. పశుక్షీణతఅనగా నాణెపు విధానముతో సమతూగు గోవుల నాణెములవిలువ తగ్గుదల స్వప్రయత్నముచే నివారింప సాధ్యమైనది. ఈ ప్రయత్నము మూడువిధములు.

1. మహమ్మదీయులు తమ ఆహారముకొరకుకాని బలులకొరకుగాని గోవధలను మానవలెనని బ్రతిమాలుటలో శక్తిని వ్యర్థపరుపరాదు. ఆవిషయము వారి గౌరవమునకే వదలివేయవలెను.

2. గోవుల అభివృద్ధిపట్ల ప్రత్యేకశ్రద్ధ వహింపవలెను. ఇందుకుగాను గేదెపాలు కొయ్యి వాడుట మానవలెను.

3. సహజముగ చనిపోయినపశువుల చర్మమువాడుట, వాటి యితరభాగముల నన్నిటిని ఆహారముగాతప్ప ఇతరవిధముల పూర్తిగా ఉపయోగించుకొనుట, తోళ్లుఊరు పనిని మంచిస్థితిలోనికి తెచ్చుట.

అభివృద్ధికి కావలసిన సాధనములు జంతురక్షణశాలలలోను, గోశాలలలోను దేశమందంతటను సిద్ధముగనేయున్నవి. కాని అచ్చటచ్చట ప్రబలిన దురభిప్రాయము లను తొలగించి ఈ సంస్థలను సక్రమపద్ధతులపై నడపుట ఒక్కటియే ఆవశ్యకము.

" సీ॥ పరిశుద్ధికినిగోవు వరబుద్ధికినిగోవు
కర్మల సంసిద్ధి కాకరము గోవు
హవ్యమునకు గోవు కవ్యమునకు గోవు
భోజనసిద్ధికి బూజకదియ
ఐహికసుఖసిద్ధి కాశ్రయమగు గోవు
పరలోకసుఖ లాభకరము గోవు
భోగయుక్తికి గోవు రోగముక్తికి గోవు
ఘనతప్రసిద్ధి సాధనముగోవు

తేటగీతి - ఇట్టిధంబున జనులకు నెల్లపనులు
గోవువశమున నెప్పుడు కుదిరియుంట
గోవు జనులకునెల్లెడ సేవనీయ
మధ్యె ప్రత్యక్షదైవమై యహరహంబు॥"

"గోప్రభావము"

జంతువుల మరణములకు కారణములు

హిందూదేశములో లభించుచున్న హెచ్చుభాగము తోళ్ళు వధలవలనగాక స్వభావ మరణములవలన పాల్పడిన జంతువులవే. ఈ దేశములో మాంసాహారులు తక్కువయిన నందునను, హింసపట్ల ముఖ్యముగా పశువులను వధించుటపట్ల సమాజముగ ప్రతికూల భావము ఉండుటవలనను, హెచ్చుభాగము పశువులును, కొలదిభాగములు మేకలును, గొఱ్ఱెలును ముసలితనములోనే స్వభావముగ మరణించుచున్నవి పశుపోషణము అవకాశము తక్కువగానున్నచోట్ల పశువులు ఆహారములేక సగముమాడి రోగములపాలై చని పోవుట తటస్థించుచున్నది. పశువులలో అంటువ్యాధులు ప్రబలినపుడు వాటిని నివారించు ప్రయత్నములు తక్కువగానున్నందునకూడ పశువులు హెచ్చుగ మరణించుచున్నవి. తరచుగా సంభవించు అనావృష్టి ఫలితముగ చెలరేగు కరవులవల్ల అనేకప్రదేశములలో పశువులు చనిపోవుచున్నవి. ఇవిగాక ఇతరప్రమాదములు పాముకాట్లు, కొండరాళ్ళపడిన ఆపాయములు, రాళ్ళు కట్టలు విసరుటవలనగు ఆపాయములు, ఆడవిమృగములవలన ఆపాయములు ఇవన్నియు మనుష్యులకు లభించుచున్న తోళ్ళఉత్పత్తికి కారణములు. ఆకలి మంటచే చనిపోవు జంతువులలో ఎక్కువభాగము మనుష్యులకు పనికిరాని జంతువులు కొని, వారిపని తీరిపోయిన జంతువులుకొని ఆహారమయినవి. సాధారణముగ వీటి మొగము చూచువారెవరును ఉండరు. ఆక్కడక్కడ లభించు కొలది పచ్చికమీదనే వీటి ఆధారము. స్వభావముగ చనిపోయిన జంతువుల చర్మము పలుచనై ఎండిపోయి కాగితము వలె పటుత్వములేక యుండునని రాయల్ కమీషన్ ఆఫ్ ఎగ్రికల్చర్ వారు తెలిపిరి.

తోళ్ల పరిశ్రమ

ఇండియా గొఱ్ఱెల తోళ్ళ పరిశ్రమకు అనేక అవకాశములున్నవి. ప్రపంచములో కొల్ల మేడితోళ్లు లభించుటవలన ఆ పరిశ్రమలు మన దేశములో హెచ్చు కలవు. ప్రపంచము మొ మ్మిమీద గోర్లు ఇ పదికోట్లు. ఇందులో ఇండియాలో పదునారు కోట్లు. ప్రపంచంలోనున్న గేదెల ం నాలుగుకోట్ల డెబ్బది లక్షలలో మూడు కోట్ల నలుబది లక్షలు ఇండియాలోనే ఉన్నవి. మొత్తము ఇరువదికోట్ల ముప్పది లక్షల మేకలలో ఇండియాలో ఆయిదు కోట్ల మూడులక్షలున్నవి. మొత్తము ఏబది

ఆరువేలరు సిండిపట్ ం ఆచుచంటలో నున్నవి



శ్రీ పాలడుగు వీరరామచంద్రరావుగారి ఛాలెంజి బండపట్టు గెలిచిన గిత్తలు. చాల బహుమతులు బడసినవి. (శిరిపురం-గుం. జి.)



పైవారి పేరెన్నికగన్న వృషభరాజము



లోడా జాతి దున్న



పాలదూడలు



శ్రీ రావెల్ల వెంకట్రాయుయ్యగారి ఆబోతు
బెంగుళూరు ప్రదర్శనములో బహుమతి పొందినది జాజ్జవరం కృ॥ జి॥

కోట్ల ఏబదిలక్షల గొఱ్ఱెలలో ఇండియాలో నాలుగుకోట్ల పదిలక్షలున్నవి. ఈ పశువుల వలన ప్రతిసాలున సప్లయి కాబడుచున్న తోళ్లసంఖ్య ఆర్నాల్డుగారిచే మదింపు చేయబడినది.

ఆవు చర్మములు	20000000	ముక్కలు
గేదె చర్మములు	350000	,,
మేక చర్మములు	22000000	,,
గొఱ్ఱె చర్మములు	11500000	,,

ఇవిగాక ఇండియాలోని ఆడవులు సర్పములకును ఆడవి బల్లులకును ప్రసిద్ధములు. వీళ్లలో మొసళ్లకు తరుగులేదు. ఈ ఆడవి జంతువుల చర్మములుకూడ కొంతకాలము నుండి వ్యాపారసామగ్రిగా పరిగణింపబడుచుండినవి.

ఇండియాకు కావలసిన అన్నిరకముల చర్మములను తయారుచేయుటకు ఇవి వీలుగా నున్నవి. ఆవు చర్మములు సామాన్య జనులకు కావలసిన చెప్పులకు చౌకగా గిట్టుచున్నవి. మేకతోళ్లు ధనికులను స్త్రీ పురుషుల పాదరక్షల తయారీకుపయోగపడుచున్నవి. ఇవి అతిమృదువుగానుండి ప్రపంచములో నాణ్యమైన తోళ్లలో ఒకటిగా ఎంచబడుచున్నవి. గొఱ్ఱె తోళ్లు లైనింగునకు గేదె చర్మములు పాదరక్షల అడుగుభాగములకును, ఇతర పరిశ్రమలకును ఉపయోగపడుచున్నవి. ఆవు చర్మములు ట్రంకు పెట్టెలకును సూటుకేసులకును, సంచులకును, పట్టీలకును, పటకాలకునుకూడ ఉపయోగపడుచున్నవి. గొఱ్ఱె మేక తక్కిన ప్రాకేడి జంతువుల చర్మములు ఆందమైన విలువగల వస్తువులకు పనికివచ్చుచున్నవి.

తోళ్లకు సంబంధించినంతవరకు మనం దేశములో కావలసినదానికంటె ఆధికోత్పత్తి ఉన్నదని తలచుచున్నారము. ఇప్పటిస్థితినిబట్టి నిజమేకాని ఈదేశ ప్రజల జీవిత ప్రమాణము పెరిగినయెడల ఇప్పుడు లభించుచున్న చర్మములు ఈ దేశములోని ప్రజలకు మనిషికి సాలుకు ఒక చెప్పులజత వంతు సైనను సరిపోజాలవు. పాదరక్షలు నాగరికులైన వారికి వేషములలో భాగములు మాత్రమేకావు. ఆరోగ్యసూత్రముల ననుసరించి అవి అందరికి ఆవసరములు. ఇండియాలో ఏ కొలదిమందియో పాదరక్షలను ధరించ గలుగుచున్నారు. కోట్లకొలది డబ్బులేక పాదరక్షలు కొనుటకు డబ్బులేక పాదరక్షలు లేకయే తిరుగుచున్నారు. ఇండియా ప్రజల దారిద్ర్యము ఇండియా తోళ్లపరిశ్రమకేగాక పెక్కు ఇతర పరిశ్రమల బలహీనతకుకూడ కారణమగుచున్నది.

యుద్ధమునకు పూర్వము జర్మనీవారు మన ఆవు, గేదె తోళ్లను మేక తోళ్లను అమెరికావారు కొనుచుండిరి. ఈ విపరీతపు ఎగుమతులవలన ముడితోళ్లు మన దేశము

బుధవారం పుట్టినదున్న భూమినిదున్నిన; ప్రొక్కిన తోడైపండును

లోని పరిశ్రమల వారికి కావలసినన్ని దొరకుట దుర్లభమయ్యెడిది. యుద్ధ సందర్భమున తోళ్లు ఎక్కువ ఆవశ్యకమయ్యెను. ఇండియానుండి సప్లయించేయమని కోరిరి. బ్రిటిషు సామ్రాజ్యము ఆవశ్యకమును అప్పుడు గుర్తించెను. "హరిజన్"

విదేశీయుల పశుసంరక్షణ

"సీ॥ గోమాంసభక్షణం బేమానవునికైన
రుజనుగల్గింపజేయు రూఢిగాను
నాత్మోపయోగమై యాలజంపినవాడు
బ్రహ్మహత్యనుమించి పాపియగును
నితరోపయోగమ్ము నెంచి గోవులజంపి
మాంసమమ్మినవాడు మాసిపోవు
దనయంత దానుజచ్చిన గోవుమాంసమ్ము
దినువాడు చండాలమునజరించు

గీ॥ సేవ్యమనిగాని గోవును నొవ్వజేసి
చాని మాంసమ్ముగాని దుగ్ధమ్ముగాని
మూత్ర పురీషముంగాని పుచ్చుకొన్న
వాడు నశియించు పాపియై వసుధయందు."

"మాగతల్లి"

అమెరికా సంయుక్తరాష్ట్రములందు మసాచ్యూసెట్సు రాజ్యమునగలదు. అందు గోర్డన్ కాలేజీఅను పేరుగల ఒక కృషివిద్యాలయము గలదు. దాని ప్రధానాధికారి "మిస్టర్ జాన్ హెచ్ గెహర్సు అనునతడు. ఈతను వ్యవసాయ సంబంధమగు గ్రంథము లనేకములు వ్రాసెను. అందొక గ్రంథము "టూయిల్ స్టాల్ ఫెడ్ బీఫ్" అనునది. ఈ గ్రంథములయొక్క ఆరవ అధ్యాయమునందు పశుజాతి ఉపయోగమును గురించి చిరు, వాని మహత్త్వమును గురించియు, గొప్ప వర్ణనలుచేసెను. ఏ. డబ్ల్యు. బెక్వెల్ తన "సాయిలో" అను గ్రంథములో పశువులకూర్చి చక్కగా వర్ణించి. అమెరికా యుక్తరాష్ట్ర విద్యాలయములు ఏబదిసంవత్సరములపూర్వము లెలిసి కొనిన గ్రంథములు భారతదేశ మహారాష్ట్రులు ఆసేకచేల సంపన్నరములపూర్వమే లెలిసికొనియుండిరి. ఈ విద్యార్థులు పశుపోషణ గోమహత్త్వమును తెలిసికొనినప్పటి నుండియు వారుగోజాతులు ఇంకను జాగ్రత్తగా పోషించుచుండిరి. ఇప్పుడు ఖిచ్చుట

గోవులు నివసించుటకుగాను రాత్రింబవళ్ళు చాలినంత నిర్మలవాయువును పండుకొను టకు తిరుగుటకు పరిశుభ్రమగు స్థలమును, నిద్రించుటకు మెత్తని గడ్డిగాన్పులును లభించు నట్టి ఏర్పాటులతో పశుశాలలు నిర్మింపబడుచున్నవి. ఆస్ట్రేలియాలో పశువు లతివిశేష ముగా పోషింపబడుచున్నవి. ఆస్ట్రేలియా గ్రేట్ బ్రిటనులలో షార్తార్ జాతులు పెంచ బడుచున్నవి. ఆ దేశమందలి వ్యవసాయమును ఉపయోగింప బోకు కనుండు పశువులను మాంసాహార సంపాదనకొరకు, పరిశ్రమాభివృద్ధికొరకు ఆధారభూతముగా నున్నవి.

ఆంగ్లేయులకు గొడ్డుమాంసమనిన ప్రీతి. కావున వారి హిందూదేశ గోవధ ముస ల్మానులకంటె అతివిశేషముగా ఆంగ్లాధికారులకొరకు కొనుకొనుచున్నదని గాంధి, మాలవ్య, దయానంద ప్రభృతులు తెలిపిచ్చియుండిరి. సైనికులు ఒకసందర్భమున సైనికులు గోగర్భమునుపైనే నడతురుచుండురని చెప్పియుండిరి. ఆనగా గోమాంస భక్షణమునకే వారు యువిద్భూరుచుందురని భావము. ఆంగ్లేయులు గోవృషభముల ఆనేకకోట్లు పోషించి క్రొవ్వెక్కినటుల చేయుదురు. ఇటీవల చాల వేలకొలది ఎద్దు దూడలు ప్రస్తుత యుద్ధమిలిటరీవారికొరకు వధింపబడినవి. అందుచేతనే పశువులధర, విలువపెరిగినది. కైతులు పశువులవిలువ తెలిసికొని చాలా జాగ్రత్తతో చూచు చున్నారు. పాశ్చాత్యులీ పశుమాంసమును ఆనేక పిండివంటకములు తయారు చేయుదురు.

క్రీస్తుశకారంభమునకు పూర్వమే సిరియా మున్నగు ప్రాంతములందు ఆర్యా వర్తమునందు పశుజాతి కొనసాగెనని ఆరిస్టాపు మహాశయుడు వ్రాసియుండెను. హిందువులకు, గ్రీకులకు, రోమనులకు, ఐరుప్యులకు, హెబ్రూలకు పశువులు వెండి బంగారములకంటె విశేషప్రియతమములుగా నుండుట నిజము. ఆవులే వారి కల్పతరు వులు. కామధేనువులు. హెసాయిడ్ అను నొక ప్రాచీన గ్రీకు కవీశ్వరుడు తన గ్రంథమునందు బండ్లులాగుటకు పొలములు దున్నుటకు తొలిచిన్నిదూడను నిండిన కోడెను కట్టుట యుక్తము. కారణమేమన వీని కొపయోగమున్న పని చెప్పుటకి తన చిన్నితనపు చేష్టలు పాగరుబోతుతనము తగ్గిన, ఆప్పుడు ఆవి చెప్పినట్లు వినును. లేకున్న కొడిని బండిని తునకలు తునకలుగా విరగగొట్టును. హిందువుల హెబ్రూల గ్రంథములలో పసు పోషణావిధానమునుగూర్చి ఆనేక ప్రమాణములు గలవు. ఇప్పటికిని ఇండియాలోవలె ఫ్రాన్సు జర్మనీ రష్యా బల్గేరియా రొమేనియా ప్రాంతములలోను పొలముపనులు చక్కి బెట్టుటకు పశువులే చాలావరకు ఉపయోగపడుచున్నవి.

పశువులను బాధపెట్టుట

ఎన్ని పడరానిపాట్లు పడుచున్నను తమ బాధలను చెప్పుకొనుటకు పశువులకు నోరులేదు. అట్టి మూగజీవులను సదా ప్రేమించవలెను. ఈ విషయమున బౌద్ధ, జైన మతాదర్శము లనుస్మరణీయములు. కృషికులు పశువులను బాధపెట్టుట తప్పని సరియై

నను ఆబాధలు సాధ్యమైనంత తక్కువగ నుండవలెను. ఇంగ్లండు మున్నగు దేశము లలో పశువుల వెగుమతిచేయు విషయములో వానినిపెట్టు బాధలపరిమితములు. శక్తిలేక కదలని జంతువుల చెవులలో నూనెను పోయుట, చెవులలో గడ్డిత్రుక్కి నిప్పు ఆంటించుట, తోకలు విరుగదీయుట మున్నగు అనేక ఘోరకృత్యములు చేయుచుండురు. పశువధవలన ప్రత్యక్షముగా గాకపోయినను పరోక్షముగావచ్చు నష్టము లనేకములు. కటికవృత్తి ఎక్కువగాయున్నచోటులనే నేరము లెక్కువగా జరుగుచుండుట అందరికి తెలిసినవిషయమే. లండనుపట్టణములో వందలకొలది కటిక దుకాణములు గలవు. ఆ పశువధ చేయునపుడు వాని వేడిరక్తమునకై అనేకమంది బాలురు చెంబులు పుచ్చుకొని వెళ్ళుదురు. ఆచటివాతావరణమున చిన్నతనమునుండి క్రూరదృశ్యములను చూచుట కలవాటుపడినందున వారిలో చాలామంది కిరాతకులు క్రూరాత్ములు తయారగుచున్నారు. ఆచట జరుగు నేరములకు, క్రూరకృత్యములకు హద్దులేదట. సంయుక్త రాష్ట్రములలో జరుగుచున్న హత్యానేరములు చాలావరకు కటికవృత్తియందున్నవారి చేతనే చేయబడుచున్నవి.

టాలుస్టాయికవి వర్ణన

ఈ కవిగారు వ్రాసిన ఒక గ్రంథములో ఈదిగువగీతిగా వర్ణింపబడెను. ఈ భయానకదృశ్య వర్ణనలు ప్రతివారును చదువదగినవే. "ఆది జూన్‌మాసము. ఆరోజు ట్రేనిటీ పండుగకు ముందు శుక్రవారము. కటికదుకాణముల బజారంతయు జనసమూహముతో క్రిక్కిరిసియుండెను. ఎద్దులు ఆవులు ఆవుదూడలు బండ్లకు కట్టివేయబడియుండెను. గుట్టలుబండ్లనుండి ఆనేకఆవుదూడలు దుకాణములలోనికి దింపబడుచుండెను. కొన్ని బండ్లు దుకాణములనుండి పశుశిబములను మోసికొనిపోవుచుండెను.

వేలబడియున్న ద్వారమున కెదురుగా దుకాణములలోనికి ఇద్దరు మనుష్యులు ఒక బలిసిన ఎద్దును బలవంతముగా లాగుకొనిపోయిరి. లోపలికి వెళ్ళినతోడనే ఒక కటికవాడు తన బలముకొలది ఆ ఎద్దు ఆబ్బుపై ఒక్కటి దెబ్బవైచెను. వెంటనే ఆది భూమిపైబడి తన నాలుగుకాళ్ళతోను వెనుకభాగముతోను విలవిల కొట్టుకొనసాగెను. తక్షణమే మరియొక కటికవాడు దాని కొమ్ములు పట్టుకొని తలను బొక్కబోర్లగా త్రిప్పెను. ఇంతలో ఇంకొకడు తన కత్తితో దాని గొంతుకను పరపరకోసెను. గక్కసికములను బట్టలు ధరించిన ఒక భద్రవాహు ఆ ఎద్దు కత్తుకనుండి ప్రవహించుచున్న రక్తము నొక పళ్ళెములోనికి పట్టెను. ఆ పళ్ళెము నిండుటతోడనే దానిని ఆబాలుడు అల్యూమినిమ్ ఫ్యాక్టరీకి తీసుకొనివెళ్ళెను. ఇటులనే మరొకపళ్ళెము నిండెను. కాని ఇంకను ఆయెద్దు పొట్ట వెనుకకాళ్ళు కొట్టుకొనుచునేయుండెను. రక్తము ప్రవహింపుట ఆగిపోయినతోడనే కటికవాడొకడు దాని తల పైకెత్తి చర్మము వొలిచెను. తెలుపు నరములతోనున్న ఆ ఎరుపుదేహము చూచుటకు వికృతముగా నుండెను. ఇంకను ఆ

దెబ్బ కొట్టుకొనుచునే యుండెను. ఈరీతిగా ఒకగానితరువాత నొకటిని చంపుకునే యుండిరి." ఇట్టి ఘోరకృత్యములు కన్నులార జూచిన యే మానవుని గుండెలు సమసిపోవు!

ప్రాచీన ఋషీశ్వరుల పశుధర్మ సూత్రములు

దివావ్యక్తవ్యతా పాలే రాత్రౌ స్వామిని తద్గృహే
యోగక్షేమేఽన్యథా చేత్తుపాలో వ్యక్తవ్యతామితి ॥

పగలంతయు పశువులన్నియు కాపరుల స్వాధీనములోనుంచి మేపుచురు. కాబట్టి వాని మంచిచెడ్డలన్నియు వాడే చూడవలయును. అందువలన నా పశువుల కేమైన ప్రమాదము వచ్చినపుడు కాపరులదే బాధ్యతయైయున్నది. సాయంకాలమునప కాపరులు పశువులను తోలుకొనివచ్చి తమ యజమాని గృహమందు కట్టివైచి వెళ్ళుదురు. ఆ సమయములో యజమానిదె బాధ్యతయైయున్నది.

గోపః క్షీరభృతో యస్తు సదుహ్య స్వగృహాతో వరాన్
గోస్వామ్యనుమతే భృత్యాః సా స్యాత్పాలే ఽభృతేభృతః॥

కాపరికి కూలి ఈయనిచో యజమానికి పదియవపుల పాలను పిండియిచ్చి తాను ఒక ఆవుపాలను తనకూలిక్రింద పిదుకొనవచ్చును.

నష్టం వినష్టం కృమిభిః శ్వాపాతం విషమే మృతమ్
హీనం పురుషకారేణ ప్రదద్యాత్పాల ఏవతు॥

కంటికి కనుపడినది, పులుగులచే మిక్కిలిచే తినబడినది, పల్లపుగుంటలు మొద లగువానిలోబడి చచ్చినది, కాపరిలేనిది, పాడిపోయినది, యట్టి పశువును కాపరియె తెచ్చి ఈయవలెను.

విషుష్యతు హృతం చోర్నపాలో దాతుమర్హతి
యదిదేశేచ కాలేచ స్వామినా సన్నిధౌసతి॥

దొంగలు దొమ్మిచేసి పశువులను అపహరించినపుడు అవిసమయము కాపరి వెంటనే యజమానికి దగ్గరలోనున్నప్పుడే చెప్పినచో కాపరి నష్టమొనవలసిన బాధ్యతలేదు.

నా వినీతై ర్వజేద్గుర్వై ర్న చ సహాధ్యాయిభి ర్వీతైః
న భిన్నశృంగాక్షిభి ర్న వాలధి విరూపితైః ॥

లంకా మేతము, గోదావరి ఈతము సరి

తుంటరివి, ఆకలిరోగములు గలవి, కొమ్ములులేనివి, గ్రుడ్డివి, గిట్టలులేనివి, తోకలేనివి యగు పృషభములను గట్టినబండ్లలో ప్రయాణము చేయరాదు.

పంచ పశ్వానృతే హంతి దశహంతి గవానృతే
శతమశ్వానృతే హంతి సహస్రం పురుషానృతే॥

చతుష్పాద జంతువునిషయమై ఆబద్ధము చెప్పినవాడు ఆయిదుగురు బంధువులను నరకమున త్రోసినవాడగును. గోవుల విషయమై అబద్ధమాడినవాడు పదిమందిని, గుఱ్ఱముల విషయమై అబద్ధమాడినవాడు వందమందిని, మానవుల విషయమై అబద్ధమాడినవాడు వెయ్యిమంది బంధువులను జంపినపాపమును బొందును.

అనిర్దశాహాత్ తూత్ నూతాత్ వృషాత్ దేవశూం స్తథా
సపాలాన్వా విపాలాన్వా న దండ్యా న్మనురబ్రవీత్॥

ఈని పదినిమములు గూడ గడవని గోవులను, చక్రము శూలము మొదలగు నన్ను వేసి విడిచిన యెద్దులను, మరిహరాదులగు దేవతలకై ఆద్యువేసిన యెద్దులను, గాపరులతోనున్నను లేకున్నను పొలములలోని సస్యములను దినుదున్నను వానిని దండింపరాదు.

క్షేత్రేష్వన్యేషు తు వశుస్సపాదం పణ మర్హతి
సర్వత్ర తు సదోదేయః క్షేత్రికస్యేతి ధారణా॥

మార్గగ్రామ సమీపేతర ప్రదేశములందలి పొలములలో గోవులు మేసినచో రూపాయి పావలా జరినూనా విధించవలెను. తరువాత గోవులు తినిన మేతిఫలమును కాపరిగాని యజమానిగాని పొలము యజమానికి ఈయవలెను.

న వారయే ద్ధాం ధయంతీం న చాచక్షీత కస్యచిత్
న దివీంద్రాయుధం దృష్ట్వా కస్యచిద్దర్శయే ద్బుధం॥

పిరు త్రాగునున్న యావునుగాని, పాలు పడుచుదున్న మూడనుగాని నివారింపరాదు. పాలు దీయునప్పుడు మాత్రము నివారింపవచ్చును. ఇతరుల మూడలు పాలు గుడుచునపుడు వారికి జెప్పరాదు. ఇంద్రధనస్సును ఆకాశమున జూచి యాదోషము నెరిగినవాడయి యుండియు ఇతరులకు మాపరాదు.

పిబంతీషు పిబేత్తోయం సం విశంతీషు సంవిశేత్
పతితాం పంకలగ్నాం వా సర్వప్రాణైస్స ముద్ధరేత్॥

గడ్డగడ్డకు పుట్టెడుపిల్ల తాగినా రెడ్డే సేద్యము చేయవలయును

గోవులు త్రాగుటకు నీరుపోసినతరువాత తాను త్రాగవలయును. అవి తరుండిన తరువాత తాను పరుండవలయును. రోగముచేత క్రిందపడినను, బురదలో దిగబడినను శక్తికొలది ప్రయత్నించి లేవదీయవలెను.

కుశైః కాశైశ్చ బధ్నీయా ద్గోపశుం దక్షిణాముఖమ్
పాశలగ్నాగ్ని దగ్ధేతు ప్రాయశ్చిత్తం న విద్యతే॥

గోవును దర్భత్రాళ్లతోను, రెల్లుత్రాళ్లతోను దక్షిణాభిముఖముగ కట్టవలెను. ఈత్రాళ్లకు నిప్పుతగిలి కాలిపోయినను కొంచెము సంతాపము మాత్రమే కలుగును. కట్టి వేసి యుండగా గోవు అగ్నిదగ్ధమయ్యె నేని ప్రాయశ్చిత్త మేమియులేదు.

కూపభూతే తటాబంధే నదీబంధే ప్రపాసుచ
పాసీయేషు విపన్నానాం ప్రాయశ్చిత్తం న విద్యతే॥

గోవులు నీరుత్రాగుటకై లోతుదిగుడు బావులలోనికి, మెట్లుకట్టియున్న పెద్ద తటాకములలోనికి, నదుల ఆనకట్టలలోనికి, నీరు త్రాగుటకై కట్టించిన పెద్ద రాతితొట్టి లోనికి దిగి మరణించిన యజమానికి ప్రాయశ్చిత్తము లేదు.

పశు సంపద

రెండవ భాగము

ప్రాచీన భారత రైతు

"మలమల యెండలో మాడుచునుండి
వడవడ జలిలోన వడకుచునుండి
మూగపసులతోడ ముచ్చటల్ సలిపి
అంటు డొక్కలతోడ నాకలిమంట
నారుగాలంబును దీరిక లేక
దుస్థితిం దలచుచు దున్నుచునుండ
పదనారగా మేడి పైకిదున్నంగ
సుడిగొని యట్టిట్టు స్రుక్కుచునుండి
మతి పండ్లబిగువ్రులో మాటాడ లేక
దున్నుచుండెడి మాతి దుర్గతిజూడ"

"ఆచార్య రంగా"

ప్రాచీన భారతరైతు సితిగతులపై ఒకసారి దృష్టి ప్రసాదించిన విశదమగును. ఆతనెంత స్వతంత్రముగా, సంతోషముగా నుండువాడో, భారతదేశపు శాంతి సౌభాగ్యాలు కలిగి వర్ధిల్లుచు యితరదేశాల దృష్టినికూడ ఆకర్షించుటకు ఆతను ఏరీతిగా కారకుడయ్యెనో మనపు గోచరించును. ప్రాచీనరైతు తన యింటబుట్టిన ఎద్దులతో సేద్యము చేసికొనుచు, తన పశువుల ఎరువుతో పొలమును బలపరచుకొనుచు, మిగతా ఎరువును వంటచెరుకుగా నుపయోగించుకొనుచు, కష్టకాలములో ఉపయోగించుకొనుటకు తగిన ఆహారపదార్థముల నిలువచేసికొనుచు, పాలు నెయ్యి తానుత్రాగినంత వరకు త్రాగి మిగిలినవి నగరములలో అమ్మగొని యింటిఖర్చులకు కావలసిన ధనమును సంపాదించుకొనుచు జీవయాత్ర సాగించుచుండేవాడు. తన పుట్టింటమనుషు కావలసిన గుడ్డలు తానే స్వయముగా వడికి తయారుచేసికొనెడివాడు. ఈరీతిగా అన్నివిధముల ఆతను స్వతంత్రమును, ఆనందమును, అనుభవించుచుగలిగెడువాడు. సంతుష్టులు స్వయంపోషకు

చాలుశ్రీందదున్ని బ్రతికినవాడు; చేనుశ్రీందదున్ని చెడినవాడు లేదు

లైన ఇట్టిరైతుల మయమైన దేశము మొత్తమ్మీద శాంతిసౌఖ్యముల ననుభవించినదిం. ఈ శాంతిసౌఖ్యములకు మూలాధారము ఏమిటని తెలిసికొనగా; పాడికి పాడిపశువులు, దుక్కికి ఎద్దులు, సంతానోత్పత్తికి ఆబోతులు, రైతులకు నిత్యానందముగానుండెడి గోగణమువల్లనే! ఆకాలములో పశుగ్రాసము ఎక్కువగానుండెడిది. పల్లెప్రక్కనే బీడుభూములుండెడివి. అందువలన ఎద్దులు, దిత్తనములు, ఎరువులు, మున్నగువాటిని కొనుటకు అప్పులు తేవలసిన ఆవసరము కన్పట్టెడిదికాదు. కాని కానుకాను దుర దృష్టవశమున యీ శాంతి సౌఖ్యములకు మూలాధారములైన పశువులసంఖ్య వానాటికి సన్నగిల్లుచున్నది. సాంప్రదాయ పశు జాతి నిర్మూలమగుచున్నది. ఈ కాలములో రైతులు వ్యవసాయము చేయుటకు చాలాయిబ్బందిపడుచున్నారు. కూలియాం విపరీతము. పశువులకు పెట్టు దాణాగింజలు విపరీతమైనధరలవలన కొనలేకున్నారు. సరిగ్గా ఆహారము పశుచికిత్స లేక కృశించుచున్నవి. గాలి పైరు ప్రభుత్వము చేయుచున్నది.

ఎద్దులజత ఒకటికి బండ్లపనిగాక 17 ఎకరములభూమిని సాగుచేయగల వనుకున్న ప్పటికి యిప్పుడు తక్కువలో తక్కువ పొలాన్నుఎకరములకు ఒక్కజత చొప్పున దున్నుచున్నది. ఆనగా కి! మిగిలినపని చేయుచున్నవన్నమాట. పాలము లేకపోవడం దున్నటలేదన్నమాట. అందుచేత దుక్కికి కొనులు శాశ్వతముగా పెట్టిపోవుచున్నవన్నమాట. దానితోపంటలు క్షీణించిపోవుచున్నవి. పొలమును చాలినంతగా మన్నాలను ఎద్దులసంఖ్యను హెచ్చు చేయవలెను. ప్రతిసంవత్సరము 1961 నుండి 1971 వరకు ఎంతలేదనుకొన్నా వ్యవసాయముమనకు రకరకాలుగా ఎద్దులు సప్లయికావలసిఉన్నది. అట్లుకావలెనంటే కనీసంలెక్క వెచ్చించవున్న 38312994 ఆవులుచాలవు. పైగా పిట్టిలో ఎక్కడ ఎంత ఎద్దులు ఎక్కువగా మిగులుచున్నవి, ఎంతలేవో ఆయా ప్రాంతాలకు ఎద్దుల సంఖ్యను సరిపోవాలవు. ఈ విధంగా చూసుకొన్నప్పుడు ప్రభుత్వమువారు ఎన్నియందునో ఆసంఖ్యను పూడ్చుటకు సరిపోయినన్ని కోడెదూడలకు పుట్టుకనుండి ఆవు పాలుపోయుట మానేటికి 20 పృద్ధాప్యమువచ్చి యింకేపనిలోకి లేకుండా పోవునంతవరకు గల మధ్యకాలమంతా గురుం. అట్టి మనవలన వాటిని కాపాడువిషయములో మనమందు పుట్టుకనుండి మరణమువరకు ప్రతిక్షణము కాపాడుకొనుటకు మధ్య హెచ్చు వ్యవధి ఎవ్వడెవడమువలనగాని అగుచున్నది. కాబట్టి రైతులు, ప్రభుత్వము పశుపృద్ధియందెక్కువ మక్కువ చూపవలెను.

ఎడ్లమందలలో ఎద్దుల్ని ఎన్నుకొనుటలో మీరు ఒక విధానమును పాటించుట అవశ్యముగా నుండును. ఆచ్చట పశువైద్యులు మీకు సహాయపడగలరు. మీరు ఎన్నుకొనుటకు పనికివచ్చునవి. పొలముపనికివచ్చునవి. మీరు ఎటువంటి పనిచేయుటకు వాటిని మంచిబలముగల పటుత్వముగల ఎముకలను కండరాలను పెంచుదురు. పాలు యిచ్చువాటిని ఎక్కువపాలుయిచ్చునట్లు పెంపొందించి వాటిపాలనుతీసి వెన్న జున్ను గడ్డపాలు తయారుచేసి మనదేశములకు "గొల్లభామమార్కు గడ్డపాలు, పోల్సన్ వెన్న" లను నామములతో ఎగుమతి చేయుదురు. బాగుగా కండబట్టిన తరువాత చంపి

ఇనుకకేఁడున్ని బాగుపఱినవాఁడు; బంకచేలమున్ని చెఱిసినవాఁడు లేఁడు

ఆ మాంసమును డబ్బాలలో పెట్టి విదేశములకు ఎగుమతి చేయుదురు. ఈ పరిశ్రమలకు పుట్టినిల్లు ఆస్ట్రేలియాదేశము. దీనినే ఇంగ్లీషులో "బేబీ బీఫ్ పరిశ్రమ" యందురు.

మనదేశములో మంచిరకముల పశువులు కొలదిగానున్నవి. ఒంగోలుజాతి పశువులు ప్రపంచములో ఎచ్చటనులేని విదేశీయులే ఒప్పుకొనుచున్నారు. మైసూరు సంస్థానములోనున్న ఆమృతమహల్ జాతి, కోయంబత్తూరు జిల్లాలోనున్న కంగాయంజాతి, బెంగాలు జిల్లాలోనున్న అలంబాడీజాతి, గుజరాతీ జిల్లాలోనున్న కాంక్రేజుజాతి, పంజాబుదేశములోనున్న మరియూనా షహివాల్ జాతి మున్నగునవి మనదేశములో ప్రశస్తమైన జాతులుగా పరిగణింపబడుచున్నవి. శీతోష్ణపరిస్థితులనుబట్టి జాతులుకూడ వృద్ధియగుచుండును. ఎక్కువవర్షములుపడియు మలబారు, బెంగాలు ప్రాంతములందుండు పశువులు పొట్టివిగానుండును. ఎక్కువ పొడిగానుండు సింధుప్రాంతములందుండు పశువులు బలముగాను, ఎత్తుగాను అందముగాను యుండును. మైసూరు ప్రాంతములందుండు పశువులు దృఢమును ఎముకలుగలిగి ఎత్తుగా అందముగానుండును. ఒంగోలు ప్రాంతములందుండు పశువులు ఘనసారిమెక్కువగా నుండుటవలన ఎత్తుగానుండును. మున్నలకు గేదెలకు వర్షము తక్కువగల ప్రాంతము లందున్నను పరవాలేదు. బొంబాయిజిల్లా మాహిల్ అను గ్రామములోని గేదెలు పెద్దవిగ బలిష్టముగనుండును. అచ్చట వర్షము తక్కువగానుండును.

పశుసంపద సంవత్సరాదాయము

భారతదేశములోని పశుగణాభివృద్ధికిని, పాడిపరిశ్రమాభివృద్ధికిని సాధనోపాయములను సూచించుటకై ఒకకమిటీని ఈ మధ్యకాలములో నియమించిరి. కమిటీ అధ్యక్షులు శ్రీ డాల్ నార్మన్ పి. రైట్ గారు నవంబరునుంచి మార్చివరకు దేశములో పర్యటన మొనర్చి ఈ రీతిగా తెలిపిరి. సంవత్సరాదాయము పశువుల మూలముగ సుమారు 1900 కోట్ల రూపాయలని తేల్చిరి.

పాలుపెరుగు మొదలగువానివలన	810	కోట్లరూపాయలు
వ్యవసాయపనులవలన	612	,,
ఎరువులవలన	270	,,
వ్యవసాయేతర పనుల వలన	161	,,
తోళ్ళు చర్మము ఉన్ని మాంసము వలన	45	,,

పశుసంఖ్య - ప్రభుత్వసహాయము

రైతు సంపదకు పశుసంపదయే మూలాధారము. పశుసంపదలేని రైతుసంసారము ధాన్యములేని కొట్టమువంటిది. పశుసంపదను వృద్ధిచేయుటకు ప్రభుత్వము కొంత

వరకు సహాయపడుచున్నది. కాని రైతుకూడ శ్రద్ధతీసికొనినచో ఈ సహాయము పరిపూర్ణత పొందలేదు రైతుప్రభుత్వమిచ్చిన సహాయమునుతీసికొనినకాదు. ప్రభుత్వముసకు ఆది చేయుసహాయము సద్వినియోగపడు మార్గములను రైతు నచ్చజెప్పవలెను. అప్పుడే ప్రభుత్వముయొక్క సహాయమును రైతు సక్రమముగా పొందగలుగును.

ప్రపంచము మొత్తంమీదనున్న పశువులసంఖ్య సుమారు 70 కోట్లు. భారత దేశములో పశుసంఖ్య 24½ కోట్లు. ఆంధ్రములో మద్రాసు రాజధానిలోని సంఖ్య 8 కోట్లు. ఆంధ్రరాష్ట్రములో దాదాపు 2½ కోట్లు యుండును. దేశములో పండు పంట కొరకు ప్రజలతోపాటు పశువులు పాపలాడుచు ఉభయులు పాటుపడుచున్నారు. గేదెజాతినికూడ కలుపుకొనిన దేశములో ప్రతివంద మనుష్యులకు 60 పశువులున్నవి.



పశువుల సంఖ్య

భారతదేశములోని పశుసంఖ్య

భారతదేశ రైతునాయకులు, పశుసేనాభిమానులు నగు శ్రీ ఆచార్యరంగా ఎం. ఎల్. ఏ. గారు భారతదేశములోని పశువుల వివరములు ఈ దిగువ తెలిపియుండిరి.

ఎద్దులు 4628307	లేగదూడలు 31653341	గేదెదూడలు 11098661	
కోడెలు 46762653	దున్నపోతులు 5193396	గాడిదలు 2534919	
ఆవులు 30532054	గేదెలు 15116893	బండ్లు 7506114	

భారత సంస్థానములలోని పశుసంఖ్య

ఎద్దులు	1863433	లేగదూడలు	626580	గేదెదూడలు	3756143
గోడెలు	11888808	దున్నపోతులు	1008342	వాగళ్ళు	5843276
ఆవులు	13430983	గేదెలు	1479781	బండ్లు	1827797

భారత వ్యవసాయ ము — పాటుపడు పశువులు

ఈక్రింద ఇవ్వబడిన [illegible] రాష్ట్రములలో వేరువేరు రాష్ట్రముల యందు పశుసంఖ్య ఎంతవరకు [illegible] తెలిసికొనవచ్చును. ఇంటియొక్క ఆచటి జనసంఖ్యకును పశుసంఖ్యకును సంబంధము నూరు ఎకరముల భూమికి ఎన్నెన్ని సాధారణ పశువులు ఎన్నెన్ని ఎడ్లులు వంటివి [illegible] గ్రహించవచ్చును. ప్రతిరాష్ట్రమునందు సహజముగనున్న పశుజాతిని పరిపుష్టి పరుచుటకు [illegible] నిర్మాణము చేయబడినవి.

రాష్ట్రము	సాగుభూమి	పశువుల సంఖ్య	జనులకు పశుసంఖ్య
అస్సాం	5,975000	5785000	76.1
బెంగాలు	23528000	25491000	54.6
బీహారు ఒరిస్సా	25,269000	20728000	61.0
బొంబాయి	27492000	8480000	57.0
సింధు	4425000	2326000	70.9
బర్మా	17046000	6267000	47.4
మధ్యపరగణాలు	24395000	11671000	83.9
మద్రాసు	33339000	22111000	52.2
పంజాబు	26940000	15237000	73.7
సంయుక్త రాష్ట్రములు	35121000	31046000	68.4
మొత్తం	226[illegible]0000	150978000	61.1

చెన్నరాజధాని పశువులు

చెన్నరాజధానిలోని పశువులు చాలా కాలమునుంచి నుంచి పేరుప్రతిష్టలలో నున్నవి. ఇంకను మైసూరు ఒంగోలు వెల్లారు ప్రాంతములలోని పశువులు ఎక్కువ సాంప్రదాయముగ నుండును. పశువులకు [illegible] సామర్థ్యములు చూచుటయు కొన్ని కొన్ని సంతలయందు పోవ తరుచూ హాలపడ వలయును. దక్షిణదేశములో పశువుల సంతలు తిరుచునాపల్లి, మధుర తిరునల్వేలి మున్నగు జిల్లాలలోను ఉత్తరమున అనంతపురం బళ్ళారి మొదలగు జిల్లాలలో గలవు.

ఒంగోలుజిల్లా పశువులు చూచుటకు చాలాచాలదుగానుండును. కాని కొన్ని ప్రత్యేకపు పనులయందు [illegible] కలిపెదరు. కాని మైసూరు పశువులతో సర్వవిధముల

భేదించును. ఆని ఆకారములో నాలా పెద్దవిగను మిక్కిలి వినయ విధేయతలు కలిగి యుండును. పెద్దబరువులు ఈడ్చుటకు ఉపయోగించును కాని మోటారు పశువులు రోడ్లమీద నడచుటయమాత్రమే చూపయోగము. ఇంకను బలమైన పాదములు కలిగి చాకచక్యముగా మిక్కిలి ధైర్యముగానుండును.

రాజస్థానియొక్క శీతోష్ణస్థితి వివిధప్రాంతములలో వివిధరూపములుగా నుండును. శీతోష్ణస్థితిగూడ పశువుల శిక్షణయు కొంతవరకు కలుగజేయుచున్నది. కోయంబత్తూరు ఆలంబాడి పశువులు చాలాతేజస్సుగల దరలను ఉత్పత్తి చేయబడినను. దక్షిణ కోయంబత్తూరులోని పశువులు ఆకర్షణసంపత్తిగలిగి పనిచేయుచున్నను. దక్షిణదేశపు వేడిప్రాంతములలోని సామాన్య పశువులు పది లేక పండ్రెండు సంవత్సరములు పని చేయును. ఇంకను దిగువ దేశములలో పూర్ణ బాలారోగ్యములేని పశువులు రెండు లేక మూడుసంవత్సరములే పనిచేయును. ప్రతి యేడు నల్లకాడి చేలలో అవసరమైన తిరునల్వేలి, దక్షిణరామనాడు, మధురజిల్లాలలో కంగాయం పశువులుకూడ ఇప్పుడు వ్యవసాయవృత్తికి ఉపయోగపడుచున్నవి. ఆకారపు పశువులు "మలయమాడు" అని అనంతపురం జిల్లాలో పిలువబడును. ఇవి పదిసంవత్సరములు పనిచేయును.

పశువులు చిన్నతనమునందు ఒక దేశమునుండి మరియొక దేశమునకొనిపోబడిన యెడల ఆయాదేశపు శీతోష్ణస్థితులపై అని అలవాటగును. దక్షిణమలబారులోకూడ కొంతమొత్తముగల పశువులు మేపబడుచున్నవి. పడమటి తీరమునందు నివసించు పశువులు కొంతకాలము పచ్చిగడ్డి బాగుగాతినును. చాలాకాలము ఆహారము లేక మల మల మాడును. కంగాయం, ఒంగోలు ప్రాంతపు భూములలో నున్న మెప్పుగా నుండుటచే పశువులఎముకలు దృఢముగానుండును. అందుచేత మొదటిరకము పశువులుగా పరిగణింపబడుచున్నవి. పడమటితీరపు ప్రాంతము పిలగిరి ప్రాంతము గంజాం ప్రాంతములలో ప్రతిపల్లెకు నల్లకాడిభూములు ప్రత్యేక తెలుపుగోములు, నూతుల వ్యవసాయపు మెట్టభూములుగలవు. ఎటినినాగి చేయుటవు చాలాపశువులు కావలెను. నల్లకాడి భూములలోని రైతులు పశువులను జాగ్రత్తగా మేపుదురు. ఎట్టిలేకడి భూములలో రైతులు మంచిబలము గురుపుగల పశువులను మేపరు. నూతులక్రింద పొలములు సాగుబడిచేయు ప్రదేశములలోని ఎర్ర నీటిని త్రాగినంచి లాగ పలసి యుండుటవలన మంచిబలముగల ఎద్దులుండవలెను. కోయంబత్తూరులో నున్న నూతులు దత్తమండలములోని పెద్దమోటలు నల్లకాడి భూములలోనున్న పెద్ద ఎద్దులే యుండవలెను.

ఆంధ్రరాష్ట్రములోని పశుసంపద (వేలలో)

ఈ క్రింది పట్టిక శ్రీ మా జీ పాల్ అసిస్టెంటు సెక్రటరీ యం. బాపినీడుగారు వ్రాసిన ఆంధ్రసర్వస్వమునుంచి తీసికొనబడెను.

మార్గశిర మాసము లో మాత్రమే మాత్రమే ప్రారంభము

జిల్లాపేరు	ఎద్దులు	ఆవులు	దూడలు	దున్నలు	గేదెలు	గొర్రెలు	మేకలు
విశాఖపట్టణము	411	316	222	267	241	603	363
తూర్పుగోదావరి	251	242	192	110	214	62	104
పశ్చిమగోదావరి	166	139	112	95	188	68	80
కృష్ణా	163	146	100	116	354	203	192
గుంటూరు	196	130	144	183	559	557	166
నెల్లూరు	226	242	138	142	356	1081	471
కర్నూలు	190	100	75	56	269	577	278
బళ్ళారి	200	114	103	31	130	350	238
అనంతపురం	243	153	135	50	135	1171	430
కడప	155	92	55	70	219	744	303
చిత్తూరు	353	344	320	46	133	962	549
మొత్తం	2254	2018	1456	1166	2798	6379	3174
మొత్తం ధర రూపాయలలో	178780	100900	29120	58300	83940	25516	9522
తలకిసరాసరివెల	రూ 70	50	20	50	30	4	3

షరా:— ఇంకను ఆంధ్రరాష్ట్రములో నుమారు 75 లక్షల గోవుగలవు. వీటిలో ఆయిదవ వంతు విశాఖపట్నం జిల్లాలోనే యున్నవి.

ఆంధ్రరాష్ట్రములో గవర్నమెంటువారి పశుచికిత్స

జిల్లా	తాలూకా	గ్రామములసంఖ్య	పశువుల ఆస్పత్రులు	పశువులసంచార వైద్యులు
విశాఖపట్నం	19	11547	7	13
తూర్పుగోదావరి	13	1920	8	9
పశ్చిమగోదావరి	7	716	4	6
కృష్ణా	9	981	6	8
గుంటూరు	9	926	5	6
నెల్లూరు	13	1621	3	10
కడప	9	889	4	5
కర్నూలు	9	796	4	11
బళ్ళారి	9	908	4	9
అనంతపురం	9	853	3	7
చిత్తూరు	10	2254	3	10

షరా:— వైస్రాయ్ లిమిటెడ్‌గా రిటీవల 20 వేల పశువులున్న కేంద్రములో ఒక పశువైద్యుడవసరమనిరి. ఈరీతిగా లెక్కించిన ఎంతమంది పశువైద్యులుండిన మన పశుసంతతి బాగుపడునో చదువరులు గ్రహించుదురుగాక.

స్వాస్థ్యవృత్తము

మూడవ భాగము

"కవ్వ మాడించుచు గదురు గిట్టునద్రిప్పి
కామితార్థములిచ్చు కర్మభూమి

పైరుల్ పరిశ్రమల్ పలురకమ్ముల మించ
మక్కువ జూపించు మాతృభూమి

పసులకు గ్రాసంబు ప్రజలకు బూసంబు
సమకూర్పజాలిన జన్మభూమి

గోవు మాణిక్యాల గొట్టు నాగళ్ళకు
బూజలనందించు పుణ్యభూమి

కటకటా! నేటికన్నియు గనులమూసి
జీవకళ గోలుపోయి నిస్తేజమెల్ల
కాలగర్భంబునందట్లె కలిసియుండె
ప్రాభవం బణగారిగా బల్లెటూళ్లు॥"

"వల్లెటూరు"

పశువు లారోగ్యముగా నుండుటకు మంచి మేతయు త్రాగుటకు మంచి నీరును వీల్చుటకు శుభ్రమైన గాలియును అభించునటుల చేయుట మన కర్తవ్యము. పశువులను ఎండలో నుంచక తడియనీయక కాపాడుచుండవలెను. పశువునకు దేహారోగ్యమున కంటె అధికమైన శ్రేయస్సులేదు. అట్టి ఆరోగ్యము లేనప్పుడు ఆపశువు [illegible] త్రము పనిచేయజాలదు. ఒకవేళ చేయగలిగినను ఆపని పశువునకు మిక్కిలి శ్రమ [illegible] సింపక పోదు. కాబట్టి ప్రతిరైతు తమపశువులను ఆరోగ్యస్థితిలో నుంచుట ముఖ్యధర్మముగ పరిగణించబడినది. గాలివలన దీపమునకు వాని కలుగనీయక మన ప్రయత్నపూర్వకముగా నెటుల కాపాడుచున్నామో ఆటులనే యుక్తమైన ఔషధాది వస్తువులను గుర్తించి రోగములను మాన్పుటకు ప్రయత్నము చేయవలెను.

ఆహార పానీయములు

వివిధ దేశములయందు పశువుల కాహారముగ నుపయోగించు పదార్థములు వివిధ ములుగ నుండును. ఇట్టి పదార్థస్వభావము దేశమునొక్క శీతోష్ణస్థితిని బట్టియు ఆ యా పశువులు చేయుపనులను బట్టియు మారుచుండును. దూడలుగానుండు వయస్సులో దేహమునొక్క సకలభాగములను వృద్ధిజేయుటకును పశువు బ్రతికినంతకాలము నిరంతరము ఆ యా భాగములను తిరిగి బాగుచేయుటకు దేహవ్యాపారములకు సాధనముగ నుండుటకు ఆహారము నుపయోగమైయున్నది. పశువులకు పెట్టు ఆహారపదార్థములలో జీర్ణముకాగల మాంసకరపదార్థము లెంతయున్నవో ఉష్ణకరపదార్థము లెంతయున్నవో క్రొవ్వుపదార్థము లెంతయున్నవో విచారింపవలయును. పశువులకుపెట్టు ఆహారపదార్థములలో యీ యే పాళ్ళు కలిసిపెట్టవలెనో తెలిసికొనుట ముఖ్యమైనపనియై యున్నది. ఆహారము విస్తారముగా దొరుకు కాలమందును వేసవికాలమందును పశువులకు మొత్తము తగులులేక సమానముగా మేత మేపవలయును. ఆ మేత సులభముగ జీర్ణమగునదిగను సారవంతమగునదిగను ఉండవలయును. గాని నిస్సారమైనట్టియు బూజుపట్టియుండు నట్టిదిను తుక్కుగడ్డి మొదలగునవి మేపరాదు. వేసవికాలమందు సరియైన మేత దొరకకపోవుటచేత తుద్దాన్యపు ఓర్వలేక విషవాయువులైన ఆహారములుతిని పశువులు పలువిధరోగముల పాలగుచున్నవి. జంతువుల జీర్ణకర్త శీఘ్రశీఘ్రములుగా నుండును. నెమరువేయు జంతువులుదిను ఆహారము లోని సారభాగము ఎక్కువ శ్రేష్ఠము కొనగలవు. పాడిపశువులకు ఆ బలకరమును పుష్టికరమగు పదార్థములు కొలుపవలసియున్నది. ఈ జంతువులు తామతిని ఆహారములోని సారముపు చూ చరము గ్రహించునుగాన వాని శరీరపోషణకు తగినబలమును పొందగలవు.

జంతువు వయస్సు మేతయొక్క పరిమాణము ఆ తువులు పాటుపడుట ఈమూడును జీర్ణశక్తిలో హెచ్చుతగ్గులను కలిగింపగలవు. వినాకసుబలె పాట్ట పగులునట్లు మేపినను తుక్కువకుపినను ఎక్కువగా పనిచేయించినను ఎప్పుడు విడవని రోజు ఆహారము పెట్టినను ఎక్కువసారమును తీసికొనలేవు. సగటు పెనుములగడ్డియండి సామాన్యస్థితిలో 70 పౌనుల సారమునకంటె తీసికొనలేవు. పశువు నేమియు చేయుచున్నదో ఏపనార్థము ఆహారముగాను పుచ్చుకొనుచున్నదో ఆయా ఆహారములలో నుండు పదార్థములు కలుపబడినపుడు ఆయా ఆహారము ప్రస్తుతము మనుష్యులకు ఎట్లు పనికివచ్చునో అట్లు పశువులకును పనికివచ్చును. ఈ విషయమును బట్టి జీర్ణశక్తి తెలియగలదు.

పశువులను పోషించుటకు చవుకగానుండు దాణాలతోరకు, మేతతోరకు ఎవరెవరేసేసోల నిచ్చుచుండునని ప్రతులుగాందొరలవు పుట్టుచుండును. ఫలాని ఆట్టివిషయములు ప్రతుయొక్క అనుభవమునిబట్టియే తెలిసికొనుటపరిచితమని నాఅభిప్రాయము. పలువిధ రకములగడ్డిజాతులను, దాణాలను ప్రతిరోజు నిశ్చయమువాడుచుండుట. అట్లువాడుట వలన



అఖిలభారత పశుప్రదర్శనము - బెజవాడ

ఈ ప్రదర్శనములో డాక్టరు యేజెళ్ల శ్రీరాములుగారుకూడ పాలొన్నారు.



పాండువ్వ మునసబుగారి సాంప్రదాయముగల ఎద్దు.

శ్రీ మాదినేని వీరరాఘవయ్యగారి ఎద్దులజత — జంపని గుం. జి.



శ్రీ గన్నంనేని వెంకయ్యగారి ఎద్దులజత — పూనూరు గుం. జి.

శ్రీ బెల్లం రాఘవయ్యగారి చక్కని కోడెలు — కేళవరపాడు గుం. జి.

తేమతేపదార్థములు సరిపడినవో, ఏవిసరిపడుటలేదో గ్రహించి మార్చుకొనుచుండవలెను. గవర్నమెంటు వ్యవసాయడిపార్టుమెంటువారు పలువిధరకముల దాణాలను కనిపెట్టుట, పశువు ఖరీదునకుమించిన ఖర్చును సామాన్యరైతు భరించలేకపోవుట కలుగుచున్నది గాన కృత్రిమ ఆహారములతో, పశువులను పోషించక స్వచ్ఛమగు గడ్డిజాతులతో, దాణాలతో, పోషించుటవసరము. ఆయాదేశశీతోష్ణస్థితిగతుల బట్టికూడ ఆహారము పెట్టుచుండవలెను. ఒక ప్రాంతమందు పెట్టుఆహారపదార్థములు వేరొక ప్రాంతమందు పెట్టిన సరిపడవు. ఒక ప్రాంతములో ఒక ఔన్సు చేపనూనెపెట్టిన కొన్నిపాలు పాలుపడును. ఆరీతిగనే మరొక ప్రాంతమందు వాడిన పనిచేయదు. కాబట్టి ఆయాదేశ శీతోష్ణస్థితిగతులను బట్టియు, ఇండియా గవర్నమెంటువారు పరిశోధనచేసిన ఈ పదార్థములే పైన యున్న వారిసలహాల ననుసరించి పెట్టుటవసరమని నేను సలహా నిచ్చుచున్నాను.

జీర్ణశక్తి కలుగుటకు పెట్టుపదార్థములు

ప్రతిదినము పశువులకు పెట్టుమేతతో తగినంత తెలికపిండి గోధుమలు వగైరా కలుపుట మంచిది. తెలికపిండి చొప్పను కూడ ఆహారమునతోచేర్చి పెట్టుటసుగుణము. పశువెంతబరువున్నదో గ్రహించి పదిహేడుపౌండు బరువున్న జంతువుకు రోజునకు ఆరపౌను తూకముగల చమురుపదార్థములు పెట్టవలెను. గ్రహరోజుయిచ్చు ఆహారములో నాలుగుపాళ్లు చమురుండవలెను. ఆప్యకప్యము ఆహారముతో మెతిపిండి కలిపి పెట్టుట మంచిది. ప్రతిదినము పెట్టుఆహారములలో కొన్నిబలము గలిగియుండును. మరికొన్ని రోగములు పుట్టించును. శనగ, కంది, పెసర, ఉలవ, గోధుమపిండ్లు, మిరుము, ఆలచంద, ముప్పగు ధాన్యములు పొట్టు, చెత్త మున్నగువానిలో మాంసకరపదార్థములుండుటవలన మంచిబలము కలుగజేయును.

రైతుల ఆతురత

ప్రతిరైతు మా పశువునకు ఏ ఆహారము పెట్టిన పాలిచ్చును ఏమి మేపినబాగుగా బలియును. వాతము చేయకుండ పెట్టుఔషధాహారములేవి? యని వివిధరకములుగా వైద్యులను సలహాలడుగుదురు. ఇట్టి సలహాలు రైతులఅనుభవము మీదనే తెలిసి కొనుటయుంచిదిగాని వైద్యుల నడిగి అనుభవములేని సలహా నిచ్చువారి కొందరుందురని తలంచవలెను. రాగి, సజ్జ, మొక్కజొన్న, కొర్ర, వరిగ, అరిక మున్నగు కంకిధాన్యముల గడ్డియును చొప్పయును అంతబలముగల వస్తువులుగావు. కనుపొట్టునకుగాను బలము తొలపొట్టునకులేదు. వరిగడ్డికంటె గోధుమగడ్డి బలకరమైనది. కనగలు పల్లకంటె సెనగలు బలము గలవి. కంకిధాన్యముల గడ్డి అన్నిటికన్న బలహీనముగా నుండును. కాయధాన్యముల గడ్డికంటె కంకిధాన్యముల పొట్టు బలమైనట్లు వనిచ్చును. చమురునిచ్చు ఆముదములు, నువ్వులు మున్నగు గింజ ధాన్యములు బలకరమైనవి. ఈ చమురునిచ్చు గింజల

కంటె కాయధాన్యము లెక్కువ బలకరముగా నుండును. కాయధాన్యముల కంటె తెలికపిండి, గొబ్బరిపిండి మున్నగునవి బలకరమైనవి.

ప్రతిధాన్యములోను నీరు, చమురు, మాంసకరపదార్థములు, ఉష్ణకరపదార్థములు నారవస్తువులు తప్పకయుండును. పశువు జీర్ణముచేసికొనునప్పుడు మాంసకరపదార్థములు ఒకవిధమగు పంచదారగానగును. ఉష్ణకరపదార్థములుగూడ మరొకవిధమగు పంచదారగానగును. చమురు విశేషముగానున్న పదార్థములు తేలికగా జీర్ణమగును. అందుచేత నువ్వులు మున్నగునవి త్వరగా జీర్ణము కావు.

ఒకపశువు తా నెంతబరువుగలదనో దానిలో 20 వ వంతు బరువుగల మంచి పుష్టికల ఆహారము పెట్టినయెడల అది సబీపమగు బలకీయుండగలదు. అంతకంటె అహార మెక్కువయిచ్చిన బలముహెచ్చదు. కాబట్టి వందమణుగుల బరువు తూగుపశువునకు రోజునకు నాలుగుమణుగుల ఆహారమిచ్చిన ప్రాణముతో నుండగలదు. 50 మణుగుల బరువుగలదానికి రెండుమణుగులు ఆహారమిచ్చిన చాలును. ఆహార మెంతకావలయునో అంతవ నాలుగుపాలుచొప్పు నీరుకావలయును. నాలుగుమణుగుల పొడిఆహారము తినుపశువు నకు 16 కుండలనీళ్ళు కావలెను. నెమరుగువేయు జంతువులకు పెట్టు ఆహారము కొంచెము వీరసుగానుండవలెను. మెత్తని ఆహారము పెట్టిన కిమరునకు తెచ్చుకొనవలెను. అందు చేతనే పలు విధరీతములు కిలుగుచుండును.

వాయువు

భూమిపదిమైదలు చుట్టుపోవువరకు మేలుకొన్నను నిద్రపోవుచున్నను ఎడతెగక చేయుచుని గాలింపీల్చుటయే. కనుక పశుజాలము బ్రతుకుటకు వాయువే ప్రాణాధారము. గాలి మనకంటి కగపడదు. అది వీచునట్లు స్పర్శరూపమున తెలియును. సముద్ర మంతటిని నీటిమయమై యుండుటవలననే మనమండు భూమిగూడ వాయువుచేత వావరి పడియున్నది. గాలి ప్రతిపశువునకు ముఖ్యవసరము. కొన్ని ప్రదేశములనుండి వెలువడు గాలి రుంచిదిగను మరికొన్ని ప్రదేశములనుండి వెలువడుగాలి చెడ్డదిగను యుండు . . . . . ళ్ళు శ్వాసకోశములలోనికి వాయువును బీల్చుకొండ జీవించుటయే కష్టము. ఇట్లు గ్రహించుకొనుటందు మూలభాగమగు ప్రాణవాయువు పశువులయొక్క జీవితా ధారమై యున్నది. వాయువు శరీరమాంసాదులకి పోషణమును ఉష్ణశక్తిని ఆనుకూలమును గతుల మిచ్చుచుండి యిచ్చి వ్యర్థపదార్థములను నరమునలకు సామాన్యముగా శరీరసుంతటికి బయ కలుగజేయుచున్నది. వాయువు అవసరమైయున్నది. వాయువు చలనము లేకపోవు . . . చెడిపోవును. ఒక్కప్పుడు మూకీకీలోను చివరయుత్తమైగూడ నుండును. అందుచేతనే గాలి పీల్చుటలేని అనేక పశువులు మరణించుచున్నవి. కాబట్టి వాయువు ధారాళంగా . . . నుండునట్లు పశువుల నుంచవలెను.

జలము

పశువులు కల్మషోదకమును త్రాగుటచే నసేకరోగముల పాలగుచున్నవి. యజమానులు శ్రద్ధతీసికొనినయెడల వానిని నివారింపవచ్చును. పశుపుల కాహారముపెట్టి కొన్నిదినము లుంచవచ్చునుగాని నీటిని త్రాగించినచో ఒకరిద్దినమైనను నుంచలేము. ఆట్లుండుటకు కారణము పశువుదేహంబులో విశేషభాగము జలమున్నది. ఒకపశువు ఆసేకశేర్ల బరువుతూగుచున్నది. అందు బాలమేర్కొ గామండలము. ఆ జలమంతయు పోగొట్టినయెడల దేహము చాలతిక్కువగా తూగును. పశువు దేహం బందు ఆసేక సూక్ష్మనాళంబులు గలవు. వానిద్వారా భిన్నిన ద్రవ్యాదులు దేహమునందంతను వ్యాపించుచున్నది. కినుక పశువు తినుచున్నయు తెప్పుక ఏదోబరిదగ్ధమైన యుపాధాయమును భుజింపవలసియున్నది. ఇట్లు తిని మేత ఆయూ జీర్ణకోశములయిందు జీర్ణించి దేహమునకు పోషకత్వమును ప్రసాదించుచున్నది. ఇట్లు జీర్ణకోశంబులందు ఆహారము జీర్ణమగుటకు ప్రాణవాయువు ఆవశ్యకము. ఆ ప్రాణవాయువు ఆహారమునందు నున్నభాగములను గ్రహించి మిగిలిన భాగములను బహిష్కరించివేయుచుండును. కాబట్టి ఇది సులభముగ బ్రవహించుటకు జలమువలె ద్రవమైయుండవలెను. కొవ్వు కరిగినచో దెల్లపుపు కొంతజలమును కుటత్వమగుటకై యున్నది. పిక్కనుండు జలము తిగ్గినయెడల మరికొంతజలము దానికి జేర్చుచుండునని పశువులకు తెలుపుచున్నది. అందుచే మరల జలము త్రాగుచున్నది. కొవ్వు ఊరితగా జలముగొని దేహమందలి మలినమును స్వేదరూపమునను మూత్రరూపమునను తొలగించును. పశువు త్రాగుజలము పరిశుభ్రముగా నుండవలెను. అట్లులేనిచో ఆరోగ్యముచెడి ఆసేకరోగములు పుట్టి మరణమునకు సిద్ధమగును. కాబట్టి రైతులు తమపశువులకు మరికి వాసన రాగు తేరి బ్యాలమైన నీరు నోసంగి పశుసంతతిని వృద్ధిచేయుదురుగాక.

శరీర పరిశ్రమ

పశువు తినుచుట్టి యాహారము పూర్తిగ నరుగుటకును రక్తమాంసములు కలుగుటకును వలసినంత పరిశ్రమ శరీరమున కుండవలెను. ఎద్దులు మానవులు ఎట్లుండిన గానుంచి మేపరాదు. అది చాలపొరపాటు. అని ని డొట్టి వ్యాధులు వచ్చుచుండును. కాబట్టి రైతులు నిత్యము పశువులకు తగిన పరిశ్రమ నిచ్చుచుండిన యెడల అవి సుదీర్ఘకాలము బ్రతుకును. పాలకాలములలో కొందరు బోగాడ్రులుదురు. వీరు బాహ్యమైన పశుప్రయోజనమని జబ్బపెట్టుటలు చాలని స్వల్పాధరలము తినిపించుచుందురు. ఆ పశువులు శ్రమలేక బలముతోలుచున్నవి కొన్నిదినముల దాకాదినుసులుతిని కొట్టములోనే పెండలను యిష్టమొచ్చినతో యిష్టమొచ్చినట్లు పెట్టుచుందురు. వాటికి తగిన దేహ పరిశ్రమలేక తొలుచూలు కొందరు గిడ్డులు పోవు. వాటిని రైతులు చూచి మిక్కిలి భ్రాంతిజెంది వెంటనే ఎంతఖర్చైనను సరి యిప్పించి వైద్యంబు చేయుచుందురు.

తిరువాత బండికట్టుట నాగలిదున్నుట తటస్థించును. తరువాత పశువునకు వగర్పు వాతము మున్నగు రోగములు సంభవించును. ఆతటనుంచి మరల పశువు ఆస్పత్రులకు తీసికొని వచ్చి చికిత్సలు చేయించుదురు. ఈరీతిగనే పాడిపశువులలోగూడ నుండును. కాబట్టి రైతులు చక్కగా గమనించి మీపశువులకు లేనిచో శరీరపరిశ్రమ కలుగునటుల చేయుదురుగాక.

విశ్రాంతి

కష్టపడి పనిచేసిన పశువునకు విశ్రాంతి అవుసరము. విశ్రాంతివలన అలసట చెందిన అవయవములు తిరిగి బలము చెంది యథాప్రకారముగా పనిచేయుటకు దార్ఢ్యము కలుగును. ఎల్లప్పుడు యిటీగ సుకరముగా మేపు పశువునకు గూడ విశ్రాంతి యవసరము. శరీరపోషణ విశ్రాంతి కోరునో పశువు జీర్ణకోశముగూడ ఆట్లే విశ్రాంతి కోరును. బండ్లు కిరాయికితోలు రైతులు పశువునకు నిరామయాయక గ్రామ కిరాయి నపేక్షించి వానిని రాత్రింబవళ్ళు చంపుదురు. ఇట్టిరైతులు చాలామూఢులని చెప్పవచ్చును.

దేహమును శుభ్రముగానుంచుట

ఉష్ణదేశములయందు స్వేదగ్రంథులు ఎక్కువగానుండును. శీతలదేశమునందు ఊపిరి మూలమునను మూత్రముండను విసర్జింపబడు కల్మషములు ఉష్ణదేశములయందు శరీర స్వేదమునుండి బయటకు పోవును. కల్మషములు శరీరమునిండను నిలిచియుండిన యెడల శరీరమునియొక్క వ్యాపారము గట్టిపడును. ఉష్ణదేశములో రైతులు పశువుల దేహమును శుభ్రపరచటలేదు. శుభ్రపరచినచో నుడ్డిజేయును. ఈయుడ్డి వలన గజ్జి తామర పాడ నంటుమిరి మున్నగువ్యాధులుపుట్టును. గోపురులు మున్నగుల్లలు ఈయుడ్డి నాక్రమించుకొనును. పాటుపడుపశువులను పాడిపశువులను శుభ్రముగా తోమి కడుగవలెను. అప్పుడప్పుడు గేదెల శరీరమునకు సుచిగానైనను గాని ఆముదమునుగాని వ్యాసులైనను గాని రాచి స్నానము చేయించిన చాలా ఆరోగ్యముగానుండి పాలు బాగుగానుండును.

మాలీసు చేయుట

మనదేశములో పశువును మాలీసు చేయుట యొకవిధమును చికిత్సాపద్ధతిగ చిరకాలమునుండి యెంచబడుచున్నది. ఈ వైద్యసంబంధముగు పరిశ్రమలు అనాదినుండియు వచ్చుచున్నవి. బెణుకులు కీళ్ళవాపులు నరములసంబంధములగు వెన్నెముక సందర్భములందు తిమురువాతము పశువును పడగొట్టి లేపినతరువాతను ఈ చికిత్సాపద్ధతులుపయోగపడుచున్నవి.

పశువు శరీరమంతటనుగాని లేక శరీరముయొక్క యే ప్రత్యేకభాగముయొక్కగాని పోషణమును బలపరచుటయును వ్యాధివలన శరీరముయొక్క యే ప్రత్యేకస్థలము

నంటైనను వాపులను వాపుదల ఫలితమాలను తొలగి చెడి కొద్దుకక్షుమలం దధికోద్రేక తను గలిగించటయున్నై యున్నవి. ఇంతేకాక ఇంకుమాలమన స్నాయువుల యొక్క మూడచలనమునకు ఇబ్బందిపడు మాల స్వస్థత పరచబడును.

శరీరమున్నైన చేతిలో మెల్లగాబ్బున్న ప్రసారమునందు మెటనే మార్పు గన్పించుచున్నది. చేతిప్రేళ్ళు చర్మము కొంతబాధతో నొప్పిపెట్టి మెల్లగా నడిపినచో రక్తసాళీముల యందుండెడి రక్తం మందుగోయిపరల నాయొత్తిడిని తీసివేయగనే రక్తము తొందరగ పనకము తిరిగి ప్రవహించుచున్నది. చర్మమును బొటనవ్రేలు నమను చూపుడువ్రేలుమధ్యమను మృదుగట్టిగా పట్టుకొని మెలివేసినయెడల రక్త ప్రసార మధికమగుచున్నది. చేతితోగాని వ్రేళ్ళతోగాని చుచ్చినయెడల రక్తప్రసారము యొక్క తుమధికమై ఆస్థానము ఎరుపు రంగాను చేను.

చేతితో నాయాభాగములమీద నొక్కుట వలన అంతేగాలాభముండదు. ఈ మాలీసుచేయుపనిలో నైపుణ్యముగువాడు ఎచ్చటనాపుదల యున్నదియు తానటపలన తెలిసి కొనగలడు. ఇందుదువ్వుట తోముట పిసుకుట నొక్కుట ఒత్తుట పిండుట చిదపటవంటి రగా కొట్టుట మొదలగు పద్ధతులు గలవు. ఈ పద్ధతులన్నియు శరీరమర్దనమ సంబంధించి యేయున్నవి. అంతరా ఆవయవములయొక్క ఎల్లికపై పనిచేయవలెనన్న ఎక్కువ బలము నుపయోగించవలసి యుండును. నొక్కుట, ఒత్తుట, పిసుకుట తోముట మున్నగు పద్ధతులు చాలా వుపయోగకరములైయున్నవి.

పశుశాల

గ్రీష్మే వృక్షాకులం వేశ్మ శీతే తప్తం వికర్దమం
వర్షాసు చాధశిశిరే సుఖోష్ణం వాతవర్జితం॥ ''బ్రహ్మపురాణము''

గ్రీష్మఋతువులో పశువుశాల వృక్షములతోనూడియుండునట్లును, శీతాకాలములో వెచ్చగను పొడిగను, వర్షాకాలములో సుఖోష్ణముగను గాలితగులకుండునట్లు పశుశాల నేర్పాటు చేయవలెను.

తానాం మూత్రపురీషేతు నోద్వేగః క్రియతే క్వచిత్
శోధనీయశ్చ గోవాటః సమక్షారాదిభిస్సదా॥

గోమయము, గోమూత్రములు ఎచ్చటనూ ఎక్కువగా వ్యాపింపకుండునట్లు చూడవలెను. గోవులనుంచు చోటు బాగుగా పరిశీలించవలయును. పశువులను సరిసంఖ్యముగా నుండించవలెను. సున్న ముకొట్టవలెను.

ఉచ్ఛిష్టం మూత్రవిట్ శ్లేష్మ మేధాం జహ్యాన్న తత్ర చ
రజస్వలా నప్రవేశ్యా నాంత్యజాతి ర్న పుంశ్చలీ॥

దుక్కిచాలని చేను ఎువెంత పెట్టినను పట్టిదే

పశుశాలలో ఎండిన, మలమూత్రములు, శ్లేష్మము, మున్నగు అశుద్ధవస్తువుల నుంచరాదు. రజస్వలకన్యను, కిడజాతివాడ్రను, రజకుడ్రను రానియరాదు.

నలంఘయే ద్వత్సతరీం నక్రీడే ద్గోష్ఠసన్నిధా
న గంతవ్యం గవాం మధ్యే సోపానత్కస్యపాదుకై॥

శాలలో లేగలమీదగా దాటరాదు. వ్యభిచరించరాదు. చెప్పులు పావుకోళ్లు పగైరా తొడుగుకొని పోరాదు.

హస్త్యశ్వరథయానైశ్చ సవితాన్నైః కదాచన
దక్షిణోత్తరగైః ప్రహ్వైర్గంతవ్యంచ పదాతిభిః॥

ఏనుగు మొదలగు వాహనములమీద్కి గోవుల మధ్యనుండి పోరాదు. పడివైపున గాని ఎడమవైపున గాని అతి వినయముగా కాలినడకతో పోవలయును.

శాలాం ద్విపానాం వృషగోహయానాం, తాం యామ్యదిగ్ద్వార
వతీం విదధ్యాత్
సౌమ్యాకకుద్ద్వారవతీం సుఖోభాం తేషాంశమిచ్ఛన్హితమాత్మనశ్చ॥

ఏనుగుల యొక్కయు వృషభములయొక్కయు గోవుల యొక్కయు గుఱ్ఱముల యొక్కయు శాలలో దక్షిణద్వారము లుండునట్లు చేయవలయును. అట్లు చేసిన పశువులకును తనకును మేలుకలుగును.

గావోవృషోవా హయహస్తినోర్వా అన్యేఽపిసర్వే పశవోద్విజేంద్రాః
యామ్యాముఖైర్నైనతు చోత్తరాదిముఖాదినా తే ఖలు బంధనీయాః॥

గోవులనుగాని వృషభములనుగాని గుఱ్ఱములనుగాని ఏనుగులనుగాని మరియొ యితరపశువులనైనను దక్షిణముఖముగానైనను, ఉత్తరముఖముగానైనను కట్టవలయును.

ఆగచ్ఛంతో గోష్ఠేవృద్ధ్యైచ వేశ్మ బంభారవేణ సంసేవతోస్య
గోష్ఠవృద్ధ్యైగవాంగాః ఆర్ద్రాంగ్యోవా హృష్టరోమ్యాః ప్రకృష్టా
ధన్యా గావః స్వర్గహితాస్యోఽపిచైవం॥

గోవులు ఆంబాయనుచు నింటికివచ్చిన గోశాలవృద్ధియగును. గోవులను సేవించుచువచ్చినను గోశాల వృద్ధియగును. లడసిన అరయుమనములతోగాని, నిక్కబొడిచిన వెండ్రుకలతోగాని సంతసించుచు వచ్చిన గోవులునుంచిన. ఈరీతిగనే గేదెలుకూడ నుండును.

పశుపులశాల — ఇతర నిర్మాణములు

మనము నివసించు గృహము లెంత పరిశుభ్రముగ నుండునో పశువులనుండు శాలలు గూడ అంత పరిశుభ్రముగా నుండవలెను. పశువుల శాలలు ఆరోగ్యముగా నున్న యెడల అందుండు జంతువులకేగాక ఇండ్లలో కాపురముండు మనుష్యులకుగూడ అంత ఆరోగ్యము కలుగుట మనకందరకు తెలిసిన విషయమేగదా? కావున ఆట్టిశాలలు లేమిలేనివిగ చక్కగా గాలివచ్చునవిగ పశువుల మలమూత్రాదులు కడిగివేయుటకు వీలుగలవిగ నుండవలెను. పశుశాలకు కొట్టమనియు, పశువుల చావడియనియు పశువుల దొడ్డియనియు, మనదేశములో పేర్లుపెట్టుదురు. పశువులు ఆడవిలో నుండునపుడు వాటికి ఎండతగులకుండ పెద్దచెట్లును, వర్షమునకు తడవకుండ కొండగుహలును, వలసినన్ని పచ్చిగడ్డిల్లకు తగినంత మేతయును నీరుత్రాగుటకు సెలయేరులును విహరించుటకు విశాలమగు స్థలములు భగవంతుడు నిర్మించియున్నాడు.



పశువుల కొట్టము

ఆనాది సిద్ధమగు వేద కాలమునందు సయితము ఋషిపతీరములందు పెంచబడు చుండెడివి. మన ఉపరిలాభమునకై వాటిని తెచ్చుటతోడనే వాటిస్వేచ్ఛ పోయినది. మనదేశములో పశుశాలను నిర్మించుట కష్టమైనపనికాదు. ఆతి స్వల్పఖరీదుతో తాటి

జాతులన్నిటిలో ఒంగోలు పశుజాతే వంచిది

యాతుల కప్పలతోను దూలములతోను నిర్మింపవచ్చును. ఇంకను మనము పశువులకు వేయుపాకగాని పెంకటిచావడినిగాని మిగుల ఎత్తుగా నిర్మించరాదు. రైతులలో కొందరు తమసీతికి మించి చాలధనము వ్యయము చేసి పశువులకు పెంకుటి చావడులు కట్టినవారు గలరు. ఈ చావడులు చాలావుశాదితో కట్టబడునుగాని ఆందచందములు లేక మోటుగా నిర్మింపబడుచున్నవి. రాయలసీమలో పశువులకువేయుశాలలు చాల మోటుగానుండును. ఇంకను పూర్వపద్ధతులలోనే యున్నారుగాని ప్రస్తుతకాల పరిస్థితులనుబట్టి శాలలను నిర్మించుటలేదు.

పశుశాల నిర్మాణమునకై పలురకముల రాళ్ళు నున్నము వెదుళ్ళు కలప మున్నగునవి రైతుయొక్క ఆర్థికబట్టి నిర్మించవలెను. ఏసామగ్రి తక్కువ ఖర్చుగలిగి గట్టితనముగానుండునో విచారించి పశుశాలను నిర్మించవలెను. కొన్నిశాలలుఅనేకశతాబ్దములక్రిందట నిర్మించినను చెక్కుచెదరక యుండును. కనుక సామగ్రిని పరీక్షించి త్వరలో శిథిలముగానట్టియు త్వరలో మరమ్మతు కోరనటువంటియు సామగ్రినే ఉపయోగించుటమంచిది.

పశుశాలనివేశనస్థల లక్షణములు

నేలగుల్లగానుండరాదు. వర్షపునీరు నిలువకొనుండ త్వరగాజారిపోవునట్లు ఏటవాలుగానుండవలెను. పోతగుట్టిగలస్థలములలో శాలను నిర్మించరాదు. చెమ్మగానుండుస్థలములు మాగానిపొలములు నురకికిటిపొలములు శ్మశానములు, పశుశాలనివేశనమునకు దూరముగానుండవలెను. సాధారణముగాపైనూత్తుల ననుసరించి నివేశనముల సెంచుకొనుట కవకాశము కలుగును. ఎక్కడసలము లభించిన ఆచ్చటనే కట్టవలసి వచ్చును. అట్టి సమయమునందు నివేశనము నెత్తుచియు నేలక్రింద తూములనుంచియు చెమ్మతగులునట్లు యేర్పాటు చేయవలెను. పనికిరానితుప్పలు సరికించి త్రవ్వు నీరునిలువకుండ గోతులనుపూడ్చించి నివేశనమునకు శుభ్రపరచవలెను.

శాల నిర్మాణము

శాలలో తగినంత వెలుతురు గాలి శానియెడల చెమ్మగానుండి ఆనారోగ్యము కలుగును. మట్టిగోడనిశ్చయమనను పైకప్పును కాగులవలనను శాలకు సమీపమున చెట్లుండుటవలనను చెమ్మచేరును. ఇటికలుచెమ్మను పీల్చును. చిన్నసందులందును పశు సమూహమునుగల వీధుల దును విశాలమగు పెద్ద గాని ఇరుకుగాని లేక సంకుచితమగు పద్ధతిన కట్టబడిన శాలలో వెలుతురు గాలిచొచ్చుటకు వీలులేక పోవుటచే చెమ్మ హెచ్చుగానుండును.

పృశాదులు సరిగానుండకపోవుట వలనను గాలివానలకు కూలి చాలా పశువులు మరణించుచున్నవి. ఇందువలన పృశాదులు గట్టిగ బలముగనుండవలెను. నేల గట్టిగ

తప్పు విస్తారముగాపెట్టిన రేగాలెక్కువ వచ్చును

కొనప్పుడు కంక్రీటుచేసి పునాదులు కట్టుటమంచిది. ఇందువలన దుర్గంధములు చెమ్మ భూగర్భమునుండి శాలలోనికి చొరబడజాలవు. భూమి మట్టమునకు గచ్చుమట్టమునకు మధ్యగా పునాదుల వెడల్పునను నీటిని చొరనియని వస్తువులతో కట్టవలెను.

గోడలను సాధారణముగా ఇటుకతోగాని, రాతితోగాని కట్టుదురు. ఇటుక సరియైన ఆకారమును సరాసరిగ ఒకటేమాదిరి రంగుగలిగి క్రమోగించినచో లోహపుధ్వని నిచ్చుచుండవలెను. ఇటుకలు గాలిచొరనిచ్చుటను చెమ్మపీల్చుటను చాలినంత గుల్లగా నుండవలెను. మందముచాలని గోడలుగల శాలలలో శీతాకాలము చలియు, వేసవియందు వేడిమియు అధికముగానుండును. పెద్దతుపాను గాలులందైనను గోడలు చెమ్మను పీల్చుకుండునట్టిరీతిగా కట్టవలెను.

సామాను గదులలోగాక పశువులుండు ప్రతిగదికి కనిసము ఒక కిటికీయుండవలెను. నాలుగువైపులద్వారము లుండవలెను. వేసవికాలమందు రాత్రింబగళ్లు కిటికీలు తెరచియుంచవలెను. శీతాకాలమందును వర్షాకాలమునందును ఉత్తరపు కిటికీలు తెరువరాదు. శాలలో వేపచెట్టుండుట మంచిది. రాత్రులందు లేలుపులు మూయవలెను. పగలు మూయరాదు. శాలలో ఎక్కువపశువులుగల రైతు పశువైద్యకొరకు ఒక గదిని నిర్మించుటమంచిది. ప్రాథమిక పశువైద్యకొరకు కొన్ని పశువైద్యగ్రంథాలు తెప్పించి చూచుట మంచిది. కొన్నిమందులు పరికరములు యుండుట మంచిది.

పశువుల కొట్టము భూమిమట్టమునుంచి 10 అడుగుల ఎత్తుకన్నవగా నుండరాదు. ద్వారముపైపు 8 అడుగుల ఎత్తుండవలెను. మధ్యభాగము 12 అడుగుల ఎత్తుండవలెను. వాయుప్రదేశమునకు, వాయునిర్గమనమునకు నుపయోగించునట్లు కిటికీలు శాలయొక్క వాయుప్రదేశము ననుసరించి తగినవై శాల్యము కలవై యుండును.

పెంకు కలప తాటియాము గడ్డి మొదలగు వానితో ఇంటికప్పుల పేటవాలుగ కట్టుదురు. ఇంటికప్పు వర్షమును ఎండను ఆపుటయేగాక కొంతగాలినికూడ చొరనిచ్చుటకు వీలుగా నుండవలెను. తాటియాకు కప్పులలో ఎలుకలు పురుగులు పిట్టలు పాములు చేరుటకు వీలుగనుండును. ఇంటికప్పుపై పడిన వర్షపునీరు పైకిపోవుటకు చూరుప్రక్కలను కాలువల సేర్పరచవలెను. ఇంటికప్పు దట్టముగనుండి వేడిమిని చొరనియని పదార్థములతో నిర్మింపబడవలెను. ఇంటికప్పు ఎంత ఎత్తుగ నున్నదానినుండి లోనికి ప్రవేశించు వేడిమి అంతతక్కువగ నుండును.

పశువులు సుఖముగా నుండుటకు యంత్రము

56	56	3	7
6	3	63	62
55	60	8	1
4	5	61	64

ఈ అంకెలను కొలతమునుపాదవ్రాసి పసుపు అంటించి పశుశాల తలుపులకు అంటించవలెను.

పశువుల విస్తీర్ణము

పశువులపాకలు సుమారు ఏడెనిమిది రెట్లు విస్తీర్ణములగల విశాలమగు స్థలము ముందు భాగమున నుండవలెను. దానిచుట్టు ఎత్తుతక్కువగానుండు గోడలుండవలెను. పశువుల చొక్కముగానైనను గుండ్రముగానైనను నుండవచ్చును. పశువులను మూడుభాగములుగా విభజింపవలెను.

1 ఆవులు గేదెలు ప్రసవించుట
2 దూడలను తల్లులు లేనపుడు ఉంచుట
3 దుక్కిఎద్దులను పశువుల నుంచుట

ఈ మూడు భాగములు దక్షిణపువైపు తెరచియుంచవలెను. ఉత్తరపు గోడకట్ట వలెను. అందు చిన్నచిన్న కిటికీలుంచవలెను. ఆకిటికీలు భూమికి ఆయిదారడుగుల ఎత్తుండవలెను. శాల 16 అడుగుల వెడల్పుండవలెను. ఉత్తరపు గోడనుంచి పశువులు నిలుచుండుటకు 10 అడుగుల స్థలముండవలెను. ఒకపిటితొట్టి యుండవలెను. మంచినీరు త్రాగు తొట్టె ఇటుకతోగాని సిమ్మెంటుతోగాని చేసియుంచవలెను. తొట్టెయొక్క లోతు 18 లేక 21 అంగుళముల వెడల్పును 12 లేక 15 అంగుళములలోతును భూమి నుంచి 12 అంగుళముల పిటి మట్టమును యుండవలెను.

పశువుల యొక్క ఏటవాలు ఉత్తరదక్షిణములుగా నుండవలెను. పశువుల యొక్క తలమొదలు వెనుకటి భాగము వరకు ఏటవాలుగనుండవలెను. ఆ ఏటవాలు 30 అంగుళములు హాటియుండరాదు. అట్లుశ్నయెడల మూత్రమును అతినులభముగా బైటపోగొట్టగలదు. ఉత్తరపుగోడవైపు ఖాళీచేయవలెను. ఎందుచేతనన మేతపేయు టకుగాని సామానులు తీసికొని పోవుటకుగాని ఖాళీయుండవలెను. వెలుపలిభాగమున 8 అడుగుల పాడవు 4 అడుగుల వెడల్పు 2 అడుగులలోతు గొయ్యి యుండినయెడల మలమూత్రములన్నియు అందులోనికి వచ్చును. దక్షిణపువైపు పైకప్పు స్తంభములచేతగాని యిటుకచేతగాని కలపచేతగాని అమర్చబడియుండవలెను. ప్రతిస్తంభము యిటుకతోకట్టి యుండవలెను. ద్వారము 6 అడుగుల వెడల్పు 6 అడుగుల పొడవుగుండవలెను. దూడలుగాని ఆవులుగాని గేదెలు ఈనుగడుటు పైరీతిగ చేయుండవలెను. దూడలుపిదప త్రాగుటకు 6 లేక 9 అంగుళములవరకు లోతుగలిగినతొట్టెయుంచవలెను. పెంకెత్తుముందర 17 అడుగుల కంటె తొట్టెఎత్తుండరాదు.

పశువుల నేల స్వభావము

నేల గట్టిగను లేమపీల్చునట్టిదిగనుయుండవలెను. నేల గట్టిగాలేనిచో పశు శాలకు అపాయము వచ్చును. నేలమట్టము ఎత్తుగానుండు చోటనే పశుశాల నిర్మింప

వలెను. కొట్టపు నేల తేమను గ్రహింపనిచో కొట్టమెల్లపుడు తేమగానుండి వ్యాధిని జనింపజేయు సూక్ష్మజీవుల కాస్పదమగును. మరియు కొట్టపు ప్రాంతములందు చెట్లతో నిండియుండునట్టి ఉపవనములుగల నేలయుండుట మంచిది. ఈ నేలపై సమీపమున యంత్రశాలలు మురుగుకాలువలు దుర్గంధము వెదజల్లు శ్మశానవాటికలు అవినీతికరము లగు కసాయిదుకాణములు మొదలగునవి యుండరాదు. అట్టిపరిసరములుగలవి నివాస యోగ్యములు కావు. పశువుల మలమూత్రాదులు జారుటపైన ఆప్పుడప్పుడు కడుగు టపై వీలగునట్లుగను కొట్టములోనుండు స్థలము ఏటవాలుగా నుండవలెను. ఆ నేల మిగులగట్టిగా నుండవలెను. లేనిచో పశువుల త్రొక్కుడువలన గుంటలుపడును. ఆ గుంటలలో మలమూత్రాదులుపడి సహింపరాని దుర్వాసన కలుగజేయును. ఇటుక ముక్కలు సున్నమువేసి నెమ్మదిగా దిమ్మెసకొట్టిన చాలును. పశువుల కాళ్లవెడ్డ నుండు భూమి ఏటవాలుగనుండి మధ్య కాలువగనేర్పరచవలెను. ఆ కాలువ రెండు మూడు అడుగుల పాడవు ఒక అడుగు వెడల్పుగలిగి ఇటుక సున్నముతో కట్టబడి యుండవలెను. పశువులు విడదు మలమూత్రాదులు ఆ కాలువలో జేరుటచే ఆస్థలము పొడిగను ఆరోగ్యవంతగను యుండును. ఇంకను నేలను శుభ్రపరచుటపై పగిలిపోయిన ఇటుక పెంకు సున్నము మున్నగువానిచే నిర్మించి వానిపైన మొదటికరకపు ఇటుకలచే ఆంచుకట్టి సిమ్మెంటుచే చదునుపరచవలెను. ఆట్టివి చిరకాలముండును. ఆనేల 1½ లేక 2 అడుగులు మామూలు నేలకన్న ఎత్తుండవలెను. ప్రతిసంవత్సరము నేలమీద నున్న మట్టితీసి త్రొక్కుమట్టి పోయవలెను. లేనిచో గోమారుపట్టును.

శాలను శుభ్రముగా నుంచుట

పశువులమందను విస్తారముగా శాలలో నుంచరాదు. వాటికి నిశ్చితమైన కడు లుండవలెను. అవి నిలుచుండుటపై పడుకొనుటపై స్థలముండవలెను. కొన్నిపెద్ద పశువులైనచో 60 అంగుళములస్థల ముండవలెను. ఒక్క పశువేయున్నయెడల 10 అంగుళముల పాడవు 8 అంగుళముల వెడల్పునుండవలెను. ఆట్లుండిన మెడల దాని యిష్టమువచ్చినటుల తిరుగగలదు. పశుశాలను ప్రతిదినము ఉదయ సాయంకాలములందు శుభ్రము చేయుచుండవలెను. ప్రతిదినము మలమూత్రాదుల తీసివేయవలెను. పైకప్పుగాని సున్నపుపిళ్లనుగాని జల్లుచుండవలెను. భూమిపైన ఇటుక కడకర మున్నగువి పోయుటవలన నేల బాగుగానుండును. పశుశాలను తుడుచుట కడుగుట మున్నగు పనులు పశువులను పాలములలోనికి తోలిగాని బయటకట్టినేనిగాని చూడకొడ్డిలోనికి తోలిగాని దొడ్డిని శుభ్రముచేయవలెను.

కాలముల ననుసరించి పశుపోషణ

శీతాకాలము

ఈ కాలము అక్టోబరు 15 వ తేది మొదలు మార్చి 1 వ తేదివరకుండును. ఈకాలమందు పశువులకు ఎక్కువఆహారము వేడిమిగలదిగాలి ఆత్యవసరము. రాత్రులయందు వానికి కంబలులుగాని, వానికిక్కప్పటకు ప్రత్యేకముగా తయారుచేసినవిగాని ఉపయోగింప వలెను. వానిని పగలు 12 గంటలు మొదలు 2 గంటలవరకు బయటనుంచుట చాలా మంచిది. ఈ కాలములో పాడిపశువులకు పాలసేర్లు నాలుకసేర్లు అనువ్యాధి తరచుగా పోకుచుండును. మలబద్ధకము లేకుండ చూచుచుండవలెను. దూడలకు పాలు ఎక్కువ తక్కువలు త్రాగుటవలనను తల్లిపాలు చిక్కగనుండుట వలనను రోగములు కలుగ చుండును. మిక్కిలి మలబద్ధకముగానుండు దూడలకు ఎనిమాచేయుట మంచిది. ఈ కాలములో చలిగాలి వర్షములకు బాధపడకుండ చాలాజాగ్రత్తగా కాపాడు చుండవలెను. పాడిపశువులు ఈ కాలములో చలిగాలివలన తక్కువపాలు యిచ్చు చుండును. పచ్చిగడ్డి ఎండుగడ్డి బలముగలిగిన మంచిపశువులు పలయునంత పెట్టుచుండవలెను. సెప్టెంబరు నెలాఖరునుంచి మార్చినెలాఖరు వరకు జనుముగడ్డి నిలువచేసియుంచవలెను. ఈరీతిగాచేసిన యెడల పశువులు ఆరోగ్యముగా నుండును. లేనియెడల రోగములచే పీడింపబడుచుండును. ఆక్టోబరు నెలలో మార్చివరకు ధాన్య ము స్వల్ప ఖరీదునకు దొరకును. ఆకాలమందు వానిని నిలువజేసి సంవత్సరమంతయు ఉపయోగించవచ్చును. ఫిబ్రవరినెలలో గోధుమపొట్టు తెప్పకు చిట్టు సులభముగా మనకు లభించును.

వేసవికాలము

మార్చి 1వ తేదీనుండి జూన్ 15 వ తేదీవరకు లేక జూలై 1 వ తేదీవరకు యుండును. ఈకాలమందు పశువులు విస్తారముగా ఆహారము కొరకు నీటికొరకు నిరీక్షించుచుండును. సరిగామేపని యెడల చనిపోవును. శీతాకాలమునకంటె ఈకాలములో జాగ్రత్తగా మేపుచుండవలెను. మధ్యాహ్నవేళలందు పశువులను బయటకు రానియ రాదు. ఎండదెబ్బతగులును. రాత్రులయందు బయట నుంచవలెను. ఈకాలములో పచ్చిగడ్డిదొరకదు. ఆందుచేత పాతరవేసిన పచ్చిజొన్నచొప్ప, దాణాదినుసులు, జనుము, తదితర పొట్టుధాన్యములు మున్నగునవి రాత్రింబవళ్లు పెట్టవలెను. ఇంకను ఈ కాలములో పచ్చిఆకులు కాయలుకూడ మంచిఆహారముగా నీయవచ్చును.

వర్షాకాలము

జూన్ 15 వ తేదీనుంచిగాని జూలై 1 వ తేదీనుంచిగాని వర్షాకాలము ప్రారం భింపబడి ఆక్టోబరు 15వ తేదీతో అంతమగును. ఈకాలమందు పచ్చిగడ్డి విస్తారముగా దొరకును. జంతువులను బయటనుంచరాదు. వర్షములు తగ్గుసమయమున జాగ్రత్తగా కాపాడవలెను. నీళ్ళలో పశువులదగ్గర నెల్లవేళలనుండి వానిని కాపాడవలెను. పశుశాల లను శుభ్రముగానుంచవలెను. లేనిచో పలువిధరోగములవాలగును. పశువులను బురద చెమ్మలేని స్థలములందు కట్టవలెను.

పశుగ్రాసము

నాలుగవ భాగము

"వలియ వలియో వలియ రావేలు గలవాడా? రార పొలిగాడ!

రావేలు నీదయ్యా! రాశి మాదయ్యా!
నూజేలు నీవయ్యా! నూగు మాదయ్యా!
వేవేలు నీవయ్యా! వెన్ను మాదయ్యా!
కోటేలు నీవయ్యా! కొండ్ర మాదయ్యా! ॥వ॥

ఎద్దులు నూర్వంగా మిద్దె రాసూలు
కోడెలూ నూర్వంగా కొండ రాసూలు
ఆవులూ నూర్వంగా అడ్డ రాసూలు
దున్నలు నూర్వంగా దిన్నె రాసూలు. ॥వ॥

తూరుపూ ఒకవానా తుమ్మెదల మ్రోత
పడమటీ ఒకవానా బొజాల మ్రోత
ఉత్తరా నొకవానా ఉఱుముల మ్రోత
దక్షిణా నొకవానా తాళాల మ్రోత. ॥వ॥

మంగళగిరి లాగూ పొంగెరా రాశి
సింహాచలము లాగూ సిగదేలె రాశి
కోటయ్య కొండల్లా కొనదేలె రాశి
బొప్పూడి కొండల్లా పొడుగయ్యె రాశి. ॥వ॥

దాగెరా పొలిగాడూ తలకాడి క్రింద
తొంగెరా పొలిగాడూ తొలికట్ట క్రింద
వచ్చెరా పొలిగాడూ నరగాణి దాటి
పోయెరా పొలిగాడూ పొలిమేర టాది. ॥వ॥

పాలేరువానికి గొడ్లుపోయినా; మారుతల్లికి బిడ్డపోయినా దుఃఖంలేదు

గీ. అనుచు బాలినాగి బంతుల నవలద్రోలి
కంకులందుళ్ళి దంతెల గలయదున్ని
పొల్లు పొలకట్లు పొలికట్లె వల్లనుసిమి
రాశి కళ్లములో బ్రోవుచేసి రంత. ॥వ॥"

"రైతు హారికథ"

పూర్వము ప్రసిద్ధి చెందియుండిన గ్రామము లనేకములు ఇప్పుడు పాడు పడిన గ్రామములుగనే పరిణమించు చున్నవి. ఈ కారణముచేతనే వ్యవసాయము చేయువారల సంఖ్య తగ్గుచున్నది. గ్రామములోనున్న రైతులకా! ఐకమత్యము లేదు. పశుసంతతి నుద్ధరించుటయా సున్న. పల్లెలు చేరలేకుండ పాడగుట తుప్రక్రమించుటచే పశువులకు మేత చిక్కకపోవు కారణముచేత ననేకులు వానిని కసాయి వారలకు విక్రయించు చున్నారు. ఈ కారణముచేతి దినుట కాహార పదార్థములు తక్కువగా నున్నవి. దొరికినను వాటివెలలు పూర్వముకంటె మిలమిరియున్నవి. పాలు, పెరుగు, వెన్న మున్నగు వానిని గురించి చెప్పపనియే లేదు. బీదవారలు జీవించుటే కష్టముగానున్నది. మన దేశములో పశువులు ఇదివరకంటె చాల చిన్నవి గను దుర్బలముగను కృశించునవిగను నగుచున్నవి. ఈ పశువులు పూర్వపు పశువులంత పని చేయజాలకున్నవి.

పశుజాతుల అభివృద్ధికై పశువులు బలముగలిగి శక్తితో పనిచేయుటకు ముఖ్యముగ మేతవిషయమై శ్రద్ధవహించవలెను. బలకరముగు క్రొత్తక్రొత్త రకముల గడ్డిని పెంచవలెను. ఎండుగడ్డినే కాకుండ బలకరముగు పచ్చిగడ్డిని సంవత్సరము నిలువయుండు పద్ధతులను కనిపెట్టి గడ్డి కలుపగు వేసవి దినములందు ఉపయోగించవలెను. నేను

పట్టిగొడ్డుకు ఆరుపుల్లలెక్కువ; వానలేని మబ్బుకు ఉరుములెక్కువ

ఇండియా గవర్నమెంటువారి ఇంపీరియల్ ఎగ్రికల్చరల్ రీసర్చి లైవ్‌స్టాక్ కమిటీ మీటింగునకు ఢిల్లీ వెళ్ళినప్పుడు, కఱువు దినములలో మేత నిలువయుండు విషయమై చాలా పరిశోధనలు జరిగినటుల మీటింగులో తెలుపబడెను. హాలెండు దేశమున పశువుల విషయమై చాలాశ్రద్ధ వహించుచున్నారు. వంద ఎకరములుగల ఖండములను పశువుల మేతకై పదలిపెట్టుచున్నారు. ఈ రీతిగనే మనదేశములో గూడ నాచరణలో పెట్టినప్పుడే మన పశువులు బాగుపడజాలవు.

డిశంబరు నుంచి జూలై నెలవరకు మనదేశమునం దన్నిప్రాంతములందును మేత భాగుగా దొరకును. పైరులను పచ్చిగడ్డిని నిలువజేయుటకు తగిన సదుపాయములు జేయవలెను. పైరులను పచ్చిగడ్డిని వృథాగా పోనియక ప్రస్తుతముగా వాడుకొనవలెను. పచ్చిగడ్డిని తీసివేయబడిన గుంటలయందు నిలువచేయు పద్ధతులను నేర్చుకొనవలెను. ప్రత్తిగింజలు మొదలగు ధాన్యములు తదితరములగు చిట్టు, తవుడు మొదలగు బలకర పదార్థములును తరచుగ తగినంత ఉప్పుతో చేర్చి పెట్టవలెను. గడ్డి కోయుటలసీన కాలము మించకుండ కోసి నిలువచేయుటవలన లాభము రాగలదు. సాధారణముగ మన పల్లెగ్రామాదులలో పశువుల మేపు పద్ధతియందు చాలగడ్డి పాడగుచున్నది. దంటుగల జొన్న మొదలగు పైరులను ముక్కలు ముక్కలుగ నరికి పశువులపు వేసినచో గడ్డి అంతగా నష్టము కాజాలదు. ఇట్లు పారపోయిన గడ్డిని పేడతో కలిసి ఎరువుగ నుపయోగ పడుచున్నను గడ్డి చాలని పరిస్థితులయందు ఇట్లు గడ్డిని వృథాచేయుట పొంబాటు.

మద్రాసు రాజధానిలోని పశుగ్రాసము

సాధారణముగా ప్రతిజిల్లాలోను ఆచటపెరిగినపైరు సరిపోవుటయో లేక ప్రక్క జిల్లానుంచి తెప్పుకొనుటయో జరుగును. గంజాంజిల్లానుంచి నెల్లూరుజిల్లావరకు సామాన్యముగా గడ్డివాములు నాలుగు లేక అయిదు సంవత్సరములవరకు నిలువయుండుటగలదు. నల్లరేగడి భూములయిన గుంటూరు కందుకూరు ప్రాంతములలో రెండు లేక మూడు సంవత్సరములవరకు నిలువయుండు జొన్న చొప్ప వాములుండుటయు గలదు. కాని మద్రాసురాజధానిలో వసతులన్నియుగలవు. ఆనగా వర్షము శీతోష్ణస్థితి, పశుగ్రాసము నిటివసతి గలవు. వ్యవసాయముచేయురైతులు తమ పశువులను తగినంతశ్రద్ధగా చూడరు. వారిపశువులు వేసవికాలములో పైరులుకోసిశతువాత ఆ చేలలో మేపు రురు. తోటలు పొలములు దున్నుగుక్క పశువులమాత్రము మంచిమేత పెట్టుదురు. కోస్తాపుమారుగానుండుజిల్లాలలో వర్షము ఎక్కువ పంటలుపోవును. దత్తమండలములో మెట్టభూములు దున్నుటకు ఎక్కువపశువు లభ్యసరములేదు. ఒక జతఎద్దులున్న ఆసామి 30 లేక 40 ఎకరములవ్యవసాయము సాగుచేయగలడు. మొన్న మొన్నటివరకు నూతుల క్రింద వ్యవసాయముపలననే కొంతవరకు పరిపైరగుచున్నది. అందుచేత ఎండుగడ్డికి

పిండికొలది రొట్టె; తిండికొలది పసరం; పెంటకొలది పంట

కరవులేదు. ఆమాదిరిగనె కోయంబత్తూరు, సేలం, ఉత్తరార్కాడు తిరుచునాపల్లి జిల్లాలలో నూతిక్రిందవ్యవసాయమే ఎక్కువగానున్నది. కొన్నిచోట్ల బొన్నపైరుకూడ నేద్య మగుచున్నది.

సాంప్సన్‌దొరగారు 1916 లో రామనాడు, మధుర, తిరునల్వేలి జిల్లాలలో పశువులకు మేతతక్కువయ్యె ననితెలిపెను. ప్రతిధరపెరుగుటవలన పరినాటక ప్రత్తిసే వేసి ఆమ్ముకొనిరి. అందుచేత అసంపత్సరము మేతలేకపోయెను. అందుచేత పరిగడ్డికొన వలసివచ్చెనట. ప్రత్తిపంట చాలాలాభకరమని దక్షిణజిల్లాలలోనిరైతులు ఆపంటను వేయుమొదలిడిరి. పరిచేనుకు ఖర్చుపెట్టవలసినంత మొత్తమును ప్రత్తిపంటకు ఖర్చుపెట్ట వలెను. కడమటితీరమునొక్కపెరు వేసవికాలము రాకమునుపే తయారగును. మల బారులోగూడ పంటచాలాతక్కువ. అప్పుడప్పుడు సగముగడ్డి పొలమునిూదనే విడిచి పెట్టబడును. కొండలమీద మాన్సూనువాయువులకు వచ్చువర్షముచే గడ్డిపెరుగును. దానిని కొందరు పశువులకు మేపుదురు. కాని దీనిని చాలామంది మేపరు. మలబారు దక్షిణ కన్నడముకన్న చాలాతక్కువ. ఎందుచేతనన కన్నడములో భూమి తడిగానున్న పుడే దున్నెదరు. దేశములోవ్యవసాయము చాలాఅభివృద్ధిలో నున్నది. అందువలన ప్రతిరైతు తనపశువులకు తనసొంతమేతపైన ఆధారపడి యుండవలెను. తోటమాలికి ఎరువుఅత్యవసరము. అందుచేత అతను చాలాపశువులను పెంచవలయును. ఇంతియే గాక భాగుగామేపబడిన పశువులు ఎక్కువ ఖరీదులోమండును. ఈపద్ధతి కోయంబత్తూరు సంతలలోచూడగలము.

పాటుపడుపశువులను మేతప్రాంతములకు తోలుకొనిపోయి ఆచ్చట ఖరీదునకు ఆమ్ముదురు. ఈపద్ధతిప్రస్తుతము విశాఖపట్నంజిల్లాలో నున్నది. మిగిలిన పశువులను వానిసొంతరైతులేమేపుకొనుపద్ధతి దత్తమండలములలో నున్నది. ఉత్తరసర్కారులలోను విశాఖపట్నపుతీరప్రదేశములలోను గంజాంజిల్లాలోని చికాకోల్ తాలూకాలోను పశు వులకు క్రమశిక్షణపద్ధతి కొంతకాలముక్రిందట జరిగినది. పైనుదహరించిన ప్రాంత మందంతయు పశువులమేత భాగుగానుండెడిది. ఉభయగోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలనుంచి చిన్నకోడెలను ఈప్రాంతమునకు తీసికొనివచ్చి గ్రామాదులలోగాని పట్ట ణపు సంతలలోగాని విక్రయించెదివారు. ఈకోడెలను బాగుగామేపు రైతులుకొనెడి వారు. ఆరంభములో ఈకోడెలతో తేలికగా భూములనుదున్నిడివారు. వచ్చిన సంపత్సరములోనే బలమును ఆవరణమును బాగుగాబలిసి యుండెడిని. ఇట్టి బలముగల పశువులను డెల్టాలోనుండు ధనవంతులరైతులు ఎక్కువపెట్టి కొని తీసికొనివెళ్లుదురు. విశాఖపట్నం జిల్లాలో ఈపద్ధతి ఎక్కువగానుండును.

దత్తమండలములోని నల్లకడిభూములు పచ్చికతప ప్రసిద్ధికెక్కినవి. ఒకటి రెండు సంవత్సరములు వయస్సుగలకోడెలు సెల్లూరు బేరగాండ్రుకొని ప్రత్తిపండు

పాడి దాశరథయను; పంట పొగడపలయను

భూములలోనుండు రైతులకుఆమ్ముడురు. కొని దత్తమండలములో పశుశిక్షణ చాలా తక్కువ. పడమట బళ్లారిజిల్లాలో మైసూరుగోడెలను ఎక్కువగాకొందురు. పుంగనూరు ఉత్తరసేలము ప్రాంతములందు పచ్చిమేత ఎక్కువగానుండును.

కోయంబత్తూరు జిల్లాలో తొట్టెయన్ జాతివారు పశువులకాపరులుగా నుందురు. ఆజాతివారు పశువులను కొంతకాలము పనిచేయించుకొని తరువాత అమ్ముదురు. వారు పశువులకు పచ్చిమేతమేసి పాలయిచ్చుదున్ని తరువాత ఎండుగడ్డినిమేపుదురు. ఇక రెండు మాసములకు ముందుగాఅమ్ముదురనగా నూనెపిండులనుగాని ప్రత్తిగింజలనుగాని బాగుగా మేపుదురు. దక్షిణ తిరుచునాపల్లిలోను, ఉత్తర మధురప్రాంతములోను పశువులను మేపుట చాలాతక్కువ. దక్షిణ కోయంబత్తూరు తిరుచునాపల్లి జిల్లా కారూరు తాలూకాలోను మంచిరకము కోడెలను తెప్పించిమేపుదురు. దక్షిణపలనాడులో బీద పశువులుండును. కొందరు మలబారు వర్తకులు ధర్మపురిసంతలో చిన్నదూడలనుకొని మలబారు కొచ్చి తిరువాన్కూరు జిల్లాలలోనుండు తాలూకాలలోని రైతులకమ్మెదరు. అవి మాన్సూనుగాలుల వలన పెరుగుగడ్డిని వర్షాకాలములో తినును. వేసవికాలములో ఎండుగడ్డితినును.

ఒంగోలు పశువుల మేత

నెల్లూరుజిల్లా దక్షిణ భాగములో మెట్టపంటలుపండును. అందుచేత పశువుల నంతో జాగ్రత్తగానుంచరు. ఈ జిల్లాలో పచ్చిమేతయొక్క విస్తీర్ణమునుబట్టి రైతులు పశువులను మీపుటయునుగలదు. పల్లపుభూములనగా వరిపండింను భూములలో కొంత మెట్టభూమిఅనగా అచ్చటచ్చట దిబ్బలుండు ప్రదేశములందుగూడ పశువుల మేతకై ప్రత్యేకముగా విడిచిపెట్టబడును. జూలైనుంచి అక్టోబరు వరకు పశువులు గ్రామముల వెలుపల బాగుగామేయవచ్చును. దక్షిణభాగమున వర్షాకాలమగుటవలన అచ్చటి పశువులను పడమటి అడవిప్రదేశములకు మేతకై తోలబడును. గ్రామాదులలో మేత చాల నష్టము పనిచేయు పశువులు నవంబరునుంచి డిశంబరువరకు ఆపశువులు మేతకై వెంబడించును. రైతులందరు ఒకచోట గుమిగూడి వారిపశువుల నన్నిటిని కలిపి మందలుగా తోలుదురు. ఈధాన్యమాన్సూను వాయువులు బాగుగా వీచి వర్షములు తరిసిన పశువులు జనవరి మేతకై యుంచబడును. తరువాత వరికోత కాలములో మంచిపచ్చిమేత దొరకును.

గుంటూరుజిల్లాలోని చేలలలో నున్నము ఎక్కువగానుండుటవలన మేత తియ్యగానుండును. ఒంగోలు తాలూకాలో పట్టణములలో ఆరవపంటభాగము పశువుల మేతకై ప్రత్యేకింపబడును. అసారవంతపు భూములకి పచ్చికాయల్లోపు నిష్పత్తిలో చాలావ్యత్యాసముగలదు. ఒంగోలు భూములలో పెరుగు పచ్చిమేత మంచిదిగానుండును. పచ్చిమేత పెరుగుటకు యేవిధమగు కృషియు చేయనక్కరలేదు. పొలము దున్నగానే

మృగశిర దించిన్నే; మునీలెద్దు రంగాపేయును

వర్షములుకురిసి చాల చిక్కనిమేత లభించును. ఈ గడ్డి మూడురకములుగా నుండును. చెంగలిగడ్డి, గోవాగడ్డి, నవమలగడ్డి అని మూడురకములు. చెంగలగడ్డి ఉత్తర సర్కారులంతయు వ్యాపించియున్నది. ఈ గడ్డి మంచిబలముగలదిగ నుండును. నవమలగడ్డి చెంగలగడ్డి తినిన తరువాత నుపయోగపడును. రైతులు పచ్చికబయళ్లలోని మేతను ఆదనముగా కోసికొని పచ్చి యింటివద్దనుండు పాడిపశువులకు మేపుదురు. ఈ పద్ధతి ఉత్తరసర్కారులలోనేగాక ఒండు భూమిప్రదేశమునందు గూడగలదు. ఒండు రేగడి భూములలో జొన్న ముఖ్యమైన ఆహారము. ఒండుభూముల గ్రామములలో కోడెలను ఇంటివద్దనే యుంచి బాగుగా మేపుదురు. అందువలన వాటికి తగిన వ్యాయామములేక కాళ్ళుగుదులుపట్టియుండును. ఎల్లపుడు తిరుగు పశువులు సకాలములో బలిసివయస్సు రాకపోయినప్పటికి అవి యిండ్లలోనుండి మేపబడు పశువుల కంటె ఎక్కువ చాకచక్యముగా నుండును.

పశువులకు కాయధాన్యములమీద పచ్చిపొట్టుగాక బియ్యపుకుడితికూడ పెట్టుదురు. పచ్చికబయళ్లచుట్టు కంచెలేమియు నుండకపోవుటవలన పశువులను సాయంకాల ముసపు యింటికి తోలుకొని రావలయును. పాలములుదున్ను కాలములో వాటిని పాలములలో పండిస్తువేసి కట్టివేయుదురు. తదితర కాలములలో ప్రత్యేకపశుశాలలుండును. ఈ ప్రాంతములందు నల్లరేగడి భూములగుటవలన జొన్న బాగుగా పెరుగును. జొన్నతినుటవలనే ఒంగోలుజాతి మిగులబలిష్టముగానుండును. ఇంతియేగాక ఆభూములలో నున్నముండుటవలన జొన్నయొక్క బలముకలుగజేయును. తితోష్ణస్థితి వర్షపాతమునుబట్టగూడ పశువుల బలుపు ఆధారపడియుండును. పల్నాడు నల్లమల కొండల ఎరువునేలలమీద పెరుగు పచ్చిగడ్డి తినిన పశువులు నల్లరేగడ భూములలోని పశువుల కంటె ఎక్కువగా మేపబడవు. ఈ రెండుజిల్లాలకు మాన్సూను వాయువులు వీచును. సరాసరివర్షము 29.6 అంగుళములుండును. వరిధాన్యము నూకెగింజలు ప్రత్తికాయ ధాన్యములు మొదలగునవి పెరుగును. ఆదియునుగాక పోరంబోకు స్థలములమీద పచ్చిక బయళ్లమీద మంచిగడ్డి పెరుగును. పైనుదహరించిన ఆహారములన్నియు పశువులకు మేపిన బాగుగా బలియును. పూర్వము ఈపంటలన్నియు పండెడివి. ఆ పంటలను పశువులకు పెట్టుటవలన మంచిబలముగలిగి మంచిజాతి వృద్ధియగుచుండెడిది. కాని ప్రస్తుతకాలమున ఆ పంటలన్నియు తగ్గిపోయి ఆ స్థలములలో పనుప, వేరుశనగ, మిరెప, పొగాకు మొదలగు మెట్టపైరుల పండించుటవలన ప్రస్తుతపు పశువులకు ఆ బలమగు మేత లేకపోవుటవలన బహు నీరసముగా నుండుచున్నవి.

రైతులు కాయధాన్యములకన్న వరిధాన్యముందే ఎక్కువశ్రద్ధ చూపి కావలసిన ధాన్యమును ఎంతగడ్డిని పండించుకొనుచున్నారు. ఒంగోలు తాలూకాలో పచ్చిక బయళ్లు నదుల ఒడ్డులును పోరంబోకులునునై యున్నవి. పూర్వపు దినములలో 50 ఎకరములుగల రైతు భూమిని సాగుచేయుటకు ఈక్రింది రీతిగా పైరు వేసెడివారు

చెప్పకపోయినను చప్పిళ్ళొమ్ముల యెద్దును కొనవలయును

12 ఎకరములున్న ఊలవ
5 ఎకరములున్న కొర్రలు సజ్జలు ఊలవ
15 ఎకరములున్న వరిగెలు పైరుజొన్న
5 ఎకరములు పైరుజొన్న
2 ఎకములు గోధుమలు
11 ఎకరములు పచ్చిమేత

మొత్తం 50 ఎకరములు. పైనుదహరించిన 50 ఎకరముల రైతునకు ఈక్రింది విధముగా పశువులుండును.

రెండు జతల ఎద్దులు
రెండు లేక మూడు గేదెలు
మూడు దూడలు

మంచి ధరలుగల రోజులలో సజ్జలు ఊలవలు ఖరీదుచ కమ్మబడును. వీటి యొక్క మేతయంతయు రైతు తనపశువులకు మేపుకొనును

ప్రస్తుతకాలపు 50 ఎకరముల సాగు ఈరీతిగా నున్నది.

6 ఎకరములు జొన్న
4 ఎకరములు కొర్రలు సజ్జలు
4 ఎకరములు పిల్లిపెసర
15 ఎకరములు వరిగెలు పైరుజొన్న
5 ఎకరములు పైరుజొన్న
2 ఎకరములు గోధుమలు
10 ఎకరములు పుగాకు పచ్చిమిర్చి వేరుశనగ కొత్తిమిరి
5 ఎకరములు పచ్చిమేత

వీటన్నిటిలోను 10 ఎకరముల పంట అమ్మిన 5 ఎకరముల పచ్చిమేత తిగ్గి పోవును. 6 ఎకరములు ఆహారపంటలు. ఇవి తయు చూడగా నూటికి 5 పంటల గూచి పచ్చిమేతకై పదలివేయుదురు. ఆ ప్రదేశములోని పశువును చూచి మంచిదో చెడ్డదో రైతు చెప్పగలడు. అందుచేతనే 20 సంవత్సరములపయిబడికి ఎంత వ్యత్యాసమున్నదో గ్రహించండి.

ఏడు ఘరచలుచూచి ఎద్దును కొనమన్నాడు

అరణ్య పు మేత

సాధారణముగా గ్రామములదగ్గరగానుండు అడవులను గ్రామరైతులలో నెవరొకరుకొందురు. ఆగ్రామరైతులు కొంతధనమును ఆరైతునకు పచ్చిమేతకొరకయిచ్చి తమపశువులను మేపుకొందురు. కరవువచ్చినపుడు మాత్రము అడవులు యేనిబంధనలలోను యుండవు. అప్పుడు గ్రామరైతులందరు తమ పశువులను ఉచితముగా మేపుకొనెదరు. అడవిమేత మూడుభాగములుగా విభజింపబడును.

(1) పశువులు ఎల్లప్పుడు అడవులలోనుండి మేయును. ఈరీతిగా తూర్పుకోలిగల్లు, పడమట ధర్మపురి, హోసూరు ప్రాంతములందు జరుగును.

(2) అడవులకు చుట్టుప్రక్కల గ్రామాదులలోనుండు పశువులు ప్రతిదినము పగలు మేసి సాయంకాలమునకు యింటికివచ్చును. ఆయారైతులకు అడవులలో పాఱములున్న యెడల ఎరువునకై రాత్రులందుంచుకొందురు.

(3) గ్రామాదులకు ఆరణ్యములు చాలాదూరముగా నున్నప్పటికి వ్యవసాయదినములలో మేతకొరకు ఆరణ్యములకు వచ్చుపశువులుండును.

ఎల్లపుడు అరణ్యములలోనుండు పశువులు

కోలిగల్, ఉత్తరభవాని, ధర్మపురి, హోసూరుమొదలగు అడవులలో పచ్చిమేత ఎక్కువగానుండును. అడవులలో మేయుపశువులు ముఖ్యముగా ఆవులు వానిదూడలు. ఆవులతో అబ్బోతులుకూడయుండును. కోడెలనుమాత్రము పెద్దవికాగానే సంతలకు తీసికొనిపోయి అమ్ముదురు. అటువంటి పెద్దసంతలు మహాదేశ్వరమ్మాలై, జెట్టిసముద్రము, మచిరిమున్నగు ప్రదేశములైయున్నవి. ఇంకను రైతులు ఉత్తరకోయంబత్తూరు, ఉత్తరసేలం, పడమటి చిత్తూరు, మైసూరురాజ్యమునానుకొనియుండు అడవులలోను కోడెలను మేపుదురు. కోడెలను బాగుగామేపి మళబారు పడమట మరియు ఉత్తరకోయంబత్తూరు, చిత్తూరు ఉత్తరము మరియు తూర్పుఆర్కాటు ప్రదేశములలో అమ్ముదురు. ఇంకను వానిని తంజావూరు తిరుచునాపల్లి మధుర తిరునల్వేలి మొదలగు ప్రదేశములకు తీసికొనిపోవుదురు. ఇచ్చట ఆవులు అసౌఖ్యముగనుండును. ఎల్లపుడు ఎండలలోను వానలలోను నిలబడిమేయుచుండును.

అడవులకు చుట్టుప్రక్కల గ్రామాదులలో నుండుపశువులు

అడవులు ఎంతదగ్గరలోనున్న పశువు లంతహీనస్థితిలో నుండును. అడవులలో కూడ సంవత్సరముపాడవున మేతయుండదు. సాధారణమేతను అనేకవందల పశువులు మేయును. అటువంటిపశువులు ఎంతఎండకాయుచున్నప్పటికి మేతలేకుండ నుండగలవు. చాలాప్రదేశములలో ఇట్టిపశువులు ఎరువుకట్టుకొనుట కుపయోగపడును. ఇట్టిపశువులు చాలాహీనముగా నుండును. ఇట్టిపశువులు రైతుల కెన్నియుండునో

ఘంట పెంటలోవున్నది; పాడి పూరిలోవున్నది

అంతభాగ్యవంతుడందురు. మధురజిల్లాలోని కంభంలోయలో ఇట్టి పశువులుగల భాగ్యవంతులుందురు. ఈకంభంలోయ భూములలో నున్న మెఱ్ఱుపగా నుండుటవలన పచ్చిమేత ఎక్కువగానుండును.

చాలాదూరమునుండి వచ్చుపశువులు

మాగాని ప్రదేశములనుండి అరణ్యముల మేతకు చాలాదూరమునుంచి పశువులు వచ్చును. అట్టివి గోదావరి, కృష్ణా, గుంటూరు తంజావూరు జిల్లాలనుంచి ఎక్కువగా వచ్చును. నుగాలీలు అనుజాతివారు తోళ్లవ్యాపారము చేయుదురు. వారెక్కువగా అప్రాంతములకుపోయి తోలుకొని వచ్చుదురు. ఆ పశువులు ఏకారణము వలనైన చనిపోయిన వీరికి లాభము. నేలము వాయవ్య భాగపు టడవులలోను, కోయంబత్తూరు ఈశాన్యపు టడవులలోను, పశువులకు మేత యెక్కువగా దొరకును. నేలము ఉత్తరజిల్లాలలోనున్న హోసూరు, ధర్మపురం తాలూకాలలో తక్కువ ఖర్చుతో మేతదొరకును. ఆటవిశాఖకు ప్రతిపశువు నకు సంవత్సరమునకు ఒక ఆర్థరూపాయి యిచ్చుచుండు. ఆపశువు ఆరువందల చదరపు మైళ్ళ వైశాల్యముగల స్థలములోని పచ్చిగడ్డి అక్కడలేకుండ మేయును. ఈ పచ్చిక బయళ్లలో ఏరు గ్రాసపుటకు చెరువులుకూడ గలవు.

ఒకపువుల బీళ్ళు

"పసరుకల నునులేత పచ్చికబీళ్ల
గమ్మని మేతలం గడుపార మేసి
మునిమాపు వేళల మోరల నెత్తి
తోకల నెగబట్టి తొడరి కుప్పించి
గంతులిడుచును అంకె ఖంగునవేసి
యింటి దారిబట్టి యేగుచునుండ
పరుగిడి కొట్టంపు భ్రాంతంబులందు
వలనొప్పగా నంది వాటుగా బండి
నిశ్చింతతో నెడ్లు నెమకువేయంగ
గాంచి, యానందించు కాలంబు మాకి
కడకు మే మిూరీతి గడపగానలసె."

"కష్టజీవి"

మొక్క- గ్రాడులేనిమెదు; ముండపెంచిన బిడ్డ ఒకటి

మేతలన్నిటిలో బీటిమేత (Fodder) యే శ్రేష్ఠమైనది. పూర్వము భూమి చాలినంత యుండెడిది. ఇప్పుడు వ్యవసాయదారులు (Farmers) పశువుల యభివృద్ధిని గణింపక పొలమునంతయు వ్యవసాయముచేయుచు బీడును విడిచిపెట్టుటలేదు. కొన్ని ప్రదేశములలో కొంతకాలము మూప్పది యకరముల కొక యకరమువంతున బీడుభూమి

పశువుల బీట్లు

యుండవలెనని శాసననియమములు (Laws) ఉండుచూ వచ్చినని. కాని యిప్పుడవి లేవు. ఇప్పుడన్నలో ధనాభావముచే భూమినంతయు సాగుచేయుచున్నారు. అందు వలనచే పశువులు క్షీణించుచున్నవి. ఇంగ్లండు, స్విట్జర్లండు, కాలిఫోర్నియా జపాను, డెన్మార్కు- మున్నగు దేశములలో పశువులకై వ్యవసాయదారులు ప్రత్యేకముగా పచ్చికబీళ్లను సెలకొల్పి తదితరమేతలపు బీటిమేతలపు తారతమ్యమును గ్రహించిరి. అన్నిజాతుల పశువులకు బీటిమేతయనిన మిగుల ప్రీతి. ఈమేత అన్నికాలముల యందు తగినంత దొరకునెడల పశువులకు సాధారణముగా మరొకమేత అవసరముండదు. ఇట్లు లభింపనపుడును, విశ్రామములేక పగలంతయు పనిచేయు పశువులకు దినమంతయు మేసి పాట్లనిండిందుకొనుటకు దగిన యవకాశము లేకపోవుటచేతను గడ్డి మొదలగునవి తెచ్చివేయుటయేగాక కొద్దిపరిమాణమునందే యెక్కువ సారముగల తెలికపిండి మొదలగు పదార్థములు దానాదేయ పలసియుండును.

బీళ్లలోని గడ్డిజాతులు

పచ్చికయనగా నేలపై స్వాభావికముగా మొలచు గడ్డిగాదములు. వీని మంచి చెడ్డలు అందు మెండుగనుండు జాతుల ననుసరించి యుండును. ఈదేశపు పచ్చిక బయళ్లయందు గాననగు జాతు లనేకములు. వానినింకను బాగుగా బరీక్షించినవా రెవరునులేరు. 1907వ సంవత్సరమువారి యుద్భిజ్జశాస్త్రజ్ఞులు (Botanists) గుంటూరు, కృష్ణ, గోదావరిజిల్లాలలోని గడ్డిజాతులను కొంతవఱకు పరీక్షించినటుల తెలియుచున్నది. కృష్ణా గోదావరి జిల్లాలలో తరచుగా గాననగు గడ్డిజాతులలో గరిక, గునుకు, చెంగలి, మొలవ, తుంగ, ఊద, కొవురు, ఆవడ, కొండ్ర, చికిలింత, ఊతిక, చిప్ప, ఊసడము, ఎనుగమోకాలు, తొండంగి, పిల్లిపెసర, జనిపె, దర్భ, ఆవురు, రెల్లు, గెలగడ్డి మున్నగునవి ముఖ్యములు. ఇవిగాక గడ్డివటుంబములో జేరని గజ్జేరు, ఎలకచీడి, అమృతకొడ, పాలిల మొదలగు ననేకజాతుల మొక్కలుగూడ బీళ్లలో గాననగును.

ప్రశస్తమైన జాతులు

పై గడ్డిజాతులలో గరిక, గునుకు, మొలవ, చెంగలి మున్నగునవి మిగుల బలమైనజాతులును, పశువులు బాగుగాదినునవియునై యున్నవి. ఊతిక, చిప్ప, తుంగ మొదలగునవి యిసుక తోడి నేలలో బయలుజేరు జాతులు. చవిటినేల లో ఉప్పి, గజ్జేరు మున్నగునవి మాత్రమే పెరుగును. కాబట్టి పశువుల మేతక్రింద పదలుచేయ మంచిదైననేగాని యందలి పచ్చిక యందు మేయు పశువులకు బలమును ఆరోగ్యమును (Strength and Health) గలుగవు. కాని మంచి నేలలు విలువగలవగుటచే పశువుల బీటిక్రిందనుంచక రైతులు వ్యవసాయమును బెట్టి యించుక పనికిమాలిన నేలలనే బీళ్ల క్రిందనుంచుదురు. కొంద రింతమాత్రమును జేయక నేలనంతటిని నేద్యముచేయుదురు.

బీటిమేతయే బలమెక్కువ

బీటిమేత దినిపశువులు మిగుల బలముగానుండును. పాడిపశువులపాలు చాల రుచిగానుండును. కాని యిప్పటి వ్యవసాయదారులు ఊళ్ళుచేలగట్లను మాత్రమే మాగాణి రైతులు పశువుల మేతకై ఉపయోగించుచున్నారు. అందున్న పచ్చిగడ్డి తగినంత సారము లేక పశువులమేతకై చాలకపోవుటచే ఉలవలు, తవుడు, తెలికపిండి మొదలగు కృత్రిమాహారములను కల్పించుచుండిరి. ప్రకృతి సిద్ధముగ పెరిగిన పచ్చికబయళ్లయందు పశువులమేత మేయుట శ్రేష్ఠమైన పద్ధతి. బీళ్లను పెంచుట యన్ని ప్రాంతములందు సాధ్యముకాదు. అంతమాత్రముచే రైతులు నిరుత్సాహపడి పశువుల మేతవిషయమై లోటు కలిగింప నక్కరలేదు. సామాన్యముగా వర్షాకాలమునందు బీటిమేత కొరకు తదితర కాలాకాలవారు ఉత్తరాది లోలుదురు. పశువులు మిక్కుటముగా బలిసి ఆనందదాయకముగా నుండును. బీటిమేత దినుటవలన పశువులకు సాధారణముగా వ్యాధులు రావు.

కదురాడిన యింట్లో; కవ్వమాడిన యింట్లో కరవుండదు

మాగాని మెట్టభూములలోని వ్యత్యాసములు

మెట్టభూములలోని మేతకు, మాగాణి భూములలోని మేతకు చాల వ్యత్యాసము (Difference) యున్నది. మెట్ట భూమిమేత తినిన పశువులు బిగుతరముగానుండును. మాగాణి భూమిమేత తినిన పశువులు బిగుతరము తప్పియుండును. మెట్ట భూములలో నున్న పశువులకు ఎల్లప్పుడు పనియుండుటవలన ఆరోగ్యము బాగుగానుండి ఆంటు వ్యాధులు (Contagious diseases) వచ్చినా అంతగాసోకవు. బీటిమేత తినిన పశువుల పాలనుంచి వచ్చు వెన్న గట్టిగానుండును. మాగాని భూములలోని మేత నిస్సారముగ నుండును. బీటిమేత ప్యాఫ్‌పికమగుట చేత పశువులకు మిగుల నారోగ్యకరము. మనము తడితర మేతలెంత పెట్టినను పశువులకు బీటిమేతయంత సంతోషదాయకముగను, బలము గను నుండదు. బీళ్లలో నానేకజాతి గడ్డి గింజలుండుటచే పశువులకు గావలసిన వివిధ వస్తువులన్నియు నందుండును. మన మేదేని ఒకరకపుగడ్డి కోసిమేపినను యితరాహార మును పెట్టినను అందు పశువులకు గావలసిన ద్రవ్యములలో గొన్ని యెక్కువగను, మరి కొన్ని తక్కువగను యుండుట తటస్థించును. మరియు పశువులు ఎండుమేతకంటె పచ్చికను మిగుల నిష్టముతో దినును. కావున ఏ దేశమున పశువుల యభివృద్ధి కోరువారు సాధ్యమైనంతవరకు వానికి బీళ్లు ఆమరునట్లుచేయ ప్రయత్నించవలెను.

ఎరుపునేలలయందు విత్తనముల నుపయోగించుట

పశువుల బీటిక్రింద పదలునేల మంచిదైనచోగాని యండలి పచ్చికయుండు మేయు పశువులకు బలము ఆరోగ్యము కలుగదు. మెట్టతాలూకాలలో ఎరుపునేలలు (Red lands) విశేషముగా బీళ్లు పదలబడుచున్నవి. కాని యిందు వర్షము కురియు చున్నంత వరకేగాని ఆటుపిమ్మట తర్వాలో పదునారిపోవుటచే గడ్డియంతగా బట్టదు. పశుజాతులైనను ప్రశస్తముగా నుండవు. కోయంబత్తూరు జిల్లాలో బాగుగా పట్టని ఎఱ్ఱనేలలోను కంకరనేలలోను కొలకగడ్డియను ఒకజాతిగడ్డి విత్తులనుజల్లి ప్రత్యేకముగా బీళ్లను తయారుచేయుదురు. ఒక పర్యాయము జల్లి ఏడెనిమిది సంవత్సరముల వరకు బీడుగా పదలి తరువాత మరల సాగులోనికి తీసికొనివచ్చుదురు. ఎకరమునకు రమారమి ఎనిమిదిపౌనుల విత్తులుపట్టును. ఈగడ్డిని ప్రత్యేకముగా ఆప్పు డప్పుడు గంటి బొన్న నూళ్ళు మొదలగు సస్యమూలతో గలిపి జల్లి యాపంటను తీసివేసిన తరువాత నేలను బీడుగాపదలుదురు. ఇట్టి విత్తులను జల్లి బీళ్ళనుచేయు పద్ధతి తెలుగు జిల్లాలలోగూడ నవకాశము గలవారవలంటే చెదరు గాక.

బీళ్లలో మన్న మెక్కువ కావలయును

బీళ్ళలో పెరుగుగడ్డిజాతులు సున్నము (Lime) యెక్కువ దీసికొనును. కాబట్టి లోతుగనుండు నల్లనేలలో నపుడపుడు సున్నము జల్లుటనుంచిది. గరికగడ్డికి సున్నము

పాలు చిక్కనయితే; వెన్న కూలావచ్చును

మరింతయిష్టము. కోయంబత్తూరు జిల్లాయందలి నేలలలో నప్పుడప్పుడు నున్న మెక్కు-వగ నుండుటచేత నచ్చట బీళ్ళలో గడ్డి బాగుగా పెరుగుచున్నది. మధ్యప్రదగణాల (Central Provinces) లో గున్న కొన్నిజిల్లాలలో ఆవుల, ఎద్దుల పోషణనిమిత్తము ప్రత్యేక అధికారుల నియమించియున్నారు. ఆడవులను (Jungles) వ్యవసాయమునకు చెలికత్తెలఁదురు, తగినగడ్డినిపెంచి నిలుపుదలచేసి ఆడవులలో మేపుటకంటెను గడ్డి కోయించి ఆవ్ముట మంచిది.

బీళ్ళలోని పశువులను కాపాడుట

పశువులమేతకై భూమి సాగుచేయక బీడుగా విడిచిపెట్టుట ప్రాముఖ్యమైన విషయము. బీళ్ళలో సర్వకోలములయందును చక్కని పచ్చికయుండు టవసరము. నీడయును శుద్ధోదకమును ముఖ్యములు. పశువుల నూరివెలుపల సంచారము లేనిచోట్ల మేపుసెడల నవి మనుష్యుల చూడఁగనే బెదరిచూచుచుండును. అందువలన నిర్జనప్రదేశములలో మేతమేయుటమ పశువుల కలపగవచ్చును. పశువులకాపరులు (Cattle Attendants) తమపని తీరికగా నున్నప్పుడెప్పుడో పశువులతో నీరు బెట్టఁజూతురు గాని సరియైన వేళపుమాత్రము పెట్టరు. మన యిండ్లయందున్న పశువులకన్న బీళ్ళలోనుండు పశువులు స్వేచ్ఛగానుండును. బీళ్లలోనుండు పశువులు మనుష్యులను చూడగనే బెదరుగా చూచుచుండును. అందువలన పశువులు పుచ్చుకొనుసరిగారాజాలవు. అందుచేతనే అరణ్య ములలోనుండు పశువులను పుచ్చుకొనే పట్టుకొనుటకెంతో ప్రయత్నించెదరు. అట్లు ప్రయత్నించి తీసికొనివచ్చి యింటివద్దనుండి మేపినను వాటి పౌరుషము మాత్రము చావదు. బీటిలోమేయుపశువులను అప్పుడప్పుడు గ్రామములలోనికి తోలుకొనివచ్చి ఆబీటి మేత కోసికొనివచ్చిమేపుట మంచిపద్ధతియైయున్నది.

పశువుల కాపరులను బట్టికూడ ఆపశువులు తగినచేష్టలు చేయుచుండును. బీటి పశువులకు క్రౌర్యము, తామసము, ఆహంకారము ఎక్కువగానుండును. పెద్దపులులు మొదలగు ఘాతుకజంతువులు బీళ్లలోనున్నవని అనుమానమున్నపుడు కాపరులు జాగ్రత్తగా చూచుచుండవలెను. పశువులకు నియమిత వేళల నీరుపెట్టుచుండవలెను. ఆక్కడనున్న పశువులలో నేదైన జబ్బుగానున్నదో, పోట్లాడుకొనుచున్నదో, ఏదైన దెబ్బతగిలి రక్తము కారుచున్నదో, ఈదుకొని పోయినదో మొదలగునవి బాగుగా పరీక్షించి తగిన శ్రద్ధ తీసికొనవలెను.

బీళ్లలోచర్మముకారకు వాడిగొవాండ్రు పాపాణాడిని, దొమ్మ గురకచే చని పోయినవాటిపేడను జల్లాదుగు. ఆట్టిమేతతిని పశువులు - పోపుటయుగలదు. కాపుగ లైతులు అప్పుడప్పుడు బీళ్లను పరీక్షించుచుండవలెను. ఇకను విషపురుగులుగాని దుష్ట సర్పములుగాని జంతువులుగాని బీళ్లలో నివసించి పశువు ను చంపుచున్నది లేనిది చూచు చుండవలెను. పెద్దరోగము, గురక దొమ్మ మొదలగు ంటుసంబంధమైన రోగములు (Contageous diseases) వ్యాపించుచున్నవి లేనివి పరీ ంచు చుండవలెను.

గ్రామ కట్టుబాట్లవసరము

గత శతాబ్దములో దేశములో జనాభా వృద్ధియగుటచేత వ్యవసాయమునకు అనుకూలముగాని భూములన్నియు ఆక్రమించుకొనబడినవి. మైదానములన్నియు పల్లెలుగా మారినవి. అందుచేత క్రమముగ పశువులకు వలసిన పచ్చిక లేక పోయినది. వాని జవ సత్వములు (Strength and energy) క్షీణించి పోవుచున్నవి. కొబట్టి మరల పచ్చిక భూములను పెంపొందింపవలసిన యవసర మెంతేనియు గలదు. మనహిందూ దేశములో విశేషముగ పచ్చికబీళ్ళులేవు. విశేషముగ లేకున్నను ఉన్నవానిని అభివృద్ధి చేయుటకు మార్గము లుండకపోలేదు. అనేక గ్రామములచుట్టు పశువుల మేతనిమిత్తము కొంత బంజరుభూమి యుండును. అట్టి బంజరుభూములలో తంగేడు, జిల్లేడు, తంబెపుచెట్లు మున్నగు పనికిరాని చెట్లు పెరిగి ఆసలమును ఆక్రమించుకొనుచుండుట మనమందరకు మెరిగిన విషయమే. ఇట్టిభూములలోనుండు పనికిరాని చెట్లనునరికివేసి బీటి సంబంధమగు మేతలుపెంచి పెంచి గ్రామపశువులను మేపుచుండుట మంచిది. ఇటువంటి పనులు చేయుటకు గ్రామములో సంఘీభావము (Unity) కావలెను. ఇప్పటి పరిస్థితులలో ప్రతి గ్రామమునందు పార్టీలుండుట తటస్థించుచున్నవి. ఈ పార్టీలుండుటవలన పశుగ్రాసము (Fodder) నశించినది. కొలువగట్లమీదనుండు గడ్డికూడ రెట్టింపు ధరపెట్టి కొన వలసివచ్చుచున్నది. గ్రామ పోరంబోకులలో నిదివరకు ఐకమత్యముగానున్నప్పుడు తమయిష్ట ప్రకారము ఆపరసస్యములువేసి పెంచెడివారు. తగాదాలున్న గ్రామములలో ప్రభుత్వము వారికి పితూరీలుచెప్పి ఉభయులకులసి పశువులనోటిలో గడ్డికొట్టుచున్నారు. ఈరీతిగా మన దేశములో రైతులకైకమత్యము లేక పశుసంతతిని నాశనము చేయుచున్నారు. గడ్డిజాతుల ప్రేమకరిచిపోవుచున్నారు. కాలమునకు తగినట్లుగ పైరులు వేయక సరిగా పంటలు పండించక ఎరువులను తోలక పశువుల మేతవిషయమై పశువుల బీళ్ళవిషయమై తగిన కట్టుబాట్లుచేయక పశుసంతతిని పాడుచేయుచున్నారు.

బీళ్లను వృద్ధిజేయుట

పచ్చికబయళ్లసంఖ్య పెంచుటకు శీఘ్రముగ ప్రజాభివృద్ధియగుచున్న దేశముల యందు వీలులేదుగాన పూర్వమునుండి వచ్చుచున్న పచ్చికబయళ్లయందే ఎక్కువ పచ్చికనుపెంచు విధానముల నవలంబించవలెను. గ్రామములకుసంబంధించిన బయళ్ళయందు పశువులమందలను విచ్చలవిడిగా వదలివేయక ఆబీబయళ్ళను కొన్ని భాగములుగా విభజించి ఒక్కొక్క భాగము కొన్ని దినములు మేయనట్లు చేయవలెను. ఈరీతిగా చేయుట వలన మిగిలిన భాగములయందు పచ్చికపూర్తిగా పెరుగుటకు వీలగుచున్నది.

బీళ్ళకు వర్షముపడినవెంటనేగాని, బీళ్ళలో నీరునిలిచినప్పుడుగాని పశువులను తోలి మేపరాదు. అట్లు మేపినయెడల గడ్డినంతయు త్రొక్కిపాడుచేయుటయె గాక మంచి రకపు గడ్డిఅంతయు నాశనమగును. గడ్డి పెరుగు ఋతువుల (Seasons)

యందు పశువులను తోలరాదు. మేతభాగుగాపట్టి కొంచెము ముదిరిన తరువాత మేప వలెను. జిల్లేడు, రెల్లుగుబ్బలు, నల్లఉమ్మెత్తాకుచెట్లు, ముళ్ళగు పనికిరాని మొక్కలను తీసివేసి మంచిగడ్డిజాతులను పెంచవలయును. మంచి బిత్తనమునువేసి పెంచి కాయలుకాయించి ఎండించిన తరువాతగాలలను మేకలను బీటినాలుగువైపుల త్రిప్పిన యెడల ఎండినకాయలు బ్రద్దలై బీజంతయు వ్యాపించును. వేసవి కాలములో బీళ్ళలో మేపరాదు. గడ్డిపెరుగుకాలములో ఆఖుదలచేసి మంచిగడ్డి జాతులు విత్తనములు ముదిరిన తరువాత పూర్తిగా మేపవలెను. మంచిరకపు గడ్డిని ముఖ్యమైనపశువులను మేపి తక్కినవాటికి రెండవరకము మేపుట శ్రేయస్కరమునాయాసముగా నుండును. బీళ్ళలో నీరుత్రాగు గుంటలుగాని, చెరువులుగాని ఎక్కువగా నుండరాదు. అట్లుండుటవలన బీళ్లు తేమగలిగి పాడగును. ఇంతియేగాకుండ పశువులు మాటిమాటికి నీరుత్రాగుటకు వెళ్ళి మంచిజాతిగడ్డిని పాడుచేయుచుండును. విషపురుగులు, గుప్పజాతువులు, గుప్ప సర్పములుండు పుట్టలను నిర్మూలించవలెను.

విదేశములలోని పచ్చికబయళ్ళు

ఉష్ణమండలములోను సమశీతోష్ణ మండలములోను పచ్చిక బయళ్ళుగలవు. ఈబయళ్లలో వాన ఎక్కువగాపడవలయు. కనుక చెట్లు మొలవవు. నదీతీరమున మాత్రము చెట్లు మొలచును. ఎండకాలమున పచ్చిక ఎండిపోవును. ఉష్ణమండలపు పచ్చిక బయళ్లను సావన్నాస్ (Savannas) అనుదురు. సమశీతోష్ణమండలపు పచ్చిక బయళ్లలో సంవత్సరము పొడుగునను పచ్చిక పెరుగుచుండును. ఇచ్చట ఎండకాలమున ఎండ ఎక్కువ. వర్షము ఎక్కువగా లేకపోయినను పచ్చికను కావలసినంత పరియును. ఈపచ్చిక బయళ్లకు పాంపాస్, స్టెప్పీస్, ప్రయరీస్ అనిపేరులు. ఇట్టిప్రదేశములు సాధారణముగా సముద్రమునకు దూరముగా నుండుటచే ఎండకాలమున ఎండయు, వానకాలమున వానయు ఎక్కువగానుండును. ఇటువంటి పచ్చికబయళ్ళు అన్ని భూఖండములలోనుగలవు. నేలలోలని పశువులను గొఱ్ఱెలను మేపుటకని ఇచ్చట జనులు నివసించుచుందురు. ఉష్ణ మండలములలోను, దానికి సమీపమునగలుగు సమశీతోష్ణప్రదేశములలోను ఆవాకి, మామిడి, ఈత, ఖేరీత, కొబ్బరి యుష్ణపు చియును చక్కగా పెరుగును. ఇండియా యలు మన దేశమునందును, సిలోన్ (Ceylon) లోను, సుమత్రా జావా మున్నగు ఉష్ణ ప్రదేశములలోను చక్కగా పెరుగుచున్నవి.

ఆయాప్రదేశములలో చెట్లచేమలలో భేదమున్నట్లు ఆయా ప్రదేశములలో జంతుజాలములలోను భేదమున్నది. పట్టుమైన అడవులలో జంతువులు విశేషించియుండును. ఇచ్చట వీనికి వలయు ఆహారములు మొదలుగునుండుటయే ఇందులకు కారణములు. ఎడారి ప్రదేశములలో మృగములు ఉండవు. శీతలమండలములలో జంతువులుకొన్నియే యుండును. శీతోష్ణస్థితులలోని భేదముల ననుసరించియే జంతుప్రపంచము. ఆఫ్రికా

ఉష్ణమండలము (Tropical Region) లోనికట్టలైన అడవులలో పులి, సింహము, జిరాఫీ, జీబ్రా మొదలగు నానావిధ మృగములను చెట్లపై నివసించు కోతులు మున్న గునవియు, పాములు పక్షులు మున్నగునవియు విశేషించియుండును. ఈ ప్రదేశములలోని నదులలో మొసళ్ళు; ఖడ్గమృగములు, నీటిగుఱ్ఱములు, మున్నగునవి నివసించును. ఆఫ్రికాలోని పక్షిజాతులలో నిప్పుకోడి (Ostrich) పెద్దది. ఆస్ట్రేలియాలోని జంతువులు ఇతరదేశములలోని జంతువులకన్న విభిన్నమైనవి. శీతలదేశములకు సమీపముననుండు ప్రదేశములలో జంతువులు తక్కువ. వీనికి నిసిబాధలేకుండుటకై వీనిచర్మము పైన ఉన్ని (బొచ్చు) ఎక్కువగానుండును. బొచ్చుకై ఈజంతువులను వేటాడుదురు. రెయిన్ డియర్ అనుజంతువు మంచుగడ్డలమీదను దిబ్బల్లపైనను సులభముగా త్వరగా నడువగలదు. ఆక్కడ దొరకుపాచియే దీనికిఆహారము. ఎడారులలో ఒంటెలేక్కువ మిగిలినఏజంతువును తిరుగజాలదు. ఆహారము సంపాదించుకొనుటకై దాని కీర్తులోనుండు తిత్తి విచిత్రమైనది. దాని పాదములు వెడల్పయి మెత్తగానుండుటనే ఇసుకలోరిగిపోవు. ఈకారణములనుబట్టి దీనికి ఎడారిఓడఅనిపేరు. ఎడారిని ఆశ్రయించియుండు పక్షిక బయళ్ళలో సాధారణముగా పక్షికమేయు జంతువులు విశేషించియుండును. గొఱ్ఱెలు, మేకలు, పందులు, గుఱ్ఱములు మున్నగునవి యుండును. ఆచ్ఛటిజంతువులు ఇవి చాల ఉపయోగకరమైన జంతువులు. ఇవి తినుటకుఆహారమును, కట్టుకొనుటకు బట్టలును-తోలును యిచ్చును. పక్షికబయళ్ళు ఎక్కడనుండునో ఆచ్చట ఆంతయు పీటినిజమునకు కొన్నికొంత చేపుచుండురు. పశువులు ఉష్ణప్రదేశములందును వానిని అనుకొని యుండు సమశీతోష్ణ ప్రదేశములలోను ఎక్కువగా నుండును. మన దేశములో సుమారు 60 కోట్లును, యునైటెడ్ స్టేట్సు (United States) లో 50 కోట్లుకు మించినవి. మిసిసిపి (Misisipi) నదికి పడమట రాకీపర్వతమును ఆనుకొని యుండు బయళ్ళలో వీనిని విశేషించి చెంచుచుండురు. దక్షిణఅమెరికాలోని ఆర్జెంటైనాలోను పశువుల సంఖ్య ఎక్కువ. ఆస్ట్రేలియా న్యూజిలాండు బయళ్ళలో గొఱ్ఱెల సెక్కువగా పెంచుదురు. యునైటెడ్ స్టేట్సులో మాత్రము 50 కోట్ల పందు లున్నవి. వీనికి కొన్నిలుపెట్టి బలిపింతురు.

శీతోష్ణ స్థితిగతుల ననుసరించి ప్రపంచములో పెరుగుచ్చలుండును. మిక్కిలి వేడియు, వర్షపాతమును గల ప్రదేశములలో గొప్ప ఆడవులు పెరుగును. వేడియు స్వల్పవర్షపాతముగల ప్రదేశమున పచ్చిక విస్తారముగా పెరుగును. ఇల్లే సమశీతోష్ణ ప్రదేశములలో, పచ్చికయు, తగుపర్జన్యపాత మెక్కువగల ప్రదేశముల పెద్దవృక్షములు పెరుగును. ధ్రువప్రాంతము చుచుట్టు ప్రదేశము. ఇచ్చటనుండు గడ్డ కట్టియుండును. పంటలుపండవు. ఇచ్చట నెల, నీరు, ఎలుగుబంట్లు, రెయిండీరు మున్నగు జంతువులుండును. ఆచ్చట జనులను ఎస్కిమో (Eskimo) లందురు. ఆచ్చట వారు జంతువులను వేటాడి చంపితిని బ్రతుకుదురు. రెయిండీరుయొక్క పాలనుగూడా త్రాగుదురు.

వరుపుమ మెరుపులు మెండు; పట్టిగొడ్డుపు ఆరుపులు మెండు

వేటాడుట చేపలను బట్టుట వీరిముఖ్యవృత్తి. వీరుసెజ్జెప్ (Sedjas) అనుబండ్లమీద మంచుగడ్డలపై ప్రయాణము చేయుదురు. ఈ బండ్లను కుక్కలే లాగించుదురు.

భారతదేశము ముఖ్యముగా వ్యవసాయముపై నాధారపడియున్నది. పాశ్చాత్య దేశములలోవలె మనదేశములో వ్యవసాయము యంత్ర సహాయము వలన జరుగుటలేదు. వ్యవసాయమున వెన్నెముక పశువులు. వ్యవసాయపెట్టుడిలో పశువులు ముందుపడ్డును. తిండికి అన్నము ప్రధానమైటులనో వ్యవసాయం చేసేపశువులు ఆటువంటివి. ఇట్టి పశువులకు సరియైనతిండిలేక ఆవి. డొక్కలు ఎగిరొట్టుకొని, లోతుగపోయిన కన్నులతో నిరసముగానుండి పనిచేయలేక పోవడమేగాక వాటి సంతతికూడ "నానాటికి తీసికట్టు నాగంభట్టూ" అను లోకోక్తిప్రకారము ఆగుచున్నది. పశువుల మేతనుగూర్చి మన దేశాన్ని యితర దేశాలతో పోల్చి చూచిన డెన్మార్కు దేశములో నూరు ఎకరముల సాగుబడిభూమి విస్తీర్ణమునకు 45 పశువులును, హాలెండులో 38 న్ను, జర్మనీలో 32 న్ను, ఆస్ట్రేలియాలో 37 న్ను, అమెరికాలో 17 న్ను, కెన్నడాలో 14 న్ను బ్రిటిష్ ఇండియాలో 67 గలవు. కనుక నూరు ఎకరములభూమిపై మనదేశములో 67 పశువులు మేతకొరకు ఆధారపడియున్నవి. ఇట్టి పరిస్థితులలో పశువులకు ఏరీతిగా మేత దొరకుచున్నో తెలిసికొనవలెను. భూమి విస్తీర్ణమునకన్న పశువులసంఖ్య ఎక్కువగనున్నది. అది పశువులకు మేతకొరకక పోవడమేగాకుండ వ్యవసాయ ఖర్చులు కూడ ఎక్కువగనున్నవి. కాబట్టి మనదేశములో పశువులకు సరియైన మేత లేకపోవుట వలనే వృద్ధిలోనికి వచ్చుటలేదు.

విదేశములలో బలమైనపశువులకు బలమగు పశువులను కలిపి, వాటి సంతానమునకు తగినమేతపెట్టి పోషించి మంచిజాతిని తయారుచేయుదురు. కాబట్టి శాస్త్రరీతిగా పెంచుపద్ధతి మనదేశీయులకు పాశ్చాత్యులకు లేదు. సామాన్యముగా ఒక జత పశువులను పోషించుటకు రైతునకు సంవత్సరమునకు సుమారు రు. 50 నుంచి 60 ల వరకు అగును. ఇది కేవలము పశువుల ఉలవలక్రింద, తెలికపిండిక్రింద ఖర్చుపెట్టిన సొమ్ము. గడ్డి, చొప్ప, జనుముకొడ మున్నగునవి లెక్కకేసికొనుట లేదు. ఇవికూడ కలుపుకొని, వాటికితోడు అప్పుచేసికొనిన పశువులకు పడ్డికూడకట్టుకొనుట ఒకజత ఎద్దులను మేపుటకు రైతునకు సంవత్సరమునకు రు. 120 నుంచి 150 ల వరకు అగుచున్నవి. గవర్నమెంటు వారు వ్యవసాయ ఫారములలో ఒక కొడిఎడ్లను మేపుటకు సంవత్సరమునకు రు 125 నుంచి 250 ల వరకు అగుచున్నవి. కనుక పశువులను తయారుచేయుటకు సరియైన మేత పెట్టలేకున్నాడం.

పశువులకు ముఖ్యముగా బలముకలిగించు తవుడు, తెలికపిండి ధరలు పెరుగుట వలన పశువులను మేపలేకున్నాడు. ఈ కారణము వలన పశువులు చూడిగా నున్నపుడు సరియగుమేతపెట్టక పాలయిచ్చినన్నాళ్లు రైతులువాటిని మేపుచున్నారు. ఈపద్ధతే చాలాతప్పు. చూడిగానున్న ఆవునుగాని, గేదెనుగాని బాగుగా మేపినప్పుడే మంచి

సంతోషము కలుగును. పట్టణములలో కొంతమంది పాలవాండ్రు పాడిపశువులను పగ లంతా వీధులలోనుండు ఎంగిలివిస్తళ్ళను తినుటకు వదలిపెట్టి రాత్రిమట సేరుపాలు పచ్చుటకు ఆళపడినవారున్నారు. ఇటువంటి అభ్యాసముల మానుకొనవలెను. మన దేశమునుంచి నూనెగింజలు నువ్వులు వేరుశనగ ఆముదాలు ముఖ్యముగనవి విదేశములకు ఎగుమతియై వాటితోపాటు క్రూడాయిల్, మోబిలాయిల్, ఆనుషేర్లతో డబ్బాలలోని కొక్కించి ఎక్కువధరలకు సప్లయి అగుచున్నవి. ఇట్టిగింజలను విదేశములకు వెళ్లకీయకుండినున్నప్పుడే పశువులకు దాణావస్తువులు దొరకును.

పిండులను తయారు చేయుట

చముురుగింజలనుండి నూనెను తయారు చేయగా మిగిలిన పిప్పినే పిండి (Cake) యందురు. ఈపిండి పశువులకు మేతగను, పాలములను ఎరువుగను నుపయోగించెదరు. కొంత నూనె ఈ పిండులలో కలసియుండును. గానుగ ననుసరించి ఎంత నూనె యుండునది తెలియును. ఇనుపయంత్రముల గానుగలలో మాత్రముండు పిండులలో నూనె ఎంత మాత్రమయుండదు. కొన్నిరకముల పిండులను మాత్రమే పశువులు తినును. నువ్వులు, ప్రత్తివిత్తులు, ఎట్టిగిసె, ఆవ, పుమము, వేరుసెనగ, కొబ్బరి, మొదలగువాటి పిండులు పశువులు మిగుల ప్రీతితో తినును. ఆముదము, బొప్పాయి, మహువా పిండినిమాత్రము తినజాలవు. ఏయే పిండిని ఎరువుగా నుపయోగించునది వాటివెలల ననుసరించి యుండును. కొన్నిటిని పశువులు తిననందువలన వెల (Cost) సరసముగనని తలంచరాదు. కొన్నిప్రదేశములలో పశువుల ఆహారమున నుపయోగపడునవి చాలస్వల్ప ధరలకు అభించును. అట్టి సందర్భములలో వాటినే ఎరువులుగా నుపయోగించ వలెను.

పశువుల నుపయోగించని ఆముదపుపిండి తినుట నుపయోగించు వానికంటె వెల ఎక్కువ. ప్రతిశేతును ఏదిచౌకగా లభించునో ఆలోచించుకొనవలెను. పశువులకు దగిన పిండిని మేపి వాటి మలమూత్రములు (Urine and dung) భూములకు వినియోగించిన యెడల రెండువిధముల లాభములుండును. పశువులకు మేపినందువలన వాటిలోని పృష్ఠాహారపదార్థములు నశింపవు. అవన్నియు మలమూత్రములలోనే యుండును. కొని మల మూత్రములు పదిలము చేయుటయందు జాగ్రత్తలేనియెడల నష్టమగును. చెరకు మొదలగు విలువగల సస్యములను పైరు చేయుకొనువారు పశువులకు తెలికపిండి (Oil Cake) మేపి వాటిని పాలములలోనే రాత్రియందు కట్టివేసిన యెడల నష్టముండదు. మేతకుండవలసిన ధర్మములకును ఎరువున నుండవలసిన గుణములకును చాలవ్యత్యాసము గలదు. లేము, నార, నూనెసక్కత్తులు, ద్రావణీయమైన సేంద్రియపదార్థము మొదలగు వస్తువులన్నియు మేతకుపయోగపడెడు పిండులలో నుండవలెను. ఈకారణములవలన మేతకుపయోగపడని పిండి ఎరువుల నుపయోగపడుపదార్థము లెక్కువగా నుండును.

ప్రత్తిగింజలు

ఈ గింజలు పాడిపశువుల కాహారముగ వాడబడు చున్నవి. ఈ గింజలపైన కొంచెము ప్రత్తియంటియుండును. ఈ ప్రత్తియు, గింజలపై పొట్టును జీర్ణముగావు. ప్రత్తిగింజలయందు తినినంతచమురున్నచే గాని పశువులకు బెట్టినపుడు జీర్ణముకాదు. ప్రత్తిపండు జిల్లాలలో గింజలు చౌకగదొరకును. ఈ గింజలను చితుకగొట్టి ఎరువుగవేసిన తగినంత ఫలితము బొందవచ్చును. ఎక్కువ కాలము నిలువయున్న యెడల ప్రత్తిగింజలు పశ్వాహారమునకు పనికిరావు. అప్పుడు గింజలు చొక్కయుగును. గనుక వీటిని ఎరువునకు బనికిరావని తలంపరాదు. ఎరువునకు చమురు ఆరిపోయిన గింజలే శ్రేష్ఠము. చమురున్న గింజల నెరువుగా నుపయోగించినప్పుడు త్వరితఫలితము గాన్పించదు. ప్రత్తిగింజలయందు చమురు తక్కువగా నుండుటచేత చమురును దీయుట కీదేశమున ప్రయత్నింప బడుట లేదు.

ప్రత్తిగింజల నూనె

అమెరికాదేశపు ప్రత్తినిత్తులనుండియు, ఈజిప్టు (Egypt) దేశపు ప్రత్తినిత్తుల నుండియు గానుగల మూలమున చమురు తీయబడుచున్నది. ఈ చమురు కూరలలో తాళింపులు వేసికొనుటకును, వెన్నచేయుటకును, చేపలు మున్నగు ఆహారపదార్థములు నిలువచేసికొనుటకును ఉపయోగింపబడుచున్నది. మనదేశపు ప్రత్తినిత్తుల చమురు పగరురుచిగలిగి గోధుమరంగుతో నుండుటచే దీనినెగుమతి నంతగా నుపయోగించుటలేదు. ప్రత్తి నూనె కొంచెము పసుపురంగు (Yellow Colour) గలిగి రుచిగానుండును. ఈ నూనె పశువుల చర్మవ్యాధుల (Skin diseases) కు వాడవచ్చును.

ప్రత్తిపిండి

ఈపిండిలో 10 వేలపాళ్ళలో

950	పాళ్లునీరు	
1575	,,	మాంసకృత్తులు
3274	,,	ఉష్ణకరపదార్థములు
2035	,,	నార
376	,,	లవణపదార్థములు
1790	,,	నికరవస్తువులు

ఉండును. గింజలపై పొట్టునుదీసి శుభ్రము చేయకుండ సిద్ధము చేయబడిన పిండిలో నూటికి 3.4 భాగములు నత్రజని (Nitrogen) యు 1.26 భాగముల భాస్వరము

(Phosphorus) యుండును. ఈపిండి పెట్టబడిన పాలలో క్రొవ్వుపదార్థములు (Fats) ఎక్కువగాయుండును. దానివలన వెన్నయెక్కువై పూర్వముకంటె నెక్కువ జిడ్డుగను గట్టిగను యుండును. నేయిగూడ గట్టిగ ముద్దగనుండును. ప్రతిగింజల పదార్థము పశువులకు పెట్టుచున్నంతకాలము యీరీతిగా నుండును. పిండినిగాని గింజలనుగాని అధికముగా పెట్టరాదు. గింజలలో చమురు ఎక్కువగా నుండుటవలన పిండినే పెట్టుటమంచిది. ప్రతిదినము ఇతరాహార పదార్థములతో పిండిని జేర్చిపెట్టుటవలన పశువులకు బలము నిచ్చుటయేగాక వెన్నయు పాలును వృద్ధియై చాలమంచి గుణములు కలుగును. ప్రతిపిండివలన వెన్నవలె పాలంతగా వృద్ధియైనటుల కానరాదు.

వేరుశనగపిండి

బొంబాయి, మదరాసు రాజధానులలో పశ్వాహారమును నూనెకొఱకును విశేషముగా పైరు చేయుచున్నారు. వేరుశనగ పరదేశములనుండి ఎన్నియో శతాబ్దము (Century) ల క్రిందట మన దేశమునకు తేబడినది. చీనా, మనిల్లా, ఆఫ్రికా దేశములనుండి, తేబడినట్లు తెలియుచున్నది. వీనిజన్మభూమి బ్రెజిల్ (Brezil) దేశము. ఇది ఆయిదారు నెలలపంట. పంట తీరగనే పైపచ్చితీగనుకోసి ఎండవేసినచో పశువుల మేతకు పనికి వచ్చును.

నూరుపాళ్ళ వేరుశనగపిండిలో 13. 41 చమురు
49. 48 మాంసకృత్తులు
22. 5 ఉష్ణకరపదార్థములు

గలవు. మాంసకర పదార్థములలో 80 పాళ్ళు మాత్రమే జీర్ణమగును. కాబట్టి జీర్ణకర పదార్థములు 39.58, జీర్ణకరమగు ఉష్ణకరపదార్థములు 16.9, జీర్ణమగుచమురు 12.06. జీర్ణమగుచమురును 23 చేగుణించి జీర్ణమగు ఉష్ణకరపదార్థములతో గలిపివేయవలెను. అందువలన జీర్ణమగు చమురు విలువ 44.63 యుండును. కాబట్టివేరుశనగపిండిలో నూరుపాళ్ళలో 39.58 మాంసకృత్తులు, 44.63 ఉష్ణకరపదార్థములును జీర్ణమగును. అనగా సుమారు 1.25 అగును. కాబట్టి ఇది మిక్కిలి బలకరమైనది. దీనిలో ఉష్ణకర పదార్థములున్నవి. పాడిపశువులకు దినమునకు చిన్న సూడలకు ఒక అరపౌనున్ను పాడి పశువులకు 4 లేక 5 పౌనులను పెట్టిన బాగుగా పనిచ్చును, వెన్నయగును. పెట్టిన తరువాత ఒక ఔన్సు ఉప్పు (Salt)) పెట్టవలెను. ఉప్పుడిప్పుడే రైతులలో చాలమంది దీనిని వాడుచున్నారు. వ్యవసాయ డిపార్టుమెంటు (Agricultural Department) వారు ఈ విషయమై బాగుగా ప్రచారము చేయుచున్నారు.

ఎక్కువ వెలపెట్టి గుడ్డును; తక్కువ వెల పెట్టి గొడ్డును కొనరాదు

తెలికపిండి

దీనిపంట మనదేశమునందంతటను యున్నది. కొని బొంబాయి చెన్నరాజధానులయందు, బర్మా ముఖ్యపరగణాలయందు విస్తారముగా పైరగుచున్నది. నువ్వులవలన దీయు చమురు మానవులకు పశువులకు ఆహారమునకేగాక మందులలోనికిని గూడ పనికి వచ్చును. తెలికపిండి (Oil Cake) పాడియావులను, తదితర పశువులను మంచి ఆహారమైయున్నది. వాతముగల పశువులకు దీని నెక్కువగా పెట్టరాదు. పశువు ఈనినతరువాత రెండు మూడు వారములు తెలికపిండిని ఆప్పుడప్పుడు పెట్టుటమంచిది. వాతసంబంధమగు రోగములు గలపశువులకు ఈపిండిని ఆప్పుడప్పుడు పెట్టుటనుచిది. నిండుచూలుతోనున్న పశువులకు వాడినయెడల పిండము (Foetus) కొగిపోవును. పశువు ఈనిన పదునాలుగు రోజులుగా పెట్టవచ్చును. దుక్కిటెద్దులకు సాయంకాలము పూట పెట్టవచ్చు. గానుగ ఆడించిన వెంటనే పిండి తెచ్చిపెట్టిన మిగులబలము గలిగియుండును. నిలువ యున్న పిండి అంత శ్రేష్ఠమైయుండదు.

ఈపిండిలో 10 వేల పాళ్ళలో

1080	పాళ్లనీరు	3175	,, మాంసకృత్తులు
2900	,, ఉష్ణకరపదార్థములు	365	,, నారపదార్థములు
1140	,, లవణపదార్థములు	1340	,, తదితర వస్తువులు

యుండును. పిండులన్నిటిలో తెలికపిండి [illegible] మైనది. ఈ పిండినిగురించి ఆయుర్వేదపశువైద్యవస్తువులు దీపికలో తేట తెల్లముగా తెలుపబడినది.

కొబ్బరిపిండి

కొబ్బరికాయలను (Coconut fruits) [illegible] చమురు తీయుదురు. చమురుతీయగా మిగిలి పిండి పాడిపశువులకు ఆహారముగా నుపయోగించుచున్నది.

ఈపిండిలో నూటికి

9.00	పాళ్లు నీరు	19.35	పాళ్లుపిప్పి
4.00	,, పిండిపదార్థములు	9.12	,, కొవ్వు
8.64	,, నారపదార్థములు	5.89	,, బూగ్గుపదార్థములు

యుండునని తెలియుచున్నది. ఆరంభములో ఈ పిండిని పశువులకతిగాతినిపి. ఆలవాటు చేసినకొలది దినమునకు 7½ పౌనుల కొబ్బరిపిండి (Coconut cake) ని తినునట్లు చేయవచ్చును.

దొరలు యిచ్చిన పాలుకన్న; ధరణీయిచ్చిన పాలు మేలు.

గడ్డి రకములు స్వభావము

కొన్నిజాతుల గడ్డి మరికొన్నిటికంటె మృదువుగ నుండును. మెట్టపైరులగడ్డి దంపపరులగడ్డికంటె మృదువుగ నుండును. కొతామణి మొదలగు రకములగడ్డి మిక్కిలి మృదువుగ నుండును. కేసరిగడ్డిని పశువులు బాగుగాతినును. మిగుల ఆరోగ్యకరముగా కూడ నుండును. భూమిలోందలి ఖనిజములను బట్టిగడ్డియొక్క స్వభావము మార్చుగలదు. విశాఖపట్టణము జిల్లాలోని గరప నేలలలో పెరుగుగడ్డికంటె గోదావరిజిల్లాలో పెరుగు గడ్డి మృదువుగ నుండును. మృదువుగనుండు రకములలో గడ్డితక్కువగును. మోటుగ నుండువానిలో గడ్డియెక్కువగును. దుబ్బు బాగుగా జేయురకములో నట్లుగాక నెక్కువ గడ్డియగును. ఎక్కువకాలములో పండురకములు తక్కువకాలములో పండురకముల కంటె నెక్కువ గడ్డినిచ్చును.

వరిగడ్డిలో 8.72పాళ్లనీరు, 7.3పాళ్ల మాంసకరపదార్థములు, 45.89పాళ్ల ఉష్ణకర పదార్థములు, 42.96 పాళ్ల వారబూడిదపదార్థములు ఉన్నవి. మొత్తమ్మీద ఈ వరి గడ్డిలో నుష్ణకరపదార్థములు హెచ్చుగానున్నవి. అందువలన నీ వరిగడ్డితో విశేషముగా మాంసమిచ్చు మరియొక పదార్థము కలుపనియెడల సరియైన యాహారముకాదు.

పైనచెప్పిన అన్నిజాతుల వరిగడ్డి పశువులకు మంచి ఆహారమైయున్నది. ప్రతి మెట్టభూమిని మాగాణిగా చేయుచున్నారు. అందుచే పశువుల బీళ్ళకు, మెట్టపైరులకు, పశువుల ఆహారములకు మిగులనష్టము గలుగుచున్నది. కాబట్టి రైతులు సగభాగము మాగాని, సగభాగమమెట్ట నుంచిన అన్ని సౌకర్యములకు వీలగును.

తదితర గడ్డిజాతులు

రెల్లుగడ్డి:— ఇది నదియొడ్డులను, లంకలలోను, పెద్ద పోరంబోక గట్లమీదను, చెరువులగట్టున పెరుగును. ఇంకను కాలువగట్లవగ్గిరా వరదలకు తెగకుండ ఈ మొక్కలను నాటుదురు. ఇది మంచిభూమియైనయెడల 20 అడుగులపరకు కూడ పెరుగును. వేరు లోతుగాపోవును. ఆకులు పొడుగుగా సన్నముగానుండును. ఈ గడ్డిని ఇండ్లకప్పులకు ఉపయోగించుదురు. మరికొందరు రెల్లుతడికలు అల్లుదురు. దీనిని పశువులు తినవుగాని మిక్కిలి లేతమొక్కలను దున్నలు, గేదెలు తినును. కానిమొత్తమ్మీద ఈ గడ్డి పశువులకు అంతమంచిదికాదు.

ఆరింక గడ్డి:— లేతనేలలయందు అయిదు అడుగుల యెత్తు పెరుగును. దీనిని పశువులు తినవు.

రేవ గడ్డి:— సారవంతమగు భూములయందు కాలుగైదడుగుల ఎత్తు పెరుగును.

పుత్సంగలి:— చెట్లక్రింద డొంకలమీద బెరుగును. ఆది నేలమీద బ్రాపకుండును. ఆకులు గరకుగానుండును. మేకలు, గొఱ్ఱెలు ఎక్కువగాదినును.

తుమ్మగరిక:— నేలమీద ప్రాపకునేయుండును. ఆకులు చిన్నవిగానుండి మనుపుగానుండును. పశువులకు నిది మంచిఆహారమైయున్నది.

గండ్ర గడ్డి:—వరిచేలగట్లమీదను, తేమనేలలమీదను పెరుగును. అది కొంత భూమిమీదబడి కొంతభాగము పైకి లేచియుండును. కొడ బల్లపరుపుగానుండును. పశువులుతినును.

చిక్లింత:—ఈగడ్డి సగభాగము పైకి లేచియుండును. ఆకులమీద నూగుగలదు. పశువులు తినవు.

ఒండు గడ్డి:— కొడకుఆకులు రెండుప్రక్కలనే యుండును. రుచిగానుండును. పశువులు బాగుగాదినును. పాడిపశువులకు మేపిన వెన్నను కలుగజేయును.

పెద్దఒండు గడ్డి:—వరిచేలలో మొలచును. ఆకులు గరకుగానుండును. పశువులు దినవు.

దూసగడ్డి:— చేలగట్లమీదను, కాలువగట్లమీదను పెరుగును. కొడలు గుండ్రముగానుండును. అంత మంచిదికాదు.

ఉడుగడ్డి:—లోతునీటిలోనైనను బెరుగగలదు. వర్షములు లేనిచోట నేలనంటుకొనియుండును. కొడ బల్లపరుపుగా నుండును. అంతమంచిదిగాదు.

చిప్పర:—దీనిని పశువులు బాగుగాతినును. ఎక్కువగా మెరకనేలలందును, బీళ్ళలోను పెరుగుచుండును. ఈ మేత దివ్యమైన ఆహారము. పాడిపశువులు తినిన నెక్కువగా పాలిచ్చును.

చిప్పబూర గడ్డి:—కాలుగైదు అడుగుల ఎత్తువరకు నీటిలో పెరుగును. ఇది నీటిమీద తేలుచుండును. గింజలు తెలుపుగానుండును. అంత మంచి మేతగాదు.

తొండంగి:—ఆకులు మనుపుగానుండును. కొడలు ఎరుపుగానుండును. గట్ల మీదను, డొంకలమీదను పెరుగును. చాల రుచిగానుండును. పశువులు చక్కగా దినును. ఎక్కువగా తినుచుండినయెడల వాతముకలుగును.

చెంగలిగడ్డి:—నేలమీద బ్రాపును. ఆకులు చిన్నవిగానుండును. అందులపద్ద మెత్తనినూగుండును. ఈ గడ్డి పశువులకు మిగులయిష్టము. జబ్బుచేయదు.

దున్నేవాడు లెక్కచూస్తే; నాగలికూడా మిగలదు.

దర్భగడ్డి:— ఆడుగు మొదలు మూడడుగుల యెత్తువరకు బెరుగును. ఇదియును పశువులకు మంచిగడ్డియెయున్నది. దీని పన్నకాడలను బ్రాహ్మణకార్యములందు నుప యోగింతురు.

చీపురుగడ్డి:—రాతిప్రదేశములందు బెరుగును కాడ రెండు మూడడుగుల యెత్తు బెరుగును. దీని ముండ్లే దీనికి విత్తనములు. కాని ఈగడ్డి మశగృహములు శుభ్రము చేయుటకు చీపురుకట్టలుగా కట్టి యుపయోగింతురుగు.

ఉడుతతోకగడ్డి:— ఈగడ్డి చీళ్లలోను, కొండప్రదేశములలోను బెరుగుచుం. ఆపులు మెండుగానుండును. పశువులు బాగుగా తినును.

గునుపుగడ్డి:—ఇదియును మంచిమేతయే చీళ్లలో నెప్పుడగా బెరుగును.

గెలగడ్డి:—ఈగడ్డికూడ చిట్టడవులలోను, చీళ్లలోను పుట్టిపెరుగును. ఇదికూడ పశువులకు మంచి ఆహారము.

తుంగగడ్డి:—నీటిలో పెరుగుగడ్డి ఒక మెట్టసూక లేకుండ పశువులు బాగుగా తినును. రుచిగాను వుండును.

కొండజొన్నగడ్డి:—కొండల మీదను, చిన్న గుట్టలమీదను బెరుగును. మేకలు గొట్టెలు విస్తారముగ దినును.

కంఖణిగడ్డి:—రెండడుగుల యెత్తుబెరుగును. ఆపులు బిరుసుగా నుండును. ఈగడ్డి ఆంత ప్రశస్తమైనది గాదు.

వూతికగడ్డి:—పెద్దపెద్ద కాలువల గట్లమీదను, చీళ్ళలోను బెరుగును. పశువులకు శ్రేష్ఠమైనది.

కావురుగడ్డి:—నూగాని పొలములలోను, తదితర స్థలములందును ఈగడ్డి బెరుగును. పశువులు బాగుగా దినును.

ఎడ్డిగడ్డి:—దీనికొన్ని పలకలుగానుండును. అంత శ్రేష్ఠమయినది గాదు.

గొడ్డుతుంగ:—ఈగడ్డి పరగుగా నుండును. గేదెలు దున్నలు మాత్రము కొంచెముగ దినును.

తెగడతుంగ:—నీడ తడియున్న ప్రదేశములందు బెరుగును. అన్ని పశువులు మిగుల ప్రీతితో దినును.

పరిగ, చోడిగడ్డి:—మృగువుగ నుండును. మిగుల బలముకలిగించును. పరిగడ్డి కంటె మిగుల సారవంతమైనది.

అన్ని పండించిన దైవము అన్నంకరువు.

గరికిగడ్డి :—సారవంతమగు భూములలో ఈగడ్డి మొలచును. ఈగడ్డి మంచి బలము కలుగజేయును. పాడి పశువులకు మేపిన వెన్న దెబ్బ్యకు గురగును రోగపశువులకు పథ్యముగా పెట్టవచ్చును.

గంజిచొప్ప :—ఇది యును కొట్టవచ్చే. ఈచొప్పను అంతగా పశువులు తినవు గాని ఈగింజల జొన్నపెట్టిన పాలవృద్ధి కచ్చును.

తుమ్మాకాయలు :—ఈకాయలలో బిగుపు టి పదార్థముండును. ఈపదార్థము చాల బలకరమైనది. వేసవికాలమున ఈకాయలను మేపిన మంచి గర్భవనిచ్చి కండ బట్టును.

కూడుజాతులు

తోటకూర :—దీనిలో కొన్నిటికి ఎరుపురంగుగల కాడలుండును. ఇదియే ఎఱ్ఱతోటకూర. కొన్నిటి కాండము ఆకులు ఆకుపచ్చగానుండు బెయగును. ఈఆకులు పశువులకు మిగుల బలమునకలిగించును.

చిలకతోటకూర :—తోటకూరవలెనే యుండును. చిన్న గుబురుమొక్కలుగా నుండును. మనుష్యులు ఆకుగుగా కూరను వండుకొందురు. ఈకూరకూడ పశువులకు మంచి ఆహారమైయున్నది.

ముళ్ళతోటకూర :—వర్షాకాలములో విశేషముగా బెరుగును. దీనికి ఆకులువద్ద ముండ్లుగలవు. పాడిపశువులకు పెట్టి పాలవృద్ధిచేయవచ్చును. పశువులకు కలుగు కాలి నొప్పులకు బెణుకులకు దీనిని తెచ్చి వేడిచేసి కట్టిన తగ్గును.

కొయ్యతోటకూర :—కొంచె మించుమించుగ చిలకతోటకూరవలె నుండును. ఈమొక్కలు దానికంటె కొంచెము చిన్నవి. దీనిని కూరవండుకొందురు. పశువులకు పెట్టిన బాగుగా బలియును.

పొన్నగంటికూర :—ఆకు లొక్కొక్కచోట రెండు రెండు న్నవి. దీనికూడ కూరవండుకొందురు. దగ్గులు ఈకూర లు బాగుగా తినును.

బచ్చలికాడ :—ఈకూర ఆకులు కండగలిగి యుండును. పశువులకు పెట్టిన మిగుల వర్తుపగలుగును.

బొబ్బరికాడ :—వీటిలో రెండురకములు గలవు. ఈ కాడను వర్షాకాలములో బాగుగా మేపుదురు. వర్షాకాలముకంటె శీతాకాలము మేపిన కాడిబలముగలదిగా నుండును వెన్నమరిగిన తరువాతే మేపవలసి యుండును. లేకపోతే మేపినయెడల బలముగలుగ జేయక మూత్ర పుష్టికముగా పోయును. [illegible]

ఎద్దులులేని సేద్యం చద్దులలి యునా.

పైసరకాడ :—పరిచేల గట్లమీదను మాగానిచేలు కోతకోసిన తరువాతను పైసర విత్తనము వేయుదురు.

ఆనపకాడ :—ఈ కాడయందు ఒక విధమైన సువాసన గలదు. పశువులకు పెట్టిన బలము గలిగించును.

మినపకాడ :—ఈకాడ పశువులకు శీతకాలములో పెట్టిన మంచిబలము గలుగ జేయును. వాతముగల పశువులకు పెట్టరాదు. అట్లు పెట్టినయెడల పక్షవాతమును గలుగజేయును.

ఉలవకాడ :—ఈ మొక్కలువేసిన రెండు పొలములలోనే పెంపొందును. పరి కోతలైన తరువాత మాగానిచేలలోను మెట్టచేలలోను వేయుదురు. ముదరపండ మేపిన యెడల వగరుగానుండి పశువులుతినవు. పైనచెప్పిన కాడలన్నియు కాయలుకోచి ముదరనిచ్చిన తరువాత మేపిన మంచిబలము గలుగజేయును. దీనిని ఎండబెట్టి పరిగడ్డి బొన్నచొప్పవలె మేపినను మేపవచ్చును.

పిల్లిపైసర :—ఇది పశువులకు మంచి యాహారమేగాని పశువులు ఎంత విస్తార ముగాతినిన అంత విషముగ పనిచేయును. వర్షాకాలములో తిని పశువులకు వేసవి కాలములోను, వేసవికాలములో మేసిన పశువులకు వర్షాకాలములోను వాతిరోగ ములు శ్లేత్మరోగములు తప్పకకలుగును. కాబట్టి ఈ పైఆహారపదార్థములు తినినంత కాలము ఉప్పుగాని తెలికపిండిగాని ఆప్పుడప్పుడు పెట్టుటమంచిది. ఈమేతను ఆప్పు డప్పుడు పెట్టుట మంచిదిగాని వరుసగా మేపుట అంత మంచిదిగాదని నాయభిప్రాయము.



బండి ఎద్దు అమ్మినవాని బ్రతుకు బందీయని నమ్మండి.

పశు జాతులు

అయిదవ భాగము

ఆబోతు.

ఆలయంబు ముందరా వృషభేంద్రుండు
నలసి పండుకొనియు హాయిగాను
నెమరు వేయుచుండి నిడువాల మాడించు
వాలకంబు నందివలెనుదోచు.

వీధినడుమ నెమరువేయుచు నిలుచున్న
యాముకెద్దు నెంతో యాదరమున
ముట్టెబట్టియూపు మూపురంబు గదల్చు
బిరుదులెల్ల దువ్వ బిల్లగుంపు.

భీతి జనియింపజేసెడి భాతిబరుగు
వరుగునంబోయి యూరచ్చబడ్డ చెంత
గర్షక కుమారులందఱం గలియరాచు
కొనుచు బనవన్న గోకించుకొనుచు నుండె.

పసర మడ్డమువచ్చియుండిన పైబల్ దమకింపకే
బునలగొట్టక కాలుదువ్వక పూన్కితో దలగల్పకే
మసలుచుండెను బోటుగిత్తలమధ్య మేతలమేయుచున్
బనవ డెల్లరి కూర్మిపేర్మికి పాత్రుడై తనరారుచున్.

బునగొట్టక తలయూపక
పసివారలు దువ్వ మారపైకెక్కుచు దా
మసలెను బసిబిడ్డని. గతి
బనవభుశాలంబు చుట్టుప్రక్కల మెలయగ.

పట్టు గొట్టు ఉన్నవాడిదే వ్యవసాయము.

అచ్చుగుద్దినట్లు లాముచెడ్డనుబోలి
గోడెదూడలెన్నో గోక్కలురల్ల
దొడ్డిదొడ్డియందు దులదూగుచుండంగ
గడు ముదంబుసెందె కర్షకాళి. "పల్లెటూరు"

ప్రాచీనకాలమున గృహమేధులకుగల సుపథ పశుసంపదచేతగాని ధనసంపద గాదని చెలుపుటలో సతిశయోక్తిలేదు. ప్రస్తుతమని ఆ ప్రశంసలలో గూడ నిట్టి పేరుగలదు. ఎంత సామాన్య సంసారియైనను కనీసం ఒక పాడిగేదెనైన కలయింటనుంచి పోషించుచుండును. కాబట్టియే ఎరిపిల్లలు పాడిగోవును గృహాలంకారము అను లోకోక్తి ఏర్పడినది. పసిపిల్లలు ఎంతటిబాధ్రు లేసయిలు యిల్లుకాదనియే పలువురు తలంచుచుందురు. ఈ రీతిగా మానవ్రపంచమున సౌభాగ్యభావసంబంధమేర్పడియున్నది. పశువులు గృహస్థసంబంధులుగాని కేవలసాహాయిముల నపేక్షింపవు. అతిసులభముగ మచ్చికయగును. సక్కగా పెంచబడిన గోవృషభముల నుండరాకృతు లత్యంతదివ్యమయములై యలరారుచుండును.

గోభక్తి అత్యంతము ప్రబలిన కాలమునందే ఆబోతులను దివాన్గా మొనరించి స్వేచ్ఛగా వదలుపద్ధతి యేర్పడినది. వృషభాలను బాగుగాపెంచి చక్కగా శిక్షించి మొనర్చి వదలివేసెదరు. ఆట్టి వృషభము లాకారిసామ్యములు గావు. గ్రామస్థులందరును వానిని పరమభక్తితో చూచుచు వానికి గ్రాసమిచ్చుచుందురు. అవి స్వేచ్ఛగా గ్రామవీధులలోను పొలములలోను సంచరించుచు మేయుచుండును. ఇష్టమువచ్చిన యింటిగుమ్మముకడ నిలిచినంతనే గృహలక్ష్మి అతిథిసేవ యొనరించు చుపటులనే యీ ఆబోతులుగూడ నాహార పానీయాదులను భక్తిపూర్వకముగా నొసంగి పుణ్యమునొందును. వాని నారగించి ఆ వృషభరాజము మందగమనముతో వెడలిపోవుచుండును. ఆ కొలదిసమయము మాత్రమే ఆట్టి ఆబోతులను యములనుకొని ఈ గ్రామములోని కీడేడ ఎగురుచువచ్చినదిరా! యని విసుగు విరామములతోనేడ్చుచూగర్భకోతులు అచ్చటచ్చటను వ్యాపరని చెప్పుటకు సాక్షీగ్గనుచున్నది. పూర్వము గ్రామస్థులందరుగాని సాలుగొగ్గుగ్రామములు కలసిగాని సంప్రదించి వృషభరాజమనిపేరుపెట్టి ఎట్టిప్రదేశములందు మేసినను, ఎంతనష్టపరచినను సహించి చక్కగా తర్బీదుచేసి చక్కని సాంప్రదాయముగల కోడెలను ఆవులద్వారా సంపాదించుకొనెడి వారు. ఇప్పుడాపద్ధతియంతయుపోయి, ఏ ముసలమ్మయో, పిల్లికిబిచ్చముపెట్టని ఏ పాపు శాత్రో, ఎన్నో కూసులుచేయించి గ్రామపెద్దనని పేరుపొందిన ఏ దుష్టశ్రోత్రియునకో, సరియగు సాంప్రదాయ లక్షణాలు తెలిసికొనకుండ దొరికినగిక్కలకెల్లతెచ్చి వారి పేర్లతో ఆబోతులను అచ్చుచేయుట మొదలుపెట్టినారు. ఇట్లుచేయుటవలన సరియయిన శ్రద్ధభక్తిలేక వాటిని సరిగా పోషించక జాతియంత నిర్వీర్యమై దొక్కలుదించుకొని కృశించే గోవృషభములెన్నియున్నవో పరిశీలించిన మన హృదయము నిరవ్యథపడదు.

అంకమేతప గోదావరితీరపు సరిపోతుంది.

ఆట్టిపశువులకు క్రమశిక్షణలేక పాడచుటయో, పగబట్టి చంపుటయో కటస్థించినపుడు ఏగంగిరెద్దువాండ్లతో యిచ్చివేయుటయు గలదు. కాబట్టి రైతుసోదరులంత గమనించి నవీన శాస్త్రసిద్ధాంతరీతిగా ఆబోతులుగా నుండుదురుగాక.

ఆబోతుశక్తి యేవిధమైన అంటువ్యాధియుండదు. కష్టములను, మనోవిచారమును కలిగినయెడల ఆబోతుల శరీరారోగ్యముచెడి మంచిమూడల పుట్టించజాలవు. పశువుల యభివృద్ధికి సలక్షణమైనట్టియు, సహజబలాధిక్యకి కలిగినట్టియునగు నాబోతు లవసరము. ఇండియాగవర్నమెంటువారు ఆబోతులవిషయమై నధికశ్రద్ధ వహించి కొన్నిలక్షల ధనముతో ఫారమ్సుపెట్టి పశుసంతానాభివృద్ధికి పాటుపడుచున్నారు. విదేశీయ ఆవులతో నుండేశ ఆబోతులను, మన ఆబోతులతో విదేశీయ ఆబోతులను కలిపినప్పుడే ఇంకను పాడి, పశువృద్ధి యగునని నవీనపశువైద్యశాస్త్రజ్ఞుల అభిప్రాయము. షార్ట్‌హార్నను ఫుక్కు, జర్సీఆవులను హిస్సార్సు డెల్లూగు గజరాతు జాతులలోనికెల్ల శ్రేష్ఠమగు హిస్సార్సు, జాతితో కలుపుటవలన మంచిసంతానము కలుగును. ఈరీతిగా జాతియొక్క లక్షణములను కనుగొని కలుపుటమంచిది. ఒంగోలు ఆబోతు లక్షణములను పశుజాతులలో గమనింపదగును.



అమృతమహల్ జాతి ఆబోతు

గడ్డగడ్డకు పుట్టెడు పిల్లలు త్రాగినా; రెడ్డే సేద్యము చేయాలి.

అమృతమహల్ జాతి (Amrutamahal Breed)

మైసూరులోనున్న జాతులన్నిటిలోను ఈ జాతియే ప్రసిద్ధికెక్కినది. ఈ జాతిని మూడుభాగములుగ విభజించ వచ్చును. హళికర్, హగల్వాపి, చిత్రాలదుర్గఅనునవి. ఆయాజిల్లాలనుండి వచ్చినవిగాన ఆయాపేర్లువచ్చినవి. మనదేశములో నీ జాతియెచ్చట నున్నను వెంటనే గుర్తింపవచ్చును. ప్రస్తుతముఉన్న అమృతమహల్ జాతి కలగలపుగా నున్నది.

పూర్వము హళ్ళికొప్పుఅను గొల్లజాతి ఉత్తరదిక్కుననుండి దక్షిణభాగమునకు వచ్చి చిత్రాలదుర్గములోను, తూంకూరులోను, తమజాతి పశువులతో నివాసమేర్పరచు కొనిరి. ఈ పశుజాతినే అమృతమహల్ జాతియందురు.

ఓడ్వయరుప్రభువు - హైదరాలీ

పూర్వము తత్ప్రదేశ ప్రభువులలో నొకడగు చేవరాజు ఒడయార్ అను ప్రభువు పశువులయందుండు ఆసక్తిచే, ప్రత్యేకముగా వానికొక పశువులకొట్టము నిర్మించెను. ఇంకను వాని యభివృద్ధినిగూర్చి మిగుల జాగ్రత్తతోను డెడినాడు. వానిపాలు మున్నగు నవి గృహనిర్వాహములకు నుపయోగించుకొను చుండెడివారు. ఈ పశువులను పెంచుట కూడ రాజకీయములలో నొక ముఖ్య సమస్యయైయున్నది. మొట్టమొదట పశువులకు ముద్రవేయుట ప్రారంభించినది ఈ ప్రభువే - ఈ రాజుపేరే ప్రత్యేకముగా బ్లాకులు చెక్కించి ముద్రించెడివాడట.

మైసూరు రాజ్యము బలవంతముగ హైదరాలీ వశపరచుకొనినపుడు ఆప్రభుత్వము యొక్క శ్రేష్ఠమైన పశుసంతతినిగూడ నాశనము చేసెను. అట్లునాశనమొన్న పశువులలో ముఖ్యమైనవి చిత్రాలదుర్గములోని పాలెగారనువి. హైదరాలీరాజ్యసంబంధ విషయములలో యుద్ధసమయములందు తమపశువులనుగూడ నుపయోగించెను. తనరాజ్యములో 60 వేల ఎద్దులను తయారుచేయించెను. కాని ఈ ప్రభువు ఆపశువులయందంత శ్రద్ధవహింపలేదు. టిప్పూరుడు టిప్పసుల్తాను మాత్రము ఈజాతిని తనకున్న పశువులతోచేర్చి తనతండ్రికన్న మిగుల జాగ్రత్తతోకాపాడెను.

టిప్పసుల్తాను (Tippu Sultan)

చిక్కదేవర ఓడ్వయరు ప్రభువు అమృతమహల్ జాతి పశువులకు పెట్టిన "భిన్ని చావది" అని పేరున బదులుగా టిప్పసుల్తాను "అమృత" అను పేరుగామార్చెను. టిప్పసుల్తాను, ఈ పశుసంతతినిగూర్చి మిగుల జాగ్రత్త తీసికొని ఒకప్రత్యేకసంస్థగా నేర్పరచెను. బ్రిటిషువారు మైసూరునకు ముఖ్యపట్టణమగు శ్రీరంగపట్టణమును వశపరచు కొనిన తరువాతకూడ తద్విధమున అతిజాగ్రత్తతో రక్షించిరి. ఆమిల్దారులు, ఉద్యో

పశువుల కాచేవాడు పాటుకు అక్కరకురాడు.

గన్నులు, చిన్నిగోడెలసభివృద్ధికిదెచ్చుటయు, జాగ్రత్తగా పెంచుటయు వారియొక్క విధిగానుండెడిది. ఆగోడెమాడలు ప్రభుత్వ శాసనప్రకారము ఎట్టిపంటలోనైనను స్వేచ్ఛగా విహరించుటకు స్వతంత్రమొయబడెను.

వృషభములు మూడుభాగములుగ విభజింపబడెను

1. దుక్కిదెడ్డులు
2. యుద్ధసమయములందు తుపాకులు, మరఫిరంగులు మోయుఎద్దులు
3. విలాసార్థమైయుంచబడినయెద్దులు

ప్రతిసంవత్సరము పశుసంతతినిగూర్చి సంపత్సరపు లెక్కలు రాజకీయముగ ప్రకటింపబడుచుండెడివి. టిప్పుసుల్తాను ప్రభువైయున్న కాలమున తాను స్వయముగ పశువులను ఆయాలెక్కలను పరీక్షించి పశుసంతానము నభివృద్ధి పరచెను. ఈరీతిగా చిక్కదేవరాజు ఓడ్వయర్ ప్రభువుతో ఉన్నతదశవచ్చిన పశువులే ఈ అమృత మహల్ జాతియైయున్నవి. ఇట్టి సుప్రసిద్ధజాతి పశువుల సహాయము వలననే హైదరాలీ బ్రిటీష్ ప్రభుత్వముమీదికి యుద్ధమునకు పోవుసమయమున నూరుమైళ్ళ దూరమున రెండుదినములలో తన యుద్ధసామగ్రినంతను గొనిపోజాలెను. హైదరాలీ పశువుల సహాయముచేతనే తాను ఓడిపోయినవుడెల్ల శత్రుముఖముసుండి తన యుద్ధసామగ్రిని అతిత్వరితముగా శత్రువులకందకుండ తొలగించెడివాడు. ఇట్టిపశుసంతతిని బ్రిటిషుప్రభువులు హైదరాలీ తనయుడగు టిప్పుసుల్తాను నోడించి తాము వశపరచుకొనినపుడు వాని యొక్క ప్రవీణ్యని గొప్పతనమునుగూర్చి ఆశ్చర్యమొందిరి.

కెప్టెన్ డేవిడ్సన్ (Captain Davidson)

బ్రిటిష్ సేనానియగు కెప్టెన్ డేవిడ్సన్ ఈ జాతిపశువులను గూర్చి ఈవిధముగా పొగడెను:—

బొంబాయిసేనల ననుసరించి ఆఫ్గన్ స్థానమునకు పోయినపుడు మైసూరు సేనతో పోయిన 230 మైసూరెద్దులతో సమాసముగ యుద్ధసామగ్రిని తీడ్చుకొని పోగలిగిన ఎద్దులు మరి యేసేనవెంటగూడలేవు. అట్లున్నను సాటిరావు. ఈసేనలు ఆఫ్గన్ స్థానమునుండి మరల తిరిగి వచ్చుచు బొంబాయి పార్కులో విడిచినపుడు ఆప్రదేశము ఆపరిసరప్రాంతములుగూడ ప్రఖ్యాతివహించిన ఎద్దులను చూచుటకువచ్చిన జనులతో క్రిక్కిరిసిపోయెను. ఈ ఎద్దులు విశ్రాంతిలేక 16 గంటలు వరుసగా మెడనూద కాడితీయకుండ బరువులాగెను. బెంగాలుసేనలో ఉన్నటువంటియు, ప్రభుత్వ సొత్తయి నటువంటియు ఎద్దుచాలనున్నను మైసూరెద్దులంత అందమైనవి బలమైనవి ఓర్చుగలిగి నవిగా నుండవు.

బావిత్రిందదున్ని బ్రతికినవాడు; చేనిత్రిందదున్ని చెడినవాడు లేడు.

విల్లింగ్డన్ ప్రభువు, మైసూరుకమీషనర్ (Lord Willingdon)

కొన్నికొన్ని యంతర దిగ్విజయములు ప్రత్యేకముగా అమృతమహల్ జాతి సహాయము వలనే కలిగినవి. ఆంగ్లపురములో జరిగిన ద్వీపకల్ప యుద్ధసమయమునందు ఇంగ్లీషుసేనానియగు విల్లింగ్డన్ ప్రభువు యీక్రింది విధముగాచెప్పెను:—

ఈసమయమునందు నాకు అమృతమహల్ పశువులసహాయమున్న యెడల నెంత బాగుండునోయని పశ్చాత్తాపపడెను.

మైసూరుకమీషనర్ 1808 వ సంll లో ఈరీతిగాచెప్పెను:—

అమృతమహల్ జాతి పశువులు మిక్కిలి చురుకుపదనము బలముకలిగి సేనలకన్న అతి త్వరితముగా నడువ శక్తికలిగియుండెడివి. అరేబియా గుఱ్ఱములు తదితరజాతి గుఱ్ఱముల కంటె ఎంతఘనతవహించినవో, ఆట్లే అమృతమహల్ పశువులు అన్నిజాతులకంటె అగ్రస్థానము వహించినవి. మైసూరు ముఖ్యపట్టణమగు శ్రీరంగపట్టణము బ్రిటిష్‌ప్రభుత్వ వశమైనపుడు వారాసంతతిని వశపరచుకొనిరనియు, వీన్మూట తమకుకావలసినపుడు కొన్ని ఎద్దులను సహాయము చేయుషరతుమీద ఆపశువులను మైసూరుమహారాజునకు వశపరచిరి. టిప్పునుల్తాను బ్రిటిష్‌ప్రభువుల వశమైనప్పటికంటె ఆ పశుసంతతిని ప్రత్యేక జాగ్రత్తతో చూచి యుద్ధసమయమునందు వానిసహాయమునుమీద కొంతఆధారపడియుండిరి. తరువాత బ్రిటిష్‌అధికారమందున్నపుడు పశువులఅభివృద్ధికై నియమింపబడిన యుద్యోగులు వాని యంత జాగ్రత్తగా చూడనందున ప్రాముఖ్యత తగ్గిపోయినది. తత్కారణమున ఆంగ్లేయ ప్రభుత్వపుఆశలన్నియు నిరాశలాయెను. ఆకారణమువలన ఈ జాతిపశువులు రానురాను క్షీణదశనొందుచు పదమూడుసంవత్సరములపు వాటియొక్కప్రాముఖ్యతపూర్తిగానశించెను.

మైసూరుప్రభుత్వము (Mysore Government)

ఈజాతి పశువులు 1813 వ సంllలో మైసూరుప్రభుత్వమువారు బీళ్లతోసహా మదరాసు సేనయొక్క భోజన సామగ్రిని జాగ్రత్తపెట్టెడు ఉద్యోగస్తుడగు కెప్టెన్ హార్వేగారి వశము నొనర్చిరి. అప్పుడా సముదాయము పదిసంవత్సరములలోనే మిగుల జాగ్రత్తతీసికొనుటవలన రెట్టింపుపశువులాయెను. 1840 వ సంవత్సరములో మైసూరు మహారాజుపశువుల గుంపులను వానికిచెందిన బీళ్లను బ్రిటిష్ ప్రభుత్వమునకు చెందిన ఆజాతి పశుసముదాయమును కలిపి మైసూరు కమీషనర్ వారి స్వాధీనమాయెను. 1860 వ సంవత్సరములో మైసూరుప్రభుత్వప్రతినిధి యాజ్ఞవలన ఆపశువు యందజాగ్రత్త ప్రబలుటయు మీదుమిక్కిలి వానిని అమ్మివేయుటయు గూడగలిగెను. తరువాత వారికే ఆపనిచేయుట తప్పుగాతలబడెను. వానినమ్ముటవలన ఫలితము ప్రజాసామాన్యమునకు ప్రభుత్వమునకుగూడ మిక్కిలి నష్టముగలిగెను. తరువాత మైసూరుమహారాజు సహాయము చేత పశుసంతానాభివృద్ధినిగూర్చి మిక్కిలి జాగ్రత్తపడెను. మరల కొంతధనముపెచ్చించి

అమృతమహల్‌జాతి ఎద్దులను ఆవులను మైసూరుదేశమంతయు వినుగు విరామములేక వెదకి వానిలో శ్రేష్ఠమైనవిమాత్రము తీసికొని ఆజాతిని పెంపొందింప మొదలిడెను.

మద్రాసుప్రభుత్వము

ఆదేసమయమునందు మద్రాసుప్రభుత్వముకూడ కన్నులెరచి కొంతధనము పెచ్చించి మంచి సాంప్రదాయములగు 4000 ఆవులను 100 శ్రేష్ఠమైన గోడెలను 1870 వ సంll లో కొనిరి. 1833 వ సంll లో బ్రిటిష్ ప్రభుత్వము ఈపశువులనన్నిటిని మైసూరుమహారాజునకు 2 లక్షల 25 వేల రూపాయలకమ్మిరి. మైసూరు మహారాజు వానియందుండు ప్రీతిచే ఆదేసమయముగ నెంచి, వానివలయుధనము పెచ్చించి, తగిన శ్రద్ధనుజూపి వానియభివృద్ధికి మిక్కిలి పాటుపడెను. తుదకీజాతిని పూర్వజాతి పశువుల స్థితికిగూడ తేగలిగెను. పశుశాలలను గూర్చి కొన్నిపుస్తకములనుపెట్టి వానిలో పశువుల నన్నిటిని గూర్చి విపులముగా వ్రాయబడెను. వానికిగూడ జననమరణములు అతిజాగ్రత్తగా వ్రాయబడినప్రతి నెలరిపోర్టును ప్రకటించెడివారు. పశువుల మేపువారి ఆజాగ్రత్త, వారి దొంగలెక్కలు జాగ్రత్తగా పరిశీలించుచుండెడివారు. మద్రాసుప్రభుత్వమునకు ప్రతిసంవత్సరము ఈజాతినుండి మైసూరుప్రభుత్వమువారు 200 ఎద్దులను మాత్రమిచ్చెడి వారు. ఇతరులెవరైన ఆజాతి పశువులు కావలెనని కోరినయెడల మైసూరు, బెంగుళూరు ప్రభుత్వసేనాధికారుల అనుమతితో బడసెడివారు. ఒక్కొక పశువుఖరీదు నూరు రూపాయలుండెడివి. మైసూరుప్రభుత్వమువారిదేశములో ఆర్థికకష్టపరిస్థితులు సంభవించి నప్పుడు తమపశువులనమ్మిన ఆరు సంవత్సరముల తరువాత మైసూరుమహారాజు మరల వానియభివృద్ధికి గడంగెను. కొంతమంది ప్రత్యేకోద్యోగులు మైసూరు దేశమంతయు తిరిగి ప్రత్యేకముగ అమృతమహల్‌జాతికి చెందిన ఆవులను, ఎద్దులను కొనుటకు నియమింపబడిరి. కాని వారు ఎట్లుగాక ఆజాతిలోనే కొన్నిరకములగు హళ్ళికర్, చిక్కాలదుర్గ, హగలవడి, మొదలగు అన్నిరకపు పశువులనుకలిపి కొనుటవలన మంచిజాతి పశువులు దొరకుట కష్టమయ్యెను.

1 అమృతమహల్‌జాతి (Amritamahal)

ఈజాతిపశువులు కొత్తమనుష్యులను చూచినపుడు కోపించి మీదపడ దూతును. వానిని సాధుత్వములోనికి దెచ్చుటకు కొన్ని మాసములు పట్టును. వానిని మచ్చికచేసి కొనుటకు కొన్నిదినములవరకు ఆహారముపెట్టక పోయినయెడల అతిబలహీనస్థితికివచ్చి చెప్పినట్లువినును. వానిచే యెప్పుడును మంచిబరువులను లాగించుచు బాగుగాపనిచేయించు చుండినసేగాని అవి అంకెకురావు. ఆవులుకూడ ఎద్దులంత ప్రశస్తమైనవికావు. కారణ మేమనఆవిఆంతగా పాలిచ్చునవికావు. ఆవియిచ్చుపాలువానిదూడలకేచాలును. కొనిగృహకృత్యములకొంతమాత్రముపనికిరాజాలవు. మంచిఆవు పూటకు సేరుపాలుయిచ్చును. పాలు మాత్రము అతిశ్రేష్ఠముగను, తీపిగనుండును. మైసూరుజిల్లాలోనున్న ఈ జాతి పశువులు

గ్రుడ్డియెద్దు చేనిలోబడి తన నోటికందినదెల్ల తినును.

తొలికాన్పు ఆరుసంవత్సరముల వయస్సున యీనును. దూడలను పగటివేళ స్వేచ్ఛగా పాలితల్లులదగ్గరనే వదలిపెట్టి రాత్రిపూట మాత్రము ప్రత్యేకముగనుంచి కాపాడుదురు. వానికి మూడుమాసములు వచ్చినతరువాత మిక్కిలి జాగ్రత్తగా పెంచుదు మంచిమంచి లీళ్ళలోనికి వదలిపెట్టుదురు.

అమృతమహల్ జాతి లక్షణములు

తల:—పొడవుగానుండి శరీరమున కందమునిచ్చుచుండును. రోషవంతములై, పౌరుషముగ, సలుపుగ, చిన్నవిగ, ఊచికియుండుకన్నులుగలిగి, చెవులు నిక్కబొడుచు కొనియుండును.

కొమ్ములు:—పలుచగ, అందముగ, పొడవుగనుండును.

మూపురము:—బలముగ, అందముగ, పొడవుగ, మంచిఆకారముగనుండును.

గంగడోలు:—పలుచగ పొట్టిగనుండి వెడల్పురొమ్ము, బలముగల భుజములు, బలముగ గుండ్రముగనుండు ప్రక్కలెముకలుకలిగియుండును.

తోక:—మందములేక, పొట్టిగా సన్నముగ నుండవలెను.

కాళ్ళు:—చక్కగా నమరి బలిష్ఠములై యినుపముక్కలా యనుపట్లుండును. కాళ్ళలోని ఎముకలు మందముగానుండును. చీలమండకు వెనుకభాగమున వెంట్రుకలుండెడు ఉబ్బెత్తుభాగము పొట్టిగానుండును. చిన్నవిగ, మందముగ, నుండు డెక్కలుండును. కొమ్ములు, డెక్కలు మూతిభాగముల చర్మమునలుపుగానుండును.

చర్మము:—పలుచగా, ఒకవిధమగుపట్టువలె, పొట్టిగ, మృదువుగ, నుండు బొచ్చుకలిగియుండును. పశువుఅన్నివిధముల ఆరోగ్యకరముగ, మంచిగుణములు కలదిగా నుండును.

2 మైసూరుజాతి (Mysore Breed)

ఈజాతికిని, ఒంగోలుజాతికిని దగ్గరపోలిక యుండును. మైసూరుజాతిని ప్రతి పల్లెటూరు రైతులును స్వరాజ్యరహు ధనులుకారహు కెప్పించుచుందురు. ఈ పశువులను చూచుటకు అన్నిదేశములనుండి ప్రతిసంవత్సరము జరుగు మైసూరు మహారాజావారి దసరాయుత్సవములకు బోవుదుందురు. ఈ పశువులు చిన్నవిగను పలువిధ రంగుల తోడను యుండును. వ్యవసాయదారులు ఈ పశువులమీదనే ఆధారపడియుందురు.

మైసూరుజాతిని "నాతుదాన" యని ఆ యా ప్రాంతములవారు పిలుచుదురు. రెండవజాతిని "దద్దోదశా" యని యందురు. అనగా పెద్ద పశువనియర్థము. కాని ఇవి అంత యెక్కువగా దొరకవు. అట్లు దొరికినను యెక్కువఖరీదుండును. "దద్దోదశా"

"నాతుదాన" యనునవి మైసూరుపదములు. దద్దోదనా పశువు అమృతమహల్, హల్లీకర్, చిత్రాలదుర్గ, అనుబాండి, మహాదేవరబెత్త అను యితర పశుజాతులపలె నుండును.

ఈ పశువులు ధనికులవద్దను, పెద్ద రైతులవద్దను కనబడును. కొంతమంది రైతులు ఈ పశువర్తకము మీదనే జీవింతురు. చాలామంది రైతులు ఆవులమందలను పశుసంతతి కొరకు కొండలమీదకు, తదితర ప్రాంతములకు తోలుకొనిపోయి మేపుచుందురు. ఒక సంవత్సర ప్రాంతపు దూడలను రైతులు ఆగుదలచుండి విడదీసి ఆతిజాగ్రత్తతో రెండు మూడు సంవత్సరముల వరకు మేసి మంచి ధరలకు క్రయ్యురు. దద్దోదనా అను జాతి ఎద్దులలో శ్రేష్ఠమైనవానిని కొన్నిటిని వేరుకొని తక్కు యింటివద్దనే యుంచి బాగుగ మేపుదురు ఇంకను పంటలనీదకు, బీరు గాములలోనికి, గోవుల మందలలోనికి తోలి జాగ్రత్తగా మేపి ఆబోతులుగా తయారుచేసి వానిని మిక్కిలి పవిత్రవంతములుగా చూచుచుందురు.

3. దద్దోదనా జాతి (Daddodana Breed)

ఈజాతి దూడలను బాల్యమునందే రైతులు తక్కిన పశువులనుండి విడదీసి అమ్ముదురు. ఇవి సామాన్యముగా ఎక్కువబలముగలిగి మంచి బుద్ధిగలవిగ నుండును. ఈజాతి ఆబోతుల నంత బలియునట్లుగా మేపరు. గ్రామములలోనే అన్నిపశువులను ఆబోతులను కలిపి మేతతోలుటచేత కల్తీసంతతి పుట్టును. ఒక్కొక్కప్పుడు రెండు మూడు గ్రామాలవారు చందాలు వసూలుచేసి చిన్నదిగను, మంచి లక్షణములుకలదిగ నుండు కోడెదూడను కొనెదరు. అది గ్రామధనమై గ్రామస్థులందరకు చేరినదై యుండును. దీనిని పంటపొలము లన్నిటికి వదలిపెట్టుదురు. ఆపశువు స్వేచ్ఛగా మేసి బాగుగా బలిసినతరువాత ఆవులమీదకు వదలిపెట్టుదురు. దద్దోదనా సంతతి ఆవుల నింటివద్దనే యుంచి మేపుదురుగాన వానికి మంచి ఆబోతులను సమకూర్చి మంచి సంతతులు కలుగునట్లు చేయుదురు. ఆబోతునకు పృష్ఠాభ్యుదయముగానే దాని స్థానమున మరియొక మంచిదూడను ఆబోతుగాజేసి విడచుదురు.

మైసూరుజాతి ఎద్దులు

అమృతమహల్ జాతి మైసూరుదేశములోనుండే యగుటవలన మనదేశమునందంతట ప్రసిద్ధికెక్కినవి. అన్ని జిల్లాలవారు నిష్పుడిప్పుడే ధనవంతులలో కొందరు స్వారి చేయించుటకు, సర్దాకొరకు తీసికొని వచ్చుచున్నారు. ఇవి దూరప్రయాణములకు పనికి వచ్చును. దుక్కికి అంత మంచివిగావు. విశేషముగ బరువులు లాగలేవు. గాలిపంటు తగిలినపుడు జాగ్రత్తగా కాపాడవలెను.

ఆవుడగా గాడిదను పాలు పితికిట్లు.

మైసూరుజాతి లక్షణములు



మైసూరుజాతి ఎద్దు

కన్నులు :—సాధుత్వముగా, స్పష్టముగా కనపడును. రెప్పవెండ్రుకలు నలుపు రంగుగా నుండును.

చెవులు :—పొట్టిగా, వెడల్పుగ నుండి నిక్క బొడుచుకొని యుండును.

మూతి :—పొట్టిగా, అందముగా నుండును.

గంగడోలు :—విజృంభించియుండును.

మూపురము :—పెద్దదిగానుండును.

కొమ్ములు :—పెద్దవిగా, నునుపుగా నుండును.

కాళ్ళు :—సమచతురములో నుండును. కాళ్ళఎముకలు బల్లపరుపుగా బలిష్ఠముగా నుండును.

శరీరము :—వెనుకభాగము పంగియుండి విశాలముగా నుండును. చర్మము అంతగా కదలదు.

రంగు :—తెలుపుగ లేక గోధుమరంగుగ నుండును. తల కాళ్ళు మెడభాగ మూలు ఎప్పుడువరంగు గలిగియుండును.

---

4. ఒంగోలుజాతి (Ongole Breed)



ఒంగోలుజాతి ఆబోతు

ఈజాతి పశువులుకూడ ఇండియాలోనే గాక పరదేశములలో గూడ ప్రఖ్యాతి గెందినవి. మొదట నెల్లూరుజిల్లాలోని ఉత్తరభాగపు తాలూకాలలోనే ఈ పశువు లెక్కువగానుండెడివి. ప్రస్తుతము ఆ తాలూకాలు గుంటూరు జిల్లాలో చేరిపోయినవి. వ్యవసాయమే ప్రధానవృత్తిగా లేని దేశములలో గూడ పశువులను జాగ్రత్తగా పెందురు. అందువలన రైతు లెక్కువగా నీ పశుసంతానాభివృద్ధికై తమకాలమును వ్యయపరచుచుండెడివారు. ప్రజలను బాగుగా కాపాడుచున్న ప్రభుత్వమున్నచోటికి పోయి వారు కాపురముండెడివారు.

ఆ పశువులను పెంచువారు ప్రభుత్వోద్యోగుల వలన కష్టనష్టములపా వెఱచి వారి బారినుండి తప్పించుకొనుటకు తమ పశుసంతతిని ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు మార్చుచుండెడివారు. వారత్యంత భాగ్యవంతులగుటచేత మిక్కిలి అందమైనటువంటి, సుప్రసిద్ధమైనటువంటి పశువులను తమవద్ద నుంచుకొనుచుండెడివారు. తత్కారణముగ ఒంగోలు ప్రాంతములందు ఆ సంతతియొక్క మంచిపశువులు ఇప్పటికి దొరకును.

ఆశపడి వెల్లుల్లి తినినా రోగముపోలేదట.

కారుమంచి, నిడమానూరు, పొందూరు, జయవరం, టంగుటూరు, కరవడి మున్నగు గ్రామాలలో మిక్కిలి మంచిపశువులు దొరకును. మరియు వెలుపలపదను, నెన్నూరుపాడు, మూసితీరమానందున్న పల్లెటూళ్ళలోను కందుకూరు తాలూకాలోను గూడ నిజాతిలోని ప్రసిద్ధమైన పశువులు దొంకును. దగ్గరమాగాని ప్రదేశములలో నుండు నెల్లూరు దక్షిణభాగములో పశువులు బహు తక్కువజాతివి. అంతియేగాక ఆ యా ప్రదేశములవారు వైప్రదేశములవారివలె గాక పశువులయందంత జాగ్రత్త వహిం పక వానికి సరియగు పశుపోషణకూడ చేయరు.

ఆవులు



ఒంగోలుజాతి ఆవు

ఒంగోలుజాతి ఆవులయొక్క పాలను దూడలకే వదలిపెట్టుదురు. మూడు నాలుగు మాసముల ప్రాయమువచ్చిన తరువాత ఆ దూడలకు పచ్చిగడ్డిగాని, ఊలవ గుగ్గిళ్ళనుగాని చిట్టు వగైరాలనుగాని మేపుదురు. ఆవి ఇంటిలోని పిల్లలవలె గారాబ ముగా పెరుగుచుండును. ఆ యా ప్రదేశములకు పోయి చూడవలెనేని ఆవి బయటకు రావు. ఆ యా రైతులు తమ యిండ్లలోనే యుంచి మేపుదురు. ఈ రీతిగా పెంచి ఎక్కువ ఖరీదుల కమ్మెదరు. పాడివిలువనుబట్టి ఆవును అమ్ముదురు. ఆ యావునుండి

చాలా నేతిని తయారుచేసి వర్తకులకు అమ్ముదురు. రైతులు మాత్రము తక్కువగ వాడు కొనుచు నేతిని అమ్ముకొనుచుందురు. మంచిఆవు 11 నుంచి 14 పౌనులవరకు పాల నిచ్చును. చూచుట కందముగానుండి కామధేనువా యున్నట్లు కనపడుచుండును.

ఎద్దులు బరువులులాగుట

ఒంగోలుజాతి ఎద్దులు మైసూరుజాతి యంత అందముగ నుండకపోయినను, అంతవేగముగ నడువకపోయినను ఎక్కువ బరువులు లాగుటలో నెమ్మదిగా లాగినప్పటికి అన్నిజాతుల పశువులను మించి అగ్రస్థానము వహించును. వానిని ప్రత్యేకముగా బరువులులాగుటకే ఉపయోగించుచుందురు. చెన్నపట్టణములో అయిదుటన్నుల వరకు బరువుగల సామానులను ఇవిలాగుట గాననగును. ప్రశస్తమైన పశుసంతతి ఇచ్చట గలుగుటకు కారణము అచటనుండు బీళ్ళేయై యున్నవి.

1857 వ సంవత్సరమునకు ముందుకూడ వీనిమీద పన్నువేసిరి. నెల్లూరులో మాత్రము వేయలేదు. సాగుచేయబడు భూములలో నూటికి 30 వ ఎంతు యితరభూమిని ప్రత్యేకముగా బీళ్ళకు వదలిపెట్టు చుండెడివారు. ఆ బీళ్ళలో ప్రతిగ్రామమునకు పెంచుటకు హక్కుండెడిది. 1858 వ సంవత్సరము వరకు పశుసంతానాభివృద్ధికి ఉత్సాహ మొసంగుటకు సాంవత్సరిక పశుప్రదర్శనములు జరుగుచుండెడివి. అవి 1871 వరకుకూడ జరుగుచునే వచ్చినవి. ఈ 12 సంవత్సరములలోను 18 వేల రూపాయలు పశుప్రదర్శనములలో బహుమానములుగా పంచిపెట్టబడెను.

గుంటూరు జిల్లాలో 1935 వ సం॥ నుంచి గుంటూరు సీమరైతుసంఘం (గోవాడ) స్థాపకులు శ్రీ ఆలపాటి సూర్యనారాయణగారు పశుప్రదర్శనా దర్శనులై నేటివరకు ప్రదర్శనముల నేటేట జరుపుచుండుటవలన మంచి సాంప్రదాయముగల పశుపోషణ అభివృద్ధికి వచ్చుచున్నదనుటకు సందియములేదు. ఇంకను తెనాలిలో జరుపు దేశోద్ధారక పశుప్రదర్శనము, చుండూరులో జరుపు ఆంధ్రరాష్ట్ర పశుప్రదర్శనముల వలనకూడ పశు సంతతి మున్ముందు వృద్ధిలోనికి రాగలదు.

ఒంగోలుజాతి లక్షణములు

తల :—అంత పెద్దదిగను, ఎక్కువ బరువుగను, యుండక దాదాపు శరీరమునకు తగినపరిమితిగా నుండవలెను.

ముఖము :—ఒకమాదిరి పొడవుగా నుండవలెను.

మూతి :—బాగుగాబలిసి మంచి వెడల్పుగల ముక్కురంధ్రములు కలిగియుండవలెను.

నోసటి :—బాగుగా, వెడల్పుగా నుండవలెను.

పొట్టేలు పొట్టేలు దెబ్బలాడగా మధ్య సక్కుపడిచచ్చినట్లు.

కన్నులు :—కోడిగ్రుడ్డు ఆకారముగలిగిన విశాలమగు కన్నులలో నలుపుగ్రుడ్డు కలిగియుండవలెను. కంటిచుట్టు ఆరంగుళము వెడల్పున నలుపురంగుగల చర్మముండవలెను.

చెవులు :—సామాన్య పొడవుగానుండి వాలిపోవును.

కొమ్ములు :—పొట్టిగానుండి వెనుకకుగాని ముందునకుగాని తిరిగియుండవలెను. ఆవులలో కొమ్ములు పలుచగానుండి పొడవుగానుండును. కొమ్ముల మొదటిలో పగులవు.

మెడ :—చిన్నదిగ, లావుగ, మందముగ నుండును.

మూపురము :—మంచి కండరముగలిగి నలుపుగానుండును. ఆది ఒకవేళ ఒక ప్రక్కకు ఒరిగినను పుడివైపునకేగాని ఎడమవైపునకు ఒరగదు. మూపురభాగమంత కండరములతో నిండియుండును.

శరీరము :—పెద్దదిగ, లావుగ, పొడవుగ నుండవలెను. మిక్కిలి శ్రేష్ఠమగు పశువుల టంగువారు మూపురమునకు వెనుకభాగమునకు 84 అంగుళము లుండవలెను. క్రిందినుండి ఎత్తు మూపురమునకు వెనుకభాగమున 36 అంగుళము లుండవలెను.

గంగడోలు :—కండరములతో నుండి, మూడుతలుపడి బొడ్డువరకు వ్యాపించియుండును.

ఎదుర్రొమ్ము :—లోతుగ, వెడల్పుగ నుండవలెను. రెండు ముంగాళ్ళమధ్య లోతుగా నుండవలెను. ప్రక్కలెముకలు పొడుగుగ, లోతుగనుండి రెండువైపుల సమానమైన ఎముకలు గలిగియుండవలెను.

వెన్ను :—సామాన్యమైన పొడవుగలిగి అందముగా నుండవలెను. వెన్నుభాగము వంగియుండవలెను.

తోక :—ఆడుసుభాగమున సన్నముగా నుండక మందముగా నుండవలెను. పొడవుగ అందముగ జాలరుతో అలంకరింపబడి చివర తుచ్చువలె నుండవలెను. తోక యొక్క చివర మడిమతుకు తగులుచుండును.

గుదము :—తోకయొక్క వెనుకభాగము వెడల్పుగా నుండవలెను. పిల్లల మధ్యకు నుండవలెను. గుదము భాగుగా వెలుపలికుండినగాని పెద్ద శరీరమునకు అంట కుండా సరిగాపడదు.

తొడలు :—కండరములుగలిగి భాగుగా వృద్ధిజెంది లోతుగా నుండవలెను.

కాళ్లు :—కొద్ది వంకరగానుండి బలముగా నుండవలెను. అంత పొడవుగా నుండరాదు. బలమైన పొడుగాటి భుజములుకలిగి యుండవలెను. మృదువుగ నుండక బలముగలిగి మెత్తగ నుండవలెను.

పశువులు తినివేయు వేమోయను భయముతో పాలములో పైరువేయుట వలనినట్లు.

పాదములు :— పొడవుగానుండి ఒకమాదిరి మృదువుగానుండును. చీలియుండవలెను.

ఎత్తు :—చాలా ఎత్తుగానుండును. మంచివయస్సు వచ్చినపుడు 56 మొదలు 62 అంగుళముల ఎత్తువరకుండును. ఈ ఎత్తుభూమినుంచి మూపురమువరకని తెలిసికొనవలెను.

రంగు :— తెలుపు లేక బూడిదరంగుగాని లేక నలుపు తెలుపుగాని యుండును. మూపురము తెలుపుగానుండి మెడమీద ఆచ్చటచ్చట నలుపు లేక బూడిదవర్ణపు మచ్చలుండును. మూతి నలుపుగానుండును. మోకాళ్లమీద, శీలమండలపు కొద్దిగా పైభాగమున వెనుక కాళ్ళమీద అచ్చటచ్చట నల్లని మచ్చలుండును.

5 కపిలియన్‌జాతి (Capiliyan Breed)

కంభంలోని కపిలియన్నుజాతి మనుష్యులు ఒకజాతి పశువులను పెంచుదురు. కపిలియన్ను పెంచుటచేతనే ఈజాతి కీపేరువచ్చినది. ఈజాతి కన్నడజాతివారి సంతతియగుటచేత ఇప్పటికి కన్నడభాషలోనే మాట్లాడుచుందురు. ఆవి చిన్నవిగను, చురుకుగను ఉండును. మిక్కిలి ఓర్పుతో బండ్లులాగును. ఆజాతి మనుష్యులు ఆయా ప్రాంతములపు వచ్చినపుడు తమవెంట నా పశువులను తీసికొనివచ్చితిమని చెప్పుదురు. ఆజాతి పశువులను వారు పవిత్రవంతమైనవని ఆర్థముచ్చు ఒకపదముచే పిలుచుదురు.

ఆవులనుండి పాలతీయరు. వాని సంతానాభివృద్ధికై పెంచుదురు. ఈజాతి పశువేదైన చచ్చినయెడల దానిని పాతిపెట్టుదురేగాని మాదిగవాని చర్మమునొలుచుకత్తికి గురికానీయరు. ఆ పశుసమూహములోనున్న పెద్దపశువును పశురాజము లేక పల్లడుపశువు అని పిలుచుచుందురు. అది చనిపోయినపుడు దానిస్థానే మరియొకదానిని గొప్ప ఉత్సవముతో నాపదవికి నెలకొల్పుదురు. ఆయుత్సవసమయమునందు ఆ పశుజాతి సమూహమంతయు ఒకచోట కల్పించబడియుండును. చెరుకుగడ మోపులను వాని ముందుంచి వాటిచుట్టును మూగియుండిన ఆజాతి మనుష్యులు ఆ పశుసముదాయములో నేది ముందుగా మట్టునోయని చూచుచుందురు. అట్లు మొదట సాహసించి ఆ చెరుకుగడలను తినుదూడను ఆ పశుసమూహమునపు రాజుగాజేసి దానికి తురకమపెట్టి పూలదండలతో నలంకరించుదురు. దీనినే నంద గోపాలస్వామి యందురు.

నంద గోపాలస్వామి

ఈ నందగోపాలస్వామి యను రాజునపు ఒక నౌకరుని ప్రత్యేకముగా నుంచుదురు. ఆ నౌకరునపు కొంతపాలము ఈనాముగా నిచ్చుదురు. ఆతనికి ఆ పశువు రాజుగా చేయకముందు జరుగు ఉత్సవములో ఆచ్చటివారందరును మిక్కిలి భక్తితో వేయు నగలు, రాగిడబ్బులు మున్నగు కానుకలన్నియు ఆతడే గ్రహించును. ఈ పశు

వేరులో పురుగుపట్టిన చెట్టంతయు చచ్చినట్లు.

రాజులు అనేకమైన ఆశ్చర్యకరమైన పనులుచేయును. ఆవిచేయు పనులనుగూర్చి ఇప్పటికిని అనేకమంది అనేకరకముల కథలు చెప్పుకొనుచుందురు.

వేడిగాలిని వీల్చుటకై తాను రాజుగాచేయబడిన పశుసమూహమును తోలుకొని పోవుటకు ముందు పంచదారను పాలను ఆ పశువులుముందు పెట్టుదురు. ఆ వస్తువు లది త్రాగి తలయూపినయెడల వారుచేయుపనికి నొప్పుకొనినట్లు భావించి వారు దానిని తోలుకొనిపోవుదురు. దానిపోషణకై వినియోగింపబడిన నౌకరు ఒక ప్రత్యేకపులము నకు చెందినవాడై యుండును. ఆతడు చనిపోయినయెడల మరల నాపులమువారినే యెన్నుకొనుచుందురు. ఆ నౌకరు తానొక పశురాజుపలె సంచరించును. ఈ పశు రాజును ఎన్నుకొనిన తరువాత దాని చుట్టునున్నవారు చేయబోవు పూజకు ముందు ఒక బాలకునకు దైవసంబంధమగు శక్తిపూని యెవడు దానికి నౌకరుగా నుండవలెనో వానిని చూపించును.

ఈ కపిలయను జాతివారు ఆజాతి సభ్యుల అందరివద్దను పన్నువేసి పదునొకండు వేల రూపాయలను ప్రోగుజేసి రాతితో గదులుగదులుగ నుండు ఒక పెద్దభవనమును కంభంలో నిర్మించి ఆ పవిత్రమంతమగు పశుజాతి నివసించుట కుపయోగించిరి. పశువుల బీళ్ళలో మేసినందులకు యితర పశువులకు పన్నువిధించునట్లు వానికిగూడ విధించిన యెడల సాక్షాద్భగవంతునే మానవుని తో సరూపముగా వారు తలంచుచుందురు.

6 తంజావూరుజాతి (Tanjore Breed)

ఈజాతి పశువులు చెన్న రాజధానిలోనున్న అన్నిపశువుల కంటెను మిక్కిలి వ్యత్యాసముగ నుండును. కారణమేమన వాని కొమ్ములను కోసివేసినందున బ్రిటిష్ జాతి పశువులవలెనే యుండును. తంజావూరు గృహములలో ప్రత్యేకముగా మేపబడిన ఆవులసంతతి యగు దూడలను వాని యజమానులె వానికి ఆరుమాసముల ప్రాయము వచ్చినపుడే కొమ్ములు కోసివేయుదురు. ఆ కోసివేయుటకు ఈక్రింది పద్ధతి ననుస రించుదురు.

కొన్నిటికి లోకవెండ్రుకలను తీసి వాటిని చెరుకురసములోగాని లేక పంచ దారతోగాని కలిపి కొమ్ములపైన పూతపెట్టుదురు. అంతట యినుపకడ్డీని కాల్చి కొమ్ము పూర్తిగా కాలిపోవువరకు ఆకడ్డీతో చుట్టును గీయుచుందురు. ఆటుల కొమ్ము పూర్తిగా నఱికినవరకు రెండు మూడు వారములు పట్టును. ఆటుల నొకసారి కాల్చిన తరువాత మరల వానిజన్మలో కొమ్ము లెంతమాత్రము పెరుగవు. తరువాత వాని చెవు లను రెండంగుళములు కత్తిరించుదురు. ఆట్లు కొమ్ములను కోల్పునెడల అవి మిక్కిలి పాగరుబోతులై మనుష్యులమీదకు వచ్చునని ఆపని చేయుదురు. ఆటిపని చేయుటవలన వాని సహజాకారమునందు పెద్దమార్పుగలిగి ఆవియొక క్రొత్తరకపు పశువులో యున్నట్లు

ఈగ ఎంతచక్కని శరీరమునీద వ్రాలినా రుచిచూచునది పుండులోని బాధమాత్రమే.

తోచును. ఆ కొమ్ముల విషయములో తప్ప తక్కిన అన్నివిషయములలోను ఈ తంజావూరు పశువులు కంగాయంజాతిని పోలియుండును.

తంజావూరుజాతి లక్షణములు

తల :—పొట్టిగ నొసలు వెడల్పుగ నుండును.

కన్నులు :—విశాలముగాను డిప్పగిలియుండును.

చెవులు :—కత్తిరించియుంచును, కొమ్ములుండవు.

మెడ :—పొట్టిగ, మందముగ నుండును.

వీపు :—ఎత్తుపల్లములులేక సరిసమానముగా నుండును. వీపువైపుకు పోనుపోను ఎత్తు పెరుగును.

తోక :—పొడవుగానుండి కొన్ని సమయములందు నేలను తాకుచుండును.

కాళ్ళు :—పొట్టిగ, బలముగ నుండును. పాదములు చిన్నవిగ ఆందముగ గట్టిగ నుండును.

శరీరము :—దట్టముగ, రోమమ్ములుకలు పట్టుగ నుండును.

మూపురము :—ఒకమాదిరి యభివృద్ధి జెందియుండును.

గంగడోలు :—పలుచగానుండి రోమమ్ములుకవరకు వ్యాపించియుండును.

ఎత్తు :—మూపురము వెనుక 41 నుంచి 48 అంగుళములుండును.

౨ కంగాయంజాతి (Kangayam Breed)

ఈ జాతినే కోయంబత్తూరు జాతియందురు. ఈజాతి కంగనాడు, కొంగు, మరియు కంగాయం అని పిలువబడును. ఈ పేరు కంగాయం తాలూకానుండి వచ్చినది. ఈ పశుసంతతి కోయంబత్తూరు దక్షిణభాగములో నెక్కువగా నుండును. ఇందులో పెద్ద చిన్నయని రెండురకములు గలవు. చిన్నజాతి కంగాయలోను, ధరపురంలోను, ఉదమల్‌పేట, పొల్లాచిపల్లడం, మరియు ఎరోడా తాలూకాలలో నెక్కువగా దొరకును.

కంగాయంజాతి పశువులు శ్రేష్ఠమైనవి. ఆయా ప్రదేశవాసులు వానిని తమ భాగ్యములుగ జూతురు ఆప్రదేశమునం దచ్చటచ్చట ఒక్కొకరు 500 నుంచి 1000 పశువుల వరకు కలిగియుందురు. సామాన్యముగ ప్రతిరైతును 10 నుంచి 20 వరకు పశువులను ఆమ్మకమునకై తనయొద్ద నుంచుకొనును. ఈ పశువులు సంతలలో నేగాక తరి తర జిల్లాలనుండి బేరగాండ్రువచ్చి వానిని ఖరీదునకు తీసికొని పోవుచుందురు. ఇవి దక్షిణ హిందూదేశమునకును సిలోనునకును ఎక్కువగా ఎగుమతి చేయబడుచున్నవి.

పృథివియందే ఓషధులిమిడియున్నట్లు.



కంగాయంజాతి ఆవు

ఇవి బలిష్ఠములై చురుకగు పశువులు. వీనిని పెంచుట చాలతక్కువ వ్యయమగును. ఆవులు మాత్రము పాలు నొసంగును.

పశువుల సంతలు

ఆవనాషి, మహాదేశ్వరకొండ, మధుర మున్నగు ప్రాంతములలో ప్రతిసంవత్సరము పెట్టబడు పెద్ద పెద్ద సంతలలో ఈ పశువుల నమ్ముచుందురు. దక్షిణ జిల్లాలలో నమ్మబడు పశువులసంత లంత మంచివిగావు. కంగాయం తాలూకాలవారు మంచి మంచి పశువులను పరదేశముల కెంతమాత్రము ఎగుమతిచేయరు. ఆ ప్రాంతములలో కొనువారు పెద్దపశువులను కొనక చిన్నదూడలనే కొని చాలగా పెరిగియున్న బీళ్ల లోనికి తోలుదురు. ఆట్లు మేపబడిన మంచిమంచి ఎద్దులజతలు మధుర, తిరునల్వేలి జిల్లాలలో కంగాయం ప్రాంతములకన్న ఎప్పుడగా కన్పట్టును. గ్రామాలలోనున్న యితర పశువులతో సమానముగా ఈ ఎద్దులను మేపుదురు. గాని వానికొరకు ప్రత్యేక జాగ్రత్తవహింపరు. ప్రతిరైతుయొక్క పొలమునట్టును (కోయంబత్తూరు జిల్లాలో మాత్రము) ఆవలు ఆనగా దిబ్బ ఎత్తుగాకట్టుదురు. ఈ సరిహద్దులలోపలనే రైతు తన పశుసముదాయమునంతను నుంచుకొనును.

పోట్లాడేకోళ్లు బాదినా వెనుదీయవు.

కంగాయండాతి లక్షణములు

తల :—పొట్టిగ నొసలు విశాలముగనుండును.

కన్నులు :—ప్రకోళవంతముగ, నలుపుగ నుండును.

చెవులు :—పొట్టిగ నిక్కి-బొడుకుకొని యుండును.

కొమ్ములు :—పొట్టిగ, గట్టిగ, వెడల్పుగ నుండి మొనలు చివర్లు లేలియుండును. ఇంకను పెద్దజాతిలో కొమ్ములు బాగుగా పొడవుగా నుండును.

మెడ :—పొట్టిగ, లావుగ, మందముగ నుండును.

మూపురము :—బాగుగా కండగలిగి పెరుగునదిగా నుండవలెను.

గంగడోలు :—మందముగానుండి రొమ్ముకువరకు వ్యాపించి యుండును. సన్నముగ పొట్టనంటువరకు వ్రేలాడుదుండును.

శరీరము :—దట్టముగానుండి, మంచి ఎముకలు గలిగియుండును.

పీపు :—పొట్టిగ, వెడల్పుగ, ఎత్తుపల్లములులేక సరిగానుండును.

తోక :—పొడవుగ తుచ్చు వెండ్రుకలుగల్గి పెద్దదిగనుండును. అప్పుడప్పుడు నేలకు తాకుచుండును.

కాళ్ళు :—పొట్టిగ బలముగలిగి, మంచి ఎముకలుగలిగి యుండును. పాదములు చిన్నవిగ, పొట్టినిగ, గట్టిగనుండును.

రంగు :—ఎర్రలు బూడిదరంగుగానుండును. దట్టమైన బూడిదరంగు తలమీద, మెడమీద, మూపురముమీద నుండును. అవులలో చాలభాగము తెలుపుగానుండును. నాలుగు మోకాళ్లమీద బూడిదరంగు మచ్చలుండును.

ఎత్తు :—మూపురము వెనుకభాగమునుండి కొలిచినయెడల 44 లేక 48 అంగుళముల వరకు నుండవలెను.

౯ మధురజాతి (Madhura Breed)

ఈ జాతినే పులికోలం లేక జెల్లికట్, కిల్‌కడ్, కిల్‌కట్ యని యుందురు. ఈజాతి పశువులు చాలా చిన్నవి. మధురజిల్లాలో ఎక్కువగా నున్నవి. కంభం ప్రాంతములందు గూడ నివి చాలగానగనును. మధురదగ్గర ఆయ్యంగొట్టాయమం జక్కరారు అను పెద్ద ఒకడుగలడు. ఆతనికి వేయిపశువులు గలవు. వానిలో కొన్నిటిని 1907 వ సం॥ లో మధురయొద్ద జరిగిన పశుప్రదర్శనములో ప్రదర్శించెను. వానిమన్న కోడెదూడలు చిన్నవి. అందు మిక్కిలి బలముగలవిగను, లావుగల కాళ్ళతోను, కఠిన మైన పాదములతోను ఒప్పుచుండెను. భుజములు పెండ మొదలగు భాగములు మిక్కిలి శక్తివంతములైయుండి ఎటువంటి పనులకైనను బలముగలిగియుండెడివి.

తేలు చూడినమాని పిల్లలుపుట్టిన నెంటనే చచ్చును.

ఆ కోడె నొక్కొక్కదానిని నూరురూపాయలు చెప్పెను. కాని ఆరకపు పశువులు 35 లేక 50 రూపాయలకంటె నెక్కువ చేయనేచేయవు. ఈజాతి పశువులు తదితర పశువులకంటె పరిమాణములో చిన్నవిగాని పనియందు మాత్రము చురుకుదనము గలిగి ఓర్పుతో నుండును.

పందెములు (Races)

మధుర పరిసరప్రాంతపు గ్రామములలో ఈ చిన్న కోడెలను పందెములకొరకై ప్రత్యేకముగా కొంతమంది రైతులు మేపుదురు. పందెములు జరుగునప్పుడు మిక్కిలి మురుగురంగుగల గుడ్డను కొమ్ములనుండి క్రిందివరకు కప్పుదురు. పోట్లాటలు ఈ క్రింది విధముగా నుండును.

ఒక రంగుగుడ్డను కోడె కొమ్ములచుట్టును గట్టిగచుట్టి స్వేచ్ఛగా వదలిపెట్టుదురు. దానినట్లు వదలిపెట్టినతరువాత పలువురు మనుష్యులు పట్టుకొని పడవేసి దాని వెనుక కాళ్ళ రెంటిని ఆగుడ్డతో కట్టుదురు. ఇట్టిది జరిగినవుడు పశువు ఒక్కొకప్పుడు విజృంభించుటచేత మనుష్యులకు గాయములు తగులుటయేగాక మరణములుకూడ సంభవించును. అంత ఆపాయమైనఆట నందరు ద్వేషించుచుందురు. ఇట్టి పశువులను యజమాని ఇతర పశువులతో మేపక తానే స్వయముగా మేపుచుండును. తత్కారణమున ఇతరులను ఆ పశువు చూచినయెడల మీదకుదూకి పొడచును.

మధురజాతి లక్షణములు

తల :—ముఖము సామాన్యపాడవుగా నుండి అందముగ ననుపుగ నుండవలెను.

నొసలు :—విశాలముగ నుండవలెను.

కొమ్ములు :—వంగటించుకొని వెనుకభాగమునకు వంకరలుతిరిగి సన్నని మొనలు చేరి యుండవలెను.

చెవులు :—నిక్కబొడుచుకొని పొట్టిగ నిడుపుగ నుండవలెను.

మెడ :—లావుగ పొట్టిగ నుండవలెను.

మూపురము :—పెరుగునదిగా నుండవలెను.

శరీరము :—బలముగలిగి మంచి ప్రక్కమేముకలతో కూడియుండవలెను.

వీపు :—విశాలముగ పొట్టిగ నుండి నడుము భాగమునకు రొమ్ముభాగమునకు మధ్య ఎత్తుగా నుండవలెను. తోకపొడవుగ, వెండ్రుకలతుచ్చుగలవిగ నుండవలెను.

గంగడోలు :—సన్నముగ పలుచగనుండి రొమ్ముభాగమువరకే వ్రేలాడుచుండవలెను.

ఒకఆవునకు నాలుగు, ఆరు దూడలు పుట్టుటకలదు.

కొమ్ము :—బలముగ పుట్టిన ఒకదానితో నొకటి కొట్టుకొనకుండ విడిగ నుండవలెను.

రంగు :—సామాన్యముగా బూడిద రంగుగ లేక తెలుపుగ నుండవలెనుగాని తదితర రంగులతో కలసియుండరాదు.

6 గుంసూరుజాతి (Gunsoor Breed)

గంజాంజిల్లాకు ఉత్తరభాగమునందు చూత్రము ఈజాతి పశువులు కనపడును. ఇవి మిక్కిలి చురుకుదనముగలిగి పనిచేయును. బండ్లులాగుట కెక్కువగా నుపయోగింతురు. గుంసూరు శాలూకాలోను ఆ యా ప్రాంతములందును పచ్చికబయళ్ళెక్కువగానుండును. కాని అవి యెంతమేసినను తదితర పశువులతో సమానములుగావు.

లక్షణములు

తల :—చిన్నదిగ, చదునుగల ముఖముగలిగి యుండవలెను.

నాసలు :—వెడల్పుగ, నేత్రములు విశాలముగ నుండవలెను.

కొమ్ములు :—లోపలికిగాని, ముందునకుగాని పంగియుండవలెను.

మూపురము :—బాగుగా పెరిగియుండవలెను.

శరీరము :—చతురముగా, దట్టముగా, మంచి రోమ్ముకగలిగి, మంచి బలమైన నడుముగలిగి యుండవలెను.

గంగడోలు :—పలుచగా రోమ్ముకపరచి వ్యాపించియుండవలెను.

తోక :—శిలనుండలను దాపుచు ఆకారముగ కొరడావలెనుండి చివరవెండ్రుకల పుచ్చుండవలెను.

పాదములు :—అందముగా గట్టిగా నుండవలెను.

రంగు :—పలుచగానుండు బూడిదరంగు. కలిగి యుంకునుగాని అన్నిరంగుల పశువులుకూడ నుండును.

ఎత్తు :—మూపురము వెనుకభాగము 42 నుంచి 46 అంగుళముల ఎత్తువరకుండును.

7 బ్రాహ్మణజాతి (Brahmana Breed)

బ్రాహ్మణ పశువులయొక్క సాంప్రదాయము ఈవిధముగ నుండునని చెప్పుదురు. పూర్వమొక హిందూరాజు ప్రయాణముచేయుచు మార్గమధ్యమున అజాగ్రత్తతో చూడబడుచున్న కోడెదూడల గుంపునుజూచి సాక్షాత్తు భగవంతుడగు శివునియొక్క వాహన

ఆవుకడుపులో దూడతప్పుదారిలోనున్న సూత్రమునుపయోగించి తీయుము.

ములను నందులు ఇట్లుజాగ్రత్తలో చూడబడుచున్నవి గదాయని మనస్సున నొచ్చుకొని ఆప్పటి నుండియు ఈ క్రిందివిధమున చేయుటట్లు ఆజ్ఞాపించెను:—

సీతిపరులందరు తమతమ బంధువులు చనిపోయినపుడు ఆగ్రామములోని మంచి తెలుపురంగుగల కోడెమూడను వెదకి దానిని ఈశ్వరాగ్రణముచేసి తగుపరి దూడ స్వేచ్ఛగా నెటుపంటి పొలములోనైనను మేయుటకు అచ్చుపోసి అబోతులను విడచు చుండునట్లు ఏర్పాటుచేసిరి. కాని క్రమక్రమముగ దానియందుండు భక్తిగ్గి పోలైనంత తప్పు-వధరలో దొరకు నెట్టికోడెనైనను తీసికొనివచ్చి అట్లు అబోతులుగా చేయ మొదలిడిరి. ఈ ఆచార మిప్పటికిని గలదు. దీనిని బ్రాహ్మణజాతి కోడెయందురు.

లక్షణములు

అచ్చుపోసి విడువబడు అబోతు సకల సల్లక్షణములుగలిగి ఉత్తమోత్తమమైన వృషభమైయుండవలెను. దీనినిగూర్చిన శాస్త్రసాంప్రదాయములు భారతాది గ్రంథములందును, సమస్త ధర్మశాస్త్రములందును ఉండుటచేతను, గ్రామములో చదువుకొన్న పురోహితుని ఆడిగిన ఆతిని దానిని పుస్తకములనుండి చెప్పును.

11 సింధుజాతి (Sindhu Breed)



సింధుజాతి ఆబోతు

దూడబొడ్డుపుండును కొమ్ములతో పొదువనియట్లు.

ఈజాతి పశువులు సింధుదేశమునందలి కరాచి, హైదరాబాదు పట్టణములందును సింధునది లోయలోను విస్తారముగా గాననగును. ఇండియాలోని పశుజాతులలో నిది మిక్కిలి స్వచ్ఛమైనట్టియు ప్రత్యేక లక్షణములు గలిగినట్టియు జాతులలో నొకటి.

ఈదేశమునగల పాడిపశువుల జాతులలోనిది విస్తారముగా లభించుచున్నది. సింధుదేశమున ఈజాతి పశువులు పాడికేగాక పాటునపకూడ ననుకూలించును. ఎద్దులు తదితరజాతులంత చురుకైనవి గాకపోయినను నిలుకడగా పనిచేయును. కరాచీకి వెలు పల నిది పాడిజాతిగనే పరిగణింపబడుచున్నది. ఆపనికే దీని యభివృద్ధి చేయదగి యున్నది. ఆనేక శతాబ్దములనుండి ఈ పశువులు పెరుగుచుండిన ప్రదేశమున కితర ప్రదేశములతో సంబంధము లేకుండుటచేతనే ఈ పశుజాతి యింత స్వచ్ఛముగనున్నదని చెప్పవచ్చును. వాని నివాసస్థానమునుండి తదితరచోట్లకు దీసికొనిపోయి వివిధపరిస్థితుల యందుంచినను అలవాటుపడుట ఈజాతి మంచిలక్షణము.



సింధుజాతి ఆవు

ఎగుమతి

ఇనుకఎడారిలో పుట్టి పెరిగినను ఈజాతి పశువులు తేలుగనుండు రంగూనువంటి ప్రదేశములందుగూడ బాగుగా పెరుగుచున్నవి. స్వదేశమున నవి మేతకొరకు వెదకు

తెలిసితెలియని పశువైద్యులతో వైద్యము చేయించకు.

కొనవలసి యుండును. ఇవిగాక సింధుజాతి పశువులు మెసపొటేమియా, బర్మా, ఫార్మోజా, బెలూచిస్థానము, పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రము, మోరీను, బోర్నియో, సింహళము మొదలగు ప్రదేశముల కన్నిటికి ఎగుమతి యగుచున్నవి. మరియు నీదేశము నందలి మరి యెన్నో జాతి పశువులను ఇట్లు వివిధపరిస్థితుల కలవాటు పడగలవని చెప్ప నలవికాదు.

ఆవి స్వతసిద్ధముగ కష్టమున కోర్చుట కలవాటుపడియున్నవి. అంటువ్యాధులు వాని కంతగా సోకవు. సింధుపశువులలో నితరలక్షణము లేవియు బయటపడకపోవుటచే నిది స్వచ్ఛమైనజాతిగ నెంచబడుచున్నది.

సింధుజాతి లక్షణములు

శిర : —పొడుచుగను, నొసలు వెడల్పుగను, ఉన్నతముగను నుండును.

చెవులు : —పెద్దవిగనుండి కొంచెము వ్రాలియుండును.

కన్నులు : —పరిశుభ్రముగ, ఎడముగనుండును.

కొమ్ములు : —పరిమాణమునందును, వైఖరియందును పలువిధములుగ నుండును. కాని సామాన్యముగ పొడుచుగ లావుగ నుండును.

శరీరము : —వెడల్పుగ మందముగ పొడుచుకొళ్ళపై సమర్పుబడి యుండును.

గంగడోలు : —బొడ్డును వ్రేలాడుచుండును. రొమ్ము వెడల్పుగనుండును.

మూపురము : —మధ్య పరిమాణముగలిగి యుండును.

తోక : —పొడవుగ నల్లని పుచ్చుగలిగి ఆందముగ నుండును.

పొదుగు : —కొంచెము కండగలిగి వ్రేలాడుచుండును.

చన్నులు : —పెద్దవిగనుండి సముచిత సమర్పుబడియుండును.

ఎముకలు : —బలముగనుండును. చర్మము పలుచగనుండి. రోమములు మృదువుగ నుండును.

తూకము : —ఆవులు ఎద్దులుకూడ మధ్యపరిమాణము, తూనికయుగలిగియుండును.

ఆకారము : —పొదిమట్టమైన ఆకారమును ఆందమును గలిగియుండును.

12 నాగపూరుజాతి (Nagapur Breed)

ఈజాతి ఢిల్లీప్రాంతము నుంచి లేబడెను. నాగపూరు ఉత్తర హిందూస్థాన ములయం దక్కడక్కడగూడ గలదు. మూర్ఖులకు బలహీనముగా నుండును. గుంటి మంతవడిగా పరుగెత్తగలవు. ఈజాతి ఆవులు చాల మచ్చికగలవిగా నుండును. ధన

అన్నివ్యాధులకు వాసులువేసే పశువైద్యుని దూరముగాకొట్టు.

వంతులు ఈజాతి ఎడ్లను బండ్లుకట్టి సర్దాగా షికార్లు చేయుచుందురు. వీని రెండు కొమ్ములమధ్య ఉబ్బెత్తుగానుండును. తోక పొడుగుగానుండి పుచ్చు నలుపురంగుగల వెండ్రుకలతో గుబురుగానుండును. మూపురము ఎత్తుగానుండి అందముగా నుండును. ఇవి 66 అంగుళముల యెత్తువరకు పెరుగును.

13 పంజాబుజాతి (Punjab Breed)

వీనినే షహివల్ జాతి లేక మాంటొగొమెరిజాతి యందురు. ఇవి పంజాబులో పుట్టి అమృతసర్, లైలాపూర్, లాహోర్, కొనెవల్, మధ్యలోను పెంచబడుచున్నవి. ఈజాతి పశువులు హిందూదేశములో నున్న జాతులకంటె చాల పన్నెక్కినవి. ఇచ్చటనుండు జాతి 1911 వ సంగిలో కర్నల్ మెంట్సన్ పలన స్థాపింపబడి పోషింప బడుచున్నవి. ఈతను మిలిటరీ ఫారములన్నిటిలోను పరీక్షించి తెప్పించెడివాడు. 1912 వ సంవత్సరములో ఈ పశువులు మేయు ప్రాంతములందు కాలువలు కొలతలు త్రవ్వబడి పశువుల కనుకూలములేపడజేసి గోధుమలు, ప్రత్తివిత్తులు, మొదలగునవి పండించుట మొదలిడిరి. ఈ జాతిని పోషించుటపగాను కొంతమంది రైతులకు పంజాబు గవర్నమెంటువారు కొన్నిభూముల నిచ్చిరి.

ఈజాతి ఆవులు బాగుగా పాలిచ్చును. ఒక్కొక ఈతకు 7, 10, 16 వేల పౌనుల పాలిచ్చెడివి. ఒక్కొక ఈతకు 270 దినములవరకు సరాసరిలెక్క చూడగా పాలిచ్చెడి మంచిఆవు 4500 పౌనుల పాలనిచ్చెడివి. గిత్తలను రెండుసంవత్సరములమధ్య పనులు చేయించెడివారు. ఆవు నాలుగు సంవత్సరములలో నిచ్చెడి పాలు మంచివని చెప్పుదురు.

లక్షణములు

తల :—పురుచగ, నొసలు వెడల్పుగ ఉన్నతముగనుండి కొంచెము ముందుకు పచ్చియుండును.

కన్నులు :—శుభ్రముగ, ఎడముగ నుండును.

మూతి :—వెడల్పుగ చెవులు పెద్దవిగ నుండి కొంచెము వ్రాలియుండును.

మెడ :—పొట్టిగ నుండును.

కొమ్ములు :—పరిమాణమునందును, వైఖరియందును పలువిధములుగ నుండును. కాని సామాన్య పురచగ, మందముగ నుండును.

శరీరము :—చిన్నదిగ, వెడల్పుగ, మందముగ, పురచకాళ్లపై సమర్పబడి యుండును. విశాలముగల ఎదుర్రొమ్ము గలిగియుండును.

గంగడోలు :—కిడరములుగలిగి మడతలు మడతలుగా నుండి బొడ్డును క్రిందాడుచుండును.

మూశ్రము :—మధ్య పరిమాణముగలిగి యుండును.

తోక :—పొడవుగనుండి వెండ్రుకలతుచ్చ సేలపుతాడనట్లు అందముగనుండును.

పొదుగు :—కొంచెము కండగలిగి క్రిందాడుచుండును. ఎముకలు బలముగ నుండును. చన్నులు పెద్దవిగ సమానముగ నుండవలెను.

కాళ్ళు :—పొట్టిగ, బలముగనుండును. పాదములు చిన్నవిగ నుండును.

ఆకారము :—ముదిమట్టమైన ఆకారము, అందము కలిగియుండును.

రంగు :—ఎరుపు లేక నలుపు ఎరుపు కలసినవిగా నుండవలెను. అందముగను మృదువగను వెండ్రుకలుకలవిగా నుండును.

ఆవులపొదుగు, చనుమొనలు పెద్దవిగానుండును. ఆవుల వయస్సులో పెద్దదైన కొలది పొదుగు ఊగులాడుచుండును.

14 తార్‌పార్కర్‌జాతి (Tarparkar Breed)

ఇవి సింధుప్రాంతములందున్నవి. షహివల్‌జాతితో కొంచెము పోలియున్నను సింధుజాతికన్నను కొంచెము పెదవిగ నుండును. ఈజాతి మిగుల సాధువైనది. బూడిద, తెలుపురంగు కలిగియుండును. 750 నుంచి 950 పౌనుల తూకముగలిగి యుండును. ఎద్దులు బరువులులాగును. రెండున్నర సంవత్సరముల వయస్సువచ్చినది అగాయతు పని చేయించుదురు. ఈనిన తరువాత పాలనిచ్చుకాలము 270 దినములవరకుండును. ఒక్క-ఈతకు 260 నుంచి 350 పౌనులపాలవరకు నిచ్చును. ఈతకు మధ్య 100 దినములు పట్టిపోవును.

లక్షణములు

తల :—పొట్టిగ ముఖమునిడుపుగ నుండి కండ బాగుగానుండును.

చెవులు :—నిడుపుగనుండును.

కొమ్ములు :—పొట్టిగ దృఢముగనుండును.

వీపు :—తిన్నగా వెడల్పుగా నుండును.

పిరుదులు :—ఏటవాలుగ లోక సేలనుఆసుకొని అందముగ వచ్చుగలిగి యుండును.

పొదుగు :—ఈభాగము చక్కని పాలశరములుగలిగి చన్నులు సరియుగస్థానములలో నమరియుండి అందముగానుండును.

శాస్త్రము తెలిసిన పశువైద్యుల పూజించు.

కొంబాయిజాతి (Bombay Breed)

ఈజాతినే గిరిజాతిలేక కతియవార్‌జాతి అనియుందురు. ఈజాతి పశువులు రాజపుటానాలో పశ్చిమభాగమందును, బొంబాయి రాజధానిలో ఉత్తరప్రాంతములందును, పంజాబునకు దక్షిణభాగములోను కూడ యున్నవి. ఈ ప్రాంతములందు తచ్చికబయళ్లు ఎక్కువగా నున్నవి. ఈజాతి మిగుల పౌరుషముగలది. క్రూరమృగముల చేష్టలు గలిగియుండుటచేత రైతులు వీనిని తమ యిండ్లదగ్గరనుంచి చాలా జాగ్రత్తగా మేపుదురు. మంచి ఆబోతుతో సంపర్కము చేయించినచో ఆవులు మంచి సంతతిగలిగి పాలెక్కువనిచ్చును. ఈజాతిలో నాలుగైదు ఆబోతులుచేరి భయంకరము లగు సింహములనుకూడ చంపును. పూర్వము ఈజాతి ఆబోతులు యుద్ధములయం దుపయోగింపబడెడివి. దినమునకు 30 పౌనులు పాలుయిచ్చెడి ఆవు ఆంబాలడైరీ ఫారంలో గలదు. కతియవార్‌లో ఈజాతిని ముఖ్యముగా పోషించుదురు. కొంక్రేజుజాతి గుజరాతీలోను, అహమ్మదాబాదునకు మధ్యగా 50 మైళ్ళ చుట్టుప్రక్కలలోనున్న ప్రదేశములలోను గలవు. ఈజాతి హాల్సిజాతిని పోలియుండును. ఇవి బరువులులాగుటకుపయోగించును. తెలుపు, బూడిదరంగు గలిగియుండును. ఈజాతి పరిశ్రమకు, వ్యవసాయమునకు ప్రఖ్యాతిజెందినవి.

గిరిజాతి లక్షణములు

చెవులు:—ఈజాతి పశువులకు చెవులు మిగుల పొడవుగానుండి వంగియుండును. స్వచ్ఛమైనజాతి పశువుల చెవులు ముడుచుకొనివ ఆకులవలెనుండునని చెప్పుదురు. ఈ పశువుల చెవుల లోపలిభాగము ఎల్లప్పుడు పైకి కనపడుచుండును.

ముఖము:—ఈజాతి పశువులలో ముఖ్యముగా ఎద్దులకు నిర్దిష్టమైన ఎముకతో గూడిన నొసలుచే కన్నులు కప్పబడియుండుటవలన ముఖము నిద్రమత్తుతోనున్నట్లగపడును. ఈపశువు నోటిభాగము సామాన్యముగు వెడల్పు గలిగియుండును. కన్నుల దిగువభాగము నుంచి ముఖము ఉండవలసిన దానికన్న సన్నముగ శుభ్రముగ నుండును. తల ముడుతలుపడి చివర ఆకులవలె వ్రేలాడుదు లోపలిభాగము పైకి కనపడుచుండును.

వెన్ను:—బలిష్టముగను, నూటికను నుండును. కొని వృద్ధాప్యము వచ్చిన పశువులవీపు వంగియుండును. ఈజాతి పశువులయందు తొంటిఎముక ఇతరజాతి పశువులకన్న నిర్దిష్టముగా నుండును.

తోక:—పొడవుగానుండి తుచ్ఛతో దాదాపు నేలనుతాకుచు కొరడావలె నుండును.

చర్మము:—అందముగా మృదువుగా నుండును. జాగ్రత్తగా పెంచని పశువు చర్మము మృదువుగా నుండదు.

రంగు :—దాదాపు ఎర్రపురంగుగా నుండును. స్వచ్ఛమగుజాతి పశువులపు శరీర మంతయు రంగుగలిగి యుండును. ఇంకను రంగులలో మచ్చలుకూడ యుండును.

మెడ :—సామాన్యముగు పొడవుగలిగి సన్నముగానుండును. ఈజాతి పశువులు తలను పైకెత్తి యుంచును.

మూపురము :—పెద్దదిగానుండి ఎగురుగాను ధ్వనును.

గిడ్డోలు :—ఎర్రపురంగు సన్నటి పొడవు సామాన్య పొడవుగలిగియుండును.

కొమ్ములు :—మూలమై నొసటుగలిగి వెనుకకు, బయటకు పొడుచుకొనివచ్చి తదుపరి పైకిపోయి లోపలికి వంకరతిరిగి చివరకొన ప్రకాశములు వెనుకకు తిరిగి యుండును.

16 భగ్నారిజాతి (Bhaguari Breed)

ఈజాతి పుట్టుస్థానము బొలూచిస్థానములోని జకోబాబాద్‌కు ఉత్తరముగా నున్న "భాగ్" రాజ్యమున్ను, సింధుగాష్ట్రి పరిసరములలోనున్న ప్రదేశములును నయి యున్నవి. ఈప్రాంతము పృథ్వీహీనమైన ప్రదేశముగానుండి శీతోష్ణస్థితియందు విపరీతమగు మార్పులు కలిగియుండును. ఇచ్చట వ్యవసాయము "నారీ" నది పరీవాహమూలముగా జరుగుచుండును. ఇచ్చట వ్యవసాయకాలము చాల తక్కువగుటచే నీటిని సద్వినియోగ పరచుకొనుటకై పాలములను ఎత్తుగానుండు గట్టులను వేయుచుందురు. ఈ గట్లపైన పశువులపు పుష్టినిప్పగల గడ్డిని పెంచుచుందురు. లేదా ధాన్యపుపైరు కండతోగాని, పశువులపు ప్రత్యేకముగావేయు పైరుతోగాని పెంచెదరు. ఈజాతిలో రెండురకములు గలవు. (1) జకోబాబాద్ చుట్టును, నారీలోయలోను చిన్నజాతి భగ్నారీగలదు. (2) ఉత్తరముగా వ్యాపించియున్న ఎగుపనారీలో పెంచబడుచున్న పెద్దజాతి భగ్నారీపశువులు గలవు. ఈజాతి ఆవులు పాడికి పెట్టినదిపేరు.

లక్షణములు

తల :—ముఖము సామాన్యవెడల్పుగలిగి యుండును. ఈ పశువులు పొడవుగానుండి బాగుగావంగిన ప్రక్కకైమకలతోను, బలసుగు యెముకలతోను, కండరములతోను యుండును.

మెడ :—నిడుపుగానుండును. పురుచగా పొందలుదేరిన చెవులుండును. బలిష్టముగా ఏటవాలుగానుండు పృష్ఠములు, నిడుపుగానుండు వీపు కలిగియుండును.

శరీరము :—పొడవుగ, దట్టముగ నుండును; శరీరపురంగు తెలుపుగ లేక బూడిదరంగుగా నుండి మెడ, మూపురము, భుజములయందు ముదిరినరంగు దాదాపు తెలుపురంగుగా నుండుచు.

కాళ్ళు :— ముగా పొడవుగా నుండును.

అయిందానికి కానిదానికి బడాయి చూపించకు.

తోక :—పొడుగ్గాటి పుచ్చుతో గుదికాలునపను, భూమికిని సగమెత్తుపరకు పెరిగియుండును.

17 హల్లీకర్‌జాతి (Hallikar Breed)

ఈజాతిపశువులు ముఖ్యముగా మైసూరుఎస్టేటులోని తుంకూరు, హాస్సాన్ మరియు మైసూరుజిల్లాలోను పెంచబడుచున్నవి. ఈజాతిలో అనేకరకములుగలవు.



హల్లీకర్‌జాతి ఆబోతు

వీనిలో కొంచెము మార్పుగలరకపు పశువులు మైసూరు రాజ్యమంతటిలోను, ప్రక్కనున్న రాష్ట్రములోను, ఇంకకొన్ని ప్రదేశములందును దొరకును. ఇతరజాతులకు వీనికి కొమ్ములే పూర్తిగుర్తు. ఉన్నతమగు నొసలే ఎక్కువ ఉన్నతత్వము లక్షణము.

లక్షణములు

తల :—మంచి ఆకారముగానుండి నల్లని ముట్టెతో అంతమొందును. పొడవుగానుండుము.

నొసలు :—మధ్యభాగమున నాగటిచాలుమాదిరిగ నుండి దాని కిరుప్రక్కల ఉబికియుండును.

గురువుపై పంగనామాలు పెట్టే పరమానంద శిష్యులు చాలామంది యున్నారు.

కొమ్ములు :—శిఖనుంచి వెనుకకు తిరిగియుండును. ఆట్లు కొంతదూరముపోయి చివరకు సన్ననిసూదులవలె ఆంతమొందును. ఆ చివరభాగము నలుపురంగుగా నుండును. ఆవి చివరనుంచి తలదగ్గరవరకు వచ్చునపుడు మంద మెక్కువగును. పశువు మేయు నప్పుడు దానికొమ్ములు మూపురముదగ్గర వరకు మెడను తాకును.

చెవులు :—పొట్టిగా నున్నితముగా నుండును.

గంగడోలు :—పలుచగానుండును. వెన్ను పొడవుగానుండును.

డెక్కలు :—పలుచగా, చిన్నవిగా నుండును.

తోక :—నల్లనిపుచ్చుతో గుదికాళ్లవరకు వ్రేలాడుచుండవలెను.

రంగు :—ముఖమునందును, గంగడోలు పైను, శరీరముయొక్క క్రిందిభాగమునను లేతబూడిదరంగు మచ్చలుండును.

౬ దేవరకోటజాతి (Devarakota Breed)

ఇండియా గవర్నమెంటువారు ఈమధ్యనే కృష్ణాజిల్లాలో దేవరకోటపరగణా ప్రాంతములందుండు పశువులను పరిశోధించి దేవరకోట పశుజాతిగని పేరుపెట్టిరి. చల్లపల్లి రాజాగారి ఎస్టేటులో ఇట్టి సాంప్రదాయముగలజాతి గలదు. ఇటీవల బెజవాడలోజరిగిన అఖిలభారత పశుప్రదర్శనమువారు ఈజాతి పశువులకు మంచి బహుమానములొసగిరి.

ఈజాతి పశువులకు ఎరుపురంగుమీద తెలుపుమచ్చలుగాని, నలుపురంగుమీద తెలుపుమచ్చలుగాని యుండి ఆన్నిలక్షణములు సరిగానుండవలెను.

౭ అలంబాడిజాతి (Alambadi Breed)

ఈజాతి కొండజాతి పశువులవలె నుండును. మైసూరుస్టేటునకు దగ్గరగానున్న మదరాసురాష్ట్రములోని ఉత్తర కోయంబత్తూరు జిల్లాలోను, ఉత్తర సేలంజిల్లాలోను కనుపించును. మైసూరుజాతిని పోలియుండును. అరణ్యములలో మేయును. ఈజాతి కోడెలను ఒక సంవత్సరము వయస్సులో పెద్ద ప్రదర్శనములలోపెట్టి కష్టపడి పనిచేయు ఎద్దులుగా తయారుచేసి రైతులకు అమ్ముదురు. కోడెలు చురుకుగాను, బలముగాను సాహసముగాను ఉండును. ఇవి బండిలాగుటకు మోటుపని చేయుటకు ప్రసిద్ధికెక్కినవి. ఇవి లాగుడునకుపయోగించుజాతి. ఈజాతి ఆవులుమాత్రము పాలనంతగా ఈయవు.

లక్షణములు

తల:—సామాన్యముగా నుండును. నొసలు ఆందముగనుండును.

కొమ్ములు:—వెసకకు తిరిగియుండును.

సారాంశము లేలిసికోలేరుగాని విమర్శించటానికి మొనగాళ్లు.

చెవులు:—పొడవుగానుండి నిక్కబొడుచుకొని యుండును.

కన్నులు:—విశాలముగ, మృదువుగ నుండును.

మెడ:—పొట్టిగ, మందముగనుండును.

శరీరము:—లోతుగ, ప్రక్కటెముకలు దట్టముగ, బలమైన భుజములు గలిగి యుండును.

వీపు:—ఆందముగనుండును.

తోక:—పొడవుగ చివరపుచ్చుగ నుండును.

కాళ్లు:—పొట్టిగ మంచి బలముగలిగి యుండును.

పాదములు:—గట్టిగ పెద్దవిగ నుండును.

చర్మము:—నలుపుగ లేక గోధుమరంగుగా నుండును.

౭౮ బర్గూర్ జాతి (Bargur Breed)

ఈజాతి పశువులు మద్రాసురాష్ట్రములోని కోయంబత్తూరు జిల్లాలోని బర్గూరు కొండలలో విస్తారముగా నున్నవి. మైసూరుజాతిని పోలియుండును. కాని వానికన్న చిన్నవిగాను, ఎక్కువ పాండ్రముగాను యుండును. ఊబ్బిన నొసలు మైసూరుజాతి వలె స్పష్టముగా కనిపించవు. ఇవి చాలా ఆదరముగా నుంచును. ఇని మూర్ఖజాతి యగుటవలన శిక్షణచేయుట చాలా కష్టము. ధైర్యములోను, శక్తిలోను, సాహసించుటలోను, కదను త్రొక్కుటలోను, వేగములోను, ఉత్కృష్టమైనజాతి యందురు. ఈజాతి పశువులు ఎరుపురంగును, ఎరుపులో తెలుపురంగును, తెలుపులో ఎరుపురంగురంగును, తెలుపులో బూడిదరంగురంగును యుండును. ఆవులు పాలనంతగా నీయవు.

లక్షణములు

తల:—ఆందముగా పొడవుగా ముట్టెవరకు వ్యాపించియుండును.

నొసలు:—ఊబికియుండును.

కన్నులు:—చూచుటకు భయంకరముగా నుండును.

చెవులు:—ఒకమాదిరి పొడవుగానుండి నిక్కబొడుచుకొనియుండును

మెడ:—పలుచగా మృదువుగానుండును.

గంగడోలు:—పలుచగా చిన్నదిగా నుండును.

శరీరము:—వంగిరోమ్ములు దట్టముగా నుండును.

పాదములు:—దట్టముగ చిన్నవిగి నుండును.

రంగు:—తెలుపు, బూడిదరంగుగాని, ఎరుపు తెలుపు మచ్చలుగాని యుండును.

విద్వత్ లేని శుశ్రూషల్లను పశువైద్యానికి తీసికొనుటంత పొరబాటు మరొకటిలేదు.

౭। ద్యోనిజాతి Deoni Breed)

నైజాం రాజ్యపు పశ్చిమమునను, పశ్చిమోత్తరమునను ఈజాతి పశువులు విరివిగా నున్నవి. బొంబాయిరాష్ట్రములోని ధన్నిజాతిని పోలియుండును. ఏద్దులపు వ్యవసాయములో ఎక్కువ నేర్పరితనము గలదు. సాధారణముగా ఈజాతి కర్ణియు వార్లో నున్న గిరిజాతిని కొంతవరకు పోలియుండును. నైజాందేశపు ఆవులవలె ఈ జాతి ఆవులు పాలపు పేరుగాంచియున్నవి.

ధన్నిజాతి (Dhanni Breed)

ఈజాతి పశ్చిమోత్తర రాష్ట్రములో అట్టక్, పంజాబులో జీహిలమ్, రావల్‌పిండి ప్రదేశములలో పెంచబడుచున్నది. పశువులు అంత పెద్దవికాక సామాన్యముగా నుండును. చురుపులోను, దున్నుటలోను, ఎక్కువ ప్రాముఖ్యత వహించినవి ఈ పశు



ధన్నిజాతి ఆబోతు

వులు వర్షములు విస్తారముగాలేని ప్రదేశములందు పెంచబడుటవలన ధాన్యపుపైరు కంపతోగాని, వీనికి ప్రత్యేకముగా వేయబడిన పైరుతోగాని మేపెదరు. ఆవులు మాత్రము పాడికి పనికిరావు.

చదువులేదు : పశువైద్యమంతా నాకే తెలుసు నంటాడు మా మూర్ఖ శిష్యుడు.

లక్షణములు

తల :—సామాన్యపొడవుగా నుండును. కొమ్ములు చిన్నవిగానుండి ఎత్తైన తలభాగమునుంచి ప్రక్కలకు వైకి వంగియుండును.

చెవులు :—చిన్నవిగ, చురుకుగ నుండును.

మూపురము :—ఎద్దునకు తగినంత పెద్దదిగాలేని మూపురము ఎరుపుగానుండును.

చర్మము :—పదులుగానుండక బిగువుగానుండును.

కాళ్ళు :—చక్కగానుండును.

శరీరము :—పశువునకు మించినపొడవు శరీరముగలిగి, పొడవుగల వెన్నుగలిగి యుండును. బాగుగా వంగిన ప్రక్కలెముకలుండును.

రంగు :—తెలుపు శరీరముపై నల్లని మచ్చలుగాని, ఎరుపు మచ్చలుగాని యుండును. ఈమచ్చలు కొన్ని పశువులయందు శరీరమంత సమానముగా నుండును. మరియు కొన్నిపశువుల శరీరమంతయు నల్లటి మచ్చలుండుటయే ముఖ్యలక్షణములు.

23 కిల్లారిజాతి (Killari Breed)



కిల్లారిజాతి ఆబోతు

బొంబాయిరాష్ట్రపు దక్షిణభాగములోనున్న షోలాపూర్, సతారా జిల్లాలలో పెంచబడు కిల్లారిజాతి పశువులు ప్రసిద్ధిజెందియున్నవి. ఆకృత మహాల్ జాతియండి వుద్భవించినను వాని యంత దట్టముగాగాని, చురుకుగాగాని, గుణములోగాని, మంచి ఎద్దులతో తులతూగ గలవిగాని వుండవు. ఉత్తర దేశమందలి బూడిద, తెలుపు పశువుల నెత్తురుకూడ వీనితుందున్నది.

ఇవి కష్టపడి పనిచేయును. మేత కరవుగానున్నను ఓర్చుకొను స్వభావముగలవి. అవి నాగలిపనులకు, బండ్లులాగుటకు, ప్రసిద్ధి జెందియున్నవి.

లక్షణములు

తల:—మైసూరు ఎద్దులవలె దట్టముగు తలయుండునుగాని అంత ప్రాముఖ్యముగనుండదు. కొసలు సన్నముగానుండును.

కొమ్ములు:—తలపైభాగమునుండి వైకిపోవును.

గంగడోలు:—విస్తరించి యుండును.

తోక:—గుదికాలునకు కొంచెము క్రిందవరకువచ్చి నల్లనిపుచ్చుతో క్రేలాడుచుండును.

24 కృష్ణవెల్లీజాతి (Krishnavelly Breed)

కృష్ణానదీ తీరప్రదేశమునను, బొంబాయిరాష్ట్ర దక్షిణప్రాంతములందును, హైదరాబాదు స్టేటునందును నల్లరేగడ భూములలోను ఈజాతి పశువులుండును. వీనిని రైతులు ధాన్యపు పైరుకంపలతోను, ప్రత్యేకముగా వేసిన పైరులతోను, మేపుదురు. ఎద్దులు మిగుల బలిష్ఠములుగ నుండి నెమ్మదిగ లాగుడుపనులకును, నల్లరేగడభూములలో బరువైన నాగలిపనులకు నుపయోగపడుచున్నవి. ఆవులు బాగుగా పాలిచ్చును. ఇవి ఒక్కజాతినుండి ఉద్భవించినవి కాకపోవుటవలన వీనిలో అనేక మార్పులు కనుపడుచుండును.

రంగునుబట్టియు, సామాన్యలక్షణములనుబట్టియు, ఈజాతి ఉత్తరపు బూడిద తెలుపు పశుసంతతియని తెలుపునుగాని జాగ్రత్తతో పరిశీలించిన మైసూరు పూర్వపు జాతి నెత్తురుకూడ వీనిలోనున్నట్లు తేలును.

లక్షణములు

శరీరము:—పొడుగగా, లావుగానుండి వెడల్పుబలముగల కొమ్మును కలిగియుండును.

మెడ:—తురుచగా, బలముగా నుండును.

కాళ్ళు:— పొడవుగా నుండును.

రోగనిదానము తెలియక మందులుగుడ్డి వైద్యులవలన ప్రయోజనములేదు.

తల:—ఉండవలసినదానికంటె చిన్నదిగానుండును. కొసలు సామాన్యముగా నుండును.

కొమ్ములు:—బయటవైపునకు వంకరతిరిగి చిన్నవిగా నుండును. కొని సామాన్యముగా సైజాలోను, ఆకారములోను ఇవి మారుచుండును.

మూపురము:—బాగుగా విస్తరించి ఎదురుగా నుండవలెను.

చెవులు:—మొనలుదేరిన చిన్నచెవులుగానుండి ఎక్కువగా వంగియుండరాదు.

తోక:—గుది కాలునకు, నేలకు సగముదూరమువచ్చు నలుపురంగుగల తుప్పు వెండ్రుకలతో సామాన్యపొడవుగ నుండవలెను.

24 మెహవతి (కోసి) జాతి (Mehavati Breed)

ఈజాతి ఆల్వార్ పశ్చిమప్రదేశములలోను, భరతపురపు ఎస్టేటులోను, పెంచబడు చున్నవి. హరియానాజాతికి వీనికి చాలా సంబంధమున్నది. కొని వీనియందు గిరిజాతి పశువుల రక్తమెక్కువగా నున్నది. ఇవి బండిపనులకు, దుక్కికి ప్రసిద్ధిచెందినవి.

సామాన్యముగా వీనిరంగు తెలుపుగానుండి తల, మెడ, భుజప్రదేశము, పృష్ఠ భాగము ఒకమాదిరి నలుపుగా నుండును. అచ్చటచ్చట గిరిజాతి పశువుల రంగుకూడ కన్పట్టుచుండును. హరియానా జాతికివలెనే ఈజాతి పశువుల కాళ్లుకూడ పొడవుగా నుండును. గాని వీని శరీరము వానియంత దట్టముగా నుండదు.

లక్షణములు

తల:—కొసలు ఎత్తుగానుండును. ముఖము సన్నగా, పొడవుగా నుండును.

కొమ్ములు:—తల వెలుపలి భాగమునుండి వచ్చు కొమ్ముల చివరభాగములు వెనుకకు వంగుటకు ప్రయత్నించునట్లుగా నుండును.

శరీరము:—లేలిక కాళ్లతోనున్న పొడవుగల శరీరముండును.

గంగడోలు:—విస్తరించియుండును. మూపురము బాగుగా పెరుగును.

తోక:—గుదికాలునకును, నేలమను సగభాగమువరకుండి నల్లని తుప్పుతో వ్రేలాడుచుండును.

25 నిమారిజాతి (Nimari Breed)

ఈజాతి నర్మదానదీతీరమున పెంచబడుచున్నది. నర్మదకు దక్షిణమునవున్న కిల్లారిజాతికిని, రాజాపుటానాలోనున్న గిరిజాతి పశువులకును ఈజాతి ఉద్భవించినది. ఇవి చురుకుగా పనిచేయుగల జాతియని పేరుగలదు.

పశువైద్యము చేసేవారందరిని రైతులాకకంటితో చూడాలి.

లక్షణములు

తల :—ఎత్తైన నొసలుగలిగి ఒకమాదిరి పొడవుగానుండును.

చెవులు :—సామాన్యమగు పొడవు వెడల్పు గలిగియుండును.

కొమ్ములు :—తల బయటభాగములో పుట్టి వెలుపలికి పైకి వంకరతిరిగి చివర మొనలు లోపలకు తిరుగును.

శరీరము, పీపు :—పొడవుగానుండును. సామాన్యముగా వంగిన ప్రక్క-ఎముకలతో, వంగుచున్న పృష్ఠభాగములు కలిగానుండును.

గంగడోలు :—సామాన్యముగా నుండును.

కాళ్ళు :—నిమపుగా, శుభ్రముగా నుండును.

తోక :—సన్ననిపుచ్ఛంతో నేలను తాపుచుండును.

డజ్జల్ జాతి (Dajjal Breed)

ఈజాతి పంజాబు రాష్ట్రములోనున్న డేరఘాజీఖాన్ జిల్లాలో విస్తారముగా పెంచబడుచున్నవి. ఈజాతి భగ్నారిజాతినుండి ఉద్భవించినదే. నూరు సంవత్సరములకు పూర్వము ఈజిల్లాలోనికి ఉత్పత్తిభాగక్కై ఈజాతిపశువులు పెంచబడెను. క్రమేపి ఈజాతి ప్రసిద్ధికెక్కినది.

ఈజాతి పశువు చాలావరకు భగ్నారిజాతి లక్షణములుగా నుండును. ఇవి పంజాబులోని ఇతర ప్రదేశములందు లాగుడుపశువులకు విస్తారముగా ఉపయోగపడుచున్నవి.

గూలావ్ జాతి (Goolao Breed)

ఈజాతి మధ్య పరగణాలలో ఎక్కువగానున్నది. సింధువారా జిల్లాలోను, వాహాలోను వీటిని ఎక్కువగా పెంచుచుందురు. కోడెలు చిన్నవయస్సున మేపు చాలనందున బలహీనముగా కనుపించును. బాగుగా మేపిన ఉపయోగమైనపనిచేయు ఎద్దులుగా తయారగును. ఆవులు మంచిపాలనిచ్చును.

పోన్వార్ జాతి (Ponwar Breed)

ఈజాతి పశువులు సాధారణముగా పిలిభిట్ జిల్లాలోని టెహాపీల్‌లోను, ఖేరి జిల్లా పశ్చిమోత్తర భాగములలోను దొరుకును. ఈజాతి పశువులు చురుకుగాను, పౌరుషముగాను యుండును వాటంతటవే మేయుట కిచ్చగించును. ఆయిదు సంవత్సరములకు వయస్సు వచ్చును. లాగుటలో ఎద్దులు ప్రసిద్ధి. ఆవులు పాలకు శ్రేష్ఠమైనవి.

30 లోహానిజాతి (Lohani Breed)

ఈజాతి సరిహద్దు రాష్ట్రములలో పశ్చిమోత్తరముగ ఉత్తరప్రదేశ్ జిల్లాలలోను, బెలూచిస్తానములోని రఖ్‌నీ ఏజెన్సీలోను యున్నది. పంజాబులోని డేరాయిస్‌మాయిల్ ఖాన్ జిల్లాలోకూడ కొద్దిగా కనుపించును. కొండ ప్రదేశములలో లాగుటకు ఈజాతి మంచిది. ఈజాతి పశువులు పాలు బాగుగా నిచ్చును.

కొండజాతి పశువులను పోలిచిన్నవిగానుండును. ఎరుపులో తెలుపుమచ్చలుగల రంగులోనుండును. ఆవులు రోజుకు పదిపౌనుల పాలవరకు యిచ్చును.

31 హరియానాజాతి (Hariana Breed)

ఢిల్లీరాష్ట్రములోను, పంజాబురాష్ట్రములోని గోర్‌గాతక్, హిస్సార్, గుర్గాన్ జిల్లాలోను ఈ జాతి పశువు లెక్కువగా నున్నవి. కలకత్తా తీరపట్టణములకు హరియానా జాతి పశువులను పాడిగోరకు ఎగుమతిచేయుచున్నారు. ఆగ్రాఔధ్, భరతపూరు ప్రదేశములలో ఈజాతిని ఎక్కువగా ప్రేమించుదురు. త్వరగా గుక్కిడుచున్నటకు, రోడ్లమీద బండ్లులాగుటకు ఈజాతి ఎద్దులు చాలా పనికివి. పాడికిమాత్రము చాలా మంచివి.

32 కెన్‌వారియాజాతి (Kenwariya Breed)

ఈజాతి బండేల్‌ఖండ్, మిర్జాపూర్‌జిల్లాలోని కెన్‌వారి పొలగుటను ప్రసిద్ధిగానున్నది. పన్నా రాజ్యములోను, బీజవర్, ఛత్తర్‌పూర్, ఆజగార్ స్టేటులలోను, ఈజాతిని పెంచుచున్నారు. ఇవి బలిష్టముగ, తీవ్రముగ నుండును చిన్నజాతి పశువులు. ఆప్రాంతపు పనులకు ఈజాతి పనికివచ్చును. రోడ్లమీద బండ్లులాగుటకు, వ్యవసాయమునకు కెన్‌వారియాజాతి పశువులు ప్రసిద్ధిగాంచినవి.

షహీవాల్‌జాతి

ఈజాతి పంజాబురాష్ట్రము సాగులోకి తీసుకురాకపూర్వము దక్షిణమున, మధ్యభాగములోనున్న మెట్టభూములలోను అడవులలోను సహజసిద్ధముగా తిరుగుచూ మేస్తూవుండెను. ఈజాతి పశువులకు, ఉత్తర పడమర ప్రదేశములలో వ్రజ్ భగ్నార్‌ప్, హరియానస్, నాగోర్‌ప్, ధన్నిసు జాతులకు, రకములలో కొద్దితేడా కన్పించుచూవుంటుంది.

ఈజాతి సామాన్యముగా కొంచెము ఎరుపులోకూడిన కపిలవర్ణముగలదిగాను, కొద్ది తెలుపుగాను వుండును. కొన్నిపశువులకు గోధుమవర్ణముగాను, కొన్నింటికి చాల భాగాలలో తెలుపువుండును. అని మామూలుగా పొడుగుగా నుండును. కాలు మచ

రెండవ పశువైద్యుడుండే మాగ్రామ పశువైద్యునికి గిట్టదు.

గాను మందముగాను వుండును. కొని పాలుఇచ్చుటలో చాలామంచివి. వీటి చర్మము చాల ఆందముగా నుండును. ఈజాతి పాలుఇచ్చుటలో ప్రసిద్ధిచెందుటవలన నివి ఇతరప్రదేశాలకు పట్టణాలకు ఎక్కువగా ఎగుమతి చేయబడినవి. ఈజాతి ఎద్దులు కొత్తు దిగా చేసేపనికి మాత్రమే ఉపయోగము. బండి లాగుటలో మామూలుగా అంత మంచివికావు.



షహీవాల్ జాతి ఆవు

ఆని వెడల్పాటి తల, లావుగాను పరచగాను వుండే కొమ్ములు, బరువైన శరీరము ఆందమైన చర్మము కలిగియుండును. మగవాటికి లావైన మూపురము వుండును. గంగడోలు పెదదిగానుండును. తోక భూమిమీద ఆనుకొనేటట్టుగా బారుగానుండును. మరియు ఆవులకు విశాలమైన పాదుగుగలిగి యుండును.

విదేశమందలి పశుజాతులు

జెర్సీజాతి (Jersey Breed)

ఇంగ్లీషుఛానల్లోనున్న జెర్సీ అను ద్వీపములో ఈజాతి పశువులు గలవు. ఆ యా రాజాలీ ద్వీపములో నున్న పశుసంతతిని వృద్ధిచేయుదలచిరి. తదితర దేశముల నుండి యెవరైన ఆ చిన్నదీవికి పశువులను దెచ్చుకొనినయెడల వారికి దండన విధింప

పసిబిడ్డ; పశువు ఒకటని వైద్యము చేయాలి.

బడెను. ఈకారణములవలన ఆనేక శతాబ్దములనుండి ఈ చిన్నదీవుల పశువులు అన్య జాతి సంపర్కరములేక కేవలము స్వజాతిపశువులై జాతిసంబంధములగలవి కావలసి వచ్చినవి. కాని మొదట నవి అంతగా పాలిచ్చెడివిగావు.

18వ శతాబ్దములో పెద్దకోగమునువ్యాధి యూరోపుఖండములో పశ్చిమభాగము లో వ్యాపించినది. కాని ఒక శతాబ్దమువరకు ఏజాతిలోకి కలసి యేమియులేదు. 1850 వ సంవత్సరమువరకు చిన్నచిన్న సంఖ్యలలో ఉత్తరమెరికాకు దిగుమతిచేయుట నారంభించిరి గాని 1870 వ సంవత్సరమువరకు అంత ఎక్కువ దిగుమతి లేదు. ఆప్పటినుంచి ఈజాతి ప్రతి సంవత్సరము చాలా అభివృద్ధిగాంచుచుండెడిది.

జెర్సీజాతి ఆవులు

ఈ జాతి ఆవులు తెలుపురంగుగానుండును. వీనిని బంకపిల్లరంగు ఆవులందురు. కాని మొత్తముమీద ఒకేరంగుగల ఆవులను కొనువారు చాలామంది యుండెడివారు. రంగుభేదములేకయే కొనుటనూడ జరుగుచున్నది. ఈ జాతి ఆవులు చాలా సుకుమారమైనవి. ఇవి చిన్నజంతువులగువలెను, సాధుత్వము గలిగియుటవలెను, పెంచుటకు వీలుగా నుండుటవలెను, ప్రతిరైతు కావలెనని కోరదగుచున్నవి. కాని వీనిని సరిగా పోషించకపోయినయెడల వీటికి కోపము, తామసము, ఎక్కువై ఆలిగి మేత, నీరు మానునట. యజమానుని పొడుచునట. పాలుసరిగా నీయక తిప్పలు పెట్టునట. అందుచేత ఏజాతిని కొనినరైతు చాలా జాగ్రత్తగా పోషించును. ఇవి అంత ఎక్కువగాను, తక్కువగాను పాలనీయక సమానముగా నిచ్చుచుండును. ప్రపంచములోనున్న ఆవులలో జెర్సీఆవులతో సమానముగా నుంచిపాలిచ్చు ఆవులెక్కడనోతప్ప అంతటను కన్పట్టవు. ఈజాతికి లెదురులేదు. చేపలు, ద్రాక్షపండ్లు, లేదుగు, గడ్డి మొదలగు నవి సాధారణముగా పెట్టబడుచుండును. చేపలు తినిన పశువుల పాలు దుర్వాసనగా నుండును.

లక్షణములు

తల:—చిన్నదిగా, అందముగానుండును.

కన్నులు:—కాంతిగలిగి సాధుత్వము ను ఉట్టిపడుచుండును.

చెవులు:—పొట్టిగనుండి కదలుచుండును.

కొమ్ములు:—లేడికొమ్ములవలె అందముగానుండును.

మూపురము:—ఏటవాలుగానుండును.

శరీరము:—తోకవైపు శరీరమంత విస్తరించి యుండును.

పొదుగు:—పాలతిత్తులు మిక్కిలి విస్తరించి రమ్యముగా పృద్ధిచెందుననిగా నుండును.

కీలెరిగి వాతపెట్టాలిగాని ఇష్టమువచ్చినట్లు పెట్టితే ఆ వైద్యునే కొల్చాలి "గాతముడు"

గెరన్సీజాతి (Guernsy Breed)

జెర్సీజాతికన్న ఈజాతి ఆకారములో పెద్దవై దృఢత్వముగల ఎముకలుగలిగి బలిష్ఠములుగా నుండును. వీనివలన తయారైన గోమాంసము చాల ప్రశస్తమైనది. ఈజాతిలో జెరన్సీ, ఆల్డర్నీ, హార్క్, హీరం, దీవులలోని పశువులుకూడ చేరియున్నవి. ఈ జాతికూడ ఇంగ్లీషు ఛానలులోనున్న జెరన్సీ ద్వీపములోనన్నవి. ఇవికూడ ఫ్రాన్సు నుంచి వచ్చినటులనే తెలియుచున్నది.

19 వ శతాబ్దములో జెర్సీ, జెరన్సీ ఆవులను ఇంగ్లండు దేశమునకు ఎగుమతి చేసినపుడు రెండుజాతుల కంతభేదములేపండ నుండెను. ఈ రెండుజాతులను కలిపి ఆల్డర్నీ నుంచి ఎగుమతి చేయుటవలన ఈపేరు వచ్చినదని తెలియుచున్నది. ఆక్కడ గొప్పరేవు పట్టణముండుటవలన ఎగుమతి యయ్యేడివట. ఈరెండుజాతులు ఉత్తరమెరికాకు ఎగుమతి చేయబడినపుడు మొదట యేజాతియైనది కనుగొనుట కష్టమైనదట. కాని కొంతకాలము నకు ఈరెండుజాతుల భేదములను తెలిసికొనుటచేత కష్టములేపండ జేసిరి. దిగుమతి చేయ బడిన జెర్సీ ఆవులలో పోల్చిచూచినచో జెరన్సీ ఆవులు తక్కువగానుండును. ఈజాతి ఆవులు యునైటెడ్ స్టేట్సులోని కెనడాదేశములో నెక్కువగానున్నవి. వీనిపాలు జెర్సీ ఆవులకంటె పెద్దవి. యుక్తవయస్సువచ్చిన ఆవులు 1200 పౌనులు తూగును.

ఈ జా తి ర ం గు

శరీరమంతయు నొకరీతిగా నుండక తెలుపుమచ్చలుండును. గోధుమ, ఎరుపు, బూడిద, నలుపురంగులమీద తెలుపుమచ్చలు గలవియును, కొన్ని దేహమంతయు మచ్చలు గలవియును, చారలు గలవియును మంచివని యెంచుదురు. జెరన్సీ జాతివెన్న, రంగుగలిగి చిక్కగా నుండును. వారమునకు 10 లేక 12 పౌనుల వెన్నవరకు పచ్చును. ఒక్కొక్కఆవు సంవత్సరములో 700 నుంచి 750 గ్యాలనుల పాలవరకు యిచ్చు చుండును. జెరన్సీద్వీపములోనే 8 వేల పశువులుగలవు.

షార్ట్‌హార్న్‌జాతి (Shorthorn Breed)

ఈజాతి పశువులు 1800 వ సంవత్సరములో నార్తంబరులెండులోను, డర్‌హామ్ యార్క్‌లోను, లింకోలన్‌లోను యెక్కువగా నుండెడివి. డర్‌హామ్, న్యూయార్క్‌ లలో ఈజాతి వృద్ధిజెందినది. ఈజాతినే ఆరంభమున డర్‌హామ్‌జాతియని పిలచెడివారు. గ్రేటుబ్రిటనులో షార్ట్‌హార్న్‌జాతికి పేరువచ్చిన తరువాత ఉత్తరఅమెరికాలోను, యితర దేశములోను, డర్‌హామ్‌జాతియని పిలచుచుండెడివారు. హాలెండు దేశమునుంచి దిగు మతి చేయబడిన ఎద్దులవలన యిక్కడజాతి ఆవులను దాటించుచు పశుసంతతిని వృద్ధి చేసెడివారు.

వస్తుగుణాలు తెలియవుగాని వీరువాలనిండా మందులే.

ఈజాతి రంగులు

ఈజాతికి ఎరుపు, తెలుపు, ధూమ్రము మున్నగు రంగులు స్వభావసిద్ధముగా నుండెడివి. పాడిపశువులు ఎరుపురంగు కలిగియుండెడివి. తెలుపురంగుగల గిత్తజాతి కూడ యెక్కువగా నుండెడిది. తెలుపురంగుగల గిత్తలను వెయ్యిగిన్నిలపు కొనుచుండెడి వారు. చారలు, మచ్చలుగలవి ఈషార్తార్న్ జాతిలోలేవు. పశువుల పెదవులు, ఆంగిలి, నోరు, కనురెప్పలు, మున్నగునవి కండబట్టి ఎఱుపురంగు గలిగియుండవలెను. వెండ్రుకలు లేని శరీరభాగమున నలుపురంగుగగాని, మబ్బురంగుగగానియుండినచో నాణ్యముచేయరు. తర్మము తెలుపుగా నుండవచ్చును. ఈజాతి కొమ్ములు పొట్టివిగను, కొద్ది వంకరగను, ముందునకు ఏటవాలుగను నుండును. ఎద్దుల కొమ్ములకంటె ఆవుల కొమ్ములు నిడుపుగను అందముగను యుండును. నలుపురంగుగల కొమ్ములుగలిగిన ఆవులను నాణ్యము చేయరు.

ఈజాతి వంగసము

1800 వ సంవత్సరములో నీజాతి నానాటికి వృద్ధిజెందుచుండెడివి. మంచిఎద్దుల చరిత్రలుగలిగిన పుస్తకములను ఆప్పుడప్పుడు ఈజాతిని పోషించు మహానీయులుదగ్గర నుంచుకొనుచుండెడివారు. ఈజాతిలో పన్నెక్కిన దూడలు వానిశల్లులను పోలినవై యుండవలెను.

1737 లో దూడగానుండి స్టడ్బుల్ వంశవృద్ధికి కారణమైయున్నది. 1777లో పుట్టిన హుబ్బాక్ ఈ షార్తార్న్ జాతికి మూలాధారమై వంశవృద్ధిజేసినది. చార్లెస్, రాబర్టకోలింగు 1780 లోనే ఈజాతిని మంచి ఉన్నతదశలోనికి తెచ్చిరి. మంచి వంగ సమునేరి భాగుగా పోషించెడివారు. దేశమంతయు నీజాతినిగూర్చి విమర్శించి పోషించు టకు తగిన ప్రోత్సాహమిచ్చుటచేత వారిరువురిపేర్లు బయటపడచ్చినవి. ఇందువలన ఈషార్తార్న్ జాతి యున్నైటెడ్ కింగ్డంలోనికెల్లను మంచి పేరుగాంచినది.

బూత్‌షార్ట్‌హారన్ జాతి (Butu Shorthorn Breed)

1900 సంగలో ఇద్దరు మహానీయులు ఈజాతిని వృద్ధిలోనికి తీసికొనివచ్చిరి. ఈజాతి పాలకంటె మాంసమున కెక్కువగా ప్రసిద్ధికెక్కినది. వేసవిలో పచ్చికయు, చలికాలములో ఎండుమేతయు, నీజాతికిమేపి భాగుగాబలిపించి అచ్చటకూడ అప్పుడప్పుడు వీనిచే పోటీపందెములు వేయించి గెలుపొందించి మంచిపేరులోనికి రాగలుగు నట్లుచేసిరి. పాలకొల్లుగలవి, నలుపురంగుగలవి, మంచికండగలవి, అగు ఈజాతిపశువులు మంచిపేరుతో నుండెడివి.

రోగనిదానము తెలియదుగాని గోడపు పెద్దబోర్డు.

పాలిచ్చు షార్తార్ జాతి (Shorthorn dairy Breed)

డెయిట్సు షార్తార్ జాతి ఆవులు పాలిచ్చుటలో మిగుల ప్రసిద్ధిగాంచినవి. ఈజాతినుండి తీయబడిన పాలను సమీపముననున్న ఐస్క్రీములలో ఉప్పుచుండెడివారు. దూడలకు పాలుతక్కువగానుంచి ఎక్కువగా పితుకుటవలన పశుజాతి కొంతవరకు క్షీణించినది.

గ్రేట్ బ్రిటన్‌లోను ఇతరదూరదేశములలోను ఈ పాడిపరిశ్రమ అభివృద్ధిలో నుండెను. రిచర్డు స్ట్రాట్స్, జోట్సీలర్, జాన్ తొరంటన్ మొదలగు మహానీయులు ఈషార్తార్ జాతిని బాగుగా పోషించుచు 1900 సంవత్సరము మొదటిదశకములో బాగుగా పాలిచ్చు ఈజాతి పశువులకు బహుమూల్యమిచ్చుచుండెడివారు. 1905వ సంవత్సరములో కొంతమంది కలిసి సంఘముగా నేర్పడి ఈజాతిని వృద్ధిలోనికి తెప్పించుటకు ప్రచారము చేసిరి. ఒక పెద్దమనిషిదగ్గర పాలుతీయించి పాలయొక్క శుభ్రతనుబట్టియు, తూకమునుబట్టియు వానికి బహుమానము లిచ్చెడివారు.

నాలుగు సంవత్సరములు ఆవు యీనిన మూడుసెలలలోపుగా కనీసము 25 పౌనుల పాలనిచ్చినచో గాని బహుమానము లేక సర్టిఫికెట్టు పొందజాలదు. నాలుగు సంవత్సరములు అంతకు పైవయస్సునున్న ఆవు కనీసము 8 వేల పౌనుల పాలీయవలెను. నాలుగు సంవత్సరముల పయస్సుగల ఆవు ఆరునేలపౌనుల పాలీయవలెను. ఈ పాలయొక్క పరిమాణములను తేలికగా తెలిసికొనుటకుగాను రికార్డు తయారు చేయుదురు. కొన్ని కేసులలో పాలు నిత్యము కొలుచుట కష్టము. కొన్నిటిలో వారమున కొకసారి రెండు సార్లు కొలుచుదురు. ఈపైచెప్పిన పశువులు వంశపరంపరగా వచ్చినవి.

నాన్‌పెడిగ్రి షార్తార్ జాతి

(Non Pedigree Shorthorn dairy Breed)

ఇంగ్లండు ఉత్తరభాగములోను, స్కాట్లాండులోను ఈజాతి పెంచబడుచున్నది. ఇంగ్లండున కీశాన్యదిక్కునున్న ఈజాతి పశువులను పోషించు మహానీయులు పాడి పరిశ్రమలో అజాగ్రత్త చేయుచుండెడివారు. ఎద్దులను ఎండిపోయిన ఆవులను మాంస పరిశ్రమకనియు, బాగుగా పాలిచ్చు ఆవులను పాడి పరిశ్రమకనియు రెండు భాగములుగ విడదీసిరి.

ఐర్లండులో నిప్పటికికూడ ఈజాతి పశువులున్నవి. నూరు సంవత్సరములక్రిందట లాంక్‌షైరునుండి ఇంగ్లండుదేశములో నితరభాగములనుండి తేబడిన లాంగ్‌హారన్సుజాతి పశువులు చాలావరకు వృద్ధిలోనుండెడివి. కాని క్రమేణ షార్తార్ జాతి ఎద్దులయొక్క వృద్ధి ఎక్కువగానుండెను. వ్యవసాయ డిపార్టుమెంటువారును, రాయల్ దూబ్లీసాసయిటీ వారును షార్తార్ జాతి ఎద్దులయొక్క వృద్ధిని బాగుగా వ్యాపింపజేసిరి. విరిష్ షార్తార్ జాతులు ప్రతి సంవత్సరము ఇగ్లండుకును స్కాట్లాండునకు విరివిగా పంపబడుచుండెడివి.

మా ఎద్దు చచ్చినా బ్రతికినా, డబ్బుముందుమాత్రము కట్టుకోవాలట.

హియర్‌ఫోర్డ్‌జాతి (Hereford Breed)

ఈజాతి ఇంగ్లండులోనేగాక ఆస్ట్రేలియా, దక్షిణ ఆమెరికాలలోనుండెడిది. మాంస మెక్కువ తయారుచేయుటలోను, దూరదేశములకు ప్రయాణములు సునాయాసముగా చేయుటలోను, పచ్చిక యెచ్చట బాగుండునో అచ్చటనే నివాస మేర్పరచుకొని బాగుగా బలియుటచేతను, ఈజాతి పేరు గాంచినది. ముఖము, కడుపు, గొంతుక, కాళ్లలోపలి భాగము, తోకచివర, తెలుపుగను కొమ్ములు తెలుపు లేక బూడిదరంగుగను యుండును. ఈజాతి క్షయరోగమును బొందజాలవు. తీక్ష్ణమైన నూర్నూరక్కి కంటికి తగిలినపుడు వేడిమికి బెదరునంత సుకుమారత గలిగియుండును. అందుచేత గోధుమ రంగుగల కనుగ్రుడ్డున్న పశువును నాణ్యమును చేయుదురు. డెవన్ సాసెక్స్ జాతుల వలె దక్షిణ ఇంగ్లండులోనున్న రెడ్ జాతినుండి ఈజాతి వచ్చుచున్నది.

19 వ శతాబ్దమువరకు లాగుట కుపయోగించెడి ఎద్దులను బాగుగా పోషించెడివారు. ఈ ఎద్దుల భుజములపద్ద ఎత్తుగలిగి ఆకారములో పెద్దవిగా నుండును. 18 వ శతాబ్దములో ఇంగ్లండుయొక్క మధ్యభాగమునను తూర్పుభాగమునను ఈజాతి ఎద్దులను కొని అమ్ముటలో ప్రసిద్ధిగాంచినవి. ఒక పోటీపందెములో ఈజాతికి, 185 బహుమానములును తదితరజాతుల సన్నిటికి 190 బహుమానములును ఈయబడెను.

ఎబర్డీన్‌ఏంగస్స్ (Aberdeen Angns)

పోర్‌షన్‌షైర్, అబర్డీన్‌షైరులోను ఈజాతి యుండెడిది. పోర్‌షన్‌షైర్ కాపురస్తుడు విగ్‌వాక్సన్ ఆను పెద్ద వ్యవసాయపరుడు ఈజాతినిపరిచి సృష్టిచేయుచుండెను. ఆతని తండ్రి ఆతనికి ఈ ఎలుపుజాతిలోను చిన్నాని ఆరు పశువులనిచ్చెను. దగ్గరనున్న మార్కట్టులో నిటువంటివానిని ఖరీదుచేసెను. ఎబర్డీన్‌షైర్ కాపురస్తుడు విలియం మెకోంబా ఇతరులకంటె శ్రద్ధవహించి బాగుగా పనిచేసెను. ఈయన పోషించిన జాతులద్వారా రెండు బహుమానములు పొందెను.

1873 వరకు ఉత్తరమెరికాలో ఏజాతి కనుపించెడిదికాదు. కాని దరిమిలా హియర్‌ఫోర్డు జాతివలె ఇప్పటివరకు ఉత్తరమెరికాలో ఏజాతి పశువులుండునన్నవి. స్కాట్లండుదేశములో పెరుగు ఈజాతి పశువులు పరిశ్రమలో మంచివి. మాంస పరిశ్రమకుకూడ ఈజాతి ఉన్నతిపైనది. షార్తారన్ హియర్‌ఫోర్డు జాతులంత పెద్దవికావు.

ఇవి పుట్టియసు కాళ్లుగలిగి చూచుట కందముగానుండును. వాని యాకారము నవు తగినంత తూకముగలవై యుండును. ఇవి గుండ్రని యాకారముగలిగి యెత్తుపెరు మించిన నిడుపుగలిగి ఎముకల నిర్మాణము అందమునిచ్చును తగినంత కండగలిగి నలుపు రంగుగానుండును. షార్తారన్ జాతి ఈజాతి పశువులను దాటుచుండెడివి. ఈజాతికి కొమ్ములుండవు. మాంసపరిశ్రమకు మాత్రము ప్రసిద్ధిగాంచినవి.

పాలు వెన్న పట్టు బొచ్చు చర్మములు జంతువులవలన కలుగుచున్నవి.

డెవాన్‌జాతి (Devon Breed)

ఈజాతి సాసెక్సుజాతిని పోలియుండును. ఎబర్డీన్, యాంగస్‌జాతిమాదిరి నిర్మాణము గలిగియుండి మాంసపరిశ్రమను మంచివిగా నుండెను. శరీరము ఎరుపురంగుగానుండి అచ్చటచ్చట మచ్చలుండును. ఆవుల కొమ్ములు పొట్టిగానుండి కొంచెము వంకరగా నుండును. ఎద్దుకొమ్ములు తిన్నగానుండి కొంచెము ఏటవాలుగా నుండును.

బ్రిటిష్ హోల్‌స్టీన్‌జాతి (British Holstene Breed)

ఈజాతి ఆకారములోనించుమించుగ షార్తార్‌న్ జాతియంత పెద్దవై పాడిపరిశ్రమకు అనుకూలమైయున్నవి. కపిల, నలుపు తెలుపు కలసినరంగు, తెలుపురంగు, నలుపురంగు, ఈజాతికి చెందియుండును. కొని వీసర గులు చూచుటకు ముచ్చటగా నుండును. తల నిడుపుగ పొడుగుగ నుండును. కొమ్ములు షార్తార్‌న్ జాతికివలె ముందునకు వంగి చూచుటకు ఆందముగానుండును. మెడ సన్నముగనుండి పొడవుగానుండును.

ఇతరజాతులతో పోల్చిచూచిన యెడల వీనిరొమ్ము లోతుగా వెడల్పుగానుండి బాహుళ్యభుజముగలిగి ఇతరజాతుల రొమ్మునకు మించియుండును. కడుపు లోతుగలిగి విశాలమైనదిగా నుండును. హాలెండులోను అమెరికాలోను ఈజాతి యెక్కువగా నుండును. ఇతర ఇంగ్లీషుజాతులన్నిటికంటె ఈజాతి పాలెక్కువయిచ్చును. పాలు అంత రుచికరమైనవిగావు. ఈజాతిని ప్రతిచోట యుంచినచో పాడిపరిశ్రమ కనుకూలముగా నుండును. ఈదేశములో నీజాతిని పాడిపరిశ్రమకున్ను మాంసపరిశ్రమకున్ను వాడుదురు.

కెర్రీజాతి (Kerry Breed)

ఈజాతి తేలికగా చురుకుగా శుభ్రముగా అందముగా నుండును. చిన్నతల, అందమైన నిడుపైన శరీరము, చిన్నసీర్లలు, జీవకళగల కన్నులు గలిగియుండును. శరీరము నలుపురంగుగలిగి పాదుగునూనె తెలుపుమచ్చలుండును. ఎరుపురంగుగలవానిని ఈజాతిలో చేర్చుకొనెదరు.

ఈజాతి ఆవులు పాడికి శ్రేష్ఠమైనవి. వీనిపొదుగు చక్కగా సమర్పబడి విశాలముగా నుండును. సామాన్య మేతతిని పాలనిచ్చును. పాలిచ్చుటలో నితరజాతులకంటె వన్నెకెక్కినవి. ఈకెర్రీజాతి ఆవులు 36 పౌనుల పాలను అందునుంచి $3\frac{1}{8}\%$ వెన్నయు, $8\frac{1}{2}$ పౌనుల పాలలో $4\frac{1}{2}\%$ వెన్నయు కలిగియున్నది. ఈజాతి ఆవులు 900 పౌనులును, ఎద్దులు 1000 పౌనులును బరువుకలిగియుండును.

డెక్‌స్టర్ జాతి (Dexter Breed)

ఈజాతి కేవలము పలుపురంగుగాని, ఎరుపుగుగాని కలిగియుండదు. కెర్రీ జాతికన్న ఈజాతి గుండ్రని యాకారము కలిగియుండును. కాళ్ళు పొట్టిగానుండి మంచి బలముగనుండును. మెడ పొట్టిగ అందముగ నుండును. కొమ్ములు నిడుపుగ మందముగ నుండును. దీని పుట్టుకచరిత్ర సరిగా తెలియదు. ఇది బహుశా డెక్‌స్టర్ అను జాతిశలన పుట్టించబడిగాని లేక లిమ్మెరిక్, కార్క్, సమీపప్రదేశములలో ఐరిష్ ఆవులశ కెర్రీఎద్దులతో దాటబడి పుట్టి వృద్ధిగాంచబడిగాని యుండవచ్చును. డెవన్, కెర్రీజాతుల మిశ్రమమువలన ఈజాతి కలిగినదని ప్రొఫెసర్ విలసనుగారు తెలిపిరి.

ఫ్రెంచి కెనడియన్ జాతి (French Canadian Breed)

ఫ్రాన్సువారు కెనడాకు పలసవచ్చినపుడు తమతోపాటు ఫ్రెంచివారు కొన్ని ఆవులను తీసికొనివచ్చిరి. వీనినే ఫ్రెంచికెనడియన్ ఆవులందురు. మొన్నటివరకు వీనిలోకల్లీ చాలా తక్కువ. కాని ఈమధ్య జెర్సీఆవులను వీనికి కల్లీజరిగినది. ఆకారములో జెర్సీఆవులవలె నుండును. ఇవి బూడిదరంగు, పలుపురంగుగ నుండును. వీనికి తగిన తగు మేతలేకపోవటికి తృప్తిపడునట. మిగుల చురుకుగానుండి ఎటువంటి శీతోష్ణస్థితినైనను సహించగలదు.

డార్జిలింగుజాతి (Darjeeling Breed)

ఇవి ఇంగ్లీషుజాతివలెను, ఆడవిజాతివలెను కన్పించును. కొమ్ములు పొడవుగా నుండును. పలుపు ఎరుపు బటాణిరంగుగా నుండును. దినమునకు నాలుగుశేర్ల పాల నిచ్చును.

సౌత్‌డెవన్‌జాతి (South Devon Breed)

ఈజాతి కొన్నిపశువులు ఆకారములో పెద్దవిగ తేలికగ ఎరుపురంగుగలవై డెవన్‌జాతికి భేదించుచు డును. ఛానల్ దీవులలోనున్న తెలుపుఆవులను, ఆల్డర్‌నీస్ ఎద్దులతో దాటించెడివారు. అంతపూర్వము ఈజాతిని హేమ్స్‌ఆని పిలిచెడివారు. 30 సంవత్సరముల క్రిందటి వరకు ఈజాతులయెడ మంచి గౌరవముంచెడివారు. ఈజాతిని దగ్గరదేశములకు ఆనగా దక్షిణాఫ్రికా, దక్షిణమెరికా, యునైటెడ్ స్టేట్సులకు పంపెడివారు. సంవత్సరములో 900 నుంచి 1000 గాలనుల పాలిచ్చును. ఇతరజాతులకంటె నివి పాలనెక్కువనిచ్చును.

ఈజాతి పశువులు శరీర పరిశ్రమలో చేయుగాంచెను. గ్రేట్ బాంకర్ యొక్క ప్రాన్సెస్ క్లార్క్ అనునతడు ఈజాతిని ఆరంభములో పైకితీసెను. తాను చూచినంతలో

వ్య. సాయము చేసుకొనుటకాని కృషితులు, కేవ్యగాంగ్రసుగురు.

మంచివిగానున్న ఈజాతి పశువులను కొని పోషించెడివాడు. హాల్ భాగమునుండి ఈజాతి పశువులు విరివిగా యునైటెడ్ స్టేట్సుకు ఎగుమతిచేయబడు చుండెడివి. సాధారణ జాతులంతే యెక్కువగా అమెరికాలో ఈజాతిని పోషించెడివారుకారు. ఉత్తర దక్షిణమెరికాలోను, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలోను ఈజాతి యుండెడిది. ఈజాతి మధ్యరకముగా పాలనిచ్చును. మాంస పరిశ్రమకు ఎక్కువగను, పాడిపరిశ్రమకు తక్కువగను, ఈజాతులు పెంచబడెడివి. సన్నని తేలిక ఎముకలుగలిగి శరీరము చాల మృదువుగా నుండును. ఇవి మిగుల తెలివిగల జంతువులు. ఈజాతి ఎద్దులు బండ్లు బరువులు లాగును.

సుస్సెక్స్ జాతి (Sussen Breed)

ఈజాతి క్వెంటులోను, సర్రేలోను, ససెక్సులోను మాంసపరిశ్రమకు పెంచ బడుచుండెడివి. బ్రిటీషు పశుజాతులన్నిటిలోను ఆకారములో పెద్దవిగానుండెడివి. ఎరుపు రంగు గలిగియుండును. అవి తిను ఆహారమునుబట్టి కండగలిగినంత మాంసమును యిచ్చు చుండెడివి. ఇవి బరువులు లాగుటలో ప్రసిద్ధికెక్కినవి. అమెరికాకు, దక్షిణాఫ్రికాకు ఈజాతులు పంపబడుచుండెడివి. స్వదేశపు ఆవులను ఈజాతిఎద్దులు దాటుటచే ఈజాతి దూడలు పుట్టుటయు గలదు. ససెక్సుజిల్లాలలో ఈజాతి ఎద్దులపలన ఎక్కువగా పనులు చేయించుచుండెడివారు. ఇవి త్వరలో నశించుచుండెడివి.

గేలోజాతి (Gallow Breed)

ఈజాతి 17 వశతాబ్దమునుంచి పెరుగుచున్నది. స్కాట్లండు నైఋతిదిక్కు వీనికి పుట్టినిల్లయియున్నది. కర్కుడ్రైటు, విగ్టవున్, బ్రిటిష్‌దీవులు, ఇంగ్లండు మొదలగు ఉత్తరభాగములలో నివసించుచుండెడివి. వీనికి చలిగాలి చక్కగా సరిపడును. వీనికి తక్కువమేత మేపినను బాగుగా కండబట్టి బాగుగా వృద్ధిపొందుచుండెడివి.

ఈజాతికి కొమ్ములులేవు. నలుపురంగుగానుండును. ఈజాతిపశువు లిప్పుడుగూడ ఆక్కడక్కడ కన్పించుచుండును. తల పురచగను వెడల్పుగను కన్నులు పెద్దవిగను, శరీరము గుండ్రముగను మంచి నిర్మాణము కలదిగను కాళ్లు పొట్టిగను చర్మము బిరుసుగను వెండ్రుకలు మెత్తగను యుండును. ఈజాతి ముఖ్యముగా శ్రేష్ఠమైన మాంస మిచ్చుటచే పేరుగాంచినవి. ఈజాతిఆవులు దాటుటకు ముఖ్యముగా గణించబడినవి. వీనివంటి కొమ్ములులేని దూడలే పుట్టుచుండును. ఈజాతి కెనడా, ఉత్తరమెరికాలలో వృద్ధిగాంచబడినవి.

వెస్ట్‌హైలాండుజాతి (West Highland Breed)

ఈజాతి స్కాట్లండుయొక్క ఎత్తు ప్రదేశములలోను, వాని దీవులలోను నివసించు చుండెడివి. అన్ని ఇంగ్లీషు జాతులలోనికెల్ల నీజాతి శరీరమునిండ బొచ్చుగలదై, గట్టి

తనముగానుండును. ఇది సంకరజాతి, వీపుతిన్నగను, కాళ్లు పరచగను, ఎదురొమ్ము వెడల్పుగను, శరీరము గుండ్రముగను, గొమ్ములు అందముగను, కండ్లు పెద్దవిగను, ముఖము చిన్నదిగను, నలుపురంగుగానుండి తెలుపుమచ్చలుగను, ఆక్కడక్కడ పనుపు రంగుగను యుండును. కొమ్ములు బలముగలవై కొద్దిగా ముందుకు వంగియుండును.

ఎద్దులకన్న ఆవులకొమ్ములు త్వరగా పైకివచ్చును. కొమ్ములు నిడుపుగలవై యుండును. ఇవి గట్టి పరుసజంతువులగుటచే ఎటువంటి తప్పవేత మేసినను బాగుగా పెరిగి త్వరలో వృద్ధిగాంచుచుండును. వీనికి శీతోష్ణస్థితి సరిపోనందువలనను, తప్పవ మేత తినుటవలనను, ఈజాతి ఆకారములో తదితరజాతులతో సరిపోక చిన్నవిగా నుండును. వీని మాంసము చాల ఉత్తమమైనది. త్వరలో వృద్ధిగాంచు షార్ట్‌హార్న్ మొదలగు జాతులతో వీని ఆవులను దాటించిన కొంతపరకు మంచి జాతిదూడలను కనుచుండును. ఇవి పాలు కొద్దిగా యిచ్చుచుండునుగాని ఒక దూడపమాత్రము సరిపోవును.

రెడ్‌పోల్‌జాతి (Redpoll Breed)

ఈజాతి నార్‌ఫోక్, సఫోక్ అను రెండు ప్రదేశములలో యున్నవి. పురాతనమైన ఎరుపురంగు కొమ్ములుగల నార్‌ఫోక్ జాతియొకటి, కపిలవర్ణమైన సఫోక్‌జాతి యొకటి ఈజాతిలోని భాగములు. కపిలవర్ణపుజాతి పాలు యిచ్చుటలో ప్రసిద్ధిగాంచినవి. నార్‌ఫోక్‌జాతి ఆకారములో చిన్నదిగనుండి మంచి అందముగలిగియుండును. త్వరగా పెరిగి యున్నతమైన మాంసము కలుగజేయును. ఈజాతి ఎరుపు రంగులిగి తోకచివర భాగము, పొదుగుభాగము తెలుపుగా నుండును. ముష్క రంధ్రములు తెలుపుగానుండిన ప్రశస్తమని యెంచుదురు. నలుపురంగుగను, మబ్బురంగుగను, ముష్కరంధ్రములున్న చో మంచి దానినిగా పరిగణించరు. కొమ్ములు చూచుటకు ఆంత వాఞ్ఛనీయమైనవిగావు. రెడ్‌పోల్ సంఘములు గ్రేట్ బ్రిటనులోను, ఐర్లండులోను 1888 లో నేర్పడెను. ఈజాతి గిత్తలను బాగుగా పెరుగనిచ్చి కసాయివానికి మాంసముకొరకు నొప్పగించుదురు. వీని మాంసము లండన్ మార్కెట్టులో ఎక్కువ ఖరీదుపలుకు అమ్ముదురు. ఇవి పాడిపరిశ్రమకు పనికివచ్చుటచే దూరదేశములనుండి అన్నికంపెనీలవారు ఎగుమతి చేయుదురు. యునైటెడ్ స్టేట్సులో గూడ ఈజాతి కనుపడును.

ఎయిర్‌షైర్‌జాతి (Ayrshire Breed)

ఈజాతి 18 వ శతాబ్దములో నుండెడిది. డచ్చిజాతులనుండి ఈజాతి వృద్ధిగాంచ బడినది. ఈజాతి యితరజాతులతో పోలియుండదు. 300 సంవత్సరముల క్రిందట స్కాచ్ జాతులకు ఈజాతికి పోలికయుండెడిదికాదు. స్కాట్లండు నైరుతిదిక్కున ఆది వరకున్న గ్యాల్లోవేజాతిని ఈజాతి తరిమివేసి ప్రపంచమంతటిలో వ్యాపించినది.

ఈజాతి పాడికి ప్రసిద్ధికెక్కినది. చన్నులు చిన్నవిగానుండును. 1906 లో

దుక్కి కాని చేను తాలింపుచేసికూర వ్యర్థము.

చన్నులకొలత చూడగా $2\frac{1}{2}$ నుంచి $3\frac{1}{2}$ అంగుళములవరకు యుండెడివి. అంతకు పూర్వము 2 నుంచి $2\frac{1}{2}$ అంగుళములవరకుండెడివి. అన్నిరంగులలోను తెలుపురంగున్ను, అచ్చటచ్చట తలమీదగ్గరగా ఎరుపు గోధుమవర్ణపు మచ్చలున్ను గలదానిని నాణ్యముగా చెంచుచుందురు. కపిలవర్ణముగల జాతికూడ మంచిదికాదు. 800 నుంచి 1000 పౌనుల పాలిచ్చెడివి.

షార్తారన్ గ్యాల్లోవే జాతులను, ఈ ఎయిర్‌షేర్‌జాతిని, జ్లోస్‌జాతితో పోల్చి చూచినచో ఎయిర్‌షేర్‌జాతి తల, దవుడలదగ్గర లోతుగను, కండ్లదగ్గర వెడల్పుగను యుండును. కొమ్ములు వెడల్పుగా నమర్పబడి పైకిపెరుగును. పొదుగుభాగము శరీరము లో చక్కగా నమర్పబడి చూచుట కందముగా నుండును. డెన్మార్కునకు, యునైటెడ్‌స్టేట్సునకు, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, దక్షిణాఫ్రికాకు ఈజాతులు విరివిగా పంపబడుచుండెడివి. ప్రపంచములో పాలుయిచ్చుటలో ప్రఖ్యాతిగాంచిన జాతులలో నిదియొకటి. ఈజాతికి యెటువంటి తప్పకవిలువగల మేకమేపినను పాలు మాత్రము ఎక్కువగా యిచ్చునుండును. పాలుకూడా మంచిరకములో చేరినవి. వీని పాలలో వెన్నకూడ తదితరజాతుల పాలలోకంటె నెక్కువగా నుండును.

వెల్ష్‌బ్లాకుజాతి (Welsh Black Breed)

ఈజాతి ఇతరజాతులను పోలియుండును. ఇది పురాతనమైనది. వేల్సులో నూరు సంవత్సరముల క్రిందటివరకు ఈజాతికి సంబంధించిన అనేకరకములను పశువులుయుండెడివి. కాని యిప్పటిలో రెండు రకములుమాత్రముండి తదితర రకములు నశించెను. సౌతువేల్సులో ఈజాతి తెక్కువగానుండి పాడిపరిశ్రమను వృద్ధిలోనికి తెచ్చినవి. ఈ నిర్మాణము చాల గట్టితనము మంచినడక గలిగియుండును. సామాన్యముగా అన్ని పనుల కుపయోగపడును. వీనిని కొని అమ్మి లాభము పొందెడివారు. వీని శవమును విలువగా నెంచెడివారు. వీని మాంసమును మొదటిరకముగా నెంచెడివారు.

ఆవులు పాలు బాగుగా యిచ్చెడివి. ఇవి బరువులు లాగుటకు నెక్కువగా నుప యోగించెడివి. సౌతు ఆఫ్రికాకు పంపబడుచుండెడివి. శరీరము నలుపురంగుగనుండును. పొదుగుకూడ నలుపుగ నుండును. తెలుపురంగు గలవాటిని నాణ్యము చేసెడివారుకారు. వీనికొమ్ములు బలముగలవై బాగుగాపెరిగి ఎద్దుల కొమ్ములకంటె దృఢముగలిగా నుండును.

లాంగ్‌హారన్‌జాతి (Longhorn Breed)

ఇంగ్లండునకు పడమరభాగమునను, లీస్టర్‌షైరు ప్రాంతములందును ఈ లాంగ్ హారన్‌జాతి యుండెడిది. రెండువందల సంవత్సరముల క్రిందట ఈజాతి బర్మండు నుండి, షార్తారన్ జాతివలన తరుమివేయబడెను. లాంక్‌షైర్‌లోను యార్క్-

---

మెత్తగా దుక్కియైన నేల వ్యర్థముకాదు.

షైర్‌లోను, క్రావెన్ జిల్లాలోను ఈజాతి విశేషముగా నుండెడిది. డిమ్‌లే కౌపురస్తుడు రాబర్టబెక్వెల్ వీనిని పోషించువారిలో ముఖ్యుడు. ఈజాతిలోని పశువులన్నియు ఆకారములో మార్పు గలిగియుండును. వ్యవసాయము చేయుటలో ఈజాతియెద్దులు ప్రసిద్ధిగాంచినవి. బెక్వెల్ 45 సంవత్సరములవరకు వీనిని శ్రద్ధగాపెంచి తరు ఎర్పాట్లు చేసి అత డవలంబించిన పద్ధతులను ఇతరులకు చెప్పినంగున ఆతని రహస్యపు యేర్పాట్లు అతనితోనే అంతమొందెను.

19 వ శతాబ్దములో ఈజాతి చాల నశించెను. వార్విక్ షైర్ సెంటరులో నిప్ప టికిని ఈజాతి పశువులు 500 వరకున్నవి. వీనికి కండ భాగుగానుండి ఇతర జంతువుల మించియుండును. వీనిరంగు ద్రాక్షపండురంగునవలె నుండును. వీపునూద తెలుపు చార యుండును. నిడుపులోను, కొమ్ముల ఆకారములోను, లాంగుహార్న్ జాతికిని నలుపు వెండ్రుకలుగల షార్తార్న్ జాతికిని భేదము స్పష్టముగా గాన్పించును.

దున్నలు — గేదెల జాతులు (Buffaloes and she Buffaloes)

ఈజాతులు మనదేశమున ఉత్తరభాగమున యున్నవి. హిమాలయ పర్వత ప్రాంతములందును, అయోధ్య నుంచి బూటాను వరకును, వంగదేశమునుంచి పశ్చిమ



ముర్రాజాతి దున్న

తీరమువెనుండు తిరుహోట్ వరకున్న దేశములోను, బ్రహ్మపుత్రానది వ్యాపించినంత వరకుండు దేశములోను, బర్మాలోను మిక్కుటముగా నున్నవి. గేదెలు ఎక్కువగా

చాలుపై చాలుగా దున్నితే చచ్చునేలకూడా పండును.

పాలిచ్చుటవలన ప్రతి పల్లెటూరులోను యున్నవి. దున్నలు బరువులుగల బండ్లులాగుట కును, భూములు దున్నుటకును వినియోగపడుచున్నవి. తెలుపు పశువులపలెనివి ఎండ తీక్ష్ణమును భరింపజాలవు. గేదెలు శరదృతువునందు పొర్లి వేసవికాలము సమీపించు సమయములో ఈనును. మచ్చికపడిన గేదెలు మూడు సంవత్సరములు వచ్చినతరువాత దూడలను పెట్టుచుండును. గేదె సాధారణముగా ఎనిమిదేసి దూడలవరకు పెట్టుచుండును. సాంప్రదాయమునుబట్టి కొన్నిగేదెలు ప్రతిసంవత్సరము ఈనును. తవుడు చిట్టు మున్నగు బలకరమగు వాతపదార్థములు ఎక్కువగా పెట్టుటవలన ఈని త్వరలో పెట్టిపోవును. ఎద్దులతోపాటు దున్నలున్న పాటునకు పనికివచ్చును. మదరాను రాష్ట్రమునందంతటను ఇవిపాటుపడుచున్నవి. వీనికి లావుగ పొడవుగనుండు కొమ్ములుకలిగి వంకరతిరిగి అందాదారుగుల పొడవు గలిగియుండును. రంగు సామాన్యనలుపుగను లేక లేతనలుపురంగుగను యుండును. వెండ్రుకలు తక్కువగానుండునుగాని ఒక్కొకభాగమందు మాత్రము వెండ్రుకల సమూహముండును. పల్లప్రభూములు సారున్నచోట వీనియొక్క యుపయోగ మెక్కువగానుండును. ఇవి నెమ్మదిగా నడచినను పాలము దున్నుటలోను, చెరకుతోటలు దున్నుటలోను, తదితరపనులు చేయుటలోను మిక్కిలి ప్రసిద్ధిచెందినవి.

తోడాదున్నలు (Toda Buffaloes)

నీలగిరికొండలపై పోవువారి కందరికి ఈదున్నలను గురించి తెలిసియేయుండును. అచ్చటనుండు ప్రతి తోడావాడు ఒకటి రెండు కలిగియుండును. సామాన్యముగా నితర చోట్ల నుండువానికిని వీనికిని చాలా వ్యత్యాసములు. ఈదున్నలు తలవంచుకొని నడచును. అవి ఆట్లునడచునపుడు చూచినయెడల భయంకరమైన పక్కలపలె కనపడును. మొదటిభాగమందును, మెడభాగమునందును, మూపురము వెన్నుభాగములందును వెండ్రుకలు దట్టముగానుండును. వానిని మనము ఆజాగ్రత్తగా సమీపించినయెడల అపాయము కలుగును.

అవి క్రొత్తమనుష్యులను చూడగనే తలపైకెత్తి కొంతదూరము వెనుకకు పరుగిడి మరల నిలబడి తానుచూచిన మనుష్యులవంక భయంకరముగ జూచును తలను పైకెత్తుచు వెళ్ళిపోయి ఇంకకొన్ని దున్నలను ప్రోగుచేసికొని ఆసుసిని పొడచుటకై దండెత్తి వచ్చును. కొన్ని సమయములందు ఆ సమూహమంతయును ఒక్కసారి మహోగ్రతజెంది తలలు క్రిందికివంచి అవి దేనినిచూచి కోపముగనుండునో దానిమీదపడి దుమికి చంపివేయును. ఈరీతిగనే పెద్దపులి మున్నగు భయంకరమృగములు సముద్రతీరములం దున్నపుడు ఈ దున్నలగుంపులు వానిమీదబడి చీల్చివేయును.

ఉదకమాండు

తోడాలు నీలగిరి పీఠభూమిమీద 800 సంవత్సరములనుండి నివసించుచున్నట్లు తెలియుచున్నది. దున్నలను గేదెలను పెంచి జీవించుటయే వారి వృత్తియైయున్నది.

శేషెడులోతుగా దుక్కిదున్నుటయు మూరెడెత్తు ఎరువుపెట్టుటయు సమానము.



శ్రీ రావి ఆంకిరెడ్డిగారి ఒంగోలుజాతి ఆవు — తెనాలి.



శ్రీ బోడెపూడి భద్రయ్యగారి పంబెపుగిత్త — చేబ్రోలు గుం. జిల్లా



చేళవాళి గేదె



శ్రీ నూతక్కి వెంకటనారాయణగారి మంచిజాతి ఆబోతు. (చిలువూరు గుం. జి.)

బ్రిటిషుప్రభుత్వము రాకపూర్వము ఈజాతివారే ఆ పీఠభూమికి ప్రభువులైయుండిరి. కాని వారు పచ్చికబయళ్లను మార్చివేసి "ఊదకమాండు" అనుపట్టణమును నిర్మించుటకు ప్రారంభింపగనే వీరిప్రభుత్వము నాశనమైనది. క్రొత్తగాజరిగిన సర్వేలెక్కలనుబట్టి ఒక్కొకతోడా మనిషికి 50 నుంచి 70 ఎకరములవరకున్నదని తెలియుచున్నది. ఈ భూమిమీద ఎకరమునకు రెండణాలకన్న కట్టెడివారు. ఈకన్నతక్కువ వేరొండుకన్న లేదు.

తోడాలుచేయు విచిత్రములు

తోడాలు వివాహములు నిశ్చయించుకొనినపుడు దున్నలను ఒకరికొకరు మార్చుకొందురు. ఆడియే వారిప్రమాణము. మరల వివాహము జరుగునప్పుడు మరొకసారి యట్లే మార్చుకొందురు. చచ్చినమనిషిని శ్మశానమునకు తీసికొనిపోవుటపుడు కొన్ని దున్నలను కూడ తీసికొని వెళ్లుదురు. చచ్చినవానియందు ఆ పరిసర గ్రామములవారు గౌరవము జూపుదురు. దాని మెడలో నొక బొలుసు కట్టియుండును. శ్మశానమునకు వెళ్లిన తరువాత "మీరు వెళ్లుడు, వెళ్లుడు" అను పదముతో దున్నలను గోతిదగ్గరకు తోలినపుడు ఆచట చేదుచ్చారందరును క్రిందనుండు దుమ్మును కొంచెము కొంచెము తీసికొని దున్నలమీద జల్లుదురు. తదుపరి దున్నల నన్నింటిని చంపుటకేమైన అభ్యంతర మున్న దాయని ఆకళవము నడుగుదురు.

చనిపోయిన వారందరికి సంవత్సరీకము చేయుదురు. సంవత్సరీక మొందటిదినమున బలియొసంగుటకు నిర్ణయింపబడిన దున్నలను అవియుండు పశువుల కొట్టములనుండి ఒక సంవత్సరీకమునకు రెంటి మూడింటిని బలియిత్తురు. రెండవ దినమున పెట్టెతో కప్పబడిన శవవాహనమును బయటకుతీయుదురు. పశుశాలయొక్క ద్వారముబయట నొక పెద్దగొయ్యి త్రవ్విన తరువాత ఆచ్చటనున్న పౌరోహితుడు పూజావిధులు గావించును. తరువాత పూజారి పూలదండలతో ఆచ్చటకు తేబడిన దున్నలకగ్గరపచ్చి వానిమీద విసరును. అప్పటికే యువకుల చేత నానావిధకష్టములు పెట్టబడియున్న దున్నలు మార్గము కనపడక గల్లంతు చేయును. కొని వెంటనే తరుగెత్తుకపచ్చి బలియిచ్చిన పశువుల మొండెములను శవవాహనముపదక ఈడ్చుకొనిపచ్చి దాని ప్రక్కనుంచి ఆదరు వేడ్చుదురు. తరువాత జరుగుపని అతి భయంకరముగను క్రూరముగనుండును. ప్రభుత్వమువారీ పద్ధతిని నిషేధింతురని తోడాలు భయపడుచుందురు.

గేదెజాతి

ఈజాతి గేదెలు బాగుగా పాలిచ్చును. పాలు రుచిగానుండును. ఇవి పాలకేగాని తదితర పనులకు పనికిరావు. ఉదయమున నూర్యోదయమునకు ముందే పాలు పితుకుదురు. రాత్రివేళ పశువులను కాపాడుటకు రాతితో గుండ్రముగ పెద్దగోడ కట్టియుం

దుక్కిలో వెడల్పుచూచుకొనక లోతుచూచుకొనుము.

డును. ఆది చాలా బలముగను శత్రువుల సంహరించుటయు పెద్దదిగ కట్టబడియుండును. ఈగోడ మూడు నాలుగడుగులు ఎత్తుండును. వర్షాకాలమునందు పశువులకువచ్చు చలిగాలిని రాకియుండుడ చిన్నచిన్న కిటకములో నాద్వారములు కప్పివేయుదురు. ఈ



ముర్రాజాతి గేదె

పశుశాలమీద నేవిధమగుకప్పయుండదు. వానిని అన్నికాలములయందు వర్షములకు ఎండ లకు విడిచిపెట్టుదురు. చిన్న దూడలను మాత్రము అతి జాగ్రత్తతో అన్ని కాలములం దును కప్పవేసిన చావడియందు కాపాడుదురు.

దక్షిణకన్నడపు దున్నల పందెములు

ఈ ప్రదేశమునందు జెయిన్ బాంట్సు అనునొక హీనజాతి తెగవారున్నారు. వారు చక్కనిదున్నలను పెంచుదురు. వానిలోకెల్ల అందముగలవి కొన్ని మంగుళూరు ప్రాంతమునందున్నవి. ఆ ప్రదేశములందుండు ఇతరపశువులు కొన్ని చిన్నవియగుటచేత అవి వ్యవసాయమునకు పనికిరావచ్చును. దున్నలను పోట్లాడించుటయనిన వీరికి మిగులప్రీతి. ప్రతి ధనవంతుడును కంబ్లమను పవిత్రపంతమైన పొలమున ఈ దున్నల పోట్లాటలకై ప్రత్యేకస్థలమును వదలిపెట్టుదురు. ఈ పందెముల నుపయోగించు దున్నలజత ఆయిదు వందల రూపాయల ఖరీదుండును. వాని నెప్పుడైన ఆరుదుగ దుక్కికి నుపయోగించు దురు. ఆవి పరుగెత్తించబడినప్పుడు వానిదుట్టు మూగియున్నవారు ఆపరుగెత్తు రెండిం

గొత్తెలమంద కట్టుటకంటె లోతుగా దున్నుటమేలు.

టిలో నేది ఎత్తులనుచూచుచు పరుగిడుచో దానినికనిపెట్టి గుర్తించుదురు. ఒక్కొక్కప్పుడు సుమారు ఇరువదిఆడుగుల ఎత్తుగల కటకటాలను నిర్మించుదురు. సామాన్యముగా ని పంచెములు 150 గజముల పొడవుగల తడియు బురదయు నీరును యుండు ప్రదేశమునందు వేయుదురు. వానిని తోలువాడు వలయుపండములను చేత బుచ్చుకొని 18 అంగుళీముల ఎత్తును, 12 అంగుళీముల వెడల్పునుగల బల్లనెప్పుడును. దానిమీద మరియొక బల్లయుండును. అంతట తోలువాడు ఒకకాలును చిన్నబల్ల మీదను, రెండవకాలును దున్నుటకువేయబడిన కాడికి తగిలించబడిన ఒక చిన్నబండి మీదనువేసి ఒకచేతితో కొరడాను, మరియొకచేతితో దున్నతోకను పట్టుకొనును. ఎట్టిసర్దములను పుచ్చుకొనడు.

ఈరీతిగా ఆటాడబడుచున్నపుడు తోలువాడు తాను మెండట కాలువేసిన బల్లను ధ్వనిఅగునట్లుగ బలమంతయుజూపి ఆబల్లను గ్రుద్దుచు కొంచెము నీటిని బురదను తీసికొని తనచుట్టును ప్రిన్సు ఆఫ్ వేల్సు గొను ఆకారముగా జల్లును. ఆప్పుడప్పుడు వాడు పడుదుండుటగలదుగాని భూమియంత బురదతో నీటితో కూరుకొని యుండుటచే దెబ్బమాత్రము తగులదు. ఆ చుట్టునున్నవారు ఒక్కొక్కప్పుడు కేకలువేసి ఆరచినపుడు తోలువాడు కొన్ని చిత్రమైనపనులు చేయును. ఇటువంటి పెద్దపెద్ద ఆటలకు చుట్టుప్రక్కలనున్న గ్రామములనుండి సుమారు నూరుజతల దున్నలువచ్చును. ఆ చుట్టు ప్రక్కల పొలుకొల్లు రాకపోయినను తమదగ్గరనున్న దున్నలను మాత్రము తోలి పెట్టుదురు.

పర్లాకిమిడి దున్నలు, గేదెలు

గంజాంజిల్లాలో దేశీలేక మందజాతి, పెద్ద కిమిడిజాతి, జిరంగిజాతి దున్నలు గలవు. ఈ జిల్లాలోని యితరభాగములలోనున్న దున్నల, గేదెలకంటె నీ పశువులు పొడవుగ బలముగ నుండును. అవి ముదుకు బూడిదరంగు కలిగియుండును. జిరంగిజాతి బఱ్ఱెలకంటె కొంచెము నలుపుగ నుండును. వేడిమినంతగా భరించజాలవు. ఎంత బరువు వేసినను శాంతముగ ఆయాసము లేక లాగును.

జిరంగి గేదెలు, పెద్ద కిమిడిజాతి గేదెలు, పర్లాకిమిడిజాతి గేదెలంత పాల నీయవు. సామాన్యముగ ఈజాతి పర్లాకిమిడిలో నేతప్ప తిదితరచోట్ల దొరకవు. దున్నలు వ్యవసాయమునకు ముఖ్యమైనవి. ఆ ప్రాంతములోని ఎద్దులు దున్నలు లాగినంత బరువు లాగలేవు. పర్లాకిమిడి ఎట్టేటుగైతులు ఎద్దులకన్న దున్నలనే ఎక్కువగా నుపయోగించుదురు.

కట్టు ఆటగేనా గాదెలు సడును.

ఆ ఱ వ భా గ ము

ప శు ప రీ క్ష

పశువుల కాపరి

" ముదమారగా దున్న మూపునగూర్చుండు
దొడ్డవారల యింటి బిడ్డవోలె
పచ్చికబీళ్లలో బశువుల బాలించు
ధరణినేలెడు క్షమాధవునిభోలి
బుట్టకు బంకంబుపూసి యీతలగొట్టు
బ్రకృతి శాస్త్రజ్ఞునిభాతి దేలి
కోకిల కెదురు 'కూ కూ' యని కూయుచు
నఱపించు మేటిగాయకునిమాడ్కి

కోతికొమ్మచ్చులను బిల్లగోళ్లులాడు
సాటిలేనట్టి పిల్లవస్తాదురీతి
మురువుగొల్పగ గోచిని మూడిపెట్ట
కాలగతులెంచి పశువుల గాయు నతడు"

అడ్డులేనట్టి యానంద మనుభవించి
చింతలన నెట్టివో మది జేరనీక
హాయిగా గాలమునుబుచ్చు చనుదినంబు
ప్రభుతపచరించు బశువుల పాలకుండు॥

" పల్లెటూరు "

భారతదేశములో 8 లక్షల గ్రామములున్నవి. తెల్లవారునప్పటికి ప్రతిగ్రామము నుండి కనీసము 25 మంగికి తక్కువగాకుండ పిల్లలు పశువులను కట్టువిప్పి మందలను బీడుభూములకు, కాలువగట్లకు, బొలములకు తోలుకొనిపోయి సూర్యాస్తమయము వరకు మేపుటో, కాపలాకాయుటో, కోతికొమ్మచ్చులాడుటో, గేదెలమీదనెక్కి స్వారిచేయుటో, మొండిమొలతో కాలువలలో దూకి స్నానముచేయుటో కాల

ఆరక ఆరిగిలే గరిళ వియగును.

యాపనము చేయుచుందురు. కనీసము 8 లేక 9 గంటలవరకు కాలక్షేపము చేయుచుందురు. ప్రతి కాపరికి ఒక తకిలీ యిచ్చి వడుకుటనేర్పిన ఆరగంటలో వచ్చును. పశువులను మేపుకొనుచు సర్దాగా ఆరగంటనేపు వడికిన గ్రామములలోని మంద బయళ్ళు, బీళ్లు తకిలీలమయమైపోవును. ఈరీతిగా మన దేశములో ప్రతిరోజు పశువులను కాచే కాపరులు ఒకకోటి ఆరువది లక్షలు తేలుచున్నారు. వీరంతా వడికిన నూలు ఖరీదు వేసిన దినమునకు పదిలక్షల రూపాయలు విలువగల నూలు లభించును. దీని సాలుసరి విలువ 36 కోట్ల రూపాయలుండును. ఈ మొత్తములో సగమధర వేసికొనినప్పటికి 18 కోట్ల రూపాయల విలువగల నూలు సంవత్సరమునకు దేశమొత్తముమీదగల కాపరులచేత గొడ్డుకాపుపు భంగములేకుండ తయారుచేయి చవర్చును. ఇందువలన వారి సరదాపకూడ ఎట్టిభంగములేదు. ఎంత తక్కువ వడికినా సెలవు ఒక పూనులభ్యముగా వడుకుకొనవచ్చును. తన కుటుంబములోనివారికి యింక కొంత ఆదులోనుంచి ఈయవచ్చును. ఈ గొడ్డుకాపరులంతా బీదరైతులు, వ్యవసాయకూలీలు, హరిజనులయొక్క కుటుంబములైయున్నారు గాన తకిలీపద్ధతిని ఆచరణలో పెట్టుదురుగాక.

కాపరి అవలంబింపవలసిన పద్ధతులు

పశువులను మేపు కాపరి తెలివి, సుగుణవంతము, పశువులయందు భూతదయ కలిగియుండవలెను. ఇతనిది దొంగతనము, దుర్భ్యాసములుగలవాడుగా నుండరాదు. గ్రామాలలోనుండు పశువులకాపరులు వాటిని విడిచిపెట్టి హాయిగా పరుండుటయో లేక యేపనిమీదనో షికారులుచేయుటయో గలుగుచుండును. అప్పు డా పశువులు యిరుగుపొరుగు రైతుల పొలములలోనికిపోయి ఆచ్చటనున్న మేతను తినుచుండగా, ఆరైతు ఆ పశువును చావగొట్టుటయో లేక ఎవరికి తెలియకుండ ఏ బందెలదొడ్డిలోనో పెట్టుటయో, ఏ దూరప్రదేశములకో తరుముటయో జరుగుచుండును. కొందరు నౌకరులు పొలములకు తోలుకొని వెళ్ళి పొడిపశువులను కప్పలలో బాతులుకట్టి నూర్చుటయో లేక వర్షాకాలములో పొలములలో దమ్ముచేయుటయో లేక మేతలేని యే పోరంబోకులలోనో ఆటునిటు త్రిప్పి సాయంకాలమునకు యింటికితోలుకొని పోవుటయో కలుగుచుండును. కాబట్టి రైతులంతా తమ పశువులను కాయువారికి సరియగు క్రమశిక్షణ నిచ్చుదురుగాక.

పశువుల వయస్సు కనుగొనుట

పశువుల వయస్సును పశువుల శరీరపరిమాణమునుబట్టియు, వాటి పండ్లనుబట్టియు కొమ్ములనుబట్టియు కనుగొనవచ్చును. ఒక సంవత్సరము లేక ఒకటిన్నర సంవత్సరము లేక రెండు సంవత్సరములు కలిగిన దూడలను వాటి పరిమాణమునుబట్టియే వయస్సును కనుగొనవచ్చును. కొన్నికొన్ని పశువులు చిన్న వయస్సులోనే యుండవలసిన పరిమాణమునకన్న హెచ్చి పెద్దవయస్సుగలవానివలె కన్పట్టుచుండును. ఇట్టి విషయములు చాల

కట్టు మునతోడున్ని, నాగలి మొదలుతో చదును చేయుము.

ఆరుదుగ నుండును. కొని అనుభవశాలురు చూడలసు చూడగనే వానియొక్క పరిమాణమునుబట్టి వాటి వయస్సు కనుగొందురు.

కొమ్ములనుబట్టి పరీక్షించు సూత్రములు

పాడిపశువులయొక్క వయస్సు కనుగొనుటయందు మాత్రము వానియొక్క కొమ్ములే మనకు ముఖ్యాధారములు కొని చాలాపశువులకు కొమ్ములను సరిగట వలన వానియొక్క వయస్సును సులభముగా కనుగొనుట కష్టము.

పశువు పుట్టిన 1½ సంవత్సరము లేక 2 సంవత్సరములవరకు కొమ్ములు త్వరగ పెరుగును. తరువాత నెమ్మదిగా పెరుగుచుండును.

మూడుసంవత్సరములు వయస్సువచ్చినపుడు కొమ్ముయొక్క మొదలునందు ఒక గుండ్రని చారవంటి వలయమేర్పడును. అప్పటినుండి ప్రతిసంవత్సరము ఒక వలయము ఏర్పడును. ఆ వలయములు ఎద్దు కొమ్ములమీదకంటె ఆవుకొమ్ములమీద స్పష్టముగా కనపడును.

ఆయినను ఎద్దుయొక్క కొమ్ములమీదనున్న వలయములసంఖ్య రెండు కలిపినయెడల దాని వయస్సును తెలిసికొనవచ్చును. పశువు కొమ్ములమీద నాలుగు వలయములుండిన దానికి రెండు కలిపినయెడల ఆరు ఆగును. కావున ఆ పశువుయొక్క వయస్సు 6 సంవత్సరము లగును. ఈ పద్ధతిగా లెక్కించవలెను. కొని కొందరు బేగాండ్రు తక్కువ సంవత్సరములున్నవని తెలుపుటకు పశువుల కొమ్ములను చిత్రికపట్టించుదురు. కొట్టి జాగ్రత్తగా పరీక్షించి కొనవలెను.

పండ్లనుబట్టి పరీక్ష

పశువునకు సామాన్యముగ క్రింది దౌడలందుండు 20 పండ్లును, పై దవుడయందు 12 పండ్లును యుండును. క్రిందిదౌడకు నుండుభాగమునందు పండ్లకు కత్తెరపండ్లందురు. పై దవుడయొక్కయు క్రింది దవుడయొక్కయు వెనుకపండ్లను దంతములందురు. కత్తెరపండ్ల సహాయముచేత పశువుయొక్క వయస్సు కనుగొనవచ్చును. ఆవుల పైదౌడయందు కత్తెరపండ్లుండవు. దూడకు పుట్టినప్పుడే చిగుళ్ళలోనుండి కొంచెము కొంచెముగా పాలపండ్లు కనబడును. క్రమముగా ఆ పండ్లుపోయి స్థిరమగు పండ్లు వచ్చును. స్థిరమగుపండ్లు పాలపండ్లకంటె పరిమాణమున పెద్దవిగ నుండును. పుట్టినపుడు దౌడయందు రెండుపాలపండ్లుండును. రెండవ వారమునకు 4ను, మూడవవారమునకు 6 న్ను వచ్చును. ఇట్లొక నెలలో 8 వచ్చును 6 నెలలవరకు ఈపండ్లు శుభ్రముగా సమానముగా నుండును. తరువాత రంగుమారి ఆరుగుట మొదలుపెట్టును. 8వ నెలలో మొదటనున్న రెండుపాలపండ్లు ఆరుగును. సంవత్సరమునకు 4 ఆరుగును. 15 నెలలకు 6 ఆరుగును. 2 సంవత్సరములకు 8 ఆరుగును. మధ్యనున్న రెండు పాలపండ్లూడి క్రొత్తవి వచ్చును. 3 సంవత్సరములకు 4 ను, 4 సంవత్సరములకు 6 ను, ఆయిదు సంవ

గడ్డిని తెగకొట్టబట్టి దున్నరాదు.

త్సరములవు 8 పండ్లును వచ్చును. ఆచ్చటనుండి మరల పండ్లూడును. ఈరీతిగా జరుగు పండ్లనుబట్టి వయస్సు కనుగొనవచ్చును.

ప్రాచీన ఋషుల బోధ

ఆపస్తంబమహాముని గోజాతులనుగూర్చి చెప్పుట.

ప్రథమా గౌరకపిలా ద్వితీయా గౌరపింగళా
తృతీయా రక్తకపిలా చతుర్థా నీలపింగలా

మొదటిజాతి గౌరకపిల, రెండవజాతి గౌరపింగళ, మూడవది రక్తపింగళ, నాల్గవది నీలపింగళజాతి.

పంచమీ శుక్లపింగాక్షీ షష్ఠీతు శుక్లపింగళా
సప్తమీ చిత్రపింగాక్షీ అష్టమీ బభ్రురోహిణీ

ఆయిదవది శుక్లపింగాక్షిజాతి, ఆరవది శుక్లపింగళజాతి, ఏడవది చిత్రపింగాక్షి, ఎనిమిదవది బభ్రురోహిణిజాతి.

శ్లో॥ నవమా శ్వేతపింగాక్షీ దశమీ శ్వేతపింగళా
తాదృశాస్తే ప్యనడ్వాహాః కపిలాస్తుప్రకీర్తితాః

తొమ్మిదవది శ్వేతపింగాక్షి, పదియవది శ్వేతపింగళజాతి. ఈరీతిగానే వృషభములనుగూడ కపిలాది జాతులుగా జెప్పబడినవి.

ఎటువంటి వృషభములతో పనిచేయింపరాదు.

పరాశరమహర్షి బృహత్పరాశరసంహితలో చెప్పుట.

నాంగం వ్యాధిసంయుక్తం ప్రాణహీనంచ దుర్బలం
క్షుద్యుక్తం తృషితం శ్రాన్త మనడ్వాహం నవాహయేత్.

అవయవముల లోపములు గలిగినట్టిదియు, వ్యాధిగ్రస్తమైనట్టిదియు, హీన ప్రాణము గలిగినట్టిదియు, బలములేనిదియు, ఆకలిగొనినట్టిదియు, అలసిపోయినట్టిదియు నగు ఎద్దును గొనరాదు. పని చేయింపరాదు.

దృఢమైధన అవయవములు, సుడులుగల ఎద్దే శుభము నిచ్చును.

వామావర్తై ర్యామే దక్షిణపార్శ్వేచ దక్షిణావర్తైః
శుభదా భవన్త్యనడుహో జంఘాభి శ్చేణక నిభాభిః.

ఎద ఆదను ఆయినప్పుడు వెలుగులోనయినా చల్లపడ్చును.

ఎడమవైపున ఎడమనుడి, కుడివైపున కుడినుడియు గలిగి కేడి పిక్కలవంటి పిక్కలుగల వృషభములు శుభము నిచ్చును.

వైడూర్యమల్లికాబుద్బుదేక్షణాః స్థూలనేత్రవర్ణాణాః
పార్ష్ణి భిరస్ఫుటితాభిః శస్తాః సర్వేఽపిభారవహాః.

వైడూర్యము, మల్లికము, బిటిబుగ్గవంటి కన్నులు గలవియు, నూలమగు కనురెప్పలును, బిగ్గదులుకొని మడిమలు గల వృషభములు మంచివి. ఇవి బరువులనుకూడ మోయును.

నాసికమీద ముడుతలుండుట మంచిది.

ఘూర్ణోద్దేశే సవళిః మార్జారముఖః సితదక్షిణతః
కమలోత్పలలాక్షాభః సువాలధి ర్వాజితుల్యజవః.

నాసికమీద ముడతలుండినను, పిల్లిముఖమువంటి ముడతలుగలదియు, ఆముఖము కుడివైపు తెలుపుగ నుండినదియు, కలువతామరపువ్వు, లక్కరంగుగలదియు, మంచి తోకగలదియు, గుట్టమువంటి వేగము గలదియు నగు వృషభము శ్రేష్ఠమైనది.

గుట్టముతో సమానమైన వడిగల వృషభము శ్రేష్ఠమైనది.

లంబై ర్వృషణై ర్శ్లోణోదరశ్చ సంక్షిప్త వంక్షణక్రోడః
జ్ఞేయోభారాధ్వసహో జవేఽశ్వతుల్యశ్చ శస్తఫలః

వ్రేలాడు వృషణములు గలది, మేకయుదరమువంటి యుదరముగలది, సంక్షిప్తమైన తొడల సందులుగలది, రొమ్ముగలది, ఎక్కువ బరువులు మోయునది, చాల దూరము నడచునది, గుట్టముతో సమానమైన వేగముగలదియు నగు వృషభము మంచి లాభము కలుగజేయును.

పెద్దముఖముగల వృషభమునకు హంసయని పేరు.

సితవర్ణః పింగాక్షః తామ్ర విషాణోక్షిణి మహోవక్త్రిః
హంసోనామ శుభఫలో యూథస్య వివర్ధనః ప్రోక్తః

తెలుపురంగును, పచ్చని కన్నులుగలది, ఎరుపురంగు కొమ్ములు, రక్తపురంగు నేత్రములు, పెద్ద ముఖముగల వృషభమునకు హంస యని పేరు. ఇటువంటి వృషభము తన యజమానుని వేగముగా లక్ష్మీసంపన్నునిగ జేయును. ఆ యజమాని మందగూడ వృద్ధియగును.

భూమిని తాకు తోకగల వృషభము మంచిది.

భూస్పృ గ్వాలధి రాతామ్రవంక్షణో రక్త దృక్కకుద్మీచ
కల్మాషశ్చ స్వామిన మచిరా త్కురుతే పతిం లక్ష్మ్యాః

భూమిని స్పృశించు వాలము, వృషభమునకు దిగువ మందర కొళ్ళుధ్వనుండు స్థలమును, తిన్నలు, మూపురము, ఎఱుపురంగుగ నుండు వృషభము యజమానునికి లక్ష్మిని ప్రాప్తిని జేయును.

దేహమంత నొకరంగును ఒకకాలు తెలుపుగల వృషభము శ్రేష్ఠమైనది.

యోనా సితైక చరణో యద్వేష్టవర్ణశ్చ సోఽపి శస్తఫలః
మిశ్రఫలోఽపిగ్రాహ్యో యది నైకాంత ప్రశస్తోఽస్తి.

ఏ వృషభము యొక్క కాలు తెలుపుగానుండి శరీరమంతయు మరియొక రంగు కలదిగా నుండునో ఆ వృషభము మంచి ఫలము నిచ్చును. బాగుగా తెలుపుగా నుండక మిశ్రమ రంగుగా నున్నను శ్రేష్ఠమైనదిగా నుండును.

వృషభముయొక్క శరీర కొలతలు

పరిణామో వృషముఖా దుదరేతు చతుర్గుణః
సకక్ష్యగుణోచ్ఛ్రంతు సార్ధత్రిగుణదీర్ఘతా.

వృషభముయొక్క ముఖమానముకంటె చతుర్గుణము, ఉదరముయొక్క చుట్టు కొలత, ముఖమానముకంటె త్రిగుణము, మందరి డొక్క మొదలు మూపురమువరకు ఎత్తు సాధు మూడున్నర గలిగియుండవలయును.

సప్తతాలో వృషః పూజ్యో గుణైశ్చేభి ర్యుతోయది
తస్యాపినచలైర్మందస్సు ర్థా హ్యంగసుందరః.

ఏడడుగులు ఉన్నతమైనను పైన చెప్పిన లక్షణములే, కలిగియుండినను, బొడ్డు యొక్క చలనము చేత మందగమనము గలదియు, బరువు బాగుగా మోయునదియు, అందమైన అవయవములు గలదియు

జాతిక్రూర స్సువృష్టశ్చ వృషభ శ్శ్రేష్ఠ ఉచ్యతే
త్రింశద్యో జనగంతావా ప్రత్యహం భారవాహకః.

ఇతర వృషభముల ధిక్కరించునదియు, బలిసినదియు నగు వృషభము శ్రేష్ఠము, పూజనీయము నగును. ముప్పది యోజనములు ప్రతిదినము నడచునదియు

నూతిని నీవు రక్షించితే నూయి నీపాట్లను రక్షించును.

నవతాల్పసుదృఢ స్సుముఖోష్ణ ప్రశస్యతే
వృషస్యాష్టాసితాదంతా చతుర్థైర్భేఖిలాస్మృతా.

తొమ్మిది ఆకులు పొడవుగలదియు, మిక్కిలి దృఢమైనది, యోగ్యమైన ముఖము పెదవులు గల వృషభము చాల మంచిది.

ఎట్టి వృషభములు మంచివికావు ?

వృషభోవ్యేవం స్థూలాతిలంబవృషణః సిరాతతక్రోడః
స్థూలసిరాచితగండ స్త్రిస్థాసం మేహతే యశ్చ.

స్థూలమై మిక్కిలి వ్రేలాడుచుండు వృషణములుగలదియు, ముందర జబ్బలమధ్య నరము లగపడుటయు, గండస్థలమువద్ద నరములు బయటపడుటయు, మూడుచోట్ల మేహన మొనర్చునదియు,

ఎక్కువగా శ్వాసను పీల్చు వృషభము మందను మాపును.

మార్జారాక్షః కపిలః కరటోవా నశుభదో ద్విజశ్రేష్ఠః
కృష్ణోష్ఠతాలుజిహ్వాః శ్వసనో యూథస్య ఘాతకరః.

పిల్లికన్నులవంటి కన్నులుగలవి, కపిలవర్ణముగలవి, నగు వృషభములు మంచివికావు. నలుపుపెదవులు, దౌడలు, నాలుకగలవియు, ఊర్చ్వశ్వాసనిశ్వాసములు తరచుగా విడుచునవియు నగు వృషభములు మంచివికాక మందలనుకూడ మాపును.

పేడ ఎక్కువగావేయు వృషభమును విడిచిపెట్టవలయును.

స్థూలశకృన్మణిశృంగః సితోదరః కృష్ణసారవర్ణశ్చ
గృహజాతోపి త్యాజ్యో యూథస్య ఘాతకరః

విశేషముగ పేడ వేయునదియు, కొమ్ములచివర ఉండవలె నుండునదియు, తెలుపురంగుగల కడుపుగలిగి మిగిలిన శరీరము నలుపు ఎఱుపురంగులు కలిగియుండునదియు నగు వృషభము లింటబుట్టినను విడిచిపెట్టవలయును. మందలనుకూడ పాడు చేయును.

నలుపురంగు మచ్చల వృషభముల కొనరాదు.

శ్యామకపుష్కచితాంగో భస్మారుణసన్నిభో బిడాలాక్షః
విషాణా మపి నశుభం కరోతి వృషభః పరిగృహీతః.

లావులేని యెను లెగలేని యాపు నిష్ప్రయోజనము.

దేహమందంతట నలుపురంగు పువ్వులువంటి మచ్చలుగలవియు, భస్మమువలె ఎరుపురంగుగలవియు, పిల్లికన్నులవంటి కన్నులుగలవియు నగు పృషతములు మంచివి కావు.

యే చోద్ధరంతి పాదాగ్ర పంకా దివ యోజితాః కృశగ్రీవాః
కాతరనయనా హీనా శ్చ పృష్ఠత స్తే నభారసహాఃి.

తోలునపుడు బురదలోనుండి లాగుకొనునట్లు కాళ్ళీడ్చునదియు, కృశనమెడ గలదియు, భయస్వభావ మగు కన్నులుగలదియు, తక్కువ ఆసనముగలదియు నగు యెద్దు బరువులు మోయజాలదు.

మంచి గోవు లక్షణములు.

మృదు సంహత తామ్రోష్ఠా స్తనుస్నిచ్ఛ తామ్రతాలుజిహ్వాశ్చ
తను హ్రీస్వచ్ఛశ్వసనాః సుకుక్షయః సృష్టజంఘూక్ష్యఃి.

మృదువుగానుండి కలసిన ఎరుపురంగుగల పెదవులు, చిన్న పొత్తికడుపు, ఎర్రని దవుడలు, నాలుక, సన్నమై మృదువుగానుండి వాలక నిలుపుగానుండు చెవులు, మంచి కడుపును, స్పష్టమైన పిక్కలు.

అతామ్రసంహతఖురా వ్యూఢోరస్కా బృహత్కకుద్యుక్తాఃి
స్నిగ్ధ శ్లక్ష్ణ తనుత్వగ్రోమాణఃి తామ్రతనుశృంగాఃి.

కొంచె మెరుపురంగు, ఒండొంటితో కలిసియుండు డెక్కలు, విశాలమైన వక్షము, గొప్ప మూపురము, నునుపై మృదువై నూక్ష్మమైయుండు చర్మము, వెండ్రుకలుగలవి, ఎరుపురంగుగల చిన్న కొమ్ములు,

తనుభాస్పృగ్వాలధయో రక్తాంతవిలోచనా మహోచ్ఛ్వాసాఃి
సింహస్కంధా స్తన్వల్ప కంబళాఃి పూజితాఃి సుగీతాఃి

నడచునపుడు భూమికి తగిలీతగలని తోక, కొనలు ఎరుపురంగు జీరగల కన్నులు, ఎక్కువగా ఊచ్ఛ్వాసనిశ్వాసములు విడుచునవి, సింహమువంటి వెన్నెముకగలది, పెద్ద తుత్తుక గంగడోలు గల గోవులు శ్రేష్ఠములైనవి.

ఆక్షేపణగల గోవులు

సాస్రావిలరూక్షాక్ష్యో మూషకనయనాశ్చ నశుభదా గావఃి
ప్రచలచ్ఛిటవిషాణాఃి కరటాఃి ఖరసదృశవర్ణాశ్చ.

గొట్టులవెంట యేడ్చి, ఆవుల వెంట ఆకేడ్చు.

ఏరుగార్చు రక్తముగలిగిన నేత్రములుగలవియు, ఎలుక కన్నులవంటి కన్నులు గలవియు, నగు గోవులు శుభముల నీయవు. కదలుచున్న కొమ్ములు గలవి, చప్పి కొమ్ములుగలవి, కష్టముగ పాలు పితుకదగినవి, కాకి, గాడిదరంగుగలవి మంచివి కావు.

దశ నప్త చతుర్దంత్యాః ప్రలంబ మండాననా వినతపృష్ఠాః
హ్రస్వస్థూల గ్రీవా యవమధ్యా దారితఖురాశ్చ.

పది, ఏడు, నాలుగు దంతములుగలవి, పాముగానుండు నోరు, ముట్టెగలవి, వంగిన పృష్ఠభాగముగలవి, పొట్టిగాను స్థూలముగానుండు గంగడోలుగలవి, సూక్ష్మ మగు నడుముగలవి, బద్దలైన డెక్కలుగలవి మంచివికావు.

శ్యామాతిదీర్ఘ జిహ్వా గుల్ఫైరతితనుభి రతిబృహద్భి ర్వా
అతికకుదః కృశదేహా నేష్టా హీనాధికాంగ్యశ్చ.

కపిలరంగుగలిగి మిక్కిలి పాముగు నాలుకగలవి, పెద్దమూపురముగలవి, పరి మాణముకంటె తక్కువ అంగముకలవియు నగు గోవులు మంచివికావు.

పశువునుకొని ఇంటికి తీసికొనివచ్చు చక్రము

తిథి	వారము	నక్షత్రములు
పాడ్యమి	—	—
విదియ	సోమ	స్వాతి
తదియ	బుధ	—
పంచమి	—	పునర్వసు
షష్ఠి	బుధ	—
సప్తమి	గురు	శ్రవణము
దశమి	శుక్ర	ధనిష్ఠ
ఏకాదశి	—	—
ద్వాదశి	శని	—
చతుర్దశి	—	శతభిషము

ముక్కును కుట్టుట

తృతీయేఽహ్ని చతుర్థేవా యద్యైవోక్తా దృఢోభవేత్
తదా నసాతు భేత్తవ్యా నైవప్రాగ్ దుర్బలస్యచ.

దూడ దగ్గరనుండి కొని వాలపశువు పనికిరాదు.

మూడవ దినమందుగాని, నాల్గవదినమందుగాని, వృషభము ఎప్పుడు బలముగా ఉచ్ఛ్వాసముగా నుండునో అప్పుడు ముక్కును పట్టవలయును. దుర్బలముగా నుండు సమయము పట్టరాదు.

నాసావేధనకాలంతు ఖాదిరం వాధశల్యకై శపం
ద్వాదశాంగుళకం కార్యం తబ్బిలై స్త్రీణి సమేచవా.

ముక్కు పట్టుటకు చండ్రకట్టయైనను, ఇరుగుడుకట్టయైనను పండ్రెండంగుళముల పొడవుగలదానిని ఉపయోగించవలయును.

పశువులను యాత్రలకు తీసికొనిపోవునపుడు ముహూర్తచక్రము

తిథి	వారము	నక్షత్రములు
పాడ్యమి	సోమవారము	పూర్వాభాద్ర శేష పాదం
విదియ	మంగళవారము	జ్యేష్ఠ, ధనిష్ఠ
తదియ	—	—
పంచమి	బుధవారము	మృగశిర, రేవతి
సప్తమి	గురువారము	ఆశ్వని, విశాఖ
దశమి	శుక్రవారము	ఆశ్లేష
ఏకాదశి	శనివారము	—

గోక్రయవిక్రయ ముహూర్తచక్రము

ఈ దిగువ చక్రములోనున్న తిథులు, నక్షత్రములప్రకారము క్రయ విక్రయములు జరుపుటమంచిది.

తిథి	వారము	నక్షత్రములు	
పాడ్యమి	సోమ	హస్త	ఆశ్వని
విదియ	మంగళ	పుష్యమి	పునర్వసు
తదియ	బుధ	రేవతి	కృత్తిక
చవితి	గురు	జ్యేష్ఠ	మృగశిర
పంచమి	శుక్ర	శతభిష	ధనిష్ఠ

పశువుల వేడుక వేడుకలయాపముగా కొల్చుట బహుశ్రేష్ఠము.

పశువులను సంతలకు, యాత్రలకు తీసికొనివెళ్ళునపుడు ముహూర్తచక్రము

తిథి	వారము	నక్షత్రములు
పాడ్యమి	—	అశ్వని, భరణి, కృత్తిక
విదియ	సోమవారము	మృగశిర, ఆరుద్ర, పునర్వసు
తదియ	—	——
పంచమి	మంగళవారము	పుష్యమి, ఆశ్లేష, మఖ
షష్ఠి	బుధవారము	——
సప్తమి	గురువారము	పూర్వాభాద్ర, హస్త 3వ పాదం
దశమి	శుక్రవారము	——
ఏకాదశి	—	జ్యేష్ట, అనూరాధ
ద్వాదశి	శనివారము	——
త్రయోదశి	—	మృగశిర, శతభిషం, రేవతి

మంచి గోవు లక్షణములు

తల:—ఆంతపెద్దదిగ, ఆంత చిన్నదిగ నుండరాదు.

నొసలు:—విశాలముగ నుండవలెను.

కన్నులు:—సాగనుగానుండి మిగుల చిన్నవిగాగాని, చాల పెద్దవిగాగాని యుండక సామాన్యముగా నుండవలెను. గుంటలుపడక చక్కగా కనపడుచు శాంతి సూచకములయిన కళ్ళులగలిగియుండుట మంచిది.

మెడ:—పొట్టిగ లావుగ నుండవలెను.

ముక్కు రంధ్రములు:—లోసుగా పొడవుగా నుండవలెను.

కొమ్ములు:—వెనుకపతిరిగి యుండవలెను. ముందుపు పొడుచుకొనివచ్చిన కొమ్ములుగల ఆవులతోగూడ కొన్ని మంచివియుండుటగూడ గలదు.

కాళ్ళు:—పొట్టిగ వంకరలేకుండ నుండవలెను. ముంగాళ్ళు వెడల్పుగలిగి కండ బట్టి యుండవలెను.

తోక:—సన్నముగా పొడవుగానుండి నేలపుతగులునట్లుండవలెను. తోకచివర చక్కని పెద్దకుంచవలె మన్చుండవలెను.

వీపు:—మూపురముప్రక్క కొంచెము పల్లముగా నున్నను వీపు చదునుగా నుండవలెను.

వెండ్రుకలు:—సన్నముగా మెత్తగా నిగనిగలాడుచు నుండవలెను.

శరీరము:—పొడవుగా నుండవలెను. తోకవైపు శరీరము మూపురమునకు సమానమైన ఎత్తుండవలెను.

తొంటి:—విశాలముగా నుండవలెను.

తొడలు:—ఒకదానికొకటి యొరసికొని పోయినట్లుండక విడిగా నుండవలెను. ఇట్లున్నచో మంచి పాదుగేర్పడును.

ఆవయవములు:—వదులుగా విశాలముగా నుండవలెను. దానిపై కండ క్రేలాడు చుండవలెను.

పాదుగు:—పెద్దదియై ముందునుండి వెనుకవైపుకు చాలావరకు వ్యాపించి పెద్ద సంచివలె నుండవలెను. పాలుతీసినతరువాత పాదుగు పూర్తిగా మడతలు పడవలెను. మాంసపూరితములైన ఆనగా కండపాదుగులు అంత మంచివికావు. చూచుటకు అవి అందముగానుండును గాని పాల నంతగా ఈయజాలవు. కండపాదుగునుంచి పాలు తీసినతరువాత ముడుచుకొనినయెడల ఆ పశువు మంచిదికాదు.

స్తనములు:—నాలుగు సమానమగు దూరములలో నుండవలెను. ముందువైపు స్తనములు వెనుకవానికంటె నిండుక పొట్టిగ నుండవలెను. మూడు, ఒకటి, చన్నులుగల పశువులంత శ్రేష్ఠమైనవిగావు, కొరిని చన్నులుగలవానిని కొనరాదు.

ఈదిగువ స్వభావముగల ఆవులుకూడ మంచివి-

పాలిచ్చు ఆవు ఆందముగా శాంతముగా తగినంత ఓపికతో మచ్చికతో నుండును.

పొడుదునవి బుసకొట్టునవి ఎగజేయునుండును.

తొలుచూలు యీతేయీనిన ఆవు చిరాపుగానుండును. లేత ఆవును కొనుటయే మంచిది. ఈయావు ఆయిదారు యీత లీనినప్పటికి ఆధర కమ్మవచ్చును. రెండవ ఈతకు పాల నెప్కువ యిచ్చును. ఈతలీనిన ఆవును కొనినచో సరిగా పాలీయక యీతలుడిగి పనికిమాలినదగును.

ఆవులనేకరకములుగా పాలిచ్చును. కొన్ని నాలుగు మరికొన్ని ఎనిమిది సంవత్సరముల వరకు పాలనిచ్చును. నాలుగు యీతలుదాటినకొలది పాలుతగ్గును.

ఆవు వయస్సు వృద్ధియైనకొలది ఆహారమెక్కువగా తిని పాలు తక్కువగా నిచ్చును.

ముఖము, మెడ, భుజములు, తొంటి, కొమ్ము వగైరా ఆవయవములమీద రక్షలు వేసిన ఆవులను కొనరాదు.

నెలలురాకమునుపే దూడలను పారవేయు పాడిపశువులను కొనరాదు.

వేపపిండి పశువుల ఎదువుకు సమానము.

వృషభముల కుండవలసిన విషయములు.

తల:—పెద్దదిగా నుండవలెను.

చెవులు:—మృదువుగానుండి నిక్కబొడుచుకొని యుండవలెను.

కన్నులు:—అంత పెద్దవిగాగాక అంత చిన్నవిగాగాక మధ్యరకముగా నుండి లేడికన్నులవలె నుండుటమంచిది. రెండుకన్నుల మధ్యభాగము విశాలముగానుండి క్రమక్రమముగా ముక్కురంధ్రములవరకు కొనతేరియుండవలెను. కనుగ్రుడ్లు లోతుగాగాని మిడిగ్రుడ్లుగాగాని యుండక సాధుత్వము చురుపుదనము గలిగి చకచకలాడుచుండవలెను.

ముక్కురంధ్రములు:—పెద్దవిగానుండి తెరుచుకొనియుండవలెను.

దౌడలు:—ఎరుపురంగుకలిగియుండి దృఢముగా నుండవలెను.

కొమ్ములు:—సన్నముగా దృఢముగా నుండవలెను.

మూపురము:—పెద్దదిగానుండి పురుషచిహ్నము కలిగించునదిగాను, మధ్య వీపావలె గుండ్రముగా నుండవలెను.

మెడ:—బలముగలిగి తలవంచినపుడు కొలువవలె నుండవలెను. ఇంకను పొట్టిగ లావుగ దృఢముగా నుండవలెను.

వక్షస్థలము:—విశాలముగా నుండవలెను.

నాలుక:—సన్నముగా కొంతిగా నుండవలెను.

చర్మము:—నునుపుగా నుండవలెను. మూపురము మొదలు తోకమొదివరకు మిట్ట పల్లములులేక సమానముగా నుండవలెను.

కాళ్ళు:—నాలుగు పురచగానుండి గట్టి ఎముకలు గలిగి యుండవలెను. తొడలు బలముగలిగి నరములతో కూడియుండవలెను. డెక్కలు కఠినముగను నలుపుగను గుండ్రముగ విడివిడిగ నుండవలెను.

తోక:—భూమిపైకి వ్రేలాడునదిగ నుండవలెను.

గంగడోలు:—చిన్నదిగా నుండవలెను.

రంగు:—తెలుపురంగుగా నుండి మూపురము కొంచెము నలుపురంగుగా నుండవలెను. తెలుపురంగుగలవి శ్రేష్ఠమైనవి.

కోడె లక్షణములు

మెడ:—పురచగా బలముగా నుండవలెను.

ముక్కురంధ్రములు:—కొంతిగా నుండవలెను.

కన్నులు:—విశాలముగా నుండవలెను.

నొసలు:—వెడల్పుగ నుండవలెను.

చర్మము:—కుత్తుకక్రిందనుండి క్రింది పొట్టవరకు గంగడోలు వదులుగా నుండవలెను.

గేదెకుండవలసిన లక్షణములు.

తల:—చిన్నదిగా నునుపుగా కండగలిగి యుండవలెను.

నొసలు:—విశాలముగా నుండవలెను.

కన్నులు:—చిన్నవిగా సొగసుగా నుండవలెను.

వెన్ను:—లోతుగా నుండవలెను.

కాళ్ళు:—వెనుకకాళ్లకంటె ముందుకాళ్ళు పొట్టిగా నుండవలెను.

కడుపు:—లోతుగా విశాలముగా నుండవలెను.

తోక:—సన్నముగా నుండవలెను. వెండ్రుకలు నలుపుగా బిరుసుగా నిక్కబొడుచుకొని యుండవలెను.

స్తనములు:—సమానముగు దూరములో నుండవలెను. పాలనరములు స్పష్టముగా కనపడవలెను.

కొమ్ములు:—పశువు నిలుచున్నపుడు మనము దానిమీద నీరుపోసినయెడల దాని ముందుకాళ్ళ డెక్కలమీద ఆనిరు పడుచుండ అడ్డము పచ్చనంతవరకు వంకరతిరిగి శరీరము వానుకొనియుండవలెను.

తోకక్రింద గుదస్థానముప్రక్కన గుండ్రని కణతులవలె కనిపించిన గేదెను కొనరాదు. వివిధరంగులతో కూడియుండు పొదుగుగల గేదెను కొనరాదు. భుజము పైభాగమున గుంటగానున్న గేదెను కొనుట మహాదోషము.

దున్నకుండవలసిన లక్షణములు.

తల:—పొడవుగ బరువుగ నుండవలెను.

మూతిప్రదేశము:—చిన్నదిగానుండి పళ్ళసందులు విశాలముగా నుండవలెను.

కాళ్ళు:—పొట్టిగ, బలముగలవిగ లావుగ నుండవలెను.

శరీరము:—పొడవుగ మిక్కిలి బలముకలిగి యుండవలెను.

కొమ్ములు:—నిలుచున్నపుడు మనము దానిమీద నీరుపోసినయెడల దాని ముందు కాళ్ళ డెక్కలమీద ఆనిరు పడుచుండ అడ్డము పచ్చనంతవరకు వంకరతిరిగి శరీరము వానుకొనియుండవలెను. మంచిదున్నలను కొనవలెనని వాని కొమ్ములను చూచి కొనవలెను. వాని కొమ్ముల ఆందమే శుభలక్షణమని గ్రహించవలెను. కొమ్ములు

ఎద్దునకు రోషము కలిగియుండుట ముఖ్యలక్షణము.

రెండును సమానమైన పొడవుగలవై వెనుకవంగి వానియొక్క రెండు మొనలు ఒక దాని నొకటి ఎదురుగా నున్నయెడల మంచిలక్షణమందురు. శాలుక బయటపెట్టి త్రిప్పుదానిని పాముశాలుక యందురు గాన కొనరాదు.

ఆక్షేపణగల లక్షణములు

1. ముఖమును నాగలివలె వంచుకొనియుండు పశువును కొనరాదు. పాటుపడక యజమానికి నష్టము కలిగించును.

2. పశువు నిలబడి కాళ్ళు ఎత్తిఎత్తి ముందువెనుకలకు ఊగుచుండునది యింట నున్న మహాదోషము. పశుశాలకు కీడు.

3. పశువు నిలబడి ఎడమ, కుడిప్రక్కలకు తలను ఆడించుచు ఊగుచుండును. శూకీతిగా ఏప్రక్కకు ఊగిన యజమానికి నష్టమేగావుండ పశువీడ యుండునని హార్తమహర్షి తెలుపుచున్నాడు. దీనినే అసుపోయుట యందురు.

4. తోకక్రిందగుదస్థానమునకు దగ్గరగా రెండువైపుల మాంసము అధికముగ కూడుకొనియుండు గ్రంధులవలె కనిపించుదానిని కొనరాదు. ఇట్టిది యజమాని సుఖసంపదల నశింపజేయును.

5. పశువు ఆంగిలి నలుపుగనున్న యెడల మహాదోషము. ఆట్టిదానిని యింట నుంచరాదు. ఆంగిలి ఎరుపుగానుండి ప్రక్కల నలుపురంగుగానున్న ఆక్షేపణలేదు. ఆంగిటిమధ్యగా నలుపుగానున్నను మహాదోషము.

6. పశువునోటినుండి ఎల్లప్పుడు నాలుక బైటికి పోనిచ్చుచు లాగుకొనుచు ఆడించునది అశుభమును కలుగజేయుటయేగాక యజమాని ఎంత సిరిసంపదలతో తులతూగునో అంత దరిద్రుడగును. సమస్తసుఖముల పోగొట్టును.

7. వికటమైన ధ్వని విన్నను వాద్యములు విన్నను పిలిరంగు గొడుగు చూచినను బెదురునట్టి ఎద్దును శత్రువులకూడ కొనరాదు. ఇట్టిది యజమానికి సుఖము నియ్యకపోగా కష్టముల కలుగజేయును.

8. లేడికడుపువంటి కడుపుగలది ఎక్కువగా పాటుపడును. కాని బలముండదు. శక్తిలేనిదిగా నుండును. గాన యిట్టివి మధ్యరకముగా నెంచవలెను.

9. కొంగకాళ్ళవలెనుండు పశువు వికృతాకారముగా నుండును. సత్తువ తక్కువగా నుండి నడక మందముగా నడచును. ఇదియును మధ్యమ రకమే.

10. కాళ్లు పొడవు వంకరగల ఎద్దు బారుగానుండి పనికియజాలదుగాన కొనరాదు. క్లేశాలను ఋణములుగలది నడచునపుడు వృషణములు క్లేశాడుచు కొట్టుకొనుచుండుటచే బలము తక్కువగా నుండును గాన కొనరాదు.

ఆవునకు సాధుత్వముండుట మొదటిలక్షణము.

11. గేదెలమీద ఎక్కువగా బలముకాదు. ఆవులవలె చూడగానే చూడదు. మనస్సు స్థిమితముండదు. పని సరిగా చేయదు. ఇట్టిదానిని దొడ్డిలో నుంచరాదు.

12. ఏ వృషభము ముఖము వెడల్పుగ నుండునో అట్టిది పొడుచునని గ్రహించవలెను.

13. గుట్టపు రొమ్ములగల వృషభము అందహీనముగ కొంచెము బలహీనముగ నుండి తన్నును. పశువు వెన్నుపూసలు పంగినయెడల సత్తువలేనిదై పనిలో మందముగా పోవును.

14. కాళ్ళు ఈడ్చునది నడకసాగక మిగుల మందముగా పోవును.

15. ఏ పశువు చెవులు మిక్కిలి పెద్దవిగా నుండునో అట్టిది సోమరిగ తక్కువ నడకగలదిగ నుండి పనిచేయజాలదు.

16. తోకవెండ్రుకల పుచ్చు అధికముగనుండి చిన్నచెవులుగల పశువు నీరసంపదలు కలుగజేయును.

17. ఏ ఎద్దునకు పిల్లగిట్టలు నడచునపుడు కాలికి కొట్టుకొనుచుండునో అట్టిది గిట్టలు వాపిడిపలన రక్తము కారుచుండును. ఇట్టిదానిని ఎవరు కొనరాదు.

18. అన్ని అవయవములు శరీరము గట్టిగానుండి పొడవు తక్కువగానుండు పశువు మిక్కిలి బలముగలదై సుస్తుగు పనిపాటలయందు చేయొందును.

19. ఏపశువుయొక్క నొసలు వెడల్పు పుష్టిగనుండునో అట్టిపశువు రూపము బలముగలదిగా నుండి మార్గమున మహావేగమున పోవును.

20. లేడికన్నులుగల పశువు మంచిదికాదు. గచ్చకాయ, గోరోచనము, పాగ గలసినట్టి రంగులుగల కన్నులు ఆశుభమును కలుగజేయును.

21. ఒకకన్ను గచ్చకాయరంగు మరొకకన్ను శ్యామ లేక గోరోచనపు రంగుగల కన్ను రెండుపకన్ను నలుపురంగుగనున్న యెడల ఆశ్లేషణ. ధనధాన్యముల నశింపజేయును.

22. పుచ్చువేసిన కాయకాచిన కన్ను గ్రుడ్డుకాచిన కన్నులుగలని జతుగుగా నుండవు. పెల్లకన్నుగల దానిని విడిచిపెట్టుము. కనుగ్రొలుపులు తెలుపు నలుపు రంగుగా నున్న మహాదోషము. కనురెప్పలు నలుపు తెలుపురంగు కలసియున్న ఎద్దు అపకీర్తియని తలంచుము. ఏనుగు కన్నులవంటి కన్నులు (నూక్ష్మముగు కన్నులు) గలది పొడచును. దీని నేత్రములు కొంచెము ఎఱుపుగానున్న మహాక్రోధము, చురుపుగలదిగా నుండును. ఈ లక్షణములుగలవి శుభము అశుభములగూడ కలుగజేయును.

23. గిట్టలు వ్యాపించినకొలది పంగగిట్టలుగా నుండును. ఇట్టిది నడక మందముగానుండి పుటురుచుండును. ఆశ్లేషణయే.

పశువులు తిండిని బాగుగా తినుటయందె ఒక మంచిలక్షణము,

24. గిట్టలు వెడల్పుగనుండి వంకరలు తిరిగి యుండినయెడల శక్తిలేనిదిగ నుండును. పలుచని గిట్టలది బలములేనిదిగా నుండి ఎండలో ఇసుకమీద నడువజాలదు. అరిగిన గిట్టగలది పుండ్లుపడును. తెలుపు ఎరుపు పింగళరంగులు కలసిన గిట్టలుగల పశువు పనిచేయజాలదు.

25. పశువు నడచునపుడు ముందు ఆడుగునకంటె వెనుకఆడుగు ముందునపు వేయుచు నడచుచుండినయెడల ఆఎద్దు చాలామంచిది. చీలిపోయిన గిట్టలుగలది పైకి లేచిన గిట్టలుగలది మంచిది. సగముగిట్టలుగల ఎద్దు సరిగా నడువజాలదు. గిట్టలనుగుచ్చి నడచునది అంత మంచిదికాదు. కలిసిపోయిన గిట్టలుగలది పనిచేయజాలదు.

కొమ్ముల శుభాశుభ లక్షణములు

1. కిరీటమువలె కొంచెము వెనుకపడిన కొమ్ములుగల ఎద్దు అతివేగముగా నడచును.

2. నూదికొమ్ములుగలది శక్తిగలదిగా బాగుగా పోట్లాడునదిగ నుండును.

3. కత్తెకొమ్ములు, లావుకొమ్ములు, గిన్నెకొమ్ములు, తగుచగా ప్రక్కలు వాలినకొమ్ములు, తెలుపురంగుకొమ్ములు, నలుపురంగుకొమ్ములు, పిలిరంగు కొమ్ములు, రాగిరంగు కొమ్ములు, శ్యామలరంగుకొమ్ములు, ఒంటెమచ్చకొమ్ములు, వెనుకపడు వంగిన కొమ్ములు, గొట్టెకొమ్ములు, సుఖమువైపునకు వంగియుండుకొమ్ములు, లేడికొమ్ములు, ముందునపు వంగియుండుకొమ్ములు, లేడికొమ్ములు ముందునపు వంగినకొమ్ములు మొదటిలో 25 అంగుళముల పొడవుగల కొమ్ములుగల ఎద్దులు యజమానులకు శుభఫలముల నిచ్చును.

4. పెద్దవిగ పొడవుగ నిలువుగనుండు కొమ్ములుగల వృషభమునపు త్వరలో ప్యము వచ్చును. చూచుటపు ఆందహీనముగ నుండును.

5. ఒక కొమ్ము ఆకాశమువైపునపు రెండవకొమ్ము ముంచుముఖమువైపునపు యుండుదానిని మొంటి కొమ్మనందురు. దీనిని కొనరాదు. యజమాని సుఖసంపదల నశింపజేయును.

6. ఒక కొమ్ము స్వర్గమువైపునపు రెండవకొమ్ము పాతాళమువైపునపు ఆనగా పైకి క్రిందికి జూచుచున్న కొమ్ములుగల ఎద్దు అశుభప్రదమని గణించును. ఏరైతు తనఇంట నుండుకొనునో ఆ రైతునపు దుఃఖము కలుగజేయుటయేగాక సకల ధనములు చోరులు అపహరించుదురు.

7. ముందుకువంగిన కొమ్ములుగలది పనికిమాలినదగును. త్వరలో ముసలిదగును. దీనిపండ్లు గిట్టలుకూడ త్వరగా ఆరిపోవును. ఇది అశుభమును కలిగించును.

8. ఒకకొమ్ము విరిగినఎద్దు సాధ్యవము.

కొన్నయావులు విస్తారముగా తిండితిని పాలు స్వల్పముగా నిచ్చును.

9. ఒకకొమ్ము పుట్టి రెండవకొమ్ము పుట్టకపోయిన ఎద్దు అశుభము కలుగ జేయును.

10. కొమ్ములుపుట్టక బోడిగానుండు ఎద్దు అంగహీనము గలదిగాన కొనరాదు.

11. కొమ్ములపైన పగుళ్ళగానున్న ఎద్దును కొనరాదు. మహాదోషము.

12. పగిలినకొమ్ములుగలవి వ్యాధులు పుట్టుగాన చికిత్సచేయవలెను.

13. ఎద్దుగాని బర్రెగాని రాత్రింబవళ్ళు కొమ్ములను గుంజలకు మేపలకు కొట్టు నది అశుభము.

14. కొమ్ములుచివర తెలుపురంగుగలది మహాదోషము కలుగజేయును.

15. పెద్దకొమ్ములుగలది ఒకటి వెనుకకు మరొకటి ముందుకు పంగిన కొమ్ములు గలది, ఎడమచెవిమీదకు వ్రాలినకొమ్ములుగలది, పొట్టేలుకొమ్ములుగలది, ఒటికొమ్ము గలది, ముఖముమీద మధ్యగానుండు కొమ్ములుగలది, మూపురముమీదకు వాలినకొమ్ములు గలది, పగిలినకొమ్ములుగలది, పంకరకొమ్ములుగలది, పత్రములు నిద్రించుటకు వీలుగానుండు కొమ్ములుగలది ఆయా యజమానులకు పలువిధాలుగా అనిష్టములు గలుగునని ఒక సంస్కృత పశుశాస్త్రము తెలుపుచున్నదిగాన తెలియవలసినదైనది.

16. పశువులకొమ్ముల చివరభాగము తెలుపుగానుండి పొట్టురాలుటయు కొమ్ముల మొదటిభాగమునగాని చివరలనుగాని పేళ్ళుగా చీలికలుగా పగిలి రక్తమువచ్చిన వాటిని కొనరాదు.

17. ఒకకొమ్ము తోలుకొమ్ముగానున్నను రొమ్మునుంచి మూతిభాగమువరకు కొటుకరంగు చారలుండినను ఆక్షేపణయే.

వన్నెలనుబట్టి శుభాశుభ లక్షణములు

1. ఏవృషభమైనను ఒకకొలు తెలుపు దేహమంతయు తదితర రంగులతో కలసి యున్న యజమానికి శుభము కలుగజేయును. ఎక్కువ తెలుపుగా నుండక మిశ్రమ వర్ణముగా నున్నను ప్రశస్తమైనదిగా తలంచవలెను.

2. కలుపరంగుగలది, తెలుపురంగుగలది, నువ్వులబియ్యము కలిసిన రంగువలె మిశ్రమముగా నుండునది తన యజమాని మందను వృద్ధిచేసి లక్ష్మీసంపన్నునిగా చేయును.

3. సగభాగము పిలిరంగు సగభాగము తెలుపురంగుగల ఎద్దు తనయండు దోషము లన్నియు నశించి సకలశుభములను కలుగజేయును.

4. అన్ని అవయవములయిందను తెలుపురంగున్న పశువు శుభము కలిగించును. శరీరమంత తెలుపుగానుండి పసుపురంగుగల వెండ్రుకలు కొన్నియున్నయెడల అట్టి పశువు దున్నపోతుమాత్రము మందమతిగ నుండును.

కొన్నియావులు తిన్నతిండిలో చాలాభాగము పాలుగామారును.

5. తోకక్రింద గుదస్థానము వరకు నిలిరంగువలె నున్నయెడల శుభమునిచ్చును. నేత్రములకు వాలుగుప్రక్కల కొటుకరంగు వెండ్రుకలున్న పశువు బలముగలదిగా నుండును.

6. కొటుకరంగు, నిలిరంగు కలిగి నూత్నరోమములుగల ఎద్దు బల వర్ధికముగల దిగా నగును.

7. ఏడుపరచలు, ఏడుఅవయవములలో నలుపురంగున్న ఎద్దు జయము గలిగించును.

8. పసుపుపచ్చరంగు వెండ్రుకలుగల ఎద్దు చురుపవనము కలిగియుండును.

9. నొసలునుంచి ముక్కురంధ్రములవరకు ఒకవిధమగు ఆయుధమువలె గీతగా రంగున్నయెడల మంచిది.

10. శరీరమంతా తెలుపుగానుండి తోకమాత్రము నలుపురంగుగా నున్నయెడల అధికముగా పాటుపడును.

11. శరీరమంతా ఒకరంగుకలిగి తోకమాత్రము ఎరుపు రంగుగా నున్నను మంచిదియే.

12. సగము ఎరుపు సగము తెలుపు కలసిన రంగుగల ఎద్దు శుభగుణ కలుగ జేయును.

13. శరీరమంతా తెలుపుగ నలుపుగ మచ్చలున్న ఎద్దుకూడ మంచిదియే. వీపు మెడ, తోక నలుపురంగుగానున్న వృషభము తురుపుగా నడచును. అలసటయుండదు.

14. తెలుపు, నలుపు రంగుగల ఎద్దు మధ్యముముగా నుండును. ఎక్కువ ఎరుపు, ఎక్కువ తెలుపు రంగుగలది సోమరితనముగా నుండును. చిలుక కంఠమునందున్నమాది రిగా తోక వెండ్రుకలు రెండువరుసలున్న ఎద్దు మహాదోషము.

15. తుమ్మురంగు పువ్వులుగలది, గజ్జిబట్టగలది చురుకుగనో మందముగనో యుండును. శరీరమంతా పంచరంగులున్న ఎద్దు మధ్యమము. గొట్టెరంగుగలది అశుభము. కొకిరంగుగలది దోషము. పువ్వులవలె మచ్చలుగలది మంచిది. కంచరంగు గలది బంగారుచ్ఛాయగలది శుభముల నిచ్చును. శరీరమంత బంగారురంగు కలిగి పాల వలె తెలుపుమచ్చలున్న ఎద్దు చాలా మంచిది. కోతిమైలది మధ్యమము. కట్టిబట్టది, పాలబట్టది, గజ్జిబట్టది, ఎరుపుబట్టది శుభముల కలుగజేయునని వృషకల్పద్రుమము తెలుపుచున్నది.

షరా:—శాస్త్రాధారములేపండ వివిధరీతులుగా రంగులునడకలు స్వంతపేర్లు పెట్టి కొందరు వృద్ధాంబిక వైద్యులు పద్యకావ్యముగా వచనముగా వ్రాయుచున్నారు. ఇట్లు వ్రాయుట పొరబాటు. వైద్యపద్ధతులలో అనుభవనుండవచ్చునుగాని శాస్త్రాధారము ముఖ్యమని గ్రహించవలెను.

కాయిజొన్నమేసే కోడిపై కైలాసము కావలెనా.

సుళ్లపరీక్ష

శుభమును కలుగజేయునవి

రానురాను సుళ్లనుగూర్చి రైతులలో చాలామందికి నమ్మకము తగ్గినది. కాని ప్రాచీన పశువైద్య సిద్ధాంతముల ననుసరించి సుళ్లను పరీక్షించి తీసికొనుటయే మంచిది. ఈదిగువ నూచించు సుళ్లను శాస్త్రానుసారముగా తెలిపితినిగాన ఇష్టమున్నవారు ఆమలులో పెట్టుటమంచిది. ఆనవసరపు తర్కములుచేయుక మీకంతవరకు నమ్మకముగలదో అంతవరకే ఆచరణలో పెట్టమని నా అభిప్రాయము.



సుళ్ళను తెలుపుచిత్రము

1. స్నానపుసుడి 2. ధాన్యపుసుడి 3. ఆసనపుసుడి 4. కవ్వపుసుళ్ళు 5. మూపుసుడి 6. నగరాసుళ్ళు 7. గొలుసుకట్టుసుడి 8. లక్ష్మీసుడి 9. భాషికపుసుడి 10. ఆసనపుసుడి.

1. స్నానపుసుడి (బ్రహ్మసుడి)

దీనినే బ్రహ్మసుడి యందురు. పశువు కొమ్ములకు నాలుగైదు అంగుళములు దిగువగా ముఖమందు ఈసుడి యుండును. ఈసుడి నొసటియందుండుటవలన స్నానపు

తన జంతువుల గొప్పచెప్పుకొను వాడెవ్వడును వానియెడల క్రూరముగా నుండడు.

ముడి లేక తావుమడి యని పేరువచ్చినది. ఈనుడిలేకుండ ఇతరనుట్లున్నను అంత మంచిది కాదు. ఈనుడి లేకుండినుండు వృషభమును చూచినను వితంతువుముఖము చూచినను ఒక్కటియేయని తలంచవలెను. ఈనుడియున్న పశువు యజమానికి సర్వసంపదలు సమకూరును.

2. ధాన్యపుసుడి (విష్ణుసుడి)

పశువు మూపురము వెనుకిభాగమున కొంచెము మారములో (అనగా 12, 14 అంగుళములలోపల) వెన్నెముకిభాగము లోలగక ముందుచూపులో ఈనుడియుండును. గంతకట్టునపు వెలుపలిభాగమునను, వెన్నెముకపు ఒకప్రక్కను ఈనుడియున్న మధ్యరక మని గ్రహించవలెను. ఈనుడిగలఎద్దు యజమానికి సస్యాభివృద్ధి, పుట్టుంబవృద్ధి కలుగును.

3. ఆసనపుసుడి (మహేశ్వరసుడి)

వృషభముయొక్క ఆసనపు ఆడ్డఎముకనుంచి 4 లేక 5 అంగుళములపు దిగువగా ఈనుడి యుండును. ఈనుడి యుండుటవలన యజమానివంశము నదివలెపొంగును.

వృషభమునపుండు ఈ మూడునుళ్ళ భాగములలోను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరు లెల్లపుడు నుందురనియు, అట్టిఎద్దును కొనినవారెపు కనకధన వస్తువాహనములతో తుల తూగుచుండుననియు ఆందుచేతనే శివపూజకూడ ఈనుట్లుగల వృషభమునే ప్రేమించె ననియు ప్రాచీన బుషీశ్వరులు తెలిపిరి. ఈ మూడునుడులలో ఏఒకనుడి లేకపోయి నను కొనరాదని ప్రాచీనశాస్త్రములు తెలుపుచున్నవిగాన నాయభిప్రాయముకూడ నంతియేయని తెలుపుచున్నాడను.

4. కవ్వపునుళ్ళు

వృషభము రొమ్ముభాగమునపు దగ్గరగను, గంగడోలునపు ఇరువైపులను కవ్వపు ఆకారముగా ఈనుట్లుండును. రెండువైపుల నుండుటమంచిది. కుడివైపున ఒకనుడి యున్న (కుడినున్న కూర్పవచ్చును) కొనవచ్చును. ఎడమవైపున నుడియున్న (ఎద్దునకు మోసమని) మంచిదికాదని తెలిసికొనవలెను. ఈనుట్లు ఏప్రక్కనున్నను ఆక్షేపణలేదని కొన్నిశాస్త్రములు తెలుపుచున్నవి.

5. మూపునుడి

మూపురమునకు ముందుభాగమునగాని, వెనుకగాని, చివరగాని నుడియున్న మూపునుడియని పేరు. ఆచ్చట వర్షపుధార ఆర్రుమాదికి జారునట్లు నుడినిలిచియుండిన అట్టిపశువు త్రొక్కినధూమి చక్కగా ఫలించును.

ఏదో తెగులు రాబోవునని తలనుంచి తోకవరకు వాతలు పెట్టుట క్రూరము.

6. నగారానుళ్లు

పశువు కడపటి బరిఎముకకు పైగా (గంతలోపల) వెన్నుపూసకు రెండువైపుల రెండునుళ్ళున్నయెడల నగారానుళ్ళని పేరు. ఆక్షేపణలేదు. ఆసనము మధ్యభాగమునను కొళ్ళ, చంకలలోనను నుడులున్న మంచిది.

7. తెంపులేని రోమములు.

తోకమట్టనుంచి మధ్యకుగాని చివర వరకుగాని తెంపులేకుండ రోమములు ఎదురొక్కనియున్న గొలుసుకట్టందురు. ఈ నుడిగల పశువు యజమానికి జయము గలుగును.

8. లక్ష్మీనుడి.

గంగడోలునకు కొంచెముపైన, పెండకొకప్రక్కను ఈ నుడి యుండును. ఇట్టి నుడిగల పశువు యజమాని సకల భోగముల ననుభవించును. లక్ష్మీయను దేవత మహిమ ఎల్లరకు తెలిసిన విషయమే. ఇట్టి పశువులు అరుగుగా లభించును.

9. భాషికపు చుక్క

పశువు నొసటిభాగమునందు స్థానపునుడి పైనగాని క్రిందగాని నెమలికన్నువలె ఒకదానిపై నొకటి దొంతరగా నిలుపుగా నుండును. దీనినే భాషికపుచుక్క అందురు. ఈ చుక్కగలది సర్వసౌఖ్యముల ననుభవించుటయేగాక తన యజమానికి గూడ సర్వ సంపదల గూర్చును. వీటినే దొంతరనుళ్లందురు.

10. ఆసనపునుడి.

ఆసనమునుంచి వృషణములవరకు నుండు భాగములలో ఒకనుడియుండును. దీనినే ఆసనపునుడి యందురు. ఈనుడియున్న యజమానికి జయము గలుగును.

అశుభమును కలుగజేయునవి.

1. తొండపరీసుళ్ళు

తోకమట్టపైభాగమునగాని క్రిందభాగమునగాని, రెండువైపులలో ఒక ప్రక్కగాని రెండుప్రక్కలనుగాని ఈ తొండపరీసుళ్ళుండును. పైభాగమునన్న తొండనుడి యనియు క్రిందిభాగమునన్న పరీకనుడియనియు అందురు. ఇవన్నియు ఆక్షేపణగలవి.

తోటకు వర్షము, దూడకు గడ్డి.

2. మూత్రపు నుడి

ఈనుడి పశువు పొట్టమధ్యభాగమున నుండు గీత మధ్యగా మూత్రకోశమునకు దగ్గరగా ముందుభాగమున నుండును. ఈ నుడికి మరొక గుర్తు కలదు. నుట్టిని తీసికొని అనుడిమీద వేసి రుద్దినయెడల మూత్రము పోయును. ఇట్టి పశువును కొనిన రైతు సంసారము నాశనమగును.



1 తొండపరీనుళ్ళు, 2 మూత్రపునుడి, 3 మధ్యనుళ్ళు, 4 సంకెళ్ళనుళ్ళు, 5 ముక్కుంటినుడి, 6 బొడ్డునుడి, 7 భాషికపునుడి, 8 గాడినుళ్ళు 9 కత్తెరనుళ్ళు, 10 గూటపు నుళ్ళు.

3. మధ్యనుళ్ళు

ముందు రెండుకాళ్ళ లోపలిభాగమున నుళ్ళున్న మంచిది.

4. సంకెళ్ల నుళ్ళు

ఈ నుళ్ళు వెండ్రుకలతో కలసి కాళ్ళయుండుండును. ముందు మోకాళ్ళమీద గాని, కాళ్ళపు వెనుక మోకాలి మడతనుంచి పిల్లగిట్టలు దాటకుండగాని, మోకాళ్ల పైభాగమున 8 లేక 10 ఆంగుళములవరకుగాని ఈనుళ్ళుండును. ఇట్టి నుళ్ళుగల ఎద్దు యజమానికి తప్పక కారాగృహవాసము కలుగును.

5. ముక్కంటి సుడి

ఈ సుడి నొసటిభాగమున మూడు కోణములు గలిగియుండును. దీనిచే శివుని యొక్క మూడవనేత్రమందురు. ఈ కన్ను తెరచిన అన్ని వస్తువులు భస్మమైపోవునట. కాబట్టి ఇట్టి యెద్దును యెవరును కొనరాదు.

6. బొడ్డుసుడి

బొడ్డుభాగమున సుడియున్న ఆక్షేపణలేదు.

7. భాషికపుసుడి

నేత్రములపై భాగమున నొసటియందు భాషికపు ఆకారముగానుండును. స్నానపుసుడికి రెండంగుళముల దిగువగా అడ్డముగా ఒకటి లేక రెండు సుళ్లుండును. ఈసుడిగల ఎద్దునుకొనిన రైతుకు భార్యా వియోగముగాని భార్యను తెచ్చుకొనుటగాని జరుగును. వివాహముకానివారు కొనవచ్చును.

8. గాడిసుళ్లు

మెడప్రక్కన సుడియున్న కందకుడియనియు, రెండువైపులనున్నదా వెనసుళ్లనియు, గడ్డలోనుపు క్రిందిభాగమున సుళ్లున్న గాడిసుళ్లనియు, రొమ్మునపు ఒకవైపున వెండ్రుకలతోగూడిన ఒక సుడియున్న కవ్వపుసుళ్లో ఒక రకమనియు చెప్పుదురు. ఇవన్నియు ఆక్షేపణయేయని తలంచవలయును. ఎదరాలపు రెండువైపులగాని ఒకవైపునగాని తుడిభాగమునందున్న సుడియున్నమంచిది. ఎడమవైపున్న ఆక్షేపణ.

9. కత్తెరసుళ్లు

పశువు ఆసనమునుంచి వృషణములవరకు పొడవగు ఈనవలెనుండును. ఈ యీనె ఆటునిటు తొలగకనుండిన మంచిది. ఈ యీనెపు రెండువైపుల రెండుసుళ్లుండి రెంటి యొక్కచూపు ఈనెపు అడ్డువచ్చినట్లు కన్పట్టిన కత్తెర సుళ్లందురు. ఇవికూడ ఆక్షేపణ యని గ్రహించవలెను.

10- గూటపుసుళ్లు

పశువు ఆసనమునపు రెండువైపులనుండు మొరడుల వెలుపల గూటపునసుళ్లుండును. కొన్నిటికి ఒకవైపున మాత్రమే యుండును. ఇవన్నియు ఆక్షేపణయే.

తదితరసుళ్లు

పశువు వెన్నుభాగమున రెండు వెండ్రుకలవరుసయున్న అశుభము.
తలనుంచి మెడవరకు రెండు పాములవలె నలుపుగానున్న అశుభము.

ఎదుపిట్టయొక్క పైభాగమున పాము పడగవలె నుడియున్న ఆక్షేపణయే. దీనిని వాతనుడియందురు.

పశువుతోకమట్టుకింద వేడవచ్చు మార్గమున రెండువైపుల పాము పడగవలె నుడియుండిన దోషము.

ఒకేసుడి రెండుగా ఒకదానిపైనొకటి నొసటి భాగముననున్న జంటనుడి యందురు.

ఈసుడిగల పశువు తన యజమానికి కష్టములు కలిగించును.

ఆ ర్తిమీద నుడియున్న దోషము

వెన్నుభాగమునకు రెండువైపుల డొక్కస్థానమునకు పైన పరచగానుండు ఎముకల మీద నుడులున్న ఆక్షేపణయే.

పశువు కడపటి బరిఎముకనుంచి మూడవ నడుమనుపూసఎముక దాటకుండ వెన్ను భాగమునకు ప్రక్కగాగాని, మీదుగాగాని చీపురుకట్ట ఆకారముగా నుడియున్న పొరక నుడియనిపేరు. ఇదికూడ ఆక్షేపణయే.

పశువు కడపటి బరిఎముకదాటి వెన్నుపూసకు రెండువైపులనుండు నుళ్లకు పాడె నుళ్లందురు. ఈ పశువుగల యజమానికి త్వరలో పాడి గట్టునంత ప్రమాదము వచ్చును.

వెన్నుభాగమునకు రెండువైపుల డొక్కస్థానమునకు పైన పరచగానుండు ఎముకలమీద నుడులున్న ఆక్షేపణయే.

వెండ్రుకలవరుస ఒకటి మొదటిభాగమునుంచి వెనుక వెన్నుమీదకు తిరుగకయుండును. దీనినే వరుస నుడియందురు. ధననష్టము కలిగించును.

కొమ్ముల చివరభాగమున తెలుపుగా చింతపువ్వు రంగుగల నుడియున్న పూతయందురు. ఆక్షేపణయే.

దేహమంతయు ఒక రంగుగలిగి యితర రంగులుగల మచ్చ ఎచ్చటనైనను యుండిన యెడల దానిని ఆగ్నిమచ్చ లేక ఒంటిమచ్చ యందురు. ఇట్టిది అశుభము. ఆ రంగుగల మరియొక మచ్చయున్న యెడల ఆక్షేపణలేదు. మరియొకమచ్చ లేనప్పటికి ఆ రంగుగల ఒక వెండ్రుకల వరుసయున్నను ఆక్షేపణలేదు.

పశువు శరీరమునకు రెండువైపుల ఇరువదియారు ప్రక్కఎముకలుండును. వాటిలో మొండిఎముక కనిపించిన మహాదోషము.

కొన్ని పశువులకు కడపటి బరిఎముక, దానిముందర బరిఎముకతో కలియక ప్రత్యేకముగానుండును. దీనినే మోటుబరి యందురు. ఆక్షేపణయే.

షరా:—ఇంకను అనేక రీతులుగా నుల్లుగాని, గీతలుగాని అరుదుగా నుండవచ్చును. మొత్తముమీద పశువులకు 55 నుడులుండును. అనేకమంది అనేక రీతులుగా ఈ నుల్లకు మారుపేర్లుపెట్టి పిలుచుదురు. గాన ముఖ్యమైనవాటినే పేర్కొంటిమి. చదువరులు గ్రహించుదురుగాక.

ఏడవ భాగము

ద్రవ్యజ్ఞానము

ఓషధులయొక్క స్వరూపములు, గుణములు, ఉపయోగములు మోతాదులు తెలిసికొనవలసిన అగత్యత ప్రతిరైతునకు, పశువైద్యులకు చాలా అవసరమైయున్నది. ప్రస్తుతకాలములో గ్రామములలో మామూలుగా పశువులకు వైద్యముచేయువారలలో చాలామందికి ఓషధులయొక్క గుణములుగాని, మోతాదులుగాని చికిత్సలుగాని తెలియక ఎవరి యిష్టము వచ్చినటుల వారు వాడుచున్నారు. అందు వలన తాత్కాలికఫలితము కనుపడినప్పటికిని తరువాత మూలికా ప్రభావముచే తదితర రోగములలోనికి దింపవచ్చును. కాబట్టి పశు సేవచేయవలెనని కోరికయుండువారు ద్రవ్యజ్ఞానమును చదివి అనుభవము సంపాదించవలెనని నాయభిప్రాయము. ఈ యుద్ధపరిస్థితులలో కాగితపు కరువువలన ముఖ్యమగు మూలికలను కొన్నిటినే తెలిపితిని గాన చదువరులు గ్రహించుదురుగాక.

భూమిని పగల్చుకొని పుట్టునవి.

ఇవి నాలుగు విధములుగ నుండును.

1. ఓషధులు—ప్రతి సంవత్సరము పుట్టి ఫలించి నశించునవి.

2. వనస్పతులు—అనగా వృక్షరాజములు—పూవులు పూయకనే ఫలించు మట్టి, మేడి, జువ్వి, రావి మొదలగునవి.

3. వానస్పతులు అనగా పూవులు పూసి కాయలు కాయునవి—మామిడి, నేరేడు, చానిమ్మ మొదలగునవి.

4. వీరుధములు అనగా అల్లుకొనునట్టి తీగెలు- పాదలు మొదలగునవి.

రైతులు దున్నితే స్వాములకు అన్నము.

జాంగల దేశము

స్వల్పోదకము కలిగి పర్వతములు, యెడారులుగల దేశమునకు జాంగలదేశ మందురు. ఇది వాతధూయిష్టముగా నుండును. అందు జనించునవి వాతాధిక్యతగలవిగ నుండును.

అనూప దేశము

జలాధిక్యముకలిగి వనము లధికముగనుండి యెండ తక్కువై నిర్మలమైన గాలి లేని దేశము. అందు జనించునవి కఫాధిక్యత గలవిగ నుండును.

సాధారణ దేశము

వసంతాది ఋతులక్షణములు సక్రమముగ నడిచుచు నిర్మలమైన జలాశయములు నిర్మలమైన గాలి తగినన్ని వృక్షములు గలది. ఇందు త్రిదోషములు సమముగ నుండును. కావున ఔషధములను జేయుటకు సాధారణదేశమునుండియే ఓషధులను సంపాదించ వలెను.

ఓషధులను గ్రహించదగిన ఋతువులు

మార్గశిర పుష్యమాసములందు వచ్చు శరదృతువునందు ఓషధులు సరియైన రస ములు కలిగియుండును గనుక సర్వరోగ నివారణార్థము ఈఋతువునందే ఓషధులను సంగ్రహించుట మంచిది. జ్యేష్ఠాషాఢమాసములందు వచ్చు గ్రీష్మఋతువునందు రూక్ష స్వభావముచేత రసహీనములై యుండును. వర్షాకాలమునందు ఆధికరసము కలిగియుం డును గాన అంత గుణవంతములు కావు. విశేచనములకిచ్చు ఓషధులు తీక్ష్ణములై యుండవలెను గనుక వానిని గ్రీష్మకాలమునందే సంపాదింపవలెను.

ఓషధులను గ్రహించకూడని స్థలములు

పుట్టలు, చెడుసలములు, జలముతో నిండియుండు ప్రదేశములు, స్మశానములు, చవిటినేలలు, మార్గమధ్యము, దుష్టజంతువులుండు స్థలములు, కాలిచోటులు, అతి శుంఠగల స్థలములు, ఇటువంటి స్థలములందుండు ఓషధులను గ్రహించరాదు. ఇవి మంచిగుణములు ఈయకపోవుటయేగాక చెడుగుణముల నిచ్చును.

సమూల సారములు

గుంటకలగర, కలబంద, చేదుపొట్ల, మోడి, నేలవేము, గ్రంధిశగరము, చవ్యము, చిట్టీత, గతిక, గొంతెమగోరు, పులిచింత, పాదిరి.

పచ్చివిగనే యుపయోగించవలసినవి

అడ్డసరము, బూడిదగుమ్మడి, పిల్లిపీచర, తిప్పతీగె, గోరింట, తామర కాడలు, మాంసము, ఆల్లము, తామరగడ్డ, కొడిశవాల, పెన్నేరు.

స్వరసము

పచ్చిద్రవ్యములను సమకూర్చి పురుగులు, మన్నువగైరాలు లేకుండగ బాగుచేసి తెచ్చినవెంటనే నీరు కలుపకుండ త్రొక్కి వస్త్రములో వడియ గట్టిన రసము స్వరసము అని పిలువబడును. ఎండినయోషధుల చూర్ణమును గ్రహించి యందులెండింతలు నీరుపోసి రాత్రింబవళ్ళు మరునాడు ఆ ఉదకమును వడియగట్టుట మరియొకవిధమగు ఆగరసమన బడును. పచ్చి వనమూలికలు దొరకనియెడల ఎండిన వానిని దెచ్చి వానికి ఎనిమిదిరెట్లు నీరుపోసి చతుర్థాశముగ కాచవలయును. ఇట్లు కాచబడిన యంగరసము శృతమన బడును.

కల్కము

(Paste)

పచ్చిద్రవ్యమైన యెడల నీరు కలుపకయు, లేక ఎండు ద్రవ్యమైన యెడల తగినన్ని నీళ్ళుపోసియు మెత్తగా ముద్దగ నూరబడినది కల్కము అనబడును.

క్వాథము

రోగముల ననుసరించి ద్రవ్యముల నన్నిటిని లెక్కప్రకారము వేసి నలగగొట్టి తుండలోవేసి యందు తగినంత నీరుపోసి అగ్నితోకాచి దానిని వడియగట్టి కొంచెము వేడిగనున్నపుడే రోగ పశువున కిచ్చుదానికి క్వాథము లేక కషాయము (Decoction) అందురు. కషాయమును తుండలోనే కాచవలయును. ఆటులకాచినయెడల పైన మూత వేయరాదు. మూయబడిన తుండయొక్క త్రిందిభాగమునుండి ఆవిరినీరు పడుటవలన కషాయము చెడిపోవును. ఆయారోగములను బట్టి కషాయములలో తదితర ఓషధులు కలుపవలసి వచ్చినపుడు జాగ్రత్తగా త్రాసుతో తూచి వాడవలెను.

హిమము

రెండుభాగముల ఔషధద్రవ్యములను నలుగగొట్టి చక్కగా ఒక తుండలోవేసి ఎనిమిదిభాగములనీరుపోసి చక్కగా పిసికి ఒకరాత్రి నిలువయుంచి మరునాడు ఆనీటిని

చదువుకున్నవారికి నేద్యగాడే అన్నం పెట్టవలయును.

వడియగట్టుటయే హిమము లేక శీతకషాయము (Watery Extract) అని పిలువ బడును.

పాలటము

ద్రవ్యమును వేడి నీటిలో వేసి పిసికి వడియగట్టగా వచ్చు కషాయమునకు పాలటము (Thin form of decoction) అందురు.

జంగమద్రవ్యములు

అనగా ప్రాణముకలిగి కదలునవి:—మనుష్యులు, పశువులు, పక్షులు మున్నగునవి.

సారాంశములు

త్రిఫలములు:—కరక్కాయ, తాడికాయ, ఉసిరికాయ.

త్రికటుకములు:—శొంటి, పిప్పళ్లు, మిరియాలు.

పంచలవణములు:—సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, సముద్రలవణము, కాచలవణము.

పంచకోలములు:—శొంటి, పిప్పళ్ళి, మోడి, చవ్యము, చిత్రమూలము.

పంచాంగములు:—ఏ చెట్టుయొక్క దెక్క, ఆకు, వేగు, పండ్లు, పూలు యైనను.

పంచగవ్యములు:—గోమయము, గోమూత్రము, గోదధి, గోక్షీరము, గోఘృతము.

భాగపంచకము:—మేకపాలు, పెరుగు, మూత్రము, ఘృతము, నెయ్యి.

పంచమూత్రములు:—ఆవు, గొఱ్ఱె, బఱ్ఱె, మేక, గాడిద మూత్రములు.

షడూషణములు:—పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంటి, మిరియాలు.

సప్తోపవిషములు:—జిల్లేడుపాలు, జెముడుపాలు, పొత్తిగుంప, గన్నేరు, గురిగింజ, నల్లమందు, ఉమ్మెత్త.

పంచవల్కలములు:—మట్టి, రావి, జువ్వి, అత్తి, మామిడి వీని పట్టలు.

పంచపల్లవములు:—మట్టి, రావి, జువ్వి, మేడి, నేరేడు వీని చిగుళ్లు.

మహారసములు:—ఆభ్రికము, వైక్రాంతము, మాక్షికము, విమలము, శిలాజితు, హింగులుతుత్థము, చపలము, కఫరి.

మహావిషములు:—వత్సనాభి, హరిద్రము, సప్తకము, ప్రదీపనము, సౌరాష్ట్రికము, శృంగకము, కాలకూటము, హాలాహలము, బ్రహ్మహత్రితము.

శిరీషపంచకము:—దిరిశనచెట్టుఆకులు, పట్ట, పువ్వులు, పండ్లు, వేరు.

క్షీరాష్టకములు:—తువిషి, ఆవు, మేక, ఎనుము, గొఱ్ఱె, బఱ్ఱె, ఏనుగు, గుఱ్ఱము వీనిపాలు.



శ్రీ వేగేశిన కనకదుర్గ వెంకట సత్యనారాయణరాజుగారి
కపిలకోడె. (పాండుస్వ, ప. గో.)

పైవారి ఎద్దులజత



సాంప్రదాయcXల కంగాయంజాతి ఆబోతు

పాడి పరిశ్రమాలయం



శ్రీ చోడెపూడి భద్రయ్యగారి పంపెపుగిత్త — చేబ్రోలు గుం. జి.

దుంపలందు సారముగలవి

మంజిష్ఠ, చెంగల్వకోష్టు, కచోరములు, నేలగుమ్మడు, పసుపు, చల్లగడ్డ, తుంగ గడ్డలు, పిల్లిపీచర, సన్నరాస్నము, ఆతివస, సుగంధపాల, ఆల్లము, నేలతాడిగడ్డలు, వస, భద్రముస్తలు, ఆడవికంద, తెగడ, చాగ, పుల్లబ్బలి, ఆశ్వగంధ, చేము, వేగిస.

వేరులందు సారముగలవి

ముళక, వాపుడు, నుయ్యాళపాన్న, కొలపాన్న, బల, ఆతిబల, మహాబల, నాగబల, రాజబల, నాలయింట, చిట్టి, పిరుగొన్ని, ఉప్పి తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు, తిరునేరు, పటివేళ్ళు, దూలగొండి, ఆగుదొమ్మ, ప్రాస్థతిసుగంధచెట్లు, చిరుగొద్ది, గోరింట, నల్లతెగడ.

ప్రేళ్ళమీది పొట్టునందు సారముగలవి

నల్లతెగడ, రాస్న, చిత్రమూలము, బల.

మానుమీది చెక్కయందు సారముగలవి

లొద్దుగ, తుమ్మ, పెద్దచందనము, ప్రమాణపుపు, దేవదారు, లవంగచెక్క, కొనుగ, మోదుగ, ముళుమోదుగ, వేల, మట్టి, జువ్వి, రావి, మేడి మొదలగు పాలుగల చెట్లు, బూరుగ, కొడిశపాల.

మానులోపల చేవయందు సారముగలవి

ఇప్ప, చందనము, రక్తచందనము, దేవదారు, నంద్ర, కొయ్యలచెక్క, వేగిస, వేప.

ఆకులందు సారముగలవి

గుంటకలగర, జిల్లేడు, రుద్రజడ, మణుగుదామ, ఉమ్మెత్త, కాకర, పొట్ల, వావిలి, పొన్నగంటి, బోడతరము, ఉప్పి, ఆడ్డసరము, గుండిగము, ఊదుగ, తంగేడు, తెల్లజిల్లేడు, మోదుగ, తక్కోల, కూరనెల్లి, పులిచింత, తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు, సత స్వతియాకు, గోరింటాకు, ప్రేంకణము, సహదేవి, విష్ణుక్రాంత, ఒద్ది, బుద్ధి, పాల, గరిక, బావంచి, చెంచలికూర, సదాప, ఎలుకచెవియాకు, పుచ్చ, వేప.

పుష్పములందు సారముగలవి

సంపంగి, మొగలి, ఆశోకము, పాదిరి, పొన్న, భూజపత్రి, పొగడ, తురువింద, జాజి, మల్లె, వావిలి, మొల్ల, మునగ, వేల, సదాప, లవంగము, ఆరె, నందివర్ధనము, కలువ, దాసాని.

యముడు వక్కణ్ణి చంపితే ఏలయము ముగ్గురిని చంపుతుంది.

ఫలములందు సారముగలవి

ద్రాక్ష, ఖర్జూర, దానిమ్మ, ఆరటి, మారేడు, కొబ్బరి, పనస, మామిడి, నిమ్మ, విరిగి, వెలగ, కారంజ, మాదీఫలము, చారపప్పు, దేవదారు, గుగిగింజ, గంగరేగు, తీగెలయందు పుట్టు గుమ్మడి, బూడిదగుమ్మడి.

విత్తులందు సారముగలవి

అన్నిరకముల వరిధాన్యములు, కందులు, పెసలు, మినుములు, శెనగలు, ఉలవలు, నువ్వులు, ఆముదములు, పొన్న, ప్రత్తిచెట్టు, తగిరిశె, చారపప్పు, వేప, పాగడ, అవిశె, మునగ, క్రొనుగ, జ్యోతిష్మతి, గచ్చ, తెల్లగంటెన, మోదుగ, తక్కోలములు, మామిడి, జాజి, వాయింట, పిప్పళ్ళు, మిరియాలు, వాము, ధనియాలు, జీలకర్ర, చిల్లగింజలు, జీడివిత్తులు, కరక్కాయ, ఉసిరికాయ, తానికాయ, బావంచీ, ఊమ్మగ, వాయువిడంగములు.

క్షీరమునందు సారముగలవి

తెగడ, చిత్రమూలము, జెముడు, క్రొనుగ, ఎట్టగలిజేరు, తెల్లగలిజేరు, చవ్యము, ఆడ్డసరము, దుండిగము, పాదిరి, వేము, నేపాళము, జిల్లేడు, వాకుడు, ములుమోదుగ, పిచ్చిపుచ్చ, గంటెన, అడవిపెసర, వావిలి, ఉప్పి, పసుపు, నిలి, మొగిలి, బోడతరము, ఉత్తరేణి, అడవివాయింట, తెల్లజిల్లేడు, వాయింట, పుక్కవాయింట, నువ్వులు, నీటి గొబ్బి, నీటిప్రబ్బలి, శింశుప, మద్ది, దేవదారు, మునగ, మొక్కపుచెట్లు, కొమంచి.

క్షీరసారములు

లొద్దుగ, తెల్లలొద్దుగ, జీడిచెట్టు, పెద్దజెముడు, ఆపజెముడు, పచ్చగన్నేరు, జిల్లేడు.

చెట్లజిగురునందు సారముగలవి

మాచిపత్రి, సర్జరసము, మహిసాక్షి, తురుష్కము, మోదుగ, బూరుగబంక, గుగ్గిలము, వేము, అతివస, రేల, తంగేడు, వెలగ, చంద్ర, ఇప్ప, వెణుతురు, ఇంగువ, మునగ, కాకిమారేడు, ఆహిఫేనము.

అడ్డసరము (Adhatoda Vasica)

శ్లో॥ ఆరూషా వాసకో వాసా వృషా సింహముఖ భిషక్,
సింహపర్ణీ వృషో వాసా సింహాస్యో త్వాట రూషకః.

ప్రత్తిపంట పాడియావు కలవారికి కొదువయుండదు.

దీనిచెమ్మలు ఒకదాని ప్రక్కకొకటి మొలచి పొదలవలె పెరుగును. దీనికొమ్మలు లేతగనున్నపుడు ఆపచ్చగను, ముదిరినపుడు తెలుపుగను ఉండును. దీని ఆకులు మామిడాకులవలె పొడవుగనుండును. గాని పెద్దనుగ నుండవు. పండుటాకులు పసుపు పచ్చగనుండును. మాఘఫాల్గుణమాసములలో నిది పూతపూయును. ఆప్పుడు కొమ్మల



చివర జాలువలె చిన్నచిన్న కోటియాకులు పుట్టి వానిలో తెల్లని చిన్నపువ్వులు పూయును. కాయలుకాయదు. దీనిపేరు, ఆకులు, పువ్వులు ఔషధములలో వాడుదురు.

రాజాజాలకు రాజదండము, రైతులకు నాగలి.

ఆయుర్వేద పశువైద్యులు దీని ఆకులను చెక్కును వాతరోగములకు వాడుదురు. ఆకు రసము విరేచనముల కిచ్చును. వాతముల నన్నింటిని పోగొట్టును. పశువులకు కలుగు శ్వాసనంబంధమగు రోగములకు చెక్కురసము, ఆకురసము బాగుగా పనిచేయును. ముద్ద వాతము వచ్చినపుడు రెండుగుప్పెళ్ళ ఆకులను గుండచేసి దానిలో ఒకతులం ఇంగువ, రెండుతులములు ఉప్పు కలిపి పెట్టిన తగ్గును. ఆకురసము తేనెతోకలిపి దగ్గులకు, వగర్పునకు ఆస్పష్ట్రాడు నాలుకకు నాకి చిన తగ్గును. దీని ఆకుపసరు చుబుకచేయును. దీని ఆకులు చెక్కును కషాయముగా కాచి పశువులకు వచ్చు కల్లవాపులు, వాతనొప్పులు, దెబ్బలకు వాడిన బాగుగా పనిచేయును.

మోతాదు:—ఆకులు_10 తులములవరకు.

అవిసె (Linseed plant)

శ్లో॥ అగస్త్యో వంగసేనాహ్వో మధుసిగ్రు ర్మునిద్రుమః

ఇది ప్రసిద్ధమైన పెద్దచెట్టు. దీనిపువ్వులు పెదవిగానుండి ఎఱుపురంగుగాగాని, తెలుపురంగుగాగాని ఉండును. కొందరు ఆకులను పువ్వులను వాడుదురు. దీనిచెక్క ఆకురసము చేగుగనుండును. వేడిజేయును. పైత్యపుగడ్డనుకు ఆకుపసరు, పసుపు శరీరమున కంతటికి రెండుమూకు పర్యాయములు పట్టించినయెడల బాగుగా పనిచేయును. ఇంకను వాతనొప్పులకు, ఉబ్బురోగమునకుకూడ ఈపసరును శరీరమునకు పూయవచ్చును. నేత్రరోగములకు ఆకుపసరుతో మిరియాలుగాని, శొంఠిగాని గంధముతీసి కలిపి వాడిన బాగుగా పనిచేయును. చర్మరోగములకు ఆకుపసరులో తగినంత ముద్దకర్పూరము కలిపి వాడిన పనిచేయును. అవిసెనూనె, గింజలుకూడ పనిచేయును.

అల్లము (Ginger)

శ్లో॥ ఆర్ద్రికం శృంగిబేరం తన్మహౌషధ ముదాహృతం.

ఇది పసుపు మొదలైన మొక్కలజాతిలో చేరినది. అల్లమునుండియే శొంఠిని తయారుచేయుదురు. మనకు చీనా, జపాను దేశములనుండికూడ వచ్చుచున్నది. అల్లము కారముగా, పుల్లగానుండును. వేడిజేయును. జీర్ణ,శ్వాస సంబంధమగు రోగముల కన్నిటికి బాగుగా పనిచేయును. కడుపులోని వాయువును హరింపజేయును. అజీర్తి, దగ్గు, వగర్పుమున్నగు రోగములలో నుంచిచెల్లము అల్లము సమానభాగములు తీసికొని నారింజకాయంత ప్రతిపూట పెట్టుచుండిన యెడల బాగుగా పనిజేయును.

మోతాదు:—1 తు మొదలు సేరువరకు.

దుక్కిలోద్ది పంట బుద్ధిలోద్ది సుఖము.

అరటి (Plantain tree)

శ్లో॥ కదళీ గ్రంథినీ మోచా రంభా వీరా యుతచ్ఛదా,
కదళీవారణబుసా రంభా మోచా మహాత్వలా.

వీనిలో ఆకే గాక మిగిలినవి. పీచు గుజ్జు, గ్రోత్తి, పూలు, మొగ్గలు వాని రసము స్వాధువు వెగటుగ నుండును. చలువచేయును. గుజ్జు రసము రక్తపిత్తబంధమును రోగములను బాగుగానిచేయును. క్షారోత్తమము పిత్తములను హరించును. ఆకుపచ్చ, దుంపరసము నేత్రరోగములను పరిహరించును. ఆకులమాగ్గము వెన్నతోకలిపి అర్శోవాధులను, చర్మవ్యాధులను ఉపయోగించి బాగుగాపనిచేయును. ఆకుపచ్చని మంచిబద్దకముగా నుండునూడలను, ఎండరోగమగిల పసుపువులను బాగుగాపనిచేయును. దుంపరసము విరేచనముల కిచ్చును. అరటిపువ్వులరసములో కలిపికలిపి యిచ్చిన పారుశూలరోగము కట్టును. ఆవరసమును నేత్రరోగములకు వాడవచ్చును.

మోతాదు :—గుజ్జురసము ఔన్సు చేయును.

అతిమధురము (Liquorice root)

శ్లో॥ మధుయష్టీ క్లీతనకం యష్టీ మధు మధూలికా,
యష్ట్యాహ్వం మధుకం యష్టీమధూకం జలజామధు.

ఈ మొక్కలు పెసావరు, ఆఫ్గనిస్థాన్, సింధుప్రాంతములందు పైరుగును. ఇది ఆరడుగులఎత్తు పెరుగును. ఆకు గుండ్రముగా, చిన్నదిగ, మూలగ ఆకంతే పరిమాణముగ నుండును. చెట్టుతీయు నారగానుండును. సన్నని గుత్తులుగా పూవులుపూచును. పువ్వులకు వాసనయుండదు. ఆకును నలిపి వెగటువాసనగానుండును. సన్యాసులు దీని ఆకుతిని దొంగసిద్ధిపడయుదురు. వేరుగము చలువచేయును. నేత్రరోగములకు, చర్మవ్యాధులకు బాగుగాపనిచేయును. యష్టిమధుకమును దగ్గులకు, పగర్పుకు వాడవచ్చును. దీనిచెరడు ముంగు చేదుగనుండి తరువాత తీపిగనుండును. చెరకు పాకితో తగినంత బెల్లముకలిపి దగ్గులకు నాకించవచ్చును.

మోతాదు :—2 తులములవరకు.

అక్కలకర్ణి (Pellitory root)

ఇది గుల్మముగ పెరుగును. చామంతి ఆకువంటి ఆకులను, బోడతరపు పువ్వువంటి కాయయును కలిగియుండును. కాయుఆంతయు పసుపుపచ్చగను, పైన ఎరుపురంగుగల చెరడును యుండును. దీని పూతలోనే గింజలుండును. దీనివేరునే అక్కలకర్రయందురు. ఆకుకూడ వేయవలెనే కలిసినయెడల చిమచిమ లాడును. ఇది పగరుగ కారముగ

దున్నేవాడు లెక్కచూస్తే నాగలి కూడ మిగులదు.

ఉండును. వేడిచేయును. నరసంబంధమగు రోగములకు ఈరసము బాగుగాపనిచేయును. వాతరోగముల పోగొట్టును. గట్టికంతులకు గండఫెరోజాలో ఈ ఆక్కలకర్ర పొడి కలిపి పట్టువేసిన త్వరలో పక్వమునకువచ్చును. నేత్రరోగములకు దీనిని తదితర ఔషధములతో కలిపి వాడవచ్చును. జోరీలు, కండిరీలు పశుపుళకీరమునం కరచి వద్దురు పుట్టినయెడల నామునుద్దతో ఈ ఆక్కలకట్టి గంధముతీసి కలిపిరాచిన తగ్గును.

మోతాదు:—2 తులములవరకు.

అత్తి (Ficus Racemosa)

శ్లో॥ ఉదుంబరః క్షీరవృక్షో జంతుపృక్ష స్సదాఫలః,
హేమదుగ్ధః కృమిఘ్నశ్చ యజ్ఞాంగ శ్శీతవల్కలః.

ఇది పెద్దవృక్షము. ఆకులు గుండ్రముగ, కొంచెము కోలగ మందముగ గరగర లాడుచుండును. చెట్టునుండి పాలుకారుచుండును. కాయలు గుండ్రముగ తీయగనుండును. వీటినే అత్తిపండ్లందురు. ఇది పూవులు పూయకయే కాయలుపుట్టును. చెక్కగసము వెగటుగ తీపిగనుండును. వాతరోగములకు చెక్కగసము బాగుగా పనిచేయును. చెక్కపొడి కంతులకు, చర్మరోగములకు వేపనూనెలో కలిపిరాచిన పనిచేయును ఆత్తిపండ్లను పిసికి మొండికంతులపైన వేసినయెడల పక్వమునకు వచ్చును.

మోతాదు:— చెక్కగసము నేలువరకు.

అతివస (Root of Indian Atees)

శ్లో॥ అతివిషా శుక్లకందా విషా ప్రతివిషాపరా,
శ్యామకందా సితాశృంగీ భంగు రోపవిషాణికా.

ఈ అతివస తెలుపు, పలుపు, ఎరుపు అని మూడువిధములుగా నుండును. కాని గుణముమాత్రము సమముగా నుండును. అతివస కొంచెము చిగురేయగ, కారముగ నుండును. దీని గంధము కళ్ళవాపులకు పనిచేయును. దూడలకు కలుగు పాలదొమ్మలో దీనిని వాడవచ్చును.

మోతాదు:— తులమువరకు.

ఆముదపుచెట్టు (Ricinis Communius)

ఈ చెట్టు చాల ప్రసిద్ధమైనది. ఇది చిట్టాముదము, పెద్దాముదము అని రెండు జాతులు. చిట్టాముదమునకు కాయలు, ఆకులు చిన్నవిగాను, పెద్దాముదమునకు పెద్దవిగా నుండును. గుణము సమానమే, కాని చిట్టాముదము మంచిది. వీనిలో పూవులలో

దుక్కి దున్నితే భూమికిశాంతము.

ఎఱుపు, తెలుపు భేదములు గలవు. ఆవులు పగరుగ చేయుగ, రుచిగనుండును. తల మాదకు శిరోవాతములపు ఆవలను వేసికట్టిన బాగుగా పనిచేయును. శిలామేహవాత మునకు ఆవరసము వాడవచ్చును. ఆముదపుకేశ వాతశోగములకు నుపయోగించ వచ్చును. ఆముదపుగింజలు విరేచనము గావించును. మూలూలుగా పెట్టు దానాదినుసులు మొదలగు బలవర్ధకౌషధములలో ఆముగపుపప్పును వేసిపెట్టుచుండిన యెడల వాతశోగములు, నేత్రరోగములు సంభవింపవు. ఆముదము విరేచనమును గలిగించును.

మోతాదు:— ఆముదము నేరుపరకు.

ఆవాలు (Indian mustard)

శ్లో॥ సర్షపఃకటుకస్నేహో భూతఘ్నో రక్షోఘ్నాఫలఃఃతుర్యభోన్యస్య ఉదిష్టస్సిద్ధార్థశ్శ్వేతసర్షపఃరాజికాచాసురీరాజీ సుతీక్ష్ణఃకృష్ణసర్షపఃఃః

కలిగియుండును. ఆకలిమందుపని సన్నని కొమ్మలును ఆకులుగ చిన్ని ఆకులును యుండును. వేడిచేయును. కఫమును పోగొట్టును. విరేచనము గలిగించును. పశువులకు శ్వాసకోశము లందును సంధి పుట్టిపెరుగుట దాని కొమ్మను దోగాచేయించి నసుతీసి తగినంతగా త్రాగించిన యెడల శ్వాసకట్టును. ఇంకను ఈ కొమ్మనసులో వేపమానెకలిపి ఆర్తవాపు అవ కల్లవాపులకు ఉపయోగించవచ్చును.

మోతాదు:—పదరు ఆగ్ధసేరువరకు.

ఇంగువ (Assafoetida)

శ్లో॥ హింగుబాహ్లీకమత్స్యాగం రామఠం భూతనాశనం,
అమూషగంధాజరణం జంతుఘ్నం సూపభూషణం.

ఇవి 3, 4 ఆకుల ఎత్తుగల పెరుగును. ఈ మొక్కలలో చాల రకములు గలవు. చెట్టునేళ్ళను పశువులపాలు సేకరించి బయట నిలువయుంచుటవలన నలుపుగుగ నుండును. దీనినే ఇంగువయందురు. ఈ గరు చెడ్డవాసన దీనిపైన గుపాయుగుణము. ఇది కారువాసనగ, వెలుపుగ, కారముగ నుండును. పక్కిలి వేడిజేసి ఆర్చును. శ్వాస నణగును. విరేచనముగానిచ్చును. పశువు కడుపుబ్బరోగములపై బాగుగా పనిచేయును. ఈనిసెంటనే 4 తులముల ఇంగువను కేగుపాలలో కలిపి వేడిజేసి త్రాగించిన వాయువును హరింపజేయును. ఇంగువను సారాయిలోగాని, స్పిరిట్‌లోగాని కలిపి పుండ్లపై రాచిన నెమ్మదిగుణము. దీర్ఘకీటపుబ్బుపై కర్పూరతైలంలోగాని, ఆవిసె నూనెలోగాని ఇంగువనుకలిపి త్రాగించిన తగ్గును.

మోతాదు:—4 తులముల వరకు.

ఇందువగింజలు (Clearing nuts)

శ్లో॥ కతకోముబ్బప్రసాదశ్చ ద్రవస్థిక్ఫల స్తథాః.

ఈచెట్లు ముసిడిచెట్లుకంటె పెద్దవి. ఇవి కొండలమీద బాగుగాపెరుగును. పండ్లనుతిందురు. గింజలు జిగటగనుండును. గింజల పైపొరదీసి మడ్డిపిటిలో కలిపిన యెడల స్వచ్ఛమైన నీరు పైకి తేలును. ఇంకను యీ గింజలను మసిచేసి పంచదారలో కలిపి పశువులకు కలుగు నేత్రరోగముల ఉపయోగించవచ్చును.

ఇప్ప (Bassia)

శ్లో॥ మధూకోమధుక స్నీక్ష్ణసాగశ్చగుడపుష్పకః,
గోలాఫలోలోధ్రపుష్పోమధుకోస్థోమధుద్రుమః.

ఇది పెద్దవృక్షము. దీని ఆకులు లోలుగాకులవలెనుండును. దీని పూవులు పాగడ పూవులవలెనుండును. పువ్వులనుండి సారాయితీయుదురు. ఇంకను చమురుగూడ తీయు

దురు. ఆముదముకంటె చిక్కగానుండును. పువ్వులను ఎండబెట్టి పిండిగా చేయుదురు. ఇప్పనూనె వేడిజేసి ఆర్చును. ఈచెట్టు బెరడుగసము వాతరోగములకు, క్రిమిరోగములకు బాగుగా పనిచేయును. ఇప్పపిండి మోకాళ్ళవాపులను తగ్గించును. ఇప్పపువ్వు పెద్ద రోగమణంపు పనిచేయును.

ఉత్తరేణి (Achycanthes Aspera)

శ్లో॥ అపామార్గస్తు శిఖరీ కిణిహీ ఖరమంజరీ,
అధఃశల్యశ్శైఖరికః ప్రత్యక్పుష్పీమయూరకః.

పీనిలో నలుపు తెలుపు ఎరుపు అను మూడురకములు గలవు. ఉత్తరేణి ఆకులు నూరి విరిగిన భాగములకు కట్టుబట్ట ఎముకలు త్వరలో కుదురు నును. ఈ ఆకు పసరు కారముగ చేసుగ నుండును. బొన్నకీళ్ళలో ఆకుపసరుకలిపి త్రాగించిన మూత్రరోగములు, వాతరోగములు తగ్గును. ఆకునూరి రసముతీసి విషపురుగులకాట్లపు నుపయోగించవచ్చును. చర్మవ్యాధులకుకూడ పసరు బాగుగా పనిజేయును. ఉత్తరేణిని భస్మము చేసి తేదితర మందులలో కలిపి చర్మవ్యాధులను, జీర్ణరోగములను వాడిన తగ్గును.

మోతాదు:—పసరు సేరువరకు.

ఉమ్మెత్త (Datura)

శ్లో॥ ధత్తూరః కితవోధూర్తో దేవతా మదనశ్శఠః,
ఉన్మత్తోమాతులస్తూరీతరకః కనకాహ్వయః.

పువ్వులు ఆముదాలు పెద్దవిగానే యుండును. కాయలమీద ముండ్లుండును. రెండు జాతులను ముండ్లు దవు. నల్లఉమ్మెత్త చాల శ్రేష్ఠమైనది. తెలుపు నలుపు పసుపు పూవులుగల చెట్లుగలవు. పచ్చపుష్పాలది దొరకుట కష్టము. తక్కినవి దొరకును. ఆపరిసము వేడిజేయును. ఆర్రువాపులకు, బొబ్బలకు ఈ ఆకుపసరులో తగినంత వెన్న కలిపి మర్దనచేసిన తగ్గును. పశువులకుకలుగు వాతరోగములకు ఆకుపసరు బాగుగా పనిచేయును. నల్లఉమ్మెత్త ఆకురసము విషపురుగుల కాట్లకు పనిచేయును. నువ్వులనూనెలో ఈ ఆకుపసరుతో తగిన తగంధకముకలిపి రాచిన మాడిపోవును. తుంటివెట్టి ఆను వ్యాధికి నల్లఉమ్మెత్తాకుపసరులో తగినంత ఉప్పు లిపి యిచ్చిన తగ్గును. ఈ ఆకుపసరును ఎక్కువగా వాడరాదు. దీనిలో విషపదార్థము లెక్కువగానున్నవి. పసుపు పువ్వుల ఉమ్మెత్తను భూతివైద్యులు లెక్కువగా వాడుదురు.

మోతాదు:—పసరు అర్ధశేరువరకు.

ఉసరిక (Myrabolan tree)।

శ్లో॥ ధాత్రీఫలాఽమృతఫలామలకంశ్రీఫలంశివం.

దీనిఆకులు, పువ్వులు కాయలు ఔషధములయం దుపయోగపడుచున్నవి. దీని చెక్క- కాయలరసము పగిరుగ పుట్టుపుగనుండును. రసము చలువచేయును. పశువులకు కలుగు గుక్క వాతరోగముల కన్నిటికి తదితర మందులతో కలిపివాడిన బాగుగా పని చేయును. పశువులకు కలుగు దొమ్మలకు త్రిఫలములు ఆనగా కరక్కాయ, తాడికాయ ఉసరికపప్పుతో కలిసిగుకలిసి రెండుమూడు మోతాదులిచ్చిన తగ్గును. ఇంకను ఉసరిక పప్పు కషాయము ప్రత్యేకముగా విరేచనములు కట్టించుటకు ఈయవచ్చును.

మోతాదు :—6 తులములవరకు.

ఊడుగ (Alangium Decapetalum)

శ్లో॥ అంకోలక స్తామ్రఫలః పీతసారోనికోచకః,
గుప్తస్నేహో విరేచీస్యాదూర్ధ్వభేదీతో దీర్ఘకోలకః.

ఇది సాధారణమైనచెట్టు. దీనియాకులు సన్నముగా రెండుమూడు అంగుళముల పొడవుగనుండును. తెలుపుగులాబిరంగుల పూవులు పూయును. దీనికాయలు పచ్చిగనున్న ప్పుడు నలుపుగను, పండినప్పుడు ఎరుపుగను ఈతకాయంత ఆకారముగలిగియుండును. దీని చెక్కరసము చేదుగనుండును. వేడిచేయును. విషపురుగుల కాట్లకు బాగుగా పని చేయును. పశువులకు కలుగు కడుపునొప్పి కామెర్లు చర్మరోగములకు ఈ చెక్కరసమును వాడవచ్చును.

మోతాదు :—చెక్కరసము ముప్పాతికసేరువరకు.

వేనుగ పల్లేరు (Pedalium Murex)

శ్లో॥ శ్వదంష్ట్రాస్థూలశృంగాట ష్షడంగ క్షురక స్త్రికః

ఇది చిన్నచెట్టు. తెలుపుగనుండును. వర్షాకాలమునందు బాగుగా నీలిచి వేసవియందు మాడిపోవును. దీనిపువ్వులు నూవుపువ్వుల ఆకారముగలిగి పసుపుపచ్చగ నుండును. కాయలు గచ్చకాయలంత పరిమాణముగలిగి ప్రక్కలయందు నాలుగు ముండ్లుండును. దీనినే వేనుగపల్లేరనియు, పెద్దపల్లేరనియు, వాడుదురు. ఇందు చిన్న పల్లేరుకంటి కలదు. ఇది నేలపాకును. ఆకులు చింతాకులవలె నుండును. దీనిపువ్వులు చిన్నవిగ ఎరుపుగ నుండును. దీని కాయలకు నాలుగు జంటముండ్లుండును. గొల్లలు వీని ఆకులను పెరుగులో నీరుపోసి వేయుదురు. వెంటనే పెరుగు గట్టిపడును. దీని ఆకు, కాయ, రసము చలువచేయును. దీని ఆకుపసరులో బియ్యపుపిరు కలిపియిచ్చిన మరమ

యమునురోగము శాంతించును. పల్లేరుకాయలనుమూడ్చి పొడిచేసి తులం నూరేకారంలో కలిపి సేనుకలిరసముతో యించ్చిన నీరుమరుపు, శిలామేహవాతము తగ్గును. ఆరంభములోనే చేయవలెను. శుక్లనష్టమునకు ఆపసరు పనిచేయును. పల్లేరువేళ్లరసము కూడ మూత్ర రోగములకు పనిచేయుచు. ఆపరసములో తగినంత నూనె కలిపి వాతనొప్పులకు మర్దన చేసిన తగ్గును.

మోతాదు:—ఆకురసము సేరు.

కరక్కాయ (Terminalia Chebula)

శ్లో॥ శివాహరీతకీ పథ్యాచేతకీ విజయాజయా,
ప్రపథ్యాప్రమథామోహా కాయస్థాప్రాణదామృతా,
పీతనీయాహైమవతీ పూతనఘ్నీ వయస్థా,
పయస్థా సందిసీజ్ఞేయాశ్రేయసీరోహిణీశివా.

ఈ చెట్టు పెద్దచెట్టు. ఆకులు నూదలుగ పెనుసుగ నుండును. విజయ, రోహిణి, పూతన, అమృత, ఆభయ, జీవంతి, చేతకి అని కరక్కాయలు ఏడు విధములుగ నుండును విజయ కరక్కాయ సాధారణముగ గుండ్రముగ నుండును. రోహిణి కరక్కాయ గుండ్రముగ నుండును. పూతన కరక్కాయ చిన్నదిగ నుండును. అమృత కరక్కాయపు బీజము చిన్నదిగను కండె మిక్కిలి మందముగ ఉండును. అభయపు ఆయిదుకోశలుండును. జీవంతి బంగారురంగు కలిగి యుండును. చేతకికి మూడుకోశలుండును. విజయ సర్వరోగములనుగును, రోహిణి ప్రమథోపశమనముచేయును, పూతన లేపనిచియగును, అమృత శోధనమునగును, ఆభయ నేత్రరోగములగును, జీవంతి సర్వరోగములగును, చేతకి చూర్ణయోగములగును వాడదగియుండును. చేతకియను కరక్కాయ తెలుపు నల్లపు భేదముచేత రెండురకములుగా నుండును. తెల్లచేతకి కరక్కాయ ఆరు అంగుళముల పొడవుగను, నల్లచేతకి కరక్కాయ ఒక అంగుళము పొడవుగ నుండును పై భేదములలో కొన్ని స్పర్శమాత్రమునను, కొన్ని దృష్టిమాత్రమునను, కొన్ని వాసనచూచినంత మాత్రమునను, కొన్ని తినిను విరేచనముచేయు స్వభావము కలవిగ నుండును. అన్నిటిలో విజయ కరక్కాయ మిగుల శ్రేష్ఠమైనది.

కరక్కాయ కండెయందు మధురరసము, స్నాయువులయందు ఆమ్లరసము, తొడిమయందు చేదు, చర్మమునందు కారము, గింజయందు వగరు యిట్లు ఆయిదు రుచులు కరక్కాయ యందున్నవి. కరక్కాయ వగరుగా నుండును. చలువచేయును. వాత, రక్త, జీర్ణ, శ్వాసరోగముల కన్నిటికి ఈ కరక్కాయపొడి భాగుగా పనిచేయును కరక్కాయపొడి కవిరిపొడి కొబ్బరినూనెలో కలిపి గాయములకు వ్రుం డ్లకు వాడిన తగ్గును.

మోతాదు:— పొడి 6 తులముల వరకు.

కలబంద (Aloe Barbadensis)

శ్లో॥ కుమారీ మండలామాతాగృహకన్యాతిక్షిచ్ఛిలా,
రసాయనీ కంటకినీ బహుపుత్రావనోద్భవా.



కలబంద యనునది యొక గుల్మము. మందమైన మట్టలును మట్టలలో మదపు వాసనగల గుజ్జును ఉండును. కాయ, ఆకు, వెన్ను మొదలగునవి లేవు. సర్వాంగసార

పాడిపాచపలెను : పంటపాగడపలెను.

మైన మూలిక. వైద్యమునందు మట్టలనే ఎక్కువగా వాడుదురు. మట్టల రసం జిగటగా తీగలు సాగుచుండును. చలువచేయును. విరేచనము గావించును. బలవర్ధకౌషధములలో మట్టలనుంచి తయారగు ముసాంబరమును పొడిని కలిపి వాడిన పనిచేయును. మట్టల రసములో పటిక గంధకము సనూనభాగములు కలిపి చర్మరోగములకు, నలిగిన గాయములకు వేసిన తగ్గును.

మోతాదు:— ముసాంబరము. రీతులమూలవరకు

కవిరి (Acacia Catechu)

[illegible] క్రీనే వైద్యసారము, కాదు అందురు. వెగటుగ, వగరుగ నుండును. చలువచేయును. విరేచనముల కట్టించును. చర్మరోగములకు నోటిపూతకు దీనిని తదితర మందులలో కలిపి ఇచ్చిన తగ్గును.

మోతాదు:—3 తులముల వరకు.

కటుకరోహిణి (Hellibrous Niger)

శ్లో॥ కటుకీ రోహిణీతిక్తా చంద్రకాంగా కటురోహిణీ।
మత్స్యపిత్తా పాండరుహా కృష్ణభేదీ ద్విజాంగికా।
అశోకా రోహిణీ మత్స్యాసకులాశకులాదనీ॥

ఇది తెలుపు నలుపు రెండురకములు. ఆకులు చేదుగనుండును. ఎక్కువ మోతాదుల నియ్యరాదు. నల్లదానికంటె తెల్లకటుకరోహిణి చురుకుగ పనిచేయును. వేపచెక్క పొడి, యష్టిమధుకము, కటుకరోహిణి వీనికలిపి కాచిన కషాయము బలవర్ధకౌషధముగా రక్తసంబంధమగు రోగములయందు వాడవచ్చును. కటుకరోహిణిని బలవర్ధకౌషధములలో కలిపి వాడవచ్చును.

మోతాదు:— $1\frac{1}{2}$ తులముల వరకు

కరివేప (Bergera koenigh)

శ్లో॥ క్షేడరోధ్ర మహానింబో శావణో గిరినిమ్బకః.

ఈచెట్టు చెక్క, వేరు, చేదు, కారముగనుండును. ఆకు సువాసనగా నుండును. ఆపరసము చలువచేయును. విరేచనముల కట్టించును. గొడ్డుబోతుతనము గల పశువులకు ప్రతిదినము కాలుగు గుప్పెళ్ళవంతున ఉండచేసి వారమదినములు పెట్టిన చూలు నిలుచును. ఇంకను క్రిమిరోగములకు వాతరోగములకు వాడవచ్చును.

మృగశిర విందిస్తే ముసలియెద్దు అంకెవేయును.

కసివెంద (Cassia Occidentalis)

శ్లో॥ కాసమర్దః కర్కశస్యాద్గృంజనో గజర స్తథా.

ఇది చిన్నచెట్టు. భూమిపై ముప్పావుగజమువరకు పెరుగును. చెట్టంతయు వెగటు వాసనగా నుండును. దీని కాయలు పెసరకాయలవలెనుండును. పసుపుపచ్చని పూవులు పూయును. ఆకులు గొంచెము కోలగ మొనచేలక గుండ్రముగనుండును. ఆకురసము చేదుగనుండును. వేడిచేయును. వెన్నతో ఆకురసము కలిపి ఆర్తవాపూలపు, పక్షవాతము లపు ఉపయోగించవచ్చును. ఇంకను పసరు నేత్రరోగములపు చర్మరోగములపు బాగుగా పనిచేయును.

కురాసానివాము (Black hembane seeds)

ఇది జీర్ణసంబంధమగు రోగములకు బాగుగాపనిచేయును. ఈ మొక్కలు గుబు రుగా పెరుగును. ఈ వాములో మత్తును కలిగి చదువును కలదు. గర్భవాతములపు, దగ్గు నపు, కడుపునొప్పికి, తేదితేళ్ళపాలపు కాని పుమాలలో కలిపి త్రాగించిన బాగుగాపని చేయును. ఈ బలగసముతీసి కడ్లపు రక్తజమువచ్చిన బరోభారము తగ్గును.

మోతాదు:—4 తులములపాపు.

కుప్పింట (Acalypha Indica)

ఇది మూర్కొండాపు చెట్టు తీరుగోది. దీని ఆకులు గొంచెము కోలగానుండును. ప్రతిదొడ్డిలోను ఈ మొక్కలు మొలచును. ఆకురసము ఘాటుగానుండును. చర్మవ్యాధు లపు బాగుగా పనిచేయును. మూర్కొండాపు గుణములే దీనికిని గలవు. శ్వాసరోగము లలో ఈ పసరును ముక్కురంధ్రములలో పోసిన బాగుగాపనిచేయును. ఆకురసములో నున్నెముకలిపి గిజ్జి, నుసిమిరికి వాడవచ్చును.

కుంకుమ (Sanpindus)

శ్లో॥ అరిష్టకోగర్భపాతీ కుమ్భవీర్యశ్చ ఫేనిలః,
కృష్ణబీజో రక్తబీజః పీతఫేనోర్ధసాధనః.

ఇది పెద్దవృక్షము. ఆకులు గొంచెము కోలగ గుండ్రముగనుండును. కాయలు చిన్న విగ పూవులు తెల్లగ గుత్తులుగనుండును. కాయలను నీళ్లతోనూరిన నురుగుపచ్చును. కాయలు చేదుగనుండును. వేడిచేయును. చర్మరోగములలోను, వేను, మిన్నల్లులు పుట్టి నపుడును ఈ కాయల నురుగుతో శుభ్రము చేయుటమంచిది. పశువుల తోకలపగలుగు నుసిమిరి, గురుజు మున్నగు వ్యాధులపు ఈ నురుగును పట్టించవచ్చును. దోమ్మలపు ఈ నురుగును త్రాగించిన తగ్గును.

పడమటకట్టువేస్తే పాడియావు అంకెకేయును.

కానుగ (Pongamia glabra)

ఈ చెట్టుచెక్క, ఆకు, పసము వెగటుగా చేయుగనుండును. ఈచెట్టుయొక్క సర్వాంగములు వెగటువాసనగ నుండును. వేరుకొలమందు చిగురుపట్టి పూయును. పూత తెలుపు నలుపుగా నుంచును. కొమ్మలు కొంచెము వంకరగ ఎల్లపరిపుగనుండును. ఆకురసము చర్మరోగములకు బాగుగాపనిచేయును. పుండ్లపుల పడిన పుండ్లపై తదితర గాయములకు ఈ గింజలనుండి తయారుచేయబడిన నూనెనువాడిన చక్కగా మానును. దీని ఆకులునూరి పుళ్ళపుల పడిన పుండ్లమీద్ పట్టిన పుళ్ళపులు చిచ్చును. చెక్కరసము వాత రోగములకు యిచ్చిన తిగ్గును. కానుగగింజను పెరుగుతోనూరి పుళ్ళపులుపడినపుండ్లపై కట్టిన మానును.

మోతాదు:—చెక్కరసము ఆర్ధసేరువరకు.

కాకర (Momardica charantia)

శ్లో॥ కారవేల్లంకటిల్లంస్యా దుగ్రకాండం సుకాండకం.

ఇది తీగజాతిలోనిది. దీనిలో ఆనేకజాతులు గలవు. దీని ఆకులు చిల్లులుగలిగి సుమారు మూడంగుళముల వెడల్పుగలిగియుండును. పువ్వులు పసుపుపచ్చగనుండును. పెద్ద కాకరకాయలు గొద్దులుకలిగి పాడవుగనుండును. పాట్టికాకరకాయలు గుండ్రముగ నుండును. పాట్టికాయలు మిగుల చేదుగానుండును. ఆకురసము చేదుగానుండును. వేడి జేయును. విషజంతువులకాట్లకు, నేత్రరోగములకు, నగ్నిమాంద్యములకు పనిచేయును. వాత రోగములకు పసరును తదితర మందులలోకలిపి వాడవచ్చును.

మోతాదు:—పసరు ఆర్ధసేరువరకు.

కందదుంప (Areen Campanulatum)

గ్రామములోను పొలములలోనుచేసి పండింపబడు ఈకందవూడ ఆడవికందయొక్క సుగుణములను కలిగియుండును. ఆడవికంద వుండగా దుంప దీని వుండదు. ఆంతకుముందు పనిచేయదు. మానవులకును పశువులకు ఈ దుంపను పులిచల్లతోగాని కలిపితిని గాని కలిపి నూరి గ్రహించిన వెంటనే పడును.

మోతాదు:—6 తులములవరకు.

గంజాయి (Cannabis sativa)

దీనినే జ్ఞానప్రదాయందురు. ఈ చెట్టు రెండుగజముల యెత్తులోపుగ పెరుగును. పూవులు గుత్తులుగపూయును. లేత మొక్కలను ఎలుకలు తినును. ఈ మొక్కలనుండి ఒక విధమైన నారయు, గింజలనుండి నూనెయు తయారుచేయుదురు. ఇది మత్తును కలిగిం

చును. పెద్దరోగము, పారుడు, రక్తవిశేచనములు మున్నగు రోగములలో దీనిని వాడిన బాగుగా పనిచేయును. చెవిమాటకు గంజాయిఆకును నూరి రసము తీసిపోసిన తగ్గును. దీని విత్తులను కొల్లపు తినిపించిన విస్తారము గ్రుడ్లనుపెట్టును. కొన్ని పక్షులకు తినిపించిన వాంతిరంగు మారును.

మోతాదు:—2 తులమువరకు.

గచ్చ (Caesalpinia)

ఈచెట్లు పొదవలె పెరుగును. పొలము యొక్క ఆవరణలకొరకు చుట్టువేయుదురు. చెట్టంతయు చిన్న చిన్న ముండ్లతో నిండియుండును. ఆకులు దిరిసెన ఆకులవలె నుండును. కాని ఆకుకన్న చిన్నవి. కాయలుగుత్తులుగా చుట్టుకుని ఉండగలిగి యుండును. గచ్చగింజలో విషరూపమైన పప్పుండును. గచ్చపప్పు చేగుగ, వగరుగ, కారముగనుండును. శ్వాసరోగములలో ఈపప్పు బాగుగా పనిచేయును. దీనిఆకును శోరు వాపునకు, దూడల జంటబొడ్డునకు తిదితర కల్లవాపులకు ఆముదముతో వేయించి కట్టిన బాగుగా పనిచేయును.

మోతాదు:—గచ్చపప్పు 3 తులములవరకు.

గుంటకలగర (Eclipta prostrata)

శ్లో॥ భృంగరాజో భేకరాజో మార్కవః కేశరంజకః,
అంగారకో మహానీలో భృంగాహ్వస్సూర్యవల్లభః,

ఏటిప్రదేశములందు విశేషముగా మొలచు చిన్నమొక్క. ఇది నలుపు పనుపు తెలుపు పూవ్వుల భేదము కలిగియుండును. ఇది సర్వాంగ సారమైన మూలిక. ఆపరసము చేదుగనుండును. శరీరమునందలి చెడునీటిని లాగివేయును. నేత్రరోగములకు శిరో రోగములకు పనిచేయును. చర్మరోగములకు తదితర మందులలలో కలిపి వాడవచ్చును. ఆకునూరి మలిమిడికి మిరియాల పొడితో కలిపికట్టిన తగ్గును.

మోతాదు:—అర్ధ సేరువరకు.

గోగు (Cannabis Sative country)

శ్లో॥ పీలుస్స్థవసహ్రాసాంశీ తీక్ష్ణకఃకరభప్రియః,
సహ్రాసాంగీ గుడఫల స్తత్ఫలం పీలుపీలుజమ్.

దీనిలో శణనాళిగోగు, పుల్లగోగు, ధవాసరిగోగు, యెర్రగోగు మున్నగు రకములు కలవు. మెట్టచేలలో పెరిగిన పుల్లగోంగూర శ్రేష్ఠమైనది. సన్నని కాడవలె పొడవుగ

పాన్పుమంచిదిగామాచి ఫలరమును కట్టిసేయవలెను.

మొలచును. ఆకులు పూవులు పుల్లగనుండును. పాలుతుడుచు దూడలకు అప్పుడప్పుడు గోంగూర పెట్టుట మంచిది. విరేచనము గావించును. వాపులకు, పంపరకు, బొడ్డుగుండ్లకు గోంగూర ఉడికించిగాని, ఆముదముతో వేయించిగాని కట్టిన పనిచేయును.

గాడిదగడప (Aristolochia Bracteata)

ఇదియొక తీగ. నలుపుగలసిన ఆకుపచ్చరంగు గలదిగానుండును. దీనికాయలు లేత బుడమకాయంత యుండును. ఆకు గరుపుగ నుండును. అడవులయందును, కంచెలయందును విశేషముగా పెరుగును. దీనివేరు, కాడ, ఆకు చాల చేదుగనుండును. పసరు తీసి వేడిజేయును. పశువులకు కలుగు వాతరోగములకు, సమస్తవాపులకు, బాగుగాపని చేయును. చర్మరోగములకు ఆకుపసరులో హారతికర్పూరము కలిపి నాలుగైదు పూతలు పెట్టిన తగ్గును. దూడలకు ఎలుకపాములు, నుసిపురుగులు పడినపుడు ఈ ఆకుపసరు పెట్టిన జాడించి విరేచనమగును. విషపురుగులకాట్లకు ఈ పసరు త్రాగించిన బాగుగా పనిచేయును.

మోతాదు:—పసరు అర్ధశేరు వరకు.

గుగ్గిలము (Baellium)

గుగ్గిలపుచెట్టుయొక్క బంకకు గుగ్గిలమనిపేరు. గుగ్గిలము ముక్కలుముక్కలుగ పచ్చగ ఎరుపురంగుగ నుండును. పరిమళముగలది. దీనిపాగ జేపతారాధనయందు ద్రవ్యస్తముగ నుపయోగింతురు. రసవీర్యాగుణములు మహిసాక్షికి సమముగనుండును. గుగ్గిలము మెత్తగను, గరుకుగను ఉండును. ప్రశస్తమైన గుగ్గిలము నిప్పుమీదవేసిన సుగంధమును, ఎండలోనుంచిన సుగంధమును. గోమయపిచ్చలో వేసిన ద్రవముగుటయేగాక పాలవలె తెల్లగా నగును. గుగ్గిలముయొక్క పాపము మూడునెలలకు తీరిపోవును. గుగ్గిలము పలుమాత్రముల వెచ్చించును. గడ్డలను కంతులను కరగించును. నీటితోనూరి పట్టువేసిన వాతనొప్పులు తగ్గును. దీనిని పాగవేసి ధూమపానము చేయించిన శిరోరోగములు తగ్గును. చర్మవ్యాధులన్నిటికి తెలిదేరమందులలో కలిపివాడిన పనిచేయును. బలవర్ధకాషధములలో కలిపి వాడవచ్చును. పండ్లపొడిలో దీనినివేసి వాడవచ్చును.

మోతాదు:—మి తులములవరకు.

చింత (Tamarind tree)

శ్లో॥ అమ్లికా చుక్రికా చించా తింత్రిణీ శుక్తిచంద్రికా.

చింతచెట్టు పెద్దవృక్షము. ప్రసిద్ధమైనది. దీని లేతఆకులు కాయలు-పండ్లు పుల్లగానుండును. వేడిజేయును. చింతాకుపసరులో ఉప్పు, ఆముదపు పప్పు కలిపి చర్మరోగములకు వాడవచ్చును. ఆకుత్రొక్కి ఆముదముతో వేయించి బెణుకులకు మలిమిడికి వాడ

పట్టిగొడ్డుకు ఆరువులెక్కువ; వానలేనిమబ్బుకు ఉరుములెక్కువ

తక్కును. చింతగింజలను రుబ్బి విరిగిన ఎముకలకు గుడ్డతో కట్టుకట్టవచ్చును. చింత చెక్కను మసిచేసి అముదములోగాని వేపనూనెలోగాని కలిపి చెర్ది, గజ్జి, నుసిమీకి వాడిన తగ్గును. చింతపండు చలువచేయును. పశువులకు కలుగు జీర్ణ, వాత, రక్తరోగములలో చక్కగా పనిచేయును. విషములకు విరుగుడు పెట్టవచ్చును. వైద్యపుదద్దురునకు చేదుజీలకర్రతో ఈపులును కలిపి మర్దనచేయవచ్చును. మలబద్ధకముగా నున్నపుడు చింతపండుపులుసుతో ఉప్పుకలిపి పెట్టిన పారును. ఉంగిడికి పులుసు పనిచేయును.

మోతాదు:—చింతపండు ఆర్ధసేరు నవటాపువగిసి.

చిత్రమూలము (Plumbago Zeylanicum)

శ్లో॥ చిత్రకో హుతభుగ్వ్యాళో దారుణోగ్నిసమాహ్వయః,
అగ్నిమాలీ హవిః పాచీ వహ్నినామా విశేషతః.

దీనికి గుండ్రని ఆకులుండును. దీనివేరు చిమకగొట్టిన యెడల పసుపుపచ్చగనుండును. ఇది తెలుపు, ఎరుపు, నలుపు పువ్వుల భేదముచేయుండును. అల్పముగ దొరకును. ఎరుపు, నలుపు చిత్రమూలములు రెండు ఒకేగుణము కలిగియుండును. నలుపు చిత్రమూలమును ఆవులకు వాసనజూపినను లేక పాలలో వేసినను పాలు నల్లబడును. మలిమిడికి, బెణుకులకు చిత్రమూలముతో ఆముదము కలిపివేసిన, పుండుపడి తగ్గును. దీనిరసము పొక్కును. కొబ్బరి తదితరమాదులతో కలిపి లోపలికి ఈయవలెను. దీర్ఘజీర్ణరోగములకు దీనిరసముతో తదితరసుందులు కలిపియిచ్చిన తగ్గును. బలవర్ధకౌషధములలో కలిపి ఈయవచ్చును.

మోతాదు:—చిత్రమూలము 1 తులమువరకు.

చేదుబీర (Plucketiana)

శ్లో॥ కోశాతకీశతచ్ఛిద్రా జాలినీ కృతవేదనా।
మృదంగఫలకాహ్వ్యాచ ఘోంటకీ కర్కశేచ్ఛదా॥

మంచిబీరవలెనుండును. రసము చేదుగ వెగటుగనుండును. నరములకు సత్తువ చేయును. తలతిరుగుడు, ధనుర్వాతము, దొమ్మ మొదలగు వ్యాధులకు యీపసరుపెట్టిన కాగుగా వనిచేయును.

మోతాదు:—పసరు ఆర్ధసేరువరకు.

చేదుపొట్ల (Trichosanthes Cumecurina)

శ్లో॥ తిక్తోత్తమా బీజగర్భా పరా రాజపటోలికా,
జ్యోత్స్నాపటోలికాజాలీ నాదేయీ భూమిజంబుకా.

బందరుమూల మెరిస్తే బక్కగొడ్డునుగూడ మేపలేక అమ్మవలెను.

తీగప్రాతును. ఆకులు పొట్లఆకులవలె నుండక చిక్కులువేయును. కాయలు గుండ్రముగ చిన్నవిగ నుండును. పండినవెనుక ఎరుపుగానుండును. కాయపైన తెలుపుచారలుండును. ఆకురసము పగరుగా చేదుగానుండును. రక్తసంబంధమగు రోగములకు ఆకు పసరు బాగుగా పనిచేయును. చర్మవ్యాధులకు పసరును వాడవచ్చును. క్రిమిరోగములకు దీని పసరుతో కలిసీరు కలిపి ఈయవచ్చును.

మోతాదు:—పసరు అర్ధసేరువరకు.

చేకొణిత (A Medicinal plant)

దీనినే సేగుర్తాకు అందురు. ఇవి పొలములందును, దొడ్లలోను పెరుగులతలు. దీనిఆకు కందివెట్టు ఆకువలెనుండును. వాతరోగములకు బాగుగా పనిచేయును. బొగ్గు కలిపి ఈ ఆకురసరు కలిపి పక్షమాదినములు పెట్టిన వాతము వారించును.

మోతాదు:—ఆకు పీసెనుంచి అర్ధమణుగువరకు.

జీలకఱ్ఱ (Cuminum Cyminum)

శ్లో॥ జీలకం దీర్ఘకం శుక్లమజాజీకణ జీరకం.

ఇది చిన్న మొక్క – దీని కొనలయందు గుత్తులు గుత్తులుగ పూచి పువ్వుగుత్తులలో గింజ లేర్పడును. దీనినే తెల్లజీలకర్రఅందురు. మామూలుగా గృహములందు వాడు జీలకర్ర యిదియే. దీనిరసము పుల్లగా స్వాదుగా నుండును. వేడిచేయును. జఠరదీప్తిని కలిగించును. రక్త, జ్వర, వాతరోగముల కన్నిటికి ఆమోఘముగా పనిచేయును.

మోతాదు;—4 తులములవరకు.

జీడిగింజలు (Semecarpus)

శ్లో॥ భల్లాతకోనభో భల్లీ వీరవృక్షోగ్నివక్రకః,
ఆరుష్కర స్థధారూఢ స్తపనోగ్ని ముఖీధనుః.

ఇది పెద్దవృక్షము. కొంచెము పొడవుగా వెడల్పుగా ఆకులుండును. నలుపు గింజలు, గుండ్రనిపండ్లు, తెలుపుగల మాను కలిగియుండును.

జీడిగింజలను నలుగగొట్టునపుడు జాగ్రత్తగా కొట్టవలెను. గింజలలో నుండు పాగ మనుష్యులకు సరిపడనిచో శరీరమంతయు వాచును. జీడిగింజలు వెగటుగ, చేదుగ, చమురు గలిగియుండును. పశువులకు వాతరోగములకు ప్రతిదినము నాలుగైదు తీసికొని తినుఆహారములో కలిపి పెట్టిన నెమ్మదించును. పాడిపశువులకు పాలసేర్లు నాలుక నెలయునపుడు ఈ గింజలను పులిచల్లలో నానబెట్టి త్రాగించిన నెమ్మదియగును. కాలుగొట్టు, తదితర మొండిగాయములకు జీడిని కాల్చి అంటించిన తగ్గును.

తూర్పునకొర్రువేస్తే దుక్కియెద్దు రంకవేయును.

జిల్లేడు (Asclepias Gigantea)

శ్లో॥ అర్క-న్సూర్యాహ్వయః క్షీరీ సదా పుష్పోవికీరణః

దీనిలో తెలుపు నలుపురంగుగల పువ్వులుగల చెట్లుండును. జిల్లేడు చిన్నచెట్టు. దీనికాయలు పంకరగ ఆకుపచ్చగనుండును. ఎండిన తెగిపాతి కాయలోనుండి స్వచ్ఛమైన మృదువైనదూది వెలువడి చెట్టు నెక్కడగిలినను దూదిగానుండును. పాలుగు మదపు వాసన యుండును. తెల్లజిల్లేడు పూవును క్షీరపుష్పికి [illegible] మందులకు ఉపయోగించుచున్నారు. ఇది ప్రసిద్ధిచెందిన చెట్టు. రెండు జిల్లేళ్ళును ఒకేగుణము కలిగియున్నవి, తెల్లజిల్లేడు మిగుల శ్రేష్ఠము.

ఆకులు, వేళ్ళు, పూవులు, పాలును గాయితీలు వేయుటకుపయోగించును. చాలా దేడి గలిగించును. విరేచనముకూడ చేయును. జిల్లేడాకుల రసము వాపులకు శ్వాసగోగములకు చెవిరోగములకు పనిచేయును. జిల్లేడుపాలు నేత్రరోగములకు చర్మరోగములకు పని చేయును. ఆకుపసరు విషపురుగుల కాట్లకు పనిచేయును.

తుమ్మ (Acacia Arabica)

ఇదియొక పెద్దచెట్టు. తుమ్మలకు సన్నని ముండ్లుండును. పసుపుపచ్చగను గుండ్రముగనుండు చిన్నపువ్వులు పూయును. పూవునకు ఆరంగుళము పొడవుగల సన్నని తొడిమయు, నలుపుగ, మందముగనుండు వ్రేనుపైపట్టయు, తెలుపు, నలుపు రంగులుగల జిగురును, సన్ననిపొడవుగ పలుచగనుండు కాయలును, జమ్మిఆకులవలె చిన్నవిగను ఉండును. ఇందు తెల్లతుమ్మ, నల్లతుమ్మ, కస్తూరితుమ్మ అని మూడురకములుగలవు. తెల్లతుమ్మమాను ఆంతయు తెలుపుగ బూడిదరంగుగ నుండును. పూవులుకూడ తెలుపుగ నుండును. కస్తూరితుమ్మ సాధారణమైనచెట్టు. ఇంచుమించు తెల్లతుమ్మవలె నుండును. దీనికాయ మిక్కిలిపొట్టిది. నల్లతుమ్మచెక్క పగరుగ వెలుగనుండును. ఈ చెక్కరసము పారుడు నోటిగాలిపుండ్లు మొదలగువానికి పనిచేయును. చిన్నదూడలకు కలుగు చర్మ వ్యాధులకు పనిచేయును. పాలసేర్లు, గర్భవాతమునకు, పశువులుతినిన తరువాతను నీరు తుమ్మాకు పసరులో ఆర్ధసేరుపాలు, రెండుతులముల ఇంగువకలిపి త్రాగించిన తగ్గును. తుమ్మచెక్క పొడిచేసి రసికారపుండ్లపు తదితరగాయములకు బాగుగా పనిచేయును, తుమచెక్క కషాయము నోటిపూతకు పనిచేయును. తుమ్మకాయలను పశువులకు పెట్టిన మిగుల బలము కలిగించును.

మోతాదు:—చెక్కరసము ఆర్ధసేరువరకు.

ఆశ్లేషకురిస్తే ముసలిఎద్దురంకెవేయును.

తురకవేప (Melia Azodirachta)

శ్లో॥ కిరాతకో నింబ పాలో నాడితిక్తో జ్వరాంతకః ।
కండు తిక్తోర్ధతిక్తస్సన్నిద్రా రిస్సన్నిపాతహా ॥

దీని ఆకులు వేపాకుల కంటె [illegible] ఆమవాతము చేయునంటారు. దీని వేరు గి జ [illegible] కిట్టి మెత్ర బ [illegible] కిరుయ్యా [illegible] చెలికి, గజ్జికి [illegible] ఆకులు [illegible] కలిపి చెరువాడమంటారు. ఆకులు చేదు ఆమవాతరోగంలో మంచినూనె కలిపి చుండమంటారు. ఆవి చచ్చిపోవును.

మోతాదు:—ఆకురసము ముప్పావుతిక్కి వేయువరకు.

తులసి (Ocimum vilosum)

శ్లో॥ తులసీసురసాగౌరీ భూతఘ్ని బహుమఞ్జరీ.

తులసి గుండ్రముగ కొంచెము కోలగ మృదువైన ఆకులుండును. కృష్ణతులసియని లక్ష్మీతులసియని రెండురకములు. కృష్ణతులసియాకులు నలుపుగను, లక్ష్మీతులసీయాకులు పచ్చగనుండును. తక్కినవి సమానములు. వీని శిఖరాలు వెన్నుబుట్టును. ఇంపు సన్నని పువ్వులును, నలుపుగనుండు చిన్నగింజ నుండును. తులసి మంచి సువాసనగలది. గృహస్థులు పరమ పూజ్యముగ నెంచి గృహములందువేసి పూజించుచుందురు.

తులసి కారముగ వగరుగనుండును; వేడిచేయును. శ్వాస, రక్తరోగములను, బాగుగా వాడవచ్చును. ఆకుపసరును మొగి [illegible] తి పీనసరోగములను ముక్కురంధ్రములలో వేయవచ్చును. చర్మరోగములలో పసుపుతో గంధకము, హారతికర్పూరముకలిపి వాడిన తగ్గును. ఆకు నూరి దానిలో తగినంత కర్పూరము కలిపి పురుగులుపడిన పుండ్లమీదవేసిన పురుగులు చచ్చును.

మోతాదు:—ఆకుపసరు పావుసేరువరకు.

తమలపాకులు (Betel leaves)

శ్లో॥ తాంబూలవల్లీ తాంబూలీనాగినీ నాగవల్లరీ ॥

తమలపాకుతీగ సన్నముగనుండును. దీనికి చెమ్మయు, చల్లదనము యుండవలయును. తిగసరికి పాతిన బ్రతుకును. ఆకులలో మూడునాలుగు రకములుగలవు. దీని ఆకు

రసము కొరముగ నుండును. విరేచనము గావించును. వాతరోగములలోను, కడుపునొప్పి, రొంప, దగ్గు మున్నగు రోగములలోను ఆపసరు బాగుగా పనిచేయును.

మోతాదు:—ఆపలు 100 వరకు.

తంగేడు (Cassia Auriculata)

గుబురుగా పెరుగును. పసుపుపచ్చని పూవులు పూచును. కాయ వంకరగ బద్దవలె నుండును. ఆకు చింతాకన్న రెట్టింపు పెద్దదిగనుండును. చెక్కరసము వగరుగ నుండును. ఆపరసము చెక్కరసము విరేచనములు కట్టించుటకు పనిచేయును. దూడలు పా లెక్కువగాత్రాగి పారుకొనిన యెడల తంగేడుచిగుళ్ళను పెరుగులో కలిపిపెట్టిన తగ్గును. పెద్దరోగములో పారుడెక్కువగా నున్నయెడల ఆకు చిగుళ్ళను నూరి కలిపిటిలో గాని పెరుగులోగాని, నాలుగైదుసార్లు పెట్టినయెడల తగ్గును.

మోతాదు:—ఆపసరు అర్ధసేరువరకు.

తిప్పతీగె (Tinosqora Cordifolia)

శ్లో॥ గుడూచీ కుండలీ ఛిన్నా వయస్థామృతవల్లరీ
ఛిన్నోద్భవా ఛిన్నరుహా మృతాజ్వరవినాశినీ
వత్సాదనీ చంద్రహాసా జీవంతీ చక్రలక్షణా.

ఇది యొకవిధమైన తీగ. డొంకలమీదను కంచెలమీదను ప్రాకును. దీనియాకులు యించుమించుగ తమలపాకును పోలియుండును. ఈతీగ గణుపులలో రెండువైపుల చిగురుపట్టి పెద్దతీగగా పెరుగును. దీనికి చిన్న చిన్న తెల్లనిపూవులును, ఖచ్చుకాయల వంటి కాయలును ఉండును. పండ్లు నలుపురంగుగా నుండును. రామరావణయుద్ధంలో మృతులైన కపీశ్వరులను బ్రతికించుటకై దేవతలు వారిశరీరమున చల్లిన అమృతబిందువులు పడినచోట ఈతీగ మొలచినదని యందురు. దేవచెట్లమాదరి ప్రాకుతీగలు మంచివందురు. ఈ తీగనుండి సత్తు తయారుచేయుదురు. తీగరసము వేడిచేయును. కారముగ, వగరుగ చేదుగనుండును. ఈతీగను పలుపుగాచుట్టి పరమతగిలిన పశువుమెడలోవేసిన రోగము తగ్గును. ఇంకను వాతరోగములకు యీ పసరు పనిచేయును. ఇంకను ఆపరసము గాయ ములకు, చర్మవ్యాధులకు, వరములు తెగినప్పుడు వాడిన పనిచేయును.

మోతాదు:—తీగరసము సేరువరకు.

తవాక్షిరి (Bamboo manna)

శ్లో॥ వంశజా వైణకీ క్షీరీత్వక్ క్షీరీ వంశరోచనా,
తుగాక్షీరీ తుగావంశీ వంశక్షీరీ శుభా సితా.

వెదురుబొంగులను చీల్చినపుడు తెలుపురంగుగల పలుపు కొన్నిటిలో బయలు దేరును. దీనినే తవాక్షీరియందురు వెగటుగా పగరుగానుండును. మూత్రరోగములలో దీనిని వాడవచ్చును. విరేచనముల కట్టించును. శుక్లనష్టము కలిగినపుడు మంచిగంధముతో దీనిని యిచ్చినచో తగ్గును.

మోతాదు:—1 తులమువరకు.

త్రిఫలములు

(Cheboulic, Belleric and Emblic Myrabalams)

కరక్కాయ, తాడికాయ, ఉసిరికాయ అనువాటిని త్రిఫలములందురు. సూడు పాళ్ళు కరక్కాయలు, ఎనిమిదిపాళ్ళు తాడికాయలు, పన్నెండుపాళ్లు ఉసిరికాయలు కలిపినచూర్ణము సమస్తధాతుక్షీణ జీర్ణవాత నేత్ర రోగములకు బాగుగా పనిచేయును శిరోరోగముల పోగొట్టును. దొమ్మిదిని రూపుమాపును.

త్రికటుకములు (Pepper, dryginger and long pepper)

కొంటి పిప్పళ్ళు మిరియాలు అనువాటిని త్రికటుకములందురు. ఇవి శ్వాస, పీనస రోగములకును, రక్తక్షీణ వాతరోగములకును బాగుగాపనిచేయును. త్రికటుకములను మెత్తగానూరి వస్త్రగాళితముబట్టి వెన్నలోగాని, తేనెలోగాని, కలిపి నేత్రరోగములకు పెట్టిన బాగుగా పనిచేయును. త్రికటుకములు జీర్ణశక్తిని కలిగించును. వేడిచేయును.

తేనె (Honey)

శ్లో॥ మధుపుష్పాసవః పుష్పరసోమాక్షిక మిారితమ్.

తేనెలో నాలుగురకములు గలవు. భ్రామరము, పైత్తికము, క్షౌద్రము, మాక్షికమునని నాలుగువిధములు. భ్రామరము తెలుపుగ నెయ్యిరంగుగలదిగ నుండును. క్షౌద్రము కపిలరంగుగనుండును. మాక్షికము తైలవర్ణముగ నుండును. భ్రామరమను తేనె తృప్తిచున్నిను. తియ్యగనుండును. పైత్తికమును తేనె త్రిదోషముల ప్రకోపింపజేయును. క్షౌద్రమను తేనె గురుత్వము కలదిగనుండి శ్లేష్మమును పెచ్చును. శ్లేష్మమైనది. మాక్షికమను తేనె రూక్షగుణము స్వల్పమగు గురుత్వముగలది మధురముగానుండును. వాతమును పెంచును. వ్రణచికిత్సయందు ఉత్తమముగనుండును. భ్రామ్రతేనె ఆల్పగుణములను బహు దోషములను గలిగియుండును. కాచి వడియగట్టిన తేనె త్రిదోష హరముగను, పచ్చితేనె పులుపుగ త్రిదోషకారిగను నుండును. విషపుష్పములనుండిగూడ తేనెను తేనెటీగలు చేర్చును. గాన తేనెను ఉష్ణముగ నుండునపుడుగాని, ఉష్ణముగనుండు పదార్థములలో కలిపిగాని వాడరాదు. అట్లు చేసినచో విషమముగనుండును. గాన లేహ్యములందును, బలవర్ధకౌషధములలోను వాడవలసి వచ్చినపుడు చల్లార్చి వాడవలెను.

ధనియాలు (Coriander Seeds)

ఆపు నల్లివాసనగ నుండును. చిల్లులుచిల్లులుగల మృదువైన ఆపులును, గుత్తులు గుత్తులుగ తెలుపుగ చిన్నవిగనుండు పువ్వులును ఉండును. గింజలు గుండ్రముగ పరిమళ ముగ పచ్చగ నున్నపు డాపుపచ్చరంగు, ఎండినపిదప గోధుమవర్ణము గలవిగ నుండును. ధనియపు మొక్కలపు కొత్తిమిరి మొక్కలనిపేరు. సోపుగింజలవలెనే ఇవియును పని చేయును. పశువులకు కలుగు ఆజీర్ణ కడుపునొప్పి మొదలగు జీర్ణరోగములపును, బలవర్ధక ఔషధములలో, వాయువును పోగొట్టు ఔషధములలో కలిపివాడుదురు. ఇవి తీపిగ, పగరుగ నుండును. ధనియాలరసములో లేపల్చినిరసము కలిపియిచ్చిన నిరుచురుపు తగ్గును.

మోతాదు:—ధనియాలు ఆర్ధసేరుపరకు.

దానిమ్మ (Punica Granatum)

శ్లో॥ దాడిమీ రక్తకుసుమా దంతబీజా శుకప్రియా,
మధురామ్లఫలో రక్తబీజకో రక్తపూరకః.

తియ్యదానిమ్మ, పులుపుతీపు కలసినదానిమ్మ, పులుపుదానిమ్మయని మూడు రకములుగలవు. దీని చ్రమానుచెక్క, వేరుచెక్క, ఆపు మొగ్గ పువ్వు లేతచిగుళ్ళు లొక్క వీనిరసము పగరుగనుండును. పాగుడు రక్తవిరేచనములలో ఈచెక్క రసముగాని లేత ఆపులనుగాని పెరుగుతోకలిపి మూడునాలుగు పర్యాయములు పెట్టినతగ్గును. ఈనిన తరువాత నూనెవెంట గుర్వాసనగల మస్తుపుచ్చు డినయెడల ఈచెక్క రసముతో కడిగిన వాసనతగ్గును. ఇంకను ఈ చెక్కపొడి పుండ్లు గారపట్టుటపు ఉపయోగించ వచ్చును.

దిరిసెన (Mimosa Sirissa)

శ్లో॥ శిరీషః ప్లవగోవిప్రశ్శుకవృక్షః కపీతనః,
మృదుపుష్పశ్శ్యామవర్ణో భండీరశ్శంభినీఫలః.

ఇది పెద్దవృక్షము. దీనిలొమ్మలు పెరుసైనవి. ఈచెట్టు శాఖోపశాఖలుగా పెరుగుటచే పందిరివలెచాయాప్రధానముగాకూడ ఉపయోగపడును. కాయలుపలుచగా బద్దలవలె పొడువుగను, పూవులు కేసరములపలె నుండును గాని అంతకంటె కొంచెము పెద్దవి. పూవులపు కొంచెము పరిమళముండును. ఆపు మునగాపువలె నుండును గాని అంతకంటె కొంచెము పెద్దది. కాయలు 4 నుంచి 9 అంగుళములపరకు పొడవుండును. ఒక్కొక్కకాయలో పదిగింజలకంటె ఎక్కువయుండవు. దీనిచెక్క ఆతురసము వెగటుగ నుండును. వేడిచేయును. దీని వేరులను ఆపులరసమును వాత రోగములలో నుపయోగించు

మండులలోకలిపి వాడుదురు. దిరిసెనాపపసరు, నరమూత్రము, పసుపు, నల్లేరుకలిపి గుండెపగర్పు దగ్గులకు పెట్టిన తగ్గును. తెల్లయుని రోగములకు ఈ ఆకుపసరు, పసుపు కలిపిపెట్టిన తగ్గును. ఈ ఆకుపసరు రక్తసంబంధపుగు రోగముల కన్నిటికి బాగుగా పని చేయును.

మోతాదు:—ఆకు చెక్కుడసము సేరువరకు.

దూసరి (Cocculus Villosus)

శ్లో॥ చిలిహింటో మహామూలః పాతాళగరుడాహ్వయః.

ఇది తీగజాతిని. వేగు మిగుల గాఢముగ నుండుకొనును. ఆకులు కొంచెము కోలగ నిన్నగ మిక్కిలి మురుగు ఆకు పచ్చరంగు గలిగి నుండును. కీకాయ చిన్నది. పచ్చిగ నున్నపుడు ఆకుపచ్చరంగుగ నుండి పండిన తరువాత ఎలుపు రంగు గుండును. ఆకుగసము చలుపచేయును. నిద్రదనము కలిగించును. మూత్రమును వెడలించును. మూసరితీగను త్రాడుగాచుట్టి పశువులకు కురుపులోగము వచ్చినపుడు మెడలోవేసిన తగ్గును. పశువులకువచ్చు మూత్రరోగములలో ఈ ఆకు బాగుగా పనిచేయును.

మోతాదు:—ఆకురసం సేరువరకు.

దుష్టపుచెట్లు (Odina Wodier)

ఇది తీగజాతిని. ఆకుగిల్లినను ఆమితముగా పాలుగారును. ఆకులు గుండ్రముగ కొనదేలియుండును. పూచ్చలు గుత్తులుగా తెలుపుగ ఆందముగ నుండును. ఇది మిక్కిలి వేడిజేయును. కఫదోషము హరించును. దొస్సులు కురము మొదలగు రక్తసంబంధపుగు వ్యాధులకు బాగుగా పనిచేయును. ఈ తీగను పలుపుగానుట్టి చలిపురమ తగిలినదాని మెడలోవేసిన తీగ ఘాటునకు తీవ్రజ్వరము తగ్గును.

మోతాదు:—పసరు ఆర్ధసేరువరకు.

దొండ (Momordica Monadelpha)

శ్లో॥ బింబీర కృష్ణలాగోత్రాతుండీ దంతచ్ఛ దోపమా।
మధుపర్కా మహారాజీశ్లేష్మ కృద్బోధనాశినీ॥

దొండతీగ బ్రాహ్మణ. చేదుదొండ, తీయదొండయని రెండువిధములు. ఇంకను కాకిదొండ మురుదొండ, నాగదొండ, అను రకములుకూడగలవు. తియ్యదొండ దొడ్లలోవేసి పెంచబడును. చేదుదొండ అరణ్యములలో స్వయముగా మొలచును. దొండతీగనకి పాతినబ్రతుకును. దొండకాయలు కొంచెముకోలగ గుండ్రముగ సన్నగ నుండును. పచ్చికాయలు ఆకుపచ్చగను పండినపుడు పగడమువంటి చక్కని ఎరుపు

మలుగులు కుంగితే మాపటికి తీసేను.

తంగును కలిగియుండును. దొండాకు మూడు అంచులుకలదై మృదువుగనుండును. తీయ దొండకాయలను కూరవండుకొని తిందురు. ఆకురసము వేడిచేయును. ఆకుపసరును ఆర్రువాపులకు వెన్నలో కలిపిరాసిన బాగుగాపనిచేయును. పిరోవాతములకు ఆకుపస రును చెవులలోపోసిన తగ్గును. చర్మరోగములకు ఈపసరుతో ముద్దకర్పూరము కలిపి రాసిన తగ్గును. తీయదొండాకు రసమును రక్తసంబంధమగు రోగములకు త్రాగించిన పనిచేయును.

మోతాదు:—పసరు సేరున్నరవరకు.

న ల్లేరు

శ్లో॥ ఆస్థిసంహారకో వజ్రవల్లరీ క్రోష్టు ఘంటికా।
వజ్రాంగీ గ్రంథిమాక్ వజ్రః ప్రోక్తస్స్యా దస్థిశృంఖలః॥

డొంకలమీదను, చెట్లమీదను ప్రాకుతీగ నాలుగైదు అంగుళముల పొడుగణుపును, కణుపువద్ద ఆకులును ఉండును కొడి పలకలుగా నుండును. ఇంకు రెండు మూడు వాలుగు పలకలుగల కొడలుండును. మూడు పలకలనల్లేరు కొన్ని భస్మములు చేయు టకు వాడవిద్యయుం దుపయోగించుటకు పనికివచ్చును. నల్లేరుకాయలు పచ్చివి ఆకుపచ్చగ పండినవి నల్లగ గుండ్రముగ చిన్నవిగ కరివేప పండ్లంతయుండును. కొడలుమాత్రము ఔషధము వాడనగును. దీనిరసము శరీరమునకు తగిలిన దురదపుట్టి దద్దురులేచును.

ఆకులు కొడలు దురదగలిగియుండును. వేడిచేయునట. పశువులకు కలుగు ఉంగిడి విషపురుగులకొట్లు నల్ల లెవులు ఎడతెగనిపారుడు మున్నగు రోగములకు పనిచేయును.

మోతాదు:—నల్లేరురసము అర్ధసేరువరకు.

నల్లజీలకర్ర (Migella Sative)

ఈ మొక్కలు విస్తారముగా పంజాబు దేశమునందు పెరుగును. వీని ఆకులు చీలియుండును. పువ్వులు గుత్తులుగుత్తులుగా నుండును. ఇవి నలుపుగ మిరమిరలాడు చుండును. చేతితోనలిపి వాసనజూచిన గాటుగల సువాసన వచ్చును. ఇవి కారముగ నుండును. జీర్ణరోగములకు ఇవి బాగుగా పనిచేయును. కడుపుబ్బు అజీర్తి మలబద్ధకము లకు వీటిని ఉపయోగించవచ్చును.

మోతాదు.—4 తులములవరకు.

నల్లమందు (Opium)

ఇది గసగసాలమొక్కల కాయలనుండి తయారుచేయబడును. నల్లమందులో జారణము, మారణము, ధారణము, సారణము అని నాల్గువిధములు. జారణము తెలుపు

మంచివానికి ఒకమాట; మంచిగొడ్డుకు ఒకదెబ్బ.

గను, మారణము నలుపుగను, ధారణము పచ్చగను, సారణము చిత్రవర్ణముగను యుండును. ఇది విదేశీయమైన ఔషధము.

నల్లమందు చేదుగనుండును. మత్తును కలుగజేయును. మలమూత్రముల బంధించును. రక్తమును విరచును. పశువులకుకలుగు అతిసారము, రక్తాతిసారము, కడుపునొప్పి మొండలగు జీర్ణసంబంధమగు రోగములకు పనిచేయును. ఎండువాతముగల పశువునకు ఆర్ధశేరు ఆవుపాలలో ఒక అరతులముగాని పావుతులముగాని నల్లమందుకలిపి త్రాగించిన తగ్గును.

మోతాదు :—తులమువరకు.

నల్లవుప్పి (Volkameria Inermis)

దీనిసేరు ఆకులరసము చేయగనుండును. ఇప్పిచెక్క రసము నాభ్యర్థగోగములకు బాగుగా పనిచేయును.

నీరుల్లి (Allium Cepa)

శ్లో॥ పలాండుర్ధవలాఖ్యశ్చ దుర్గంధో ముఖదూషకః.

ఇదియొక చుంపజాతి. ఎర్రుపుగ, తెలుపుగ నుండును. ఈ దుంపనుండి సన్నముగ ఆర్థగజముపొడుగు చిగురుపొడవులు వచ్చుచున్నవి. కాండము చివర తెలుపు రంగుగల పూవులుపూచును. ఉల్లిరసము సేవించుటగ నుపయోగము. చలువచేసి ఆర్చును. రక్త శుద్ధిచేయును. పుండులకు గతుళ్ళపెట్టును. వాత, శ్వాసనేత్రరోగముల కన్నిటికి ఇవి బాగుగాపనిచేయును. నిక్కాకగల పశువులకు పులిచల్లలలో ఉల్లిగడ్డలు నానవేసి పెట్టిన శాంతించును.

మోతాదు:—నీరుల్లి సవాసేరువరకు.

నేరేడు (Eugenia Jambolana)

శ్లో॥ మహాజమ్బూ రాజజమ్బూ మహాస్కంధాబృహత్ఫలా.

నేరేడుచెట్లలో నేరేడు, అల్లనేరేడు, జిన్ని, నేలనేరేడు కాకి నేరేడు, అని అయిదురకములుగలవు. నేరేడు పెద్దవృక్షము. ఆకులు కోలగ పెరుగుగ, పచ్చి కాయలు ఆకుపచ్చగ దొరకాయ కొంచె మెరుపుగ బాగుగా పండినది నలుపుగ నుండును. చెక్కరసము వగరుగ నుండును. రక్తమూత్రము విరేచనముల కట్టించును. చెక్కపొడి రసికారపుండ్లకు పనిచేయును.

మోతాదు :— చెక్కరసము అర్థసేరువరకు.

నేలవేము (Cherayta)

శ్లో॥ కిరాతతిక్తః కైరాతో భూనింబో రామసేనకః.

మిరపమొక్కలవలె గుబురుగా పెరుగును. ఈ మొక్కయొక్క ప్రతిభాగము చేదుగనుండును. సమూలము వేడిజేయును: రక్త జ్వ్రాత విషరోగములన్నిటికి ఈ సమూలమంతయు పనిచేయును. బలవర్ధకౌషధములలో దీనిని కలిపి వాడుదురు.

మోతాదు :—పొడి 2 తులములవరకు.

నువ్వులు (Sesamum Indicum)

శ్లో॥ తిలంఫలస్తైలఫల స్తిలపింజో పరస్పితః। జాతినో వనజాతిస్స్యాత్॥

నువ్వులు కారముగ వగరుగ చేదుగనుండును. బలము గలిగించును. వేడి జేయును. నల్లనువ్వులు మంచివి. మావిపడిని పశువులపు ఆర్ధసేరుత్రొక్కి వేడినీటిలో కలిపి త్రాగించిన పనిజేయును. నువ్వులపిండిని వెన్నలో కలిపి పైత్యపుదద్దుర్లకు రాసిన పనిజేయును. నువ్వులు కల్లుబెల్లము కలిపి త్రొక్కి బలవర్ధకము దుక్కిలెద్దులకు పెట్టిన బాగుగాబలియును.

పంచలవణములు (Five kinds of Salts)

సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, సముద్ర లవణము అని అయిదువస్తువులుకలసి పంచలవణములనబడును. ఇవి ఉప్పగ రుచిగ నుండును. శరీరమును పోషించును. రుచినిపుట్టించును. మలమును వెడలించును. వాతజీర్ణ రోగములకు బాగుగాపనిచేయును. ఆకలిని బుట్టించును. బలవర్ధకౌషధములలో కలిపి వాడవచ్చును.

పటిక (Alum)

సౌరాష్ట్రదేశపు గనులలోపుట్టు ఒకవిధమైన మన్నుగుడ్డలకు రంగువేయుటకు లోహములను స్వచ్ఛముగ ద్రవింపజేయుటకు ఉపయోగిస్తారు. ఇందు పటిక, పుల్లిక అను రెండు రకములుగలవు. పటిక కొంచెము పచ్చగను, బరువుగను, నునుపుగను ఉండును. పుల్లిక తేలికగా తెలుపుగ పుల్లగ నునుపుగ నుండును. ప్రస్తుతము తేలుపుగ కాళ్ళపలె నుండుపటిక మనకు దొరకుచున్నది

ఇది వగరు కారము పులుపు రసములుగలిగి యుండును. వేడిజేయును. రక్తము నాపును. విరేచనముల కట్టించును. నోటికాళ్ళకు పటిక బిటిని అప్పుడప్పుడు కడుగుకుండిన గారపట్టును. కంటిరోగములకు ఈ పటికబిటిదుక్కలు వాడిన పనిచేయును. నోరు దుర్వాసనగానున్నపుడు ఈపొడితో కడిగిన రుచినిపుట్టించును. నోరుపొక్కినపుడు వూతకు ఈ నీరు బాగుగా పనిచేయును.

అవు చెలోమేస్తే; ఎండి గట్టువామియి నా.

పసుపు (Turmeric)

శ్లో॥ హరిద్రారజనీ గౌరీ రంజనీ వరవర్ణినీ,
పిండాపీతా వర్ణవతీ నిశావర్ణవిలాసినీ.

దుంప ప్రధానముగాగల మొక్క. ఆకులు పొడవుగ కొనదేలియుండును. ఆకులకు గూడ పసుపు వాసన గలదు. గెలవేసి పూవులు పూచును. ఇందు ఆనేకరకములు గలవు. ఇది వెగటుగ చేదుగనుండును. ఉద్రేకకారియు, బలకారియునగు పస్తువు. వేడి చేసి ఆర్చును. జీర్ణశక్తిని గలిగించును. బలవర్ధకౌషధములలో కలిపి వాడవచ్చును. చర్మ వ్యాధులకు నేత్రరోగములకు మూత్రరోగములకును దీనిని వాడవచ్చును.

మోతాదు :— $2\frac{1}{2}$ తులములవరకు

పిప్పళ్లు (Piper Longum)

శ్లో॥ పిప్పలీ చపలాకృష్ణామాగధీ మగధాకణా,
విశ్వోపకుల్యావైదేహీ శౌండీస్యాత్తీక్ష్ణతండులా.

పిప్పలితీగ మళియాళము మున్నగు చల్లనిదేశములందు పుట్టును. ఆకులు ముదురు, తమలపాకు ఆకారముగ నుండును. తీగబ్రాహ్మసు. పిప్పళ్లు చమురు గలిగియుండును. వేడిచేయును. రక్త, వాత, శ్వాస నేత్రరోగముల కన్నిటికి ఇవి బాగుగా పనిచేయును.

మోతాదు :—4 తులములవరకు.

పుగాకు (Tobacco)

పుగచెట్లను శీతకాలముల పెంచుదురు. మూడుమాసములకు తయారగును. ఆకు సన్నముగ పొడవుగనుండును. పొడవైన వెన్ను చేయును. గింజలు మిక్కిలిసన్నముగ గసగసాలవలెనుండును. ఆకులు మిక్కిలి తీక్ష్ణమైనవి. పొగాకుఅనియు దీనిని వాడుదురు. పుగాకు చేదు, కారముగా నుండును. వేడినిగలుగజేయును. దీనిలో "నికోటిన్" అను విషపదార్థమున్నది. పొగాకుతోటలలోనికి సామాన్యముగా పాము వెళ్ళును. ఇది విషపదార్థము. చర్మవ్యాధులకు, నేత్రవ్యాధులకు, గాయములు, వ్రణములు మొదలగు వానికి ఆకురసము, ఆకుపొడి పనిచేయును.

కోటివిద్యల కంటె కోయిలాని పాలందున్నడం మంచిది.

ఆకులు గుండ్రముగ మృదువుగనుండును. ఇది వేరుప్రధానముగాగల జాతిలిక. దీనిపండ్లు ఎరుపుగ, గుండ్రముగ పగడమువలె నుండును. పండ్లలోని గింజలు మిక్కిలి సన్నముగ తెలుపుగనుండును.

దీని దుంప సువాసనగనుండుము. చలువచేయును. వాతమును హరింపును. దుంప రసము వెగటుగనుండును. ఇది దేహములోని మలమును వెడలించును. దగ్గు వాతము చర్మవ్యాధులకును దూడలకు ఆజీర్తిచేసి పుట్టు ఈ దుంపరసము బాగుగాపనిచేయును.

మోతాదు:—పొడి 6 తులములవరకు.

ప్రత్తి (Gossypium)

శ్లో॥ కార్పాసః పటశాలశ్చ చ్ఛార్దనీ బాదరః పిచుః.

పశువులు పాయుకొనినపుడును రక్తవిరేచనములకు ఈఆకుపసరుగాని ఆకుతోక్కగాని మజ్జిగలోగాని పెరుగులోగాని కలిసి లోపలగాని కలిసి రెండుమూడు మోతాదులిచ్చిన తిగ్గును. కాయలరసము పాలలోకలిసి దగ్గుబాధవాడిన తగ్గును.

మోతాదు:—ఆకుపసరు ముప్పావుకి నీరువరకు.

బ్రహ్మదండి (Argemone Mexicana)

దీనినే సిచ్చిసాన చెట్లనియు, నాలిపుచ్చ యనియు, బలుదక్కిస చెట్టనియు నందురు. ఇది పసుపుపచ్చని పువ్వులు పూచెడిచెట్టు, ఏటేట మొలచును. దీనిగింజల నుండి చమురుతీయుదురు. ఈ కొమ్మలనుండి పచ్చసాను దీర్ఘరోగములమాదలకు పని చేయును. ఇంకను బ్రహ్మదండి సమూలమునుదంచి రసముతీసి చర్మవ్యాధుల కుపయోగించిన బాగుగా పనిచేయును. ఇంకను ఈపసరు విషపురుగుల కాట్లకు పనిచేయును. ఆకును ఉడికించి కట్టిన కాళ్ళవాపులు తగ్గును. వేళ్లరసము నెరిడికు పనిచేయును.

బాడిద (Erythrina Indica)

శ్లో॥ పారిభద్రోనింబవృక్షోరక్తపుష్పః ప్రభద్రకః
కంటకీ పారిజాతస్స్యాన్మందార కటికింశుకః.

ఇది పెద్దచెట్టు, త్రుంపు తెలుపుగనుండును. తెలుపు ఎరుపు పూవుల భేదములు గలవు. తెలుపుది మంచిది. చెక్క ఆమరసము వెగటుగ కారముగ నుండును. వాత రోగములకు చర్మరోగములకు కర్ణరోగములకు రసము వనిచేయును.

మిరప (Capsicum Annum)

దీనిపువ్వులు చిన్నవిగా తెలుపుగానుండును. పచ్చిమిరపకాయలు ఆకు పచ్చగ, పండినవి ఎరుపుగానుండును. ఇందులో పొట్టిమిరప కేశవాళీమిరప సీమమిరప మొదలగు అనేకరకములు గలవు. ఎండుమిర్చి వేడిచేయును. నేరునీటిలో మూడుగుప్పెళ్ల ఎండు మిరపకాయలనువేసి ఉడికించి చేతితో పిసికి ఎడిపోసిన కారపుపాలండురు. ఈపాలను రక్తవాత జీర్ణరోగములలో వాడిన బాగుగా పనిచేయును. కడుపునొప్పి దొమ్మ, కురము, ఇంక తెలియని రోగములకు ఈపాలు వాడిన పనిచేయును.

మోతాదు :—4 తులములవరకు.

మెంతులు (Fenu Greek Seeds)

ఇదియొక చిన్నమొక్క. ఆకులు చిన్నవిగా కొంచెము గుండ్రముగ నుండును. ఆకు చేదుగానుండును. మెంతులు వేడిచేసి ఆర్చును. పశువులకు దూడలకు ఆజీర్తివిరేచనములు కడుపుబ్బు మున్నగు వ్యాధులలో పెరుగులో కలిపిపెట్టిన శాంతించును.

మోతాదు :—6 తులములవరకు.

మిరియాలు (Black pepper)

శ్లో॥ మరిచంవల్లిజంతీక్ష్ణం మలినం శ్యామభూషణం.

తెల్లమిరియాలు, నల్లమిరియాలు అని రెండురకములు. మిరియపు తీగెలు మళ యాళ దేశమునందు తిరువాన్కూరు లోటలయందు వేసి పెంచబడును. తీగెను ముక్క లుగా నరికి పాతిపెట్టుదురు. ఇవి మూడు సంవత్సరములకు పెద్దవై పంటనివ్వచ్చును. మిరియపుతీగెల వెన్నునందు మిరియము లేర్పడును. పండుమిరియము లెర్రగానుండి ఎండించిన పిదప నలుపుగానుండును. మిరియాలను నానబెట్టి పైపొట్టు తీసివేయబడినవి తెల్ల మిరియాలనియు, పొట్టు తీయనివి నల్లమిరియాలనియు చెప్పుదురు. గాని పుట్టుకతోనే తెల్లమిరియాలుండునని చెప్పుదురు. తెల్లమిరియాలు కనపడవు. మిరియాలు వేడి చేయును. ఇవి అగ్నిరోగములలో ఆమోఘముగా పనిచేయును. రక్త, శ్వాస, జీర్ణ క్షేత్ర, వాతరోగములలో సుపరియోగించెడి మందులలోకలిపి వాడుదురు.

మోతాదు :—3 తులములవరకు.

మోదుగ (Butea Frondosa)

శ్లో॥ పలాశః కింశుకః కర్మీయూజ్ఞికో బ్రహ్మపాదపః,
క్షీరశ్రేష్ఠో రక్తపుష్ప స్త్రి వృతస్సమిదుత్తమః.

ఆచ్చివచ్చినభూమి; అడుగిడేచాలును.

ఇది పెద్దవృక్షము. ఆకులు గుండ్రముగ ఒక తొడిమపై మూడుఆకులు విడివిడిగ నుండును. లేతఆకులు ఎరుపుగను ముదిరిన ఆకులు పచ్చగనుండును. కాయలు పూడుగను కాయలోని గింజలు బద్దలవలె గుండ్రముగను ఉండును. గింజలపై పొట్టు ఎరుపుగ నుండును. మోదుగపువ్వు పసుపుపచ్చగ నుండును. తెలుపు, పసుపు, ఎరుపు, నలుపు రకముల పూలభేదములుగలవు. నలుపు, ఎరుపువి దొరకుటకష్టము.

మోదుగపువ్వు వెగటుగ కొరముగనుండును. చలువచేయును. రక్త, జీర్ణ, వాత ములపై ఈ పువ్వును బొన్నగిలిగోగాని బియ్యపుకలిగోగాని కలిపిపెట్టిన తగ్గును.

మోతాదు:—పువ్వు 4 తులములవరకు.

ముష్టి (Nux Vomica)

దీనినే విషముష్టి, కాసుముష్టి అందురు. ఆకులు గుండ్రముగ కాయలు నిమ్మకాయంత ప్రమాణముగలిగి గుచ్ఛముగను ఉండును. పండినపుడు దీనిపై ముళ్లు ఎరుపుగ, అందముగ నుండును. దీనిలోని గింజలు గుండ్రముగ బద్దలవలె నుండును. ముష్టిగింజలు మహావిషముగనుండును. ఈ గింజలనుండి చుయ్యరు తీయుదురు. ఈ గింజలపొడి విశేషనములుగా వినియోగించును. బలవర్ధకౌషధములలో ఈ గింజలపొడి కలిపి వాడుదురు. రక్తమూత్రము, మలబద్ధకము, సన్నిపాతము మున్నగు రోగములపై ఈ గింజలపొడిని తదితర మందులలో కలిపి వాడిన బాగుగా పనిచేయును.

మోతాదు:—పొడి 1 తులమువరకు.

మునగ (Moringa Pterygosperma)

శ్లో॥ శిగ్రుశ్శోభాంజనః కృష్ణగంధస్స్యాద్బహులచ్ఛదః,

ఇది సాధారణమైన వృక్షము. ఎరుపు తెలుపుగల పూవులు రెండు విధములు. ఇవిగాక నల్లపువ్వులమునగ కూడగలదు. ఇది అరుదుగ దొరకును. ఈ గింజలనుండి పరిశుభ్రమైనయనూనె తీయుదురు. దీని చెక్కరసము వేడిచేయును. దొమ్మ, వాలిదొమ్మ, గురక మున్నగు వ్యాధులపై బాగుగా పనిచేయును. ఆకును ఆముదముతో వుడికించి బొడ్డు వాపులపై బెణుకులపై కట్టిన తగ్గును. పువ్వులరసమును తేనెతోకలిపి కంటి పువ్వులపై రేచీకటికి పెట్టిన తగ్గును.

మూర్కొండ (Acalypha Indica)

ఆకుయొక్క గుండ్రతనము కోలదనము భేదముచేత రెండువిధములు. గుండ్రఆకులది మూర్కొండఅనియు కోలఆకులది తుప్పింటఅనియు వాడుదురు. ఆకు రసము వేడిచేయును. పురుగులు పడినపుండ్లపై ఈ ఆకునువాడిన పురుగులు చచ్చును. పీనస మొగ్గ బంతి మున్నగువాటికి ఈ పసరును 10 చుక్కలు పోసిన వెంటనే తుమ్మును.

మోతాదు:—పసరు 1 తులమువరకు.

రావి (Ficus Religiosa)

శ్లో॥ పిప్పలశ్చామలోశ్వత్థః క్షీరవృక్షోగజాశనః,
హరివాసశ్చలదళోమఙ్గళ్యోబోధి పాదపః.

ఇది పెద్దవృక్షము. మిగుల ప్రసిద్ధమైనది. చెక్కరసము వగరుగ నుండును. చలువ చేయును. చెక్కపొడి పుండ్లమ పనిచేయును. మసిబొగ్గులో చెక్కపొడికలిపి రసికారు పుండ్లమ పట్టించినమానును. చెక్కను నీటిలో నానవేసిగాని, కొంచిగాని నోటిపుళ్లలకు తుక్కిలింపు చేయించవచ్చును. రోగ పశువులకు కొంచి చల్లాచ్చి ఈ వగరునీటిని పథ్యముగా పెట్టవచ్చును. పక్షవాతముగల పశువునకును, నోటినుండి వగరు కక్కులకును చెక్కరసముతో ఆవుపాలు కలిపిపెట్టిన తగ్గును.

మోతాదు:—చెక్కపొడి 2½ తులములవరకు.

రేవల్చిన్ని (Roeum Emodi)

ఈ మొక్కలు హిమాలయ ప్రాంతములం దెక్కువగా పెరుగుచున్నవి. ఈ మొక్క వేరునుతోసి పైచర్మమును వలచి ఎండబెట్టుదురు. ఇది పసుపు పచ్చగనుండును. రసము చలువచేయుటం. వంటిపిరు దీయును. విరేచనము గావించును. మలబద్ధకమును పోగొట్టును. మజ్జిగలో రేవల్చిన్ని కలిపి వాడిన మూత్రరోగములు పోవును.

మోతాదు:—రసము నేరువరకు.

వస (Acoveus Calamus)

శ్లో॥ వచోగ్ర గంధాగోలోమీ షడ్గ్రంథా జటిలామతా।
జటిలాశతపర్వాన్యాలోమశా హేమవత్యపి.

ఈ మొక్కల ఆకులనుండి తైలమును దీయుదురు. దుంప మదపువాసనగలిగి యుండును. సొంటివంటిది. వేడిచేయును. శిరోవాతములకు ఆవుపాలలో వసకలిపి త్రాగించిన పనిచేయును. వసపొడి పురుగులను చంపును. ఘాటయిన వాసనకొట్టును. ఆకలిని పుట్టించును.

మోతాదు:—వసపొడి 1 తులమువరకు.

వాము (Ptychotis Ajown)

శ్లో॥ జవానీదీప్యకోదీప్యో దీపనీయాజవానికా।
జవసాహ్వోగ్ర గంధాస్యాజ్జవాహ్వోభూశదంబకః।

అవు చేనిలోమేస్తే; దూడ గట్టునమేయునా!

తామ్రచెట్టు చాడుగల పొలములలో నేలమీద ప్రాకెడు చిన్న చెట్లుగ నున్నవి. కొన్నిచోట్ల జానెడెత్తువరకు పెరుగును. దీని శిఖరములందు గుత్తులు గుత్తులుగా పువ్వులు పూచి క్రమముగా పువ్వులలో గింజలేర్పడును. వాము జీర్ణకారియగు వస్తువు. జీర్ణకోశ ములకు కన్నిటికి బాగుగా పనిచేయును. బలవర్ధకౌషధములలో కలిపి దీనిని వాడవచ్చును.

మోతాదు:—వాము 6 తులములవరకు.

వాయింట (Cleome Penlaphylla)

శ్లో॥ అజగంధా వస్తుగంధా కబరీపూతబర్బరా॥

ఇది చిన్న మొక్క, గజముయెత్తులోపుగ పెరుగును. చెట్టున కంతకు ఒకవిధమగు వెగటువాసనయు, తెల్లనిపూవులును, సన్నగా పొడవుగా నుండు కాయలును, కాయ లలో నల్లని చిన్న గింజలును యుండును. ఇందు వాయింట, పుక్క-వాయింటయని రెండుజాతులుకలవు. ఆకులు గుండ్రముగ చిన్నవిగ నుండును. ఆకుపసరు వేడిచేయును. చర్మరోగములకు, కర్ణరోగములకు బాగుగా పనిచేయును.

వావిలి (Vitex Negundo)

శ్లో॥ నిర్గుండీ శ్వేతకుసుమస్సింధుక స్సిందువారకః॥

ఇది పెదవృక్షము. మారేడాకులవలె దీనియాకులు మూడు చిల్లలుగ నుండును. తెల్లవావిలి ఉదారంగుగనుండును. ఈ చెట్టుక్రిందనుండు మట్టికూడ నలుపుగ నుండును. దీనికర్రతో అన్నము వండునపుడు, కలియబెట్టిన అన్నమంతయు నలుపుగ నుండును. దీనిపూవులుగుత్తులు కోలగనుండును. ఆకుపసరు వేడిచేయును. వాతరోగములలో ఆమో ఘముగా పనిచేయును. ప్రసవమునకు వెన్నెముకకు వెనుక మొత్తలకు దెబ్బలు తగిలినపుడు, పుట్టమన్నుతో వావిలాకు ఉడికించి గోరువెచ్చనిది రెండు మూడు పర్యాయములు కొట్టినతగ్గును.

మోతాదు:—పసరు అర్ధసేరువరకు

వేప (Melia Azadirachta)

శ్లో॥ నింబోనియమనోనేతారిష్టస్స్యాత్పారిభద్రకః,
సుతిక్తస్సర్వతోభద్రః పిచుమందః ప్రభద్రకః,
కుష్ఠదేహాదేవదత్తశ్చరవిసన్నిభ సూర్యకః.

ఇదియును పెద్దదియగు ప్రసిద్ధమైన వృక్షమైయున్నది. ఆకు చెక్క-కాయ పుష్ప ములున్నతనివి వైద్యమున ఉపయోగపడుచున్నవి. దీనిసమూలమందలి యేభాగము

ఆవుల సాధుత్వమూ; బ్రాహ్మణుల వేదరీతమూలేదు.

చూచినను టిక్కిలి చేదుగానుండును. ఈచెట్టునందు గాలిని శుద్ధముచేయు శుంచి గుణముకలదు. చెక్క-పొడి వుండ్లపు పనిచేయును. వేపఆకు పసరులో తగినంత మంచి నూనె కలిపి గోమారులున్న పశువుల శరీరమునకు రాసి ఒకఆరగంట ఎండలో కట్టిన అన్నియు రాలిపోవును. చర్మవ్యాధులకు, గాయములకు చెక్కరసము బాగుగాపని చేయును. పాముకాటునకు వేపచిగుళ్లరసము పశువు ముక్కు రంధ్రములలో పిండిన తుమ్ములు పచ్చును.

మోతాదు :—చెక్క-పొడి 3 తులములవరకు.

వెల్లుల్లి (Allium Sativum)

శ్లో॥ గృంజనోన్యోమహాకందోదుర్జరోదీర్ఘపత్రకః.

వెల్లుల్లి ఘాటువాసన గలిగియుండును. ఆకులు సన్నముగ పొడవుగ నుండును. పులుపు ఆనురసము ఒకటితప్ప తక్కిన రసములన్నియు కలవుగనుక దీనికి రసోనయని పేరు. తెలుపుగనుండును గనుక వెల్లుల్లియందురు. వెల్లుల్లిదుంపయందు కారము, ఆకుల యందుచేదు, కాడియందు పగరు, కాండచివర ఉప్పు, బీజములందు తీపిరుచులుండును. వెల్లుల్లి నీరుల్లివలెనే యుండును. కేడిచేయును. వెల్లుల్లిరసము పేగులలోని క్రిములను చంపును. దీనియందు త్రుళ్ళజేయుగుణము కలదు. వాత, రక్త, జీర్ణ, చర్మ, నేత్రరోగ ముల కన్నిటికి బాగుగా పనిచేయును.

మోతాదు :—3 తులములవరకు.

వెదురు (Bambusa Arundinacea)

శ్లో॥ వంశావేదుః కీచకస్స్యాత్కర్మార స్వచి సారకః,
మస్కరశ్శతపర్వాచ కంటాలుః కంటకీతధా.

ఇదిపొద. పొడవుగా పెరుగును. వెదుళ్ళ కర్రలను ఇండ్ల వసరులకొరకుంచుదురు. ఆకులు సన్నముగా పొడవుగా నుండును. పూవులు తెల్లగనుండును. వెదుళ్ల మధ్య నుండి బియ్యముపంటి యొక పదార్థము ఒక్కొక్కప్పుడు వచ్చును. వెదురు చేదుగ వుండుగ వగరుగ నుండును. ఆకులో కొంతతీయు స్వభావముగలదు. ఆకురసము కార ముగ చేదుగ నుండును. కసిమిరి, వొంగబంతి, తెలియని రోగములు, నల్లకళ్ళు మున్నగు వ్యాధులకు బాగుగా పనిచేయును. లేతయాకులలో కొద్దిగా మిరియాలు ఉప్పుచేర్చి తినిపించిన పశువులకు కలుగు విరేచనముల కట్టించును.

మోతాదు :—ఆకులు 8 తులములవరకు.

పెద్దపుచ్చు (Citrullus Colocynthus)

ఇదియొకతీగ. పుచ్చతీగవలెనుండును. దీనికాయలు దబ్బకాయలంత యుండును. తీగఅంతయు అమితమైన చేదుగలిగి యుండును. కాయలలోని గింజలు నలుపుగ గుమ్మడి గింజవలెనుండును. కాయలు గుండ్రముగ నుండును. ఆకులపై తెలుపుజీర లుండును. ఆకురసము చేదుగనుండును. చర్మరోగములు నశించును. కాయలను వాత రోగములపు వాడుదురు.

వాకుడు (Solanum Vacquini)

దీనినే చిన్నముళ్ళ యందురు. నేలమీద ప్రాకును. ముండ్లుండును. ముండ్లు తనుపుపచ్చ వన్నెగలిగి తెలుపుగనుండును. నేలముళ్ళ కాయలవలనే కాయలు కాచును. ఊదా తెలుపురంగుల పూవులుపూచును. తెలుపుపూవులది మంచిది. దీని ఆకులు వంగఆకులవలె నుండునూ, గాని వాటికన్న చిన్నవి. కాయలు చిన్నవిగ గుండ్ర ముగ నుండును. పండినపుడు పసుపుపచ్చగ నుండును. ఆకుపసరు వెగటుగ కారముగ నుండును. కాకజేయును. కొమ్ముడొల్లలు నాపికారోగములు శిరోరోగములకు ఈపసర పనిచేయును. కొందరు వైద్యులు పశువునకు కలుగుపుండులో పురుగులుపడినయెడల ఈచెట్లలో ఒక దానిని తీసినేయుదురు.

సీతాఫలము (Anona Squamosa)

ఇది సాధారణమైనచెట్టు. దీనిఆకులు కొలగా బలమైన పసరువస్నె గలిగి మృదువుగానుండును. దీనిలోని గింజలు నలుపురంగుగ నుండును. పండ్లు పైభాగము బుడుపులు కలిగియుండును. గుజ్జు తెలుపుగ మధురముగనుండును. ఆకును తేళ్ళుగల రంధ్రములో పెట్టిన తేళ్లు బైటికి వచ్చును. ఆకురసము పురుగులు పడిన పుండ్లలో వేసిన పురుగులు చచ్చును.

శొంఠి (Zingiber Officinale)

శ్లో॥ శుంఠి విశ్వౌషధం విశ్వం కటుభద్రం కటూత్కటం,
మహౌషధం శృంగిబేరం నాగరం విశ్వభేషజం.

అల్లమును నున్నపుళ్ళితో ఉడికించెట్టి ఎండించిన శొంఠియగును. అన్నిటిలోను కన్న యోగ్యమైనదిగాన మహౌషధమనియు విశ్వభేషజమనియు నందురు. కారము గలది కనుక కటుగంధియనియు, కఫమును హరించునదిగాన కఫాదిఘ్నియనియు, శరీరము శార్చునది గాన శోషణమనియు, దీనికిపేరు గలిగెను. శొంఠి వేడిచేయును, కారముగ నుండును. వాతజీర్ణరోగములకు ఆహారముగా పనిచేయును.

మొత్తాదు:—4 తులములపరకు

ఉత్తర మురిమిమురిసినా; పాము తిరిమికలుచినా తిరగదు.

సోపు (Pimpinella Anisum)

ఫీలకర్రవలెనుండునుగాని అంతకన్న పెద్దది; పడ్లగింజలో శాల్లశవంతముండును. సువాసనగానుండును. నమలిన తీపిగానుండును. జీర్ణశక్తి కలుగజేయును. రక్తవాత జీర్ణరోగముల కన్నిటికి యిది బాగుగా పనిచేయును.

మోతాదు:—4½ తులములవరకు.

హంసపాది (Vitis Pedata)

పొలములలో భూమునంటుకొని ప్రాకు ఒకజాతిమొక్క. ఆకులు పక్షియొక్క ఆకుగువలె గొగ్గులుగలిగి చిన్నదిగ నుండుటచే దీనికి హంసపాది యని పేరువచ్చినది. మూత్రులు చెరువులు పెందలకు ప్రాంతములందు ఎప్పుడగా మొలచును. ఆకుపసరు చేదుగ స్వాదుగనుండును. చర్మవ్యాధులకు పనిచేయును. సాలెపురుగుల విషములకు కూడ పసరును వాడవచ్చును.

ఆంగ్లేయపశువైద్యవస్తుగుణదీపిక

ఎనిమిదవ భాగము

ప్రస్తుతకాల పరిస్థితులనుబట్టి ప్రతిరైతు ఇంగ్లీషుమందులను గూర్చి తెలిసికొను టకు ఆసక్తి పడుచున్నాడు. పశువులపకూడ ఇంగ్లీషుమందు లున్నవాయని ఆశ్చర్యపడి వారున్నారు. ఆందుచేత రైతులు, గ్రామములలో పశువైద్యముజేయు శాటువైద్యులు కూడ తప్పక ఈ వస్తుగుణ దీపికలోని సారాంశముల గ్రహించుదురుగాక. మీరు తెలిసినంతవరకే ఇంగ్లీషుమందులు వాడవలెనుగాని తెలియకపోయినచో వాడుట మహాదోషము. మీరంతా ఇంగ్లీషుమందులను పశువులపై వాడమని నా యుద్దేశ్యముకాదు. ఆయుర్వేద పశువైద్య మూలికలకు ఇంగ్లీషువైద్య మందులకు వ్యత్యాస మెంతయున్నదో గ్రహించ గలందులకు ఈ గ్రంథములో తెలుపవలసి వచ్చినది. ఇంగ్లీషు వెటరినరీ వారు చేసే వైద్యము, వారి పెట్టుగుట్టులుకూడ గ్రహించుట మంచిదని నా యభిప్రాయము. ప్రతి రైతుకూడ ఈరెండు వైద్యములగుట్టు గ్రహించి ఏది చవుకగా నుండిన దానినే ఆచరణలో పెట్టుగురుగాక.

అమ్మోనియంక్లోరిడ్ (Ammonium Chloride)

ఇది తెలుపు రంగుగనుండి వెగటుగానుండును. సారాయిలోను వేడినీటిలోను కరగును. ఇది కాలేయ సంబంధముగు రోగములకు, రొంప, అజీర్తి, కామెర్లు, లివర్ రాట్, మున్నగు రోగములలో వాడుదురు. సాధారణముగా దీనిని వేలవేములతోను, నూనెకారముతోను కలిపి వాడుదురు. పైకి చల్లగానుండు లోపలగా పొటాష్ సైట్రేట్‌తోగాని, సోడియంక్లోరిడ్‌తోగాని కలిపివాడుదురు.

మోతాదు:—పశువులకు ½ ఔన్సునుండి 1½ ఔన్సువరకు మాత్రమే.

అమ్మోనియంకార్బనేట్ (Ammonium Carbonate)

ఇది ముక్కలుగానుండి ఘాటుగా తెలుపురంగుగా నుండును. విశేషనము గావించును. పొట్టలోని గాలిని తీసివేయును. ఇంకను విషజ్వరములకు, కీటకముల కాట్లకు, దగ్గునకు, రొంపకు, కడుపునొప్పికి, మెరుపొట్ట అజీర్ణ ఆహారముతో దట్టమై యున్న పుడు పెద్దపేగులలో మలము చిక్కుకొని పోయినపుడు దీనిని వాడవచ్చును.

మోతాదు:—½ ఔన్సునుంచి 1 ఔన్సువరకు.

అయోడిన్ (Iodine)

ఇది నలుపురంగుగ తిరతళ మెరయుచుండు పొరలుపొరలుగా నుండును. ఇది విష పదార్థము. త్రుళ్ళితుండ జేయును. తత్వమును బాగుచేయును. దీర్ఘవాతములకు, అతి మూత్రమునకు, వాపులకు, బెణుకులకు, చర్మవ్యాధులకు పనిచేయును. లోనికి ఈయ పలసి వచ్చినపుడు జాగ్రత్తగా తిదితేరమందులతో కలిపి ఈయవలెను. వ్యాసులైన్‌తో గాని క్రొవ్వుతోగాని దీని కలిపి వాపులకు బెణుకులకు వాడవచ్చును.

మోతాదు :—30 నుంచి 60 గ్రైయినుల వరకు.

అయిడోఫారం (Iodoform)

ఇది పసుపుపచ్చగ స్ఫటికమువలె మెరయుచుండును. దీనిలో బలమగు క్రిమి సంహారక శక్తిగలదు. గాయములకు చీముపట్టిన పుండ్లకు, కాలిన బొబ్బలకు చర్మ వ్యాధులకు బాగుగా పనిచేయును. ఆయభాగముల బోరిపఆసిడ్‌తో ఒకభాగము అయిడోఫారం కలిపి వాడిన పుండ్లకు గాయములకు బాగుగా పనిచేయును. వ్యాసులైన్‌లో ఈపొడిని కలిపి త్రుళ్ళితుండ జేయుటకు మురికిగాయములకు పట్టింపవచ్చును.

మోతాదు :—1 నుంచి 10 గ్రైయినుల వరకు.

ఆర్సినియస్ ఆసిడ్ (Arsenious Acid)

దీనినే తెల్లిపాషాణ మందురు. ఇది మిగుల విషవస్తువు. తత్వమును బాగుచేయు టకు బలవర్ధకౌషధములలో కలిపి వాడుటకు ఉపయోగపడును. చర్మముపైన రాసిన పొక్కును. చర్మరోగములకు కూడ వాడవచ్చును. కొని జాగ్రత్తగా వాడవలెను.

మోతాదు :—2 నుంచి 8 గ్రైయినుల వరకు.

ఆసిడ్ బోరిక్ (Boric Acid)

దీనినే బోరిక్‌ఆమ్లమందురు. దీనిలో వెలిగారము కలియును. స్వచ్ఛమును తెలుపురంగుగా నుండును. మంటలేని మందు. ప్రతిడాక్టరు దీని సెప్టవగా వాడును. ఈపొడి సూక్ష్మజీవులను వెంటనే చంపలేదుగాని వాటివృద్ధిని మాత్రము నాపును. దీనిని లోపలికిచ్చిన మూత్రవ్యాధులు తగ్గును. ఇంకను చర్మవ్యాధులకు నోటిపుండ్లకు బాగుగా పనిచేయును. తగినంత వ్యాసులైన్‌లోగాని క్రొవ్వులోగాని వెన్నలోగాని మైలతుత్తము $\frac{1}{8}$ భాగము గంధకము ఆరుభాగము బోరిక ఆసిడ్ రెండుభాగములు కలిపి అర్రులవాపులకు బెణుకులకు తడితరవాపులకు అప్పుడప్పుడు రాసి మర్దనచేసిన తగ్గును. ఈ పొడిలో చీముపట్టకుండనుండు గుణముకలదు. ఒక ఔన్సు డిస్టిల్డువాటరులో 30 గ్రైయినుల బోరిక ఆసిడ్‌ను కలిపి కంటి ఎరుపులకు, కండ్ల పుసులకు వాడవచ్చును. గొంతులో

ఎద్దు ఎండుపులాగ; దున్న పిడపులాగ.

వుండు దొర్లుడినపుడు గ్లిసరైనులో తడిపొడిని కలిపి రాయవచ్చును. ఈ ఆసిడ్‌ను లోపలికిచ్చిన 12 గంటలలోపలనే అందు సగభాగము మూత్రముద్వారా పడిపోవును.

కాల్సియం క్లోరీడ్ (Calcium Chloride)

ఇది సున్నము నుంచి తయారగును. గాలితగిలిన ద్రవరూపముగా నగును. తెలుపు రంగుగల గడ్డలుగానుండును. దీనిని చర్మవ్యాధులకు రసిగారు వ్రుండ్లకు వాడుదురు. మూవిని క్రోసివేసి వెటరినరీ డాక్టర్లు ఈ మందును తేదితగ మందులతో కలిపి ఇంజెక్షను యిచ్చుదురు. ఇంకను గాలిముంటుమీద వచ్చు కిసిమిరికికూడ పనిచేయును.

మోతాదు:—1 నుంచి 2½ డ్రాములు.

క్రిసాల్ (Cresol)

ఇది కొంచెము నలుపుగంగుగా వాసనగా నుండును. పశువు మందమతిగ నున్నపుడు, పారుడొక్కవగా నున్నపుడు గంజిలో కలిపిపెట్టిన తగ్గును. శస్త్రసంబంధముగు లోషనుగా వాడవచ్చును.

మోతాదు —½ నుంచి 2 డ్రా.

జెంటెయిన్ (Gentiana)

ఇది ఒకచెట్టువేళ్ళతో తయారగుపొడి. చేదు, రుచి, గలిగి బలవర్ధకౌషధముగా పనిచేయును. ఇంగ్లీషువైద్యములో ఈపొడిని ఎక్కువగా వాడుదురు. కార్లముపై చురుకుదనము పుట్టించును.

మోతాదు :—2 నుంచి 6 డ్రాములు.

జింకు క్లోరీడ్ (Zinc Chloride)

ఈ లవణము తెలుపుగానుండును. రక్తవాళీములను ముడుచుకొనునట్లు చేయును. దుర్గంధగాయములను, కిన్న శస్త్రముచేసిన తరువాతను, మాదలకు, డెక్కిగాయములకు లోషన్‌గాచేసి వాడిన భాగుగా పనిచేయును.

మోతాదు:—1 నుంచి 2½ గ్రెయిన్సులవరకు

జింకు సల్ఫస్ (Zinc Sulphas)

దీనినికూడ బలవర్ధకౌషధములలోను, అతిసారమునకు, కంటివాపులకు, ఆవికికి, దుర్గంధ వ్రుండ్లకు వాడవచ్చును.

మోతాదు:—2 నుంచి 8 డ్రాములు.



సాంప్రదాయముగల ఇంగ్లీషుజాతి గోవులు

గోసంరక్షణ సంఘము. తెనాలి

శ్రీ వే. క. వెం. సత్యనారాయణరాజుగారి పాడిగేదె. పాండుస్వ (ప. గో.)



శ్రీ నిమ్మగడ్డ వెంకటసుబ్బయ్యగారి ఎద్దు—వెదగొట్టిపాడు (గుం. జి.)

శ్రీ కొండపల్లి సోమయ్యగారి సాగర్‌ — వేల్లపాలెం (తూ. గో.)

టర్పెంటైన్ (Oil of Turpentine)

దీనిని కర్పూరమునుండి తయారు చేయుదురు. ఇది స్వచ్ఛముగ నిర్మలముగ నుండి చురుపుదనము కలిగించును. నొప్పిని వాయుత్వమును పోగొట్టును. ప్రుళ్లపుండ జేయును. పైభాగమందువాడిన మంటగానుండును. న్యూమోనియా కణితిరి, మెంగబంతి, పీనస మున్నగు రోగములలో దీనిని ఆవిరిరూపముగాచేసి వాడిన తగ్గును. చర్మముపైనుండు పురుగులను లోపలనుండు ఎలికపాములను చంపును. అన్నిరకముల బెణుకులకు నొప్పులకు పనిచేయును.

మోతాదు:—1 నుంచి 1½ ఔన్సులవరకు.

టానికు ఆసిడ్ (Tannic Acid)

ఈ చూర్ణము కొంచెము బూడిదరంగుగానుండును. మాచికాయనుంచి తయారగును. ఒగరుగల వాసనగానుండును. గాలిక్ ఆసిడ్, టానిక్ ఆసిడ్ ఒకే పదార్థమునుండి తయారుచేయబడునుగాని గాలిక్ ఆసిడ్‌ను లోపలికి ఇచ్చురురు. టానిక్ ఆసిడ్‌ను వాపుదలనొందిన భాగముల మపయోగించుదురు. గొంతుకలోను, పంటిచిగుళ్లయందును, వాపులనొందిన భాగములపు గ్లిసరైనులో తగినంత కలిపిరాసిన తగ్గును.

మోతాదు:— 20 నుంచి 60 గ్రెయినులు.

ఆంటిమోనియం టార్టారం (Antimonium Tartaram)

ఈ పొడి తెలుపుగానుండును. దీనిని పెద్ద పెద్ద మోతాదులిచ్చిన విషముగా వర్తించును. ముప్పుపీనసకు, యీమందును రక్తములోనికి మూడునాలుగు ఇంజెక్షన్లు యిచ్చిన తగ్గును. కాని జాగ్రత్తగా అనుభవముగల వైద్యునిచే యిప్పించవలెను. ఇంకను జ్వరములకు, జలుబులకు, వాపులకు, చర్మముపైన కలుగు మంటలకు పనిచేయును.

మోతాదు:— 1 నుంచి 6 గ్రెయినులు

ఎక్స్‌ట్రాక్టమ్ బెల్లోనా (Extractum Belladonnae)

ఒకచెట్టుయొక్క లేత ఆకులనుండి లేత కొమ్మలనుండి వచ్చురసముతో తయారగును. నలుపురంగుగా మెత్తగా వెగటు వాసనగానుండును. విషజ్వరము, గురక పుత్తుకవాపు, జలుబు, నెరముల సంబంధమగు రోగములకు యిచ్చిన బాధను తగ్గించును.

మోతాదు:— 1 నుంచి 2 గ్రాములు.

ఎద్దేమి యెరుగురా ఆటుపులచవి; గాడ్దేమి యెరుగురా గంధపుపొడి వాసన.

ఎక్ట్రాక్టమ్ కెన్నబిస్ ఇండికా (Extractum Cainnabis Indicae)

గంజాయి పొడి తయారగును. చురుపుదనము కలిగించును. నొప్పినితగ్గించి మత్తును కలుగజేయును. ధనుర్వాతము, నరములబలహీనత, వాతము, కడుపునొప్పి మున్నగు వాటికి పనిచేయును.

మోతాదు:— 2 నుంచి 4 డ్రా.

క్లోరల్ హైడ్రెస్ (Chloral Hydras)

ఇది నిర్వర్ణముగా స్ఫటికములుగనుండును. దీనిలోకూడ మత్తును కలుగజేయు గుణముకలదు. నల్లమందుపలెనే పనిచేయును. నీటిలోగాని జావలోగాని కలియును. కడుపుబ్బునకు, కడుపునొప్పికి పశువులోపల పిండముచెడినపుడు తీసివేసిన తరువాత దీనిని గంజితోకలిపి ఈయవచ్చును. ఇంకను వాతలు వేయునపుడు శస్త్రము చేయుటకు ముందు మత్తుమందుగా వాడవచ్చును.

మోతాదు:—½ నుంచి 1½ ఔన్సులవరకు.

క్రియోసోట్ (Creosote)

ఇది బొంచెముబూడిదరంగునగనుండి ఒకవిధమగు వాసన కలిగియుండును. పైన రాపిన పొక్కునుగుణము కలదు. దుర్వాసనను పోగొట్టును. వ్రణోల్లసముండజేయును. చీడ పాతు తగిలినపుడు వెటరినరీ డాక్టర్లు దీనిని జావలో కలిపి యిచ్చుచుందురు. వ్యాసులైనులో కలిపి చర్మరోగములకు వాడిన పనిచేయును.

మోతాదు:—1 నుంచి 1½ డ్రాము.

కార్బాలిక్ ఆసిడ్ (Carbolic Acid)

ఇది స్వచ్ఛముగ గడ్డలుగనుండి కరిగిన తరువాత బూడిదరంగుగా నుండును. ఇది విషపదార్థము. పగరుగ సోకుడు పరిహారముగ నుండును. దీనిలో వ్రణోల్లసముండనుండు శక్తి కలదు. చర్మమునకు తగిలిన పొక్కును. బండబారును. చర్మరోగములకు గాయములకు ఒకపాలు కార్బాలిక్ ఆసిడ్, నూనె 15 భాగములు కలిపివాడిన పనిచేయును. ఇంతియే గాక దొమ్మ, గురక, జెబ్బవాపులకు ఒకడ్రాము తీసికొని సేరు గంజిలోగాని జావలోగాని ఆరంభములో యిచ్చిన తగ్గును. తగినంత వ్యాసులైనులో ఈ మందును కలిపి చర్మ రోగములకు వాడిన పనిచేయును.

మోతాదు:—½ డ్రామునుంచి 1 డ్రామువరకు.

లెడ్ అసిటేట్ (Led Acetate)

ఇది తెలుపుగానుండి రక్తస్రావము నరచును. దీనిని లోషనుగాచేసి గారపట్టుటకు, చల్లదనమునకు, నలుగుడు గాయములకు, వాపులకు, బెణుకులకు, కొమ్ములు విరిగినపుడు మంటను తగ్గించుటకు వాడవచ్చును. ఈ లోషనునే వైట్ లోషన్ అందురు. దీనిలో ½ పంతు జింకుసల్ఫేటు ఒక భాగము లెడ్ అసిటేట్‌ను కలిపిన తయారగును.

మోతాదు:—½ నుంచి 2 డ్రాములవరకు

లిక్కర్ అమ్మోనియా ఫార్టస్ (Liquor Ammoniae Fortus)

ఇది స్వచ్ఛముగా ద్రవరూపముగానుండును. వాసనచూచిన ప్రమాదము కలుగును. కర్పూరతైలముతో దీనిని కొదిగాకలిపి బెణుకులకు వాపులకువాడిన పనిచేయును. దీర్ఘకడుపుబ్బులమ తదితర మందులతోకలిపి యిచ్చిన తగ్గును.

మోతాదు:—1 నుంచి 3 డ్రాములు.

లిక్కర్ ఆర్సెనికాలెస్ (Liquor Arsenicalis)

ఈ ఆమ్లమును కిసిమిరి, వగరు మున్నగు శ్వాసరోగములకు వాడవచ్చును.

మోతాదు:—½ నుంచి 1 ఔన్సువరకు.

సోడా బైకార్బనేట్ (Soda Bicarbonate)

దీనినే సోడాఉప్పు అందురు. తెలుపుగ చిరిచేయుగనుండును. కడుపునొప్పి కడుపుబ్బుశూలలు మున్నగు జీర్ణాతిరోగములలో బాగుగాపనిచేయును. బలవర్ధకౌషధములలో కలుపవచ్చును. కాలిన వ్రణములందు ఈపొడిని అద్దిన బాగుగా పనిచేయును. విషపురుగులకాట్లకు ఈపొడిని పట్టించిన పనిచేయును.

మోతాదు:—1 నుంచి 3 ఔన్సులవరకు.

సోడా సాలిసైలస్ (Soda Salicylas)

పొడి తెలుపుగా మెత్తగానుండును. ఇది వాతరోగములకు కీళ్లనొప్పులకు జ్వరములకు పనిచేయును. బెటరినర్‌వారు ఈ మందునే వాతనొప్పులకు బెణుకునొప్పులకు చర్మముక్రిందకు ఇంజెక్షన్ యిచ్చుదురు.

మోతాదు:—½ నుంచి 1 ఔన్సువరకు.

సోడా సల్ఫస్ (Soda Sulphas)

ఇది తెలుపుగ మెరయుచుండును. పేగులయందలి క్రిందులను చురుకుదనము బుట్టించి విరేచనము గావించును. విరేచనమగుటకు, తత్వమును బాగుపరచుటకు వాడ తగ్గును.

మోతాదు:—½ నుంచి 1 పౌనువరకు.

స్పిరిట్ ఈథర్ నైట్రస్ (Spirit Ether Nitrous)

ఇది ఘాటుగానుండును. పొక్కును. ఇది జ్వరములకు, ప్రుళ్లపుండజేయుటకు, మూత్రము జారీయగుటకు, వాయువును హరింపజేయుటకు, చుగుకు దనము కలిగించుటకు శీతాకాలమా వాతమానకు ఈ మందును నీటిలో కలిపి వాడవలెను.

మోతాదు:—½ నుంచి 1 ఔన్సు.

స్పిరిట్స్ అమ్మోనియా ఆరోమాటికస్ (Spirits Ammoniae Aromaticus)

ఇది శరీరములోని పులుపును విగ్గించి జీర్ణశక్తి కలుగజేయును. ఆకలిని పుట్టించును. కడుపునొప్పి కడుపుబ్బరము మున్నగు వాటికి బాగుగా పనిచేయును.

మోతాదు:— 1 నుంచి 2 ఔన్సులు.

సిల్వర్ నైట్రేట్ (Silver Nitrate)

ఇది తెలుపుగ గడ్డలుగ నుండును. దీనిని లోషనుగాజేసి వ్రణములకు కంటి తెలుపులకు కంటి పొరలకు వాడవచ్చును. కొయ్యగండలు పెరిగినపుడు ఈ మందు రుద్దిన తగ్గును.

మోతాదు:— 1 నుంచి 3 గ్రెయినులవరకు.

సల్ఫర్ సబ్లిమటం (Sulphur Sublimatam)

దీనినే గంధకమంగురు. ఇది తత్వమును చక్కబరచును. విరేచనము గావించును, క్రిమిని హరించును. చర్మరోగములలో పైకి లోపలికి వాడవచ్చును.

మోతాదు:—½ నుంచి 2 ఔన్సులు.

హైడ్రార్జీరీ అయోడైడ్ రుబ్రం (Hydrargyri Iodide Ruibrum)

ఈ పొడి ఎరుపుగా నుండును. ప్రతి డాక్టర్ వాడును. 4 భాగముల వ్యాసులైనులో 1 భాగము మందునుకలిపి గూటిగడ్డలకు, పంపరకు, ఆర్రువాపులకు, గట్టి కంతు

ఏమున్నా యేరువాకసాగితే; కాడిమోకులు దొంగలు యెత్తుకొని పోయినారట.

లపు వాడిన పొక్కి పనిచేయును. ఒకేపర్యాయము రాసి విన్న పైన రాయవలెను.

మోతాదు:— 1 నుంచి 6 గ్రెయినులు.

ఫినైయిల్ (Phenol)

నలుపుగా వాసగానుండును. పురుగులుపడిన పుండ్లలో దీని దూదితోముంచి పెట్టిన పురుగులుచచ్చును. పుండ్లపట్టించిన పుండుపెద్దదగును. దుర్వాసనగానుండు నపుడు దీని లోషనుగా చేసివాడవచ్చును.

టింక్చరు అయోడిన్ (Tincture Iodine)

ఇది ఎరుపురంగుగ నుండును. దీనిలో మిక్కిలి తీవ్రముగు శక్తిగలదు. నిమిషములో సూక్ష్మజీవులను చంపును. ఇది పుండునకు తగిలిన మంటగలుగును. ఈమందు ప్రతి ఆంగ్లేయ పశువైద్యశాలలోను యుండును. గాయములు తగిలినవెంటనే వాడరాదు. ఆట్లువాడిన చాలా మంటగానుండును. మందగుదికి దీనిసే వాళీమునకు యింజెక్ష యిచ్చుదురు. ఆయోడిన్ పావుఔన్సు, పొటాషియంఆయోడైడ్ ఔన్సు, స్పిరిట్ 20 ఔన్సులు కలిపిన టింక్చర్ ఆయోడిన్ అగును.

మోతాదు:—1 నుంచి 3 డ్రాములు.

టింక్చర్ జింజిబ్రస్ (Tincture Zingiberis)

ఇది సొంటితో తయారగును. మన దేశములో పండిన ఓషధులను విదేశములపు తీసికొనివెళ్లి పరిశోధించి వివిధరకముల టింక్చర్సును తయారుచేసి పంపుచున్నారు. దీనిని నీటిలో కలిపిన పాలవలెనగును. దీనిని వాతిజ్వరరోగములలో వాడిన చాలగా పని చేయును.

మోతాదు;—2 నుంచి 4 ఔన్సులవరకు.

టింక్చర్ ఓపియం (Tincture Opium)

దీనినే నల్లమందు ద్రావకమందురు. ఇది నలుపు ఎరుపు బూడిదవర్ణములు గలిగిన ద్రవపదార్థముగా నుండును. మత్తును కలుగజేయును. నిద్రను పట్టించును. శొప్పిని తగ్గించును. విరేచనములు, రక్త విరేచనములపు చాలగా పనిచేయుచుండు.

మోతాదు:— $\frac{1}{2}$ నుంచి 1 ఔన్సువరకు.

టింక్చర్ అసఫటిడా (Tincture Asafoetida)

దీనినే ఇంగుప ద్రావకమందురు. నీటిలోకలిపిన పాలవలెనగును. పాడిపశువులకు తవుడు విస్తారముగా పెట్టుటచేత జీర్ణము కానప్పుడు ఒక ఔన్సు మందును సేరు నీటిలో కలిపియిచ్చిన తగ్గును. మోతాదు;—1 నుంచి 2 ఔన్సులవరకు.

టింక్చర్ కార్డిమం (Tincture Cardimom)

దీనిని ఏలపలతో తయారుచేయుదురు. ఈ ఆరిష్టు ఆకలిని పుట్టించును. చిన్న మూడలు తెలుపుగా పారునపుడు దీనిని ఇంగువతో కలిపి యిచ్చిన పనిచేయును.

మోతాదు:—1 నుంచి 4 ఔన్సులవరకు.

టింక్చర్ చైరేటా (Tincture Chiretta)

దీనిని నేలవేముతో తయారుచేయుదురు. చేదుగనుండును. బలవర్ధకౌషధముల లోను, జ్వరములపు వాడవచ్చును.

మోతాదు:—1 నుంచి 2 ఔన్సులవరకు.

టింక్చర్ జెంషైన్ (Tincture Gentian)

దీనిని బలవర్ధకౌషధములలోను, వాత జీర్ణరోగములలోను వాడుదురు.

మోతాదు:—1 నుంచి 2 ఔన్సులు.

టింక్చర్ నక్సువామికా (Tincture Nux Vomica)

విషమిష్టి గింజలతో తయారగును. బలవర్ధకౌషధములలోను పక్షవాతము ఆజ్ఞా మలబద్ధకము మున్నగు వాటికి వాడవచ్చును.

మోతాదు:—1 నుంచి 2 ఔన్సులవరకు.

పొటాషియం పర్మాంగనేట్ (Potassium permanganate)

ఇది ఉదారంగుగ పలుపలుగ నుండును. దీనికి ఆధికముగు క్రిమిసంహారకశక్తి గలదు. అందుచేత పశువులపు కలుగు గురక, దొమ్మ, పెద్దరోగము మున్నగు ఆంటు రోగములలో నీటిలో కలిపి లోపలికి యిచ్చుదురు. ఈ పొడిని నీటిలో కలిపినపుడు చంద్రకాంతివంటి ఎఱుపురంగుగల ద్రవమేర్పడును. ఈ ద్రావకము ప్రక్షాళనుండు పదార్థములతో చేరినపుడు ప్రాణవాయువు వెలువడి ఆది ఆ పదార్థములతోకూడి వానిని శుద్ధి చేయును. నూరు భాగముల నీటిలో ఒకభాగము పొడిని కలిపి శస్త్రచికిత్స చేసినపుడు తడితిర పుండ్లను కడుగుటకు లోషనుగా నుపయోగపడును. శస్త్ర పనిముట్లను ఈ లోషనులో వేసిన నల్లబడును.

మోతాదు:—2 నుంచి 4 డ్రాములవరకు.

ఏలేవానియెద్దు పోలేనేమి; కాచేవానికన్ను పోలేనేమి.

పొటాష్ క్లోరస్ (Potash Chloras

ఇది నిర్వర్ణము పలుకులుగనుండును. పటికవలెనే యిదియును పనిచేయును. నీటిలో చక్కగా కలియును. నోటినుంచి విసు కొనునపుడు, దీర్ఘపడిశమునకు, ఆప్లు కత్తిరించిన తరువాత బాధగానున్నపుడు, నోరు పూచినపుడు, వాలుగ వాచినపుడు ఈ మందును లోపలికి బైటకు వాడవచ్చును. రెండువేళల బెల్లముతోగాని తేనెతోగాని కలిపి ఈయవలెను.

మోతాదు:—½ నుంచి 1 ఔన్సువరకు.

పొటాష్ బైకార్బనేట్ (Potash Bicarbonate)

ఇది తెలుపుగానుండును. నీటిలో కలియును. ఔషధముల కన్నిటికి యుండెడి గుణములు ఈ లవణమునం దొక్కటాకే గలదు. ఇది వాతేములకు, తత్వమును బాగు చేయుటకు వాపులకు త్రుళ్ళిన సలములకు పనిచేయును.

మోతాదు:—½ నుంచి 1 ఔన్సువరకు.

పొటాష్ నైట్రస్ (Potash Nitras)

నూనేకారమునుంచి తయారగును. తెలుపుగానుండి మెరయుచుండును. సుంచి రుచుపుగల పదార్థము. రుచికి కారముగ చిరుచేదుగ నుండును. తత్వమును బాగుపరచును. జ్వరమును తగ్గించును. గంజిలోగాని జావలోగాని ఈపొడినికలిపి దాహముగా నీరు వచ్చును. మూత్రనిరోధములలో బాగుగా పనిచేయును. వేసవికాలములో వేడిచేసినపుడు, శిరోమేహ వాతమునకు, శీతమాదకు, మేయించినపుడు, చూడిపశువులనీదకు ఆబోతు ఎక్కగా మానము వాచినపుడు నూనేకారము పనిచేయును.

మోతాదు:— 4 నుంచి 10 గ్రాములవరకు.

ఫార్మలిన్ (Formalin)

ఇది ద్రావకముగానుండును. విషవస్తువు. బెల్లపునీటిలో కొన్ని చుక్కలు కలిపి కీటకపుపొప్పి, కడుపుబ్బులకు ఈయవచ్చును. కొమ్ములు విరిగినపుడు లోషనుగా చేసి కట్టుకట్టిన మానును.

మోతాదు:— 1 నుంచి 2 డ్రామలవరకు.

మెగ్నీషియం సల్ఫేట్ (Magnesium Sulphate)

ఇది తెలుపుగనుండును. విరేచనముగానించును. తత్వమునగాను మూర్ఛగలిగించును. దీనిని లోషనుగాజేసి కీళ్ళవాపులకు బెణుకులకు గాడవచ్చును. కడుపులోపల గాని చేరనచో సాంబిపాడితో వేడినీరు కలిపి ఈయవలెను.

మోతాదు:— ½ నుంచి 1 ఔనువరకు.

ఔషధానకు అపథ్యానకుచెల్లు; రోగము పైపెచ్చు.

శారీరశాస్త్రము

తొమ్మిదవ భాగము

పశు దేహ నిర్మాణము

(Parts of the animal body)

పశు శరీరమునందలి వివిధభాగములను వివరముగా వర్ణించి, వానిస్వభావ ప్రయోజనముల దెలుపుటయే శారీరశాస్త్రముయొక్క పరమోద్దేశము. శరీరమంతటిని, అందలి భాగములను ఆరోగ్యవంతములుగా నుంచి జీవికి జీవిత సౌఖ్యమును గూర్చుటయే స్వస్థవృత్తియొక్క పరమావధ్యము. కాబట్టి శారీరస్వస్థవృత్తుల కవినాభావసంబంధము కలదు. శరీరభాగముల ఆకారస్వరూపములను సూక్ష్మముగా వివరించునది అనాటమి (Anatomy) వాటి యుపయోగ ప్రయోజనములను, వాటి క్రియావిధానములను వర్ణించునది శారీరశాస్త్రము (Physiology). ఈరెంటి నిజపరిస్థితుల నెరింగి ఆరోగ్య సంధానముజేయు మార్గముల నెరిగించునది ఆరోగ్యశాస్త్రము లేక స్వస్థవృత్తము. శరీర నిర్మాణమునకై ఆసి, ఉపాసి, కండరము, నాడి, క్రొవ్వు, బంధకము, రక్తము ఏర్పరుపబడియున్నవి. ఇవి శరీరమంతటను వ్యాపించి ఎచ్చటనున్నను ఏకకార్య నిర్వహణమే జేయుచుండును. ఇవిగాక శరీరమునందు అచ్చటచ్చట స్థిరములై విశేషకార్య నిమగ్నములగు భాగములుకూడ గలవు. ప్రతి రైతు ఈ చింతామణిలో దెలిపిన ప్రాథమిక పశుశరీర శాస్త్రములోని ముఖ్యాంశములను గ్రహించి నోరులేని పశువులకు పరోపకారము చేయుదురుగాక.

చతుష్పాద జంతువులయొక్క అస్థిపంజరములోని వివిధభాగములు పైపటమునందు చూడుడు. అస్థిపంజరము రెండుభాగములుగా విభజింపవచ్చును. ప్రక్కఎముకలు వెన్నెముకతో కూడుకొని యుండును. వెన్నెముక చిన్నచిన్న ఎముకలతో కూర్చబడి యుండు భాగమునకు పూస ఎముకయనిపేరు. దానియొక్క చివరభాగముతో తలను, రెండవ చివరభాగముతో తోకను నిలబెట్టుచున్నది. ఈ వెన్నెముక నంతటిని చిన్నచిన్న భాగములుగా విభజించవచ్చును. వీనినిబట్టియే మెడ, రొమ్ము, పొట్ట, మున్నగు అవయవములు కూర్చబడి యున్నవి. పశుశరీరములో ఎముకలు ఒకటొకటిగా కార్టిలేజ్‌తో బిగించబడి యుండుటను అస్థిపంజరమని పేరు.

అస్థిపంజరము శరీరములోని మృదువగు కండరములను చుట్టములవలె కాపాడును. అది పెద్దపెద్ద ఎముకలను కలిగియుండును. కాని అది కొన్ని భాగములలో గట్టిగా

పుంచెడుగింజలకు తూలికిపోలే, తూమెడుగింజలు దూడతిన్నట్టు.



1, 2 లోపలి ముఖ్యజీర్ణావయవములు. 3. క్లోమము.

4, 5 సప్తపథ, ఉమ్మిసిటి గ్రంథులు వగైరాలు. 6. దంతేములు.

7, 8, 9, 10 పొట్టలోని భాగములు.

శ్రీ వేజళ్ల వెంకటసుబ్బయ్యగారి ముద్దులమూటగట్టు ఎడ్లజత.
పల్లెకోన (గుంటూరు జిల్లా)

మా ఆంధ్ర జాతీయ పశువైద్య కళాశాల విద్యార్థులు
శవపరీక్ష చేయుట.

నుండును. ఎముకలు అనేక ఆకారములుగా నుండును. పైన చూపించిన అస్థిపంజరమా యొక్క భాగములను చూచిన ఎచ్చటెచ్చటెన్ని ఎముకలున్నవి విశదమగును. ఈ ఎము



1. ఎముకలగూడు 2. తలలోని భాగములు 3. దవుడ భాగములు
4. వక్షస్థికము 5. పైదవుడభాగము 6. పండ్లు
7. మోకాలు 8. కాళ్లలోని భాగములు.

గొడ్లుకాచేవాణ్ణి కొట్టనివాడున్నా, గొఱ్ఱెలకాచేవాణ్ణి తిట్టనివాడున్నా లేడు.

కలు సంధిబంధనములచేత కాళ్లకు కలుపబడి మెత్తని కండరములచేత ఒక చట్టమువలె కట్టబడియుండును. గర్భములోని పిండమునొక్క అస్థిపంజరము మొదటిలో వృద్ధిపొంది ఉపాస్థిని కలిగియుండును. ఉపాస్థిచివరకు ఎముకగా మారును. కొన్ని కొన్నిచోట్ల ఉపాస్థి ఎముకగా మారదు. ప్రక్కఎముకలు హృదయకుహరమందుండు అవయవములను, తల ఎముకలు మెదడును, వెన్నెముక వెన్నపాములను ఆపాయము కలుగకుండ కాపాడుచున్నవి. ఆన్ని ఎముకలు కలసి శరీరమునకు ఆకారము నిచ్చుచున్నవి. గనుక శరీరమునకు ఆకారము దిట్టతనము నిచ్చుటయు, మెత్తని భాగములకు కండరములు ఆధార మగుటయు శరీరమందుండు మృదువగు అవయవములను కాపాడుటయు, శరీరమును కదల్చుటకు తోడ్పడుటయు అస్థిపంజరముయొక్క ముఖ్యోపయోగములై యున్నవి.

అస్థిపంజరమునందెన్ని యెముక లేయే స్థానములం దున్నవో తెలిసికొనుట మంచిది. పశువు పడరునపుడు పనిచేయునపుడును ఉపయోగించు ఎముకలు గుల్లగాను పొడవుగాను నిబ్బరముగాను ఉండును. ఇవి కాళ్ళయందుండును. వీనికి గుల్లఎముక (Hollow bones) లని పేరు. ఇది తేలికగను బరువుగను ఉండును.

శరీరములోపల మెత్తని పదార్థములను కాపాడు ఎముకలు వెడల్పుగ చదునుగ నుండును. వీనికి బల్లపరుపు ఎముక (Flat bones) అనిపేరు. ఇవి కపాలమందుండును.

బరువును మోయుటకు ఆధారముగా నుండునవి మందముగ కడ్డీగానుండును. ఇవి వెన్ను వూగలయందుండును. వీనికి వంకరఎముక (Irregular bones) అనిపేరు.

ఎముకలలో జంతుపదార్థము లోహపదార్థము ఉండును. ఈ రెండును భాగుగా కలిసియున్నను ప్రయత్నించిన విడదీయవచ్చును. ఎముకను నిప్పులోవేసి భాగుగా కాల్చిన యెడల అందుండు జంతుద్రవ్యముపోయి లోహపదార్థము మిగిలి బూడిదవలె రాలిపోవును. మరియొక ఎముకను తీసికొని పాత్రలో నుంచి అందు ఘాటైన పుల్లని రసము (Vinegar) ను పోసి నాలుగు దినములుంచిన అందలి లోహపదార్థము కరగి పోయి జంతుపదార్థమాండును. అట్టిస్థితిలో ఎముక మెత్తనగును. దీనిని వంచి ముడిపూడ చేయవచ్చును. పశుశరీరము ఎదిగిన కొలదిని జంతు పదార్థము తగ్గుచు ఎముకలు తేలిక యగును. కొబ్బరి దెబ్బతగిలినయెడల నవి సులభముగా విరిగిపోవును. దూడల ఎముకలలో లోహపదార్థము తక్కువగ నుండును. అందువలన అవిస్థిరగా విరుగవు.

ఎముకలన్నిటి యందును పై భాగమందు దంతమువలె తెలుపుగను గట్టిగానుండు పొరయొకటి యుండును. దీనినే గట్టిపొర (Dense tissue) యందురు. దీనిలోపల స్పంజివంటి మెత్తనిపొర (Spongy tissue) యుండును. ఇది ముఖ్యముగా ఎముకల చివరయుండును. గుల్లఎముకలను (Flat bones) బ్రద్దలు కొట్టిన యెడల మధ్య భాగమున మూలుగ (Marrow) యను పదార్థముండును. దీనియందు రక్తనాళములు

క్రొవ్వుతో నిండినకణములు ఎక్కువగానుండును. ఈ మాలుగ పనుపుపచ్చగా నుండి పైన చెప్పిన రెండు పొరల మధ్యనుండును. ఇది గుల్లఎముకలలో కడ్డివలెనుండును. ఇది తినుటకు రుచిగా నుండును. బల్లపరుపు ఎముకలయందును పంకర ఎముకలయందును గుల్ల ఎముకలయందువలె పైన గట్టిపొర దానిక్రింద మెత్తనిపొర యుండును గాని మాలుగ ప్రత్యేకించి యుండక అది మెత్తని స్పంజివంటి పొరలలో నుండు ఆరలలో నిమిడి యుండును. ఇది ఎరుపురంగుగా నుండును. ఇది గుల్లఎముకలలో మూలుగంత బరువుగా నుండదు.

తలయందుండు ఎకములు (The head and its Bones)

తల వెన్నెముక మొదటి భాగమునకు రెండు గుబ్బలుగల అస్థితో సమర్పబడి యున్నది. ఈ అస్థికాండైల్ అను పేరుతో పిలువబడుచున్నది. ఈ సమర్పబడియున్న అస్థికంధరము (Atlas) మూడుగుమ్ములు రెండు గుండ్రములలో సమర్పబడియున్నది. దీనినే కంధరము లేక వెన్నెముకలోని మొదటిపూస యందురు. ఈ కంధరము అమర్పబడి యున్న కీలు బంతిగిన్నె కీలుయందురు. ఇది యిట్లుండి ఆ ప్రదేశములోనున్న కండర ముల పలనను స్నాయువుల పలనను స్వేచ్ఛగా తలను కదలించు శక్తిగలిగి యున్నది.

పశువు కపాలమందుండు ఎముకలు.

లలాటాస్థి (Frontal bone)	— 2
సామంతాస్థులు (Parietal bones)	— 2
శిరఃపృష్ఠాస్థి (Occipetal bone)	— 1
కర్ణాస్థులు (Temporal bones)	— 2
జల్లెడఎముక (Ethmoid)	— 1
స్ఫీనాయిడ్ (Sphenoid)	— 1
పుట్టెమధ్య (Inter parietal)	— 1

స్ఫీనాయిడ్, జల్లెడఎముక కపాలముయొక్క అడుగుభాగమునందే యుండును. శిరఃపృష్ఠాస్థిమధ్య 1 లేక 2 అంగుళముల పెడల్పుగల గుండ్రముగలదు. దీనిగుండ మజ్జ బయలుదేరి వెన్నెముకగుండ వ్యాపించును. కపాలమాగున్న ఎముకలన్నియు ఒక దానితోనొకటి పెట్టె చెక్కలవలె అతుకబడియున్నవి. వీనిసంచులయందు రంపపు పండ్లవంటి కోతలుండి ఒకదానిలో నొకటి యిమిడియుండును.

కపాలమనగా మెదడు కలిగి యుండును. ముఖమనగా కపాలమునకు ముందున్న భాగము. ఈ ముఖము మాత్ర కన్నులు నోరు దవుడలను కలిగియున్నది.

దున్నబోతే దూడలతోనూ; మేయబోతే ఆవులతోనూ.

క్రిందిదవుడ తప్ప లలాటాస్థి ఎముకలన్నియు మొదటిలో పెద్దవిగానుండును. పుట్టిన ముందునున్న ఎముకలన్నియు వెడల్పుగ బల్లపరుపుగ గుమిగూడి యుండుటవలన పుట్టిన యొక్క ఆకారమేర్పడుచున్నది. మొదటిలోనున్న లలాటాస్థి నునుపుగానుండి ఆసిరమైన ఆకారముగల ఒకపదార్థమును కొమ్ములలోనికి (Horn Process) తీసికొని పోవుచున్నది. ఈ కొమ్ము రంధ్రముపైన కొమ్ముఆను గట్టిపదార్థముచే కప్పబడి యున్నది. ఈ కొమ్ము పదార్థము చాలాచిక్కగానుండును.

ముఖమునందుండు ఎముకలు (Nasal bones)

ముక్కు పొడవుగానుండును. ఇది రెండుభాగములుగా గదులవలె విభజింపబడినది. వీటినే ముక్కుగదులు లేక ఆరలు అందురు. రెండు జిహ్వాస్థులు (Nasal bones) గలసి ముక్కు ముక్కుదూలమగును. వీటి చివరభాగము ఉపాస్థి (Cartilage) తో చేయబడును. అందుచేతి దెబ్బతగిలినపుడు ఈ ఎముకలు విరుగనేరవు. ముక్కు చివర భాగమున ఈ రెండు గదులు కలిసినచోట ఒకమెత్తని అతినున్నితమైన ముట్టి అనునది కలదు. దీనిలో జల్లెడ ఎముక ఒకటిగలదు. ప్రతిముక్కు గదియును బయటికి సప్తపథ గుండను, నాసాపశ్చిమ ద్వారముగుండను ముక్కుదూలముల వలన తెరువబడుచున్నవి. రెండు ఎముకలు నక్షత్రాకారపు మెలికలుతిరిగి యుండును. ఇవి ముక్కులందుండును. ఇట్టి మెలికలవలన పీల్చుగాలి చాలాదూరము ప్రయాణము చేయవలసియుండుటవలన ఆగాలి యూపిరితిత్తులలో ప్రవేశించకపూర్వము వెచ్చనగును.

ముక్కు ఎముకలు, పై దవుడఎముకలు, ముందు దవుడఎముకలు గడ్డాస్థి, కంటి ఎముకలు అంగుడు ఎముకలు మున్నగు ఎముకలు గుట్టములకు పశువులకు తక్కువలకు 18 వంతున ముఖము నందుండును. కన్నిటి ఎముకలు రెండుకండ్లయందుండు నీటి బిందువులను ముక్కులోనికి సన్నని కాలువలద్వారా తీసికొని పోవును. ఇందువలననే పశువు విచారముగా నున్నపుడు ముక్కులనుండి నీరుగారుచుండును. ముక్కులో నాగలివలె ఎముకయుండి ముక్కును రెండు భాగములుగా చేయుచు దానిమధ్యభాగమును పొడవుగా నుండునట్లు చేయును. ఇది సరిగా ఎదుగని యెడల ముక్కు పొట్టిదగును.

ముఖభాగమందున్న ఎముకలలో రెండు దవుడయెముకలు కొన్నిటికి యెత్తుగా నుండును. రెండు పైదవుడ ఎముకలలోనే పై పండ్లు ఆమర్చబడియున్నవి. ఇవి కదలక సిరముగా నుండును. పశువు ఆహారము నమలు నపుడు క్రిందిదవుడ మాత్రము కదలును. అంగుడుఎముకలు ఆంగిటి భాగమునందుండును. క్రింది దవుడ ఎముకకు క్రింది పండ్లన్నియు ఆమర్చబడియున్నవి. ఈఎముక పైకి క్రిందికి ప్రక్కలకు సుండ్రముగ కదలుచుండును. గుట్టములకు 40 న్ని, పశువులకు 32 న్ను, తక్కువకు 42 పండ్లునాయుండును.

చెవిభాగమునందు నుత్తిఎముక, దాగలిఎముక, అంకవస్నెముక, గోళాకార ఎముకయను 8 ఎముకలు గుట్టములకు పశువులకు తక్కువలకు యుండును.

దూడచస్తే కమ్మలం ; యెనుముచస్తే నిమ్మళం.

వెన్నెముక (The back bone)



మొండెమునందు వెన్నెముక ప్రక్కఎముకలు, తొంటిఎముకలు భుజపుటెముకలు రొమ్ము ముక మున్నగు ఎముకలుండును. మొండెమునకు ముఖ్యాధారమగు వెన్నెముక వెన్ను పూసలను ఒకదానిపైనొకటి అమర్చబడుటచే కలుగుచున్నది. వీనిలోని ఎముకలన్నియు చాలగట్టివై ఒకటితో నొకటి కూర్చబడియున్నను వెన్నెముక ఏ వైపునకైనను వంగ గలిగియుండును. చిన్న ఎముక లొక్కొక్క దానికిని పూసలవున్నట్లుగా మధ్యనొక గహ్వరముకలదు. ఒకదాని పైన ఒకటి అమర్చబడి నంగున ఒక్కటే ఎముకగా నుండును. వీని పొడుగునను ఒకకాలువవలె త్రోవ యేర్పడియుండును. ఈ వెన్నుపూసలతో కూడిన వెన్నెముక మెడకు నుండి తోకచివర వరకు వచ్చియున్నది. ఇది వాటియొక్క నడకలనుబట్టి కొన్ని భాగములుగా విభిజింపబడియున్నది.

ఆభాగములేవనగా:—మెడపూసలు, వీపుపూసలు, నడ్డిపూసలు, తొంటిపూసలు, తోకపూసలు అని అయిదు గణములుగా విభజింపబడియున్నది. మెడపూసలు 7 వీపు పూసలు 13 తొంటిపూసలు 6 నడ్డిపూసలు 5 తోకపూసలు 18 లేక 20. వీటి సన్నిటిని మనము ఒక గణితముగా జ్ఞాపకముంచుకొనవలెనన మె 7 వీ 13 తొ 6 న 5 తో 18, 20.

వెన్నెముకలోనున్న ఎముకలన్నియు వాటి స్థానములందు అవయవములనుబట్టి పిలువబడు చున్నవిగాని మొదటిది రెండవది ప్రత్యేక పేర్లను కలిగియున్నవి. మొదటిది

చేనుగట్టు ఊరికిగట్టు ఉండవలెను.

స్కంధర పూసయనియు రెండవది మేరువు పూసయనియు పిలుతురు. స్కంధరపూస తప్ప వెన్నెముకలన్నియు ఒకేరీతిగా నిర్మింపబడియున్నవి.

వెన్నుపూస

ఈ పూస కాడీ (Body) ఆకారముగానుండును. ఇది వెన్నుపూసయొక్క అడుగుభాగమున నుండును. వెన్నుపూస రెండు పూసలతో సమర్పబడియుండి మధ్య కాలువవలె అమర్పబడి యుండుటచే వెన్నెముక యగుచున్నది. వెన్నుపూసలు ఒకదాని కొకటి కలసియున్నపుడు మధ్యను దిండ్లవంటి మెత్తని ఎముకపదార్థము (Cartilage) అమర్చబడి యుండును. ఆంగుచేతనే వెన్నుముకను వంచుటకు వీలగుచున్నది.

రొమ్ము ఎముక (Sternum)

ఇది బల్లపరుపుగానుండి రొమ్మును చదరముగా చేయుచున్నది. ఈఎముక అడుగు భాగమున వెడల్పుగను బల్లపరుపుగను యుండును. ఇట్లుండుటవలన రొమ్మునకు ఆకారము గలిగించుచున్నది.

ప్రక్క-ఎముకలు (Ribs)



ప్రక్క-ఎముకలు

పాడిదాచవలయును: పంటపొగడవలయును.

ఇది హృదయ మహరములోనున్న ముఖ్య అంగములను కాపాడుచున్నది. ఈ హృదయ మహారపు వెనుక భాగమునందు వెన్నెముకవలనను, క్రిందిభాగమునందు రొమ్మెముక వలనను ప్రక్కలందు ప్రక్క ఎముకలవలనను బిడాయించి యున్నది. ఈ ప్రక్కఎముకలు వంకరటింకరలుగా నుండును. ఇవి హృదయ మహారపు గోడలనుంచి వంకరగా తిరిగి పంజరమువలె నుండును. ఇవి గట్టిగను వెడల్పుగను సుక్ష్మలి కలిగము గను యుండును. జంతువులయందు 13 జతల ప్రక్కయెముకలయుండును. ఇవి హృదయకుహారపు రెండు ప్రక్కలనుండును. ఇంక నిని వీపుఎముకవు ఆతుపకొని యుండును. క్రిందిభాగమందు కడ్డీవలెనుండు ఉపాసులచేత పొపొందించుచుండును. మొదటి 8 జతల ప్రక్కఎముకలు క్లోమనే నాటియొక్క పొనలవద్ద ఆతుకబడి యుండును. మిగిలిన జతలు రొమ్మెముకవు ఆతుపకొని యుండవు.

కూపము (Pelvis)

దీనినే తొంటిఎముకల ఆసిపంజరమందురు. ఈఆసిపంజరమునుండి మలాశయము, మూత్రాశయము, పోషుచుండును. ఇది ఒకదానితో నొకటి సంబంధించని ఎముకలతో ఆడుగునను ప్రక్కలను తొంటి ఎముకలపై ప్రక్కల సమర్చబడియున్నవి. ఇంకను పశువు శరీరములోనుండు ప్రాణాధారమగు అవయవములు ఈ వస్తికమునం దమర్చబడి యున్నవి.

భుజపు ఎముకలు (Shoulder bones)

ఇది స్పష్టముగా తెలియుటవు అనేక తునకలుగా విభజింపబడి యున్నది. మొదటి భాగమును భుజఫ్ర కొనయందురు. ఇది అంసఫలకమును ఎముకచేత చేర్చబడి యున్నది. రెండవదానిని బాహువుకొనయందురు. ఇది ప్రగడాసియొక్క ఆసిపంజరము. మూడవభాగము ముంజేయి. ఇది ప్రకోష్ఠికయొక్క కూర్చారాపికయొక్క ఆసిపంజరము వలన యేర్పడియున్నది. నాలుగవభాగము చతుస్పాద జాతువులయొక్క ముంజరిభాగము. ఇది మానవుని చేతిని పోలియుండును. దీనిలో మోకాలువేళ్లు, కరాంగుళ్యాధారాస్థులు మరియు నాలుగు వ్రేళ్లనుగలవు. భుజము ఎముకలు 2, పైచెయ్యి ఎముకలు 2 ముంజెయ్యి ఎముకలు 2 మోచేతి ఎముకలు 2 యుండును.

అంసఫలకము (The Scapula)

ఈ ఎముక బల్లపరుపుగ త్రికోణముగ రొమ్మునభాగమునపు ముందువైపున కండర ములచేత సమర్చబడి యుండును. ఈ ఎముక పైభాగము రెండుభాగములుగా విభజింప బడినది. ఇవి కండరములను కాపాడుచుండును. భుజాసికలను కలిగియుండుటచే భుజఫ్ర కేలండురు.

ప్రగడాస్థి (Humarus)

దీనినే భుజాస్థి లేక దండ ఎముకయందురు. ఇది పాడవుగానుండి చుట్టలువలె మెలితిరిగి పైకియుండును. ఇది భుజపుకీలునుంచి మోకాలిచిప్ప క్రిందవరకు వ్యాపించి యుండును. దండ ఎముకపైన మూడవభాగమున ఒక రంధ్రముండును. ఇది కండరము నకు సహాయకారిగా నుండును. మందముగల రెండు రంధ్రములు ముంగాలియొక్క కండరములకు సహాయకారిగా పనిచేయుచున్నవి.

బంధధారాస్థి కూర్పరాస్థి (The Rodius and ulna)

ఇవి రెండును మోకాలుయొక్క ఎముకలు. ఈ రెండును ప్రగడాస్థిని ఆంటి యుండుట వలన వీటిలోపలికీళ్ళు ప్రత్యేకముగానుండును గాన చలనములేదు. మను ష్యులు తక్కిలు త్రిప్పినట్లు పశువులు త్రిప్పలేవు. బంధధారాస్థి కూర్పరాస్థికన్న పెద్దది. ఈ బంధధారాస్థి తిన్నగా మోకాలిచిప్ప పైవరకును, మోకాలి కీలు పైవరకును వ్యాపించియుండును.

కూర్పరాస్థి (The ulna)

ఇది బంధధారాస్థియొక్క బీజాంతరము. ఇది సన్నగానుండి బంధధారాస్థి యొక్క పైభాగములో క్రిందకు ఆతుకబడియున్నది. ఈ కూర్పరాస్థియొక్క ఆడుగు భాగము లావుగానుండును. ఇది మోకాలు చిప్పయొక్క ఆస్థిపంజరము నేర్పరచు చున్నది.

మణికట్టు (Carpal bones)

దీనిని జంతువులలో మామూలుగా కాలిమడుము కీలందురు. ఇది మానవుని యొక్క మణికట్టును పోలియుండును. ఇది ఏడు ఎముకలను కలిగియుండును. ఈ యేడు ఎముకలలో రెండు ఎముకలు ఒకదానితో నొకటి కలసియుండును. అందుచేత ఆరు ఎముకలే కనబడుచుండును. ఈ ఏడు ఎముకలను ఆడ్డముగా రెండువరుసలుగా చేర్చబడి యున్నవి. ఈ రెండు వరుసలలో పైవరుస నాలుగు ఎముకలుకలిగియున్నది. ఈనాలుగు ఎముకలను బంధధారాస్థి, కూర్పరాస్థికి ఆడుగు భాగపు రెండు కీలుపెట్లె చేర్చబడి యున్నది. రెండవ వరుసయందు మూడుఎముకలు గలవు. ఇవి కరంగుళ్యాస్థులపై కీలుచే చేర్చబడియున్నవి.

కరంగుళ్యాస్థులు (Metecarpal bones)

మానవునివలె పశువులకుగూడ కరంగుళ్యాస్థులు వ్యాపించియుండును. ప్రతి అస్థి ఒక ఎముకను కలిగియుండును. కాని పెద్దవాటిలో రెండు కరంగుళ్యాస్థులను

వాటినానుపరించి వ్రేళ్ళును యుండును. మొదటి ఆస్థి రెండవది అంతగా కనపడవుం అయిదవది మిక్కిలి చిన్నది. మూడు నాలుగు భాగుగా పెరిగి పెద్ద ఒక కరంగుళ్యస్థిగా నగుచున్నది.

పశువులయొక్క కరంగుళ్యస్థులు రెండుభాగములుగా విభజింపబడుచున్నవి. అంగులో మొదటిది చిన్నదిగానుండును. దీనినే ఆయిదవకరంగుళ్యస్థి (Splint bone) అందురు. రెండవది మూడునాలుగు అస్థులచే కలుపబడి పెద్దదిగా నగుచున్నది. ఈ పెద్దది ఆర్ధవర్తుల స్తంభాకారముగా నుండి మణికట్టుపైగా వ్రేళ్లక్రింద వరపు వ్యాపించి యుండును. ఈ పెద్ద కరంగుళ్యస్థియొక్క అడుగుకొన రెండు ముఖ్యమైన వ్రేళ్లను కలిగియున్నది. దీనివెనుక చివరకొనసంటి నాలుగు చిన్న ఎముకలుండును.

వ్రేళ్లు (Fingers)

ఇని మనుష్యుని చేతి వ్రేళ్లను పిల్లివ్రేళ్లను తుక్కవ్రేళ్లను పోలియుండును. మొదట వ్రేలు తప్ప పశువునపు కూడ నాలుగు వ్రేళ్ళుండును. ఈ అయిదువ్రేళ్ళలో రెండవది, అయిదవది ప్రధమముగా పచ్చినవి. రెండవది, మూడవది గిరసకీలు యొక్క వెనుక భాగము. అనగా పెద్ద కరంగుళ్యస్థితో కడపటి మూడువ్రేళ్ళతను మధ్యగనుండును. ఈ రెండును గట్టిగానుండును. చిన్నవ్రేళ్లము యేమాత్రము పైవాటివలె శక్తిని కలిగి యుండవు. ఎందుచేతనన అనిబరువును మోయజాలవు. కాబట్టి ఒక్కొక్క వ్రేలు రెండు చిన్న వ్రేళ్లను కలిగియుండును. తిక్కిన రెండువ్రేళ్ళు అనగా మూడునాలుగు వ్రేళ్ళు భాగుగా పెరుగబడి పుష్టిగానుండి శక్తికలిగియుండును. ఇని పెద్దకరంగుళ్యస్థియొక్క చివరకొనసుండి ముందుతపు క్రిందికిని వ్యాపించి చిన్నచిన్నవిగ నుండును. ఒక్కొక పెద్దవ్రేలు ముఖ్యమైన అస్థులను కలిగియుండును. అవియే అంగుళ్యస్థు అనబడును. ఆవి మనుష్యుల అంగుళ్యస్థులవలె నుండును. పెద్దవ్రేలులో కీలుయొక్క వెనుక భాగమున ఒక ఆసిగలదు. ప్రతి ముఖ్యమైన వ్రేలుయొక్క పైభాగము మందముగల చర్మముతో కప్పబడియుండును. ఆచర్మముపై గిట్టలుగల పాదమందురు. దీనితోనే పశువుభూమిమీద నడచును.

కాలి ఎముకలు (Bones of the legs)

ముందుకాలునకు 13 ఎముకలు వెనుకకాలునకు 15 ఎముకలు నుండును. వెనుక కాలుమాత్రము మనుష్యుని కాలియొక్క చివరభాగములో అర్ధచంద్రాకారమును పోలి యుండును. ఈ కాలు పైభాగమున తొడ అనునది కలదు. ఈ తొడయొక్క అస్థి పంజరము ఊర్వస్థి (Femurl) అనను మోకాలిచిప్ప (patella) అనను ఎప్పుడు చున్నది. ఊర్వస్థి శరీరమున్న ఎముకలన్నిటిలో నిది పొడవుగ బలముగలదిగా నుండును. మోకాలియందు రు చి ల్లులనుండి కీళ్లకు దెబ్బతగుల కియకుండ కాపా డును. కాలియొక్క అస్థిపంజరము జంఘిక (Tibia) జానుక (Fibula) అనను

యేర్పడుచున్నది. వెనుకకాలు చీలమండ ఎముకలు (Tarsal bones) ను పదిపాదాంగుళ్య ధారాస్థులు (Meta tarsal bones) ను, నాలుగు పాదాంగుళ్యాస్థులు (Phalanges) ను కలిగియున్నది.

తొంటిఎముక (Hip Bone)

ఇది సరియగు ఆకారము గలిగియుండదు. ఇది తొంటియొక్క ఆకారమును యేర్పరచుచున్నది. దీనిచివరను త్రికాస్థికి ఎదురుగాకలసి కూపకము (Plevis) అను ఆకారము యేర్పడుచున్నది. త్రికాస్థి మంచి బలముగు కీలుచే సమర్పబడి యుండును. ఆకీలు వెనుకకాలును, ఎదురురొమ్ము భాగపు వెనుకకాలును కలుపుచున్నది. గర్భములోని పిండమయొక్క తొడఎముక మూడుభాగములు కలిగియుండును. మొదటిది ఘనకపాల మందురు. ఇది శ్రోణిఫలకముయొక్క పైభాగమున నుండును. రెండవది కలకందరాస్థి. ఇది క్రిందిభాగమునపు సుందర పిండముతో కూడియున్నది. మూడవది భగాస్థి ముందు భాగమున నుండును. మంచి వయస్సులో నున్నపుడు ఈ మూడుభాగములు కలిసి ఒక ఎముకయగును. ఇవి కలియుచోట వంక్రణోలూఖిణి మొకటి యున్నది. ఆ భాగమందే ఊర్వస్థియొక్క పై చివరభాగము కలియును. జఘన కపాలముయొక్క మొదటిభాగము కూడ అచ్చటనేయుండును.

ఊర్వాస్థి (Femur)

ఇది శరీరములోనున్న ఆస్థులకన్న చాలా బరువుగా నుండును. ఇది నిలువుగా నుండును. పైభాగమున ఇది తొంటికీలు వరపును క్రిందిభాగమున మరియొకకీలువరపును వ్యాపించియుండును. ఈ ఎముకయొక్క పైకొన గోళాకారముగల ఆస్థితోకలియును. దీని తల పైభాగమున ప్రవర్థనము యుండును. ఇది మహాశిఖరమను (Trochanter-asior) పేరుతో పిలువబడు కండరములతో కట్టబడియుండును. ఈ ఊర్వాస్థి లోపలి భాగములో ఆనగా తను క్రింద మరొక చిన్న ప్రవర్థనము (Process) గలదు. దీనిని అశుశిఖరమందురు. ఇంకను ఈ ఎముకచివరకొన వెనుకభాగమున ఆనగా, జంఘిక పైభాగమున రెండు అండాకారములుగల మహార్బుదములు గలవు. ఈ మహార్బుదముల మధ్యగా జంఘికబొమ్మరు రెండు పదరులచే ఆక్రమించబడి యున్నది. దీనినే అర్థచంద్రాకారమను ఉపాస్థియందురు.

పటలాస్థి (Patella)

ఇది మానవునియొక్క మోకాలిచిప్పనుబోలి సన్నముగా నుండును. జంఘిక యొక్క పైభాగమున పటలాస్థియుండును. మూడుచోట్ల నాడాలు బిగించినట్లు కట్టబడి యుండును. ఇంతియేగాక లోపల కండరములుండును. జంఘిక, జానుకయనునవి కాలులోపల నుండును. జంఘిక యనునది పెద్దదిగను త్రికోణాకారముగ నుండి పాదమూ

లాసివరకును పెరుగును. జంఘికయొక్క పైభాగపు కొనతో జానుకయొక్క పైభాగపు కొన కలిగియుండును.

కీళ్లు (Joints)

పశువులయొక్క ఆస్థిపంజరమంతయు చిన్నచిన్న ఎముకలతో గూర్పబడియున్నందున యిష్టమువచ్చినట్లు శరీరభాగములు వంగుటకు వీలగుచున్నవి. పెద్ద ఎముకలలోపల మూలుగను మెత్తని పదార్థముండును. ఒకఎముక మరియొక ఎముకతో కలసియుండు చోటునకు కీలుఅనిపేరు. ఈ కీళ్లలో కొన్ని కదలును మరికొన్ని కదలకయే యుండును. కీళ్లు సులువుగా చలించునట్లు చివరలను స్రవింపజేయునట్టి చమురుతిత్తులు కీళ్ల నడుమనుండును. కొన్ని ఎముకలు స్థిరముగానుండక చలనములకు అనుకూలపడును. వీటిని కదలెడుకీళ్లు అందురు. వీటిలోనే జారెడుకీళ్లు, యనునవి యుండును. ఇవి మజ్జి కట్టు నందును, చీలమండలయందును యుండును. ఇంకను మడతబందుకీళ్లు యుండును. దవుడకీలు, ముంజేతికీలు, మోకాలుకీలు, వ్రేళ్లకీళ్లు చీలమండల కీలుకూడ మడతబందు కీళ్లందురు.

బంతిగిన్నెకీళ్లు (Ball and socket Joints)

ఇవిస్నాయువుల అనుబంధ్యగా నుంచబడక ఒక ఎముకలోనుంచి మరియొక ఎముకలోనికి పోవుచు కీలుచుట్టును తిరుగును. ఇట్లు తిరుగుటవలన ఆ ప్రదేశములో ఒక రంధ్రమేర్పడును. వ్యతిరేకముగానున్న ఎముకలు వీటిని తాకుచుండును. కొని అవి నునుపుగను పనుపురంగుగను, జారుచువిగను యుండు ద్రవపదార్థముచే నిండియుండును. ఆ ద్రవపదార్థము సైనోవియల్ అను పలుచని చర్మముతో కప్పబడియుండును. ఈరీతిగా కీలుచుట్టును స్నాయువులు ఆడుచువరకును యుండును.

ఇంకను బొంగపుకీళ్లు (Pivot Joints) యుండును. ఇవి మెడపూసలయందుండుటవలన అర్ధచంద్రాకారముగ త్రిప్పటకు వీలుగానుండును. కొళ్లలోనుండుకీళ్లు పెద్ద విగనున్నను చిన్నవిగా నున్నను కదలుటకు వీలుగానుండును. కీళ్లజబ్బులు అనగా కీళ్ల వాపులు, కీళ్లనొప్పులు, తొడలందును మోకాలు కీలునందును పురుపులుండుట మున్నగు వాటినిగూర్చి ముందు తెలుపబడును.

సంధిబంధవములు (Ligaments)

రెండు ఎముకలు కలియుచోట నవి కట్టబడియుండని యెడల వాని స్థానములందుండక ఆని జారిపోవును. కాబట్టి కీళ్లుండెడిస్థానములందు ఎముకలను త్రాళ్లతో కట్టబడియుండును. వీటినే సంధిబంధనములందురు. ఇవి తెలుపుగల నారతోచేయబడి చాలా గట్టిగానుండును. వాటికి రబ్బరుగాసాగెడి శక్తి యుండుటవలన ఎముకలు కదలునపుడు అవికూడ కదలుచు ఇతర అవయవములకు దెబ్బ తగులకుండ కాపాడుచుండును.

శరీరములో నుండు మెత్తని భాగములు (The soft parts)

పశువు శరీరమందుండు మెత్తని భాగములతో అవయవములు (organs) అనిపేరు. వీటిలోనొకటి గాని అనేకముగాని ఒకపనిని నేరవేర్చుచుండును. కొన్ని అవయవములు ఆహారమును జీర్ణముచేయును. మఱికొన్ని పదార్థములు రక్తమును ప్రసరింపజేయుచుండును. ఇంకకొన్ని పనికిమాలిన పదార్థములను విసర్జింపజేయును. వీటివ్యాపారము అనుబట్టి ఇవి మండలములు (Systems) గా భాగింపబడినవి.

1. కండరమండలము (The Muscular system). ఇది శరీరావయవములకు చలనము కలిగించును.

2. జీర్ణమండలము (The Alimentary system). దీనియందు ముఖ్యముగా నోరు, జీర్ణాశయము, ప్రేవులు చేరియున్నవి. ఇవి ఆహారమును జీర్ణింపజేసి జీర్ణమైన ద్రవమును రక్తమునందు కలుపుచుండును.

3. రక్తప్రసరణ మండలము (The Circulatory system). దీనిలో గుండె కాయ, రక్తనాళములు, చేరియున్నవి. ఇవి శరీరమందు ప్రతి అవయవమునకు రక్తమును పోషణపదార్థమును తీసికొనిపోయి అక్కడ తయారగు కలుషమగు పదార్థములను తెచ్చుచుండును.

4. శ్వాసమండలము (The Respiratory system). దీనియందు ముక్కు, శ్వాసనాళములు, ఊపిరితిత్తులు చేరియున్నవి. రక్తమునకు మంచిగాలి నిచ్చియుండుట వలన విషవాయువులను బైటికి త్రోసివేయును.

5. బహిష్కార్య మండలము (The Excretory system). దీనియందు ఊపిరితిత్తులు, చర్మము, మూత్రపిండములు, చేరియున్నవి. శరీరమందు తయారగు వ్యర్థపు పదార్థములన్నియు విడిచిపెట్టుచుండును.

6. నాడీమండలము (The Nervous system) దీనియందు మెదడు, నుజ్జు నాడులుకలవు. ఇవి శరీరమంతటను అవయవములను యుక్తముగా చలింపజేయును.

టిస్యూలు (Tissues)

పశువు శరీరములోనుండు వివిధభాగములన్నియు పనిచేయుటకు తగినట్లుగా నుండుటకు ఈ టిస్యూలుకూడ కండరములందును, నాడులయందును, ఊపాసీయందును, చర్మమునందును యుండును. ఈ టిస్యూలను సూక్ష్మదర్శినియంత్రము (Microscope) చూచిన ప్రాణముగల కణములను తెలిసికొనవచ్చును. ఇట్టి కణములు ఒకటిగాని అనేకముగాని వరసలుగానుండి దారమువలె నేర్పడును. దీనికే ఒకవిధమగు నారయందురు. ఇట్టి నారవంటి పోగులు అల్లుకొని కణముల నంటుకొని తగినపని చేయుచుండును. ఇట్టి కణముల సమూహమునకు ఇంగ్లీషులో టిష్యూ (tissue) అందురు.

గాలికంటు సోకినపశువును మందలో నుంచకు.

1. కండరసంబంధమగు టిష్యూ (Muscular tissue). ఇది పరుసగానుండు కణములతో చేయబడియుండును. నరముల సంబంధమగు కణములనుండి వచ్చిన ఆజ్ఞల వలన ఈకణములు సాగుచుండును.

2. నరముల సంబంధమగు టిష్యూ (Nerve tissue). దీనియందుండు కణములు మిగుల పాడవుగల శాఖలుండును. అనేక కణములనుండి బయలుదేరిన శాఖలు పెన వేసుకొని దారములవలె నేర్పడును. ఇట్టిదారములకే నాడులనిపేరు.

3. ఆధారపు టిష్యూలు (Connective tissue). తక్కిన టిష్యూలవలె దీని యందుగూడ కణములుగలవు. ఈ టిష్యూ ప్రతిఅవయవమునందును యుండును. చర్మ మం దెక్కువగానుండి బాగుచేయును.

4. ఎపితీలియల్ టిష్యూ (Epithelial tissue). ఇది ఆహారనాళమునకు లోపలభాగమందుండు తడిచర్మమందుండును.

5. కార్టిలేజినస్ టిష్యూ (Cartilaginous tissue). ఇది పెసుపునుగానుండి సాగెడి గుణము కలదు. చెవులు, ముక్కురంధ్రములచివర, గొంతుకయందుండు నాళము దగ్గర ఈ టిష్యూయుండి మెత్తగా కనపడును. ఈ మొత్తనిపదార్థము ఉపాస్థియందురు.

కండరమండలము (The Muscular system)

పశువుశరీరముపైనుండు చర్మమును తీసివేసిన ఎరుపుగానుండు మాంసపుముద్దనే కండ లేక కండరమనబడును. ఈకండరము లన్నియు ప్రదేశములనుబట్టి రూపసంగతుల యందు విశేష భేదముపొందుచు లెక్కకు గమ్మరమి ఏడువందలకు పైబడియున్నవి. పైపటమునందు పశుకండరమండల ఫోటోనచూపిన యే యే భాగములందు ఏ యే కండరములున్నది తేటతెల్లమగును. ప్రతి కీలుదగ్గర మెత్తనిపదార్థముండును. కీలుకవలి నపుడెల్ల యీ పదార్థము పొట్టిదగుటయు, లావగుటయు, గట్టిగానగుటయు కనబడును. దీనినే కండరమందురు. శరీరమందుండు ఆవయవములలోనుండు కండరపదార్థములనే కండరమండలమందురు. ఈకండరములు మాంసముతో చేయబడి కంటికగపడని సన్నని అతినూత్నములగు దారములుకొన్ని కట్టలుగాకట్టబడి వాటిపై పలుచని పొరచే కప్పబడి యుండును. ఈ పొర కండరములకట్టనుండి రెండువైపులకు పొడవుగాపోయి ఆన్ని యును జేరి బలమగుత్రాడుగా నేర్పడుచున్నవి. ఈత్రాళ్ళకు స్నాయువు లేక కండర బంధనములనిపేరు. ఈ బంధనములచే కండరముల ఎముకలకుకట్టబడును. ఇవి ఎంత లాగినను తెగవు. ప్రతి కండరములోనికి ఒకనాడియు, కొన్ని రక్తనాళములు పోవు చుండును. కండరములరంగు ఎరుపుగానున్నట్లు కనపడును. ఈ ఎరుపు నలుపైపుల రక్త నాళములుండుటవలన కలుగుచున్నది.

దొమ్మలన్నిటిలో మిడిదొమ్మ చెడ్డది.

కండరములచలనము (Muscular Action)

ఎముకలను వంచుటకు, సాగతీయుటకు, నిలబడుటకు కండరములు పనిచేయు చున్నవి. పశువులు స్వేచ్ఛగా కండరములను చలించునపుడు అవి సాధారణముగా ఒక



ఎముకను ఆధారముచేసికొని కదలును. బయటను లాగబడెనని ఆసేకకండరము లాక టిగాజేరి చలనమును కలుగజేయుచున్నవి. మెడయొక్క వెనుకభాగమందుండు కండర

మందులు పోసేటప్పుడు దగ్గనీయరాదు.

ములు ముడుచుకొనుటవలన తలపైకెత్తబడును. ముందు భాగమునందుండు కండరములు ముడుచుకొనుటవలన తలను క్రిందపడిపోవును. పిక్క-కండరములు ముడుచుకొనునపుడు బలము ప్రయోగింపబడును. అప్పుడు పాదములనువంచును. తొడమీద కండరములు మోకాలునువంచును. ఈరీతిగా కండరముల చలనము కలుగుచుండును.

కండరముల రకములు (The kinds of Muscles)

కండరములలో అనేకములు పొడవుగను గుండ్రముగను దళసరిగను యుండును. కండరములన్నియు నాడులనూలమునే చలించుచుండును. కండరనూలములో రెండుగ ములు గలవు. స్వేచ్ఛగానుండునవి, స్వేచ్ఛగానుండనుండునవి. స్వేచ్ఛాకండర ములు ఆసిపంజరము నంటియుండి మెదడుయొక్క ఆజ్ఞలలో బడి పనిచేయుచుండును. స్వేచ్ఛగానుండనుండనవి ఊపిరితిత్తులు, గుండెకాయ, జీర్ణాశయము, ప్రేవులు మున్నగు అవయవములందుండును. పశువు నిద్రపోవునపుడు మేలుకొనునపుడు ఈ కండ రములు వాటంతటనే పనిచేయుచుండును. పాదములు భూమిమీద ఆనియుండి శానుక జంఘికలను నిలువుగానుంచుటకు పిక్క-కండరములు ప్రయత్నించును. తొడఎముకను మోకాలిమీద నిలబెట్టుటకు తొడవెనుక ముందునుండు కండరములు ప్రయత్నించు చుండును. సరిగావంటకు భుజకండగిములు, వెన్నెముకమీద తలను నిలబెట్టుటకు మెడ ముందువెనుక కండరములును ఆమర్చబడియున్నవి. కన్నులగ్గర కండరములు గుండ్రముగానుండును. ఏయే అవయవములు కదలుచుండునో వాటికి పెద్దవియు బలి ష్టములైన కండరము లమ్మాబడియున్నవి. కాళ్ళలోనుండు ఎముకలచుట్టు గట్టికండరము లుండును. తలలోను మూపునందునుండు కండగిములు పలుచగా ఒల్లపుపుగామండి పెదవుల యొక్కయు దవుడలయొక్కయు కనుబొమలయొక్కయు కదలికకు సహాయ పడుచున్నవి. వీపు నడ్డిపూస ప్రక్క-ఎముకల పైభాగమున పెద్దకండరములుండును. ప్రక్క-ఎముకలలో పలుచని కండరములుండును. ఈరీతిగా వివిధరకములుగా కండరము లుండును.

కండరములు పెరుగుట (Growth of Muscles)

పశువు శరీరమందు పనిచేయు అవయవములకు ఎక్కువయు, పనిచేయక విశ్రాం తిగానుండు అవయవములకు తక్కువయు రక్తము ప్రసరించునట్లు సృష్టియందేర్పాటు చేయబడియున్నది. అవయవములు పనిచేయునప్పుడు రక్తనాళములు పెద్దవియగుటవలన ఎక్కువ రక్తముపొందును. పనిచేయు కండరములు ఎక్కువరక్తమును పోషణపదార్థము లను సంపాదించుటవలన వృద్ధియగుచున్నవి. పనిచేయుకండరములు పెద్దవిగ దృఢమైన విగనుండును. పనిచేయనివి మొత్తగా చిన్నవిగా కాంతి తక్కువగనుండును. దూడ వయస్సునందే కండరములను బలపరచుటమంచిది. కాని చిన్నవాటితో మించినపనులు చేయించిన కండరములు ఆరిగి దూడ గిరసబారిపోవును. ప్రతికండరమునకు దానిపని

వలిగా నెరవేర్చుకొనుటకు తగినంత శరీరపరిశ్రమ ఈయవలయును. ఈకండరములనొవ్వు పుట్టు వ్యాధుల విషయమై ముందు తెలుపబడును.

ఎముక లెదుగుట (Growth of bones)

ప్రతిఎముకను ఆవరించుకొని తెల్లనినారతో జేయబడిన పొరయుండును. రక్త నాళములు ఎముకలలో ప్రవేశించకపూర్వము ఈ పొరలో నవి యల్లుకొనియుండును. ఈ పొర తీసివేసిన మెడల ఎముక లెదుగనేరవు. ఈ పొరనుంచి క్రిందిఎముకభాగమును తీసినచో పోయిన యెముక తిరిగి యెదుగగలదు. కాబట్టి ఎముక లెదుగుటకు మూలాధారము రక్తమేయని గ్రహించవలెను.

వికారరూపములు (Deformities)

పశువు శరీరమందుండు ఎముకలు దృఢముగానుండినను వక్రరూపమును బొందవచ్చును. శరీరమందలి యేభాగమైనను వికారరూపమును బొందినయెడల తనపనిని చక్కగా నెరవేర్చలేదు. ఇట్టివికారరూపములు అనేకరకములుగా రావచ్చును. ఎముకలకు వ్యాధులనుగూర్చి ముందు తెలుపగలను.

జీర్ణమండలము (Digestive system)

తరుగుట పూర్తియగుట

పశువు ప్రతిదినము అనేకపౌనుల ఆహారమును తీసికొనుచున్నప్పటికి అది బరువగుటలేదు. ప్రతిదినము దాని దేహములోనికి యెంతపదార్థము పోవుచున్నదో అంత పదార్థము తిరిగి మరల దేహమునుండి నిష్క్రమించుచున్నదని తెలిసికొనవలెను. మూడు పెద్దగు నప్పటి దినదినము వృద్ధియగు దేహముయొక్క బరువు, ఆది తీసికొను ఆహారముయొక్క బరువునకు సమానమగుటలేదు. ఇటుల దేహమునుండి బైటపడిపోవు పదార్థములకే తరుగుట యందురు. పశువులోపలికి తీసుకొను ఆహారపదార్థమే ఈ తరుగును పూర్తిచేయును. పశువు పాటునపుడెల్ల మేత కొరుచుచూచుచుండును. ఇందువలన దాని దేహములో తరుగుచున్నదని గ్రహించుచున్నాము.

జీర్ణకోశము (Stomach)

సెమరువేయు జంతువులకు జీర్ణకోశము నాలుగుభాగములుగ విభజించవచ్చును. ఆహారముపోవు మార్గమునుబట్టి వాటి నామములు నిర్ణయించబడినవి. 1 పెద్దపాట 2 కొనుపాట 3 ఆరలపాట 4 నాలుగవపాట.

[illegible] తిరుగుట చాలకష్టము.

పెద్దపొట్ట (Rumen)

జీర్ణకుండలము పొటలోలో జీర్ణకోశపు భాగములనుచూడుము. మొదటిదానినే పెద్ద పొట్టయందురు. ఇది అన్నిటికంటెపెద్దది. పశువు తిను ఆహారము ఈతిత్తిలోనికిచేరును. ఈ తిత్తి లోపలిభాగమున ఒకవిధమగు పొరయుండును. ఇంకను ఇది ఏము, ఎనిమిది పక్కలేముకలమధ్యగా వ్యాపించియుండును. చిన్నపశువుల పొట్ట 20 నుంచి



జీర్ణకోశము

30 గాలనులును, మధ్యవయస్సుపొట్ట 25 నుంచి 35 గాలనులును, పెద్దపశువుపొట్ట 48 నుంచి 50 గాలనుల ద్రవపదార్థములపరిమాణమును పట్టును. దీనిలోపల కండరములు ఎల్ల పుడు తేమగానుండును. ఈతేమగానుండు కండరములు వ్యాపించుటవలన దీనిలోనున్న పదార్థములు ఉండలుండలుగానగును. ఈ కండరములు లేనియెడల దానియొక్క వ్యాకోచనశక్తి నశించును. దానిలో ఆహారము జీర్ణమగు రసమురియారగును. కాబట్టి ఈపొట్ట ఆహారపదార్థమును నిలువయుంచునదిగా నుపయోగపడును. బొగ్గు సంబంధమగు నత్ర సంబంధమగు పదార్థములు దీనిలోనుండును.

కానులపొట్ట (Reticulum)

దీనినే రెండవపొట్టయందురు. దీనిలోపలిభాగము కానులుకానులుగానుండును. నెమరువేయుటకు కావలసిన నీరు ఇందులోజేరును. ఇది పెద్దపొట్టకంటె మందముగా

ఆవులవలన మానవులకు క్షయవస్తుంది.

నుండును. నెమరువేయుటకు కావలసిన రసములు యిచ్చుటజేరును. పెద్దపొట్టలోనున్న మేత ఈతిత్తిలోనికిజేరి ఉండలుండలుగానగును. ఈయుండలను పశువు నోటిలోనికి దెచ్చుకొని చక్కగా నమలిమ్రింగును. ఇంకను ఇసుపముక్కలు రాళ్ళు మున్నగు అన్యపదార్థములు ఈపొట్టలోజేరును. ఈతిత్తి అన్నిభాగములకంటె చిన్నదిగ ఆర్చవంద్రాకారముగనుండి పెద్దపొట్టకు ముందుభాగమున నుండును.

అరలపొట్ట (Omasum)

దీనినే మూడవపొట్టయందురు. ఇది పైరెండుపొట్టలనుండి విభజింపబడియున్నది. పశువుచే పూర్తిగా నెమరువేయబడిన ఆహారము ఈతిత్తిలో జీర్ణమగును. ఈపొట్ట కొగిలములవలె పొరలుపొరలుగానుండును. ఈపొరలపై ఒకవిధమగు సూక్ష్మజీవులు లంటియుండును. ఇంకనిది 7 నుంచి 11 వరకున్న ప్రక్కఎముకల మధ్యగాను కొద్దిమునపు పడి ప్రక్కగను యుండును. కొనులపొట్టకంటె కొంచెము పెద్దదిగానుండును. ఎండు పదార్థములన్నియు దీనిలోచేరును. ఇచ్చటనుంచి పచ్చు ఆహారపదార్థమంతయు ఆవిరియై పోవుచుండును.

నాలుగవపొట్ట (Abomasum)

జీర్ణమైన మేత ఈపొట్టలోనికిజేరును. దీనిలోపలిభాగమునందు ఎరుపురంగుగల ముడుతలుండును. ఇచ్చటనే జఠరరసము పుట్టుచున్నది. ఇది పుల్లగ రుచిగనుండి రుచిని కలిగించును. పీరు మొదలగు ద్రవపదార్థములు పశువుమ్రింగిన వెంటనే ఈ పొట్టలోజేరును. 7 నుంచి 12 ప్రక్కఎముకలమధ్య ఈ పొట్టయుండును. ఈపొట్ట చివరనుంచి ప్రేవులు ఆరంభమగును. దీనికిని మొదటిచేసుపు మధ్య కంఠము (Pyloric ring) ఏర్పడియుండును. నెమరువేయుట అనగా తినిన మేత ఉండలుండలుగా నోటికిదెచ్చుకొని భాగంగానమలి మ్రింగుట. దీనినే నెమరువేయుటయందురు.

నోరు (The mouth)

ఇదితొలి పెట్టెతలనుండి ముందు పెదవులతోను ప్రక్కలను దవుడలతోను పైభాగమునందు అంగిటితోను అడుగుభాగమున నాలుకతోను ఆమర్చబడియుండును. నోటిలోపలి భాగమంతయు సూక్ష్మపైట్టియు, మెత్తనైనట్టియు చర్మముతో కప్పబడి యుండును. ఈచర్మమునే తడిచర్మము (Mucous membrane) అందురు. దీని యందు నరములు, రక్తనాళములు యుండుటచేత పలుచని పొరగుండ రక్తము మెరయు చుండి నోటిభాగమంతటికి ఎరుపురంగునిచ్చును. దవుడలయందు పెదవులయందు తడి చర్మమేగాక కండరములుకూడ యుండును.

ఎవిమా చేసేవిధము తెలిసికోవాలి.

నాలుక (The Tongue)

ఇది పశువునోటిలో నడుగుభాగమున పరుపువలె దొడలకు మధ్యగా నేర్పడి యున్నది. ఇది మూడుభాగములుగానుండును. 1 మూలము 2 మధ్యము 3 అగ్రము. మూలము నోటిద్వారమునకు దూరముగనుండి నాలుకను గొంతుకకు అంటియుండునట్లు చేయును. దీనిమధ్యమమధ్యభాగమే. దీని అగ్రము నోటిద్వారమునకు దగ్గరగనుండి పలుచని మెత్తనిపదార్థముతో చేయబడియుండును. నాలుక కండరపదార్థముతో చేయబడి యుండును. అందువలన నమలునప్పుడు నానాముఖముల తిరుగుచుండును. నాలుక ఆకురాయివలె గరకుగానుండి లోపలి చర్మమునందు కండరములుండును. ముందు భాగమునసుండు కండరములు మొనలుతేలి నిడుపుగానుండును.

నాలుకవలన మూడుప్రయోజనములు గలవు. 1 పదార్థమును నమలునప్పుడు దానిని క్రిందకు పైకి తిరుగవేయుచుండును. 2 పశువు ఆరగుటకు సహకారిగానుండును. 3 రుచిని తెలుపుటకు తోడ్పడుచుండును. నోటివలెనే నాలుకగూడ తడిచర్మముతో గప్పబడియుండును. నాలుక క్రిందిభాగమునందు ఈపార మిక్కిలి సున్నపుగా మృదువుగా నుండును. కాని పైభాగముమాత్రము గుట్టలవలె ఎగుడుదిగుడుగానుండును. వాటి మూలమునసే పశువు రుచిని తెలిసికొనుచున్నది. నాలుకకు ముందుభాగమునందుండు కండరములవలన పులుపుతోపు వెనుకభాగమందున్న కండరములవలన ఉప్పు చేదు వస్తువుల రుచిని గ్రహించుచుండును.

గ్రంథులు (Glands)

పశువు తిను మేత నోటిలో ప్రవేశించునంతలో ఆచ్చటికి ఉమ్మినీరువచ్చి మేతను తడుపుచుండును. ఆహారము నమలునపుడును ఆహారమును చూచినపుడును, ఆహారపు వాసన తగిలినపుడును ఈ ఉమ్మినీరు నోటియంతారుచుండును. రక్తమునుండి తమకు గావలసిన పదార్థములను తీసుకొనుశక్తి గ్రంథులకుగలదు. ఈ గ్రంథులు మూడురకములుగ నుండును. 1 చాతుకలము మొదటిభాగమువలె సన్నముగ లోతుగనుండునవికొన్ని 2 సన్నని మూతిగలిగి గుండ్రని ఆంచులవలె నుండునవికొన్ని 3 పాముచుట్టలవలె చుట్టుకొనియుండునవికొన్ని యుండును. ఆవి చేయుపనినిబట్టి గ్రంథులు రెండువిధములుగా మారుచుండును. శరీరమునకు కావలసిన పదార్థములను తయారుచేయు గ్రంథులను స్వీకారగ్రంథులు (Secreting glands) అనియు, ఆక్కరలేని పదార్థములను వెలుపలకు త్రోసివేయు గ్రంథులు (Excreting glands) అందురు. స్వీకారగ్రంథులు రక్తములోనున్న కొన్ని పదార్థములను దీసికొని వాటివలన తదితర క్రొత్తపదార్థములను తయారుచేసికొని దాచుకొనును. ఇంకను ఉమ్మినీటిగ్రంథులు, జాతరరసగ్రంథులు, ఆంత్రరసగ్రంథులు, కాలేయము, వృక్కము. చెమటగ్రంథులు, మూత్రపిండములు అను రకములు గలవు.

పేరాటిడ్ గ్రంధి (Parotid glands) పశువు ఆరచునపుడు వినునపుడు ఈగ్రంధి స్రవించి కావలసిన తేమనిచ్చుచుండును. ఇవి చెవులకు దగ్గరగ క్రిందివుడ పైకి క్రిందికి వాడునట్టిచోటునవుండును. సబ్‌మాక్సిలర్ గ్రంధి (Submaxillary glands) రెండు గ్రంధులు దవుడల క్రిందిభాగమునవుండును. వీటినోట్కు వాలుకకు క్రిందనుండును. ఈగ్రంధులు రమారమి రెండంగుళముల పొడవు వాలుగు ఆవున్నల బరువుయుండును.

సబ్‌లింగ్వల్ గ్రంధి (Sublingual glands) ఈరెండు గ్రంధులు నాలుకకు క్రిందిభాగమునందుండును. ఇవి నాలుకక్రిందివుడతో సతుకబడియున్న యొకవంటి భాగమున కిరుప్రక్కలనుండును.

ఉమ్మిగ్రంధివలన ఆహారమును తడిచేయును. నవలిన ఆహారమును జిగురుగా నుండవలెను. కట్టించుటకుపయోగపడును. ఆహారములోనున్న పిండిపదార్థములను చక్కరగా మార్చును. ఉమ్మిగ్రంధులు రక్తమునుంచి ఉమ్మిగ్రంధినితయారుచేసి నాలుక చివరభాగమునకు దగ్గరగాపోవుచుండును. ఈనీరు తేమను కలుగజేయుచుండును.

సప్తపధము (Pharynx)

ఈభాగములోనికి ఏడుదారులుండుటవలన సప్తపధయను పేరువచ్చినది. చెవుల నుండి ముక్కులనుండి, ఊపిరితిత్తులనుండి జీర్ణకోశమునుండి ఏడుదారులుండుటవలన సప్తపధమని పేరువచ్చినది. ఇది గళ్ళగూదిరి సంచివలెనుండును.

ఆహారనాళము (The gullet)

ఈనాళము పత్తుకగుండపోవును. ఇది పెద్దగొట్టములవలె నుండి మడతలులమడత లుగా నుండును. ఉమ్మిగ్రంధులు, కాలేయము, పృక్వకము మున్నగునవి ఈ నాళము నంటియుండును. ఈనాళము పశువుతిను ఆహారపదార్థములను జీర్ణముచేయు టకు తగిన రసమును పుట్టించుచున్నది. ఈనాళము తడిచర్మములో గప్పబడి కొద్దిగ రసమును పుట్టించు గ్రంధులుగా తయారగుచున్నది. ఇంకను ఈనాళము నోరు, సప్త పధ, పొట్ట, ప్రేగులను కలిగియున్నది. పశువు పొడవు ఒకగజమైనమెడల ఆహారనాళము యొక్క పొడవు 20 గజములుండును. ఈనాళమునకు స్పర్శజ్ఞానమెక్కువగానుండి గొంతుకకు ఎడమప్రక్కగానుండును. మేత నిరు దానిగుండా పోవుచుండును.

ప్రేవులు (Intestines)

జీర్ణకోశమునకు మొదటిపేగునకు మధ్య కింతమేర్పడి మొదటి పేగునుండి ముడి వరకు పేగుండును. పశువుదేహ మెంతపొడవుండునో అంతవరకు 20 నుంచి 25 రెట్లు పొడవుగల పేగుండునని పశుశాస్త్రజ్ఞులు తెలుపుచున్నారు. పేగులోపలపొర తడిచర్మము తోను, పైపొర కండరములతోను చేయబడియున్నది. కండరభాగములు గుండ్రముగ

ఆంధ్రదేశములో 56 పశువుల ఆస్పత్రులు గవర్నమెంటువారు స్థాపించారు.

పొడవుగనుండును. పేగులు ముడతలుపడి పాముచుట్టలవలె చుట్టుకొని కొద్దిసలములో నిమిడియున్నట్లు చేయబడియున్నవి. ఇంక నీపేగులలో గ్రంథులు, వెండ్రుకలవంటి సన్నని గొట్టములు వేలకోలదిగా నుండును. ప్రత్యు పేడసరిగావేయక మలబద్ధకముగా నున్నపుడు పేగులలో వ్యాధియున్నదని గ్రహించవలెను.

పెద్దపేగు (The large intestine)

ఈపేగు చిన్నపేగులవలె చుట్టుగానుండక పలయాకారముగా నుండును. దీని లోపలిపార తడిసున్నితముగాను పైపార కఠినముగాను చేయబడియున్నది జీర్ణమైన పదార్థములో మిగిలినట్టి శరీరమున కుపయోగించునట్టి పదార్థమునంతను ఎక్కువ భాగమును పెద్దపేగు గ్రహించును. ఇంకనిది చిన్నపేగుకంటె లావుగానుండును. పేడ సులభముగా బయలువెడలుటకుగాను పెద్దపేగులోని తడిచర్మము జిగురువంటి పదార్థము కలిగించును. పెద్దపేగుయొక్క కడపటి భాగమునకు పురీషనాళమనిపేరు. పెద్దపేగు 35 అడుగుల పొడవుండును.

చిన్నపేగులు (The small intestine)

ఇవి పాముచుట్టలవలె చుట్టుకొని కొద్దిసలములో ఇమిడియుండును. జీర్ణాశయ ములోపలె దీనిలోకూడ పారలుండును. ఈ పారలలో గ్రంథులుండి ద్రవమధికముగా స్రవించుచుండును. వీటిలోపలనుండు పొరతడి చర్మముతో చేయబడి గ్రంథులతో కూడియుండును. ఇంకను పేవులు ముడతలు పడుటకు తగిన గ్రంథులును, వెండ్రుకల వంటి సన్నని వేలకోలది గొట్టములుండును. చిన్నపేగుల పొడవు 150 నుంచి 160 అడుగులవరకుండును. రెండంగుళముల మధ్యకొలత యుండును.

జీర్ణరసములు

చక్కెరపదార్థములు:—ఇవి ఆహారములో తప్పకవగానున్నచో రక్తవృద్ధి, శ్వాస, జీర్ణశక్తి మున్నగునవి సరిగా పనిచేయజాలవు. ఇంకను పిండిపదార్థములుగామారిన వెంటనే రక్తములో ప్రవేశించుచున్నవి. పశువు నెమరువేసిన మేత ఆరలపొట్టలోజేరి నీరవంటి పదార్థముగానై ఆరలమధ్య జేరియుండును. మృదువైనది నీటిలో కలిపి నాలుగపొట్టలోనికి జేరును.

క్షీరరసము:—పైన చెప్పబడిన నాలుగవ తిత్తిలో నుత్పత్తియగు క్షీరరసము యొక్క సహాయముచేత ఉమ్మి నిటివలన జీర్ణింపగా మిగిలిన పిండిపదార్థములును, మాంసకృత్తులను జీర్ణముకాని క్రొవ్వుపదార్థములును నాలుగవ తిత్తిలోనుండి ఈ కోశము చివరయందుండు కంతద్వారముగుండ మొదటి భాగములోనికి ప్రవేశించును.

ఆంధ్రదేశములో 92 గురు సంచార పశువైద్యులున్నారు.

పైత్యరసము:— ఇది కార్జములోపుట్టును. కార్జము రక్తమునుండి కొన్ని పదార్థములను దీసికొని వానిని పైత్యరసముగా మార్చుచున్నది. ఇది ఈరసము కొవ్వుపదార్థములను జీర్ణముచేయుటలో మధురరసమునకు సహాయపడి విశేషనము కూడ చేయించును.

మధురరసము:— పిత్తాశయమునుండి బయలుదేరు పైత్యరసము మధురవాహిక అనెడి అవయవముచెత ఉత్పత్తిచేయబడిన మధురరసము రెండుగొట్టములగుండా పెందటి దానిలోనికిజేరి అచ్చటజేరియుండు మాంసకృత్తులుపిండి లవణపదార్థములు రక్తములో జేరుచున్నవి. మిగిలిన పదార్థములు క్రేగులగుండ బారిపోవుచు ఆందుండెడి మంచిపదార్థములను రక్తములోనికి తీసికొనిపోవుచు మిగిలిన పదార్థములను విడచుచుండును.

జీర్ణరసము:— ఇది ఆహారకోశములోని జఠరరసగ్రంధులవలన మారుచు మాంసకృత్తులను కరగించి గంజివంటి పదార్థముగా మారుచుండును.

ఆంత్రరసము:— క్రేవులయందుండు తడి చర్మమునందు కొన్ని గ్రంధులుండును. ఆగ్రంధులు ఆంత్రరసమను ఒకపదార్థమును తయారుజేయును. ఈపనితో జీర్ణముముగియును. అన్నిపదార్థములను కరుగజేయును.

కార్జము (The liver)

ఇది పశువు పుడిడొక్కలో పుడివైపుననుండి తెలుపురంగుగా నుండును. దానిపైన కఠినమగు పొర క్రమ్మికొని యుండును. దీనియందు పైత్యరసము తయారగును. ఈ పైత్యరసము పసుపురంగు గలిగిన ఆకుపచ్చగానుండును. ఇది పులుపు పదార్థములకు వ్యతిరేక గుణములు కలిగియుండును. కొలేయము చేయుపని మరొకటిగలదు. విషపదార్థములను పశువు మ్రింగినపుడు ఇది కాపాడి ఆటి పదార్థములు రక్తములో చేరకుండ నాశనము చేయును. ఇంకను యిది రక్తమును పరిశోధించి దాని యందుండెడి విషమును పట్టుకొని రక్తమును విడచుచుండును. కార్జము 12 పొనుల బరువుండును.

పైత్యపుతిత్తి (Gall bladder)

కార్జములోని పైత్యపుత్తులు రక్తకేశ నాళికలలోనుండి తమకు కావలసిన పదార్థములను తీసికొని తమలో చేరుబడిన లవణములతోను రంగులతోను చేర్చి పైత్యరసమునుచేసి కణములనుండి చిన్నకాలువగుండ పైత్యపుతిత్తికి పంపించి అచ్చట నిలువ చేయును. పైత్యపుతిత్తి 5 లేక 6 అంగుళముల పొడవుండును.

ప్లీహము (The Spleen)

దీనినే కొరడిగుండెయందురు. ఇది కొలేయమునకంటె పలుచగ నునుపుగ నుండును. గొట్టములులేని గ్రంధులలో నిదియే పెద్దది. దీని పైభాగమున లిగువను తెలుపు పొర క్రమ్మికొని యుండును. ఇది డొక్కలో ఎడమభాగమునవుండును. ఇది మొత్తగా

నుండు స్పంజివంటి పదార్థముతో చేయబడును. పశువు మేత మేసిన తరువాత పెద్దదిగా నగును. ఆహారము జీర్ణమైన తరువాత చిన్నదగును. జీర్ణరసములు పనిచేయునపుడు చిన్నదిగానుండి అవి పనిచేయక నిలచినపుడు చిన్నదగును. ప్లీహమును మనముతోని పరిక్షించినచో నారవంటి పదార్థముతో చేయబడిన గొట్టములలోపల వ్యాపించియున్నట్లు కనపడును. ఈ గొట్టములమధ్యనున్న ఖాళీస్థలములు గుంజువంటి పదార్థముతో నింపబడియుండును ఈ గుంజుపదార్థమునకే కొరడిగుంజు అందురు. ఇది దొమ్మ మున్నగు రోగములు సంభవించినపుడు ఆ విషమువలన దేహమున కషాయము రాకుండ కాపాడును. ఈ కారణముచేతనే విషాద్యస్థు సంభవించి చనిపోయిన పశువు ప్లీహము శిథిల్యయుండును. ప్లీహము 2 పొనులబరువు 20 అంగుళీముల పొడవు 6 అంగుళీముల వెడల్పు 1 అంగుళీము మందముయుండును.

రక్తప్రసరణ మండలము (Circulation of blood)

పశువు రక్తము జలము పలె ప్రవహించెడి ద్రవపదార్థము. ఇది జలముకంటె చిక్కగను బరువుగనుఉండును. దీనియంగీక పదార్థములు తేలుచుండును. రక్తము నందు నీరు ఖనిజపదార్థములు బొగ్గుసంబంధమగు పదార్థములు ఉండును. ఇంకను ఎర్రకణములు, తెల్లకణములని రెండురకములుండును.

ఎఱ్ఱకణములు (Red corpuscles)

రక్తము ప్లాస్మాయను పేరుగల పలుచని శుభ్రమైన పదార్థమును కలిగియున్నది. ఈ ప్లాస్మా (Plasma) లో చిన్నవగు కణములుండును. రక్తకణములు రెండురకములు. మొదటివి ఎఱ్ఱకణములందురు. ఈకణములు గుండ్రముగను చదునుగను మధ్యభాగము పలుచగను చుట్టును దళసరిగను ఉండును. ఈకణములలో ఇనుము ఆసులోహముండును. ప్రాణవాయువుతో సమ్మేళనమందిన యీఇనుము పశువులోపలికి పీల్చు గాలిలోని ప్రాణవాయువును గ్రహించుకొని శరీరమంతటను సంచారముచేయుచు దేహోష్ణమును నిలుపుచు ప్రాణములను కాపాడును. ఈ ఎర్రకణములలో ఇనుమను లోహపదార్థముండుటవలననే రక్తములోకూడ ఈపదార్థముండును. ఇవి రక్తముతో కొట్టుకొనిపోవునపుడు నాళాలముల దొంతరలపలె నేర్పడి ప్రవాహ వేగమువలన ఒకదాని నొకటి త్రోసికొనుచు వాని యాకారమును మార్చుకొనుచు తిరిగి వెనుకటిస్థితిని పొందుచుండును. రక్తములో ఈ ఎర్రకణములు 50 లక్షలవరకుండును.

తెల్లకణములు (White Corpuscles)

ఇవి ఎర్రకణములకంటె కొంచెము పెద్దవిగానుండును. వాటంతటనియే జీవించియున్నంతవరకు వాటియాకారము మార్చుకొనుచుండును. ఈకణములలో పసుపుపచ్చని పదార్థముండును. ఆపదార్థమునే హెమోగ్లోబాను అందురు. ఇది ప్రాణవాయువును

పీల్చుకొని టిన్యూలకిచ్చుకుండును. ఈకణములు గొప్ప వైద్యునివంటివి. పురుగులుగాని అన్యపదార్థములుగాని రక్తములో చేరినపుడు ఈకణములు వాటిని అడ్డగించి నిర్మూలము చేయును. దెబ్బలుగగిలిన గాయములవెంట నెత్తురు కారునపుడు ఈకణము



1. రక్తప్రసరణమండలము 2. తలలోని రక్తనాళములు 3. గుండె 4. ఆహారకోశములోని రక్తనాళములు 5. ప్రేగులలోని రక్తనాళములు 6. కాళ్ళలోని రక్తనాళము.

గుల్లమునకు 100 నుంచి 102 డిగ్రిల వేడియుండును.

లచటికిపోయి మూర్ఛనికోధముచేసి నెమ్మగిగ పుండ్లను మాన్పును. శరీరమందు విషపదార్థము లెక్కువగయున్న ఈకణములకు బలముతగ్గును. ఎట్లీకణములకంటె నెల్లకణములు చాలా తక్కువగానుండును. ఆనగా నూటికి 2 నుంచి 10 వరకు యుండును.

హృదయము లేక గుండె (The Heart)

ఇది గోపురపు ఆకారముగా బోలైన కండరములు కలిగిన అవయవమైయున్నది. హృదయమును ఆవరించుకొని హృత్కోశము (Pericardium) అనబడుతోలుసంచి యొకటి యుండును. హృత్కోశము గుండెల సంరక్షణ నిమిత్తముండుటయేగాక దాని యందుఊరెడు ఒకవిధమైన ద్రవ్యమువలన గుండెలు కొట్టుకొనునపుడు రాపిడిలేపుండ జేయును. గుండెకొయ్య శ్వాసకోశముల రెంటి మధ్యను, క్రిందిభాగమున రొమ్ముమూకకు సమీపమున ఎడమ ప్రక్కను, వ్రేలాడుచుండును. దాని వెడల్పగు భాగము కొంచెము కుడివైపుగా మీదికియుండును. మొనతేలినభాగము ఎడమవైపున క్రిందికి యుండును.

గుండెకు రెండు ప్రక్కలను హృత్కోశము అంటుకొనును. హృదయము నాలుగు గదులుగా విభజించబడినది. పుడి ఎడమ కర్ణికలు పైభాగమునకు, పుడి ఎడమ జఠరికలు క్రిందిభాగమునకు యుండును. ఈగుండె ముడుచుకొనుట వలనను, తెరుచుకొనుట వలనను యీ గుండెలోనున్న నెత్తురు శరీరములోనున్న అన్ని అవయవములలోనికి పోవును. ఈ గుండెకు గదులుండుటవలన నీ రక్తప్రసరణ జరుగుచున్నది. హృదయము ఉబికినపుడు రక్తముసిరలలోనుంచి ధమనులలోనికి పోవును. హృదయము ముడుచుకొనునపుడు రక్తము జఠరికలలోనుంచి ధమనులలోనికి పోవును. గుండెబరువు 4 నుంచి 8½ పౌనులబరువుండును.

ధమనులు, సిరలులోని రక్తము

ధమనులలో మంచిరక్తము ప్రవహించును. సిరలలో చెడురక్తము ప్రవహించును. రక్తము ప్రవహించునపుడు అన్నవాహికలలోని జీర్ణించిన పదార్థమును, ఊపిరితిత్తులలోని ప్రాణవాయువును తీసికొనిపోయి శరీరమునందు ప్రతిభాగమునకు సరిసమానముగా పంచును. ఆదియునుగాక టిన్యూలనుంచి మూత్రపిండములకు బహిష్కరింపబడును. మరియు ఊపిరితిత్తులనుంచి ఆపరిశుద్ధవాయువునుకూడ బహిష్కరించును. రక్తముచేత తీసికొనబడిన ప్రాణవాయువు శరీరములో నున్న టిన్యూలన్నిటికి సమానముగా తీసికొని వెళ్లును. ఆటిన్యూ (Tissues) లలో ప్రాణవాయువు చెడిపోయిన పదార్థములను కాల్చివేయును. కాల్చివేయుగా ఆప్రాణవాయువు అంగారక్షారవాయువుగా మారిపోయి ఊపిరితిత్తులలోనికి తీసికొనిపోబడి బైటికి విడువబడును. ఇదివరకు టిస్యూలలో ప్రాణవాయువుచే కాల్చబడిన చెడుపదార్థములు మంచిరక్తముతో వేరుచేయబడి మూత్రపిండములోనికి పంపబడి మూత్రరూపముగా బైటికి పోవును.

ఆవునకు 101½ నుంచి 102 డిగ్రీల వేడియుండును.

కొద్దిపిరును కొద్ది చెడుపదార్థమును చెమటరూపముగా శరీరములోనుంచి బైటకి పోవును. రక్తశాళీములలో రక్తము రెండువిధములుగా ప్రవహించును. 1 శ్వాసకోశసంబంధమైన ప్రవాహము. 2 క్రమ ప్రకారమైన ప్రవాహము. మొదటి దానిలో రక్తము హృదయమునుండి ఊపిరితిత్తులకు మరల వెనుకకు ప్రవహించును. రెండవదానిలో రక్తము హృదయమునుంచి శరీరములోనున్న టిన్యూలన్నిటికి (ఊపిరితిత్తులలోని టిన్యూలుతప్ప) మరల హృదయమునకు ప్రవహించును శ్వాసకోశసంబంధమైన ప్రవాహములో కుడిజఠరికలోని రక్తము ప్రప్రథమములోనికిన్ని తరువాత ఊపిరితిత్తులలోనికి పుప్పుససిరలచే గుమికూడబడును. తరువాత పుప్పుససిరలచే (Pulmonary veins) తేబడిన రక్తము యెడమ కర్ణికలోనికి పోవును. ఈ ఎడమకర్ణికలోనుంచి ఎడమ జఠరికలోనికిన్ని, తరువాత బృహద్ధమని (Aorta) లోనికిని పంపబడును. ఆనగా క్రమప్రకారమైన ప్రవాహములోనికిని తరువాత శరీరములోని టిన్యూలకును, ఈటిన్యూలనుంచి రక్తము క్రమక్రమముగా సిరలలోనికిని, తదుపరి కుడికర్ణిక లోనికి తిరిగి వచ్చును. ఈ కుడికర్ణికలోనుండి ఆది కుడి జఠరికలోనికిని తరువాత నది పుప్పుసధమనిలోనికి కొట్టబడును.

ధమనులు, సిరలు (Arteries, Veins)

ధమనులు మిక్కిలి దృఢముగా, రబ్బరువలె సాగునవిగనుండును. ఇంక నివి మృదువైన గోడలను కలిగియుండును. ఇవి హృదయమునుండి శరీరములోని వివిధభాగములకు రక్తము తీసికొనిపోవుటకు ఉపయోగించుచున్నవి. ధమనులు ఎల్లపుడు రక్తముతో నిండి ఉబికినట్లుండును. సాధారణముగా ఎక్కువ రక్తము ఈఉబికిని ధమనులలోనికి పంపబడినయెడల హృదయము కొట్టుకొనునపుడును ఈ ధమనులయొక్క గోడల మృదుత్వమే ఆవి ఉబుకును. ఈ ఉబుకునకే "హృదయపుదెబ్బ" యనబడును. కొన్ని పెద ధమనికలలో చర్మముక్రింద "నాడి" యుండును.

సిరలు పలుచనిగోడలను కలిగి రక్తమును టిన్యూలనుండి హృదయమునకు తీసికొని పోవును. కాలిభాగములోనున్న ఎక్కువ సిరలు మూతలు కలిగియుండును. ఈమూతలుండుటవలన సిరలలోని రక్తము ఒకేమార్గములోనికి పారుదలగుటకు వీలుండును. ఒకే మార్గమున గుండెకు ధమనులను సిరలను కలుపు కేశనాళికలను సన్నని కాలువలున్నవి. ఈ కేశనాళికలయొక్క గోడలు పలుచగా మృదువుగానుండును. కొన్ని కేశనాళికలు గలసిన ఒక టిన్యూ తయారగును. ఈ కేశనాళికల గోడలద్వారా ప్రాణవాయువు జీర్ణించిన యాహారము రక్తమునుంచి టిన్యూలకుపోవును. అప్పుడే టిన్యూలలోనున్న బొగ్గుపులుసుగాలి చెడుపదార్థములు రక్తమతీసికొని చెడురక్తముగా నగుచున్నది. ప్రాణవాయువు చెడురక్తముతో వీల్చబడి బొగ్గుపులుసుగాలి బైటకు నిటిచిపెట్టబడును.

రక్తప్రసరణము

శ్వాసాశయధమని చెడురక్తమును కలిగియున్నది. ఈ ధమని కుడిజఠరమునుంచి ఊపిరితిత్తులలోనికి శుద్ధపరచుటకు చెడురక్తమును తీసికొనిపోవును. ఆరక్తము హృదయ

గొఱ్ఱెకు 104 లేక 105 డిగ్రీల వేడియుండును.

మును దాటగనే రెండు భాగములుగా విభజింపబడును. ఒకభాగము ఊపిరితిత్తి లోనికి మరియొకభాగము ఎడమ ఊపిరితిత్తి (left lung) లోనికిపోయి అచ్చటనుండి చిన్నచిన్న రక్తనాళములుగా విభజింపబడి కేశనాళికలగువరకు పోవును: తుదకు వాయు గోళములచుట్టు ఈరక్తనాళములు తయారగును. ఈ రీతిగా రక్తము ప్రాణవాయువుతో సంబంధించును. తరువాత ప్రాణవాయువును ఊపిరితిత్తులు తీసికొని బొగ్గుపులుసుగాలిని తడిచెమ్మను ఇచ్చుట కేశనాళికల గోడలవద్ద జరుగును. ఈరీతిగా పరిశుభ్రము చేయ బడిన రక్తము పిరలగుండా శ్వాసకోశములలో తయారగును. తదుపరి పరిశుభ్రమైన రక్తము ఎడమ కర్ణికలోనికి తీసికొనిపోవును. ఎడమ కర్ణికనుంచి పరిశుభ్రమైన రక్తమును బృహద్ధమని శరీరములోనున్న టిన్యూలకన్నిటికి పంపబడును. ఆటిన్యూలకు రక్తము ప్రాణవాయువు నిచ్చి వాటినుంచి బొగ్గుపులుసుగాలిచే చెడురక్తముగా తయారగును. బృహద్ధమని ఒక పెద్ద రక్తనాళము. ఇది ఎడమ జఠరికనుంచి పరిశుభ్రమైన రక్తమును తీసికొనిపోయి శరీరమున కంతటను వ్యాపింపజేయును.

నాడి (Pulse)

వైద్యులు పశువుశరీరారోగ్యమును తెలిసికొనుటకు తోకమట్టక్రిందను, దౌడ వద్దను చేతితోపట్టుకొని చూచుదురు. ఇట్లు పట్టుకొనునపుడు చేతికి ఒకవిధమైన శబ్దము తట్టును. ఇట్టిచలనము ధమనులలోడ లుబ్బుట వలనను, తిరిగి యధాస్థితిని పొందుట వలనను కలుగుచున్నది. దీనినే నాడియందురు.

చురుకైన రక్తప్రసరణమువలన లాభములు:—

శరీరమందుపుట్టు కల్మషపదార్థములు త్వరగా విసర్జింపబడును.

శరీరమందు అధికముగానుండు క్రొవ్వు కరిగిపోవును.

కండరములకు పోషణ బాగుగా జరిగి అవి బలముగను గట్టిగను పెద్దవిగను వృద్ధి పొందును.

శరీరావయవము లన్నియు మంచి రక్తమును మంచి పోషణనుపొంది ఆరోగ్యస్థితి యందుండి వాటివాటి పనులను సరిగా చేసికొనగలుగును.

రక్తమెందుకు ప్రసరణ చేయవలయును?

పశువు శరీరమందలి టిన్యూలు (Tissues) పోషింప గలుగుటకు కావలసిన పదార్థమంతయు రక్తమువలనే కొనిపోబడుచున్నది. ఈ టిన్యూలకు కావలసిన యాహారమును తీసికొని వచ్చుటకు రక్తము, పశువు తినెడి ఆహారమును జీర్ణింపజేయు అవయవములనుండను గాలిలోనుండి ప్రాణవాయువును తీసికొనివచ్చుటకు శ్వాసాశయ ములు (Lungs) గుండను, ప్రయాణము చేయువలసియున్నది. ఇంతేగాక శరీరమందలి

పశువు 100½ లేక 101½ డిగ్రీల వేడియుండును.



1. హృదయము 2. ఊపిరితిత్తులు 3. కుడిభాగపు ఊపిరితిత్తిపైభాగము 4. కుడి భాగపు ఊపిరితిత్తి లోపలిభాగము 5. ఎడమభాగపు ఊపిరితిత్తిపైభాగము 6. ఎడమ భాగపు ఊపిరితిత్తిలోపలిభాగము 7. కాలేయము, పైత్యపుతిత్తి 8. శ్వాసకోశము, శ్వాస కోశము 9. కుడివైపు మూత్రపిండముపైభాగము 10. కుడివైపు మూత్రపిండము లోపలి భాగము 11. పొరడి.

కలుషపదార్థములను బయటకు బంపివేయుటకు ఆట్టి పదార్థములు తయారుచేయు అవయవముల (చర్మము, మూత్రపిండములు మొదలగువాని) ద్వారా రక్తము ప్రవహించవలసి యున్నది. కావున రక్తము శరీరమంతయు ప్రయాణము చేయవలసిన విధి ఏర్పడుచున్నది. రక్తప్రసరణమునకు సాధనమైనవి గుండె, ధమనులు, కేశనాళికలు, సిరలు. వీని సమూహమునకు రక్తప్రసరణ మండలము (The circulatory system) అని పేరు.

శ్వాసమండలము (The respiratory system)

ఊపిరితిత్తులు (The Lungs)

హృదయపూర్వభాగమునెడి గాలిచొచ్చునిచ్చెట్లలో శ్వాసాశయము లిమిడియున్నవి. ఈపెట్టె పైభాగమున వెన్నెముకవల్లను, ప్రక్కలయందు ప్రక్కటెముకల (Ribs) వల్లను, ముందుభాగమందు రొమ్ముఎముక (Sternum) వల్లను ఆవరింపబడినది. ఈ పూర్వభాగమందు హృదయము ఆక్రమించుకొనిన భాగముగాక తక్కినదంతయు ఊపిరితిత్తులు ఆక్రమించుకొని కుడివైపున నొకటియు, ఎడమవైపున నొకటియు నుండును. వీని పీక రెండుగా చీలుచోట కలిసి ద్రవసహితమైన తెల్లని పొరచేత క్రమ్మబడియుండును. వీనిలో ఆడుగుపొరతిత్తులనంటియుండును. ఇవి కమ్ముగవాని కొలిమితిత్తులవలె నుండును. ఈ ఊపిరితిత్తులలో రక్తకేశనాళికలను, గాలిగొట్టములును, రబ్బరువంటి మాంసపదార్థములు నుండును. ఇవి బహిఃస్కారావయవములలో నొకటి. ఇవి ప్రాణవాయువును పీల్చును. కెమ్మగాలిని విడిచిపెట్టును. ఊపిరితిత్తులు 7½ పౌనుల బరువు యుండును.

శ్వాసనాళము (Bronchia)

గాలిగొట్టము పశువుదేహములో రెండుగా చీలియుండును. వాయునాళములు శాఖోపశాఖలుగా ప్రసరించి యుండును. వాయునాళములు ఎల్లప్పుడును వాయువు నిమిత్త మెదురుచూచుచుండును. కావుటి వాయునాళములలో ప్రవేశించిన గాలి క్రమముగా వాయునాళముల నిండించును. ఇది పశువు గొంతుకవద్దనుండి ఆరంభమై ఊపిరితిత్తులవద్ద రెండుగాచీలును. శ్వాసనాళము 20 అంగుళములపొడవు ½ అంగుళము వ్యాసము 2 అంగుళముల వెడల్పు యుండును.

శ్వాసపద్ధతి

పశువు ముష్కలగుండా గొంతయును, నోటిగుండా గొంతయును, బుసమూలముగా గొంతయును ప్రాణవాయువు పీల్చుటకలదు. ఆది నురుగుబబ్బలలో ఆవగా ఊపిరితిత్తులలో జేరియుండును. దేహమంతట వ్యాపించి నలుపువర్ణముగా మారియుండు అశుద్ధరక్తము హృదయమునకు నలుపురక్తము తీసికొనిపోవు రక్తనాళముద్వారా, కుడిజిల మునుండి ఊపిరితిత్తులలో ప్రవేశించగనే బుసగుండా అచ్చటచేరియుండిన ప్రాణవాయువు దానిని శుభ్రపరచి యెరుపురంగుగా మార్చును. ఇట్లు అశుద్ధరక్తము శుభ్రము

ఎద్దు 24 గంటలలో 480 పౌన్సుల మూత్రముపోయును.

కాగానే దానిలోని విసర్జన వస్తువులు పిటియూవిరితోగూడ బుసగుండా వెలుపలికి వచ్చును. సురక్షితముగానుండు పశువులకు నిముషమునకు 15 మొదలు 18 వరకు శ్వాసములు ఆడును. బుస లోపలికిపోయి మరల వెలుపలికి వచ్చునది ఒకశ్వాసగా లెంచబడును.

ఉచ్ఛ్వాసము (Inspiration)

ఉచ్ఛ్వాస నిశ్శ్వాసములద్వారా హృదయపుహారము పెద్దదగుటవలను, ముడుచుకొనుటవలను శ్వాసయనిపేరు. పశువు ప్రక్కఎముకల మధ్యనుండు కండరములలో పై భాగమందలి కండరములు ముడుచుకొనుటవలన ప్రక్కఎముకలు పైకిలేచును. పిమ్మట ముడుచుకొనును. ఈరీతిగా హృదయపుహారము పెద్దదియగును. దీనితోగూడ ఊపిరితిత్తులు పెద్దవగును. పిమ్మట వాయువు గొట్టములగుండాపోయి ఊపిరితిత్తులను నింపును.

నిశ్శ్వాసము (Expiration)

రబ్బరు స్థితిగలిగియుండిన హృదయపుహారముయొక్క గోడలును, ఊపిరితిత్తులును ముడుచుకొనును. పైనుండు కండరములు యథాస్థితియందుండును. ప్రక్కఎముకలలోపలి కండరములు ముడుచుకొనును. ప్రక్కఎముకలు క్రిందికి దిగివచ్చి హృదయపుహారమును చిన్నదిచేయును. వాయువు గాలి గొట్టములగుండా వెలుపలికి వచ్చును.

నాడీమండలము (The Nervous System)

నాడి అనగా సన్నని నూలుదారములను పోలియుండెడికట్ట. ప్రతిదారము చమురుతో నిండిన సన్నని గొట్టమును పోలియుండును. ఈ చిన్నదారములు చర్మనిశేషమువలన కట్టబడియున్నవి. ఇదియేనాడి. దీనికి స్వతంత్రముగా ఆజ్ఞలను కలుగజేయుశక్తి లేదు. స్పర్శనాడులు, జ్ఞాననాడులు, చలననాడులు, మిశ్రమనాడులు అను రకములు గలవు. అన్ని ఇంద్రియములనుండి మెదడునకు వార్తలను కొనిపోవు కొన్నినాడులు గలవు. ఇవి శబ్ద, స్పర్శ, రస, రూప, గంధములను మెదడునకొనిపోవును, జ్ఞానమును గలిగించుచుండును. గాన వీనికి జ్ఞాననాడు (Sensory Nerves) లని పేరు.

బాహ్యవ్యాపారము లనుకూలపడెడు ప్రతి కండరమునకు మెదడునుండి ఆజ్ఞలను గొనిపోయి సాధారణముగా ఆట్టి కండరములయందు చలనమును బుట్టించు నాడులకు చలననాడులు (motor nerves) అందురు.

ఒకప్పుడు నాడులలోనుండు సన్నని దారములయందు జ్ఞాననాడులు, చలననాడులు కూడ కలిసియుండును. ఇట్టి నాడులకు మిశ్రమనాడులు (mixed nerves) అని పేరు. ఇట్టివి కీలక మందనేకములు గలవు.

జ్వరముతగిలిన పశువుమాత్రము పనుపుపచ్చగా కేడిగా నుండును.

మెదడు

పశువుమెదడు చమునుగను, మునుపుగను ఉండక, ముడుతలుపడియుండును. ఇట్లుండుటవలన రక్తవాహికలనుండి ఎప్పుడు రక్తము (పవహించుచుండును. అందువలన



1. వాడిమండలము 2, 3 కాళ్లలోని నరములు 4 చెవిలోని నరములు 5 తలలోని నరములు 6 వస్తికపు ఎడమభాగమునందుండు నరములు 7 మెదడు 8 మెదడులోని నరములు.

వాతిలోగముగల పశువుపేడ కొంచెము పులుచగా పులిసువాసనగా నుండును.

పోషణపదార్థ మెక్కువగా మెదడు సంపాదించును. మెదటిలో ఒకవిధమైన రసముండును. ఆది యుండుటవలన దెబ్బతగిలినప్పుడు అంతగా నొప్పికలుగదు. మెదడుబరువు 16 నుంచి 17 ఔన్సుల బరువుండును.

పెద్దమెదడు (Cerebrum)

ఇది పశువు శిరస్సునందు కపాలకుహరమునం దెక్కువ స్థలము నాక్రమించు కొనును. ఈమెదడు లేనియెడల పశువునకు ఆలోచన, జ్ఞాపకశక్తియుండవు. ఇది ఇంద్రియ జ్ఞానమునకు ఆధారము. ఇదిలేనియెడల పశువుచూడలేదు. వినలేదు. వాసనయు రుచియు తెలియను స్పర్శజ్ఞానము కలుగదు. ఇంక నిదిలేనియెడల శరీరమందలి కండరము లను చలించునటుల చేయులేదు.

చిన్నమెదడు (Cerebellum)

ఇది పెద్దమెదడుకంటె చిన్నది. ఇది నడిపించుటకును, పరుగెత్తించుటకును సహాయ పడును. ఇది చెడిపోయినయెడల పక్షవాతము కలుగును.

మజ్జాముఖము (Medulla oblongata)

దీనిని వెన్నుపాముయొక్క ఆవుపాటి మొదలని చెప్పవచ్చును. దీనికి ఆపాయము కలిగినవెంటనే మరణము సంభవించును. ఊపిరితిత్తులయొక్కయు, హృదయము యొక్కయు, కండరములును, మేతేదినుసులు మ్రింగునపుడు చలించునట్టి కండరములును దీనియొక్క ఆజ్ఞవలనే పనిచేయు చుండును.

వెన్నుపాము (The spinal cord)

ఇది వెన్నెముక పెట్టెలోనుంచబడి దెబ్బతగులకుండ భద్రపరచబడియుండును. దీనిలో కొన్నిరకముల పదార్థములుండును. ఇది లేనియెడల ఇంద్రియ జ్ఞానము, ఇచ్ఛాధీన మైన చలనము కలుగదు. మెదడునవున్న, మెదడునుండి పోవు జ్ఞానవార్తలును, చలన వార్తలును దీనిగుండా బోనిచ్చునది. ఇది 65 లేక 67 అంగుళములపొడవు. 16 లేక 17 ఔన్సులు బరువుయుండును.

మూత్రపిండములు (Kidneys)

ఇవి పశువువెన్నుభాగమున, తొంటియెముకలకును నడుమగా వెన్నెముకకు ఇరు ప్రక్కలను చేరియొకటియు నుండును. మూత్రపిండమును బ్రద్దలుగా కోసిచూచిన యెడల విస్తార రక్తనాళములుండి యెఱుపురంగుగా నుండును. ప్రతిపిండమునియొక్క లోపలిభాగము పల్లముగానుండి వెలుపలికి ఉబ్బెత్తుగా నుండును. ప్రతి పిండమునియొక్క గుంట భాగమందుండియు మూత్రనాళమను ఒక గొట్టముండును. మూత్రపిండములు మూత్రమును తయారుచేయును.

---

*మలబద్ధకముగల పశువుపేన గట్టిగా నుండును.

రక్తములోనుండి మూత్రమును తీసికొని రెండుగొట్టముల ద్వారా ఉచ్చబుడ్డలోనికి పంపుట వీనియుత్యోగమై యున్నది. ఈరెండు గొట్టములుగుండా మూత్రము బొట్లుబొట్లుగా ఉచ్చగుండములోనికి పడుచుండును. మూత్రపిండములు రక్తమును శుద్ధముచేయును. చేసివేలమందును, పశువుభాగుగా కష్టించి పనిచేయు నప్పుడు, రక్తములోనికిరు చెమటరూపమున చిన్నములవలన తీసివేయబడును. ఆప్పుడదుచే మూత్ర పిండముల పని తక్కువగా నుండును. మూత్రపిండములు 20 లేక 25 ఔన్సులబరువును, కుడి పిండము 8 అంగుళములుండి 4 అంగుళములపొడవు 3 అంగుళముల వెడల్పును, ఎడమపిండము ఒకటి రెండంగుళములుండును. పృషణముల బరువు 10 లేక 12 ఔన్సుల బరువుండును. స్త్రీలజఘనములు 10 అంగుళములుండును.

మూత్రకోశము (Urethra)

ఇది ఆసనము పద్దనుండు పురీషనాళమునకు దగ్గరగా నుండును. మూత్రముతో నిండియుండిన యెడల నిది ఉబ్బియుండును. లేనియెడల తగ్గియుండును. మూత్రకోశము వంపుగా నుండును. అంగుపలన శిలామేహవాతము సోకినపుడు కడీ యెక్కించుటకు ఆవంకర యుండుటవలన వీలులేదు. శస్త్రము చేయవలసి వచ్చినయెడల వంపుదగ్గరనే చేయవలెను. మూత్రకోశము పొడవు 3 అడుగుల పొడవు యుండును.

ఆవు 9 లేక 9½ మాసములలో ఈనును.

పశురోగవిజ్ఞానము

పదియవభాగము

శ్లో॥ నమామి ధన్వన్తరిమాదిదేవం సురాసురైర్వన్దితపాదపద్మమ్।
లోకేజరారుగ్భయమృత్యునాశందాతారమీశంవివిధౌషధీనామ్॥

"చరకసంహిత"

ఆదిపురుషుడైనట్టియు, దేవతలచేతను, రాక్షసులచేతను నమస్కరింపబడిన పాదపద్మములుగలిగినట్టియు, లోకమునందు వృద్ధాప్యమునొక్కయు, రోగములనొక్కయు భయమును, మృత్యువును నశింపజేసినట్టియు, సమస్త ఓషధులయొక్క జ్ఞానమునిచ్చినట్టియు, ప్రభువైనట్టియు ధన్వంతరిని ప్రార్థించుచున్నాడ.

ప్రాచీన ఆయుర్వేద పశువైద్య చరిత్ర

ఇటీవలనేను ఇండియా గవర్నమెంటు ఎగ్రికల్చరల్ రీసర్చిలేవ్ స్టాహకమిటీ మీటింగునకు ఢిల్లీపోయినపుడు ఈదిగువ ప్లుప్తచరిత్రను ఇండియా గవర్నమెంటువారు పశువైద్య పత్రికలో ప్రకటించగా ప్రకటించుచున్నాను. భారతీయుల సకలవిజ్ఞాన శాస్త్రములకు వేదములు మూలాధారములు. పాశ్చాత్యులైందవులనుండి పెక్కువిషయములు తెలిసికొనిరిని యతిశయోక్తికానేరదు. కాని క్రమక్రమముగా వేదములలోని విషయములు స్వయముగా గ్రహించి వ్యాపింపజేయుట యనుగంటినది. రానురాను పెక్కువిషయములను గ్రీకులు, క్రైంచివారు, ఆంగ్లేయులు, జర్మనులు ప్రదురించిన గ్రంథములనుండి మనవారు నేర్చుకొని తుదకు ఈవిజ్ఞానమంతటికి వేదములే ప్రమాణగ్రంథములని గ్రహించి వానికి తిగిన గౌరవమిచ్చుట క్రమవిధియని గ్రహించుచున్నారు.

ఆయుర్వేదములో మానవులకు సంబంధించిన వైద్యవిషయములును, పశువైద్య విషయములునుగలవు. ఆయుర్వేదము ప్రత్యేకముగా మనుష్యులకు వచ్చురోగములు వాని చికిత్సనుగురించి మాత్రమేలేదు. దానిలో పశువైద్య విషయములు పూర్తిగా వివరింపబడినవి. జంతువుల ఆవిర్భవము, వానిలక్షణములు, రోగములు, వానిచికిత్స, మొదలగు పెక్కువిషయములుగలవు. ఇవిగాక పశుశరీరశాస్త్రము, ప్రతిఅవయవముల లక్షణములు, కొమ్ములు, చర్మము, శోక, కన్నులు, చెవులు, డెక్కలు, నోరు, ముక్కురంధ్రములు, గంగడోలు మొదలగునవియును, పశువులకు కలిగెడు రోగములు వాని చికిత్సావిధానము మొదలగునవియునుగలవు.

గుట్టము 11 లేక 12 మాసములలో ప్రసవించును.

ప్రతిజంతువును మనము జాగ్రత్తగా పరీక్షించుచుండినచో స్వభావసిద్ధముగ కొన్ని రోగములను తుదుర్చుకొను జ్ఞానము వానికి సహజముగ భగవంతుడే కలుగ జేయబడినదని గ్రహింపగలము. వాంతిచేసికొనుటకు కొంచెము కొంచెముగా గడ్డిని వాంతి చేసికొనును. కడుపునొప్పి పోగొట్టుకొనుటకు కొన్ని చెట్లయాకులు భుజించును. ఆదివిధముగా లేళ్ళు, దుప్పులు గాయములు మాన్పుకొనుటకు కొన్నిచెట్ల ఆకులను రాచుకొనును. కొన్ని జంతువులు వైద్యమున కుపయోగించు ఆకులను మూలికలను ఇతర చెట్లఆకులనుండి వేరుచేయగలవు. మేకలు వైద్యమునకు పనికివచ్చు కొన్ని యాకులు, వేప్మ గ్రహింపగలిగినట్లు మన పూర్వగ్రంథములలో గలవు. ఆర్యులు మన దేశములోనికి వచ్చినప్పటినుండి పశుశస్త్రచికిత్స విరివిగానున్నట్లు తెలియుచున్నది. పూర్వపుశోజాలలో యుద్ధమే పరమావధిగా సెంచబడుచుండెడిది. యుద్ధములో గుఱ్ఱ ములకును, ఏనుగులకును సైనికులకును ఆస్త్రశస్త్రములవలన కలిగిన గాయములకు కట్లు కట్టుటకును, చికిత్సచేయుటకును మన పూర్వులు పశువైద్య విద్య నేర్చియుండెడివారు. చారిత్రక విషయములనుబట్టిచూడ హిందూదేశములో పశువైద్యమునుగూర్చిన విద్య ఋగ్వేదకాలమునుండి ఆనుస్వతిముగా కొద్దిగనో గొప్పగనో వ్యాప్తిలోనున్నట్లు కన్పట్టు చున్నది. ఋగ్వేదకాలము 200-1400 బి. సి. రానురాను, హిందూదేశములో పూర్వ విజ్ఞాన మడుగంటుచున్నది. బౌద్ధయుగమునాడు ఏవిధమైన జంతువధ చేయబడలేదు. జంతువుల కేవిధమైన బాధకలుగలేదు. ప్రజలకు జంతువులకు వైద్యశాలలు వానికి సంబంధించిన పాఠశాలలు స్థాపించుట జరిగినది. ఆశోకచక్రవర్తికాలములో పశు వైద్యము చాలా ప్రబలముగానుండెను. ఆకాలమున తక్షశిలలోగల వైద్యపాఠశాలలు ప్రపంచ ప్రఖ్యాతిని బడసినవి.

సుశ్రుత చరకులు మానవవైద్యమునకెట్లు పేరుపడసిరో పశువైద్యమునకు శాలి హోత్ర, పాలకాప్య, ఆనువారులు ప్రఖ్యాతిబడసిరి. యూరపుఖండమున గేలనుకునకు ఆంత ప్రఖ్యాతిలేదనిన ఆశ్చర్యముకాదు. మహాస్మృదీయులు హిందూదేశమునకు వచ్చిన తరువాత యూనానివైద్యము క్రమముగా వృద్ధిపొంది ఆయుర్వేద మడుగంటినది. కాని మన పూర్వులవైద్యజ్ఞానము ఇప్పటిశాస్త్రీయాచూచిన పునాదివంటిదని నవీనశాస్త్ర జ్ఞులు చెప్పుచున్నారు. ఇటీవలి పరిశోధనలు గ్రీకు దేశములనుండియును, ఫినీషియా, క్రీటు, బాబిలోనియా, ఈజిప్టుదేశములనుండియును క్రమముగాసింధులోయలో నివసించు ప్రజలనుండియును విజ్ఞానముసంపాదించినట్లు సూచించుచున్నది. పురాణగాథలతలికించిన మహాభారతములో రోగపీడితులైన ప్రజలను, పశువులను నిరోగులుగ జేయుటకు ఆయు ర్వేదమును ప్రజలకు బోధించుటకు బ్రహ్మాధన్వంతరిని సృజించినట్లు చక్కని కథగలదు. హిందూ పురాణకథలలోను గ్రీకు పురాణకథలలోను ఒకేవిధమైన కథలుగలవు. దాని వలన గ్రీకులు హిందూదేశము వచ్చినపుడు హైందవ పురాణగాథలనుండి యీకథలను గ్రహించినట్లు తెలిసికొనవలెను. మన పురాణములలో అశ్వినీదేవతల జననము చదివిన తెలియును. గ్రీకుగాథలలో బ్రూనోను, పిలిరాయను సముద్రదేవతను ప్రేమించెను. తన

భార్య కామెయం దనూయలేకుండుటకై యాదేవతపై "క్రూరోరగ" అను పుమారుడు కలిగెను. భారత సగము మనుష్యరూపము సగము గుఱ్ఱమురూపము కలిగియుండును. మన కథలలోగూడ సంగాజేవిని మనుష్యుడు ప్రేమించునట్లును, వాని తీక్షణను భరింపలేక గంగాదేవి యాడగుఱ్ఱమైనట్లును తరువాత నా మె మనుష్యునివలన "నిసత్య, పుత్ర" లను కవలలను కన్నట్లును ఆశ్వినిపుమారులు ఆయుర్వేదమును ఆ కవలలయందుంచినట్లును కలదు.

క॥ విరటుని పట్టణమందున
వరసహదేవుండు తంత్రిపాలకుడయితా
సురభులకు జేసె నీక్రియ
లరయగ నా చంద్రతారకంబుగ వెలయున్.

"భారతము"

ప్రథమమున ఇంద్రుడు "దధీయాన్నియను" ఋషికి పశువైద్య విద్యనేర్పినట్లును, ఆ ఋషినాశ్రయించి ఇంద్రుని మోసగించి ఆశ్వినిపుమారులు నేర్చుకొన్నట్లును, తరువాత వారే పాండురాజుయొక్క రెండవభార్యయగు మాద్రికి నకులసహదేవులై జన్మించినట్లును భారతములో కలదు.

సీ॥ వంజలనైనను వలనేర్పడగనొక
భంగి జేవగజేసి పాడిగొనగ
బడుగులనైనను బాటించి పరికించి
గోమునమెయి గండ్రగొవ్వు దేర
దెవులుగొంటులనైన దీర్చి సంకటముల
గోపిముందటియట్ల రూపుసేయ
నట్టిలనైనను ననువైన వెఱపున
ముట్టయంటగబట్టి కట్టి విడువ

ఆ॥ వె॥ బిదుక గదుపునేర్పు బెడురువాపగనీరు
మేపుగలుగు నెడల మెలగ వెలవ
మెకమునరయ(ముచ్చు మెలగినగొట్టంగ
నేర్తు బసికి జాల్కగూర్తునేను.

"భారతము"

గేదె 10 లేక 12 మాసములలో ఈనును.

ఇంకను పూర్వజన్మములో వీరు అశ్వములకు పశువులకు సంబంధించిన సకల విషయములను గూర్చియు, ఆవులను గూర్చియు తనుపు తెలియునని నకులసహదేవులు విరాటకొలువులో చెప్పిరి బ్రహ్మవైవర్త పురాణములో వైద్యక సాంస్యమను గ్రంథమును నకులుడును, "వ్యాధిసింధునిర్మథన" అను గ్రంథమును సహదేవుడును రచించినట్లు చెప్పబడెను. కాని ఈ గ్రంథములు ప్రచారములో కనపడుటలేదు. శిథిలమై యుండవచ్చును. "అశ్వచికిత్స" అను గ్రంథము నకులుడు రచించిన వ్రాత ప్రతిగలదని ఉజ్జయిని చంద్రగుప్తకవిగత్తియను వారు ప్రకటించియుండిరి. ఇదేతీరున నలచక్రవర్తికి అశ్వవిద్య పూర్వము తెలిసియున్నట్లు పురాణములలోగలదు. బొంబాయి రాజధానిలోగల కొన్ని పుస్తకభాండాగారములలోను నలునిచే రచింపబడిన కొన్ని వ్రాతగ్రంథములున్నవని బండార్కర్ అను వారు తెలిపియుండిరి. ఈ పురాణవిషయము బాధాగము జేసికొని "సర్కార్" పశువైద్యము పురాణమునకు పూర్వమే హైందవులకు తెలిసియున్నట్లు చెప్పియుండిరి

1. అశ్వవిద్య, 2. పశువిద్య, 3. హస్తివిద్య. ఋషి శాలిహోత్రుడు బ్రహ్మ వలన తాను విద్యలన్నిట్లు సంపాదించినని; పూర్వము గుఱ్ఱములకు రెక్కలున్నట్లును, ఇంద్రుని ప్రార్థనచే శాలిహోత్రుడు రెక్కలను ఛేదించినట్లును మొదలగు విషయములు శాలిహోత్రి శాస్త్రములో వివరింపబడెను. ఇదేవిధముగ పూర్వము ఏనుగులకుకూడ రెక్కలున్నట్లును, దీర్ఘతపు ఋషియాశ్రమములో ఏనుగులు చాల పృష్ఠములను శాశ్వతము చేసి ఆశ్రమవాసులకు భీతికలిగించుటచేత ఆయన శాపమువలన రెక్కలుపోయినట్లును గలదు. రోమపాదుని యాశ్రమమున "పాలకాప్య"యను గొప్పవిద్వాంసుడు గలడు. ఆయన తన పూర్వజన్మము వలన మచ్చికచేయుట వానిరోగములు తదుపర్చుట మొదలగు విషయములు తెలిసికొనెను. ఆయన హస్తి ఆయుర్వేద విద్యనేర్పుచుండెడివాడు.

పశువైద్య ప్రారంభకాలము

చారిత్రకముగ పై విషయముల సూచనలను పురస్కరించుకొని పశువైద్య విషయ ప్రారంభ మెచ్చటయని నిర్ధారణ చేయుట సులభముకాదు. వ్యాధి మానవులయొక్కయు పశువులయొక్కయు ఆయురారోగ్యముల నిర్బంధించుచున్నది. వ్యాధుని ఆరికట్టుటలోనే వీరి జీవితము సగము వ్యర్థమగుచున్నది. కావున మానవులు ప్రపంచములో నొక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు వలసపోవుచుండెడివారు. అట్లు పోవునపుడు వారు జంతుజాలమును, పచ్చికబీడులను విశేషముగా నెక్కడకలవో ఆప్రదేశమునకు బోవుచుండెడివారు. పూర్వపు ఇండోఆర్యనులు మధ్య ఆసియాను వదలి హిందూదేశము నకు వలసవచ్చినపుడు వారి మేకలు గొఱ్ఱెలు పశువులను కూడ తీసికొని వచ్చియుండిరి. వాటికి తెలిసియుండిన ప్రథమ చికిత్సా విజ్ఞానముతో ఆర్యావర్తమున ప్రవేశించిరి. వీరు వేదములనుండి ప్రథమ విజ్ఞానము సంపాదించియుండిరి.

ఋగ్వేద, యజుర్వేదములలో వారికి వారి జాతువులకు అనగా ఎద్దులు, మేకలు, గొఱ్ఱెలు, గుఱ్ఱములు పశువుల ఆరోగ్యము కొపాడుకొనుటకు సంబంధించిన ప్రార్థనలు తదితరశ్లోకములుగలవు. కాని పూర్వులు పూర్తిగా దేవతలమీద భారమువేసి చికిత్స చేయక యుండెడివారు. పూర్వులు రోగములు పిశాచములవలనను, రాక్షసుల వలనను కలుగునని నమ్మెడివారు. సీసము, నూనెంటురాయి, రక్షరేపలు, తాయిత్తులు, రోగముల నివారణనిమిత్తమును, తగులకుండుటకును ఉపయోగించెడివారు. ఈ రోజులలోకూడ పాడిపశువులకు దృష్టిదోషమును తొలగించుటకు ప్రార్థనలు చేయుచుందురు. ఆథర్వణవేద కాలములో పశుచికిత్సకును, మనుష్యులకును, రోగనివారణమునకు మూలికలు, ఆకులు ఉపయోగించుచుండినట్లు నిదర్శనములుగలవు.

ఒక్కొక్క రోగముకొక్కొక్క మూలికగలదు. ఆదేవిధముగ పెక్కురోగములకు పెక్కుమూలికలున్నట్లు గ్రంథములవలన తెలియుచున్నది. సోమ, వస్తా, మంజాం, అరుంధతి, త్రియంబక, వక్న, విషిష్ట, భేషజ, జంగిడ, మొదలగు నోషధులు అనేక విధములగు వ్యాధుల కుపయోగ పడినవని ఆథర్వణ, యజుర్వేదములలో నున్నట్లు తెలియు చున్నది. నిమి సగము రోగముల కుగుర్చును. ఈ కాలములో సాధారణ ఉపయోగ ములో నున్న ఓషధులెవ్వి యనగా "గాడిదగడప, వజ్రవల్లి, నేలవేము, బోడతరము, తిప్పతీగె, చిత్రమూలము తెలికపిండి" మొదలగునవి. వీనిని మన పశువుల కాపరులు అవసరముకొలది ఉపయోగించుచుందురు. ఆవ్రులు గొడ్డుబోతులగుట, ఆకస్మికముగ పట్టిపోవుట, నెత్తుగ పాలిచ్చుట, పొట్టలు నేలాడుట, మొదలగు దుర్గుణములు పై సంబంధమని నమ్మెడివారు.

ఆథర్వణవేదములో క్రిమిరోగములగూర్చి విస్తారముగాగలదు. కిండ్లు, ముక్కు పండ్లు, ప్రేగులు వీనిలో క్రిములుచేరి వింతవింత రోగములు కలిగించును. ఇవన్నియు జంతువులకు సాధారణముగ సోపవ్యాధులు. కటుకక్ష, విశ్వగూప, సరంగ మార్జుక, తుషాచి, మొదలగు క్రిములు మూత్రితిత్తులలోనుండును. వీటిని నివారించుటవపరము లేని యెడల రోగములను కలిగించును. ఇవిగాక దోమలు, దోఁగలు, గోమారులు, మసకఆను ఈగలు పశువులకుకుట్టి అనేక విధముల బాధపెట్టును. ఇట్టివిలేకుండ మాడలశాలలందు పాగబెట్టి చుండెడివారు. పశువులకు బెణుకులు, గాయములు తగిలినపుడు వాని నివారణోపాయములుగూడ పూర్వగ్రంథములు తెలుపుచున్నవి.

పశువైద్యుల పలుకుబడి

పరాశర సంహితప్రకారము పశువైద్యులకు పూర్వకాలములో మంచి గౌరవము పలుకుబడి యుండెడిది. శాస్త్రజ్ఞానము తగినంత అనుభవము లేక వైద్యము చేయువారిని వండించెడివారు. సంపూర్ణ బాధ్యతవహించి పశువైద్యుడు చికిత్సచేయుచుండెడల శిక్షకు పాత్రుడగునని మనుధర్మశాస్త్రము తెలుపుచున్నది. ఎవరైనను పశువు యొక్క

తుక్క 2 నెలలకు, పిల్లి 60 దినములకు ప్రసవించును.

అవయవములకు గాయములు కలుగజేసినను, పెత్తురు చిమ్మునట్లు గాయపరచినను వాని పుదుర్చుటకగు వ్యయమంతయును హానికలిగించినవాడే భరించవలసి యుండునట్లు మనుధర్మ శాస్త్రము తెలుపుచున్నది. ఎవరైన నొక ఆవును సంపినయెడల దానిరక్తము పరీక్షచేసి దానికి రోగమున్నది లేనిది తెలిసికొనెడివారు. అట్టి గోవునకు చేయువలసిన కర్మవిధానము వేరుగానుండెడిది. చనిపోయిన జంతువుయొక్క రక్తమును రాతినిగాదపోసి ఆ రక్తమును కుక్కలు కాకులు త్రాగినయెడల నాకోగ్యవంతమైనదనియు, త్రాగినయెడల నా రక్తము చెడ్డదనియు నిరూపణచేసెడివారు. పశువులకొపరి యాధీనమునందుంచబడిన పశువులను జాగ్రత్తపెట్టవలసిన భాధ్యత పశువులకొపరిది. దానిలో నేదైన పారిపోయినను, ఇతరులు దొంగిలించినను, దానియొట్టు భర్తయేయిట పశువుల కొపరినిధిగానుండెడిది. ఒకవేళ ఆవుగాని దూడగాని గేదెగాని వాని కొవుదలలోనున్న యే పశువుగాని చచ్చిపోయిన యెడల దానితొలాపు చెవులు తోక చర్మము తీసికొనివచ్చి యజమానికి చూపి చవలసి యుండెడిది. ఇదిగాక సాధారణముగ పశువులతువ్వు సామాన్యరోగముల తగ్గుచ్చుకొనుటకు తగిన ఓషధులను పశువులకొపరి తెలిసికొని యుండవలెను. ఈవిధముగ పశువులనుగూర్చి జాగ్రత్త తీసికొనబడినట్లు మనువు, పరాశరుడు, ముఖ్యోపాధ్యాయ్యుడు మొదలగు వారివలన తెలియుచున్నది.

శరీరావయవములస్వరూపము

యజ్ఞయాగాదులందును బలులందును పశువులను ఆర్పించెదరు. ఆవయవ స్వరూపము నిపుణతతో మంచినాడిగల ఆయుధముతో విడదీయుటలో ఇప్పటి వైద్యులకున్న కౌశలము పూర్వపువారికిలేదు. వారు మోటుగాచేసెడివారు. కొని యజ్ఞయాగాదుల కుపయోగించు పశువును నోరు ముక్కు చెవిమూసి ఊపిరాడకుండచేసి చంపెడివారు. పూర్వము మహాఋషులు దర్భనుమంత్రించి పశువుమీద వేసినతోడనే ఆది ఆసువును పదలెడిది. పూర్వపు వ్రాతలలో పశువులవిషయమున శరీరములో నేభాగ మెచ్చట యున్నది, దాని యాకారము హిందువులకు పూర్తిగా తెలిసినటుల కన్పట్టుచున్నది. ఆర్చకులు బలులు చేయించెడివారు. వారు కోయుటయందు నిపుణతకలవారినే ఏర్పర చెడివారు. తొలి ఎట్లు జరుపవలెనో, శరీరవయవముల నెట్లు విడదీయవలెనో ఆధర్వణవేద, ఆత్రేయబ్రాహ్మణ, యజుర్వేద, తైత్తిరీయ, శతపథబ్రాహ్మణ, వాజసనేయ సంహిత, మైత్రేయసంహిత, మొదలగువానియందు వ్రాయబడినది. పశువులొక్క ప్రతి అవయవము, దానివర్ణన, ఆభాగమే దేవతకు ప్రీతియో, దేని కర్పించవలెనో వ్రాయబడినది. భావ్యదృష్టివలనే చాలాభాగములు గోచరించుచుండును. నోరు, తల, కన్నులు, చెవులు, కాళ్లు ఇవిగాక శ్వాసనాళము, ఊపిరితిత్తులు, పెద్దపేడు, మిశ్రమనాడులు, కొర్జము, పైత్యపుతిత్తి, ప్లీహము, వంగియున్న ఎముకలు, రక్తప్రసరణమార్గములు, గొంతుమార్గము మొదలగునవి యెచ్చట యెట్లుండవలసినసంగతులు విపులముగా వర్ణింపబడి సంఖ్యారూపముతో చెప్పబడెను.

పశువు నాడి నిమిషమునకు 50 నుండి 60 వరకు కొట్టుకొనును.

పశువైద్య ఆధారములు

వ్యక్తిగతముగా వేదకాలమునుండియు రాజులు పశువైద్య విజ్ఞానమును మన దేశములో వెలయజల్లుటకు శాఖలుపెట్టి విద్యార్థులను తయారుచేసి పనువైద్యులను, ఉద్యోగులను ఏర్పాటుచేసినట్లు సంస్కృత గ్రంథములు తెలుపుచున్నవి. రాజులకు చతురంగబలములు అత్యవసరము. అందు అశ్వదళము, హస్తిదళము రెండును రాజునకు భుజములవంటివి. ఇవిగాక జంతుపులశాఖమని ఒకశాఖలోనొకటియుండెను. వైద్యవిద్యాశాలలలో జంతుశాస్త్రము ముఖ్యభాగముగ నున్నట్లును, ఆత్రేయులవద్ద పశువైద్యవిద్యార్థులు నేర్చుకొనినట్లును చరక సంహిత తెలియజేయుచున్నది.

చంద్రగుప్తమౌర్యునికాలములో (322-298) కౌటిల్యునిచే రచింపబడిన అర్థశాస్త్రమునందు పరిపాలనలోగల వివిధశాఖలలో జంతువుల పెంపకపుశాఖయు ప్రాముఖ్యమొయబడెను. అశోకచక్రవర్తి మనుష్యులకును జంతువులకును తన రాజ్యమంతటను పశుచికిత్సాశాలలు స్థాపించెను. ఇతడు బి. సి 273-233 కాలమువాడు. 161 బి. సి లో సింహళమునందు దుత్తగామిని అనువాడు సైన్యములో సైనికులకొరకును, ఏనుగులకొఱకును, అశ్వములకొరకును వైద్యుల నియమించినట్లు తెలియుచున్నది. కనిష్కునికాలములో (120-160 ఎ. డి) పశువైద్యశాఖలో మంచి అభివృద్ధిలోనున్నది. 9 వ శతాబ్దములో శుక్రనీతియందు రాష్ట్రములో వివిధములైన పెంపుడుజంతువులకు సంబంధించిన వివిధతరగతుల అధికారుల నియమించినట్లు తెలియుచున్నది. 13 వ శతాబ్దములో హంసదేవుడు (జైనమతస్థుడు) మృగపక్షిశాస్త్రమను గ్రంథమును గొప్పగ్రంథకర్తయగు నీలకంఠుని యజ్ఞానుసారముగా ప్రకటించెను. 8 వ శతాబ్దములో సింధురాష్ట్రమును ఆర్యులు జయించినపుడు హిందూవైద్యవిజ్ఞానమును హిందూదేశమంతటను యితరదేశములకుకూడ వ్యాపింపజేసిరి. ఆవులు, ఎద్దులు, పక్కలాలు, కోళ్ళు, మేకలు, గుఱ్ఱములు, ఏనుగుల లక్షణములనుగూర్చి బృహత్సంహితలో అనేక అధ్యాయములుగలవు. అగ్ని పురాణములోగూడ గలవు. జంతువులయొక్క గుణములు వానిని జాగరూకతతో పెంచువిధానము, రోగములకుచుర్చీతి, మొదలగు విషయములగూర్చి ఎంగదేశమున ప్రప్రథమమున ప్రారంభించినట్లు తెలియుచున్నది.

పశువులకు మందులు

ఏదేశములో గోవునకు పవిత్రమైనదిగను, ఆరాధ్యముగను ఆగ్రస్థానము ఈయబడినదో ఆహిందూదేశములో పశువుల వైద్యవిషయమై చాలతిక్కపగా కన్పట్టుచున్నది. కాని గోరక్షణ, గోశాలలుయిందు విధముగా చికిత్సావిధానములనుగూర్చి పైనుదహరించిన గ్రంథములలోను, ఆయుర్వేదమందు పెక్కుచోట్లను విపులముగా చెప్పబడినది. పాండవులలో సహదేవుడు గోశిక్షనుగూర్చి పుట్టుకతోనే నేర్చినట్లు నకులసహదేవులు అశ్వినీమహారులనియు దానిపలన వీరికొవిద్య యుండినట్లునగలదు.

గుట్టమీనాడి నిమిషమునకు 56 నుంచి 40 వరకు కొట్టుకొనును.



శ్రీ గుంటుపల్లి సూర్యనారాయణగారి 'సర్దాఎడ్లప్రభ' పెదగొట్టిపాడు.



శ్రీ కాకర్ల కాకుస్వామిగారి ఎడ్లజత — పెదముత్తేవి (కృష్ణా జిల్లా)



శ్రీ బెల్లం రాఘవయ్యగారి ఎద్దులజత, కేశవర్పాడు– గుం. జి.



శ్రీ రావెళ్ల వెంకట్రామయ్య చౌదరిగారి బెంగుళూరు పశు ప్రదర్శనములో రు 116 తీసికొన్న ఎడ్లజత, జుజ్జవరం - కృ. జి.

శ్రీ వంకమామిడి వెంకటసుబ్బారావుగారి ఎడ్లజత, వరహాపురం – గుం. జి.

కాని సహదేవుడు రచించిన గ్రంథమున్నట్లు కనపడుటలేదు. అగ్నిపురాణములోను, పరాశర, అత్రి, సంహితలలోను, గృహ్యసూత్రములలోను, మత్స్యపురాణములోను, వృషోత్సర్గలోను గోవులకు సంబంధించిన విషయములు పెక్కుచోట్ల చెప్పబడెను. చరకుడు ఆదర్శముగా నొకగోవును వైద్యశాల ఆవరణయందుంచవలెనియు దాని దూడలన్నియు బ్రతికియుండవలెననియు, దూడలు చిన్నతనమునందే చనిపోయిన తల్లి గోవు ఆనారోగ్యముగలదని భావింపబడుననియు చెప్పియుండెను.

ఆస్బర్గు తనకాలములో ఎడ్లకు బుడ్డలు శుభప్రదినములలో కొట్టగూడదని శాసించెను. మంచి యాబోతులను పెంచుటకు సరుపాయములను కల్పించి ప్రజలను ప్రోత్సహించెను. పైవిషయమున్నుగురించి కాత్యాయనశ్రాంత సూత్రములు, కౌటిల్య వాక్యములుగూడ తెలియజేయుచున్నవి. పశువైద్య విషయములకు సంబంధించిన ముఖ్య విషయములు, పశుపాలకులకు పశువుల కాపరులకు తెలిసియుండుట ఒకవిధముగా నుండెడివి. అట్లే కర్ణాకర్ణి వీని వంశపరంపరగ పశువులకాపరులు తెలిసికొనెడివారు.

వ్యాధులునివారణ:—శాలూత్తరము, చరకసంహిత మున్నగు గ్రంథములలో సాధారణముగ పశువులు, అశ్వములు, గజములు, ఎన్యాధులకు లోనగునో వానికి చేయ వలసిన విధానము వివరింపబడినట్లు ఇదివరకు వ్రాయబడినది. శరీరమునకును ఇతర అవయవ ములకును కన్ను, మూత్ర, చెవులు, కడుపునకు వివిధమగు రోగములుసోకును. వీనిలో జ్వరము, దొమ్మ, వాపులు, సంధివాతము, పెందలగు పేరులుగలవు. వాని కన్నిటికి తగు చికిత్స ఆయుర్వేదములో వివరింపబడెను. సాధారణముగ మనుష్యుల కుపయోగింపబడు నౌషధములు జంతువులకుగూడ నుపయోగింపును. ఈదిగువ పదార్థములు పశువైద్యమున కుపయోగింపును. కరక, తాడి, ఉసిరిక, ఆమ్ల, గుగ్గిలము, వేప, ఆవాలు, ఆవనూనె, సైంధవలవణము, చిరియాలు, పిప్పల్లి, తమలపాకులు, మొదలగునవి ఆవుసరమ్మునుబట్టి వాడుచుండెడివారు. వీనికిగోడు ఆవుమూత్రము, పాలు, నెయ్యి, తేనె ఉపయోగించెడి వారు. శస్త్రచికిత్సకూడ చేయబడినట్లు గలదు. రక్షలువేయుట, కొన్ని అవయవములను కోసివేయుట, తిరిగి కట్టుట మున్నగు విషయములు సుశ్రుతములో తెలుపబడెను.

ముగింపు

పైవిషయములు పూర్వము భిరతఖండమునందు పశువైద్య మెట్టిప్రాముఖ్యత నియబడినదో నిరూపణ చేయబడినది. ఆగ్రంథములు చరిత్రకొరకుగాని వైద్యవిషయములు విధానము గ్రహించుటకుగాని నవీన పశువైద్యులు ఆశ్వేషించిన బాగుండును. విద్య స్వీకరించుటలో నది యేగ్రంథములో ఏభాషలో ఎప్పుడు వ్రాయబడినను అవశ్యత గ్రహింపబడవలెను.

పశుజాతులు - వాని స్థానము

హిందూదేశములోగల పశుజాతులెచ్చటనుండి తీసికొని రాబడినవో, ఎజాతులు పూర్వమెచ్చట నభివృద్ధిగానుండెడివో తెలిసికొనుట చాల చిత్రముగానుం

మేకవాడి నిమిషమునకు 60 నుంచి 70 వరకు కొట్టుకొనును.

డును. గాని క్రీ.పూ. 3000 సంవత్సరములనుండియు, ఆవు, గేదె, గాడిద, గొఱ్ఱె, మేక, పంది, ఒంటె, పిల్లి, కుక్క, గుఱ్ఱము మొదలగు జంతువుల నిండ్లలోనే పెంచుట వాడుక గలదు. ఇవి యన్నియు పెంపుకు జంతువులు. ఏరోపా, ఉత్తరఆసియాలలోగల ఆవులకును ఎడ్లకును మూపురములులేవు. హిందూదేశములో పెంచబడు ఆవులకు, ఎద్దులకు, ఆబోతులకు మూపురములుగలవు. సింధునది లోయప్రదేశములలో రెండు జాతులుగలవు. 1. పొడుగుకొమ్ములు ఎక్కువ మూపురములుగలవి 2. పొట్టి కొమ్ములు చిన్న మూపురములుగలవి. సాధారణముగా సింధు, ఉత్తరఘూర్జరము, రాజపుత్రస్థానము నందు బూడిద తెలుపురంగుగల ఆవులు విశేషముగాగలవు. చిన్నమూపురము, చిన్నఆకారముగలవి మధ్యరాష్ట్రములలో గలవు. ఆర్యులు హిందూదేశమునకు రాకవూర్వమే పైనుదహరించిన జాతిపశువులు వృద్ధిగాగలవు. సింధునది తపసదియగు గోముల్ ప్రాంతమందును శ్రీకృష్ణుడు తిరిగిన ప్రదేశములగు మధురానగరప్రాంతములు, బృందావనములందును, సింధునదీపరిసరప్రాంతములందును, ఎక్కువ పాలిచ్చునటువంటివి, బలముగలవి, అందముగలవినగు ఆవులు, ఆబోతులు, ఎద్దులు విశేషముగా పెంచబడుచుండెడివని హుయాన్‌త్సాంగు వ్రాతలవలన తెలియుచున్నది. మొహంజోదారో సింధుశాఖా ప్రాంత తీరప్రదేశములందు మరియొకజాతి ఎద్దులు గోవులు గలవని వ్రాసియుండెను.

ఆహారము:— అగ్నిపురాణములోనుంచి వృషభములను తగురుచేయుటకు మాష, నువ్వు, గోధుమ, సెయ్యి, వెన్న, ఉప్పు వీనితో మిశ్రమమైన పదార్థము మామూలు ఆహారముకాక వేరుగాపెట్టవలెను. పరాశర్యుని ఆస్థాన- వృషభములకు ఈ దినవిధమును ఆహారము పెట్టెడినాగు. ½ భార పచ్చిక 1½ భార పట్టిగడ్డి, 1 తులం తెలికపిండి, 10 ఆధకాలచిట్టు, 5 పలముల ఉప్పు, తులం పండ్లతోక్కలు, 1 ద్రోణము బార్లీ, ½ ఆధకపెరుగు 1 ద్రోణంపాలు ½ ఆధకసారాయి 1 ప్రస్థసెయ్యి, 1పలముఅల్లం విశిఆశ్చర్యముగా ఎనుగులకు బియ్యముగాని ధాన్యముగాని గడ్డిలోచుట్టి పెట్టవలెను. 5 సేర్ల పంచదార 2 సేర్ల సెయ్యి ఆర్ద్రమణుగు బియ్యం మిఠాయిలు కలిపిపెట్టవలెను. ఇవిగాక అడవులలోని ఆకులు దుంపలు పెట్టవలెనని వ్రాయబడెను. సాధారణముగా పశువులకు గడ్డి, ఊలవలు, నీరు, చిట్టు, చమురుగింజలపిండి ముఖ్యమైన ఆహారము.

శాలలు:— కృషిసంగ్రహమను గ్రంథముప్రకారము పశువులపాక 5రు మూరల చతురస్రముగలిగి యుండవలెను. దూడలశాలలు పడమరవైపున నుండవలెను. పశుశాలలో విష్ణుక్రాంతులు పెరగుండుటకు దేవదారు, వక్క, పండ్లతోక్కలపొడి, గుగ్గిలము, ఇంగువ, ఆవాలు కలిపిన పొడుము కలిపి పొగవేయుటవలన చాల ఆరోగ్యకరములుగును. ఆవు లున్న శాలలో మేకలనుంచరాదు. గుఱ్ఱపుశాలగుఱ్ఱమునకు రెండురెట్లుండవలెను. నాలుగుద్వారములు మధ్య ఖాళీసలముండవలెను. గుఱ్ఱములు దొర్లుటకు తగిన ఖాళీ యుండవలెను. ఏనుగులకు వానియెత్తునుబట్టి రెట్టింపు సలముండవలెను. ఆనగా ఏనుగు నడుముపైనుంచి యొక్కతొడ్డున్నూ రానిచ్చి రెండువైపుల సేల తగులునట్లు చేసి దానికి రెండురెట్లుండవలెను.

ఈజంతువుల యభివృద్ధికొరకు వాని యారోగ్యము కాపాడుకొనుటకొరకు వానికి తగిన సౌకర్యములు సమకూర్చుటకు చంద్రగుప్తుడొక యధికారశాఖను నియమించెను. వ్యవసాయమున నుపయోగింపబడు ఎద్దులు దున్నలు గుఱ్ఱములు మొదలగువానితో ఎంతకాలము పనిచేయింపవలసినది, ఎంత విశ్రాంతి ఈయవలసినది మొదలగు విషయములగూర్చిన పదతులు చట్టముగలదు. పైవిషయములగూర్చి ఆత్రిసంహితలో వివరింపబడెను.

రోగవిజ్ఞానసూత్రములు

యఇమేకులీనాః పర్యవదాతశ్రుతాః పందృష్టకర్మాణో
దక్షాః శుచయో జితహస్తా జితాత్మానః సప్రకరణవన్తః
సర్వేన్ద్రియోపపన్నాః ప్రకృతిజ్ఞాః ప్రతిపత్తిజ్ఞాస్తే ప్రాణా
నాభిసరా హన్తారో రోగాణాం॥

మంచికులమునందుపుట్టి, స్వచ్ఛమగు శాస్త్రజ్ఞానము, అన్ని కర్మలయందు అనుభవజ్ఞానము, సమర్థత, శుచిత్వము, హస్తవాసి, ఇంద్రియ నిగ్రహము గలవారు, అన్నిపరికరములను సంపాదించినవారు, అన్ని ఇంద్రియములతో నున్నవారు, ప్రకృతులు నెరింగినవారు, వెంటనే ప్రతిక్రియ చేయగలవారు రోగములను నశింపజేసి ప్రాణముల నిచ్చువారుగనుందురు.

అతోవిపరీతో రోగాణామభిసరా హన్తారః ప్రాణానాం
భిషక్ఛద్మప్రతిచ్ఛన్నాఃకణ్టకభూతాలోకస్యప్రతిరూపకత్యక్త
ధర్మాణోరాజ్ఞాం ప్రమాదాచ్చరన్తి రాష్ట్రాణి తేషామిదం
విశేష విజ్ఞానంభవతి॥

పైన చెప్పబడిన లక్షణములకు విపరీతములగు లక్షణములు కలవారు రోగములను వృద్ధిచేయుదు ప్రాణములను హరింపజేయుదురు. అట్టివారు లోకమును వంచించుటకు వైద్యవేషమును ధరించి రాక్షసభూతులై ద్రోహమును కలిగించుచు ధర్మమును విడచి రాజులయొక్క అజాగ్రత్తవలన దేశములందు తిరుగుచుందురు.

భిషక్ఛద్మ ప్రవిశ్యైవం వ్యాధితాం స్తర్కయన్తితే
వీతం సమివ సంశ్రిత్య వనే శాకున్తికో ద్విజాన్॥

పిట్టలను పట్టువాడు ఆడవియందు వలవేసి పిట్టలకొరకట్లు నిరీక్షించుచుండునో అటులనే వైద్యవేషమును ధరించినవాడు రోగులనిమిత్తము మట్లుండును.

గుట్టము నిమిషమునకు 10 నుంచి 13 సార్లు శ్వాసవిడచును.

శ్రుతదృష్టక్రియా కాలమాత్రాజ్ఞాన బహిష్కృతాః
వర్జనీయాహి తే మృత్యోశ్చర స్యానుచరా భువి॥

శాస్త్రము, కర్మదర్శనము, చికిత్స, కాలము, పరిమాణము, వీని సంబంధపుజ్ఞానము లేనివారు మృత్యువునకు అనుచరులై లోకమున తిరుగుదురు. కాబట్టి వీరిని విడిచిపెట్టవలయును.

వృత్తిహేతోర్భిష జ్ఞానపూర్ణాన్ మూర్ఖవిశారదాన్
వర్జయేదాతురో విద్వాన్ సర్వాస్తే హీతమారుతాః॥

జ్ఞానమిమిత్తము వైద్యవేషముతోకూడిన వారును, మిక్కిలి మూర్ఖులునగు వైద్యులు వాయుభక్షణమును చేసిన సర్పములతో సమానముగనుందురుగాన ఆటివారిని తూడ విడిచిపెట్టవలెను.

పాణిచారాద్యథా చక్షుర్జ్ఞానాద్భీత భీతవత్
నేర్మారుతవశేవాజ్ఞో భిషక్చరతి కర్మసు॥

అంధుడు తెలిసికొనక హోవుటవలన చేతులతో తడుముచు భయపడుచు ఏరీతిగా తిరుగుచుండునో, వాని గాలిచే కొట్టబడినవుడు ఏరీతిగా సంచరించునో ఆరీతిగనే తెలియని వైద్యుడుకూడ సంచరించుచుండును.

యదృచ్ఛయా సమాపన్న ముత్తార్య నియతాయుషమ్
భిషజ్మానీ నిహన్త్యా శు శతాన్య నియతాయుషామ్॥

నిర్ణీతమైన ఆయువుగల ఒకరోగిని దైవవశమున జీవింపజేసి వైద్యుడనని తలంచుచు నియతములేని ఆయువుగల వందలకొలది జీవములను జంపుచున్నాడు.

"శరకసంహిత"

మైత్రీ కారుణ్య మార్తేషు శక్తే ప్రీతిరుపేక్షణమ్
ప్రకృతిస్థేషు భూతేషు వైద్య వృత్తిశ్చతుర్విధా॥

సమస్త భూతములయందు మైత్రి కలిగియుండుట, బాధపడుచున్నవారియందు కరుణగలిగియుండుట, శక్తమైన వ్యాధిని చికిత్సించుటకు ప్రయత్నించుట, మరణము పొందుటకు సిద్ధముగనున్నవారిని చికిత్సచేయక నుపేక్షించుట అని వైద్యవృత్తి నాలుగు విధములుగ నుండును.

తస్మాచ్ఛాస్త్రేర్థ విజ్ఞానే ప్రవృత్తే కర్మదర్శనే
భిషక్ చతుష్టయే యుక్తః ప్రాణాభినర ఉచ్యతే॥

---

*ఏక నిమిషమునకు 25 నుంచి 30 సార్లు శ్వాసవిడచును.

శాస్త్రము సభ్యసించుట, అర్థము తెలిసికొనుట, లక్షణములను తెలిసికొనుట, కర్మలనుచూచుట స్వయముగ నాచరించుట ఈనాలుగింటితో కూడిన వైద్యుడు ప్రాణ భాస్కరుడని (పోవుచున్న ప్రాణములను నిలుపునని) చెప్పబడును.

వ్యాధే స్తత్త్వ పరిజ్ఞానం వేదనాయాశ్చ నిగ్రహః
ఏతద్ద్వైద్యస్య వైద్యత్వం న వైద్యః ప్రభురాయుషః॥

వ్యాధియొక్క తత్త్వమును సంపూర్ణముగా తెలిసికొనుటయు, రోగియొక్క బాధను నశింపజేయుటయు, ఆయువియ్యే, వైద్యునియొక్క వైద్యతత్త్వమై యున్నది. కాని ఆయువునకు వైద్యుడు ప్రభువుగాడు.

భిషగాదౌ పరీక్షేత తరుణ స్యాయుషః ప్రయత్నతః
తతోఽయుషి విస్తీర్ణే చికిత్సాం సఫలాభవేత్॥

వైద్యుడు ముందుగ రోగియొక్క ఆయువును ఆతిప్రయత్నముతో పరీక్షించవలెను. ఆయుస్సుదీర్ఘముగా నున్నచో చేయు చికిత్స ఫలించును.

సర్వో ద్రవ్యమపేక్షతే రోగిప్రభృతయోగా యతః
వినావిత్తం న భైషజ్యం చికిత్సాంగం తతోధనమ్॥

రోగి మొదలుకొని ఎల్లరకు ధనమయొక్క ఆవశ్యకముగలదు. ధనముపెట్టి కొన నిదే ఔషధము దొరకదు. అందువలన ధనముకూడ చికిత్సాంగ మగుచున్నది.

జాతమాత్రః చికిత్స్యస్యాత్ పేక్షోల్పతయాగదః
వహ్నిశత్రువిషైస్తుల్య స్స్వల్పో పి వికరోత్యసౌ॥

వ్యాధిపుట్టిన వెంటనే చికిత్స చేయవలెను. వ్యాధి అతిస్వల్పముగా నున్నదని అశ్రద్ధచేయరాదు. స్వల్పముగా నున్నప్పటికి అగ్ని, శత్రు, విషములతో సమానమైన దగుటచేత వికృతిని కలుగజేయును. కనుక వ్యాధి పుట్టినవెంటనే చికిత్స చేయవలెను.

రోగమాదా పరీక్షేత తతోనంతరమౌషధం
తతః కర్మ భిషక్ పశ్చాత్ జ్ఞానపూర్వం సమాచరేత్॥

వైద్యుడు ముందుగా రోగిని పరీక్షింపవలయును. ఆటు తరువాత నా రోగము నకు తగిన ఔషధమును విచారింపవలయును. ఇట్లు విచారించిన తరువాత మంచిరోగ జ్ఞానముగలవాడై ఏయే రోగములకెట్టి చికిత్సాపద్ధతుల నవలంబి చవలెనో, ఎట్టి ఔష ధము నియవలెనో బాగుగా విచారించి చికిత్స చేయవలెను.

పెద్దరోగము 2 నుంచి 8, 12, 30 దినముల వరకుయుండును.

యస్తురోగవిజ్ఞాయ కర్మణ్యా రభతే భిషక్
అప్యౌషధ విధానజ్ఞ స్తస్యసిద్ధిర్య దృచ్ఛయా॥

ఎవడు రోగముయొక్క నిదానము తెలియక చికిత్స ప్రారంభించునో, ఔషధోప యోగవిధానము తెలిసినవాడైనప్పటికి సతనికి చికిత్సయందు ఆయితే అగుటయో, లేనిచో లేకపోవుటయో కలుగును.

భేషజం కేవలం కర్తుం యో జనాతి న చామయం
వైద్యకర్మ న చేత్కు ర్యాద్వధమర్హతి గాజభక్॥

మరియు ఎవడు ఔషధమును చేయుట మాత్రమే తెలిసికొని, వ్యాధిని తెలిసి కొనక వైద్యముచేయునో ఆట్టివాడు రాజుచే వధింపబడుట కర్హుడగును.

యస్తుకేవల రోగజ్ఞో భేషజేష్వ విచక్షణః
తంవైద్యం ప్రాప్య రోగాస్యాద్యధా నేర్మావికం వినా॥

ఎవడు కేవలము రోగమునే తెలిసికొని కర్మలయందు నేర్పరిగాడో ఆట్టివైద్యుడు రోగివద్దకుపోయిన (భయముగలవాడు యుద్ధమునకుపోయి కంగారు పొందునటులనే) కంగారుపడును.

యస్తు రోగ విశేషజ్ఞ స్వర్వ భైషజ్య కోవిదః
దేశకాలవిభాగజ్ఞ స్తస్య సిద్ధిర్న సంశయః॥

ఎవడు రోగములయొక్క విశేషజ్ఞానముగలవాడో, సమస్తమైన ఔషధోప యోగములు తెలిసినవాడో, దేశముయొక్కయు, కాలముయొక్కయు, విభాగముల తెలిసినవాడో ఆట్టివాడు చేయు చికిత్స సంపూర్తిగా సిద్ధించును.

ఆదావం తేరుజాం జ్ఞానేప్రయతేత చికిత్సకః
భేషజనాం విధానేతతః కుర్యాచ్చికిత్సితమ్॥

వైద్యుడు రోగములను మొదటినుండి చివరవరకు తెలిసికొనుటకు ప్రయత్నించ వలెను. అటుతరువాత ఔషధోపయోగ విధానమును తెలిసికొని చికిత్సచేయవలెను. రోగముయొక్క పేరు తెలిసికొనవలెనని పెద్దలకాల మూరుకొనరాదు.

యేన కుర్వంత్స సాధ్యానాం చికిత్సాం తే భిషగ్వరాః
అతోవైద్యైః శ్రమః కార్యః సాధ్యాసాధ్యపరీక్షణే॥

దొమ్మరోగము 12 గంటలనుంచి 2, 3 దినముల వరకుండును.

అసాధ్యములైన వ్యాధులకు ఏవైద్యులు చికిత్సచేయగలో వారే వైద్యశ్రేష్ఠులు. అందువలన వైద్యులు వ్యాధులయొక్క సాధ్యాసాధ్యత్వములను అతికష్టముగ పరిశ్రమ చేసి తెలిసికొనవలెను.

శీతేశీతప్రతీకారముష్ణే తూష్ణనివారణం
కృత్వాకుర్యాత్క్రియాం ప్రాప్తాం క్రియాకాలం న హాపయేత్॥

వ్యాధిశీతప్రధానమైనపుడు శీతమునకు చికిత్సయు, ఉష్ణప్రధానమైనపుడు ఉష్ణ నివారక చికిత్సయును చేయవలెనుగాని చికిత్సాకాలమును వ్యర్థము చేయకూడదు.

అప్రాప్తేవాక్రియాకాలే ప్రాప్తే వాన క్రియాకృతా
క్రియాహీనాతిరిక్తా చ సాధ్యాప్యసి న సిధ్యతి॥

చికిత్సించవలసిన కాలముగానప్పుడు చికిత్సచేసినను, సరియగు చికిత్సజేయవలసిన సమయమున చికిత్సచేయకపోయినను, మోచ్చుగా చికిత్సచేయవలసినపుడు తక్కువగా చికిత్సచేసినను, తక్కువ చికిత్సచేసినపుడు మోచ్చుగాజేసినను కూడ వ్యాధిసాధ్యమైనప్పటికి సిద్ధించజాలదు.

క్రియాయాస్తుగుణావే ఛే క్రియామన్యాం ప్రయోజయేత్
పూర్వస్యాం శాంతవేగాయాం న క్రియాస కరోహితః॥

చేసిన చికిత్సవలన ఫలములేకపోయినయెడల మరొకక్రియను మొదటిచికిత్సయొక్క శక్తిత్గిన తరువాత నుపయోగి చవలెను గాని రెండు చికిత్సలను కలిసి చేయరాదు.

న చైకొంతేన నిర్దిష్టే శాస్త్రే నివిశతే బుధః
స్వయమవ్యత్ర భిమజా తర్కనీయం చికిత్సితా॥

పండితుడైన వైద్యుడు కేవలము శాస్త్రమునందు జెప్పబడిన విధానమునే నమ్మి యుండడు. స్వయముగా వైద్యశాస్త్రమును సంపూర్ణముగా నాలోచించవలయును.

"భావప్రకాశిక"

పశువైద్యులు

పూర్వకాలమున ఆవు ఆలమలు తినుచు విహారములై సంచరించువారు గోసాయిలు. గోసాయిలు సాధారణముగా తమ సహజవృత్తులతో జీవించుచు వైద్యము చేయుట ఒక గౌరవముగ నెంచుచుండెడివారు. వారికి వైద్యశాస్త్రాభ్యాసము ప్రధానవృత్తి కాక పోవుటచేత దానియందు వారికి ఆభిరుచి తగ్గుతరములనుండి తగ్గుచూ వచ్చినది.

గురకరోగము 12 నుంచి 24 గంటలవరకుండును.

తెలిసి తెలియని పశువైద్యులనేకులున్నారుగాని వ్యాధినిర్ణయము తెలియక పశువులను చంపుదురు. వీరు మోటువైద్య మెపుక్కువగా చేయుదురు. మన దేశములో నచ్చటచ్చట మిక్కిలి తెలివిగల అనుభవముగల పశువైద్యులున్నారుగాని వారు తదితరులకు మార్గము చెప్పరు. ఏపశువునకైన వ్యాధి సంభవించినప్పుడు తాము స్వయముగ నెవరికి తెలియకుండ నే యాపసరునో తెచ్చి పోయుదురు. ఈరీతిగా తమసొమ్మును బయట పెట్టక వైద్యమును వృద్ధిలోనికిరాకుండ నాశనము చేయుదున్నారు. మనకు అనుభవ పశువైద్య శాస్త్రము సరియైనది లేకపోవుటవలన నే సరియగు చికిత్సలు దొరకుటలేదు.

కొందరు దోషనిదానము గ్రహించక తమ యిష్టమువచ్చిన మందుల నుపయోగించి పశువులను చంపుదున్నారు. నాకు ఇరువది సంవత్సరములనుండి ఈ వైద్యములో ప్రవేశమున్నది. ఈ వైద్యపరిశోధన కొరకు కొన్నివేలరూపాయలు ఖర్చుపెట్టి, ఎన్నో గ్రంథములు పరిశోధించి తంటాలు పడుచున్నప్పటికి ఇంకా చాలా అనుభవమే కావలె నేమోయని అప్పుడప్పుడు సంజేహపడుట తటస్థించుదుండును. కాబట్టి శాస్త్రజ్ఞానము గలిగిన అనుభవము చికిత్సలు చేయువాడే వైద్యుడనిపించుకొనును.

వైద్యులవలన ప్రమాదములు

శాస్త్రము తెలియని వైద్యుడు యముదూతయని పెద్దలుచెప్పిన వాక్యమునందు చాల నిజముగలదు. కొన్ని వందలరూపాయల ఖరీదు చేయుగల పశువునకు ఏ నిషజాడ్య మైన సంభవించినప్పుడు ఆరైతుపడు ఆతురత ఇంతింతయని చెప్పుటకు నలవిగాదు. శాస్త్రజ్ఞానము గలిగి పశువైద్యము తెలిసినవారు గ్రామములలో చాల తక్కువగానుందురు. రైతునకు గతిలేక ఆవైద్యులనే రప్పించి చికిత్సలు చేయించుదురు. ఇది చాల పొరబాటు. రైతులు తమ మూఢవిశ్వాసముచేతను, వేరొకవైద్యుడు ఆపశ్చాత్తాపమందురాబోవు సంపదృచ్ఛులను తెలిసికొనక కనపడిన ప్రతి యాపసరును వనమూలికలను వ్యాధి సంభవించిన పశువులకు పెట్టుటచే వెంటనే ఆపశువు ప్రాణమును కోల్పోవుచున్నది. ఇంకను కొందరు మోతాదు తెలియక ఎక్కువమోతాదుల నిచ్చెదరు.

రైతుల ఆతురత

మన రైతుసోదరులు తమ పశువులకు జబ్బురాగానే వెంటనే పోవలెనని గ్రామములోనున్న పూర్వివైద్యులను రప్పించెదరు. కాని ఈవైద్యులలో కొంతేమంది అతిగర్వముగానుందురు. వారియింటిమట్టు తిరిగినప్పటికి ఒక్కొక్కక్క సమయములోరారు. రైతు నిరుత్సాహముచెందును. ఒకవేళ ఆ వైద్యుడువచ్చినను ఆపశువుబెట్టుగానుండి తానే గొప్ప సహాదేవుడన్నట్లు నటించుదుండును. ఇట్టివారితో వైద్యముచేయించుట పొరబాటే గాకుండ ఆరైతునకుకూడ నుపాధికము చుట్టుకొనును. శాస్త్రజ్ఞానము మిగుల అనుభవముండిన భూతదయగలవారిచేతనే వైద్యముచేయించుదురుగాక.

ఏవైద్యునితో తమపశువులకు మీరు చికిత్సలు చేయించుకుందురో ఆతనితోనే చికిత్స ఆఖరువరకు చేయించవలెనంగాని మరొకరితో చేయించరాదు. ఇట్లు చేయించుటవలన ఉభయభ్రష్టత్వము గలుగును. కొందరు భూతవైద్యుల రప్పించెదరు. మరి కొందరు మంత్రవైద్యుల రప్పించెదరు. ఇంకా ఎన్నియో శస్త్రవైద్యములు చేయించెదరు. ఎంతమందియున్నను అనుభవము, శాస్త్రజ్ఞానముగలవారిచేతనే వైద్యము చేయించమని నాహారిక.

తెలిసి తెలియని చికిత్సలను చేయరాదు.

పశువునకరోగమైన గోకిపెండెల ఆరోగ్యమునకు నిదానము జాగ్రత్తగా పరీక్షించి చికిత్సజేయవలెను. పశువులు నోరులేనిజంతువులుగాన మనుష్యులే బాగుగా వానిని పరీక్షించి తగిన సహపాఠములు చేయవలెను. కొందరు వైద్యులు దొమ్మకు తురుమయనియు, తురుమకు దొమ్మయనియు చెప్పి చేతగాని చికిత్సలు చేయుచుందురు. కాబట్టి భూతదయాపరులగు పశువైద్యులు తగినంత శాస్త్రజ్ఞానముగలిగి చాల అనుభవముతో చికిత్స చేయవలెనుగాని "రైతులు నీవంటి మహావైద్యులులేరు" అనగానే తొరోగము పోవలెనని పెచ్చుచేయుచుందురు. కొన వైద్యమంతా వాకేతెలియునను గర్వముతో తెలిసి తెలియని పుంగులపోసి చంపరాదు. అట్లు చంపిన వీకీగాక ఏమటుంబమునకుకూడ మహాపాతకము కట్టుకొనును.

వ్యాధియొక్క గుణములను తెలిసికొనిన తరువాత చికిత్సలు చేయుట సులభము. ఇంతియేగాక కొందరువైద్యులు గ్రంథాలుచదివి అనుభవములేక చికిత్సలు చేయుదురు. మరికొందరు డబ్బుసంపాదనకొఱకై పెట్టుగుట్టులతో రైతుల నేడ్పించుదురు. ఇట్టి వైద్యులను విసర్జించుటయే మంచిది. కొందరు వైద్యులు తమ శాస్త్రమే ప్రపంచములోనున్న శాస్త్రములకంటె మించినదని ఏదోవిధముగ బుజాపరచుటకు ప్రయత్నించుదురు. ఇట్టి అభిమానము కొంతవరకు యుండవలసినదేగాని మంచిచెడ్డల నుపయోగించక తాబట్టిన కుండేటికి మూడుకాళ్లేయను వారికి క్రొత్తవిషయములు బోధించుట చాల కష్టము.

నిండుకుండ తొణకదుగాని శాస్త్రజ్ఞానములేని వైద్యులు తదితరులకంటె గంభీర వాక్యములు పలుకుచు అన్నివ్యాధులు తామే పరిష్కరించగలమని చెప్పుదురు. మరికొందరు ఆమోఘమైన పశుసేవ చేయుచుందుమని, విజ్ఞాపించుచు తదితరులను దూషించుచుందురు. మరికొందరు గ్రంథములను వ్రాయుదున్నామని తప్పుడు మోతాదులు వ్రాయుచు వస్తు గుణముల తెలుపకనున్నవారుకూడ గలరు. కాబట్టి శాస్త్రజ్ఞానము, అనుభవముగలవాడే సరియగు పశువైద్యాచార్యు డనిపించుకొనును.

కురమ 2 నుంచి 8 దినముల వరకుండును.

వైద్యములో గలుగుచుండు మార్పులు

మనదేశములో కాలపరిస్థితుల నవుసరించి రోగములుకూడ పలువిధములుగా మారుచున్న వనుటలో సత్యమేకాలేదు. నేను ఇంతవరకు 25 పశువైద్య గ్రంథములు వ్రాసితిని. ఎన్నో విషయములు పరిశోధనచేసితిని. ఎంతోమంది విద్యార్థులకు నేర్పితిని. ఎన్నో పశువులకు చికిత్సలు చేసితినిగాని నిరంతరము వైద్యములో మార్పులు చెందుచుండెయున్నవి. ఇప్పుడు మనము చేయుచున్న పశువైద్యపద్ధతి మరియొక నూరినంవత్సరములకు రావచ్చును.

పూర్వము పెద్దరోగము (ధాడి) అనురోగములు రాకుండజేయుటకు టీకములు పాలటీకాలను వేసియు, బొన్నకిలి, తితిత్ర పిసధుము పట్టి ఆరోగములను నిర్మూలము చేసెడివారు. ఇప్పటి కాలపరిస్థితులనుబట్టి ఈ రోగవిధానమంతయు నూరి నూతనరూపముగా దేశమంతటను వ్యాపించి రైతుల నాందోళన పరచుచున్నది. కాబట్టి పరిస్థితులు బట్టి వ్యాధులుకూడ మార్పుచెందునని ముఖ్యముగా గ్రహించవలెను.

ఆంగ్లాయుర్వేద ఔషధముల వ్యత్యాసములు

ఆయుర్వేదౌషధములలో మిక్కిలి పరమోత్కృష్టమగు వస్తువులనేకములున్నవి. మిక్కిలి ప్రయోజనకరమగు వస్తువులు అతివిశేషముగా హిమాలయపర్వతాలయందు దొరకును. పూర్వమునుండియు ఆయుర్వేదౌషధములే మిక్కిలి ప్రసిద్ధిగా నిలిచి. కాని నాటినుహీమ గ్రహించి ఆచరణలో పెట్టు పశువైద్యులు చాలాతక్కువగానున్నారు.

ఎటువంటి బీదరైతైనను తనపశువున కేదైన రోగముపుట్టించినపుడు కొంత సొమ్ము తీసికొనివెళ్ళి వస్తువులను తీసికొనిరావలసిన స్థితిపట్టినది. పూర్వమెచ్చట జూచినను వనమూలికలుదొరకెడివి. ఏవ్యాధికిచికిత్సచేయవలెనో అవస్తువులను సంపాదించి చికిత్సలు చేయుచుండెడివారు. ఆపుస్తకములలోనూడ అనేక సుగుణములున్నవి.

ఆంగ్లేయఔషధములకంటె ఈపుస్తకములలో ముంచిగుణములకలగు. మనదేశములో నుత్పత్తియగు సేలజేము, సోడా, విషముష్టివైగైరా ఓషధులను విదేశములకు తీసికొని వెళ్ళి అల్కహాలులో కలిపి శుద్ధిచేసి సీసాలలో పంపుటవలన చూపులకు అందముగా నుండుటచే ఆపుస్తకములగిరాకి చెప్పనక్కరలేదు. ఇప్పటి యుద్ధపరిస్థితులవలన మన ఆయుర్వేదమూలికల ప్రభావమెంతవచ్చునున్నదో ఎల్లరకు తెలిసియేయున్నది.

పశువైద్యముచేయు ఆంగ్లేయపశువైద్యుల ఆయుర్వేద సలహాలడిగిన మాకంతగా తెలియవందురు. కాబట్టి ప్రతివైద్యుడు ఆంగ్లాయుర్వేదౌషధముల గుణముల రెండింటిని తప్పకగ్రహించవలెను. దేశకాలానుగుణ్యముగ నిప్పటిపరిస్థితులనుబట్టి ఆంగ్లేయౌషధములే ప్రచారమునకు వచ్చుచున్నవి. ప్రభుత్వాదగణ శీకటోపులచే ఆయుర్వేదపశువైద్య మంచి పద్ధిగాంచుచుండుటలేదు.

గాతీయంటు 24 గంటలనుండి 10 దినముల వరకుండును.

వైద్యుడు తెలిసికొనవలసిన వ్యాధిచరిత్ర

రోగనిర్ణయమునకిదియొక ముఖ్యసాధనము. ముఖ్యముగా రోగపశువు ప్రస్తుత ముత అనుభవించుచున్న బాధలును, రాత్రింబవళ్లు ఎట్టిశీతలాయంను బాధ లధికమగునో, రోగపశువునకు చలనమువలనగాని, ఉష్ణశీతలముల కారణముల వలనగాని, మరియేయితర కారణములవలనగాని, ఆధికమగుట, ఉపశమనము కలుగుచున్నదో ముఖ్యముగ కనుగొన వలసిన ఆంశములే యున్నవి. ఇదివరలో పొందిన బాధలును, ఆస్వస్థత యెంత కాలము నుంచి యున్నదియు, ప్రారంభములో శీఘ్రముగ నలిగి, ఏరీతిగా ఆప్పటికి కూరియున్న దియు సవిస్తరముగా తెలిసికొనవలయును.

పశువును పరీక్షించివచ్చినచే వెనుకటి పశువైద్యుడు యజమానునిగాని, పశువుల కాపరిగాని ఆడిగి తెలిసికొనవలయును. ఈ రీతిగా ప్రశ్నలడుగుట వలన కొన్నికొన్ని విషయములలో కొందరికి ఆనుభవము లేకపోవుటచేత సరియగు చరిత్రకూడ తెలిసికొనుట దుర్లభము. ఆంతియేగాక పశువుల కాపరి ఆజాగ్రత్తవలనగాని లేక లోపము వలనగాని పశువునకు వ్యాధి కలుగుచుండును. కాబట్టి ఆ కాపరిచెప్పు అన్ని విషయములను పూర్తిగా నమ్మక వానిని బాగుగా నొక్కించి ఆడుగవలెను. తుదకు ఆతనిని భయపెట్టి యైనను నిజమైన కారణములను తెలిసికొనవలెను.

ప్రస్తుతము యజమాని స్వాధీనములో ఆపశువు ఎంతకాలమునుండి ఆరోగ్యముగ నున్నదో, ఎంతకాలమునుండి బాధపడుచున్నదో యిదివరకెప్పుడైనను ఆపశువు యే రోగముచేతనైన బాధపడినదో తెలియును విషయములు జాగ్రత్తగా ముందు తెలిసికొన వలెను. పాటలో యొక్క చిత్తప్రకృతి పై రోగపశువు యొక్క యజమానిపేరు, పశువు రోగలక్షణములను వ్రాయవలెను. వైద్యమే వృత్తిగా నలిగి పశువుచికిత్సాలయము లేర్పరుచు కొనువాడు ఒకేదినమున పెక్కు పశువులను పరిశీలించి ఔషధనిర్ణయమునకు పూనుకొండ వ్రాసికొనవలెను.

రోగపశువు యొక్క కాపరిచెప్పిన సంగతులవల్లనే రోగనిర్ణయ మెనుర్చుటకు వలనుపడదు. వైద్యుడు వ్యాధిగ్రస్తమునందు గాన్పించు తదితర లక్షణములనుకూడ కని పెట్టి జాగ్రత్తగలిగి రోగమును నిదానించవలెను. రోగనిదానమునందే వైద్యునియొక్క శక్తి సామర్థ్యములు తెలియదగియుండును.

లక్షణములను కనుగొనుట

పశువునకు వ్యాధిసోకినదిలగాయతు కనబడుచున్న లక్షణములనుగూర్చియు, యింకను ఆపశుశాలలోనున్న పశువు లేయితరవ్యాధులవలనైన బాధపడుచున్నవో లేవో మొదలగునవి జాగ్రత్తగా తెలిసికొనవలెను. సామాన్యముగా మేతలేనిదున్న దియు లేనిదియు పనిచేయుటకు యిష్టమున్నదియు లేనిదియు తెలిసికొనవలెను.

ఈ క్రయ 10 దినములనుంచి కొన్నివారముల వరకుండును.

శరీరోష్ణము రాత్రింబవళ్ళు విడువకుండుట, పాడుము మున్నగునవి యున్నవి లేనివి శరీరావయవములనుండి వెలువడెడి చెమట, మలము, మూత్రము, శ్లేష్మము మున్నగునవి వానివాసన, రంగు, మొదలగునవియును, రక్తప్రవాహ సంచారవిధమును తెలియజేయు నాడియొక్క స్థితి, ముఖము, నాలుక, నేత్రములు, ముక్కురంధ్రములు, పెదవులు మొదలగువాటి లక్షణములును, ఆడసున్నవైనచో శరీరపితి, చన్నులు, పొదుగు, గర్భకోశము మున్నగువాటినిగూర్చియు పరీక్షించవలయును.

మనముచూడుటవలన ముందు ఆపశువునకు ఏచికిత్సలుచేసిరో, యేవిషపుముందు లిచ్చిరో, ఇచ్చినమందులు ఇంక ఎంతకాలమువరకు నిలువయుండునో, ఇదివరకు చికిత్స చేసిన వైద్యులు ఈపశువునుగూర్చి ఏవిషయములు చెప్పిరో ఆ విషయములను విపుల ముగా తెలిసికొనవలెను.



రోగముల పరీక్షింపవలసిన సాధారణాంశములు

కడుపునొప్పి విషయములో ఏసమయమునుండు ఆనొప్పివచ్చినదో, లేక విడువ కుండ వచ్చుచున్నదో, ఆదివచ్చినపుడు ఎట్లు బాధపడుచున్నదో, ఆనొప్పి ఆగిఆగివచ్చు చున్నదో, లేక విడువకుండవచ్చుచున్నదో, తెలిసికొనవలెను. దగ్గుగాని, చీమిడిగాని కారుచున్న యెడల ఆదియెప్పటినుండి పడుచున్నదో తెలిసికొనవలెను.

కల్లవాళ్ళ కి నుండి 18 దినముల వరకుండును.

పేగులు సరిగాపనిచేయుచున్నది లేనిది, మూత్రము తక్కువగాగాని ఎక్కువగాగాని పోయుచున్నదో, మూత్రపురంగు ఏరీతిగానున్నదియు గ్రహించవలెను. ఇంకను ఆడపశువైనయెడల చూడిదైనదియు లేదియు, విశేషనము గట్టిగా మెరుపుగానున్నదో పలుచగానున్నదో, పశువునకు ముందు ఉపయోగించినవెంటనే దగ్గువచ్చుట, ఆయాస పడుట మున్నగునవి జరుగుచున్నవేమో తెలిసికొనవలెను.

అవయవములను పరీక్షించుట

నాడికొట్టుకొనుట, హృత్స్థితి, ఉచ్ఛ్వాసనిశ్వాసములను, ఏమైన బంకతో గూడి పొగలుపడుచున్నదియు, దగ్గు వచ్చుచున్నదియు, కడుపులో నేవైననొప్పి యున్నదియు, చెవులనుగూర్చియు, పొట్టలోని యితర భాగములను గూర్చియు విడి విడిగా పరీక్షింపవలెను. ఇంతయే గాక ఊపిరితిత్తులను, హృదయకోశమును పరీక్షించు చుండవలెను. కడుపునొప్పి మొదలగుపొట్ట సంబంధమగు వ్యాధులు సంభవించినప్పుడు మలాశయములను పరీక్షించుటవసరము.

పశువు ఒకొక్కప్పుడు ఒకే అవయవమునకు జెందిన రోగములవలన బాధపడు చుండును. అట్టివిషయములందు చివరకు ఒకేవిధమగు లక్షణములు కనబడవు. ఇతర అవ యవములందుకూడ ఈఅవయవముల దీర్ఘరోగముచే కొన్నికొన్ని నష్టములు కలుగవచ్చును. ఇట్టి వ్యాధిమూలమునవే పశువులు ఎక్కువగా చనిపోవును. ఒకొక్కప్పుడు దీర్ఘము మూత్ర సంబంధమగు వ్యాధులచేతగాని, ఆడపశువులకు శమెడల లోపలపిండము తిరిగి అడ్డము తిరుగుటవలనగాని, హృదయరోగమువలనగాని పశువు ఆకస్మికముగా చనిపోవు టయుగలదు.

వ్యాధిని నిర్ధారణచేయుట

ఒకొక్క పశువు విషయములో ఆయారోగములనుబట్టి మనము వెంటనేగాని, చాలా కాలమైనపిమ్మటగాని రోగనిర్ధారణ చేయజాలము. అట్టి సమయములందు ఆప్పుడు కనబడు రోగ చిహ్నములనుబట్టి దానికి చేయవలెను. వీడితనమును పశువును చూచినవెంటనే వ్యాధియని తెలిసికొనినవెంటనే దానికితగిన చికిత్సచేయుటగాని లేక వెంటనే దానిని లొలగించుటగాని మనకు వీలగును.

మన అనుభవ పశురోగలక్షణ శాస్త్రమునుబట్టి పశువునకు లోపలిభాగమందున్న అవయవములకు యేవిధముగా సరియైన మార్గమునకు తిసికొనివచ్చుటకు వీలగునో తెలిసి కొనవచ్చును. జ్వరమానమునుబట్టి జ్వరపుహెచ్చుతగ్గులను, మలమూత్ర విసర్జనములనుబట్టి రోగనిర్ణయమును కనుగొనవచ్చును.

రోగమునకు పేరువెంటనే పెట్టరాదు.

వైద్యుడు పశువును చూచినవెంటనే వ్యాధిపేరు చెప్పరాదు. ఎంగుచేతన రైతులలో కొందరు పామరులుందురు. ఏకోష్ణస్థితిబలనైన పేరుచెప్పిన వ్యాధిమరొక వ్యాధిగా పరిణమించినచోటుల ఆపామరులగు రైతులు వైద్యులను మూఢించుకుందురు. ఆవైద్యులకు యేమి తెలియునని కూడ చాటుదురు. కాబట్టి రోగనిదానము గ్రహించి పేరు పెట్టుటమంచిది. కొన్నికొన్ని రోగములలో గుణలక్షణములు ఆరోగ్యకారణమును గూడ తెలిసికొనునంత అస్పష్టముగానుండును. ఆటివిషయములందుగూడ మనము రోగ లక్షణములను పరీక్షించి, రోగనిర్ణయము బాగుగాచేసిన తరువాత సాధ్యమైనంత వఱకు చికిత్సచేయుటకు ప్రయత్నింపవలయును. ప్రతిరోగమునకు మనము స్థిరమైనఔషధ [illegible] చికిత్స చేయుట జాలముగాన వెంటనే రోగమునకు పేరుపెట్టరాదు.

మందులిచ్చుటకుపూర్వము గ్రహించవలసిన విషయములు

రోగపీడితమగు పశువునకు మందీయవలెనన్న ఆరంభములో ఆవ్యాధియొక్క గుణమును, లక్షణములను తెలిసికొనవలెను. రోగనిర్ణయము, రోగలక్షణములనుబట్టి చేయవలెను. స్వానుభవమువీలుకూడ రోగకారణమును తెలిసికొనవచ్చును. రోగనిర్ణయముచేసిన తరువాత ఆపశువుపడుచున్న బాధనుమాన్పి దాని జబ్బును పూర్తిగా పోగొట్టి దానిని పూర్వస్థితిలోనికి తెచ్చికొనుటకు వలయు చికిత్సలనుకూర్చి అందించవలయును. ఒకొక్కవ్యాధివిషయములలో గుణము రోగనిదానము గ్రహించి వెంటనే ప్రథమ చికిత్సచేసి ఆబాధను నివారింపవచ్చును. ఇదిముఖ్యముగ చికిత్సలలో నొకటి. కొన్నికొన్ని విషయములలో మనము రోగకారణమును గురించి వెంటనే ఎక్కువగా తెలిసికొనకపోయినను ఆరోగముపలన కలిగిన బాధను మాన్పుటకై చికిత్సకై ప్రయత్నింపవలయును.

వ్యాధియొక్క నడకనుగుర్తించుట

నోరులేని పశువువ్యాధియొక్క ముందునడకను గుర్తించుటకు మిగుల అనుభవము, మంచిబుద్ధి, కుశలతయు గావలయును. వ్యాధియొక్క ముందునడకను సరిగా చెప్పగలుగుటకు వ్యాధియొక్క సహజగమనమును జక్కగా తెలిసినవాడై ఆరోగ్యముయొక్క సహజ తత్వమును తెలిసినవాడై శాస్త్రపరిజ్ఞానము గుణములను శక్తులను గ్రహించుటయందు మిగుల అనుభవముగలవాడుగాయుండవలెను.

వ్యాధియొక్క ముందునడకనుగూర్చి వైద్యుడు తనంతటతాను పశువుయొక్క యజమానికి చెప్పరాదు. ఎవరైన అడిగినయెడల స్పష్టముగా తెలిసియున్న సంగతి మాత్రము చెప్పవచ్చును. అనుమానముగానున్న సంగతిమాత్రము చెప్పుటలో బహు

పైసరికి తూర్పుగాలి : పసరుసరికి నోటిగాలి.

జాగ్రత్తగానుండవలెను. వైద్యులుచెప్పు సంగతులు సాధ్యమైనంతవరకు ఆశను కలుగ జేయునట్లుగా నుండవలెను. స్పష్టముగా పశువునకు మరణము సంభవించు స్థితియందు వైద్యుడు వానిని గురించి తీసుకొనవలసిన తీర్మానము స్పష్టముగా యజమానునికి చెప్పవలెను.

బాధలను గమనించుట

రోగపశువు చేయగల శబ్దములను గమనించవలెను. బాధలు ప్రదర్శించుటలను తాకిడియించిన కొప్పిడిని నేడిని యున్నచోటుల నొక్కిన చోట్లలో రోగాన్ని బట్టి బాధ అధికమగుచుండును. ఒక్కొక్కపుడు బాధయొక్క అవయవములలో ఆనుచున్నను లేక కనబడుచున్నను ఒకప్పుడది హృదయములోనను, మరియు హృదయమునకు దగ్గరి అవయవములలోను ఉండవచ్చును. కదలికవలన బాధ ఎక్కువగా గలుగుటచే ఆకస్మికముగా బాధ కలిగించు రోగములు తెలియును.

శీతోష్ణ పరిమాణములు తెలిసికొనుట

పశువు శరీరమునందు ఉష్ణస్థితికముగా నున్నచోటుల జ్వరముండును. చూడ్డానికి ముల వ్యాధులకు ఇదియొక రోగలక్షణము. మనము ముట్టుకొనుటకు రోగపశువును పరీక్షించి శరీరము జ్వరము కలదో లేదో నిశ్చయముగా తెలిసికొనుటకు తగినపరికరము. కాని అది తీవ్రముగా వచ్చినపుడుమాత్రమే చెడులక్షణమని గ్రహించవలెను.

కొంతమంది పశువైద్యకర్తలును, అనుభవ పశువైద్యులురును సామాన్యజ్వరమునకు లక్షణికోష్ణపరిమాణము హెచ్చుగుటయు, ఆకలితగ్గుటయు, నుండుమితమగుటయని అభిప్రాయ పడుచున్నారు. జ్వరమువచ్చినపుడు పశువునకు యేఆవయవమైన క్రమముతప్పుటగాని, లేనియెడల క్రమముగా శీతోష్ణపరిమాణము హెచ్చునుండి సామాన్యమునకుగాని రావచ్చును. తరువాతి పశువు రోగనిదానములలో వ్యాధిపరిణామ క్రమముగా ఆరోగ్యమును జెందుమార్గమును. ఈరీతిగా విషజ్వరములో కలుగుచుండును. ఆప్పుడు జ్వరముయొక్క నిజస్వభావము ఇదియని స్పష్టముగా చెప్పుట కష్టము. రోగలక్షణములతో ఆసక్తిగల రోగతత్వమును వైద్యులు ఆవ్యాధికి ఆకాలముగపుట్టిన విషజ్వరములయొక్క ప్రధాన సోపానములని చెప్పుదురు. ఇదివరకు ఎంతవుష్ణోగ్రత జ్వరమని నిర్ణయించినయెడల దానికి ఔషధమిచ్చుటకు వేసారి ఆజ్వరము తగ్గినపిమ్మటకూడ ఆ ఔషధమును ఆపుచేయడు ఆజ్వరమున కేమాత్రమును తగ్గుదలకు ప్రమాణకారణమని నిర్ణయించి తిరుగు రోగపు జ్వరముతో మొదలిడిన వ్యాధికి స్వల్పపరిమాణము చికిత్స చేయరాదు

ధర్మామీటరుతో పరీక్షించుట

ఈ ఉష్ణప్రమాణమును గురించి కొంతి పరీక్షించి తిరువాతి జ్వరమునకు తగిన చికిత్స చేయవలెను. ఆదేసమయమున ముందు రోగనిదానము నిర్ణయించుటను తిరువాతి లక్షణములను కనుగొనుటకును ధర్మామీటరు నుపయోగించవలెను. పశువు రోగచిహ్నములు స్పష్ట

ఈ తిరపదును ఉలవలు అనును.

ముగా తెలిసినప్పటినుండియు దానికేవిధమగు పనిచేయకుండి విశ్రాంతి నీయవలెను. శస్త్ర చికిత్సాసంబంధమగు రోగములయందు జ్వరమువచ్చినచో ఆదివానికి ముఖ్యచిహ్నము. నరములసముదాయము ఎప్పుడగా పనిచేసినప్పుడు ఉండవలసిన పరిమాణముకన్న ఉష్ణము తక్కువయుండిన ఆని అపాయచిహ్నము. పశువులయొక్క శీతోష్ణపరిమాణము కనుగొనవలెనని ధర్మామీటరును దానియొక్క మూలాశయములోపెట్టి ఆధర్మామీటరు యొక్క మంచిచెడ్డలను అరనిమిషమునుండి మూడునిమిషములవరకు వుంచినయెడల జ్వరం యెంతయున్నది తెలియును. ధర్మామీటరుయొక్క పాదరసముండుచోట (గుచ్చి) పశువులయొక్క వేగుళ్ళకు సంబంధించిన పొలనాటుపోయినవాడ జాగ్రత్తగా నెక్కించుటులతో యవలెను. అంతవరకు పోవీయనియెడల శీతోష్ణపరిమాణము తెలియదు.

ఉష్ణతాపక యంత్రపుకొలతలు

పశువులయొక్క ఉష్ణోగ్రతను పరీక్షించుటానికి ఉష్ణతాపకయంత్రము (ధర్మామీటరు) అంగురు. ఉష్ణతాపకమనగా వాయువులయొక్కయు, జలములయొక్కయు, రక్తద్రవ్యములయొక్కయు ఉష్ణోగ్రతను పరీక్షించుట. ఉష్ణమునయొక్క ముఖ్యధర్మము విస్తరించుట. శీతలమునయొక్క ముఖ్యధర్మము ముడుచుకొనుట. ధర్మామీటరుయొక్క క్రిందిభాగమున ఉబ్బుగానుండుదానిలో పాదరసమునుంచి గొట్టములోని గాలినంతయు దీసివేసి పైభాగమున సెగజూపిమూయుదురు. ఆగాజుగొట్టము పాడుగువరుస శీతోష్ణ పరిమాణములు డిగ్రీలుగ విభజించెను అంకెలను గీసెదరు. ఆధర్మామీటరు పైన కచ్చితమైన కొలతలును వీలగునట్లు అంకలవరుస 93 నుంచి 110 వరకు విస్తరించి పదిభాగములుగా విభజింపబడియుండును. ప్రతిదొకొక్కడిగ్రీ నీధర్మామీటర్లుండుటవసరము. రోగపశువులయొక్క శరీరోష్ణమును ధర్మామీటరుతో దినమునకు రెండు మూడు పర్యాయములు కొలువవలెను.

ఉదయము 6 గంటలనుంచి 9 గంటలవరకు

సాయంకాలము 5 గంటలనుంచి $7\frac{1}{2}$ గంటలవరకు

కొలుచుటమంచిది. ఆవుసరమునుబట్టి మధ్యకాలములోకూడ కొలువవచ్చును. చెవిదగ్గరగాని, ఎదరాలలోగాని, ఆసనములోగాని, కాలికి గంగడోలునపు మధ్యగాని, జ్వరముయొక్క పాదరసభాగమును 4 లేక 5 నిమిషములుంచి కొలువవలెను. ఆసనములోకంటె తదితరభాగములయందు పెట్టి చూడబడిన యుష్ణము ఒకడిగ్రీతక్కువగ యుండును. కనుక తదితరభాగములందు పెట్టిచూచినపుడొక డిగ్రీ ఆదనముగా కలుపుకొని లెక్కచూడవలెను. జ్వరముకొలుచునపుడు రెండుమూడు నిమిషములుంచి చూడవలెను.

జ్వరమానము

ఆరోగ్యస్థితిలో పశువు శరీరముయొక్క వేడిమి 102 డిగ్రీలుండును. అంతకు యధికముగనున్నను, తక్కువగనున్నను అనారోగ్యమని యెరుంగవలెను. పశువునకు సామాన్యముగా జ్వరమున్నచో సామాన్య ఉష్ణము 100 డిగ్రీలకంటెపైగా పాదరసము ప్రవహించును. సామాన్య గుర్తుకు మనగా 101 డిగ్రీలకు తక్కువగా పాదరసము దిగిన యెడల పశువు నిస్త్రాణస్థితిలోను, వాతములోనున్నదనియు తెలిసికొనవలెను.



జ్వరమానము

107, 108 పైనయున్నచో దారుణమైన వేడియని గ్రహించవలెను. 104 నుంచి 105 వరకు దీర్ఘకాలము నిలబడియున్నచో ప్రమాదము రానైయున్నదనియు, 102 నుంచి 104 వరకున్న సామాన్య జ్వరమనియు భావింపవలయును. 95 డిగ్రీలవరకున్న అధికఅపాయమనియు అంత్యదశయనియు తెలిసికొనవలెను. పశువుయొక్క ఉష్ణము కొలిచినతరువాత థర్మామీటరు క్రిందివైపునకు జాడించి దానిలోని పాదరసమును సామాన్యపు గుర్తుకంటె క్రిందికిదింపి వేడినీటితోగాని, తదితర ద్రావకములలోగాని కడుగవలెను.

ఎక్కువ వెలపెట్టి గుడ్డను : తక్కువ వెలపెట్టి గొడ్డును కొనరాదు.

నాడి, శ్వాస, ఉష్ణము, తెలుపు పట్టిక

జంతువు	నాడి నిమిషమునకు	శ్వాస	ఉష్ణోగ్రత
గుఱ్ఱము	35_45	10_12	100_102
ఎద్దు	50_60	12_16	101_101½
దున్న	45_50	20_25	100_101
గొఱ్ఱె	70_80	30_40	102_104
మేక	60_70	25_30	101_103
కుక్క	70_95	15_25	101_105
దూడ	65వరకు	12_16	102_104
కోడి	65వరకు	8_12	102_103

ఉష్ణము తగ్గిపోవుట

చెమటపట్టని జంతువులను చర్మముపైన ఎక్కువగోమములుగల జంతువులను వేడి ప్రదేశములలోగాని వేడిగాలి ఎక్కువగాతగులు ప్రదేశములలోగాని యుంచినయెడల వానికి ఆవేడి లోపలప్రవేశించి ఆపాయము కలుగజేయును. ఈవిషయములో చెమట రంధ్రములుగల పశువులను ఆట్టిప్రదేశములలో నుంచినను వివిధమగు కష్టములకునుంచరు. దానికి కారణములు చెమటరంధ్రములనుండి చెమట బయలుదేరి పైనసోకు వేడిమిని ఆపివేయును. ఆదేకారణముచేత గుఱ్ఱము ఎండుగడ్డపైనను వేడిమివలన ఆపాయము లేక చెమటరంధ్రముల సాయముచే పరుగిడుళక్తిగలదై యుండును. ఎద్దు ఆట్లుగాక గుఱ్ఱమువలె ఎక్కువచెమరు పరుగెత్తిన యెడల చెమటరంధ్రములు లేకపోవుటచేత ఉష్ణము లోపలికి ప్రవేశించి ఎక్కువనష్టము కలిగించును.

ఏ పశువైనను మిక్కిలి చల్లని ప్రదేశములోనుంచినయెడల కొంతసేపటికి దాని యొక్క సహజ వుష్ణతతగ్గిపోయి చలిచే ఆవరింపబడి కొంతసేపటికిన్ద్రించును. అట్టులనే యధారపుండిన యెడల కొంతసేపటికి ప్రాణనష్టముకూడ కలుగును. అప్పుడు మనము జ్వానిని 96 డిగ్రీలవేడిమి యున్న పుడైనను ప్రయత్నించవలెను. శీతలముచే పశువు బిగిసి పోయినయెడల ఆది సరియగు పితికిపద్ధుట, బ్రతుకుట చాలకష్టము.

పశువులకు తగినంత ఆహారము పెట్టకపోవుటవలన కూడ ఉష్ణత తగ్గును. చల్లని ప్రదేశములలోని జంతువులు ఆహారము ఎక్కువగాతినును.

హృదయపరీక్ష

పశువుప్రాణమునకు హృదయము. శ్వాసకోశమును ముఖ్యాధారములగుటచేత, వాని సంరక్షణార్థము సర్వేశ్వరుడు వెన్నెముకచేతను, ప్రక్కటెముకలచేతను, రొమ్ము

పంక్తి పొరిగి పనితీను : పన్నెండొరిగి పశువును సంపాదించాలి.

ముకచేతను ఒక చేటికను నిర్మించి వానియందు పదిలపరచియున్నాడు. పశువు ఎక్కువ పాటుపడుకొలదిని గుండె ఎక్కువపనిచేయునని తలంచవలెను. ఈపని చేయుట మనము పదిలనయెడల మనముచేయు చికిత్సలలో చాలపొరపాటులు కలుగును. అట్లు చేయని యెడల పశువు ఆకస్మికముగా చనిపోవుటయు గలుగును.

స్టెతస్కోపుతో పరీక్షించుట

గుండె యేసాధనమునందున్నదియు తెలిసికొనుటకు స్టెతస్కోపును ఒక పరికరమున్నది. దీనిని పశువుహృదయసాధనము నందుంచి దాని కమర్చబడిన గబ్బరుగొట్టముల రెండింటిని రెండు కర్ణరంధ్రములయందు జొనిపియుంచి పరీక్షించినచో రెండువిధములగు లబ్ డబ్, లబ్ డబ్ అను శబ్దములు వినబడును. ఈ పనిముట్టు నుపయోగించి హృదయములోని ధ్వనులను తెలిసికొనుటవలన చాలా లాభముండును. పెద్దపేగు సంబంధమైన ధ్వనులను గూడ గుర్తింపవచ్చును.

ఈ పనిముట్టును చాలాజాగ్రత్తగా నుంచవలెను. గాని దానినుపయోగించు ఫలితము త్వరగా మాత్రము చెప్పరాదు. మిక్కిలి అనుభవముగల పశువైద్యుడే ఈ స్టెతస్కోపుతో పరీక్షించవలెను గాని తదితరులు పరీక్షించినను లాభములేదు. కొందరువైద్యులు ఈ పనిముట్టు చేతిలోనుండిన చాలునని డాంబికముతో నటునిటు త్రిప్పుచుందురు. ఒక్కొక్కప్పుడు దీనినుపయోగించుచున్నప్పుడు ఆది వెండ్రుకలకు తగిలిగాని లేక చర్మము యొక్కకదలిక మొదలగువాని వలనగాని ఒకవిధమగు ధ్వనికలుగును. ఆ ధ్వనిని మనము హృదయసంబంధమగు ధ్వనిగ భావింపక మనల మనల అతిజాగ్రత్తగా పరిశీలింపవలెను.

ఈ విధమగు తప్పులే ఊపిరితిత్తుల వలన ధ్వనికలిగినప్పుడుగాని పేగులయొక్క కదలిక చే కలిగిన ధ్వనులవలనగాని వైద్యులు తప్పుత్రోవను పోక జాగ్రత్తగా పరిశీలించుచుండవలెను. ఈ పరికరము నుపయోగించుటలో అనుభవమున్నయెడల ఇట్టి కష్టములుండవేరవు. ఆ పశువునకు చుట్టుప్రక్కల నిశ్శబ్దముగా నుండవలెను. రోగనిర్ణయము చేయుటకు ముందు ఒకేసారి ఆపరికరము నుపయోగించి ఫలితము చెప్పుటకన్న కొంచెము ఆగి ఆగి పరీక్షించిన పిమ్మట రోగనిర్ణయము చేయుటమంచిది.

నాడి

రక్తనాళములలో రక్తము కదలుటయే నాడి లేక ధాతువు కొట్టుకొనుట యందురు. పశువు కుడి ఎడమలనుండు క్రింది దవుడలకు లోపలిభాగమునను కాలి యొక్క రక్తనాళములదగ్గరను, కాలిచీలమండల వెనుకవైపున వెండ్రుకలుండెడు ఉబ్బెత్తు భాగములోను, తోకమట్ట మొదటిభాగములోను ధాతువును చూడవచ్చును. బొటనవ్రేలుగాక చేతియొక్క వాలుగువ్రేళ్ళచేత శుద్ధరక్తనాళములుండు ఎముకలతో కూడి ఆదిమి చూచిన ధాతువు స్పష్టముగా కొట్టుకొనుట తెలియును. నాడి మనవ్రేలు

నకు తగులుటకు కారణమేమన హృదయకోశ మెల్లప్పుడును వికసించుటయు, ముడుచుకొనుటయు జరుగుచుండును.

సుఖముగానుండు గొడ్లకు ఒక నిమిషమునకు 45 నుంచి 60 వరకును ఇంతకు హెచ్చు తగ్గులుండిన ఆ జంతువు ఆనారోగ్యముగా నున్నదనియు గ్రహించవలెను.

రక్తనాళముల కదలిక

రక్తనాళముల కదలికను డాక్టర్ బర్డోన్ సాండర్‌ప్ దొరగారు దుర్భిణీయంత్ర సహాయముచే కనుగొనినప్రకారము నాడియొక్క కదలిక ఈదిగువ రీతిగానుండును. హృదయకోశము ముడుచుకొనుటకు ఆరంభింపగనే హృదయ పార్శ్వమునందు పెదరక్త నాళమునందుండు రక్తముకదలుటకు ప్రారంభించును. జఠరికభాగము ఆసగా ఆకలి పుట్టించు భాగముకూడ ముడుచుకొనునపుడు రక్తపుపోటు ఆసగా కదలిక హృదయ కోశమువద్దనుండు ఒక గుండ్రనితిత్తికి తగులును. జఠరిక ముడుచుకొనునపుడు రక్తపు పోటు హృదయమువైపునకు పోవును. ఈప్రతిరక్తపు కదలిక రక్తప్రవాహమువైపునకు నిమిషమునకు 90 ఆడుగుల వేగమువంతున ప్రవహించును.

నాడియొక్క కదలిక' పైనచెప్పిన రెండు కదలికలవలన దుర్భిణీయంత్రముపెట్టి పరీక్షించగా ఈక్రిందివిధముగా నుండునని తెలియుచున్నది. మొదటిరక్తపు కదలిక గుండెపు నిలువుగా పైకిపోవుటచేతను, రెండవది క్రిందికి దిగుటచేతను నాడియొక్క కదలిక కలుగును. ఒకటితరువాతనొకటి సమ్మిళితగా క్రిందికిని పైకిని తిరుగుటచేత నాడి కూడ సమ్మిళితమగుచున్నది. ఒకకదలికకు మరియొకకదలికకు మధ్యనుండు విశ్రాంతి సమయ మును కనుగొనుట హృదయము ముడుచుకొనుటలనుబట్టి సరిగా కనుగొనవచ్చును. ఎటు లన ఒకకదలిక జఠరిక ముడుచుకొనునపుడు గలుగు గట్టితనమువలన యేర్పడును. రెండవ కదలిక హృదయమునకు ఎడమపార్శ్వమునందుండు పెద్దరక్తనాళముయొక్క మడత ముడుచుకొనుటచేత బిగువుగలిగియుండును.

కదలికల వ్యత్యాసము

ఈరెండుకదలికలు కొన్నికొన్ని విషయములలో ఇతరవిషయములకన్న అవియే వ్యత్యాసముగా లేటలెల్లముగా తమకదలికను తెలియుచుండును. ఈవ్యత్యాసములకు కారణము వానివానికి సంబంధించిన ముడతలు చాలపని చేయవలసియుండును. అదియునుగాక హృదయము కదలుటకు కారణము ఆకస్మికముగా రక్తనాళములు ముడుచుకొనుటవలన గలుగు బిగువుతనమైయున్నది.

జఠరిక ముడుచుకొనుట ప్రారంభమైనతోడనే నెత్తురుగొట్ట సముదాయమంతయును, ఆ నాళములలోనుండు కదలికయు ఒకేసారిగ అతిత్వరికముగా హెచ్చిపోవును. ఆరంభమునలో రక్తనాళములు రక్తప్రవాహములకు లోనుగాక సరియగు స్థితిలోనికి

పదిదుక్కలకు తరువాత దున్నినవాడు పాపాత్ముడు.

పట్టును. ఈ కదలికలకు మధ్యనుండు విశ్రాంతి సమయము నాళములలో రక్తము పూర్తిగా ప్రవహించునపుడు ఎక్కువగ నుండును. రక్తప్రవాహపు వడి హెచ్చినపుడు విశ్రాంతిసమయము తగ్గును.

నాడిని తెలిసికొనుట

వ్యాధిని తెలిసికొనుటకును, చికిత్స చేయుటకును ముందుగా నాడిని పరీక్షింప వలయును. ఈ నాడి పశువు హృదయము నుండి శరీరమంతకును రక్తము వ్యాపింపజేయు ముఖ్య రక్తనాళములలోని రక్తప్రవాహమువలన కలుగుచుండును. ఆరోగ్యస్థితియందు ఈ నాడి దెబ్బలసంఖ్య పశువువయస్సునుబట్టి మారుచుండును.

పశువుయొక్క రోగలక్షణములను పరిశీలించునపుడు నాడి కొట్టుకొనుటను గూర్చి కూడ పరీక్షింపవలయును. ప్రతిరోగ విషయమున నాడిని, హృదయమును పరీక్షించినయెడల రోగలక్షణములను కనుగొనుటకుగాని, తరువాత చికిత్సచేయుటకుగాని మిక్కిలి కష్టమగును. అప్పుడప్పుడు నాడియందు కలుగు మార్పులను బట్టి అది ఒకటని వెంటనే తీర్మానింపరాదు. హృదయ పరీక్షయైన తరువాత నాడిని పరీక్షించిన యెడల రోగనిర్ణయము నకు కొంతవరకు ఉపయోగించును.

నాడికొట్టుకొనుటలో వ్యత్యాసములు

చాలారోగములలో నాడికొట్టుకొనుటకు గల భేదములనుబట్టి రోగముయొక్క ముఖ్యలక్షణములను తెలిసికొనవచ్చును. హృదయమునుండి రక్తనాళములలోనికి పోవు రక్తప్రవాహముచే ఈనాడి కొట్టుకొనుట జరుగును. పశువు ఆరోగ్యస్థితి యందున్నపుడు తన హృదయమును ముడుచుకొను నప్పుడెల్ల నాడి కొట్టుకొనుటయని యిదివరకే చెప్పబడెను. మొట్టమొదట చేసిన హృదయపరీక్షను బట్టి నాడి ఆగి ఆగి కొట్టుకొనుచున్నదో లేక తరచుగా ఆగక కొట్టుకొనుచున్నదో పూర్తిగా ఆగిపోవు స్థితిలోనికి రానున్నదో తెలిసికొనవచ్చును. నాడి యెక్కువ కొట్టుకొనుటను బట్టి ఆదియొక రోగలక్షణముగ గ్రహింపరాదు. కారణమేమన కొత్తమనిషి పశువుయొద్దకు వచ్చినపుడుగాని నెమరు వేసినవెంటనేగాని పరుగులు పరియుస్థితిలో లేకపోవుటవలనగాని, ఏమీ మొదలగునవి చేసినప్పుడుగాని నాడి క్రమము తప్పి కొట్టుకొనును.

త్వరగా కొట్టుకొనుట

పశువు సరియగు ఆరోగ్యస్థితియం దున్నప్పటికన్న ఎక్కువపర్యాయములు కొట్టుకొనుటయే త్వరగకొట్టుకొనుట యనబడును. మంచి ఆరోగ్యవంతములగు కొన్ని పశువులు మాత్రము వానినాడి మామూలుగా కొట్టవలసిన వేగముకంటె కొంచెము త్వరగ కొట్టుకొనును. జీర్ణమునకు సంబంధించిన అవయవములు అలసియున్నపుడు, పనిచేయుటకు ఎక్కువైనపుడును నాడిత్వరగా కొట్టుకొనును. జ్వరముయొక్క ప్రారంభదశయందుకూడ నాడి శీఘ్రముగా కొట్టుకొనును.

పాన్పుమంచిదిగాచూచి పసరిమును కట్టాలి.

నెమ్మదిగా కొట్టుకొనుట

ఈనాడియొక్క నడకయంతయు పైనచెప్పిన త్వరితనాడియొక్క నడకకు వ్యతిరేకము, నాడి నెమ్మదిగా కొట్టుకొనుటయన పశువు ఆరోగ్యస్థితియం దున్నప్పుడు కొట్టుకొను పరిమితికంటె తక్కువగా కొట్టుకొనుట. మెదడు సంబంధమగు రోగములవలనను, రక్తప్రవాహ లోపములవలన కలిగిన జబ్బులవలనను నాడి నెమ్మదిగా కొట్టుకొనును.

ఈనాడి విషయములో సాధారణ్యపు నాడి ఒకసారి కొట్టుకొనుటకు పట్టుకాలము కన్న దీనికిపట్టుకాలము తక్కువైయుండును. కాని సాధారణ్యపునాడి 45 సార్లు కొట్టుకొనవలసియుండినయెడల త్వరితనాడి 50 సార్లవరకు కొట్టుకొనును. సాధారణ్యపునాడి నిమిషమునకు 45 పర్యాయములు కొట్టుకొనును. దీనికి కొంచము మధ్యస్థముగా ఆగుటయే.

శ్వాస

ఆరోగ్యవంతమగు పశువు గాలిని మెల్లగను దీర్ఘముగను పీల్చుట విడుటలు జరుగుచుండును. పశువు ఆయాసముగానుండు సమయమునందును, పనిచేయుచున్న సమయమునందును ఆవలించుట దగ్గుట మొదలగు గుర్తులు కనబడును. శ్వాసకొంచెము వేడిగానుండును. జ్వరమువచ్చినప్పుడు ఆది విడుటగాలియును దానిఉష్ణము వేడిగానుండును. స్టెతస్కోపుతో చూచినయెడల ఉచ్ఛ్వాస నిశ్వాసములు పీల్చుటలో గలుగు భేదములు తెలియును. శ్వాసపీల్చునప్పుడు గలుగు శబ్దము తూములోనికి గాలి జొరబడునప్పుడుండు శబ్దమువలె వినబడును. ఊపిరితిత్తులునప్పుడు ఇంత శబ్దముండదు. ఊపిరితీయునప్పుడుండు శబ్దము విడచునప్పుడుండు శబ్దమునకంటె మూడునాలుగు రెట్లెక్కువగానుండును.

త్వరగా పీల్చుట

చాలావ్యాధులయందు పశువుగాలిని త్వరగాపీల్చును. ఆట్లుపీల్చుటకు రక్తప్రవాహమునుబట్టియు, ప్రవాహ ఆవశ్యకతనుబట్టియు జరుగుచుండును. అతిశ్రమపరిశ్రమ చేసినపుడు రక్తము త్వరగా ప్రవహించుటకాన త్వరగా గాలినిపీల్చును.

కష్టముగా పీల్చుట

కష్టముగా గాలినిపీల్చుకొనుటకూడ వ్యాధియొక్క ముఖ్యలక్షణమే. అదిఅనేక కారణములవలన గలుగుచుండును. ఊపిరితిత్తులయొక్క వాపులకు కారణము ఉచ్ఛ్వాస నిశ్వాసముల వాపులయే. ఆట్లు ఆవుటవలన బాధకూడనుండును. శ్వాస మనకు వినబడకపోయినంతమాత్రమునే పశువునకు వ్యాధియున్నదని చెప్పుటకష్టము. ఒక్కొక వ్యాధిసోకినపుడు పశువు గాలిని అతిత్వరితముగను, మిక్కిలి వేడిగనుపీల్చును. గాలిని కష్టముగపీల్చునప్పుడుగూడ ఒకవిధమైన వ్యాధికి రోగచిహ్నమని భావింపవచ్చును.

ఊరిముందర చేసైనా, ఊలవపొట్టు అయినా మూరియొకకొండ్ర దున్నుశానటుండిఎద్దు.

ధ్వనియుతమగు శ్వాస

దీనినే గురకయందురు. ఇది మెదడునందు పుట్టినవ్యాధివలన కలుగును. ఉచ్ఛ్వాస నిశ్వాసములు స్పష్టముగను బలముగను త్వరితముగను యున్నంతవరకు ఆపాయము మాటకే యుండదు. కాని ఉచ్ఛ్వాస నిశ్వాసములయొక్క బలము, త్వరితము తగ్గగనే ప్రమాదము ముఖ్యమైనది హృదయకోశమై యున్నది. ఈసమయములో ఆపాయము కలుగునని గ్రహించవలెను. ఊపిరితిత్తులు జబ్బుగనున్నచో ఊపిరి దురుముగను, పిగరముగమున్నచో మందముగను దీసికొనును. ఆరోగ్యవంతమగు పశువు ఊపిరి సమశీతోష్ణముగనుండును. రోగపశువు విడిచుగాలి చల్లగనున్నచో కష్టసాధ్యము. ఊపిరిదీయుట కష్టముగానుండి గురకశబ్దము ఊపిరితిత్తులయందు వినిపించినయెడల ఊపిరితిత్తులలో శ్లేష్మమున్నదని గ్రహించవలెను.

ఆరోగ్య లక్షణములు

పశువు సుఖసితియందుండునపుడు గుంపులో కలిసి మెలసి వలసినప్పుడు మేత మేయుచు కాలమెరిగి సెమరు వేయుచుండును.

చెవులు మాటిమాటికి ఆడించుచు నిక్కించుచు ఆనందముతో నుండును.

ముక్కు మూతి కాంతివంతమై చెమ్మగిలి యుండును.

కన్నులు నిర్మలముగ కాంతిగ నుండును.

చర్మము మృగువుగనుండి చెంబులకిలు చర్మముమీద వ్రాలి యుండును.

పశువు ఒకదాని నొకటి నాకికొనుచు కాలుచేతములుగ పేడనేయును. అపేడ మెత్తగానుండును.

మూత్రము ధారాళముగా నాపుకోలేకుండ పోయును.

యజమానియందు ఉత్సాహముగా నున్నదని ఒక విధమగు ప్రేమదృష్టిని చూపించును.

ఏ అవయవమందును వాపుగాని పుంటుగాని లేకుండును.

పశువునకు ఆకలికలుగుట, సరిగా వీల్చుట, బాగుగా పేడవేయుట మొదలగు నవి సక్రమముగా జరుగుచున్న యెడల ఆరోగ్యముగా నున్నదని గ్రహించవలెను.

అనారోగ్య లక్షణములు

కొమ్ములు వెచ్చగను, మూతిని చెమ్మలేక, మూత్రము పసుపుపచ్చలై కొంచెము కొంచెము పోయుచు పేడగట్టిగావేసి, మేతనాని మిక్కిలిదామునొంది, మందవిడిచి మూరుగుచుపోయి నల్లకప్పువేసి యుండినయెడల అనారోగ్యముగా నున్నదని గ్రహించవలెను. ఇక ను శరీరము వెచ్చగను, పొడిదనము గలిగి, ఆకలిసంకటించుట, మలబద్ధకము నిస్సత్తువ మొదలగు లక్షణములుకూడ గలిగియుండును.

ఆవుపాలు : గేదెపాలు

ముఖపరీక్ష

ముఖము పశువుశరీరమునకు ఆద్దమువంటిది. ముఖలక్షణములను బట్టి శరీరమందలి రుగ్మతలను తెలిసికొనవచ్చును. శ్వాససంబంధమగు వ్యాధుల యందు ముఖమును మాడుచు కొని ఆందోళనలను చేయును.

రక్తసంబంధమగు రోగములందు పెదవులు ముఖము వెలవెలబారును.

వాతసంబంధమగు రోగములందు ముఖము కాంతి హీనముగా నుండి మంచి లక్షణములే కలిగియుండును. శరీరము మెరుపుగానుండును.

మూత్రసంబంధమగు రోగములందు ముఖము కాంతి హీనముగా నుండును.

మెదడు సంబంధమగు రోగములందు ప్రత్యంకర వ్యాపకముగా ఉండి నేత్రము లలో దోషముండును.

నేత్రపరీక్ష

పశువు నేత్రములు ఎరుపురంగుగానుండి పునులు కట్టుకుండిన యెడల కాళరోగ మనియు, నేత్రములు పసుపురంగుగ నున్న కామిల రోగమనియు కన్నులవాచి నీరు గారుచున్న వాతరోగమనియు గ్రహించవలెను.

నాలుక పరీక్ష

పశురోగనిదానమునందు నాలుక పరీక్షయవసరము. పశువు నాలుకను బాగు బాగుగా చాపునట్లు చేయవలెను. మంచి వెలుతురునకు తీసికొనివచ్చి వైద్యుడు ఎదురుగా నిలబడి నాలుక సైభాగమంతయును జాగ్రత్తగా పరీక్షించవలెను. సామాన్యముగా పశువులలో కొన్ని నోరు తెరువనియ్యక నానాచిక్కులు పెట్టును. అట్టి సమయములో జాగ్రత్తగకట్టివేసి బలవంతముగానైనా పరీక్షించవలెను. నాలుకయొక్క ఆకారము, సైజు, ప్రక్కభాగములు ఎట్లున్నది తెలిసికొనవలెను. నాలుక మందముగా నున్నదో, పలుచగానున్నదో, వ్రేలాడుచున్నదో కనుగొనవలెను. నాలుకయొక్క సైభాగము మెత్తగా, కాంతిగానున్నదా? లేక ఎండియున్నదా? పాచిబట్టి వాసన వేయుచున్నదా? రంగు ఏరీతిగానున్నది పరీక్షింపవలయును. దీనినిబట్టి ముఖపరీక్ష, దంతపరీక్ష చేయవలెను.

రక్తసంబంధమగు రోగములలో నాలుక ఎరుపురంగుగానుండి పలుచబారి కాళగానుండును, వాతరోగములలో నాలుక మొద్దుగా తెలుపుగా ఒకవిధమగు వాసనగానుండును. ఇట్టిసమయములలో దంతములమీదట్టు పాచియుండును. అంగిటి మాండ్లు తెరుగును. జీర్ణరోగములందు నాలుకపాచి తెలుపుగా, కొంచెము వాసనగా, మెత్తగా నుండును. మలబద్ధకముగానున్నపుడు నాలుకమీద పాచికట్టును.

పశువులకుకూడ వాత, పిత్త, కఫము లున్నవని తెలిసికొనుము.

మలపరీక్ష

పశువు శరీరములో ఆహారము జీర్ణముకొంది సారరూపముగను, కిట్టరూపముగను ప్రేగులలోనున్నపుడు సారభాగము రసాయనములు మున్నగు నాళములద్వారా హృదయమునకు పీల్చికొని పోబడును. మిగిలిన కిట్టభాగము ద్రవ్యశూన్యమై గట్టిపడి పేడ రూపముగ బయటకువచ్చును. ఇట్లు సక్రమముగా రాకపోయిన పశువు పలువిధరోగముల పాలగును.

ప్రతిదినము ఎన్నిసార్లు పశువు పేడవేయుచున్నది, పేడరంగు, వాసన ఎట్లున్నది కనుగొనవలెను. పేడచల్లగా, దుర్గంధముగ జిగటగ నున్న వాతరోగమనియు, గట్టిగా, వేడిగా, మెరుపుగా, వంటలువంటలుగా నున్న కొకిరోగమనియు, ముక్కలి పలుచగ, తోరణకృష్ణ చేసినట్టుకొని కొంతసేపు గుగ్వినగా నున్న జలుబు రోగమనియు గ్రహించవలెను.

మూత్ర పరీక్ష

మూత్రపిండములకు సంబంధించిన కొన్నివ్యాధులకు మూత్రపరీక్ష చేయు రోగలక్షణములు కనుగొనుటకు ముఖ్యసాధనము. కాని రోగనిర్ణయముచేయుటకు పూర్వము ప్రతివైద్యుడును ఒకగాజుపాత్రలో ఆవ్యాధిగల పశువుమూత్రమును పోసి దానిలో ఒకచుక్క మహోద్రావకమును వేసి దీపపుబుడ్డిమీదగాని, స్పిరిట్ ల్యాంపుమీదగాని కాచవలెను. కాచినపిమ్మట మూత్రముమీద ఒకవిధమైన పదార్థము తేరుకొనును. తేరుకొనిన పదార్థముమీద ఆద్రావకపుబొట్టునేసినపుడు ఆది కరుగనియెడల పశువునకు శుక్లనష్టమున్నదని తెలిసికొనవలెను. అది విరిగినయెడల జబ్బులేదని గ్రహించవలెను.

ఒకగ్లాసులో మహోద్రావకపుబొట్లు ఒకటిగాని రెండుగాని వేసినతరువాత కొంచెము మూత్రమును గ్లాసులోపలిభాగపు ప్రక్కన ఆంటుకొని జారునట్లుపోయవలెను. ఆ మహోద్రావకమును ఈ మూత్రము కలసినచోట ఒకవిధముగు తెలుపుపదార్థము పలయాకారముగా నేర్పడును. ఈపదార్థమునొక్క ఘనపరిమాణము ఆమూత్రములో శుక్లమే గాక తదితరపదార్థములుకూడ కలసియేయుండును. ఏకరటివిధానమే రూఢిగా తెలుపును. ఆదియే శ్రేష్ఠము.

రంగునుబట్టి వ్యాధులు నిర్ణయించుట

సామాన్య మూత్రస్వభావము లేత ఎఱుపురంగుగాని, పిలిరంగుగాని, యుండును. ఒక్కొక్కపుడు ముదురు ఎఱుపురంగుగానుండును. నలుపురంగుగానున్నచో వ్యాధి ఎక్కువగా నున్నదనియు, పలుచగానుండి కొంచెము తెలుపుగానున్న వాతరోగమనియు, పసుపుపచ్చగానుండి కొంచెము తెలుపుగానున్న వాతరోగమనియు, పసుపుపచ్చగానుండి ఎక్కువపేడిగానున్న జ్వరమున్నదనియు, మూసము కడిగినవిరువలెనున్న మూత్రము వెంట రక్తము పోవుచున్నదనియు గ్రహించవలెను. మూత్రము పోయునపుడు భూమిమీద నురుగు బాగుగాకట్టును. ఏవ్యాధియు లేని పశువు మూత్రము తెలుపురంగుగానుండి అంతవేడియుండదు.

భేషజకల్పము

పదునొకండవ భాగము

ఓషధీర్నా మరూపాభ్యాం జానతే హ్యాజపా వనే
అవిపాశ్చైవ గోపాశ్చ యే చాన్యే వనవాసినః.

అరణ్యములందుగు మేకలను గొల్లలను అనుభవమును మేఘువారును, వనములందు నివసించు వారును, ఓషధుల యొక్క పేర్లను, వాటియాకారములను తెలిసికొని యుందురు.

ననామజ్ఞానమాత్రేణ రూపజ్ఞానేనవాపునః
ఓషధీనాం పరాం ప్రాప్తి కశ్చిద్వేదితు మర్హతి॥

నామములను, రూపములను తెలిసికొనినంత మాత్రెమున ఓషధులయొక్క సంపూర్ణజ్ఞానము నెవడును పొందజాలడు.

యోగ విన్నామరూపజ్ఞస్తా సాంతత్త్వ విదుచ్యతే
కింపునర్యో విజానీయా దోషధీః సర్వథా భిషక్॥

నామములను రూపములను తెలిసికొని ప్రయోగించు విధమును తెలిసికొనిన వాడు ఓషధుల యొక్క తత్వములను తెలిసినవాడని చెప్పబడును.

యోగమాసాం యో విద్యాద్దేశ కాలోపపాదితమ్
పురుషం పురుషం వీక్ష్య సవిజ్ఞేయో భిషక్తమః॥

ఏ వైద్యుడు ఓషధులను సర్వవిధముల తెలిసికొనునో వాడు ఓషధులయొక్క తత్వమును తెలిసిన వాడని వేరుగ చెప్పవలయునా? ఎవడు ప్రతిమానవుని పరీక్షించి దేశకాలముల ననుసరించి ఓషధులయొక్క ప్రయోగమును తెలిసికొనునో వాడు భిషగ్వరుడుగ నుండును.

యథావిషం యథాశస్త్రం యథాగ్ని రశనిర్యదా
తథౌషధమ విజ్ఞాతం విజ్ఞాతమమృతం యథా॥

పాడి పశువును మిక్కుటముగా మేపరాదు.

తెలిసికొనకుండ ప్రయోగింపబడిన ఔషధము విషముపలెను శస్త్రముపలెను అగ్నిపలెను పిడుగుపలెనుండును. తెలిసికొని ప్రయోగింపబడిన ఔషధము అమృతము పలెనుండును.

ఔషధం హ్యనభిజ్ఞాతం నామరూప గుణైస్త్రిభిః
విజ్ఞాతమపి దుర్యుక్తమనర్థాయోప పద్యతే॥

నామరూప గుణములు ఈ మూడింటితోడను తెలిసికొనబడని ఔషధమున్న, తెలిసికొనియు సరిగా ప్రయోగింప బడని ఔషధము హానికలిగించును.

యోగాదపి విషం తీక్ష్ణముత్తమం భేషజం భవత్
భేషజం చాపి దుర్యుక్తం తీక్ష్ణం సంపద్యతే విషమ్॥

తీక్ష్ణమైన విషముగూడ సరిగా ప్రయోగింపబడినచో శ్రేష్ఠమైన ఔషధముగను, ఉత్తమమైన ఔషధముకూడ సరిగా ప్రయోగింపబడనిచో తీక్ష్ణమైన విషముగనగును.

తస్మాన్న భిషజాయుక్తం యుక్తిజ్ఞాయ్య నభేష్యజమ్
ధీమతా కించితాధేయం జీవితారోగ్య కాంక్షిణా॥

అందుచేత జీవితమును ఆరోగ్యమును కోరునట్టి బుద్ధిమంతుడు యుక్తితెలియని వైద్యునిచే ప్రయోగింపబడిన ఔషధము కొలదిగాకూడ గ్రహింపరాదు.

"చరక సంహిత"

సర్వాణ్యేవ చాభిన వాన్యన్యత్రమధు ఘృత గుడ పిప్పలీ
విడంగేభ్యః తేషాను సమ్యక్త్వావతి క్రాన్తవత్సరాణా దదీతేతి॥

తేనె బెల్లము పిప్పలివాయు విడంగములు వీటినివిడిచి మిగిలిన వన్నియోషధు లను నూతనములగువాటినే యుపయోగించినచో బలముగలవగును. తేనె మున్నగునవి చాలా పాతవియయినచో మిక్కిలి బలముగలవగును. ఆఁతపాతవి దొరకనిచో నొక సంవత్సరము బూర్వపువైనను తీయవచ్చును. కాని ఒకసంవత్సరమునకు లోపుగా తీసినవి పనికిరావు. అనగా బలములేని పగుసనిభావము.

"సర్వావయవసాధ్యేషు పలాశ లవణాదిషు
వ్యవస్థితో న కాలోస్తి తత్ర సర్వవిధీయతే"॥

దుక్కెదుడుకు బలకరమగు పదార్థములు పెట్టుట.

వేళ్ళు మొదలగు సర్వాతయవములను ఉపరోగించు నోషధులను, ఆకులు, లవణములు మొదలగునవియును నియమిత కాలములేకుండ సర్వకాలములయందును దీసిన మందులుపయోగించును.

"విగర్హితా పరామృష్ట మవివన్నం రసాదిభిః
నవం ద్రవ్యం పురాణం వా గ్రాహ్యమేవ విజిద్ధిశేత్॥

దుర్గంధములేనివియు, రసాదులచే విపత్తును పొందినవియు, నగు ద్రవ్యములు గ్రొత్తవిగానున్నను పాతవిగానున్నను గ్రహింపవచ్చును.

"ధూమవర్షానిలక్లేదైః సర్వర్తుమనభిద్రుతే
గ్రాహయిత్వా గృహే న్యస్నే ద్విధ్యౌషధసంగ్రహమ్॥"

పొగ, వర్షము, గాలి, తేమ, ఇవి యేయిబాధలుపుట్టకుండను సోకకుండ గృహమునందు ఔషధసంగ్రహములను యథావిధిగాజేసి యుంచవలెను.

శ్లోతమృద్భాణ్డ ఫలకశిక్యవిన్యస్త భేషజమ్
ప్రశస్తాయాం దిశి శుచౌ భేషజాగారమిష్యతే॥

పత్రఖండములు, మట్టిభండాలు, పలకలు, కొయ్యలు, వీనియందుంచబడిన మందులకు నీరు తేమ సోకకుండ పరిశుభ్రముగాను చిమ్మూసి లేక వుత్తరదిక్కులందుంచినచో శ్రేష్ఠతనొందునవిగా నుండును. ("సుశ్రుత సంహిత")

ఊర్ధ్వ మాచ్ఛాదితే దేశే వస్త్రాద్యైరావృతేతథా
గృహేవా నిర్జనే పూతే భేషజం కారయే ద్బుధః॥

ఊర్ధ్వభాగమున నాలుగు పార్శ్వములయందును వస్త్రాదులచే కప్పబడియుండెడి ప్రదేశమునగాని, పవిత్రగృహమునగాని, జనసమూహములేని గృహమునగాని ఔషధ మందులు చేయవలెను.

ఊర్ధ్వేముఖై శ్శిలాపుత్రై శ్శిలాయాం సుర్దయేత్సదా
తదాహి ద్విగుణం వీర్యం స్యాదీశానముఖో యది॥

ఔషధములు నూరు రాతిని ఊర్ధ్వముఖముగనుంచి, ఈశాన్యముఖమున నూర్చుండి ఔషధమును శుభ్రమున మర్దించినదానికి ద్విగుణవీర్యము గలుగును.

"ఆనుపానమంజరి"

దూడలకు మలబద్ధకము లేకుండ కొపాడుము.



ఔషధములు ప్రాశించు విధానము

ఔషధములు ప్రాశించునపుడు పశువుయొక్క తలను మెత్తిపట్టుకొని కోరుకలేదని ఒక్కొక్క గొట్టమువంతున గాని ఆగగొట్టము వంతునగాని ప్రాశించవలెను. మందులు పోయునపుడు జాగ్రత్తగా పశువుకోరుకలేదని నాలుక నొక్కిపెట్టి యుక్తిగా పోయవలెను. పశువుయొక్కతలను,ముందుపోయుటకు వీలుగ నుండునట్లు మెత్తిపట్టి పశువు ఆటునిటు తూలకుండునట్లు చూచి ముందుప్రాశించవలెను. కొన్ని పశువులు ఆల్లరిచేయుచు, ఆరచుచు క్రిందపడును. అట్లు పడుటవలన పశువునకు ఆపాయము కలుగుటయేగాక ఆహారనాళమునకు దవుడలకు దెబ్బలు తగులును. కొబ్బరి మంగులు ప్రాశించునపుడు జాగ్రత్తగా పశువును చూచుకుండవలెను. దగ్గునట్లు పశువు కినబడినచో పట్టువిడిచి కొంచెముసేపు ఆగి నిచ్చినతరువాత మరల నోటిలో పోయవలెను. వ్యాధిగల పశువునకు ఒకేసారి ఆహార మంతయు పెట్టరాదు. కొంచెముకొంచెముగా పెట్టవలెను. ద్రవరూపములగు మందులు గల సీసాలను (Bottles of Liquid medicines) చేతితో పదిసి ప్రాశించవలెను. పాత్ర అడుగుభాగమున పడ్డయున్నచో దానిలో కొంచెము నీరుపోసి ప్రాశించవచ్చును. దీర్ఘ (Colic) వ్యాధులకు తెల్ల ఆస్పిరిక్ వ్యాధులకు ఎక్కువగా మందులను

కండ పొదుగుగల పశువు అంత సుంచిదికాదు.

వాడరాదు. అట్లు వాడినయెడల పశువునకు ప్రాణాపాయము కలుగును. పశువు మిక్కిలి బలహీనముగానున్నయెడల ఆహారము తినుటకుగాని త్రాగుటకుగాని లేవదీయరాదు. అది లేవలేదనుయుద్దేశముతో శరీరముపై దెబ్బలు కొట్టరాదు. త్రొళ్లితో నటునిటులాగరాదు. బలవంతముగా నటునిటు త్రోయరాదు. పరుండనిచ్చియే సెమ్మదిగా ఆహారము పెట్ట వలెను. అన్నివ్యాధులయందును ముఖ్యముగ తీవ్రదశ (Predomining stage) యందున్నపుడు కఠిన పదార్థములను మాత్రము వాడరాదు.

ఇంతియేగాకుండ మందులు శరీరములోనికిపోయి త్వరగ జీర్ణము కావలెనని ద్రవరూపమగు మందు (Liquid of medicines) లను పోయవలెను. మందు వృథాగా పోకుండునట్లు చేయుటకును సెమ్మది సెమ్మదిగ కొంచెముకొంచెముగా వెదురుగొట్టము తో పెట్టవలెను.

వెదురుగొట్టములు ఉపయోగించుట

సామాన్యముగా పల్లెటూళ్లలోని వైద్యులు వెదురు గొట్టములతోగాని ఇత్తడి గొట్టములతోగాని మందులు పోయుదురు. ఈ గొట్టములు నునుపుగ వెడల్పుగ ఆంతి పొడవు లేకుండునట్లుగ తయారు చేయించి వాడుట మంచిది. గొట్టము లరుకుగ చివరభాగము సూదిమొనవలెనున్నచో పశువుఅంగిటికి నాలుకకు గ్రుచ్చుకొని గాయ ములు (Wounds) పడును. కాబట్టి గొట్టములు నునుపుగనుండి చివరభాగము వెడల్పుగ నుండుటమంచిది.

గొట్టములను వాడినపుడు తోపల పురుగులు, పేళ్ళు, బూజు పగైరాలు లేకుండ చూచి మందులుపయోగించవలెను.

సీసాలను ఉపయోగించుట

గొట్టములకంటె సీసాలతో పోయుటకూడ మంచిపద్ధతియైయున్నది. ఇట్లు పోయుటవలన పశువునోటిభాగమునకు అపాయములు రావు. సీసాను నోటిలోనుంచి పోయునపుడు అది బ్రద్దలుకాకుండ చూడవలెను. తలను మెడకు సమానముగ ఎత్తి పెట్టవలెను. మందులనువాడు సీసాలు కొంచెము పాడవుగ నుండవలెను. మందులను త్రాగించునపుడు అజాగ్రత్తగానుండిన యెడల అనేకవిధములగు ప్రమాదములు సంభ వించును.

సాంక్రామికవ్యాధులలో మందులు త్రాగించుట

(Administration of medicines in contagious diseases)

పెద్దరోగము, కురుమ, గాలికుంటు మున్నగు వ్యాధులలో ఆవుసరమున్నపుడే మందులనియవలెనుగాని అనవసరముగా నెల్లవేళలనీయరాదు. అంటువ్యాధులుగల పశువు

అంటురోగములగల పశువునుండి దూరముగా నుండుము.

అతు వాము గొట్టములు, సీసాలు, తదితరపాత్రలు ప్రత్యేకముగా నుండవలెను. అప్పుడప్పుడు వగరుటితో పనిముట్లను కడుగుచుండవలెను. పైమ్యుకు చెప్పినరీతిగా పథ్యాపథ్యములు చేయించుచుండవలెను. అవసర మున్నపుడు ముప్కరంధ్రముద్వారా మందులు నుపయోగించవచ్చును.

తత్వములనుబట్టి మందులు వాడుట

(Administration of medicines according to constitution)

కొన్నిపశువులు ఆశ్చర్యకరముగునుగుణములు కలిగియుండును. కొన్ని పశువులు మంగను సరిగా జీర్ణముచేసికొనును. మఱికొన్ని ఆట్లుగాక మందులనుసరిగా జీర్ణముచేసికొనక సరియైనఫలితమునుకలుగనీయవు. కొబ్బరిచిప్పలో కర్పూరాదులు చల్లి చుట్టుగుండెనను ఆపశువు యొక్క తత్వమునుబట్టి వానిఫలితము కనబడును. దీనినే పశువుయొక్క గుణతత్వము లందురు. ఒకొక్కప్పుడు పొక్క (Blisters) మందులు వాడినప్పుడు ఆతీగా పని చేసి కొంచెము నష్టము కలిగించును. కొన్ని పశువులకు నిషపుమందులు పెట్టినను జీర్ణము చేసికొని ఎట్టివానికి పాలుగాపు.

పశువుయొక్క నయస్సునుబట్టి మోతాదులు వాడుట

(Dosage according to age)

కొందరు వైద్యులు మందులను నుమారుగ తూచియుండగనే వాడుదురు. ఇది చాల పొరపాటు. మోతాదు ఎక్కువపడవచ్చును. లేక తక్కువపడవచ్చును. కాబట్టి తగుజాగ్రత్తవహించి సరిగామాచి మోతాదులను వాడుట మంచిది. పెద్ద పశువులకంటె చిన్నపశువుల విషయమై చాల జాగ్రత్తగా వాడవలెను. విషపుమందులను మాత్రము అతిజాగ్రత్తగా వాడవలెను. బలముగల పశువులకు మోతాదు నెక్కువ చేయుటపనరము.

మోతాదుల నిర్ణయము

మనుష్యులకు వాడు మోతాదులకంటె పశువులకు నెక్కువగా నీయవలెను. మనము నోటిద్వారా పోసినమందు ఒకమార్గమునుంచి మరియొకమార్గమునకు పోవుట చాల ఆలస్యముగా నాలపపొట్టలోనికి చేరును. కాబట్టి అవిధముగా వాడుమందులు చాల ఆలస్యముగ పనిచేయును. అదియునుగాక ఈమార్గము నాలుగవ తిత్తిలోనికి పోయి పనిచేయుటవలన ఆప్రాంతమందుండు జీర్ణయోగ్యమైన పదార్థమునంతయు ఆమందు చేయబోవుపనిని ఆడ్డగించుచుండును. అందుచేతగూడ నోటిద్వారా వాడినమందులు వ్యాధిని చాల ఆలస్యముగ శాంతింపజేయును.

పశువులయందు మానవులకంటె చురుపుదనము తిక్కువగ నుండునుగాన పెద్దపెద్ద మోతాదులుగా విరేచనముల మందుల (Purgatives) నీయవలెను. అట్లు యిచ్చిన

రోగము లన్నిటిలో సుంకరి ప్రమాదకరమైనది.

యెడల అవి మందమతిగ నుండుటచేత భగించుకొనిన మలినియుండును. మోతాదుల హెచ్చుతగ్గులమట్టి మందులు పనిచేయును. భేది ఉప్పు కొంచెముకొంచెముగా యిచ్చిన యెడల విరేచనము సరిగాకాదు. తయారుచేసిన మోతాదుకంటె తక్కువ యిచ్చినయెడల దానివలన నేమియు ఫలితము కనబడదు. అప్పుడు వైద్యుడు గ్రహించి మరల మందు యిచ్చునప్పుడైనను తగిన మోతాదు నిచ్చునెడల ఫలితము కలుగును.



ఔషధనిర్ణయము చేయుటకు సాధనములు

ఏవ్యాధి కేమందుయివ్వవలెనో నిర్ణయించుటయే ఔషధనిర్ణయము (Prescription) అనబడును. పశువైద్యులందరును తమయొద్ద నొకపుస్తకము నుంచుకొని దానిలో తాము యేయే పశువులకు యేయేసమయములందు ఎవ్యాధికి ఎంత మోతాదు నిచ్చినది, లేనిది విడివిడిగ వ్రాసుకొనుచుండవలెను. శస్త్రము చెసినప్పుడు యెరీతిగ చేసినది, యేమందులు వాడినది వ్రాసికొనవలెను. దినమునకు వారమునకు సంవత్సరమునకు యేయేవ్యాధులలో యెట్టి చికిత్సలు చేసినది ఎన్నిచచ్చినవి మున్నగు విషయములు ప్రత్యేకముగా ఒక బుక్కులోవ్రాసియుంచవలెను. ఇతరగ్రామములకు వెళ్ళినప్పుడు ఒక ప్రత్యేక బుక్కు యుంచుకొనవలెను. పైవిషయములన్నియు వ్రాసికొనినయెడల తా నేమైన మందులు

---

*సూతికావాతముగల పశువులకు వెంటనే చికిత్స చేయుము.

వాడుటలోగాని లేక మందులు యిచ్చుటలోగాని తప్పుచేసినయెడల దిద్దుకొనుటకు వీలుండును. రోగనిర్ణయము చేయుటయే దుర్లభము. అట్లు చేసినప్పటికి ఆ రోగము నకు యేవిధమగుమందు వాడవలెనో జాగ్రత్తగా పరిశీలింపవలయును.

ఔషధములను కలుపుట

ఔషధములను ఉపయోగించునపుడు జాగ్రత్తగా పరిశీలించి సరియైన మోతాదు (Dose) తీసికొని కలిపి పశువున కీయవలెను. లేనియెడల నష్టము హానియు కలుగును. రోగనిర్ణయము స్పష్టముగా గ్రహించినతరువాత చికిత్స చేయవలసిన విధానము బాగుగా ఆర్థమైనయెడల ఎక్కువ మందులను కలుపవలసిన అవుసర ముండదు. ఒక్కొక్కపుడు వైద్యుడు తాను ఆశేషమందులను కలిపియిచ్చినచో వ్యాధిపదురునని తలంచి అట్లు కలిపి యిచ్చును. డాబుసరిచేయును. కొని దానివలన లాభము కలుగకపోవుటయేగాక నష్టము కలుగుటయో హాని కలుగుటయో సంభవించును. కావున మందులను ఇచ్చుట యందు అనుభవముండవలెను. ఇట్టి మందులను కలుపుటపై కొంతవరకైనను జ్ఞానము యుండవలెను.

ఘనపదార్థములను వాడుట

మందులను ఉపయోగించువిషయములలో బాగుగా తెలిసికొనియుండి అనుభవము కూడ కొంతవరకు సంపాదించియుండవలెను. ద్రవపదార్థములుగాక ఘనపదార్థములవాడు నపుడు మాత్రల గురుతునుబట్టి వాడుటకు పూర్వము పశువులోపలి భాగమున నున్న తక్కువపదార్థమంతయు వెడలగొట్టి తరువాత మందు నుపయోగింపవలెను. అనగా విరేచనములపై మందీయవలెను. ఇదివరకుపవలెనాక ఇప్పుడిపుడే నూతనరకముల మాత్రలు, టానిక్స (Tonics) వచ్చుచున్నవి. ఇవి పశువుమింగుటకు వీలగు పరిమాణము కలిగి వానిపైన ఒకవిధమగు పదార్థముచే కప్పబడియుండును. ఘన పదార్థములను మెత్తగా నూరియో, లేక నీటిలో నానవేసియో, ఔషధములలో కలిపి వాడుట మంచిది.

రసములు (Tastes)

తీపి, పులుపు, ఉప్పు, చేదు, కారము, వగరు అని షడ్రసములు. తీపి, పులుపు, ఉప్పు వాతతత్వమునకును; చేదు, వగరు కారము శ్లేష్మతత్వమునకును వైరుధ్యమున కల్పించును. వగరు, చేదు, తీపి రసములు పిత్తవ్యాధుల శమింపజేయును. ఉప్పు, పులుపు, కారము పిత్తరసము ఎక్కువగా నూరుటుల జేయును.

తీపి (Sweet) పుంస్త్వమును వృద్ధిపరచును. పాల నెక్కువజేయును. కన్ను లకు చలువజేయును. శ్లేష్మమును నెక్కువగా బుట్టించును. దీనినే మధురరసము లేక స్వాదురసమందురు.

పిల్లిపెసర, తెవుడు విస్తారముగా మేపరాదు.

పులుపు (Sour) దీనినే ఆమ్లరసమందురు. ఉష్ణమును కలుగజేయును. వాతరోగముల పోగొట్టును. మలబద్ధకమును హరింపజేయును. జీర్ణశక్తిని కలిగించును.

ఉప్పు (Salt) దీనినే లవణరసమందురు. ఎముకలకు బలము కలిగించును. పిత్తశ్లేష్మముల హరింపజేయును. విరేచనము గావించును. క్రిమిని చంపును.

కారము (Pungent) దీనినే కటురసమందురు. ఇది ఉష్ణకారిగా నుండును. రక్తరోగములను హరింపజేయును. పాలను తగ్గించును. జఠరాగ్ని కలిగించును. దీనినే తీక్షణరసమందురు.

చేదు (Bitter) దీనినే తిక్తరసమందురు. రక్తరోగముల తొలగించును. విషపురుగుల కాట్లకు పనిచేయును.

వగరు (Astrigent) దీనినే కషాయరసమందురు. ఇది గాయములను మాన్పును. విరేచనముల కట్టించును. చర్మము మృదువుగా నుండునటుల జేయును.

ఔషధములు చేయుట

(Preparation of medicines)

వ్యాధికి తగినమందును తయారుచేసి ఆవసరమగు వెడల కొన్ని వనమూలికలను దానితో కలిపి ఒకే మందుగా చేయుటానికి ఔషధము (Medicine) అనిపేరు. ఇది అనుభవముమీదనే చేయవలెను. వైద్యుడు మందులను చేయుటలో కూడ జాగ్రత్త వహించి యుండవలెను గాని వాటిని ఉపయోగించునపుడు అతి జాగ్రత్తతో నుండవలెను. ఔషధములు చేయుటలో పూర్వపద్ధతికి ఇప్పటిపద్ధతికి చాల వ్యత్యాసముగలదు. పూర్వమువలె యేమూలికల నుండియో లేక యే యితర పదార్థములనుండియో మనము స్వయముగ మందును తయారు చేసికొన వలసిన అవసరములేదు. రసాయన శాస్త్రజ్ఞులే మనకు మందులలో నుండు మూలికని తీసివేసి వాటిని సరియగు స్థితికి తెచ్చిపెట్టుచున్నారు. కాని పశువైద్యులు ఆవసరమునకు మందు ఒక్కసారిగ మందులను తయారు చేసికొనవచ్చును. అట్లు చేసినయెడల ఆకస్మికముగ వచ్చు వ్యాధులకు కాలయాపన చేయక త్వరత్వరగ చేయుటకు వీలుగనుండును. ఆకుపసరులను ఒకపూటకంటె నిలువ యుంచరాదు. అట్లుంచిన యెడల పశువులకు మరియొక క్రొత్తవ్యాధి కలుగవచ్చును.

లేపనము చేయుట

(Application to the skin)

ఔషధములను కలిపి వ్యాధిగల ప్రదేశములందు ఉపయోగించుటానికి లేపనము అందురు. కొన్నిమందులను ఆముదముతోగాని, వ్యాసలైనుతోగాని, వెన్నతోగాని కలిపి పశువులయొక్క అస్వస్థభాగమునకు ఇంపుసటుల రుద్దవలెను. ఇంకను వాపులను

రోజీకట్టిగల పశువును చీకటిలో నుంచుము.

తగ్గించుటకుకూడ ఈ లేపనము బాగుగా పనిచేయును. లేపనము రోగముల నణిచి వేయును. ఎక్కువగా లేపనము చేసినచో శరీరకాంతిని చెరచును.

క్షారకర్మ

(Application of caustics)

పుండును గానించు మందులను రాచుటకే క్షారకర్మ లేక పాక్కుమందులు వేయుట యందురు. కంతులను కోయుట కంటె క్షారౌషధములను వాడుటే ప్రాశస్త్యమగ నెంచుదురు. జిల్లేడు, చిత్రమూలము, ఆవాలు మున్నగువానిని ఉపయోగించుదురు. ఇంతియే గాపండ ఉత్తరేణి దంటుసి, పరిగడ్డిమసి, మున్నగువాటిని క్షారౌషధములుగా తయారుచేసి లోపలికికూడ వాడవచ్చును,

సీసాలపైన చీట్లు

(Lables upon bottles)

మందుండు ప్రతి సీసాపైనను ఆమందుయొక్క పేరును ఆచికిత్సాలయము పేరును వరుససెంబరును ఒక చీటిమీద వ్రాసి అతికించవలెను. ఏదైన విషపుమందు (Poisonal medicine) ఉన్నయెడల ఆసీసాకు ప్రత్యేకముగా ఒకరంగుకాగితము మీద దానిపేర వ్రాసి అతికించవలెను. కొంచెము విషసంబంధమైనట్టియు ఘాటయినట్టియు మందులను పశువు యజమానునికి వాడుట కిచ్చినప్పుడు ఇవ్వవలసిన మోతాదులకంటె ఎక్కువ వాడినయెడల అపాయము (Danger) కలుగునని చీటివ్రాసి దానిమీద అతికించి యజమానునికిగూడ నొక్కిచెప్పవలెను. వివిధములగు తైలములు, ద్రావకములు, చూర్ణములు, కషాయములు యున్న సీసాలకు వివిధరంగుల చీటీలు అంటించిన యెడల వైద్యులు లోందరభందులమీద నున్నపుడుగూడ పొరబాటు పడుటకు అవసరముండదు. విషసంబంధమగు మందుల నన్నిటిని యితరమందులతో కలిపియుంచక ప్రత్యేకభాగములందుంచవలెను.

పనిముట్లను శుభ్రముగా నుంచుట

సీసాలనుంచు బీరువాలను వారమునకొకపారి పరిశుభ్రము చేయుచుండవలెను. బీరువాలపుండు అద్దములను శుభ్రముగా తుడుచుచుండవలెను. రంభ్రములుపడిన సీసాలను తీసివేయవలెను. ప్రతిదినము నుపయోగించుమందులను, పనిముట్లను ప్రత్యేకముగా ఒకబీరువాలో నుంచవలెను. శస్త్రము చేయు పనిముట్లను కొలత్గ్లాసులను ఉపయోగానంతరము పరిశుభ్రముగా కడిగి తురాయి నుపయోగించుటకు సిద్ధపరచుకొనవలెను.

మందు పోయునప్పుడు దగ్గరుండ చేయుము.

లేహ్యములు

(Electuary)

పశువులకు నాకించి చప్పరింపజేసి తినిపించు వానికి లేహ్యములందుము. ఔషధ ద్రవ్యములను మంచిబెల్లము, కల్లుబెల్లము, లేక నున్నగు మధురద్రవ్యములతో కలిపి చప్పరింపజేయ దగినవిగ తయారుచేయబడు ఔషధములకు లేహ్యములు (Electuary) అందురు. వీటిలో కొంచెము పలుచగ తయారుచేయబడు ఔషధములు కూడ కలవు. లేహ్యములను జేయుటకు ఔషధచూర్ణము, బెల్లము, ద్రవము, తేనె, ఇతర ద్రవ్యములు కావలసియుండును. ఇంకను ఇంగువలో వేయబడు చూర్ణములు (Powders) అన్నియు వస్త్రగాళితములుగనే యుండవలెను.

లేహ్యములను తయారుచేయుటకు జిగురు వచ్చునట్లు తయారుచేయబడిన పాత్ర మవసరము. లేహ్యములను జేయుట యందుగాని, యేయితరఔషధములను జేయుట యందుగాని పనిచేయు వైద్యుడు పనివారలను వివిధమైన చర్మరోగములు లేని వారుగను, చేతులు పరిశుభ్రముగ కడుగుకొనిన వారుగను నుండవలెను.

వెంటవెంటనే మందులువాడుట

(Repeated doses)

ఔషధములు వాడినయెడల అవి చేయుపని మంచి ఫలితముతో కూడుకొని యుండును. కొన్నిమందులను ఒకసారికంటె మరియొకసారి ఎక్కువ యిచ్చినయెడల వానివలన లాభమేమియు కలుగదుగాని పశువుమాత్రము ఓర్పు వహించును. పాషాణము అను విషపుమందును తక్కువయేగదాయని కొద్ది కొద్దిగ వాడినను కొంతకాలమువరకు తేవిధమగునష్టము కన్పట్టదు. కాని కొంతకాలమునకు ఆకస్మికముగా ప్రమాదము సంభవించును. అప్పుడు మరల జాగ్రత్తగా పశువును బరిశీలించి తగిన విరుగుడుమందు అను వాడినయెడల దానిని ఆపాయస్థితినుండి కాపాడవచ్చును.

తూనికలు, కొలతలు

(Weights & Measures)

ఔషధములు తూచుటయందు బహు ఖండితములుగా నుండవలెను. పశువులకు రెండునుంచి 3 ఔన్సులకంటె నెక్కువగ తూచుట యెన్నడును సామాన్యముగ దటస్థించదు. కొన్ని విషయములలో డ్రాముపరకు మాత్రము తూచుటయు మరికొన్ని విషయములలో గ్రైయినువరకు మాత్రము తూచుటయు తటస్థించుచున్నది. ఈ తూనికలకొరకై ప్రత్యేక క్రమములుండును.

కాలిగొట్టు పడినపుడు వీటిలో నుంచవలయును.

ఔషధములు కొలుచుట తేలికయైనప్పటికి వానిని ఉపయోగించుటలో కొన్ని జాగ్రత్తయు నలవాటును యుండవలయును. ఈ కొలతలు గుర్తుపెట్టుటకు గాజుగ్లాసులు ఉపయోగపడును. ఆ గ్లాసుల వివిధ భాగములు కొన్ని గుర్తులు వేసియుండును. కొలతగ్లాసును ఎడమచేతియొక్క బొటనవ్రేలునకును, పిమ్మటి రెండువ్రేళ్ళకును మధ్యగా పట్టుకొని కంటితో సమానమైన యెత్తునకు దీసికొని రావలెను. ఏ సీసాలోనుండి మందును పోయవలెనో ఆ సీసాను ఎడమచేతితో పట్టుకొని దానియొక్క మూతను ఎడమచేతి చిన్న వ్రేలుతో బట్టుకొని యుండవలెను. ఈ మూత విప్రకారము బట్టుకొనుటకై కొంతవఱకు నలవాటు కావలయును. కాబట్టి ఆట్లు జేయుటలో మూతవిడిచి దానిని పగులగొట్టు ఆపాయమునుండి తొలగుటపగాను కొలుచునపుడు దానిని విడిగా నుంచుట యుత్తమము.

ఔషధము లిచ్చువేళలు

(Times of Administration of medicines)

వైద్యుడిచ్చినమందులను యథజమాని చాల జాగ్రత్తగానుంచి ప్రతిదినము నిర్ణీత కాలములకు పశువును బలవంతము చేయుక సాధ్యమైనంతవఱకు ఆది యిష్టముతో గ్రహించునట్లు చేయవలెను. కొన్నికొన్ని మందులు పశువులకు ఉపయుక్తమును, కొన్నిటికి మేత మేసినతరువాతను, మరికొన్నిటికి మేత మేయుటకుపూర్వమును, మరికొన్నిటికి ఎల్లవేళల ఈయవచ్చును యుండును.

ద్రావకములను కలుపుట

చిన్నదూడలకు ద్రావకములు కలిపి వాడవలసి వచ్చినప్పుడు కొన్ని మరబత్తుల వంటి తీపిపదార్థములు కలిపి యిచ్చినయెడల ఆది ప్రీతితో గ్రహించును. కర్పూరతైలము మొదలగు వెగటువస్తువులు వాడవలసి వచ్చినప్పుడు పాలు మున్నగువానిలో కలిగ్రహించవలెను. సీసాలలో పోసియుండు మందులు ఒక్కొక్కప్పుడు అడుగున పేరుకొని యుండునుగాన మందును వాడునపుడు సీసాను బాగుగా కదల్చి పేరుకొనిన దానిని బాగుగా కరుగజేసి తరువాత వాటిని వాడవలెను. అట్లుగాకపోయినయెడల సరియైన మందు అంతయు అడుగున పేరుకొని పోవుటచేత పైనయుండు సారహీనప్రమందును వాడుటచే యీనుమంతయునకు లాభముండదు.

శీతోష్ణస్థితినిబట్టి మందులు చేయుపని

నిద్రను కలుగజేయునట్టి మత్తుపదార్థములు చల్లని ప్రదేశములలోకంటె వేడిగానుండు ప్రదేశములలో త్వరగా పనిచేయును. పచ్చికమీద ఆధారపడు పశువులకు ఇతర జంతువులకన్న మత్తుమందులు త్వరగా పనిచేయును.

విరిగిన భాగమును జాగ్రత్తగా కట్టుకట్టుము.

ప్రేగులలో మందులు చేయుపని

పశువునకు విరేచనములకు మందిచ్చినతరువాత అది లోపలకు పోయి ప్రేగుల (Intestines) లో నుండు మలమునంతయు బయటకు పోవునట్లుచేయును. ఈక్రింద చెప్పినరీతిగా పనిచేయును. పశువు జీర్ణము జేసికొనగా ప్రేగులలో మిగిలిన పిప్పిని ఈ విరేచనపుమందు బయటకు పోవునట్లు చేయును. ఉప్పగానుండు విరేచనపుమందు ఆహారనాళములోని ద్రవము పెక్కువజేయును. భేదిమందులను కొన్నిరకములుగ తయారుచేయుటకు పశువైద్యశాస్త్రజ్ఞులు (Veterinary doctors) ప్రయత్నించిరిగాని అవి నేటివరకు సిద్ధపడి యుండలేదు. ఈక్రింద చెప్పిన భేదిమందులను చాల మంది పశువైద్యప్రవీణులు మంచివిగ నెంచుచున్నారు.

ఆముదము, నేపాళినూనె, ఆవిసెనూనె, సామాన్య భేదిమందుగా వాడవచ్చును. ఇవి త్వరితముగ పెమ్మదిగ విరేచనముల కలుగజేయును. ఆముదమును సామాన్యముగా పశువులకే వాడుదురు. కాని దానిని దూడలకుకూడ వాడవచ్చును. భేదిమందులను వాడినయెడల ప్రేగులలో నిలువయున్నదానిని బయటకు త్రోసివేసి ఆ భాగమును ఖాళీచేసి శుభ్రపరచును. నేపాళినూనె, దుష్టపాపసరు, గురిగింజవేరు, ఆకుపసరు మున్నగునవి ప్రేగులపైనుండు కండరములను బాగుగా మురుచుకొనునట్లు చేయును. ఆ మందులు వాడినప్పుడు అప్పుడప్పుడు బాధ కలుగును. వీని నియమసిన మోతాదు కంటె ఎక్కువ యిచ్చినయెడల కొంచెము నష్టము కలుగును.

మోతాదులిచ్చు క్రమము

గుఱ్ఱమునకు 1 మోతాదు, పశువునకు $1\frac{1}{2}$, గొఱ్ఱెలకు మేకలకు $\frac{1}{6}$ వంతున ఈయవచ్చును. గుఱ్ఱమునకు మూడేండ్లున్నపుడును, పశువులకు ఒక సంవత్సరమున్నర, పశువులకు గొఱ్ఱెలకు రెండేండ్లున్నప్పుడును పూర్తిమోతాదు ఈయవచ్చును.

ఒక నెలనుంచి మూడునెలలవయస్సుగల జంతువులకు పూర్తిమోతాదుమాత్రమే ఈయవలెను. జంతువు పెద్దదగుకొలది మోతాదు క్రమముగ పెంచించవచ్చును. వేడిగల ప్రదేశములలో ప్రమాదమగు ఆనగా విషమును పనమూలికల మోతాదును తగ్గించి వాడవలెను.

నస్యములు
(Using Snuffs)

ఔషధములను ముక్కురంధ్రములలో పిండుట, ముక్కురంధ్రములతో పీల్చించుట అనుదానికి నస్యకర్మ (Snuff for inhalation) అందురు. పెంగలంటి, పీనస, రోంప మున్నగురోగములకు త్రిఫలచూర్ణముతో పీల్చించి తుమ్ములు పచ్చునట్లు చేయవలెను.

ఇంకను శిరోవాతము, మూర్ఛ, ఘ్రాణేంద్రియశక్తి నశించుట, ఊర్ధ్వాశ్వాసరోగము మున్నగువాటికి నస్యకర్మ చేయింపవలెను. ముక్కులలో పురుపులు, ముక్కుపూత, ముక్కుపీనస మున్నగు వ్యాధులలో ఆకుపసరులు, కారముగల ద్రవపదార్థములు పిండ వచ్చును. నస్యములు చేయించుట విషయములలో రోగ నిదానము గ్రహించి అవసరా నవసరములనుబట్టి ఉపయోగించవలెను.

ధూమము (Using smokes)

పొగను ముక్కురంధ్రములగుండ నోటిగుండ పీల్చించుదానికి ధూమము అందురు. రోంపు, ఊర్ధ్వాశ్వాసరోగము, న్యూమోనియా. క్షయ, ఉబ్బసము, ముక్కులనుండి నీరు గారుట, ముక్కురంధ్రములలో దుర్గంధము, దవుడలు బిగబట్టుట, మెడనరములు బిగ బట్టుట, దంతములు దుర్బలమగ నుండుట, తుమ్ములు, పునికిపాట్లు, శిరోరోగములు మున్నగువానికి ధూమపానము నుపయోగించుట మంచిది. ఒక్కొక్కసారి మూడు నాలుగు పర్యాయములు పీల్చించవలెను. సాంబ్రాణి, కర్పూరతైలము, యూకలిప్టస్ ఆయిల్, ముద్దకర్పూరము, వసపాడి మున్నగునవి పొగకు వాడవలెను.

హృదయము, మెడభాగము శిరస్సుభాగములు ధూమముచకు యోగ్యములు. అధికముగాని అకాలమునందుగాని ధూమము చేయించినచో నేత్రరోగములు మొదలి రోగములు సంభవించును. పశువునకు విరేచనములకు మందిచ్చినపుడు, ఎనిమాచేసి నపుడు, విషసంబంధమైన పదార్థములు తినినప్పుడు, చూడిగానుండు పశువులకు ఆకలి, దప్పికగానున్నపుడు, కంతులు, గాయములు, శస్త్రము, మున్నగు వానియందగు ధూమ పానము చేయరాదు. శిరస్సునందును, ముక్కురంధ్రములందును, నేత్రములందును దోషమయున్నచో ముక్కురంధ్రముల (Nostrils) గుండను, కంఠము నాశ్రయించి యున్నచో నోటిగుండను ధూమము పట్టించవలెను.

అంజనము
(Eye salve)

కన్నులలో కలికము వేయుట, కొటుకవలె మందును కండ్లలో పెట్టుట మున్నగు వాటికి అంజనము అందురు. పశునేత్రాంజనము నేత్రములకు హితకరమైనదిగ నుండును. అందువలన దానిని ప్రతిదినమును నేత్రములయం దుపయోగింపవలయును. నేత్రముల యందలి దుష్టజలమును స్రవించిపోవుటకు వారము లేక పక్షమునకొకసారి నేత్రములయందు ప్రయోగింపవలయును. నేత్రములు తేజస్వరూపములుగ నుండునుగాన వానికి శ్లేష్మము వలన భయము గలుగుచుండును. అందువలన శ్లేష్మహరమైన కర్మను చేసినచో నేత్రములకు నిర్మలత్వము కలుగును. నీరు స్రవించిపోవుటచే దుర్బలముగ నుండి దృష్టికి సూర్యునివలన బాధకలుగుచుండగా పగటియందు తీక్ష్ణమైన అంజనమును

నిమిషములకు 34 నుండి 40 వరకు సెమర్లు వేయును.

నేత్రములయం దుపయోగింపరాదు. అందువలన స్రవింపజేయు నట్టి అంజనమును రాత్రియందే ప్రయోగింపవలయును. నిర్మలమైన ఆకాశమునందు చంద్రునివోలె నిర్మలమైన నేత్రములయందు దృష్టి అడ్డులేనిదై ప్రకాశింపును. నేత్రరోగములకు, మందమతి, శిరోభారము మున్నగు వ్యాధులకు అంజనముచేయుట మంచిది.

గండూషము

కషాయములు మున్నగు ద్రవపదార్థములను నోటికి, నాలుకభాగమునకు పుక్కిలింపు చేయుటకు గండూషము (Gargles) అందురు. నోటిలో పరుపులు లేచినపుడు, విషపువస్తువులు తినినచో పొక్కినపుడు, కఫరోగములయందు, నోరు దుర్గంధముగానున్నపుడు పటిక, మాచికాయ, తుమ్మచెక్క, నేరేడుచెక్క మున్నగు కషాయములను వాడవచ్చును. ఇట్లు వాడినయెడల దవుడలకు బలముకలుగును. జిహ్వేంద్రియము (Tongue) రసములను బాగుగా తెలిసికొనును. ఈ ఆహారమందు రుచికలుగును. ఆహార నాళము (Alimentary canal) ఎండదు. పెదవులు (Lips) పగులవు, దంతములు కీణింపవు.

శిరోమర్దన

(Application to the head)

పశువు రెండుకొమ్ములమధ్యను, భ్రూఫలకపు నుడిపడ్డను, ముచ్చిలిగుంటపడ్డను తైలము పూసి చేతితో మర్దనచేయుటయే శిరోమర్దన మందురు. శిరస్సునందు తైలమును పూసినచో పుర్రెయొకల (The head and its bones) కు అధికమైన బలము కలుగును. వెండ్రుకలు దృఢమైనవగుటకలవిగ నుండును. ఇంకను ఇంద్రియములు నిర్మలముగనుండును. చర్మము మంచికాంతి గలిగియుండును. నేత్రమునకు చలువచేయును. పునులు తగ్గును. నల్లపశువులకు చమురు పూయుటవలన తోలు, శరీరము గట్టిపడి మంచి చర్మము కలదిగనుండును. మరియు వాతమువలన బాధపొందదు. కష్టములను వ్యాయామమును (Exercise) సహించును. అన్నిపశువులకు వాతమువలన వేడిమివలన నేత్రము అతి జబ్బు చేసినపుడు చిట్టాముదము గోరువెచ్చగాకాచి పెదవులకు మర్దన చేయుట మంచిది.

వేడికాపులు తీయుట

(Application of heat to the skin)

పశువునకు దెబ్బలు తగిలినపుడు, బెణికినపుడు, వాపులకు, వాతనొప్పులకు, నరములసంబంధమైన రోగములకు, శరీరములో నుండు స్వేదనము (చెమట)ను తీయుటకు, వేడికాపులు తీయుట మంచిది.

మాదలన్నిటిలో కొమ్ముమాద ప్రమాదమైనది.

ఇనుకనుగాని తవుడునుగాని కాచి గోనెపట్టాలోగాని, ముతకగుడ్డలోగాని వేసి కాపులు తీయవచ్చును. ఎప్పుడువేడిగా నుండునట్లు కాచక సమానవేడిలో నున్నప్పుడే కాపులు తీయవలెను. ఇంకను నూనెనుకాచి నిమ్మకాయతో కాపులు తీయవచ్చును. పిటిలో తురకవేపాకు, గాడిదగడపాకు వేసి సలసల కాగనిచ్చి గోరు వెచ్చనిపిటితో వాతరోగములకు శరీరమంతటికి దినమునకు రెండుమూడుపర్యాయములు పట్టించవచ్చును. ఎప్పుడుగా వేడికాపులు తీయరాదు. ఆట్లు తీసినచో శరీరములోనుండు భాగములు కమలును. అవుసరమున్నపుడు తైలములు రాచికూడ వేడికాపులు తీయవచ్చును.

చూర్ణములు (Powders)

కొన్ని మందులను చూర్ణముల రూపమున పశువునకీయవలసియుండును. చూర్ణములయం దుపయోగింపబడు మూలికలన్నియు సాధ్యమైనంతవరకు క్రొత్తవిగను, పుచ్చనివిగను, తమ స్వరూపస్వభావములు కలవిగను నుండవలెను. ఆయా చూర్ణములకు చెప్పబడిన వస్తువులను భాగముల ప్రకారము ప్రత్యేకముగాతూచి ఏకముగకలిపి రోటియందుంచి వెడల్పుమూతిగలపాత్రకు వస్త్రమును గట్టి దానిద్వారా పాత్రిలోనికి పడునట్లు చూర్ణద్రవ్యములపై నాలుగు వ్రేళ్ళతో సరిగానొక్కి త్రిప్పుచు వస్త్రగాళితము చేయవలెను. వస్త్రముపైన మిగిలిన మొదుమును మరలదంచి మరల ఆవిధముగనే వస్త్రగాళితము చేయవచ్చును.

చూర్ణము మెత్తగానున్నకొలది శ్రేష్ఠముగానుండును. కొబ్బరి వీలునుబట్టి దళసరి బట్టయందే వస్త్రగాళితము చేయవలెను. మిరియాలు, పిప్పళ్ళు మొదలగు కొన్నివస్తువులు పూర్తిగా చూర్ణముగాక మిగులును. కాన ఆయా భాగముల ప్రకారము తూచి ఏకముచేసి తరువాత చూర్ణముచేసినచో భాగములయందు వ్యత్యాసమువచ్చును. అందు వలన వస్తువులను ప్రత్యేకముగా చూర్ణముచేసి భాగముల ప్రకారము తూచి ఏకముగా కలుపవలెనని కొందరందురు. కాని ఇట్లు చేసినచో ఎంతశ్రాసుగా కలిసినను వస్తువులను ఏకముగా కలిపి పిమ్మట చూర్ణము చేయునప్పుడు కలియునట్లు సరిగా కలియజేరవు.

చూర్ణద్రవ్యములయందు పెద్దవిగా నుండు వానిని ప్రత్యేకముగా నరికి చిన్నవిగా చేయవలెను. వేళ్లు, పట్టలు, తిప్పతీగె మొదలగు పచ్చిద్రవ్యములను ఎండించియే చేయవలెను. బెల్లము, ఎండుకొబ్బరి మున్నగువాటిని మెత్తగాదంచి చూర్ణముచేసి కలుపవలెను. ఏఔషధులైనను దంచకుండ నిల్వయుంచినయెడల సంవత్సరమువరకు వాడుకొనవచ్చును. వానిచే చూర్ణించినయెడల రెండుమాసములకుపైన గుణము (Virtue) తగ్గిపోవును. సిద్ధమైన చూర్ణములను సీసాలలోగాని పింగాణిజాడీలలోగాని క్రొత్తరేకు డబ్బాలలోగాని పోసియుంచవలెను. అవణములు క్షారములు ఆమ్లరస పదార్థములు కలసిన ఔషధములు ఎటువంటివైనను రేకు డబ్బాలలో పోయరాదు. చూర్ణములన్నియు

వారములన్నిటిలో శిలామేహ వాతము తగ్గుట కష్టము.

రెండు మాసములకుపైన నిర్వీర్యములగునుగాన తరువాత వాడకూడదు. పైకి చూచుటకు కొన్ని తుట్టెలుకట్టును. కొన్ని తుట్టెలు కట్టపన్నను గుణవంతములుకావనితీసివేయవలెను.

లవణములు (Salts) కలసినచూర్ణములు వర్షాకాలము నందు చెమ్మగాలి తగిలి మొత్తబడి నల్లబడును. ఆట్టి సమయములందు దానిని ఎండబెట్టినచో స్వరూపమును బొందును. చూర్ణములు కొంచెము ప్రాతబడినప్పుడును, గడ్డలుకట్టినపుడును కూడ ఎండించి నలిపి వస్త్రగాళితమును జేసినచో స్వరూపమును బొందును.

మనము మందులను కలుపుటకుముందు యేయే చూర్ణము యెంతెంత కావలసి యుండునో సరిగా తూచి తరువాత వానిని కలుపవలెను. వివిధచూర్ణములను కలిపిన తరువాత పశువుల కీయవలసిన మోతాదుల ప్రకారము వాటినిభాగించిశుభ్రమైన కాగితములలో పొట్లములుకట్టి ఈయవలెను. పశువుపశు ఈయగా మిగిలిన చూర్ణము సీసాలోగాని శుభ్రమైన ఆట్టపెట్టెలోగాని యుంచి మూతవేయవలెను. చూర్ణములలో విషసంబంధమగు చూర్ణములు కలిసినపుడు పశువునపనాడు మందుయొక్క మోతాదును బట్టి దానిని జాగ్రత్తగా త్రాసులో తూచి కలుపవలెను. సాధ్యమైనంతవరకు ఆవసర మైన దానికంటె ఎక్కువ చూర్ణమునుకలిపి నిలువయుంచరాదు. అట్లు ఎక్కువ మిగిలి యుండుట తటస్థించినను దానిని పాడిప్రదేశములో జాగ్రత్త పరచవలెను.

రసములపుట్టుక

మధురరసము భూమియుదకముల చేతను, ఆమ్లరసము భూమి, అగ్ని, వాయువుల చేతను, లవణరసము ఉదకము, అగ్నుల చేతను, పగరురసము వాయువు, అగ్నుల చేతను, తిక్తరసము ఆకాశము, వాయువుల చేతను, కషాయరసము భూమి, వాయువుల చేతను, ఈరీతిగా పంచభూతములలో రెండేసి కలియుటవలన ఒక్కొక్కరసము పుట్టుచున్నది.

గుణము(Virtue)

లోపలకుగాని, బయటకుగాని వాడినయెడల ఒకముఖ్యమగు ఫలితము కలిగించు నట్టి ఓషధియొక్క స్వతస్సిద్ధలక్షణమునకే గుణమునని అందురు. భూమియందు గురుత్వమును, ఉదకమునందు స్నిగ్ధమును, అగ్నియందు తీక్ష్ణమును, వాయువునందు వేగమును, ఆకాశమునందు లఘుత్వమును ఈరీతిగా పంచభూతములపై అయిదుగుణములు కలిగియుండుటయేగాక ఈ గుణములయందె యితరగుణ సంచయములును కలిసి యున్నవి.

శక్తి (Power)

ప్రతిపదార్థమునొక్క శక్తిని తెలిసికొనుట ముఖ్యము. ప్రపంచ మంతయును సూర్య చంద్ర వ్యాప్తమగుటచేత ద్రవ్యాశ్రితమైన శక్తులు తరచుగా ఉష్ణముగ శీతల

నిమిషములకు 45 నుంచి 50 వరకు నాడి కొట్టుకొనును.

ముగ నుండును. ఉష్ణమును కలిగించునవి శిరోభారము, మందమతి, చెమట, మంటను కలిగించును. శీతమునం కలిగించునవి రక్తమును వృద్ధిజేయును. వేడినణుచును. రక్తసంబంధముగు వ్యాధులలో వాడవచ్చును.

రసధాతువులు చెడుట

రసధాతువు చెడినపుడు పశువునకు ఆహారమునందు ఇష్టములేకుండుట, రుచిని తెలిసికొనలేకపోవుట, శరీరము బరువుగ నుండుట, శొప్పలుగనుండుట, అకాలమునందే శరీరము ముడుతలు పడుట, శరీరము కృశించుట, మున్నగు లక్షణములుండును.

రక్తము చెడినప్పుడు దొమ్మ, గురక, జబ్బవాపు, చర్మవ్యాధులు అనగా తీట, ఏనుగగజ్జి, నుసినిమ్ము, రక్తచెల్లి కలుగును.

మాంసము చెడినపుడు కండలు లుమ్ము. [illegible] ఎముకమీదనే ఎముక పెరుగుట, పంటిమీదనే పన్ను పెరుగుట, దంతములయందును ఎముకలయందును పగుళ్ళుగొట్టబడుచున్నట్లు బాధ, శూల జనించుట, చర్మమునందు దోషములు జనించుట, కలుగును.

మిక్కిలి నూలుముగ నున్నట్టియు, మిక్కిలికృశించి నట్టియు, శిథిలముగనున్న మాంసము ఎముకలం కలిగినట్టియు, దుర్బలముగనున్నట్టియు స్వల్పాహారమును కలిగినట్టియు, స్వల్పముగు శక్తికలిగినట్టియు, పశుశరీరములు వ్యాధులను సహింపజాలవు. ఈలక్షణములకు విపరీతలక్షణములుకల శరీరము వ్యాధులను సహింపగలుగును.

మాత్రలు (Pills)

మాత్రలను చేయుటయందు మిశ్రంగుటకు వీలగు పరిమాణము గలిగియుండవలెను. పదార్థములు గలియునటుల జిగురు, బెల్లము, ఆముదము, వ్యాసులైను మొదలగు వస్తువులు ఉపయోగింపవలెను. నిమ్మ, సారింజ, వెలగకాయలంత మాత్రలను ఉపయోగించునపుడు పశువులకు కోపము తెప్పింపకుండ దానిసాధ్యము పట్టుకొనవలెను. అప్పుడు కుడిచేతి మూడువ్రేళ్లతోను మాత్రనుగట్టిగ పట్టుకొని తనచేతిని ఆంగిటి పరకు పోనిచ్చి ఆమాత్రను విడిచి సెమ్మదిగా చేతిని లాగుకొని, నాలుకవిడిచిపెట్టవలెను. మాత్ర లోపలికి పోయినది లేనిదినిచూచి దానితలను పదలిపెట్టవచ్చును. కొన్నికొన్ని వ్యాధులలో మాత్రను లోపలికిపోవునట్లు చేయుటకు కొంచెము నీరు గొంతుకలో పోయవచ్చును.

మనము మాత్రవేయుటకు చేతిని లోపలికి పోనిచ్చుచుండు సమయమున చేతిని కొరక నియకుండ దానినోటిలో యేదైన గుండ్రని పదార్థము (కట్టపంటిది) పెట్టవలెను. అట్లు పెట్టినచో పదార్థము నోటిలోవల కొంతభాగము చుట్టుకొనిపోవునుగాని అంతకంటె ప్రమాదము జరుగదు. మాత్రను నోటిలో చితుకనియకుండ జాగ్రత్తగా ఆంగిటిలో వేయవలెను. కాని ఆది నోటిలోనే చితికినయెడల పశువు దానిని మ్రింగదు. ఇక ముందు తూడ ఆట్టి మందులను వాడినయెడల ఆది మ్రింగక దగ్గి ఆరదును. ఆట్టి వేళలయందు ఆమాత్రలను తడిపి పిటిమూలమునగాని, ఆహారమూలమునగాని పశువునకు తినుపవలెను.

పశువులను పడగొట్టుట

పండ్రెండవ భాగము

గ్రామాదులలోనుండు రైతులు తమ పశువులకు వ్యాధులు వచ్చినపుడుగాని, తదితర కారణములవలనగాని పశువులను పడగొట్టవలసియుండును. పడగొట్టుటలో నానేక సులభమార్గములు గలవు. పశువులు నోరులేని జంతువులుగాన చాల జాగ్రత్తగా త్రాళ్ళు గట్టి సెన్నుదిగా పడవేయవలెను. మానవులైనచో వారంతటవారే యేమండైనను త్రాగుదురు. పశువులు అట్లుత్రాగక గడతులునేయును. మరికొన్ని పొడుచును. మరి కొన్ని కరచును, తన్నును. కాబట్టి ఎంతచిన్న పశువునైనను నలుగురైదుగురు పట్టుకొని సూత్రముతో పడవేయవలెను. పడవేయుటండి చేయు చికిత్సలు కొన్నియును, పడగొట్టిచేయు చికిత్సలు కొన్నియును గలవు గాన ఏ యే రోగములలో నేవేమో సూత్రములతో నుపయోగించవలెనో గ్రహించి చేయవలెను. పశువులను పడగొట్టుటను గూర్చి నాకు తెలిసినంతవరకు ఈ దిగువ నుదహరించుచున్నానుగాన చదువరులు గ్రహింతురుగాక.



పడగొట్టుటలో గమనింపవలసిన విషయములు

వైద్యుడు దూరముగానుండవలెను. రైతుతోనే సాధ్యమైనంతవరకు పడగొట్టింప వలెను. అంతకు వీలులేనిచో పడగొట్టు సూత్రములను చెప్పి చేయించవలెను. వైద్యుడు మిగుల బలిష్ఠముగ నుండి పరికితనము లేక ఆ పశువుయొక్క గుణములను గ్రహించి

తానే స్వయముగా పడగొట్టవచ్చును. పడగొట్టిన తరువాత కాళ్ళను కట్టవలసి వచ్చినపుడు మిక్కిలి జాగ్రత్తగా కట్టవలెను. పశువు నిలబడునపుడుగాని పడుకొనినపుడుగాని వెనుక కాళ్ళదగ్గర నిలుచుండరాదు. అట్టిసమయములందు పశువుచాలకోపముగానుండును. ఆ పశువు కోపము పట్టజాలక వెనుకకాళ్ళతో తన్నుటకు ప్రయత్నించుచుండును. అజాగ్రత్తగా నున్నయెడల ఆది మనుష్యుని ముఖముమీదగాని పొట్టలోగాని మూత్రకోశములోగాని తన్నును. కాబట్టి వైద్యుడుగాని తదితరులుగాని దగ్గరలు పోకుండ వెనుకకాళ్ళను నెమ్మదిగా త్రాడుతో లాగుకొని నాలుగుకాళ్ళు కట్టవలెను. ఆట్లు కట్టునపుడు పశువు తన కాళ్ళతో కట్టుమనిషి చేతులను నొక్కును. లేక తలవంచి కట్టునపుడు తలమీదకూడ తన్నవచ్చును.

పశువును పడవేసిన తరువాత కాళ్ళను కట్టకపూర్వమే పడినదని తెంచెము చేపున్నతరువాత చెట్లనేలేచును. తలభాగముతో మనుష్యులనువిసుకును. అట్టిసమయములందు అపాయకరములైన దెబ్బలు తగులును. పశువు పడినవెంటనే తోకను లోతుండగుండాతీసికొని పట్టుకొనవలెను. దీనినే మడితోకయందురు. పశువును పడవేసిన తరువాత తలను నొక్కిపట్టునపుడు చెవులను బాగుగా తనిఖీచేయవలెను. తలక్రింద చెవు పడినలిగినపుడు చెవిభాగమందలి నరములన్నియు నలుగును. అందువలన కాలు రెల్ల పోవును. అందుచేతనే మనపెద్దలు పశువు పడగానే చెవిచూడమందురు.



పశువును పడవేయు మూత్రములు

ప్రథమమూత్రము

ఒకసన్నని మెత్తని త్రాడుగాని మోపుగాని తీసికొని ఒకచిన్న కొమ్ములపుగాని తలకు తగిలించు చిక్కమారునపుగాని, మెడపట్టెపలుపుపుతాడుగాని తగిలించి మూపురముపై

మనకు భూమి యిచ్చినట్లు భూపతులీ కుగలరె.

నుంచి ముందరకాళ్ళక్రిందనుంచి పైకి చివరకొనసలాగి వెన్నెముకమీదుగా మెండరు దగ్గర నుంచి వెనుక కాళ్ళమీదుగా వృషణముల దగ్గరగా త్రాటిని ఉచ్చువేసి ఇద్దరు మనుష్యులు లాగిపట్టిన వెంట నేపడును. అట్టి సమయములందు జాగ్రత్తగా అది పడిపోవునపుడు మనుష్యులు ఆనుకొని దెబ్బతగులకుండ నెమ్మదిగా పరుండబెట్టవలెను. లేనిచో జబ్బగాని ప్రక్కయెముకలుగాని విరుగవచ్చును. ఇట్టి ప్రమాదములు జరుగకుండును.

ద్వితీయపద్ధతి

పశువును సరిగా నిలబెట్టి ముందు తలకు త్రాడుగట్టి చేతితో పట్టుకొని యుండుటగాని లేక గుంజకుగాని స్తంభమునకు గట్టియుంచవలెను. తదుపరి యిదివరకు చెప్పిన మాదిరిగనే రెండుభాగములందును ఉచ్చులువేయగ మిగిలిన త్రాటిని పడిపోవు భాగపుకాలి పిల్లడెక్కెకు ఉచ్చువేసి నెమ్మదిగా చేతితో లాగుచుండినయెడల పడిపోవును. ఈ సూత్రము చాలా తేలికగా నుండును.

తృతీయపద్ధతి

పశువులను పడగొట్టుటకు 3 గజములపొడు గజము వెడల్పుగల స్తంభములో 10 లేక 8 కట్టలు రెండువైపుల రెండు బలమైనవి పాతవలెను. పశువుయొక్క తల భాగమును ముందుపాతిన మొదటి స్తంభమునకు కటి కట్టలమధ్యగానుంచి ఆటునిటు కదలకుండ వెనుకకాళ్ళను పగ్గముతో వెనుకగుంజకుకట్టి తగిన చికిత్సచేయవలెను. ఇంకను పశువు కట్టలమధ్యనుండియుకూడ గల్లంతుచేసినయెడల మరొక మోకుగాని మెత్తని త్రాడుగాని ఎగ్గుచుట్టుగట్టిగా త్రిప్పిచుట్టి చికిత్సచేయవచ్చును. ఇంకను కట్టలు ఆటునిటు కదలుననియు పశువు బయటకు పోవుచునియు ఉద్దేశ్యమున్నయెడల కట్టలకు ఆడ్డముగా 2 లేక 3 చోట్ల బలమగు గట్టిబద్దలు కట్టవచ్చును. ఈ కట్టలు నునుపుగను బుడిపులు లేకుండగను ఉండవలెను. కట్టలకు తారుపూయుట మంచిది. పశువులను పడగొట్టు సూత్రములు రైతులలో చాలమందికి తెలియును. అయినప్పటికి ప్రాథమిక పశుచికిత్స చేయువారికి ఆవుసరమని తెలిపితిని.

గేదెలను దూడలను పడగొట్టుట

ఇదివరకు చెప్పిన జంతువులను పడగొట్టుటకంటె గేదెలను దున్నలను పడగొట్టుట చాలాకష్టము. ఈజాతివి మహా క్రూరస్వభావముగలవి. అందుచేత ముందుకాళ్లకు వెనుక కాళ్లకు బందములువేసి ఒక సన్నని మెత్తని త్రాడుతీసికొని రెండువైపుల రెండుకొసలుంచి నెమ్మదిగా యిద్దరు మనుష్యులు లాగవలెను. అట్లు లాగుటవలన పశువు క్రమేపి ఒరిగి పడిపోవును. ఈ పద్ధతివలన పశువునకు అపాయము కలుగదు. పడిపోవునపుడు

యిద్దరు మనుష్యులు పడిపోవు భాగమునకు ఆనుగాని పగుండబెట్టవలెను. తదుపరి తలను కొక్కి పెట్టవలెను. గేదెగాని, దున్నగాని చాల పొగరుగనుండి ఆంకెపు రానప్పుడు మెఱగ్రాడుగాని, సికమారుగాని వేసి కొక్కి పెట్టవలెను. వాటికొమ్ములు నూనులుగా నుండుటవలనను ఒక విధమగు గోకోచన ముండుటవలనను నిక్కి పొగరుగలవై మనుష్యులనుకూడ చంపును. బంధములు విడిచిపుడు మనుష్యులనిూదపడి పొడుచును. జాగ్రత్తగా ఆలోచించి పడగొట్టవలెను.

ఎంతో ప్రమాదము వచ్చినపుడు ఆవులను గేదెలను పడవేయవలెనుగాని మాటి మాటికి పడవేయుట చాల ప్రమాదము. ఎందుచేతనన వాని ఆహారకోశములు ఎండుగా నుండును. రక్త మెల్లప్పుడు పాలుగా మారుచుండును. పొగరు ఎల్లపుడు తగ్గుగా నుండవలెను. నోరు ఎల్లపుడు ఆడించుచుండవలెను. కనుక యిటువంటి సుకుమారజంతువు లను మాటిమాటికి పడవేయరాదు. పడవేసినను ఎక్కువకాలము ుంచరాదు. పశువునకు కుడితిపెట్టిగాని కుడుపునిండ నీరు త్రాగునపుడుగాని పాలుతీయనిండ నున్నపుడుగాని పశువును పడవేయరాదు. దూడలనుకూడ సాధ్యమైనంతవరకు కాళ్లను కట్టనిండనే కాళ్లు కొక్కిపట్టి చికిత్స చేయవలెను. ఎగుచేతనన వీటికాళ్లు చాలా సున్నితముగా నుండును. చిగించి కట్టినచో తిమ్మిరియెక్కుటయో నరములు తెగుటయో ఎముకలు విరుగుటయో కలుగుచుండును. పైనచెప్పిన జంతువులను పడవేసిన తరువాత తోకను మాత్రము కాళ్లమధ్యగాతీసి డొక్కనిూదుగా ఆనించి పట్టుకొనవలెను. ఇట్లు చేసినచో పశువు కదలజాలదు. దీనినే మడితోకయందురు.

మందులు త్రాగించుట

పశువులకు వెదురుగొట్టముతోగాని యిత్తడి గొట్టములతోగాని వెడల్పుగల సీసాలతోగాని పోయుట చాలామంచిది. పశువులకు నిలబెట్టిపోయుట చాలామంచిది. స్తంభములకుగాని బండికిగాని పశువులకు నెత్తుగాకట్టి నోరుతెరచి నాలుక కొక్కిపెట్టి నెమ్మదిగా జారవిడువవలెను. చాలామంది గొట్టముతో పోయునపుడు దానిమూతి పొడిచియు ముక్కురంధ్రముల గ్రుచ్చియు ఆంగిటి నాలుకకు పొడిచియు నానాబాధలు పెట్టుదురు. మరికొందరువానికి ఊపిరిఆడకుండగనే గొట్టములతో మందులు పోయుదురు. అట్లు పోయుటవలన పొలమారి ఊపిరాడక ప్రాణాపాయముకూడ కలుగును. వెదురు గొట్టములకు బుడుపులుగాని గరకుగాని చేదులేకుటగాని యుండరాదు. అట్లుండిన పోయునపుడు లోపలి భాగమునందు పుండ్లుపడి పశువును బాధించును. సీసాలతో పోయునపుడు మూతి కొంచెము వెడల్పుగను పొట్ట లావుగను ఉండునటుల చూచి పండ్లపై తగులకుండ జాగ్రత్తగా రెండుపెదవులకిరియు భాగమందుపెట్టి నెమ్మదిగా జారవిడువవలెను.

కొందరు రైతులు గేదెలకు దున్నలకు పెద్దఆవుమాడలకు మందులు పోయునపుడు మెడ పలుపులు గొంతుకకుపెట్టి స్తంభమునకు కట్టి బంధముచేయక దర్జాగా

పోయుదురు. ఇట్లుపోయుట వలన పలుపు మెడకు చుట్టుకొని తుత్తుకను నొక్కి గ్రుడ్లు తేలవేయును. కాబట్టి జాగ్రత్తగా పోయవలెను. మందులు పోయునపుడు జాగ్రత్తగా నుండనిచో పాలమారి కొన్నిరోజులు పశువు బాధపడును. నురికొన్ని చచ్చును.

ఎనీమా చేయుట

ఎనీమా చేయుటలో వివిధరకములు గలవు. సామాన్యముగా మందుల నిచ్చియే విరేచనముల గావింపవచ్చును గాని శీతలమిచ్చినిగాని, ఆతివేడిజేసినిగాని రక్తసంబంధమగు వ్యాధుల వలనగాని పాడిపశువులకు దాణాపన్నులు విస్తారముగా మేపినపుడు బల హీనత వలన మలములోపలనుండి బయటపడరాక బాధపడుచున్నపుడుగాని శీతాకాల ములో దూడలు పాలు త్రాగుటలో ఎక్కువతక్కువలవల్లగాని మలము పట్టముగట్టును. పెద్దరోగములో107 డిగ్రీల జ్వరమున్నపుడు మలము పోగొట్టుట ఎనీమా చేయవచ్చును. ఏ యే వ్యాధులలో ఎనీమా చేయవలెనో వైద్యుడు జాగ్రత్తగా ఆలోచించి చేయ వలెను.



సామాన్యముగా ఎద్దు, ఆబోతు, దున్న, గేదె మొదలగు జంతువులకు ఎనీమా చేయునపుడు సాలుగు దుక్కిటికొళ్లను తీసికొని రెంటికి రెంటికి లంకవేసి ముందరి భాగమందు రెండు కొడులను వెనుక డొక్కలభాగమందు, రెండు కొడులను క్రిందగా పోనిచ్చి గట్టిగా నొక్కుమనిచెప్పి తలకు త్రాడువేసి గుంజతుకట్టి సరియగు పొజిషన్‌లో నుంచి పశువైద్యాచార్యుడు ఎనీమా చేయవలెను. కొన్ని పశువులను బడగొట్టి ఎనీమా చేయవలసియుండును. జాగ్రత్తగా పడగొట్టి ఎనీమా చేయవలెను.

ఎనీమాకు ముందు పరీక్షించవలసిన విషయములు

పశువు భయపడుచున్నదియు లేనిదియు కాళ్ళను భూమిమీద ఆనించినదియు లేనిదియు చెవుల మొదళ్ళను పరిశీలించి చల్లగానున్నవో వేడిగానున్నవో కనుగొనవలెను. పశువు ఆటునిటు ఒరగుచున్నది లేనిది కనుగొనవలెను. ఒకవేళ మూత్రముపోయునప్పుడు ఆ ధారమీద మనకాలుపెట్టి వేడిగానున్నది లేనిది కనుగొనవలెను. ముందు ధర్మామీటరు ఆసనములోపెట్టి ఎంతజ్వరమున్నది కనుగొనవలెను. 100 డిగ్రీల జ్వరమున్న ఎనీమాచేయరాదు. బలహీనముగానున్నపుడు మలమున్నదని గ్రహించినపుడు ఎనీమా చేయరాదు. బలహీనముగానున్నపుడు మలమున్నదని గ్రహించినప్పుడు ఎనీమాచేయక చేతికి ఆముదమురాసి మలమును తియ్యవలెను.

ఎనీమాచేయుటకు నియమములు

1. ఎనీమాచేయునప్పుడు రోగపశువు ఉండవలసినపద్ధతి
2. ఎనీమాచేయు నీటియొక్క స్వభావము
3. ఆనీటియొక్క ఉష్ణధర్మము
4. ఎంతసేపు వాడవలసినది ఒకేసారి పేగులో ఉండవలసిన నీటిపరిమాణము
5. ఆనీటిని ఎంతబ లితోడితో ఎక్కించవలసినది
6. ఎనీమా ఎంతవడిగా చేయవలసినది
7. లోనికి నీరు ఎక్కించేటప్పుడు ఆసనమును నొక్కుచున్నదాలేదా?
8. లోనికి ఎక్కించినతరువాతనీరు ఎంతసేపు ఉంచవలెను.

నీటియొక్క ఉష్ణము

నీరు వేడి మాత్రంగానుండరాదు. మిక్కిలి చల్లనినీటిని వాడరాదు. మూడూలు శీతోష్ణములోనే యుండవలెను. ప్రేగులయందు ఆమ్లము, శ్లేష్మము, గాలి ఎక్కువగా నున్నపుడు వేడినీటినే వాడవలెను. అప్పుడైనను ఆనీటిని ప్రేగులలో నిలువయుం చుటకు యెట్టిబాధయు నుండరాదు. జ్వరములలోను గర్భవాతములోను కించెము గోరువెచ్చని నీటినే వాడవలెను. చూడిపశువులకు ఎనీమా చేయునపుడు వాటి ఉదర ములు సున్నితముగా నిండుగానుండును. అందువలన ఎనీమా చేసిననీరు ఎక్కువకాలము నిలువవు. కాబట్టి చూడిపశువులకు ఎనీమా చేయుటకు గోరువెచ్చని నీటినే వాడవలెను. మిగుల చన్నీటిని వాడరాదు. రైతులలో చాలమంది పశువులకు ఎనీమా చేయుటనిన ఆశ్చర్యముతో చూచుచుందురు. కొందరు ఎనీమాచేసిన నీరు లోపలే యుండునని భయపడుదురు. వైద్యుని అనుభవముతో ఎనీమాచేయుట కాబట్టి రైతులు భయపడ నవసరములేదు.

చేనిపంట చూడండిశా చాలును.

ఎనిమాచేయు పద్ధతులు

పశువులకు నాలుగు పైంటులుగాని 6 పైంటులుగాని 8 పైంటులుగాని (పైంటు అనగా ఆర్ధసేరుపరు) పరిమాణమ్ము ఎనిమాకూడబ్బా లుపయోగించవలెను. చిన్న పశువులకు 2 లేక 4 పైంటులడబ్బా లుపయోగించవలెను. ఈ డబ్బాలకు 2 గజముల రబ్బరు గొట్టములు తగిలించవలెను. పశువును నిలబెట్టిగాని పరుండబెట్టిగాని డబ్బానిండ పరిమాణమ్ని మనుష్యుని ఎత్తుగా పట్టుకొనుమనిచెప్పి పశువుకంటె గజముఎత్తు మట్టములోనుంచి ట్యూబును ఆసనములోనికి నెమ్మదిగా ఎక్కించవలెను. ఎక్కించిన తరువాత పశువు మూత్రకుండును. ఆట్లుమూత్రకుటవలన రబ్బరుగొట్టము లోపలికిపోక బయటనేయుండును. అట్టి సమయములందు మనము ఆ చివరరబ్బరును చేత పట్టుకొనే నెమ్మదిగా ఆసనములోనికి పోనిచ్చి చక్కలిగింతపెట్టి మలద్వారమునుపోనిచ్చి గొట్టమును తీసికొనవలెను. అప్పుడు నీరులోపలి ద్రవములన్నిటికి చిమ్మును. ఆ ద్రవముండిన తర్వాత బయటకు వెడల ద్రక్కును. అప్పుడు ట్యూబునుతీసివేసి దూరముగానుండి మలము ఎంతపడుచున్నది ఏరంగుగానున్నది దానిలో జీర్ణముకాని గింజలుగాని పురుగులుగాని జిగురుగాని రక్తముగాని యున్నదేమో పరీక్షించవలెను. ఇంకను మలినమున్నదని అనుమాన మున్నపుడు మరల నీరెక్కించవలెను. ఈరీతిగా మలినమంతపోవువరకు రెండుమూడుసార్లు చేయవలెను. ఎనిమా చేయునపుడు వైద్యుడు బట్టలమీద పడకుండా జాగ్రత్తగా నుండవలెను. ఎప్పటికప్పుడే సబ్బునీటితో చేతులను శుభ్రముచేసికొను చుండవలెను. రబ్బరు ట్యూబులో వేడ ఇరుకుగానిసచో కడిగి మరల యెక్కించవలెను.

వేడినీటితో ఎనిమాచేయుట

రైతుల ఆతురతనుబట్టియు పశువుల బాధనుబట్టియు వేరపు సరియైన వేడినీరు దొరకక పోవుటవలనను ఎనిమాచేయుటలో లోటుండవచ్చును. చన్నీళ్లనే మాత్రము ఎనిమా చేయరాదు. ఇట్లు చేయుటవలన పేగులకు చురుకుదనము లేక శీతలముగా నుండును. కాబట్టి ఆంత వేడినీరుగాపండ గోరువెచ్చని నీటితో ఎనిమా చేయవలెను.

సబ్బునీటితో ఎనిమాచేయుట

సర్ఫైటు సోపుతోగాని బోరాప్సలైట్ సోపుతోగాని ఆత్తరులు కలుపని కొత్తని సోపుతోగాని ఎనిమా చేయవచ్చును. 100 భాగముల నీటిలో 10 భాగముల సబ్బును కలిపి ఎనిమా చేయవచ్చును. మిక్కిలి మలబద్ధకముగానుండి వేడ దుర్వాసన వేయునపుడు గోరువెచ్చని నీటిలో సబ్బుకలిపి ఎనిమాచేయుట మంచిది.

గంధెడిచ్చిన తినకు గరిశెడిచ్చును.

తైలములతో ఎనీమాచేయుట

పశువునకు 107 డిగ్రీల జ్వరముండి ముడ్డితీపుండి బాధపడుచున్నపుడు 50 భాగముల నీటిలో 5 భాగముల గ్లిసరైన్‌గాని క్యాస్టరుఆయిల్‌గాని లేక చిట్లాముదముగాని కలిపి సెన్మ్నదిగా ఆసనాములోనికి ఎక్కించుచు మలము కరుగనిచో తీసివేయుచు ఈనీటిని ఎక్కించవలెను. లోపలనున్న చెడుపదార్థము తాయు కదలి బయటికి త్రోసి వేయును. శీతాకాలములో దూడలు పాలు ఎక్కువతాగుటవలనబట్టి మలబద్ధకముకలిగి చేడవేయుచుంటకు బాధపడుచుండును. ఇంకను మలము పగులుటకు గోంగూర గోలిమిడాకు గాడిదగడప ఆముదమువగైరా పోయుచుండును. ఆట్లు పోయుటవలన ఆతివేడిజేసి మలము పిట్టముగట్టి గట్టిగుములో జీర్ణించి మొడవిగిదీసికొని చనిపోవును. అట్టి సమయములలో ఈ ఎనీమాచేయుట మంచిది.

మలమును చేతితోతీయుట

నీటితో ఎనీమాచేయుటకు వీలులేనప్పుడు, పశువు గొగ్గుచే బలహీనతజెంది లోపల వేడిలేనపుడు నీటిని ఎక్కించుండ ఆముదముగాని గ్లిసరైనుగాని చేతికి రాచుకొని ఆసనమునకు సెన్మ్నదిగా తీయుటమంచిది.

వాతలువేయుట

మనదేశములో నసేపులు తెలుపశువులకు ఏవ్యాధి పచ్చినను ఆరంభములోనే వాతలు (గుర్తులు) వేయు ఆచారమున్నది. వ్యాధులు లేపండగనే మహాకొల్పులు పిశాపురంకొల్పులని కొల్చుదురు. ఇట్లుకొల్చుల చాలా పొరపాటు. వాతలు వేయుట మహాపాతకము. పశువు పచ్చినను బ్రతికినను వాతలు వేయరాదని చెప్పుదురు. ఇట్లు వాదించుటకూడ లెప్పనియే వాడుదోశ్యము. మానవవైద్యములో ఇంగ్లీషు పశువైద్యములో కూడ కొన్నివ్యాధులకు తిప్పక వాతలు వేయవలెనని యున్నది. వైద్యములో అనుభవములేనివారు తీర్చించినను లాభములేదు. పశువునకు గుండ, దొమ్మ, పిండేటివెర్రి మున్నగు రోగములలో ఆ యా రోగలక్షణములను బట్టి వాతలు వేసి సచో మందులకంటె సెప్పుపని చేయును. కొన్ని రోగములలో ఎన్నిచికిత్సలు చేసినను లాభము కన్పట్టనప్పుడు వాతలవలన తెగ్గుటకూడ గలదు.

సామాన్యముగా పశువులకు సంభవించు రోగములలో చాలావరకు ఏచికిత్సయు లేపండగనే తగ్గిపోవును. ఇటువంటి వ్యాధులకుగూడ వాతలు వేయుచుము. అనవసరముగా రోగనిదానము గ్రహించక వాతలువేయరాదు. ఈ చికిత్సయందు రెండువిధానములు గలవు. అందులో నొకటి పశువునకే కీలునకైనను, కన్నునకైనను నొప్పిచేసి నపుడు ఆ స్థలమునందే కొల్చుట, రెండవది పశువు ఏరోగమును పొందినపుడు

కరువుమానుపు భంట మిడతిలిమానుపు మంట.

గాని లేక యేకారణముచేతనైన కృంచినప్పుడుగాని దాని తర్వాతను భాగుచేయు నుద్దేశములో శరీరమంతయు కొల్చుదురు. ఈ రీతిగా కొల్చుట చాలా పొరబాటు.

వాతలనుగూర్చిన వివరములు

ఈగ్రంథములో కైతులకు విపులముగా తెలియులాగున ఆయా రోగముల వాత లను గూర్చి తెలిపితిని. వాతలు వేయుటలో అనేకమంది అనేకరకములుగా వేయు దురు. "కీలెరిగి వాతపెట్టమని" పెద్దలు చెప్పుదురు. కొందరు వారియిష్టప్రకారము ఎచ్చట వాపున్న ఆచ్చటనే కొల్చుటకూడ జరుగుచుండును. మరికొందరు జబ్బు రాగానే కొల్చుదురు. అట్టుగాక మా అనుభవ చికిత్సలు చేసి ప్రాచీన గ్రంథముల పరిశీలించి ఈ గ్రంథములో తెలిపితిమి. పశువు శరీరములోనుండు గ్రక్కాళములు, వగ ములు మున్నగునవి పరీక్షించి వాతలుపెట్టవలెనుగాని అనవసరముగా పెట్టిన ఆపశువు బాధపడుటయేగాక తదితర జబ్బులు రావచ్చును.



వాతలువేయు పద్ధతులు

వాతలువేయుటకు ముందు సమానమగు స్థలము చూడవలెను. అచ్చటనే 10 గజ ముల దూరములో పీడకలతోగాని గొడ్డుతోగాని దాలిపేని ఆదాలిలో వాతలువేయు

పనిముట్లను నిష్ప్రయోజనము చేయవలెను. అనిష్టమగు దగ్గరగా తిరుగు పశువులుగాని గడ్డి మొదలగు నవిగాని యుంచరాదు. కొల్చునప్పుడు ఒకవిధమగు దుర్వాసన వేయును. ఆవాసనను పీల్చరాదు. పనిముట్లు ఎట్లుగా కాలిన తరువాత గోనెగుడ్డతో పనిముట్లను పట్టుకొని గుర్తులు పెట్టుచోట కొల్చవలెను.

పశువులకు వాతలు పెట్టుటకు పూర్వము చేయవలసిన సిద్ధాంతముగాని ఈ గ్రంథములో చెప్పినరీతిగా గీతలుగీసి వాతలుపెట్టవలెను. పనిముట్లు సరిగా కొల్చుచుండ వాతలు వేసి నప్పుడు అవి బాగుగా కాలినవో లేవో చూడవలెను. ఆట్లు కొలవనియెడల వాటిని తీసి మరల బాగుగా కాలినవాటిని తీసికొనిరావలెను. పశువు కుమ్ముబ్బినదా, దగ్గుచున్నదా, ముక్కుచున్నదా మొదలగునవి గ్రహించవలెను.

వాతలువేయుటకు తీరుగా కొడవళ్ళు గడ్డపారలు చువ్వలు వాడుకొను. ప్రత్యేకముగా వాతలువేయుటకు పనిముట్లు చేయించుకొని యుంచుట మంచిది. ఊళ్ళకు చేసినపనిముట్లు మంచివి. పనిముట్లు పనులులేనివిగను కోణములు లేదుగను సమానముగు బరువుకలిగినవిగా నుండుట మంచిది.

వ్యాధిచేసిన్న పశువునకు అగ్నిని చూపించరాదు. ఆట్లు చూపించిన మొదట దానికొకవిధమగు భయము, కంపము కలిగి సరిగా పండుకొనజాలక గంతులు వేయును. ఈ గంతులు వేయుటవలన ఇంకను రోగము హెచ్చవచ్చును. కాబట్టి తటాలున తీసికొని పశువును నెమ్మదిగా పడగొట్టి కొట్టుగట్టి ఎట్లుగాకాలిన పనిముట్లచే వాతలువేసిన పశువున కేమియు అపాయమురాదు. వ్యాధియిదిరిన తరువాత కాల్చిన చనిపోవును.

వాతలువేయుమనిషి తదితరులతో మాట్లాడక పనిముట్లపీడులు గోనెగుడ్డతో పుచ్చుకొని వాతలువేయవలెను. కాల్చినచోటనే కాల్చక ఎక్కువసేపు పరుండలేట్లక పశువుయొక్క తుంచిచెడ్డలు అనగా వాతలువేయునపుడు పశువు ఏమిచేయుచున్నది తెలిసికొనుచు కాల్చవలెను. దానిదగ్గర ప్రత్యేక మొకరిద్దరు మనుష్యులనుంచి పనిముట్లు బాగుగా కాలుచున్నది లేనిది తనిఖీచేయుచుండవలెను. వాతలువేయు మనిషి కట్టు పంచెలు గట్టిగాకట్టుకొని చెంగులను లోడవరకు దోపవలెను. చొక్కా లోడుగుకొనరాదు. కాలుచున్నపనిముట్లు పశువుదగ్గరకు తెచ్చునపు డెవరి ఆయా భాగములం దుంచక దూరముగానుంచవలెను. వాతలువేసిన పనిముట్లను పనిఅయిన తరువాత బూదలో గాని పేడలోగాని గ్రుచ్చవలెను.

వాతలు వేయవలసిన వ్యాధులు

చర్మము మాంసము సిరలు, స్నాయువులు సంధులు వీటియందు వాతముండి మిక్కిలి తీవ్రమగుశాధ కలుగజేయునపుడును, వ్రణము ఎత్తుగానుండి కఠినముగ తిమ్మిరిగ నుండు మాంసము కలదిగా నుండునపుడును, కణుతులు, దేనువాలు, చర్మము, గొమ్ములు

అచ్చివచ్చిన భూమి ఆడిగెడే చాలును.

తిరుగుట మొదలగువాటిలో సిరలు తెగినపుడు రక్తనాళములు తెగి రక్తమెక్కువగా కారునపుడు అగ్నికర్మ అనగా రాత్రసవైద్యముచేయవలెను. వైద్యుడు గ్రంధి మున్నగు వ్రణముల పొట్టి పొడవు మున్నగు ఆకారములను పరీక్షించి చుక్కలుగాని నిలువు అడ్డ గీతలుగాగాని కాల్చవలెను. రోగపశువుయొక్క మర్మములు, బలము, బలహీనత, వ్యాధి, ఋతువు బాగుగా పరిశోధించి వాతలువేయవలెను.

శరీరపు సమాజరంగు మారి ఎక్కువగా కాల్చబడి బొబ్బలుపుట్టుచున్నయెడల దానిని ప్లుష్టమందురు. తీవ్రమగు బొబ్బలులేచి పీకుచున్నట్లు బాధ మంట పోటు ఎక్కువు కలిగి చాలా కోలమునకు గాని తగ్గనియెడల దుస్సాధ్యమనబడును. పడిన తాటి పండురంగునకలిగి మిక్కిలి ఎత్తు లోతుగలుగుక చిన్నము మాంసము సిరలుస్నాయువులు సంధ్యస్థితాహా లక్షణములతోగూడి యుండినది సమానముగా కాల్చబడినదని తెలిసికొనవలెను. మాంసము వ్రేలాడుట, శరీరము సడలుట, సిరలు, స్నాయువులు, సంధులు, అస్థులు మున్నగు భాగములు బాధకలుగుటయు చెడిపోవుటయు ఆధికజ్వరము ఎక్కువమంట, ఎక్కువ దాహము మున్నగు ప్రమాదములు సంభవించును. ఈ లక్షణములు ఎక్కువగా కాల్చుటవలన కలుగును. ఇట్టిస్థితిలో గాయము త్వరగామానదు. మానినప్పటికి సరియగు రంగురాదు.

మంతకాల్పులు

కొందరు పశువైద్యులను లంబాడీలు తమ మందలలోనున్న పశువులకు మంత కాల్పులు వేయుదురు. పశువున కెరోగము వచ్చినను కాళ్ళనొప్పులకు బెణుకులకు తిరిగి వాపులకు మంతకాల్పులు కాల్చుదురు. మంతకాల్పులనగా చిన్నమూరెడు మట్టి పిడతతునగాని ఇటుక పిడతతునగాని తెచ్చి మూతిభాగము అగ్నిలోపెట్టి తిసి వెంటనే ఆభాగముతో గుండ్రముగా వాతలువేయుదురు. ఈరీతిగా ఆయాభాగములకు తగిన పిడతలు తీసికొని కాల్చుదురు. ఈపద్ధతి ఆప్రమాదమైన రోగములకు కాల్చవచ్చును.

వాతలుమానుటకు మందులు

వాతలువేసిన పుండ్లనిండ ఈగలు వాలకుండ వేపనూనె రాయవలెను. ఆప్పుడప్పుడు ఆముదమును రాయుచుండవలెను. పుండ్లకు ఏమిగాని లేమిగాని పోకనీయరాదు. కొవులు పొడవకుండ కావాడవలెను. నిలిమందు కొబ్బరినూనెలో కలిపి ఆప్పుడప్పుడు రాయవలెను. లేక వెన్నలో పటికపొడిగాని కిరిసిపొడిగాని కలిపి రాయవలెను.

పాశ్చాత్య వైద్యపద్ధతి - ఇన్ జెక్షన్సు

ఇన్ జెక్షన్ అనుపదము సామాన్యముగా ఏ భాషలోనైనను బోధపడుటలేదుగాని దేశమంతయు సర్వసామాన్యముగా వాడుకయైయున్నది. ఇన్ జక్షన్ - ఇన్=

లోనికి - ఇంజక్షన్‌చేయుట. - ఇన్‌జెక్షన్ అనగా శరీరములోనికి యంత్రసాధనముచే ఔషధముగాని మరి యే యితరపదార్థమునుగాని ప్రవేశపెట్టుట. ఈ మాటకు సరియయినపదము గానరాదు. ఆయుర్వేదములో నూచీముఖి ప్రయోగమని వృద్ధవైద్యులు తెలుపుదున్నారు. శరీరభాగములోనికి ఆనగా సూదివంటి ఏయితరపని ముట్టు (పిచికారి) తోగాని చర్మములోనికి లేక మాంసములోనికి సిక్తనాళికలలోనికి ఔషధమును పంపుటకు ఇన్‌జెక్షన్ యంత్రము, ఈ ఇంజెక్షన్లలో రెండు రకములున్నవి. 1 చర్మమునందు శరీరములకు దూరక్షయములోనికి ఔషధములు ప్రయోగించుట. 2 ఆసనమార్గాద్వారా లేక మూత్రేంద్రియమార్గముల (యోనిమార్గము లేక శుక్ల మూత్రేంద్రియమార్గములు) ద్వారా ఔషధముల ప్రయోగించుట. ఈ రెండువిధముల ప్రయోగమునకు ఇన్‌జెక్షన్ యని వాడుచున్నాము. ప్రస్తుతము వైద్యులు ఆపత్సమయావసరములలోనుండి ప్రవేశపెట్టు సాధనముకొరకు ఎలీమా (ఎస్టిమ్మా) యని వాడుచున్నారు. ఈ ఇంజెక్షన్ అనుమాట ఏ భాషలోని వైద్యశాస్త్రమునకు ఉపయోగించుచున్నదో పదమునకు వీనిచే ఇన్‌జెక్షన్ యనియు ఆయుర్వేదమున నూచీవ్యధనమనియు పిలుచుచున్నారు.

ఆయుర్వేదపద్ధతి - ఇన్‌జెక్షన్

పూర్వకాలమున చేయుచుండు ఇన్‌జెక్షన్లు (నూచీవ్యధ) నూరుకి పద్ధతిగా నుండెడిది. ఆనగా కొంచెము మోటుపద్ధతిగా నుండెడిది. ప్రస్తుతకాలములో ప్రపంచమునా రాజ్యాధిపత్యము పుట్టిన నాటినిండలకు చేయుచున్న టీకాలను (నూచీవ్యధనము) ప్రత్యక్షముగా ఆదరించుచుండుటయే యున్నారు. కొన్నివిధ సంవత్సరములకు పూర్వము ఆయుర్వేద ప్రవీణులు కనిపెట్టిన నూత్నములే నేటికి ప్రపంచ ప్రసిద్ధి వైద్యసాంప్రదాయముల రెండు తెగలవారున్న మార్గదర్శకములే అయియున్నవి.

ఆంగ్లేయ పశువైద్యులు (వెటరినరీ డాక్టర్లు) యిప్పటికి ఈపద్ధతి ప్రకారము పశువులకుకూడ టీకాలు వేయుచున్నారు. ఇది మనవులకు ప్రాచీనకాలమునుండి పచ్చబొట్టు నూచీవ్యధ యిప్పటికిని ఆచారములోనున్నది. ప్రాచీనులు ఆనేక పరిశోధన లుచేసి రోగములు గుర్తించుటయు, ఆయారోగముల నివృత్తికి ఉపయుక్తమగు ద్రవ్యములు, ప్రయోగవిధానములు, ప్రయోగించు పనిముట్లు (యంత్రశస్త్రములు) మొదలగు మార్గములన్నియు శిలాశాసనములవలె యుండుటకై గ్రంథములద్వారా యిప్పటికిని మృతజీవులై యున్నారు.

మనుష్యులయను జంతువులయను వ్యాపించు సకలరోగములకు ప్రాధాన్యముగా త్రిదోషములు (వాత, పిత్త, కఫ) ప్రధానములై ఆవాని వివాదభేదములు చేతను, శరీరము ప్రకృతిభేదములచేతను వేరువేరు లక్షణములతోను వేరువేరు నామములతోను చికిత్సింపబడుచున్నది. ప్రాచీనాయుర్వేద చికిత్సా విధానములన్నియు మనుష్యులకు వలనే జంతువులకు ఉపయోగింపబడును. ఇప్పుడిప్పుడే పశువులకుకూడ ఆయుర్వేద

చేనులో చెను కలిసినా జాగాలో జాగా కలిసినా పోనివ్వకూడదు.

ఇంజెక్షన్స్ యిచ్చు పరిశోధనలు తెలిసి పశువైద్యకళాశాలవారు ప్రయత్నించుచున్నారు. ఈకారణముచేతనే ఆంగ్లేయ వైద్యులు కొన్ని జాతువులనుండి తయారు చేసిన మాంసరసము రక్తము చీము మొదలగు పదార్థములు మనుష్యులకు టీకాల రూపమునను, ఇన్ జెక్షన్ రూపమునను నోటిద్వారా ప్రయోగించుచున్నారు.

పూర్వము ఆపరధన్వంతరీయగు చరకాచార్యులు రోగములందు ఉపయుక్తౌషధమును రక్తమునందు ప్రవేశపజేసినయెడల జీవించునని చెప్పియుండిరి. ఆగీతికనే పూర్వకాసుమే నేటికిని ఆచరణమై ఆంగ్లాయుర్వేదీయులకు ప్రధానకర్తవ్యమెయున్నది. ఆంగ్లేయులు ప్రస్తుతము చేయుచున్న ఇన్ జెక్షన్సులకు పూర్వము టీకాలను చర్మముగీచి ఆచ్చటి రక్తమందు ఔషధద్రవ్యమును ప్రయోగించుచు క్రమముగా పరిశోధనలచే ఆయుర్వేదీయ సూచీముఖశస్త్రమును పనిముట్టు(సిరంజి)తో పశువులకును యితర జాతువులకును మనుష్యులకు ఇన్ జెక్షన్స్(సూచీముఖప్రయోగము)చేసిరి. ప్రాచీన చరకాదులు జెప్పియున్నట్లు నే ఔషధములను రక్తమునందు ప్రవేశపెట్టుట కనుకూలించునట్లుగా ద్రవరూపముగామార్చి సవీసులు వాడుచున్నారు. ప్రస్తుతము వాడుచున్న ఇన్ జెక్షన్స విధానముగానుపయోగించు సీరములుగూడ ద్రవరూపముగానే తయారుచేయుచున్నారు. ఇట్టిసీరములు పశువుల కత్యంతోపయోగమగునటుల శ్రేష్ఠించి రసాయనశాస్త్రజ్ఞులగు ప్యాస్టీయరుదొర చంబరులాండుదొర కొప్సదొర యను వీరుమువ్వురు కొన్నిజంతువులనుండి పరిశోధనలు చేసి సీరములను కనిపెట్టియున్నారు. ఇట్టిరసములు పశువుల రక్తమునందు ప్రవేశించగనే శరీరమంతయు వ్యాపించి త్వరలో గుణమిచ్చును. పెదరక్తనాళములలోనికి ఎక్కించిన త్వరగా పనిచేయును. సిరలలో కెక్కించిన ఆంతకంటె ఆలస్యమును కండరములలోని కెక్కించిన కొంత ఆలస్యముగను చర్మములోని కెక్కించిన మరికొంతఆలస్యముగను వ్యాపించును. కాబట్టి ప్రాచీన సిద్ధాంతముల ననుసరించియే నేటికిని ఆయుర్వేద పశువైద్యులు వెటర్నరీ వారిచ్చు ఇన్ జెక్షన్సు మారుగా జెముడుపాలు మంచినూనె కలిపి పశువులమర్మచ్ఛిదపార్శ్వ దొమ్మగుటాక మున్నగు అసాధ్యరోగములకు తగుపాటి వెదురు గొట్టములో ఆయా రోగనిరోధక సలములందు టీకాలువేయుట ఇప్పటికి అందరికి విశదమైయున్నది. ఇట్లే యింకను అనేకవిధములుగా ఆయుర్వేద తంత్రకారులు ఇన్ జెక్షన్ ప్రయోగములు వ్రాసియున్నారు.

కాబట్టి ఆంగ్లాయుర్వేద పద్ధతులు రెంటికిని ఎంతమాత్రము భేదముకాన్పించదు గాని ఆంగ్లవైద్యమందు వాడు తుంగులు నూత్రము కొంచెము భేదముగ కాన్పించును. అయినను ఆనందములన్నియు మన భారతదేశమందు ఉత్పత్తియగు మూలికలవలననే తయారుగాబడుచు ప్రభుత్వాదరణముచే ఎక్కువ ప్రాముఖ్యత వహించుచున్నవి. మద్రాసు గవర్నమెంటువారు ఆయుర్వేద పశువైద్యముపైన తెలిసి ఆంధ్రజాతీయ పశువైద్య కళాశాలపైన సవతిప్రేమజూపుచుండినందున ఆయుర్వేద పశువైద్యము సంపూర్ణసౌష్ఠవము నొందజాలకున్నది. ఈవిషయమై తగినప్రయత్నములు జరుగుచున్నవి.

ఆగ్రేవాపి సాంద్రవాపి గోపోషీ,బీజసంగ్రహసాయంప్రాతఃక్షీరదర్శీప్రళీయసినశ్యతి.

ఆయుర్వేద పశువైద్యాచార్యులు విదేశీయౌషధములు నిరభ్యంతరముగా వాడవచ్చును.

ప్రాచీన కాలమునాటి ఆయుర్వేద పశువైద్యము నేడు సంస్కరింప బడవలసిన రోజులు వచ్చినవి. కాలమునుబట్టి దీనికి ఆక్షేపములుగానున్నది. ప్రజలుకూడ ఆయుర్వేద పశువైద్యముపట్ల సుముఖులైయున్నారు. ఇప్పుడు నూటికి తొంబది మందికి ఆయుర్వేదపశువైద్యముపట్ల ఆదరణము కలుగుచున్నది. ప్రాచ్య ప్రాచీన వైద్యములలోనుండు రహస్యములెల్ల విమర్శించుచున్నారు. ఆంగ్లవైద్య వెటరినరీ డాక్టర్లు చేయు ఇంజెక్షన్లు, ఆయుర్వేద భాగమగు శల్యతంత్రము (శస్త్రచికిత్స) లోని ఉపకరణములని విశాలహృదయులగు మా పాశ్చాత్యులు బోధపడుచున్నది. వాదగర సుమారు 200 మంది పశువైద్యాచార్యులు తర్ఫీదైరి. నేను చెప్పు పశువైద్య విద్యకూడ ఇంగ్లీషు, ఆయుర్వేద పశువైద్యచికిత్సలే. రైతులందరకూడ ఈ చికిత్సలు తెలిసికొనవలెనని నిరీక్ష. ఇంజెక్షన్లు యిచ్చుటలో కొంతమంది వైద్యులు ధనార్జన కొరకు రైతులను మోసపుచ్చుచున్నారు. ధగధగ మెరిసే డిస్టిల్డ్ వాటరు ట్యూబుతో నాటకమాడి డాక్టర్లను ఎంతోమందిని మోచితిని. అందుచేత ప్రతిరైతుకూడ ఏ డాక్టరు వచ్చిన మందులపేర్లు, ఇంజెక్షన్ల పేర్లు అడిగి తెలిసికొనవలెను. ఏమైన మోసాలున్న తక్షణమే వారి పైవారికి తెలిపి తగినచర్య తీసికొనవలెనని నా కోరిక.

పూర్వము చరకుడు స్వదేశీయ, విదేశీయ భేదము లెంతేమాత్రము వైద్యులుగాని వైద్యేతరులుగాని తలంచరాదనియు, మానినా మేమందని చెలవిచ్చియున్నారు. గాన ఆయుర్వేద పశువైద్యాచార్య లందరు ఏ యే సమయములలో ఏ యే ఔషధములవలన రోగనివారణ కాగలదో అట్టి మందులను ఇంజెక్షను యున్నారు వాటిని తెలిసినంతవరకు వాడవచ్చును. తెలిసితెలియని చికిత్సలు చేసిన శిక్షకు పాత్రులగుదురు.

ఇంజెక్షన్లు

పశువులకిచ్చు మందులు జీర్ణకోశముగుండపోయి అచ్చట జీర్ణించి క్రమముగా ఆహారసారములో కలిసి రక్తములోకి పోయి గుణమిచ్చుట ఆ దరికి తెలిసిన విషయమే. ఈఇంజెక్షన్లను జాగ్రత్తగా రోగనిదానములను గ్రహించి శారీరకాస్థిభాగములను గ్రహించి ఈయవలెను. ఇప్పటి నవనాగరికత పరిపిశుతలనుబట్టి లోపలకు మందులను యిచ్చినను యివ్వకపోయినను డాక్టరు యింజెక్ట్ యిచ్చి వాడుంటే వ్యాధి తగ్గినదనే రైతుల నమ్మిక. ముఖ్యముగా ఆంటువ్యాధులకు ఇంజెక్షన్లు ఆవసరము. రోగపశువు ఆహారము లోనికి తీసికొనలేని స్థితియందున్నపుడు వ్యాధి ఉద్రేకముగానుండి ఔషధము జీర్ణించి రక్తనాడులలోనికి వచ్చి పనిచేయు నంతటి విరామములేనప్పుడు ఇంజెక్ట్ చాలావుపయోగించును.

1. హైపోడెర్మిక్ ఇంజెక్షన్:— చర్మముక్రింద మందు విడచునది.
2. ఇంట్రమస్కులర్ ఇంజెక్షన్:— మాంసకండరములలోనికి మందుపంపుట.
3. ఇంట్రవీనస్ ఇంజెక్షన్:— రక్తనాళములోనికి మందుపంపుట.
4. ఇంట్రస్పైనల్ ఇంజెక్షన్;—దండినాళములోనికి మందుపంపుట.

ఈరీతిగా పలునిధముల ఇంజెక్షన్లు గలవు.

అంటు వ్యాధులు

పదమూడవ భాగము

పశువైద్య సూత్రములు

పశువు నోరులేని జంతువుగాన మనుష్యులే కాటిని బాగుగా పరీక్షించి తగిన వైద్యాది సదుపాయములు చేయవలయును.

పశువుశరీరమునకు ఎముకలే ఆకారమును కలుగజేయుచున్నవి. ఎముకలులేనిచో పశువు ఒకమాంసపుముద్దగా నుండును. శరీరమునందు చాల కోమలములు, సుపరూపములు నగు మెదడు, వెన్నెముక, హృదయము, ఊపిరితిత్తులు మున్నగు ఆవశ్యవయవములు ఎముకల గూళ్ళలో సమర్పబడియున్నవి.

పశువునకు మంచి ఆకలిగుట్టుట, సరిగా ఊపిరీల్చుట, బాగుగా వేడవేయుట మొదలగునవి సక్రమముగా జరుగుచున్నచో ఆ పశువు ఆరోగ్యముగా నున్నదని గ్రహించవలెను.

పశువులు సుఖస్థితియం దుండునపుడు గుంపులో కలసిమెలసి, వలసినపుడు మేత మేయుచు, కాలమెరిగి సెమరువేయుచుండును. చెవులు కూటినీటికిని ఆడించుచుండును. ముక్కు మూతి చెమ్మగలిగియుండవలెను. కన్నులు నిర్మలముగను, కాంతిగనుండును. చర్మము మృదువుగనుండును. వెంట్రుకలు చర్మముమీద వ్రాలియుండును. పశువులు ఒకదాని నొకటి నాకుకొనుచు కాలుచితముగా వేడవేయుచు. ఆ వేడ మెత్తగా నుండును. ధారాళముగా మూత్రమపోయును. ఏ యంగమందును వాపుగాని, నొప్పి గాని లేకయుండును. ఈ లక్షణములన్నియు సుఖజీవితమును తెలుపును. ఆట్లుండక మందవిడిచి, దూరముగాపోయి నల్లకప్పు వేసికొనియుండిన యెడల ఆ పశువు ఆనారోగ్యముగానున్నదని గ్రహించవలెను.

కొమ్ములు వెచ్చగాను, ముక్కు ఎండి మూతి చెమ్మలేక వెచ్చగానుండి మూత్రము పనుపురంగుపడి కొంచెము కొంచెము పోయుచు, వేడగట్టిగావేసి మేతమాని మిక్కిలి దాహముగొనియుండెనేని ఆట్టి పశువునకు జ్వరము తగిలినదని గ్రహించవలెను.

పశువు ప్రాణమునకు గాలి ముఖ్యాధారము. ఆడిలేనిదే ఒకనిమిషమైనను జీవింపలేదు. సర్వావస్థలయందును పశువులు గాలి పీల్చుచుండును. ఆట్టి గాలి పరిశుద్ధమైనదిగా నుండవలయును.

పశువు ఆహారములేకుండ కొన్నిదినములవర కుండగలదు. గాని, దాని శరీరశక్తి క్షీణించి అవయవముల బలము క్షీణించును.

బడిలేని చదువు వెంబడిలేని సేద్యము కూడదు.

పశువు గాలి సరిగాపీల్చుకోవుటచేతనే శరీరమందు ప్రాణశక్తి క్షీణించును. అప్పుడే పలువిధరోగముల పాలగును.

నిలువయుండిన గుంటలలో నీరుగాని, మురుగునీరుగాని పశువులను త్రాగనియ రాదు. అట్లు త్రాగనిచ్చినచో అవి పలువిధముల సంకటముల పాలగును.

జిడ్డు, రక్తము, గుడిలి, మూత్రము, పుసులు, చెమట, చీమిడి, చొంగ మొదలగునవి అపరిశుద్ధములు.

పశువును కష్టపెట్టి పనిచేయించిన వెంటనే నీరు త్రాగించరాదు. అట్లు త్రాగించినయెడల ఆరోగ్యముచెడును.

పశువులను ఎండ బాగుగా పాలుగాకుండక కొంతసేపుండవలెను. ఆహారవిహార ములయందును, పాటుపడనప్పుడును, పశువులను మిగుల జాగరూకతతో చూచుచుండ వలెను.

పశువులకొట్టము యొక్క భూమిపట్టు చుట్టుప్రక్కల కంటె కొద్దిగానంచి ఏటవాలుగా మలమూత్రాదులు క్రిందికి జారునట్లుగా బరగు చేయవలెను.

చలిగాలి తగులకుండునట్లు పశువులకు తగినకొట్టములు కట్టించవలెను. కిటికీలు చాలినంత వెలుతురు పడ్డట్లుగా నుండవలయును.

కొట్టములలో కీళ్ళు, బురదగుడ్డి నిలువయు వరాదు. ఆ యెరువునంతను పశువులుండు సమయమునప్పుడు చాలజాగ్రత్తగా లోతైనగోతులు త్రవ్వి, వానిలో పేయించ వలెను. ఇట్లు చేయుటచే దోమలు మొదలగునవి రాజాలవు.

పశువుకొట్టముల గోడలకు సంవత్సరమున కొంచెము సున్నము కొట్టించిన యెడల విషక్రిములు చేరజాలవు.

వ్యవసాయమునకు పనికివచ్చు పశువులను తదితర పశువులలో చేరనియక ప్రత్యేక స్థలములందు కట్టికేపీ చక్కగా మేపవలయును. వారుండినయిండ్ల కొకసారి పశువులను పిళ్ళతో శుభ్రముగా కడుగుచుండవలెను.

పశువులు క్రిక్కిరిసి యుండునట్లు చేయరాదు. ప్రతి పశువునకు పరుండుటకు స్థలము విశాలముగా నుండవలెను. పశువులదగ్గర గోతులలో క్రుళ్లు తీసి వేయుచుండవలెను.

పశువుల కొట్టములు శుభ్రముగా నుంచుచుండవలెను. గొడ్లకు చిట్టు, తవుడు మున్నగు ఆహారపదార్థములు పెట్టుటకు పేడబూసిన బుట్టలు నుపయోగించవలెను.

ప్రక్కపశువు తగులకుండునట్లు పలుపులు పొడవుగా నుండవలెను. లేనిపక్షమున పశువు లొకదాని నొకటి రాచుకొని పాడుచుకొని క్రొవ్వులెంచుకొని అల్లరిచేయును.

గుంజకును గుజ్జకును మధ్య నాలుగడుగుల దూరముండవలెను. పలుపులు కొంచెము పొడుగుగా నుండినచో పశువులు పండుకొనునప్పుడు లేచునప్పుడు వీలుగా

పొరుగూరి చాకిరి పొరుగూరి వ్యవసాయం తనను తినేవేగాని తానుతినేవికావు.

నుండదు. గుంజల పాతుటకంటె గాడితొట్టెలలో నిసుపరి గులకర్చి వానికి పలుపుల తొమ్మిలు పెట్టుట మంచిది.

పశువులతో కలసిమెలసి వియవగూడదు. అంగుచే పశువులకు కోపము కార్శ్యము కలుగును. లేనిచో అవి మొద్దుబారిపోవును.

జబ్బుగానున్న పశువులకు తగినంతమేత మేపవలయును. గంజి, జావ, పచ్చిమేత మొదలగునవి పెట్టవలయును. ఇంతియేకాక ఆ పశువును విడగలస్థలమునందుంచి సారవంతమైనట్టియు సులభముగా జీర్ణమగునట్టియు ఆహారమును పెట్టుచుండవలెను.

జబ్బుగానున్న పశువులకొట్టములోని అడుగుభాగమును పారతో గీకించి మరల క్రొత్తమన్ను పోయించి దిమ్మిసతో కొట్టించవలెను.

అంటువ్యాధులు సోకిన పశువులను ప్రత్యేకస్థలము నందుంచి చికిత్సలు చేయుచుండవలెను. రోగముతోనున్న పశువుల మలమూత్రాదులు ప్రతిదినము తీసివేసి అచ్చటి చెత్తనుకాల్చి శుభ్రము చేయవలెను.

ఆ పశువుల వేడతో పిడకలు చేయరాదు. ఊడ్చిన స్థలమందు పిచ్చిల్ గాని, కర్పూరతైలముగాని చల్లవలెను.

అంటువ్యాధిగల పశువు చనిపోయినచో నూరిగినా డ్రచేకోయి చక్క దూరముగా తీసికొనిపోయి పున్నము, ఉప్పువేసి పాతిపెట్టించవలెను.

రోగముతో నున్నపశువుండు దగ్గరగానుండు వ్యవసాయసామగ్రులు (గుంజలు, గాడి) మొదలగు పనిముట్లు నున్నపుటితో చక్కగా కడగవలెను.

ఔషధము త్రాగించునపుడు పశువుయొక్క తలను ఎత్తిపట్టుకొని నోరు తెరచి ఒక్కొక్క గ్రుక్కవంతున త్రాగించవలెను.

దగ్గునట్లు పశువుకనబడెనేని పట్టుబిడిచి దగ్గనిచ్చిన తర్వాత మందు నోటిలో పోయవలెను. లేనియెడల ఊపిరి నొట్టములోనికి మరుపోయి దగ్గలేక కొన్ని పశువులు మృతినొందును.

పశువుల పుండ్లను శుభ్రముగా నుంచవలెను. దినమునకు రెండుసార్లు వేడినీటితో కడిగిన తర్వాత గాయములకు కట్లు కట్టవలెను.

చాలా పెద్దగాయములుగాని, కొలిచుండ్లుగాని యున్నయెడల వానికట్లను బలవంతముగా నొకేసారి తీయరాదు. ఆట్లు తీయుటచే గాలిలోనుండు సూక్ష్మజీవులు ప్రవేశించి పురుగులు పడును. కట్లు దానితో అంటుకొనినయెడల వానిమీద వగరునిరుపోసి తడిపి మెల్లగా తీయవలెను.

పశువుల నెంతశుభ్రముగానుంచిన నంతఆరోగ్యముగా నుండునని మన కెల్లరకు

పదిజనములు వుండేవానికి జరుగును ; ఒంటివానికి యముభాధేకాని నేద్యముకాదు.

తెలిసిన విషయమే కాబట్టి ప్రతికృషీవలుడు వానిని శుభ్రముగా కడుగుకు మంచిస్థితి యందుంచుట అత్యంతవసరము.

వేసవికాలములో వారమునకు రెండుసార్లను శీతాకాలములో నెలకొకసారి యును పశువులను చెరువులలోనికి, గుంటలలోనికి, పాడుచున్న నదులలోనికి దింపి శుభ్ర ముగాకడిగి శరీరము ఆరునంతవరకు ఎండలో త్రిప్పవలయును.

పాడిగొడ్లను శీతాకాలమున వెచ్చ్కవగా నీటితో కడుగరాదు. ఎండలు వేయుదున్న సమయములోనే కడుగవలెను. ఆకునెలలకు తక్కువగానుండు దూడలను కడుగరాదు.

మంచిపశువుల శరీరము బ్రష్‌తోతుడిచినయెడల గోమారులు, పేలు, మిణ్ణల్లులు మున్నగునవి పట్టక శుభ్రముగా నుండును. పశువులను బహిరంగ ప్రదేశములలో శరీర పరిశ్రమ కలుగుటకు త్రిప్పుచుండవలయును.

దీర్ఘవ్యాధులకు తప్ప ఆకస్మిక వ్యాధులకు ఎక్కువగా మందులను వాడరాదు. అట్లు వాడినయెడల పశువునకు ప్రాణాపాయము రాగలదు.

పశువు మిక్కిలి బలహీనముగా నున్నయెడల, ఆహారము తినుటకుగాని, త్రాగు టకుగాని లేవదీయరాదు. ఆది లేవలేదను నపేక్షతో శరీరముపై దెబ్బలు కొట్టరాదు. పరుండనిచ్చియే సొమ్మదిగా ఆహారము పెట్టవలెను.

అన్ని వ్యాధులయందును ముఖ్యముగా తీవ్రవ్యాధియందున్నప్పుడు కఠినపదార్థముల నాహారముగ వాడుట మానిసేసి ద్రవపదార్థములను మాత్రమే వాడవలెను.

వ్యాధిగల పశువులకు ఒకేసారి ఆహార మంతగా పెట్టరాదు. కొంచెము కొంచె ముగా పెట్టుచుండవలెను.

పశువును చీకటిగదిలో నుంచరాదు. తీక్ష్ణమైన వెలుతురు ఆవసరము. ఆట్టి వెలు తురు పశువుమొదడునకు ఆవసరమైనట్టియు, ఆత్యధికమైనట్టియు చురుకుదనము బుట్టిం చును.

పశువు ఆనారోగ్యముగ నున్నట్లు తెలిసిన వెంటనే దానికి విశ్రాంతి నీయవల యును. ఆట్లు విశ్రాంతి ఇచ్చినయెడల పశురోగము త్వరగా సొమ్మదిందును.

రోగము సొమ్మదించినతరువాత పశువును నీటితో శరీర మారునంతవరకు చక్కగా కడుగవలెను.

రోగము సొమ్మదించిన తరువాత పశువును కొట్టములోనుండి బయటికితీసిన తరు వాత కొట్టమునుగడలను లోషనునీటితో కడుగవలెను.

ఒక గ్రామమునందు అంటువ్యాధి ప్రారంభించినపుడు రోగమురోకిన పశువులను ప్రత్యేకముగానుంచి, తగినంత చికిత్స చేయవలెను.

ఎంచిన ఎరువేదిరా అంటే ఎజమాని పాదము.

సుఖముగా నుండు పశువులను ఉదయము సాయంకాలములందు పరీక్షచేసి జాడ్యము సోకినట్లు అనుమానముగా నున్నవాటిని ప్రత్యేకముగా నుంచవలెను.

కల్మషములు పశువుశరీరముమీద నిలిచియున్న యెడల ఆవయవములు సరిగా పనిచేయక గజ్జి, తామర, నుసిమిరి, పొడ మున్నగు చర్మవ్యాధ్యులు పుట్టును.

గేదులకు మంచినూనెగాని, వ్యానులైనుగాని, చర్మమునకు పూసి స్నానము చేయించిన చాలా ఆరోగ్యముగానుండి పాలు బాగుగా నిచ్చును.

పాడి పశువులకు రెవుకు ఎక్కువగా మేపరాదు. అట్లు మేపినచో వాతరోగములు ప్రారంభమై పశువుల కపాయము తటస్థించును.

చనిపోయిన పశువులను గొందరు పాతివేయుదురు. కాని మనుష్యులవలెనే పశువులనుగూడ కొల్చుటయం దెట్టి ఆక్షేపణయులేదు.

పాతివేయు గోతులు మాత్రము 10,12, అడుగుల లోతునకు తక్కువనుండరాదు. చచ్చిన జంతువులను పాతివేయు శ్మశానములు కాపురముండుస్థలములకును జలాశయములకును సాధ్యమైనంత దూరముగా నుండవలెను.

కళేబరములను నదులలో పాతివేయుటయు శిఖరములపై పడలివేయుటయు దుర్గంధమునకు మూలకారణము లగుటచేగాక అనేకరోగములకు కారణములగును.

అంటువ్యాధులను రెండువిధములుగ నించవచ్చును.

1. ఒక పశువునుండి మరియొక పశువునకు శరీరమొకొక్క అవ్యవస్థితాభాగస్పర్శ వలననేగాని మరియే విధముగను వ్యాప్తింపనొందదు.

2. వాయుమార్గమునగాని, జలమార్గమునగాని వ్యాప్తినొందును.

కొన్ని అంటువ్యాధులందు ప్రత్యేకములగు సూక్ష్మజీవులు పశువుశరీరమునందు ప్రవేశించినవేగాని లేకపోయిన యెడల వ్యాధులుకలుగనేరవు.

ప్రతివ్యాధియును కొంతనియమితకాలము పశువు శరీరము నాశ్రయించి యుండును. ఈ నియమితకాలము అనేక కారణములను బట్టి వ్యాధిగలపశువులయందు మార్పుగ నుండవచ్చును.

చచ్చినవాటిని తోయువారలనుగాని, అంటుసోకియుండు స్థలములలో దిరుగు తుక్కలనుగాని, కాపలనుగాని మంచిపశువు లున్న ప్రదేశములకు రానీయరాదు.

అంటురోగము గ్రామమునందంతటను వ్యాపించి యున్నపుడు ఆలసటను గలిగించు పనులను పశువులచే చేయించరాదు.

రైతులు తమ మూఢవిశ్వాసము చేతను, వైద్యుడు సమయమునకు దొరకకపోవుటచేతను ఆపత్కాలమందు రాబోవు ఆపదలను తెలిసికొనలేక కనబడిన ప్రతి

యూహపసరును వ్యాధి సంభవించిన పశువులకు వాడుటచే వెంటనే ఆపశువు తనప్రాణములను కోల్పోవుతున్నది.

కైతులలో కొందరు భూతవైద్యులను రప్పింతురు. మరికొందరు, దురాయి కట్టింతురు, మరికొందరు మంత్రములను పెట్టింతురు కాని పశువైద్యులలో నిటువంటి వారు పూర్వకాలమం దుండెడివారని నమ్మవచ్చునుగాని ఇప్పటికాలస్థితుల ననుసరించి నమ్ముటకు వీలుగాదున్నది.

నోరులేనిపశువు వ్యాధియొక్క ముందునడకను గుర్తించుటకు మిగుల అనుభవమును, మంచిబుద్ధి కుశలతయును గావలయును.

వ్యాధియొక్క ముందునడకను సరిగా చెప్పగలుగుటకు వైద్యుడు సహజగమనమును జక్కగా తెలిసినవాడై, ఆరోగ్యముయొక్క సహజతత్వమును ఎరిగినవాడై తానుపయోగించు ఔషధములయొక్క గుణములను, శక్తులను, గ్రహించుటయందు మిగుల అనుభవముగలవాడునై యుండవలెను.

వ్యాధియొక్క ముందునడకనుగూర్చి వైద్యుడు తనంతట తాను పశువు యజమానికి చెప్పరాదు. ఎవరైన ఆడిగినయెడల తెలిసియున్న సంగతిమాత్రమే చెప్పవలెను. అనుమానముగా నున్నసంగతి చెప్పుటయందు బహుజాగ్రత్తగా నుండవలెను.

వైద్యులు చెప్పుసంగతులు సాధ్యమైనంతవరకు ఆశను పుట్టించునవిగా నుండవలెను. స్పష్టముగా పశువునకు మరణము సంభవించు స్థితియందు వైద్యుడు తానెరిగిన సంగతి నంతయు స్పష్టముగా యజమానునకు చెప్పవలెను.

పశువులయొక్క దేహతత్వము తెలియువరకు మందులు కొద్దికొద్ది మోతాదులతో వాడుట మంచిది.

చూడిపశువుల విషయమై తగినంత శ్రద్ధతీసికొని లక్షణములు గ్రహించి తగిన మందీయవలయునుగాని, ఇతర పశువులకువలె ఈపశువులకు మందు లీయకూడదు.

అన్ని మందులలోను కలియు వస్తువులు క్రొత్తవిగను, పరిశుభ్రమైనవిగను చేర్చవలెను. పాతవస్తువులు, నిస్సారమైనట్టియు పుచ్చిపోయినట్టియు మూలికలను వాడరాదు.

సూక్ష్మజీవులు

పశువుల వ్యాధులు లేక విధములుగా నుండును. కొన్ని వ్యాధులు అవయవములు తమ తమ నియమిత వ్యాపారమును సరిచేర్చని కారణమున కలుగును. మరికొన్ని శీతోష్ణస్థితి భేదములవలన కలుగును. పెద్దరోగము, దొమ్మ, గురక, కురమ మున్నగు రోగములు ఒక పశువునుండి మరియొక పశువునకు అంటుకొనురోగములు. ఇవి కంటి కగుపడని సూక్ష్మజీవులవలన కలుగుచున్నవి. వృక్షములలో ఒకొక్కదానికి చెట్టునకు ఒకొక్కదాన్నే వాడు తెక్కచూస్తే సాగలిపూడా మిగలదు.

జాతి బీజముండును. ఆబీజము ఏప్రదేశమున బడిన నా ప్రదేశమునందు మొలకెత్తి దాని నుండి అవృక్షమే మొలచును. అటులనే అంటువ్యాధులకును ఒక్కొక్క వ్యాధి వ్యాపింపజేయుటకు సూక్ష్మజీవులు (Micro - organisms) బీజములగుచున్నవి. ఒక జంతువునుండి వేరొక జంతువునకు వ్యాప్తమగువ్యాధి అంటువ్యాధి యనబడును. ఒకటే విధమగు లక్షణములు కలిగిన రోగము ఒకటేవిధమగు సూక్ష్మజీవివలన కలుగుచున్నట్లు దృఢపడినది. పెద్దరోగపు విత్తనము నాటిన శరీరమున పెద్దరోగపు లక్షణములే కన బడును గాని గురుతులక్షణములు కనబడవు. ఒక పశువునుండి మరియొక పశువునకు అంటువ్యాధి వ్యాపించవలె ననినచో ఈక్రింది పరిస్థితులనుకూల పడవలెను.

1 వ్యాధిని కలుగజేయుటకు తగిన తీవ్రతగల సూక్ష్మజీవుల సమూహము.

2 వ్యాధిని కలిగించుటకు చాలినన్ని సూక్ష్మజీవులను ఒక ప్రదేశమునుండి మరొక ప్రదేశమునకు గొని పోగల సాధనము.

3 సూక్ష్మజీవులు సులభముగ ప్రవేశించుటకు అనుకూలమైన శరీరక్షేత్రము.

పై పరిస్థితులెంతపూర్తిగా అనుకూలపడిన అంతత్వరలో తగినంత తీవ్రతతో వ్యాధి ఒక పశువు నుండి మరియొక పశువునకు వ్యాపింపగలదు.

అంటువ్యాధుల వ్యాపకము

ఒక ప్రాంతమునుండి మరియొక ప్రాంతమునకు అంటువ్యాధులు వ్యాపించుటకు ఆ ప్రాంతములందు కలుగు మనుష్యసంచారము, జంతుసంచారమును కారణములు. పశువులు మేతకొరకు దూరదేశములకు పోవుట. చచ్చినజంతువుల మాంసమును మాదిగ వాండ్రు వేరొక ప్రదేశమునకు తీసికొని పోవుట, కాకులు, పక్కులు అంటుజాడ్యము గల జంతువుమాంసమును ఎత్తుకొని ఆక్కడక్కడ పారవేయుట, అంటువ్యాధులు గల పశువులను సంతలకు తీసికొనిపోవుట, చచ్చినపశువులను పాతిపెట్టక నదులలో పార వేయుట మున్నగు కారణములవలన అంటువ్యాధులు వ్యాపించుచుండును.

సూక్ష్మజీవులజాతులు

సూక్ష్మజీవులలో కొన్నిరకములు వాయుప్రసారముగల స్థలమునందే జీవింప గలవు. కొన్ని గాలిలేని స్థలములందే జీవించును. కొన్ని ప్రాణములుగల భాగములనే తిని బ్రతుకును. కొన్ని క్రుళ్ళిననిర్జీవ పదార్థములనే తినును.

చీమునుకలిగించు సూక్ష్మజీవులు
క్షయనుకలిగించు సూక్ష్మజీవులు
దొమ్మసుకలిగించు సూక్ష్మజీవులు
పెద్దరోగమునుకలిగించు సూక్ష్మజీవులు

ధనుర్వాతమునుకలిగించు సూక్ష్మజీవులు.

ఇవి తమ కనుకూలమగు పరిస్థితులు కలుగువరకును నిద్రావస్థలోనుండి, పరిస్థితు లనుకూలించినవెంటనే విజృంభించి రోగమును వ్యాపింపజేయును. సూక్ష్మజీవి సామా న్యమగు కంటికి కనబడక పెక్కు రెట్లు పెద్దదిగ గోచరింపజేయు సూక్ష్మదర్శనిశేక భూతదర్పణము (Microscope) సహాయమున మాత్రమే కనబడును. వీని శరీరపరి మాణము అంగుళములో 1/3570—1/450 భాగము మాత్రముండును. ఇవి వాతావర ణమునందును, నీటియందును, ఆహారపదార్థములందును, నేలపై పొరలలోనుండు మట్టి యందును జీవించుచుండును. పశువు శరీరముపైనను, జీర్ణకోశమందును కూడ సూక్ష్మజీవు లుండును. ఒక్కొక్కజాతిసూక్ష్మజీవికి ఒక్కొక్కగుణము కలదు. కొన్ని దుర్వాయువు అను కలిగించును. కొన్ని దుర్వాయువులను క్రుళ్లుపట్టు చేయును. కొన్ని క్రుళ్ళిన పదార్థములను తిని వానిని శుభ్రపరచును. కొన్ని శరీరమునందు వ్యాపించుచు రోగమును కలిగించును. కొన్ని తాము కదలకుండకమ విషమును శరీరమున వ్యాపించుటకు విడు చును. మరికొన్ని పాలు పెరుగు సారాయి మొదలగునవి పులియజేయును.

సూక్ష్మజీవులు శరీరమున ప్రవేశించుట



ఎర్రకణములు, తెల్లకణములు, త్వచము, గాలిపుటి దొమ్ము, పెద్దరోగములను కలిగించు సూక్ష్మజీవులు.

శరీర చర్మము పైభాగమున నున్నంతవరకు సూక్ష్మజీవులు ఎట్టివానిని కలిగింప జాలవు. వీడ్వోయొకరీతిగా అవి శరీరములోపల ప్రవేశించినప్పుడే రోగమును కలుగ

చేయును. సూక్ష్మజీవులు శరీరమున ప్రవేశించుటకు ఈ దిగువ మార్గములుగలవు.

గాయములద్వారా, నోటిద్వారా, శ్వాసకోశములద్వారా, శరీరమందలి పలుచని పొరలద్వారా.

కొన్ని సూక్ష్మజీవులు వీనిలో నేదోయొక మార్గమునే ప్రవేశించును. మరి కొన్ని రెండు మూడు మార్గముల ప్రవేశించును.

గాయములద్వారా ప్రవేశించుట

పిచ్చికుక్క కరచుటచేతను గలుగు వ్యాధికి కారణమగు సూక్ష్మజీవి గాయము ద్వారా ప్రవేశించును. దొమ్మరోగములను గురకరోగమును కలిగించు సూక్ష్మజీవియును. గాయముద్వారా ప్రవేశించును. ధనుర్వాతమును కలిగించు సూక్ష్మజీవియును గాయము ద్వారా ప్రవేశించును. ధనుర్వాతమును కలిగించు సూక్ష్మజీవియు పరుపులలో చీము పుట్టించు సూక్ష్మ జీవియు నిట్లే ప్రవేశించును. ఉరమును కలిగించు సూక్ష్మజీవి దోమల వలన ప్రవేశించును.

శ్వాసకోశములద్వారా ప్రవేశించుట

సూక్ష్మజీవులు ఊపిరితోపాటు శ్వాసకోశములలో ప్రవేశించి వానియందలి పలుచని పొరలలో నివాసమేర్పరచుకొని రోగమును కలిగించును. గాలివలన వ్యాపించు మశూచి విషజ్వరము మున్నగువ్యాధులు వానికి కారణములగు సూక్ష్మజీవులను ఊపిరిచే పీల్చుటవలనే కలుగును.

పలుచని పొరలద్వారా ప్రవేశించుట

పశువు నోటిలోపలను మర్మావయవములందును ఆసనద్వారమందునుగల మృదువైన పలుచని పొరలుద్వారా గాయములేపన్నను సూక్ష్మజీవులు లోనికి ప్రవేశించి రోగములను కలిగించును. కంటిలోని పలుచని పొరలలో సూక్ష్మజీవులు చేరుటవలన కండ్లకలకయు, ముక్కురంధ్రములందు సూక్ష్మజీవులు ప్రవేశముచలన పీనసరోగమును కలుగును.

నోటిద్వారా ప్రవేశించుట

ఆహారపానీయములతో సూక్ష్మజీవులు నోటిద్వారా జీర్ణకోశమున ప్రవేశించి వ్యాధులను కలిగించును. వీనిలో పెద్దరోగము, పారుడు, రక్తవిరేచనములును, సూక్ష్మజీవుల సంపర్కమునేకవిధముల కలుగవచ్చును. పెద్దరోగముచే బాధపడిన పశువు మలమూత్రములలో తత్కారణములగు సూక్ష్మజీవులు రోగముపిడిచిన కొంతకాలమువరకును విసర్జింపబడుచుండును. వీనిచే జలాధారములు సంకరము కావచ్చును. మలమూత్ర

ములపై వ్రాలిన ఈగలు దోమలు సూక్ష్మజీవులను తోడ్కొనివచ్చి జావ, గుగ్గిళ్ళు వచ్చి గడ్డి మున్నగు ఆహారపదార్థములందును చేర్చును. క్షయవ్యాధి గల ఆవుల పాలద్వారా ఆవ్యాధి సూక్ష్మజీవులు పాలాహారముగా గొనుచున్న పిల్లల శరీరమున ప్రవేశించి క్షయవ్యాధిని కలుగించును.

సూక్ష్మజీవులు శరీరమును విడుచుట

ఒక పశువు శరీరములో ప్రవేశించి వ్యాధిని కలిగించు సూక్ష్మజీవులు తిరిగి శరీరమున నుండి వెలువడిన గాని ఇతర పశువుల శరీరములకు వ్యాపింప జాలవు. సూక్ష్మజీవులు శరీరమును విడుచు మార్గములు:—

1 నోరు, కండ్లు, ముక్కు, ఊపిరితిత్తులు వీనినుండి వెలువడు ద్రవములద్వారా. 2 విరేచనములద్వారా. 3 మూత్రముద్వారా. 4 తురుపుల రసిద్వారా.

మశూచికము, పెద్దరోగము వచ్చినపుడు శరీరము నందు పుండలు పొక్కులు బలుచబడి, ఎండి, పొక్కులై వానినుండి వెలువడు పొప్పర్లు గాలిలో ఎగురును. ఈ పొప్పర్లలో అసంఖ్యాకములుగ సూక్ష్మజీవులుండును. దొమ్మ, గురక సోకి నప్పుడు రేడలు కఫముతో సూక్ష్మజీవులు వెడలి గాలిలో జేరును. క్షయుపశువుల చొంగ కఫము ఎండి గాలిలో దుమ్ముతో కలసి ఎగురుచున్నపుడు దానిలో అనేక సూక్ష్మజీవులుండును.

ఏరీతిగానైనను రోగపశువుల శరీరమునుండి బహిర్గతములగు సూక్ష్మజీవులు తిరిగి ఆరోగ్యవంతములగు పశువుల శరీరములందు వెంటనే ప్రవేశించవచ్చును. లేదా కొంత కాలమట్లేయుండి బయట జీవించుదుండవచ్చును. అనుకూల పరిస్థితులలో సూక్ష్మజీవులు నిరంతరము వృద్ధిజెందుట కవకాశములు గలిగియున్నవి. పశువు మరణించినపుడు తగిన యాహారము లేక సూక్ష్మజీవులు నశించును. రోగము కుదిరినప్పుడును సూక్ష్మజీవుల బలముతగ్గి చాలవరకు నశించును. కొన్ని సూక్ష్మజీవులు పరిస్థితు లనుకూలముగా లేనప్పుడు గుగ్గిళ్లుగామారి పరిస్థితు లనుకూలపడుపరకు నట్లేయుండును.

సూక్ష్మజీవుల కనుకూలమగు స్థితిగతులు

వేడిమి (Heat)

శీతోష్ణముల ఆధిక్యము సూక్ష్మజీవుల జీవనమున కనుకూలముకాదు. కొంచెము వెచ్చదనము సూక్ష్మజీవుల వృద్ధికావశ్యకము. ఎంతవేడిమి వానికనుకూలమో అంతటి శరీరోష్ణముగల జంతువులందే అవి వృద్ధిచెందును. దొమ్మసూక్ష్మజీవుల గ్రుడ్లు సీలుజేసిన గొట్టములలో 22 సంవత్సరములు బ్రతికియుండెనని పాస్టర్ (Pasteur) అను శాస్త్రజ్ఞునిచే కనిపెట్టబడెను. కొన్నిజాతుల సూక్ష్మజీవులు సరికొన్ని జాతుల సూక్ష్మజీవు

లలో కలపినప్పుడు నశించును. సూక్ష్మజీవులగ్రుడ్లు 130 డిగ్రీలవరకు ఉష్ణముగల వేడి నీటిని సహించి జీవింపగలవని చుజువు పడినది. నిరుచల్లారిన పిదప గ్రుడ్లు తమకవచము లను చీల్చుకొని సూక్ష్మజీవులుగా విజృంభించును. కావున సూక్ష్మజీవుల నశింపజేయు నుద్దేశముతో నీటినిమరుగ బెట్టునపుడు ఆరగంటవరకైనను మరగించవలెను. గోరువెచ్చగా నీటిని కాచుటవలన ప్రయోజనము లేకపోగా వాని కనుకూలమగు ఉష్ణమును కలిగించి అవి వృద్ధిజెందుటకు సహాయపడు చున్నాము.

చెమ్మ (Humidity)

ఏమాత్రమును చెమ్మలేక మిక్కిలి పొడిగానుండు పదార్థములందు సూక్ష్మ జీవులు వర్ధిల్లజాలవు. సూక్ష్మజీవులు తమ చట్టునున్న పారలద్వారా ఆహారమును ద్రవ రూపమున పీల్చును. కాబట్టి సూక్ష్మజీవులు అభివృద్ధికి వేడిమివలెనే కొంత చెమ్మయు నావశ్యకము.

వెలుతురు (Light)

సాధారణముగా సూక్ష్మజీవులు అన్నియు చీకటిలో బాగుగా పెరుగగలవు. కొన్నిటికి కొంత వెలుతురు ఆవశ్యకము. కాంతిగల వెలుతురులో ఏజాతి సూక్ష్మ జీవియు బ్రతుకజాలదు.

ప్రాణవాయువు (Oxygen)

కొన్ని సూక్ష్మజీవులు ప్రాణవాయువులేనిదే బ్రతుకజాలవు. మరికొన్నిటికి ప్రాణవాయువు అపాయకరము – వైవిధ్యములనుబట్టి అనుకూలపరిస్థితు లేర్పడినంత కాలము సూక్ష్మజీవులు నీటియందును, భూమియందును, గాలియందును, జీవించియుండ గల వని స్పష్టమగుచున్నది. సూక్ష్మజీవులగ్రుడ్లు మాత్రము పరిస్థితులు ప్రతికూలించి నను ఎండవానలను, శీతోష్ణములను లెక్కచెయ్యక బ్రతికియుండి అనుకూల స్థితిగతు లేర్పడినవెంటనే సూక్ష్మజీవులుగామారి విజృంభించును. తొలకరించిన వెంటనే దొమ్మలు, గురకలు వ్యాపించుట కిదియే కారణము.

అంతర్గతకాలము (Incubation Period)

ఏదైన బీజము నాటినప్పుడు అది వృద్ధిపొంది మొలకయగుటకు కొంతకాలము పట్టును. బీజమున కాహారపోషణ బాగున్నచో అది బ్రతుకును. ఆహారసమృద్ధిలేని బీజము నశించును. సూక్ష్మజీవులు రోగపశువుల శరీరమునుండి ఏయే విధముల బహిర్గతము అగునో, ఏయేస్థితిగతులలో అవి జీవింపగలవో, ఏవిధముగ నవి శరీరములో ప్రవేశిం చునో వైన తెలుపబడినది. వృక్ష బీజములవలె సూక్ష్మజీవులును శరీరములో ప్రవేశించి నంత కాలము వరకును శరీరములో పెరిగినపిదపనే రోగలక్షణములు కనబడును.

రోరుగింజలు కొంగులోకి తద్దును.

సూక్ష్మజీవుల ప్రవేశ సమయము మొదలుకొని రోగలక్షణములు కనబడువరకును గల మధ్యకాలమునకు అంతర్గత కాలమనిపేరు. అంతర్గతకాలము కొంచెము హెచ్చుతగ్గులతో ఒక్కొక్క సూక్ష్మజీవి కొక విధముగ నియమితమై యున్నది. ఈకాలము నందు శరీరమున ప్రవేశించు సూక్ష్మజీవుల సంఖ్య ననుసరించియు రోగమును నిరోధించుటకు శరీరము నందుగల పటుత్వము ననుసరించియును స్వల్పమగు వ్యత్యాసములు కలుగుచుండును. దుర్బల శరీరము సూక్ష్మజీవుల కనుకూలమగు క్షేత్రము. ఎక్కువ సంఖ్యగల సూక్ష్మజీవులు దుర్బలమగు శరీరమున ప్రవేశించునప్పుడు త్వరలో రోగలక్షణములు కనబడును. బలమైన శరీరమున స్వల్పసంఖ్యగల సూక్ష్మజీవులు ప్రవేశించినచో రోగము కలిగించుటకు వలయు శక్తిగలిగి యుండవు. ఈ ప్రక్కనున్న పట్టీలో అంతర్గత కాలము, వ్యాధిపుట్టిన తరువాత అంటుతనము పూర్తిగా పోవువరకు రోగ పశువు నిలువ పశువులతో కలియకుండ బహిష్కరించవలసిన కాలపరిమితియు తెలుపబడినవి.

పశుజాతికి హానికలుగజేయు యీగలు

ఈగలు మూడు జతల కాళ్లను, ఒక జత రెక్కలను కలిగియుండును. వాటి పుట్టుక అవి పెట్టే గ్రుడ్లు పొదగబడుటవల్ల కలుగును. ఈ లార్వే ఆకారములో కోణాకారముగయుండి తల చివర నూదిగయుండును. ఆ తలపైన రెండు కొంకెపు



గోమారులు, మిన్నల్లులు జోరీగలు, పేలు, తుండీగలు.

మూతిరి దవడశంఖులను కలిగియుండును. ఈ లార్వే, అవి బాగుగ పెరిగేవరకు కొన్ని రోజులు ఆహారమును ఎక్కువగా తీసుకొని తదుపరి తిండిమానివేసి పిల్లలగును. నిండుగా పెరిగిన లార్వే యీ మార్పుకొరకు కొన్ని అంగుళములు భూమిక్రింద

పోటికి సాటిలేదు.

ప్రాణం. కొన్నిరకముల యీగలలో ఆడుయీగలు గ్రుడ్లుపెట్టక లార్వాలే చేయును. ప్యూపలు (నిద్రావస్థ) దశలోవున్న గూడులో లార్వే యీగగా మారి ఆ గూడు బ్రద్దలుచేసుకొని బయటికివచ్చును. ఆ ప్రకారము ప్యూపలు గూడునుంచి మొగ ఆడ యీగలు యీవిధముగా బయల్పడి వాటి జీవితమును జరుపుకొనుచుండును.

ఈగలను రెండు విధములుగా విభజింపవచ్చును

1. కొన్ని యీగలు కరచి రక్తము పీల్చువని. చాలమట్టుకు యీ రకము యీగలు నీళ్ళలో పుట్టుతియగును.

2. మరికొన్ని యీగలు కరువకుండా జంతువుల కీరముమీది పుండ్ల రసినిగాని, ఎండిన పుండ్లరసినిగాని లేక పశుపదార్థములనుగాని ఆహారముగా చేసుకొనును. అవి ఎరువులో కుళ్ళిన మాంసాదులలో లేక జీవించియున్న జంతువుల కండరములలో ఉత్పత్తియగును.

1. కరచి రక్తముపీల్చు యీగలలో ముఖ్యమైనవి :—

దోమలు, జోరీగలు, తుండీగలు, ఆడవియీగలు మరికొన్నిరకపు నుసములు అనునవి. దోమలు మరికొన్ని నుసుములు అనునవి రక్తముపీల్చి కొంతవరకు జంతువులను హింసించినప్పటికిన్ని సాధారణముగా పశుసముదాయమకు హానికరమైనవికావు. అయినను వాటిలో కొన్నిరకములు చర్మపురుగులను, కుక్కలలో 'గుండెపురుగును' వ్యాపింపజేయును. ఒకరకపు దోమలు పాండుజ్వరమును, బోదజబ్బులను, మలేరియా జ్వరమును మనుష్యులకు కలుగజేయును.

కాల యీగ చాలామట్టుకు యింటి యీగను పోలియుండును. అయితే దానికి చర్మమును పొడిచి రక్తమును పీల్చుటకు చాలిశంత పొడవైన ముక్కుకలదు. ఆది చెమ్మగావుండు జీవపదార్థములో అనగా కుళ్ళిన పచ్చగడ్డిలోను, ఎండుగడ్డిలోను లేక కాల యెరువులోను పెరుగును. దాని గ్రుడ్లు గుంపులు గుంపులుగా వేయబడును. అవి సూక్ష్మమైన తెల్లని పురుగులు లేక లార్వాగా మారును. అవి యెరువు మొదలైన జీవపదార్థములను పదూరు వారంరోజులు ఆహారముగా చేసుకొనును. తదుపరి యెండిన యెరువులోగాని లేక యెరువులకు కొంతమారములోనుండు నేలలోగాని పిల్లలగును. రమారమి వారము, పది రోజులలో నిద్రావస్థనుంచి పెద్ద మొగ, ఆడయీగలు బయల్పడును. అనుకూలమైన పరిసితులలో గ్రుడ్లు యీగలు అగుటకు కనిసము 12 రోజులు పట్టును.

కాల యీగలు పశువులను, గుట్టములను మరి యితర జంతువులనుకూడ బాధించును. అనికొన్ని సమయములందు మనుష్యులనుకూడ కరచును. వాటి కొట్లు దురద పుట్టించుటయేగాక దొమ్మ, పాండు మరి యితర జబ్బుల క్రిములనుకూడ వ్యాపింప

సంసారి తిరగిచెడును : జోగి తిరగక చెడును.

చేయును. ఇవి గుట్టముల పాట్లలోనుండు పురుగులనుకలుగజేయుటకు మధ్య పెంపుడు పురుగులుగా ప్రవర్తించును.

సాధారణపు యింటి యీగలుకూడ ఆ పురుగులను పెంపుచేయుటకు పెంపుడు పురుగులుగా ప్రవర్తించును. గుట్టములు అవ్యక్తముగా యిట్టి యీగలను క్రిందటి వలన ఆట్టి అంటును పొందుచున్నవి. ఈ యీగల పాట్లలో లార్వే పురుగులు క్రిములగుచున్నవి.

మరియొక యీగ కలదు. అది శాల యీగకన్న చిన్నది. అది కొమ్ములయీగ అనబడును. అది పశువుల కొమ్ముల పెందలులలో గుమిగూడును. వాటికొట్లు దురదను పుట్టించును. ఆట్టి దురద పాడియావులలో పాలను తగ్గించును. అవి తాజా ఆవుపేడలో పెరుగును. అవి యెట్టి జబ్బులను వ్యాపింపజేయునో తెలియవున్నది.

గుట్టపు యీగలు అని పిలువబడే బోరీగలు పెద్దవై లావుగాయుండును. అవి శాల యీగలకన్న మూరు 4, 5 రెట్లు పెద్దవి. వాటికి కుమారుగా పెద్దతిలగలదు. చాలావాటిలో వాటి జీవితములో కండ్లు పాగసైన రంగులో వుండును. ఆడవి, వాటి భయంకరమైన నోటిలోని కొటుభాగములతో కష్టతో రక్తముపీల్చునవి కాని, మొగ వాటికి నోటిలో ఆట్టి కరచెడి భాగములులేవు. అవి కాయపదార్థ రసములపై జీవించును. ఈ యీగలు వాగులు, చెరువులు, గుంటలు లేక పైరుపంటతోవున్న పొలము మొదలైన నీళ్లలో పెరుగును. నీళ్లమీదకు వంగివున్న ఆకులమీద లేక చిన్న కొమ్మలమీద గ్రుడ్లుపెట్టును. ఈ గ్రుడ్లు వారం, వారముపైగా పొదగబడి వాటినుంచి లార్వే నీటిలోనికి వెలువడి నీటిలో జీవనముచేయును. అవి నీటిలోనుండు జీవులమీద అనగా దోమలు, మరి యితర లార్వేలను ఆహారముగా జేసుకొని పెంపొందును. అని నిండుగా పెరిగిన లార్వే ఆగుటకు 4 మొదలు 6 నెలలు పట్టును. తదుపరి ప్యూపెలు మారుటకు చెమ్మనేలలోనికి లేక కుళ్ళు ఆకుపదార్థములోనికి ప్రాకును. ప్యూపెలు పొదుగుటకు 2 మొదలు 6 వారములు పట్టును. గ్రుడ్డాపసనుంచి పెద్దయీగ ఆగుటకు సుమారు ఆరునెలలు పెట్టును.

ఈ జాతిలో 3 రకముల ఈగలుకలవు. అవియేనవ :—

1 టబానను, 2 హెమటోపోలా, 3 మరియూ క్లెసాప్సు. ఇవి అన్ని చాల నొప్పికలుగజేయు కొట్లుకేయును. అందువల్ల జంతువులకు చాలా దురద కలుగజేయును. వాటివల్ల కలిగిన గాయములనుంచి రక్తము కారును. అందువలన యెప్పుడు యీగలు జంతువు వాపరించినయెడల గమనింపదగినంత రక్తనష్టము కలుగును. ఇట్టి యీగలు పాండు, దోమ్మ యితర అంటువ్యాధులను పశువులకు, గుట్టములకు వ్యాపింపజేయునని తెలియుచున్నది. గుట్టములలో నిల్వ నీళ్ళజ్వరము యీ యీగలవల్ల రాగలదు. బోరీగలవల్ల కలిగిన పుండ్లమీద యీటి యీగలు వ్రాలును. ఏమనగ,

వాటికి ఆ పుండ్లనుంచి స్రవించు రక్తము ఆహారమగును. ఈ యీగలు ఆ పుండ్లను యితర చెడుపదార్థములతో అంటచేయును.

ఆడవి యీగలు లేక "గుడ్డి యీగలు" అని ఒకప్పుడు పిలువబడేవి చర్మపు మాత్రకలిగియూ, వాటికొమ్ముభాగము తెల్ల పింగాణి మబ్బురంగుపై నుక్కలుకలిగి వున్నట్లు కనుబడును. వాటికి రెక్కలుకలవు గాని చూడగా అవి యెగురుటకు బద్ధకమై చెదర గొట్టబడినప్పుడు అది వాలియున్న పశుశరీరముయొక్క ఒక భాగమునుంచి మరి యొక భాగమునకు మాత్రము మారును.

ఈ యీగలు పూర్తిగా పెరిగిన లార్వేని పెట్టును. అవి తిరిగి తక్షణమే పొడుగు గింజలమాదిరి ప్యూపలు అవును. పూర్తిగా పెరిగిన యీగ యీ 'ప్యూపా' లేక నిద్రావస్థనుంచి 10 మొదలు 20 రోజులలో బయటకు వచ్చును. ఆడు యీగకు సంబంధించిన మరి ఒకమాదిరి "కెడ్" అని "మెలోఫేగస్" అని పిలువబడే యీగ గొర్రెలమీద చూడబడును. "కెడ్" అనువాటికి రెక్కలులేవు. ఈ కెడ్‌లు లార్వేని పెట్టును. అవి గొర్రె ఉన్నిమీద ప్యూపలు అగును. ఆడవి యీగలు రక్తము పీల్చును గాని సాధారణముగా పశువులకు జబ్బు వ్యాపింపచేయవు. అయినప్పటికి అవి జంతువులకు చాల రొష్టు కలుగజేయును. "కెడ్" అనేవి మాత్రము వున్నికి నష్టము చేయును. మరియూ జబ్బు కలుగజేయుని రక్తపు క్రిమిని గొర్రెలయందు వ్యాపింపజేయును.

2. కరుపని యీగల సముదాయములో చేరినవి "మాగెట్" యీగలని పిలువబడును. ఈ యీగల జీవితచరిత్ర ముఖ్యముగా అన్నివిషయములలో నొకటే. మరి యెట్టి తేడాలువున్నా అవి యీ దిగువ నుదహరింపబడును. ఈ యీగల లార్వేలు జంతువులకు నష్టము కలుగజేయుటలో తోడ్పడును. అవి "క్లోబోట్ మాగెట్" లేక "మియాసిస్" అని వాడుకలో పిలువబడేస్థితిని కలుగజేయును. "మాగెట్" యీగలను 2 భాగములుగ విభజింపవచ్చును. అనగా అవి ఆహారము గైకొనుటకు నోళ్లను కలిగియున్నవి, మరియూ ఆట్టినోళ్లను కలిగియుండనివి. మొదటిరకములో పచ్చనిబుడ్డి యీగ, వూదాబుడ్డి లేక మామూలు వూదెడు యీగ, కండ యీగ మరియూ మర పురుగు యీగ అనునవి చూడబడును.

రెండవ రకములో "బాట్" యీగలు అనగా గొర్రె ముక్కురంధ్రపు యీగ "నార్బులు" యీగ మరియూ "బాటు" యీగ అనునవి చేరియున్నవి. "లుసీలియా సెరికేలా" అనే అపపచ్చని బుడ్డిమాదిరి గొర్రెలమీద యీగయొక్క శరీరము చాల యెక్కువ సొగసైన కాంతిగలిగిన అపపచ్చ, యెరుపురంగుగలదై యున్నది. ఈ యీగ ముఖ్యముగా వున్నిలో తోక క్రిందిభాగము మొదలైనచోట్ల పెంపొంది చాలా దోషములలో గొర్రెలకు నష్టముకలుగచేయుచున్నది. ఒక్కొక్క యీగ 40, 50 గుంపుల పరుసన 500 గ్రుడ్లు పెట్టును. ఆ గ్రుడ్లు గోధుమరంగుకలదై తెల్లని లార్వేగా మారును. అందు ప్రతివాటికి నూపి మొనవంటి తల చివరన రెండు నల్లని కొంకెపు దవడలంటులు

కలవు ఈ లార్వాలు చాల చురుకుగాయుండి గొర్రెలయొక్క చర్మపు పుండ్లలోనూరి అందువల్ల కలిగే రసములు, రసిపదార్థములమీద జీవింతును. అవి యీ రసపదార్థములతో కడుపు నింపుకొని సుమారు ఆరు వారాలలో నిండుగా పెరిగి క్రిందపడి నేలలోపలికి ప్రాకి ప్యూపలుగా మారును. ఎడిగిన యీగలు సుమారు 2 వారములు, ఆలాగున ప్యూపలనుంచి వెలికివచ్చి వాటి జీవితచక్రమును జరుపుకొనును.

అటుతర్వాత ముఖ్యమైనది "ఊదా బుడ్డి" లేక మామూలు "ఊదుడుయీగ" అయివున్నది. అది పెరుపైన ఊదారంగు దేహముమీదలిగి "పచ్చబుడ్డి" యీగకంటె పెద్దదియున్నది. ఈ యీగ మాంసపు ఆంగళ్లియందునూ, వంటయిల్లియందునూ "జుం" అని మోతపెట్టుట తరుచు వినుదున్నాము. ఇదికూడ గొర్రెలయందు పురుగులను పుట్టించును. దీని ఆడ యీగ మలుగులపైన లేక యితరచోట్ల మలమూత్రములవల్ల మురికి కాబడిన ఉన్నిపై గ్రుడ్లుపెట్టును. మాంసపుయీగ "సాక్కోఫేగా" అనునది బ్లో యీగయంతగాక దానికి కొద్దిగా మించినదియుండును. అది సీసపురంగునుబోలి దాని పొట్టభాగమున నల్లని బూడిదరంగు గీతలతోను రొమ్ముభాగమున ఆడ్డగీతలుకలదై యున్నది. ఈ యీగలు గ్రుడ్లకు బదులు ప్రాణముతోవున్న లార్వాను లేక పురుగులను పెట్టును. అదికూడ గొర్రెలయందు పురుగులను పెట్టుటలో ఊదాబుడ్డవలె ప్రవర్తించును. "బ్లూబాటిల్" లేక కండయీగయొక్క పురుగులు గొర్రెలకు బదులు పళ్లు మాంసమును లేక రొచ్చును కోరును. ఆ రెండు రకముల యీగల లార్వాలు పైభాగ ముమీద జీవింతునవై ఎంతమాత్రము చర్మముక్రిందికి దూరపు కాని, మలినమై అట్టగట్టుకొన్న వున్నిక్రిందకుప్రాకి అచ్చటనుండు మురికిమీదజీవింతును. మామూలుగా అది నేలలో ప్యూపాలుఅగుటకు శాలిపోయినను చాలమట్టుకు అవి వున్నిలోనే ప్యూపాలు అవును.

వాటి జీవితచరిత్ర ముగింతుటకు దానిపు "పచ్చబుడ్డి" తీసుకొను కాలము తీసికొనును.

మరపురుగు యీగ ఈ విషయములో సాధారణముగా పుండ్లమీద పురుగులను పెట్టును. మరియు కొన్ని సమయములయందు జంతువులయొక్క శాశ్వతావయవ ములకు పట్టును. చాలమట్టుకు యీ యీగలకు చెడిన మాంసాములయందు వృద్ధిచింతుటకు ప్రీతికలదు. కాని కొన్ని ఆధారధూతములైన జీవజంతువుల పుండ్లపైవృద్ధిచింతును. ఈ దేశములో ఆ రెండవ రకము "క్రిసోజియం బెజ్జియానా" అనునది ముఖ్యోదాహరణము. ఈ యీగ యెట్టిరకము జంతువునైననూ పట్టుకొని చర్మముమీద పురుగు పెట్టును. గాయములోకాని, చర్మముమీదగాని పురుగులు చాల దురదకలుగజేయును. అందుచేత ఆవిధముగ వీడించబడిన పశువులకు తగినంత విశ్రాంతియూ లేదు. మరి సరిగా మేతమేయవు. ఈ ప్రకారము కొళ్లకండరములలో నష్టముకలుగచేసి వీడించబడి

పండని నేల పందుము దున్నేదానికంటే పండేనేల కొదము చాలును.

నందువల్ల కొన్ని పశువులు ఒకటి లేక చాలా కొట్లుపుంటును. జంతువులు పురుగులుపట్టి భాగమును ఒక గుంజపుగాని, తడికగాని రుద్దుకొనును. అందువల్ల రక్తముపచ్చును. గొర్రెలలో సత్తువతగ్గును. మరియు ఉన్ని తగ్గును. ఇతర జంతువులుకూడా చిక్కిపోవును. ఇట్టి పురుగు పట్టుటవెంటనే నష్టకారి కాకపోయిననూ, ఆర్థికముగ చాల నష్టము. అందుచేత ఇట్టి నష్టములుగకుండ చేసికొనుట అవసరము.

సాధారణముగా యిట్టి యీగలవల్ల నష్టములుగకుండచేయు పద్ధతులు యిట్టివి

1. ఇట్టి యీగలు పొట్టపేగులు, కళేబరములమీద సుద్దపించకుండ ఆట్టి పదార్థములను పాతివేయవలయును.

2. ఈగలు అందు పెంపొందకుండా పుట్లు ఎరువులను చేరనియ్యవద్దు. ఇట్టి ఎరువును ఏ రోజుది ఆ రోజు వెంటనే పొలములలో పల్చగా విరజల్లవచ్చును, ఇందువల్ల ఆది ఎండిపోవును. అందుచేత యీగలు అందుపై చమ్మలేనందున ఉద్భవించజాలవు. ఈ ఎరువును గుంటలలో పోగుచేసేయెడల దాని నెరలలో యీగలు పెంపొందకుండా దానిని గట్టిగా ఆదిమివేయవలెను. ఈ ఎరువుమీద ఒక వరుసమట్టి, యీగలు వాలకుండా జల్లవలెను. బాగా ఆదిమివేసిన ఎరువు తుల్లిపోవునప్పుడు వచ్చే వేడి ఆవిరికి యీగలు పెంపొందజాలవు.

3. ఈగలను పలవేసి పట్టుకొని చంపవలెను. ఈ పనికొరకు అనేక రకముల పలలు కలవు. వాటిని కొద్దిఖర్చుతో చేయవచ్చును.

4. ఈగలను రానియ్యకుండ చేసే కొన్ని మందులను గొర్రెల శరీరముమీద మరి యితర జంతువులమీద పూసిన యీగలను రానియ్యకుండ చేయును. వేపనూనె హారతికర్పూరము కలిపిన నూనె, తారుకలిపిన నూనె మొదలైనవి యీగలు రాకుండ తిర్చి పూయవచ్చును. ఒకభాగము పాషాణమునకు 400 భాగములు నీళ్లు చొప్పున కలిపిన లోషనులో గొర్రెలను ముంచుట చాల మంచిది. అట్లు తయారుచేయుటకు అనుకూలముగా పొడిగా మందులు బజారులో దొరకును. వాటిని ఎట్లుపయోగింపవలెనో వాటిపై వ్రాసియుండును.

ఆహారము తినుటకు నోటిభాగములేని యీగలను 'బాట్' యీగలని అందురు. అవి ఆధారభూతములైన పురుగులను పుట్టించును. అవి జీవజంతువుల కండరములు మొదలైనవాటిలో పెంపొందును. ఇందులో మూడు ముఖ్యమైనవి. ఒకటి గొర్రె ముక్కురంధ్రపు యీగ. అది మామూలుగా గొర్రెలకు పట్టును. రెండు "వార్బులు" యీగ "హైపొడెర్మాలీనియేటివ్" అనునది పశువులకు పట్టును. "హైపొడెర్మా

సంసారి బీద ; భూమి బీద.

క్రొత్తై" అనునది మేకలకు పట్టును. మూడవది "బాట్ ప్లే" అనునది గుర్రములకు పట్టును.

గొర్రె ముక్కురంధ్రపు యిూగ హిందూదేశములో చాలాచోట్లలో యున్నది. ఇది మామూలుగా యింటి యిూగకన్న చాల పెద్దది. పనుపురంగు కల, యిటికరంగు, రొమ్ముభాగము బూడిదరంగు, పనుపు, నలుపురంగు చుక్కలుకలిగిన పొట్టభాగము కలిగి యున్నది. చూచుటకు అది వెంట్రుకలుకలిగి వెల్చిన పనుపురంగుగా యుండును. ఆడయిూగ మొగయిూగను కలిసిన తర్వాత దాని పొట్టలో గుంపులుగుంపులుగా గ్రుడ్లను పెట్టి పిల్లలనుజేయును. అది తర్వాత గొర్రెలమందలపై వ్రాలి వాటి ముక్కురంధ్రములలో లార్వే పిల్లలను వుంచును. ఈ పద్ధతిలో ఒక గొర్రెనుంచి మరియొక గొర్రె మీదికి ఎగిరినపుడెల్ల దాని ముక్కు రంధ్రములో ఒక లార్వే పిల్లను వదలును. ఈ యిూగల జింకారాదమును గొర్రెలు గుర్తించి భయముచెంది తుమ్ముచూ, చీదుచూ ఆటు నిటు పిచ్చియెత్తినట్లు పరుగిడును. అవి ఆప్పుడప్పుడు నేలకు వాటి ముందుకాళ్లకు ముక్కును రుద్దుకొనును. ఈ యిూగల బాధకు అవి తలలను గుంపిగూర్చుకొని వాటి ముక్కు ద్వారములను దాచుకొనును. ముక్కు రంధ్రములో పెట్టబడిన పురుగులు మృదువైన కండరముద్వారా పైకిప్రాకి తలయొక్క రంధ్రభాగములలో చేరియుండును. ఇచ్చట అవి 8, 10 మాసములు ఆహారము తినుచూ పెరుగుచుండును. ప్రతి పురుగు దాని శరీరముమీద ముళ్లవరుసలను ఒక జత బలువైన దవడశంకులను కలిగిప్రశ్నది. అది పుట్టించే దురదమంటలవల్ల కలిగే రసములమీద జీవించును. ఒక గొర్రె దాని తల రంధ్రములలో పెద్ద పురుగులని సిలువబడే వాటిని రెండు లేక యెక్కువగా కలిగియుండవచ్చును. ఆట్టి సందర్భములో గొర్రెలు చూపించే గుణములు పురుగుల సమూహమును బట్టి వుండును. కొద్ది పురుగులున్నపుడు ఒక లేక రెండు ముక్కురంధ్రములలోనుంచి కొంచెము చీమిడికారటము ఆప్పుడప్పుడు గట్టి తుమ్ము రావడముగా యుండును. పురుగులు చాలాయన్నయెడల తలవూపు, ముట్టెతో ముందుకాళ్లు రుద్దుకొనుట, ఎక్కువగా ముక్కునుంచి చీమిడికారుట, ముఖమువాయుట మరి ఒకప్పుడు ముక్కులనుంచి రక్తము కలిసిన చీమిడివచ్చు గుణములు కన్పించును. ఆటువంటప్పుడు గొర్రెలు గుండ్రముగా తిరుగును. మరియూ నడచుప్పుడు ముందుకాళ్ల ఆడుగులను మామూలుకన్నా ఎత్తుగా వేయును. వాటిని బెదరగొట్టినపుడు క్రింద పడిపోవును. ఇట్టి తీవ్రమైన గుణములవల్ల గొర్రెలు చిక్కిపోవును. మరికొన్ని చచ్చియూ పోవును. లేనియెడల కొంతికాలము యీ విధముగా జబ్బుగావుండి తదుపరి గుణములుతగ్గి తిరిగి ఆరోగ్యస్థితికి మరలుట ప్రారంభించును. దీనికి కారణము ఆ పురుగులు పెద్దవై పట్టుపడినప్పుడు బయటికి వదలివేయబడును. నిండుగా పెరిగిన పురుగులు క్రిందపడి కొన్ని అంగుళములు దూరము మట్టిలో ప్రాకి అచ్చట ప్యూపేలు అవును. 5, 6 వారములలో పెద్ద యిూగలు ప్యూపేలు స్థితినుంచి వెడలి తిరిగి వాటి జీవితము ప్రారంభించును.

ఈ యీగలు ముక్కురంధ్రములో లార్వేని పెట్టకుండచేయుటకు ప్రతి గొర్రె ముక్కురంధ్రములపై కొంచెము తారునుపూయుట చాలా మంచిపద్ధతి. గొర్రెమందలు జాస్తీగావున్నపుడు వాటి ఆహారగోములు (లొట్టెలు) లో ఆవి చేయునపుడు తారు ముట్టెలకు అంటులాగున మార్గములు చూపింపవలెను.

"వార్బులు" యీగలు సామాన్యమైన పెద్దవిగను, నిండుగను రోమములు కలిగినవై వుండును. వీటి పొట్టభాగము లేత పసుపురంగు రోమముతోను, వెనుకభాగము నారింజ, పసుపురంగు రోమముతోను వాటిమధ్య నల్లని వెంట్రుకలచారతో కప్పబడి వుండును. రొమ్ముభాగము వెలిసిన పసుపు లేక ఆకుపచ్చ మిళితమైన పసుపురంగుగా వుండును. పశువులు గొర్రెలవలె ఈ యీగల జింకారాదము విని వాటిబాధ తప్పించు కొనుటకు బెదరి పరుగిడును. ఇట్లు పరుగిడునప్పుడు వాటిలో వాటికి దెబ్బలుకూడ తగులుట కల్పించును. ఈగలు ఆడేమాడిరిగా విడువకుండ పశువులను వీడింకును. మరికొన్ని సమయములందు గుర్రములపట్టి వాటి కాళ్లగుత్తులమీద వెంట్రుకలపై గ్రుడ్లను అంటింకును. ఒక ఆడయీగ 4, 5 వరుసలుగా ఒక్కొక్క వెంట్రుకమీద దాదాపు నూరు గ్రుడ్లనుపెట్టును. ఆ గ్రుడ్లనుంచి 3 రోజులలో లార్వే అనునవి బయల్వడి వెంట్రుకలమీదుగా క్రింది చర్మములోనికిదిగి ప్రాకి దానిలో బొరబడును. అవి తనుపరి చర్మమ్రక్రిందుగా తిరిగితిరిగి చివరకు వీపుచర్మము క్రిందిభాగము చేరును. ఇచ్చట ఒక్కొక్క లార్వే చిన్న "వార్బుల్" అనే కాయగా మారును. అట్టి కాయపై చర్మమును తొల్చుకొని తన వెనుకభాగమును చొరజేసుకొని గాలిని పీల్చుకొనును. ఈ లార్వే వాటి దవడశంఖలచేతను వాటి దేహముపై వెంట్రుకల చేతనూ కలుగజేయు దురద వల్ల కలిగే జీవారసములను ఆహారముగా జేసికొనును. కాళ్లగుత్తులపైని వెంట్రుకలమీద నుంచి వెడలిన 8, 9 మాసములలో యీ లార్వే నిండుగ పెరుగును. పెరిగిన లార్వే కాయల పెజ్జములగుండా బయల్వడి నేలమీద పడును. ఆవి తర్వాత కొన్ని అంగుళములు నేలక్రింద ప్రాకి నిద్రావస్థలోనుండు ప్యూపలు ఆవును. ఒకటి, రెండు మాసములకు యీ నిద్రావస్థనుంచి నిండుగా పెరిగిన యీగ బయల్వడి పై జెప్పబడిన పాడు పనులను జరుపును. గూడలు, లేతపశువులు, మేకలు తర్వు వీడింపబడును. ఆవులలో క్షీణస్థితి, పాలుతగ్గుట తప్ప మరి ప్రాణనష్టము యీ లార్వేవల్ల కలుగదు. కాని చర్మములలో పెజ్జములుపడుటవల్ల చర్మములకు చాల నష్టము కలుగుచున్నది. వాటినుంచి యీగ లుద్భవించకుండ జేయుటకు యీ లార్వేలను జంతువుల వీపులనుంచి తప్పించి నశింపచేయుటకు చికిత్సలనేకములు కలవు. అందరు రైతులు సమూహముమీద ఏకీభవించి పురుగులనుంచి పెద్దవి బయటకు రాకముందు పురుగులను క్రిందపడకపూర్వమే చంపుటవలన ఆట్టి మార్గము లుపయోగకరములగును. ఇట్లు పట్టుదలతో చేసిన యెడల 'వార్బుల' నేవి చాలమట్టుకు రాకుండ తగ్గింపబడును, అందువల్ల చాల నష్టము తొలగింపబడును. ఇట్టి అంటుఅయిన పశువుల వీపులను కడుగుటకు చాల రకముల మందులు

చేతిలోగాని చేలో లేదు.

చెప్పబడివున్నవి. ప్రపంచములో కొన్ని ప్రాంతములలో చర్మమును క్రింది లార్వేని సబ్బు, డెర్రినువేరు, కషాయము కలిపిన మందుపూతలవల్ల జయప్రదముగ చంపగలిగినారు. దక్షిణ హిందూదేశమున "వార్బులు" యీగలు ఇంతవరకు వున్నట్లు కనుపడలేదు. గాని ఉత్తర హిందూదేశములో చాల ఎక్కువగ వున్నవి.

"బాట్" అనే యీగ గుర్రములు, గాడిదెలు మొదలైనవాటికి పట్టును. దాని పురుగులు గుర్రపు పొట్టకు, ఒక్కొక్కప్పుడు పేగులకు పట్టును. ప్రతి యీగ ఇటుక రంగు మిశ్రితమైన పసుపువన్నెకలిగి వెండ్రుకలతో వుండును. ఆడదాని పొట్టవెనుక భాగము దానిపై లోనికి వంగియుండును. ఈ యీగలు కొంతమట్టుకు తేనెటీగలను పోలియుండును. గర్భిణి ఆడయీగ గుర్రములమీద వాలుచూ తరుచు కాళ్లగుత్తిమీదికి, భుజగూడు మీదికి ఎగిరి ఆచ్చట వెండ్రుకలమీద ఒక గ్రుడ్డును వదలును. ఇట్టి సమయమున గుర్రము బెదిరి ఆటునిటుపోవును. ఆవి కాలలో యున్నయెడల జారిపడి గాయము పొందవచ్చును లేక పచ్చికబయళ్లమీదవున్నయెడల వీచ్చెక్కినమాదిరి పరుగిడవచ్చును. జంతువు నాపుకొనినప్పుడు లేక కాలలో ఎవస్తువునకో తన శరీరమును రుద్దుకొనినపుడు ఆ గ్రుడ్లు పొదుగును. లార్వేలు చర్మమునకు దురద పుట్టించుటవలన నాకివేయబడును. అవి క్రిందికివేయబడును. లేక నోటిలోని మృదువైన కండరములోనికి చొరబడి తిరుగుచూ చివరకు పొట్టలోనికి చేరును. ఈ "బాట్స్" అని పిలువబడే లార్వేలు ఒక జత దవడశంకులను కలిగివుండి వాటితో పొట్టలోని మృదుకండరమును పట్టుకొని వుండును. మరియూ ఆవి వాటి దేహముమీద ముళ్లవెంట్రుకలను కలిగియున్నవి. పొట్టలో ఆవి మామూలుగా గుంపులుగుంపులుగా పట్టియుండును. ఆవి దురదపుట్టించే రసపదార్థములమీద ఆహారమున కొధారపడి దాదాపు 7, 9 మాసములు పెరుగును. ఆటుపిమ్మట వాటి పట్టునుపదలి లద్దెలో బయటబడును. ఆవి కీలమీదపడిన వెంటనే కొన్ని అంగుళములు మట్టిలోమారి ఆచ్చట నిద్రావస్థచెందును. అనగా ప్యూపాలు అవును. పెరిగిన యీగలు యీ నిద్రావస్థనుంచి 6, 8 వార ములలో బయల్వడి జీవితచరిత్రను తిరిగి జరుపును. ఈ లార్వేలు పొట్టలో ఎక్కువగా వున్నప్పుడు జీర్ణశక్తిని భంగపర్చవచ్చును. ఇట్టిది జంతువుల బలహీనతకు కారణము గావచ్చును. కొన్ని లార్వేలు పేగులలోనుంచి పోవుమార్గము తిరిగి ముడ్డిభాగమునకు పట్టుకొని దురద కలుగజేయును. ఈ పురుగులను జంపుటకు రూఢియైన ఒక ఔషధము "కార్బన్ డిసల్ఫైడ్"ను తగు మోతాదుతో చిన్న మాత్రలుగా వాడుటయెయున్నది. లద్దెలో లార్వేపడినపుడు వాటిని కాల్చివేయవలెను. గుర్రమును తర్పు మాలిస్ చేసిన యెడల లార్వేలను నోటిలోనికి చేరనివ్వరు.

ఉత్తర హిందూదేశములో ఒంటెలను ముక్కురంధ్రపు యీగ పట్టును. ఈ యీగ గొర్రె ముక్కురంధ్రపు యీగను పోలియుండును. ఈ దేశములో ఏనుగులకు తరుచు వాటి పొట్టలో "బాట్స్" పట్టును. దీనికి సంబంధించిన యీగ "కబ్బో

చేతిలో వున్నదిగాని చేలో లేదు.

లియా యెలిపెంటస్" అనే నల్లయీగ. ఇది దంతముల కోరలు పెండలలో గ్రుడ్లు పెట్టును. ఈ "బాట్స్" గుర్రములలో మాదిరి ప్రవర్తించును.

చివరకు అన్ని "బాట్స్" యీగలు లార్వాలు మనుష్యులకుకూడ పట్టి చర్మము క్రింద ప్రాపుడు పురుగులను కలుగజేయును ఆను విషయము తెలుసుకొనుట ముఖ్యమై యున్నది. మరపురుగు యీగ మనుష్యులలో తర్పు పురుగులు పుట్టించును. మరి యొక రకపు మాంసపు యీగయొక్క లార్వా పేగులపు పురుగులు పుట్టించును. ఆందుచే యీ యీగలను తగ్గించుటకు అవి పెంపొంది పాడుచేయకుండు ప్రతికూల మార్గముల నవలంబించి ఆండువల్ల ఆర్థిక నష్టమును తొలగించుట ఆవశ్యకమైయున్నది.

హిందూదేశమునందు వ్యాప్తిలోనున్న పరాశ్రయ జీవులను నశింపజేయు క్రమ విధానములు.

ఇతర జంతువుల శరీరాంతరములందు నివసించు జీవులను పరాశ్రయ జీవులు (Entozoal parasites) అని యందురు. అట్టి జంతువులను గృహాన్నులు (hosts) అని పిలుతురు. ఈ పరాశ్రయ జీవులు ఆ గృహాన్ననామ జంతువులనుండి ఆహారమును ఆశ్రయమును పొందుచున్నవి. ఈ పరాశ్రయ జీవులుగూడ జంతుకోటికి చెందినవే. ఇవి తామవలంబించిన జీవిత విధానమునను అనువగు ప్రత్యేక శారీరక వికారముల నొందినవి. ఈ జీవులు ఏకకణయుతములుగా నుండిన నుండవచ్చును. అపుడు వానికి ప్రొటోజో (ఆదిజీవులు protozoa) అని పేరు. లేదా అవి అనేక కణ సంయుతములుగాకూడ నుండవచ్చును. అపుడు దానికి మెటాజోవా (బహుకణా జీవి Matazoa) అని పేరు. పరాశ్రయ జీవుల మిధున జీవిత దశలు (Sexual stages) మాత్రము. ఏజంతు శరీరమున గోచరించునో దానిని అంత్య గృహాన్ను (Final host) అనియు ఏజంతు శరీరమున వాని క్రిను జీవిత దశలు గోచరించునో వానిని మధ్య గృహాన్నులు (Intermediate hosts) అనియు పిలుతురు. ఆరోగ్య ముగనున్న జంతువులకు పరాశ్రయ జీవన వ్యాప్తి ఎక్కాయెక్కిగాని మధ్యవర్తులగు జంతువులద్వారాగాని జరుగవచ్చును. అంత్యగృహాన్ననందు గోచరించురోగలక్షణములు పరాశ్రయ జీవులసంఖ్య వాని లక్షణములు శరీరమునందలి వ్యాపింపురీతి, గృహాన్నమునకును ఆజీవులకును కలిగిన కలయిక మొదలగువాని మీద ఆధారపడియుండును. కావున వానిని నిరోధించుటకు సరియగు మార్గము నవలంబింపవలెననినచో ఆయాజీవుల జీవిత దశాచరిత్రలను ఆలవాటును తెలిసికొనుట చాల అవసరమైయున్నది. క్రిమ్యాకార పరాశ్రయ జీవుల (Helminth parasites) జీవిత చరిత్రలో అండస్థితికిని ఆంటుగా వ్యాపింపగల క్రిమిస్థితికిని మధ్యగల కాలము మిక్కిలి విషమమైనది. ఆకాలమున దాని జీవిత దశాపరిణామజ్ఞానము వానిని నిరోధించుట కవసరమగు మార్గమును సూచించును.

(ఎ) ఏకకణజీవులు (protozoa.)

ఈ ఏకకణజీవులు జంతువుల రక్తమునందును కణజాలమునందును నివసించును. మనము పెంచెడి జంతువులను ఆందు ముఖ్యముగ పశువులను పీడించునవి. వీందు ముఖ్యముగ మూడు రకములున్నవి.

1. ఫిరోప్లాజ్మా జీవులు యెర్రని మూత్రపు జ్వరము (Red fever) లేక గోమారి జ్వరము (Tick fever) ను కలిగించును. రక్తమునందు శిధిలమైన అరుణ కణములలోనీ జీవులు గోచరించును. ఈ రోగము వచ్చిన జంతువునకు జ్వరము కాని యెర్రని మూత్రము మొదలగు లక్షణములు గోచరించి ఏడు మొదలు పది రోజులలో చనిపోవును. ఇట్టి జంతువునకు ట్రైపన్‌బ్లూ (Tryphanblue) అను చౌకరకపు మందు చికిత్సార్థముపయోగపడును.

ఈ ఓషధియొక్క ద్రావణమును రోగముపచ్చిన జంతు శరీరములోనికి నూది ద్వారా ఎక్కించవలెను. వీనికి సంబంధించిన మధ్యమ గృహస్థులు గోమారులు (Ticks) గోమారులు:—ఆందు ముఖ్యముగ ఆరు గోమారులు. జంతువుల శరీర మునకు ఆంటిపెట్టుకొని రక్తమును పీల్చును రెండు మొదలు నాలుగు రోజులవరకు నుండును. ఆవి సంతృప్తిగా రక్తపానముచేసిన యనంతరము జంతువులను వీడి క్రింద పడి భూమిలోను పాకలలోనుగల నెరదలలోనికి ప్రాకిపోయి యచట గ్రుడ్లనిడును. ఆ గ్రుడ్లు పగిలి క్రిములగును. ఈ క్రిములకు గోమారి అంకురములు (seed ticks) అని పేరు. ఇవి మరల జంతువుల నాశ్రయించి రక్తపానము చేసి పడిపోవును. ఆపుడు చర్మ నిసర్జనముచేసి కీటకముగా (Nymph) మారును. ఇటులనేకసారులుచేసి అసలు గోమారుగా మారును. ఈ యవస్థాంతర కాలమున నివి పరాశ్రయ జీవులను సంగ్రహించి పశువుపై వానిని వ్యాపింపజేయును. కావున జంతువుల శరీరముమీద నున్నపుడును నేలమీద నెరదలలో నున్నపుడును ఈగోమారులను హతమార్చవలెను. అందుకుగాను నూటికి 25 చొప్పున నోడియాపాషాణముగల ద్రావణమును ఆ జంతువుల శరీరముపై పిచికారీ చేయవలెను, లేదా ఆట్టి ద్రావణముగల తొట్టెలలో జంతువులను దింపి స్నానమాడించవలెను. జంతువులుండెడు పాకలయొక్క గోడలను నేలను గీకి ప్రోవుచేసి తగులబెట్టవలెను. వాని నెరదలను గానుగ నున్నముతో పూడ్చివేయవలెను. పచ్చిక బయళ్ళలో గోమారులు ప్రబలినచో ఒక సంవత్సరమువరకును పశువులనందులోనికి పోనీయకున్నచో ఆ గోమారులు తిండిలేక చచ్చును. ఆట్టి నేలపై నున్నమునుగాని ఉప్పునుగాని చల్లవలెను. లేదా ఆ గడ్డిని తగులబెట్టవలెను. చేయవలసిన షద్ధతి గోమారులు వ్యాపించిన నేలయొక్క గుణమునుబట్టియుండును. ఒక యకరమునకు ఒక టన్ను నున్నముగాని ఆరటన్ను ఉప్పుగాని సాధారణముగ కావలెను. ఒక సంవత్సరము ఒక చోటను మరియొక సంవత్సరము మఱియొక

---

[1] పూటికి గింజలులేక కొరమట్టులేక నేద్యముచేసేది చెడ్డరోత.

చోటను పచ్చికను పెంచుట మంచి పద్ధతి యిందువలన గోవారులు తిండి లేక చనిపోవును.

2. ట్రిపానోజోములు ఏకకణజంతువులు. రోగబాధిత జంతువుల శోషరసము నందివి గోచరించును.

హిందూదేశమునందలి పెంపుడు జంతువులకు(Surra)అనురోగమును కలిగించును. ఈ రోగబాధితములగు జంతువులు—అందు ముఖ్యముగ గుఱ్ఱములు—పొద్దు జ్వరమును కలిగియుండి పాలిపోయి, వ్రేలాడు భాగములు వాచి, శ్వాసము పెందలు ఆరు వారములలో చనిపోవును. కొన్ని పశువులు రోగలక్షణము లేమియు లేకుండగనే మాత్రాత్తుగ చనిపోవును. ఈ పరాశ్రయ జీవియొక్క జీవితచరిత్ర సరిగా తెలిసికొనబడి యుండలేదు. కాని జోరీగ (Tebanus) దీనికి వాహికమనియు రోగముపచ్చి చచ్చిన జంతువునుండి ఆరోగ్యముగానున్న జంతువులకు ఆ జీవులను చేర్చునదియు తలపబడు చున్నది. ఈ యీగలు సాధారణముగ ఉదయమునను సాయంకాలమును చురుకుగ పనిచేయును. కావున సర్రారోగపీడితమగు ప్రదేశములందలి జంతువులు—ముఖ్యముగ గుఱ్ఱములు—సూర్యాస్తమయానంతరమును సూర్యోదయ పూర్వమునను తిరుగుచుండవలెను. ఈ యీగలు ముతికి గుంటలలోను నీటిలోను గ్రుడ్లను పెట్టును. కావున గుంటలను ఎండనిచ్చి నీటిలో పెరిగెడి పెంకుజంతువులను పెంచినచో అందివి గ్రుడ్లను పెట్టవు. బేయరు కంపెనీలో 205 లేక సామసాల్ అనుమందున్నది. ఇది రోగనిరోధకమును రోగనివారకమునుగూడనైయున్నది. దీనిని పశు చికిత్సా పట్ట భద్రుడు (Veterinary graduate)సిరలలోనికి ఇంజక్షను చేయవలెను.

3. కాక్సీడియా అనునవిభూడ ఏకకణజంతువులు. ఇవి జంతువుల ప్రేవులలో గల పొరలలో చేరియుండును. యివి జంతువులయొక్క—ముఖ్యముగ లేగదూడల యొక్క—ప్రేవులకు హానిని కలిగించి ఆజీర్ణ విరేచనములనుగాని నెత్తురు విరేచనము అనుగాని కలుగజేయును. ఈ రోగబాధితములగు జంతువుల మలములలో రోగజీవుల సోపలుండును. గాన ఆమలమును తగుల బెట్టినచో రోగవ్యాపక మురికట్టబడును. రోగ బాధితములగు జంతువులు మేసెడి పచ్చికబయళ్ళను దున్నుటవలన రోగనివారకమగుటయే గాక పచ్చికగూడ బాగుగాపట్టును. ఈ రోగమునకు తగిన చికిత్స యింతవరకును కనుగొనబడలేదు.

(బి) బహుకణజీవులు (Metazoa)

ఆంతర పరాశ్రయములగు ఈబహుకణజీవులను రెండు తెగలుగ విభజింపవచ్చును. (1) బల్లపరుపుగనున్న పురుగులు. (2) గుండ్రని పురుగులు. బల్లపరుపుపురుగులలో (Flukes), ఎలుకపాము (Tape worms),

1. Flukes.

కాలేయమునందలి పైత్యరస వాహికయందుగాని కాలేయమునందును ప్లీహపువుల లోను గల శిరలలోగాని ముక్కనందలి శ్లేష్మపు పొరలోగాని ప్లీహపులలోని కణపుడ్య రంధ్రములలోగాని ఇవి నివసింపవచ్చును. ఇవిమామూలుliver fluke అంతయుండి పైత్య రసవాహికలో అడ్డుపడి కాలేయముయొక్క పనిక్రమ రహితముచేయును, లేదా యిని చిన్నవిగానుండిన నుండవచ్చును. నెత్తురులోనున్న యీపురుగుల గ్రుడ్లు శరీరమునుండి పైకివచ్చినపుడు అవి చొచ్చుకొనిపోవు కణజాలములపై చాల నపాయమును కలిగించి రోగకారకములగును. రోగపీడితములగు జంతువులపై ఆవసరమునుబట్టి టూరారు ఎమిటిపి ఆన్టిమోజక్, మగ ఫెర్జక్ (Fern) యొక్క రసము కార్బక్ పెట్రోల్లోరెడు మొదలగు ఔషధముల నియుదురు. ఈ ప్లూమల జీవితచరిత్రలు ఒకేతీయననుండును. వీని వ్యాపకమునకు మధ్య గ్వామస్థుగా మంచినీటి నత్తలుండవలెను. మలమునుండిగాని చీమిడి మొదలగు వానికొ పదార్థములనుండిగాని బహిర్గతములగు వీని గ్రుడ్లు మంచినీటిని చేరి పగిలి పిల్లలై తిమ కనువగు నత్తలను జేరును. వానిలోనివి ఆరు వారములలో కోశావస్థనొంది నీటిలో పడిపోవును. ఒక పురుగునుండి వేలకొలది కోశము (larvae) లుద్భవించును. వీనిచే వావరింపబడిన నత్త ఒకటి రెండు వారములవరకు ఆనుదిన ముగు ఈ కోశములను విస్తరించుచుండును. ఈ కోశములు బాగుగ పిదగలవు. యివి నీటిలోగల మొక్కల నంటిపెట్టుకొని చిరకారము నిలుచును. పశువులు ఆమొక్కలను తినినపుడు వానిలోనికిపోవును. మరికొన్నిరకముల కోశములు చేపలు, పీకలు మొదలగు జలచరములను చేరి నిలిచి వానిని తినినవారిలోనికి ప్రవేశించును. మరికొన్ని రకముల కోశములు నీటియందుండి అందుజొచ్చిన జంతు శరీరములోనికి జొచ్చుకొనిపోవును. లేదా ఆదిత్రాగు నీటివెంట కడుపులోనికిపోవును. కావున వీనివ్యాప్తి నరికట్టుటకు వీనిజీవిత దశలలో నేదే నొకదానికి భంగము వాటిల్లజేయును. త్రాగుట కుపయోగించెడి నీటిలో సంచరించు నత్తలను నశింపజేయుటే ఇందుకు ఉత్తమోత్తము మార్గము. మంచినీటిలో నివసించు నత్తలు అందున్న మొక్కలను తిని జీవించును. కావున ఆనీటిలోని మొక్కలను తీసివేసినచో నత్తలు మాడిచచ్చును. మైలతుత్తము మిక్కిలి హ్రస్వముగ నున్నను నత్తలకు ప్రాణహాని చేయును. జంతువులకు బలకరమగును. కావున ఒక గుప్పెడు మైలతుత్తమును పొడిగాగొట్టి నీటియుంచులందు చల్లినచో నత్తలు చచ్చును. మరొకవిధముగా గూడ చేయవచ్చును. నీటిలో సున్నమును కలుపవచ్చును, లేదా త్రాగునీటిపయోగించు నీటిని వేరుగా పాత్రలలో 48 గంటలకాలము నిలువచేయవచ్చును. ఈ రెండు విధానములవలననుగూడ కోశములు చనిపోవును. కావున ఆనీటిని త్రాగినచో రోగములురావు.

---

2. ఏలుగు పాములు (Tape worms)

ఈ పురుగుల శరీరము పేపురవలె పొడవుగనుండును. ప్రతి పురుగుకును ఒక తలయును దానికి కొక్కెమును పీల్చుటకనువగు గొట్టములుండును. మిగిలిన శరీర భాగమున ఉంగరములవంటి భాగములు కలవు. సాధారణముగ ఈ పరాశ్రయ జీవుల జీవితచరిత్ర సంపూర్ణముగుటకు మధ్య గృహస్థాకటి అవసరము. ఈ పురుగులపొడవు



కొన్ని మిల్లీమీటర్లు మొదలు కొన్ని మీటరులవరకు నుండును. ప్రతిభాగము నొక ప్రత్యేక జీవి, ద్విలింగసంయుతము (అనగా మగదియును ఆడుదియునుగూడ). ఆది బీజ భరితమైనపుడు పక్వమైన దందురు. పక్వమైన యనంతరము యాభాగములు విడిపోయి మలముగుండ విసర్జితములగును. ఆచట యాయాభాగములు కృమిగును. ఆచట గడ్డియున్నచో వానియందు బీజములు గడ్డికి అంటును. నీరున్నచో నీటిలోకలిసి మలినముచేయును. ఈ బీజములను జంతువులులోనికి ప్రవేశించినపుడు యచట పగిలి క్రిములై ప్రేవులగోడలకు రంధ్రముచేసి కాలేయము, ఊపిరితిత్తులు, మెదడు మొదలగు అవయవములజేరి యచట చిన్నవోపెద్దవో పురుగులుగానై వానియందలి కణజాలమును నాశనముచేయును. ఆట్టి యవయవములు సక్రమకార్య నిర్వహణములేనివై జంతువునకు హానిచేయును. మానవులకుకూడ ఈ బ్లాడరుపురుగుల బాధకలుగుచుండును. ప్రతి బ్లాడరు పురుగులోను ఒకటిగాని రెండుగాని ఎలుగుపాము తలలుండును. ఈ పురుగులున్న మాంసమును భుజించునపుడు బ్లాడరు ఆరగింపోవును. తలలు విడిగానుండి ఆంత్రముల ప్రక్కలకు అంటుకొని పెద్దపురుగుగా పెరుగును. ఇట్టి పురుగులలో చాల

వెలిపాలమును వెధవపిల్లను విడవకూడదు.

రకములకు పుక్క్ర ఆంత్యగృహస్థని తెలిసికొనుట చిత్రమిగు విషయము. వీనిలో చాల వరకు పురుగుల వ్యాపనమునకు పశువులమధ్య గృహస్థులవలె నుపకరించుచున్నవి. ఆంత్య గృహస్థకార్యమున కలుగు బాధకంటె మధ్య గృహస్థ కార్యమున కలుగుబాధ హెచ్చు. ఒక ఉదాహరణమును చూడుము. పుక్క్రలలో గోచరించు మల్టిసెప్స్ యనబడు నొకరకపు ఏలుగుపాము బ్లాడరుపురుగు దశను గొర్రెలలో గడుపును. ఆ బ్లాడరు పురుగు గొర్రెయొక్క మెదడులో నుండవచ్చును. దానివలన తల దిమ్ము (Gid) కలుగవచ్చును, లేదా మరణముకూడ రావచ్చును. కాని గొర్రెల ప్రేవులలో గోచరించు మొనిజియా యనబడు పెద్ద పురుగులవలన యిట్టి బాధకలుగుటలేదు. అంతేకాక జంతువుల ప్రేవులయందున్న ఏలుగు పాములకు చికిత్సజేసి వినుక్తినొందింప వచ్చును. కాని అవయవముల కణజాలమునందున్న బ్లాడరుపురుగులను పోగొట్టుటకు తగిన చికిత్సావిధానము లేనేలేదు. కావున వీనికి విరుగుడు నిరోధకమునమాత్రము కలదు. పుక్క్రలను పచ్చిక బయిళ్లలోనికి రానీయకున్నచో గడ్డిగాని నీరుగాని యాయాపురుగుల బీజములతో మలినముగాక యుండును. ఆట్టి చోటులందుండి పెంపుడు పుక్క్రలకు అప్పుడప్పుడు ఏలుగుపాములు సద్దుటకు మందిచ్చుచు వానిమల మును తగులబెట్టుచు నుండవలెను. పెరిగి పెద్దవగు ఏలుగుపాములను విసర్జింప జేయుటకు మగిపోక్రయొక్క రసము పోకకాయ పొడుము, దానిమ్మవేరు మొదలగునవి పనికివచ్చును. ఈ పురుగుల బీజములతో మలినమైన పచ్చికబయిళ్లను దున్నుట పల్లపు స్థలములలో గడ్డిని మేయకుండ జేయుటయునుగూడ ముఖ్యము. కొసాయు గృహములందు పారవేసిన మాంసాదులను తినుటవలన పుక్క్రలకు యీ పురుగులంటును, కావున ఆ మాంసాదులను బాగుగా ఉడికించి అందలి పురుగులను చంపిన తరువాతనే పుక్క్రలకు పెట్టవలయును.

3. గుండ్రని పురుగులు (Round worms).

జంతువుల శరీరమున జేరి జీవించెడి గుండ్రని పురుగులలో ఆనేక రకములున్నవి. యిందు కొన్ని జంతువులకు యకాయకిని సంభవించును. చిట్లుచున్న గుడ్లను మ్రింగుట వలన కాని భూమిపైనున్న కోశములు చర్మముగుండనో కఫప్రపారలగుండనో శరీరమున ప్రవేశించుటచేతగాని యీ జీవులు జంతువుల శరీరమున జేరును. యిందుకు ఉదాహరణముగ ఆస్కారిస్ యనబడు పొడవై గుండ్రగనుండు పురుగులను కొంకిపురుగులను (Hook-worms) హీమోన్కస్ యనబడు తీగపురుగులను (wire-worms) గలవు. ఇది పశువులను గొర్రెలను బాధించును. ప్రేవులలోనుండెడి సమస్త పురుగుల బీజములును మలముతో బహిర్గతమగును. ఆస్కారిస్ పురుగుల ప్రతి బీజమునుండియు పది రోజులలో గాని ఆంతకుమించిన కాలమునగాని ఒక భ్రూణము తయారగును, కాని గ్రుడ్లు పగులవు. ఈ భ్రూణస్థితియందు బీజములు కొన్ని నెలలవరకును లేదా సంవత్సరముల వరకును వుండగలదు. ఈ లోపుగ సూర్యరశ్మిగాని తగిలినచో మాత్రము చచ్చిపోవును.

ఇట్టి భ్రూణాండములచే మలినమగు నీటినిగాని యాహారముగాని స్వీకరించునపుడవి ట్రేవులలోజేరి పగిలి కోశములుగానై యాంత్రకపదార్థములను బొంచి కాలేయము వ్యాపీకరిత్తులద్వారా పైకిపోవును. ఆనంతరమవి ట్రేవులను మరలజేరి పెద్ద పురుగులుగా నగును. పైన చేర్కొనబడిన ఆంతర్గమనమువలన కోశములోబొచ్చిన యవయవము అతు మిక్కిలి హాని వాటిల్లుచున్నది. తీగ పురుగులవంటి వానిలో గ్రుడ్లు బాహ్యము నకే పగులును. పొలములలో తగు తేమయున్నచో యాకోశములు నాలుగు రోజులలో వ్యాపనశక్తిమంతములగును. ఈ కోశములు తడిగడ్డిపై నెగబ్రాకుచుండును. అపుడా గడ్డితో పీనినిగూడ జంతువులు మ్రింగును. ఒక పక్షము దినములలో నివి ట్రేవులందు పెద్ద పురుగులుగానగును. క్రొత్తగా ని పురుగులచే సాక్రమింపబడిన జంతువుల మలము లో పీని బీజములు మూడు వారములలోపున గోచరించును. కొవున భ్రూణాండములు గాని కోశములుగాని జీవింప సమర్థములుగా నుండవలెనినచో తేమ యవసరమని తెలియుచున్నది. ఇట్టి తేమ పల్లపు నేలలలోను, బురద నేలలలోను, నీటిగుంటల అంచు అందు నుండును. కొవున గుంటలు యెండునట్లుచేసి అందలి కొక్కలను పొరకివేయవల యును. అపుడందలి కోశములు జంతువుల నంటుకొనుటకు వీలుండదు. మరికొన్ని గుండ్రని పురుగులు జీవితచరిత్రను సంపూర్ణముగావించుకొనుటకు మధ్యగృహాన్ను అవసర మగుచున్నవి. ఈ మధ్య గృహాన్తనకివి సంభవించుటకు మూడు మార్గములున్నట్లు తోచుచున్నది.

(a) వీని గ్రుడ్లను మధ్య గృహాన్ను తినవచ్చును. ఉదా: పక్కల కంఠములం దుండెడి వ్రణములలో గోచరించు ఎఱ్ఱపురుగుల గ్రుడ్లు వానిమలముతో విసర్జితములగును. ఆమలమును పేడ పురుగులును బొద్దింకలును తినును. అపుడా గ్రుడ్లు వానిలో పొదగబడి కోశముగానగును. ఆ బొద్దింకను పక్క తినుటప్పుడు యా కోశములు పక్కనుపట్టి పీడించును.

(b) మలముతో విసర్జితములగు గ్రుడ్లు పొదగబడును. ఆ కోశములు మధ్యగృహాన్ను నొకదానిని పొందును. గుల్లకు కడుపులో హ్యూనెమా యనబడు పరాశ్రయ జీవులుగలవు. వాని గ్రుడ్లు గుర్రపులద్దెతో విసర్జితములై పెంటప్రోవులను జేరును. అచట నవికోశములుగా మారును. ఈ పెంట పురుగులలోనే ఈగలను జోరీగలనుగూడ గ్రుడ్లు పెట్టును. ఈగ గ్రుడ్లు పెట్టినపుడు వచ్చుపురుగులను (Maggots) వాహ్రోనెమాయొక్క కోశములు చూచరించును. ఆనంతరము ఈగ పురుగులు పరిణామమునంది ఈగలుగ మారును. ఈ యీగల శరీరమునందును నోటి లోను వాహ్రోనెమాయొక్క కోశములుండును. ఈ యీగల నోటినుండి కోశములు గుర్రముయొక్క శరీరమునజేరును; ఆభాగమును అది నాపకొనినచో ఆకోశములు ఆశ్వగర్భములుచేరును; లేదా ఆ యీగలను గుర్రము తినినచో వానితోగూడి కోశ ములను దానిగర్భమునజేరును. అప్పుడవి గుర్రమునుపట్టి పీడించును.

(c)కొన్ని పురుగులు (Filaria) బోదకాలు పురుగులు గ్రుడ్లకు బదులు కోశములను జంతువుల రక్తనాళములలో నిడును. అవి రక్తమునుజేరి దానితోబాటు శరీరమున ప్రసరించుచుండును. నెత్తురు ద్రావెడు దోమవంటి మధ్యగృహాన్ని నెత్తురుతో గూడ వానిని గ్రహించును. ఈ కోశము దోమశరీరమున వృద్ధినొంది దాదాపు మూడు వారములలో దానితొండమును జేరును. దోమ కరచినపుడు జంతు శరీరోష్ణముచే ఆకర్షింపబడి తొండమునుండి బహిర్గతమై జంతు శరీరమునజొచ్చి తమవృద్ధి కనువగు యవయవమును జేరును.

తీగపురుగుల (Namatodes) వ్యాప్తి సరికట్టుట కవలంబించవలసిన మార్గములు వేరువేరుగా నున్నవి. వాని నీక్రింద వివరించుచున్నాను :—

1. ఆంత్యగృహాన్ని శరీరమునకుండగనే పెద్దపురుగులను సులియగు మందుల సహాయమున హతమార్చవలయును. అందుకుగాను జంతువుయొక్క మలము మొదలగు వానిని పరీక్షించి దానిని పొందియున్న పురుగు ఏ జాతిదో నిర్ణయించి తగుచికిత్స చేయవలయును. యీ కార్యము ఒట్టిపుగా (Dry) నుండెడు కాలమున చేయుట మంచిది.

కాల్చిన సోడియం, సాన్టోనైన్, నెమ కొవ్వ్యాలులు మొదలగు ఔషధములను సాధారణముగా నిందుకు వాడెదరు.

2. గ్రుడ్లను కోశములనుగూడ ఆంత్యగృహానునందున్నపుడె నశింపజేయవలయును. బోదకాలు మొదలగువానికి టార్టారు ఎమిటిక్ ఆంటిమంజాను మొదలగు వానిని నెత్తురులోనికి ఇంజక్షన్ చేయుదురు.

3. వ్యాప్తిగాంచెడు కోశములను భ్రూణాండములను శరీరమున జారకుండచేయవలయును. గుండ్రని పురుగు వ్యాపించుచున్నదను అనుమానమున్నచో పచ్చికసలమున నున్నమునుచల్లి దున్నవలెను. అపుడు భ్రూణాండములు నశించును. కోశములు గడ్డిపైనున్న పనుకొనిచో గడ్డినిండ మందు ఎండిపోవువఱకు పశువులను యా గడ్డిని మేయనియరాదు. పల్లపు ప్రదేశములందును బురదనేలలలోను గుంటల అందునందును పశువులు మేయకుండ చూచుటమంచిది.

ఒక సంవత్సరము ఒక పొలమును మరుసటి సంవత్సరము మరియొక పొలమును మేతకొరకు వేయుచేయుట మంచిపద్ధతి. పశువులసంఖ్య తగ్గినచో అవి మేసెడు స్థలము విశాలముగానుండును గనుక రోగవ్యాప్తి తక్కును. మధ్యగృహాన్ని నశింపజేయవలెను లేదా వానికి రోగబీజవ్యాప్తి లేకుండ చూడవలెను. ఎరువులను సరిగా తొలగింపవలెను. వర్షము తప్పవగానుండెడుచోట్ల ఎరువును ఎండనిచ్చి ప్రోవుచేయవచ్చును. లేదా ఒకచోట దగ్గరగా ప్రోవుచేయవలెను. అందువలన దానితో జనించు ఉష్ణమువలన అందలి గ్రుడ్లును కోశములును చచ్చిపోవును. ప్రోవునావ క్రొత్తగా ఎరు

భాపన సేద్యం బడుగుల నష్టం ; కొవ్వుల చమురు కొనుల నష్టం.

వును చేసినపుడెల్ల కొంత మట్టినిగూడ చల్లవలెను. అందువలన ఈగలు గ్రుడ్లు పెట్టవు. వానపాము, లద్దిపురుగులు, జోరీగలు మొదలగు మధ్య గృహస్థుల సంఖ్యను తగ్గించు యత్నములు చేయుచుండవలెను. ఈ జంతువులతను వాని పరిసరములతనుగల సంబంధమునుగూర్చి పరిశోధనచేసి వానిసంఖ్యలను తగ్గించు నేర్పాటు చేయుచుండవలెను.



క్షయ, న్యూమోనియా, గాలికుంటు, పాలజ్వరము, నోటిగాలి, పెద్దరోగము మున్నగు వ్యాధుల లక్షణములు చూపించు ఫొటో.

అంటువ్యాధు లెంతకాల ముండునది తెలియజేయు పట్టిక.

వ్యాధి పేరు	అంతర్గతకాలము	వ్యాధి నిర్ధారణయగు దినము	పశువును బహిష్కరింపవలసిన కాలము
పెద్దరోగము	2 దినములు మొదలు 8, 12 వరకు	జ్వరమువచ్చినతరువాత మేత మేయకుండుట	పూర్తిగా స్వాంతముగా కట్టిన వారము దినములవరకు
దొమ్మ	2 మొదలు 3 దినములు	నోటివెంట చొంగ పడుట	పశువు మేత తినువరకు
గురక	24 గంటలు	గురక పెట్టుట	సామాన్యముగా చికిత్స లొంగదు
జబ్బవాపు	2 దినములు	జ్వరముతగిలి వాపుకన బడుట	పశువు మేతతినువరకు
తురుము	2 మొదలు 5 దినములవరకు	అతితీవ్రమైన జ్వరము కలిగి కొయ్యపట్టుపట్టుట	పశువు మేత తినువరకు
గాలితంటు	24 గంటల నుండి 7 దినములవరకు	తీవ్రమైనజ్వరము, పుండ్లుపడుట	పుండ్లు మాని మేత తినువరకు
క్షయ	10 దినముల నుండి కొన్ని వారముల వరకు	దగ్గు, కల్గిపడును	దగ్గుకట్టువరకు
మశూచి	3 నుండి 5 దినముల వరకు.	తీవ్రమైనజ్వరము, రసిపుండలుపోయుట	పొక్కలన్నియు ఊడిపోయిన తరువాత ఒకవారము వరకు
కల్లవాపు	3 నుండి 18 దినములవరకు	వాపులు వాచును.	వాపులు తగ్గి మేత మేయువరకు

మంచి మేపుగల జంతువులు పరాన్నయజీవుల బాధలేకుండునట్లు పరిశోధనలవలన తెలియుచున్నది. అందును కొన్ని ఖనిజలవణము లవసరము. ఏదైన యీపచ్చిక బయలులలో నట్టిలవణములు తక్కువయున్నచో ఆయా లవణములను ఆయా పశువులకు ప్రత్యేకముగా యివ్వవలయును. నెలలో కొరవడిన లవణమందు జంతువులచే నాకించుట మంచిపద్ధతి. ఎదిగిన పశువులకన్న లేగదూడలకు పురుగులబాధ హెచ్చునను సంగతి అందరికిను తెలియును. కావున వానికి ఆబాధలేకుండుటకుగాను సరియగు నహార మిడుట చాల అవసరము. పాకలలోకట్టి మేపబడుజంతువులకు గడ్డి మొదలగువానిని ఎత్తుగానున్న స్థలములందుంచి మేపవలెను. గడ్డిగాని నీరుగాని క్రిందుగానున్నచో వానిమలముతోగలసి మలినమై రోగకారణమగును.

షరా:—వెటరినరీ డిపార్టుమెంటువారు ప్రకటించిన కరపత్రములనుండి తీసికొనబడెను.

పెదరోగము (Rinderpest)

దీనినే పెద్దరోగము, కింక, చీడపారుడు, సరపు, కలకా, అమ్మపోరు, గొట్టాలమ్మ, విషజ్వరమని ఆయాదేశభాషలను, వాడుక పేర్లనుబట్టి పేర్కొను చుందురు.



పెద్దరోగము

ఆ॥ వె॥ కాకతగిలి మేత కడుపార గోరక
కన్నులందు పుసియు గప్పువడును
క్రమ్మర కడుసొక్కి గజగజలాడంగ
రీతిచెడియు బహువు రిత్తవడును॥

శ్రీ వట్టికూటి నాగయ్యగారి
సాంప్రదాయముగల గొప్పజాతి గిత్తలు (బండలాగుటలో మొనగాళ్లు)
మండూరు (తెనాలి తాలూకా)



శ్రీ యెర్రా వెంకటసుబ్బయ్యగారి పాడిగేదె (తెనాలి)





శ్రీ కోగంటి శివయ్యచౌదరిగారి పాలపూడలు
అందములో చాల బహుమతులు పొందినవి — తెనాలి.

ఉ॥ ఎంతయు కింక గోవులకు నేర్పడ వెంటనె వానికన్నులన్
సంతత తోయమున్బుసియు చాలగనుండియు దంతపీడనం
బెంతయుచేయుచున్ రవళి యేపగు టాయని దగ్గతోడ న
త్యంతము నాసికంబునను యాత్రను సల్పుచు చిమిడెప్పుచున్॥

చ॥ పసికిని దాహ మెక్కు-నగు బొయకు కాయముబూద దద్దురున్
రసియునుగల్గి పుంఖుసా రోత జనించగ జీర్ణశోషమున్
మసలక వాసనుండు మరి మాంసపుకండలతోను బారి నీ
రసిలగ డొక్క-లంటుక నిరంతర కష్టములంద నయ్యెడిన్॥

ఆ॥ వె॥ కాకయుడిగి చల్లగా నగుమేనుతో
బసువు సీరిసించి పగుగల్గు
కన్నుగుంట వడయు కదలుచు నుండగ
మందుపట్టకుండ మరియునీల్గు॥

రక్తసంబంధమగు రోగములలో పెద్దరోగము ప్రస్తుతకాల పరిస్థితులలో చిత్ర విచిత్రముగ సోపుచున్నది. దేశమొక్క శీతోష్ణస్థితి గతులబట్టి కొండప్రాంతము లందు ఒక విధముగను, నదులప్రాంతములందు ఒక మాదిరిగను, అరణ్యప్రాంతములందు ఒకమాదిరిగను, తిదితర ప్రాంతములందు ఒకమాదిరిగను పశుపులకు ఈ వ్యాధి సంభవించుచున్నది. ఈ వ్యాధిగొనిదానిని మాన్పుకొండి అయా పశువుల తత్వములను బట్టియు ఆహారమార్పులను బట్టియు మాన్పి దెబ్బలు తగ్గే వైపులు చ్చటచ్చట నిరుత్సాహ పడుచున్నారు. పూర్వము ఈ వ్యాధి వచ్చిన తొమ్మిదిమంది లో ఆరుగురు తేలిపోయెడిది. ఇప్పుడు నెలకొంటూలపడిన రోగిష్ఠనంపులు బాధించుచున్నట్లు నా అనుభవము మీది మూడుదున్నాను. ముఖ్యముగా ప్రతిదైతు ఈ దిగువ చూపించిన విషయములను గ్రహించి జాగ్రత్తగా చికిత్స చేసిన ప్రభుత్వములో నే నిన్మూలింప జేయవచ్చును. గ్రామములో ఈ వ్యాధి లేకుండ ముందుగా ఏ పశువైనకో తెలిసిన వెంటనే రోగినిదానము గ్రహించి చాలాకట్టుము. ఆంటువలన వ్యాధి లక్షణములు జాగ్రత్తగా పరిశీలించి తగినసేవ చేయుటయుగాక. ఆంగ్లము వైద్య సిద్ధాంతమునందు ఈ వ్యాధికి టీకాలుతప్ప మరియొకటి లేదని. నాసిద్ధాంతములలో సరియగు చికిత్సలు లేవేమోగాని మనదేశములో చక్కని మూలికా ప్రభావము వలన వ్యాధిని నిమ్మలింప జేయవచ్చునని నాయభిప్రాయము.

స్వభావము-వ్యాపకము

మానవజాతికి కలరా యెటువంటిదో పశుజాతికి ఈ పెద్దరోగమటువంటిది. పశువులకు సంభవించు వ్యాధులలో నిది ప్రమాదకరమైనది. ఈ వ్యాధి ఒకవిధమగు సూక్ష్మజీవుల వలన కలుగుచున్నది. ఈ సూక్ష్మజీవులు సాధారణముగా గాలి మూలమున పశువు శరీరములో ప్రవేశించును. దొమ్మ గురక జబ్బువాపు మున్నగు వ్యాధులను కలిగించు సూక్ష్మజీవులవలెగాక ఇవి మరొక విధముగానుండును. ఈ వ్యాధిని కలిగించు సూక్ష్మజీవులను వీడలోనుంచిన రెండు దినముల వరకు బ్రతుకును. ఈ జీవులకు సూర్యోష్ణత సోకినపుడు 12 గంటలలోపుగా చనిపోవును. ఈ సూక్ష్మజీవులు వ్యాధి తగిలిన పశువునుంచి రెండు ఫర్లాంగులదూరము వరకు వ్యాపించును. వ్యాధి తగిలిన పశువు రక్తమందును, మాంస కండరములందును. పేగులయందును, ఎముకలయందును ఈ జీవులాక్రమించుకొనును. కనుక జబ్బుతోనున్న పశువుల మలమూత్రములు విసర్జించిన ప్రదేశములందెల్లెడలను ఈవ్యాధి వ్యాపించును. అందువలన జబ్బుగానుండు పశువులను మందిపశువులనుంచి విడదీయవలెను. రైతులలో చాలామంది ఈ వ్యాధి ఏరీతిగా కలుగుచున్నది? తగిన చికిత్సలేమి? పూర్వమునుంచి ఈ వ్యాధి గ్రామములోనికి రాగానే జాతరలెందుకు చెయ్యుదురు? అను పలువిషయములు క్షుణ్ణంచుందురు.

18 వ శతాబ్దములో ఆసీయాలో ఈ వ్యాధిని కలిగించు సూక్ష్మజీవులను కనుగొనిరి. తరువాత టర్కీ, సైబీరియా, ఆఫ్రికా, ఉంగాడ, ఈజిప్టు, యూరప్ వరకు వ్యాపించెను. 1711 లో ఈ వ్యాధి పరిష్యాలో సోకి కొన్నికోట్ల పశువులు చచ్చినవి. 1714 లో ఫ్రాన్సుదేశమంతట వ్యాపించెను. 1870 లో జర్మనీయుద్ధము జరిగినపుడు నాత్తయూరపునకు వ్యాపించెను. 1865 నుంచి 1866 వరకు గ్రేట్ బ్రిటలోనున్న కసాయి దుకాణములద్వారా ఎక్కువగా వ్యాపించెను. ఆ సమయములో నూటికి 10 వరకు మరణించెను. హిందూదేశమునకు ఆ పై ప్రదేశములనుంచి వచ్చినటుల తెలియుచున్నది.

ఈ వ్యాధి నెమరువేయు జంతువులకే తరుచుగాసోకుచుండును. ఇంకను కోళ్లకు, కుక్కలకు, పందులకు, దుప్పులకు, పక్షులకు సోకదును. ఈ వ్యాధినిగూర్చి 18 సంవత్సరములనుండి నాకు మిగుల అనుభవముగలదు. ఈ వ్యాధినిగూర్చి నేను స్థాపించిన పశువుల ఆస్పత్రిని, ఆంధ్రజాతీయ పశువైద్య కళాశాలతరపున నేను నా శిష్యకోటి తగిన పరిశోధనలు జరుపుచునేయున్నారము. కాని పదిసంవత్సరములనాటికి ఇప్పటికి వైద్యములో కొన్ని వ్యత్యాసములు వచ్చినవి. పూర్వము చనిపోయినన్ని పశువులు తుచ్చుట లేదు. అంతకు ఎక్కువగా చచ్చినవనిన రైతుల అశ్రద్ధయేగాని మరొకటిగాదు. నేను రచించిన పశువైద్యగ్రంథాలమూలమున ఆంధ్రదేశములోనున్న రైతులలో చాలమంది శాస్త్రసమ్మతముగా చేయుటవలనను, నా శిష్యుల ఆస్పత్రుల సహాయములవలన

ఈ వ్యాధినిగూర్చి ప్రచారముసాగినది. అమ్మవారికి బలులు ఘటపుకుండ్ర తూరేగింపులు మా ప్రచారమువలననే తగ్గినవి. ఏ గ్రామములలోనోతప్ప ఇప్పటి కాలపరిస్థితులలో బలులు చాలావరకుఆగిపోయి పూజాపిధులతో మ్రొక్కుబడులు చెల్లించుకొనుచున్నారు. ఇంకను యిప్పటి కాలపరిస్థితులలో ఈ వ్యాధికి గ్రామజాతరలుచేసి జంతువులను బలులునిచ్చుచున్నారనిన ఆంశకంచెమాత్రమే. కాబట్టి రైతున్నాయులంతా ఈవ్యాధి గ్రామమునకు రాగానే ఈ దిగువ చూపించు విషయములను గ్రహించి తగిన సేవ చేయుదురుగాక.

వ్యాధిసోకకు విధానము

ఈ రోగముతోనుండు పశువులను మంచిపశువులు నాపటచేతను, రోగపశువు యొక్క మలమూత్రములు, చొంగపడిని మేతపగైరాలు మంచిపశువులు తినుటచేతను, తగిలిన పశువుకుల కుపయోగించు తొట్లు, మట్టిపాత్రలు మున్నగునవి మంచిపశువులకు వాడుటచేతను, మాసిగవాండ్రు తమ బంధువులకు ఈ వ్యాధితగిలిన పశువుల మాంస మును పంపించుటచేతను, ఈ వ్యాధి తగిలిన గ్రామములద్వారా మంచిపశువులను సంత లమగాని బంధువుల యిండ్లకుగాని తోలుకొని వెళ్లుటచేతను, గ్రద్దలు కోళ్ళు కుక్కలు కాకులు మొదలగు అల్పజంతువులు ఈ వ్యాధిచే చనిపోయిన పశుమాంసము నచ్చ టచ్చట తినుచు విడచుట చేతను, వ్యాధిగల పశువులను స్టేషన్లలోనుంచి తిరిగిరా ప్రాంత ములకు పంపుటచేతను, చచ్చిన పశువులను పాతిపెట్టకపోవుటచేతను, ఈవ్యాధి సోకిన ఆవు, గేదె మున్నగు పశువులను మగపశువులు దాటుటచేతను ఈవ్యాధిసోకును.

ఈ వ్యాధి గేదెలను దున్నలను ఎక్కువగా బాధించును. ఒక్కొక్క సమయములో రైతువద్దన్న పల్లపశువులన్నియు చని పోవుటయుగలదు. ఎద్దులు ఆవులకు ఈ వ్యాధి సోకిన ఆరంభములో తగిన సలహా తీసికొని చికిత్సచేసిన నిరభ్యంతరముగా తగ్గును. ఈ వ్యాధితగిలిన పశువుల చర్మముపైన దద్దుర్లు దద్దురుగా ఒకవిధమును పూతపూసినట్లుం డిన ఆ పశువులకంత ప్రమాదము రాజాలదు.

లక్షణములు

ఈ వ్యాధిసోకిన పిమ్మట బయటకు కనపడుటకు 3 నుంచి 8 దినముల వరకు పట్టును. కొన్ని జంతువులకు 10, 15, 30 దినములవరకు పట్టును. రైతులలో చాలమంది పాయడుపుట్టిన తరువాతే వైద్యులకు చూపించుదురు. ఈ పాయడు పనుపుపచ్చగానుండి, రక్తకణంలు పసుపు మొడ్డితీపుగానుండి పదేపది విరేచనములగును గబ్బిలపువాసన కొట్టు చున్నపుడు ఆట్టిపశువు బ్రతుకుట చాల కష్టమని గ్రహించవలెను. మిగుల అనుభవము గల వైద్యుడన్నగాని ఇట్టి ప్రమాదస్థితిలో సరియగు చికిత్స చేయజాలడు. మన రైతు లలో అధిక చాదస్తులుగలవారున్నారు. ఏ వెంకయ్యో ములగచెక్కరసం ఉప్పు

కలిపిపెట్టగా తగ్గినదని చెప్పగానే అదే మాదిరిగా అందరు నమ్మి చేసేవారు, ఇప్పటి కాలపరిస్థితులలోకూడ నున్నారు. ఇట్లుచేయుట చాలా పొరపాటు. ఆపశువునకు జ్వర మున్నదా? లేక ఎక్కువ విరేచనములగుట వలన శీతలమునకు వచ్చినదా? ఏమైన ముష్కడున్నదా? ఏ యే వస్తువులు పెట్టిన వేడివస్తుంది? ఏ మందులు పెట్టిన విరేచనములు కట్టును? ముఖ్యవిషయములు గ్రహించి ఓషధుల గుణములు తెలిసికొని చికిత్స చేయవలెను. అందరు చెప్పిన వైద్యసలహాలతో పోవద్దని నా యభిప్రాయము.

మొదటి-అవస్థ:— ఈ వ్యాధి సోకినవెంటనే 105, 106, డిగ్రీలజ్వరముండును. మనుష్యులకు పెట్టు ధర్మామీటరునే పశువుల ముడ్డిలో పెట్టిన తెలియును, ఆరమేత మేయుచుండును. ముఖ్యముగా దగ్గుండును, కొన్నిటికి యుండదు. చెవులనుండి రసి కారును. తలనిటునటు కొట్టుకొనుచుండును. కనుకొలుకులు సూత్ముముగా చిట్లి పునులు కట్టును. కొన్ని కండ్లనుండి నీరుగార్చును. మలము గట్టిగా వేయును. గుండె తీవ్ర ముగా కొట్టుకొనుచుండును. పాడిపశువులైన వెంటనే పాలుఎండిపోవును. కొన్నికండ్లు కనుపెప్పలు ఎర్రబడును. ఈప్రథమావస్థలోనే రొప్పుపుట్టిన ఆ పశువు బ్రతుకుట కష్టము. కావున జాగ్రత్తగా పరీక్షించి రొప్పును పోగొట్టు సదుపాయములు చేయవలెను.

రెండవ అవస్థ:— పశువు నోటిలోపల ఎరుపుగా కంది పొక్కులుపొక్కులుగా నుండును. ఈ అవస్థనుంచి మేత నీరు మానును. చెవులను వ్రేలాడవేయును. క్రమేపి జ్వరము తగ్గును. ముక్కులకుండ చిక్కసిచీమిడి నోటికుండ చొంగపడుచుండును. ముక్కులను శుభ్రముగా కడుగనిచో పుళుగులు పడును నోటిలోపలనుంచి ఒక విధ మగు దుర్వాసన వేయుచుండును. ప్రథమావస్థలో నేయుక్కి పెద్దులను బండిపనిగాని నాగలి పనిగాని చేయించిన ఆపశువులపుకూడ ప్రమాదకరులగును. నా అనుభవముమీద ఇట్టి పశువులకు ఎలో అనుభవవికిత్స చేసినగాని తగ్గవు శరీరమందేభాగమందైన ఈ రెండవ అవస్థలో ఒకవిధమగు వాపులువచ్చును. ఈ వాపులు మెత్తగాగాని, గట్టిగాగాని యుండును. క్రమేపి కనుగొలుకులు ఒరసి పుండ్లుపడును. ఆపశువులలైనయెడల శరీరము మీద పుండ్లుపడి ఎరుపురంగుగానుండును. దీనినే మచూచిపూత యందురు. కండ్లనుండి కారు నీరు పగరుగ కారుచుగ నుండును. దాహమెక్కువగును. ఆకలి నిలిచిపోవును. నాడి తీవ్రముగాకొట్టుకొనుచుండును. ఏకేనంరంగు పులుసువాసనగ కొద్ది పనుపురంగు గానుండి దినమునకు రెండుమూడు పర్యాయములు పారుచుండును.

మూడవ అవస్థ:— ఈ అవస్థలో పశువు చాలాతుష్కించి చాలా విచారకరముగా నుండును. వ్యాధి మిదిరిన కొలది విరేచనముల రంగుమారి దుర్వాసనగానుండును. ముడ్డిలోపల తేండ్రపుట్టి ముష్కవుండును. జ్వరము క్రమేపితగ్గుచుండును. ఈ సమయ ములో జ్వరము తగ్గకుండ విరేచనములను కట్టించు సదుపాయముల చేయవలెను. ఉచ్చ్వాసనిశ్వాసముల సాటంకపరచకుండ విడిపించజేయును. పనుపురంగు నీరువలె పడేపదే

పారుచుండును. ఎప్పటికిప్పుడు పశువుపాదిన భాగమందు నున్నగునీటిని చిక్కగా కొట్టవలెను. ఆ స్థలమును పరిశుభ్రము చేయవలెను.

నాలుగవ అవస్థ:—పశువుశరీరము, కాళ్లు, ముఖములరంగుమారి ముడతలు పడును. శరీరవేడిమిత్గి శీతలములోనికి వచ్చును. మూత్రకోశముచెడును. నాలుక తెలుపు-పసుపుకలిపిన రంగుగానుండును. నోరంతయు, ఆరిపోయి, దాహ మెక్కువగును, కొన్ని దాహమును కోరవు. ప్రేగులు ఆరచుచుండును. కాళ్లశరములు లాగుచుండును. పశువు నిలబడుచు లేచుచు బాధపడుచుండును. దేహమంతయు శీతలములోనికివచ్చును. కను గుంటలు విడదును. పెట్టిన మందులు మలముగుండా పోవుచుండును. కండలు కండలుగా కొద్దిగా పారుడు బరిఎముకలు బయటపడి కనిపించుచుండును. కొన్ని పశువుల తత్వ మునుబట్టి పైలక్షణములలో కూర్పులుండుటయు గలదు. కాబట్టి జాగ్రత్తగా చికిత్స చేయుటమంచిది.

సంరక్షణ

ఈ వ్యాధికి ఔషధములకన్న సంరక్షణ చేయుటయే ముఖ్యము. రైతులలో చాలామంది పశువులను చలిగాలిలోనుండనీయరు. మరికొందరు ఎండలో కట్టుదురు. ఇంక కొందరు పెంటకుప్పలందును, గాలి వెలుతురులేని చోటులందుకట్టుదురు. ఈవ్యాధి వర్షాకాలమునం దెక్కువగను, వేసవికాలమునందు తక్కువగను ప్రబలుచుండును. వర్షమునకు తడియనీయక ఆకాలపరిస్థితులనుబట్టి జాగ్రత్తగా కాపాడవలెను. ప్రతి గంటకు ముక్కులను నోటిని పటికనీటితోగాని, తడితెరి వగరుపదార్థములతోను కడుగుచు ఈగలు వాలకుండ కాపాడుచు దాహము కావలెనని కోరికయున్న ఆర్గా కాచినీరు పెట్టుచు ఆప్పుడప్పుడు ముక్కురంధ్రములకు మంచినూనెయు రాయును మలమూత్రములను తీసివేయుచు, కండ్లను పరిశుభ్రముచేయుచు, తుక్కులను కొనలను మంచిపశువులను దగ్గరకు రానియకుండ కాపాడుచు, విరేచనములగుచున్నప్పుకు తీసివేసి నేలను పాటి మట్టితోగాని నున్నముతోగాని జల్లి శుభ్రముచేయుచు, కాపాడుచున్న యెడల తగ్గిపోవును.

ఆయుర్వేద చికిత్స

ఈ వ్యాధిసోకిన వెంటనే కనుగొనుట కష్టము. ఎంతో అనుభవమున్నగాని కను గొనజాలము. జబ్బురాగానే కండ్లకొలుకులు ఎరిసినవా? పశువు ఆప్పుడప్పుడు నల్లగప్పకెయుచున్నదా? పశువు పనిచేసి వచ్చినదా? బాధవలన పండ్లుకొరుకు చున్నదా? చూడిపశువైనచో లోపల పిండమతిరుగుచున్నదా? దగ్గు ఆప్పుడప్పుడు వచ్చుచున్నదా? తీవ్రముగానున్నదా? చెవుల మొదట మున చేతిగుప్పిళ్లతో పట్టుకొని వేడిగానున్నదా? సమశీతలముగానున్నదా? చల్లగానున్నదా? అదివరకొ పశువునకు యేయేపదార్థములు పెట్టినారు? పాడిపశువులైన పాలన్నియూ ఎండిపోయి

నవా ? దూడయున్న పాలు కుడిపినారా ? గ్రాహకములో ఎన్నిచోట్ల ఈ వ్యాధి గలదు. మున్నగు ప్రశ్నలన్నిటికి సమాధానము తెచ్చుకొని చికిత్సచేసినానుట మంచిది.

ఆరంభములోనే వ్యాధిసోకిన అనుమానమున్నపుడు తేలికగా సబ్బుటిటిలో ఏమీ చేయుటమంచిది. ఈ ఏమీవలన లోపలి మలమంతపోవును. కాని జ్వరము లేక పోయిన ఏమీచేయరాదు. ఏమీచేయుటపై నీవు అవకాశములేనియెడల ఈ దిగువ చికిత్సలలో నేదో నొకదానిని చేయుము. చూడిపశువులపై ఏమీచేయరాదు. మందులను కూడ ఎక్కువగా వాడరాదు. చింతపండుపులుసునేరు, ఉప్పు 6 తులములు కలిపి తగిలిన వెంటనే ఒక్కపర్యాయమే పెట్టుము. లేక సొంటి 1తు, వాము ఆరగుప్పెడు మోదుగ పువ్వు 1½ తు, ఉప్పు 3 తు, బియ్యపుపిరుసునేరుకలిపి ఒకపర్యాయమే త్రాగించవలెను.

లేక ఉదయముపూట 100 న్ను సాయంకాలము 100 న్ను తమలపాకులతో మంచినూనెరాసి తినిపించవలెను.

లేక వెల్లుల్లిపాయలు 2 తు, వాము 4 తు, పుప్పు 4 తు, చింతపండుపులుసు ఆర్ధసేరు కలిపి నూరి త్రాగించవలెను.

లేక వెదురాకు ఆరగుప్పెడు, నేలవేము 1 తు, నల్లేరుపేర్లు 1 తు, తెల్లఆవాలు 1 తు, బియ్యపుపిరుసేరు కలిసి త్రాగించవలెను.

లేక నేలవేము 2 తు, మోదుగపువ్వు 6 తు, నువ్వులనూనె ఆర్ధసేరు కలిపి త్రాగించుము.

లేక నల్లేరుకాడల రసము 3 తు, వెల్లుల్లిరసము 4 తు, నువ్వులనూనె ఆర్ధసేరు కలిపి త్రాగించుము.

లేక ముండ్లనుతీసివేసిన వాగజెముడును త్రొక్కి ముండ్లనుతీసివేసి దానిలో సొంటి మిరియాలు, కరక్కాయలు, తాడికాయలు, ఉసరికపప్పు ఒక్కొక్కటి 2 తులములు తీసికొని చూర్ణము చేసి మెత్తగాత్రొక్కి ఈ మందునే మూడు భాగములుచేసి ఉదయ, మధ్యాహ్న, సాయంకాలములందు ఆర్ధసేరు కలిసిటిటిలో పెట్టవలెను. పై మందు లన్నియు వ్యాధిసోకిన ప్రథమ ద్వితీయ ఆవస్థలలో ఒకటి రెండు మోతాదులకంటె పెట్టరాదు.

ఈ వ్యాధియందు పశువులపై శీతలము రానియుపండకాపాడవలెను. చాలామంది సారాయిని వ్యాధి ప్రారంభించిన లగాయితు వాడుదురు. ఇది చాల పొరపాటు. ఏ వెంకయ్యో మాఎద్దుకు నాలుగు డ్రాముల సారాయి వాడితినిగాన మీ పశువులకు కూడ వాడమని సలహాయిచ్చును. ఇట్టి సమయములో పశువులన్నిటికి సారాయి వాడే వారుకూడనున్నారు. ఆవసర ఖర్చుతప్ప అంతమాత్రమునకే తగ్గదు. ఏ వేళలో సారాయి పెట్టవలెనో ముందు తెలుపబడును.

కంపెని వ్యవసాయం ఖర్చులకే చాలదు.

పారుచున్న పశువులకు చికిత్స

పశువు వ్యాధిసోకిన తరువాత పేడమాదిరిగా పారుచున్నదా? లేక పశుపురంగుగా గాని, రక్తజీరతోగాని, పారుచున్నదా ? రోజుకు ఎన్నిసార్లు పారుచున్నది? పారుచున్నపుడు ముక్కుడు, ముడ్డి తీపుయున్నదా? దాహమున కన్నిపర్యాయములు లాగుచున్నది ? మున్నగు విషయములు పరీక్షించవలెను.

దినమునకు రెండుమూడు పర్యాయములు పారుచున్నయెడల పచ్చితుమ్మచెక్క, పచ్చిసేరేడుచెక్కను తెచ్చి నీరుపోసిత్రొక్కి సేరు చిక్కనిరసము వచ్చునట్లుగా త్రొక్కి దానిలో సేరు లేక అర్ధసేరు కలిపిరు (ఆసగా బియ్యముకడిగిన నీరు) కలిపి ఈమోతాదునే రెండువేళల పెట్టవలెను. ఈ చికిత్సకుగూడ పారుడు కట్టనిచో మరొక మోతాదు ఈయవచ్చును.

లేక దానిమ్మ చిగుళ్లను 15 తులములు తెచ్చి మెత్తగానూరి అర్ధసేరు పెరుగుతో పెట్టవలెను. లేక పైపిప్రత్తి ఆకురసము సేరు, మజ్జిగ అర్ధసేరు కలిపి కాచిపెట్టవలెను. లేక నేలతంగేడాకు కచ్చపచ్చగాదంచి సేరుమజ్జిగలో కలిపి త్రాగించవలెను. ఈ చికిత్సలన్నియు విరేచనములు తీవ్రముగానగుచు లోపల జ్వరము తగ్గకుండ నున్నపుడు విరేచనములుకట్టుపరకు మూడునాలుగు పర్యాయములువరకు పెట్టవచ్చును. ఈ మందులు పెట్టునపుడు విరేచనములు కట్టినచో వెంటనే ఆపవలెను. లేనిచో మలబంధము కలిగి పశువుకడ వగర్పు పుట్టును. ఇంకను కేహమంతయు మిగుల వేడిగానుండి విరేచనము లగుచున్నపుడు ఆరటిదుంపను మాసెకు నీటిలోవేసి దంచిరసముతీసి దానిలో తవ్వెడు జొన్నపిండికలిపి కాచి చల్లార్చి పెట్టవలెను. లేక తంగేడాకు పసరు సేరు, పెరుగు అర్ధసేరు కలిపి త్రాగించవలెను.

ఎన్నిమందులు పెట్టినను పారుడు కట్టనపుడు పరిపిండి సోలెడు, హారతికర్పూరము ½ తులము, పాలుసేరు, కవిరి 2 తు, కలిపి త్రాగించవలెను.

లేక సీమనున్నం 4 తు, కవిరి 2 తు, మాచికాయలు 1 తు, నల్లమందు ½ తు, గంజాయిపత్రి ½ తు, వరినూకలజావ సేరు కలిపి పారుడు తగ్గువరకు ఒకటిరెండు మోతాదులు ఈయవలెను.

వేడిమిని కలిగించు మోతాదులు

కొంతమంది రైతులలో చెడుఆలవాట్లుగలవు. తమకు రోగవిషయము తెలియదు. ఏమైన మందు ఖర్చుఅగు నేమోయని దొరకినమందులెల్ల పెట్టిందుదురు. వివిధరకముల వైద్యులను పిలిపించుదురు. వారుచెప్పే నమ్మకములన్నిటిని విని తప్పో ఒప్పో చేయుచుందురు. మరికొందరు గ్రంథములో చూచితిమి. వ్యాధి పదరలేదు. ఏమి గ్రంథములని చప్పరించుదురు. ఈరీతిగా అనేకవిధముల రైతులున్నారు. ఇట్టి రైతులకు చెప్పవలసిన

గడ్డగడ్డకు పుట్టెడు నీళ్ళు త్రాగి అయినా రెడ్డే నైవేద్యము చెయ్యవలయును.

సలహాలేనిన మీరు అనుభవమున్న చేసికొనుటయుంచిది. అనుభవము లేకపోయినా వ్యాధి ప్రారంభమునుంచి ఏవైద్యునితో చికిత్సచేయుంచుకొంటిరో చివరవరకు ఆవైద్యునితోనే చికిత్స చేయుటమంచిదిగాని ఆ వైద్యుని రప్పించాము తగ్గలేదు మరొకవైద్యుడుని పిలిపించాలి, ఇంకొక వైద్యుని పిలిపించాలి అనే ఆతురత పనులు చేయక జాగ్రత్తగా నోరులేని పశువులకు శిక్షచేయించమని నా అభిప్రాయము. గ్రంథములు వ్రాసిన పశువైద్య గ్రంథకర్తలమీదకూడ దండెత్తు వారున్నారు. ఆ గ్రంథము లెంతవరకు పనిచేయును? ఆగ్రంథములలోని సారాంశము తెలిసికొని ఇంకను అనుభవముమీద తదితర మందులు కలుపుకొని పని చేసికొనవచ్చునా? గ్రంథములోని మందులే ఉపయోగపడునా? ఆను విషయములను గ్రహించి మీరు తెలియకపోయిన దగ్గర వైద్యులను, అనుభవముగల వారినో సంప్రదించి చేయుటమంచిది. పశువు శరీరమంతా చల్లబడి ఎక్కువగా విరేచనము అగుచున్నపుడు ఆపశువు బ్రతుకుట చాలాకష్టము. కాని సారాయి 3 డ్రాములు, ముద్ద కర్పూరము $\frac{1}{2}$ తులకలిపి ఒక మోతాదుగు యిచ్చుటవలన బేడిరావచ్చును. లేదా పిప్పర్ మెంటు ఆయిల్ ఆర్నెవెదుళ్ళాలను నేరు గోరువెచ్చని నీటిలోకలిపి ఒక్క మోతాదే త్రాగించవలెను. లేదా స్వచ్ఛమగు నువ్వులనూనె మూడు గొట్టములు త్రాగించుము లేదా కొడకెసుడు ఆవరసమును పొంగించి అరగొట్టము త్రాగించుము. ఈ మోతాదులతో బేడిరానిచో ఆ పశువు బ్రతుకుటకష్టము.

కల్లవాపులకు, పుండ్లకు చికిత్స

కొన్ని పశువుల శరీరమునిండ యేభాగ మందయినను గట్టిగాగాని, మెత్తగాగాని వాపులుపుట్టును. ఈ వాపులు నెలరోజుల వరకుకూడ యుండవచ్చును. ఒక్కొక సమయములో ఎన్ని మందులుకాసిను తగ్గక రక్తముపట్టిన తరువాత తగ్గుటయుగలదు. ఆ వాపులమీద చవుడు నున్నముకలిసి దుక్కలు పెట్టవలెను. లేక చేదుజీలకర్ర ఆరతులము ఆవపిండి ఆరతులము దుష్టపాపుగాని గాడిదగడపామ పసుపుగాని 10 తులములుకలిపి అప్పుడప్పుడురాసిన తగ్గును. లేక హారతికర్పూరము పావుతులం, కొబ్బరినూనె 6 తులములు తీసికొని గోరువెచ్చగాకాచి వాపులమీద పట్టించి బేడినీటికాపులు కాయవలెను.

రావిచెక్క, తుమ్మచెక్క వేసి కాచిన వగరునీటితో నోటిని అప్పుడప్పుడు కడుగుచుండవలెను. లేక నేరు గోరువెచ్చని నీటిలో ఆరతులము పటికవేసి కలిపి అప్పుడప్పుడు నోరును కడుగుచుండవలెను. ద్రవ్యజ్ఞానములో చెప్పిన ఓషధులను మీ అనుభవముమీద వాడవచ్చును.

చూడిపశువులకు చికిత్స

సామాన్యముగా చూడిపశువులకు ఈ వ్యాధి లేలిగా తగిలినతప్ప బాగుగా తగిలిన బ్రతుకుటకష్టము. లేలిగా తగిలి బ్రతికినను లేవక ఈచుకొనిపోవును. కాబట్టి పైన చెప్పిన చికిత్సలనే చేయుచు జాగ్రత్తగా సంరక్షణచేయుచుండవలెను. ఈవ్యాధిచే

పశువులు కాచేవాడు పాటుపడ అక్కరలేదు.

మాసములు వచ్చిగాని రాకగాని పిండమునకు పశువునకు ఆపాయమువచ్చిన ఈ క్రిందివి లక్షణములుండును. పశువు సొమ్మసిల్లును. శరీరమంత జిగటవంటి దుర్గంధముపుట్టును. గర్భకోశమునుండి రక్తమువంటి ద్రవముస్రవించుచుండును. మూత్రము మైల ఎక్కువగా పడుచూ, ఆయాస పడుచుండును. ఈ సమయములో అనుభవముగల వారిని రప్పించి పిండమును లాగించవలెను. తరువాత వెన్నెముకకు, తొంటిభాగమునకు పుట్టమన్ను వాచిలాకు పసరుకలిపి ఉడికించి పట్టువేయవలెను. మూనమును వగరుబిత్తోకడుగుచుండవలెను వెంటనే లోపలికి 3 డ్రాముల సారాయినిగాని, నేరుపాలలో 4 తులముల మంచి యింగువ, ఆర్ద్రనేతి తుమ్మాకు ఉండకలిపి గోరువెచ్చగా కాచిపెట్టవలెను. చలిగాలిలోను, వర్షములోను యుంచరాదు. నూతికావాతము రాకుండ కాపాడవలెను. ఎక్కువ మైలపడుచున్నపుడు కరివేపాకు ఉండ నిమ్మకాయంత ఆంగిటిలో ఒక మోతాదువంతున రెండుమూడురోజులు పెట్టును. రోగలక్షణములు తగ్గుచుండిన కాచిన నీరు ఆర్ద్రగా పెట్టును. లేతపచ్చిగడ్డి కొద్దికొద్దిగా పెట్టును. మూడు దినములకొక పర్యాయము ఒక కొబ్బరికాయను నేరుబెటిలో త్రొక్కి పాలుతీసి వానిలో 3 తులముల వేయించి విసరిన మెంతిపిండి, 3 తులముల ఉప్పుకలిపి పెట్టును. తెలికపిండి కొద్దికొద్దిగా ప్రతిరోజు పెట్టుటమంచిది.

పథ్యము

రైతులలో చాలమంది వ్యాధిగలిగిన పశువులకు నీరు, మేత పెట్టరాదని చెప్పుదురు. మరికొందరు నీరు పెట్టుట బొత్తిగా మానివేయుటవలన ఆహారనాళము ఎండి మరణించుచున్నవి. ఇప్పటి కాలపరిస్థితులలో "పశువుపోతే బ్రతుకుపోవురా" యను సిద్ధాంతముతో ఎట్టి చిన్నపశువున కయినను తగు జాగ్రత్తగా చికిత్సలు చేయుచున్నారు. ఈ పదిసంవత్సరములలోపల ఇట్టి శ్రద్ధపశువులకు ఆంతగాలేదు. ఇప్పుడిప్పుడే ప్రతిరైతు పశుసంబంధమైన విషయములను గ్రహించవలెనను ఆసక్తితోనున్నాడు. నేను ఈ చింతామణిని 1933 లో ప్రకటించినప్పటికి ఈ గ్రంథముచూచి అనుభవముతో చికిత్సలుచేసి రైతుల గౌరవమును పొందిన వారెందరో మనఆంధ్రదేశములోనున్నారు. వారునన్ను ఆడుగు సలహాలు చికిత్సలు మాసిన నాకు ఆత్యంతానందము కలుగుచున్నది. కొంతమంది రైతులు గ్రంథమున్న పశువైద్యము పద్యనాయని ప్రశ్నలు వేసేవారున్నారు. వీరికి శాస్త్రజ్ఞానముతో నున్న గ్రంథములలో కొన్ని కాకపోయిన మరి కొన్ని ప్రాథమిక చికిత్సకైన ఉపయోగపడునని తెలియదు. నేను ఎన్నో గ్రామములు తిరిగితిని. వివిధరకముల రైతులను చూచితినిగాని ఇంకను అచ్చటచ్చట అనూయాపరులు, తెలిసితెలియని ప్రశ్నలువేయుట, పెద్దగర్వముతో నుండుట, రైతునకు మించిన జ్ఞానము పశుసేవలో నున్నదని గర్వించుట, మున్నగు విషయములెన్నో గలవు. గాన మీరుకూడ జాగ్రత్తగా పశుసేవ చేసి కాపాడుదురుగాక.

మదుంవారమడి అయినా కాపలెను, మాటకారి మొగుడు అయినా కాపలెను.

పెద్దరోగములగల పశువులకు నూకలజావ పెట్టిన ఆహారరోగము శీతలములోనికి వచ్చునని భీయపడుదురు. గాని పదేపదే విరేచనములగుట శరీరముంతా కుష్కించి పోవుట మొదలు ఆహారముకొరకు ఎదురు చూచునప్పుడు సేరుజావలో రెండు లేక మూడు డ్రాముల సారాయి కలిపి అప్పుడప్పుడు యిచ్చుటమంచిది. ఆహారవిషయములో మొదటి దశ రెండవదశ సగములో అరమేత మేయునుగాన ఆహారము పెట్టనవసరములేదు. నూకలజావలోగాని బొన్నజావలోగాని తేలికగా జీర్ణమగు గుణములకలదు. ఈ జావ పెట్టుటవలన పశువు నిస్త్రాణజెందదు. లోపల దండిగానుండును. అతిఎక్కువగాను పెట్టరాదు. నిలువయున్నజావను త్రాగించరాదు. ఈ వ్యాధిగల పశువులకు ద్రవ పదార్థములుతప్ప గట్టిగానుండు పదార్థములను పెట్టరాదు. నీటివిషయములో వ్యాధి సోకినది లగాయతు నెమ్మది యగువరకు తుమ్మచెక్కగాని, రావిచెక్కగాని, వేసి సలసల కాగిన తేలికకషాయమును చల్లార్చిపెట్టుటమంచిది. ఈ కషాయమును పెట్టుటవలన నీరు ఆరగా త్రాగును. పేగులు నోరు గారపట్టును. పారుడుకూడ గట్టిపడును. ఈ అనుభవము మీద ఈ కషాయమే బాగుగా పనిచేయుదున్నదని తెలుపుదున్నాను. ఇంకను వేడిజేసి చల్లార్చిన నీటిలో బొద్దిగా పసుపువేసి పెట్టవచ్చును. వ్యాధి తీరిన తరువాత కూడ జావ, పగరు కషాయములు తేలికగా తయారు చేసి పెట్టవలెను. రోగమునుండి తేలిన పశువులను పక్షము దినములవరకు మందలో కలుపరాదు.

ఈ వ్యాధిని ఆపుటకు మార్గములు

గ్రామములో ఈ రోగము రాగానే జాడ్యము తగిలిన వాటిని తక్షణమే మరొక చోట కట్టవలెను. కొంతమంది రైతులు దేవుడుంచే ఎచ్చట కట్టివేసినా ఫరవాలేదని తీగెలు తీయుచు పశువులమీద శ్రేమలేక మాట్లాడుదురు. మనిషికి కలరారాగానే అమ్మో నాయనోయని గుండెలు బాదుకొనుచుందురు. అంత తాపత్రయమే లేనిది పశువులకుకూడ యుండునని పాపము వీరికి తెలియదు. చూడండి మంచిపశువును జబ్బు పశువుతోనుంచండి, అది యెంతబాధపడునో జాగ్రత్తగా చూచిన తెలియును. కొట్టి తప్పక జబ్బుపశువులను విడదీయవలెను. జబ్బుపశువులున్న సలమునకు సంబంధించిన కొట్టుగోడలు, వేలిబంటి లొట్టెలు శుభ్రముగానుంచవలెను. రోగపశువులకు చికిత్స చేయువారుగాని, ఆంటుసోకియుండు సలములలో తిరుగు మక్కలు కొవులనుగాని మంచి పశువులున్నచోటుకు రానీయరాదు. చచ్చిన పశువులనుమాత్రము పాయించక పది పండ్రెండడగుల లోతున పాతి పూడ్చుటమంచిది.

ఆంగ్లేయ చికిత్సలు

కొంతమంది రైతులు మనవాటుచికిత్సలు చాలాయుండగా ఈ ఇంగ్లీషుమందులు మనకెందుకయ్యా ! అని ప్రశ్నించేవారున్నారు. ఇప్పటి కాలపరిస్థితులనుబట్టి అన్ని రకముల వైద్యసేవను గ్రహించి ఏది యుపయోగకరముగానుండునో దానినే స్వీకరించ

తుని నా ముఖ్యసలహా. నేను ఎంతోమంది గవర్నమెంటు పశువైద్య డాక్టర్లను, కారి పై ఆఫీసర్లను పరిశోధన ప్రొఫెసర్సును స్వయముగా చూచితిని. వారి వైద్యము కూడ మా చికిత్సాలయమునందు ఆచరణలోపెట్టి చేయుచున్నాను. ఈ వైద్యమువలన ఎంతవర కుపయోగము రైతులకు పశువులకు యున్నదో ఈ గ్రంథములో తెలుపు చున్నాను. గవర్నమెంటు పశువైద్యులు గ్రామములోనికి వచ్చి యిచ్చు సలహాలనుకూడ గ్రహించండి. ఏదిమీకు ఉపయోగముగానున్న దానినే మీరు సందేహములేకుండా వారిని అడుగుట మంచిది.

ఈ వ్యాధిసోకిన వెంటనే క్రిసాల్ 1 తులము తీసికొని సేరు నూకలజావలో పెట్ట వలెను. లేక పొటాషియం పర్మాంగనేట్ అను పొడి నీటిలో చిక్కగా కలిపి రెండు మూడు దినములు వరుసగా యిచ్చిన లోపలక్రిమి నశించి వ్యాధితగ్గును.

లేక కార్బాలిక్ ఆసిడ్‌ను 60 చుక్కలు తీసికొని సేరు నూకలజావలో కలిపి పెట్టవలెను. ఈ రీతిగా మరికొన్ని చికిత్సలుగలవు.

పారుడెమ్మవగానున్నయెడల క్యాంఫర్ డైన్‌నుగాని, క్లోరెడైన్‌గాని ఆరవ్‌న్స పరకు నీటిలో కలిపి రెండుమూడు పర్యాయములీయవలెను.

లేక కాచు 2 డ్రామలు, ఛామప్రిపేటా 2½ తు, సినమన్ 2 డ్రాములు, జింజర్ 2 డ్రాములు సేరు గంజిలో కలిపి ఒకటి రెండు పర్యాయములీయవలెను.

లేక గాల్సుపొడర్ 3 డ్రాములు, ఓపియం 2 డ్రాములు, ఆసిడ్ 2 ఔన్సులు గంజిసేరు కలిపి ఈయవలెను.

నోటిపుండ్లకు:— పొటాష్‌క్లోరేట్ ½ ఔన్సు లేసిగాని, బెల్లముగాని తగినంత నోటికి రాయవలెను. లేక పొటాషియం పర్మాంగనేట్ లోషనుగాని ఆలంలోషన్‌గాని అప్పుడప్పుడు నోటిని కడుగుచుండవలెను.

పెద్దరోగమునకు టీకాలు

గవర్నమెంటువారిచే ఈ వ్యాధికి కనిపెట్టబడిన టీకాలను ఈ వ్యాధి మంచి పశువులకు రాయుండి టీకాలు వేయించుట మంచిదని నా ముఖ్యసలహా. కాని అన్ని ప్రాంతములందును ఒకేపర్యాయము ఈ వ్యాధి వచ్చినపుడు మందు తాత్కాలికముగా దొరకక ఏ నెలలో వచ్చుటవలన రైతులకు పశువులకు కష్టముగానున్నది. గాన గవర్నమెంటువారు అన్ని ప్రాంతములకు అందుబాటులో నుండునట్లు ఆయుర్వేద పశువైద్య డాక్టర్లకుకూడ ఛాన్సయిప్పించి ఈ రోగనివారణకు పూనుకొందురుగాక.

బావిక్రిందదున్ని బ్రతికినవాడు, చేడిక్రిందదున్ని చెడినవాడు లేడు.

దొమ్మరోగము (Anthrax)



సీ॥ పసరంబు గజగజ వణకి పోవుచునుండు
కన్నీరుగార్చుచు కానుపించు
నల్లకప్పునుగప్పి యుల్లాసము దొలంగి
చెవులకు నిసుమంత చేవదప్పు
ముక్కు-రంధ్రములలో నక్కిన చెమ్మంత
మంట తగిలినట్లు మాయమాను
కష్టము బైటకుతన్న కడుపుబ్బరమునొంది
నాల్క-జాఱివిడచి నగిలిపారు

కంఠమందువాపు కడువేగమొందంగ
నాసనంబునుండి యమితగతిని
నెత్తురెల్లవిడచి నుత్తలపడిచాన
దొమ్మరోగమండ్రు దొడ్డవారు ॥

స్వభావము - వ్యాపకము

రైతులలో చాలామంది ఈ వ్యాధివిషయమై సరిగా తెలిసికొనజాలరు. దొమ్మరోగమునుగూర్చి ఆనేకమంది ఆనేకరీతులుగా పేర్లుపెట్టి పశువులను వివిధ చికిత్సలు చేయుదురు. పశువులకు సంభవించు రోగములన్నిటిలో దొమ్మ మిగుల వినాశకరమైనది. ఇది ఒక జంతువునుండి మరొక జంతువునకుసోక రోగమైయున్నది. ఎంతో అనుభవ

ఇనుక నేలదున్ని బాగుపడినవాడు బంక నేలదున్ని చెడినవాడు లేడు.

ముస్నగాని ఈ వ్యాధిని కనిపెట్టజాలడు. పెద్దరోగము తగిలిన పశువువలె ఎక్కువ కాలముండక గంటలప్రకారము చచిపోవును. అందుచేత రైతులు ఆతురతపడుచుందురు. పెద్దరోగమంత తీవ్రముగా ఆన్నిపశువులకు సోకదు. ఈ వ్యాధిని కలిగించు సూక్ష్మ జీవులు పుట్టితోకలిసి పదిసంవత్సరములవరకు జీవించియుండును. ఈ సూక్ష్మజీవుల గ్రుడ్లను సీలుచేసిన గొట్టములోపెట్టి కాపాడగా 22 సంవత్సరములవరకు బ్రతికినవని లూయీఫాస్టర్ దొరగారు తెలిపిరి. పల్లపుచేలలోనుండు గడ్డివేళ్లను ఈ సూక్ష్మజీవు లంటుకొనియుండి పశువు మేయునపుడు ఆగడ్డితోగూడ శరీరములోనికి ప్రవేశించిన తరువాత ఈ వ్యాధిసోకును. ఎట్టలు విశేషముగానుండు చేలలో ఈ వ్యాధి ఎక్కువగా నుండును. ఈ జాడ్యపు విషాంశములు మనుష్యులకుండు గాయములనుండ ప్రవేశించిన రాచపుండ్లు, చెమర్వణములు కలిగించును. ఈ వ్యాధిగల పశువును చికిత్సించు వైద్యుడు చాలా పరిశుభ్రముగానుండి జాగ్రత్తగా చికిత్సచేయవలెను.

చచ్చిన జంతువులను కాల్చక, పాతిపెట్టకపోవుటచేతను, ప్రవహించు కాలువల లోను, నదులలోను కళేబరములకు పారవేయుటచేతను, ఈవ్యాధిచే బాధపడు పశువు దగ్గరనున్న మలమూత్రాదులు మున్నగునవి భాగుచేయక ఆచ్చటనే యుంచుటచేతను, ఈ రోగపశువు నెత్తురుమోదను, తడితర స్థానములందును ఈగలువ్రాలి అవి మంచి పశువుల పుండ్లమీదను గాయములమీదను వ్రాలుటచేతను ఈవ్యాధి ఎక్కువగును. చూడి పశువులకు ఈవ్యాధి తగిలినను, లోపలిపిండమునకు మాత్రము తగలదనియు, ఆచ్చట విషజీవులను చంపు పదార్థమొకటిగలదని పశుశాస్త్రజ్ఞులు తెలిపియుండిరి. ఈవ్యాధి పశువులకు, గుఱ్ఱములకు, గాడిదలకు, మేకలకు, పందులకు సోకును. దొమ్మరోగముచే చనిపోయిన పశువు చర్మములద్వారా, కంబళ్లద్వారా, ఎరువులద్వారా ఈవ్యాధి రావచ్చును. ఐరోపా, ఇండియా, సౌత్‌ఆఫ్రికా, ఆరంటయినా దేశములలో ఈవ్యాధి తగిలి చాలా పశువులు మరణించినవి. ఈవ్యాధి తగిలిన పశువులలో నూటికి 90 వరకు చనిపోవును. 1845 లో ఆయివెర్టుదొర ఈవ్యాధిని కనుగొనెను. ఈ సూక్ష్మజీవి 1.5 నుంచి 4.0 పొడవు, 1.0 నుంచి 1.5 వెడల్పుగలిగి గోలును ఆకారముగా నుండును.

లక్షణములు

పశువు ఆరోగ్యముగ నుండినట్లేయుండి ఆకస్మాత్తుగా చనిపోవుటయు గలదు. ఆట్లుగాక లక్షణములు కనపడినయెడల జంతువునకు తీవ్రమైన జ్వరము (106, 107 డిగ్రీల వేడిమి) యుండును. పశువు గజగజవణకును. కన్నునుండి నీరు గారుచు దీన ముగా చూచుచుండును. కన్ను ముక్కు నోరు మున్నగువానిలోపలి చర్మపు పొరలు ఎక్కువగా కందియుండును. నాడి తీవ్రముగా కొట్టుకొనుచుండును. కన్నులు, ముక్కు, కొమ్ములు, పాదములు చల్లగానుండును. వళ్లకప్పువేయును. కాళ్లు గునులుపట్టి నిలువ లేక తూలుచుండును. చెవులను వ్రేలాడవేయును. ముక్కులయందు చెమటయుండదు.

చేనుచేసి చెడలేదు; చెడ్డచేసి బ్రతుకలేదు.

ఆయాసమెక్కువగానుండును. నోటివుండి నీరు కొద్దికొద్దిగా పడుచుండును. లోప లీకషము చెటకు తన్నుచుండుట చేత కాలుకను జారవిడచును. కడుపుబ్బును, నెత్తురు విరేచనములు కొద్దికొద్దిగా నగును. క్రమేపి తూలుచు కండ్లలో నిస్సత్తువ యేర్పడి క్రింద బడి మరణించును. ఈ వ్యాధి 24 గంటలనుంచి 48 గంటల వరకు యుండవచ్చును. లేక ఈ లోపుగనే చచ్చుటయుగలదు.



ఈరీతిగా మూతిమీద మూడుగీతలు, ముచ్చినగుంటలో ఒకమక్క, తోకమట్టక్రింద ఒకగీత పెట్టవలెను.

ఆయుర్వేద చికిత్స

ఆరంభములోనే ఈ వ్యాధిని కనుగొనిన మూడు డ్రామముల సారాయిని పెట్టవలెను. లేక నేరుటిలో రెండుగుప్పెళ్ళు ఎండుమిరపకాయలువేసి సలసల కాగనిచ్చి పిసికి, వడపోసి కాఫీ త్రాగునంత వేడితో నున్నపుడు త్రాగించవలెను.

లేక ముద్దకర్పూరం అరతులం, మంచిబెల్లం 10 తులములు, కొట్టుపసుపు 1 తులము మెత్తగానూరి ముద్దచేసి ములగచెక్కరసముతో పరుచుచేసి పెట్టును.

లేక సొంటి 3 తులములు, పిప్పళ్ళు మిరియములు 6 తులములు, కరక్కాయలు 3 తులములు, ఉసరికపప్పు 2 తులములు, కొట్టుపసుపు 3 తులములు, కలిపి మెత్తగా నూరి నేరు చింతపండు పులుసుతోగాని, నేయన్నరబియ్యపు కలితోగాని ఒక్కమోతాదే ఈయవలెను. లేక వెల్లుల్లిపాయలు 10 తులములు, పసుపు 3 తు, ఉప్పు 10 తు, తెల్ల తుమ్మచెక్క రసము నేరు, మేకమూత్రము ఆర్ధసేరు కలిపి, కాచి పెట్టవలెను. ఈ రీతిగా 6 గంటల కొక పర్యాయము చేయవలెను.

తుడిదున్ని మహారాజైనవాడు చేనుదున్ని చెడినవాడు లేడు.

లేక సొంటి, పిప్పళ్ళు, మిరియాలు ఒక్కొక్కటి 4 తులములున్న, దీనిసెనాకు పసరు సేరు, మేక పంచితము ఆర్ధసేరు, కలిపి రెండుగొట్టనుల వంతున మూడుసార్లు ఈయవలెను.

లేక నల్లఉలవలను వేయించి నరమాత్రముతో పెట్టిన తగ్గును.

పథ్యము:— వ్యాధితగ్గువరకు నీరు ఆహారముపెట్టరాదు. వ్యాధితగ్గిన నాలుగు దినముల వరకు కాచిననీరు, కొర్రజావ, వగైరా పెట్టవచ్చును.

మిడిదొమ్మ

దీనినే గుండెదొమ్మ, తరుగుడుదొమ్మయని చెప్పుదురు.

స్వభావము - వ్యాపకము

గ్రామములలో పశువైద్యము చేయువారు ఈ దొమ్మలను వివిధ రకములుగా పేర్లు పెట్టి చికిత్సచేయుదురు. ఇప్పటి కాలపరిస్థితులనుబట్టి సాధారణముగావచ్చు దొమ్మలనే ఈ చింతామణిలో ప్రకటించితిని. ప్రతిలక్షణమునకు వివిధదొమ్మలపేర్లు పెట్టుట పొరపాటు. మన ఆయుర్వేద పశువైద్యములో దశరథ మహారాజుకాలములో "పశుపాల కాప్య" యను ఘన పశువైద్యుడొకడు గలడు. ఆతని వైద్యములోకూడ దొమ్మలనుగూర్చి కొద్దిగా వర్ణించెను. ఈ చింతామణిలో తెలిపిన రోగలక్షణములలో నున్నవేగాక పశువులయొక్క తత్వములనుబట్టి, ఆయా కాలపరిస్థితులనుబట్టి ఇంకను కొద్దిగా మార్పులు కలుగవచ్చునుగాన వైద్యుడు పశువులయొక్క తత్వమునుబట్టి రోగనిదానము గ్రహించి చికిత్సచేయుట మంచిదిగాని ఈ చింతామణిలో లక్షణాలన్ని లేవేయని అనుమానించరాదు.

జీర్ణకోశము తగినంత పనిచేయకపోవుటచేతను, రక్తహీనతవలనను, అజీర్తివలనను, ఎక్కువగా ఎండలో పనిచేయుచుండుటవలనను, గుండె ఆదురుటవలనను ఈవ్యాధి వచ్చును. లేదా ఒకటి రెండు దినములకు తరువాత తీక్షణముగు గుణములుపుట్టి మృతి నొందును. చక్కగా కండబట్టి బలిసియుండు గిత్తలకు, కోడెమూడలకు తరచుగా ఈ వ్యాధిసోకును. ఈవ్యాధి తగిలిన పశువు బ్రతుకుట చాలాకష్టము. అందువలనే మిడి దొమ్మయని పేరువచ్చినది.

లక్షణములు

ఆరంభములో మందమతిగానుండుచు ఆరమేత మేయుచుండును. ముఖ్యముగా నెల్లకప్పువేయును. జ్వరముకూడ తీవ్రముగానుండును. గుండె చెడిపోవును. ముక్కురంధ్రముల పైభాగమున వాపుపుట్టి క్రమముగా పెద్దదగును. మొదటిలోనికి నెత్తురు విశేషించి పోవుచుండును. వాపు పెద్దదయినతొలది ఊపిరివీల్చుట కష్టముగానుండును.

తలకట్టు ఆంటూవుండే ఎలాటి కొప్పైనా పెట్టవచ్చును.

చొంగ ముక్కులనుండి నోటినుండి ఎక్కువగా పడుచుండును. ఒక విధమగు గురక పుట్టును. కండ్లువాచును. పశువు దీనముగాచూచుచు కన్నీరు కార్చుచుండును. చనిపోవు ముందు వెట్టిచూపు చూచును. నడుముమీద నొక్కిన క్రుంగును. కొన్ని రక్తమూత్రము పోయును. మరికొన్ని పారుకొనును. వాపుగురక ఎక్కువై మరణించును.

చచ్చిపోయినతరువాత లక్షణములు

నోరు దుర్వాసనగానుండును. నాలుక లావుపారును. వాపు బురబుగలాడు చుండును. కండ్లనుండి నీరుగారుచుండును. మూతిమీద వాపుకోసి చూడగా పసుపురంగు గల ద్రవము కనపడును. ఈ ద్రవము విషపుకురుగులతో కూడుకొని యుండును. గుండె ఎరుపుగా కందియుండును. పేగులను చీల్చిచూడగా నీలరంగుగా నుండును.

చికిత్స

ఆంగ్లేయవైద్యులు దొమ్మరోగమునంది ఒక్కటియేతప్ప తదితర దొమ్మలులేవని వారి యభిప్రాయము. మన ఆయుర్వేద సిద్ధాంతరీతిగా వివిధరకములుగలవని మన గ్రంథ కర్తలు తెలుపుచున్నారు. చాలమంది వైద్యులు రక్తసంబంధమగు వ్యాధులన్నిటిని దొమ్మని చెప్పుదురు. ఏయే దొమ్మ ఏయే లక్షణములతో నుండునో రోగనిదానము గ్రహించి చికిత్సలు చేయుదురుగాక. ఏరోగవ్యాధి తగ్గగనే ఆన్ని దొమ్మలను తగ్గించ గలనని డాంబిక వైద్యములు చేయువారచ్చటచ్చట నున్నారు. ఇట్టివారిమీద తగు చర్య తీసికొనెదరుగాక.

ఈ మిడిదొమ్మకు ముఖ్యముగుర్తు మూతిమీద వాపే యైయున్నది. తరువాత ఈ వ్యాధి ముసలి పశువునకు వచ్చినదా? లేక యుక్తవయస్సులో నున్నదానికి వచ్చినదా? ఏలక్షణములెట్లున్నవి? ఎంతకాలములో మరణించును? ఏ యే మందులు ఏలక్షణములకు వాడవలెను? ఏమైనా ఆవాపుమీదగాని తెదితర ఆవయవముల మీద గాని కాల్చవలెనా? కాల్చేపనిముట్లు? ఎంతకాలముపట్టును? ఈ వ్యాధి ఎంతకాల ముండును? దగ్గరలో ఈవ్యాధికి సంబంధించిన మందులేమియున్నవి. మున్నగు విష యములన్నియు పరీక్షించి చికిత్స చేయవలెను. పశువ్యాధి ముదిరిపోయి చివరలక్షణము లున్నపుడు కాల్చవద్దు. ఏ చికిత్సయు చేయకుండుటమంచిది. ఈ వ్యాధిలో వాతలు వేయుట ఆవసరమని తోచిన, దొమ్మవ్యాధుల పాటోలో చూపించిన రీతిగా కీలెరిగి వాతలు పెట్టుటమంచిది.

వాపుపుట్టకపూర్వమే నాలుగ్రాముల సారాయిలో 1 తులము ముద్దకర్పూ రము, 2½ తులముల పిప్పళ్ళ చూర్ణము కలిపి ఒక్క మోతాదే యీయవలెను.

లేక వెల్లుల్లిపాయలు 10 తులములు, పసుపు 3 తు, ఉప్పు చేరెడు, కరిభూపము 2 తు, ములగచెక్క రసము అర్ధశేరు మేకపంచితము నీరు కలిపి ఒక్కపర్యాయమే త్రాగించవలెను.

సహి తస్మాత్ ఫలంతిస్య సుకృష్టా దూష రాదివ.

లేక నేరు ఆవుపాలలోగాని, నేరు గోమూత్రములోగాని 4 తులముల వసపొడి కలిపి కాచి కాఫీత్రాగునంత వేడితో నున్నపుడు త్రాగించవలెను. గుటకవేయ నపుడు లాభములేదని గ్రహించవలెను.

లేక సొంటి 2 తు, మిరియాలు 1 తు, పిప్పళ్ళు 1 తు, ఆవాలు 1 తు, వెల్లుల్లి రసము 3 తు, ములగచెక్కరసం పావుసేరు, పసుపు 2 తు, ఎండుమిర్చిపొడి 2 తు, తీసికొని మొత్తగానూరి సేరున్నర గోరువెచ్చని నీటిలో కలిపి ఒక్కమోతాదే ఈయ వలెను.

లేక మూడు గుప్పెళ్లు ఎండుమిరెప కాయలు, గుప్పెడు వరంజీవాము లేక వాము, తులముసొంటి మొత్తగానూరి రెండుసేర్ల నీటిలోకలిపి కాచి గోరువెచ్చగా నున్నపుడు త్రాగించవలెను.

నరా:— ఒక్కొక్కవ్యాధికి ఇన్ని చికిత్స లెందులకొయని అనుమానపడు వారున్నారు. పల్లెగ్రామములో ఆన్నిగడకముల వస్తువులు అందుబాటులో నుండుటకష్టము. అందుచేత మీకు ఏవస్తువు దొరకనో దానినే తెచ్చి చికిత్స చేయుచుకొనగలరు. ఈ వ్యాధి తగ్గిన తిరువాత రెండులేక వారుగుడినములపరకు కాచినపీరు, కొర్రగంజి పెట్టినతరువాత ఆహారపమునిమ్మ ఆహారములు వాడవలెను. మూతినిమ్మ వాపునకు మాత్రము నూరే కారము2 తు, ఆముదము 10 తు, కర్పూరం 1 తు, పుగాకుపొడి 1 తు. నూరి పట్టువేయ వచ్చును.

నెరడు దొమ్మ

ఈ వ్యాధి పాటుపడు పశువులకు తరచుగా వచ్చుచుండును. పశువు దేహములో నెరడుగుండె గలదని శరీరశాస్త్రములో తెలుపబడెను. పశువునకు మత్తు పదార్థములను పెట్టుటచేతను, ఎండయనక వానయనక పశువును విశ్రాములేక పనిచేయించుటచేతను, ప్రతిదినము చలిగాలిలో, వర్షములో కట్టుటచేతను, మలపదార్థములు పేగులలో చిక్కుకొనుట చేతను, పశువు ఎల్లప్పుడు దీర్ఘశ్వాసను తీసికొనుటచేతను, చాలాకాలమునుంచి నిలువయున్న గడ్డి, దాణాదినుసులు తినుటచేతను ఈ వ్యాధి వచ్చును. ఈ వ్యాధి 24 గంటలనుంచి 7, 10, 30 దినములవరకుండును.

లక్షణములు

పశువు శరీరము ఒక విధమగు మొరుపురంగుగానుండును. అప్పుడప్పుడు నల్లకప్పు వేయును. నెరడుగుండెలో చెమ్మనీరుజేరి వాపుగానుండును. వ్యాధి ముదిరినకొలది ఆరమేతమేయును. నీరు తృప్తికరముగా త్రాగదు. దగ్గుకూడయుండును. నెరడు వాపు పోచ్చినకొలది పశువు శుష్కించును. బరిఎముకలుబ్బును. ఎదరములు సరిగా కొట్టుకొనవు. కడుపులో ఒకవిధమగు నొప్పియుండి అప్పుడప్పుడు మూల్గుచుండును. ఇంకను

పల్లం దున్నినవాడు పల్ల కొక్కినవాడు వొకటే.

అప్పుడప్పుడు వెన్ను విరుచుకుండును. నోటివెంట చొంగపడుచుండును. క్రమముగా పశువు రొమ్మున కడ్డముగా తల వాపు విస్తరించి ఊపిరాడక చనిపోవును.

చికిత్స

ఈ వ్యాధిగల పశువును అనుభవముగల వైద్యునకు చూపించవలెను. ఈ వ్యాధికి ఆరంభమునుంచి చికిత్స చేయవలెను. జీర్ణము కలుగజేయు ఆహారమును పెట్టవలెను. చురుకుదనము, రక్తవృద్ధియగు మందులను పెట్టవలెను. చలిలోను, ఎండిలోను పశువును యుంచరాదు. బరిఎముకల సందునను, ఎదరాలలోను కట్టితోగాని చురుతతోగాని కొట్టుటమంచిది. వ్యాధి ప్రారంభమునుంచి మోదుగపువ్వు 2 తు, ఉప్పు 3 తు, బొన్న కడుగు సేరు కలిపి మెత్తగారుబ్బి దినమున కొక మోతాదువంతున పక్షము దినములు పెట్టవలెను. లేక దిరిసెనచెక్కరసము సేరు, వేలవేముపొడి 3 తు, తురకవేపాకు గంప్పెడు, బ్రహ్మదండివేళ్లు గుప్పెడు కలిపి మెత్తగా త్రొక్కి మూడు దినములకొక మోతాదు ఇచ్చుచుండవలెను.

లేక వెదురాకు 2 గుప్పెళ్లు, వేలవేము 2 తు, సొంటి 2 తు, పిప్పలిమోడి 2 తు దిరిసెనవ్రేళ్ల పొడి 2 తు, పిప్పళ్లు 2 తు, మిరియాలు 2 తు, వాయింటచెట్టు సమూలం తెచ్చి శుభ్రపరచి పొడిచేసి కలిపి ఒకకుండలోవేసి 6 సేర్లు వీరుకలిపి సలసల కాచి వడపోసి పూటకు మూడుగుట్టముల వంతున వారము దినములు పెట్టవలెను.

లేక దిరిసన చెక్కరసము సేరు, ఆవుపాలు పావుసేరు, మోదుగపువ్వు 2 తులములు కలిపి దినమున కొక మోతాదువంతున వారము దినములు త్రాగించవలెను.

లేక నల్లఉప్పివేరుపొట్టు, నున్నము, ఉడకబెట్టి నిమ్మకాయంతచేసి నాలుగు దినములు పెట్టవలెను. ఇంకను వివిధరకముల చికిత్సలు గలవుగాని అనుభవములోనున్న వైవాటినే వాడుడు. విరుగుచి దాహముగా నీయవలెను. తెలికపిండిని పెట్టవచ్చును. వాతముచేయు దాణాలను పెట్టరాదు.

నీటిదొమ్మ

ఈవ్యాధికూడ ప్రమాదము కలిగించును. చలిగాలి ఎక్కువగా సోకుటవలనను, రక్తములో జలభాగమెక్కువగా నుండుటవలనను, ప్రత్యేకముగా రక్తములోనే ఈ విషసంబంధమైన పురుగులుండుటవలనను, చాలినంత సూర్యరశ్మి లేకపోవుటవలనను, పశువుకు ఎక్కువగా పనిచేయించుటవలనను, ఎల్లపుడు పశువును బాధించుటచే కలుగు మనో విచారమువలనను ఈ వ్యాధికలుగును.

లక్షణములు

ఆరంభములో పశువుశరీరము సమశీతోష్ణముగానుండును. మలబద్ధకమేర్పడును. శరీరకాంతిగ్గి పశువు నల్లకప్ప వేయును. మూత్రపురంగు తెలుపుగా నుండును. వేడి

తరీ అంటే ఏరీ అంటారు ఎరీ గాతుపు వుర్.

తగ్గుచుండును. ఊచ్ఛ్వాసనిశ్వాసములయందు ఆయాసమేర్పడును. అన్నిలక్షణములకంటె ముఖ్యముగా ఈవ్యాధి ప్రారంభించినది లగాయతు నోటినుండి చొంగ ఎక్కువగా పడుచుండును. రక్తమంతయు పాడయి నీటిరూపముగా వెడలుటవలన నీటి దొమ్మయను పేరువచ్చినది. ఈ సమయమునందు చెవులు వ్రేలాడవేయును. కనుగ్రుడ్లు బయటపడివచ్చును. ముఖికాంతి తగ్గును. స్మారకముతప్పి వెంటనే చనిపోవును.

చికిత్స

ఈవ్యాధి ప్రారంభమైనవెంటనో మూడు లేక నాలుగు డ్రాములసారాయితో ఆర్ధసేరు దుష్టపాపు పసరుకలిపి త్రాగించుము.

లేక వెల్లుల్లి 8 తులములు, పరంజీవాము 5 తు, కొట్టుపసుపు 2½ తు, పస 1 తు కలిపి సేరు కొరపుసీటిలో కలిపి త్రాగించుము.

లేక చేదుజీలకట్టి 4 తు, వేపాకు గుప్పెడు, మిరియాలు 4 తు, పప్పింటాకు 4 తులములు, పసుపు 2 తు కలిపి ఉండచేసి మూలగచెక్క రసములో తడిపిపెట్టుము.

లేక ఇంగువ 4 తులములు తీసికొని ఆర్ధసేరు నీటిలో నానవేసి దానిలో మేక పాలనుగాని, ఆవుపాలనుగాని కలిపి కాచికాఫీత్రాగునంత వేడిమితోనున్నపుడు త్రాగించుము.

లేక ఉప్పు చేరెడు, వాకిండుపసరు సేరు, మిరియాలు 2 తు, కలిపి త్రాగించుము. లేక తమలపాకులు రెండుపండ్లు, ఇంగువ 3 తు, ముద్దకర్పూరము పావుతులము, కాటి వెల్లం 8 తులములు మెత్తగాదంచి ఉండచేసి పెట్టవలెను.

లేక వాము 10 తు, కరిసూపు 3 తు, ఆముదపువేళ్ళరసం ఆర్ధసేరు, కొరపు పాలు సేరు కలిపి త్రాగించుము.

ఇంకను వైద్యునికొక్క అనుభవమునొంద వస్తుగుణములు తెలిసికొని రోగలక్షణములను బట్టి మార్చుకొనవచ్చును. వ్యాధి తగ్గినతరువాత కొంచెము పెట్టవలెను.

చలిదొమ్మ

ఈ వ్యాధి తొలకరి వర్షములు కురిసిన తరువాత పట్టినేలల యందును, బురద నేలయందు ప్రబలును. దోమలు మిక్కుటముగా కరచుట చేతను, మరికొన్ని పురుగులు వాసనకొట్టు చేతను, కుడితి త్రాగుట చేతను, విషసంబంధమగు గాలిపీల్చుట చేతను, ఏకారణము చేతనైన జీవసత్వము తగ్గుట చేతను వ్యాధికావచ్చును.

లక్షణములు

పశువుకు ఆరంభములో 104, 107 డిగ్రీలజ్వరముండును. చలిచే వణుకుచుండును. నల్లకప్పువేయును. వెన్ను కాళ్లు అస్వస్థత నొందును. నాలుక తెలుపుగా

నుండును. ఎదరము లు త్వరితముగా కొట్టుకొనును. చలివలన పండ్లు కొరుకుచుండును. మూత్రము బిగబట్టి పోయును. కడుపుబ్బగముగా నుండును. వ్యాధిముదిరిన కొలది నోటివెంట చొంగపడుచుండును. నాలుక జారవిడచును. కఫము పెరుగును. పలుచగా పారును. క్రమేపి పశువు శుష్కించి చనిపోవును.

చికిత్స

మూడుద్రామముల సారాయిలో ఆర్ద్రశేరు దుష్టుపాపు పసరు త్రాగించుము.

లేక శొంటి, పిప్పళ్ళు, మిరియాలు సమాన భాగములు తీసికొని నీరు కారపు పాలలోకలిపి త్రాగించుము.

లేక గోమూత్రము ఆర్ద్రశేరు, నరమూత్రము ఆర్ద్రశేరు కలిపి త్రాగించుము.

లేక ఇంగువ 3 తులములు, ఆవాలు 2 తు, వెల్లుల్లి 4 తు, పసుపు 2 తు, దుష్టు పాపు గుప్పెడు, తాటిబెల్లం 8 తు, కలిపి ఉండచేసి పెట్టుము.

లేక తురాసాని వాము గుప్పెడు, నల్లకుప్ప 3 తులములు, వెల్లుల్లి 8 తు, నేల వేము 3 తు, త్రిఫలములు 6 తు, ఎండుమిర్చి గుప్పెడు కలిపిత్రొక్కి 2 సేర్ల నీటిలో వేసి కాచి వడపోసి గోరువెచ్చనివి త్రాగించుము.

లేక కరక్కాయలు, ఉసరికపప్పు, సొంటి, పిప్పళ్లు, మిరియాలు ఒక్కొక్కటి 4 తులముల వంతున పొడిచేసి గేదె పేడ రసములో కలిపి కాచి వడపోసి త్రాగించుము.

ఈ రీతిగా అనుభవమునొంద ద్రవ్యజ్ఞానమును గ్రహించి దగిన అనుపానములతో ఈ రుపచ్చును.

నాలిదొమ్మ

ఈ వ్యాధికూడ ప్రమాదకరమైనది. పశువు బాగుగా నున్నప్పుడు చివర దశలో దుర్గుణములుపుట్టి ప్రమాదము కలిగించును. పశువు నాలిగానుండుటవలన నే నాలిదొమ్మయని పేరువచ్చినది. ఇది పది, పదునైదు రోజులవరకు యుండును. పశువు నకు చలిగాలి తరచుగా తగులుట వలనను, విపరీతముగా తవుడు కృత్రిమ పదార్థములు మేపి పనిచేయించకపోవుట వలనను, మలబద్ధకముండుట వలనను ఈ వ్యాధి కలుగును.

లక్షణములు

ప్రారంభములో తీవ్రముగా జ్వరముండును. దగ్గు తక్కువగానుండును. మూత్రము పసుపురంగుగా పోయును. నల్లకప్పవేయును. నోరు వాసనగానుండును. నోటినుండి ముక్కులనుండి చీమిడివంటి పదార్థము పడుచుండును. పశువు మందమతిగా నుండి వ్యాధి ముదిరినకొలది తలనూపుచుండును. పొట్ట ప్రుబ్బరముగానుండును. క్రమేపి మేత నీరు తగ్గించును. కనుగుంటలు విడచును. వ్యాధి ముదిరినకొలది మలము దుర్వాస

కడా మడిదాని కటారి పోటుకంటే కొందటి నుడివాని ఏపపోటు మేలు.

నగానుండి రంగుమారును. పండ్లుకొరుకుచుండును. అపానవాయువులు విడుచుండును. కన్నులు ఎఱుపురంగుగానుండును. పశువు క్రమేపి శుష్కించి మరణించును.

చికిత్స

ఆరంభములోనే రోగనిదానమును గుర్తించి తాడికాయలు 3 తు, ఉసరికపప్పు 2 తు, ఖరక్కాయలు 1 తు, పిప్పళ్లు 2 తు, సొంటి 2 తు, మిరియాలు 1 తు. చింతపండు నిమ్మకాయంత మెత్తగనూరి రెండుసేర్ల గేదెపేడరసములో కలిపి కాచి వడపోసి త్రాగించుము.

లేక వెల్లుల్లి 10 తు, మునగచక్కరసం అర్ధసేరు, త్రికటుకములు 4 తు, ఆవాలు 4 తు, ఎండుమిర్చిపొడి 3 తు, మెత్తగానూరి సేరు కారపుపాలతో కలిపి త్రాగించుము.

లేక మోదుగపువ్వు 4 తు, జొన్నకలి సేరు కలిపి త్రాగించుము.

లేక ధనియాలు సోలెడు కురంజీవాము గుప్పెడు, జీలకర్ర 2 తు నేలచేము 3 తు. ఉప్పుచేరెడు కలిపినూరి సేరు జొన్నకలితో పెట్టుము.

లేక మూడు డ్రాముల సారాయిని త్రాగించుము.

ఇంకను అనుభవముమీద వస్తు గుణములుమార్చిపెట్టవలెను.

దొమ్మలకు ఆంగ్లేయ చికిత్స

దొమ్మలన్నిటికి కార్బాలిపు ఆసిడ్ $\frac{1}{4}$ తు, నూకలజావగాని, బియ్యపుగంజిగాని సేరు కలిపి ఒక్కమోతాదే త్రాగించుము.

లేక క్రియోసోట్ $\frac{1}{3}$ తు, నూకలజావ సేరు కలిపి త్రాగించుము.

లేక ఫినైల్ $\frac{1}{3}$ తు, పరిగంజి సేరు కలిపి త్రాగించుము.

ముఖ్యమగు సలహా

దొమ్మ రోగములపు అనుపానము విషయమై జాగ్రత్తగానుండవలెను. ఆకస్మిక దొమ్మలపు నీటిని పెట్టక లంకణములు చేయించుచు కొద్రజాపు పెట్టుచుండవలెను. తదితర దొమ్మలపు కాచినసేరు ఆర్ధగా పెట్టుచు క్రమేపి ఎప్కువ పెట్టుచుండవలెను. ఈ దొమ్మల విషయమై అనేకమంది అశిక్షితులుగా చికిత్సలు చేయుచుందురు. రోగనిదానము, వస్తు గుణములు గ్రహించి తన అనుభవముమీద వాడవర్చును. సహదేవ పశువైద్యములోని చికిత్సలుకూడ మంచివియేగాని దానిలోనున్న మూలికలపేర్లు మోతాదులు, రోగముల పేర్లు తెలియక చాలామంది బాధపడుచున్నారు. కాబట్టి మీకంతవరకు తెలియునో అంతవరకే చికిత్స చేయవలెను. గాని అయినదానికి కాని దానికి చికిత్సచేసి నోరులేని పశువులను చంపవద్దు.

గాలికుంటు (Foot and Mouth Disease)



దీనినే కాలుకుంటు, గాలిగాళ్లు, నోటిగాళ్లు, కాలినోటిగాళ్లు వివిధరకములుగా పిలుచుచుందురు.

ఆ॥ వె॥ కాలిగాళ్లొదవగ కడు బొబ్బలుండగా
కాకతగ్గి పశువు కప్పువడును
గిట్టలందు పుండ్లు గట్టివై పెరగుచు
పురుగులుండ మరియు ఖురములూడు

క॥ నోటికి గాళ్లగు పసికిని
నోటిని ముక్కునను నాలుకనుండును బబ్బాల్
చీటికి మాటికి నట్టల
బీటులు వారియు మరింత వెతగలిగించున్॥

గీ॥ తమిద సంకటిలో తిల్లతైలమునిచి
గొట్టములు మూడుపూటకు బెట్టుచున్న
పుండ్లకును నుల్లితైలమ్ము బూసిరేని
గాలికుంటులు మాను నిక్కముగ॥

క॥ నీరుల్లియు జొన్నన్నము
సారంబగు పెసరపప్పు శ్లాఘ్యతలిపనుపున్
కూరిమి పిసికి బెట్టిన
ఘోరంబగు గాలికుంట్లు గుదరగ జేయున్॥

స్వభావము-వ్యాపకము

ఇది తీవ్రమైన అంటువ్యాధి. ఈ రోగము దేశమునందంతట అప్పుడప్పుడు శీతోష్ణస్థితి గతులనుబట్టి వ్యాపించుచుండును. రైతులకు మంచిపనుల కాలములో ఈ వ్యాధి వచ్చినపుడు వారు పడు ఆతురత ఇంతయని చెప్పనలవికాదు. ఈ వ్యాధి పందులకు గొఱ్ఱెలకు మేకలకుకూడ వచ్చును. ఇది బహువేగముగా వ్యాపించెడిరోగము. 1764 వ సంవత్సరములో నార్వేలోను 1887 నుంచి 1897 వరకు యూరప్‌లోను, ఆచ్చటనుంచి రష్యాకు వ్యాపించెను. 1919 లో అన్ని ప్రాంతములందును వ్యాపించెను. మన హిందూదేశమునకంటె విదేశములలో ఈ వ్యాధి సోకిన పశువులనుగూర్చి తగిన చికిత్సల కొరకు ఆతురతపడుచుందురు. అచ్చట శీతోష్ణస్థితిగతుల ననుసరించి చాలా పశువులు మరణించును. ఈ మధ్య బెంగుళూరు కంటోన్మెంటుకు మిగుల ఖరీదుగల ఆవులను విదేశమునుంచి తెప్పించుచుండగా గాలికంటు తగిలి వెంటనే మరణించినవి. మన శీతోష్ణస్థితిగతులు సరిపడక అతి ఉష్ణము వలన మరణించినవని ఒక వెటరినరీ పత్రిక తెలిపినది. అందుచేతనే ఇంగ్లీషువారి పశువైద్యమునకు మనదేశములోని పశువైద్యము నకు వ్యత్యాసములు చాలాగలవని నాయభిప్రాయము. మన మూలికలంతపని ఇంగ్లీషు మందులు సరిగాచేయవు. కాకాలికచికిత్సకు మాత్రము పనిచేయును.

ఈ గాలికంటును కలిగించు సూక్ష్మజీవులు పశువు రక్తములోను బొబ్బలయందును ఉండును. ముఖ్యముగా ఒక జంతువు నుండి మరొక జంతువునకు సోకును. ఈజాడ్య సంబంధమగు విషము, మేత, నీరు, గాలిమూలమున దేహములో ప్రవేశించి వాలుగు దినములు దాగియుండి అయిదు లేక ఆరవనాడు బయట పడుకొను. ఒకసారి రోగము దగిలిన తరువాత రెండుదినములవరకు ఈ వ్యాధి రాజాలదు. ఒకవేళ వచ్చినను లేలికగా తగులును. ఈ వ్యాధి కొన్నిటికి నోటికిని, మరికొన్నిటికి పాదములకును రావచ్చును.

లేదా నోటికి ముందుసోకి పాదములకు తరువాత రావచ్చును. ఈ వ్యాధి పశువును చంపకపోయినను రైతుయొక్క పనికి ఆడ్డువచ్చును. కొండప్రదేశములలోనుండు పశువులకు ఎక్కువగా సోకును. ఇంకను పశువులకొట్టములు, రైలువాగెనులు, గాడి లొట్లు మున్నగునవికూడ ఈ వ్యాధి వ్యాపింపజేయుటకు ఆధారములైయున్నవి. గొఱ్ఱె పిల్లలకు, తుక్కలకు, పందులకు, దూడలకు కూడ తమతల్లుల పాలనుంచి వచ్చును. కోళ్ళకు, గుఱ్ఱములకు, దుప్పలకు, ఒంటెలకు సోకును. మేత నీరు గాలిమూలమునను, రోగపశువుపగర పనిచేయు పరిచారకుల మూలమునను, పాలుపితికెడు వారి మూలమునను, కుక్కలు, పిల్లులు, ఎలుకలు, పక్షులు ఈగలు మున్నగువాని మూలమునను, రోగపశువులను సంతలకు, కసాయికుకాణములకు తోలుకొని పచ్చుట మూలమునను ఈవ్యాధి వ్యాపించుచున్నది. ఈ వ్యాధిని కలిగించు సూక్ష్మజీవి 15 మైళ్ళ విస్తీర్ణమువరకు పోగలదని శాస్త్రజ్ఞులు తెలుపుచున్నారు.

లోకరిని చెరువునుండినా లోలిచూరి కొడుకుపుట్టినా లాభం.

లక్షణములు

పశువునకు ఆరంభములో 106, 107 డిగ్రీల జ్వరముండును. నల్లకప్పవేయును. మూతి చెమ్మలేకయుండును. నోటినుండి చిక్కని చొంగపడుచుండును. కాళ్ళు చెవులు వేడిగానుండును. ఆరమేత మేయును. కొద్ది మలబద్ధకముండును. పెదవులతో చప్పరించును. నోటిలోని చర్మము పార ఎఱుపుగా కందియుండును. నాలుకమీదను నోటిలోపలను, చేసలలోను, నాలుగ పొట్టలోను, దవుడలలోపలిభాగమందును గిట్టల సందునను, కండ్లలోను, కొమ్ములలోను, పాడిపశువు పొదుగుమీదను చిన్న చిన్న బొబ్బలు కనపడును. ఇవి కందిగింజలంత పరిమాణముగలవై చితికి గసికొనును. కాళ్ళడెక్కలమధ్య ఈపుండ్లు రెండుమూడు కలిసి ఆట్లకట్టుకొనును. వీటినిశుభ్రముచేయనిచో పురుగులుపడి దుర్వాసనవేసి డెక్కలూడిపోవును. ఈవ్యాధితగిలిన పశువును ఎండలో నుంచిన కసిమిరి తగులును. కొమ్ములను శుభ్రము చేయనిచో కొమ్ములూడిపోవును. పాడిపశువులకు ఈ పుండ్లు లేదుటవలన పాలు తగ్గును. కండ్లను నోటిని తదితర అవయవ ములమీద లేచెడి పుండ్ల విషయమై సరిగాచూడనిచో ఆచ్చట పురుగులుపడి పశువును బాధింకును.

చికిత్స

జాడ్యమును తగిలిన పశువును ఎండలోనుంచరాదు. ఈవ్యాధికికూడ సంరక్షణయే ముఖ్యమగు చికిత్స. ఈవ్యాధిసోకిన పశువులను, వాని చుట్టుప్రక్కలనుండు ప్రదేశము లను శుభ్రపరచవలయును. పశువులకొట్టములు పరిశుభ్రముగా నుండుటకు వేడకలిపిన నీటినిగాని నున్నపుటినిగాని జల్లుచుండవలయును. పాలిచ్చుపశువులను, లేగదూడలను బలహీనమగు పశువులను జాగ్రత్తగాచూచి తగిన సంరక్షణ చికిత్స చేయుచుండవలెను. పాడి పశువులకు తగిలినతరువాత దూడలను పాలుకుడుపరాదు. ఆట్లుకుడిపిన అవి మరణమునకు సంప్రాప్తమగును. ఈ వ్యాధి తగిలిన పశువును బురదలో దింపరాదు. పుండ్లకు మట్టిని చుపడను కొట్టరాదు. ఇట్లుచేయుట వలన డెక్కలు కాటుకవేసి చాలాకాలము కుంటుగా నేర్పడి పశువును బాధించును.

ఆరంభములోనే సూచికారము 2 తులములు, వేడినీరు సేరు కలిపి త్రాగించిన జ్వరముతగ్గి పుండ్లు తేలికపడి బాధతగ్గును.

లేక యూకలిప్టస్ ఆయిల్ $\frac{1}{2}$ తు, వేడినీరు సేరు కలిపి త్రాగించును.

లేక ఉప్పు4తు, వేలవేము $2\frac{1}{2}$తు, మంచిబెల్లం సవాసేరు కలిపి నూరి వాకించును.

లేక పెసరపప్పు అర్ధశేరు, వేలపిండిసోలెడు, మంచినూనె సవాసేరు కలిపి పెట్టును.

లేక తమిదెజావ అర్ధశేరు, మంచినూనె సవాసేరు కలిపి త్రాగించును.

లేక వీరుల్లిపాయలు 10 తులములు, బొగ్గ్ అన్నము శేరు, పెసరపప్పు అరసోలెడు, పసుపు 2 తు. కలిపి పెట్టుము.

ఇంకను రైతు అనుభవములోనున్న వాటిని వాడవచ్చును.

పుండ్లకు చికిత్స

కవిరిపాడినిగాని మాచికాయ పొడినిగాని పటికపొడినిగాని తుమ్మచెక్క లేక వేపచెక్క వేసి కాచిన చిక్కని కషాయమునుగాని తీసికొని రెండుమూడు సేర్ల నీటిలో కలిపి నోటిపుండ్లకు అప్పుడప్పుడు పుక్కిలింపు జేయించిన గారపట్టును. ఇంతియే గాకుండ తుమ్మచెక్క కషాయమును ప్రతిరోజు కాలిపుండ్లు, తదితరపుండ్లు కడుగుట తుపయోగించుట మంచిది. కాళ్లపు గాలిసంటు తగిలిన వెంటనే మిగడలో తగినంత పసుపు కలిసి అప్పుడప్పుడు డెక్కల భాగములపు రాసిచో పుండ్లు అంతగా పడక త్వరగా మానును. లేక నిమ్మరసమును కొబ్బరినూనెలో కలిపిగాని, నవాసాగరమును నీటిలో కలిపిగాని, గానుగినూనెగాని రాసిన తగ్గును. ఈ రీతిగా పన్నుగుణములను తెలిసికొని అనుభవముమీద వాడవచ్చును.

పురుగులుపడి పశువు బాధపడుచున్నపుడు మాత్రము ఫినైల్ను కొన్ని చుక్కలు వేసి కట్టుకట్టిన పురుగులు చచ్చును. సాధారణముగా రైతులలో చాలమంది పురుగులు లేని పుండ్లకుకూడ గాయము మానునని విస్తారముగా పోయుదురు. అట్లుపోయుట వలన పశువునకు జ్వరము ఎక్కువై పుండు పెద్దదై పశువు శుష్కించును గాన జాగ్రత్తగా వాడవలెను. లేక సీతాఫలపుఆకు, నున్నేరు, పుగాకుపొడి మొత్తగానూరి పురుగులున్న పుండుమీద పట్టించిన పురుగులు చచ్చును. లేక బారిజపాకు పసరు గుప్పెడు, ఉప్పు 2 తు, మిరియాలు 1 తు మొత్తగా పాలతోనూరి పట్టించుము. లేక పొగాకు, కరిధూపము, పొట్లాకు, రాతిసున్నము, సారాకు తగినంత తీసికొని మొత్తగానూరి పట్టించుము. లేక తుమపొడిని పట్టించుము.

ఆంగ్లేయ చికిత్స

పొటాస్ నైట్రస్ 2 తు, కామన్‌సాల్టు 2 తు, సైలేటా 1 తు, కలిపి నూకల గంజిలోగాని మంచిబెల్లపు నీటిలోగాని ఒకటిరెండు మోతాదు లీయుము.

లేక యూకలిప్టస్ ఆయిల్ ½ తు, వేడినీరుసేరు కలిపిత్రాగించవలెను.

లేక పొటాస్ నైట్రస్ 2 తు, మాగ్నల్ను ½ పౌను వేడినీరుసేరు కలిపి త్రాగించుము.

ఆలంలోషనుతుగాని పొటాషియం పర్మాంగనేట్ లోషనుతుగాని నోటిపుండ్లకు కాళ్ళపుండ్లకు అప్పుడప్పుడు కడుగుచుండవలెను..

పెద్ద యింటి బోట్టై అయినా కావలెను, పెద్ద చెరువు నీరు అయినా కావలెను.

లేక పొటాస్‌క్లోరస్‌ను తగినంత తేనెతోగాని బెల్లముతోగాని నోటిపుండ్లపై రాయవలెను. కాలిపుండ్లపై కాపర్ సల్ఫేటు లోషనునుగాని ఫినైల్ లోషనునుగాని జింక్‌క్లోరైడ్ లోషనుగాని రాయవలెను. ఈగలబాధ ఎక్కువగానున్న వేపనూనెను గాని కిరసనాయిల్ కొబ్బరినూనె కలిపిగాని రాయవలెను.

పుండ్లపై జింకుఆక్సయిడ్ 2భాగములు, బోరిపు ఆసిడ్ 1భాగము, ఆయిడోఫారం $\frac{1}{2}$ భాగము కొబ్బరినూనెగాని వ్యాసులైనుగాని 8 భాగములు కలిపి పట్టించవలెను. ఇంకను పుండ్లపై టింక్చర్ ఆయోడిన్ గాని టింక్చర్ బెంజాయిన్‌నుగాని కార్బాలిపు ఆయిల్‌నుగాని వాడవచ్చును.

పథ్యము—హెచ్చరిక

పాలిచ్చెడి పశువులు ఎండిపోవును. చూడి పశువులు ఈడుకొనిపోవును. దుక్కి కెడ్డులు డొక్కలు పాడగును. పగర్పు పుట్టును గాన ఆరంభములోనే జాగ్రత్తగా చికిత్స పోషణ చేయవలెను. మనుష్యుల శరీరముమీద నుండు గాయములకు ఈపశువు చొంగ తగిలినను, ఈ వ్యాధి తగిలిన పాడిపశువుల పాలు త్రాగినను, చంటిపిల్లలకు త్రాగించినను, ఈ వ్యాధి కలుగునుగాన జాగ్రత్తగా నుండవలెను. ఆప్పుడ్పుడు పశువుల శాలలో సాంబ్రాణిపొగ వేయుటనుంచిది.

ఆవుమజ్జిగ సేరు, మంచినూనె నవటాకు, ఆరిగ అన్నముగాని పరిటియ్యపుఅన్నము గాని అర్ధశేరు కలిపి మంచిపశువులకు త్రాగించిన వ్యాధిసోకదు. జబ్బుసెమ్మదించిన తరువాతి బొన్నలను పండి మ్రచినూనెలోకలిపి ప్రతిరోజు పెట్టిన మంచిది. దీనిసే మడ్డికూడందురుగు

గురక (Hemorrhagic Septicamia)

దీనిసే కంఠమాద, కుత్తుకవాపు, గురక గొంతురోగము, ఎట్టదొమ్మ, దున్నలపేగు అందురు.

ఆ॥ వె॥ మేత నీరుమాని చైతన్యముడిగియు
కన్ను ముక్కు నోరు కందియుండి
పొరలు ఎరుపులెక్కి జ్వరము సోకుచునుండు
గొన్ని పశువులందు గన్న తెలియు ॥

ఆ॥ వె॥ గంగడోలువాచి గట్టిగానుండియు
జిగురు చొంగకారి చెడుగనుండు

ముందుంవారమడి ఆయినా కావలెను, మాటకారి మొగుడు అయినా కావలెను.

గుటక వేయలేక గురకలు నొందుచు
నాలుకానసాచి తూలిచచ్చు ॥

స్వభావము—వ్యాపకము

ఇది రక్తసంబంధమైనది. పశువులకు సంభవించు రోగములన్నిటిలో నీ వ్యాధి తుపాకునుండు వంటిది. ఈవ్యాధి తగిలిన కొన్ని గంటలలోనే మరణించును. ఈ వ్యాధి గ్రామములో వ్యాపించినదనగానే రైతులకు గుండెలు దడదడకొట్టుకొనును. గ్రామములోనికి రాకపూర్వమే ఈ వ్యాధికి రైతుపశువు ఆహారనాళము దగ్గర మూడుగిలకలు వాతిగా కాల్చుగురు. 1886 వ సంవత్సరములో ఇటలీలో ఒకరెన్నో, ఆర్నస్ని అను పరిశోధకులు ఈ వ్యాధిని కనుగొనిరి. ఈ వ్యాధిచే నూటికి 90 వరకు మరణించును. ఇదిహాస అంటురోగమైయున్నది. ఈ వ్యాధి దుప్పులకు పక్షులకు దున్నలకు తదితర పశువులకు సోకును. ఈ వ్యాధిని కలిగించు సూక్ష్మజీవి పల్లకుగను, అనారోగ్యముగను లేమగను యుండునట్టి పల్లపు నేలలందుండును. అట్టి నేలలో వెలుదు గడ్డిలోగాని గ్రాసగుటిలోగాని యుండి లోకరి రాగానే వ్యాపించి దున్నలకు గేదెలకు తగులును. అందుచేతనే దున్నల ప్లేగందురు. ప్రారంభములో గేదె, దున్ననూడలపచ్చి చచ్చిపోవుచుండును. క్రమేపి వ్యాధి వ్యాపించి గేదె, దున్న, ఎడ్లమహూడ వచ్చును. ఈ వ్యాధి లోపల దాగి యుండి బయటకు కనపడు ఆంతర్గతికాలము ఒకటి రెండు దినములని గ్రహించవలెను. నూటికి 98 దున్నల వరకు ఈ వ్యాధిచే మరణించును.

లక్షణములు

పశువునకు తీవ్రమగు జ్వరము 106, 108 డిగ్రీల వరకు వచ్చును. మేతమానును. మందమతిగానుండును. కన్ను, ముక్కు, నోరు మున్నగు శరీరావయవములలోనుండు పొరలు ఎరుపుగా కందియుండును. మూతిపొడవుగ విస్తరించును. నోటినుండి చొంగకారు

చేనుకు గట్టు ఊరికి కట్టు వుండవలెను.

ఉండును. గొంతును పట్టి చూచిన వాపుగలిగి చల్లదనముగానుండును. ఈ వాపు క్రమేపి గొంతుక్క,దవుడలు,గంగడోలు, మెడముందరి కాళ్లు మున్నగు భాగములందు పుట్టును. ఇంకను తలమీదను,కంటిరెప్పలమీదను,ముక్కురంధ్రములమీదను,నోటిలోపలను ఈ వాపు కనబడును. ఈ వాపులు కనబడిన ఆయా భాగముల చర్మములోపల ఎరుపుగా కంది రక్తపు మచ్చలు కనబడును. నాలుకవాచి ఎట్టిబడి జిగురువంటి పదార్థము పడుకుండును. నరములు లాగుచుండును. నోరు నలుపుగానుండును. దగ్గుకూడయుండును. వాపు త్వరలోనే హెచ్చును. ఈవాపు ముదిరినకొలది చల్లగానుండును. పశువు లేచుచు పడుకొనుకుండును. పశువునకు ఊపిరి సలుపక కఫము తిన్నుచుండును. కన్ను గుంటలు విడచును. చూచేమనిషికే విచారకరముగానుండును. పశువులకుకూడా యిట్టి జబ్బులు భగవంతుడు సంప్రాప్తించినాడాయని శాస్త్రులు పదేపదే విచారపడుచుందురు. ఈ వాపు గొంతుకవద్ద కనబడుట వలన కంఠమాదయనియు, ఊపిరాడకపోవుట వలన గురక యనియు చెప్పుదురు. ఆ గురక చాలాదూరమువరకు వినబడును. పశువు తనవీపును బాధవలన ముడుచుకొనుచుండును. పశువు వేగులు వాచి కందును. నొప్పిగల దగ్గుండును. శ్వాసనిశ్వాసములు చిన్నవగును. క్రమేపి వ్యాధిముదిరి ఆకస్మాత్తుగా మరణించును.

చికిత్స

ఈ వ్యాధి సామాన్యముగా చికిత్సకు లొంగదు. మంచి పశువులను వీనితో కలుపక ప్రత్యేకము నుంచవలెను. నాలుక డారవిడిచి గోండ్రుపెట్టుచున్నపుడు ఆ పశువు బ్రతుకదని గ్రహించవలెను. ఏమందయిన పోసిన గుటక వేయక వెంటనే మరణించును.



ఈ రీతిగా కంఠముదగ్గర మూడు గీతలు,
ముచ్చిలి గుంటలో ఒకటుక్కు వాతవేయవలెను.

ఆరంభములోనే నాలుగు డ్రాముల సారాయితో ఆర్ధసేరు దుష్టపాపసరు కలిపి త్రాగించి వాతలు చూపించిన ఘాటోలోనున్నట్లు రక్షలు వేయుటమంచిది.

ఈట కొవలసిన మడి వాతలువేసిన పశువు ఆక్కురపు వచ్చును.

లేక సేరున్నర పాలలో 4 తులములు వసపొడి కలిపి కాచి కాఫీ త్రాగునంత వేడిగానున్నప్పుడు నాలుగుగంటల కొకపర్యాయము త్రాగించుము.

లేక పసుపు 2 తు, సొంటి 2 తు, పిప్పళ్లు 2 తు, మిరియాలు 2 తు, వెల్లుల్లి 10 తు, ఎండుమిర్చి 6 తు, మెత్తగానూరి ఆర్ధసేరు మునగచెక్క రసములో పెట్టుము.

లేక ఆగ్లేయ చికిత్సలో కార్బాలిక ఆసిడ్ $\frac{1}{4}$ తు, గంజి సేరు కలిపి త్రాగించుము.

లేక పొటాషియం పర్మాంగనేట్ $\frac{1}{3}$ తు, నీరు రెండుసేర్లు కలిపి త్రాగించుము.

లేక సిసైల్ $1\frac{1}{3}$, తు వరిగంజి సేరున్నర కలిపి త్రాగించుము.

ఈ వ్యాధికి గవర్నమెంటు పశువైద్య డిపార్టుమెంటువారు టీకాలు వేయుదురు. గాన ఆరంభములోనే మీ పశువులన్నిటికి వేయించుడు. మా ఆయుర్వేద పశువైద్య పరిశోధనల ప్రకారము చీడపారుడుపు జెముడుపాల టీకాలనుగూర్చి పరిశోధింప బడుచున్నవి.

షరా:– ఈ వ్యాధి పాలవలన మనుష్యులకు చంటిబిడ్డలకు వ్యాపించును.

జబ్బవాపు (Black Quarter)



దీనినే గూడవాపు లేక జబ్బవాపు అందురు

మ॥ ధరణిన్ వాపున జబ్బతో బసియు బాధన్బొందు భాగంబు మీ
దరయన్ కొద్దిగ నుద్భవంబయిన నాయంగంబు నందంతటన్

మడినిబడ్డ నీరు పైనిబడ్డ దెబ్బ పోసేరవు.

సరగన్వావు జనించనీరు వడికంపు జ్వెంత కుళ్లుండగా
బరగన్వేగమె కాలధర్మమున దా బాయున్ స్వకీయానువుల్.

స్వభావము—వ్యాపకము

ఇదికూడ విచిత్రమైన వ్యాధియే. ఈవ్యాధి కొండప్రదేశములందు, ఆరణ్య ప్రాంతములందు, రాతినేలప్రాంతములందుండు పశువులకు తరచుగా కఠినముగా సోకు చుండును. ఈవ్యాధిని కలిగించు సూక్ష్మజీవులు గాలి రూపమున, నీటి రూపమున, ఆహార మూలమున పశువునందు ప్రవేశించును. లేతవయస్సులోనుండు పశువులు ఆనగా 4 నెలల నుండి 5 సంవత్సరములలోపువానికి విస్తారముగా సోకును. తక్కినవానికి తక్కువగ సోకును. ఈ వ్యాధి కొన్నిపశువులకు పైపుబకి లోపలదాగియుండును. కండబట్టి మిగుల బలసియున్న గిత్తలకు తరచుగా ఈ వ్యాధి సోకును. వేసవికాలములో సరియగు మేతలేక తొలకరించగనే మిక్కిలి ఆతురతతో పచ్చికను తిను పశువులకు గూడ ఈ వ్యాధిసోకును. ఈ వ్యాధి ఒంటెలకు, గుఱ్ఱములకు, గేదెలకు, ఎద్దులకు కూడ తగులును. భూమిలో పెరుగుచుండెడి ఒకవిధమగు సూక్ష్మజీవులు ఈ వ్యాధిని కలుగజేయును. ఈ సూక్ష్మజీవులు రోగము తగిలిన పశువులొక్క రక్తప్రవాహములో సాధారణముగా కనుపించవు. వాపు కనిపించినచోట మాంసములో అవి తప్పక కనుపించును. ఈ సూక్ష్మ జీవులు సులభముగా చావవు. ఈ వ్యాధి పశువునకు సోకిన రెండు మూడు దినములకు గాని బయటకు కనపడదు. తీవ్రముగావచ్చిన కొన్ని గంటలలోనే చనిపోవును.

లక్షణములు

ఈ వ్యాధి తగిలిన పశువు మిగిలిన వానితో నుండక ప్రత్యేకస్థలమునందుండును. పశువు మందమతిగానుండును. పుటుటకూడ నుండును. జాగ్రత్తగా పరీక్షించినచో మందుజబ్బుమాదనో, వెన్నకతొడలమాదనో, లేక మెడ, పిఱ్ఱల, రొమ్ము, వీపు, నడుము మీదనో, వాపు కనబడును. ఆవాపునుపట్టి చూచిన ఎక్కువవేడిగానుండును. ఆవాపు చుట్టును వృద్ధిపొంది పశువును కదలకుండునట్లు చేయును. మరికొంతసేపటికి ఆవాపు పైకి పొంగినట్లుండును. అప్పుడు ఆ వాపుమీద చేతితో తట్టినమెడల బురబుగలాడును. వాచిన ప్రదేశమునొక్క చర్మము క్రిందిభాగమును చీల్చిన ఆ మాంసము క్రుళ్ళి యుండును. ఫ్రులిసిన నురుగువంటి ద్రవము కారును. ఈ వాపును నొక్కిన కరకరమను శబ్దముకూడ యుండును. ఈ వాపునుబట్టియే జబ్బువాపు, గూడవాపుఅని పేరుపచ్చినది. ఇంక నీవాపు శీఘ్రముగా పెరిగి 2 నుంచి 24 గంటలలోగాని, రెండుమూడు దినము లలోగాని పశువునుచంపును. వ్యాధిగుదిసికొలది శరీరము శీతలములోనికి వచ్చును. వాడి బలహీనముగా నుండును. తుణతుడుండును. ఊపిరి కష్టముగా విడచును. పశువు మూలుగు చుండును. క్రమేపి మత్తువచ్చి చనిపోవును. ఈ రీతిగా నూటికి 95 వరకు చనిపోవును.

చికిత్స

వాపును కత్తితోకోసి ద్రుళ్ళిన మాంసమును తీసివైచి కర్పూరతైలమును గాని లేక జిల్లేడాకు దుష్టపాకు పసరు సమానభాగములును రాతి తడినున్నం 1 భాగమును కలిపిపట్టించవలెను.

లోపలికి మూడు డ్రామ్ముల సారాయిని త్రాగించుము.

లేక వాగజెముడు మట్టను ఉడికించి దానిలో సన్నాలు కొద్దిగావేసి త్రొక్కిన జిగురుగా వచ్చును. దానిని వాపుశకు పట్టించవలెను. అంతవాపు ఆగనప్పుడు వాపు చుట్టు రక్షలు వేయుటమంచిది.

లేక బాలింతబోలు 1 తు, గండకెరోజా 2 తు, ముసాంబ్రము 1 తు. మెత్తగా నూరి సారాయితో వాపుమీద పట్టించవలెను.

ఆంగ్లేయచికిత్స

ఒకముప్పాతిక సేరు లిక్‌సీడ్ ఆయిల్‌లో 60 చుక్కలు కార్బాలికు ఆసిడును కలిపి ఆరంభములోనే త్రాగించవలెను. వ్యాధితగ్గిన తరువాత టింక్చర్ ఫెర్రివర్ క్లోరీడ్ 120 చుక్కలు గ్లిసరీన్ 1½ తు, నీరు 20 ఔన్సులు కలిపి రోజునకొక మోతాదు ఈయవలెను. ఈ వ్యాధికి కూడ పశువైద్య డిపార్టుమెంటువారు వ్యాధి రాకుండ టీకాలువేయుదురుగాన త్వరపడవచ్చును.

కురమ (Sympathetic Fever)

దీనినేకురమ, చలికురమ, ఒకవిధమగు విషజ్వరము అని చెప్పుదురు.

గీ॥ మొదట వశువు వణకును ముక్కునుండి
చీమిడిగార్చి మోకాళ్ళు చిక్కబెట్టు
కడుపునుబ్బును మలబద్ధకముగ నుండు
పాదములు నిలుపలేకను బాధపడును
చెవులు నిక్కించి యాలించి చింతతోడ
గురకబెట్టంగ నిది చలికురమ యగును॥

ఆ॥ వె॥ పసియు మొదట మెండువణకుతో దగ్గు నొం
ద చెవులు నిలువుచు దుఃఖపడును

చెట్టులేని చేను చుట్టములేనియూరు కష్టం.

కడుపు నుబ్బరమున గాసి జెందగ ముక్కు-
నుండినీరు వడిగ నూటవాఱు॥

ఆ॥ వె॥ వ్యాధి ముదర గురక యాడుచు బాధతో
పాదములు నిలుపక బాధనుండు
లివయు లేక లేవలేక లేచుచునుండ
చలికురమ యనగను చాలనొప్పు॥



స్వభావము—వ్యాపకము

ఈ జాడ్యము వర్షాకాలము అగాయతు శీతాకాలమువరకు వ్యాపించియుండును. కైతులలోను నాటువైద్యులలోను కొంతమంది ప్రతిజబ్బునకు కురమయని పేరుపెట్టుదురు. ఈ వ్యాధి కలిగించు సూక్ష్మజీవులు ఒకరకగతి రోమమయందు నివాస మేర్పరచుకొనును. పశువు రక్తములోనుండు ఎట్టి కణములలో నివి జేరియుండును. ఈ సూక్ష్మ జీవులు పల్లపుధామములందును, గొప్పనదులు సముద్రములో కలియుచోటులందును, అడవి ప్రదేశములందును బురదనేలలందును, ప్రశ్చుండు పెంటపోను అందును దాగియుండును. ఎండలు తీవ్రముగా నున్నపుడు ఈ సూక్ష్మజీవులు పైకివచ్చును. పశువును ఎండలో పని చేయించుట వలన లోపలి నెత్తురు ఉడుకెత్తు నపుడు ఈ వ్యాధి రావచ్చును. ఇంకను చక్కని కోడెలకు, ఆవులకు, మధ్యవయస్సుగల జంతువులకు, పెద్దవయస్సులో నున్న వానికి తక్కువగను ఈవ్యాధిసోకును.

లక్షణములు

ఆరంభములో పశువువణకును. మలబద్ధకముండును. ముఖ్యముగా దగ్గుండును. ఆన్నిటికంటె ముఖ్యమైన లక్షణము చెవులు క్రిందాడక నిక్కబొడుచుకొను చుండును. నల్లకప్ప వేయును. కాళ్ళు ఒకటి రెండు గాని ఆన్ని గాని పట్టుపట్టును. వెన్ను చర్మము బిగిసియుండును. మూత్రము పసిమిరంగుగా పోయును. మేత నెనుకు మానును. మరి కొన్ని కాళ్ళు పట్టు బాధసహించలేక వెల్లికిలగా పరుండి గోండ్రుపెట్టును. మరికొన్ని మంచిబలముగలవి పరుండి గురకరోగములో వలె గోండ్రుపెట్టును. మరికొన్నిటికి నోటివెంట చొంగపడుచుండును. వ్యాధి తీవ్రముగా నున్నపుడు నాడి తీవ్రముగా నుండును. 106, 107 డిగ్రీలజ్వరముండును. కాళ్ళు, చెవులుచివరభాగములు, చల్లగా నుండునపుడు చలిపరమ యంతురు. కడుపుబ్బరముగా నుండి మునగదీసికొనును. పశువు యొక్క తీవ్రమునుబట్టి పైలక్షణములలో తదితర లక్షణములు కూడ యుండవచ్చును.

చికిత్స

ఈ వ్యాధినిగూర్చి ప్రతి రైతుకును తెలియును. ఈ వ్యాధి పలన ప్రమాదము రాదు కాని కొన్నిపశువులకు ప్రమాదమువచ్చుచున్నది. పశువు బలహీనమై నాలుగు కాళ్లును కదల్పలేక కనుగ్రుడ్లు బయటికువచ్చిన ఆదీర్ఘశ్వాసకలిగినపుడు మాత్రము ప్రమాదము రావచ్చును. ముఖ్యముగా ప్రతి రైతు ఈ వ్యాధిని చూడగానే గుర్తించ వలసిన విషయములేమనగా:— పశువు చెవులు నిక్కబొడిచినవా లేదా? దగ్గు ఆప్పుడప్పుడు ఉన్నదా లేదా? కాళ్లలో ఒక్కటాలు లేక నాలుగుకాళ్లను సుటుకుచున్నదా? డొక్కలభాగము ఉబ్బుముగా నున్నదా? ఈ లొరపులో గుటుకిపుట్టి చెవులు నిక్కబొడుచుకొని యున్నవా? వాలియున్నవా? మున్నగు విషయములను మనస్సులో ఆలోచించుకొని తగినచికిత్స చేయవలెను. కొంతమందివైద్యులు డబ్బునకాసించి పలు విధములుగా చెప్పుదురు. మరికొందరు ఆమ్మో ఇంతప్రమాదమైన వ్యాధి ఎచ్చటా చూడలేదని చెప్పుదురు. ఈవ్యాధి విషయమై గాబరాపడవలసినంత కారణములు లేవు. వివిధరకముల తెలిసితెలియని చికిత్సలు చేసినచో తప్పక ప్రమాదము కలిగించును. మంచిఖరీదుగలిగి బలముగలకోడెలకు వచ్చినపుడు ఆకోడెబాధనుబట్టి ఎంతో ఆతురత పడుదురు. ఈఆతురతనుబట్టి వైద్యులలో కొంతమంది డబ్బుకొరకు నాటకమాడుదురు. నోరులేనిపశువుల విషయమై ఎవరువైద్యముచేయుదురో! వారుతప్పక భూతదయ కలిగి యుండుటవసరము. ఈవ్యాధితగిలిన నాలుగు లేక వారము రోజులలో తగ్గిపోవును. చికిత్సజాగ్రత్తగాచేసిన ఆతురత పడవసరములేదు. రైతులలో కొంతమందికి మాఎదుట ఇంజెక్షన్ యిచ్చిన తగ్గుతుంది. ఎంతఖరీదైనసరే యిచ్చెదనని ఉవ్విళ్లూరుదురు. ఇదికూడ పొరపాటే కొంతమంది వైద్యులు మాట్లాడితే ఇంజెక్షను యిస్తానని, లేకపోతే తగ్గదని ఈ వ్యాధివిషయమై చెప్పుదురు. అన్ని విషయములు తెలిసిన రైతులకు ఈ వ్యాధి విష

"సుక్షేత్రము బీజము నొకచో సమకూరు ధంగిన్" —భాగవతము.

యమై మున ఆయుర్వేద చికిత్సయే మంచిదని తెలియజేయుచున్నాను. నేను ఎన్నో వేల పశువులకు చికిత్సలుచేసి రైతుల మెప్పుపడసితిమిగాన ముఖ్యముగా జెప్పవలసియున్నది. ఆరంభములోనే ఈ వ్యాధి సోకిన పశువునకు మూడు డ్రామ్ముల సారాయి త్రాగించిన కాళ్లపట్టులు, నొప్పులు తగ్గును. చురుకుదనముపుట్టును. సారాయికూడ కొనలేని బీద రైతులున్న మేకపాలు ఆర్ధసేరు, పసుపు 2తు, కలిపి త్రాగించుము.

లేక తిప్పతీగెరసము సేరు మంచినూనె ఆర్ధసేరు కలిపి ఒకసారి త్రాగించుము.

లేక దుష్టపాపసరు ఆర్ధసేరు, సారాయి 2 డ్రామ్ములు త్రాగించుము.

లేక దుష్టపాప ఆకసుప్పెడు, తురకవేపాప ఆకసుప్పెడు, వావిలాకు ఆకసుప్పెడు, వామ 4 తు, వెల్లుల్లి 4 తు, పసుపు 1 తు, ఏరు రెండుసేర్లు కలిపి కాచివడపోసి పూటకు రెండు గొట్టముల చొప్పున తగ్గువరకు పెట్టుము.

కాళ్లపట్టకు హరితికర్పూరం ½ తు, కొబ్బరినూనె 10 తు, కలిపి గోరువెచ్చగా కాచి రాసి వేడినీటి కాపులుగాని, చన్నీటిలో గుడ్డను తడిపి ఆ భాగములకు కొట్టిగాని చికిత్స చేయవలెను. ఇంకను కాళ్లపట్లకు తిప్పతీగెరసమునుగాని దూసరాకు, ఉమ్మెత్తాకు పసరుగాని దుష్టపాపరసమును కలిపి తగినంత వెన్నలో కలిపి మర్దనచేయవలెను. లేక పిడక బూడిదనుగాని, విభూతినిగాని కాళ్లపట్టులకు, మొత్తలకు రుద్దిన మంచిది.

ఈ వ్యాధితగిలినఆరంభములోనే గుష్టపు తీగెను గాని దూసరతీగెను గాని తిప్ప తీగనుగాని పసుపులువలెచుట్టి మెడలో వేసిన తాత్కాలిక జ్వరము, నొప్పులు ఆ ఘాటు వలన తగ్గును గాన తప్పక ప్రతిరైతు ఆచరించవలెను.

పథ్యము:—జ్వరము తీవ్రముగానున్న ఎండుశిర్రూర కాయలు 8 టిని కొట్టి సేరు నీటిలోవేసి త్రాగించవలెను. నూకలజావను, చియ్యపునీటిని, కాచిన వేడినీటిని ఆప్పుడప్పుడు త్రాగించవలెను.

ఆంగ్లేయ చికిత్స

సోడాసాలిసైలప్ 1 ఔన్సు సేరు నీటిలో కలిపి త్రాగించుము.

లేక క్యాంఫర్ ½ తు, ముంచిబెల్లం 10 తు, కలిపి నాకించవలెను.

మశూచి (Cowpox)

ఈ వ్యాధినే స్ఫోటకమందురు. పశువుపై మేకలకు గుట్టములకు గొట్టెలకు పందులకు ఒంటెలకు కుక్కలకు సోకును. ఈ వ్యాధినుండియే మానవులకు సోకును. ఇదిఅంటుసంబంధమైనట్టియు, పొక్కులులేచునట్టియు, జీవితమునందు సామాన్యముగా

నొకపర్యాయమే కలుగునట్టి జ్వరమైయున్నది. ఈ వ్యాధి ప్రారంభించినది లగాయతు నెమ్మదియగు వరకు ఈధిలో ఆస్వస్థతయుండినను, మాలిన్యమేర్పడినను, చర్మము నుండి పూర్తిగా పొక్కులు పోవువరకు విశేష అంటుగుణము వహించియుండును. చీడ, పారుడు మొద వద్దు పొక్కులనే కొందరు సూచియందురు. అట్లనుట పొరబాటు. ఈ రోగముగల పశువులతో మంచిపశువులు కలియుటవలనను, పశువుల కాపరులు, పాలుపితుకువారు, జబ్బుపశువులను తాకి మంచిపశువులను తాకుట చేతను ఈ వ్యాధి కలుగును. పట్టణములలో నుండు వాటికే ఈ వ్యాధి ఎక్కువగావచ్చును. కొన్ని పశువులు గుఱ్ఱపు లద్దెలు ఒంటెలద్దెలు దినుటవలనకూడ రావచ్చును.

లక్షణములు

ఆరంభములో జ్వరముండును. కండ్లనుండి నోటినుండి నీరుగారును. మేతతినదు. పాలిచ్చు పశువుల పొదుగుమొదను చన్నులమొదను, దూడలకు మూతిమొదను, ఎద్దులకు తొడలమధ్యను, వెండ్రుకలు లేని చోట్లను బఠాణిగింజలంత పొక్కులై పక్వమై పలుచ బారి పగిలి ఒకవిధమగు రసికారును. వీటినే రసిపుండలందురు. మనుష్యులకు వేయు టీకాలరసము ఈ రసిపుండలనుండియే తయారు చేయుదురు. ఈ వ్యాధి మనదేశములో చాలతక్కువ. పాడిపశువుకు ఈ వ్యాధితగలగనే పాలుతగ్గును. రెండుమూడు దినములైన తర్వాత యెర్రని చుక్కలు పశువు శరీరముపైన కనపడును. తర్వాత పొక్కులుగా మారును. నాల్గుదినములైన పొక్కులు శరీరమునందంతట వ్యాపించి నీరుపట్టి ఎఱుపుగా నుండి మలినమేర్పడి మూసిన వాసన స్పష్టముగ కనబడును. ఈ వ్యాధి ఉద్రుతగతిని వహించినచో ముఖము వాడిపోయి కన్నులు మూసికొనిపోవును. పొక్కులు ఎండి గోధుమరంగుగా మచ్చలుపడి పక్వములేక అరమండలము రోజులవరకు గానినెమ్మదికాదు.

చికిత్స

జబ్బు పశువును ప్రత్యేకముగా నుంచి జాగ్రత్తగా పోషణచేయవలెను. విరేచనము గావించు పదార్థములను పెట్టుచు పుండ్లకు దగిన చికిత్సలు, తగిన సంరక్షణ చేయు వలెను. చురుకుదనముకలిగించు ఆహార పానీయముల నిచ్చుచు అప్పుడప్పుడు ధూపములను వేయుచుండవలెను.



ఆవును పశువు కనిపెట్టి చల్లవలెను.

జీర్ణరోగములు

పదునాలుగవభాగము

అజీర్తివ్యాధి (Indigestion)

ఆ॥ వె॥ అర్ధమేతమేసి యతివిషణ్ణతతోడ
పేడవేయలేదు వేడిచేత
పాడి పశియునైన పాలురుచియు దప్పు
వ్యాధిముదరగ బ్రాణ చయము నశించు॥



తే॥ గీ॥ పేడ బాగుగ బెట్టదు వేడిచేత
మండుచుండు శరీరము దండిగాను
పశువుమేయదు మరియు నపానవాయు
వులను విడచును పాడిపశులవియైన
పాలునించవు యిటులైన వ్యాధిముదిరి
చిక్కి చనిపోవు దీని నజీర్తియండ్రు॥

రైతుమిత్ర వ్యవసాయ, యిద్దరు భార్యలు చెరువు.

పశువులయొక్క జీర్ణకోశము చెడుటయే అజీర్తియనబడును. పెనుపువేయు ప్రతి జంతువులయొక్క పొట్టను నాలుగు భాగములుగ విభజింపవచ్చును. కొట్టి అజీర్తి కలిగి నపుడు నాలుగు పొట్టలలోను అజీర్తి యేర్పడవచ్చును. వ్యాధిలక్షణములను బట్టి నాలుగు కోశములలో ఏ కోశము చెడినది పరీక్షించవచ్చును. ముఖ్యముగా ఈ వ్యాధి పాడిపశువులకు ఎక్కువగావచ్చును. వేసవికాలమందు మేతకక్కువగను, వర్షాకాలమందు మేతఎక్కువగా తినుటచేతను, మూలాలు ఆహారము తినుట బొత్తపెండి, ఊలవ పిండి తడితర దానాలు గొంతుక వరకు పెట్టుటచేతను, పశువును పనిచేయించక సోమరి తనముగా నుంచుటచేతను, పశువు ఆహారకోశములో పుగుబట్ట, సున్నము, జీర్ణముకాని కఠిన పదార్థములు యుండుటచేతను ఈ వ్యాధి కలుగును.

లక్షణములు

ఆకలితగ్గును. ఆరమేతమేయును. చక్కగా లెక్కప్రకారము 36 పెనుర్లు పోయదు. మలబద్ధకముండును. అప్పుడప్పుకు అపానవాయువులు పదలకుండును. పేగులు అరచుకుండును. కడుపు వెన్నునంటి యుండును. నల్లకప్పవేయును. అప్పుడప్పుకు కడుపులో గాలి కూడ యుండును. పాడిపశువైన యెడల పాలరుచి తగ్గును. వ్యాధిముదిరినకొలది పశువు కృశించి ఆకలితగ్గి రక్తము క్షీణించి మరణించును. ఇట్టి వ్యాధులకు చికిత్స చేయుటకు చాలా కాలముపట్టును గాన రోగనిదానము గ్రహించుట మంచిది.

చికిత్స

సోడాఉప్పు 2 తు, మరుజీవాము 4 తు, ఇంగువ 1 తు, వేలచేము 1 తు, ఉప్పు 4 తు. కలిపి సేరు గోరువెచ్చని నీటితోకలిపి దినమునకొకటి మొదటిరోజు పైన పళ్ళము దినములు పెట్టును.

లేక సొంటి 2 తు, మిరియాలు 1 తు, పిప్పళ్లు 1 తు, ఇంగువ 2 తు, వాము గిద్దెడు, ఉప్పు 3 తు, కలిపి సేరు గోరువెచ్చని నీటిలో కలిపి పై మాదిరిగనే పెట్టును.

లేక ధనియాలు చేరెడు, పిప్పళ్లు 2 తు, చేదుజీలకర్ర 2 తు, పరంజీవాము 4 తు, ఉప్పు 4 తు. కలిపి పెట్టును.

లేక మిరెపఆకరసము ఆర్థసేరు, మిరియాలు 1 తు, ఉప్పు 2½ తులములు కలిపి పెట్టును.

లేక మహిసాక్షి 2 తు, కటకశోహిణి 1 తు, సొంటి 1 తు, ఉప్పు 4 తు, కలిపి పెట్టును.

లేక లవంగాలు 1 తు, సొంటి 2 తు, నేలవేము 1½ తు, సోడాఉప్పు 2 తు కలిపిపెట్టుము.

లేక చింతపండుపులుసు, కారము, ఉప్పు, ఆవపిండి కలిపి రోజుకొక మూడు గొట్టములు పెట్టుము. పై చికిత్సలను వరుసగా కొంతకాలము వాడుము.

మరొక సలహా

పరిశుభ్రపులు, అపరధాన్యములను నూర్చునపుడు పశువులు ఆతురతతో తినుటవలన జీర్ణముకాక పేగులలో చిక్కుకొని బాధపడును. ఇట్టిసమయములలో కొందరు వంకాయలను, దోసకాయలను, ఉప్పును కొబ్బరినూనెను పోయుదురు. ఇట్టి చికిత్సలను అనుభవ పరుల సలహాతీసికొని చేయుట మిగులమంచిది. కాని చేరెడు గాని, రెండుచేరలు ఉప్పును మెత్తగా నలుగగొట్టి దానిలో 4 తులముల సొంటి పొడిని కలిపి కాఫీక్వాగువంత వేడినీటిలో కలిపిపెట్టిన తిగ్గును.

లేక కొబ్బరిని నేతినీటిలో వేసి తొక్కి 10 తులముల ఉప్పును కలిపి పెట్టుము.

లేక కొడిపెంటను 6 తులములు తీసికొని నేరున్నర గోరువెచ్చని నీటితో ఈయుము.

లేక మూడు డ్రాముల సారాయిని త్రాగించుము.

లేక మూడుగుప్పెళ్ళ ఎండు మిరపకాయలను రెండుసేర్ల నీటిలో కలిపి కాచి పిసికి వడపోసి త్రాగించవలెను.

కడుపుబ్బు (Tympanitis)

గీ॥ పశువు జీర్ణమొందనిమేత మెసవి మెసవి
కడుపు నుబ్బరింపగనుండు గాలితోను
చూడి పశువుకుండు నేర్పుతోడ మందు
వాడవలయు నేర్పును లేకను వాడరాదు॥

జీర్ణముకాని పదార్థములు నెమరు పొట్టలో నిలువయుండుట వలన అవి పులియుట వలనగాని దూరప్రయాణమైనవెంటనే నేడైన మేతతినినతరువాత తడితి మున్నగు పదార్థములు త్రాగుటవలనగాని తొలకరి వర్షములు పడినిన తరువాత మొలచు గడ్డి ఎక్కువగా తినుటవలన గాని, విషవంతములను పొదలు మొక్కలు తినుటవలన గాని, పచ్చిజొన్నను, వరిపిలక మున్నగు వాతపదార్థము లధిగానున్నవని ఎక్కువగా తినుట వలనగాని ఈ ఉబ్బుకలుగును. ఇంకను ఇతరరోగములలో కూడ ఇదికలుగవచ్చును.

పాలు అంబారంబు పరగ భూపతిపాలు దుక్కిటి పశువులు భూపిపాలు.

లక్షణములు

కడుపు విస్తారముగా పొంగుటయే ముఖ్యమగు గుర్తు. ఎడమడొక్క భాగములోనే ఆహార కోశముండును. ఎడమడొక్కయే ఉబ్బును. ఆ ఉబ్బుమీద వ్రేళ్లతో తట్టిన యెడల గాలితిత్తివలె ధ్వనించును. సకాలములో తగుచికిత్స చేయనిచో నెత్తురుతలకెక్కును. అప్పుడు ముఖమంతమీద రక్తనాళములు ఉబ్బును. కన్నులు కపబడవు. ఊపిరిపీల్చుట కష్టముగానుండును. పశువు మూల్గుచుండును. వ్యాధి ముదిరినకొలది మరణమూకూడ సిద్ధమగును.



చికిత్స

ఆరంభములో ఆరసోలెడు ఉప్పును మెత్తగానూరి సేరున్నర గోరువెచ్చని నీటిలో కలిపి త్రాగించుము. లేక వాలుగు గుప్పిళ్ల ఎండుగుర్చిని మెత్తగా నలుగగొట్టి మూడుసేర్ల నీటిలోకలిపి కాచి వడపోసి త్రాగించుము.

లేక కడుపులో గాలి జేరియున్న గాలి తీసేపద్ధతి చేయుము.

లేక మామూలుగా తిండి ఎక్కువై ముక్కుచున్న పశువునకు మూడు డ్రాముల సాంబ్రాణిలో 2 తులముల ఇంగువ కలిపిపెట్టుము.

లేక ముఖమునుమీద రక్తనాళములుబ్బి శ్వాస కష్టముగా వీల్చుచున్న ఉతితో ఆ రక్తనాళములను తెగగొట్టుము.

లేక కొడిశెట్టను 10 తులములు తీసికొని సేరున్నర గోరువెచ్చని నీటిలో కలిపి త్రాగించుము.

లేక బొన్నదంటుగాని, పగడ్డినిగాని కాల్చిపుసిచేసి మూడుగొట్టములు పెట్టుము.

లేక దిరిసెన ఆకుపసరు సేరు, కారం 4 తు, ఉప్పుచేరెడు, కలిసీరుసేరు, కలిపి త్రాగించుము.

వానతో కరువులేదు, పెనిమిటితో దారిద్ర్యములేదు.

లేక సోపు 2 తు, ఏలకులు 2 తు, జీలకర్ర 2 తు, సొంటి 2 తు, కలిసి సేయ గోరువెచ్చని నీటితో త్రాగించును.

ఆకస్మిక కడుపుబ్బు

పశువు కడుపులో విషపదార్థములు చిక్కుకొనుట వలన గాని, తాటిపండ్లు తదితర వస్తువులు గొంతుపై అడ్డుపడుటవలన గాని, జీర్ణముకాక తిన పదార్థములు పులిసి ఆహారకోశములో నిలువయుండి ఒక విధమగు గ్యాసుగా ఏర్పడుటవలన గాని, తదితర కారణముల వలనగాని ఆకస్మికముగా కడుపుఉబ్బును.

ఇట్టి సమయములో పశువు తత్తరపడును. దేహము ముడుచుకొనును. ఎడమ డొక్క గ్యాసుతోనున్న బాగుగావుబ్బును. వ్రేలితో నొక్కిన గుంటపడక డండం అను ధ్వని కలుగును. మలబద్ధకముండును. వెంటనే తగు చికిత్స చేయుటలో చనిపోవును.

చికిత్స

కడుపు విస్తారముగా పొంగి శ్వాస ఆడనపుడు ఎడమప్రక్కనగుమ్మ ఎముక, కడ పటిప్రక్క ఎముక తొంటిఎముక ఈ మూడు ఎముకలకు మధ్యగానుండు భాగములో ఆకగా రమారమి గుంటగానుండు ఎడమప్రక్కకు మధ్యభాగమున సీరాతోగాని, పేడతోగాని గుర్తుపెట్టిన పశువును పడవేసి ఆగుర్తుగాద డొక్క లో ఒక చిన్న చాకుతోగాని, ట్రోకరు అను పనిముట్టుతోగాని పొడిచి గాయముగుండ గొట్టమును తగిలించిన లోపలనున్న గ్యాసు అంత బుస్సుమని దుర్గంధముతో పైకివచ్చి ఉబ్బరముతగ్గును. మరు నాడుకూడ ఈ రీతిగా గ్యాసుతీసి ఆవిసెగూనెగాని, ఆముదమునుగాని సేరున్ను, ఆల్లము 6 తులములును నూరి కలిపి ఒకమోతాదు ఈయవలెను. లేక గ్యాసును పోగొట్టు వస్తువు అను ఈయవలెను. గొంతుకలో తాటిపండ్లు ఎముకలు అడ్డుపడిన ఒక నున్నని తిన్ని కర్రను గొంతుకలోనికి పోనిచ్చి కొద్దిగా ఆముదమునుపోయును బైటకో, లోప లికో నెట్టవలెను. ఇంకను ఏమైన చిన్నవస్తువులు చిక్కుకొన్న కోడిగ్రుడ్ల తెల్లసొనతో ఆముదము కలిపి గొంతులోనికి జారివిడుప వలెను.

ఉదయ సాయంకాలపు ఉబ్బు

కొన్ని పశువులకు ఆజీర్తివలన గాని తదితర కారణముల వలన గాని ఆహారకోశ ములో గాలి జేరుచుపోవుచుండును. కొన్నిటికి ఉదయపుపూటను, మరికొన్నిటికి సాయంకాలమునను, ఇంకా కొన్నిటికి అన్ని వేళలందును డొక్కభాగములో ఉబ్బుకన బడుచుండును. ఈ వాచున్నంతసేపు పశువు బాధగానుండును. మేత సరిగా తినదు. కొన్నిటికి దగ్గుండును. చికిత్సచేయకపోయిన దీర్ఘరోగముగా ఏర్పడి ఆహారకోశము చెడి మలబద్ధకమేర్పడి పశువు మృత్యువున కాసన్నమగును. గాన ఆరంభములోనే చికిత్స చేయవలెను.

చికిత్స

ఆరంభములోనే ఆడ్డసరపాకులు 3గుప్పెళ్లును, ఉప్పు చేరెడు, ఇంగువ 2తు, కలిపి త్రొక్కి దినమున ఒక మోతాదువంతున నేతి గోరువెచ్చని నీటితోగాని, కారపు పాలతోగాని నాలుగు దినములు వరుసగా యిచ్చిన తగ్గును.

లేక ఆవిసెనూనె సవాసేరు, కర్పూరతైలం 2½ తు, నవాసాగరం 1 తు కలిపి ఒక మోతాదు మాత్రమే యిచ్చిన తగ్గును.

లేక మసిబొగ్గుపొడి 6తు, కారపుపొడి 4తు, సున్నపుతేటనేరు కలిపి త్రాగించుము.

లేక వావిలాకు పసరు నేరు, సొంటి 2తు, పిప్పళ్లు 1తు, మిరియాలు 1తు, చేదు జీలకర్ర 2తు, ముసాంబ్రము ½తు, మహిసాక్షి 1తు, కారపుపాలు నేరు కలిపి త్రాగించుము.

కడుపునొప్పి (Colic)

ఆ॥ వె॥ పశువున్నమేత మూన బరగ కాళ్లుముడిచి
మూల్గుచుండు తనను కాళ్ళనుంచి
మేతజీర్ణింపక చెడువాతమగును
కడుపునొప్పి వచ్చి గాసిజెందు॥



పశువు ఎండుగడ్డిని,పచ్చిగడ్డిని వెంటవెంటనే మేయుటచేతను ఆతురతతో ఆంగిన మండ్లచెట్లు, కంప జాతులను తినుటచేతను, ఎల్లపుడు చల్లనినీటిని త్రాగుట చేతను, పేగులలో జీర్ణముకాని పదార్థములు నిలుపయుండుటచేతను, వాయుపూరితముగా కడుపుబ్బరముగా నుండునపుడు పనిచేయించుటచేతను, మత్తుపదార్థములు పేగులలో

ఆకాలపువాన ఆరికలకూడు.

చిక్కి-కొనిపోయి బాధ కలుగుటవలనను, తవుడు, బొన్నలు, పల్లు, మున్నగు గట్టి పదార్థములు మిక్కిటముగా తిని జీర్ణము కాకపోవుటవలనను, ఈ వ్యాధికలుగును.

లక్షణములు

పశువు మేత మేయుట మానును. ఏమియు తోచక పరుండును. ముఖ్యముగా పశువు తలను ఎడమ డొక్కదగ్గర ఆనించి మూల్గుచు వెనుక కాళ్లతో తన్నుకొనుచు, వెన్నును విరచుచు, పడుకొనుచు, లేచుచు, తోకనుఎత్తుచు, మాటిమాటికి మూత్రమును పోయుచు, పేడపలుచగ గాని గట్టిగాని ఆసలు వేయకుండగ గాని యుండుచు, అప్పుడప్పుడు పండ్లు కొరుకుచు బాధపడుచుండును.

చికిత్స

ఈ వ్యాధి ఏకారణము వలన వచ్చినదో, ఎవరిస్థితిలో నున్నదో, వెంటనే తెలియగునా? ఎంతకాలము పట్టును? అప్పుడప్పుడు వచ్చిన ఏ లక్షణములతో నుండును? ఏమి మూ అవసరమా? మున్నగు విషయములను పరీక్షించి తగిన చికిత్స చేయవలెను.

ఆరంభములో ఉప్పుచేరెడు, వాము ఆరసోలెడు, ఇంగువ 4 తు, కలిపి సేరు న్నర గోరువెచ్చని నీటిలో కలిపి ఒక మోతాదుగా యివలెను.

పేడ వేయక మలబద్ధకముగానున్నపుడు సబ్బునీటితో ఎనిమా చేయుట మంచిది.

లేక గచ్చాకురసము అర్ధసేరు, ఇంగువ 4 తు, కలిపి త్రాగించవలెను.

లేక దీర్ఘకాలపు నొప్పిగానున్న సొంటి 1 తు, మిరియాలు 2 తు, పురంజీవాము 2 తు, సోడాఉప్పు 1 తు, వాయులవంగాలు 1తు, నీరు సేరున్నర కలిపి రెండుదినముల కొక మోతాదుగా యివలెను.

లేక నొప్పిచే తన్నుకొనుచుండిన గాడిదగడపాకు పసరుగాని, వాముపాటరుగాని యివ్వవలెను.

మలబద్ధకము (Constipation)

పశువులయొక్క తత్వములనుబట్టి అప్పుడప్పుడుగాని, ప్రతిదినముగాని మలబద్ధక మేర్పడును. ఈ వ్యాధికూడ అనేక కారణములవలన రావచ్చును. పేగులు సరిగా పని చేయక పోవుటవలనను, అనారోగ్యమగు మన్యప్రదేశములలో నుంచుటవలనను, మేత, నీరు సరిగా పెట్టక ఎల్లప్పుడు ఎండలోనుంచి పనిచేయుటవలనను, పేగులు ఆరిపోవుట వలనను మలబద్ధకము కలుగును. పశువు ఆనారోగ్యముగా నున్నపుడెల్ల యీ వ్యాధి కలుగును.

లక్షణములు

పశువు నాలుకపై ఒకవిధమగు పొరగ్రమ్మును. మలము గట్టిగా వేయుచుండును. ఆకలి తగ్గును. మందమతిగా నుండును. నెమరు సరిగా వేయదు. తోక నప్పుడప్పుడు ఎత్తుచు ముక్కుచుండును. జ్వరముకూడ యుండును. ఆపానవాయువులు విడచుచుండును.

చికిత్స

ఆరంభములో చింతపండుపులుసు నీరు, ఉప్పు చేరెసు, గోరువెచ్చని నీరు నీరు కలిపి త్రాగించుము.

లేక ఆర్థసేరు ఆముదములో 40 చుక్కల నేపాళమునూనె కలిపి ఈయవలెను.

లేక నల్లజీడిగింజలు కొట్టినవి 15న్ను, పాలు సేరున్ను కలిపి కాచి వడపోసి త్రాగించవలెను.

లేక ముసాంబ్రము 1 తులము, నేలవేము 2 తులములు, ఉప్పు 6 తులములు, సొంటి 2 తులములు కలిపి సేరు వేడినీటిలో కలిసి ఈయుము.

లేక ఆముదము సేరు, ఎండుమిర్చి గుప్పెడు, ఆల్లము 2 తులములు కలిపి కాచి వడపోసి త్రాగించవలెను.

తీవ్రంగా ఆనుషంగికచికిత్సలు చేయవలెను. విరేచనములైతరువాత బలముగల నోలికపదార్థములను, పచ్చిగడ్డి పెట్టవలెను.

విరేచనములు (Diarrhea)

ఆ॥ వె॥ కడుపునొప్పికల్గి కలతజెందుచునుండ
పలుచ వేడవేయు బాధతోడ
మేత నెమరుమాని మిగుల మందతనుండు
వాతమైన భువిని బాధలేదు.

ఈవ్యాధి మేతలోపమువలనను, ఆహారదోషములోను, పేగులలోను ఒకవిధముగు పురుగులుండుటవలనను, పచ్చిక మేయుట వెంటనే ఎండగడ్డి మేయుటవలనను, వర్షము పడినతరువాత పచ్చిగడ్డి తినుటవలనను, ముక్కిపోయిన గడ్డి, కాడలు, పురుగులుపడిన తవుడు, నిలువయున్న పిండి పదార్థాలు తినుటవలనను కలుగును. ఇంకను పెద్దరోగము వున్నను తదితర రోగములలోకూడ ఈవ్యాధి రావచ్చును.

బీటికి కురిసిన వర్షము ఆడివిగాచిన వెన్నెల.

లక్షణములు

పలుచగా పేడవేయుటయే దాని ముఖ్యలక్షణము. కడుపునొప్పి, ఆకలిలేమం దుట కలుగును. వేడిజేసి పారుదు ముడ్డితీపుతో ముక్కుచుండును. వాతముజేసి పారు చుండిన ముడ్డితీపుయుండదు. దుర్వాసన బంకతోగూడిన నెత్తురుకూడ యుండును. విరేచనములగుటలది మలపదార్థము తగ్గును. చెవులను క్రిందాడవేయును. నల్లకప్పు వేయును. దినమునకు 10 లేక 15 పరకు విరేచనములగును. నెమరు మానును. మూల్గు చుండును. డొక్కలు దిండుగానిపోవును. ఆంటుగోగములలో పద్ధు విరేచనముల లక్షణములు మరొకవిధముగా నుండును.

చికిత్స

ఆరంభములోనే నేరు ఆముదమును యిచ్చిన లోపలి మలమంత కదలిపడిపోయి వ్యాధి తగ్గును.

లేక పచ్చితుమ్మచెక్కరసము, పచ్చినేరేడుచెక్కరసము, పచ్చివేపచెక్కరసము మూడు ఆర్ధసేర్ల రసము తీసి నిమ్మకాయంత వెన్న కలిపి ఒకటి రెండు మోతాదులు యిచ్చిన తగ్గును.

లేక కవిరి 2 తులములు, మాచికాయలు 2 తులములు, సీమనున్నము 4 తుల ములు, గంజాయి 1 తులము, నల్లమందు పావుతులం, కలిసేరు నేరునూర కలిపి పారుడు తగ్గువరకు రెండు మూడు మోతాదులిచ్చిన తగ్గును.

లేక మాచేడుగుజ్జు 10 తులములు, కవిరి 2 తులములు కలిపి నూరి సేరు నీటిలో కలిపి ఈయవలెను.

లేక కర్పూరము పావుతులము, ఇగువ 1 తులము, సొంటి 1 తులము కలిపి సేరు జొన్నకలితో పెట్టును.

లేక కొసినిగింజలను నీటిలో నానవేసి పిసిగి క్రాగించిన ముడ్డితీపుకుగ్గి విరేచన ములు కట్టును.

లేక పయిడిప్రత్తిఆకురసము సేరు, మజ్జిగసేరు కలిపి కాచియిచ్చిన తగ్గును.

షరా :—ఈ వ్యాధి కొకవలన పారుదున్నది, లేక వాతమువలన పారుచున్నది, లేక తదితరవ్యాధులవలన పారుచున్నది బాగుగా పరీక్షించి అనుభవముతో చికిత్స చేయవలెను. కొకవలన పారిన అంత ప్రమాదములేదుగాని వాతమువలన పారిన శీత లములోనికి వచ్చి ప్రమాదము కలిగించును. విరేచనములగుచోట ఎప్పటికప్పుడు పరి శుభ్రము చేయుచుండవలెను. యెక్కువగానై నీరసించిన, జొన్నజావలో సారాయి,

సొంటిపొడి కలిపి పెట్టవలెను. ఆంగ్లేయి చికిత్సలో క్లోరోడైన్నుగాని క్యాంఫర్ డైన్నుగాని తడవకు ఆరడోన్ను పరకు నీరు నీటిలో కలిపి ఈయవచ్చును.

రక్త విరేచనములు (Dysentery)

ఈ వ్యాధి శీతోష్ణస్థితిగతులు మారునప్పుడు తరచుగా వచ్చుచుండును. పశువులు క్రొత్తగడ్డి తినుటవలనను, కొవ్వాలలోని క్రొత్తనీరు త్రాగుటవలనను, కొన్ని సమయములలో అతిపోడిదేయుటవలనను, జీర్ణముకాని పదార్థములు జీర్ణకోశములో నిలువయుండుట వలనను, ఒక విధమగు పురుగులు పేగులలో నుండుటవలనను ఈ వ్యాధి కలుగును.

లక్షణములు

ఈ రోగము ఆకస్మికముగా కలుగును. పశువునకు చలిసోకును. మలమువెంట చీము నెత్తురు పడుచుండును. గుదస్థానమున బాధయుండును. కడుపునొప్పిచే పండ్లు కొరుచుచుండును. పచ్చిమాంసపు ముక్కలవలె నుండు చిన్నచిన్న నెత్తురుకండలు విరేచనములతో పడుచు దుర్వాసనగా నుండును. పేగులపై ఒత్తిన బాధగానుండును. పగలుకంటె రాత్రులందు వాతమువలన పశువు బాధపడుచుండును. పేగులు ఆరచుచుండును. వ్యాధి ముదిరినతోలి తుష్కించును. దుర్వాసనగల చెమట శరీరముపై పుబుపును. తగిన చికిత్స చేయనిచో మరిపోవును.

చికిత్స

ఈ వ్యాధికి జాగ్రత్తగా సంరక్షణ చేయవలెను. పగరు పదార్థములను, కొవిన నీటి నిచ్చుచుండవలెను.

ఆరంభములో పెసరగుగిరు తెవ్వెము లేక మానెము, పేరిసేయి సోలెడు, ఉప్పు 4 తు. కలిపి పెట్టవలెను.

లేక ఆరటిపువ్వులరసము ఆసోలెడు, పెరుగు ఆరసేరు, వెన్న 5 తు, కలిపి ఒకటి రెండు మోతాదులు ఈయవలెను.

లేక ఆవుపాలు ఆరసేరు, హారలికుచూర్ణము $\frac{1}{2}$ తు, కవిరి 1 తు, వరిపిండి సోలెడు కలిపి పెట్టును.

లేక ఎట్టకలువ దుంపలు క్రొక్కి ఆరవీసెడు రసముతీసి, నేరు బొప్పకలితో కలిపి కొంచి విరేచనములు తగ్గువరకు నాలుగుగంటల కొక మోతాగు ఈయవలెను.

లేక నీరుల్లిపాయలు 25 తు, పెరుగు ఆరసేరు, మెంతిపొడి 2 తు, వెన్న నిమ్మ కాయంత కలిపి పెట్టును.

రెండేండ్లయెండ మూడేండ్ల మురుగు వుండదు.

లేక ఉడకబెట్టిన నీరుల్లిపాయలు 15 తు, పిచ్చిబెండాకు గుప్పెడు, నల్లమందు $\frac{1}{4}$ తు. కలిపి మెత్తగానూరి పెట్టుము.

లేక క్యాంఫర్ డైన్ గాని క్లోరోడైన్ గాని ఒక ఔన్సు, నేరు నీటిలోకలిపి ఒకటి రెండు మోతాదులు ఈయవలెను.

హెచ్చరిక

లోకను, ఆసనమును వేడినీటితో కడుగుచుండవలెను. ఆహారము జీర్ణము కలుగ జేయునదిగా పెట్టవలెను. నీరు కాచి పెట్టవలెను. దుర్వాసనయున్న సాంబ్రాణిపొగ వేయుము.

పాండురోగము

పశువునకు తగినంత ఆహారము పెట్టకపోవుటచేతను, చీకటికొట్టములో ఎల్లప్పుడు నుంచుటచేతను, తగినంత గాలి లేకపోవుట చేతను, సోమరితనముగా ఎల్లప్పుడు నీడను పశువులచావడిలో నుంచుటచేతను, రక్తమునందుండు ఎఱుపు కణములు తగ్గుటచేతను ఈ వ్యాధి కలుగును. రక్తమునందలి దౌర్బల్యమే దీనికి ముఖ్యకారణము.

లక్షణములు

పశువు శరీరకాంతి పాలిపోవును. సామాన్య జ్వరముండును. కండ్లరెప్పలు చూచిన రక్తములేక తెలుపురంగుగానుండును. నాలుక, పెదవులు, కనురెప్పలు, చర్ముము మున్నగు భాగములన్నియు పాలిపోవును. వ్యాధిముదిరినకొలది బరువుతగ్గును. ముఖమువాచును. రక్తము క్షీణించినకొలది అవయవములలో అస్వస్థతకొందును. క్రమేపి పక్షవాతముకూడ రావచ్చును. క్రమక్రమముగా కృశించి కొన్నాళ్లకు మరణించును.

చికిత్స

బలము, రక్తవృద్ధి కలుగజేయు పదార్థములను పెట్టుచుండవలెను. గాలి ధారాళముగా వచ్చు ప్రదేశమునందుంచవలెను.

ఆన్నభేది 1 తు, విషముష్టిగింజలపొడి 2 తు, సోడాఉప్పు 1 తు, పురంజీవాము 1 తు, ఉప్పు $2\frac{1}{2}$ తు, పసుపు $\frac{1}{2}$ తు, కలిపి ఉదయసాయంకాలములందు గోరువెచ్చని నీటితోగాని, బెల్లముతోగాని పెట్టవలెను.

లేక జిల్లేడుమొగ్గలపొడి $\frac{1}{2}$ తు, వాము 4 తు, మిరియాలు 1 తు, సొంటి 1 తు, ఇంగువ $\frac{1}{2}$ తు, కలిపి పై మాదిరిగనే పెట్టవలెను.

లేక విషముష్టిగింజలపొడి 2 తు, వేలవేము 1 తు, ఆన్నభేది $1\frac{1}{2}$ తు, పసుపు $\frac{1}{2}$ తు, కలిపి పై మాదిరిగనే పెట్టవలెను.

లేక మహిసాక్షి 1 తు, కటకరోహిణి 1 తు, సొంటి 1 తు, ఉప్పు 3 తు, కలిపి దాణాలోగాని, వేడినీటితోగాని పెట్టవలెను.

జలోదరము

రోగము పశువులకు దుర్బలత్వమువలన కలుగును. ఇంకను వేసవికాలమందు మేత సరిగా దొరకక తొలకరించగనే మిక్కుటముగా తినుటచేతను, వర్షాకాలమందు నూతనముగా చిగిర్చి నీటిమయమై యుండెడు పచ్చికతినుటచేతను, ఎల్లపుడు చలిగాలిలో నుంచుటచేతను, శ్వాసకోశములలో అస్వస్థత యేర్పడుటచేతను, రక్తహీనతచేతను, కలుగును. ఈ జాడ్యము పశువు రొమ్మునకు, కడుపునకు మాత్రము ముఖ్యముగాసోకును. ఇదే గుండెకు సోకిన గుండెనంజు యందురు.

లక్షణములు

ఆరంభములో పశువు రక్తనాళములలోని రక్తము సరిగా ప్రసరించకపోవుటనలన ఆయా భాగములు ఉబ్బును. ఆ ఉబ్బిన భాగములను వ్రేళ్లతో నొక్కినయెడల గుంటలు పడును. జ్వరము తక్కువగా నుండును. నోటినుండి చొంగ అప్పుడప్పుడు పడుచుండును. నోరు దుర్వాసనగా నాలుక తెలుపుగానుండును. పశువు పనిచేసినపుడుగాని, ఎండలో నున్నపుడుగాని, వేడిజేసినప్పుడుగాని రొప్పుచుండును. వ్యాధి ముదిరినకొలది ఎండలో పనిచేయించిన రొప్పుచు నోటినుండి చిక్కని చొంగవంటి పదార్థము పడుచుండును. చిన్నదూడలకు కడుపుదగ్గరగా నీరుచేరి ఒత్తిన మెత్తగానుండును. పశువు ఆరమేత మేయును. కాళ్లుగాని, ముఖముగాని, రొమ్ముగాని, దవుడక్రిందగాని లేక భాగములన్నియుగాని వీరున్నట్లు కనపడుచుండును. వ్యాధి ముదిరినకొలది పశువు క్షీణించుచుండును. కనురెప్పలు, చీలమండలు, మూతి మున్నగు భాగములలో వాపుయేర్పడును. ఈ వ్యాధి కొన్ని వేళలవరకు యుండి పశువును బాధించును.

చికిత్స

నూదితో లోపలి నీటిని తీసివేయవచ్చునుగాని అనుభవముగల వైద్యులచే చేయించవలెను. ఆరంభములో సొంటి 1 తు, ఆన్నభేది $\frac{1}{2}$ తు, విషముష్టిగింజలపొడి 1తు, వేలవేము 1 తు, ఉప్పు $2\frac{1}{2}$ తు, కలిపి చూర్ణముచేసి ప్రతిదినము ఈ మోతాదు వంతున వారము దినములు పెట్టుచు జీర్ణశక్తికిలుగు పదార్థముల పెట్టుచుండవలెను.

లేక ఆరెదొండాకు పసరు అర్ధసేరు, మిరియాలపొడి 1 తు, సొంటి 1 తు, వెల్లుల్లిపాయలు 1 తు, పసుపు $\frac{1}{2}$ తు కలిపి పైమూదిరిగనే నాలుగు దినములు పెట్టవలెను.

లేక ఆవుపాలుగాని, గేదెపాలుగాని సేరు, తెలికపిండి సవాసేరు కలిపి ఒక పూట నానిచ్చి పెట్టవలెను.

శనివారపునాన శనివారం విడుచును.

లేక కర్పూరము ¼ తు, యష్టిమధుకము 1 తు, ఇంగువ 1 తు, బెల్లం 6 తు, కలిపి అప్పుడప్పుడు నాకించుచుండవలెను.

గర్భశూల

ఈ వ్యాధి చిన్న పశువులకు వచ్చును. చాలా దినుసులు, కందులు, ఉలవలు, మినుములు మున్నగునవి ఎక్కువగాతిని మరల పచ్చిగడ్డి తదితర పొట్టుధాన్యములు తినుట వలనను, క్రొత్తగడ్డి, కొడ తినుటవలనను, వాతరోగము వలనను, అజీర్తివలనను జీర్ణము కాకుండగనే ఆహారము మరల తినుటవలనను, పెసరు సరిగా పేయకపోవుటవలనను, చలిగాలిలోను, వర్షములోను ఉండుటవలనను రావచ్చును. ఈ వ్యాధి కొన్నిరోజులు గాని ఒకటి రెండు మాసములుగాని ఉండును.

లక్షణములు

ముఖ్యముగా ఈ వ్యాధిలో విరేచన పూర్వక జీరుగుతో కొద్దిగా పడుచుండును. శూలనొప్పి వచ్చినపుడు కాళ్లనుజాపి తన తలను పొత్తికడుపునకు ఆనించి మూలుగుచు దీనముగా చూచుచుండును. పెనుగుపాట్లు ఉబ్బరముగా నుండును. అప్పుడప్పుడు నోటి నుండి చొంగపడుచుండును. ఎన్నిపర్యాయములు ఎన్ని మాచేసినను విరేచనముకాదు. పశువు లేచుట, పండుకొనుట, మూల్గుట, వెన్నువిరుచుకొనుట, ఆపానవాయువులు విడచుట, క్రమేపి వ్యాధిముదిరి మరణమునకు సిద్ధమగును.

చికిత్స

ఈ చింతామణిలో చెప్పిన రోగనిదానములలో పశువుయొక్క తత్వమునుబట్టి కొన్నిలక్షణములు లేకపోవచ్చును. మరొకరీతిగా మారవచ్చును. అంతమాత్రమునకే ఈ గ్రంథమును విమర్శించరాదు. మీ అనుభవమునుబట్టికూడ చికిత్స చేసికొనుట మంచిది.

గర్భశూల గల పశువునకు ముందువిరేచనమయ్యే మాత్రమును చూడవలెను. ఈ విరేచనమగుటకు ఆతురతతో రైతులు వివిధచికిత్సలు అనగా కొబ్బరినూనె, వంకాయలు, నల్లేరు, పందిపెంట, జెముడుకొడలరసము మున్నగు వస్తువులు పెట్టుటవలన మలము గట్టిపడి దీర్ఘవ్యాధిగా నై మరణమునకు సిద్ధమగును.

ఆరంభములోనే నల్లజీడివిత్తులు 15 మొత్తగాదట్టి నేతి గేదెపాలలో కలిపి కాచి ఒక్కపర్యాయమే ఈయవలెను.

లేక రెండుగిద్దల ఉప్పును, కారపుపాలతో కలిపి గోరువెచ్చగా నుండునట్లు ఒక్కపర్యాయమే త్రాగించవలెను.

ఉప్పుతో తొమ్మిది ఇంటనుండిన, శనివారపు జడి కష్టము పెట్టుకదు.

లేక సేపాలగింజలనూనె 60 సుక్కలున్ను, ఆముదము సేగున్ను కలిపి ఈయ వలెను. ఈ రీతిగా గాఢవిరేచనమగునట్లు ఒక మోతాదు యిచ్చిన లోపలనున్న చెడు మలమంతి పడిపోయిన తరువాత ఏ వాయురసమో, ఏ సాంటి రసమో, ఏ ఇంగువపాలో, దినమున కొక మోతాదును యిచ్చుచు జీర్ణమగు తేలిక పదార్థములను పెట్టుచుండవలెను. కాచిన నీటిని దాహముగా నీయవలెను.

కారిజవ్యాధి

స్వభావము

పశువు శరీరములందలి ప్రధానావయవములలో కారిజము నొకటియైయున్నది. ఈ అవయవముయొక్క భాగముపై పశువుయొక్క సౌఖ్య మాధారపడి యున్నది. జీవితము నందలి సౌఖ్యపదవి నిర్మాణము నొనరించుచున్నది. ఈ అవయవముయొక్క స్వస్థత జెడినయెడల పశువు సుఖముగ నుండజాలదు. ఆరోగ్యస్థితియందు దీని పరిమాణము మారుచుండును. ఈ అవయవముయొక్క ముఖ్య వ్యాపారము పశువు తిను త్రావ్య పదార్థములను రక్తమునందు గలియునట్లు జేయుటకు నుపయోగించు పైత్యద్రవమును గ్రహింపజేయుటయై యున్నది. ఈ పైత్యద్రవము స్వాభావికముగ విచేచనకారిగను, ఆహారము క్రుళ్ళకుండ జేయునట్టిదిగను పరిణమించుచున్నది. ఈ కారిజవ్యాధి పశువులకు ఆప్పుడప్పుడు సోకుచుండును. ఈ వ్యాధి పల్లపు ప్రదేశములలోను, పట్టి నేలలలోను మేయు జంతువులకు ముఖ్యముగా కలుగును. జంతువులయొక్క కారిజములో నొక నిధ ముగు పురుగు లుండుటచేత ఈ వ్యాధి యేర్పడును ఈ వ్యాధి ఎక్కువగా చిన్న జంతువు లకు వచ్చుచుండును. పశువులను క్రిక్కిరిసి కట్టుటచేతను, శీతాకాలపు వానలును వస్తువులు మేపుటవలనను ఈ వ్యాధి కలుగును.

లక్షణములు

ఇది మిక్కిలి చెడువ్యాధియైయున్నది. దీని ఆరంభములో కనిపెట్టుట కష్టము. జబ్బుపడిన జంతువు నడుముపైన చెయ్యిపెట్టి నొక్కినయెడల చర్మము క్రిందపెట్టి నట్లు శబ్దము కలుగును. కన్ను, ముక్కు, నోరు మొదలగువానిలోనుండు శ్లేష్మపొర లు పాలిపోవును. పశువు శరీరముపైనున్న రోమము రాలిపోయి కండ్లదృష్టి తగ్గ వచ్చును. గొంతులో నీరుపట్టి ఊబ్బి కనబడవచ్చును. పెద్దపొట్ట విస్తరించును. విరే చనములు ప్రారంభమగును. నాలుక బడసాలిపోవును. విరేచనములచే పశువు పరగ పడి మృతినొందవచ్చును.

చికిత్స

అన్నభేది 1 తులము, సాంటి 2 తులములు, నేలవేము 3 తులములు, వేడినీరు అర్ధసేరు కలిపి 4 దినములు త్రాగించవలెను.

ప్రొద్దున్నే వచ్చిన దుట్టా ప్రొద్దున్నే వచ్చినవాని నిలువదు.

లేక నవసాగరము 1 తులము, వాము 10 తులములు, పిప్పి ఆర్ధసేరు కలిపి 4 దినములు త్రాగించవలెను.

లేక కృష్ణతులసిఆకురసము పావుసేరు, ఒకపర్యాయము త్రాగించవలెను.

నస్యా :—చాలినంత ఎండుమేతతో ఉప్పుచేర్చి పెట్టవలెను.

మలమూత్రబంధ రోగము

ఈ వ్యాధి అతివేడిజేసినాని, వాత రోగములవలనగాని, తదితర వ్యాధులలో రేపైన సంధిగుణములు పుట్టినపుడుగాని ఈ వ్యాధి కలుగుచుండును. కడుపు బాగుగా ఉబ్బును. ఊపిరి ధారాళముగా విడువలేను. మలమూత్రములు రెంటిని బంధించును. పశువు ఆసనము ఉబ్బును. పశువు మూత్రశోకము వానును. పశువు చెప్పరాని బాధ పడును. కండ్లను తేలవేయును. ముక్కుకుండును. అతివేడి యుండును. ఈ వ్యాధి సాధారణముగా చికిత్సవలనుండదు.

చికిత్స

వెంటనే విచక్షణమునకు మందీయవలెను.

సొంటి ఆర్ధసేరుపావుసేరు, ఉప్పు చేరెడు కలిపి పాడిచేని శేరు పాలలో కలిపి త్రాగించవలెను.

లేక ఆవిసెనూనె ఆరవీసెడు త్రాగించవలెను.

లేక మేకపిరుడు పావుసేరు తెచ్చి పశువు ముక్కురంధ్రములలో పోయుము.

లేక ఆవాలు, సబ్బు మెత్తగా నూరి గుడ్డకు పట్టించి మూత్రద్వారములోనికి తోయవలెను.

లేక నారింజకాయంత ఆవు వెన్న సేరు నీటిలో బాగుగా కాచి త్రాగించవలెను.

నస్యా:—పై మందులు దినమునకు రెండుమూడుసార్లు ఉపయోగించవలెను.

గుండ్రని పురుగులు

ఇవి తెలుపురంగుగానుండి శరీరముయొక్క లోపలిభాగమున సీరుగ లిగియుండును. ఈ పురుగులు పశువుయొక్క కాలేయములోను ఊపిరితిత్తులలోను ఉండును. ఈ పురుగులుండుటచేత శరీరావయవము లంతగా పనిచేయజాలవు. ఒకవేళ వానిలో పెదదిగానుండు పురుగు చితికినయెడల దానియందలి విషద్రవము పశువుయొక్క కడుపుభాగమందైన, రొమ్ముభాగమందైన పడుటవలన పశువు మరణించును. ఈ పురుగులు లెక్క

ప్రాగ్దిన వచ్చిన వర్షం ప్రొద్దుగూకి వచ్చిన చుట్టం పోరు.

సాధ్యమగా నుండునేగాని జంతువునకు వ్యాధిని కలుగజేయునంత గొప్పవిగా నుండుట లేదు. మాదిగలు మాంసముకొరకై జంతువు కోసిశపుడు లోపల పిప్పుగులు ఆసేగము చేరియుండును. ఈ పురుగులుండు జంతువుల మాంసము హానికరము. ఈ పురుగులు కనబడిన భాగము కోసి పుక్కలకు వేయరాదు.

చికిత్స

ఈ పురుగులు హానికరములు గాకపోవుటచేత ఈ వ్యాధి విషయమై సరిగా గుర్తించుట చాల కష్టము. పశువునుకోసి పరీక్షించినప్పుడే ఈ వ్యాధి విషయమై తెలిసి కొనవచ్చును. ఈ పురుగు లుండిన కారిజముగాని, నురుగుదబ్బలుగాని కాల్చివేయుట మంచిది.

పశువు శరీరములో పైన చెప్పిన పురుగులు పట్టకుండ నుండుటకు ఉప్పుగాని గంధకపుపొడిగాని పెట్టుటమంచిది. ప్రతి రైతు కూడ దినమునకు చేరెడు ఉప్పు దాణా దినుసులలో పెట్టినయెడల యేవిధమైన పురుగులు పట్టవు. ఈ జాడ్యముచే బాధపడు దుర్బలమగు జంతువులకు ఆహ్నభేది, వేలవేము, సొంటి, ఉప్పు ఈ పదార్థములు ఔషధ ప్రమాణముగా బలము పచ్చువరకు ప్రతి దినము పెట్టుచుండవలెను.

కర్పూరతైలము ఆముదము సమభాగములు కలిపి త్రాగించవలెను.

వేపాకుపసరు ఉప్పు కలిపి త్రాగించవలెను.

ఆహారకోశములో నుండు పురుగులు

ఇవి పశువు ఆహారతిత్తిలో ప్రవేశించి ఒక విధమైన రోగము కలిగించును. ఈ పురుగులు జలగ ఆకారముగా నుండును. ఈ వ్యాధి పల్లపు ప్రదేశములోనుండు పశువులకు తరచుగా వచ్చుచుండును. మొదట పశువు బాగుగా బలియును. తరువాత దుర్బలపడి పాండుపుట్టి రక్తహీనమై కృశించి చనిపోవును.

చికిత్స

ఈ వ్యాధిగల పశువునకు బెల్లపు పానకము అప్పుడప్పుడు త్రాగించుట మంచిది. లేక దానిమ్మచెక్క కషాయము త్రాగించవలెను. లేక దుష్టపాకు రసము త్రాగించవలెను.

రొమ్ము నొప్పి

దీనినే రొమ్మపట్టు, రొమ్ముగడిలబడుట యందురు. పశువులను విసుగు విరామములేక ఎక్కువ బరువులు కేనీ బండ్లు తోలుటచేతను, చలిగాలి సోకుటచేతను, తీవ్రగాలి సోకుటచేతను, వివాహములకు గుడిసెబండ్లు కట్టి ఎద్దులను సరాగా కన్నుమిన్ను గానక తోలుటచేతను, ఇనుపనాగళ్లతో దున్నుటచేతను, కిరాయిబండ్లవారు ఎక్కువ

ధాన్యపుబస్తాలవేసి బరువగానుండు బజారులలోనూడ తోలుటచేతను, నూటినూటికి బరియెములపైన కొతులు తమ చెండు కర్రలతో కొట్టుటచేతను ఈవ్యాధి కలుగును.

లక్షణములు

ఈ నొప్పి ప్రారంభమైనవెంటనే జ్వరము సోసును. దగ్గుచుండును. దగ్గునప్పుడు బుసకొట్టుచుండును. పశువు ఎల్లప్పుడు పండుకొనుటవు ఇష్టపడుటగాని, నిలుచుండుటవు ఇష్టమును చూపింపదు. శ్వాసోత్పత్తియను అంగములవు పలువిధములైన వాపు సంకటములు సంభవించుచుండును. రొమ్ముభాగము చాల బాధగా నుండును. రొమ్ము ముక చాల పచ్చిగానుండి అప్పుడప్పుడు నోటివెంట నురుగుగాని, తెమడగాని పడుచుండును. వ్యాధిని గ్రహించలేక పశువుతో పనిచేయించినయెడల రక్తప్రచారమున కాటంకము కలిగి ఊపిరాడక పశువు చనిపోవును.

చికిత్స

తాటిబెల్లము ఆరపీసి, జిల్లేడుమ్రానుపాలు ఆర్కసీరుశవటాము కలిసి తొక్కి నెమ్మదియగునవరకు పెట్టును.

లేక ఉలవపిండి ఆరసోలెడు, తాటిబెల్లము ఆరపీసి, తెలికపిండి సవాసేరు, ఉప్పు చేలెడు, కొడిపెట్ట త్రొవ్వ సంపేరు కలిసి తొక్కి ప్రతిదినము ఉదయ సాయంకాలములందు కొడిగ్రుడ్డంతి వంతున పైపుంరు వద్దువవు పెట్టును.

లేక ఉప్పిచెక్క 8 తులములు, పసుపు 1 తులము, ఉలపిండి సోలెడు, కలిపి దంచి రెండు దినములు పెట్టవలెను.

లేక తక్కాడుపేరుపాలు 8 తులములు, జిల్లేడుపువ్వులు 2 తులములు, తాటి బెల్లము సవాసేరు కలిపి పెట్టవలెను.

హెచ్చరిక

రోగముగల పశువును త్రొత్తపాకలో నుంచి వేడికాపులు రొమ్మున కీడు ప్రక్కల కాచవలెను. పశువు ఎదరాలదగ్గరకూడ బాగుగా కాపులు తీయుట మంచిది. కాపులు తీయునపుడు తడిలేకుండ పొడిగుడ్డలో వేయించిన యిసుకగాని, ఉప్పుగాని వేసి తీయవలెను. ఆవశరమున్నయెడల ఆవాల పట్టుగాని, లేక గురివిందాపు పసరులో పిన్న కలిపిగాని, లేక సబ్బు నున్నము సమానభాగములుగా నూరి పట్టుచేయుము.

రక్తశూల

ఈ రోగము పశువు పెదవు చెడుటవలనను, ఎండలోను, వడగాడ్పులలోను పశువును పనిచేయించుట వలనను, వేడిని గలిగించు దాణాదినుసులను మేపుటవలనను, పశువులకు కలుగును.

కత్తెరపోటుపశు కడలపారుతుంది.

లక్షణములు

పశువునకు జ్వరము తగులును. గొంతునాళములు చాల వేడిగా నుండును. దేహము కృశించును. ముక్కులనుండి, నోటినుండి, ఆసనమునుండి చెత్తగల పదుచుండును. పశువు మేత మేయదు. ఒకవిధమైన కూత కలిగి పశువు చాల బాధపడుచుండును. తూల్గును. పండ్లు కొరుకును. రక్తము స్రవించినకొలది పశువు సిరసించును. నోరు దుర్వాసన కొట్టును. కాళ్లు పట్టివేయును. వ్యాధి ముదిరినకొలది పశువు నడువజాలదు. సరియైన చికిత్స చేయనిచో వెంటనే చనిపోవును.

చికిత్స

ఈత గుంజు—ఆరపీసు, పంచదార—ఆర్ధసేరునవటాను కలిపి ఒకసారిపెట్టుము.

లేక నేరేడుచెక్కరసము—ఆర్ధసేరు, ఆవుపాలు—ఆర్ధసేరు ఈ మోతాదు వంతున కలిపి రెండుసార్లు త్రాగించవలెను.

లేక ఆముదపువేళ్లు—2 గుప్పిళ్లు, పల్లేరువేళ్లు—2 గుప్పిళ్లు, దర్భవేళ్లు—1½ గుప్పిళ్లు, వెల్లువేళ్లు—3 గుప్పిళ్లు, నూరి కషాయము కాచి ఆర్ధసేరు ఆవుపాలలో కలిపి ఒకసారి త్రాగించవలెను.

లేక ఆర్ధసేరు గేదె మూత్రము రెండుపూటలు త్రాగించుము.

లేక ఆడగుంట్టపు లద్దె గిడ్డిలోవేసి నిండగా వచ్చిన రసములో వేయి చిన్న యింగువ తులము కలిపి ఒకసారి త్రాగించవలెను.

లేక ఉత్తరేణి ఆపపసరు—గిద్దెడు, ఆవుపాలు—ఆరసోలెడు కలిపి అప్పుడప్పుడు పోయుచుండవలెను.

హెచ్చరిక

ఈ వ్యాధిగల పశువును ప్రత్యేక స్థలమునందుంచవలెను. రక్తముకారు శరీర భాగములను పటిక లోషన్‌లోగాని, మేలుతుత్తు లోషన్‌లోగాని కడుగవలెను. ఈగలను మూగనీయరాదు. ఆర్ధసేరు పెరుగుగిళ్లలో ఆరసోలెడు పేరుపెయ్యి కలిపి తినిపించవలెను. లేక ఆర్ధసేరు నూకలజావ త్రాగించవలెను.

భావాయపుష్పముల పరాగశక్తి పనిచేయదు.

వాతరోగములు

పదునైదవ భాగము

చ॥ నసియగు వన్నెతగ్గి జగిచార నశించియు కప్పువేయగా
పసయునశించి దేహమును బాధచే సంకుచితంబు చేసెడిన్
పసరముజిక్కి పాదములు పట్టుచు వేయుచు బాధబొందెడిన్
మెనవుట తగ్గు కొన్నిటికి మేనుజిగుల్ మతిపెచ్చియుండెడిన్॥



శ్రీ॥ వ్యాధి ముదిరినకొలది వాయుగీళ్లు
పాడి పశువుల కయినను పాలుతగ్గు
పేడవాసన జగడుగా బెట్టుచుండు
వాతమందురు దీనిని నేతలెందు॥

కష్టకోలు యేకాకికి కష్టకంప కొట్టు కొన్నది.

రైతులలో చాలామంది మా పశువుశాల వాతము చేసినది, యేమియు తినుట లేదని మామూలుగా తదితరులతో చెప్పుచుందురు. వాతమును వ్యాధి దేనివలన వచ్చు చున్నదో, ఆలక్షణము లెట్లుండునో ఈ వాతములలో ఎన్నిరకములున్నవో, ఏయే వాతములలో పశువు లక్షణము లెట్లుండునో, ఏ ఆహార పదార్థములు తినుటవలన ఈ వ్యాధి వచ్చినదో మున్నగు విషయములు తెలిసికొనవలెను. వాత పిత్త కఫములు ((త్రిధాతువులు) పశువులలో కూడ గలవు గాన ఈ విషయము ఇదివరకే తెలుపబడినది గాన వివరముగా చూపుడు.

పశువులు తిను మామూలుఆహారముగాక ఆదనముగా బలముగలిగించు లొండంగి, పిల్లిపెసర, మినుము, కందిపొట్టు, శనగపొట్టు, తవుడు మున్నగునవి మితిలేకుండ మేపుట వలనను, వేసవికాలములో పిల్లిపెసర పొలములలో పశువులనుతోలి మిక్కుటముగా తినుపించుటవలనను, ప్రత్తిగింజలు, కొక్కొజొన్న పాలకండెలు, జొన్నసిండి, పాలు, మినపసిండి ఇంకా ఎన్నెన్నో రకరకాల పదార్థములు అల్లుళ్లపు పెట్టినట్లుగా ఈ పశువులకు పెట్టుటవలనను తప్పక వాతము కలుగుచున్నది. ఈ రీతిగా మేపిన పశువులకు తగినంత వ్యాయామము ఈయకపోవుట వలనను, చలిగాలిలో, ఎండలో నుంచుటవలనను ఈ వాతము వచ్చును. గాన పశుప్రదర్శనములకు వెళ్లాలని ఆన్నము, గుగ్గిళ్లు, గారెలు బూరెలు, పెయ్యి మినపసిండి వగైరా మనిషివలె పశువులకుకూడ గారాబముగా పెట్టే వారున్నారు. ఇటువంటివన్నియు పెట్టి ఆరే! మాగిత్తకు కాళ్లుపట్టినవిరా! వాతము చేసినదిరా! అని చెప్పగానే 74వస్తువులు ఏ కొండలమీదనో, ఎవరు చెప్పినకో తీసికొని వచ్చి ముద్దకొట్టి నోటిలో పెట్టుదురు. ఇట్లు పెట్టుటవలన వస్తువుల గుణముల ననుసరించి లోపల జీర్ణించుకోలేక నోయలేని ఆ పశువు పడే బాధ భగవంతునకెరుక. కాబట్టి ఇట్టి పశువులకు జాగ్రత్తగా చికిత్స చేయించవలెను. ఇవన్నియు నా అనుభవములోని మాటలు గాని చెప్పవలసి వచ్చినది. ప్రదర్శనములకు వెళ్లవద్దనిగాని వాటిని మేపవద్దని గాని చెప్పటకాదు. నేను స్వయముగా పై పదార్థములు పెట్టువారిని చూచితిని గాన తెలుపడమైనది. నేనుకూడ రైతుల మహాసభలలో ఈ విషయములగూర్చి ఉపన్యసించితిని గాన జాగ్రత్తగా మేపుడుగాక.

లక్షణములు

వాతమునందది పశువు దేహములో జీర్ణించిన రెండుమూడు సంవత్సరములకుకూడ రావచ్చును. ఆరంభదశలలో నల్లకుప్ప వేయును. ముఖ్యముగా పెన్ను, డొక్కల భాగము ముడుచుకొనును. ఆగమేఘ మేయును. కాళ్లు పట్టినట్లుండు. శరీరంగు మెరుపుగా నుండును. మేడ పలుచగాగాని, గట్టిగాగాని యుండి పులునువాసన కొట్టుచుండును. మలబద్ధకముండును. జ్వరము హెచ్చుచు తిగ్గుచు నుండును. క్రమేపి పశువు క్షీణించుచుండును. కండ్లనుండి కొన్నిటికి పుసిపిరుకొనును. అప్పుడప్పుడు పండ్లు కొరుకుచుండును. పశువు

ఏరుముందా ఏర్వాకపున్నమ ముందా.

తన తలను కడుపుపగ్గర పెట్టుకొని విచారకర్షముగా నుండును. కొన్ని వెన్ను విరుచుండును. అపానవాయువులుకూడ విడచుచుండును. క్రమేపి పశువు విగసించి చనిపోవును.

చికిత్స

ఆరంభములోనే ఏమిచేయుట మంచిది.

ఏరుపెసరాకు (పెరుగుచోటనుండును. ఇదిమొక గుబురుతీగ: సముద్రపు ప్రాంతములందును కొండల ప్రాంతములలోనుండును.) 8పిసెలు, మంచినూనె 4 పిసెలు, సొంటి, పిప్పళ్లు, మిరియాలు 15తులములు, తాటిబెల్లం 2 పిసెలు, ఉప్పు సోలెడు, పురుడిజీవాము సవాసేర కలిపి త్రొక్కి ఒకపండులోవేసి పక్వముదినములు భూమిలో పాతిపెట్టి తీసి ప్రతిరోజు సవాసేరమంచును తిరిపించిన చాలా బాగుగా పనిచేయును. ఇది నా స్వానుభవము.

లేక తమలపాకులు 50, ఇంగువ 2 తు, వెల్లుల్లి 4 తు. మెత్తగానూరి ఒకగొట్టు నువ్వులనూనెలోకలిపి రెండుదినముల కొకమోతాదుపంతున వారము దినములు యిచ్చిన తగ్గును.

లేక చేగొణితాపు (సేగుర్తాపు) పసరుసేసి, పసుపు 1 తు, ఇంగువ 2 తు, వెల్లుల్లి 8 తు, పురాసానినాము గుప్పెడు కలిపి రెండు దినములకొకసారి వంతున 10 దినములు పెట్టును. లేక లేలిగా తగిలిన పశువుతప్ప ప్రతిరోజు ఒక కొబ్బరి కాయను నిటిలోత్రొక్కి పాలుతీసి ఒకసేరున్న, సొంటి, పిప్పళ్ళు, మిరియాలు, ఇంగువ ఒక్కొక్కటి ఒక్క తులమువంతున కలిపి నాలుగురోజులుపెట్టిన తగ్గును.

లేక పచ్చి ఆల్లము 4 తులములు, ఉప్పు 6 తు, కొబ్బరిపాలుసేరు కలిపిపెట్టుము

లేక దుప్పుపాపపసగు ఆముసేరు, కడుగు సేరు, ఉప్పు 4 తు, కలిపి పెట్టుము. నాలుగు మోతాదులీయుము. దినమున కొకసారి మాత్రమే.

లేక వెంపలిచెట్ల రసము ఆర్ధసేరు, కలిసిరు సేరువంతున పదిరోజులు పెట్టుము.

లేక నల్లేరు నిమ్మకాయంత, ఇంగువ 1 తు, వెల్లుల్లి 4 తు, ఆముదపుప్పు నిమ్మకాయంత నూరి సేరు కలిత్రోపెట్టుము.

కాళ్ళు పట్టుపట్టినయెడల ఒకబిందె నిటిలో తురక వేపాకునుగాని, వావిలాకునుగానివేసి కాచి కాళ్ళీరాగునంత వేడినీటిలో గుడ్డముంచి ఆప్పుడప్పుడు కొబ్బరి నూనెలో హారతికర్పూరబిళ్లలువేసి కలిపి మర్దన చేయువలెను.

లేక మంచినూనెలో మండిపసుపుకొమ్ము ఆరగదీసి పట్టింపుము.

లేక కర్పూరతైలమునుగాని, వెన్న, పసుపు కలిపిగాని రాసి మర్దనచేసి వేడి కాపులు వేయవచ్చును.

ఈరీతిగా ఇంకను అనుభవముమీద చికిత్స లెన్నోగలవుగాన చేసికొనవచ్చును.

ఈ రోగముగల పశువులకు తేలికగా జీర్ణమగు పదార్థములను పెట్టవలెను. ఎండలోను చలిలోను ఉంచరాదు.

ఆంగ్లేయ చికిత్స

సోడా సాలిసైలస్ 2½ తు, పల్వీస్ జింజర్ 1 తు, మంచి బెల్లము 10 తు, కలిపి దినమున కొకపర్యాయము వంతుకు నాలుగుపూటలు ఇచ్చిన తగ్గును.

కీళ్లవాతము (Arthritis)

పశువులు చలిగాలిలో నుంగుటవలనను, మురికిగానుండు ప్రదేశములో కట్టుట వలనను, వాతము జీర్ణించిపోవుటవలనను ఈ వ్యాధి వచ్చును.

ఈ వ్యాధిలో జ్వరము తీవ్రముగానుండును. అన్ని అవయవములు వేడిగానుండును. ఆకలి చురుకుదనము తగ్గును. నడుమలు కొంతమాత్రము యిష్టముండక పడుకొని మూల్లు తుండును. ఈ వ్యాధికి పశువు కొంపలదగ్గర వారును. ఆ వాపు ఒక కాలునకుగాని నాలుగు కాళ్లకుగాని రావచ్చును. ఇట్టి సమయములో పశువును కదలనియ్యరాదు. వాపు భాగము వేడిగను గట్టిగను ఉండును. ఈ వ్యాధి దీర్ఘకాలమున్నచో పశువునకు జ్వర ముండదను. ఈ వ్యాధి ఆవులకు ఆబోతులకు యున్న మాడిలకుకూడ వచ్చును.

చికిత్స

నల్ల ఉమ్మెత్తాకు పసరు ఆర్ధసేరు, నల్లమద్దు 1/4 తు, పసుపు 1 తు. కలిపి వాపులమీద పట్టువేయవలెను. లోపలికి చురుకుదనము పుట్టించు ఆహారమునుగాని, మందునుగాని ఈయవలెను.

లేక అన్నభేది 1 తు, విషముష్టిగింజలపొడి 1తు, వాము 4 తు, సేలవేము 2 తు కలిపి, నీరు నీటిలోగాని, నుద్దగా వచ్చునంత తాటిబెల్లముతోగాని దినమున కొక మోతాదువంతున పక్షము దినములు పెట్టుచు వాపులకు కీళ్లపట్టులకు కర్పూరతైలము 6 తు, సబ్బు కి తు, కొబ్బరినూనె 12 తులములు కలిపి మర్దనచేసిన తగ్గును.

లేక తాటిబెల్లము 2 పీసులు, వెల్లుల్లి 6 తు, కొట్టుపసుపు 4 తు, పరంజీవాము 10 తు, ఇంగువ 4 తు, మునగచెక్కపొడి 10 తు, సన్నావాలు 4 తు, కలిపి మెత్తగా నూరి దినమున కొక పర్యాయము రెండునిమ్మకాయలంత ఉండను మందు వచ్చువరకు పెట్టవలెను. మలబద్ధకము లేకుండ చూడవలెను. నవ్వులనూనెలో చిత్రమూలమువేరు

కర్కాటకపు వర్షమాసపు కొడిమోపు రడియదు.

ఆరగదీసి కీళ్లవాపులపై పట్టించుము. తేక జిల్లేడుపాలు 1 భాగము, వెన్న 6 భాగములు, పసుపు అర్ధభాగము కలిపి వాపులపై రుద్దవచ్చును.

లేక వావిలాకు గుప్పెడు, వేలవేము ఆకు ఆరగుప్పెడు, వేపాకు గుప్పెడు తెచ్చి మెత్తగానూరి దానిలో ఆరతులము పసుపు కలిపి కాఫీ త్రాగునంత వేడినీటితో దినమున రెండు మోతాదువంతున వ్యాధి తగ్గువరకు పెట్టవలెను.

ఈ వ్యాధి దీర్ఘముగా నున్నచో ఎక్కువకాలము పై మందులను వాడవచ్చును. వాత సంబంధమగు ఆహారములు పెట్టరాదు. మందులపై తగ్గినచో రక్షలు వేయవలెను.

ఎండువాతము

చం॥ మలములో మార్పుగన్పడును మత్తుగా మేయును మందగించు నా
కలియును కొన్ని యాకటను గాలుచు మేయుచు చిక్కిపోయెడిన్
పలుచగకొన్ని బారెడిని వాసన దుర్భరమై చెలంగెడిన్
పొలముకు బండిగట్టినను బోరున బారిననట్టి దీనినే
ఎలమిని యెండువాతమని యేర్పడజెప్పిరి పెద్దలెంతయున్॥

ఈ రోగమెల్లప్పుడు శరీరము వేడిగానుండు పశువులకును, ఆజీర్తివలనను, మూత్రము జారీయగుటవలనను, నరములలో పటుత్వము లేకపోవుటవలనను, దాణాలు, ఇష్టమువచ్చిన మందులు బలము కలుగజేయుటను యుద్దేశ్యముతో పెట్టుటవలనను, ఎంత మేపినను నిస్సత్తువగా నుండి బరి ఎముకలు కనబడుటవలనను, మేత, నీరు పెట్టి వెంటనే బండి కట్టుటవలనను, ఈ వ్యాధి రాగలదు. దీనినే పెంటికకల్లు, ఆజీర్తివాత మందురు.

లక్షణములు

పశువునకు లోపల మామూలు వేడికంటె ఎక్కువగా నుండును. వేడను కొన్ని రోజులు గట్టిగను, మరికొన్నిరోజులు పలుచగను వేయుచుండును. ఈ రోగముగల పశువులను నేను చాల పరీక్షించితినిగాని వ్యాధి ముదిరిన లాభము కన్పట్టదు. కాళ్ళు, శరీరము శుష్కించుదురు బండి కట్టినవుడు పారుచుండును. మరికొన్ని వ్యాధి ముదిరిన కొలది శరీర పటుత్వము ఎంతెగక పారుచుండును. ఈ పారుడు వెనుకకాళ్ల కొంపలకు తోకకు, ముడికి ఆంటియుండును. పారుడులో బుడిగలుండి నలుపురంగుగా నుండును. మలము పులుసువాసన కొట్టును. ఏతు లన్నిరోగా చికిత్సలు చేయుగురు. పారుడుపుట్టిన తరువాత లాభముండదు. కృశించి నెమ్మదిగా చనిపోవును.

కర్ణాటకము బిందిస్తే పర్వాటకము పండును.

చికిత్స

ఈ వ్యాధికి అనేకమంది అనేక చికిత్సలుచేయుదురు. తాత్కాలికముగా ఏతుమ్ము చెక్కరొయో ఏ నేరేడు చెక్కరొయో నిటిలోత్రొక్కి చిక్కనిరసము నాలుగైదు పర్యాయములిచ్చిన తగ్గునుగాని పురల యధాప్రకారముగా పారుచునే యుండును. రైతులపకూడ విసుగుపుట్టును. అందుచేత ఆరంభములోనే జాగ్రత్తగా చికిత్స చేయువలెను.

ఆరంభములో వేయించిన ఉలవపిండి పంచెడు, తాటిబెల్లం 4 వీసెలు, ఆల్లం 8 తు, మూడేరు పండ్లపొడి 20తులములు, ఇంగువ 10 తు, వెల్లుల్లి 8 తు కలిపి త్రొక్కి కలిపి ప్రతిరోజు కొబ్బరికాయంత పరిమాణము పెట్టవలెను.

లేక నేరు ఆవుసాలలోగాని, మేకపాలలోగాని సవాసేరు తెనికపిండికలిపి ఒక పూట నానిచ్చి తులమున్నర పసుపుకలిపి దినమున కొకమోతాదువంతున పక్షము రోజులు పెట్టుము.

లేక తమలపాములు 100, ఇంగువ 1 తు, పసుపు 1 తు, మూడేరుపండ్లగుజ్జు 2 తు. కలిపి నూరి దినమునకొక మోతాదువంతున 10 దినములు పెట్టవలెను.

లేక చేగోడి ఆముదము అర్ధసేరు, పాలు అర్ధసేరు, పసుపు 1 తు, ఇంగువ 1 తు కలిపి దినమున కొక మోతాదువంతున వారము దినములు పెట్టుము.

ఇంకను అనుభవముమీద ఎన్నో చికిత్సలు చేయవచ్చును. పైచుంగులను వాడునపుడు కొంత కాలము పశువులకు విశ్రాంతి నియ్యవలెను.

ఆమవాతము

దీనినే శీతవాతిమందురు. పశువు కొర్జము మూత్రగ్రంధులు సరిగా పనిచేయక పోవుటవలనను, ఉలవలు నానిపోసి ఉబ్బి మోతాదుకంటె ఎక్కువ తినిపించుట వలనను, తవుడును మితిమీరి పెట్టుటవలనను, ఆజీర్తిలో దాణాదినును పెక్కువగా పెట్టుటవలనను, విషసంబంధమగు పదార్థములు పెట్టుటవలనను, ఈవ్యాధి రాగలదు.

లక్షణములు

జ్వర మెక్కువగానుండును. చిన్నకీళ్ళు అస్వస్థత నొంది బాధగా నుండును. పశువు మందమతిగా నుండును. విశేషనములు తెలుపు పసుపు రంగుగా నుండును. కడుపునొప్పికూడ కొన్నిటికి యుండును. ఈవ్యాధి రాత్రులయం దెక్కువగానుండును. మూత్రముతో వీర్యముకలసికూడ పడుచుండును. అప్పుడప్పుడు కడుపుబ్బరముండును. ఈ వ్యాధి ముదిరినకొలది పాయిడు పులునువాసనగా నుండును. డొక్కలు దిందుకొని నీరసము జెంది చనిపోవును.

కర్కటకం బిందిస్తే పేరికోటకం బందు.

చికిత్స

విశేచన బద్ధకముగానున్నయెడల ఆముదము సేరు, ఆల్లం 4 తులములు కలిపి ఈయుము. తరువాత కరక్కాయబెగడు 10 తులములు, తాటిబెల్లము పీసె, పసుపు 6 తులములు, ముద్దకర్పూరము పావుతులము కలిపి త్రొక్కి వెలగకాయంత వంతున ప్రతిరోజు పెట్టుము.

లేక ఆల్లము 2 తులములు, పసుపు 2 తులములు, మెంతిపిండి 4 తులములు, పులిసిన మజ్జిగలో కలిపి దినమునకొకసారివంతున వారమునదినములు త్రాగించుము.

లేక వాము గుప్పెడు, పచ్చిపసుపు 4 తులములు, సొంటి 3 తులములు, వెల్లుల్లి 3 తులములు కలిపి త్రొక్కి సేరు గోరువెచ్చని నీటితో కలిపి త్రాగించును.

లేక ఉదయమున ఆర్ధసేరు పాలలో 2 తులముల సొంటిని కలిపి వాలుగు దినములు త్రాగించును.

శిరోవాతము

ఈ వ్యాధి జలుబువలనగాని, వర్షాకాలములో మాగాని పాలములలో దమ్ము చేయుటవలనగాని, పచ్చిగడ్డి గొరకసపుడు తవుడు, చిట్టు మన్నగు దాణాలు ఎక్కువగా పెట్టుటవలనగాని, ఈ వ్యాధి రావచ్చును. లేతపశువుల కెక్కువగా సోకును. ఈ వ్యాధి శిరస్సులో పుట్టుటవలన శిరోవాతమని పేరువచ్చినది.

లక్షణములు

ఆరంభములో పశువువాము వేడి తక్కువగా నుండును. చెవుల మొదటిభాగ ముంచు వేడిగను, చివరిభాగమందు చల్లగను ఉండును. ముక్కులనుండి ద్రవమువంటి పదార్థము కారుచుండును. అప్పుడప్పుడు కండ్లనుండి నీరుగార్చును. నల్లకప్పవేయును. కాళ్ళు పట్టివేయును. వ్యాధి ముదిరినకొలది శుష్కించి ముక్కులనుండి వచ్చు ద్రవము చిక్కగా నుండును. ఆగమేత మేయును. వాలుకతో ముక్కులనుండి వచ్చు ద్రవమును వాపుచుండును. నీరుకూడ సరిగా త్రాగదు. వాలుక తెలుపుగా నుండును. ఈ వ్యాధి సెలరోజులువరకుకూడ యుండును. క్రమేపి కొమ్ము డొల్లలుగాగాని కొమ్ము మూదగాగాని చేరవచ్చును.

చికిత్స

ఆరంభములో ముక్కులనుండి వచ్చు ద్రవమును పరీక్షింపవలెను. ఏయే ఆహారము పెట్టినది? ఎంతకాలమునుంచియున్నది? పరీక్షించవలెను. తరువాత ఆవుపాలుగాని మేకిపాలుగాని సేరు, వడపాడి 1 తులము, సొంటిపొడి 1 తులము కలిపి దినమున

మహాలక్ష్మమ్మ పండుగకు మాడెత్తుచలి.

కొక పొగాడువంతున పత్తిముదినములవగవ పెట్టిన తప్పక తగ్గును. వాతవస్తువులను మాత్రము పెట్టరాదు. అప్పుడప్పుడు ముక్కురంధ్రములకు సాంబ్రాణిపొగను పట్టించుట మంచిది.

లేక వస 1 తులము, వెల్లుల్లి 1 తులము, పుప్పింటాకుపసరు 6 తులములు కలిపి రెండు చెవులలో పోసి కొమ్ములకు చెవులకు కట్టవలెను. ఈరీతిగా నాలుగుదినముల కొక పర్యాయము చేయుచు బలముగల ఆహారపదార్థములను పెట్టుచుండవలెను.

లేక వామింటాకు సిడికెడు నలిపి పిండిపిండి బిళ్ళగాచేసి తలకొమ్ములకు కట్టవలెను. ఈరీతిగా వారమురోజులు చేయవలెను

ఉలవగుగ్గిళ్ళు, మడ్డికూడు, వగైరా ఎక్కువగా పెట్టవలెను. ఇంకను విపరీతముగా ముక్కులనుండి నీరు కారుచున్న పుడు నుచ్చెనగుంటలో ఒకచుక్కగా కొల్చుట మంచిది.

గర్భవాతము

పశువును మితిమీరి మేపుటవలనను, కందులు, శనగలు వడ్లు వగైరా పాట్టుతో నున్నపుడు ఆతురతతో తినుటవలనను, వరిపిలక, తొండంగి, పిల్లిపెసర ఎక్కువగా తినుటవలనను ఈ రోగముపచ్చును.

పశువు నల్లకప్పు వేయును. మలబద్ధకముగానుండి పేడ గట్టిగానుండును. జ్వరము కూడ నుండును. దగ్గు కొద్దిగానుండును. ముఖ్యముగా బొడ్డు పైకెలాగుకొని పోవును. నీరుడుకూడ ధారాళముగా పోయదు. మేత నీరు క్రమేపి మానును. డొక్కలోక్రింది భాగము వెన్నెముక భాగము ఉబ్బరముగా నుండును. కొన్ని పశువులు కాళ్ళనుకూడ పట్టివేయును. ఈవ్యాధి 10, 20, 30 దినములపర్యంతమును. తగిన చికిత్సచేసిన వెంటనే తగ్గును.

చికిత్స

గర్భకోశములో వాతమంటవలన గర్భనాళమును చేరుపచ్చినది. ఆరంభములో కటకరోహిణి 1 తు, ఉప్పు 6 తు, సొంటి 1 తు, మిరియాలు 1 తు, సారాయి 2 డ్రాములు, నూకలజావ సేరు కలిపి త్రాగించిన తగ్గును.

లేక వెల్లిపుచ్చకాయలు 40 న్ని కోసిన తరువాత పసుపు 10 తు, పరంజీవాము 10 తు, నల్లఉప్పు 4 తు, వేసి త్రొక్కి ఒక మండలోవేసి నాలుగు దినములుంచి ప్రతి రోజు ఒక వెలగకాయంత ముద్దనుపెట్టిన తగ్గును.

లేక వెల్లుల్లి 15 తు, ఇంగువ 10 తు, సొంటి 4 తు, పరాసానివాము గుప్పెడు, పచ్చిపసుపు 10 తు, ఆముదపుపప్పు సోలెడు కలిపి త్రొక్కి నిమ్మకాయంత ఉండలు చేసి రోజుమాపు పెట్టిన తగ్గును.

లేక ఆల్లము 15 తు, నాము 10 తు, ఇంగువ 4 తు, ఉప్పు 15 తు, సోడాఉప్పు 10 తు కలిపినూరి దినమునకు 4 తులములచంతున నేరు వేడినీటిలో కలిసియిచ్చిన తగ్గును.

మలబద్ధకము గానున్న ఆరంభములో విశేషముగా ఈయవలెను. వ్యాధితగ్గువరకు లేలిక ఆహారపదార్థములను యిచ్చుచుండవలెను.

నక్క-వాతము

దీనినే నక్కోకు, జాబుకవాతము, కసిమిరి యందురు.

ఆ॥ వె॥ పసికిని దగ్గుతగ్గి పాడుపడుటకెత
నిచ్చగింప బొగుసీడజూచు
నోరు చొంగగొంది నూత్నరూపంబందు
కసిమిరనగబరగు కాంచ ధరణి.

గీ॥ కోడిగ్రుడ్డంత సున్నము గుళికలొసగ
జేసి పూటకు నొక్కటి శీఘ్రముగను
యుక్తిచే పశుచయమ్ముల కొదవిరేని
నక్క-వాతాదికమ్ముల సృక్క-జేయు.

గీ॥ సీరుల్లి తాటిబెల్లము
నేరుపునను ద్రొక్కి పసికి నియతిబెట్టన్
తేరడచు నక్క-వాతము
ఘోరపుగోమాళి యొక్క-సారిని దూలున్.

గాలిపంటుతగిలి పశువు ఎండలో నుండుటవలనను, రక్తవృద్ధి తగ్గుటవలనను, జబ్బులో సిరసత్వ మెక్కువగా పుండుటవలనను, పేగులలో పురుగులుండుటవలనను, ఊపిరితిత్తులలో కేడిగాలి చేరియుండుటవలనను ఈ వ్యాధి వచ్చును.

లక్షణములు

పశువు శరీరమంతా వణుకుచుండగనో, బూశిరగుగనో యుండును. కొన్నిటికి నక్క-వెండ్రుకలవలె పొడుగగు రోమములు పుట్టి నిక్కబొడుచుకొని యుండును. ఎండలో నెంతమాత్రము నిలువలేక నీడకొరకు ఎదురు చూచుచుండును. పగర్పు

దీనులకు దీపాంతరందాటును.

ఎక్కువగా నుండును. కొన్ని పశువులు దీనముగా నుండి కృశించును. ఇట్టి పశువులను జాగ్రత్తగా కాపాడవలెను.

చికిత్స

తంగేడుచిగుళ్ళు నాలుగు గుప్పెళ్ళు, పిరుల్లిపాయలు 10 తులములు, గోంగూర సవాసేరు, పయిడిప్రత్తిఆకు గుప్పెడు త్రొక్కి దినమునకొక మోతాదువంతున పక్షము దినములు పెట్టుము.

లేక నీరుల్లిపాయలు 25 తులములు, సచ్చిపనుపు 6 తులములు, తాటిబెల్లము 15 తులములు, కలిపి త్రొక్కి రోజువిడచి రోజువంతున పక్షముదినములు పెట్టుము.

లేక నాగులాకు 2 పీసెలు, తక్కాడాకు 1 పీసె, గోంగూర 2 పీసెలు, మంచి నూని 1 పీసె కలిపి ముద్దజేసి దినమువిడిచి దినము పెట్టుము.

లేక కలబందగుజ్జు 15 తులములు, ఉలవపిండి ఆరసోలడు, నీరుల్లిపాయలు సవాసేరు, కలిపి త్రొక్కి దినమునకొక మోతాదువంతున వారము దినములు పెట్టుము.

లేక పూటపు కోడిగ్రుడ్డంత సున్నము పెట్టును.

లేక పసుపు 6 తులములు, తామగగుంపలు 1 పీసె, బెండవేళ్ళు 2 గుప్పెళ్ళు, పంచదార ఆరపీసె కలిపి 2శేళ్ల పందినేతితోపండి వెలగకాయంత తీసికొని ఆర్ధశేరు గొర్రెపాలతో కలిపి పెట్టుము.

లేక పచ్చిగోంగూర 1 మనిషి, సొంటి 15 తులములు, మిరియాలు 10 తులములు, ఉసిరికపప్పు సవాసేరు, కలిపి ఒక బానలో వేసి భూమిలో 10 దినములు పాతిపెట్టి దినమునకొక కొబ్బరికాయంత పెట్టుము.

తిమురువాతము

పశువుల శరీరముయొక్క నరముల వాపుదలవలన యీ వ్యాధి వచ్చును. ఈవ్యాధి ఉష్ణప్రాంతము లందుండు పశువులకు తరచుగా కలుగుచుండును. ఇంకను రక్తహీనత వలనను, చలిదొమ్మవలనను, శీతవాతమువలనను, చెమ్మతగులుటవలనను, సరిగా మేతమేపని పశువులకును యీ రోగము వచ్చును.

లక్షణములు

కాళ్లు పట్టుపట్టి వంగకుండును. నడకలో తంటుచుండును. మన చేతితో ఆయా భాగములను తాకిన బండబారినట్లుండును. కీళ్లనొప్పులుండును. వ్యాధి ముదిరినకొలది శరీరము ఉబ్బును. ఇదిసరి చివరకు నెండువ్యాధులోనికి దింపును. నాడి నీరసముగా

తులాయాం జాయతేహీమం వృశ్చికాంతర్భివర్తతే ధనుఃస్థితురాకారం మకరే
కుండలాకృతి : తుంభేశీతమశీతంవా మీనేశీత నివారణం.

నుండును. ప్రతి అవయవమునకు తిమ్మిరి ఆవరించినట్లు నొప్పిలేక యుండును. వ్యాధి ముదిరినకొలది విశేషనము తెల్లబారి, అచ్చటచ్చట శరీరముపైన దద్దుర్లుపుట్టి కనిపోవును.

చికిత్స

చేగొండిశాఖ ఆరవీసె, చేగుబీరాకు 4 గుప్పెళ్ళు, చేదుపాల్లాకు 3 గుప్పెళ్ళు, తురంజీవాముల్ తోలెడు, ఇంగువ 6 తులు కలిపిత్రొక్కి ఉండలుచేసి ముసగచెక్కరసముతో తడిపి నిమ్మకాయంత మోతాదు రేపుమాపుపెట్టుము. కొల్లవాపులకు పిరుల్లిపాయరసము, పచ్చిపసుపునూరి రాయుము. లేక మంచిమాసిమడపసుపుకొమ్ము ఆరగదీసి రాయుము.

లేక అన్నభేది 2 తు, వేలవేము 1 తు, విషముష్టిగింజలపొడి $2\frac{1}{2}$ తు, పసుపు 1 తు కలిపి నేరు బియ్యపుపిటిలో కలిపి దినమున కొకమోతాదు త్రాగించుము. వాపులకు నల్లేరుచిగుళ్ళతో పసుపు, హారతికర్పూరం కలిపి నూరి రాయుము.

ధనుర్వాతము (Tetnus)

దీనినే తాడుపుర్రోగమనియు, ధనుర్వాయువనియు నందురు. ఈవ్యాధి చలిగాలి సోకుటవలనగాని, గాయపుస్థిపలనగాని, పశువున కేమైన అపాయమైన దెబ్బ తగిలినపుడు ఏ అవయవమైన విరిగినపుడుగాని, ఇదివరకు ఏమైన శరీరముమీద పుండ్లు, వ్రణములు, గాయములు, మున్నగునవి యున్నపుడుగాని ఈ వ్యాధి సోకును. గాయములోనికి ఏమూత్రము దుమ్ము లేక మట్టి చేరినను వెంటనే ఒకవిధమగు మూత్ర్మజీవులు అందులో ప్రవేశించి పశువునకు ప్రాణాపాయము కలిగించును. కొబ్బట్టి పశువుకేమైన దెబ్బతగులుట, విరుగుట, చలిగాలిలో, వర్షములో నుంచుట మున్నగునవి కలిగినపుడు వెంటనే ఆ గాయమునకు దుమ్ము, మట్టి వగైరాలు కలుగకుండ కాపాడవలెను. అట్లు దుమ్ము వగైరాలు దూరినచో వెంటనే ఎలెక్ట్రిక్కుతీగవలె రక్తములోనున్న నరముల సముదాయముల కేగినవెంటనే ప్రాణాపాయము కలుగును. పాడిపశువులకు, లేతపశువులకు, దూడలకు తరచుగా వచ్చుచుండును. దూడలకు మిన్నల్లులు పట్టుటవలన కొమ్ములు పొడిచి పెద్దపుండ్లు చేయుటవలనకూడ ఈ వ్యాధి రావచ్చును. శస్త్రచికిత్స చేసినపుడుకూడ ఈవ్యాధి రావచ్చును.

లక్షణములు

పశువును కదలించినచో చాలా కష్టముగా కదలును. లోపల జ్వరముండును. నోటివెంట చొంగపడుచుండును. మనము తలను లేపినయెడల వెంటనే పశువునకు వణుకుబుట్టి ఈడ్పులు (ఊలుతలు) గలుగును. వ్యాధి ముదిరినకొలది మెడ, దవుడలు, బిగిసికొనిపోవును. క్రమేపి వ్యాధి ముదిరినకొలది కొమ్ము వగైరా బిగదీసికొనిపోయి

పశువు విల్లువలె వంగిపోయి ముఖము ముడుచుకొనిపోయి వికృతాకారముగా నగును. ఈ క్రిమ్ములు అన్ని అవయవములకు సోకి ఆయాసమెక్కువై పశువు మరణించును.

చికిత్స

దవ్వడలు విగిసికొనిపోయి గుండకవేయునంచో లాభములేదని గ్రహించవలెను.

కర్పూరము 2 తు, పరిగండిసేరు, ఇంగువ 4 తు కలిపి త్రాగించి అన్ని అవయవములకు తవుడుతోగాని ఉప్పుతోగాని వేడికాపులు వేయుము.

లేక మూడుడ్రాముల సారాయిలో అరకుళంచు కర్పూరం కలిపి త్రాగించును.

లేక నవసాగరము 3 తులములు తీసికొని సేరు వేడివీటిలో కలిపి త్రాగించును.

లేక ఫుగాతురసము ఆర్ధసేరు, వల్లేరురసము పావుసేరు కలిపి త్రాగించును.

లేక 10 కోడిగ్రుడ్లలోని తెల్లపు భాగము, సేరుసున్నపుతేట కలిపి త్రాగించును.

లేక తుంబుకాయరసంగాని కలిసినది సేరు త్రాగించును.

లేక మీ సవిూపములో ఇంజెక్షన్సు యిచ్చేడాక్టర్లున్న ధన్వంతరి ఇంజెక్షన్సు యిప్పించుము.

అండవాతము

మూత్రగ్రంధు లస్వస్థతవలనగాని, పశువుకశ మిగుల వాతము చేయుటవలనగాని సక్థవాతమువలనగాని, బుడ్డకొట్టిన తరువాత సరిగా నలుగకపోవుటవలనగాని ఈ వ్యాధి వృషణములకువచ్చును.

లక్షణములు

పశువువట్టలు రెండును ఎగుడుదిగుడుగాను డి వాపులతోంది యుండును. ఈ వాపునే అండవాత మందురు. మూత్రమునతో అప్పుడప్పుడు వీర్యము పశువుండును. వీర్యమ్ము మీద మశము చేతితో తట్టినయెడల పశువుకశ చాలా బాధగానుండును. వ్యాధి ముదిరినకొలది వట్టలువాచి బాధగానుండును. మూత్రము ఎక్కువగ నే పోయుచుండును. వాపు వేడిగా కాంతిగానుండును. వాపు మరిగినకొలది ఒకవిధపుగు చెమటియుజేరి నర ములులాగి కనుగుంటలు విడిచి మరణముకశ సిద్ధముగును.

చికిత్స

ఆరంభములో 'ఆముదము సేరు, ఎండుమిర్చిపొడి 6 తు, ఉప్పు చేరెడుకలిపి కాచి గోరువెచ్చగానున్నపుడు త్రాగించవలెను. ఆముదానికి బెల్లము కి వీసు, ఎండుమిర్చి 10 తు, వెల్లుల్లి 10 తు, కుసుంబీవాము 4 తు కలిపి త్రొక్కి రేపుమాపు వెలగకాయంత పెట్టుము, వాపులకు కర్పూరతైలమునుగాని, కొబ్బరినూనెలో వారతి

తుంగవృష్ట్యారాధాశ్యా.

కర్పూరము కలిపి గోరువెచ్చగాచేసిగాని అప్పుడప్పుడు రాయుచు వేడినీటి కాపులు తీయవలెను.

లేక విషముష్టి గింజలపొడి 2 తు, అన్నభేది 1 తు, సోడాఉప్పు 1 తు, తారాసానివాము 4 తు, ఇంగువ 2 తు కలిపినూరి సేరు వేడినీటిలోకలిపి క్రాగించుచు కాపులకు కవిరి 1 తు, వస 1 తు, సబ్బు 2 తు, పసుపు 2 తు మెత్తగానూరి 10 తులముల మంచి నూనెలోకలిపి రాయుము.

పక్షవాతము (Paralysis)

చం॥ పశువుల పృష్ఠభాగమున బాధజనింపగ వాతమొందియున్
ససియగు వన్నెతగ్గి జిగిచాల నశించియు తూలుచుండగా
నిశితపు జూపులం బజుప నేర్చిన వైద్యులు కాల్చిరంతటన్
మసలక మూత్రకోశమును మ్రగ్గగ వాతముజెంది నీల్గెడిన్॥



స్వభావము - వ్యాపకము

మెదడు యొక్క ఆస్వస్థతవలనను, మెదడునకు నరముల సముదాయమునకు దెబ్బతగిలినపుడు, చెవినరములకు ఒత్తిడి కలిగినపుడు, వెన్నెముకకు హానికలిగినపుడు, విషవస్తువులు తినినపుడు, ఎండలోను వర్షములోను పనిచేయించినపుడు, విపరీతమైన వాతముచేసినపుడు, చలిగాలిలోను మంచులోను ఎక్కువగా పనిచేయించునపుడు, తదితర

కార్తీక మాసమునకు కడవరి వానలు.

కారణములవలన ఈరోగము వచ్చును. ముఖ్యముగా ఈరోగము శీతాకాలములో ముంచి ఎడ్లులకు, చూడి ఆవులకువచ్చును.

లక్షణములు

పశువుశరీరపు సగభాగముగాని, పశువు వెనుకభాగమునకుగాని, ముందు కాళ్ళకు గాని, ఒకచెవికిగాని, ఒకకన్నునకుగాని, తలకుగాని, శరీరమంతటికిగాని, నాలుకకుగాని ఈవ్యాధి రావచ్చును. ఒకరైతు దొడ్డిలో ఈరోగముచేతనే ఒక్కపర్యాయమే పది పశువులకు సోకినది. వీనికన్నిటికి వెనుక తొడలు, కాళ్ళు, ముడ్డిపూసక్రిందిభాగము సోకి నాలుగుదినములు కొన్ని, వారముదినములుకొన్ని పక్షముదినములుకొన్నియుండి చికిత్సల వలన తగ్గినవి. కాబట్టి ఈ వ్యాధి తేలికగా తగిలిన పిట్టవాలినదని వాతలు, యంత్ర ములు వేయుదురు. ఈ యంత్రములవలనచే తగ్గినదనుకొందురు. మరికొన్నిటికి శాస్త్రీయ చికిత్సలవలన, వాటిరక్తమువలన కొన్నిటికి తగ్గును. కాబట్టి జాగ్రత్తగా పశువును పరీక్షించి ఏ ఏ భాగములకు, ఏ ఏ లక్షణములతో సోకి బాధపడుచున్నదో చికిత్స చేయవలెను.

చికిత్స

ఏ అవయవమునకు ఈ వ్యాధిసోకినదో కనుగొనుటకు ముందుగా ఒక కూదితో ఆ అవయవమును తేలికగా పొడుచవలెను. అట్లుపొడిచినపుడు పశువునకు నొప్పి యున్నట్లు అలుకుచున్నదా లేక తిమ్మిరియెక్కినట్లున్నదా? ఆ తిమ్మిరి ఏ అవయవము వరకయున్నది? ఎంతకాలమునుంచి పశువునిలుచుండుటలేదు? ఏ కారణమువలన సోకినది? తేలికగా తగిలినదా? ఎక్కువగా తగిలినదా? మేతతినుచు వెనుక భాగము లేప లేకుండనున్నదా? మున్నగు లక్షణములు గ్రహించి చికిత్సకు ప్రారంభించవలెను.

ఈ వ్యాధితగిలిన వారము రోజులలో పశువు లేవలేకపోయినచో ఆపశువు బ్రతుకుట కష్టమని గ్రహించవలెను. వారమునుంచి నెలదినములవరకు బాధపడి, అవయవములు, మూత్రకోశమూత్రములు బాధపడి చనిపోయినవికూడగలవుగాన జాగ్రత్తగా ఆలోచించి చికిత్స చేయవలెను. ఒకదొడ్డిలోనే పదిపశువులు పడుకొనినవి. ఆదికూడ అంటుసంబంధమైన వ్యాధియని నేను గ్రహించి చికిత్సచేయగా తగ్గినవి.

ఆరంభములో విరేచన మగుటకు మందీయవలెను. తరువాత నేలవేము 1 తు, తురంజీవాము 2 తు, సోడాఉప్పు 1 తు, మంచిగంధపుపొడి ½ తు, నల్లఉప్పు 1 తు కలిపి మెత్తగానూరి ఉదయమున నీరుపిటిలో కలిపి త్రాగించవలెను. సాయంకాలము 7 గంటలకుఆవుపాలుగాని గేదెపాలుగాని సేరు, రావిచెక్కపచ్చిరసము ఆర్ధసేరు, కస్తూరి, పసుపు 1 తు కలిపి త్రాగించవలెను. అప్పుడప్పుడు తేలికపిండిని నీరు మజ్జిగలో నానవేసి పెట్టవలెను.

కార్తీకనెలతో వర్షము, కర్ణునితో యుద్ధము సరి.

లేక నుగ్గిలము 15 తు, పొంగించిన వెలిగారము 10 తు, కస్తూరి పసుపు 15 తు, కలిపిత్రొక్కి సేయన్నర మునగచెక్కరసముపోసి నిమ్మకాయంత ముద్దలుచేసి లేపుమూపు మందు వచ్చువరకు పెట్టవలెను.

పిట్ట వాలినదని అనుమానముతో నున్నపుడు గరుత్మంతుని పాదపు ఆకారముగా వెనుక భాగమునొద్ద పరుపుతో యంత్రము వేయవచ్చును. కొల్చుదురు. యంత్రము వేసిన రెండు దినములలో పశువు లేవలేకపోయిన ఆ పశువునకు నెమ్మదియగుట చాలా కష్టము. కొన్ని చూడిపశువులకు ఈవ్యాధి వచ్చిన తరువాత ఈనిన వెంటనే తగ్గుటయు గలదు.

స్పర్శలేని అవయవములకు మంచినూనె సవాసేరు, జిల్లేడాకులరసము పావుసేరు, జిల్లేడు క్షీరరసము పావుసేరు, జిల్లేడు పుష్పులరసము పావుసేరు కలిపినూరి తడి యియ్యరు వరకు కాగబెట్టి దింపి చల్లార్చి ప్రతిరోజు మర్దనచేయుచు తిరుగు వేయించిగాని, యీనుక వేయించిగాని అప్పుడప్పుడు వేడికొల్పులు కాయవలెను.

ఈవ్యాధికి వాతలు వేయుటవలన లాభము లేకపోగా పశువు మరణమునకు సిద్ధ మగును. ఇంకను తేనెటీగల మైనము 20 తు, మంచినూనె 20 తు, కలిపి గోరువెచ్చగా కాచి అందులో ఆరతులము నల్లనుప్పు, 4 తులముల హారతికర్పూరం కలిపి చలనము లేని భాగములకు మర్దన చేయవలెను. ఈరీతిగా అనుభవమునొద్ద చికిత్సలు చేసికొన వచ్చును.



కొర్రీకం తల్లవేసి కొపాడవలయును.

పశునేత్రచికిత్స

పదిఆఱవ భాగము

నేత్రములలో యే మండైన వేయుపలసివచ్చినపుడు మోతాదులు ఎక్కువ తక్కువలు గాపండా మీ పశువైద్యులను కనుగొని జాగ్రత్తగా చికిత్స చేయువలెను.

నేత్రవ్యాధితోనున్న పశువును చలిగాలిలో నుంచరాదు. కంటిమీద ఈగలను వ్రాలనీయరాదు.

ఏ పశువుకంటికి చికిత్స చేయించుటకు ఆరంభములో యే వైద్యునిచే చికిత్స చేయించుచున్నారో, ఆతనిచేతనే చికిత్స చేయించవలెనుగాని అందరి సలహాలడిగి అన్ని మందులు తీసుకొనివచ్చి పశువుకంటిలో పెట్టరాదు. ఏకంతము పెట్టవలెనని కోరిక యున్నచో ఆరంభమునుండి చికిత్సచేయు వైద్యునిసలహా నడిగి చేయుము.

పశువు దేహమునకు వ్యాధి కలిగినపుడు సామాన్యముగా ప్లస్లైతులలో పది మందిచెప్పిన చికిత్సలు చేయుదురు. కాని కంటిజబ్బులవిషయమై అట్లు చికిత్సలుచేసిన తప్పక ముప్పు వాటిల్లును.

నేత్రవ్యాధిగల పశువునకు పెట్టుమేత నులభముగ జీర్ణమగునదిగను, సారవంతమగు నదిగను, ఉండవలయునుగాని నిస్సారమైనదిగాని, తుక్కుగడ్డి, ముక్కుపుగడ్డి మొదలగు నవి యేమాత్రము మేపరాదు.

కంటినీరును, లోపలనుండు చీమును శుభ్రముగ నుంచవలెను. ప్రతిదినము ఉదయసాయంకాలములు పటికలోషనుతోగాని, మైలతుత్తుము లోషనుతోగాని శుభ్ర ముగా కడుగు చుండవలెను.

నేత్రములకు శస్త్రచికిత్సచేసినపుడు కట్టినకట్టులను లోపలకు గాలి దూరకుండ గట్టిగా కట్టుకట్టవలెను. ఆకట్టుకు గసి అంటుకొనియెడల వేడినీటితో శుభ్రముగాకడిగి తర్వాత తగిన చికిత్సచేసి జాగ్రత్తతో కట్టుకట్టవలెను. గాలిమాత్రము సోకనీయరాదు.

నేత్రము (The eye)

పశువులయొక్క జ్ఞానేంద్రియములన్నిటిలోను నేత్రములను శ్రోత్రములును మిక్కిలి ముఖ్యమైనవి. సమస్తేంద్రియములలో కన్ను ప్రధానమైనది. కన్ను పశువు యొక్క శరీరమున ఉపయోగకరముగనుండు ముందుభాగమందు ఆనగా శిరస్సు యొక్క ముందరి భాగమునం దుంచబడినది. వస్తువుయొక్క పరిమాణ రూపమును,

రంగును, స్థానమును తెలిసికొనుట ఉపయోగించు యింద్రియ మిదియే. ఇది మృదువైన యింద్రియమగుటచే పశువు లజాగ్రత్తగ నున్నయెడల దీనికి భంగముకలుగును. ఇది ఒకసారి చెడిపోయిన యెడల దీనిని బాగుచేయుట దుర్లభము. కావున దీనిని కాపాడుటకు సృష్టియందే భగవంతుడు కొన్ని యేర్పాటులు చేసియున్నాడు. కంటియొక్క నిర్మాణము బహు ఆశ్చర్యకరమైనది. పూర్వకాలమందుండిన ఒకవైద్యుడు దానిని పరీక్షించి చూచి సృష్టికర్తయగు దేవునిస్తుతించుచు నొకకీర్తన వ్రాసెనట. పశువు తనకంటి నన్నిదిక్కులకు తిప్పగలుగుటకు భగవంతుడు రెండుకన్నుల నేర్పరచియున్నాడు. దుర దృష్టమువల్ల ఒక కన్నుపోయినను రెండవనేత్రము సహాయమగును. పశువుమూతి కిరు ప్రక్కలను కనుగుంట లనబడు ఎముకలగూడులలో నేత్రగోళము లమర్చబడియున్నవి. ఎరుటిభాగమే గాక నేత్రమంతయు మిగిలినభాగములన్నియు కనుగుంటలయందుండు ఎముకలచేత సంరక్షింపబడును. నేత్రగోళమునకు వేడిమి కలిగించుటకును, ఆచుకుదెబ్బల వలన దానికి భంగము కలుగకుండునట్లు చేయుటకును దీనిచుట్టును క్రొవ్వుతో చేయబడిన మెత్తని పదార్థముండును. ఇంకను దీనియందు రక్తనాళములును, నీటి కాలువలును పోషణనిమిత్తము ప్రవహించుచుండును. కనుబొమలు కనురెప్పల చివరనుండు వెండ్రుకలు నేత్రమునొక్క ముందుభాగమును రక్షించును.

కనుబొమలు, కనురెప్పలు (Eyebrows and Eyelids)

పశువు కంటిని కాపాడుటకు రెండుమూతలుకూడ నున్నవి. వానినేరు కనురెప్పలు. సూర్యుని వెలుతురు తీక్ష్ణముగా నున్నప్పుడు కనురెప్పలు కన్నులను కాపాడును. నిద్రించువేళ నవి మూసికొనును. ఈ రెప్పలకొనలయందుండు వెండ్రుకలు నేత్రములకు విడను, ఆందము నిచ్చుటయేగాక గాలిలో ఎగురుచుండు దుమ్ము, పుగుళులు, పదార్థములయొక్క చిన్నచిన్న నలుసులు మొదలగునవి కండ్లలోనికి జారనీయకుండ కండ్లను కాపాడును. కండ్లను బాగుగా కాపాడునవి కనురెప్పలు. ఇవి కంటికి పైభాగము దొకటియు, క్రిందిభాగమునం దొకటియు నమర్పబడి యుండును. కంటియొక్క పైరెప్ప క్రిందిదానికంటె పెద్దదిగానుండి సుఖముగా కదల్చుటకు వీలుగానుండును. కంటిని మూయుట లేక తెరచుటయు ముఖ్యముగా పైరెప్పచేతనే కలుగుచుండును. కంటి దుట్టు నుండు గుండ్రని కండరసహాయముచే ఈ రెప్పలు మూతబడుచుండును. ఈ రెప్పల పైవైపున చర్మముతో కప్పబడి ఆడుగుభాగమున తడిచర్మముతో కూడియుండును. ఈ తడిచర్మము పశువు కనురెప్పలయొక్క ఆడుగుభాగమందుమాత్రమే యుండక వెనుకకు తిరిగి కనుగ్రుడ్లనుకూడ కప్పియుండును. కొట్టి రెప్పల ఆడుగుభాగమునందును, కనుగ్రుడ్డుయొక్క పైభాగమందును, ఈ తడిచర్మమే యుండును. ఇంకను కంటిలో నిళ్ళతిత్తి యొకటికలదు. దానిలోనుండి కన్నీళ్ళువచ్చి కంటి పైభాగమును తడిపి కంటిలో నేవస్తువైనను బడియున్నయెడల దాని కడిగివేయును. కనురెప్పలమూలముగా కన్నీళ్ళు కంటిమీద వ్యాపించుచుండును. కనుబొమ్మ అనునది కంటిమీద విల్లువంపులాగున

దండి అమావాస్యకు వాన తాడు తెంపుకొనిపోతుంది.

వెంట్రుకలు నిండియుండుభాగము. కనుబొమ్మలు పశువుయొక్క నొసలునకు క్రిందుగను కంటికి పైవైపును ఏర్పడియున్న వెంట్రుకలవరుసలు. ఇవి పశువుముఖమునకు అందము నిచ్చుటయేగాక నొసలునందు పుట్టు చెమటను కండ్లలోనికి రాకుండజేసి కండ్లను కాపాడు చుండును. కనురెప్ప ప్రక్కనుండు వెండ్రుకలు మిక్కిలి సూక్ష్మమైనవస్తువులు కంటిలో బడకుండ తప్పించుటయేగాక కంటికి నీడను అందమును ఇచ్చుచున్నవి.

కనుగ్రుడ్డు (Eye ball)

పశువు కనుగ్రుడ్డు గుండ్రముగానుండును. ఇది కనుగుంట యనబడెడు ఎముక గూటిలో సమర్చబడియున్నది. అందువలన సాధారణముగా దీనికి దెబ్బతగులనేరదు. ఇది మిక్కిలి కోమలముగా నుండును. కావున దీని కాపాడుటకై కనుగుంటయందు ఒక విధమైన క్రొవ్వుపదార్థ ముండును. అది దిండువలె నేర్పడి గ్రుడ్డునకు ఆదరుదెబ్బ తగులకుండజేయుటయే గాక ఎముకలతో రాపిడికలుగకుండగను, గ్రుడ్డు నానావిధములు తిరుగుటకును, దానికి వేడిని కలిగించుటకు నుపయోగపడుచున్నది. కొన్ని పశువుల కను గ్రుడ్లు గుంటయందు లోతుగా సమర్పబడియుండక మెరకగానుండును. అందువలన కన్నులు పెద్దవిగా కనబడును. కనుగ్రుడ్లు సర్వదా కడిగపడుచుండుటకు కొన్ని విచిత్ర మైన ఏర్పాటులు గలవు. కనుగ్రుడ్డు బంతివలెనుండి చుట్టును ఆవరణపు పొరలను కలిగి యున్నది. దీనిలో పైభాగమునందుండునది పైపొర; దీనినే మనము తెల్లగ్రుడ్డని చెప్పు చున్నాము. దీనికి వెనుకనుండునది మధ్య పొర; ఇదినల్లగానుండుటవలన దీనిని నల్ల గ్రుడ్డని చెప్పుచున్నాము. పశువు కనుగ్రుడ్డుయొక్క పైపొర తెలుపురంగుగలిగి మిక్కిలి దృఢమైన నారవంటి పదార్థముతో చేయబడియున్నది. ఇది లోపలనుండు మృదువైన భాగములను కాపాడుచుండును. ఆన్ని పొరలలోను యిది గట్టిదగుటవలన ఇగి సాధా రణముగా బ్రద్దలు కానేరదు. ముందరిభాగము కొంచెము గుండ్రము మేరతప్ప ఈ పొర కనుగ్రుడ్డునంతను కప్పియున్నది. ఇంకను ముందరిభాగమున ఉబ్బెత్తుగా కనబడును. పశువు కనురెప్పలెప్పుడును ఆడుచుండుటచేత ఈ తెల్లగ్రుడ్డుయొక్క నునుపును దానిసుండ వెలుతురు పోనిచ్చు శక్తియు కాపాడబడు చుండును. కనురెప్ప లాడుచుండుటచేత తెల్లగ్రుడ్డు ఎప్పుడును తేమగానుండి శుభ్రము చేయుచుండును.

నల్లగ్రుడ్డు పశువుకంటిలోనుండు పైపొరకును లోపలి పొరకును నడుమ నుండును. దీనియందు నల్లని రంగుపదార్థముండుటచేత ఇది నల్లగానుండును. దీనినే నల్లగ్రుడ్డు అందురు. ఈ గ్రుడ్డు కంటికి రంగునిచ్చును. గవ్వకండ్లు, తేనెకండ్లు వొంగలగునని దీని వలనే కలుగుచుండును.

పుష్యమాసమునకు పూసంతవేసంగి.

కంటిలోని పుళ్ళు (Ulcers)

స్వభావము (Causes)

పశువు మెదడునుండి కంటిలోపలికి ఒకనరము (opticnerve) గలదు. అమిత మైన వేడిజేసి ఈ నరము చెడుటయుగలదు. అందువలన కంటిలో తెలుపుదనము కూడ ఏర్పడును. కంటిలో పుళ్ళువేసినయెడల నల్లగ్రుడ్డునందు ఒక తెలుపుమచ్చ యుండును. దీనినే పువ్వందురు. ఇంకను కంటికి దెబ్బతగులుట వలనను, చిన్నచిన్న నలుసులు కంటిలో పడుటవలనను, వాతరోగముండుటవలన ఆవి వెలుపలికి కాజాలక ఆక్కడనే యుండుటవలనను, వాతరోగమువలనను ఈవ్యాధి జనించును.

లక్షణములు (Symptoms)

సహజముగ దీర్ఘచతురస్రాకారముగ నుండు కన్ను పుళ్ళోగ్రడ్డునల్లిన గుండ్రని యాకారమునుపొంది కదలకుండును. ఏవస్తువైనను దాటవలసివచ్చినచో కంటిలోపుళ్ళు గల పశువు ఆక్కడక్కడ నాగిపోవుచుండును. నడచునపుడు కాళ్ళను చైకి లేపు చుండును. మిట్టిమిట్టి చూచుచుండును. కొన్నివేళలలో పువ్వు ఆద్దమును పోలియుండును. ఆట్టిచో నేత్రములపై మనము సామాన్యముగా గాజుకన్ను వానుదుము. వెలుతురు చూచుట కష్టముగానుండి కండ్లవెంబడి నీరుగార్చుచుండును. దీనికి సకాలములో తగిన చికిత్స చేయనియెడల ఈవ్యాధి పృద్ధియై క్రమముగా చూపు తగ్గిపోయి అంధత్వముకూడ తెచ్చిపెట్టును. మూడు లేక ఆరుమాసములవరకుయున్న కంటిపువ్వు తగ్గదని గ్రహించ వలెను.

ఆయుర్వేదచికిత్స (Ayurvedic treatment)

పటికనీటితో కన్నుశుభ్రముగా కడిగి మిరియాలు $\frac{1}{2}$ తు, పిప్పళ్లు $\frac{1}{2}$ తు తెచ్చి కాటుకవలె చూర్ణముచేసి వ్యాసులైనులోగాని వెన్నలోగాని కలిపి నాలుగైదుదినములు ఉదయపుపూట కందిగింజంత పెట్టుచుండిన తగ్గును.

లేక వారము లేక పెలదినములు పయస్యగల పసిబాలుని మూత్రముగాని, ముఖము గాని కంటిలో పెట్టును.

లేక మూడునాలుగు ఇందుపుగింజలుకొల్చి పొడిజేసి అందులో సగభాగము పంచదారకలిపి దినమునపు మూడు నాలుగు పర్యాయములు కంటిలో పెట్టవలెను.

లేక దిరిసెనచెక్కరసము 2తు, ఉప్పు $\frac{1}{4}$ తు, మిరియాలు $\frac{1}{4}$ తు తెచ్చి నూరి రెండు దినములు కుడికంటిలో పువ్వయిన యెడల ఎడమచెవిలోను, ఎడమకంటిలో పువ్వయిన కుడి చెవిలోను పోయవలెను.

మబ్బువిడిచిన ఎండ, మొగుని విడిచిన మూండ.

లేక పండుగారకాయలోని గుజ్జును, పాతచిల్ల పెరుగును వాడిజేసి చింతనిత్తులు నిమ్మకాయరసము మెత్తగా నూరి పైపూడి దీనిలోకలిపి కోడితూకతో నేత్రములకు పట్టించుము.

లేక జిల్లేడుపాలు ఒకచుక్క కంటిలో వేయుము.

లేక మూర్కొండాకు పసరు, దొండాకు పసరు కలిసి ఎట్లగాజూపెరుగు మెత్తగా నూరి వస్త్రగాళితము పట్టగా వచ్చిన పూడిని ఆపసరులో కలిపి కన్నులకు కట్టవలెను.

లేక సీసము, కర్పూరశిలాజిన్కు సమపాళ్ళు తెచ్చి పొడిచేసి మెత్తగా నూరి వస్త్రగాళితము పట్టగా వచ్చిన చూర్ణమును, పసుపు కుంకుమ చూర్ణమును కలిపి కంటిలో వేయుచుండుము.

లేక 2 తులముల సీసములో 10 దానిమ్మపండ్ల గసము పోసి కాటుకగా జేసి కన్నులకు పెట్టుము.

లేక పాలాముల్లి $\frac{1}{4}$ తులము, పుట్టూగకాయలు $\frac{1}{4}$ తు, గారకాయ $\frac{1}{4}$ తు, చిల్ల గింజలు $\frac{1}{4}$ తు, మైలుతుత్తము $\frac{1}{8}$ తులము కలిపి దెయ్యపుగోపుగోట నూరిపడుగడ్డి గంధము తీసి నేత్రములకు పెట్టుము.

లేక పొంగించిన పటిక $\frac{1}{8}$ తు. మైలుతుత్తము $\frac{1}{8}$ తు. వెన్న 1 తులము కలిసి కన్నులకు పెట్టుము.

లేక దిరిసినపు విత్తుల పలుకులన్ను, కందిపప్పు పలుకులన్ను నిమ్మకాయ గసముతో ఆరగదీసిన గంధము మూడిక పట్టించి కంటిలో పెట్టుచుండవలెను.

లేక కొద్ది దొండాకు పసరున్ను, రెండు మిరియములు తెచ్చి నూరి కండ్లలో పెట్టవలెను.

లేక మండుపనుపుకొమ్ము, ఉప్పుగల్లు, మిరియము తెచ్చి కాకరాకు పసరుతోగాని, ఆనిసెఆకు పసరుతోగాని కంటిలో పెట్టవలెను.

లేక పొగాకు, ఉప్పు రొట్టిలోవేసి మెత్తగా నూరి గొల్లనిగుడ్డలో వేసి కంటిలో పిండవలెను.

లేక దిరిసెవచెక్కరసము, మిరియాలు తగినంత తెచ్చి నూరి రెండుదినములు తుడికంటిలో పువ్వయినచో ఎడమచెవిలోను, ఎడమకంటిలో పువ్వున్నయెడల కుడిచెవిలోను పోయవలెను.

లేక సబ్బు, చీనాపంచదార మెత్తగానూరి కంటిలో పెట్టుము.

ఆంగ్లేయ చికిత్స (Allopathic Treatment)

ఏ, బి, సి లోషన్ను వాడుము.

అనగా ఆలంలోషన్ గాని, బోరిలలోషన్ గాని, సిల్వర్ నైట్రేట్ లోషన్ గాని వాడుము.

కంటిలోని పొరలు (Cataracts)

స్వభావము (Causes)

ఈ వ్యాధి పశువుయొక్క కంటికి ఒకదానికిగాని, రెండుకండ్లకుగాని రావచ్చును. బింబముగుండె వెలుతురు పోను. కనుక చూపు కనపడదు. ఆనగా కాంతిహీనమైన పొర గప్పియుండును. బింబమంతయు పొరగప్పియున్నపుడు కొన్ని కిరణములు లోపలికి పోవుటచేత కొంచెము చూడగలిగియుండును. ఈ వ్యాధి పశువులకు మధ్య వయస్సులోగాని, ముదిమివయస్సులోగాని లేక తదితర వ్యాధులబలనగాని రావచ్చును.

లక్షణములు (Symptoms)

పశువునకు మొదటిదినము కనుగ్రుడ్డుమీద సన్నముగా మైలపొర క్రమ్మియుండి మరుసటిదినమున ఈ పొరమీద మరియొక పొర క్రమ్మికొని దళసరిగా కాన్పించును. ఈవిధముగా వారము దినములవరకు దినమున కొక పొరవంతున క్రమ్మికొని గ్రుడ్డంతయు కెల్లపడి తరువాత సన్నని పురుగులు ఆ గ్రుడ్డు పొరలలో ప్రవేశించి ఆటునిటు తిరుగుచుండును.

ఆయుర్వేద (Native) వైద్యము

సబ్బు 1 తు, కలకండ 1 తు. తెచ్చి మొత్తగానూరి కంటిలో వారముదినములు పెట్టుము.

లేక పాలతుత్తము $\frac{1}{2}$ తు. ఆమరశిలగంధకము $\frac{1}{4}$ తు. తుంతుడుపప్పు $\frac{1}{2}$ తులము తెచ్చి ఒక్కొక్కటి నూరి తరువాత నిమ్మకాయ పులుసు కలిపి కనగగింజంత కంటిలో పెట్టుచుండవలెను.

లేక వాపుడాపు పసరులో కలకండ మొత్తనిది కలిపి కంటిలో వారముదినములు పెట్టుము.

లేక ఉప్పువాపుడాపు పసరు వెన్నతో కలిపి రెండువేళల కంటిలో పెట్టవలెను.

లేక జీడిచమురు కోడియీకతో తేలికగా కంటిలో పెట్టుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

సిల్వర్ నైట్రేట్ లోషన్ అప్పుడప్పుడు కండ్లలో వేయుచుండుము.

లేక ఆలంలోషన్ అప్పుడప్పుడు వేయుచుండుము.

అనిరి (Ophthalmia)

స్వభావము (Causes)

పశువులకు వాతరోగముబలనను, కొకరోగముబలనను, కండ్లకు ఆదరు దెబ్బలు తగులుటబలనను, మనుష్యులు రాళ్ళు మొదలగునవి పశువులమీద విసరునపుడు కంటికి

తగులుటవలనను, గుమ్మ్లలోనుండు నలకలు పడుటవలనను, ఎప్పుడు దురుపుగానుండి బొల్లిమచ్చలు గలిగి స్వారిచేయుటవలనను ఎద్దులకు ఈవ్యాధి రావచ్చును. దీనిలో భుట్ట ఆవిరి, కోడిజుట్టుఆవిరి, గ్రుడ్డుఆవిరి అనునవిగలవి. ఏజాతియైనను ఆరంభములో చికిత్స చేయవలెనుగాని ముదిరినతరువాత నేమియు లాభములేదు. ఆవిరికి సరియైన చికిత్సలు చేయక ఎల్లప్పుడు రోగపశువును పనిచేయించుటవలన మెదడుకరిగి కనుగ్రుడ్డు వ్రక్కలిపోయి మాదగా నగును. కాబట్టి చాల జాగ్రత్తగా ఆవిరిచికిత్స చేయవలెను.

లక్షణములు (Symptoms)

పశువు ఎండగాని, వెలుతురుగాని చూడజాలదు. కంటినుండి నీరు విస్తారముగా కారుచుండును. కన్ను రెపరెపలాడు చుండును. రెప్ప లావెక్కి క్రిందిపార ఒత్తుబారి యుండును. ఇంకను రెప్పలమీద సన్నని పొక్కులుకూడ లేచును. కంటి గ్రుడ్డునీద దుర్మాంసము పెరుగును. ఈ దుర్మాంసము కంటి లోపలినుంచి పుట్టును. ఇట్లు పుట్టిన యెడల గ్రుడ్డు చెడినదని గ్రహించవలెను. దీనినే కంటిమాదయందురు. ఒక కన్నుచెడిన మరల రెండవకంటికికూడ రావచ్చునుగాన త్వరగా మేలుచేయవలెను.

ఆయుర్వేద (Native) వైద్యము

పశువుకంటిలోపలిభాగమందును, రెప్పలలోను నుండు మలినపదార్థములను తీసివేసి పటిక నీటితో కండ్లను శుభ్రముగా కడుగవలెను.

తరువాత వాపుడాకు పసరు 1తు, వెన్న 2తు, ఉప్పు $\frac{1}{8}$ తు కలిపి ఉదయసాయం కాలములందు కంటిలో పెట్టవలెను.

లేక పేరిననెయ్యి 1 తు, పొగపొడి $\frac{1}{8}$ తు, ఆరటిదుంప రసము $\frac{1}{8}$ తు కలిపి కంటిలో 5 దినములు పెట్టుము.

లేక చిల్లగింజను తేనెతో ఆరగదీసి పచ్చకర్పూరముకలిసి కండ్లయందు పెట్టుము.

లేక ఉసరికపప్పు 1 తు, కరక్కాయపప్పు 1 తు, తానికాయపప్పు 1 తు. తెచ్చి మెత్తగానూరి నిమ్మపండ్లరసములో మరించి కణికలుచేసి నేత్రములలో పెట్టవలెను.

లేక కొవిరాయి నీటితో ఆరగదీసి గుడ్డపపట్టించి కండ్లపైన వేయుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

హైడ్రోక్లోరెట్ ఆఫ్ కొకైన్	$2\frac{1}{8}$ గ్రైయిన్సు
మోర్ఫియా	$1\frac{1}{8}$ గ్రైయిన్సు
డిసిలువాటరు	$1\frac{1}{8}$ డ్రామూలు

ఈ మందును ఆయిదారు చుక్కల వంతున కంటిలో వేయుచుండవలెను.

మాఘమాసములో మాతలు సొంపుమీరిరి.

లోపలికి

మాగ్నల్ఫు ½ పౌను, వేడినీరు సేరు కలిపి త్రాగించవలెను. కన్నులదుట్టు గ్లిసరిన్ అప్పుడప్పుడు రాయుచుండవలెను.

కన్ను మిక్కిలి బలహీనముగానున్న యెడల

సిల్వర్ నైట్రేట్	2 గ్రెయిన్సు
లేక జింకసల్ఫేటు	3 గ్రెయిన్సు
లేక ఆలం	6 గ్రెయిన్సు
నీరు	1 ఔన్సు

కలిపి కొద్దికుక్కలు అప్పుడప్పుడు కంటిలో వేయుచుండవలెను. లేక స్వచ్ఛమైన చేపకూనెను కొన్ని దుక్కలు వేయుచుండవలెను.

కామెర్లు (Jaundice)

స్వభావము (Causes)

ఇది పైత్యరస సంబంధమగు వ్యాధి. పైత్యరస మధిక మగునపుడు ఆగి రక్తము లోనికి జేరి శరీరమునకును, కండ్లకును పసుపువన్నె గలుగజేయుచున్నది. ఈవ్యాధి కొలది కాలములలో తగ్గుటయు, లేక చాలాకాలముండుటయు గూడ గలదు.

లక్షణములు (Symptoms)

కండ్లలోని తెలుపు, ఆకుపచ్చగాగాని, పసుపువర్ణముగాగాని యుండును. పశువు చర్మము నలుపురంగుతో కూడిన పసుపుఛాయ గలిగియుండును. పశువునకు జ్వరము సోకును. మందకొడిగానుండును. కొమ్ముల మొదళ్లుచల్లి వేడిగానుండును. పేగులలో మలబద్ధక మేర్పడును. పశువు శరీరముపై దురదగూడ నేర్పడును. నాలుకమీద ఒకవిధ మైన పొర గ్రమ్మును. విరేచనము తెలుపుగాగాని, లేతనీలవర్ణముగాగాని యుండును. మూత్రము నల్లజేరురంగుగానుండును. కన్నులువాచి నీరు గారుచుండును. ఆకలి ఎక్కువగానుండును. పశువు విచారముగా నుండును. నెమరు సరిగాజేయదు.

ఆయుర్వేద (Native) వైద్యము

ముసాంబ్రము 2 తు, నేలవేము 1½ తు కలిపి బెల్లపు పానకములో నాలుగుదిన ములు రోజసారి యిచ్చుచుండవలెను.

లేక పిప్పళ్ళు ½ తు, మిరియాలు ½ తు పొత్తగా నూరి వెన్నపూసతో కలిపి కంటిలో పెట్టవలెను.

లేక ఉత్తరేణి ఆకుపసరు 4 తు, పెరుగు ఆర్ధసేరు కలిపి నాలుగుదినములు ఉద యమ్ముపూట త్రాగించవలెను.

పాల్గుణమాసములో వాత పదిపనులకు చెరుపు.

లేక ఉడగగట్టబేరు రసం 3 తులములు, మజ్జిగ ఆర్ధసేరు కలిసి త్రాగించవలెను.

లేక గుంటగలిజేరాకురసము కాటుకగాజేసి కండ్లలో పెట్టుము. కన్నుగ్రుడ్డు మీద ఆవిరిపుట్ట పెరిగినయెడల శస్త్రము చేయవలసియుండును గాన మీ శాలూకా డాక్టరుగారికి చూపించుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

అప్పుడప్పుడు బోరిక్ లోషన్ వాడుము. లేక ఆలంలోషన్ వాడుము.

కంటిజబ్బు (Common Eye Disease)

స్వభావము (Causes)

పశువు కంటికి గాయము తగులుటవలనను, శరీరములోపల వ్యాధి యేర్పడుట వలనను, కొగడాలో కంటిమీద క్రూరముగా కొట్టుటవలనను, రాళ్ళు, మట్టిగడ్డలు మొదలగునవి విసరుటవలన, పశువునకు సరిగా మేత మేపక ఉపవాసవ్రతములు చేర్చుటవలనను, ఎల్లప్పుడు పశువు దీనముగా, విచారముగా నుండుట వలనను, తలపైన ఆదరుదెబ్బలు తగులుటవలనను, కండ్లపై ఆవిరిసోకుటచేతను, చెనుట పట్టి కంటిలో దీర్ఘరుగుటవలనను కంటికి జబ్బు యేర్పడును.

ఆయుర్వేద (Native) వైద్యము

కందిగింజలపై పొరతీసి నాలుగుపాల నీటితో అరగదీసిన గంధమును అప్పుడప్పుడు కంటిలో పెట్టుచుండుము.

లేక చిల్లగింజ తీసెతో గంధముతీసి పచ్చకర్పూరమును చేర్చి కంటికి పెట్టుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

ఆలం 4 గ్రెయిన్స్, డిస్టిల్డువాటరు 1 ఔన్సు కలిసి కండ్లలో వేయుచుండుము.

మొదటిభాగమునకు క్యాస్టర్ ఆయిల్ మూడు చేయుచుండుము.

లేక బోరిక్ ఆసిడ్ లోషనును ఉపయోగించుము.

కంటికెలువు (Amaurosis)

స్వభావము (Causes)

వీటినే నీటికాను లందురు. పశువు కనుగ్రుడ్డునకు దెబ్బ తగులుట వలనను, వాతము, జలుబు రోగములవలనను, ఇంకను దుమ్ములోనుండు చిన్న చిన్న సలకలు మొద లగునవిపడి కంటిలో నిలవయుండుట వలనను కలుగ చుండును.

గల్బరీదు కార్బలిపరుషముతో దిబ్బలు కరుగును.

లక్షణములు (Symptoms)

మొదట కన్ను ఎరుపెక్కి నీరు గారుచుండును. పోటుకలుగును. వునులుకట్టును. వెంటనే తెలుపుపుట్టి క్రమక్రమముగా కన్నంతయు వ్యాపించును. తుదకు కన్నంతయు తెలుపురంగుగా నుండి గవ్వ ఆకారముగా నుండును. పశువు తక్కి-సలాడును. మాటి మాటికి పశువు తన కంటిరెప్ప పైకెత్తుచుండును. ఎక్కువగా దెబ్బతగిలి తెలుపు పుట్టిన కంటియొక్క కనురెప్పలు మూసికొనిపోయి తెరచుటకు కష్టముగును తెలుపును చూడ జాలక బాధపడుచుండును.

ఆయుర్వేద (Native) వైద్యము

పశువును వెలుతురువచ్చు స్థలమునందుమాత్రము కట్టవలెను. మామూలుకంటె మేత తగ్గించి పెట్టవలెను.

సొంటి 1 తు, పిప్పళ్ళు 1 తు, మిరియాలు 1 తు మొత్తగానూరి వస్త్రగాళితము చేసి తగినంత వెన్నతోకలిపి పెట్టవలెను.

లేక ఆయిదు పచ్చగాజులు తెచ్చి కాల్చి భస్ముచేసి నిమ్మకాయరసముతో నూరి కంటిలోపెట్టును.

లేక ఎనుగకాలిగోరు ఏటితో ఆరగదీసిన గంధము కంటిలో పెట్టును.

లేక శిలాజిత్తును శుద్ధిచేసి వెన్నతోకలిపి కంటిలో పెట్టవలెను.

లేక మిరియాలు 1 తు, ఆక్కలకర్ర $\frac{1}{2}$ తు, లవంగాలు $\frac{1}{2}$ తు, ఉప్పుకుబియ్యము 1 తు తెచ్చి నూరి నిమ్మకాయ రసములో కలిపి కోడియీకతో కంటికి రాయవలెను.

లేక పిప్పళ్ళు, సీసము, సీసాపెము సమానభాగములుగా తెచ్చి పొడిజేసి గొట్ట ములో పోసి పారఉదుము.

లేక దినమునకు రెండుతులముల ఆల్లము వంతున వారము దినములు తినిపింపుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

సిల్వర్ నైట్రేట్ 2 గ్రైయిన్స్, డిస్టిల్డువాటరు 1 ఔన్సు కలిపి సీసాలో నుంగు కొని అప్పుడప్పుడు కంటిలో వేయుచుండవలెను.

లేక జింపసల్ఫేట్ 3 గ్రైయిన్స్, డిస్టిల్డువాటరు 1 ఔన్సు కలిపి అప్పుడప్పుడు కంటిలో వేయుచుండును.

కండ్లఎరువు — నీరుకారుట (Inflammation of the eye ball)

స్వభావము (Causes)

రక్తరోగముపలనను, అతివేడిపలనను, కండ్లలో ధూళి మున్నగునవి పడుటపలనను, విసుగు విరామములేక రాత్రింబవళ్ళు పనిచేయించుటపలనను, ఈ వ్యాధి పశువులకు

కలుగును. కొన్ని పశువులకు చిన్న నాటినుండియు విసువక కండ్లనుండి నీరుగారుచుండును. పశువు పెదటిలో పుట్టిన వ్యాధియే దీనికి కారణమైయున్నది. ఈ వ్యాధి వంశ పరంపరముగ వచ్చుటయు కొన్ని పశువులలో కలదని కొన్ని పశువైద్యశాస్త్రములు తెలుపుచున్నవి. అధికవాతముగల పశువులకుకూడ నీరుగారుచుండును.

లక్షణములు (Symptoms)

పశువునకు గుడ్డుపైపొర వాచి మెరబడును. కన్నీరు వేడిగా నుండును. కంటిలో ఎరుపుజీరలుకూడ యుండును. పశువు కన్ను మిక్కిలి ఎరుపుగానున్నచో వెలుతురును కూడ చూడజాలదు. ఇంకను పశువు మూరికిగానున్నచో కొన్ని సూక్ష్మజీవులు కంటిలోనికి ప్రవేశించి పుసులు కట్టుచుండును.

ఆయుర్వేద (Native) వైద్యము

పశువునకు వెలుతురు, ఎండ ఆంతగా తగులకియ్యరాదు. కండ్లను ఉదయసాయంత్రములయందు వగరునీటితో కడుగుచుండవలెను. పశువుకన్నులు మిక్కిలి ఎరుపుగానున్నచో 30, 40 తులముల ఆముదమును త్రాగించుము.

లేక కందిగింజల గంధము కండ్లలో రెండువేళల పెట్టును.

లేక పశువు మాడుపట్టిన ఆముదముకాచి రెండుమూడు దినములు పెట్టుము.

లేక పొంగించిన పటిక ఆరతులము తెచ్చి దానిలో సూక్ష్మముగా నల్లనుండు వేసి చింతాపరసముతో కాలవేసిన వేడిపొరమీద మగ్గనచేసి కండ్లపై పెట్టుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

యల్లో ఆయింటుమెంటు దినమున కొకసారి కంటిలో పెట్టుము.

కన్నులు పుసులు కట్టుట

స్వభావము (Causes)

పశువును విసుగు విరామములేకుండ పనిచేయించుటవలనను, వాతిరక్తరోగముల వలనను, ఇంకను కంటికిగాని, తలకుగాని, ఆదరుదెబ్బలు తగులుటవలనను, ఎండలో పనిచేయించుటవలనను, అతివేడివలనను, క్షేత్రగోళములలో జబ్బుండుటవలనను ఈ వ్యాధి కలుగుచుండును.

లక్షణములు (Symptoms)

కన్ను తెట్టబడుటయుగలదు. నీరు కారుచుండును. దురదకూడ నుండవచ్చును. కన్నుల పెందటిభాగమందు పుసులు, నీరు కారుచుండును. ఆసలమునందె గడ్డలుకట్టి

ఉత్తరే పూర్వసస్యాస్య పరసస్యాని కేవతి, భగణీ సర్వసస్యాని, సర్వంశాశాయలేశ్వని.

యుండును. చూచుటకు పశువు చాల అసహ్యకరముగా నుండును. ఈగలుకూడ ఆ గడ్డలమీద మూసిరి కండ్లను చెరుపును.

ఆయుర్వేద (Native) వైద్యము

ప్రతిదినము పశువుమాడున ఆముదము కాచి పోయుచుండవలెను. ఇట్లు నాలు గైదు దినములు చేయవలెను. పటికబెల్లముతో కండ్లు కడుగుచుండుము.

లేక పసుపుగాని, మంత్రముగాని కండ్లలో పెట్టుము.

లేక సారచేప తలలోని రాయి, ఖుష్టూరగింజ, చనుబాలతో అరగదీసి కంటిలో పెట్టుము.

లేక తిలాజిత్తు భస్మమును వెన్నతో కలిపి అప్పుడప్పుడు పెట్టుము.

అంగ్లేయ (Allopathic) వైద్యము

బోరిక్ లోషన్‌గాని, ఆలం లోషన్‌గాని అప్పుడప్పుడు వేయుచుండుము.

రేజీకటి (Defects of Vision)

స్వభావము (Causes)

కొన్ని పశువులకు రాత్రిపూట కండ్లు వీమాత్రమును గన్పించవు. ఈ వ్యాధిని పశువులయొక్క చర్యలను బట్టి కనుగొనవలసినదే గాని సాధారణముగా నేత్రపరీక్షవలన తెలిసికొనుట దుష్కరము. కొన్ని మూడలు పుట్టిన వారముదినములలోనే ఈ వ్యాధి జనించును. ఈవ్యాధికూడ వంశ పరంపరముగ వచ్చునని కొందరు డాక్టర్లు చెప్పుచున్నారు. ఇంకను ఫ్యాక్టరీలలోనుండు తవుడును విస్తారముగా మేపుటవలనను, పిల్లి పెసరను చెలకలలోని మేపుటవలనను కండ్లకు అతివేడిజేసి ఈవ్యాధి కావచ్చును.

లక్షణములు (Symptoms)

ఈ వ్యాధిగల పశువులు పగలు బాగుగనే చూడగలవు గాని రాత్రిపూట మాత్రము చూడజాలవు. రాత్రిపూట బట్టలలో ఆహారపదార్థములుంచి యెదుటనుంచిన యెడల రేజీకటిగల పశువులు ఇటునటు వెదకకొనుచుండును. ఒక దొడ్డినుండి మరియొక దొడ్డికి తోలినయెడల పశువునకు త్రోవ సరిగా కన్పించక గోడలకు, గోతులకు, చెట్లకు ఆడ్డుపడిపోవుచుండును. మంచి వెన్నెల గాయుచున్నపుడు మాత్రము వీని కొకమాదిరిగ కన్పించును.

ఆయుర్వేద (Native) వైద్యము

నేత్రములలో ఆవువెన్న పెట్టి చన్నీళ్ళు కొట్టుము.

లేక, ములగాకు రసము తేనెతో కలిపి కండ్లకు పెట్టుము.

ఆశ్వనికరి స్తే ఆంధ్రానష్టము.

లేక, గానుగ వేరు తేనెతో అరగదీసి కండ్లకు పెట్టుము.

లేక, జాజికాయ తేనెతో అరగదీసి పెట్టుము.

లేక, ఒకటి రెండుచుక్కలు పిరుల్లిపాయరసము కండ్లలో పిండుము.

లేక, ఆవిపెప్పువ్వుల రసము నలకలులేకుండ శుభ్రమైనది పోయుము.

లేక, సజ్జలు విసరి పిండి పెట్టుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

బిల్వర్ నైట్రేట్ లోషను వాడుము.

లేక ఆర్జరాల్ 50 గ్రెయిన్సు, నీరు 1 ఔన్సు కలిపి వాడవలెను.

కండ్ల కలక (Inflammation of the eye)

స్వభావము (Causes)

గ్రుడ్డుయొక్క పై పొరవాపుటవలనను, పళువు ఇనుకలో తలను ఆనించి నిద్రించుటవలనను, చలిగాలివలనను, కంటికి దెబ్బతగులుటవలనను, శీతోష్ణస్థితి మార్పుగా మారుటవలనను ఈ వ్యాధివచ్చును. ఇది అంటువ్యాధిమైనది.

లక్షణములు (Symptoms)

వెలుతురును సహించలేకపోవును. కండ్లనుండి నీరు గార్చును. కంటిలో పుసులు కట్టును. కనురెప్పలుబికి వెచ్చగానుండును. కంటిపాపలలో అక్కడక్కడ పొక్కులు లేచును. కంటియందు ఇనుకరేణువు లున్నట్లు గరగరలాడుచుండును.

ఆయుర్వేద (Native) వైద్యము

తెల్ల వాతుడుకాయరసము కండ్లలో పెట్టుము.

లేక పిప్పళ్ళ కషాయము, మిరియాల కషాయము మెత్తగా నూరి వెన్నపూసతో కలిపి కండ్లకు పెట్టవలెను.

లేక గుంటకలగరాకు పసరుతో మిరియపుగింజ అవంగపు మొగ్గ అరగదీసి కండ్లకు పెట్టుము.

లేక నందివర్ధన పండుటాకులరసము కండ్లలో పిండుము.

లేక తడిపసుపుగడ్డగాని కొబరాయిగడ్డగాని కండ్లపై నుంచుము.

లేక తుమ్మచెట్టునకు పట్టు ఒకవిధమైన పురుగుగూడు తెచ్చి దానిలో నుండు పురుగుల రసము కంటిలో పెట్టుము.

లేక ఆరటిదుంపసొన కండ్లలో పెట్టుము.

అశ్వనిపరిస్థే ఒక అడవిలోకి చాలదు.

లేక ఆకాశచెట్టురసము పెట్టును.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

జింకు సల్ఫోలోషన్ గాని, లేక బోరిక ఆసిడ్ 9 గ్రైయిన్సు, డిస్టిల్డు నాటరు 1 ఔన్సుకలిపిన చుక్కలుగాని వేయవలెను.

కండ్ల దృష్టి తగ్గుట (Amblyopia)

స్వభావము (Causes)

పళుపులను రాత్రివేళలందు బండ్లుకట్టి రోడ్లమీద తమ పొలములకు మట్టి వగైరాలు తోలుటవలన మోటారు లైటువెలుతురు, గ్యాసులైటుల వెలుతురు, ఎక్కువగా తగులుటవలన దృష్టి తగ్గుచుండును. ఇంకను మిడిమిడి ఎండలో పనిచేయుటచేతను, ఆ సూర్యరశ్మి కండ్లకుతగిలి దృష్టి తగ్గుచుండును. ఇంకను మురికిపిరు గ్రాగింతుటచేతను, కొవలసినంత వెలుతురులేనిచోట్ల పళుపులను కట్టుటచేతను, చెడుపిరు కండ్లలో ప్రవేశించుటచేతను ఈవ్యాధి కలుగుచున్నది. ఇంకను నగములదోషమువలనను, రక్తహీనత వలనను కలుగుచుండును.

ఆయుర్వేద (Native) వైద్యము

పదిమిరియములు పొడిచేసి తుండిలపాకురసములో కలిపి అప్పుడప్పుడు కన్నులలో పెట్టుచుండుము.

లేక పచ్చకర్పూరము, పంచదార సమానభాగములు కలిపి ఆవుపెన్నతో నూరి కండ్లకు పెట్టును.

లేక సాగచేపమలము 10 దినములు కంటిలోపెట్టుము.

లేక నిరుల్లిపాయ రసము పోయును.

లేక తిప్పతీగె రసము, సొంటిరసము, సైంధవలవణము, నూరి కన్నులకు పెట్టవలెను.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

పొటాషియం ఆయోడైడ్ 10 గ్రైయిన్సు, హైడ్రాజర్ ఆయోడైడ్ రుబ్రం 5 గ్రైయిన్సు, గంజలో కలిపి 10 దినములు 3 వేళల యీయవలెను.

ఆలంలోషన్ గాని, జింకులోషన్ గాని, బోరిక్ లోషన్ గాని అప్పుడప్పుడు కంటిలో వేయుచుండవలెను.

కంటిమూద

స్వభావము (Causes)

ఈ వ్యాధి ఆవిరి ముదిరినతరువాత వచ్చును. ఇది చాల ప్రమాదకరమైనది. ఎక్కువగా పాటుపడుచు చురుకుగా స్వారిచేయు బొల్లిమచ్చలుగల ఎద్దులకు తరచుగా గలుగుచుండును. కనుగ్రుడ్డుపైన కొయ్యగండలు పెరిగి క్రమేపి కన్నుగ్రుడ్డు త్రుళ్ళి పోవును. దీని కెటువంటి చికిత్సలుచేసినను లాభములేదు. ప్రత్యేకముగా మీ తాలూకా పశువుల డాక్టరుచే కన్ను తీసివేయించుట మంచిది. లేనిచో ఈదోషము రెండవ కంటికి కూడ వచ్చును. ఈ కన్ను తీసినప్పటికి కూడ మీరు కట్టించిన ఆ పశువు త్వరలో చని పోవగలదని గ్రహించవలెను. అందుచేతనే దీనికి కంటిమాదయని పేరువచ్చినది.

లక్షణములు (Symptoms)

పశువు కోరలేనిది గాన ఆది పడుబాధ భగవంతుని కొరక. చికిత్సచేసే వైద్యుని కొరక. కంటిచుట్టు వాతలు పెట్టుదురు. ఇందువలన పశువున కషాయము గలుగుటయే గాక పశువు మరణించును. నోటివెంట చొంగపడుచుండును. వ్యాధి ముదిరినకొలది కంటినుంచి రక్తము కారుచుండును. కన్ను భీకరాకారముగా నుండును. కనుగ్రుడ్డు ఎరుపుగ నుండును. లేక గ్రుడ్డు దుర్మాంసముచే కప్పబడియుండును. ఎల్లప్పుడు విచారముగా నుండును. ముదిరినకొలది ఈగలు కంటిచుట్టు మూగి గ్రుడ్డును తినివేయును. క్రమేపి వాతముగ్రమ్మి పశువు మరణించును.

ఆయుర్వేద (Native) వైద్యము

దుర్మాంసమును గోటితోగాని, కత్తెరతోగాని తీసివేసి మిరియాలపొడిలో పచ్చ కర్పూరము తగినంతగా కలిపి కంటిలో పెట్టవలెను.

లేక అప్పుడప్పుడు పటికబెల్ల చిక్కని బిందువులు పోయుచుండుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

మీ తాలూకా వెటరినరీ డాక్టరుగారిచే కన్ను తీయించుట నా ముఖ్యోద్దేశ్యము. ఎన్ని చికిత్సలు చేసినను లాభములేదు.

కనురెప్పలచివర పొక్కులు లేచుట

(Stye - Hordeoleum)

పశువు కనురెప్పల పొక్కులు లేక మరుపులు బయలుదేరి బాధనుకలుగజేయును. ఈపొక్కులు తెలుపుగన్ను గట్టిగను యుండును. ఇవి కనురెప్పల పైవైపుగాని,

లోపలివైపుకుగాని చిటికి గొవ్వువంటి పదార్థము వెడలుదు ఎక్కువబాధను, కెప్పల యంతటను వాపును గలుగజేయును.

ఆయుర్వేద (Native) వైద్యము

పాక్కుంతు మండపనుపుకొమ్ము ఆరగదీసి దానిలో కొంచెము గంధకముకలిపి పట్టించవలెను.

లేక మామిడి ఆకులనకును ఈనెలుకాల్చి మసిచేసి దిటితోకలిపి తరుపులకు పట్టించవలెను.

లేక పటికపొడి 1తు, పసుపు 1 తు, వేపనూనె ½ తు కలిపి అప్పుడప్పుడు పట్టించవలెను.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

కార్బాలిక్ ఆయిలుగాని టింక్చర్ ఆయోడిన్‌గాని అప్పుడప్పుడు తరుపులకు పట్టించును.

బోరిక్ ఆయింటుమెంటు రుద్దును.

కొయ్యగండలు పెరుగుట (Trachoma)

పశువు కెప్పలు బిరుసెక్కును. కంటికెప్పలచుట్టు కొయ్యగండలు పెరుగును. ఇవి గ్రుడ్డుమీద కాయండ కదితెరభాగములమీద పుట్టును. పీటివలన పశువు బాధపడుచుండును.

ఆయుర్వేద (Native) వైద్యము

బ్రహ్మదండి చెట్టు సమూలము ఉప్పులో మెత్తగా నూరి గాయములకు పట్టించవలెను.

లేక కొబ్బరి, నల్లజీడిపిత్తులు కలిపి ప్రతిదినము ఉదయపుపూట తినుచుండుచు ఆ గాయములకు కొత్తనున్నము గాడిదగడపాతగసను కలిపి పట్టించును.

లేక మైలుత్తము, గంధకము, పాదరసము, సమానభాగములు తమలపాతరసముతో కంచుపళ్లెములోనూరి గాయములకు పట్టించును.

లేక మైలుత్తము, సూరేకారము, రాతినున్నము సమపాళ్లు తెచ్చి నిమ్మకాయరసముతో నూరి గాయములకు పట్టించును.

నేత్రముల కొలుకులలో దుర్మాంసము పెరిగినచో

దుర్మాంసమును శస్త్రముచేసి పనుపుకొమ్మును కాల్చి అంటించును.

లేక మిరియాలు మెత్తగానూరి కొలుపులకు అంటించుము.

లేక నూశేకారము పసుపు మెత్తగానూరి నేత్రములలో పారజల్లుము.

లేక తుంగముప్పువ్వు, కరక్కాయ ఆముదము సమాన భాగములు నూరి కలబంద తుట్ట రసములో లేసెకలిపి కాటుకగాచేసి కండ్లలో పెట్టుము.

లేక కవిరి, వెలిగారము, పటిక, కొబ్బరినూనె, ఆవువెన్నతో కలిపి కండ్లకు పెట్టుము.

కంటిలో నికర వస్తువులు పడుట

(Foreign bodies in the eye)

పశువు కంటిలో నలకలు, దుమ్ము రేణువులు, పురుగులు మొదలగునవిపడి బాధ కలిగించును. ఆట్టిసమయములలో ఈ క్రింది విషయములను గ్రహించవలెను.

1. పశువుకన్ను మూసి కన్నీటిని కారించుటమంచిది. ఆ నీటిప్రవాహములో దుమ్ము రేణువులు కొట్టుకొనిపోయి సౌఖ్యము కలుగును.

2. లేనియెడల కంటిని కడుగుట మంచిది.

3. వెచ్చని నీటిని దెచ్చి కంటిలోనికి పిచ్చికారితో కొట్టవలెను.

4. ఫుల్లగాని, పేడుగాని గ్రుచ్చుకొనినయెడల జాగ్రత్తగా తీసి బోరిక్ ఆసిడ్ లోషన్ కంటిలో వేయుము వేడినీటి కాపులు తీయించవలెను.

5. మేపుగాని, త్రుప్పుపట్టిన రేపుగాని గ్రుచ్చుకొనినయెడల నెమ్మదిగా తీసివేసి యల్లో ఆయింటుమెంటు లేలికగా పెట్టుచుండవలెను.

6. ఫుల్లగాని, మేపుగాని గ్రుచ్చుకొని కన్ను వాచినగాని పై చికిత్సలవలన కొప్పులు తీయునియెడల కొలుపులలో ఆముదపు చుక్కలను విడువవలెను.

శ్వాసరోగములు

పదునేడవ భాగము

క్షయ (Tuberculosis)

స్వభావము - వ్యాపకము

ఇదియొకవిధమైన అంటువ్యాధి. ఈ వ్యాధి అన్నివిధములగు జంతువులలోను వ్యాపించును. పశువుయొక్క శ్వాసకోశములయందు ఒక విధమైన పురుగు ప్రవేశించి వానిని క్షీణింపజేయుట వలన ఈవ్యాధి కలుగుచున్నది. పశువుయొక్క కిళ్లలోను, చొంగలోను, పాలలోను, రక్తములోను, ఊపిరిలోను, ఈ పురుగు వ్యాపించి యుండును. ఆహారపదార్థముల మూలమునను, గాలిమూలమునను, ఈసూక్ష్మజీవి పశువుయొక్క శరీరములో ప్రవేశించును. జబ్బుగల పశువులు మంచి పశువులతో కలసి యుండుటచేతి ఈ వ్యాధి విచ్చలవిడిగా విజృంభించును. కనుక జబ్బుగల పశువులను ఆరోగ్య పశువులనుండి విడదీసి ప్రత్యేకస్థలము నందుంచవలెను. ఈ సూక్ష్మజీవికి పశువుయొక్క శరీరము వెలుపలగూడ జీవించు శక్తిగలదు. పశువుల కొట్టము అనారోగ్యకరముగను, అపరిశుభ్రముగ నుంచుటచేత ఈ రోగము పెంపొందును. ఈవ్యాధి కొన్ని వారములుగాని, మాసములుగాని యుండును. ఈ వ్యాధి మొదటకముననే చికిత్స చేయుట మంచిది. ఈ వ్యాధి అన్నిజాతుల జంతువులకును, మనుష్యులకును, పక్షులకును గూడ సోకును. ఇది సామాన్యముగ పట్టణములలోనుండు పశువులకు ఎక్కువగా వచ్చుచుండును. ఆనారోగ్యప్రదేశములలో నుంచుటవలనను పశువుపేడ, చెత్త, మూత్రము మున్నగువానిని నిలవయుంచుటవలనను, గాలి, వెలుతురులేని కొట్టములలో పశువులను కట్టివేయుటవలనను, దోమలు, యీగలు ఎక్కువగానుండు మురికి ప్రదేశములలో పశువుల కట్టివేయుట వలనను, ఈ వ్యాధి ప్రబలుచుండును. ఈవ్యాధిని కలిగించు సూక్ష్మజీవి మంచి పశువులకుండు గాయముల మూలమునను, త్రాగెడి నీటిమూలమునను వీల్చు చెమ్మగాలివలనను, లోపలికి ప్రవేశించి వ్యాధిని కలిగించును.

లక్షణములు

ఈవ్యాధి ముఖ్యముగా శ్వాసకోశములలో వృద్ధియగుచుండును. దగ్గు ముఖ్యలక్షణము. ఆదగ్గు మొదట కొంచెము కొంచెముగా నుండి క్రమక్రమముగా హెచ్చును. దగ్గు ఎక్కువైన కొలది తెమడ ఎక్కువగా పడుచుండును. పనిచేయునప్పుడు మిగుల ఆయాస

మృగశిర బిందిస్తే ఆయిదు కొర్రెలు తురుమును.

ముగా నుండును. క్రమక్రమముగా శరీరము శుష్కించును. జీర్ణశక్తి తగ్గును. అందుచే ఆహారి మెంత పెట్టినను విరసముగా నుండి పశువు కృశించును. పశువు బలహీనమైన కొలది దగ్గుచుండును. జ్వరముకూడ అప్పుడప్పుడు వచ్చుచుండును. ఈవ్యాధి తగిలినపశువు చనిపోవుటకు కొంతకాలము పట్టును. పైన వ్రాసినట్లు శ్వాసకోశములయందే గాక జీర్ణ కోశములయందు గూడ క్షయ యభివృద్ధినొందును. అప్పుడు పలుచగా పేడవేయును. కడుపుబ్బర ముండును. కనుగుంటలు విడుచుచుండును. పేగులు చెడవచ్చును. ఆహార మును జీర్ణము చేసికొనలేక పోవును. పాడి పశువైనయెడల పాదుగు గట్టిపడి వాచి యుండును. ఆ పాదుగులో పాలు పలుచగను, విరువలెనుండి ఒక విధమైన పచ్చని రంగు గలిగి యుండును. పాదుగు పూర్తిగా చెడునప్పటికి పాలేమియుండవు. ఈ వ్యాధి ముదిరినకొలది ఎముకలు కీళ్లు జబ్బుపడుట, బలహీనత చెందుట, నడదునప్పుడు కుంటుట, మొదలగు లక్షణములు కనపడును. రానురాను కఫజ్వరము ఎక్కువై మరణము సంభవించును.

చికిత్స

సాధారణముగా ఈవ్యాధిని వైద్యులు కనుగొనుట కష్టము. అందుకొరకు ప్రత్యేకముగా తయారుచేయబడిన "ట్యూబర్కులిను" అను ఇంగ్లీషు మందొకటి కలదు. దానిని శరీరములోనికి ఇంజెక్షన్ చేసిన యెడల దానివలన శరీరమునందు కలుగు మార్పులనుబట్టి ఈవ్యాధిని నిర్ణయించవచ్చును. ఈవ్యాధికి పశువును అతి జాగ్రత్తతో సంరక్షించుటయే తక్కువేరొండు మంచిచికిత్స లేదు. ఈవ్యాధిగ్రస్తము పశువును ధారాళముగా గాలి, వెలుతురు వచ్చు కొట్టములలో నుంచవలెను. పశువును ఎక్కువగా మేపరాదు. అమెరికా మున్నగు దేశములలో క్షయవ్యాధిగల పశువులను ప్రతిదినము పరీక్షించిగాని, వాటిపాల నమ్మనియరు. ఈవ్యాధినిగురించి తగినంత శ్రద్ధ తీసికొనక పోయినచో ఒక పశువునుండి మరియొక పశువునకు ఈవ్యాధి వ్యాపించును గాన మంచిపశువులతో వ్యాధి గ్రస్తమగు పశువును కలుపరాదు.

హెచ్చరిక

ప్రతిపట్టణములో నుండు పశు వధశాలలను, పశువైద్యులచే పరిశోధన చేయించుట మంచిది. ఆహారార్థము వధార్హములగు జంతువులు కేవలము వయసు చెందినవి గాతుండవు, చూడిపశువులు గాతుండవు, పసిపాడిలు గాతుండవు, జాడ్యగ్రస్తములైనవి గాతుండవు, కేవలము బక్కచిక్కినవి కాతుండగను, ఉండవలయును. పశువధశాలలు, వాని సమీపప్రదేశములు శుచిగానుండుట అవశ్యకము. తక్కు, దొమ్మ చెందలగు జాడ్యముల పలన మృతినొందిన జంతువుల మాంసము భక్షించుటచేత భక్షకులకు సంక్రమము ఈ జాడ్యము సంభవించును. ఈ విషయము తక్కువగా మనస్సునందు నాటియుండవలెను.

మృగశిర విందిస్తే మిగిలినకార్తెలు వర్షించును.

ఏలనన ఈ దేశమం దంతట హీనజాతులవారు తమ కెచ్చటనైన చచ్చినపశువు కొరికిన యెడల దానిమాంసమును పంతొచముటలేక తిందురు. అట్టివారు పెక్కు రోగముల పాలగుచున్నారు. పాశ్చాత్యదేశములలో భక్ష్యంచు మాంసాముల విషయమై, పానము చేయు క్షీరముల విషయమై అనేకములైన కట్టుదిట్టములు, శాసనములు ప్రజల క్షేమము కొరకై చేయబడి యున్నవి.

పట్టణములలో పాలను పితుకుట, విక్రయించుట మొదలగు విషయముల గురించి శాసన మొకటి అత్యవసరమై యున్నది. అట్టి శాసనము పుట్టువరకు పాలను కొనెదివారు తాము కొనుచున్న పాలు ఎక్కడనుండి తెచుచున్నదో చక్కగా తెలిసికొని జాగరూకులై యుండవలెను. రోగముగల పశువుల పాలు పానయోగ్యములు కావే రవు. గనుక ఆట్టి పాలను వాడరాదు. పశువులయొక్క రోగము నివారించుట, పాల యొక్క ఆరోగ్యము కాపాడుట మున్నగు కృత్యములు పశువైద్యపు టుద్యోగీయులకు చెందియున్నది. పశువులలో ఏ పశువునకైన క్షయవ్యాధి యున్నయెడల ఒక పశువు నుండి మరియొక పశువున కది వ్యాపించుటయే గాక ఈ వ్యాధి తగిలిన పాడిపశువు యొక్క (ఆవు, గేదె) పాల నుపయోగించుటవలన మనుష్యులకును, ముఖ్యముగా చంటి బిడ్డలకును, ఈ వ్యాధి తగిలి వారి కపాయము కలిగించును. ఇదియే మనము ముఖ్య ముగా గమనించవలసిన విషయము.

ఊర్ధ్వ శ్వాసరోగము

పశువును చలిగాలిలో త్రిప్పుటవలనను, మితముగా బండికట్టి తోలుటవలనను, ఆహారము సరిగా పెట్టకపోవుటవలనను రక్తములో ప్రాణవాయువు తక్కువగా నుండుట వలనను, శ్వాసనాళమున కేదైన ఆటంకము గలుగుటవలనను ఈవ్యాధి సంభవించును.

లక్షణములు

పశువు వణపుచుండును. చెవులను వ్రేలాడవేయును. శరీరము వేడిగా నుండును. నోటినుండి ఒకవిధమైన తెమడ పడుచుండును. ఈ వ్యాధి ముదిరినకొలది ముఖమాత్ర బంధరోగముగ పరిణమింపవచ్చును. ముఖము వాడిపోవును. నాలుకను జారవిడచును. పశువు తూలుచుండును. ఊపిరియాడుట కష్టముగా నుండును. మనము తగిన చికిత్స చేయనిచో ఉచ్ఛ్వాసనిశ్శ్వాసము లెక్కువై పశువు వెంటనే మరణించును.

చికిత్స

కర్పూరము ½ తులము	నూరేకారము ½ తులము
ముసాంబరము 1 తులము	నల్లగుంగు ½ తులము

కలిపి ఆప్పుడప్పుడు తేనెతో నాకించవలెను.

మృగశిర బిందిస్తే ముసిలెద్దు రంకెవేసును.

లేక కోడిగ్రుడ్డులోని చుండమాము 1, పిరంగి సాంబ్రాణి 1 తులము కలిపి వాడినవలెను.

లేక సొంటి 2 తులములు, పిప్పర్ము 1 తులము, మిరియాలు 1 తులము, కల్లు బెల్లము ½ వీసె, ఉలవపిండి సోలెడు కలిపి ముద్దచేసి లోపలికి పెట్టవలెను.

న్యూమోనియా (Pnemonia)

దీనికే ఊపిరితిత్తుల వాపుగుగు. ఈ వ్యాధికూడ ఒకవిధమైన అంటువ్యాధిమని జంతుశాస్త్రజ్ఞులు తెలుపుచున్నారు. ఇది పశువుయొక్క శ్వాసకోశములకు తగులును. కలిగాలి ఎక్కువగా సోకటవలనను, ఎల్లప్పుడును పశువును వర్షములో నుండుటవలనను, ఈ వ్యాధి వచ్చును. ఈ వ్యాధి పాడిపశువులకే పాటుపడు పశువులకు తగుచుగా సోకుచుండును. ఈవ్యాధికల పశువుయొక్క ఒక ఊపిరితిత్తికాని, రెండిటికి రెండుతిత్తులకుగాని సోకవచ్చును. మలినపుగాలి పీల్చుటచేత ఈ వ్యాధి రావచ్చునని కొందరు డాక్టర్లు చెప్పుచున్నారు. ఈ వ్యాధియొక్క లక్షణములు, ఋతువులను బట్టియు, స్థలములనుబట్టియు, పశువు యొక్క వయస్సునుబట్టియు వ్యాధి తగులకముందు రోగియొక్క ఆరోగ్యమును బట్టియు మారును. ఈవ్యాధికిమూడ కొన్ని పురుగులే మూలకారణము. దీనిని మన రైతులు కనిపెట్టుట కష్టము. పశువుయొక్క మెడమీద స్టెతస్కోపు పెట్టి లోపలనుండు శ్వాసకోశములనుండి వచ్చు ధ్వనినిబట్టి ఈ రోగమును గుర్తించవలెను. ఈవ్యాధిసంబంధమగు పురుగు లొకవిధమైన విషమును తయారుచేసి తదితర పశువులకు ప్రసరింపజేయును. గాన జాగ్రత్తగా పశువును కాపాడవలెను. ఈ వ్యాధి తగిలిన పశువు చొంపబడిన స్థలము పరిశుభ్రము చేయుచుండవలెను. లేనిచో ఆ ప్రదేశమునుండి ఆరోగ్యసంబంధమైన విష మొకసంవత్సరము వరకు పుండునని శాస్త్రజ్ఞులు తెలుపుచున్నారు.

లక్షణములు

ఈ వ్యాధికి ఆరంభములోనే పశువు ప్రక్కభాగములందు ఉద్రుతముగ బాధ ప్రారంభమై పోటు పొడిచి నట్లుండును. ఊపిరితిత్తులు కందియుండుటవలన శ్వాస మిక్కిలి ఆయాసముగా నుండును. కొన్నిటికి జ్వరముండదు. మేత, నీరు మానును. పశువు పని చేయజాలదు. ఆటుపంబంధమైన జ్వర మైనయెడల దీర్ఘకాలముండును. ప్రారంభములో ఎక్కువ లక్షణములు కన్పించవు. పని చేయించునపుడు పశువు ఆలసి పోవును. తెదితెర పశువులతో నుండక పిడిగా నుండును. శ్వాసకోశములు క్రుల్లినయెడల ఊపిరి వాసనకొట్టును. నాడి తొందరగా కొట్టుకొనుచుండును. మూత్రము తీవ్రవర్ణము కలిగి యుండును. ఈ వ్యాధియందు దగ్గుకూడ నుండును. వ్యాధి ముదిరినకొలది రక్తము

మృగశిర వానమరస్తే మొంగార పండును.

మరణించును. క్రమక్రమముగ గుండె అస్వస్థత చెంది శ్వాసకోశములలో విషపదార్థములు చేరుకొని ఉచ్ఛ్వాస నిశ్వాసల వాడసియుక పోవుటచే పశువు మరణించును.

చికిత్స

ఈ వ్యాధికి మన ఆయుర్వేద పశువైద్యులు చికిత్సలు చేయుట బహుకష్టము. కొన్ని మందులను ఇంజక్షన్ చేయవలసియుండును. అందుచే ఇట్టి లక్షణములు కలిగిన పశువులను వెంటనే పశువైద్యశాలలకు తీసికొనిపోవుట చాల మంచిపని. అట్లు చేయుటకు వీలు లేనిచో నీరు ఒక పాత్రలో మరిగించి కర్పూరతైలముగాని, యూకలిప్టస్ ఆయిల్‌గాని వేసి దానిమీద పశువు ఆవిరిని ముక్కుగుండ్రములోనికి పట్టించవలెను. పశువు ఎదురుదొమ్ము నొప్పికికూడ ఉపశాంతి చేయవలసియుండును. ఈ నొప్పిని తగ్గించుటవలన రోగి పశువుయొక్క సామాన్యస్థితి అభివృద్ధిపొందును. ఇందుకొరకై కొందరు ఆవాలు నూరి పట్టువేయుదురు. ఇది యెక్కువగా వేసినయెడల అపకారము చేయును. గాన అమితముగా వేయరాదు. ఇంకను పిండికట్టు కట్టవచ్చును. కర్పూరతైలము రాచి వేడికాపడములు కాయవచ్చును. వేడికాపడములు కాయుగుడ్డలో ఏ రెంతమాత్రము ఉంచక పిండివేసి కాపులు కాయవలెను. అప్పుడప్పుడు సారాయిని త్రాగించవచ్చును.

హెచ్చరిక

వ్యాధితగిలిన పశువును శుచియైన స్థలములో నుండి పరిశుభ్రమైనగాలి తగులు సట్లు చేయవలెను. రొమ్ముసకు చలిగాలి తగులకుండ వెచ్చని ఉన్నిబట్టలు, గొంగడి, కంబళి మొదలగువానిని కప్పవలెను. మేత మేయనియెడల బలవంతముగా పెట్టరాదు. ద్రవసంబంధమైన పదార్థము లేవియు త్రాగింపరాదు. ఏమందైనను లేహ్యముగా చేసి నాలుకకు రాయవలెను. బార్లిగింజిగాని నూకలజావగాని పెట్టవలెను. పశువునకు బలము కలిగించు పదార్థములుకూడ పెట్టవచ్చును. పశువు నోటినుండి కఫము పడుచుండినయెడల ఆకఫమును శుభ్రముగా తీసివేసి ఫినైల్‌గాని, కార్బాలిక్ ఆసిడ్‌గాని, పిప్పర్‌మింటు ఆయిల్‌గాని ఆ కఫముపడినచోట చల్లవలెను.

దగ్గు (Cough)

ఆ॥ వె॥ పసికిదగ్గు నుద్భనంబంద బాధలో
మేత నర్థగాను మేయుచుండు
నిసియుదగ్గు హెచ్చి నీరసంబునుజెంద
కాక మిగుల తగుల గాసి జెందు॥

పశువునకు చలిగాలి, మంచు తగులుటవలనను, మిక్కిలి అలసిపోవునటుల పని చేయించుటవలనను, అలసియున్నపుడు పచ్చిమునకు మందునకు కడియుండుటవలనను

ఊపిరితిత్తులలో నుండు పొరలు కందుటవలనను లేక ఊపిరిగొట్టములలో నున్న పొరలు కందుటవలనను ఈవ్యాధి రావచ్చును. ఇదికూడ రెండువిధములుగా నుండును. అందు మొదటిది ఊపిరిగొట్టములోనిపొర కందుటవలన కలుగును. రెండవది ఊపిరితిత్తులలోని పొర కందుటవలన కలుగును. రెండువిధములుగాకి ఊపిరిగొట్టములో ఒకవిధమైన పుళ్ళు పుట్టును.

లక్షణములు

దీనిచే వచ్చినను ప్రారంభములో లక్షణము లన్నియు ఒకేమాదిరిగా నుండును. అందుచే జాగ్రత్తగా కారణమును కనిపెట్టవలెను. పశువు దగ్గుట, మేత మేయలేక పోవుట, పనిచేయలేక ఆలసిపోవుట, మొదలగులక్షణము లన్నియు కనపడవచ్చును. ఊపిరి గొట్టములో వ్యాధికన్న ఊపిరితిత్తులలో కలిగిన వ్యాధి ఎక్కువ భయంకరముగా నుండును. దానికంటె పుళ్ళుల వలన కలిగిన వ్యాధి కష్టతరముగా నుండును. మొదట చెప్పిన కారణమేగాక మిగిలిన రెండు కారణములవలనను జ్వరముకూడ నుండవచ్చును. ముక్కులవెంబడి ద్రవపదార్థము వెలువడుచుండును. కండ్లనుండి నీరుకార్చుచుండును. దగ్గు రాత్రులయందు విశేషముగా నుండును. ఈ వ్యాధి ముదిరినతొలది పశువు క్షీణించుచుండును. పడుకొని లేవజాలదు. చాల విచారముగా నుండును. జ్వరము హెచ్చుచు తగ్గుచుండును. పశువు క్షీణించినకొలది బరియెమ్ముకలు స్పష్టముగా కనపడును. నోటినుండి జిగటవంటి ద్రవపదార్థము ఎక్కువగా వెలువడుచుండును. కఫమెక్కువైన పశువునకు మరణము సంభవించును.

చికిత్స

రావిచెక్క 2 తులములు, మిరియాలు 2 తులములు, పచ్చిపాలు ఆర్ధసేరు కలిపి పశ్చాదినము ఉదయమున త్రాగించవలెను. ఈ విధముగా వారము దినములు చేయవలెను.

లేక పెన్నేరుదుంపల పొట్టు పావుసేరు, పులిచల్ల ఆర్ధసేరు, కలిపి ఒకపూట మాత్రమే త్రాగించవలెను. ఈవిధముగా వారము దినములు చేయవలెను.

లేక వీరుల్లిపాయరసము పావుసేరు ఒక పూట త్రాగించును. ఈరీతిగా 15 దినములు చేయవలెను.

లేక ఆడ్డసరపాపు పసరు పావుసేరు, ఆల్లపురసము పావుసేరు, కలిపి సాయంకాలము త్రాగించవలెను. 4 దినములు చేయవలెను.

హెచ్చరిక

ఈ వ్యాధికి కూడ రొంపకు చేయు చికిత్సయే చేయవలెను. కాని పుళ్ళుల వలన కలిగిన వ్యాధిని మాత్రము పశువుల డాక్టరునకు చూపించవలెను. ఒక పశువునుండి మరి

రొంప పశువునకు ఈ వ్యాధి వ్యాపించి కొన్ని పశువులు చెడిపోవచ్చును. డాక్టరు దగ్గరకు వెళ్ళుట తటస్థించిన రొండల జబ్బుపడిన పశువులను ఒక గదిలోనుండి గంధపు పొగ వీల్చునట్లు చేయవలెను.

రొంప (Catarrah)

ఉ॥ కాలము మార్పునొంద కడుకాయము శీతలమొంది బాధతో
నాలిగనుండి దగ్గువడ నాసికమందు జనించు వాపును
న్బాలగ హెచ్చియుండగను చక్కున శీర్షము వాతమొంద
కాళగలేక సొక్కి కడు తాహతులేకను బాధచెందెడున్.

ఈ వ్యాధి ఆంటువ్యాధిలో చేరింది. మనుష్యులు కందరికి పడిశములు ఒక్కసారి ఏవిధముగ వచ్చునో అవగిరిగి నే పశువులకుకూడ వచ్చును. పశువును ఆతిశీతలమైన గాలిలో నుండటవలనగాని, శీతోష్ణస్థితిలో విపరీయము మార్పులు కలుగుటవలనను, గాలి వెలుతురు లేని ఇరుకుగానుండు కొట్టములలో ఎక్కువంటిని కట్టుటవలనను వానికి మంచు, చలిగాలి తగులుటవలనను, ఆధికశ్రమ కలుగునట్లు పనిచేయించుట వలనను ఈ వ్యాధి కలుగును.

లక్షణములు

ఈ వ్యాధి సంభవించుటకు రెండుమూడు దినములకు ముందే పశువు నిరుత్సాహముగా నుండును. అప్పుడప్పుడు దగ్గుచుండును. పశువునకు జ్వరముండును. కోటిలో ఒకవిధమైన కఫ మేర్పడును. జంతువు పరుండుటకు ఇష్టపడదు. వ్యాధి పెరిగిన కొలది ఊపిరితిత్తులలో ఒకవిధమైన ధ్వని పుట్టును. ముక్కు-రంధ్రములలోని పలుచని పొరకు నెత్తురు ఎక్కువగా చేరుటవలన ఆపొర ఎఱ్ఱబడును. ఆ ముక్కురంధ్రములనుండి పచ్చి ద్రవపదార్థము చిక్కబడి ముద్దకట్టును. ఈ స్థితిలో పశువు మేత సరిగా మేయదు. వ్యాధి ముదిరినకొలది పొడిదగ్గు ఏర్పడును. ముక్కునందు తడియుండదు. ఇంకను అశ్రద్ధచేసినయెడల శ్వాసకోశములలోకి వ్యాధి వ్యాపించి జ్వరము ఎక్కువై పశువు చాల బాధపడును. శ్వాసకోశములు చెడి వ్యాధి హెచ్చిన యెడల పశువునకు ఆరోగ్యము కుదుటపడుట కష్టముగనుక మొదటనే జాగ్రత్త పడవలెను.

చికిత్స

జ్వరముగానున్న యెడల

ఉప్పు 10 తు, సూర్యకారము 2 తు, నవాసాగరము 1 తు, అర్ధసేరు చన్నీటిలో కలిపి త్రాగించవలెను.

ఆరుద్ర దించిస్తే ఆరువైరోజులు వరవు, ఆరుద్రలో వర్షంకురుస్తే ఆరుకార్తెలుకురుస్తుంది.

లేక నల్లమందు 1 తు, కర్పూరము 1 తు, కర్పూరతైలము 2 తు, ఆర్కసేరు నీటిలోకలిపి త్రాగించవలెను.

లేక సొంటి 2 తు, పిప్పళ్లు 2 తు, మిరియాలు 2 తు, ఆర్కసేరునీటిలో కలిపి త్రాగించుము.

లేక నీరుల్లిపాయలరసము 4 తులములు ముక్కురంధ్రములలో పోయుము.

లేక నుంచిబెల్లం సమానేయ, పసుపు 4 తు కలిపి నిమ్మకాయంత ఉండలుచేసి పెట్టుము.

పైన చెప్పిన చికిత్సలలో రెండు మూడు దినములు మీ యిష్టమువచ్చినది చేయు వచ్చును.

హెచ్చరిక

మన రైతులలో చాలమంది పశువుయొక్క రంధ్రములనుండి నీరుగాని, చీమిడిగాని, కారుచుండినచోడల కొమ్ములొల్లలని, శిరోవాతమని ఇంక నేనోయొక్కపైత్యరోగమని పేర్లుపెట్టి తెలిసితెలియని వైద్యములు చేసి పశువును చేతులార చంపుదురు. కాబట్టి రోగముయొక్కతీడక, గుణములు గుర్తించి తగిన చికిత్సలు చేయవలెను.

ఈ వ్యాధి పశువున కెక్కువగా వున్నప్పుడు తవుడు, బార్లీగంజి లేక నూకలజావ పెట్టుట మంచిది. పశువును చలిగాలిలోను, ఎండలోను నుంచరాదు. మలబద్ధక మున్నయెడల విరేచనమునకు మంచి దీయవలెను. ఈరోగపు పశువు శ్వాసనాళములు చెడగొట్టవచ్చును. పశువునిండుదు ఊపిరిలో మొత్తవినకు లేకపోవచ్చును. జాతువును తగినంత పరీక్షము చేయించుకొనవలెను. పశువునకు బలవర్ధకముగా మందును లోపలికి పోయురాదు. కొంచెము యూకలిప్టస్ ఆయిలుగాని, కర్పూర తైలముగాని బుడగలు వచ్చునట్లుగా నీటిలో కేవి ఆ నీటిగుండి వచ్చు ఆవిరిని పశువు ముక్కురంధ్రములలోనికి వెళ్లునట్లుగా మూతియొద్ద పెట్టి తలమీద నొకగుడ్డ కప్పవలెను.

ఉబ్బసము (Asthma)

స్వభావము

ఈవ్యాధి మనదేశములో బండిఎద్దులకు తరచుగా వచ్చుచుండును. పశువుయొక్క శ్వాసకోశములో నున్న చిన్నతిత్తులు పెద్దవియగుటవలన ఈవ్యాధి కలుగుచున్నది. పశువు అతి సారములేని పిప్పివంటి ఆహారవస్తువులు మేపుటవలనను, కొన్ని పనిలేక సోమరితనముగా నుండుటవలనను, మరికొన్ని విస్తారముగా మేతమేయు స్వభావము గలవిగా నుండుటవలనను ఈరోగము ముత్పత్తి యగుచున్నది. నోటిగాట్లు తగిలిన నెమ్మదించిన పశువుల కీవ్యాధి తరచుగా వచ్చుచుండును. ఈ వ్యాధియందు కఫము మెక్కువగా పడును.

కొన్నిటికి కఫమండదు. పశువు నరములు యథాస్థితిలో నుండకపోవుటచేతను, ఊపిరి తిత్తులకు ఒత్తిడి గలుగుటవలనను, దీర్ఘమైన దగ్గు లేక శ్వాసకోశములకు వేడి తగులుట వలనను ఈవ్యాధి రావచ్చును. ఈవ్యాధి తగిలినపశువు చాల కృశించి మిగుల విచారముగా నుండును. ఇది ముసలిపశువుల కెక్కువగావచ్చును.

లక్షణము

పశువునకు ఆరంభములో కొదిగ జ్వర ముండును. స్థిరమైన దగ్గుండును. పశువు ముక్కురంధ్రములనుండి తెల్లని జిగురువంటి పదార్థము నెలుపడుచుండును. ముక్కురంధ్రములను పరీక్షించి చూచినయెడల ఎట్టిని కురుపులుగాకనబడును. శరీరముమీది వెండ్రుకలు రాలిపోవుచుండును. రాలిపోవుటకు మిగిలినవెండ్రుకలు బాగుగాపెరిగి నిక్కబొడుచుకొని యుండును. పశువునకు వ్యాధి ముదిరినకొలది బుస ఎక్కువై చాల దూరమువరకు వినబడును. ఈ బుస ఎల్లప్పుడు నుండును. ఈ బుస చూచి పశువుయజమాని చికిత్స చేయించుటకు ఆతురత పడుచుండును. ఈవ్యాధిగల పశువు ఆహారవాయువులు తరచుగా విడుచుచుండును. క్రమముగ జంతువుయొక్క కళ మారిపోవును. ఈ వ్యాధిగల పశువుతో కొందరు వైద్యులు పనిచేయించుచుందురు. అందువలన ఆ పశువునకు ఊచ్ఛ్వాస నిశ్వాసములు సరిగా ఆడక డొక్కలు సెగరుపేయుచుండును. పశువులకొట్టములో ఈ పశువును కట్టివేసి దానిబుస పరీక్షించినయెడల పిల్లికూతవలె నుండును. స్టెతస్కోపుపెట్టి పరీక్షించినయెడల చక్కగా తెలియును. వ్యాధి మిదిరినకొలది పశువునాసికపురంధ్రములు మారును. దగ్గుచున్నపుడు తెల్లని తెమడ ఎక్కువగా పడుచుండును. బుస ఎక్కువై పశువుమూలుగు చుండుటను, క్రమముగా పశువు నిరసము చెంది చనిపోవును.

చికిత్స

కర్పూరతైలముగాని, యూకలిప్టస్ ఆయిలుగాని వేడినీటిలో వేసి సలసల కాగనిచ్చి ఆ యావిరి పశువుముక్కు రంధ్రములకు పట్టించవలెను.

వెంటనే అడ్డసరపాకు రసము అర్ధసేరు, సొంటి 1తు, పిప్పళ్ళు 1తు, మిరియాలు 1 తు ఒకసారిమాత్రమే కలిపి త్రాగించవలెను.

లేక సారాయి 2 డ్రామములు, నిమ్మఉప్పు 1తు, సొంటి 1 తు, మిరియాలు 1తు, పసుపు 2 తు ఒకసారిమాత్రమే కలిపి త్రాగించవలెను.

లేక మంచిబెల్లము 2 వీస్లు, ఆల్లము 2 వీస్లు, వాము అరసోలెను. తెచ్చి త్రొక్కి నెలగకాయంత ముద్దలుచేసి వారము దినములు తినిపించవలెను.

లేక వెల్లుల్లిపాయలు 4 తు, మిరియాలు 1 తు, వేపచెక్కపొడి 3తు, మేకపాలు అర్ధసేరు కలిపి నూరి త్రాగించవలెను. ఈరీతిగా వారమదినములు చేయును.

షరా:—ప్రతిదినము విరేచనసాధకము చేయించవలెను. నూతిపిసు త్రాగించవలెను.

పై చికిత్సలతో లొంగని యెడల నొసలునుండి మూతిపగుపు వాలుగు దుక్కులు పెట్టవలెను. ముందరి జబ్బలదగ్గర 9 దుక్కులున్న ఎదరాలలో ఒకదుక్క పెట్టవలెను. ఆసనముపద్ద ఒకదుక్క పెట్టవలెను.

హెచ్చరిక

ఈ వ్యాధి కలిగిన పశువు పూర్తిగా ఆరోగ్యము చెందుట కష్టము. అందుచే పశువునకు పెట్టుమేత శుభ్రమైనదిగను బాగు కలుగజేయునదిగను, సులభముగా జీర్ణమగునదిగ నుండవలెను. ఆహారము తగ్గించి పెట్టవలెను. పని చేయించుటకు ముందు కొన్ని గంటలవ్యవధి యుండునట్లుగా జేసి మేత తినినంత మేసి పనిచేయించవలెను. ఈ వ్యాధి గల పశువును విస్తారముగా ఎండలో పనిచేయించక ఉదయసాయంకాలములయందు మాత్రమే లేలికగా పనిచేయించవలెను. పశువు పరుగెత్తించరాదు. నియమితకాలము లందు మాత్రమే పని చేయించవలెను.

కసిమిరి

ఎద్దులకును, తక్కువమేతమేయు పశువులకును, గాలిమంటు తగిలి ఎండలో తిరుగు పశువులకును, ఇంకను నరములు యథాస్థితి తప్పుటవలనను, ఊపిరితిత్తులకు ఒత్తిడి కలుగుటవలనను, దీర్ఘమైన దగ్గుండుటవలనను, ఊపిరితిత్తులకు వేడి తగులుట వలన ఈవ్యాధి కలుగవచ్చును.

లక్షణములు

దగ్గు చాల తక్కువగనుండును. ఆదగ్గు ధ్వని కలుగజేయునదిగ నుండినను కొద్దిమారము మాత్రమే వినబడును. అప్పుడు గాలి ఆసనముగుండా వెడలుచుండును. ఈవ్యాధితో పాటు అజీర్తికూడ నుండును. అజీర్తిగా నున్నయెడల జంతువురూపము మారిపోవును. ఎల్లపుడు నీడకొరకు ఎదురుచూచుచుండును. వెండ్రుకలు నిక్కబొడుచుకొనును. బండి కట్టినయెడల డొక్కలు ఎగురవేయుచుండును. క్రమేణ పశువు కృశించి చనిపోవును.

చికిత్స

నీరుల్లిపాయలు ఆర్ధసేరునవటాకు, మజ్జిగ ఆరసేరు, కలిపి దినమున రెండుపూట, పక్షముదినములు త్రాగించును.

లేక మోదుగాకుపసరు పావుసేరు, కలిపిరు ఆర్ధలేరు, కలిపి దినమున రెండుసారి, పదిహేను దినములు త్రాగించును.

లేక మంచిచెల్లము 2 నీర్లు, ఆల్లము 2 నీర్లు, తెచ్చి వెలగకాయంత ముద్దలు చేసి వారమురోజులు పెట్టును.

లేక గంపెలు తెచ్చి మడ్డికూడుగా పండి ఆగులో మగనిమూసి కలిపి తవ్వెడు, మూసెడు వంతున 40 దినములు పెట్టిచో హరించును.

పెచ్చరిక

గాలితంటు తగిలినపళువుతో పనిచేయించరాదు. ఎండలో త్రిప్పరాదు. లేనిచో ఇటువంటి వ్యాధుల పాలగును. ఈ కసిమిరిగల పళువుతో పనిచేయించరాదు. తగిన ఆహారము వేళకు పెట్టుచుండవలెను.

ము కు బం ధి

ఆ॥ వె॥ నాసికంబునందు నంటియుండగనుండ
కాయ కోలనగుట కాననగును
నాకుచుండ జూలు నాసికమునసుండు
ముకును బతియండ్రు ముదముతోను.

ఆ॥ వె॥ ముక్కునాళమందు ముడికాయ పెంపొంద
పసియు దగ్గునొంది బాధచెందు
నాసికంబునందు నడచుచుండును నీరు
గాలి పీల్చి వదల కష్టమగును.

దీనికే ముకుబంధి లేక పెంగబాధి అంగురు. ఇది రెండు విధములుగా నుండును.

(1) ముక్కురంధ్రములో లోపలి పైభాగమున నొక విధమైన మాంసకండ గుండ్రని కోలగా నుండు కాయలవలె పెరుగును. అది ముక్కురంధ్రములలో నుండు శ్లేష్మపు పొరలకు ఒక సన్నని కాడవంటిదాని నంటుకొనియుండును. ఈ వ్యాధి చలి గాలివలనగాని, తదితర వ్యాధులవలనగాని లేక పళువులపు తగదుగా వచ్చుచుండును.

(2) ముక్కురంధ్రముల పొడుగున అనగా పైనుండి క్రిందవరకు చిన్న గుండ్రని బిళ్ళలవలెగాని, ఉండలవలె గాని మాంసము పెరుగును.

మొదటివిధమైన వ్యాధిగల పళువుకు దగ్గుండును. కొయ్యగాని, ఉండగాని గొంతువద్ద ఆడ్డుపడుటవలన శ్వాస సరిగా ఆడక తిన్నకొనును, కొద్ది జ్వరముండును. కండ్లు దెయ్యరగా నుండును. ముక్కులగుండా ద్రవము వచ్చును. ముగిరినకొలది ద్రవము చిక్కబడును. పులిసియుండును.

రెండవవిధమైనదానితో దుర్మాంసము పెరిగి బిళ్ళలుగాని, ఉండలుగాని, చితికి యుండుట, నల్లగా క్రుళ్ళుట, ముక్కురంధ్రముల వెంబడి చీమిడి వంటి పదార్థము కారుట, శ్వాస తీసుకొను సమయములో విస్తారముగా శబ్దము కలుగుట మొదలగు లక్షణములు కనబడును. వ్యాధి ముదిరిన కొలది పశువు ఆటునిలు తిరుగును. మూర్ఛ కూడి రావచ్చును.

చికిత్స

మొదటి విధమైన రోగమునకు ఒకదారము పూరుముడి వేసి ఒక సన్నని చివర మొదుగా నుండెడి ప్రుల్లతోగాని లేక సన్నని తీగతోగాని, ఆముడిని లోపలికి తీసికొని వెళ్ళి జాగ్రత్తగా సన్నని కొండవలె నుండుచోటను తగిలించి ముడిని లాగినయెడల ఆకొండ తెగిపోయి ఉండబెట్టికి వచ్చును. దీనినే ముతబంతియని చెప్పుదురు. ఈ ప్రకారము సాధ్యము కానిచో పశువైద్యశాలకు తీసికొనిపోయినయెడల వారు ఒకవిధమైన పని ముట్టుతో తీసివేసెదరు.

పశువు, శరీరము నాకికొనుటచే ఆబొమ్మ దేహముపైనికి బ్రవేశించి పెద్ద పాట్లలో జేరి ఉండకట్టును. దగ్గునప్పుడు ఆ కాయ కేలబడును. దీనినే మొగబంతికాయ యందురు. ఈ కాయను ఆవుపంచితములో కొంతసేపు ఊగవేసి సాంబ్రాణి పొగవేసి జబ్బుపశువుయొక్క ముక్కురంధ్రములదగ్గర కొంచెముసేపు వుంచి తరువాత పశువునకు ముమ్మారు దిగదుడిచివేయుదురు. ఇదియొక డాంబిక చికిత్సయేగాని పశువునకు ఈ రోగమువలన ప్రమాదము లేదనియు మూడునాలుగు దినములుండి తానంత టదియే పోవునని కొందరు డాక్టర్లు చెప్పుచున్నారు.

హరిత కర్పూరము $\frac{1}{4}$ తు జీలకర్ర 1 తు దానిమ్మ మొగ్గలు గుప్పెడు తమ బాలతో నూరి గుడ్డలో వేసి సిండి 5, 6 దుక్కలు 2, 3 దినములు ముక్కులలో పోయుచువలెను.

లేక పిల్లిపీచరగడ్డరసము ముక్కురంధ్రములలో పోసిన నిమ్మదియగును.

లేక కామంచిచెట్టు కొడలను ముక్కులుగ కోసి కోటిలో వేసి దంచి ఆపిండిని ముక్కురంధ్రములలో నస్యము చేయించవలెను.

లేక పాలతీగాకు రసములో వసగంధము కొద్దిగా కలిపి 10 దుక్కలు ముక్కులలో పోయుము.

పీనసరోగము

ఈ వ్యాధి ఒకవిధమైన యీగలవలన కలుగును పున్నది. ఇదికూడ అంటువ్యాధియే యని నా నమ్మిక. ముక్కురంధ్రములలో ఈగలు జేరి ఒకవిధమైన మలినపదార్థము విడిచిపెట్టును. తదుపరి ఆ రంధ్రములలో ఒకవిధమైన చీము పుతపలు పుతపలుగా

పునర్వసు పుష్యమి కార్తులు వర్షించిలే పూలేలి ఆపుగాని తడియదు.

నుండు తరుపులుగా లేచును. ఇవి బాగుగా పెరిగి పగిలి చీము కారుచుండును. ముక్కును పరీక్షించినచో దళపలు స్పష్టముగా కనబడును. ఈ వ్యాధి ముదిరిన కొలది మెదడు నకు కూడ సోకి పశువు మరణమునపుకూడ సిద్ధమగును. ఈ వ్యాధి సంవత్సరమువర తుండును.

లక్షణములు

పశువునకు జ్వరముండును. ముక్కులనుండి చిక్కని చీమిడి పడుచుండును. అప్పు డప్పుడు తుమ్ములుండును. ఆరి మేత మేయును, నోరు చాల అసహ్యముగా నుండును. ముక్కురంధ్రములనుట్టు ఈ లు మునుగుచుండును. ఊచ్ఛ్వాస నిశ్శ్వాసముల నాటంక పరచు చుండును. ఈ వ్యాధి ముదిరినకొలది గురక పుట్టి తుమ్ములెక్కువగును. అప్పు డప్పుడు ముక్కు బెదరి రక్తము కారుచుండును. పశువు చాల బాధపడుచుండును. సరియైన చికిత్స చేయనిచో పశువు కొలది కాలములోనే మరణించును.

చికిత్స

ముక్కులను వెలుతురు నీటితోగాని, బటికనీటితోగాని పిచికారీ జేయుచుండ వలెను.

తరువాత, హారతి కర్పూరము - 1 తు, పసుపు - $\frac{1}{2}$ తు కలిసి అప్పుడప్పుడు ముక్కు లలోనికి పొర ఊదవలెను.

లేక, నిరుల్లిపాయల రసము - 1 తు, తులసిఆకురసము - 1 తు కలిసి ముక్కు లలో పోయును.

మీ తాలూకా గవర్నమెంటు వెటరినరీ డాక్టరుగారిచే ఇంజెక్షన్ చేయించును.

పెంచ్చరిక

ఇటువంటి పశువులను ప్రత్యేకముగా నుంచుట మంచిది. వీటికి నీరు త్రాగుటకు, ఆహారముంచుటకు ప్రత్యేకముగా తొట్లు నుంచవలెను. పశువు ముక్కురంధ్రములలో వీవిధమైన గాయము లున్నను ఆ గాయములగుండ వెంటనే ఈ వ్యాధి సోకును.

యూవనమందమతి

ఈ వ్యాధి యౌవనము దాటిన పశువులలో మాత్రమే సామాన్యముగ కన్పించు చున్నది. సామాన్యముగా మేపబడినను, ఎక్కువగా మేపబడినను, సరియగు శరీరపరిశ్రమ లేకున్నను, ఎండలో ఎక్కువగా పనిచేసినను, పశువు కళతమునకు తగిలించు పలుపుగాని త్రాడుగాని బిగిసికొని పోయినను ఈ వ్యాధి పశువులకు సోకును.

లక్షణములు

పశువు వెంటనే క్రిందపడిపోవును. లేక ఆంతపముండే బద్ధకము ప్రాప్తించి

చుట్టుప్రక్కల రోమము జరుగుచున్నది చూడవండ రెప్పలు మూతలు బడిపోవును. జంతువు చాల కష్టముతో ఊపిరి విడుచుచుండును. తక్షణమే జంతువు ఒకచోటనుండి కదలలేదు. తూలుచుండును. గాలి సరిగా పీల్వలేదు. దేహమునిండ చెమటపట్టును. శరీరములోని రక్తస్రావములపై ఆటంకము కలుగును. మశస్సునపై తెలియవండగనే ఊపిరి విడువబడుచుండును. కొన్ని సమయములలో కడుపులో త్రిప్పుటకూడ కనబడును. పక్షవాతము కలుగవచ్చును. సరియైన చికిత్స చేయనిచో పశువు మరణించును.

హెచ్చరిక

శరీరభాగములు కదుపవలెనంత దుస్థితిలో నున్నప్పుడు విశేషము కొనియెడల నందీయవలెను. గాలి ధారాళముగా వచ్చు స్థలమందు పశువు నుంచవలెను. జంతువు శరీరభాగములను మాలీను చేయవలెను. ముఖ్య అవయవముల దగ్గరను, వీపుమీదను జాగ్రత్తగా తోమవలెను. శిరస్సుమీద అప్పుడప్పుడు చన్నిటిని పోయుచుండవలెను. నూకలజావ పెట్టవలెను.

చికిత్స

కర్పూరతైలము శరీరభాగములకు రాయవలెను.

లోపలికి సొంటి - 2 తు, నిమ్మఉప్పు - ఆరతులము, వేడినీరు - అర్ధసేరు కలిపి దినమున కొకసారి వంతున వారముదినములు త్రాగించవలెను.

లేక పిరుల్లిపాయల రసము పావుసేరు త్రాగించుము.

లేక ముసాంబరు 1 తు, ఇంగువ 1 తు, పిరు అర్ధసేరు కలిపి త్రాగించుము.

శిరో రోగములు

పిచ్చి (Insanity)

తే॥ పిచ్చికుక్కలు పశువుల పీకినంత
జబ్బుచిన్నెలు రోజు వత్సరముదాక
పశువు మూతి బిగించియు బాధపడును
తల్లి పడుచుండు రోగము తీవ్రమయిన॥

తే॥ మీదబడి క్రుమ్ము మానుజుని సాదురేగి
కోప మెక్కునయిపోయి తాపమొందు
దాహ మెక్కుడనయి నీరు త్రావుచుండు
తిండి దినకను చనిపోవుడిటవు దొరగి॥

ఆశ్లేషతీరిస్తే ఆరోగ్యముకలుగును.

ఈ వ్యాధి పాలిచ్చు ప్రతిజంతువునకు రావచ్చును. ఇది నిజముగా జంతువులకు కలిగెడివ్యాధియై యున్నది. ఇది మనుష్యులకుకూడ ఆకస్మాత్తుగా కలుగుచున్నది. ఈ వెట్టికి కారణభూతమైన దేదియో ఇంకను కనుగొన బడలేదు. కాని అదియొక జీవపదార్థమనుటకు సందియము లేదు. ఈ వ్యాధిగల జంతువు దేహమందు విషమును పదార్థము నరములుగల భాగమందుండును. అనగా మెదడు, నరములు వీనియందును, ఉమ్మిని కూర్చు నట్టి గవదలవంటి కొన్ని భాగములందును ఉండును, గవదలనుండి విషము ఉమ్మిమూలముగ వెలుపలికి వచ్చును, గాన వెట్టిపట్టిన జంతువులు కఱచుటవలన ఆవ్యాధి తదితర పశువులకు మనుష్యులకు సోకుచున్నది. ఆయిన్ను వెట్టిపట్టిన జంతువుయొక్క విషము కాటువేయబడిన చర్మమునకు తగిలినంతగాని, అది సోపడును కలుగజేయ నేరదు. ఆట్టి కాటు సామాన్యముగా ఆవెట్టి జంతువుయొక్క పండ్లచే వేయబడును. కాని మగిలిన తీగాయములను, దోమకాట్లు మున్నగు చిన్నగాయములను ఆపశువు నాకినయెడల ఈవ్యాధి కలుగును. ఈవ్యాధి తగిలిన పశువునకు మూడు లేక ఆయిదు దినములవరకు రోగచిహ్నము లగుపడవు. ఇదియునుగాక తనంతట తాను వ్యాధి కలిగిన జంతువులకు సాధారణముగా వ్యాధి ప్రారంభించినది మొదలు కొన్ని దినములలోనే మరణమును కలుగజేయును. విషము వెన్నెముకకు, మెదడునకు చేరువరకు ఈవ్యాధి బయల్పడదు. ఈతావున చేరుటకై ఆవిషము నరములగుండా వ్యాపించును. కాబట్టి కాటు మెదడునకు ఎంత సమీపమునందుండునో, అంత త్వరగా విషము మెదడున కెక్కి ఆంత త్వరగా రోగ లక్షణములు కన్పించును. ఈ వ్యాధి కొన్నిటికి ఆరుమాసములవరకుండును.

లక్షణములు

జంతువు మొదట వ్యాకులతతో నుండి మూతి విరచుకుండును. మనుష్యుల యొద్దకుగాని, తదితర పశువుల యొద్దకుగాని చేరుట కిష్టముండదు. గృహోపకరణముల క్రిందగాని, నిశ్శబ్దమైన స్థలములందుగాని దాగియుండును. రోగము ముదిరినకొలది కోపోద్రేకము కలిగి చిరాకుగ నుండును. కంటికి కనబడినదాని నెల్ల కఱచబోవును. ఈగిలను పట్టుకొనుటకు ప్రయత్నించుచునిలచి ఆరచుచు తిరుగులాడుచుండును. ఒక విధమైన చొంగ నోటినుండి కారుచుండును. ఆ చొంగ జిగటగాను, నురుగు నురుగుగాను ఉండును. ఆ చొంగ పశువుల పెదవులనుండి తిగవలె వ్రేలాడుచుండును. కండ్లు ఎఱ్ఱగా నుండును. ఇట్టి స్థితిలో ఆ జంతువునోరు కొంచెము తెరచుకొని సరిగా ముందునకు పగుగెత్తుడు మార్గమున దానికి కనపడు ప్రతివానిని పొడుచుచు కఱచుచు పోవుచుండును. ఆకలి మందగించును. దానికి దొరకునట్టి యే వస్తువునైనను తినబోవును. అది ఆరగునపుడు దానిఆరవు ఒక విధమైన లోహపు ధ్వనిగ ఆకూతగా మారిపోవునట్లు కనుగొనవచ్చును. ఇట్టి స్థితిలో మరణము సంభవించును. పక్షవాతము కలుగును. ఆహారము తినదు. క్రింది దవుడలు సన్నముగా నుండును. మ్రింగునపుడు విశేషముగా కష్టపడునట్లు విదితమగును.

ఆశ్లేషలో ఆదుగుకు ఒక చినుకు పడినా ఆడిగినన్ని వడ్లు పండును.

చిట్టచివరకు కొన్ని చచ్చుపడి విశేషములై శుష్కించి చనిపోవును. కొంతకాలము కదలకుండ పడియుండిన తరువాత కొన్ని పశువులకు మరణము సంభవించును.

చచ్చినతరువాత కనబడు లక్షణములు

ఈ వ్యాధిగల పశువుకడుపు కోసి చూచినయెడల పట్టి, రాళ్లు, వుల్లలు, గడ్డి, చింపిరిబట్టలు మున్నగు వస్తువులతో నిండియుండును. క్రిందివుడ వ్రేలాడును. చిక్కని ద్రవము కొరుచుండును.

చికిత్స

మగ పశువునకు పిచ్చియెత్తిన ఆడుపశువు మూత్రమును, ఆడుపశువునకు పిచ్చి యెత్తిన మగపశువు మూత్రమును ఫూటుకు ఆర్ధసేరు త్రాగించవలెను.

లేక ఈ వ్యాధిగల పశువు గాయముమీద గరికైనగాని, ఇసుప కడ్డీలోగాని కాల్చవలెను.

ఈ వ్యాధికి పశువులొమ్ములనుండి మధ్యగా మూతివరకు ఒక వరుసగా చుక్కలు పెట్టవలెను. ముచ్చిలిగుంటలో ఒక చుక్క పెట్టవలెను.

హెచ్చరిక

ఇటువంటి జంతువును సాధ్యమైనంతవరకు చంపరాదు. దానిని శ్రద్ధగా గోలుసుతో కట్టివేసి పరీక్షించుచుండవలెను. ఆకొలము ముగియునప్పటికి ఆది యింకను బ్రతికి బొగుగనుండి చెడులక్షణములు ఏమియు కనబడకయున్నయెడల దానికి వెట్టి పట్టలేదని గ్రహించవలెను.

పొదుగువాపు (Garget)

స్వభావము

ఈ వాపునే పాలగ్లేసు, చనుపుగు అందురు. ఈ వ్యాధి ఆంటుసంబంధమైన సూక్ష్మజీవులచే కలుగును. ఇది పాడిపశువులకే సోకును. చలిగాలిలో ఎల్లప్పుడు నుండుట చేతను, పాలు పితుకునపుడు చేతికి పగుళ్లైన గోళ్లు తి ఆవి గ్రుచ్చుకొనుటచేతను, మూడలు పాలు త్రాగునపుడు కిరుటచేత గాయములుచేతను, లేక పాలద్వారము పలనను, ఈ సూక్ష్మజీవులు పొదుగులో ప్రవేశించును. ఏ నెమ్మలో ప్రవేశించునో ఆప్రక్క సంతటను గలుగును. ఇంకను పశువుల కొట్టములు మంగలనుని ఆశుభ్రతగా నుంచుట వలను, పాలు పిలుచువారి చేతులు శుభ్రముగా లేకపోవుటచేతను, ఈ సూక్ష్మజీవులు పొదుగులో ప్రవేశించును. కొన్ని జంతువులకు పాలు నిలుపకట్టుట వలన కూడ ఈ వ్యాధి రావచ్చును. ఈనిన జంతువుల పొదుగునుండి పాలు తీయునెడల ఈ వ్యాధి తటస్థించును. ఇది అంటురోగమువలన తటస్థించును. అందు ముఖ్యముగా క్షయ

ఆశేష మురలీకారై, ఆగి ఆగి తుంపర పరుస్తుంది.

రోగమువలన కలుగును. ఈపాలసేర్లు దృష్టిదోషమువలన కూడ కలుగునని నాకు నమ్మకముగలదు. ఇంకను కొందరు బేరగాండ్రు వేళకు పాలు పిండక పాలు నిలవరము చేయుటచేత గూడ ఈ వ్యాధి రావచ్చును. ఇట్లు పాలు నిలవర ముంచుటవలన పొదుగు బాగుగా నున్నదని తెదితెరులు ఎక్కువ ధరపలికొందురను యుద్దేశముతో పాలు పిండరు.

లక్షణములు

జంతువునకు తీవ్రముగా వ్యాధి తగిలినయెడల శరీరమునకు ఎక్కువ జ్వరము కలుగును. మేత నెమరు మానును. పొదుగు నాలుగు భాగములుగా నుండును. ఒక్కొక్క భాగమునకు ఒక్కొక్క చన్ను ఉండును. ఈ చన్నులలో ఒకదానికిగాని రెంటికిగాని రావచ్చును. పొదుగు ఎట్టిగా కందియుండును. వాచిన చన్ను గట్టిగా నుండును. పాలు పచ్చట కష్టముగా నుండును. క్రమముగా పాలు తిగ్గును. పాలు పితుకునప్పుడు మొదట కొంచెము పసుపువర్ణముగా నుండి తరువాత రక్తపుజీర కలిగి యుండును. ఇంకను రోగము హెచ్చిన కొలది పాలు చీముగా మారవచ్చును. ఈ స్థితిలో పొదుగు క్రుళ్ళి కుళ్ళు వేర్పడిన దని తెలిసికొనవలయును. ఈస్థితిలో పొదుగుయొక్క వేడిమి తగ్గి చల్లగా నుండి ఆపుపచ్చరంగుగా నుండును. ఇంకను ఈ వ్యాధి ముదిరిన కొలది పశువు క్షీణించి చనిపోవును.

కొన్ని పశువులలో ఈ వ్యాధి అంత తీవ్రముగా నుండక పశువు మేత మేయుచు ఆరోగ్యముగానే యుండునట్లుండును. కాని పొదుగు మాత్రము కొంచెము గట్టిగా నుండి మామూలుకన్న కొంచెము పాలు తెగ్గుచుండును. కొన్ని దినములకు తరిగి మనవారు చేయు ఏ వైద్యము వల్లనైనను మామూలు స్థితికి వచ్చుటయు గలదు. ఈవ్యాధి దీర్ఘముగా నున్నయెడల పొదుగు గంతయు చెడిపోయి ఒకటి రెండు లేక నాలుగు చన్నుల నుండియు పాలు రాక ఒకవిధమైన పనుపుపచ్చగా పేరిన ఊడలపలె నుండు పదార్థము రావచ్చును. కొద్ది కాలమున ఆ చన్నులవెంబడి ద్రవము కారును. పొదుగు ఎండిపోయి గట్టిగా నుండును.

చికిత్స

జ్వరము తీవ్రముగానుండి మేపడవేయనిచో ఉప్పు చేరెడు, ముసాంబ్రు 2 తులు వేడినీరు ఆర్ధసేరు కలిపి త్రాగించుము.

పశువు మేతమేయుక నిరసముగా నున్నచో సారాయి 10 తులు, మిరియాలపొడి 1½ తులు, నూకలజావ ఆర్ధసేరు కలిపి త్రాగించవలెను.

లేక 18 చింతకాయలు నీటితో రుబ్బి ఉడికించి కలిపి రెండు మూడు పూటలు పోయవలెను.

లేక జీడిగింజలు 25 కాల్చి తినిపించవలెను.

మఖపుబ్బలు పశువైతే మా అన్న వ్యవసాయము నావ్యవసాయము ఒకటే.

లేక చవుకు 2తు, సున్నము 1 తు కలిపి పశువు ఆసనము క్రింద మూడుగీతలుగా పెట్టును.

హెచ్చరిక

ఈ రోగము తగిలిన పశువును. దూరముగా నుండు ప్రత్యేకస్థలమునందుంచ వలెను. పాదుగునపు దెబ్బలు తగులకుండ కాపాడవలెను. రోగము తగిలిన పాడిపశువుల పాలు పితికి వెంటనే ముందుద్రావకములతో చేతులను శుభ్రముగ కడుగుకొనవలెను. అట్లుచేయుక ఆ చేతులతోనే ఆరోగ్యముగానుండు పశువుల పాలు పితికినయెడల వానికి నిష్కారణముగా ఈ వ్యాధి సంభవించును. ఈ విషయమునం దెన్నడును వీమటి యుండ గూడదు.

నీటిని ఆవిరి వచ్చువరకు మఱుగ కాగనిచ్చి ఒక కంబళిగుడ్డ ఆందు ముంచి వీరు పోవునట్లుగా పిండి ఆగుడ్డతో పాదుగునపను, చన్నులపను, ఒక ఆరగంటసేపు కాపు తీయవలెను. పాలు రాక చన్నులు గట్టిపడినపుడు పాలగొట్టను (ఇది పశువుల ఆస్పత్రిలో నుండును.) పెట్టి చన్నులలోనుండు మలిన పదార్థములను తీయువచ్చును. ఇట్టి పనిని మనవారు చేయజాలరు. పాదుగు చీము పట్టినయెడల పాదుగు కోసి మందు వేయవలసి యుండును. ఇట్లు చేయుట మనకు సాధ్యముకాదు. ఇట్టి ప్రమాదకరమగు వ్యాధులు వచ్చినపుడు పశువులను మీ తాలూకా వెటరినరీ డాక్టరుగారికి చూపించుట మంచిది.

ముఖ్యముగా పుండ్లను కాకులు పొడువగూడదు. పుండ్లమీద ఈగలను ముసర నియరాదు. ఆ పశువును వాకనియరాదు. ఇట్లు జరుగుచో పుండ్లు శీఘ్రముగా మాని పోవును. మనవారు ఈ పాదుగు వాపునే దృష్టిదోషమని యెంచి వేపచిగురు, ప్రత్తిగింజలు ఉప్పు కలిపి పశువునకు ముమ్మారు దిగదుడిచి నిప్పులయందు బోసినయెడల ఆ పశువునకు దృష్టిదోషము పోవునట.

కొమ్మడొల్లలు

తే. శృంగములు మోగు నోటిగ చీమిడియును
ముక్కు వెంటను ధారగా పోవుచుండు
ఏడురోజుల కావును నేడ్చుచుండు
దగ్గుచుండును కొలదిగ క్రావునవుడు.

తే. మూతి సగమును నీటిలో ముంచి గుటక
వేయుచుండును దిగులున వెతలు గుడుచు
కొమ్మమాదగ మారును నమ్మరాదు
కొమ్మడొల్లని చెప్పిరి కోవిదులును.

పశువులకు జీర్ణశక్తి తగ్గుటచేతను, ఆహారము సరిగా పెట్టకపోవుటచేతను, శీతవాతము వలనను, ఈ వ్యాధి ఉత్పత్తియగును. గర్భము క్షీణించుటవలనను, విషసంబంధమైన గాలిని పీల్చుటవలనను, పశువుయొక్క మెదడు కరిగిపోయి ముక్కులనుండి చిక్కని ద్రవముగాని, చీమిడివంటి పదార్థముగాని కారుచుండును. కొమ్ము కొట్టి చూచినచో ఓటిమోత్ర మోగును. ఈ వ్యాధి పుట్టిన వారముదినములకే పశువు క్షీణించుచుండును. వ్యాధి ముదిరినయెడల కొమ్ములూడగగాని, పార్శ్వపు మాదగగాని పరిణమించును. కొమ్ములయందు రక్త మేమాత్రమైండదు. రాతిరడిసున్నము తెచ్చి కొమ్ముల మొదళ్లచుట్టు రాచి ఒక దినముంచినయెడల ముక్కులనుండి కారు ద్రవములో రక్తపు జీర కనబడును. ఈ రక్తపుజీర యున్నయెడల కొమ్ము డొల్లలని గ్రహించవలెను. ఈ వ్యాధిగల పశువును ఏప్పు త్రాగించుటకు ముందు సగము వరకు నీటిలోనుంచి గుటకలు వేయుచుండును.

చికిత్స

ఈ వ్యాధికి అనేకమంది అనేకవిధములుగా చికిత్సచేయుదురు. సొంటి 2 తు, ఆవుపాలు అర్ధసేరు వంతున దినమునకొకసారి చింతగింజంత వసగంధము దానిలోకలిపి త్రాగించవలెను.

లేక కారు ఇంగువ $1\frac{1}{2}$ తు, వస $\frac{1}{2}$ తు, మూర్కొండాకు పసరు 3 తు కలిపి చెవులలోపోసి, చెవులు కొమ్ములకు కట్టవలెను.

లేక దిరిసెనాకు పసరు ఆవుపాలతో త్రోక్కి రసముతీసి అందులో వసగంధము చింతగింజంతచేర్చి చెవిలో పోయుము.

లేక వస 2 తు, రసకర్పూరము 2 తు, మంచిగంధము 4 తు, భృంగాకు 6 తు పావుసేరు నున్నపు తేటలో కలిపి చెవిలోపోయుము.

లేక మిరియాలు 1 తు, చేదుజీలకర్ర 1తు, ఆవాలు 2 తు, వెల్లుల్లిపాయలు 2 తు కలిపి నూరి చెవిలో పిండవలెను.

లేక పొగాకు రసములో సిరసున్నము కలిపిగాని లేక ఆరతులము పాదరసముగాని, పశువుకొమ్ములకు బెజ్జములు వేసి బెజ్జములయందు పైమందువేసి గుడ్డపీలికలు పెట్టవలెను. తరువాత సిరిరంగు గుడ్డ కాల్చిన పొగ ముక్కులకు పట్టించవలెను.

ఎండదెబ్బ

ఇది పశువుమెదడునందు గలిగెడు ఆస్వస్థతవలన కలుగును. బహుతీక్ష్ణమైన ఎండలో పనిచేయించుట వలనగాని, ఆల్పువాపుగల పశువులను ఎండలో పనిచేయించుట వలనగాని, పొలములలో నుండు చెట్లనీడదగ్గరి నుండు పశువులకు పడగాల్పులు సోకుట వలనగాని ఈ వ్యాధి కలుగును.

సుఖవ్యూరిమిత్రే మగురుమిూది కర్ర అయినా పండును.

లక్షణములు

ఆరంభములో తీవ్రమైనజ్వర ముండును. కన్నులు ఎఱ్ఱగానుండును. దేహముమీద చెమట పట్టును. పశువు పలుమారు బుస పెట్టుచుండును. మూతి తడిలేక ఎండిపోవును. ఆకలి మందగించును. తలను ఆటునిటు ఊపుచుండును. ఈ వ్యాధి ముదిరినతరువాత నిస్త్రాణ కలుగును. శరీరము చల్లబడును. మూత్రము ఎప్పుడుగా విడుచుచుండును. ముఖము పాలిపోవును. ఊపిరి ఆయాసముగా విడుచును. కనుగ్రుడ్లు లోతునకు పోవును. క్రమముగా స్మారకము తప్పి నాలుక జారవిడిచి చనిపోవును.

చికిత్స

మూటిమూటికి పశువులకిమీద చన్నీళ్లు పోయుచుండవలెను.

సారాయి 2 డ్రాములు త్రాగించవలెను.

పిప్పళ్లిపాయల రసము నేతి తీసికొని దేహమునకు పూయుము.

తరువాతి నూకలలో చనుబాలు పోసి రంగరించి చెవులలో పోయుము.

హెచ్చరిక

కైతులలో చాలమంది బండియెద్దులను వడిగాడ్పులలో బండ్లుగట్టి తోలుదురు. ప్రతికైతు సాయంకాలము నాలుగుగంటలమీద ఒక బిందెడు చన్నీళ్లు పశువుమొదటికిమీద పోసినయెడల ఆదోషము పోవును. నూకలజావ పెట్టవలెను.

కుందేటివెట్టి (Gidness)

దీనికే తిక్కతెవులు, రిమ్ము అందురు. ఇదియును నాడికి సంబంధమైన వ్యాధియై యున్నది. సరములకు సంబంధించిన కొన్ని దుర్గుణములు ముందు ప్రారంభమగును. ఈ వ్యాధి ఎల్లప్పుడు వినుగు విరామము లేక పని చేయుచుండుట వలనను, సోమరితనముగా నుండుటవలనను, కపాలసంబంధమగు పరిమితశక్తి ఆస్వస్థత కొందుట వలనను పశువులకు కలుగుచుండును.

లక్షణములు

ఈవ్యాధి మంచి బలముగల పశువులకు వచ్చును. పశువులలో నేదో యొక భాగము మేపు గ్రుచ్చుకొనినయట్లుండును. జ్వరము సమశీతోష్ణముగా నుండును. పశువు దవడలకు చాలబాధగా నుండును. నాలుక జారవిడుచు ముడుచుకొనుచుండును. తన తలను కొట్టపుగోడలకుగాని, తదితరవస్తువులకుగాని ఆనించి త్రోయుచుండును. వెట్టిచూపులు చూచుచు పైకెగురుచుండును. ఈ వ్యాధి ముదిరినకొలది పశువు గిరగిర తిరుగుచూ, నేలమీద పడుచు లేచుచుండును. ఈ విధముగా ప్రతి ఆరగంటకు

వచ్చును. మనుష్యులను కరవపోవును. కొమ్ములతో పొడుచును. బజారులవెంట పరుగిడుచుండును. ఆయా సమయాలలో చొంగి వేయుచు క్రింద పండుకొనును. కాళ్ళు నిగడదన్నును. నడువలేదు. క్రమేణ వీరసము హెచ్చి పశువు చనిపోవును.



కుందేటివేట్టి

చికిత్స

కరిమూపము - చేరెడు, సొంటి - నవటాకు, మిరియాలు 2 తు, పిప్పళ్లు 1 తు కలిపి కషాయముకాచి దానిలో బీరాకుపసరు - తవ్వెడు, కొబ్బరి - తవ్వెడు కలిపి త్రాగించవలెను.

లేక పశువు కొమ్ములకు నూనెగుడ్డలుచుట్టి వెలిగించవలెను. ఈ వేడిచే రోగము అగును.

లేక జనుపనారికొస కొమ్ములకు చుట్టి బిగించవలెను. ఇట్లు ఒక గంటసేపుంచి ఊడదీయవలెను.

పశువు కొమ్ములమట్టు చుక్కలు పెట్టవలెను. నుచ్చిలిగంటలో ఒక చుక్క పెట్టవలెను. మూతిమీద మూడు ఆడ్డగీతలు గీయవలెను.

హెచ్చరిక

ఇటువంటి వ్యాధిగల పశువును చాల జాగ్రత్తగా కాపాడవలెను. బండిమోపులుగాని, చొప్పత్రాళ్లుగాని, గుక్కెమోపులుగాని తెచ్చి ఆ పశువు మెడకువేసి చెట్టునకుగాని బండికిగాని కట్టవలెను. లేయెడల పశువునకు ఉద్రేకము పచ్చినప్పుడు నిలువక గోడలకుగాని చెట్లకుగాని తనతలను వేసి కొట్టుకొనును. అప్పుడు పశువునకు ప్రాణాపాయము రాగలదు. ఈ పశువులు చికిత్సకు లొంగుట చాల కష్టము.

పుబ్బలోగినా బూతులోగినా నిలువదు.

హిస్టీరియా

ఇది మెదడు సంబంధమగు రోగమైయున్నది. ఇది పనిచేయించకుండ సోమరిగా నుండు పశువులకు సంభవించును. ఇది వాతరోగములవలనగూడ కలుగును. ఈ వ్యాధిని కనిపెట్టుట చాల కష్టము. ఈ వ్యాధిగల పశువును ఎక్కువగా కష్టపెట్టరాదు.

లక్షణములు

ఆరంభములో శరీరముపైని చెమటలు పట్టును. వణకుచుండును. శరీరము కృశించును. కన్నుల నటునిటు త్రిప్పును. నోటినుండి నురుగు వచ్చుచుండును. దౌడలు బిగిసి కొని పోవును. ఈ వ్యాధి వచ్చుటకు పూర్వము మేత తినదు. ఊర్ధ్వశ్వాస నిశ్వాసము లెక్కువగును. అప్పుడప్పుడు పశువు ఆరచును. ఈ విధముగా ఒక గంట లేక రెండు గంటలుండి తగ్గును. లేక వ్యాధి ముదిరినయెడల ఒకపూటపరకుండి తగ్గును.

చికిత్స

ఈ వ్యాధి రాగానే చన్నీళ్లు ఒక లింబెడు తలమీద పోయవలెను. లేక స్నేల్లింగుసాల్టు వాసన చూపించును. ఒక తులను ఇంగువను, ఆర్కసేరు వేడినీటిలో కలిపి వ్యాధి రాకమునుపే త్రాగించవలెను.

ఈ వ్యాధి ఆరంభించిన వెంటనే గంజాయిపత్రి 1 తు, నూకలగంజి - ఆర్కసేరు, ఇంగువ 1 తు కలిపి త్రాగించవలెను.

లేక 6 నిమ్మకాయల రసము త్రాగించుము.

లేక గాడిదమూత్రము - సేరు త్రాగించుము.

లేక రావిచెక్కరసము - ఆర్కసేరు, ఆవుపాలు - ఆర్కసేరు కలిపి వారముదినములు త్రాగించుము.

ఇదివరకు ఈ గ్రంథములో చూపించిన తలతిరుగుడురోగమునకు చేయువాతనే ఈ వ్యాధికికూడ చేయవచ్చును.

నాలుక నేర్లు

ఈ వ్యాధికూడ పాడి పశువులకు తరచుగా వచ్చుచుండును. నాలుకకు దెబ్బ తగులుటచేతగాని, ముండ్లకడ్డి తినుటచేతగాని, నాలుక కోసికొనిపోవుటచేతగాని, పాదుగుకు జబ్బు చేయుటచేతగాని, పాలుగట్టి పాలు తక్కువ నిచ్చుటచేతగాని, ఎల్లప్పుడు తవుడు జావకట్టలు ఎక్కువగా చేపుటచేతగాని, చలిగాలి సోకుటచేతగాని, గొప్పవర్షములకు తడియుటచేతగాని ఈ వ్యాధి కలుగును. ఈ వ్యాధికికూడ అనేక ఆయుర్వేద చికిత్సలు చేయుదురుగాని సామాన్యముగా లొంగదు.

వుబ్బ కొరిలితే ధూపం కొరిలించట్టు.

లక్షణములు

ఆరంభములో జ్వర ముండును. వెనుకకాళ్ళు కొన్ని పశువులు పట్టివేయును. పొదుగును ఒత్తినయెడల తన్నును. పాలు తక్కువగా నిచ్చుచుండును. అప్పుడప్పుడు నోటివెంట చొంగ పడుచుండును. వ్యాధి ముదిరినకొలది పశువు మేత తినజాలదు. దానా మెక్కువగనుచుండును. ఆహారనాళము గూడ నొప్పిగా నుండవచ్చును. దెబ్బ తగిలిన భాగము ఎట్టిగా కంది యుండవచ్చును. వ్యాధి ముదిరినకొలది పాలెండిపోయి పశువు క్షీణించి మరొక వ్యాధికి లోనై పశువు మరణించును. నాలుక లావై మొద్దుపారి యుండును. దానిని నటునిటు కదల్చలేదు. నాలుక యెక్కువగా వాచిన యెడల వ్యాధి పదుగురుట కష్టము. ఈవ్యాధి తగిలిన పశువునకు తప్పుడు, చిట్టు విస్తారముగా మేపరాదు. జనుపకట్టలు వేయరాదు. తదితర దాణాదినుసులు వాతము చేయునవి పెట్టరాదు.

చికిత్స

పశువునాలుక యెత్తి పరీక్షించినయెడల నాలుకక్రింది భాగమున రెండు నెత్తురు నరములు పైకి తేలియుండును. అవి నలుపురంగుగా నుండును. వానిలో చెడునెత్తురుండును. ఆనెత్తురుండుటచే సరిగా పశువు పాలీయదు. కొబ్బట్టి పశువును పడగొట్టి నాలుకక్రింద నుండు చెడు రక్తనాళములను సూదితో గ్రుచ్చి వేయగనే నలుపురంగుగల నెత్తురు కారును. ఆ నెత్తురు కారిన తరువాత పటికపొడి అద్దవలెను.

లేక తిప్పతీగె 4 తు, సీప్పళ్ళు 2 తు, వేపచెక్క 4తు, కటకరోహిణి 2తు, రెండు సేర్ల నీటిలోవేసి కాచి ఆప్పుడప్పుడు పుక్కిలింపు చేయుచుండవలెను.

లేక మైలతుత్తపు లోషనుతో ఆప్పుడప్పుడు నోరు కడుగుచుండవలెను.

ఈ వ్యాధికిగూడ ఆప్పుడప్పుడు యీ దిగువ నందు లీయవలయును.

చేదుజీలకఱ్ఱ 2తు, మిరపకాయలపొడి 1 తు, వేడినీరు అర్ధసేరు కలిపి త్రాగించవలెను.

నాలుగునిమ్ముల కొకసారి మోతాదు ఇంగువ 1 తు, వేడినీరు అర్ధసేరు కలిపి త్రాగించవలెను.

ఆర్లుపెరుగుట (Pharyngel polypus)

పశువు గొంతుకద్వారము మొదలు దవడలవరకు ఒక విధమైన మెత్తని ముండ్లుండును. వీటినే అంగిటిముండ్లందురు. అంగిటిలో ఒకవిధమైన పొర యుండును. జీర్ణకోశము తగినంత పనిచేయకగాని, జలుబుపలనగాని లేక ఆహారలు ఏ కారణముచేతనైన విస్తరిల్లుటపలనగాని ఒకవిధమైన ముండ్లొచ్చును. ఈ ముండ్లు తెలుపురంగుగను, మరికొన్ని నలుపురంగుగను ఉండి నిక్కబొడుచుకొని నూదులవలె నుండును. ఈ

పుబ్బ ఉబ్బిబ్బిపరిశీనా గుబ్బచ్చి చెట్టుక్రింద నానగు.

ముండ్లకు సరియైన చికిత్స చేయనిచో పశువుయొక్క గొంతుభాగము వాచి ఎక్కువ బాధచేయును.

లక్షణములు

పశువు మేత మేయునపుడు చాల బాధపడుచుండును. మేత నెమరుకూడ మానును. నాలుక లావుబారియుండును. మేత తినలేక అప్పుడప్పుడు క్రక్కుచుండును. ఒక విధమైన జిగురు నోటినుండి వెలువడుచుండును. పశువు మాటి విరచుచుండును. వ్యాధి ముదిరినతొలి పశువు విచారముగా నుండును.

చికిత్స

ఆంగిలిలో నున్న ముండ్లను కత్తెరతో కత్తిరించవలెను. సామాన్యమైన కత్తెరలు పనికిరావు పశువుచికిత్సాలయములోనుండు కత్తెరలు చాల మంచివి. కత్తిరించుటకు పూర్వము పటికపొడి ఆముండ్లపై రాచి కత్తిరించవలెను. పెత్తురు కారినను భయపడ నవసరములేదు. కత్తిరించునపుడు చాల జాగ్రత్తగా కత్తిరించవలెను. తెలిసి తెలియని వైద్యులు కత్తిరించిన యెడల నాలుకిగాని, దవుడల భాగపు మాంసముగాని తెగిపోవును కావట్టి చాల జాగ్రత్తగా కత్తిరించవలెను. ఎక్కువ పాడుగుగా పెరిగిన ముండ్లుగాని, మొద్దుపారియుండు ముండ్లుగాని కత్తిరించవలెను. చిన్నవి కత్తిరించక పోయినను నష్టము లేదు.

మన స్వదేశీయ వైద్యులు పల్లుబరసి చేటలోవేసి చెరగకుండ కొంచెము ఉప్పు కలిపి రెండు మూడు పూటలు ఆ ముండ్లమీద వేసి తోముదురు. కాని కత్తిరించినంత దృఢముగా ఈచికిత్సను లాగదు.

నోటి పూత

పశువునకు జలుబు చలనగాని, ఆతిసేవిపలనగాని, జ్వరముచలనగాని ఒక విధమైన పుగురుచలనగాని పాడరసము మొదలగు విషపదార్థములు పశువులు మ్రింగుటచలన గాని ఈ వ్యాధి రావచ్చును.

లక్షణములు

ఆప్పుడప్పుడు జ్వర ముండును. నోటిలోపలను నాలుకమీదను చిన్నచిన్న పొక్కులు బయలుదేరును. ఈ పొక్కులు మగిసిన కొలది పుండ్లగును. ఈ పుండ్లు పగిలి నోరంతయు వ్యాపింపవచ్చును. పశువు నోరుగార కార్చుచుండును. నాలుక నొప్పిగా నుండును. నాలుక ఎఱుపుగుర ముండును. ఈ వ్యాధి ఎక్కువగా దూడలకు కలుగు చుండును.

మఖపుబ్బలుపరపిచ్చెనువా తెనెపెట్టుమంపచ్చెనత్తరుంచిఎత్తరంప్పవాస్తుంచిపోయునా

చికిత్స

నోటిపూత సామాన్యముగా నున్నను, నోటియం దంతటను పెద్దపెద్ద పుండ్లు పడినను వెలిగారముగాని, లేక బోరిక్ ఆసిడ్ అను తెల్లపొడిగాని, పొటాసియం క్లోరేట్ అను ఇంగ్లీషుమందుగాని తేనెలో కలిపి నోటికి పూయవలెను.

పురుగుసంబంధమైన నోటిపూత యైనయెడల వెలిగారము తేనెతో కలిపి లేక్యముగా నుండునట్లుచేసి నోటికి పూయవలెను.

పాదరససంబంధమైన నోటిపూత విస్తారముగా పాదరసము మున్నగు విషసంబంధమగు పదార్థముల మూలమున కలుగును. దీనికి పొటాసియం క్లోరేట్ కలిపిన నీటితో కడుగవలెను.

లేక వగరుగా నుండు తుమ్మచెక్క, రావిచెక్క, తంగేడుచెక్క మున్నగు చెక్కలతో కాచిన నీటితోగాని, పటిక, మైలతుత్థం మున్నగునవి పొడిచేసి వేడినీటిలో కలిపిగాని కడుగవలెను.

పెచ్చరిక

ఈ వ్యాధి ముఖ్యముగా ఆహారవిషయములో కడు జాగ్రత్త తీసుకొనవలెను. బార్లీధాన్యము దొరకనియెడల నూకలజావతో కోడిగ్రుడ్లరసము కలిపి పెట్టవలెను.

మూత్ర వ్యాధులు

రక్త మూత్రము

ఆ॥ వె॥ పసికినుండు మొదట బొయని జ్వరముండు
కదలకుండ వాల్చు కర్ణమంత
మూత్ర మెరుపుజెంది మూడురోజులలోన
బలముతగ్గి మిగుల బాధజెందు॥

ఈ రోగము ఆతివేడి జేయుటవలనగాని, వినుము విరామము లేక పనిచేయించుట వలనగాని, విషసంబంధపు గోమారులు పశువు శరీరములో ప్రవేశించుటవలనగాని కలుగవచ్చును. ఈ వ్యాధి విషయములో ముఖ్యముగా రోగనిదానము కనిపెట్టవలెను. గోమారులవలన వచ్చినచో చాలా ప్రమాదమని గ్రహించవలయును.

హస్తమి అతివాసకాలము చస్తిమి గొల్లబోయలారా, బండమీద దొడ్డు నేయండి

లక్షణములు

ఆరంభములో జ్వరము తీవ్రముగానుండును. చలికూడ నుండవచ్చును. శరీరము, బొడ్డుస్థానము మురుచుకొనును. మూత్రము ఆరంభములో తుమ్మచెక్క కషాయపు రంగువలె పలుచగానుండి వ్యాధి ముదిరినకొలది రక్తమువలె పోయుచుండును. పరువు మూత్రము ఎక్కువగా పోయుకొలది తగ్గించును. మలబద్ధకముండును. ఆకలి మందగించును. దగ్గుకూడ యుండును. నాలుగునుంచి వారముకొజులలో మరణించును. అతివేడిజేసి రక్తమూత్రము పోసిన తగిన చికిత్సచేసిన క్రమేపి తగ్గును.

చికిత్స

ఆరంభములో వ్యాధి లక్షణములు కనుగొని జ్వరము తీవ్రముగా నున్నపుడు నూకేకారము 4 తు, మంచిగంధపుపొడి 6తు, చల్లటినీరు సేరు కలిపి ఒక్కపర్యాయమే త్రాగించవలెను. పచ్చిగడ్డి తినిన పెట్టవలెను.

అప్పుడప్పుడు ఉప్పు 2 తు, పటిక 2 తు, కలిపి నూరి సేరు నీటిలో కలిపి దినము నకు రెండుమూడు మోతాదులు యిచ్చిన తగ్గును.

తుమ్మచెక్కరంగుగా మూత్రముండి తెలుపుగా, జిగటగల కండలుకూడ పడుచు ఈగలు వాలుచున్నయెడల ప్రమాదమని గ్రహించవలెను.

ఇట్టి సమయములో మంతిపిండి 15తు, మూసరాతుపసరు సేరు, నీలిమందు 1తు కలిపి ఒక మోతాదు ఈయవలెను. లేక కొవిరాయి అరగదీసి సేరు నీటితో కలిపి పెట్టుము. అప్పుడప్పుడు కూకల జావగాని బార్లీజావగాని పెట్టవలెను. వేడిజేసి రక్తమూత్రము పడుచున్నపుడు కొబ్బరి బొండములోని నీటిని రెండు సేర్లు త్రాగించి, పేరిసెయ్యి 15 తు, పెసరగుగ్గిళ్ళు సోలెడు, పంచదార చేరెడు కలిపి పెట్టుము. వేడినీటిని త్రాగించవలెను.

లేక ట్రిపన్‌బ్లు ఇంగ్లీషుమందుగాలదు. నీలింగు సిరావలెనుండును. దీనిని ఒక జొన్న ఆరళును లోపలికి సేరు నీటిలో కలిపి త్రాగించును. లేక రక్తనాళములోనికి ఇంజెక్షన్ ఈయవచ్చును.

మూత్రపుసంచిలోరాళ్లు (Urinary calculus)

దీనినే శిలామేహవాతము, ఉచ్చబుడ్డె కంటుట, వాటుట, వీర్యముగట్టి పడుట అని పలువిధములుగా చెప్పుదురు.

ఈ రకమైన యిరువది నాలుగు కేసులు మా చికిత్సాలయమునకు ఎక్కువగా వచ్చినవి.

ఈవ్యాధి అతివేడిచలనము, మలబద్ధకము చలనము, కొరిజపు అస్వస్థతచలనము ఎక్కువగా పనిచేయుచుటచలనము, రిదిలేని వాతములచలనము ఈవ్యాధి కలుగును. ఇది బహుచిత్రమైన వ్యాధి.

ఉత్తర ఉరిమిమరిసినా పాను తిరిమికరిచినా మరగదు.

లక్షణములు

జ్వరము బాగుగానుండును. పశువు తొక్కసెత్తుచుండును. పేడ వేయవలెనని తినుట చుండునుగాని బయటపడదు. ఆర్తమేత మేయుచుండును. మరికొన్ని మేయక బాధ పడుచుండును. మూత్రము రక్తములోనికి జీర్ణించి కనుగుంటలు విడచును. వ్యాధి ముదిరిన



కొలది దాహం పెక్కువగా నుండును. నీరు త్రాగినకొలది పొట్టయుబ్బును. మూత్ర కోశము ఉబ్బి పేడపచ్చు మార్గమునుకూడ బంధించును. క్రమేపి పశువు కృశించి రక్తము తలకెక్కి చనిపోవును. మరికొన్ని పశువులు మూత్రము ఎరుపుగాగాని, పసుపు పచ్చగాగాని చుక్కలుచుక్కలుగా పడుచుండును. ఇట్లు పోయుటవలన కొంత ఆళగలుగుటగాని వారము లేక పక్షము, నెల దినములవరకు యుండి చచ్చుటయు గలదు. మరికొన్ని మూడునాలుగు రోజులలోనే చనిపోవును. కాబట్టి ఈవ్యాధి వచ్చిన తరువాత ఆయిదారు రోజులలో మూత్రము పోయనిచో ఆపశువునకు వైద్యముచేయుట వృధా యని గ్రహించవలెను. ఒకవేళ పదిదినములైన తరువాత పోసినప్పటికి మరల కొద్ది కాలములో ఈ వ్యాధి మరల సోకి పశువును చంపునని తెలిసికొనవలెను.

ఉత్తర వృషనుతప్పినా, రాజు పాడితప్పినా, చెదపుట్టగునకు రెక్కలువచ్చినా కష్టము.



చికిత్స

ఆరంభములో గోరువెచ్చని నీటితో ఎనిమా చేయవలెను. మనిషివలె పశువులకు మూత్రకోశములో కిడ్నీలుండి తీయుటకు వీలులేదు. పైపటనులో పశువు మూత్ర కోశము ఏరీతిగా వంకరగానున్నదో చూడుడి. రైతులు ఆతురతపడుచుందురు. మూత్ర కోశములో నునుపువంటి చక్కని రాళ్ళుపట్టును. ఇవే ఆడ్డుపడి పశువును బాధించును. శస్త్ర చికిత్సచేసి నప్పటికి చాలా పశువులు చనిపోవును.

ఆరంభములోనే మూత్రమును జారిచేయు మందులేకాలము, లేవల్చిన్ని, కొబ్బరి నీరు మున్నగునవి అనుభవముగల వాడవలెను.

అతిమూత్రము

పశువును ఎక్కువగా పనిచేయించుట వలనను, న్యూమోనియా వ్యాధి సంభవించుటవలనను, కారిజము సరిగా పనిచేయకపోవుటవలనను, విషపదార్థముల తినుట వలనను, నీటితుంగ మొదలగు గడ్డి దినుసులు తినుటవలనను ఈ వ్యాధి కలుగుచున్నది. ఇది తరచుగా సంభవించెడి వ్యాధికాదు. ఇంకను పశువు శరీరములో నుండు చక్కెర పదార్థము లెక్కువగా కలియుటవలనకూడ ఈ వ్యాధి కలుగును. అందుచే దేహములోని జలభాగము అన్నియు పొంగి ప్రవహించును.

లక్షణములు

మూత్రము ఎక్కువగా వచ్చుచుండును. మూత్రము పోయ్చగానగును వ్యాధి మూదిరినకొలది దినమునకు 250 మొదలు 400 ఔన్సుల వరకుకూడ నగును. పశువు తుష్కించును. ఈ మూత్రముపై ఈగలు విశేషముగా మూగుచుండును. ఈ మూత్రము

ఉత్తరచూడి ఎత్తరగంప, నిశాఖమాని విడువకొంప.

పడిన భాగము ఎండిపోయి పిమ్మట తెల్లగా నుండును. ఈ తెలుపురంగునుబట్టియే ఈ రోగనిదానమును గ్రహించవలెను. మేత సరిగా మేయదు. పశువుకొర్రు వాచును. కండ్లు పాలు గ్రమ్మును. ఈ వేడి సమానముగా నుండును. వర్షము తగియున్నపుడు, మబ్బుగా నుండునపుడు, నీరు డెక్కవగా పోయును. కొంత వేడిగానుండదు. ఈవ్యాధిగల పాడిపశువులు సరిగా ఎదకావు.

చికిత్స

పచ్చి వెల్లులిపాయలు - ఆర్ధసేరు నవటాపు, కల్లుబెల్లము - ఆర్ధసేరునవటాపు కలిపి త్రొక్కి పెట్టవలెను. ఇట్లు వారము దినములు పెట్టవలెను.

లేక కలబందరసము 4 తు, ఆవుపాలు - ఆర్ధసేరు కలిపి ఆప్పుడప్పుడు పెట్టవలెను.

లేక పటికపొడి - అరతులము, వేడినీరు - ఆర్ధసేరు కలిపి త్రాగించవలెను.

లేక పచ్చిశంగేడు చిగుళ్లరసము 3 తు దినమున కొకసారి త్రాగించవలెను.

హెచ్చరిక

గోధుమపొట్టుగాని, కందిపొట్టుగాని, నువ్వులపొట్టుగాని, తెలికపిండిగాని, ఉలవగుగ్గిళ్ళుగాని, నువ్వులు బెల్లము కలిపి త్రొక్కిగాని పెట్టుచుండవలెను. ఈ వ్యాధిగల పశువునకు ఆప్పడప్పుడు విశ్రాంతి నిచ్చుచుండవలెను. పశువు ఎంత ఆహారము తినినను, ఎంతనీరు త్రాగినను తృప్తికాదు.

వీర్యనష్టము

ఆ॥ వె॥ మూత్రమందు వీర్యము పడుచునుండగ
బక్కచిక్కి పశువు బాధనొందు
వీర్య పటిమతగ్గి వీడక నుండును
కడుపునొప్పి మతియు కాంతితొలగు॥

ఈ వ్యాధి వాతమువలనగాని, మిగుల కొకవలనగాని, ఆజీర్తివలనగాని, మత్తు పదార్థములు పెట్టుటవలనగాని, మలబంధమువలన గాని, వేడిపదార్థములు పెట్టుటవలన గాని, ఆసనభాగములకు దెబ్బ తగులుట వలనగాని, గనేరియా వ్యాధివలనగాని రావచ్చును.

లక్షణములు

ఆరంభములో మూత్రము ధారాళముగా పోయుచు చివరకు సున్నపుతేటవంటి మూత్రమును విడుదును. ఈ వ్యాధి ముదిరినతొలది మలబద్ధక మేర్పడును. మూత్రము వెంట ఆప్పడప్పుడు వీర్యము పడుచుండును. మూత్రకోశము చెడిపోవును. మూత్రాంగ

పటుత్వము పోయి వీర్య మెక్కువగా పడుచుండును. అప్పుడప్పుడు వీర్యము దుక్కలు దుక్కలుగా గాని, మరపలు మరపలుగా గాని, పడుచుండును. ముల్లు గ్రుచ్చుకొని నట్లుగా మంటను గలిగి యుండును. సొమ్మసిల్లుచుండును. కడుపుకొప్పి యుండును. దుర్బలత్వ మెక్కువై పశువు నీరసించి చావుకు సిద్ధమగును.

చికిత్స

ఏకపిప్పాయలు ఆరపీసె, ఆవుపాలు సేరు, జిల్లేడుపువ్వులు 6రువెళ్ళు, వెల్లుల్లి రెండు ఆరతులను కలిపి ఉడకబెట్టి వెలగకాయంత ముద్దచేసి రెండు పూటల రెండు ముద్దలు పెట్టవలెను.

లేక జాజికాయ 4 తు, జాపత్రి 3 తు, లవంగాలు 4 తు, పోకచెక్కలు 2 తు కలిపి పొడిచేసి తేనెతో పరుచేసి తగ్గువరకు ప్రతిపూట తినిపించవలెను.

లేక ఆరటిపండు సగమునుక్కలో నిలువుపుచ్చేసి తో రంధ్రముజేసి దానినిండ మజ్జిపాలు పోసి ఒకగంటసేపుంచి పశువునోటిలో వేయవలెను.

లేక మామిడిపిందెల చూర్ణము 2తు, కేడిపిరు అర్ధసేరు కలిపి త్రాగించవలెను.

పథ్యము

ఈవ్యాధిగల పశువుతో పని చేయించరాదు. విశేషనములకు అప్పుడప్పుడు మందిర్చుచుండవలెను. అజీర్తి యున్నచో తగినచికిత్స చేయవలెను. సరియైనవేళకు ఆహారము పెట్టవలెను.

నీరుచురుకు

ఆ॥ వె॥ మూత్రకోశమందు ముడికండ నుండంగ
ఉచ్చబుడ్డ వాచియుండు మిగుల
పొట్ట బిగియబట్టి మూత్రము రాకుండు
పండ్లు కొరుకుచుండు బాధతోను॥

ఆ॥ వె॥ వెన్నుక్రిందనుండు వేగంబె నొప్పియు
మూత్రమును విడువగ ముక్కుచుండు
యెండదెబ్బ మిగుల నేర్పడుచుండగ
నీరుచురుకనంగ నెగడుచుండు॥

అన్న కొర్తులు మరియుఎంతే హాస్త్ర మల్పత మరియును.

పశువుయొక్క ఉచ్చబుడ్డ వాచుటచేతను, దానిలో రాయి ఉండుటచేతగాని, చిరకపులు కరుచుటచేతగాని చలిగాలికి లోనగుటచేతగాని, మిగుల వేడిచేయుట చేతగాని, మూత్రము పోయుటియుండ బండికట్టి సవారిచేయించుట చేతగాని, ఆలసటను కలుగుచేయు వ్యాధులు కలుగుట చేతగాని, మూత్రకోశము మ్రుచుకొనుట చేతగాని, ఆజీర్తిచేతగాని, మితము తప్పి పనిచేయించుట చేతగాని, ఈ వ్యాధి కలుగును.

లక్షణములు

ఈ వ్యాధికికూడ కడుపునొప్పివ్యాధిలక్షణము లుండును. మూత్రము గొట్లు గొట్లుగా పడును. మూత్రము పోయునపుడు చురుకుగా నుండును. కడుపు బిగబట్టును. పశువు వెన్నుయొక్క క్రిందిభాగమునం దొకవిధమైన నొప్పియుండును. పీరుడు వెంట వెంటనే విడువవలెనని కోరికయుండునుగాని విడుచునపుడు బాధపడుచుండును. పండ్లు కొరుకుచుండును. వ్యాధి అభివృద్ధి నొందిన కొలది పశువు పాలిపోవును. రాత్రులయం దెక్కువగా మూత్రము విడువవలెనని యిచ్చయుండును. ఆజీర్తి కలుగవచ్చును తూపిరి వీల్చునపుడు ఆయాస మెక్కువగా నుండును. క్రమేణ పశువు క్షీణించి చనిపోవును.

చికిత్స

నూరేకారము 2 తు, వేడినీరు - ఆర్ధసేరు కలిపి త్రాగించవలెను.

లేక దూసరాకు 2 పిడికిళ్ళు, తాటిబెల్లము - ఆర్ధసేరునవటూపు, ముంచిబెల్లము - ఆర్ధపేరునవటూపు కలిపి ముద్దలుచేసి పెట్టవలెను.

లేక శేల్చిన్నిరసము - గిద్దెడు, మజ్జిగ - ఆర్ధసేరు కలిపి త్రాగించవలెను.

పీరుల్లిపాయలరసము - పావుసేరు త్రాగించవలెను.

హెచ్చరిక

పశువులకు చలిగాలి తగులనీయరాదు. నూకలజావ పెట్టవలెను. ఈ వ్యాధి విషయమై ఆరంభములోనే తగు చికిత్సచేసిన యెడల నెక్కువదించును. పశువు మూత్రకోశ ములో వ్రేలుపెట్టి చూడవలెను. రాయి యున్నయెడల తీసివేయవలెను.

విషతంత్రము

పదిఎనిమిదవ భాగము

వి ష్ణో త్ప త్తి

పాలసముద్రమున దేవదానవులు మధించుసమయమున అమృతము బుట్టుటకు ముందుగా తీక్ష్ణతేజస్సు గలవానును, భయంకరాకృతి గలవానును, పసుపురంగు వెండ్రుకలు గలవాడును, నాలుగుకోరలు గలవాడును, అగ్నిసదృశమగు చూపులుగల వాడును నగు ఒక విషపురుషుడుద్భవించెను. చతుర్ముఖుడాతనిని బూజి హుంకార మొనరించెను. అప్పుడతనిచే భీకరాకారముపదలి పోన్ని స్థావరజంగమములందు తన స్వరూపమును ప్రవేశపెట్టినందున స్థావరజంగమవిషము లేర్పడెను. అందు స్థావరవిషము అమోఘమై జగత్తుయందు ప్రఖ్యాతిగాంచెను.

వి ష ల క్ష ణ ము

పశువు లోపలికి నుపయోగింపబడినపుడుగాని, లేక శరీరపు పై భాగమున రాచి నపుడుగాని ప్రాణముపోవునంటి ఆయాసమును కలిగించు వస్తువులెల్లను విషము లన బడును.

విషములయొక్క సామాన్యగుణములు

చమురులేని విషము:—ఇది వాతమును కలిగించును.

ఘాటుగల విషము:—ఇది రక్తమును ప్రకోపింపజేసి హృదయమును సరియైన స్థితిలోనుంచక సంధిబంధముల బిగువు తప్పించును.

స్వల్పాకారముగల విషము:—స్వల్పకాలములోనే ప్రవేశించి ఆకృతి వికృతము జేయును.

తక్షణమే ప్రవేశించువిషము:—ప్రవేశించిన వెంటనే జీవముతీయును.

దేహమంతటను వ్యాపించువిషము;—శరీరమంతయు త్వరలో వ్యాపించును.

వ్యాప్తిలేండు విషము:—ధాతువును నశింపజేయును.

బరువులేని విషము;—స్థానచలనము నొనర్చును.

భారములేని విషము:—చికిత్సాసాధ్యముగావించును.
జీర్ణముకాని విషము:—ఇది చేసి జీర్ణముకాకియును.
వేడిమిగల విషము:—నెంటనే వేడిని పెంపొందించును.

స్థావర విషము

ఆకులు, పత్రములు, పుష్పములు, పట్ట, పాలు, చేవ, బంక, ధాతువులు, దుంపలు మనవాటియందు స్థావరవిషము లుండును.

తెల్లగన్నేరు, గురివింద, వాలుపుల్లగురగల అతిమధురము, క్రుంగ, విజయ, విద్యుచ్ఛిళి, గర్గర, సుగంధ యీ చెట్లచేవ విషమును గలిగియుండును.

విషపత్రి, అంబ, పిండాకము, కరంభము మహాకరంభము, లేతబొన్న ఈచెట్ల ఆకులు విషములు గలిగియుండును.

పుష్పద్వతి, వేణుక, కరంభము, మహాకరంభము, కర్కోటకము, నేపాళకము, ఖద్యోతకము, చర్మారి, ఇభగంధ, గర్భఘాతి, నందనము, సారపాకము ఈ చెట్ల ఫలము లలో విషముండును.

పేత్రము, కాదంబము, పల్లీజము, కరంభము, మహాకరంభము, ఈ చెటపుష్పము లలో విషముండును.

ఆగ్రపాచకము, కర్తీయకము, పైశేయకము, క్రుంగచెట్టు, కరంభము, నంద నము, వరాటకము అను చెట్లబొక్కెబెరడు, చేవ, బంకయను వాంలో విషముండును.

పుష్పదంతి, పెసుదు, జాలక్షీరియను చెట్ల పాలయందు విషముండును.

శంఖపాషాణము, శారికములందు విషముండును.

కాలకూటము, వత్సనాభము, సర్పపము, కర్మకము, వైరాటము, మూలకము, కృష్ణగీవిషము, మూలకము, కర్కటము, హాలాహలము, ప్రపుండరీకము, పాలకము, మహావిషము—ఈదుంపలు విషమును గలిగియుండును.

పై విషములు చేయు వికారములు

చెట్లచేర్ల విషములు తినిన పశువులు పెలికలు తిరిగి చొంగపడుచుండును. మంద మతిగా నుండును.

చెట్లఆకుల విషములు తినినవి నోట చేదుగనుండి తిక్కపుట్టును. బుస యెక్కువగును, చొంగపడును.

చెట్ల ఫలము లుతినినవి మేతతగ్గించి మందమతిగా నుండును. మలమును బంధించును.

హస్తఆదివారము చిస్తిమోము గొల్లబోయలారా కొనుకోరదాన్ని కొలుమ్మీయుండండి

చెట్ల పుష్పములు తినినవి కడుపుబ్బును. మందమతిగా నుండును.

చెట్ల బెరడు బంక, చేవ తినినవి నోటివెంట నురుగు, దుర్వాసన యుండును.

చెట్లపాల విషములు తగిలిన నోరు పొక్కును. పాయుదుండును. నాలుక పొక్కును.

ధాతు విషములు తగిలిన దవుడలు నొక్కి కొనిపోవును. నోరుపొక్కును. బాధగా నుండును.

దుంపల విషములు చాల ప్రమాదములు. ఆరంభములోగాని కొంతకాలమునకు గాని బాధ కలిగించును.

శత్రువులుచేయు విషప్రయోగములు

తటాకములలో సరస్సులలో విషముకలిపిన జలమెట్లుండును ?

విషముకలిపిన నీరు జిగటలుసాగును. ఘాటైనవాసన కలిగియుండును. నురుగు చారలు కలిగియుండును. ఈలక్షణము లుండుటవలన జలచరములు చనిపోవును. పక్షులు మదమును బొందినవై నీటియొడ్డున సంచరించుచుండును. ఈ నీటియందు స్నానముచేసిన మనుష్యులు పశువులు మందమతి జ్వరము, శీఘ్రతాపము, వాపులు మొదలగు లక్షణములుండును.

స్థలములందు విషములు ప్రయోగించిన నెట్లుండును.

భూమిగాని, కూర్చుండుటకు తగురాతి కట్టడముగాని, నీటి కేవుగాని, విషముచే దూషింపబడినపుడు వానిని ముట్టు కొనిన ఆవులు, గుఱ్ఱములు, ఎద్దులు, ఏనుగులు, లొట్టి పిట్టలు గాడిదలు, మనుజులు గూడా చాల బాధనొందుచుండును. వీరి శరీరము దేహభాగములందు విషముతో పదార్థములు తగులునో యా భాగముల వాపు జనించును. మంటగా నుండును. ఆచ్చటగల వెండ్రుకలు ఊడిపోవును.

ఆహారపదార్థములు

గడ్డి ఆహారపదార్థములు విషముచే చెరుపబడించో దానిని సేవించు జంతువులకు అంగశైథిల్యము, మూర్ఛ, వాంతులు కలుగును. మలము పలుచగ నగును. చనిపోవును.

పొగ, గాలి

పొగ, గాలి విషయుతములైనచో పక్షులు శ్రమనొందినవై భూమియందు పడును. దగ్గు, పీనస, శిరోబాధకలుగును. భయంకరమైన నేత్రవ్యాధులు కలుగును.

ఆహారములలో విషముకలుపుట

ఆహారమునందు విషమున్న దానిని భక్షించిన తీ లు, కొపలు మున్నగునవి వెంటనే మడియును. దానిని అగ్నియందువైచిన చిటచిట శబ్దములెగయును. కొమలి కడతమునందలి రంగువంటి రంగుగల పొగ లెగయును. ఈపొగను భరించుట చాల కష్టము. మంటలు కలిసియుండక విడివిడిగ నుండును. ఈ యగ్నినుండి వెలువడు గంధము పొగ చాలనేపటి వరకుండును.

విషముగలిగిన ఆహారమునుండి వెడలు ఆవిరితగులుటచే హృదయముశంకు బాధ కలుగును. కన్నులుతిరుగును. కొళ్ళిపు అంటిన మంటలుపుట్టును.

ప్రమాదముచేగాని, యజ్ఞానముచేగాని విషాహారమునుసేవించిన వాలుక బండి చాయను. రుచిని గ్రహించుశక్తి నశించును. మందుదున్నట్లుగ నుండును.

విషము జీర్ణమైనపుడును అతిసారము, మంటలు, కడుపులోగడబిడ, శరీరకాంతి తగ్గుట గలుగును. పాకాయి, కిల్లు మున్నగు ద్రవపదార్థములయందు విషమును కలిపిన యెడల గీతలు నురుగులు బుడగలు గలుగుచుండును.

దానాదినునులు, వచ్చిగడ్డిగాతులలో విషమును గలిపిన చిటచిటలాడుచు రుచి నశించును. దుర్గంధము కలిగియుండును. పచ్చికాయలపై విషముతగిలిన వెంటనే పండును పండిన వానికి తగిలిన వెంటనే క్రుళ్ళిపోవును.

దంతమూలయందు విషమున్నయెడల మొనలు విరిగిపోవును. వాలుక పండ్లు చిగుర్లు వాచును. పుప్పులపై విషము తగిలి వానినువాసన తగ్గును. రంగుమారును. వాడిపోవును. వానిని వాసనజూచిన శిరోబాధ గలిగి నేత్రములందు నీరు కారును.

అంజనమునందు విషమున్నచో కన్నీటియందు జిగురు గలుగు. అంధత్వము గలుగును.

పట్టెళ్ళియందు, గంటలయందు, గొలుసులయందు విషము కలిపిన నవి మామూలుగ ప్రకాశింపవు. ధరించిన వాయా శరీరభాగముల హింసించును. ఒడలు మండును. పుండగును.

విషవంతములగు ఆకులు తినునపుడు కలుగు ప్రమాదములు.

మేత దొరకని కాలములందు పశువులు పొదలమీదనుండు విషవంతములగు ఆకులు తినుటవలనను, విషపు పుట్టలు పట్టియుండెకు చొప్ప, రెల్లు మొదలగు గడ్డి దినుసులు తినుటవలనను ఆకస్మికముగా మేతలో ఉబ్బెత్తాపులు, జిల్లేడాపులు, పాగాపు లేతబోన్న మొదలగు విషవస్తువులు తినుటవలనను, పశువుల కపాయములు తటస్థించు చున్నవి.

హస్తకౌశ్తలో వానపస్తే అడగకనే గొల్లుకట్టు.

విషవస్తువులు ఆకులలోను, తవుడులోను కలిపిపెట్టుట.

ఇంకను పశువులకు మాలమాదిగెలు దుర్బుద్ధిచేతనో, తోళ్లగారలో విషముపెట్టి చంపుదురు. చచ్చిన పశువులను గ్రామమాదిగలకిచ్చు వాచారమునబట్టి తోళ్ళు గిరాకీగానుండు కాలములందు గ్రామమాదిగెలు పశువులకు విషములు పెట్టి చంపుదురు.

విషవస్తువులు తెచ్చి పిండితోగాని, తవుడుతోగాని పిసికి ముద్దచేసి ఆరటియాకులోగాని యితర ఆకులలోగాని మడచి పెట్టుదురు. లేదా పశువులమందర పడవైతుక. అంతట పశువు తినును.

గడ్డిజాతులలో కలిపి పెట్టుట

కొన్ని సమయములందు పశువులుతిను గడ్డిలో కలుపుదురు. కొందరు పశువులు మేయు బీడుభూములలో పాషాణపాడి జల్లుదురు.

గాయములు, ఆసనములలో పెట్టుట

మరికొందరు చర్మమును చీల్చి ఆ గాయమునందు విషమును పూయుదురు. లేదా ఆసనమునందుగాని, యోనియందుగాని విషపదార్థ మెక్కించుదురు.

మశూచిపడిన తలను క్రుళ్లించుట

మశూచిపడి చనిపోయిన పశువుయొక్క తలను భూమిలో పాతిపెట్టి అది క్రుళ్ళిన తరువాత దానిలో ఒక యింజెక్షన్ నూదిని దించి క్రుళ్ళునీరు నూదికి పట్టించిన తరువాత ఆనూదితో ఇతర జంతువులను కొంచెము రక్తము కారునట్లు చేయుదురు. వెంటనే ఆవిష మెక్కి పశువు చనిపోవును.

జిల్లేడుపాలను క్రేగులలోనికి ఎక్కించుట

జిల్లేడుపాలను ఒక చిప్పలోనికి నొడిచి మూరెడు పాడుగును ఒక అంగళ్ళము వెడల్పును గల కర్రపుల్ల కొనకు, అగుడ్డను చుట్టి మూత్రము విడుచు క్రేగులలోనికి గ్రుచ్చి లోపల ఆగుడ్డనుంచి పుల్లను నెమ్మదిగా బయటపు లాగుదురు. ఈముందు బహు వేడియగు వస్తుపగుటవలన వెంటనే క్రేగులు వాచి బాధపడి చచ్చిపోవును.

అంటువ్యాధుల మలము లుపయోగించుట

పెద్దరోగము, దొమ్మ మొదలగు వ్యాధులు సంభవించిన పశువుల చేతను తీసి దాచియుంచెదరు. తోళ్ళు గిరాకీగా నుండునపుడు మాత్రము ఆచేడ పచ్చిగమాద జల్లుదురు. ఆపచ్చిక పశువులుతిని పలువిధసంకటముల పాలగుచున్నవి.

హస్తము ఆపంటు, చిత్తము చిరిపంటు.

గన్నేరుగింజల, చెక్కల నుపయోగించుట

కొందరు మూడిగవాండ్రు పచ్చగన్నేరుగింజలను చారుమునకు దండవలె గ్రుచ్చి పశువులముందర విసరుదురు. లేదా ఎండుగడ్డితో గన్నేరు చెక్కలిపి పెట్టెదరు.

గురుగింజలను పెట్టుట

మరికొందరు గురుగింజలను పాడిజేసి నీటిలోకలిపి ముద్దజేసి ఒక అంగుళము పాడవుగల కర్రచివర వాడిగా చెక్కి ఆముద్దను కర్రకు అంటించి జంతువు శరీరములోనికి బొనపుదురు. పాడి ఎచ్చట ప్రవేశించునో ఆభాగము విశేషముగా వాచి రెండు మూడు దినములలో పశువులు చనిపోవును.

విషము నోటిగుండ పెట్టినతరువాత కనబడు లక్షణములు

పశువునోటినుండి విషము లోనికిచ్చిన యెడల దంతములు, చిగుళ్లు, నోరు, నాలుక వీనికి బాధగలుగును. చొంగ యధికముగా కార్చును. వాంతిచేయుటకు ప్రయత్నించును. కడుపునొప్పి కలుగును. తరుచుగాలేచుచు పండుకొనుచుండును. కడుపుబ్బును. పిమ్మట దుర్గంధములతో కూడ విరేచనములగు చుండును ఆ విరేచనములలో రక్తముకూడ నుండవచ్చును.

ఆసనములో పెట్టినతరువాత కనబడు లక్షణములు

ఆసనములో పెట్టినయెడల ఆసనము ఎర్రబడి చాల బాధపడును. కడపటియవస్థలో ధైర్యముతో చూచుచు కంటిపాపలు పెద్దవై చాల ఆయాసముకలిగి పక్షవాతముచే నిలువక క్రిందబడి చనిపోవును.

చి కి త్స

10, 20 తోడిగుడ్లను ఒక సేరున్నర చిక్కని జావలోగాని, పాలలోగాని కలిపి 3, 4 గంటల కొకసారి త్రాగించవలెను. లేక వెలగబంకనీరుగాని, అన్నపుగిడిగంజిగాని త్రాగించవలెను. లేక పచ్చి ఆవిసెపూవె గాని, సున్నపుగిడిగాని, ఘాటుసారాయిగాని త్రాగించవలెను. లేక సారాయి 10 తు, సొంటి 2 తు, నల్లమిరియాలపొడి 1 తు, జావ ఆర్ధసేరు కలిపి త్రాగించవలెను.

ప థ్య ము

నీటిని యేమాత్రము త్రాగనీయరాదు. సీమఆవిసెగింజల జావగాని, బియ్యపుజావగాని, ఎక్కువగా త్రాగించవలెను. ఉడికెబెట్టిన తవుడు, చిట్టు పథ్యముగా పెట్టవలెను.

హస్తచిత్తపోలే ఆంధ్రశబ్దం వొక్కటేను.

ఉంగిడి

లేతజొన్న, లేత ఆముదపు ఆకులు తిను పశువులు సాధారణముగా విషమెక్కి చచ్చుట మనకందరకు తెలియును. ఒక పొలములోని లేతజొన్నను మేసిన పశువులు విషమెక్కినవాఁగా మరియొక పొలములో నట్టిస్థితి లేతజొన్నను మేసిన పశువులు ఆరోగ్యవంతములై యుండుటనుగూడ మన మెరుగుదుము. 1903వ సంవత్సరములో క్వీన్స్‌లాండు దేశమునందు లేత జొన్నను మేయుటవలన అనేక పశువులు మరణించెను. అందువలన ఆవిద్వేషకాసులు శోధనలను చెక్కఁటిని జేసి వాని పర్యవసానమును మనకు తెలిపిరి. సారవంతములైన భూములలో పెరిగిన జొన్నలయందు భూరివిషమైన ప్రుస్సిక్ ఆసిడ్ (Prussic Acid) మున్నగు పదార్థములుండును. భూమియందలి సారము తగ్గినకొలది అందుండు జొన్నలో విషము లంతగానుండవు. కొబట్టి నిస్సారములగు పొలములయందలి లేతజొన్నను పశువులకు మేపినప్పుడు నష్టము కలుగకపోవును. భూమిలోని సారము పోవుచ్చకొలది ఆ చలి లేతజొన్నను మేసిన పశువులకు విషచిహ్నము లెక్కువగా కానపచ్చుట యీ దేశమువారి శోధనవలన గానవచ్చినది. నైట్రోజను విస్తారముగాల భూములలో మాత్రమే యిట్టివిషము లేతజొన్న యందు కొనబడును. ఇందుకొరకై బ్రెన్నిక్ (Brennic) అనుకొర ఒక పొలములోని కొంతభాగములో ఎరువును చేసి మిగిలిన జొన్నలను జల్లి మరికొంత భాగమునకు నైట్రోజను ఎరువు విస్తారముగా వేసి జొన్నలను విత్తెను. నైట్రోజను చేయబడిన భాగమందలి లేతజొన్నలో విషములు విస్తారముగా గానవచ్చెను. నైట్రోజను ఎంతఎక్కువగా చేయబడినదో అంత మరికే సరిగా సందలి లేతజొన్నలో యీ విషములు హెచ్చెను. ఎన్ని పర్యాయములు యిట్లు శోధించిచూచినను ఈరీతిగనే ఫలితము తేలెను. కొబట్టి భూమిలోని నైట్రోజను ననుసరించి లేతజొన్నయందు విషముండునని నిర్ధారణ యగుచున్నది.

ఏప్రగా నెరుగు మొక్కలలో వీనిషము తక్కువగా నుండును. ఎండాకాలపు మొక్కలలోను, వీలగా నెరుగు మొక్కలలోను ఈ విషము విస్తారముగా నుండును. విస్తారము నైట్రోజనుగల భూములలో పెరుగు మొక్కలు ఒక వీసెడెత్తు పెరుగనేనిట్టి పసరమైనను చనిపోవును. కొబట్టి లేత మొక్కలును, వీలమొక్కలును అంతగా వాడుకకు క్షేమకరములైనవికావు. లేతగా కోసినను ఎండుచొప్పయగునెడ దీనియందీ విషముండదు. నైట్రోజను విస్తారముగాగల భూములలోని జొన్నను కంకిపోయినపిమ్మట పశువులకు మేపరాదు. మొక్క మొలచిన మూడువారములు మొదలుకొని ఏడువారములవరకు అందు విశేషముగా విషముండును. ఆటుపిమ్మట ఆ విషమందలి నైట్రోజను విరిగిపోయి హానిచేయని యితర పదార్థముల క్రిందకు మారిపోవును. మొక్క పూతబట్టిన తరువాత అందలి విషము సామాన్యావస్థకైవచ్చును. కొందరు చోట్ల రెండుకాలములవరకు పూతవచ్చు మొక్క మరికొన్నిచోట్ల నేలుగా పెరిగి చాలకాలమువరకుగాని పూతకు

చిత్తస్థాతుమ మరుమంటే చిత్తమూడా నాంబ్రుం.

కాతండుటచే సైనచెప్పిన మూడు, ఏడువారములు నను గడువు సర్వత్రసమముగా వర్తిం చుచుండును. కాబట్టి యేది ఎట్లున్నను పూతిపూయుక ముందు పచ్చిబొన్నను పశువులకు మేతగా పెట్టరాదు. మాక్స్‌వెల్ (Maksevel) అను ఒక దొరగారు లేతబొన్నను ఎండుగడ్డి కలిపి పశువులకు మేతగా వేయువచ్చునని యు, అందు ఎండుగడ్డి పాలుపొచ్చుగా నున్న యెడల లోపలికిపోవు లేత బొన్నయందలి విషము చాలవఱ్ఱుపగుటచేత అంతగా హాని కలిగించదనియు తెలియజేసెను. ఏది యెట్లున్నను పూతిపూయని పచ్చిబొన్నను పశువులకు వేయకుండుటయే మంచిది. పెరుగుచున్న బొన్న మొదలను పైరులను పశువులు చొరబడి మేయకుండ కాపుదలచేసికొనవలెను. తోసినవెంటనే పచ్చిబొన్న మొక్కబొన్న వీనిని పశువులకు వేయరాదు. రెండు మూడు దినములు వీనిని ఎండబెట్టి తరువాతనే పశువులకు వేయువలెను. పూతిపూయక ముందు పచ్చి చొప్పను పశువులకు వేయుట యేకష్టము. లేమనేలను ఏపుగా పెరిగిన దానిని వేయవచ్చును. విశేషముగా ఈ మేతను ఇతర ఆహారములతో యిచ్చుట మంచిది.

లేతబొన్న తిన్న పశువు లక్షణములు

పశువు ఆడుగుపేయలేదు. తడబడుచుండును. స్పృహ తప్పును. నాలుక జార విడచును. నోటివెంట చొంగపడుచుండును. నాలుక విరగలాగుచుండును. వ్యాధి ముదిరినకొలంది పొట్ట భేరీవలె పొంగును. గురకపుట్టును. దవుడలు బిగిసికొనిపోవును. తూపిరియాడక వెంటనే మృతికొందును.

చికిత్స

ఆరంభములోనే చికిత్స చేయువలయుచుగాని తరువాత నేమియు లాభములేదు.

1. పులుకలిలో ఉప్పు చేరెడు, నల్లేరుముద్ద చిన్న నారింజకాయంత కలిపి పెట్టవలెను.

2. కొమ్ములకు నూనెవత్తులు చుట్టి కాల్చి జాముపరకు యుంచిన తగ్గును.

3. తుంపదుకాయల గంధము కంటిలో కలికెము వేయుము.

4. నిమ్మపండ్ల రసము, నల్లేరురసము కలిసి మూడు గొట్టములు పెట్టిన తగ్గును.

5. చిర్రిచెట్టు దంచి రసముతీసి పులికలితో మూడు గొట్టములు పెట్టవలెను.

6. దోసకాయలు పది పెట్టుము.

7. దీపపుకుడిచే జిల్లేడుఆకులు పొట్లములుగా కట్టి చనుయను కాచి మూడున పెట్టవలెను.

8. పులికలిలో దుమ్ములపేరుకూరి సారముతీసి ముక్కురంధ్రములలో పోసి కన్ను లకు ఇంగువ కలికెము వేయవలెను.

చిత్త చిత్తమువచ్చిన చోటపడును.

9. చింతపండు పులుసు మూడు గొట్టములు పెట్టవలెను.

10. నల్లేరుకొశలు దవ్వడంతపెట్టి కొరికించిన తిక్క పోవును.

11. అమ్మోనియం క్లోరైడ్ అను మందు 2½ తులములు తెచ్చికొని చన్నీటిలో కలిపి త్రాగించవలెను.

12. గోమువరుగు పెట్టుము. అప్పుడప్పుడు స్పెల్లింగుసాల్టు ముక్కలను చూపించుము.

పశువుల కుపయోగించు పనిముట్లు

పలుపులు, తిరుపెట్టు తొట్లెలు, మంగుళనిర్చు గొట్టములు, పాత్రలు ఎప్పటి కప్పుడే పరిశుభ్రము చేయవలెను. శత్రుత్వమెవరైన యున్నపుడు విషమందులు కలుపుట లేమో తనిఖీ చేయుచుండవలెను.

పశువులశాలలు, పాకలుగూడ పరిశుభ్రముగానుండవలెను. చెత్త వగైరాలున్నచో విషపుగుణములు చేరును. క్రిమికీటాణువులు జనించి బలువిధ రోగములు కలిగించును. గడ్డి వాములు, పుట్టలు, విషముగల తీగెలు, లేక జొన్న వగైరా లుండుచోట్ల పశువులను కట్టరాదు.

మంచి పశువులను ఓర్వలేనివారు కోటిలో దబ్బనము, ఇనుపమేకులు మున్నగు వని చేయుదురు. ఇట్లు చేయుటవలన పశువు ప్రేగులలోగాని, తదితర అవయవములలోగాని నిలువయుండి పశువును బాధించుచు కొన్నాళ్ళకు ఆ వస్తువు త్రుప్పుపట్టి శరీరభాగములను చెరచును. ఆకలి తగ్గును. మందముగా నుండును. ప్రేగులలో చిక్కుకొనియున్న యెడల తూట్లుపడును. కడుపునొప్పి, నోటివెంట చొంగ, ముక్కులవెంట చీమిడి మున్నగువి పశువు క్రమేపి పశువు మరణించును. కండరములలో చిక్కుకొనియున్నయెడల ఆ భాగమంతయు చెడి కణుతులు లేచును. ఆ కంతులు పక్వమునపు రాక శరీరమంతయు పుట్టి కొన్నాళ్ళకు ఆనిషమంతయు జీర్ణమై చనిపోవును.

చికిత్స

ఇటువంటి వస్తువులు మ్రింగిన పశువుల చరిత్ర తెలిసికొనుట చాల కష్టము. అనేకమంది పశువైద్యులను తీసికొనివచ్చి చూపించుదురు. ఆందఱిలో కొందరు పేగులలో చిక్కుకొనినట్లును కడుపునొప్పి యుండుట. ఇంక అనేకవిధములుగా రోగ నిర్ణయములు చేయుదురుగాని అసలు వ్యాధి కనుగొనరు. పశువు మరణించిన తరువాత మాదిగవాండ్రు కోయునప్పుడు ఆ వస్తువులు బయటపడును. ఈరీతిగా అనర్థమునుగూర్చి కొన్ని కేసులు ప్రత్యక్షముగా చూచితిమి.

ఇటువంటి ప్రమాదములు జరిగినపుడు వెంటనే మూడు నాలుగు సార్లు నీటితో ఎనిమా చేయువలెను, తరువాత వెన్నను తినిపించవలెను. కంతులు పుట్టినయెడల శస్త్రవైద్యములోనున్న ప్రకారము శస్త్రచికిత్సలు చేయువలెను.

జంగమ విషములు

పిచ్చిపుర్రలు మొదలగునవి చతుష్పాదజంతువులు, సర్పములు, వృశ్చికములు, శతపదాదులు, లూతలు, మూషికములు, మండూకములు అనునవి.

విషమాశ్రయించి యుండుస్థానములు

దృష్టి, నిట్టూర్పు, గోరలు, గోళ్ళు, పలము, మూత్రము, శుక్రధాతువు చొంగ, తోక, ఆదివర్తకము, ముఖముతో కరచుట, ఆపానవాతము, గుదముచరాగి మొలక, చేము, తోకయందలి మ్రుల్లు మృతకళేబరము అనువానియందు విషముండును.

దేవతాసర్పములకు దృష్టియందును, నిట్టూర్పునందును విషముండును. కేలనొద నుండు సర్పములకు గోరలయందు విషముండును.

పిల్లి, పుక్కి, కోతి, మొసలి, కప్ప, మత్స్యము, ఉడుము, నత్తపురుగులు, కీము రాయి, బల్లి మొదలగు చతుష్పాది జంతువులకు, పురుగులకు గోరలయందును, గోళ్ళయం దును విషముండును.

చిపిటము, పిచ్చిటము, కషాయవాసికము, సర్షపవాసికము, తోటకము, వత్సక కీటము, కాండిల్యక మను పురుగులకు మలమూత్రములందు విషముండును. ఎలుకలకు శుక్రమునందు విషముండును.

సాలెపురుగులకు, చొంగ, మూత్రము, రెట్ట, కాటు, గోళ్ళు, శుక్రము, ఆర్తవము-వీయందు విషముండును.

తేలు, విశ్వాధరము, రాజీవమను చేప, ఉచ్చిటింగము, సముద్రపు వృశ్చికము అనువానికి తోకయందుండును.

చిత్రశీర్షము, శరావకుక్షితము, శతదారుకము, అరిమేదకము, కారికోముఖినను కీటములకు కాటు, అపానవాతము, మూత్రము, రెట్ట యనువానియందు విషముండును.

తేళ్ళు కండిరీగలు జలగలు కాటునందు విషము కలిగియుండును.

విషముచే చచ్చినజంతుపులయొక్క ఎముకలు, పాము శరీరమునందలి శల్యములు, పరటి యనుచేపఎముక యనునవి అసివిషములు.

శతపది, ఎర్రచారలుగల చేప (రక్తరాజీవము) పరటియను చేపలకు చేదుకట్ట యందు విషముండును. సూక్ష్మశుండము, ఉచ్చిటిగము, వరటి, కాళ్ళజెల్లి (శతపది,

కూకవలభిక, కృంగి, భ్రమరము (తుమ్మెద) లవును తో కయందు, ములునందు విష ముండును.

చచ్చిన పురుగులు, పాములు శవవిషములని గ్రహించవలెను.

కీటకములు

పాములయొక్క శుక్లము మలము మూత్రము శవము కుళ్ళిపోయిన గ్రుడ్లు పెంద లగువానియందు వాత పిత్తశ్లేష్మ ప్రకృతులుగల వివిధములగు కీటకములు జనింతును.

కందిరీగలు

నాలుగుజాతులు గలవు. ఇవన్నియు తీవ్రముగా బాధను గలిగించును. ఇవి కరచి నచో వాపులు పుట్టును. కొంత నల్లబడును. నొప్పులు మంటలు కలుగును.

ఉడుములు

ఇవి ఆయిదురకములు, ఇవి కరచినపుడు భయంకరమైన కంతును పుట్టును. ఉడు ములనందు కృష్ణసర్పమువలన కలిగినట్టి నాలుగు కాళ్లు గలిగినట్టి జంతువులను గాధేరక మని పేరు. ఈజాతిజంతువు కరచిన పశువు బ్రతుకదు.

కాళ్లజెర్రులు

ఎనిమిదిజాతులు గలవు. ఇవి కరచిన వాపు మంటలు కలుగును. కొన్ని కరచిన గడ్డలు లేచును.

కప్పలు

ఎనిమిదిజాతులు గలవు. వీటిలో కొన్ని కరచినచోట దురదకలుగును. నోటివెంట నురుగువచ్చును. ఇంక కొన్ని రకములు కరచిన మంటలు గలుగును. మూర్ఛవచ్చును.

శూకవృంతాదులు

కరచిన దురద, దద్దురులు పుట్టును. కొంతసేపు తోకములు కనబడును.

కంఘామకములు

కరచిన శరీరంగు మారును. జ్వరము వాపుడు కలుగును.

చీమలు

ఆసు జాతులు, చలిచీమలు కరచిన కొంతసేపు తీపి, అగ్ని తగిలినట్లు మంట, వాపు కలుగును.

చిత్తిస్వాతి సందుచినుములు చాలా వర్షం తెచ్చును.

తేనెటీగలు

ఆరుజాతులు. ఇవి కరచిన మంటలు వాపులు కలుగును.

దోమలు

అనేకవిధములు:—ఇవి కరచిన ఎక్కువ గురద కలుగును. కొన్ని కరచిన ఆస్థలమందు గోకినయెడల పుండ్లు పడును. మంటగా నుండును.

వృశ్చికములు

మూడువిధములు: ఆవుపేడ ప్రభృతులవలన బుట్టునవి మందవిషములు; కర్రలు ఇటుకలు మున్నగువాని యందుండునవి మధ్యమవిషములు. తుళ్ళిపోయిన పాములనుండి పుట్టినవి, ఇంక ఇతర విషములనుండి పుట్టినవి తీక్ష్ణవిషములు.

మందములగు వృశ్చికములు 12, మధ్యమవిషములగువి 3. ఉత్తమవిషములగువి 15. మొత్తము 30 జాతులు.

అల్పవిషములు గలవి

కలువుగను, ఎరుపుగను. చిత్రవర్ణముగను, పచ్చగను, ఆవుపంచితము రంగుగను, పరుషముగను, నెమిలిపురి రంగుగను, తెలుపుగను, ఎఱుపుగను, రోమములు గలిగియు కర్కశరంగుగను, కొంచెము ఎరుపుగ నుండునవి అల్పవిషములు గలిగియుండును.

ఇవి కరచినచో మంటలు; చెమటలు కలుగులు.

మధ్యవీర్యముగల వృశ్చికములు

ఎరుపుగను, పచ్చగను, శరీరరంగు గలిగి యుదరమునందు కపిలరంగు గలిగినట్టియు, అంతట పొగచూరురంగు కలిగినట్టియు, మూడుగణుపులు కలిగినట్టియు వృశ్చికములు మధ్యవీర్యము గలవి. ఇవి వాత పిత్త శ్లేష్మ ప్రకృతులుగల పాములయొక్క మల మూత్రముల వల్లను ప్రభృతిపోయిన గుడ్లనుండియు పుట్టును. ఇవి యేజాతిపామునకు సంబంధించి పుట్టునో యా ప్రకృతిచేరి యా దోషమునే ప్రకోపింపజేయును. కాలుక కాటుట మ్రింగుడుబడకపోవ్రట భయంకరమగు మూర్ఛ కలుగును.

ప్రాణములను హరించునవి

తెలుపుగను, చిత్రవర్ణముగను, శ్యామలముగను ఎరుపుగను తెలుపు ఎరుపురంగు గను ఉదరమునందు ఎరుపు నీలము రంగులుగను నీలము తెలుపుగలసిన రంగు

చిత్తస్వాతులు వర్షించకపోతే చిగురుటాకులు మాడిపోవును.

గను ఎరుపు చిత్రవర్ణములు గలసిన రంగుగను నుండెడి వృశ్చికములును ఒంటిరంగు గలిగినట్టి వృశ్చికములును కణుపులే లేనట్టివి గనగు వృశ్చికములు ప్రాణములను తీయును.

ఇవి తీక్ష్ణమైన విషము గలిగియుండును. ఇవి కుళ్ళిన సర్పములనుండి పుట్టుగ విషముచే మరింతించినవానిశరీరము నుండియు పుట్టును. ఇవి కరచిన పాములవలన గలిగెడి విషవేగములు గలుగును. పాక్కులు బుట్టును. శరీరము త్రిప్పును. దేహమునందు మంటలు, జ్వరము, స్రోత్రస్సులనుండి నల్ల రక్తము కారును. కనుక నివి కరచినచో మనుజుడు చనిపోవును.

సాలెపురుగులనుతినుట

మనము మున యిండ్లయందును, రెల్లుగబ్బులందును, జనుపగడ్డి వాములందును సాలెపురుగులను లూతలను చూచుచున్నాము. వీటినిగురించియే ఇపివరకు చెప్పబడి యున్నది. సాలీడు శరీరమందు గ్రంధులనబడు సంచులుండును. కొన్ని ధూములలో కన్నములు చేసికొని వానిపై కప్పలను గాని ఎలుకలను గాని నమిచ్చును. లోపలిభాగమున పగలం తయు నుండి రాత్రులయం దాహారముకొరకై వెలుపలికి బయలుదేరును. మరికొన్ని చెట్లకొమ్మలపు ఛత్రమువంటి గూటిని నిర్మించి పిల్లలను రక్షించుకొనుచుండును. ఇంకకొన్ని నీటియుపరుగుచెయుండి యచ్చటనే గూండ్లుకట్టుకొని తమపిల్లలను పెంచుకొనుచుండును. పశువులు రెల్లుగబ్బులను తినునపుడుగాని, జనుపకట్టలు, బొన్న, వరిగడ్డి, చీటిమేత, తడితరదాణా గనులు, తినునపుడు వానితోపాటు ఈ సాలీళ్ళను వాటిగూళ్ళను తినిన యెడల ఒకవిధమైనవ్యాధి కలుగును. కొన్ని ప్రమాదము కలిగించును.

లక్షణములు

ఆరంభములో పశువు నల్లకప్పువేయును. కడుపుబ్బును. నోటినుండి చొంగపడుచుండును. మలబద్ధకముండును. వెన్ను విరుచుండును. ఈవ్యాధి సంవత్సరము లేక ఆరుమాసముల వరకుండును. కొన్ని వెంటనే చెత్తగును. కరచినచోట మంటలు పుట్టును. బుడగలుగా పారుచుండును. వెండ్రుకలు నిక్కబొడుచును.

చికిత్సలు

ముందు విరేచనములను మందీయవలెను.

తరువాత దిరిసెనాకు పసరు ఆర్ధసేరు పసుపు ½ తులం కలిపి త్రాగించవలెను.

లేక సొంటి 1 తు, పిప్పళ్లు 1 తు, మిరియాలు 1 తు, నుజ్జగ 1 సేర కలిపి త్రాగించవలెను.

యథాచిత్తా తథాస్వాతి.

ఎక్కువ తీవ్రలక్షణము లున్నచో

సాంటిగంధముగాని మిరియాల గంధముగాని కండ్లలో కలికము వేయువలెను. పశు పక్ష్యాదుల కపకారమొనరించు సర్పములు 80 అని తెలిసికొనవలెను. ఇవి అయిదు విధములుగా విభజించబడెను.

దర్వీకరములు — త్రాదుపాములు
మండలులు — పొడపాములు
రాజీవంతములు — కట్లపాములు
నిర్విషములు — విషములేనివి
వైకరంజములు — సంకరజాతులు.

విభజింపబడిన సర్పజాతులు

త్రాదుపాములు	—26	విషములేనివి	— 12
పొడపాములు	—22	సంకరజాతులు	— 3
కట్లపాములు	—10	సంకరజాతులవలన పుట్టినవి	7

ఈరీతిగా మొత్తముమీద 80 జాతిసర్పములు గలవని తెలిసికొనవలెను.

రంధ్రములలో దాగియుండునవి

ఈ పాములు భూభాగమునందుండు రంధ్రములలోగాని, తెదిరప్రాంతములందు గాని నివసించుచుండును. ఆప్పుడప్పుడు వానికి ఆవుసరము వచ్చినపుడుమాత్రము భూమిపై తిరుగుచుండును. వీటి శరీరము మిగుల దృఢముగాను వలయాకారము గాను ఉండును. తోక పొట్టిగానుండును. నోరు చిన్నదిగా నుండును. దంతములు కూడ మిగుల చిన్నవిగా నుండును. వాటికి చిన్నచిన్న పక్షులు పురుగులు మొదలగునవి ఆహారము.

భూమిమీద సంచరించునవి

ఇవి భూమిమీదనే సంచరించుచు ఆప్పుడప్పుడు గుబురు అతలలోనికి, ముండ్ల పొదలలోనికి, బోవుచుండును. నీటిలోనికిగూడ బోవుచుండును. శరీరము కొంచెము వంకరగా నుండును. ఆటునిటు వంగు శక్తి బాగుగా నుండును. వాటి యాహారము వెన్నెముకలుగల జంతువులు చాలా భాగపురకములు ఈజాతిలోనివే.

చెట్లమీద సంచరించునవి

ఇవి పొదలమీదను, చెట్లమీదను కాపురముండును. శరీరము సన్నముగాను నుండును. వీటిలో కొంతిగల రకము లనేకములు గలవు. ఆ రకము లలో ఆపచ్చనిది ముఖ్యమైనది. ఇందు కొన్ని మాత్రము గ్రుడ్లను తినును.

చిత్తిస్వాతులు బొడించిచిరిసినట్లు.

నీటిలో నివసించునవి

ఇవి మంచినీటిలో నివసించును. తోక కొనుగానుండును. చక్కగా ఈదగలవు. వీనిలో కొన్నిజాతులు సముద్రములలోనికి పోవును. ఇవి చేపలు, కప్పలు, పీతలు మున్నగువాటిని తినును. ఇవి విషవంతములైనవి కావు.

సముద్రములో నుండునవి

ఇవి సముద్రములో నివసించును. అప్పుడప్పుడు ఒడ్డునకు వచ్చుచుండును. చేపలను తినును. ఇవియును విషములు గలవియే. ఇవికూడ పిల్లలను పెట్టును.

కొండలమీద నుండునవి

కొన్ని పాములు కొండలమీదనుండును. ఇవి చాల పెద్దవిగా నుండును. వీటికి తగినంత విశ్రాంతి, ఆహారముండుటచేత చాల బలము గలిగియుండును. ఇవి నూరు సంవత్సరములవరకు బ్రతుకును.

అల్పవిషములు గల పాసర్పములు

రోగము కలిగినట్టియు, భయపడినట్టియు, సర్పములకు విషము స్వల్పముగ నుండును. ఆ విధముగనే వృద్ధాప్యము గలిగినట్టియు, చిన్నవియగు పాములకు గూడ స్వల్పవిషముండును. విషవాయువులను ఔషధములుకల ప్రదేశములయందు విషము బాగుగా వ్యాపింపజాలదు. జలములోను సంచరించు సర్పములకు, పుట్టలను విడుచు సర్పములకు, చిక్కిన సర్పములకు దప్పిగొన్న సర్పములకు విషము తక్కువగా నుండును.

అరిష్టము

ఏసర్పము కరిచినను కాళ్ళయందైనచో మొద్దమొదట గుడ్డపీలికలచేగాని, తోలు వారులచేగాని, చెట్టుపట్టలచేగాని మరి యేయితరమృదువైన వస్తువులచేగాని కరచిన చోటునకు పాలుగు అంగుళములపైన కట్టుకట్టవలెను. ఇట్లు కట్టుటచే విషము శరీరము నందు వ్యాపింపక నిలిచిపోవును. ఈ కట్టునకు అరిష్టమందురు. కట్టు కట్టుటకు వీలులేని స్థలములైనచో విషమును వెలుపలికి పీల్చుట, కరచినచోటు కోయుట, కాల్చుట యును ఇవి అన్ని విషములందును ముఖ్యములైనవి.

సర్పములవిషము

మనుజులకు శరీరమంతటను శుక్రము వ్యాపించియున్న రీతిగ సర్పములకు శరీర మునందంతటను విషము వ్యాపించియుండును. కోపము కలిగినప్పుడు విషము బయల్వెడలును. సర్పములయొక్క కోరలు చేపలను బట్టుగాలములవలె వంకరగా నుండును. విషము

ప్యాతిపరిస్తే భీతిపొందుదురు.

శరీరమునుండి బయలుదేరి వానియందు చిక్కుకొనును. కనుక సర్పములు కాటువేసిన తరువాత వెల్లికిలబడినచో (పడగవరత) విషమును వదలజాలవు. విషమంత్రము గూడ మిక్కిలి ఉష్ణముగ తీక్ష్ణముగనుండును.

మంత్రములు

సర్ప విషహారములగు మంత్రములను తెలిసినవాడు మంత్రముల జదువుచు క్రాడు మున్నగువానిచే కట్టుకట్టిన అవి ప్రభావములచే విషములను హరించును.

దేవతల చేతను, బ్రహ్మర్షుల చేతను చెప్పబడిన సత్యతపోమయములైన మంత్రములు వ్యర్థముగాక అతిభయంకరమైన విషములనుగూడ బోగొట్టును. తేజస్వితములై, సత్య తపోయుక్తములైన మంత్రరాజములచే విషము నివారింపబడు నట్లుగ ఔషధములచేత నివారింపబడదు.

విషమును పోగొట్టుటకు కలికము (ఆజశము) చూర్ణములు వీల్పించుట (నస్య కర్మ) చేయించవలెను. పూయుటకు వాడెడు పట్టు, గంధము మొదలగునవి చాల చల్లగనుండునవి వాడవలయును.

కాటులోని భేదములు

పాదములతో దన్నినచో, స్వభావదౌష్ట్యముచేగాని, ఆహారము కోరికాని, మహాక్రోధముగల యీ సర్పములు జీవుల గాయము చేసి. ఈ సర్పదంశము (పాము కాటు) వాలుగు విధములుగా విభజింపబడెను.

స్ఫరితము

కాటు ఒకటిగాని, వాలుగైనుగాని గలిగియుండి కోరలు దిగిన చుట్టు నుబ్బి చిమళ్ళ ఆకారమువలె పొట్టిగనుండి కొంచెము నొప్పుగల యుంకారములు బుట్టినచోట స్ఫరిత మందురు.

రదితము

కరచినచోట కొంచెము రక్తముగ వచ్చును. పసుపు తెలుపు నీలము ఎరుపురంగు గల గీతలు చర్మమునందు గలిగినది రదిత మనబడును.

నిర్విషము

మూడుకోరలు దిగి నొప్పులేకుండును. యిందు విషముండదు.

సర్వాంగాభిహతము

భయమొప్పుపగుటచే కరచినవానికి వాతము ప్రకోపించును.

స్ఫాతిమరిస్తే మూడు కాళ్లలు పురుషుడు.

మహాసర్పములు

ఇవి నేలమీద సంచరించుచుండును. సర్పముల కన్నిటికి ఇవి అధిపతులు. వీని యాకారము అగ్నివలె ప్రకాశించుచుండును. ఇవి ఎల్లపుడును విషమును వర్షింపుచు లోకములతపింప జేయుచుండును. అన్ని సముద్రములయందును పర్వతముల యందును కన్పట్టుచున్నవి. ఈ సర్పములు కోపగించిన ఈ ప్రపంచమును కేవలము దృష్టి, నిట్టూర్పు లతో దహింపగలిగి యుండును.

త్రాచుపాములు (దర్వీకరములు)

చక్రము, నాగలి, ఛత్రము, చౌకము, ఆదములముల చిహ్నములగలిగి పడగలతో నొప్పారుచు శీఘ్రముగు గమనము గలవాటిని త్రాదుపాములందురు.

గోధుమత్రాచు, నల్లత్రాచు, కందిపొడలత్రాచు; నాగజెర్రిత్రాచు, ఆరికవన్నె త్రాచు; మొగలిపూవుత్రాచు; తెల్లత్రాచు; కోడిత్రాచు: పిరుత్రాచు; సెనగపువ్వుత్రాచు; చింతపువ్వవన్నెత్రాచు; గిరినాగు మున్నగు రకములు గలవు.

వారములను బట్టి విషములుండును

గోధుమత్రాచునకు శనివారము నాడును; నల్లత్రాచునకు మంగళవారము నాడును; ఆరికవన్నెత్రాచునకు కందిపొడల త్రాచునకు బుధవారము నాడును; నాగజెర్రిత్రాచునకు సెనగపువ్వత్రాచునకు సోమవారము నాడును మొగలిపువ్వత్రాచునకు, తెల్లత్రాచునకు గురువారము నాడును; కోడిత్రాచునకు, పిరుత్రాచునకు, గిరినాగునకు శుక్రవారము నాడు; చింతపువ్వవన్నె త్రాచునకు భానువారము నాడును; విషోద్రేకముండునని తెలిపికొనవలెను.

పొడపాములు (మండలీసర్పములు)

ఆకేకరకములగు పొడలు – పెద్దశరీరము గలిగియుండును. నెమ్మదిగా తిరుగుచుండును. ఇవి సూర్యునివలె ప్రకాశించుచుండును.

కలంకారీపెంజర – ఇది మూడేడుపొడవుండును. కలంకారీరంగువంటి మచ్చలుండును. ఇది కరచిన శరీరమున మంటలుండును. దినములలో చనిపోవును.

పొట్లపెంజర:— దీనితల లోక సన్నముగానుండును. శరీరము లావుగానుండును. పొట్లకాయరంగుగలిగి పొట్లకాయవలె పొడవుగానుండును. గరక పుట్టును. శరీరము వాచును; నాలుగుదినములలో మరణించవచ్చును. తివాసిపొడపెంజర; పిచ్చుకపొడపెంజర; అగ్నిపొడ పెంజర; పొడపెంజర; సున్నపుపొడపెంజర; లేసిపొడపెంజర; ఉల్లిపొడపెంజర; పాదరీ పొడపెంజర, గవ్వపొడపెంజర; గరికపొడపెంజర; మొదుగ పొడపెంజర; పనుపుపొడపెంజర; దొండపండు పొడపెంజర; అనురకములు గలవు.

స్వాతిముత్తే బొన్నాలు చల్లపిఠాపురంలోకయినా పండిపు.

కట్లపాములు (రాజివంతములు)

ధగధగలాడుచు వివిధవర్ణములు కలిగి నిడుపుగ, అడ్డముగ వ్యాపించిన గీతలతో చిత్రింపబడినట్లు ప్రకాశించు వాటిని రాజివంతము లందురు.

వీటిలో నాలుగు తెగలు గలవు.

క్షుద్రజాతిసర్పములు

ఇవి తొమ్మిదిరకములు. ఇదకట్లపాము; నాగులకట్లపాము; నూనెకట్లపాము; అట్టెకట్లపాము; కట్లపాము; తాడిగిరి, చెక్లెగుపపాము; గొడ్డలిమొగపుపాము; గోడ పాకుడుపాము; అనురకములు.

మహాసర్పములు

కొండచిలువ; సముద్రపుపాము; దాసరిపాము.

నిర్విషసర్పములు

కొండచిలువ; క్షీరకము; తోయతీర్థము; పుష్పాహికము; వానపాము; పుష్పళక లము; అందాహి; పసిగిరిపాము, గలగోలి; నూకపత్రము; జాలకము; కలశిబలాహకము; గజభక్షము; ఆను నామములుగల పాములు విషరహితములై యుండును.

కుంభీనసర్పములు

త్రిశూలిసర్పము; కుంభీనసర్పము; రెక్కలపాము, లోహితాక్షసర్పము; తోణముఖి సర్పము; ఘంటాపుచ్ఛము; ఛత్రపతిసర్పము.

బ్రాహ్మణజాతిసర్పములు

ముత్తియములను వెండిని బోలిన తెలుపుకాంతి గలిగినట్టియు; ఎఱుపు పసుపు రంగు కలిగినట్టియు; బంగారువన్నె కలిగినట్టియు; సాంబ్రాణి దిరిసెన పద్మము మొద లగుపువ్వుల సువాసనగల సర్పములను బ్రాహ్మణజాతిసర్పము లందురు. ఇవి పర్వతజల ధారలదగ్గరను; తిటాకములదగ్గరను; నూతులదగ్గరను; మెట్లబావులదగ్గరను యుండును. పుష్పములను గాలిని భక్షించును.

క్షత్రియజాతిసర్పములు

ఇవి వజ్రములవలె నిగనిగ లాడుచుండును. వీనికి కోపము ఎక్కువగా నుండును. వీని శరీరమునందు సూర్యుడు చంద్రుడు గొడుగులను శంఖచక్రములరంగువలె జాజి సంపంగి పొన్న పుష్పముల వాసన గలిగియుండును. వేరేడు ఖర్జూరపుష్పముల రంగువలె

స్వాతిపుర్తై మోతిపండును.

నుండును. ఇవి పరిశుభ్రమైన స్థలములందును; మనుష్యులుండుస్థలములందును నివసించును మూషికములను తినును.

వైశ్యజాతిసర్పములు

ఇవి నలుపుగను: కెంపు గోమేధికకాంతి గలవిగను; పాపురపురంగుగను; గులాబి పుష్పవాసనగలిగియు నుండును. ఇవి కొటియుండును; బూషిదపప్పలందును; ఊకపప్పలందును; నదీతీరములందును; పశుశాలలందును నివసించును. ముండూకములను తినును.

శూద్రసర్పములు

ఇవి దున్నపోతు, పెద్దపులి యనువాని చర్మములను బోలిన వర్ణము పౌరుషము కలిగి చిత్రవర్ణములు కలిగియున్న సర్పములను శూద్రసర్పములందురు. ఇవి మనుష్య సంచారము లేక పాడుపడినస్థలములందును; నిర్జనస్థలములందును; కట్టెలగుట్టలయందును నుండును. ఇవి అన్నిటిని తినును.

ముంగిసలు

ఇవి సాధారణముగా పాములతో బోట్లాడవలచినప్పుడు ప్రథమమున తాము కక్కపాల చెట్లున్నచోటును చూచివచ్చి తదుపరి సర్పముపైకి కలహించుటకై పోయి సర్పమును తిన్నగా తా చెట్టుదగ్గరకు రానిచ్చి కలియబడి అవి కాటువేసినపుడెల్ల కక్కపాలాకు కొరికి నమిలి తినుచు విషము పోగొట్టుకొనుచు పామును చీల్చివేయును. ఇది మహాజాగ్రత్తగల జంతువు.

సర్పములకు ఆయువు

5 సంవత్సరములు, 20, 50, 55, 100, 500, 1000 సంవత్సరములు కాలపరిమితి యుండును.

కోరలు వచ్చుట

పాములకు సంవత్సరమున కొకసారి కోర లూడిపోయి మరల నూతనముగా వచ్చుచుండును.

గర్భిణీసర్పము

గర్భముతోనున్న సర్పము కరచిననెడల సర్పదష్టని నోటనుంచి రక్తము ప్రవహించును. సహించలేని మంటలు శరీరమంతటను గలుగును. ముఖము తెల్లబడును.

ఆడసర్పము

స్త్రీసర్పము కరచిన నొసలుబ్బును. క్రిందిమూర్ఛగలిగి యుండును. పాదములు భూమినిమిద నిలుపుట కష్టము.

స్వాతివానకు చిప్పాతక్రిందివెన్ను.

పురుషసర్పము

పురుషసర్పము కరచిన క్రిందచూడలేపండును. పడికాలు క్రిందబెట్టుట కష్టమై యుండును.

ప్రసవించిన పాము

ఇది కరచినయెడల లింగమునుండి రక్తము ప్రవహించును.

కాటు భేదములు

వెలికిల బడినచో మిక్కిలి బలముగా కరచినదనియు, ఒక్క కోరమాత్రమే దిగబడినయెడల ఆక్రోంతమై కరచినదనియు, ఒక్క కోరమాత్రమే కొంచెము దిగబడినయెడల భీతిల్లి కరచినదనియు, రెండు కోరలు లోతుగా దిగబడినయెడల తుచ్ఛాభ మిక్కుటముగా నుండి కరచినదనియు, మూడు కోరలుగ దిగబడినచో మహానాగము కాటువేసినదనియు, మిక్కిలి లోతుగా గాయము బడ్డనటుల గరచినయెడల ఇదివరకు పగబట్టి కరచినదనియు గ్రహించుము.

విషాది వివరణ పట్టిక

	విషగ్రంధిలో నుండు విషము	కరచినప్పుడు వెలువడు నది	మనుజుని, పశువును చంపుటకు వలయునది	మరణము తటస్థించు కాలము
త్రాచుపాము	5-15 గ్రైయిన్లు	6 గ్రైయిన్లు	1/12 గ్రైయిన్లు	10 ని॥ మొ॥ 30 గంటలు
కృష్ణసర్పము	2-6 గ్రైయిన్లు	4 గ్రైయిన్లు	1/12 గ్రైయిన్లు	10 ని॥ మొ॥ 24 గంటలు
వైపరులు	1-4 గ్రైయిన్లు	2 గ్రైయిన్లు	1/8 గ్రైయిన్లు	6 గం॥ మొ॥ 8 రోజులు
కట్లపాము	1/50-2 గ్రైయిన్లు	1 గ్రైయిన్లు	1/100 గ్రైయిన్లు	12 గం॥ మొ॥ 8 రోజులు

పొగాకుతోటలవైపునకు పాములురావు. గాన పొగాకును ఔషధముగా వాడుచుందురు. ఇదియును కొంతపని చేయును. శీతాకాలములో విషమెక్కువగా యుండును. చీకటిలో వెలుతురుకన్న విషమెక్కువగాయుండును. పాము చాల దూరము నుండి వచ్చి కరచినప్పుడుగాని, రెండు దవ్వడలు సరిగ కలువకపోయినగాని విషము చాల కొద్దిగా నెక్కును. మంచినీళ్ళలోనుండు పాములకు విషముండదు. సముద్రములో నుండు సర్పములలో కృష్ణసర్పముకన్న పదిరెట్లెక్కువ విషముండును. ఉష్ణప్రదేశము

స్వాతివానకు ముత్యపు చిప్పలు యెదురుచూచినట్లు.

లలో మొక్కవ విషముండును. సర్పముయొక్క వయస్సునుబట్టియూడ విషము మారును. సర్పము కోపముగానున్న విష మెక్కువగానుండును. ఆహారము తినక తరువాతను, కూసము విడిచిన తరువాతను విషముండదు. ఈ సర్పము లన్నియు చెట్లెక్కగలవు. కదుల దాటగలవు. త్రాచుపాములజాతి చాల జ్ఞాపకశక్తిగలవి. వాటిని బాధించిన వారిని చాలకాలమైనను జ్ఞాపకముంచుకొని వీలైన తిరిగి కాటింపగలవు.

ముఖ్యమైన విషయము

పాములలో అనేకరకములను దైవము సృష్టించియున్నాడని ఇదివరకే చెప్పి యుంటిని. ఒక్కొక్క సమయములో పాము కరచి పారిపోయినపు డది ఏసర్పమైనది తెలిసికొనుట కవకాశము యుండదు. ప్రాణాపాయము చేయు పాములయొక్క లక్షణములు త్వరలోనే తెలియును. ప్రాణాపాయము వెంటనే చేయక నెమ్మదిగాచేయు పాములను గూర్చి తగిన చికిత్సలు చేయవచ్చును. అనేకమంది వైద్యులు అనేకరకములుగ చికిత్సలు చేయుదురు. అటువంటివారు మన దేశములో చాలమంది యున్నారు. వీరు వాడునట్టి ఆసుపసరులు, సూత్రములు బాగుగా పనిచేయును.

పాము స్వల్పమైనజంతువైనను దానికాటువలన పశుదేహమున ప్రసరించువిషము స్వల్పమైనను దీని తీవ్రస్వభావమువలన కొన్నినిమిషములలో ప్రాణము తీయుచున్నది. కఱచిన వెంటనే చికిత్సచేయుటకు ఆలస్యమైనయెడల చికిత్సచేయువారలకు తగినంత అనుభవము లేకపోయినగాని కఱవబడినపశువుప్రాణమును కాపాడుట కష్టము. ప్రతి సంవత్సరము విషపురుగుల కాట్లవలన అనేకజీవములు మృతినొందుచున్నవి వీటికష్టముల నివారించుటకు తగినదానముగల పశువైద్యులత్యవసరము. ఎటువంటి వైద్యపండితుడైనను విషపురుగుల కాట్లను కనుగొనుట కష్టము. అందుచేతనే కొన్నికొన్ని ప్రాంతములందు సునాయాసముగా పశువులు మరణించుచుండును. వేసవికాలములో పొలములలోను, బీళ్ళలోను పశువులను కట్టుచున్నపు డెన్నో పశువులు తెల్లవారుసరికి విషపురుగుల కాట్లచే చనిపోయి యుండును. మరునాటిరాత్రిమరి ఒక్కొక్క సమయములో ఆరీతిగనే జరుగుచుండును. అప్పుడారైతు ఆతుత్తరక్షణమే తన పొలములో ఏమైన పాము లున్నవాయని విచారించి తగిన ప్రయత్నములు చేయుచుండును. పాముకరచిన పశువు సూర్యోదయము కాగానే మరణించును. పాముల పుట్టలులేని ప్రాంతములందు పశువులనుంచవలెను. ఇంకను పశువులశాలలలోను, కొట్లగూళ్లలోను, గడ్డివాములలోను ఎలుకలు కొరకవి దాగియుండును. అవియుండుచోటు గ్రహించి పశువులను జాగ్రత్తగా కాపాడుచుండవలెను.

పాముకాటు లక్షణములు

పాముకాటునకు వెంటనే అనగా విషము దేహమునందు వ్యాపించకమునుపే చికిత్సచేయుట కారంభింపవలయునుగాని "ఆలస్యం అమృతంవిషం" అనునట్లు విషము దేహమునందంతట నుండు రక్తములో ప్రవేశించి రక్తము నల్లబడిన తరువాత

నేమియు లాభములేదు. పామురచిన పళ్ళులకు బాగుగా అక్షణములు కనబడు చుండును. కరచిన చోట ధరింపరాని మంటయుండును. శీఘ్రముగామత్తును కలుగ జేయును. తటాలున క్రిందనుండిపైకి పక్షవాతము క్రమ్మినట్లగును. కాళ్ళలో సత్తువ బోవును. నేలగూలబడును. గుండెలు వత్తుకొని పోవునట్లుండి దడగానుండును. క్రమేపి తలక్రిందులిపోవును. ఊరిరియాడుట కష్టముగానుండును. తునుకపాట్లు పడుచుండును. దీనినే సన్నిపాతమందురు.

మొదటి ఆవస్థ :— పళ్ళువుపడ్డ తెలుపురంగుగానుండి నీరుకారుచుండును. జ్వరముండును. ఈ ఆవస్థలో జిల్లేళ్ళకొనలు, ఉప్పు, ఆవుపాలతో నూరి కండ్లలో కలికెము వేయుము. లేక దిరిసెన పుష్పరసము కండ్లలో పెట్టుము. లోపలికి నాగమల్లి వేరు 2 తులములు, సన్నాపాలు ఆరతులం నూరి మూడుగోట్టముల గంజిలో కలిపి పెట్టుము.

రెండవఆవస్థ:—పళ్ళువు శరీరమంతయు నలుపురంగుగానూరి చొంగను కార్చు చుండును. ఈ ఆవస్థలో మణుగుతామర 3 తులములు, తెల్లగలిజేరు 3 తు॥ ఈశ్వరివేరు 3 తు॥ నూరి ముద్దచేసి నీటిలోకలిపి త్రాగించవలెను. లేనేరు గంధముతీసి కండ్లలో పెట్టవలెను.

మూడవఆవస్థ :— శరీరమ్బరువుగానుండును. మెడనిలుపజాలదు. ఈ ఆవస్థ యందు తెల్లగలిజేరు 2 తులములు, ఈశ్వరివేరు 3 తు॥ దిరిసెనచెక్కరసం 3 తు॥ నూరి నీటితోకలిపి త్రాగించవలెను. కలినీటితో దిరిసెనపిత్తులునూరి కండ్లలో వేయుము.

నాలుగవ ఆవస్థ :— పండ్లుకొరుకును. భూమినూడపడును. శరీరము నల్లబడును. ఈ ఆవస్థలో చికిత్సలు చేయుట లాభములేదు.

తదితర చికిత్సలు

1. నాగదుండదుంప నీటితోఅరగదీసి అయిదుతులములు లోపలికి త్రాగించి కొంతశరచినచోట పూసిన విషమువిరుగును.

2. తెల్లఈశ్వరివేరు గంధముతీసి నాలుగు తులములు లోపలికిచ్చి కుట్టినచోట పూసిన విషము హరించును.

3. ఉత్తరేణి ఆకులునూరి పామురచినచోట మందముగ పట్టించిన విషము హరించును. దీని ఆకరసము లోపలికి త్రాగించుము.

4. కాకిదొండాపసరు సేరువంతున రెండుపర్యాయములీయుము.

5. గాడిదగడపాకు పసరు సేరు త్రాగించుము.

6. నాగమల్లివేరు చెక్కరసము 5 తులములు త్రాగించుము.

7. పచ్చిసేలవేమురసముతో మిరియాలపొడి కలిపి యిచ్చిన సమస్తవిషములు హరించును.

8. చేదుబీరాకుపసరు సేరు త్రాగించుము.

ఇంకను అనేకవిధములుగా చికిత్సలు చేయుదుము.

ప్రసవతంత్రము

పందొమ్మిదవ భాగము

మన దేశములోనున్న చూడిపశువులు ఈనిన తరువాతగాని, ఈనక మునుపుగాని అనేక వ్యాధులు, అపాయములు అప్పుచప్పుడు సంభవించుచున్నవని మన కందరకును విదితమే కదా? ఇట్టివి సంభవించుట మన రైతులయొక్క తెలివితక్కువచేతను, ఆయా పశువులయొక్క అనారోగ్యముచేతను కలుగుచున్నవి. ఇటువంటి అపాయములు పోగొట్టి పశుసంతతిని కాపాడవలెనను యుద్దేశముతో ఈ పశుతంత్రమును వ్రాసితిని. పశువులు ఈనుట, గర్భము ధరించుట మున్నగునవి వానికి స్వాభావిక కర్మములోనివిగాని వ్యాధులలోనివి కావు. మిక్కిలి గారాబముతో పెంచు చూడిపశువు ఈనవలె ననిన చాల కష్టముగా ఈనును. ఎంతచేసిన దానికి తగినంత నిశ్చింతి లేకయు దృష్టికోషము తగులునను యుద్దేశముతో చీకటికొట్టములలోనుంచి, ఆమిత ముగా వాణాదినుసులు పెట్టి మేపుటవలన ఇటువంటివి కలుగును. ఇటువంటి పశువులు ఈనునప్పుడు పడు కష్టములు చెప్పశలవిగాదు. కొన్ని పశువులు చూచుటలవలనే సునాయాసముగా ఈని చాల ఆరోగ్యకరముగా నుండును. ఈ పశువు లిట్లుండు రెంగుచేతనగా :— నిర్మలవాయువులో దిరుగుచు, నిర్మలోదకమును త్రాగుచు, పరిశుభ్రమైన స్థలములలో పసిందుచు, దేహశ్రమకలుగునంత దేహదార్ఢ్యమును కలుగజేసికొనుచు నుండును. చూడిపశువులను తరితర పశువులతో కలిపియుండ నుంచరాదు. పశువులన్నియు ఎచ్చోట మెండుగనో ఆచ్చోట వాయువు అపరిశుభ్రమగును. కల్మషాదులు ఎప్పుడు ఆగును. ఇంగుచే నిచ్చోట నివసించు పశువులు అనేకరోగముల పాలగును. పశువును పనిచేయించుచో శరీరపుష్టిపోవు తప్పదు. కావున అల్పకారణములచే అవి రోగముల పాలగును.

చూడిపశువుల పోషించుట

ఇంతియేకాకుండ పశువులను పోషించురైతులు చాల జాగ్రత్తతో, ప్రేమతో, చూచుచుండవలెను. ఇవి ఈనుకాలము వచ్చిన తరువాత వానికి ఏమైన ఆటంకములు వచ్చినయెడల తెలివిగల పశువైద్యుని రప్పించి తగిన చికిత్సలు చేయించవలెను. పల్లె గ్రామములలో అనేక విధమైన పశువైద్యులు గలరు. కొందరు డబ్బు కాసించి తెలిసి తెలియని వైద్యముచేసి పశువులను చంపుదురు. మరి కొందరు దూడను సరియైన మార్గములోనికి తీసికొని రాకుండగనే లోపల దానితలకు త్రాడువేసి యోనినుండి లాగుదురు.

విశాఖ తురిస్తే నిషము పట్టుకొనివోను.

మరి కొందరు చేయించిపెట్టి లోపలిఅవయవము లన్నియు తాకి పశువుయొక్క యోనిని చెడగొట్టుదురు. మరి కొందరు తెలియని మందులు లోపలికి పోయించి పిండమున కపాయము గలుగజేయుచుందురు.

కాబట్టి సోదరులను రైతులారా ! చూడిపశువుల విషయమై చాల జాగ్రత్తగా నుండవలెను. అవి నోరులేని పశువులు. మనము జ్ఞానము గలవారము కాబట్టి మన మెంత జాగ్రత్తగా నుండిన అంత పుణ్యము మనకు కలుగును. మీ గ్రామములో పశువైద్యుడు లేనిచో చూడి పశువునకు యేదైన వ్యాధి సంభవించినప్పుడు తదితర మనుష్యులు ఊహ పోహలతో చెప్పిన చికిత్సలు చేయరాదు. అటువంటి సమయములో భగవంతుని మీద భారమ్ము ముంచి పశువునకు ఏమందు పోయకుండుటయే మంచిదని నా యుద్దేశము.

తదవాత చూడి పశువులకు సంభవించు వ్యాధులకు వాతలు (కాల్పులు) పెట్టరాదు. ఇట్లు వేయుట మహాపాతకము.

పశుగర్భనిర్మాణము

పశువు జీవితమునకు గర్భకోశము ముఖ్యాధారమై యున్నది. ఇది మాంసముతో చేయబడిన ఒకసంచి. ఈ కోశములో మూడు భాగములుండును. గర్భకోశములో చిన్న చిన్న ఆరలుగా నుండును. ఈ ఆరలు పెద్దపశువులలో కొన్నిటికి ఎక్కువగా నుండును. పశువు గర్భకోశములో నుండు భాగములు చాల సూక్ష్మములుగా నుండును. పశువు గర్భకోశములో నుండుభాగము లన్నియు నారింజపండులో నుండుభాగములవలె నుండును.

పశువు శరీరములోపల ఆకారములోను, పైనులోనుకూడ చాల భేదములు గలవు. గర్భకోశము ముఖ్యముగా మాంసశుక్లాశ్లేష చేయబడినది. ఈశ్లేష్లు అన్నిదిక్కులకు అడ్డదిడ్డముగా వ్యాపించి నరములతో నిండి యుండును. శ్లేష్మవృత్తిత్తులు గోళాకారముగ నుండును. ఎముక తిత్తులు వంకర టింకరలుగను, కండర తిత్తులు కదురు ఆకారముగను, నరముతిత్తులు దారములవలె నుండును. ఈ తిత్తు లన్నియు నుత్పత్తికోశములై యున్నవి. వీనిలో ఎక్కువ భాగములు పిండోత్పత్తిని కలుగజేయును. పైచెప్పిన తిత్తు లన్నియు ఒక్కొక్కటి ఒక్కొక్కభాగము నుత్పత్తిచేయును. మగపశువు బీజములు ఆడపశువు బీజములలో కలిసినప్పుడే ఉత్పత్తియగును.

యోని (Vulva)

దీనికి లోతులేని రంధ్రమందురు. దీనికి ఒకవిధమైన మెత్తని తిత్తి యుండును. దీనిపూలమునకే వెలుపలి అవయవములకు సంబంధము కలుగ జేసికొనును. యోని అను భాగము శరీరమునకు తగినట్లు నిడుపుగాను, పొట్టిగాను ఉండును. కొత్తపశువుల యోని

విశాఖ పట్టిలే. సీతాచిపట్టినట్లు.

ద్వారమునుమీద ఉల్లిపొరవంటి పొర మూసికొని యుండును. ఆరంభములో మగపశువు దాటినప్పుడు తుపాకి బ్రద్దలై పోవును. యోనిమూలమునుసే వెలుపలి అవయవములకు సంబంధము కలుగజేసికొనును. ఈ మూత్రకోశము ఇంకను రెండుమూతలు లోపలిభాగ



మున నుండును. ఒకమూతద్వారా మూత్రబుడ్డపు వెల్లను, రెండవమూతద్వారా భగరంధ్ర ముపపు వెల్లును. ఆది కత్తెరయొక్క ఒంటిగుడ్డ నుండును. ఒక చివరనుండి యోనికి సంబంధ ముండును. ఇంకొక చివరనుండి గర్భాశయ ముఖము నకు వుండును. యోనినుటి వస్తిక ముండును. పైపటమున నున్న వస్తికభాగమును చూచుడు. వస్తికపు ఎముకవంగినను, విరిగినను, ముడుచుకొనిపోయినను చూడ నిండుమాంసములు పచ్చిపుళ్ళు బైటకు రా వీలుండదుగాన జాగ్రత్తగా పరీక్షింపవలెను

పెనుపెదవులు (Upper Lips)

పశువు యోనియొక్క పై భాగమున పెనుపెదవు లను డిప్పలుండును. ఈపెదవులు నిడుపైన చర్మపు ముడతలు గలిగియుండును. ఇవి పశువు మూత్ర, భగద్వారముల కుట్టు కొని యుండును. ఈపెదవులు చివరభాగమునందు కొద్ది ముదురున్నవి. ఈపెదవుల లోపలి భాగమున రెండు చిన్నపెదవులుండును. ఇవి క్రొవ్వుతో నిండియుండి తేమగా నుండును. ఇంకను జిగటపదార్థములుగల అరలు అనేకము అమర్చబడి యున్నవి.

గర్భకోశము (Uterus)

గర్భకోశ మనునది కండరములచంచి. ఇది మూత్రసంచికిని, మలాపేగులకును మధ్య నమర్చబడి యుండును. ఇదిరబ్బరువంటి ఒక విధమైన కండరముచే కల్పింపబడి నది. ఇది రబ్బరువలె వెడల్పగుటకును, చిన్నదగుటకును అనుకూలముగా నుండుట

వలన గర్భమును ధరించి దినదినవృద్ధిగా గర్భము పెరుగు సమయమున గర్భకోశంచి వెళ్ళగుము. పిమ్మట పక్వమై చూడ బయటపడిన తరువాత పూర్వముండిన స్వభావమునకు వచ్చుటకొరకే రబ్బరువంటి జవ్వనే అమర్చబడి యున్నది. గర్భాశయము వెడల్పయిన చోటికి శిఖరమనియు, మధ్యభాగమునకు దేహమనియు, చివరనుండు భాగమునకు గొంతు అనియు, ద్వారమునకు నోరు అనియు పేరు. ఈవని పశువు గర్భాశయపు నోరనునది నిడుపుగాను, ఈవిని పశువునకు కుగ్రడుగాను ఉండును. ఈ శుక్లకుండలము ప్రతి చివరనుండి అండాశయమునకు దారి యుండును. ఈవాయులే గర్భాశయనాళము అన బడును. ఈప్రతినాళము చివర పుష్పమువలె విచ్చియుండును. వీనికి అండాశయము నకును దగ్గర సంబంధము గలదు.

మగపశువు ఉత్పత్తి అవయవములు

(Male germ Cells)

ఈ అవయవములలో వృషణములు, అంగము (చేరు) ముఖ్యమైన అవయవములు. ఈ అంగము మూలమునవే ఆడపశువు అండాశయములోనికి ద్రవపదార్థము ప్రవేశించును. ఎద యగుకాలములో తప్ప ఇతరసమయములలో కత్తి ఒరవంటి బోధ భాగములో మూసి యుంచబడును. రెండు మూత్రపిండములు ఉండును. ఇవియింద్రియమున సుత్పన్నమైయుండును. ఈ ద్రవము కొన్ని నాళములద్వారా పోషకపదార్థము మాంసగ్రంథులనుచి కొంత ద్రవము బయలుదేరును. ఈ ద్రవము లన్నియు కలసిన యెడల వీర్యమనబడును.

మగపశువు బీజములు

ఇవి మూత్రపిండములలో తయారగును. వీటిలో ఆడపశువు బీజములకు చాల భేదములు గలవు. మగ పశువు బీజము 1/400 వంతు అంగుళముల పొడవుగ నుండును. ఈ బీజములకు ముఖ్యముగా తల తోక అనుభాగములు రెండే యుండును. ఇవి యింత సన్నముగా నుండుటవలననే ద్రవముతో నుంచినయెడల చేప ఈదునట్లు ఈదును. దీని శక్తి యుండుటవలననే ఆడపశువుబీజములలో ప్రవేశించును. ఈ ద్రవములో బీజములు లక్షలకొలది యుండును. ఈ ద్రవమునే ఇంద్రియమందురు. ఆచోత్తుయొక్క ఇంద్రియమును పరీక్షించిన యెడల బీజములను కనుగొనవచ్చును. వీర్యములో ఈ బీజములు లేని యెడల సపుంసకజంతు వందురు.

ఆడపశువు బీజములు

ఈ పశువుయొక్క బీజము 1/1800 వంతు అంగుళము డయామీటరు కలిగి యుండును. ఇవి గర్భకోశములో నుండును. ఆడపశువు గర్భకోశములో నుత్పత్తి అవయవములు చాల నుండును.

ఆడపశువు ఎద

ఆవు ఎదయినపుడు దానిని కట్టివేసి దానిదగ్గర ఆబోతును విడువవలెను. ఎదయైన పశువును సైతము కన్నిపను లున్నను వెంటనే పశువుపై చూపించవలెను. కాలంవలో గాని, బురదలోగాని పశువును దిగనియ్యరాదు. అట్లు దిగించో ఎదయుష్ణక్తి నిలిచి పోవును. తనుపరి మగల రావద్దును. మంచి జాతిలో పుట్టిన ఆబోతు లేక దున్నపద్దపు తీసికొని వెళ్లవలెను. మగపశువు దాటుదున్నది లేదిజాగ్రత్తగా పరీక్షించ వలయును.

కలయిక

ఆబోతును ప్రతిదినము ఆవులలో కలుపుటపై వీలులేదు. వారమునకు రెండు ఆవులతో కంటె ఎప్పుడగా కలియనీయరాదు. ఆబోతును నియమితము లేకుండ విడుటవలన శీఘ్రముగా నపుంసకమగును. లేదా అట్టిదానికి పుట్టినమూడుబోగ్రస్తములు, బలహీనమై చచ్చును. లేదా చచ్చియు చావక కునుమదు బ్రతుకును. ఆవును అనేక సారులు దాటించుటచేత దాని చూలుకూడ నిలిచిపోవును. ఆబోతు ఆవును ఒకసారి దాటినయెడల చూలు కలుగును. రెండవసారి దాటినయెడల చూడికి భంగము కలుగును. చూడి కట్టిన తరువాత ఆవును మరల ఆబోతుతో కలియనీయరాదు. ఇట్లు కలిసిన గర్భ స్రావము కలిగి ఆవు ఈచుకొనిపోవును. ఒకసారి చూడికట్టిన ఆవు మరల ఆబోతును కాంక్షించదని అనేకమంది అభిప్రాయ పడుచుందురు. కాని ఈ సంగతి మేము నమ్మ జాలము. నాలుగైదునెలలచూడితోనున్న ఆవులనుకూడ ఆబోతులు కలియుచు.

ఆవుదాటించుకాలము

ఆవు ఈనిన 4 మాసములవరకు ఆబోతువరికి జేరనియ్యరాదు. ఆప్పుడు కరి పచ్చిగా దిందుకొని యుండును. గర్భము ధరించుటకు తగిన స్థితిలో నుండదు. ఒకవేళ ఆబోతు కలిసినను చూలు నిలువదు. ఆవు ఈ సమయములో ఆరచినను దాటించరాదు. ఎద ఆరనిదో చన్నీళ్లతో కడుగుట మంచిది. లేక నూరేకారము ఆకులం చన్నీటితో కలిపి త్రాగించిన ఆతాప మణగును.

యుక్తవయస్సు

పశువులయొక్క యుక్తవయస్సును గూర్చి పశువైద్యశాస్త్రజ్ఞులలో కొందరికి భేదాభిప్రాయములు గలవు. సామాన్యముగా ఆవుపెయ్య ఆయిదారేసులకు పాల్గి 15 మాసములకు యుక్తవయస్సు వచ్చుటకి ఈయును. కాని ఆతి చిన్నవయస్సులో గర్భము ధరించి ఈనిన పశువులకు పుట్టుకూడ బలహీనముగ నుండును. పాల నమ్మినాను ఆవు పెయ్యను ఆరుమాసములకే గర్భము ధరించునట్లు చేయుదురు. దానికి కారణ మేమనగా:— అంత త్వరలో ఈనినయెడల వారు దానిపాలు మొదలగు వాని అమ్మికొని లాభము పొందుటకు ప్రయత్నించుచుందురు. జనసామాన్య మంతయు ఆవుపెయ్యకు రెండుసంవత్సర

అనూరాధ కొత్తకిలో అనాధకర్రి ఆయినా యీనుము.

ముల వయస్సు వచ్చునట్లుగా చేయుచుండు. ఈ వయస్సునందు ఈనిన పెయ్యను మనము జాగ్రత్తగా పోషించిన యెడల ఆది యెట్టికష్టములను పొందక దూడను పెట్టును.

చిన్నతనమునందే గర్భధారిగా జేయరాదు

ఒక పెయ్య మొదటికాన్పు కనగనే మంచి ఆహారమును పెట్టి బాగుగ పోషింప వలయును. పశువును చిన్నతనమునందే గర్భధారిగా (6 మాసములకే) చేయువారు ప్రతి ఈతకు మధ్యకాలము (రెండు సంవత్సరముల వయస్సు)లో ఈనిన పశువున కుండవలసిన కాలము కంటె ఎక్కువగా నుండినచో ఆది చిన్నతనమునందే గర్భము ధరించుటచేత బల హీనముగా నుండును. గాన ఆ బలహీనతను కోలుపోయి పశువు బలమును బొంది మరల పుట్టిన దూడకు కావలసిన పాలను సమృద్ధిగా చేకూర్చ కొనుటయే కారణమై యున్నది. పశువునకు వయస్సు ఎక్కువైనను త్వరగా పెరుగకున్న చిన్న వయస్సులోనే గర్భధారణకు పనికిరాదని తోచినయెడల దానిని 18 లగాయతు 24 మాసముల వయస్సు వరకు పొర్లనీయకుండ నుంచవలెను. కాని ఆట్టిపెయ్యలు ముందుముందు ఆవులైన పిమ్మట ఎక్కువ పర్యాయములు ఈనును. సామాన్యముగా ఆవు ప్రతిపర్యాయము ఈనుటకు మధ్య సంవత్సరము పట్టువుండును. ఆవు గర్భము ధరించినది మొదలు 9 మాసములకే ఈనునుగాన సంవత్సరమునకు ఒక్కొక్కదూడ పుట్టవలెనని ఒకసారి ఈనిన మూడునెలలకే మరల ఆవు పొర్లవలెను. కొన్ని ఆవులు ఈనుటకు ముందు 2 నెలలు లేక 6 వారములు వరకు పాలు యిచ్చును. గర్భము ధరించిన ఆరునెలల పిదప దానియొక్క పిండోత్పత్తికి అవసరము వచ్చునుగాన పాలిచ్చుట కొంచెము కొంచెము తగ్గును. మనము ఆవు ఈయుటయందే ఆశించక పాలు ఒక సంవత్సరము వరకు నీయవలెనను యుద్దేశముతో ఆ సంవత్సరాంతమువరకు దానిని పొర్లకుండజేయవలెను. ఇట్లు చేయుటవలన ఒక్కొక్కసారి ఈనుటకు మధ్య 16 నెలలు 20 మాసముల వరకు గడువుండును. కాని పై విధముగ ప్రతిసారియు జరిగినయెడల ఆవుదూడలు తక్కువ పుట్టుట సంభవించును. ఆ పద్ధతి దూడకైనను ఆవుకైనను అంతమంచి పద్ధతికాదు.

ప్రసవకాలపట్టిక

పశువులను పెంచువారు పశువు పొర్లినతేదీని జ్ఞాపకముంచుకొనిన యెడల ఆది ఈను సరియైనదినము ఆయజమాని తెలిసికొనగలదు. 473,474,475,476 పేజీలలో నున్న పట్టికలోని మొదటి వరుసలో తెలుపబడినవి పశువులు పొర్లిన తేదీలని, వానికి వ్యతిరేక ముగ నున్న రెండవవరుసలో నున్న తేదీలు ఆవి ఈను కాలమును తెలుపుతేదీలని గ్రహించవలెను.

దీనికి ఉదాహరణము :— ఒకఆవు జనవరి 10 వ తేదీని పొర్లినయెడల అక్టోబరు 21 వ తేదీన ఈనును. జూన్ 16 వ తేదీన పొర్లినయెడల ఏప్రియల్ 6 వ తేదీన ఈనును.

ఈ పట్టికలో వేసిన తేదీలు సుమారుగ వేయబడినవి. ఈ చెప్పిన తేదీలకు కొద్ది దినములు ముందువెనుకలుగ ఈనును.

ప్ర స వ కా ల ప ట్టి క

పశువు పొర్లిన తేదీ		ఈనిన తేదీ		పశువు పొర్లిన తేదీ		ఈనిన తేదీ	
					నవం॥	12	
జనవరి	1	అక్టో॥	12	ఫిబ్రవరి	1	13	మార్చి 1	డిశం॥ 10
	2		13		2	14	2	11
	3		14		3	15	3	12
	4		15		4	16	4	13
	5		16		5	17	5	14
	6		17		6	18	6	15
	7		18		7	19	7	16
	8		19		8	20	8	17
	9		20		9	21	9	18
	10		21		10	22	10	19
	11		22		11	23	11	20
	12		23		12	24	12	21
	13		24		13	25	13	22
	14		25		14	26	14	23
	15		26		15	27	15	24
	16		27		16	28	16	25
	17		28		17	29	17	26
	18		29		18	30	18	27
	19		30		19	డిశం॥ 1	19	28
	20		31		20	2	20	29
	21	నవం॥	1		21	3	21	30
	22		2		22	4	22	31
	23		3		23	5	23	జనవరి 1
	24		4		24	6	24	2
	25		5		25	7	25	3
	26		6		26	8	26	4
	27		7		27	9	27	5
	28		8		28		28	6
	29		9				29	7
	30		10				30	8
	31		11				31	9

ప్రసవకాలపట్టిక

పశువు పొర్లిన తేదీ		ఈనిన తేదీ		పశువు పొర్లిన తేదీ		ఈనిన తేదీ		పశువు పొర్లిన తేదీ		ఈనిన తేదీ	
ఏప్రియల్	1	జనవరి	10	మే	1	ఫిబ్రవరి	9	జూన్	1	మార్చి	12
	2		11		2		10		2		13
	3		12		3		11		3		14
	4		13		4		12		4		15
	5		14		5		13		5		16
	6		15		6		14		6		17
	7		16		7		15		7		18
	8		17		8		16		8		19
	9		18		9		17		9		20
	10		19		10		18		10		21
	11		20		11		19		11		22
	12		21		12		20		12		23
	13		22		13		21		13		24
	14		23		14		22		14		25
	15		24		15		23		15		26
	16		25		16		24		16		27
	17		26		17		25		17		28
	18		27		18		26		18		29
	19		28		19		27		19		30
	20		29		20		28		20		31
	21		30		21	మార్చి	1		21	ఏప్రిల్	1
	22		31		22		2		22		2
	23	ఫిబ్రవరి	1		23		3		23		3
	24		2		24		4		24		4
	25		3		25		5		25		5
	26		4		26		6		26		6
	27		5		27		7		27		7
	28		6		28		8		28		8
	29		7		29		9		29		9
	30		8		30		10		30		10
					31		11				

ప్రసవకాలపట్టిక.

పశువు పొర్లిన తేది	ఈనిన తేది	పశువు పొర్లిన తేది	ఈనిన తేది	పశువు పొర్లిన తేది	ఈనిన తేది
					జూన్ 11
జూలై 1	ఏప్రిల్ 11	ఆగష్టు 1	మే 12	సెప్టెంబరు 1	12
2	12	2	13	2	13
3	13	3	14	3	14
4	14	4	15	4	15
5	15	5	16	5	16
6	16	6	17	6	17
7	17	7	18	7	18
8	18	8	19	8	19
9	19	9	20	9	20
10	20	10	21	10	21
11	21	11	22	11	22
12	22	12	23	12	23
13	23	13	24	13	24
14	24	14	25	14	25
15	25	15	26	15	26
16	26	16	27	15	27
17	27	17	28	17	28
18	28	18	29	18	29
19	29	19	30	19	30
20	30	20	31	20	జూలై 1
21	మే 1	21	జూన్ 1	21	2
22	2	22	2	22	3
23	3	23	3	23	4
24	4	24	4	24	5
25	5	25	5	25	6
26	6	26	6	26	7
27	7	27	7	27	8
28	8	28	8	28	9
29	9	29	9	29	10
30	10	30	10	30	11
31	11	31	11		

ప్రసవకాలపట్టిక.

పశువు పొర్లిన తేదీ	ఈనతేదీ	పశువు పొర్లిన తేదీ	ఈనతేదీ	పశువు పొర్లిన తేదీ	ఈనతేదీ
అక్టోబరు 1	మార్చి 12	నవంబరు 1	ఆగస్టు 12	డిశంబరు 1	సెప్టెంబరు 11
2	13	2	13	2	12
3	14	3	14	3	13
4	15	4	15	4	14
5	16	5	16	5	15
6	17	6	17	6	16
7	18	7	18	7	17
8	19	8	19	8	18
9	20	9	20	9	19
10	21	10	21	10	20
11	22	11	22	11	21
12	23	12	23	12	22
13	24	13	24	13	23
14	25	14	25	14	24
15	26	15	26	15	25
16	27	16	27	16	26
17	28	17	28	17	27
18	29	18	29	18	28
19	30	19	30	19	29
20	31	20	31	20	30
21	ఆగస్టు 1	21	సెప్టెంబరు 1	21	అక్టోబరు 1
22	2	22	2	22	2
23	3	23	3	23	3
24	4	24	4	24	4
25	5	25	5	25	5
26	6	26	6	26	6
27	7	27	7	27	7
28	8	28	8	28	8
29	9	29	9	29	9
30	10	30	10	30	10
31	11			31	11

గర్భములో పిండము పెరుగువిధము (Development of Foetus)

పశువు గర్భములో పిండోత్పత్తికి కావలసిన అవయవములు ఆరోగ్యవంతములుగా నుండి వీర్యము అన్నియు అడ్డగింపులేక ధారాళముగా నుండి మగ పశువుయొక్క ఇంద్రియము చెడక మంచిస్థితిలో నుండి ఇట్టి మగ ఆడ పశువుల సంయోగము బుతుకాలానుసరణమై సంభవించుచెడల మగ ఆడపశువుల ఇంద్రియము మిశ్రమముచే పిండోత్పత్తి కలుగునని ఇదివరకే చెప్పియుంటిమి. పశువు గర్భము ధరించి నప్పటినుండి ఈబుకాలమువరకు 7 భాగములుగా విభజింపవచ్చును.

మొదటిదశ (First Period)

పశువు గర్భముధరించిన తరువాత రెండవ వారమునకు పిండము పొట్టలో నుండి గర్భాశయములోనికి వచ్చును. అప్పుడది ఒక అంగుళములో పన్నెండవ వంతు నడిమి కొలత గలిగి యుండును.

రెండవదశ (Second Period)

గర్భము ధరించిన మూడవ వారములో పిండముయొక్క మొదటి అవయవములు కనపడును. శరీరము తల మొదలగు అవయవములు కొంచెము కొంచెముగా గుర్తుపట్టుటకు వీలగును. పిండము మూడవవంతు పరిమాణము గలదిగ ఉండును.

మూడవదశ (Third Period)

అయిదు మొదలు ఎనిమిది వారములవరకు $\frac{1}{4}$ అంగుళముగల పిండము పెరుగును. ఈ కాలములో కాళ్లడిక్కియొక్క చిహ్నములు కనబడును.

నాలుగవదశ (Fourth Period)

తొమ్మిది మొదలు పన్నెండవవారము వరకు $\frac{1}{2}$ అంగుళము పిండము పెరుగును. నాలుగు పొట్టలు కనబడును.

అయిదవదశ (Fifth Period)

13 మొదలు 20 వ వారము వరకు 12 అంగుళముల పిండము పెరుగును. ఈ కాలములో స్పృశేంద్రియగల వెండ్రుకలు పెదవుల మీదను, పైకనురెప్పలమీదను, కను బొమలమీదను మొలచును. ఆపిండమునకు చనుమొనలు వచ్చును.

పిండమును పోషించుట

గర్భము ధరించినది మొదలు ఎక్కువగా తవుడు, తొండంగి, పిల్లిపెసర మున్నగు బాత పదార్థములు తినుచుండు పశువు శరీరమునందు వాతముకూడుకొని యుండును.

మూలతురిస్తే చాలాచెప్పు.

ఆ వాతము శరీరమున నుండును గర్భాశయమున నుండును. అట్లు వాతము పెంపొందుట వలన అంగహీనము, గూని, తక్కువ కీలులుదూడ, మున్నగునవి కలుగుచుండును. ఇంకను తల్లియొక్క వాతము దూడపుపూడ సంభవించి దాని జీవితము చాలించును.

గర్భస్థమగు దూడకు స్వాతంత్ర్యములేదు. తల్లి విసుర్చిపోయిన పిండముపూడ నిలుచు పోవును. మేలుకొనిన మేలుకొనును. కావున పిండము తల్లికి ఆధీనమైయుండును. గర్భాశయమునందు కదియాడుట మొదలు ఆ గర్భపిండమునకు అవయవములు సరిగా వచ్చువరకు గర్భాశయములోనుండు పదార్థముల మూలమున పిండము వృద్ధి బొందును. అవయవములు సరిగా వచ్చుచున్నప్పుడు గర్భయొక్క వాహియందు ఒక సన్నని రంధ్రమునకల నాడిబట్టబడియుండును. ఆ నాడితో మూవి చేర్చబడును. ఆమూవి తల్లియొక్క రసాశయమును స్పృశయమందు చేర్చబడును. ఇట్లు జేయబడుట వలన తల్లియొక్క ఆహారరసము ధమనుల వలన శరీరము ప్రవహించుచు మూవినిజేరును. ఆ మూవి వలన దూడయొక్క వాహినాడిని పొందును. ఆ వాహివలన ఆరసము దూడయొక్క పక్వాశయమునుజేరి అచ్చట దూడయొక్క కాయాగ్నిచే పక్వముగాబడి ఏర్పడి ధాతువులను పోషించును. ఇట్లు గర్భమునుగల సమయమునులో తల్లి ఆహారరసముచేతనే గర్భము పోషింపబడుచుండును. పుట్టిన తరువాత గూడ ఆ తల్లియొక్క ఆహారరసమే చన్నులయందు స్వల్పరూపమున పరిణమించి పుట్టిన దూడను పోషించును. తల్లియొక్క నవనాడి పిండమునొక్క నాభిగూడ గూర్చబడియుండును. ఆ నాభినాడి నవనాడియందుగూర్చబడిన దగుటచే ఆతల్లి యొక్క ఆహారసారమును గ్రహించి దానివలన పిండమును పోషించును. గర్భమునుగల్గిన పిండము ప్రత్యేకముగ ఆహారపాచియములనేని చిన స్వచ్ఛమగు ఆహారసారమైన శరీర పోషణము జరుగబడుచుండుటచే గర్భస్థ పిండమునకు మలము గలుగదని గ్రహించవలెను.

ఆఱవదశ (Sixth Period)

21 మొదలు 22 వ వారము వఱకు 2 అడుగుల పరిమాణముగల పిండము పెరుగును. ఈ కాలములో కనురెప్పలు, వెండ్రుకలు బాగుగా మొలకును. పిండము గర్భములో తిరుగుట తల్లి గుర్తించును.

అంత్యదశ (Last Period)

నిండుపిండము సంపూర్ణదశ నొందియుండును.

గర్భమున దూడ వృద్ధిజెందుట

చూడి పశువులు ఈను సమయము వచ్చువరకు చాల కష్టపడుటయే, ఈనిన తరువాత వేదోయొక బాధపడుచుండుటపను కారణము సామాన్యాభ్యవిధుల నలక్ష్యము చేయుటవలనసే! గర్భము దాల్చినది మొదలు గర్భక్షేత్రమునందేగాక శరీరనిర్మాణ

మార్గశిర మాసంలో చుట్టు పట్టి నూలుతోబడియోనాడు మంచివస్త్రం మీరుస్తుంది.

మంతయు విశేషమైన మార్పులు గలుగు చుండును. శరీరమున విశేషద్రవము లూరుచుండును. గర్భమున దూడ వృద్ధిచెందుచుండుటయు, గర్భము విస్తరించుటయు, అందువలన యితర అవయవములపై వత్తిడిగలుగు చుండుటయు, గర్భపశువుయొక్క శరీర పోషణకొరకు గర్భక్షేత్రమునగల దూడపరుపుడ పోషించగల ద్రవము లుత్పత్తిచేయుటయును, పోషక పదార్థమునిచ్చుటవలన, శరీరావయవములన్నియు సెక్కుదపని చేయుచుండుటయు జరుగుచుండుటచే శరీరనిర్మాణమున చిత్రమైన మార్పులు గలుగుచుండును.

చివరమాసములలో జాగ్రత్తగా చూడవలెను

గర్భమున పెరుగుచున్న దూడ మాత్రమే శరీరమునుండియే పోషక పదార్థము లాకర్షించుకొని ఆట్టి పోషక పదార్థములను ఆహార రూపమున చూడిపశువులు ఎక్కువగా తీసికొనవలసియుండును. ఎముకలు, కండరములును నిగ్నగుటకు లవణములు కావలసియుండును. ఈ లవణములు లేని లోపములవలన ఎన్నియో వ్యాధులు పుట్టుచుండును. గర్భము క్రమముగా విస్తరించుచున్న కొలదిని వాడీమ పేగులమీద కెక్కువ శ్రమగలుగు చుండును. పేగులు బలహీనమగుచుండును. చూడి పశువు లన్ని ఆఖరుమాసమున చాల బాధపడుచుండును. ఈసుటి ఆసన్నమగుచున్నపుడు గర్భము క్రిందికి జారును. ఇట్టి సమయములందు తగిన చికిత్సలు చేయవలెను.

చూడిలోవచ్చు రోగములు

కడుపులో వాయువుచేరుట

చూడిపశువు కడుపులో వాయువు చేరి డొక్క లుబ్బి యుండును. జీర్ణముకాని పదార్థము తినుటవలనను, పిండమునపు వీడైన ఆహారము కలుగుటవలనను ఈవ్యాధి రావచ్చును. ఇంకను పేగులయందు జీర్ణశక్తి క్షీణించుటచేత కూడ వాయువు ప్రసరించి కడుపునొప్పి, శూలనొప్పి, కడుపుబ్బరము కలుగును. ఇట్టి సమయములో వేడినీటితో ఎనిమాచేయుట మంచిది. లేక ఆముదము అర్ధసేరు త్రాగించిన సెమ్మదించును. కాని విషసంబంధమైన మందు లేమియు పోయరాదు. పైపటమున చూపించిన పశువు జీర్ణకోశమును చూడుడు.

మలబద్ధకము

ఇది సాధారణముగా పశువులలో చాల భాగము వాడుకమును. ఈవ్యాధి చూడి పశువులకు పలుమారు వచ్చును. పశువు తిన్న ఆహారము సరిగా జీర్ణమై పేడ సరిగా వేయవలెను. అట్లు పేడ వేయనిచో అనేక వ్యాధులు పుట్టును. లోపల పేడలోని మురికి పదార్థములు పేరుకొని తెదిరిర వ్యాధులు పుట్టించును. ఇంకను ఆవయవములు

పెద్దవాడు పడుచువాడు మామతో సెగూడిరేని పంచమంతిలేక వానవచ్చును.

యందలి బలమునుకూడ తగ్గించును. మూలబద్ధకమువలననే చూడిపశువులకు కడుపుకొప్పి, రక్తకూల గర్భకూల మున్నగు వ్యాధులు జనించును. కాబట్టి దీనికి చెప్పిన చికిత్సలు మంచిది.



చికిత్స

వారమునకు రెండు పర్యాయములు ఆర్ధసేరు ఆముదము నిచ్చుట మంచిది.

లేక వాము ఆరసోలెడు, ఉప్పు 2 తు, వేడినీరు ఆర్ధసేరు కలిపి త్రాగించుట మంచిది.

వి రే చ న ము లు

మూలి కట్టినది లగాయతు ఈయవలసి యున్న పశువులకు పలుచని విరేచనము అగుచుండును. ఈ విరేచనములు గుర్వాసనగా నుండును. ఇట్లు ఎల్లప్పు డగుచుండు పశువునకు గర్భపాతము కలుగును. కాబట్టి ఆరంభములోనే తగినచికిత్స చేయుట మంచిది. ఈ విరేచనములతో కడుపునొప్పికూడ యుండవచ్చును.

మాచికాయలపొడి 1 తు, బోరు చెక్కలపొడి 1 తు, పచ్చిసేరెడు చెక్కరసము 15 తు, కలిపి దినమున కొకసారివంతున నాలుగైదు దినములు త్రాగించవలెను.

లేక దానిమ్మ చిగుళ్లు 2 గుప్పెళ్లు పెరుగు ఆర్ధసేరు కలిపి త్రొక్కి పెట్టవచ్చును.

పై మోతాదు దినమునకు రెండు పర్యాయముల వంతున నియవచ్చును.

గుడ్డివాడు నిడ్డివాడు నామతోనగూడిరేని పంచమింతిలేక వానివచ్చును.

వాతము

ఈ వ్యాధి వాతశరీరములగల పశువులకు సోకును. విశేషముగా ఎండలలో తిరుగుట వలనను, చొల్లప్పుడు లేమసేలలో పండుకొనుట వలనను, లేక తుంబద్దములవలనను, చూలు కాకముందు ఎక్కువగా తవుడు మేపుటవలనను, ఈ వ్యాధి రావచ్చును. నోటి వెంట చొంగపడును. నోరు దుర్వాసనగా నుండును. చెవులు క్రిందాడవేయును. శరీరము అంత వేడిగా నుండదు. వేడ వేయుజాలదు.

చికిత్స

వాము అరసోలెడు, ఉప్పు చేలెడు, కలిపి త్రొక్కి అర్ధసేరు వేడినీటిలో కలిపి త్రాగించవలెను.

లేక లొంకపొడి 1 తులము, పిప్పళ్ళపొడి 1 తులము, మిరియాలపొడి ½ తులం, వేడినీరు అర్ధసేరు కలిపి త్రాగించవలెను.

గమనిక:— పశువు తలకు మంచి ఆముదము కాచి గోరువెచ్చనిది రాయవలెను.

రొమ్ము నొప్పి

వాతశరీరములగల పశువులకును, బలహీనముగానున్న పశువులకును గర్భకాలములయందు రొమ్మునొప్పి కనబడును. ఈ నొప్పిచే పశువు చన్నులలో దేనికో ఒకదానిమీద గడ్డలేయును. ఆగడ్డ పాదుకువరకు వ్యాపించి చాల బాధచేయును.

చికిత్స

ఆముదము అర్ధసేరు త్రాగించవలెను. తరువాత ఆ గడ్డకు టింక్చర్ అయోడిన్ రాయుము.

లేక వెన్నపూస 8 తులములు, వెలిగారము 1 తులము కలిపి చంటిగడ్డకు రాయవలెను.

తరువాత ప్రతిదినము ఇనుకగాని ఉప్పుగాని వేయించి గుడ్డలో వేసి ఆ గడ్డకు కాపుతో కాపడ తగ్గును. ఈప్రకారము ప్రతిదినము తగ్గుదలకు చేయవచ్చును.

తీగలు వేయుట.

పశువు కటినుండి చీమిడివంటి తీగెలు పడుచుండును. ఆ పాపము మిక్కిలివేడిగా నుండును. పశువునకు వేడిచేసినపుడెల్ల ఈతీగెలు పడుచుండును. వాతరోగముగల పశువు అయిన ఈ తీగెలు తరచుగా పడుచుండును.

స్వాతిగతేశుక్రేయి వాతవృష్టిః

చికిత్స

పటిక లోషన్‌తో పశువుకటిని కడుగుటనుంచిది. 1 తులము ఇంగువ వేడినీటిలో కలిపి త్రాగించవలెను.

పశువు ఈనుట

ఈనుటకు ముందు నొప్పులు వచ్చును. పశువు శాంతముగా నుండలేను. బాధ పడుచున్నట్లు కిందలుచూచును. పిండము తరుచుగా మూర్ఛము తప్పుటకు కారణమేమన:— సకాలమునకు ముందు ప్రసవించుటచేతగాక, ప్రసవించు నొప్పులవలనగాక, దూడ ఉన్నట్టివి టి స్థానమును బట్టియూడ యుండును. పశువు ఈనుటమ సరియైన కారణములు బాగుగా తెలియవు. పిండము క్రమక్రమముగా వృద్ధియగుకొలది యోనియు గుహ్యావయవములు క్రమక్రమముగా మార్పులు కలిగి పిండము బయటకు వచ్చుటకు వీలు పడునట్లు వృద్ధి పొందును.

పిండము వృద్ధి అగుకొలది తల్లికడుపునుండి దూడకడుపునకు రక్తము మొదలగునవి ప్రసరించుట తగ్గిపోవును. ఇంకను వృద్ధిపొందినకొలది తల్లిశరీరముతో సంబంధముండక దూడ విడిగా నుండును.

దూడ బయటకువచ్చుటకు కారణములు.

పశువు యోనిభాగము గుండు కండరములు, నరములు మొదలగు వానియొక్క ఒత్తిడిచేత దూడ బయటికి వచ్చును. ఈకండరములే ఆ యోనిభాగములను ముడుచుకొనుటట్లును, విడిపోవునట్లును చేయును. ఆగర్భాశయము ముడుచుకొని పోవునపుడు నొప్పులు తిప్పుకవచ్చును. దానికి కారణము నరములయొక్క ఒత్తిడియే యైయున్నది. ఇవి నరములు ఒత్తిడిచేయుటవలన కలుగు నొప్పులుగావు వీనిని కష్టపునొప్పులందురు. గర్భాశయము ఒకటి రెండు సార్లు ముడుచుకొని బాధపడిన తరువాత దూడ బయటకు రాక అనేక పర్యాయములు ముడుచుకొని విడిపోయిన తరువాత దూడ బయటకు వచ్చును. ముడుచుకొనుట, విడిపోవుట మొదలిడినప్పుడు పశువు మిక్కిలి బలహీనముగా నుండి నెమ్మదినెమ్మదిగా ముడుచుకొనుట సంభవించును. మొదట బలహీనతకొంది క్రమేణ వృద్ధియగుచు తుదకు తగ్గిపోయి చూడ పడిపోవును. ఈసమయము సమీపించుకొలది యోనిభాగము, పిండము పడిపోవును.

గర్భాశయము ఎక్కువగా ముడుచుకొనును ఆలస్యముమాత్రము తక్కువగుచుండును. ఈ మధ్యమార్గ కలుగు ఆలస్యములో తల్లికిని – లోపలనుండు దూడకును కలుగు కష్టములను తీర్చుకొనుటకు వీలుపడును. అట్లు వీలుపడుచు, ముడుచుకొనుటవలన పిండము బయటకు అతిసులభముగా మార్గమును వెలువరింపబడును. సక్రమముగా వచ్చు బాధ

సమయములో గర్భాశయము సంపూర్ణముగా ముడుచుకొని పోవును. దూపయొక్క తల ఉచ్చబుడ్డలో నున్నపుడు ఒక్కొక్కనెలయందు బయటకు పడుచుండును. లోపలకు లాగు శక్తియే బయటకు త్రోయుశక్తికంటె యెక్కువగును. పిండమును చుట్టుకొని యుండు పొరలు బయటకు వచ్చునపుడు గుండ్రముగ నుండు యోనియొక్క రుట్టుగా మందు కనబడును. పడిపోయిన పిండమునో టి ప్రసవముతో కూడనటువంటి యోనిద్వారము ఒకవిధమైన కొయ్య (ఊబ్బు) లేక ఉచ్చబుడ్డకూడ ఆసమయమందు మిక్కిలి భాగ్యము కలిగించును. కొని ముడుచుకొనుట మానివ సమయములందు మాత్రమని వగులై అంత బాధకరముగా నుండదు. మూసుకొనుట యెక్కువై కొలది పొలుపు బయటకు వచ్చుట ప్రారంభించును. అప్పుడో కొన్ని ద్రవపదార్థము వానిచుండి వెలువడిపోవును. ఆట్లు వెలువడకుండు లోపలభాగమును యోనిభాగమందు పట్టిపెట్టును. ఆరసము, గూడ బయటకు పోవుటపుడు సమ్మర్దకముగా పోవుటకు సహాయముచేయును. ఈ పొరలంగుక మందుగా పగిలినయెడల పిండసవుకిడి అంతగా ప్రసవము కష్టసాధ్యమై మిక్కిలి అవస్థపై ఒక్కొక్కప్పుడు మరణము అపాయకరముగ కూడ తోచును.

ఈనులక్షణములు - చలనములు

ఈనునప్పుడు పట్టుకొలము మాలుగు భాగములుగా విభజించ వచ్చును.

(1) ప్రారంభదశ (3) పిండము బయటపడుట

(2) యోనిభాగ మబ్బుట (4) పొరలు (మావి) బయటపడుట

ఈనునప్పుడు పరిశుభ్రత

పశువు ఈనుటకముందు విశాలమైన సంతులోగాని, గాలివచ్చు పశుశాలగదిలోగాని యుంచవలెను. ఆ గది విశాలముగను, లేను లేదిగను, నున్నము కొట్టించగోడలు గలదిగను ఉండవలెను. పశువు ఈనునప్పుడు యజమాని, నౌకరు జాగ్రత్తగా చూచుచుండవలెను. పశువు ఆరోగ్యముగా నున్నచో నొప్పులు ఆరంభించగనే యోనిమార్గము మండి తీగలు, ద్రవము వెలువడుచుండును. గర్భాశయద్వారమున దలి గోళములలో ఊరిన కొంతద్రవము యోని ద్వారమునందు రక్షక సూక్ష్మజీవులు విస్తారముగానుండును గాన హానికరములగు వ్యాధులను కలిగించు క్రిములు గర్భాశయమున కు ప్రవేశింపకుండ వీరక్షక సూక్ష్మజీవులు వానిని నిరోధించుచుండును.

పశువు ఈనుసమయములో గర్భాశయము చాల ప్రమాదములపై గురియై యుండును. గాన అట్టి అపాయసమయములో ఓషధులు దానిలో ప్రవేశించకుండ చేయుటకు తగిన యేర్పాటులు సృష్టికర్త అమర్చియున్నాడు.

వైద్యునిదగ్గర నుండవలసిన పనిముట్లు

చికిత్సచేయు వైద్యునియొద్ద స్టెతస్కోపు (శబ్దమాపణి), ఒక థర్మామీటర్, ఎనిమాడబ్బా, పొటాషియం పర్మాంగనేట్ లేదా లోమన్, ఒక తుండుగుడ్డ, సబ్బుబిళ్ళ, ఫినైల్ మున్నగు వస్తువు లుండవలెను. పశువున కేదైన అపాయములు సంభవించినయెడల వానికి తగిన సామగ్రి తన వాహనములో తెప్పించిగాని, తాను తెచ్చిగాని తగిన చికిత్స చేయవలెను. వైద్యులకు మట్లలాగు, సగము చేతులుగల చొక్కా, కాళ్లకు బూటులుండుట మంచిది. అట్లు లేనిచో పశువునకు చికిత్స చేయునప్పుడు తదితర దుస్తులు అడ్డమువచ్చును గాన అట్టి సమయములో తగిన దుస్తులుండుటయే మంచిది.

పనిముట్లను, చేతులను శుభ్రముగా నుంచుకొనవలెను.

ఆయుధములతో పని చేయుచలసినప్పుడు వేడినీటిలో వేసి శుచియుంచవలెను. పశువు ఈనిన తరువాత దూడయొక్క కాళ్లగోళ్లను తీయుటకు సిద్ధముగా నుండవలెను. ఆ వైద్యునియొక్క గోళ్లయందు దేమాత్రము మలిన ముండరాదు. తరువాత నెప్పటికప్పుడు చేతులను లోషన్ నీటితో కడుగుకొనుచుండవలెను. ఇంకను చికిత్సచేయు వైద్యునిచేతులు మటికిగా నుండరాదు యోనియందలి విషద్రవ్యములు వైద్యుని చేతులకుగాని, ఉపకరణములకుగాని అంటుకొని యుండిపశువు వ్యాధిని కలిగించు సూక్ష్మ జీవులు యోనియందు ప్రవేశించుట కవకాశము గలదు. గాన చేతులను శుభ్రముగా నుంచుకొనవలెను.

దూడబొడ్డును జాగ్రత్తగా చూడవలెను.

పశువు ఈనుట పూర్తియైన తరువాత ఆ స్థలమునకు తుక్కులనుగాని, కొమలనుగాని కానియకుండ జాగ్రత్తగా చూడుచుండవలయును. ఈగలను, దోమలను అచ్చట మూగనియకుండ ఫినైల్‌లోషన్ చల్లుట మంచిది. దూడబొడ్డును కొమలు ముట్టకుండ చాల జాగ్రత్తగా కాపాడవలెను. ఈనిన తరువాత పశువుకుటి వెంబడివచ్చు రక్తపు తీగెలను కొమలు పాడిచి పెద్దపుండు చేయును. అట్లు పాడుచుటచే పుండులో పూతగులుటడి పశువున కపాయము సంభవించును.

దూడపుట్టిన తక్షణమే అది ఊపిరి విడుచునట్లు కాని ముక్కును, నోటును తుడువవలెను. అట్లు చేసినతరువాత దూడ ఆరవ సారంభించును.

ప్రారంభదశ

ఈనుటకు కొన్నిగంటలకాలము పట్టును. ఒకొక్కప్పుడు సరిగా ఈనవలసిన కాలమునకు కొన్ని దినములు అంస్యముగా ఈనును. ఈనినతరువాత చన్నులు ఒకవిధ

దూరం గుడి కట్టితే దగ్గిరవాన, దగ్గిర గుడి కట్టితే దూరంవాన.

ముగ ద్రవము నిత్తును. క్రమక్రమముగా ఆ ద్రవమే ప్రారంభదశలో పాలుగానూరును. యోనిభాగము డొల్లభాగముగా ఏర్పడును. భూమి యెక్కువగా కనపడును. మృదువుగా గూడ నుండును. దాని లోపలిభాగమునందు పార ఎల్లబడును. ఆ ఎరుపువల నొందిన భాగమును ఒకవిధమగు బంకవంటి ద్రవపదార్థము కప్పియుండును. ఈ మార్పులతో ఉదరము మిక్కిలి వ్రేలాడి అంటుకొనిపోవును.

ఈనకముందు జంతువు మిక్కిలి కష్టముగానుండి, నెమ్మదిగానూ నడచును. అది వచ్చి గడ్డి మేయుచున్న యెడల యెక్కువగా కొన్ని కొన్ని నిమిషము లాగుచుండును. దానికి కారణము యోనిభాగము మూసుకొనుచుండుటయే. అట్టి సమయములందు ఆవైద్యుడు యెడల ఆదరును. ఇంతవరకు పశువును కట్టివేయక స్వతంత్రముగా వదలిపెట్టినయెడల దూరముగా పోయి శాంతముగా నుండు స్థలమును చూచుకొని అచట ఈనుటకు ప్రయత్నించును. ఇదియే సాధారణముగా ఈనుటకుత్పన్నములై యున్నవి. ఒక్కొక్కప్పుడు కొన్నిదినములు కొన్ని గంటలుకూడ గడచి ఈనును. ఇట్టి ప్రసవవేదనలు ఈనెడి దినమునకు కొన్నివారములు ముందుగానే కనబడును.

యోనిభాగ ముబ్బుట

పశువు దీనిని మొదటిదానియంత స్పష్టముగా తెలిసికొనలేదు. జంతువు బాధపడుట చూచి దీనిని కనిపెట్టవచ్చును. గుర్తులే మన కాలితో మట్టి గీచును. మాటిమాటికి పశువు పండుకొనుచు లేచుచుండును. ఏమియు తెలియనిదానివలె అటునిటు చూచుచుండును. యోనిభాగము ముడుచుకొనుట క్రమముగా మొదలుపెట్టి పైనచెప్పిన పశువు మహాశ్చర్యముగా పశువు ఆపివేయును. ముడుచుకొనుటవలన గలుగు బాధచే నిశ్చేష్టురాలై పోవును. దానిన్నిలు దాని బాధను కనపరచును. శరీరము వేడిగానుండును. శ్వాస త్వరగా కొట్టుకొనును. పొట్ట పైభాగము (కడుపు) ముడుచుకొనిపోవును. సామాన్యముగా మూత్రముకూడ కొంచెము కొంచెముగ పోయును. ఈ కష్టసమయమందు యోనిభాగమును పరీక్షించినయెడల దానియొక్క లోపలిభాగము చుట్టుగట్టిగా నుండును. బాధ తగ్గినప్పుడు శాంతి నెలకొనును. ఒక్కసారి వచ్చిన బాధ కొన్ని సెకండ్లు మాత్రమే యుండును. ఒక్కొక్కసారి రెండుమూడు నిమిషములుకూడ నుండును. నొప్పులు ప్రారంభమైన తరువాత 15 నిమిషములు దాటక తల కాళ్ళు మొదలగు అవయవములొక్కొక్క క్రిందిభాగములు తలతో ముందుకు వచ్చును. తరువాత రొమ్మునుభాగము బయటకువచ్చును. మొదట నెమ్మదిగా ఆ యోనిభాగ ముబ్బును. దూడ వెనుకభాగమునుండి వచ్చినపుడు యెక్కువగా ఆ యోనిభాగముబ్బును. దూడ కాళ్ళు, తల ముందునకు వచ్చినపుడును లేక మొడ యెత్తుగా నుండునపుడును కూడ ఉబ్బును. దూడ ఉచ్చబుడ్డ బయటకు రాగానే యోని భాగము క్రమముగా నుబ్బి

తీసుకొను. ఒక్కొక్క దూడకు పెట్టు పశువుపరమ కవలకూడల గర్భపైకప్పుగా ఒక్కొక్క పిండము ఒక్కొక్క సంచిలో నిపసించుకొను. రెండుపిండములు ఒకేపరిమాణము కలిగి యుండును.

పిండముండు చోటు

పిండము లెప్పుడును సామాన్యముగా ముంగుభాగములోనే యుండును. అప్పుడప్పుడు కొంచెము వెనుకభాగములోనికి కూడ తటసి యుండును. ఇట్టి సమయములందు ఒకే దూడకు ఈనుసమయంలో కలిగే రెండు దూడలను ఈనుటయు బహుకష్టమైయుండును. రెండవభాగము మడుచుకొనుట పిండము వడుకొనుట కొకేసారి జరుగును. ఏ పిండము కొంచెము మెత్తనగా ముకుముకొనుదు కనుక దానిని వెంటనే పశువు ఈనును. రెండవపిండము సామాన్యముగా మొదటిదానికన్న రెండుగంటలకాలము ఎక్కువ కుటవర్తును. గర్భాశయము మిక్కిలి శక్తిగలదై యుండును కొన్నిసమయములు, గర్భాశయద్వారము ఈనుటకు బహుగా తనచేతని దూర్చియుంచిన ఈను సమయము గుర్తించుకొనుట, కష్టమైనదిగా కలుగును. తల్లియొక్క ఆరోగ్యస్థితికి కొంచెము సంబంధము తెచ్చుకొనుచుండును. యోనియొద్ద ఎముక ప్రూర్తిగా ఊబ్బినతెరువాతి సకలవిధ కండరములు నొగాసాగి గర్భాశయములోనున్న దూడను బయటికి త్రోయ ప్రయత్నించును. ఈ ధర్మమునిచేయునపుడు అవి రొమ్ముకిపద్ద నుండు కండరములచేతను, పశువు వెనుకభాగమున నుండు కండరములచేతను సహాయము చేయుచుండును.

దూడ క్రిందబడుట

ఈ స్థితిలో బాధలు అతిశ్రమమునను, అతిశ్రమమునను, వచ్చును. గర్భాశయము మడుచుకొనుటలుకూడ ఎక్కువగును. ఆదేసమయమునందు రొమ్ముకిపద్ద నుండు నడుమునుండు చర్మము, ఉదరములోని కండరములను కదలుటకు, లేక ముడుచుకొనుటకు, ప్రారంభించును. పశువు నిలుచుండినయెడల దానియొక్క అవయవము వచ్చినటిని నడుముక్రిందకు తెచ్చుకొనును. నడుమును వంచును. తోకపైకెత్తును. ఎటో చూపులు చూచును. పశువు కొండెనాలుకను ముడుచుకొనును. సాధ్యమైనంతవరకు తిండిలోపలి భాగమునకు ఒత్తిడికలిగించుచు మడతయోనిభాగములోనికి వచ్చుటుల గమనించుకొనును ముడుచుకొనినపుడు ప్రతిసారియు ఊచ్చబుడ్డె గర్భాశయములోనుండి బయటకొంచెము క్రిందకు దిగుచు యోనిభాగము బయటవచ్చి తిత్తిలాకనపడును. వీమ్మట యోనిభాగమునుండి ఊచ్చబుడ్డె ప్రూర్తిగా బయటకు వచ్చును. దానియొక్క లోపలి మరికొపదారమంతయు కొంతవరకు పోవును. తిరువాతి మూడవయొక్క రొమ్ముభాగము మొదలగునవి బయటకు వచ్చినపుడు యోనిభాగమునుండి ఊచ్చబుడ్డె మాయము అడ్డము లేకుండ నుండునట్లు ప్రూర్తిగా పడిపోవును. ఇవి జరుగుటకు ముందే దూడ పైభాగమున నున్న పొరలు పగిలిపోవును.

ఆ గడ్డివేసి ది, ఆ తెల్ల ఎంత తోడెల్లున్నా.

ముందు కాళ్లుతల వచ్చుట

మొట్టమొదట కూడయొక్క ముంగుకాళ్లును, ఆ భాగమున నుండు కండరప్రదేశములును బయటపడి వచ్చును. అప్పుడే యోనిభాగ మింకు మిందుగ పెద్దదగుచుండును.



పెద్దపెద్ద జంతువులందు పాడములు ముంగు వచ్చి కిం భాగము మాత్రము తరువాత బయటకు వచ్చును. మాంసభక్షక జంతువుల విషయములలో తల పెద్దదగుటచే ముందు

కార్తె ముందిరి ఉరుమినా కార్యము ముందిరి పడినా చెప్పుతుండి.

పడ్డాడు. తరువాత ముందుభాగపు అవయవములు రొమ్మున్నిండుగా పరుచుకుని కైటకు పడ్డాడు. ఒక్కొక్కప్పుడు ఆరుడుగా దూడయొక్క వెనుకభాగము బయటపడు సమయములలో రెండు వెనుకకాళ్లు ముందు కనపడును. తరువాత తదితర అవయవము అన్నియు బయటకు వచ్చును. సామాన్యముగా యోనినుండి దూడతల బయటకు వచ్చి నపుడు తరువాత భాగము రాక కొంచెముగును. ఎందుచేతనగా తలతరువాత భాగము మిక్కిలి లావై యుండుటచేత అది బయటకు వచ్చుటకు యోనిభాగ మింకను ఎక్కువగ ఉబ్బువలసిన అత్యవసర ముండుటవలన, అట్లు ఉబ్బుటకు పీలు గలుగుటకు కొంత ఆలస్యమగును. తల బయటకు వచ్చిన తరువాత రొమ్మున్నభాగములును, భుజములును, పాత్తికడుపు లోపలవరకు వచ్చును. అందుచేత సప్పుడు పశువుయొక్క ఆ భాగము మిక్కిలి లావుగ ఉబ్బరముగ కనబడును. అప్పుడే ముడుచుకొనుటలు ఎక్కువగను, అతి బలీయముగను కలుగుచుండి తరువాత దూడ ఒక్కసారి బయటికి బడును. ఆసమయం దిదివరకున్న బాధ ఎక్కువగును. పక్క పీల్లి ఆటువంటి సమయములందు ఆరదును. రొమ్మునకు తరువాత భాగము బయటకు వచ్చుటకు కొంచెము సులభముగనే యుండును.

ఈనిన వెంటనే పశువుచేయువని

అన్ని పశువులు నొకేవిధమును స్థితిలో ఈనజాలవు. గుట్టము, ఆవు, గొట్టె మొదలగునవి సామాన్యముగా నిలబడియే ఈనును. ఒక్కొక్కప్పుడు ఆవు పరుండి ఈను సమయములో నిలబడుటకు ప్రయత్నించును. పశువు అట్లు నిలుచున్నపుడు వెన్నెముకపై ఆధారపడుచు శరీర మంతయు ప్రక్కకు వంచి శరీరపుముందుభాగపు అవయవములను రొమ్మున్నిండి ప్రక్కకు లాగుకొనుచు వెనుకకాళ్లను పొట్టక్రిందకు లాగుకొనుచు నుండును అట్లు చేయుచు చాలశ్రమపడుచు మిక్కిలి శ్రమనొందిన తరువాత చాల సేపున్నదిగా నిలబడును. దూడక్రింద పడగనే, తల్లి దూడమీదనుండు పొరలను దీసివేసి బొడ్డుత్రాటిని నాకి తీసివేయును. దాని నాలుకతో దూడయొక్క శరీరమును శుభ్రపరచును. దూడను సరియైనస్థితిలో నుంచి తనచన్నులయొద్దకు దానిని ముక్కుతో నెట్టును. తరువాత దూడను పాలు తడుపుకొనును.

ప్రసవకాలము - బొడ్డుత్రాడు

ప్రసవవేదన కాలము అనేకవిధములుగా పశువుల సాంప్రదాయమునుబట్టియు, అయాసమయములనుబట్టియు, పరిస్థితులనుబట్టియు నుండును. ఆవు ఒకగంట లగాయతు రెండుగంటలలో ఈనుట పూర్తియగును. ఒక్కొక్కసారి 15 నిమిషములలోనే జరుగును. ఒక్కొక్కసారి ఒకటి రెండు దినములవరకు జరుగును. ఆవుమాడ బొడ్డుత్రాడు మిగుల పరచగ నుండును. ఒక్కొక్కప్పుడు ఆ బొడ్డుత్రాడు దూడ క్రిందపడకమునుపే పశువుయొక్క యోనిభాగములోనే తెగిపోవును. ఒక్కొక్కప్పుడు ఆబొడ్డుత్రాడు గట్టి

వర్ణలేమికి ఉరుములు ఎక్కువ.

గను బలముగ నున్నప్పుడు ఆట్లు తెగిపోక పొరలచేత కుట్టబడి దూడ క్రిందపడుపర్యంత నుండును. అప్పుడు ఆవు ఆశ్చర్యయుతమగు సహజజ్ఞానముచే దూడను పరిశుభ్రముగ తుడుచుచు ఆ బొడ్డుత్రాటిని తీసివేయును. బొడ్డునుండి రెండంగుళముల తరువాత బొడ్డుత్రాడు తెగిపోవును. ఒక్కొక్కప్పుడు 5, 6 అంగుళముల వరకు తెగిపోవును. మనము కత్తితోగాని లేక కత్తెరతోగాని దానిని కత్తిరించినపుడు యెట్టి ఆపదయు రాజాలదు. మిగిలియున్న భాగము బొడ్డునంటియుండి క్రమక్రమముగా ఎండిపోయి చివర కూడిపోవును.

మా వి ప డు ట

పిండసంబంధముగు పొరలు లేక మావి యుపుశయనుండి పడిన తరువాత బయటకు పడును. కొన్ని కొన్ని కేసులు మాత్రము వానియొక్క బలమును బట్టియు, వృద్ధత్వమును బట్టియు, బలహీనతనుబట్టియు మూడుపదుకులుగా పడుచుండును. దూడ క్రిందపడిన వెంటనే గర్భాశయము అతి త్వరితముగా శక్తివంతము ముడుచుకొనును విడిపోవుచుండును. ఈ సమయమందు యోనియొక్క లోపలిభాగపు ఘనపరిమాణము కర్రిమముగ తగ్గును. యోనిభాగములోనికి అచటనుండు వగలైన ఎముకలద్వారా కొన్నిదిగ వచ్చుచుండును ఆ పిండపు పొరలను లేక మావిని బయటపడ స్వేచ్ఛగ రాకియక కొక్కిపట్టుచుండును. అదే సమయములో పొట్ట వెన్నుభాగముల యందుండు కండరములు అప్పుడప్పుడు వీండము క్రిందపడునట్లుకుంచు ప్రయత్నము చేయును, దూడయొక్క బొడ్డుత్రాడు చుట్టుకొని పోవుటచేతను, ఆ మావి గర్భాశయములోనుండి యోనిభాగములోనికి ఈడ్వబడును. అప్పుడప్పు డా మావితోగూడ పలుపు గుండెప్రక్కనుండు రక్తము కొంచెము కొంచెముగా వచ్చుచుండును. ఇట్టి రక్తము నాపుటకు అప్పుడప్పుడు సంకోచించు గర్భాశయపు ముడుచుకొనుటలు కొంతవరకు ఆపుచుండును. 24 గంటలలో మావి పడనియెడల వెంటనే తగు చికిత్సచేయుట లెస్స. ఒకేసారి మూడు కిను పశువులు కవలదూడలను కనునపుడు పెందట మూడవ వెంటనే మావి బయటపడవచ్చును. అవి సరియైన తోవలో లేకపోవుటచేతనే అట్లు చిక్కులు తటస్థించుచుండును.

మావిని తిననీయరాదు

మావిని పశువును తినకుండునట్లు కాపాడవలెను. మావితిన్న పశువుకు ఊపిరి తిరుగకుండ నుండు చిహ్నములు కనబడును. ఆవు ఈతగనే సాధ్యమైనంతవరకు దూడ పడినతరువాత మావిపడుట చిక్కులు అనవసరము. అట్లు మావియొక్క యోనిభాగమందే నిలవయున్నయెడల ఒక విధమైన వ్యాధి కలుగును. మావి పడగనే యోనిభాగము తనంతటదియే ముడుచుకొనిపోవును. తరువాత పశువు సుఖముగా నుండును. యోనియొక్క ఘనపరిమాణము వెంటవెంటనే తగ్గి మూల వెనుకటిదశకు ఎన్నడును రాదు. యోనిభాగములో నుండు బంకపదార్థములతో గూడిన పొర దాని సహజస్థితిలోనికి

వానినుండు ఏమిమా మాటమున్ను ఏవిధానా తుడిచిపెట్టగు.

పచ్చుట. దొనికియొక్క లోపలిభాగము పెంటనే ముడుచుకొనును. ఇంక నా భాగములో నుండు ఎముకలు కొన్ని దినములలో ముడుచుకొని పోవును.

మేయి దిగుట

చూడిపశువును సరిగా మేపకుండుటవలనను, దుర్బలత్వమువలనను, వాతరోగము వలనను, ఆతికాశవలనను ఈ మేయి కనపడుచుండును. ఇది చాల ప్రమాదకరమైనది. ఈ మేయిలో అనేకరకములు గలవు. చూడిపశువులకు ఈ మేయి కనపడగనే చాల ఆందోళనపడుచుందురు. ఈ మేయి దిగిన చూడిపశువుకు చికిత్స లెంతమాత్రము చేయరాదు. చికిత్సలు చేయవలెనని కోరికయున్నచో మీ తాలూకా వెటరినరీడాక్టరు గారిని కనుగొనుడు. కాని తెలిసి తెలియని వైద్యము చేయరాదు. అట్లుచేసిన పిండమునకు అపాయము కలుగును. ఈ మేయి తొలినరదువాత కొన్ని పశువులకు కనబడును. మరికొన్నిటికి చూలులోనే తటస్థించును. కాని పశువు తొలుటపడుండు ఈ మేయి ఆటంకము కలిగించి పశువున కపాయము సంభవించును. ముప్పుకుండును. ఇంకను భరింపరాని నొప్పులుకూడ నుండును. కాబట్టి ఆది యేజాతిలో చేరినదో తెలిసికొని తగిన చికిత్స చేయవలెను.

గరిమేయి

మనకు గడ్డిలోయు కొడవలికమ్మ (గరపు) యేమాదిరిగనుండునో ఆమాదిరిగనే ఈ గరిమేయి యుండును.

సొరమేయి

ఇది సొరకాయ ఆకారముగ నుండును. ఈ మేయికి మధ్యగాగాని, ఒకప్రక్క నుంచిగాని ఒక మెత్తని జీరయుండును. ఈ జీరగలభాగము పశువు దిన్నెముకతో తిన్నగానుంచి లోపలికి తోయవలెను. లేనిచో మరల పెంటనే వారును.

గుండ్రమేయి

ఇది కొబ్బరికాయ ఆకారముగ నుండును. దీనికిని సొరమేయివలె జీరయుండును. పైవిధముగనే చికిత్స చేయవలెను.

బల్లి ఆకారపు మేయి

ఇది బల్లిఆకారముగా నుండును. ఇంకను పనసమేయి, మిడిమేయి మొదలగునవి గలవని ఆయుర్వేద పశువైద్యులు చెప్పుదురు. ఇటువంటివి తటస్థించినప్పుడు అనుభవముగల వైద్యునితో జాగ్రత్తగా తగిన చికిత్సలు చేయించవలెను.

ఊరిమిన వాన తురపుకమానదు.

చికిత్స

మేయిని స్వస్థానమునకు త్రోసి సీసా దూర్చి కట్టుకట్టవలెను. మూడు రోజులును దినములుంచి తీసివేయుచువలెను.

లేక ఏటవాలుగా వేళ్ళ త్రవ్వి అగోరి వైపుభాగమున పత్తువుచేయి దిగువభాగ ముున్న, తలక్రింది భాగమునకు నుండవలెను. ముందు మేయి స్వస్థానములో త్రోసి ఆరుతూర్పు నల్లో కొన్నిదినము లుంచవలెను.

లేక ముందు సందివర్ధనపుప్పులు తెచ్చి గిడ్డెకు రసము తీసి ఆమేయికి రాది సరియైన స్థానములో నుంచవలెను. సందివర్ధన రసములో పిసలాగిచేయు శక్తియున్నది. ఆమేయి మరి కొన్నిగంటలలోగాని, కొన్నిదినములలోగాని మరల కదుపడవచ్చును. అప్పుడు మేయిని త్రోసివేసి బద్దలు చెక్కి మానమునకు కట్టిన మురలరాదు. తరువాత ఒకటిరెండు దినములకు బద్దలు తీయువచ్చును. కొందరు మేయిని త్రోసివేసి మానమును కట్టుదురు. ఇదిచాల మూర్ఖత్వపు పని - మంచి బద్ధకితుడు.

మేయిత్రోసివేసిన తరువాత

కల్లతుమ్మాకు పసరు ఆరసోలెను, పాలు ఆర్ధసేరు, ఇంగువ 1 తులము కలిసి చానిలో ఎర్రగా కాచ్చి ఒక కంకరరాయి వేసి మడల తీసి త్రాగించవలెను. ఆంతేకాక సొప్పులు తగ్గేంచో 3 డ్రాముల సారాయి లోపలికి త్రాగింతుము.

మూవిపడకుండుట

పశువు ఈదుకొని పోవుసప్పుడును, చాలసేపు సొప్పులు పడి యీనినప్పుడును నీరసపిత్తిలో నుండి చాలినంత బలము లేమంటవలనను, బలము లేని మూలి పశువు లకును, గర్భస్థిత్తి ముడుదుకొని పోవుట వలనను, గర్భస్థిత్తికండములలో బలహీనత వలనను మూవిక్రింద పడక నిలిచిపోవును. పశువు మూలమూతుండి మూవి కొద్దిగా క్రిందాడును. కాళ్ళు చేలమీద కొట్టుకొనుచుండును. తోక ఆడించుచుండును. ముష్కరుండును. మూవి నిలువయున్న యెడల త్రుళ్ళి దుర్వాసన వేయును. వెనుకభాగము పైకి లేపలేము. సరిగా పశువు నిలుకుండలేదు. కనుగుంటలు విడుదును. తొగలు మానము చుట్టు ముసురును. మానమువెంబడి తుప్పు పడుచుండును. మూవి కుళ్ళుటవలన శరీరము కమితబాధ కలుగును. ఈ చెడిపోయినదియు, త్రుళ్ళినదియునగు మూవియొక్క సారము శరీరమందు ప్రవేశించి సెత్తురును చెరచును. అందువలన జ్వరము, గిడ్డలు లేదుట మున్నగు వ్యాధులు సంభవించును. జ్వరము తగిలిన తరువాత పాలుకుండు లేమ యుండదు. పాలుండవు. కల్మషము విలిచిపోయి మిగుల బలహీనముగా నుండును.

కర్ణాటకము బిందిస్తే పెరకొటకము మూలతత్వము.

చికిత్స

పశువు ఈనిన తరువాత కొంతకాలము వరకు మావిపడకపోయినచో తగిన చికిత్స చేయవలెను. అయినను 24 గంటలవరకు లేక ఆంతకన్న కొంచె మాలస్యముగా కూడ ఏ దుర్గుణము లేకయే మావి పడుట పశువులలో కలదు.

1½ దినము కంటె మావి నిలువయున్నయెడల నువ్వులు అర్ధసేరు, వేడినీరు కలిపి త్రాగ్కి త్రాగించినచో అది క్రిందపడును.

లేక తాడికాయలు 9 తు, మంచిబెల్లం 10 తులములు కలిపి పెట్టవలెను.

లేక పులిసినచల్లలో కందనూరి కలిపిపెట్టవలెను.

లేక ఉడకబెట్టిన సజ్జపిండి 1½ సేరు, మంచిబెల్లము ఆరకేజీ కలిపి తొక్కి పెట్టవలెను.

లేక కొండకాయలు 15 లేక 25, నువ్వులు 10 తులములు, వరిగంజి సేరు కలిపి త్రాగించవలెను.

పై పదార్థములను గుగ్గిళ్ళుగా మావి క్రింది గుర్వాసన వేయుచున్నయెడల అము తము అర్ధసేరు త్రాగించినచో పడిపోవును.

మావిని తీసివేయుట

పశువు యోనిద్వారమున చేయి జొనిపి మెల్లగా గర్భకోశములోనికి పోనిచ్చి మావిని పట్టుకొని బయటకు తీసికొనిరావలయును. చెయ్యి లోపలికి పోయినందున గర్భకోశము ముడుచుకొనుకొద్ది గట్టుగా నుండును. అందువలన మావి వెలుపలికి వచ్చి రక్తము నిలిచిపోవును. ఈ సూత్రముకూడ నీకు తెలియని యెడల ఒక ఆముకు పొడవుగల సన్నని బద్దలు రెండిని తీసికొని వ్రేలాడుచున్న మావియొక్క చివరను, ఆ రెండుబద్దల మధ్యనుంచి ఆ బద్దలయొక్క చివరలను రెండుచేతులతో గట్టిగా పట్టుకొని ఆ మావిని ఆ బద్దలకు చుట్టవలెను. ఇట్లు చేయగా ఆ బద్దలు కరివద్దకు వచ్చును. అంతట మెల్లగా లాగుచు ఆ విధముగా చుట్టవలెను. కఠినముగా లాగరాదు. ఎంత తేలికగా లాగిన అంత మేలు కలుగును. నెమ్మదిగా లాగినయెడల మావి రాకబద్దలకు చుట్టుటకు వీలులేని యెడల అంతటితో ఆ దినము లాగివేయుట మానివేసి మరుసటిదినమున తిరిగి ప్రయత్నించవలయును. మావిని తీసివేసిన తరువాత పశువునకు చక్కని కలగుటకు గంజి పోయవచ్చును.

ప్రమాదములు

గర్భము బాగుగా పృష్టిజెందినతరువాత పశువుయొక్క ఉదరము బిగిసి కదల మండుట, కడుపులో రాయివలె త్రిప్పినట్లుండుట, కూల, గర్భము చలనరహితమగుట,

---

పడమర మెరిస్తే పని అయినా ఖిల్లెకు దిగదు.

గర్భవేదనలు గలుగజేయుచుండుట, యోనిమార్గమునుండి గర్భోదకాదులు స్రవించుచుండుట, నేత్రములనుండి నీరుకారుట, ఆయాసముగా నుండుట, శరీరము ఉబ్బుట మున్నగు లక్షణములున్న లోపల దూడ మరణించినదని తెలిసికొనవలెను. పిండమునకు వాళ్ళ,



పిత్త, కఫము లావరించుటవలనను, దెబ్బలు పగయిరా తగులుటవలనను, తదితర కారణములవలనను, లోపల పిండము వికృతాకారముగా గాని, తదితర ఆకారములుగాగాని యుండును.

శస్త్రికము దెబ్బతగిలి వంగుటవలన గాని, వాతముచేత వంగుటవలన గాని, లోపల దూడ చైతన్యము వచ్చుటకు కష్టముగా నుండును. గాన జాగ్రత్తగా ఆలోచించి దూడను లాగవలయును.

చచ్చిపోయిన దూడను వెంటనే తీయకపోయిన పెద్ద పశువునకు అపాయము కలుగును. జీవముతోనున్న దూడను అజ్ఞానముచేత చచ్చినదని తలంచి శస్త్రముచేసి అటు నిటు లాగినచో దూడ, తల్లిగూడ మరణించును. గాన జాగ్రత్తగా ఆలోచించి చేయవలెను.

ప్రాణముతోనున్న దూడ యోనికడ్డముగా తగులుకొనిన చేతిని నెమ్మదిగా దూడ నోటిలోనికి పోనిచ్చిన చేతివేలు నాపును. అట్టి సమయములో జాగ్రత్తగా దూడను తీసినవాడే పశువైద్యాచార్య డనిపించుకొనును.

దూడ లోపల చచ్చి బాధపడుచున్న దాని శస్త్రముచేసి తీయుట చాలా కష్టము. యెందుచేతనన యోని, యశృత్, ప్లీహ, పేగులు, గర్భాశయము వీటి మధ్య భాగమున బాధలులగజేయుచుండ, వాటిని ముట్టుకొనకుండ శస్త్రము చేయరాదు. మరియు ఆధోగతమైన దూడను ఊర్ధ్వమున బంధించుట, గర్భాశయమునకు అడ్డము పడిన దూడను ఆధోముఖముగా తీయుట, ఒక ఆంగమునే కోయుట, అవసరమున్న అన్ని అవయవములను కోయుట, యోని ముఖద్వారమును కోయుట, చాలా కష్టము గాన పశువు యజమానికి చెప్పి శస్త్రనికిత్స చేయుట మంచిది కాని బాధ్యత వైద్యుని మీద పెట్టరాదు. ఈ కష్టములన్నియు వారు చూచుటనే కొందరు ఆక్షేపించుదురు. ఆవుసరమున్న పిండము యోనికి అడ్డు తగిలి ఈ గ్రంథములో మాపించిన పటముల ననుసరించి దూడ తలను ముక్కులుముక్కలుగా నరకవలసివచ్చును. ఆవుసరమున్న దూడ నన్ని భాగములను కోయవలసివచ్చును గాన వైద్యుడు జాగ్రత్తగా ఆలోచించి చేయవలెను. పెద్దపశువు ప్రమాదకరి ఆయుర్మానముగా నున్నప్పుడు వైద్యుడు చికిత్సచేయకుండుట మంచిది.

గ్రామాలలోనుండు పశువైద్యులలో చాలా మోసగాళ్ళున్నారు. కాని తెలిసి తెలియనివారు పశువు యోనిలోనికి రోకళ్లు దూర్చియు, పిండముపై మోము, గ్రాహ్లు బలపడకముగా లాగుటయు నాలుగైదు గంటలు తాటాలుపడి మహా వైద్యుల బిగరకు పచ్చుదురు. మేము మాత్ర మేమి చేయగలము. అనుమానముగానున్న చికిత్స చేయకుండుట మంచిది. ఎందుచేతనన భాగపుచికిత్సయు వాచి వాతము కూరుకొని దూడ, పశువు చనిపోవునపుడు శాస్త్రపుమాత్రము దోషమా! కాదు! ముమ్మాటికి కాదు. అట్టి వాటిని చికిత్సచేయుక తప్పించుకొనుట మంచిది.

పడమట పార్వతీపట్టణం పేరుమువస్తే పర్వతాలు తెగబడుస్తుంది.

గర్భకోశ చీలిపోవుట

గర్భకోశ పగిలిపోవుట వలన పశువున కపాయము సంభవించును. సామాన్యముగా అన్నిపశువులకు నిట్లు పగిలిపోదు. రెండు మూడు దూడలను కనుటవలనను గర్భవైకల్యమున కండ్లు బిడ్డ పెద్దదిగ పెరిగియుండుటవలనను, నిండుచూడినిండ పొత్తి కడుపునకు దెబ్బతగులుటవలనను గర్భకోశ పగిలిపోవచ్చును.

అప్పుడు పశువు యోనిద్వారమునుండి రక్తస్రావము వెడలుచుండును. ముందుగా వచ్చునొప్పులు ఆకస్మికముగా నిలిచిపోవును. శరీరము శీతలమునకు వచ్చును. వాడి రుగ్మలతగా నుండును. ఎగశ్వాసపీరి కలుగును.

చికిత్స

ఇట్టి అపాయకరమైన సమయములో వైద్యుడు అతిధైర్యముతోను, మెలకువతోను ఆలస్యముచేయక కర్తవ్యమును చేయుట మంచిది. గర్భకోశ పగిలి దూడ గర్భములో నున్నయెడల పట్కారుతోగాని, లేక యేదైన సదుపాయమైన ఆయుధముతోగాని బయటకు తీయవలెను. ఏసమయములో యేపనిముట్టు ఉపయోగించవలెనో చూచి జాగ్రత్తగా చేయవలెను.

కవలదూడలు

కవలదూడలు పుట్టుట చాల అరుదు. మూడు దూడలు పుట్టుట మిక్కిలి అరుదు. ప్రతిదూడయును వేరువేరు సంచులలో నుండును. జననము చాల ఆలస్యముగానగును. ఈ దూడలు ఆత్రబఱకముగా నుండక సన్నగిలియుండును. రెండుదూడలు వస్తికము (శ్రోణిభాగము) దగ్గరకు వచ్చినప్పటికి కష్టప్రసవము కలుగును. ఈ ప్రసవములో గర్భకోశ రంధ్రము మూయదుగాని, దూడ వెలుపలికి వచ్చు మార్గమున నిరోధము కలుగును. అప్పుడు తయుటకు కష్టముగా నుండును. ఒక దూడ పుట్టినతరువాత నొప్పి నిలిచిపోయి మరొకటి పేరొకటి కలుగును. కొన్నిసమయములలో ఒక దినము లేగిన తరువాత మరొకండు పుట్టుటయు కలదు. గర్భరంధ్రమునందు రెండు తలలు ఇరుకు గాని తయుట కష్టమైనయెడల శస్త్రమును చేయవలసివచ్చును. పశువ్రయోనిలోనుండి మన చేయి దోపగానే పిడము యొక్క చివరభాగమువరకు పోవునట్లు నిర్మింపబడియున్నది. మనచేయి పెట్టినవెంటనే ముందు బరి యెముకలుగాని, ఎగుపగానుండు ఎముకలు గాని, ఎదురుగా వెనుక ఎముకలుగాని, రెండు ముంగుఎముకలు గాని; లేక రెండు కాలును, ఆయగాని కనపడును. లేక పాదములుగాని, ఒకటో ఒకటలగాని కనపడును. ఆరంభములో చేయి పెట్టగానే కవలదూడలైన సంగతి కనుగొనుటకష్టము. జాగ్రత్తగా చేతితో తాకి పరీక్షించి కనుగొనవలెను.

మళ్ళి బిందిస్తి మదురిమోద కట్టి ఆయినా పండుతుంది.

ఒకదూడయొక్క కాళ్ళు, రెండవ దూడయొక్క తల కనబడిన యెడల ఈ భాగములు ఒకేసిండమునకు చెందిన వని తెలిసి కొనుటకు జాగ్రత్తగా పరీక్షించవలెను. కొన్ని సమయములందు రెండు దూడలు పస్తికము దగ్గర కలసి యుండుటచే వాటిని విడదీయుట మిక్కిలి దుర్లభము. కవలదూడల రెంటిని ఆరంభములో చేయి పెట్టిన వెంటనే తప్పక విడదీయువలెను. లోపల చేయి పెట్టినప్పుడు ఒక పిండమును సుముపైన దారముతో కట్టియుంచి రెండవ దానిని జాగ్రత్తగా గర్భాశయములోనికి లాగవలెను. అట్లు లాగినపుడు ఒకదూడ బయటికి వచ్చును. ఈ విధముగా రెండవ దానిని కూడ సెమ్మదిగా లాగిన సుఖప్రసవము కలుగును.



రెండుతలలుగలదూడ

వికృతాకారము గలవి సెమరుపేయు జంతువులలోనే కలుగుచుండును. సాధారణ్యముగా కుంది, పిల్లి మొదలగు జంతువులలోకూడ కలుగుచుండును. రెండుతలలుగల దూడ పుట్టినప్పుడు ఆది బ్రతుకుట చాలకష్టము. లేక కొన్నిదినములుండి చనిపోవచ్చును. అనేకగ్రామములలో యిట్టిదూడలు పుట్టినపుడు ఆ యా గ్రామస్థులు వినోదముగా చూచుచుందురు. మరికొందరు ఆదూడ ఒట్లు పుట్టుటవలన ఆ పశువు యజమానికి, పశుశాలకు నష్టము సంభవించు నను యుద్దేశముతో ఆ దూడ చచ్చిన తరువాత గ్రామములో ఉత్సవము చేసి దానిని పాతిపెట్టుదురు.

పడమట కొరుడు పడ్డితే పందెల్లిమీద పరి పండును.

ఈ దూడ సామాన్యముగా 50 నిమిషములవరకు బ్రతికియుండుటయు కలదు. ఈ దూడ పుట్టుక చాలా కష్టప్రసవముగనే యుండును. కొన్ని కొన్ని దూడలు బయటకు రాలేక పశువులు చాలా విపరీతముగా బాధపడుదుండును. ఎంచేతనగా ఆ రెండు తలలయొక్క ఆకుపు మెడయొద్దగాని, పుట్టెయొద్దగాని నుండుటచేతను, ఒక తల ముందుపక్క, మరియొక తల వెనుకపు నుండుటచేతను కష్టముగా తోచును. ఈసమస్య ముఖభాగమే ముందర వచ్చుట విధియై యున్నది. ఆట్టి ప్రసవసమయమున దు యోనిని పరీక్షించినయెడల కారణము తెలిసికొనగలము.

చికిత్స

ఇటువంటి కష్టప్రసవము కలిగినపుడు దూడనుకోసితీయుటగాని, లేక ఆ యోని భాగము కోసిగాని దూడను తీయవలెను. ఒక్కొక్కప్పుడు ఒక తలనుగాని, రెండు తలలనుగాని నరికివేయవలెను. రెండు భుజములు కపాలమువద్ద కలిసికొని యున్నపుడు శస్త్రచికిత్సచేసి ఆ రెంటిని విడదీయవలెను. ఒక తలను ఒక మెడను వీలైనంతవరకు క్రిందకు వచ్చునట్లు సరుకవలెను. కొన్ని కొన్ని సమయములయందు అతిజాగ్రత్తగా నేర్పుతో, సమయానుకూలముగా పిండమును లాగుటవలన సుఖప్రసవము కలుగును.

రెండుగా వికృతాకారములగల రెండు పిండములచే కూడియుండును. అవి ముఖ్యముగా ఆవులయందు కలుగును. సామాన్యముగా గొఱ్ఱెలయందును, పందులయందును, గుఱ్ఱములయందును మిక్కిలి అరుదుగ కలుగును. చూడిని గుర్తించుటకు:- పశువు శరీరము పెద్దదిగా నుండుటయు, రొమ్ముకుభాగము, లొంటిభాగము ఇవి రెట్టింపు లావుగను, పెద్దనిగను కనబడును. సామాన్యముగా అవి ప్రసవించు కాలమందు మిక్కిలి కష్టము సంభవించును. అరుదుగా సుఖప్రసవము కలిగి దూడలు జీవించుటగూడ కలదని కొందరు శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు.

దూడ అడ్డము తిరుగుట

తల ముందుభాగము నుండిగాని, వెనుకభాగము నుండిగాని క్రమముతప్పుట, డెక్కలభాగము తల్లియొక్క వెన్నెముకవైపుకు తిరుగుట మొదలగునవి సాధారణముగా జరుగుచుండును. ఈ పరిస్థితులు సంభవించినపుడు పశువుకు ముఖ్యముగా గుండెబరువు అను వ్యాధి కలిగించి మూత్రాశయము గర్భాశయము పగిలిన తరువాత ములాశయమునుండి పిండము వచ్చును. ఇట్లు పశువులకు కారణమేమన, ఈ భాగములోనే పిండము సామాన్యముగా అడ్డముతిరుగుటవలన మూత్రాశయముమీది వచ్చుటచేతగాని వేరొకటి గాదని భావించవలెను.

మిన్న కలిగినా కన్న కలిగినా కారకమూనాదు.

కారణములు

పిండము వెన్నుభాగముతో నున్నయెడల ముందు బరియెముకలు యోనిలోనికి వచ్చుటయు, పిమ్మట మనచేతికి రొమ్ముక తగులును. రొమ్ముక పైభాగము పెడ యొక్క ముందుభాగము శ్వాసనాళముతో అంశాస్థులకు పెడకు నడుమనున్న భాగము



ఊడిగ ఉత్తిరించును.

కట పోవును, లేక ప్రక్క వైపునకు జారవచ్చును. డొక్కయొక్క ముందుభాగము తల్లియొక్క వెన్నెముక (యోని) వైపునకుండును, లేక పంకరగా తిరిగియుండును.

పిండముయొక్క వెన్నెముకనుబట చేతితో సరిచేసి ఉపయోగించిన యెడమ దూడ సరియైన స్థానమునకు వచ్చును. దూడయొక్క తల యోనిలోనికి రానియెడల మరల చేతితో జాగ్రత్తగా తట్టవలెను. మనము యేవిధమైన ఆటంకములు లేకుండ చేయుపెట్టి ముందు పాదముల భాగము పట్టుకొనిగాని, లేక కట్టిగాని పెనుమ్మిగా త్రిప్పుచు యోని వద్దకు తీసుకొని రావలయును. ఇట్టి సమయములలో దూడను కోసి తీయుటవు ఎక్కువ అవసర ముండెడు. అట్లు కోసి తీయుటవలసివచ్చినయెడల చివరవు కష్ట ప్రసవ సమయముందు మాత్రము ఆపరేషన్ చేయవచ్చును. ఆపరేషన్ చేసినప్పటికి ఈతకపోయినయెడల సాధ్యమైనంత త్వరలో మత్తుమందిచ్చి మూర్ఛపోవునట్లు చేయవలెను.

గర్భమునందు దూడ చనిపోవుట

దూడ గర్భమున మరణించినచో పశువుశరీరము జ్వరము కలుగును. వణకుచుండును. కడుపులో ఆరాటము కలుగును. పశువు విడువడు ఊపిరి గురగురగా నుండును. శరీర వేడిమి తగ్గును. కడుపు సరిగ్గా పడలును. గర్భనొప్పులు ఆరంభమైనయెడల యోనిలో నుండి రక్తము మిశ్రమమగు దుర్గంధద్రవము కారుచుండును. కడుపు ఉబ్బును. పశువు డొక్కలుబ్బును. ఈ గుర్తులన్నియు పరీక్షించి లోపలి దూడను లీకిచేయు లెను.

అతివేగముగా ఈనుట

కొన్ని పశువులు అతివేగముగా ఈనును. పాలములపు మేరకు గోలిస్తుకును, చెరువులలో నీటి త్రాగుటకు పోవునపుడును ప్రసవచిహ్నములు కానరాకయే ఒక్కసారి పచ్చి వెంటనే దూడను పెట్టును.

ఇటువంటి సమయములందు చాలా జాగ్రత్తగా ఆ పశువును కాపాడవలెను. లేనిచో వేదైన అపాయము పశువుశరీరమునకాని దూడపగాని సంభవింపవచ్చును.

అకాలప్రసవము

దీనినే ఈనుకొనిపోవుట లేక అకాలప్రసవమందురు. పశువులలో అకాలప్రసవము చాల ఎక్కువగా తటస్థించుచున్నది. అకాల ప్రసవమునగా పశువు గర్భస్థితిలో దూడ కదలుట ఆరంభించినది లగాయతు 5 లేక 8 నెలల మధ్య ఈనుట. మొదటి కాన్పు ఈనుకొనిపోయినతరువాత తదితర కాన్పులపు ఈనుకొనిపోవుటయూ కొన్ని పశువులలో గలదు. సామాన్యముకన్న ఎక్కువగా మేపిన ఎడల ఈ అపాయము తప్పక వాటిల్లును.

ఉడుమరపు పార్శ్వపిట్టంత మేఘము నడిస్తే పాతాళం ఒద్దిక్కొట్టుతుంది.

కడుపుమీద దెబ్బతగిలినను, చెడిపోయిన మేత తినినను, గర్భము దాల్చినపిమ్మట మగజంతువులతో సంపర్కము కలిగినను, చుట్టుప్రక్కలజంతువు లేవైన ఈదుకొని పోయిన యెడల ఇది పసిపట్టుట వలనను, పెద్దపులి మున్నగు భయంకరమైన మృగము అకస్మాత్తుగా చూచుటవలనను, మరియు బలహీనతవలనను, పేగులలో ఆటంకము కలుగుటవలనను ఈదుకొనిపోవును.

లక్షణములు

మేత మేయదు. మందగించును. విచారముగానుండును. పాలు స్రవించవు. స్తనములు జారును. జంతువు తరచుగా ఆగచుకుండును. కణితుండి తీగెలు వేయుచుండును. కడుపు ముడుచుకొనిపోవును. తల్లికడుపులో దూడ ఆటునిటు తిరుగజాలక అగిపోవును. ఒక్కొక్క సమయములో దూడకూడ లోపల చనిపోవుటయు కలదు. ఇంకను దూడ లోపల నుండవలసిన స్వస్థానమున నుండక తప్పిపోవుటయు కూడ కలుగును. ఎరుపురంగుగల ద్రవమూ మర్మస్థానమునుండి కారుచుండును. పిండము బయట పడునంతవరకు ఆవు బాధపడును. ఆకాల ప్రసవములో దూడకల చిక్కనగుటచే త్వరగా తోనుట పూర్తియగును.

సారాయి 10 తులములు, ఆవుపాలు అరసేరు, ఇంగువ 2 తులములు, తుమ్మాకు పసరు పావుసేరు కలిపి త్రాగించవలెను.

ఈదుకొనిపోయినవెంటనే వేడిగంజిలో ఉప్పు కలిపి నడుమునమ, లొడలకు రుద్దవలెను.

దూడకాళ్లు ముందుకు వచ్చుట

పశువు తొనుబడు ముందుగా కాళ్లు, డొక్కలు బయటకువచ్చును. తలతప్పిపోయి ప్రత్యేకముగా ముందుకాళ్లు వచ్చును. అప్పుడు వైద్యుని పిలిపించి సరియైన స్థానములో నుండునట్లు చేయించవలెను.

మూడపిట్టిలు ముందుకువచ్చుట

కొన్ని సమయములలో దూడపిట్టలు ముందుగా బయటికి వచ్చును. ఇట్టి సమయములలో గూడ వైద్యుని రప్పించి తగిన చికిత్స చేయించవలెను.

ఇటువంటి ఆపదలు ఆప్పుడప్పుడు ఆకస్మాత్తుగా కొన్నిపశువులకు తటస్థించును. పశువు ఆసనముయొక్క మధ్యపల్లమును పట్టి చూచినయెడల ముందుగా తెలియును. ఇటువంటి సమయములలో జాగ్రత్తగా వైద్యుడు లాగవలెను. లేనిచో లోపల దూడ తల చెదలవచ్చును.

చన్నులలోబాధ

ఈ వ్యాధి క్రొత్తపాలు ఎక్కువగా పచ్చుటవలన చన్నులలో చలనము గలిగి బాధపుట్టును. వెంటనే చికిత్స చేయుచుండెడల పాలు గడ్డకట్టి చన్నులు గట్టిపడును. జ్వరము 102, 103 డిగ్రీలుండును.

చికిత్స

పాలను పిండవలెను. తప్పు వేయించి చన్నులకు పొదుగుచుండు కాపులు తీయు వలెను.

నూరేకారము 2 తు, కేవల్చిన్నిరసము 3 తు, వామురసము అర్ధసేరు కలిపి క్రాగించవలెను.

రక్తద్రవము

కొన్ని పశువులకు నిండునూసములు వచ్చి ఈనునపుడు రక్తముతోకలిసిన మూత్రము మిక్కుటముగా పోయుచుండును. వాతము వలనను, బలహీనత వలనను, అతి బేడి వలనను నిది సంభవించును. పశువు నిస్త్రాణ జెందును. తోక పైకెత్తును. అటునిటు తిరుగుచుండును. దూడ లోపలనే చనిపోవచ్చును.

చికిత్స

వెంటనే నూడను లాగివేయవలెను. తరువాత సారాయి 12 తు, ఇంగువ 1 తు కలిపి క్రాగించవలెను.

షరా:—వాత సంబంధమగు పదార్థములు పెట్టరాదు.

మైలపడుట

పశువు ఈనినతరువాత శరీరమునందలి తదితరకారణముల వలనగాని, మర్మస్థానమును శుభ్రముగా నుంచకపోవుటవలనగాని, వాతమువలనగాని ఈ వ్యాధి కలుగును. దీని వలన మూత్రకోశము దురదపుట్టును. మంటగా నుండును. మూత్రము సరిగా పోయుజాలదు. పోసినను రక్తమిళితమై యుండును. వ్యాధి ముదిరినకొలది మర్మస్థానము కలుపురంగుగ నుండును. ఈ వ్యాధితోపాటు తదితర జీర్ణసంబంధమగు రోగములు పుట్టిన యెడల పశువు బ్రతుకదు.

సూతికావాతము

ఈ వ్యాధి పశువు ఈనినవెంటనేగాని, ఈనినతరువాత రెండు చిట్టు దాణాదినములు మున్నగునవి పెట్టుటవలనగాని, చలిగాలిసోకుట వలనగాని ఈ వ్యాధి కలుగును.

లక్షణములు

పశువు శరీరమంతయు భారముగా నుండును. త్వరలో ఉచ్ఛ్వాస నిశ్వాసములు ఆయాసము, నోరు తెరచుట ప్రారంభమగును. శరీరము చల్లగానుండును. కార్లు పట్టియేయుఁ. నోటినెంట చొంగయుండును. క్రమేపి కడుపుబ్బును. సులబద్ధక మెప్పుడుగా నుండును. కన్నులుమూయును. ఉష్ణముస్నాయుల కనపడదు. క్రమేపి కడుపుబ్బి మరణించును.

చికిత్స

1. సారాయి 3 డ్రాములు త్రాగించవలెను.

2. సొంటి 2 తు, మిరియాలు 1 తు, పిప్పళ్ళు 1 తు, వాము గిద్దెడు, ఎండు మిర్చిపొడి 4 తు, కలిపిగుసేరు కలిపి ఒక మోతాదు ఇయవలెను.

వేడిపచ్చటి కర్పూరము 1 తు, తాటిబెల్లము 10 తు, కలిపి నాలుగకు రాయు ముండవలెను. లేగ లోపలికి ఈయవచ్చును. ఇంకను వేడినిటికాపులు శరీరమంతయు తీయవచ్చును. అంతకుతగ్గినచో ముచ్చిలిగుంటలోను, మూతిమీదను, ఎడరాలలోను కాతలు పెట్టినతగ్గును.

సలహా:—మీ ఫిర్కా ఆయుర్వేద పశువుల డాక్టర్ వేడిపచ్చటి ఇంజెక్షన్ ఇచ్చుట, లోపలికి మందునిచ్చుట వగైరాలు నడుపుచుగాన పిలిపింపుము.

పాలజ్వరము

పశువు ఈనిన తరువాత ఒక్కొక్కప్పుడు మిగుల అపాయకరమగు జ్వరము కలుగుచుండును. ఇది చాల అపాయకరమైనది. ఈనినవెంటనే బలమైన ఆహారమిచ్చుట వలనను, తగినంత విశ్రాంతి లేక పోవుటవలనను, పశువు కష్టముతో ఈనుటవలనను, వర్షములోను, చలిగాలిలో నుంచుటచేతను ఈవ్యాధివచ్చును. ఇంకను పశువు గర్భముసర్ధ దుండు మలినము సరిగా వెలువడక రక్తములో కలియుటచేత ఈ జ్వరముకలుగుచున్నది. పశువు ఈనిన కొలదికాలములోనే ఆకస్మాత్తుగా ఈవ్యాధి కలిగి 24 గంటలలోనే చనిపోవు పశువులుకూడ గలవు. సోమరితనముగానుండు పశువులకు ఇటువంటి వ్యాధులు కలసించుచుండును. పశువు ఈనినతరువాత యేకారణముల వల్లనైనను కూడ చనిపోయిన రెండవ పాలు సరిగాపియదు. ఆ పశువు పాలుపియదనియజమాన్యముతో ఆ పశువును విడిచిపెట్టుదురు. అప్పుడా పశువునకు పాలగ్రంధులుబ్బి శరీరవేడిమి అధికమై పాలజ్వర మేర్పడును.

పడమర మొరిసిన పది ఘడియలకు వర్షము తరుచును.

లక్షణములు

ఆకలి లేకపోవుట, పశువు చిరాకుగానుండుట, నాడి తీవ్రముగానుండుట, శ్వాస యెక్కువగుట, పాలుతగ్గుట, కడుపుబ్బుట, పొదుగుభాగము గట్టిగానుండి వేడిగా నుండుట, వెనుకకాళ్లలో సత్తువతగ్గి నిలువుండుట కష్టముగా నుండుట, పశువు తూలుచు పడిపోవుచుండుట, కన్నులు చూచుటకు శక్తితగ్గుట, నోటివెంట చొంగకార్చుట, నాడి తీవ్రముగా కొట్టుకొనుట, చేగులలో బాధగా నుండుట, శాలుక తెలుపుగా నుండుట, ముఖికాంతి తగ్గుట, మలమూత్రములు గట్టిపడుట. ఇటువంటి లక్షణములుగల చికిత్స చేయనిచో త్వరలో మరణించును.

ఆయుర్వేద చికిత్స

తిప్పతీగారసము అర్ధసేరు, నాటి 1 తు, మిరియాలు 1 తు, కలిపి అర్ధసేరు కలి నీటిలో కలిపి త్రాగించవలెను.

తమలపాకుల రసము పావుసేరుతీసి తులముఇంగువ, సేరు వేడిగంజిలో కలిపి పెట్టవలెను.

32 డ్రాముల సారాయిలో తులము నూరేకారము కలిపి త్రాగించవలెను.

ఆంగ్లేయచికిత్స

1. సోడియంక్లోరైడ్ 5 తులములు, సల్ఫర్ 1 తు, గంజినీరు కలిపి త్రాగించ వలెను.

2. క్వినైన్‌సల్ఫు 10 గ్రైయిన్లు, కర్బోలిక్ ఆసిడ్ 20 చుక్కలు, నీరు 3 ఔన్సులు కలిపి త్రాగించవలెను.



కనగొడ మొగిలిమేస్తే కానుపు పడి బియ్యం.

వత్సభృత్యము

ఇరువదియవభాగము

ఉ॥ గంటలకట్టి దూడలకు గంతులువేయుచు నాడజూచి
యా వెంటనే రూకలీయనొళ వెంగలి వెంటన మార
ణార్థమున్ ఇంటను వీడి పొండనగ నింగితమింతయులేక
పంపుమీ తుంటరి వేసబాస పనతూలిక లార్పులకుండు చిహ్నలే॥
మూగతల్లి.

శా॥ గోవత్సంబును నోరుగట్టి పెర సాకుల్మాని దుగ్ధంబు స
ర్వావిద్ధంబుగ బిండివైచి యది యాత్మార్థంబు గై
కొన్న లోభావిష్టుండగు మానవుండు దురిత వ్యా
పార పారీణుడై భావాతీత దరిద్రతా నిరతుడై
బాధల్పడున్ వ్యర్థుడై. "మూగతల్లి"

ఏదేశములోనైనను పశుసంతాన మభివృద్ధికావలెనన్న దూడలే ఆధారము. అవియే మూలసంతతి. దేహమునోదార్ఢ్యములు గలదూడలతో గూడిన వ్రేము మిక్కిలి పాడిపంటలతో తులతూగును. అందుచేతనే వంగసప్త ఔన్నత్యమునకై పెనగులాడుచున్న పాశ్చాత్యదేశములు ఆపెంపికా మొదలగునని దూడల ఆరోగ్యమున కంతేని కృషి చేయుచున్నవి. ఆరోగ్యవంతములగు దూడలను రైతులు పోషించి పెంచినచో దేశాభ్యుదయమున కాతయు తోడ్పడినవారగుదురు. పశుశాలలలో దూడలులేని సంసార మెంక నిర్జీవమైన యెడారివంటిది. ఎప్పుడు సంఖ్య వత్సములుగలశాల ఒకరమ్యమైన ఉద్యానవనమువంటిది. ఆరోగ్యముగల దూడలు పుట్టుటకుముందు రైతులు వానితల్లులను జాగ్రత్తగా పెంచుచు చూచుచుండవలెను. దూడలకు రోగములు కలుగుటకు కారణములలో ముఖ్యమైనది వానితల్లుల సాంప్రదాయపురోగములే యైయున్నవి. తల్లిరోగము బీజముద్వారా వత్సములందు ప్రవేశించును. ఈకారణమువలననే కొన్నిదూడలు రోగములోనే పుట్టును. ఆటువ్యాధులుగల తల్లులకు పుట్టినదూడలు జన్మించక ముందుగానే మరణించుటగాని; వెంటనేమరణించుటగాని; కొలదికాలములోనే మరణించుటగాని

కనుమలనిండ మొగిలు మేస్తే కన్నులముందరవాన.

జరుగుచుండును. ఈరీతిగనే క్షయరోగముగల మూడలుగూడ మరణించును. మూడలకు కలుగు దీర్ఘరోగములన్నియు తల్లులరోగములవలనవే కలుగుచుండును.

మూడలు పుట్టినది మొదలు ప్రకృతిశర్మములకు విరుద్ధముగ పెంచబడుటవలనకూడ అనేకరోగములు కలుగుచుండును. పిటిలో కృత్రిమాహారములు; కృత్రిమ అలవాటులును ముఖ్యముగా రోగజనితములు. మూడలకు గలుగు తరుణవ్యాధులన్నియు పీటివల్లనే కలుగుచుండును.

ఆహారము

మండి ఆరోగ్యముగను, త్వరగా పెరుగుటకు శక్తియైన పాలు సమృద్ధిగా నుండవలను. ప్రతిదినము ఉదయసాయంకాలములయందు ఆనవున్న వేళల ప్రకారము పడుపవలెను. తల్లిపాలకంటె మూడకు శ్రేష్ఠమైన ఆహారములేదు. ఇదియే ఆరోగ్యముగను బలముకలుగ జేయును. ఆపత్కాలంలో జీర్ణము మూడను పోషణచేయును. రైతులలో చాలమంది దున్నపోతు పుట్టినయెడల పాలు తక్కువగా కుడుపనిచ్చుదురు. మూడ శేక పోయిన పశువు పాలీయదగు యుద్దేశ్యమున్నయెడల ఏమండయైనను పాలపు సరిగా విడిచి పెట్టుదురు. కొవ్వునే మండలు ఆరోగ్యవంతములుగాక నిత్యము రోగపీడితములై ముప్పుచు మూల్గుచు ఆకొలిమృత్యువువాత బడుచున్నవి.

రోడెదూడయైనచో బాగుగా పాలువిడిచి పెట్టుదురు. ఇట్లు చేయుట చాలతప్పు. పశువులపాలలో ఆనేకరకము లుండును. కొన్ని పశువులపాలు చిక్కగనుండును. మరి కొన్నిటివి పలుచగనుండును. కొబ్బరి పాలతోనైనను బట్టి మూడలను పడుపుచుండవలెనుగాని ఎక్కువ తక్కువలుగా కుడిపిన పలువిధములైన సంకటనుల పాలై మృతి నొందును.

ఒకవేళ తల్లివద్ద పాలులేకపోయినను తల్లి చనిపోయినను తల్లి ఆనారోగ్యవంతురాలైనను తదితర పశువులపాలు పిండి పోయవలెను. అలవాటయినయెడల ఆపశువు పాలను కుడిపించవచ్చును. తదితర పాలను కుడిపించు పశువు ఆరోగ్యముగలదై, భయము లేనిదై, సాంప్రదాయముగలదై యుండవలయు. పాలు ప్రత్యేకముగా పోయువల సిపుడు తగినంత పరిమాణముగా నీరువలెనుగాని ఎక్కువగా నిచ్చిన సులభముగ జీర్ణముకాక అజీర్ణరోగములు కలుగును.

చిక్కనిపాలు వాడవలసి వచ్చినపుడు ఆవసరము కలిగినచో పాలలో నీరుకలిపి త్రాగించవచ్చును. మూడలకిచ్చు పాలు పశువుశరీర సాంతయుష్ణముగా నుండునో అంత యుష్ణముగా (100 డిగ్రీలు) నుండవలెను. మూడకడుపు చిన్నది. మూడ పెరుగుచున్నకొలది ఆహారపరిమితి క్రమముగా మారుచుండవలెను. నిలలు జరిగినకొలది ఒక్కొక్కప్పుడు ఆహారమును ఇచ్చు ఆహారి పరిమితిగూడ హెచ్చుచుండవలెను. ఆరుమాసములైన కడ నుంచి

గొల్లకంపు గాలికొట్టింది ఆత్మగారు—అంటుపండులోనీరు పారపాయ్యికోలా.

దూడలకు పాలధ్యాసముత్తగ్గి మామూలుగానుండు దానాదినుసులు మున్నగువాటిని రుచి చూచుట కలవాటగును. మరియు నందినదానినెల్ల లెక్కచేయక తినుచుండుటవలన అజీర్ణ రోగములు ప్రాప్తించును. జీర్ణశక్తి చెడును.

తత్వములనుబట్టి పాలుపడుట

కొన్ని పశువులకు ఈనినవెంటనే పాలు రావు. అంతమాత్రమున వట్టిపోయినదని రైతు నిరుత్సాహపడరాదు. మొదట చన్నులనుండి పలుచగానుండు ద్రవము వెలువరించును. తరువాత ఒకటి రెండుదినములకు సాధారణపుపాలకంటె గట్టిగానుండు ద్రవము వచ్చును. తరువాతి మంచిపాలు వచ్చును. కొన్నిపశువులకు దూడ పుట్టకముందును మరికొన్నిటికి దూడ పుట్టిన తరువాతను పాలుపడుట ఆక్కడక్కడ గలదు. కొబ్బట్టి పాలు త్వరితముగా రానందులకు ఆతురత పడనవసరములేదు. దూడకు పేగులలోనుండు మలినపదార్థమును తొలగించుటకు తల్లిపాలనుండివచ్చు సిటివంటి ద్రవమే మిక్కిలి ఉపయోగము. దూడలు పుట్టగానే పాలు త్రాగకపోయినచో అంతగా దిగులుపడ నవసరము లేదు.

పాలను విడిచిపెట్టుట

పశువు యీనగానే పాలు ఎన్నియున్నవి లేవి గ్రహించవలెను. పాలెక్కువగా నున్నయెడల తక్కువ పదలిపెట్టుటయు, తక్కువగా నున్నయెడల ఎక్కువగా వదలిపెట్టుటయు, చేయవలెను. మామూలుగా దూడకు పాడుగునకు ఉండు ఒకటైపు రెండుచన్నులలోనిపాలే కుడుపవలెను. పాలు చిక్కగానుండి ఎక్కువగా నిచ్చుపుడు తక్కువగా వదలిపెట్టవలెను. ఇవన్నియు కూడ పశువు ఈనిన రెండు మూడు దినములలో ఎక్కువ తక్కువ పరిమాణములు తెలిసికొనవలెను. దూడకు పాలు తక్కువగా కుడిపిన రక్తము పారును. ఎక్కువగా కుడిపిన తెల్లబ్రురంగుగా పారును వెలదినములు గడచువరకు ప్రక్కపాలు దూడలకు కుడుపుచుండవలెను. ముందరివైపు ఒకసారి రెండవవైపు మరియొకసారి వదలిపెట్టుచుండవలెను. ఒకప్రక్కనే వదలిపెట్టుచుండినయెడల పొదుగు ఒరుగుగా దిగుచుండును. పాలు తక్కువగా నున్నయెడల మూడుచన్నులు వదలిపెట్టుచుండవలెను. వెలదినములు రాగానే మేతమేయును గాన ఒక చన్నులోనిపాలు వదలిపెట్టవలెను. దూడవెప్పుడు ఆకలితో నుంచవలెనుగాని కడుపునిండుగా త్రాగించరాదు. ఈరీతిగా మూడుమాసములవరకు చేయవలెను. తరువాత మీ యిష్టప్రకారము వదలిపెట్టవచ్చును. పాలు చిక్కగానున్న దూడలు బ్రతుకవు గాన తగ్గించుచు త్రాగించవలెను. వెన్న తక్కువగానున్న పాలు ఎన్నిత్రాగినను వ్యాధులు రావు. పశువు ఎండిబోవువరకు దూడకు ఒకచన్ను వదలిపెట్టినట్లయిన పెయ్యయినా పుయిన రెండుసంవత్సరములు వెళ్లగానే పాల్లి మూడవసంవత్సరములోనే ఈని పాలిచ్చును.

ఉద్దగిరి గాలి చొల్లిలే గుంటలలో నీళ్లు ఉండవు.

దూడలకు మన్నులోను స్వభావము గాన చాల జాగ్రత్తగా కాపాడుకుండవలెను. సామాన్యముగా ఈనిన పదిదినములు లగాయతు పచ్చిమేతకొరకు ఎదురుచూడుచుండును. మరికొన్ని తినుదుండును. కొన్ని వాసన చూడుచుండును. పక్షము దినములైన కడతుంచి ఆరుముగా ఒక్కొక్కటి గడ్డిపరకయే కొంతకి తినుచుండును. పాలు త్రాగుట వలన మేత తినుటవలన సరిగా జీర్ణముగాక కెలజబ్బువచ్చును. కాని బలాత్కారముగా నూత్రము మేత పెట్టరాదు. లేనిచో పాలు మేత కలిసి చాల జబ్బుచేయును. కొందరు పాలెక్కువ తీసికొనవలెనని గరిక, పరిపిలక, గోంగూర మేపుదురు. ఇట్లు మేతలుటవలన దూడకడుపు లావుగా పెరుగును.

ఆహారములో మార్పుచేయుటకు సూచనలు

పాలు త్రాగినవెంటనే కక్కినచో దూడ త్వరగా త్రాగెతనిగాని, అధికముగా త్రాగెనిగాని, వేడైన జబ్బుచేసినదనిగాని గ్రహించవలెను.

ఒకసారి పాలు త్రాగి రెండవసారి త్రాగుటకుగాని, మధ్యకక్కినచో ద్రవ్య పదార్థము లెక్కువగుటచే అజీర్తి చేసినదని గ్రహించవలెను.

పాలు త్రాగినతరువాత ఆగంటకు పెరుగుబిళ్ళలవలె కక్కినచో, మాంసకృత్తు లధికమగుటచే అజీర్ణము చేసినదని గ్రహించవలెను.

మలబద్ధకమున్నచో ద్రవ్యపదార్థము తక్కువైనదనిగాని, కొవలసినదానికంటె అధికముగానున్నదనిగాని గ్రహించవలెను.

కడుపునొప్పి యున్నయెడల మాంసకృత్తులధికముగా నున్నవనిగాని, పాలు బేగముగా పట్టువడినవనిగాని, అధికముగ నివ్వబడినవనిగాని గ్రహించవలెను.

పుట్టినవెంటనే పాలు కుడుపరాదు

మంచి పుష్టిగల పశువునకు పుట్టిన దూడలకుత్పత్తియైన తరువాత ఒకదినమువరకు గూడ బలముచే పాల నపేక్షింపకయే యుండును. మనము ముఖ్యముగా చూడవలసినది శ్వాస విడుట, ఒడలుమరచి నిద్రించుట—రెండు చక్కగా నుండెనేని పాలు త్రాగకపోయినను దూడను తల్లిప్రక్కనే పరుండబెట్టుటవలన కొంచెము వేడిచే శరీరము ఆరోగ్యస్థితియందుండును. దూడలు పుట్టగానే పాలు కుడుపుట మంచిదికాదు. ఆది వరకు పదార్థగ్రహణము నెరుగని శ్లేష్మల కంత త్వరగా పాలు కుడిపినను ఆ పదార్థ ములు సరిపడక అసంతృప్తి కలిగించును. ఒకవేళ పశువుప్రసవ మొన్నిదినముల పర్యంతము పాలు లేనిచో దూడలకు ముందిపశువు పాలుపిండి ఇదివరకు చెప్పినరీతిగా త్రాగించవలెను. కొన్ని పశువులకు ఈనినవెంటనే పాలు రానప్పుడు దూడ చన్నుకుడుచుటగానే చక్కగా తిగింతపుట్టి పాలు పొంగి పారలును.

తోడికొక్కు ఆనవేస్తే గోప్పవర్ణం కురుస్తుంది.

అపరధాన్యపుగడ్డిజాతు లుపయోగించుట

కొన్నిటికి త్వరగా ఎముక ఎదుగకపోయిన యెడలను, పండ్లు రాకపోయిన పక్షమునను, పాలతోపాటు అపరధాన్యపు గడ్డిజాతు లుపయోగింపవచ్చును. కొన్నిటికి ఎముకలు త్వరితముగా బలిసి చూచుటకు అందముగా నుండును. అట్టివానికి మాంసము, నెత్తురు వృద్ధియగుటకు మారుగా క్రొవ్వు, దుర్మాంసము పెరుగును. అట్టిదానికి ఏదైన రోగము వచ్చినచో తుదురుట కష్టమని తెలించవలెను. ప్రక్క ఎముకలయు దెక్కడ సైన కొంచెము బలుపు కనిపించెనేని ఆది నిజముగ బలుపని గ్రహించక జాగ్రదరమను వ్యాధి యనుకొని తగు చికిత్స చేయవలెను.

ఆహార పరిమితిని హెచ్చించుట

ండి పెరుగుచున్నకొలది ఆహారపరిమితి క్రమముగా మార్చుచుండవలయును. క్రమముగా పాలను తగ్గి పను మేత పెట్టుచుండవలెను. సంకటకుర్చుపాలు కొంచెము పేడిగా నుండవలెను. నెలలు పరిగినకొలది గొక్కొక్కపర్యాయ మిస్సు ఆహారపరిమితి మండి హెచ్చించుచుండవలెను. శీతోష్ణస్థితి నెల వ్యత్యాసములకుట్టి ఆహారములు మార్చుచుండవలెను. మరియు మూడలు కురుపడవసము పెంపొందుటలో మిక్కిలి భేద పడుచుండును. కొన ఆహారపరిమితి వానివాని శ్రీణ కిబట్టి నిర్ణయించుకొనవలెను, మట్టి పశ్చరాలు తినుచుండ మూతికి చిక్కములు కట్టుచుండవలెను. బీరిలో వివిధగోగముల పాడగును. పండ్లు వచ్చునంతవరకు పాలు మామూలుగా యిచ్చుచుండవలెను. సుమారు ఒక సంవత్సరము వచ్చినతరువాత దాణా పశ్చరాలు పెట్టవచ్చును. ఒక సంవత్సరములో మూడిలకు పాలధ్యాసము తగ్గి మామూలుగా తిండిపుష్టము అన్నిటి రుచిమాన వాచేర్పడును. మరియు నంగిసదానినెల్ల లెక్కచేయుచు తమను డినయెడల ఆజీర్తిరోగము ప్రాప్తించుట, జీర్ణశక్తిచెడుట తటస్థించుచుండును.

దోషరహితమైన పాలు

తెలుపుగను, నిర్మలముగను, మధురముగను, వ్రాగుటకు గుచిగనుయుండి శుచక మును బోసినపుడు నీటిలో గలసిపోవు స్వభావము గలిగి నురుగులేపుడ నుండు పాలు పరిశుద్ధమైనవియు, ఆరోగ్యమైనవియు మూడల కిచ్చుటకు తగినవియు తెలిసికొన పలయును.

శరీర పరిశ్రమ

మూడల కొవారమె తియువసరమో, అంతకంట పదిరెట్లు పరిశ్రమ మిచ్చుము. మూడ ఆరోగ్యముగను, బలముగాను ఉండుటకుకూడ పరిశ్రమ అవసరము. దేహపరి శ్రమ చేయని యెడల కండరములు తగినంతగా పనిచేయజాలవు. పాలు పడిచిన వెంటనే

ఓటి కుండలో పరుడు పలికితే వచ్చేదివాన.

అటునిటు గంతులు వేయుచుండురాదు. తరువాత దినమునపు మూడుసాలుగు గంటలు విశ్రాంతిగా దొడ్డిలో ఆటునిటు తిరుగనియవలెను. దేహపరిశ్రమ చేయునప్పుడు గుండె చురుకుగా కొట్టుకొనుచుండును. ఇందువలన శరీరములోని ప్రతిభాగమునకు చాల రక్తమును, రక్తములోనున్న యాహారమును బ్రవహించును. దూడ వయస్సుగూడ మంచి



చురుపుగా నుండును. దూడలను బజారులవెంబడి, రోడ్లమీదకు, గోతులలోనికి, పడిపోవు గోడలదగ్గరకు పోనియక అచ్చట గంతులు వేయనియక జాగ్రత్తగా కాపాడవలెను. శీతకాలములో పాల యెక్కువ తక్కువలనుబట్టి దూడలకు వ్యాధులెప్పుడుగా కలుగుచుండును. కాన జాగ్రత్తగా కాపాడుచు తగినన్ని పాలను త్రాగుచవలెను.

దూడలనుంచు ప్రదేశములు

మిగుల వేడిగానుండి పొగతోనిండిన వంటయిండ్లకు దగ్గరగానిగాని, వసారాలలోగాని, మిగులశీతలముగా నుండుచోట్లనుగాని గాలిలేని ప్రదేశములందుగాని, చీకటి కొట్లలోగాని, మిన్నల్లులు, గోమారులుండు స్థలములందుగాని, అంటువ్యాధులుగల పశువుల దగ్గరగాని, విషజంతువులుండు ప్రదేశములందుగాని, దూడల నుంచరాదు. అట్లుంచినయెడల అవి ఒకదాని చెవి వొకటి తప్పరించుచు, మోకాళ్ళు నాకొనుచు ప్రథమరూపములైన పొచ్చెములకు నష్టము కలుగుచుండును. కావున అన్నిటి వొకేచోట నుంచక సాధ్యమైనంవరకు నితరచోట్ల కట్టివేయవలెను. లేక ఒకదానికొకటి అందకుండ కట్టివేయవలెను.

పరిపట్టుకడితే గొప్పవరకు తురుస్తుంది.

ఒక్కొక్కపుడు దూడలు నోటికందినవానినెల్ల నములుటకు ప్రారంభింతును. అట్లుఅలవాటైనమెడల అవిచిన్నవయస్సునందే ఎండుగడ్డి నములగల శక్తిగలవగును. వాటిని ప్రత్యేకముగా పశుశాలయందుంచినపుడు అవి పచ్చికమీదనే యాధారపడి యుండుటకంటె దానితల్లియొక్క స్తన్యముమీదనే ఆధారపడినయెడల దూడలు చాల బాగుగానుండును. దూడపై మీతపెట్టినవెంటనే లేతచిగుళ్లను పొట్టులను పెట్టుచుండవలెను. మనుష్యుని చూచి పారిపోవుట, పొడుచుట, తన్నుట మొదలగునని దుర్భ్యాసములు. ఇవి చెడుపోషణవలన గలిగిన దుర్భ్యాసములేగాని వేరుగావు. పచ్చిగడ్డిమీదనే దూడలు ఆధారపడి యుండుటవలన వానికి పాలలోనికి గలుగు ఆకలి నుండగించును. ఆదియునుగాక అవి తినునపుడు ఆపచ్చికమీద చిన్నచిన్న క్రిములు తగలు మొదలగునవి చేరును.

పండ్లు వచ్చుట

దూడపుట్టినప్పుడే చిగుళ్ళలోనుండి కొంచెము కొంచెము పాలపండ్లుకనబడును. క్రమక్రమముగా ఆపాలపండ్లు పోయి స్థిరమైనపండ్లు వచ్చును. స్థిరమైనపండ్లు పాలపండ్ల కంటెపరిమాణమునందు పెద్దవిగానుండును. కొన వానిని సులభముగ తెలిసికొనవచ్చును. ఆవుదూడ పుట్టినపుడు లోదవుడయందు రెండుపాలపండ్లుండును. రెండవవారమున నాలుగుపండ్లు వచ్చును. మూడవవారమునకు ఆరువచ్చును. ఒక నెలలో ఎనిమిదివచ్చును. ఈ రీతిగా పండ్లువచ్చునపుడు ఊడిపోయినపుడు కలుగువ్యత్యాసములను పశువైద్యులకు చూపించుకొని పచ్చినవేగాని దూడలకీర్ణారోగ్యము శుభ్రముగా నుండదు.

పండ్లూడి మరలత్రొత్తవిచ్చినపుడు కొన్నిటికి చిగుళ్ళువాచి చొంగపడుచుండును. నెలనెలపండ్లుపెరుగుట, ఊపుటలనుట్టి వ్యాధులు కలుగుచుండును. నాలుక ఎండుట, మూతిమీద చెమటలేపండుట, చిరాకుగానుండుట, కొంచెముజ్వరము తగులుట, విరేచనములు కలుగుట మొదలగు లక్షణములుండును. పైవ్యవధి లోపలి భాగమునందు పండ్లుండు స్థానమునకు మధ్యగా ఒకతెలుపువంటి పదార్థముగల గట్టిచూసపుముద్ద యుండును. ఆముద్ద దంతపు ఆకారముగానుండును. ఇది ముదిరిన కొలది కఠినమై మీద దద్దురుపుట్టి నుసిమిరినూదిరిగా నగును. అట్టిసమయములందు ఆపన్నును చేతితో గాని, చిన్నచాకుతోగాని గీసినయెడల ఆవ్యాధి తీరును. ఈ పన్నునే తామరపన్ను అందురు.

గాలి

దూడలను పశువులశాలలోగాని, తమయిండ్లలో కట్టియుంచినప్పుడుగాని, గాలి ధారాళముగా వచ్చుపోవుచు నుండునట్లుగా నుండవలెను. దూడలనెట్టిస్థలములందు కట్టివేసినను భయములేదని కొందరు తలంచుచుందురు. నీకటిగదులలో, మురికిగుంటల

సముద్రము మిరిమిన వాన తిప్పగు.

దగ్గరగా నుండుపాకలలోను దూడలను కట్టరాదు. ధారాళముగా గాలిరానిచో లోపల నుండి ఊపిరి పైకివిడిచిన విషవాయువే కొట్టమునంతటను నిండియుండుటను, విష హేతువగు దానినే మరల లోనికిపీల్చుటచేత శరీరారోగ్యము నిమిషములో చెడిపోవు తున్నది. గాలివచ్చుటకు పశువుల చావడులలోకూడ చిన్నచిన్న కిటికీలు ఆక్కడక్కడ నుండవలయునేగాని శాలయంతయు తలుపులమయమై దుస్సహమగు రీతినిగాలి లోపలికి పచ్చునట్లుండిన దూడలకు శీతలము కలుగును. కిటికీలు ఎత్తుగానుండవలెనుగాని భూమి నంటియుండరాదు.

వెలుతురు

శరీరారోగ్యమునకు వాయువెట్లు ఆధారమో సూర్యరశ్మియు నంత ముఖ్యమైన దేయని గ్రహించవలెను. సూర్యరశ్మి తగులక చొట్లట్లు జీవింపనేరకో ఆటులనే దూడలు జీవింపనేరవు. ఇట్లు చెప్పితినని కన్నులు మిరుమిట్లు గొనునంత వెలుతురును లోనికి రానియరాదు. దూడలయావజ్జీవము ఆక్కడక్కడ పచ్చనిపుణములు కలిగుట కనువగు పని తీరును జాగ్రత్తగా కాపాడవలెను.

పుట్టినవెంటనే మందుల నీయరాదు

కొన్ని దూడలు పుట్టినవెంటనే మలబద్ధకముగా నుండును. అందుచే కొందరు పశువైద్యులు ముందులనిచ్చుదురు. ఈ దురభ్యాసము మాన్పవలెను. సాధ్యమైనంతవరకు మందీయకుండు ప్రయత్నము చేయవలెను. ఒక్కసారి మందిచ్చినయెడల తరుచుగా నీయ వలసివచ్చుచుండును. ఇట్లు కొన్నిదినములైనప్పటికి కడుపులో మందులపాపు పెట్టవలసి వచ్చును. పుట్టిన తరువాత 24 గంటలలో విరేచనము గానిచో ఎందుచేత గాకపోదో పరీక్ష చేయవచ్చును. మనదేశములో కొందరు కోడెమూడలు పుట్టగనే చన్నులు నలిపి పుడుపు దురు. ఆట్లు నలుపుటవలన కొన్ని రక్తనాళములు తెగి పాలుగు చెడిపోవును.

నరములు ముడుచుకొనుట

శ్వాస పీల్చుట, ఆరచుట, తుమ్ముట, దగ్గుట, పాలు పడుచుట, మ్రింగుట, క్రక్కుట, మలమూత్ర విసర్జనము చేయుట మొదలగునవన్నియు నరములవలన చేయ బడు పనులైయున్నవి. దూడనరములు మిక్కిలి సూక్ష్మముగా నుండును. అందువలననే అవి ధ్వనులకు ఉలికిపడును. మూడుమాసములు పచ్చునంతవరకు దూడమెదడునుండి పచ్చునరములు వృద్ధికావలయు. ముసలిపశువులకు పుట్టినవియు, రోగపశువులకు పుట్టి నవియు, చిన్నపశువులకు పుట్టినవియు నరములబలము లేకుండుటచే దృఢముగా నుండ జాలవు.

గొర్లవంపుగాలి తోలిన వాన తప్పగు.

నాడి పరీక్ష

ఆరోగ్యముగా నుండుపశువు నిమిషమునకు 50 నుంచి 120 వరకు నాడి కొట్టు కొనును. ఈ క్రమముతప్పిచో ఆనారోగ్యమని గ్రహించవలెను. నాడి తీవ్రముగా నున్నచో జ్వరముండును. నాడిక్షీణించి నెమ్మదిగానున్నచో ప్రాణశక్తి తక్కువయని యూహించును.

ఉచ్ఛ్వాస నిశ్వాసములు

నిమిషమునకు 32 నుంచి 48 వరకు తియుచుండును. శ్వాస యేవిధమైన వాస నయు లేక యుండును. మూడలశ్వాస యందు పొత్తికడుపు కదలుచుండును. ఇది తప్పి నచో ఆనారోగ్యము. ఊపిరి వేగముగా తీయుచున్నను, ధ్వని యున్నను, శ్వాసరోగము అని యూహించును. ఊపిరి వాసనకలిగి యున్నచో జ్వరరోగముల నూహించును.

శరీరకాంతి

దూడరంగు నల్లకప్పువేసుకు మామూలుగా నేయుండును. ఆరోగ్యముగల దూడ ముఖమునం దొకవిధమైన కళయుండును. ముఖవర్చస్సు ఆరోగ్యమును నూహించును. వర్చస్సుమారినచో ఆనారోగ్యమును యూహించును. నల్లకప్పు వేసినయెడల జ్వరమున్న దని గ్రహించవలెను.

ఇతర అవయవములు

ఇవన్నియు సరిగా వయస్సునుబట్టి అభివృద్ధిచెందుచున్నచో ఆరోగ్యముగా ఉత్సాహముగానుండును. అట్లుగాక అవయవములు సరిగా అభివృద్ధిజెందక పొట్ట పెద్ద దగుట, కొమ్ము సన్నగిలుట, శరీరము కృశించుట మున్నగునవి రోగలక్షణములు.

శరీరోష్ణము

దూడలకు పెద్దపశువులకంటె శరీరోష్ణమెప్పుడుగా నుండును. ఆదియునుగాక జీర్ణ, రక్తసంబంధమైన రోగములలో శరీరోష్ణము త్వరలో హెచ్చుచుండును. మామూలు ఉష్ణముకన్న ఒక డిగ్రీహెచ్చినను, ఒక డిగ్రీ తగ్గినను భయములేదు. విశేషముగా హెచ్చినజ్వరము, విశేషముగా తగ్గినవాతము. దీనిలో నేది జరిగినను ప్రమాదమే యని గ్రహించవలెను.

పొత్తికడుపు

ఆహారపుడొక్క మెత్తగానుండిన ఒక విధమైనబాధ లేకుండిన దూడలు పొగానుండును. పొత్తికడుపుబిగట్టిగా నుండుట అనారోగ్యలక్షణము. ఇట్లుండుట వలన అజీర్ణరోగములు పుట్టును.

---

*దక్షిణం మబ్బుపోగిన వాన తిప్పగు.

అరచుట

ఆరోగ్యముగానున్నదూడ అకలిచేయునపుడు మూత్రమే ఆరచుచుండును. కాని కొన్నిదూడలు ఏమియుతోచక ఆరచుచుండును. వేళప్రకారము ఆరచుచుండునపుడు, పాలుకుడిపించినపుడు ఊరుకొనిన ఆకలిచే ఆరచుచున్నదని తెలుపవచ్చును. కాని ఒకప్పుడు మత్తువలనకూడ పడుకొనవచ్చును. కాని మొత్తముమీద దూడఆరుపును కని పెట్టుటకష్టము. పాలుకుడిపినను, త్రాగించినకూడ ఆరచినచో కడుపునొప్పిగాని, తదితర బాధలుగాని, యున్నవని గ్రహించవలెను.

మలము

దూడపుట్టినప్పుడు పసుపుపచ్చగాగాని కొంచెము పలుపు రంగుగాగాని యుండును. తరువాత నిశ్శేషముగా పలుచగాగాని గట్టిగాగాని యుండక కొంచెము పసుపు రంగుగల ఏవిధమైన దుర్వాసన, శ్రమలేక మనాయాసముగా క్రిందికి జారిపోయినచో ఆరోగ్యముగా సూచించును. మలము గట్టిగా ఉండలుగానుండి మూడినిశ్శేషముగా తినకుచున్న మలబద్ధకమున్నదనియు, తేలుపుగాగాని పలుచని విశేషమైన ఆజీర్ణమనియు, జిగురు నెత్తురు కలిసియున్నచో జలుబనియు తెలిసికొనవలెను.

మూత్రము

ఇది తెలుపు కొంచెము పసుపురంగుగలిగి పరిశుభ్రముగా నున్నచో ఆరోగ్యము. ఏకధారగా పోయుచుండును. దీనిని నిలుపయుంచినచో ఏవిధమైన పదార్థము అడుగున చేరదు. మూత్రము పసుపు యెరుపురంగుగా నుండినచో జ్వరబిప్పనులనియు, గర్భముతో కూడియొనియున్నను, మూత్రిద్వారము చురుపుగా నున్నను, నిలువయుంచినచో అడుగున మడ్డిగను, తెల్లని పదార్థముగాని, ఉప్పువంటి పదార్థముగాని చేరినచో మూత్రరోగములనియు, యెల్లప్పుడు ఎడతెగకుండ స్రవించుచున్నచో ఆజీర్ణలక్షణము లనియు గ్రహించవలెను.

దూడలకు సంభవించు రోగములు

దూడలు పుట్టినవెంటనే మలబద్ధకము మొదలగు కొన్ని వ్యాధులు కొన్ని కారణములచే వచ్చుచుండును. దూడలను మేపేసమయములు, ఈగలు గోమాయులు మొ॥ల్లులు మున్నగునవి దూడలను చంపును. అవి పేడపప్పలనుండి తుప్పలనుండి అన్నిగడ్డల కల్మషములను దూడలు తిను ఆహారముమీదవ తీసికొనిపోవును. దూడలు వీటిని తినిన తరువాత పలువిధరోగముల పాలగుచుండును.

పాలుపడును దూడలకు దానాదిలెక్కవగా పెట్టరాదు. అట్లు పెట్టుటవలన అతిసారము, కడుపునొప్పి మొదలగు అజీర్ణ సంబంధమగు వ్యాధులు పుట్టును. దూడకు

కల్లు చట్టిలో పాడిగువ్వ పడిచే నాలుగురోజులలో వర్ణిస్తుంది.

అతిసారము వచ్చినపుడు తల్లికి రోగమేమైన యున్నదేమో కనుగొనవలెను. వాతరోగముచే బాధపడు పశువుపాలు త్రాగి దూడ ఆంబాయని ఆంతగా ఆరువజాలదు. శరీరము కృశించును. అపానవాయువులు తరచుగా విడచుచుండును. మలము జిగురుజిగురుగా నుండును. పైత్యరోగముచే చాలా బాధపడుచున్న పశువుపాలు త్రాగిన దూడ మలము పంటలుపంటలుగా నుండును, శరీరము అధికవేడిగా నుండును. ముక్కురంధ్రములయందు తేమ ఆంతగా నుండదు, కఫరోగముచే బాధపడుచున్న పశువుల పాలు త్రాగిన దూడ నోటినుండి చొంగ కారుచుండును. పాలను వెడలగ్రక్కుచుండును.

వ్యాధులు కనుగొనుట

దూడ విశేషముగా ఆహారవేళలయందుగాక తదితర వేళలయందు ఆరచుచున్న యెడల మిక్కిలి బాధకలదనియు, కొంచెము తక్కువగా ఆరచుచున్నయెడల కొంచెము బాధగా నున్నదనియు గ్రహించవలయును. దూడ తన శరీరముపై నెక్కడెక్కువగా స్పృశించుచుండునో ఆచ్చట బాధ కలదనియు, ఎక్కడి మనము చేతితో తాకిన బాధ నొందుచుండునో ఆచ్చట బాధకలదనియు తెలిసికొనవలయును.

మలబద్ధకమున్న దూడపు ప్రేగులు ఆగుట, కడుపుబ్బరము, శరీరము ముడుచుకొనుట, విచారముగా నుండుట, పాలు కుడువకుండుట మొదలగు లక్షణములుండును.

వస్తికమునందు బాధ కలిగినపుడు మూత్రమున్న, ఆసనమునందు బాధకలిగినపుడు మలమున్న నిలచియుండునని గ్రహించవలెను.

ప్రతి అవయవమును, కండ్లను మాటిమాటికి నిగుళ్ళ శ్రద్ధతో చూచుచుండవలెను. ఇంతశ్రద్ధ మనదేశములో యిప్పటి సాగరకతా లక్షణములుగల రైతులు కలిగియుందురా యని సందేహము. దూడలయందు తగినంత శ్రద్ధబుద్ధికొనసాగినచో మిపశువు సంతతి క్షీణించునుగాని వృద్ధిలోనికి రాజాలదని గట్టిగా నమ్ముడు.

దూడలరోగములు

పెద్దరోగము (Pinderpest)

దీనినే మనరైతులు పారుడురోగము లేక నల్లమునురు, చీడపార్లు, సరకు, అమ్మవారు, విషజ్వరమందురు. పశువులకు సంభవించు వ్యాధులన్నిటిలో నిది ప్రమాదకరమైనది. ఈ వ్యాధి అంటుసంబంధమైనది. పాలుపడుదూడలకు తల్లులనుంచి సోకును. కాబట్టి పెద్దపశువులకు సోకినప్పుడు వెంటనే దూడలను పాలుపడుపియొక ప్రత్యేక స్థలమందుంచి మంచిపశువ్రయొక్క పాలు త్రాగించుచుండవలెను. రైతులలో చాలమంది గేదెదూడలకు, దున్నపిల్లలకు ఈవ్యాధితగిలిన లక్ష్యపెట్టరు. పెక్కుదొడ్లలో

నేదెలు మూడలు చికిత్సచేయుబడక యీ వ్యాధివలన నిష్కారణముగా చనిపోయిన పశువు లనేకములు గలవు.

లక్షణములు

ఈ వ్యాధి సోకినపిమ్మట మూడుదినములు మొదలు ఏడుదినములవరకుపట్టును. కొన్నిటికి 10, 15 దినములుపట్టును. పశువుల ఖాయందులు, ఈ జాడ్యముసోకిన అంత్య దశలో ఆసగా పారుట మొదలుపెట్టిన తరువాత జబ్బుతగిలినదని యూహించుదురు. మొదటనే తెలిసికొనుట దుర్లభము. మొదటనే తెలిసికొనినయెడల రోగమును సులభ చికిత్సతోడనే బాల్యావస్థలోనే నశింపుచేయవచ్చును. జాడ్యము ముదిరి పారుట మొదలుపెట్టిన తరువాత రోగము తుదుకుట కష్టము.

ఈవ్యాధి సోకిన ఆరంభదశలో తీవ్రమైనజ్వరము 106, 107 డిగ్రీలుండును. ధర్మామీటరును ఆసనములో పెట్టిచూచిన స్పష్టముగా కనబడును. అప్పుడప్పుడు ఆరమేత మేయుచుండును. తల నిటుసటు ఆడించును. చెవులనుండి రసికారును. నల్లకప్పవేయును. కన్నులకొలుకులు బిరుసుగానుండి పుసుబుకట్టును. మలబద్ధక మొక్కవగానుండును. చెవులు వ్రేలాడవేయును. వ్యాధిముదిరిన కొలది పలుచగా పారుచుండును. పారు డొక్కవైన కొలది దుర్వాసనగానుండును. క్రమేపి శీతలములోనికివచ్చి దూడ మరణించును.

ఆయుర్వేద చికిత్స

వ్యాధితగిలిన వెంటనే సొంటి 1 తులము, వాము 2 తులములు; హరితికరూపురము పావుతులము కలిపి నూరి ఆర్ధశేరు బియ్యపుగంటిలో కలిపి త్రాగించవలెను.

లేక చింతపండురుగులును ఆర్ధసేరు, ఉప్పు 2½ తులములు కలిపి త్రాగించును.

ఈరీతిగా తగిలినప్పటినుంచి మూడు దినములు పెట్టుట క్షుంచిది.

పారుచున్నయెడల

పచ్చి తుమ్మచెక్కరసముగాని, పచ్చి నేరేడుచెక్కరసముగాని పావుసేరు తీసికొని దానిలో నిమ్మకాయంత వెన్నకలిపి రెండుమూడు మోతాదులిచ్చిన తగ్గును.

లేక దానిమ్మచిగుళ్ళు పెరుగులో నూరి రెండుమూడు మోతాదులిచ్చిన తగ్గును.

ఇంకను ఆయుర్వేద చికిత్సలు కావలసిన నేను రచించిన పశుచికిత్సాసారమను గ్రంథములో చూడుడు.

లేక కార్బాలిక్ ఆసిడ్ 10 చుక్కలు నీరు ఆర్ధసేరు కలిపి రెండు మూడు మోతాదు లీయవచ్చును.

నోటిపుండ్లకు పటికలోషన్‌తో పుక్కిలింపు చేయుచుండవలెను.

నేరెళ్లనిగిడేది మావిళ్లి మగ్గేది. మంచికొలానికి లక్షణం.

ఆహారము - సలహాలు

దూడలకు సులభముగ జీర్ణమగు పదార్థములను వాడవలెను. దీపకారులను విసర్జింపవలెను. కండ్లను పటికనీటితోను తడితర్ర ఒగరు లోషన్స్‌తోను కడుగుచుండవలెను. ఈగలు వాలకుండ ఫినైల్ లోషనును ఆచ్చటచ్చట జల్లవలెను. పలమూత్రములు ఎప్పటికప్పుడు తీసివేయుచుండవలెను. పాడుగుపుట్టిన వెంటనే తగిన చికిత్సచేయుట వలన కొంత ప్రయోజన ముండగలదు వ్యాధి సమ్మగించినతరువాత తగిన ఆహారమిచ్చుచుండవలెను. వ్యాధి తగ్గువరకు నీటిని కాచియిచ్చుట మంచిది.

గాళ్లు (Hoot and Mouth Disease)

ఈ వ్యాధి ఎక్కువగా తుక్కుగడ్డి తిని తిరుగుటచేతను, దూడ ఆనాగోగ్యముగా నుండుటవలనను, చలిగాడ్పులలో నుండుటవలనను, సరియైనపోషణ లేకపోవుటవలనను, అంటుసంబంధముగ పశువులను సోకుటవలనను కలుగును. ఈవ్యాధి తగిలిన పశువుల పాలను దూడలకు త్రాగించరాదు. ఈపాలు త్రాగిన నూరు నిమిషములప్రకారము చని పోవును.

లక్షణములు

ఆరంభములో నూడ మందమాగనుండును. జ్వరము తీవ్రముగా నుండును. కండ్లు ఎఱ్ఱగురంగుగానుండును. దగ్గు నుండును. తల ఆడించుచునుండును. నోటికిసోకినయెడల చప్పరించుచుండును. పండ్లు కొరుకుచుండును. చిక్కనిపుండలు బలము కలవానికన్న ఎక్కువ బాధపడుచుండును. నోటిలోను, కాళ్ళసూదనుండు పుండ్లుచీకి పుండ్లుగా నగును. గిట్టలుపగిలి ద్రవము కారుచుండును. భుగ్గులుపడి ప్రాణాపాయముకూడ కలుగుచుండును.

ఆయుర్వేద చికిత్స

శాలుకకు ఆప్పుడప్పుడు ముద్దకర్పూరము సేనెతోకలిపి రాయుచుండవలెను.

ధనియాలు 2 తు, మిరియాలు ఆరుతులా, ముద్దకర్పూరము $\frac{1}{8}$ తులం కలిపి చెల్లపు పానకముతోగాని, బియ్యపునీటితోగాని త్రాగించవలెను.

నోటి పుండ్లకు

మాచికాయపొడి, పటికపొడి సమానభాగములు కలిపి ఆప్పుడప్పుడు అద్దుచుండవలెను. పటికనీటితో నోరుకడుగు చుండవలెను. ఇంకను తుమ్మచెక్క, రాణిచెక్కసేసి కాచిన నీటిని కాళ్ళను నోటిని కడుగు చుండవలెను. కొనిపుండ్లకు ఆప్పుడప్పుడు నిమ్మ రాచుము వచ్చిన జల తగ్గి మానును. వేపచెక్కబూడిద పుండ్లకు పట్టించవచ్చును.

మామిళ్లుమగ్గినా నేరేళ్లు నెగ్గినా ఫలము పెద్ద.

ఆహారము - సలహాలు

దూడను విశ్రాంతియైన పరిశుభ్రమైన శాలలో నుంచవలెను. మొత్తని ఆహారపదార్థములు, యితరజాతులు పెట్టుచుండవలెను. పెసరపప్పు పేరిసెయ్యి కలిపి పెట్టుటమంచిది. కొని తగిలినదూడలను ఎండలో నెంతమాత్రము తిరుగనియ్యరాదు. ఆట్లుతిరుగనిచ్చిన యెడల రొప్పుపుట్టును. దూడలు చెడిపోవును.

పాలదొమ్మ (Milk Anthrax)

దూడలు పాలుఎక్కువతక్కువలుగా కుడుచుటవలనను, పాలుపితుకునప్పుడు ఎక్కువగా విడిచిపెట్టుటవలనను, చిక్కని పాలు కడుపులో జేరుటవలనను, ఈ వ్యాధి కలుగును; నోటినుండి జిగురువంటిపదార్థము వెలువడుచుండును. పాలు కడుపులో పేరుకొనును. తుంటిపాట్లు పడుచుండును. దగ్గుచుండును. మందమతిగానుండును. నల్ల కప్పువేయును. శరీరము మ్రుచ్చుకొనును. వ్యాధిపుడిసినకొలది గురకయుండును. కడుపుబ్బును. కండ్లనుండినీరు గార్చును. ముక్కులగుండ ఒకవిధమైన ద్రవము కారును. క్రమేపి ఊపిరి ఆడక చనిపోవును.

చికిత్స

ఆప్పుడప్పుడు దూడలను పులబడ్డకనులేకుండ చూచుచుండవలెను.

పసుపు 1 తులము, కొట్టసిండి 4 తులములు, వెన్న నిమ్మకాయంత కలిపి పెట్టవలెను.

లేక పెన్నేరుచెట్టు 2 తు, గిల్లేయవేళ్ళు ఆరుచెప్పడ, కలిపిటిలోకలిపి త్రాగించవలెను.

లేక మోదుగపువ్వు 1 తులము, బియ్యపుపిండి ఆరశేరు కలిపి త్రాగించుచుండును.

బరిప్రక్కలను పక్కపువేయు రక్తములు వేసిన పాలదొమ్మతగ్గును.

తగిలిన వెంటనే సారాయిపట్టిన మంచిది.

చలిదొమ్మ (Cold Anthrax)

ఈ వ్యాధి వర్షాకాలములోను శీతకాలములోను తరచుగావచ్చును. ఈ వ్యాధి గల దూడకడుపులో సూక్ష్మజీవులు ప్రవేశించును. తరువాత ఆవి రక్తములో చేరి వ్యాధిని వృద్ధిచేయును. 105, 106 డిగ్రీలవేడి లోపలనుండును. చలిచే గజ గజ వణకుచుండును. వెండ్రుకలు నిక్కబొడుచును. చొంగయెక్కువ గార్చుచుండును. పారును. నల్లకప్పువేయును. వ్యాధిముదిరినకొలది నాలుక జారివిడచును. క్రమేపి కడుపుబ్బి చని పోవును.

నేరేడుపండిలే నేలలు పండును.

చికిత్స

సారాయి 2 డ్రామములు తగిలినవెంటనే త్రాగించును.

కారపుపాలు ఒక ఆరగొట్టము త్రాగించును.

ఆవుపంచితము స్త్రీమూత్రము సమానభాగములు కలిపి మూడుగొట్టములు పెట్టిన తగ్గును.

పసుపు 1 తులము, ఉప్పు అర్ధచేరెడు, కలిమిరి అర్ధసేరు కలిపి త్రాగించవలెను.

తాటిబెల్లము ఉలవపిండి కలిపి పెట్టి తరువాత కలిమిరి త్రాగించవచ్చును.

పాలదొమ్ములుచేసే చికిత్సలే ఈదొమ్ములు చేయవచ్చును.

అజీర్ణ (Dyspepsia)

కొన్ని పశువులపాలు చిక్కగనుండుటచేతను, వెచ్చగ నుండుటచేతను ఆకలి లేనప్పుడు తానంతటది పాలుత్రాగుటచేతను ఈవ్యాధికలుగును. దూడనాలుకమీద తెలుపుశర్ణముగల పొరయేర్పడును. ఊపిరి పులుసువాసనగా నుండును. పాలు ఆప్పుడప్పుడు కక్కుచుండును. కక్కినపదార్థములలో పాలసంబంధమైన విరుగుడుపిరుగాగ జిగటగనుండు తెమడ యుండును, వాంతితోపాటు ఆధికముగ మలబద్ధకముండును. దూడ చిక్కిపోవును, ఆరోగ్యము క్షీణించును. ఎముకలు పైకికనబడుచుండును. శరీరము శీతలముగానుండును. కొన్నిటికి కడుపుసొప్పికూడ యుండును. సరియగుచికిత్స చేయనిచో దూడ చనిపోవచ్చును. దీనినే సెలజబ్బు అనికూడ యందురు.

ఆయుర్వేదచికిత్స

వామురసం పావుసేరు, సొంటిరసము పావుసేరు, ఉప్పు తులము కలిపి త్రాగించవలెను. లవణపాపలు 10, ఇంగువ ఆరతులము, గురివిందాకు 1 తులము కలిపి నూరి పెట్టిన తగ్గును. పాలలో మిరియాలపొడి కలిపి దానిలో కంకరరాయి ఎట్టిగా కాల్చి పడవేసి రాయితీసి త్రాగించవలెను. వెల్లుల్లిపాయలు, 1 తు, దుష్టపుచిగురు ఆరగుప్పెడు, పెరుగు పావుసేరు కలిపి పెట్టుము. కంకముడగ్గర మూడుగీతలుగా గాట్లులువేసిన తగ్గును.

విరేచనములు (Diarrhoea)

కొన్ని సూక్ష్మజీవులు పశువులపాలతిత్తులలోకి ఆపాలను దూడకుడుచునప్పుడు దానికి సోకుటచేతను, పాలలోనుండు వస్తువులు తగ్గుటచేతను ఈవ్యాధిదూడలకు రావచ్చును. సాధారణముగా ఏవ్యాధి చాలసందర్భములలో అయుక్తాహార పానీయముల వలన కలుగుచున్నది. ఇంకను దూడలు చెడిపోయిన పదార్థములను తినుటవలనను, కెడు నీరు త్రాగుటవలనను రావచ్చును.

కలివిపండ్లు పండితే కరువువచ్చును.

లక్షణములు

కొన్నిదూడలకు మెల్లమెల్లగ పారుట ప్రారంభించిక్రమముగ అధికముగ కాబ డ్చును. మరికొన్నిటికి ఆకస్మికముగా అధికముగనే ప్రారంభించును. విరేచనప్రారంభ కొంచెము పసుపుపచ్చగనుండి తరువాత నలుపురంగుగలదిగా నుండును. వానితోపాటు కొంచెము జిగురుకూడ నుండవచ్చును. ఇంకను దుర్వాసనతోగూడిన నీళ్ళవిరేచనము లగును. పెరుగుతునకలవలె గుండ్రముగ ఉండ లుండలుగ నలుపులు విరేచనములతో కలసియుండును. ఇవి జీర్ణముకానిపాలు అని తెలిసికొనవలెను. విరేచనము తెల్ల్ వైగకొలది దూడ పీరసించి చనిపోవును.

ఆయుర్వేద చికిత్స

నూనెలో ఏపముంది దూడ కందించవలెను.
పమిడిప్రత్తియాకు మెత్తగా నూరి కలితో కలిపి పెట్టవలెను.
దానిమ్మయిగుళ్ళు గుప్పెడుతీసుకొని పెరుగుతో నూరిపెట్టవలెను.
ఈ చికిత్సలు విరేచనములు కట్టువరకు రెండుమూడుసార్లు ఈయవచ్చును.

హైరూష్యౌషధ చికిత్స

క్యాస్టర్ ఆయిల్ 2 ఔన్సులు యిచ్చిన క్రేగులను శుభ్రము చేయును.
ఓపియం $\frac{1}{3}$ తులమును అర్ధసేరుగంజిలో కలిపి పెట్టుము.

ఆహారము - సలహాలు

దూడను పాలుపడుపరాదు. వేడినీటితో ఆరంభములో ఎనిమాచేయుట మంచిది. విరేచనములు పలుచగనుండి మిక్కిలి దుర్వాసనగా నున్నయెడల వగరుపదార్థ ములిచ్చుట మంచిది. దూడకు వెచ్చనసనము నీయవలెను. పొడిఆహారము పెట్టవలెను.

మలబద్ధకము (Constipation)

దూడకు మలబద్ధకము తరచుగా సంభవించుదుండుట వాడుక. శీతకాలములో ఈ మలబద్ధకముపలన అనేకదూడలు చనిపోవుదుండును. చిక్కనిపాలు క్రొత్తదూడలకు ఈ వ్యాధి తరచుగా వచ్చునుండును. ఈ వ్యాధినిగూర్చి రైతులు బాగుగా తెలిసికొన వలెను ఈ వ్యాధిగల దూడలకు తగుచికిత్స చేయని యెడల దాని యావజ్జీవమును బాధించును. ఇది పాలు తక్కువగుటవలనగాని, తగినంత క్రొవ్వుపదార్థము లేకపోవుట వలనగాని, క్రేగులలో సరియైన గమనమ్ము లేకపోవుటవలనగాని, నులిగాలి ఎక్కువ సోకుటవలనగాని రావచ్చును.

లక్షణములు

మలబద్ధకముగల మూడలకు కడుపునొప్పి కూడ సంభవించును. మూడ చిక్కిపోవుచుండును. పెద్దప్రేగు దినదినము లిత్తివలె పెద్దదై అందు మలము నిలువయుండి నానాటికి ప్రేగు బలహీనము చెందుచుండును. ఆయాసపడుచుండును. వ్యాధి మరిగినకొలది ప్రేగుచివర భాగము చైటికిరావచ్చును. మలము గట్టిగా రాయివలె ఉండలుండలుగా ఆసనమువద్దనుండి బయటకు రాకపోవ్రంచే వెనుకకుపోవుచుండును. సరియైనచికిత్స చేయని యెడల మలము శరీరములో జీర్ణించి దుర్గంధములు పుట్టి చనిపోవును.

ఆయుర్వేద చికిత్స

4 ఆరటిపండ్లను తోలు తీసి ఆముదములోముంచి నోటిలో పెట్టుము.

సున్నపుతేటగాని కొబ్బరిపాలుగాని ఆరగొట్టుము పెట్టుము.

గొలిమిడాపలును నూరి రెండు నిమ్మకాయలంత తీసికొని ఆముదముతో కలిపి పెట్టును.

2 తులముల ఉప్పును ఆర్ధసేరు గోరువెచ్చని నీటిలో కలిపి త్రాగించును.

హైరూప్యచికిత్స

ఎప్సన్‌సాల్టు 2 ఔన్సులు తీసికొని ఆర్ధసేరు గోరువెచ్చని నీటిలో కలిపి త్రాగించవలెను.

కాస్టర్ ఆయిల్ 1 ఔన్సు సిప్పర్ మెంటురిరు ఆరఔన్సు కలిపి త్రాగించును.

టింక్చర్ నక్సువామికా 30 చుక్కలు తీసికొని ఆర్ధసేరు నీటిలో కలిపి త్రాగించును.

ఆహారము - నలహాలు

రోగులలో చాలమంది ఆతికేడిజేసి మలబద్ధకముగానున్న మూడకు బలుసాకు, ఆముదము, సొంటి, మున్నగు వస్తువులు పెట్టుదురు. ఇట్లు పెట్టుటవలన ఇంకను వేడిజేసి మలము గట్టిపడి బయటకు రాకపోవుటచేత మూడ బాధపడుచుండును. కాబట్టి వ్యాధి నిదానముగా కనుగొని చేయవలెను. మూడయొక్క తత్వమును గ్రహించి ఏమీ చేయవలెను. వేడిబాగుగా నున్నపుడు ఏమీచేయవలెను. శీతలముగా నున్నపుడు చేయరాదు.

కడుపునొప్పి (Gastralgia)

మూడకడుపులో పాలు పులిసిపోవుటవలన కొన్నిరకముల పదార్థములుపుట్టి ప్రేగులలో రెచ్చపెట్టుటవలనగాని, ప్రేగులలో పాలబిళ్ళలుండుటవలనగాని, పాలు

బలునులు పండితే గొలునులువలె పండును.

సరిగా జీర్ణము కాకపోవుటచేత ప్రేగులలో గాలిచేరుటవల్లగాని యింకను తదితర వ్యాధులవల్లగాని యీవ్యాధి రావచ్చును. ప్రేగులలో క్రిములుండుటవలనకూడ యీవ్యాధి రావచ్చును.

లక్షణములు

కడుపు గట్టిగానుండును. తనతలను పొట్ట మీదుంచుకొని మోకాళ్లను తన దగ్గర చేర్చుకొని ముడుచుకొని పండుకొనును. దూడకు బాధఎక్కువైనకొలది కాళ్లతో నటునిటు తన్నుకొనుచుండును. దూడమూత్రద్వారసమీపమున నుండు చర్మము ముడుకు కొనిపోవును. నులబద్ధకము కొన్నిటికియుండును. ఆపాశనాయువులు విడదుడుండును.

ఆయుర్వేదచికిత్స

వామురసము అర్ధసేరు, బిలకర్ర కీ తులము, అర్ధసేరు కారవృపాలలో కలిపి త్రాగించుము.

అరతులము ఇంగువను అర్ధసేరు గచ్చాకురసములో కలిపి త్రాగించుము.

ఆరుదొండాకు పదారు రేతులములు ఆముదము 4 తులములు కలిపి త్రాగించుము.

ఇంగువ 2 తులములు, వామురసము అర్ధసేరు కలిపిరు అర్ధసేరు, కలిపిపెట్టుము.

ఆహారపు నలహాలు

జీర్ణముకాని పదార్థములు పెట్టరాదు. వేడినీటిని దానముగా యిచ్చుటమంచిది. చలిగాలి సోకనీయరాదు. మలబద్ధముగానున్నచో సబ్బుపిటితో ఎనీమాచేయుట మంచిది. దొక్కభాగములకు వేడికాపులు తీయుటమంచిది.

కడుపుబ్బు (Tympanitis)

పాలు జీర్ణముకాక పొట్టలో నిలువయుండుటవలనను, తటాలున తడితోట్టిని చేరినుత్రాగుటవలనను, ఏపదార్థమైనను గొంతుకలో అడ్డము పడుటవలనను, పొట్టలోపల గాలి ప్రవేశించుటవలనను, దానాదినుసులుగాని, ధాన్యము మున్నగునవి తినుటవలన గాని యీవ్యాధి రావచ్చును.

లక్షణములు

కడుపు విస్తారముగా పొంగును. వ్యాధి ముదిరినయెడల బాధపడుచుండును. దీర్ఘమైన శ్వాసవిడచును. పొట్టయుబ్బి రాతికంటె కఠినముగా నుండును. మూల్గుచుండును. గాలి జేరినయెడల ఒత్తిన మైకి ఉబ్బివచ్చుండును. అటునిటు ద్రొర్లుచుండును. వ్యాధి ముదిరిన కొలది దూడకు ప్రాణాపాయము కలుగవచ్చును.

గొండిపండ్లు పండిలేకూడ పయిరు పండును.

కలుగును. పాలు చెడిపోయినపుడు, వాని అంతరగుణములనుబట్టి నోరు మొద్దుగా నుండ నప్పుడు ఈవ్యాధి కలుగును. పెదవులలోను, చిగుళ్లమీదను, అంగిటిలోను, దవుడల లోను చిన్న చిన్న పొక్కులుండును. ఆ పొక్కులచుట్టు ఎరుపుగా వాచి పాలు మ్రింగు టకైనను కష్టముగా నుండును. నోటినుండి నురుగుకూడ వచ్చుచుండును. దూడ పాలు కష్టముగా తాగుచుండును.

ఆయుర్వేదచికిత్స

తుమ్మచెక్క, వావిచెక్క నీటితో దినమునకు రెండుమూడు పర్యాయములు నోటిని కడుగుచు మాచికాయపొడినిగాని, కవిరిపొడినిగాని తేనెతోకలిపి నాలుకకు రాసుచుండవలెను.

వైరూప్య చికిత్స

పొటాషియంపర్మాంగనేట్ లోషనుతోగాని, ఆలం లోషన్‌తోగాని నోటిని దూష్‌చేయుచు పొటాష్‌క్లోరేట్ అను తెల్ల పొడిని తేనెతోగాని, గ్లిసరీన్‌తోగాని కలిపి అప్పుడప్పుడు నోటికి రాయుచుండవలెను.

ఆహారము - సలహా

తల్లికిమ్మ్చు ఆహారము పథ్యముగా నుండవలెను. పరిశుభ్రవైశాలలో నుంచ వలెను. వ్యాధి తగ్గినతరువాత క్రమేపి నోటిని పరిశుభ్రముచేయుచు మలబద్ధకము లేకుండ, కాపాడవలెను.

రక్తవిరేచనములు (Dysentery)

ఇవి ప్రాయములలోని మాలిన్యములవలన కలుగును. అతిసారమునుండి ఈవ్యాధి కలు గును. అతివేడివలనను చలిగాలి సోకుటవలనను, చెడు ఆహారములు యిచ్చుటవలనను అపరిశుభ్రముగా నుండు నీటిని త్రాగుటవలనను, గాలిలో ఆకస్మికముగా మార్పు గలుగుటవలనను ఈవ్యాధి కలుగును.

లక్షణములు

దూడ నుండమతిగను, అసాధ్యముగను కొంతకాలముండి ఈవ్యాధి ఆకస్మా త్తుగావచ్చును. నుదము ఉండి లుండలుగానుండి బంకతోడను రాధతోడను కలుగును. నడుము వంగిపోవును. తోకను లేపుచుండును. తరచుగా పేడవేయుటకు ప్రయత్నము చేయుచుండును. మూలుగుచు పండ్లు కొరుకు కొనుచుండును. విరేచనములు నెత్తురు వాసన కలిగియుండును. క్రమేపి నీరసించి చనిపోవును.

విపరీత నూగుపంట విశేషకాలానికి విస్తారం.

ఆయుర్వేద చికిత్స

పెన్నేరుదుంపను పేరి పెయ్యితోకలిపి రెండుమూడు పర్యాయములు పెట్టవలెను.

10 తులముల ఆముదములో ½ తులము నల్లనుందు కలిపి పెట్టవలెను.

వామ 1 తులం, జీలకర్ర ½ తులం, సొంటి 1 తులం కలిపి బెల్లముతోకలిపి బాలింతకు పాశించవలెను.

హైరూప్య చికిత్స

క్రిసాల్‌ను ఒక కుక్కను తీసికొని ఆర్ద్రసేరు నీటిలో కలిపి త్రాగించవలెను.

గం ఆకేసియాలో ఒక్కొక్క కుక్క క్వాస్టరాయిల్ పోయుచు పన్నెండు కల్లులో వేసి నూరి క్రమేపి నీరు క్వాస్టరాయిల్ కలిపిన చిక్కని పాలగును. ఇది త్రాగించవలెను.

క్లోరోడైక్ గాని క్యాంఫర్ డైన్ గాని 15 చుక్కలు ఆర్ద్రసేరు నీటిలో కలిపి యిచ్చిన తగ్గును.

ఆహారము - నలహాలు

ఆహారము ద్రవరూపముగను, బలమొసగునదిగను, చులకనగ జీర్ణమగునదిగను యుండవలెను. ఘనపదార్థములు ఈరోగము సాంతముగ పరిహరించి వారమొదినమొల పర్యంతమును దూడకు తినుటకియ్యరాదు. చన్నిటిని తీయరాదు. కాచిన నీటినే త్రాగించవలెను.

క్రిములు (Worms)

దూడప్రేగులలోను, మలినోశములోను అనేక రకములైన క్రిములు చేయడుండును. (Round worm) అనగా గుండ్రని పురుగు అనునది తెలుపుగా పొడుగుగా నుండును. ఇది 6 లేక 12 అంగుళముల పొడవుగలిగి చిన్నప్రేగులలో నుండును.

(Thread worm) త్రెడ్‌వర్మ అనునది 5, 6 అంగుళముల పొడవుగలిగి పెద్ద ప్రేగులలోను, ఆసనములోను యుండును. ఇది చిన్నదిగానుండి సన్నని నూదివలె నుండును. (Tape worm) టేపువర్మ ఇది పెద్దప్రేగులలోను, చిన్నప్రేగులలోను యుండును. ఈ క్రిములు ఆహారభేదములనవే ఎక్కువగా శరీరములో ప్రవేశించును. అంటు వ్యాధుల ప్రకరణములో చూచిన ఈక్రిముల ఫోటో కనపడును.

లక్షణములు

దూడకుపీక్కిందును. ఆకలి పెచ్చుతగ్గులు కలిగియుండును. తోకను దేనిపై నేని రుద్దుకొనుటకు ప్రయత్నించు చుండును. మట్టితినుటకు ప్రయత్నించును. మలము

చింత పండితే జీడిపగడును.

జగటుగానుండును. కడుపునొప్పికూడ నుండును.

ఆయుర్వేద చికిత్స

గాడిదగడపాకుపసరు పావుసేరు త్రాగించుము. ఆరచేరెడుఉప్పు, అర్ధసేరు చింతపండు పులుసుతో కలిపిత్రాగించుము. పచ్చిసీమవేములసము పావుసేరు, కలిపిరు అర్ధసేరు కలిపిత్రాగించుము. యింగువను పెట్టుము.

వైరూప్య చికిత్స

టర్పంటైన్ 2½ తు, క్యాస్టరాయిల్ 6 తు, కలిపి రెండుపర్యాయములీయుము. సోప్‌వాటరుతో ఎనిమాచేయుము.

రుబార్బుపొడమును సోడాబైకార్బనేట్‌ను సమానభాగములు కలిపి బెల్లపు నీటితో త్రాగించుము.

ఎప్సన్‌సాల్టు 10 తులములు తీసికొని అర్ధసేరువేడినీటిలో కలిపి త్రాగించుము. కాథసాల్టును 3 తులములు అర్ధసేరు నీటిలో కలిపి త్రాగించుము.

ఆహారము - సెలహాలు

ఆహారము త్వరగా జీర్ణమగునదిగా నుండవలెను. ఉప్పుకలిపిన నీటిని పెట్టుట మంచిది. దూడను ఆటునిటు తిరుగనిచ్చు చుండవలెను.

రక్త చెల్లి

దూడలకు ఈవ్యాధి తరచుగా వచ్చుచుండును. శరీరముమీదను, మూతిమీదను తదితరభాగములయందును చిన్న చిన్న కురుపులు లేచి బాధను కలుగజేయును. ఈ కురుపులు నలుపురంగుగా నుండును. వీటిని చిదిపిన గసికొని ఎరుపురంగుగా నుండును. ఇంకను వీటిని తాకిచూచినచెడల వేడిగను నొప్పిగను యుండును. అశుభ్రమైన గాలిని పీల్చుటవలన ఈ వ్యాధి కలుగును. ఇది 15 దినములవరకు నుండును. సరియైన చికిత్స చేయనిచో కురుపులన్నియు కలసి పెద్దవాపుగా నగును.

ఆయుర్వేద చికిత్స

సబ్బునీటితోగాని, పుంపుడుకాయనురుగుతోగాని శరీరభాగములు కడిగి మైలు త్తం పావుతులం, వెన్న 6 తు, గంధకము తులము, ముద్దకర్పూరము అరతులం కలిపి మెత్తగానూరి రెండుమూడు పర్యాయములు రాసిన తగ్గిపోవును. లేక బ్రహ్మదండి ఆకుపసరులో ముద్దకర్పూరము కలిపి రాసిన తగ్గును.

వైరూప్య చికిత్స

కార్బాలిక్ ఆసిడ్ 20 చుక్కలు, సల్ఫర్ ఆరతులం, బోరిక్ ఆసిడ్ 1 తులము. జింకు ఆక్సైడ్ ½ తు, వ్యాసులైను 6 తులములు కలిపి అప్పుడప్పుడు రాసిన తగ్గును. లేక క్రిసాల్ 10 చుక్కలు, కాపర్ స్పలేటు ½ తులం, జింకాక్సైడ్ 1 తు, వెన్నగాని వ్యాసులైనుగాని 6 తులములు కలిపి అప్పుడప్పుడు రాసిన తగ్గును.

మిన్నల్లుల వలన కలుగు పుండ్లు

దూడలకు మిన్నల్లులు పట్టి చాలబాధించును. వీటివలన అవేకదూడలు చని పోవుచుండును. వెంట్రుకలు రాలిపోవును. శరీరమునిండ అంగుళము రెండంగుళముల లోతు పుండ్లు పడుచుండును. మిన్నల్లులు చర్మమునందు రంధ్రముచేసి గ్రుడ్లు పెట్టు చుండును. ఆగ్రుడ్లు పిల్లలై చర్మముపై దురదను పుట్టించుచుండును. ఇవి రోగములుగల పశువుర క్తమును పీల్చి యితర పశువుల దేహములలో దీనిని విడుచుటవలన అంటు వ్యాధులు కలుగుచుండును.

చికిత్సలు

వేపాకుపసరులో మంచినూనె కలిపి రెండుసార్లు పూతపెట్టుము. ఫినైల్ 1 భాగము, నీరు 2 భాగములు కలిపి శరీరమునకు పట్టించిన మిన్నల్లులు చనిపోవును. వేపనూనె 1 భాగము, కిరోసనాయిలు 2 భాగములు కలిపిపట్టించిన తగ్గును. లేక ఎండు వేపలకడిగిన నీటిని పట్టించిన పోవును.

వేప చాలాకాస్తే తుమూచిక మెప్పుపగా వుండును.

పాడిపరిశ్రమ

ఇరువది ఒకటవ భాగము

సీ॥ సంసారిజనునకు సౌఖ్యదములు రెండు
పాడియు బంట నా బరగుచుండు
గోవు వానికినెల్ల దావలమాటచే
బాయక యది సేవనీయమయ్యె
పాడివంటలు లేనివానిదే భవనంబు
వనకల్పమై కనంబడునుగాది
పంట లేకుండిన బడయు టెట్లశనంబు
పాడిగల్గక తృప్తిపరగు టెట్లు

సీ॥ ఇట్టివో కారణంబులబట్టి గోవు
భూజనంబులకెల్లను బూజనీయ
మయ్యె సద సద్వివేక విఖ్యాతమతులు
ధేనుగణమును బోషింప బూనరెట్లు.

"గోప్రభావము"

సీ॥ గోభూములనుదున్న గోప్పాదమంతయు
బీడులులైనట్టి యా గోడుకతన
నావులపాలన్ని నంగల్లపాల్సేసి
చిల్లరసొత్తు లాసించుకతన
వృద్ధోక్షములు చాల వివిధవిధంబుల
సూదనాపణముల బొచ్చుకతన
సోమరితనమున జూచి చూడక యాల
మందలు పాడయినందువలన

మామిళ్ళకావ్తే ముళుచికాలు మెండు.

తే॥ గీ॥ బంట లారోగ్యములుతగ్గె బలె బుణము
వైద్యాలలు పాపము వాసికెక్క
గాన బ్రత్యక్షలక్ష్ముల గాంచినట్లు
గోవులను దేవతలనెప్డు గొలువరయ్య.

"మూగతల్లి"



భారతదేశపు పాడిపరిశ్రమ

వ్యవసాయమే భారతదేశముయొక్క ముఖ్యపరిశ్రమ యనియు, తదభివృద్ధికై కోట్లకొలది భారతీయుల జీవన మాధారపడి యున్నదనియు వేరుగ చెప్పవసరము లేదు. కాని మన దేశమునందు వ్యవసాయము చాల వెనుకబడియున్నది. విరామకాల ములయందు కృషిపలుపుగాని, నిరుద్యోగులపుగాని పనికల్పించుటకై గ్రామపరిశ్రమల నెలకొల్పుట అత్యంతావశ్యకమను విషయమును గ్రామపునరుద్ధరణయందు శ్రద్ధ తీసికొనుచున్న ఆరికవేత్తలందరు గుర్తించియేయున్నారు. గాంధిమహాత్ముని చరఖాసంచారము గూడ నీ యావశ్యకతను గుర్తించుటయే ముఖ్యకారణము. కాని పెరుగు, పాలు, వెన్న నేయి మొదలగునవి ఎప్పుడు విలువయైనట్టివిగనే, ఆహారపదార్థములయం దత్యావశ్యక

కాకి గూడుపెట్టితే కడాపటి వర్షము

మైనవిగను పరిగణింపబడు భారతదేశములో పాడిపరిశ్రమను గ్రామపరిశ్రమగా నేర్పాటుజేసి యభివృద్ధికిదెచ్చు విషయమై యీమాత్రము శ్రద్ధ జూపమండుట మిగుల చిత్రము.

పాడిపరిశ్రమవలన లాభములు

సరియైన పద్ధతులపై నేర్పాటుచేయబడిన గ్రామ పాడిపరిశ్రమ యత్యంత లాభదాయకమై అనేక విధముల గ్రామసుజనాభివృద్ధికి తోడ్పడగలదు. గోరక్షకుడగు వ్యవసాయకుడు, అతని కుటుంబమును సంవర్ధనముపొందగల వది చాలినంత పనిని కల్పించును. పాడిపరిశ్రమాలయ వ్యవసాయపశువులను, ఇతర పనివారలకును అనేకులకు జీవనాధారము జూపించును. పాడిపరిశ్రమ మిగిల సభివృద్ధిచెందిన దేశములన్నిటిలోగూడ గోసంరక్షణము వ్యవసాయకృషియం దొక భాగమునకే పరిగణింపబడుచున్నది. వ్యవసాయకుడగు గోరక్షకుడు తన గోవులనుండి సేకరింపగలుగుచున్న పాలను విక్రయించుటకును, ఇతర పదార్థములను తయారుచేసి లాభమును గూర్చుటకును ఆతని గ్రామమం దున్న పాడిపరిశ్రమాలయము మొత్తము తోడ్పడుచున్నది.

గ్రామములలోనే యేర్పాటు చేయవలెను

పాలకు మంచిధరవచ్చి లాభము పొందవలయునని చెప్పిన పాల యుపయోగము పూర్తిగా వినియోగములోనికి గొనలేవలయును. ఒకచూడిరి మంచిక్షీరముగా నుండునట్లు గూడ చూడవలయును. అందుచేత వీ పనులన్నిటిని నిర్వహించుకొనుట పాలను స్వీకరింపగలుగుచున్న వ్యవసాయకునకేగాని సాధ్యము కాజాలదు. కావున పాడిపరిశ్రమాలయములకు తోడ్పాటు గోసంరక్షణము (cow protection) గూడ నైతిక కర్తవ్యం తావసరమగుచున్నది. కొని యీ పరిశ్రమాలయములు పాలు లభించు ప్రదేశములకు చాల దూరములో నున్నను లాభములేదు. అందుచే వీరు తమతమగ్రామములలోనే యిట్టి ఏర్పాట్లగునట్లు చూచి వానిసహాయమును పొందవలయును.

వ్యవసాయమునందు మిగుల సభివృద్ధిగతిలోనున్న డెన్మార్క్, న్యూజిలాండు, హాలండు, బెల్జండు, అమెరికా మున్నగు దేశములయం దీగ్రామమునకేగిసను గ్రామ పాడి పరిశ్రమాలయములు కన్నులపండువుగా గానపడ్డచుండును. ఆదేశముల యందలి వాని నాదర్శముగా పెట్టుకొని కో-ఆపరేటివ్ పద్ధతి పైనే మనము ఏర్పాటుచేసికొన వచ్చును. ఆవి పాల పరిశ్రమాలయములుగల పాలను కొనితీయారుచేసి ఎప్పటికప్పుడు విక్రయార్థము నగరములకగుమతిచేయవచ్చును. ఇదియునుగాక ప్రత్యేకముగా మీగడ పరిశ్రమాలయములు, నేతపరిశ్రమాలయములు, గిడ్డపాలను జేయు యత్న శాలయములు, ఇతరవిధములైన పరిశ్రమాలయములు మున్నగునవి పాలయుత్పత్తికిమును సాగించుచునే యిట్టివానిని గూడ తయారుచేయు పరిశ్రమాలయములుగాని అనేకములు నెలకొల్ప

ఒకటి కవకాశములు గలవు. ప్రస్తుతము ఆవ్మబడు పెండ్యా పాలు మొగడ పెందలగు పాలపదార్థములను శీఘ్రముగ చేయు పద్ధతులను, పాలను ప్రొయ్యి నుండి కాచు పద్ధతియు పూర్వకాలపునాటి మోటుపద్ధతులై యున్నవి. భారతదేశములో నిట్టిగ్రామ పాడిపరిశ్రమాలయములను నెలకొల్పుటకును, వాని నభివృద్ధికి దెచ్చుటకును సహాజముగ పెక్కు డవకాశములున్నవి. ఒక గ్రామములో నిట్టి పరిశ్రమాలయము నెలకొల్పబడినచో పెండ్లికి జీవనాధార మేర్పడగలదు.

గొడ్డుపోవునట్లు చేయుట

పాడిపశువులపట్ల పట్టణములలోని పాలవాండ్రు చేయుచున్న ఘోరకృత్యము లలో ఫూకో యమునొకటి. ఇది ప్రాచీనభారతవర్షము గడించిన ఆధ్యాత్మిక యశస్సు నకు గూడ భంగము కలుగచేయుచున్నది. పాలవాండ్రు దురాశాపరులై లేగదూడలకు తగినన్ని పాలువదలక చంపుటయే గాక పాడిపశువులవలన వీలగునంత ఎక్కువగ పాలు గాయుటకు "ఫూకో"యను పనికిని పాడిపశువులను గొడ్డుపోవునట్లు చేయుచున్నారు. ఇటీవల లిన్‌లిత్‌గో (Linlithgo) ప్రభువుగూడ ఇట్టి చెడ్డ మిగుళ్ళు అనివార్యకరమైన దని నిరూపించుచున్నాడు. ఫూకో యనగా చాలమందికి తెలియకపోవచ్చును. ఆదిపలురక్కములు. ఆవుదొక్కి గర్భాంగములోనికి గాలి పెక్కించుదురు. లేదా వెదురుగొట్టముతో ఉప్పరిటిని ఎక్కించుదురు. గేదెమర్మస్థానములోనికి దానితోకను మడిచి దోపెదరు. లేదా దాంకి సరిపోవునంతటి లావును, మూరెడుపొడుపుగల గడ్డివాటిని రయారుచేసి బలవంతముగ ఎక్కించుదురు. ఒక్కొక్కప్పుడు మోచేతివరకు చేతినే దోపెదరు. దీనినే ఫూకో యందురు.

లేగలు చనిపోయినను పశువులు పాలిచ్చుననియు, పాలిచ్చుసమితి పెరుగు ననియు, సమాజముగ పశువులు తిమలేగలమగాను పొదుగులలో నిలుపుకొనియుండు పాలు అవి నిలుపుకొనకుండజేసి పూర్తిగా పితుకుకొనుచున్ననియు, కడుదివ్యమైన స్వాస్థ్యవార్తను తో ఇట్లు చేయుచున్నారు. ఫూకో వలన పశువులకు అనితరసాధ్యమైన బాధ కలుగును. ఇట్లుచేయు సమయమున పాపమా పశువు గ్రుడ్లు తేలవేయును. దానికి వెనుక నట్టభాగము మూకుదుళ్ళు పోవును. భయాతిశయమున గజగజవణకుచు తోక చెంత కెవరైన వచ్చినంతనే ఆగ్రత్తుళ్ళపడుచుండును. లేగలనోరు కట్టి అని త్రాగు పాలనుకూడ తామే తీసికొనునటులను చేయు దుండగులనుకంటె వేరొకటిగలదా? బుద్ధి వంతులు ఈ ప్రచారమును తోడ్పడుదురుగాక.

ఇంతియేగాకుండ ఎండిపాలను, గేదెలను, వాగిళ్ళు, బడ్డికట్టి పనిచేయించు దురు కోడెమూడ పుట్టిన భాగుగా మేపరురు. గున్నపిల్లపుట్టిన ఆసలేమేపరు. ఈరీతిగా పశుపోషణ యున్నది. పందలకొలది మానులు ఆవులు కడుపునిండ తిండిలేక కళ్యావిస్తులుగ నున్నవి. కొని ఈరీతిగా పశుసంపదలను చేర్చుచు పశుకృశమును ఆరోగ్యము

---

*గొడ్డు భూమిని బీదరాజాని చెప్పుదువారాము.

సభివృద్ధినొందించిన అధికఫలమునుబడసి కృతార్థులై లక్ష్మీకటాక్షమునకు పాత్రులయ్యెదరు. నోరులేని జంతువులమాట యటుండ శిశువులు, బాలింతలు రోగులు, వృద్ధులు, మున్నగువా రాబాలగోపాలము వీరికి కృతజ్ఞులగుదురు. కాన ధనాఢ్యులును, దొరతనమువారును, ఛారపాలకసంఘమువారును శీఘ్రముగా నిందులకు గడంగి ఈరౌరవను నివారించుటకాక. సహకార విధానమున నొకసంఘ మేర్పడి ఈశాలలను విజయాంగణములు చేయగలుట వాంఛనీయమని సూచించుచున్నాను.

పాలను కల్తీచేయుట

పందొమ్మిదవ శతాబ్దము పట్టణములలో పాలమ్మువారి పాపమునకు పరిమితియే లేదు. నీరు చేయుమోసమున కంతులేదు. చూచుచుండగనే కంటి చుమ్ములోయుదురు. ఈ పాపపు బ్రతుకు ఏమిసుళ్ళపాలను ఒకఆవుపాదునుండి పితికిదెచ్చిన వేళ చెప్పవలసిన పనిలేదు. ఎంతడాగ్రత్తగా మనము చూచుచున్నను పరికిపంది పిందుతోడ నుండవచ్చు. పిండిలో ఆసిన చూడుపదార్థములలో ఒకవంతు పిసు మాత్రమొలదని ఆగ్రము. నమ్మకముగా పాలను, పరిశుభ్రముగా నేయి, వెన్న, మజ్జిగ మున్నగువానిని విక్రయించు వారికోటిలోనుండి కన్పట్టదు. ఆట్టి గుణశాలకలదో లేదో తెలియదు. ఆట్లుండిన యెడల వారి విక్రయాంగణ మెక్కువ యుండకపోవచ్చును. ఈపట్టణములలో నెందరో ధనికులు (Rich people) ఉన్నారు. వీరిలో నివశించు గొప్ప శ్రీకరాలను పూర్వపాలక శుద్ధశాస్త్రజ్ఞులు పరీక్షించి చిలుమను శ్లోకమ్మరచి వారి విక్రయమునకు నిరర్థమగు పలుశాపులందు నిక్రయాంగణముల నేర్పరిచి ఈ తత్త్వమును గ్రహించినవారగుటయే గాక చాల లాభము గడించగలిగినవారగుదురు. దీనికంటె ముఖ్యోపాయ మొకటి గలదు.

పట్టణములలో పశువులుపడేఆవశ్య వాటిని సృష్టించిన భగవంతునికే ఎరుక. ప్రస్తుతము గురాలాగాయలు పాలవాడ్రదుర్మార్గులపలన మేటి వృషభములును, మంథవృష్టిగ పాలను గరియుగోవులును కాపలసిన లేగదున్నలేవో నోటికొక్క ధారయైన నెరుగక మలమూత్రములలో పాల్పడుచున్నవి. ఏ మురికిపందిరిలోనో ఒక గుంజవ ఆవును కట్టివేయుదురు. ఆకటికిసోట కట్టిగా తోకజాడించుకొనునంత స్థలముకూడ నుండదు. ఇకవైపు పాకీదొడ్డి, మరియొకవైపు గంజిగుంట, చుట్టూ దోమలు, పైన సూర్యచంద్రాగ్నులు, మధ్య పందిరిలో నివసించుచుండే గోవుయొక్క ఆరోగ్య మెట్లుండునో చదువరులే గ్రహించుదురుగాక. పశ్నము పచ్చినను, వరదవచ్చినను ఆనోరులేని పశువు (Dumb Animal) నిలువుకాళ్లమీదపడి మరణించవలసినదే. పండ్లకొసదమనిన బుగ్గ పచ్చిగడ్డియుండదు. పచ్చికి బయళ్లేమాద విడదుట ఆసలేనున్న. గరియైన బహిరంగప్రదేశములుండవు. ఏగ్రాడ్డో తెంచుకొనిపోయి బయటపచ్చిన పాకీడబ్బాలలో ఎగిలిపళ్లు కాగితములు తయారు. గతిలేక ఆవియే తినుట. ఈరీతిగా నుగారములలో నున్న గోవులగతి. ఆవుపరమున్నపుడెల్ల పాలుతీసికొనెదరు. దూడనోటిలో పాలు

కాదుగదా, గడ్డియైన పెట్టగు. మూడచిక్కి మరణమునకు సంప్రాప్తమగును. కసాయి వానికి ఆదూడ నీతుగనే మాంసమతీనికొని గడ్డిపక్కి చేతదూడను సప్లయి చేయును. ఆవు పిచ్చిది, గడ్డిబొమ్మను చూచి భ్రమపడి పాలిచ్చును. తీరీతిగా చేయుదురు.

పాడిపశువుల కష్టములు

మన దేశములో ఆనాదినుండియు ప్రతిరైతు తన పశువులకు తగినంత ఆహార మిచ్చి పోషించుటయు, పూజించుటయు, అనుభవించుటయు కలదు. పశుసంరక్షణ వేద కాలము నుండియు ధర్మసంరక్షణగా నెన్నబడుచున్నది. మన దేశప్రజలకు పూర్వకాలము నుండియు పశువులను చెందు విధానము తెలిసియుండియు క్రమక్రమముగా మూఢనమ్మ కములలో నాయి ఈ విధానము నశించుచున్నది. ధనికుల వినోదములు మున్నగువారందరు ఆంగ్లేయగ్రంథములు చదివి మన మున్న పశువులను భూములను పోగొట్టి యుద్యోగాల కొరకపడుచున్నారు. ఇంకను తితర కృష్యేమూలన్నియు నక్షరజ్ఞానములేని ప్రజలకు విడిచి పెట్టబడుచున్నవి. ఆందుచేతనే పశుసంరక్షణ వ్యవసాయము మున్నగునవి క్షీణించు చున్నవి. ఇంకను మన దేశమందు పశువులవిషయమై చాలభాగము తగినంత శ్రద్ధ తీసి కొనుటలేదు. పుట్టినవి పుట్టుచున్నవి, చచ్చినవని చచ్చుచున్నవి, రోగములు కదుర్చుటకు రైతులకు తగినన్ని చికిత్సలు తెలియుటలేదు. పూర్వకాలములో ఆయుర్వేదపశువైద్యము చాల వ్యాప్తిలో నుండెనని తరతరశాస్త్రములనుబట్టి తెలియుచున్నది.

సోమరి రైతులు

మన దేశములో పాడిపశువులను పోషించువిధానము తెలియని రైతులెందరో గలరు. జిల్లాబోర్డులు, కౌన్సిల్ యెలెక్షన్సులలో స్టాండయి పశుపోషణ వ్యవసాయము మున్నగునవి మరచిపోయిన రైతులెందరోగలరు. పట్టణములలో మకాములుపెట్టి దుర భ్యాసములకు లోనై తమ యింటివద్దనుండు పశువు లేమిచేయుచున్నవో యెరుగని రైతులుకూడ గలరు. తమకు మించిన ఆస్తికంటె అంపసర బుణములుజేసి జప్తులు రాగానే తమ పశువులను తోలుకొనిపామ్మను రైతులుకూడ గలరు. జప్తుక్రిందవచ్చిన పశువులు కోర్టుదగ్గరను, బండెలదొడ్లలోను ఉండి మేత దొరకక కృశించుచుండును.

దొంగ పశువులు

మరికొందరు రైతులు పాడిపశువులను సరిగా మేపరు. ఇటువంటి రైతులను సోమరిపోతులందురు. వీరు చీకటిపడగనే తమ పశువులను తెదికిరి రైతుల పాలములలోనికి తోలుదురు. ఆ పశువులు పాలములలోనున్న మేత కలవాటుయై దొంగతనము నేర్చుకొని ప్రతిదినము ఆమాదిరిగనే పాలములకు బోవుచుండును. ఇట్లు కొన్నిదినము లైనతరువాత ఆ పాలము యజమాని యీ దొంగపశువును బట్టుకొని యాగ్రామము దగ్గరగా నున్న గ్రామాదుల బండెలదొడ్లకు తోలుకొనిపోయి పెట్టును. దొంగమేత

మేసిన ఆ పశువులు మిగుల విచారమునొంది తిరుటకు వైచిన గడ్డి తినక మిగుల చిరాకుగా నుండుచుండును. వర్షాకాలములో వారములేనము మనుషులపట్ల వ్యవహరియు నప్పుడు తమ యిష్టములోనుండి వీరిని బద్ధకముచేతగాని, రోమగీతనముచేతగాని, పశువులుండు స్థలములలోనికి రాలేక మేత మేపక పశువులను మూడ్చు కైతులు కలరు. తమ పాలమువును తదితరులు కమరికమనకిచ్చి కొద్దిగా గడ్డి నిలువయుండుకొని సంవత్సరకాలము గడుపవలెనన్న యిట్టిచోట్లలో పాడిపశువులను సరిగా మేపకుండు కైతులు కూడ కలరు. మన దేశములో పాడిపరిశ్రమ, పశుపోషణము, వివిధముగా నున్నదని తెలుపుటకు విచారపడుచున్నాను.

పాడిపశువులను కడుగుట

ఈ పశువులకు పరిశుభ్రమైన నీళ్ళయందుంచుటవలన నుచి యగుటయే కాక ఆరోగ్యము కలుగును. ఆవులకంటె గేదెలు మిగుల జిడ్డుజాతువులు గాన చాల జాగ్రత్తగా వీనిని కాపాడుచుండవలెను. ఆ గేదెలకు బురదయనిన మిగుల ప్రీతి. కాబట్టి శరీరమునకల పశువులెప్పుడును నీటిలోనే యుండవలెనని కోరి వెళ్ళి యుండును. కొన్ని గేదెలు శరీరము నిండ మట్టిపూసుకొని యుండుటను చూచియున్నాము. మనుష్యులలాగున కొందరు వానిని శుభ్రముగా నీటితో కడుగక యట్లే యుంచుదురు. అట్లు చుట్టవలన పశువు నంటుకొనియున్న బురద యెండి దెబ్బలు కట్టును. తరువాత పశువు శరీరము బిగిదీయును. అందువలన పాలు కూడ తగ్గి యెదలో వ్యాధికూడ కలుగవచ్చును. కాబట్టి పాడిగేదెల నెప్పుడును నియమించిన వేళకు ఈ క్రిందుగా నీటితో కడిగినయెడల వాని శరీరము లారోగ్యకరములుగ నుండును. పాలమునుండి గేదెలు రాగానే జాగ్రత్తగా పరీక్షించి వానికి తగిన సదుపాయములు చేయవలెను. పశువు కలుకొనిన బురదలో ఒకవిధమైన రోగమును కలిగించు సూక్ష్మజీవులుండవచ్చును. లేదా యీ బురద దుర్వాసనగా నుండవచ్చును. కొవ్వు వెంటనే నీటితో కడుగవలెను. ముఖ్యముగా పశువుల తోకల కంటుకొనియుండు బురదను పొదుగులోనుండు బురదను శుభ్రముగా కడుగవలెను. లేనిచో తోకనుసిమిరి, పొదుగునాళ్ళు మున్నగు వ్యాధులు కలుగుచుండును.

జలగలు పట్టుట

వేసవికాలములో మధ్యాహ్నము 12 లేక 1 గంటమును, సాయంకాలము 4 లేక 6 గంటలమును తప్పకుండ పాడిగేదెల శరీరములు చర్మపుటితో కడిగిన వెంటనే వానికి హాయిగానుండి చక్కగా నెమరు వేయుచు చెప్పలాడించుచుండును. ఆవులను, గేదెలను వరి స్నానము చేయించరాదు. ఆవు గేదెలకి మడ్డిజాతువుగాదు. కనుక చన్నీళ్ళతోనే యీ పద్ధతిలో స్నానము చేయుంచుట మంచిది. గేదెలు చెరువులలోను కాలువలలోను స్నానము చేయుంచుటయు నీటి ఎద్దుపుదు జలగలు శరీరమునబట్టి బ్రేలాడుచుండును. అప్పుడు వాటిని వెన్నుడిగా తీసివేయవలెను. అవి శరీరమునుండి రానియెడల

తర్వాత వేసిన ఎరువు బావికి వేసిన సెప్టిక్.

ఉప్పునీటిసిపోసి తీయవలెను. ఇంకను పాలముంుండి పశువులు రాగానే యేవ్యాధితో నైన వచ్చుచున్నవో, యే విషపుగడ్డిని కొంచెమేసినదో, యే విషసాలీడైన కరచినదో, యే చిరుకప్పలైన పీకినవో తనిఖీచేసి యింటివద్దనుండు దాణాదినుములుగాని, గడ్డిగాని వేయవలెను.

పాడిపశువుల నుంచువేళలు

పాడిపశువులు ఉదయము 9 గంటలవరకు యింటివద్దనుండి తదుపరి సాయంకాలము 5 గంటలవరకు బీళ్ళలో నుండవలెను. సాయంకాలము 6 గంటలనుండి ఉదయము 10 గంటలవరకు ఇంటివద్దనుండు కొట్టములలోగాని, వీనికిప్రత్యేకముగా నుండు కొట్టములలోగాని యుండవలెను. పాడిపశువులను కొట్టములనుండి యిండ్లపై తీసికొని వచ్చి పాలు సేకరించుకొని మరల వెంటనే కొట్టములపై తోలుటమంచిది. లేనియెడల యింటికిని కొట్టమునకును దూరముగా నున్నయెడల పాడి సేకరణకు ప్రత్యేక పనిమీద వెళ్ళవలసియుండును. ఇంకను కొట్టమునుండి తెచ్చు పాత్రలలో తదితర నూక్ష్మ జీవులు చేరి రోగములు కలిగింపవచ్చును. కాబట్టి పాత్రలపైన మూతలువేసి జాగ్రత్తగా తేవలెను.

పాడిపశువుల విశ్రాంతి

వర్షాకాలములో 10, 15 దినము లాకేనూదిరిగా ధారగా వర్షములు పడిసినపుడు పాడిపశువులను దొడ్లలో నుండుదురు. మాగాణిభూముల రైతులు మెట్టరైతులకంటె పశువుల విషయమై చాల యిక్కట్లు పడుచుందురు. మాగాణి రైతులు వర్షములు పడిసి నప్పుడు గడ్డిగాంచోటులను తోలుటకు వీలుకొరకు కొట్టములలోనే యుండుదురు. వర్షములను దొడ్డియంతయు తడిసి చెత్తగుమ్మలమూత్రములు వగైరాలు ప్రుల్లి దుర్వాసన వేయును. ఆందుచేత ఆ వాసన సహింపలేక పశువులు దొడ్డినుండి బయటకు వెళ్ళుటకు ప్రయత్నించును. కాబట్టి వర్షము పడిసినపుడు మీ గ్రామ పశుశాలసమీపంలోనికి మీ పశువులను తోలుకొనివెళ్లి అక్కడ కొంచెమువేపుంచి ఆటుపోటు తీరుగనిచ్చుట మంచిది. లేక పాలములో నున్న మెరకనేలను తోలినను తోలవచ్చును. కొన్ని ప్రాంతముల యందు పశువుల నెల్లప్పుడు మెట్టభూములయందే వానికి తగిన కొట్టముల నేర్పరచి అక్కడనే యుంచుదురు. ఈ పద్ధతి చాల మంచిదియే గాని అప్పుడప్పుడు యిండ్లకు కూడ నలవాటు చేయవలెను. వర్షములు లేనప్రకారము, తగిన వ్యాయామమును, పశువులను కట్టుకొయ్యలపై కట్టివేయక విశ్రాంతిగా తిరుగొట్లలో తిరుగనిచ్చుచుండవలెను. లేనిచో అవి బయటకు పోవుటకు ప్రయత్నించుచుండును. జబ్బుగానుండు పశువులను మాత్రము పాలములకు తోలరాదు. గ్రామములో అంటువ్యాధులున్నపుడు గూడ పశువులను విచ్చలవిడిగా త్రిప్పరాదు.

ఊసరభూమిలో విత్తనమువేస్తే ఉల్లిగోవులు ఎండును.

పాలుతీయుమనిషి

సాధారణముగా ధనికుల యిండ్లలోతప్ప తిరిగిచోటుల పశువులయజమానులు గాని, వారిస్త్రీలుగాని పాలుపితుకుటగుగు. ప్రతిరైతు సోమరితనముంచక తనంతట తానే తమపశువులను పాలుపితుకుట మంచిది. ధనికులలోగూడ చాలమంది తిరితిరి వ్యవసాయపనులు చేయకపోయినను పాలు పితుకుట మాత్రము విధిగా చేయుదురు. పాడిలేనియింటియొక్క దీతిగతులు మీకే తెలియును. కాబట్టి పాడిగల ప్రతిరైతు తప్పక పాడిపశువులను పోషించి పాలుపితుకుట మంచిది.

ధరించు వస్త్రములు

పాలుపితుకు మనిషి మురికిగానుండు చేతులను శుభ్రముగా కడుగుకొని పాలు పిండవలెను. పాలు పితుకుమనిషికి మరచొక్కాయును, మోకాళ్ళవరకు సరిపోవుకట్టు పంచెయును, ఇష్టమున్న తలపాగయు నుండవలెను. పాడుగుచొక్కాయును, లాంచీ కట్టుపంచెయు, నుండుటవలన పశువుమెప్పుడైన తన్నినయెడల ఆమనిషికి ప్రమాదము కలుగవచ్చును. ఆరోగ్యకరమగు మనిషి అనగా క్షయమొదలగు అంటువ్యాధులుగల మనిషి పాలు పితుకరాదు. పాలుపితుకువారిగోళ్ళు చాల పొట్టివిగా నుండవలెను.

బాధలేకుండ పితుకుట

పాడిపశువును పాలుపితుకుట కష్టమైన పనికాదు. పశువునకు బాధలేకుండ పితుకుట కలవాటు జేసికొనుటయే ముఖ్యమైనపని. చన్నుకు దగ్గర బొటనవ్రేలుతోను, చూపుడువ్రేలుతోను, పట్టుకొని చివరకు నొత్తుచు లాగుచు పాలుపితుకవలెను. పాలుతీయు సమయము పశువునకు దగ్గరగా కూర్చుండి పితుకవలెను. చేతులమీద చెంబు బరువు పట్టలేని వారు రెండు మోకాళ్ళమీద పట్టుకొని పిండవలెను. పాలను పితుకుటకు పూర్వము దూడనువిడిచి అయిదునిమిషములు చన్నులను తడిపించి చేపునకురాగానే దూడనుతీసి విడిగాకట్టి తరువాత పాలు పితికినయెడల జలజల రాలును. పాలుపితుకు ముందు పొదుగుభాగమునను శుభ్రముగా కడుగవలెను. పొదుగునుంచి ప్రతిదినము దూడకు ఒక్క చన్నువంతునమార్చి పడిపించవలెను. లేనిచో పాలు ఒకప్రక్కకు చేరి చనుపుదురు వ్యాధి వచ్చును. ఇంకను దూడను పశువునకు దగ్గరగా నుంచిన ఆది దూడను చూచుచు చాల సంతోషముగా నుండును.

పాడిపశువుల యారోగ్యము

మంచి పరామరికతో జూడబడిన పశువు లెక్కువ పాలిచ్చును. జాతి మంచిదిగా నున్నను శ్రద్ధగా జూచుటవలన కొన్ని గొడ్లెక్కువ పాలియ్యగలవు. ఉత్తమజాతి పశువును ఆశ్రద్ధగా నిర్లక్ష్యముగా చూచినయెడల పాలీయవు. దినమునకు రెండు పర్యాయములు మాత్రమే పాలుతీయవలెను. ఆట్లుతీసినపాలు ఎక్కువగను, బలముగలవి

ఈక్షేత్రం దూసర తీగె

గను యుండును. దినమునకు మూడుసార్లును పర్యాయములు తీసినపాలు రసహీన ముగానుండును. అతిశీతలములోను, ఉష్ణక భూములలోనుండు పశువులు సరిగా పాలీయవు. మెరకభూములలోని పశువులు గట్టిపారి ఆరోగ్యముగానుండును. ఇంట కట్టివేసి గడితి తవుడు చిట్టు పెట్టి బీళ్ళలోనికి పంపబడు పశువులకన్నను పాలిచ్చుచు. ఆరోగ్యవంతులును ఆనారోగ్యవంతులును పనిచిడ్డలను సంతతము పాలను వినియోగించు చున్నారు. పాలు సామాన్యముగా బలముకలుగుటమ పుచ్చుకొందురుగాన పాలిచ్చు పశువులుకూడ బలముగలిగి సు ఆరోగ్యముగ నుండవలెను. లేనియెడల రుగ్మతగల పిల్లి పాలను గ్రోలిన నిసుమంతి ఆనారోగ్యముగనుండునో అంతటి ఆనారోగ్యము కలిగి పట్టియు, బాక్టిచిక్కుపట్టియు పశువు క్షీరమును గ్రోలినవారు అబలులగుటయేగాక భూపీడితులగుటలో వాస్తవ్యమేమియులేదు. కాబట్టి పాడిపశువులారోగ్యముగా నుండవలెనిన వానిని పట్టినేయోశాలలు సాధ్యమైనంత పరిశుభ్రముగ నుండవలెను. రెండవది యాహారవిషయములో తగుజాగ్రత్త వహించి కాపాడవలెను. మూడవది ప్రతిదినను ఒకపర్యాయమైన పశుశరీరము శుభ్రముగా కడుగవలెను.

పాడిపశువులను కొనునప్పుడు పరీక్షచేయుట

పాడిపశువులను కొనుపువారు బాగా పరీక్షించవలెను. ముందు శరీరమునుబట్టి, ఆకారమునుబట్టి, జాతినిబట్టి, ఈనినతో పాలనుబట్టి పశువు ఖరీదుండును. చాలనుండి గనుచూచి మోసపోవుగుము. నుమ ముఖ్యముగా చూడవలసిన విషయమేమనగా దానిపొదుగును చూడవలెను. ఆన్నిలక్షణములు కలిగి సరిగా పాయుగలేనిఆవును, ఆన్ని లక్షణములుండి కొమ్ములు సరిగా లేని ఆవును గుంపులోనో వోలియుండును. ఎన్ని ఆవయవ లక్షణములు డినను పొదుగు సరిగాలేక డినదానినికొనరాదు. పొదుగు సైజును బట్టిమాత్ర పాలు యిచ్చుగును. ఎంత పొదుగు డిన ఆన్ని పాలు యియ్యవు. పెద్దపొదుగుండుటవలన బాధమేమిం బరగాళ్ళమ బాగుగా తెలియును. పొదుగును బాగుగా చేయుటకై వారు ప్రయత్నించుదురు. కొని ఈ ప్రయత్నము ఆవుంకే గాక దైతుపుగూడ నష్టమువచ్చును. పొదుగురూపము గాకుండ లక్షణములనుబట్టిగా గ్రహించును.

పొదుగును పరీక్ష చేయుట

పొదుగులలో ఆనేకరకములుగలవు. కొన్నిటికి యుండవలసిన ఆకారములుండవు. మనలి పశువుల పొదుగులు సరిగా నుండవు. పడుదునాటిని, ముదుసలివాటిని పొదుగును బట్టి నిర్ణయింపవచ్చును. కొన్ని పొదుగులు నీసా ఆకారముగ పొదుగుగానుండును. ఇవి ఉత్తమ శ్రేష్ఠమైనవిగావు. మంచిపశువు పొదుగు తినినంతలోతు వెడల్పు క్రిందిభాగము నగగుచు నాసా డుట మంచిది. ఇంకను చక్కముగాపుండి ఆముగుభాగము వెడల్పుగా నుండవలెను. వెనుకటి కాళ్ళనగ్గి పొదుగు పెద్దదిగాను, ముందువైపు చాల తక్కువగాను డిన పెద్దదని గ్రహించవలెను.

ఊసగసేలలో నేసిన పయిరు ఊదకములేని చెరువునీరు సమానము

చన్నులను పరీక్ష చేయుట

చన్నులబట్టికూడ నిర్ణయింపవచ్చును. కొన్నిచన్నులు క్రిందికి ముడుచుకొని పట్టుకొనును. ఇట్టివి చెడుదని తలంచవలెను. సామాన్యముగా విడిగను, వెనుక చన్నులు పెద్దవిగను యుండుట మంచిది. కొన్నిటికి పెద్దవి చిన్నవి యుండును. కాని సైజునుబట్టి పాలుండవు. కొన్ని చిన్నసైజులుగలవి గాను పాలిచ్చును. పెద్దచన్నులుగలవి పిసుకుటకు బిగువుగా నుండును. గాని పాలీయను కండపాదుగుగలవి శ్రేష్ఠమైనవి కావు. మెండుటి ఈతకు చన్నులు చిన్నవైనప్పటికి ఈనినకొలది పెరుగుచుండును. పాలు సరిగా పితుకకపోయినను చన్నులు తగ్గి కొట్టి వేరులకు పితుకుచుండవలెను. చన్నుల విషయమై పరీక్షించుట మంచిది.

చన్నులలోని రకములు

ముఖ్యముగా మాడవలసిన విషయము మేమన కొన్ని చన్నులు గ్రుడ్డిగా, తిప్పుగా నుండి పాలురావు. కొన్ని ఈతలలో కొరివిచన్నులై యుండును. ఆట్టివానిని మానిపుచ్చి చవుకగా అమ్ముదురు. ఆట్టివానిని బాగుగా పరీక్షించి కొనవలెను. తిప్పుగానుండి పాలు రాకపోవుటకు కారణము వేలిపు సరిగా పిండక ఆశ్రద్ధచేయుటయే. ఊడుచిచన్నులు గలవి ఆస్త్రేణయందురు. పాలుకూడ తక్కువగా నిచ్చును గనుక చన్నులు గలవానిని ఆసలే కొనరాదు. కొట్టి వాలుగు చన్నులను భూర్తిత్తగా మాని కొనవలెను.

పొదుగును నొక్కిచూచుట

ఈనకముందుగాని ఎండిపోయినపుడుగాని, ఆవును కొనినచో వాలుగుచన్నుల లోనిపాలు పర్చునా? రావా? యని తెలిసికొనవలెను. పొదుగు మెత్తగానుండి పాలెక్కువగా నుండును. పొదుగు గట్టిగా నుండిన పాలు తిక్కువగా నుండును. కొబ్బరి పొదుగు చేతులతో నొక్కి పరీక్షించవలెను. గట్టిగానుండి కండపాదుగుగా నుండునది చాల డాంబికముగా నుండుటవలన దైర్యులు మోసపోవుదురు. మెత్తగా నున్నదానినే కొనవలెను.

నంతలలో మోనపుచ్చు బేరగాండ్రు

మంచిపాడిపశువులను కొనునపుడు దానిగుణములనన్నిటిని యజమాని పాకకు తుండును. కొందరు బేరగాండ్రు మాటలతో అమ్మి మోసపుచ్చుదురు. మంచి పాడిపశువు అను కొనదలచుకొనునపుడు అనుభవముగలవారిని మీ ప్రాంతమిత్రులను సంప్రదించి, బాగుగావిచారించి కొనవలెను. ముఖ్యముగా సంతలలో జరుగు చేయి చాలదగాగా యుండును. సంతలలో దొంగపశువులు, లోపల జబ్బున్నపశువులు, తొక్కలిక బలుపు మీద మన్న పశువులు వచ్చుచుండును. కొట్టి బాగుగా వాతిపాంప్రదాయములు కినుగొని కొనవలెను. చెడ్డపశువు పరిసితులు వేరుగావే యుండును. ఆప్పుడు యజమాని కంటికగపడడు. అక్కడనుండే క్రీత్తపులలో కలియండి ఉపయోగపడు పశువు మను

పాటిమీద వ్యవసాయం కూటిక్కలుసారాదు.

స్యాలను చూచుచుండును. సామాన్యముగా సంతపు బేరగాండ్రు ఎక్కువగ వచ్చు దురు. యిటువంటి బేరగాండ్రందరు ఖరీదెక్కువగువరకు ఆపశువును ఆక్కడనే యుంచెదరు. సంతకు వచ్చు పాడిపశువులు రెండవ ప్రకరణములోనివే వచ్చునుగాని సరియైన సాంప్రదాయముగలవిగావు, అటువంటి సాంప్రదాయముగలవి యున్నచో ఆపశువున్న గ్రామములోగాని, సంతవచ్చు మధ్యదారిలోగాని ఆమ్మివేయబోరు. చాలాకాలమునుండి గొడ్డుతనము గలిగి తటాలున చూలుగలిగిన ఆవులనుకూడ సంతలకు తోలుకొని వచ్చుదురు. ఇట్టిఆవులకొమ్ములు పాటిపగా నుండును. చిన్నపొదుగుగలిగి యుండునని గ్రహించవలెను.

పాలెండిన పశువులు

కైతులలో చాలనుగ్గి, పశువులు పాలెండిపోగనే తిరిగిన చిల్లరపశువులలోనే మేపుదురు. మరికొందరు నెలలకు ఎండిపోవునటుగా విస్వల్పఖరీదునకో ఆమ్ముదురు. పరికొందరు ఈ పశువుల నెట్టుచి పురిలోనుక పాడిపశువునుకొందురు. పాడియున్న శంతకాలము పశువును భాగుగా మేపుదురు. ఎండిపోవగనే సరిగా మేతకూడవేయరు. ఆందుచేతనే ఆవి క్రమక్రమముగా నెనసి క్షీణి ఆనేకరోగముల పాలగుచున్నవి. మరి కొన్ని కొనయాపిటితో నుండును. మరికొన్ని మేతకొరతు (తాకుడు తెంపుటలాని పాలము అను పాడిపోవుచుండగను ఆస్వస్థావాలయుకొపు ఈపశువును కిట్టితో కొట్టుటయో, లేక బండెలదొడ్డిలో పెట్టుటయో తలపెందును. మరికొన్ని పశువులు కంటికికనబడపండ గనే దేశములకుపోవును. ఈమాదిరిగా మనదేశములో పశువులపరిష్కమై రైతు లశ్రద్ధ చూపురురు. మరికొందరు పచ్చిగడ్డి, దాణాదినుసులు మున్నగువని పాడిపశువులమందగ నేయగా పాలెండిపోయిన పశువులు లాగుచుండును. కొనిసామాన్యముగా పరిగడ్డి తిప్ప తదితర దినుసులు పెట్టరు. కొబట్టి మీపశువులు మంచి చూడిగా నుండవలెనని ప్రతిదినము సరిగా మేపుచుండవలెను. పాడిపశువునకు పెట్టునంతి ఆహారము పెట్టక పోయినను దానిలో నుభాగమైనను పెట్టవలెను. లేచో ఆవి మరల చూడిని కొదా లవు. కొబట్టి నోరులేనిపశువులను బాధించక క్రమముగా నాహారము పెట్టుచు తగినంతి యార్జన తీయవలెను.

గొడ్డుబోతు పశువులు

ఆబోతులతో ఆవులు కలియక చిక్కుల పెట్టుచేతిను, వేడియగు మేతమేయు టవలనను, మేత తిక్కుగా పెట్టి పాలెక్కువగా తీయుటవలనను, గర్భము దిందుకొని పొనటవలనను, గర్భోత్పత్తి ఆవయవములు సరిగ నభివృద్ధి చెందకపోవుటవలనను గొడ్డుబోతుఆవులు కావచ్చును. ఇటువంటి పశువులను పాలముతో దోలి పనిచేయించ వలెను. వరిమళ్ళలో బురదులుకుటి నూర్చవలెను. గడ్డి వేడికి శరీరతిక్కయు మారి పాలు పడ్చును. దున్నుట, మోటగాంటు మొదలగు పనులు చేయించవలెను.

కొండ ఆడుగులలో కోటిపర్లాలు భూమి.

పాడిపశువులకు పెట్టు ద్రవపదార్థములు
(తవుడు మొక్కవగా మేపరాదు)

పశువు లారోగ్యముగనుండి తగినపని చేయుటకుగాని పాలిచ్చుటకుగాని వాని కనుకూలమగు ఆహారముల నీయవలెను. వ్యవసాయదారుడుగాని గోరక్షకుడుగాని ఈ విషయమై తగినంత శ్రద్ధ వహించినయెడల నిత్య విషయములలో నెంత శ్రద్ధ తీసికొని నను నెంత వ్యయము జేసినను లాభములేదు. అన్నిజాతుల పశువులకు పచ్చిక స్వాభావికాహారము. పచ్చిగడ్డి అన్నికాలములందు తగుంతే దొరకనికాల పశువులకు సాధారణముగా వేరొకమేత ఏమియు నవసరముండదు. ఇట్లు లభింపనిపక్షమున, విరామములేక పగలంతయు పనిచేయు పశువులకు దినసరిమేత యు మేసి పొట్ట నిండుకొనుటకు తగిన యవకాశము లేకపోవుటచే గడ్డి మొదలగునవి తెచ్చివేయుటయే గాక కొంతపరిమాణము నండే యెప్పుడ సాగముగల తవుడు లేదికపిండి మొదలగు దాణాదినములు వేయవలసి యుండును.

స్త్రీలు వెన్నను అమ్ముట

మన యిండ్లలోనుండు ఆడువారలకు పాడిపశువు లనిన మిగులప్రీతి. వీరెప్పుడును వీసెలకు వీసెలు వెన్న తీసి తయారుచేయవలెననియు, డబ్బాలకు డబ్బాలు వెన్న నమ్మవలెనియు, అమ్మగా వచ్చిన డబ్బు తమ భర్తల కీయకు నగలు చేయించుకొనవలెనను యుద్దేశ్యముతో తమ పాడిపశువులను సంరక్షించుకొనుచుండుట మనము కన్నులారా గాంచుచున్నారము. ఇంకను సుమారు రెండు సంవత్సరములనుండి ఆనగా మదరాసులో వెన్న పరిశ్రమాలయములు స్థాపించినకడనుంచి వెన్న కొను వర్తకులు పల్లెటూళ్లకేగి మిక్కిలి ప్రచారము చేయుటవలన గృహాంగనలు మిగుల విలువగల పాడిపశువులను కొని విస్తారముగా తవుడును మేపుచున్నారు.

తవుడువలన వ్యాధులు కలుగుట

పశువులకు తవుడు విస్తారముగా ఆలవాటుచేయుటవలన తరతర దాదా పినను అలవాటుపడుట లేదు. కొన్ని ప్రాంతములందు ప్రత్యేకముగా తవుడుమీదనే ఆధారపడి యుండు పశువులు గలవు. ఇట్లు తవుడు యెప్పుడుగా మేయుటవలన నేత్ర రోగములు, వాతరోగములు సంభవించుచుండుటచే పశువైద్యులు చికిత్సలు చేయ జాలకున్నారు. ఇంకను అనేక పశువులు చచ్చిపోవుచున్నవి. మా నిఘంటుకర్త ఆయుర్వేద పశువైద్య కళాశాలలో నేర్చుకొను విద్యార్థులందరు ఈ కేసులు చూచి ఆశ్చర్యపడుచుందురు.

పశువు తినినవెంటనే తవుడు యెంతమాత్రము పెట్టరాదు. పక్షముదినములకగు పెట్టకుండుట మంచిది. అట్లు పెట్టినయెడల మద్దవారము ముస్సగు వాతరోగములు కలు

చాలులో చాలుదుత్తే నుంచెనుకి అవును.

గును. వెన్నపు ఆశపడి తెవుడు విస్తారముగా మేపిన పశువులు ఎక్కువకాలము జీవించవు ఆధవా జీవించినను తుష్కించిపోవును. ఆ తుష్కించిపోయిన పశువులపాలు మనుష్యులు త్రాగిన ఆపాతరోగములే వారికి సంప్రాప్తింతును. క్షయయను వ్యాధిభూత తెవుడును విస్తారముగా మేపి పశువు వ్యాధిగ్రస్థమయిన తెవుడు విచ్చలవిడిగా త్రిప్పటనలన కూడ పశువునకు సోకుచున్నదని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు.

పాటుపడు పసువులకూడ కొంతమంది వాహనపు కైతులు తప్పుగా మిక్కుటముగా మేపుదురు. అట్లు మేపుట వలన వాతవ్యాధులు, సోకి ఆదే పశువులు పాడైపోవుచున్నవి. కాబట్టి రుచిగా జూచి త్రిగా వాటి పరిశూలనమునకుబట్టి తెవుడు నుపయోగించవలెనని విస్తారముగా వ్రాసితిమి. రంగునేపినతెవుడు గాని, మక్కిపోయినతెవుడు గాని, నూకలెక్కువగా నున్నతెవుడు గాని మేపినచో అతిసారము, రేచకవ్యాధి మున్నగురోగములు కలుగును. కావున శుద్ధమైన తెవుడును మేపుటయేమంచిది.

పాలుపితుకునప్పుడు గ్రామఫోనులుపయోగించుట

ఈశ్వరసృష్టిలో మానవుడే తెలిసిన ప్రాణి యన్నాడు. మానవుని ధీశక్తిని సాసే ఆతడు ప్రకృతిసత్వములను, స్వభావాది లక్షణములను గుర్తెరిగి వానిని తనకుపయోగించుకొనునట్లు చేసికొనుచున్నాడు. మరియు పదార్థములయొక్కయు, ఖనిజముల యొక్కయు, తైలమంత్రయొక్కయు, వృక్షాది జీవకోటియొక్కయు, సైజలక్షణముల గ్రహించి వానిని స్వాధీన పరచుకొనుచున్నాడు. వానిని తన యిచ్ఛవచ్చినట్లుగా నుపయోగపరచుచున్నాడు. ప్రమ్మబ్రహ్మమును మానవుడు సృష్టిలో నన్నిటి యందును ఆత్మేశ్వరచైతన్యమును, మహిమయు, ఒకదానికంటె మరొకదానియందు భిన్నముగను, విరివిగలుగను, యున్నట్లుల తెలిసికొనగలిగి వానిని సాధ్యమైనంతవరకు మార్చి ఆనేకవిధములుగా తారుమారుచేసి నూతనమైన చిన్నసృష్టిని చేయుచున్నాడు. ఇవ్విధమున శాస్త్ర మభివృద్ధిగాంచుచున్నది.

మానవుని శాస్త్రజ్ఞాన మెంతవరకు పరిణమించినదనగా సంగీతముచే ఆవులు రంజింపబడి క్షీరములను విశేషముగా నిచ్చుచున్నవి. సంగీతముచే ఆవులు ఏవశత్వము నొందుచున్నవి. మనము, పాములు పాములవాని నాగస్వరమునకు పరవశత్వీఆడుచుండుటను జూచుచున్నాము. అంతనే ఇట్లాంటిలో కొన్ని ప్రశ్నలందు ఆవుల కాళ్ళుకట్టివేయుటకై రెండువరసలుగా (ఒకవరుస కొంటి యెదురుగ) కట్ట బడియుండును. ఉదయ సాయంకాలములందును, రాత్రియందును, పాలుపితుకువారు కొట్టములలోని ఆవులను పాలుపితుకు సమయమున కొక హృద్యమగు రంజకమగు శ్రావ్య గానమును పాడుతట్టిస్టేపోకటి చేయబడును. గ్రామఫోను రెండు కొట్టముల వరుసల మధ్య యుంచబడును. ఆట్టి సమయములందు ఆవులు చెవుల నిక్కబొడుచుకొని వినుచు

దుక్కి కొడ్డెంట, బుద్ధికొద్ది సుఖము

మొదలుపెట్టును. విశేషముగా క్షీరముల నిచ్చుచుండును. అట్టి సమయములందు చేపని పశువులుకూడ చేపునకువచ్చి లెస్సగా పాలిచ్చును.

తవుడు కలిపిన కుడితి

పశువుయొక్క పరిమాణమునుబట్టి రాతిగొట్టెడుగాని, మట్టి గొట్టెడుగాని, మూడెడు లేక ఆడ్డెడు తవుడుపోసి అందులో నాలుగు తులముల ఉప్పు కలిపి తగినన్ని నీళ్ళుపోసి కొంతసేపు నానిచ్చి త్రాగించవలెను. పుక్కిలిని తదితర జంతువులను ఆ తొట్లలోనికి పోనియకుండ పైన మూతలు వేయవలెను. నానిచ్చిన కుడితిని త్రాగి కడుపునిండుకొని పాలిచ్చును. కొందరు రెండు మూడులవరకు నీటిలో కలిపి పెట్టుదురు. ఇట్లు పెట్టులపలన పొట్ట బరువెక్కువై ముక్కుచుండును. అట్లు పెట్టిన యెడల గర్భవాతము ఆజ్ఞీర్ణము న్నాగు రోగములు కలుగును. ఈ కుడితి వెన్న నెక్కువగా కలుగజేయును.

కలగలుపు కుడితి

పుల్లమజ్జిగ, పుక్కిత్రాగిన పాలు, ఎగిలిఅన్నము, వార్చినగంజి, బియ్యపు నీళ్ళు, తవుడు మున్నగునవన్నియు ఒక తొట్టిలో పోయుదురు. దీనినే కలగలుపుకుడితి యందురు. కాని ఈ కుడితి ఆన్ని పశువులు మాత్రము త్రాగవు. నిత్యము ఆలవాటయిన పశువులుమాత్రమే త్రాగును. ఈ కుడితి పశువులకంతే శ్రేష్ఠమైనదిగాదు. త్వరగా జీర్ణముకాదు. ఇది త్రాగిన పశువులు బలహీనముగా నుండును. ఈ కుడితి త్రాగిన పశువుల మజ్జిగ త్వరగా పులుపెక్కదు సుర్వాసన వేయును.

జొన్న కుడితి

పచ్చజొన్నలు కడిగిన నీటిని, జొన్నపిండి కలిపిన నీటిని, వర్షపు గంజినీటిని ఒక తొట్లలో పోసియుంచి దానిలో గిద్దెడు ఉప్పు కలిపి పెట్టవలెను. ఈ కుడితి బలము కలిగించును. మలమును గట్టిపరచును. వాలెక్కువగా నిచ్చును. వెన్న గట్టిగా నుండును. బక్కచిక్కిన పశువులు శీఘ్రముగా జీర్ణము చేసికొనును. బలము గలిగించును.

సజ్జకుడితి

మెట్టరైతులు సజ్జకుడితి నెక్కువగా తమ పశువులకు పెట్టుదురు. తక్కిన కుడితులకంటె ఇది మిగుల బలమును, దేహపుష్టిని కలిగించుటలో మిగుల ప్రసిద్ధి కెక్కినది. మెట్టసజ్జలకంటె తోటసజ్జలు మిగుల బలము కలిగించును. వాతరోగముల చేసును, క్షేత్రరోగముల చేతును, బాధపడుచున్న పశువులపై ఈ కుడితి మరింత శ్రేష్ఠము. ఈ కుడితిలో చలువచేయు గుణముగలదు. వెన్న గట్టిగా నుండును. పాల నెక్కువగా నిచ్చును.

తెగిపడెను తేమఓర్చును.

గొఱ్ఱికుడితి

ఈ కుడితిలో మజ్జిగ, గంజి విస్తారముగా కలుపుదురు. బలము కలిగించును. మలబద్ధక మెక్కువగా నుండును. ఎక్కువగా పెట్టిన వాంతు కలిగించును. సకుపుల ఆవయవములలో విరిగిపోవును ఈ కుడితిని పెట్టిన సుంచిది. దీనిలో రక్తప్పర్ణి ఎక్కువగా నుండుటవలన పాలు నెక్కువగా నిచ్చును.

రేగుపొట్టుకుడితి

జొన్నకుడితిలోను, సజ్జకుడితిలోను, రేగుపొట్టు కలిపి పెట్టుదురు. ప్రత్యేకముగా ఈ పొట్టును నీటిలో వానబోసి పెట్టుదురు. ఇది నిండుల జీరుదుగా నుండును. ఇది వుల్లగా రుచికరముగా నుండుటచే పాడిపశువులు ప్రేమతో త్రాగును. వాతరోగముల పశువులకు నిది శ్రేష్ఠము. ఆకలి యెక్కువగా కలుగును. వెన్న గట్టిగా నుండును.

ప్రత్తివిత్తులకుడితి

ప్రత్తివిత్తులను రుబ్బి నీటిలో కలిపి పశువులకు పెట్టుదురు. ఈ కుడితిని ప్రతిదినము పరిమాణముగా బోయువలెనుగాని యెక్కువ తెక్కువలుగా బోయరాదు. ఆట్లు బోసిన యెడల ఆరోగ్యము చెడును. ఈ కుడితి అలవాటుయిన పశువులే త్రాగును. ఈ కుడితి త్రాగిన పశువులు పాలు నెక్కువగా నిచ్చును. వెన్న చాల గట్టిగా నుండును.

ఉలవకుడితి

ఉలవలను వానబెట్టి రాటితోవేసి మెత్తగానుబ్బి తొట్టిలో బోయుదురు. ఈ కుడితిని వాతరోగ్యములు పశువులకు పెట్టరాదు. కొక పశువులకు నిండుల శ్రేష్ఠము. ఏపూట రుబ్బినకుడితి ఆపూటనే పెట్టవలెను. పాలు, వెన్న నెక్కువ కలుగ జేయును.

శనగకుడితి

శనగలను వానబోసి రుబ్బి నీటిలో కలిపి త్రాగించదురు. వాతపశువులకు పెట్టరాదు. మారుబేరగాండ్రు ఈకుడితిని ఎక్కువగా బెట్టుదురు. పాలు తక్కువగా నిచ్చి వెన్న నెక్కువగా నిచ్చును. వెన్నకూడ గట్టిగానుండును. పాలు, వెన్న నమ్మి కొను వాండ్రులు ఈకుడితిని బాగుగా వాడుచుందురు. పాడిపశువుల కుత్తమశ్రేష్ఠమైన దిది గాదని నాయభిప్రాయము. దీనివలన వాతరోగము లెక్కువగా కలుగును.

తాటిపండ్లకుడితి

బాగుగా పండిన తాటిపండ్లనుండి గుజ్జుతీసి ఆవ్వులుగా బోసి నిలువయుండు దురు. అవసరమైనప్పుడు దానిని నీటిలో కలిపి పాడిపశువులకు కుడితిగా బోయుదురుగు. ఈ కుడితి త్రాగిన పశువులపాలు చిక్కగా నుండి వెన్న నెక్కువ కలుగజేయును. వాతి

శరీరముగల పశువులకు పెట్టరాదు. ఎక్కువగా పెట్టుచుండినయెడల నేత్రరోగములు కలుగుచుండును.

గోధుమకుడితి

ఇది పశువుశరీరములోని చెడుపిరు తీసివేయును. శీతాకాలములో నీరు ఎక్కువగా నాడవచ్చును. పాలెక్కువగా పడును. ఎక్కువగా పెట్టరాదు. ఎక్కువ పెట్టిన ఆతివేడి జేసి గర్భముపడు హానికలిగించును. చెన్న జడ్డుగానుండును.

చోడికుడితి

చలువచేయును. వేసవికాలములో ఎక్కువగా నుపయోగించవచ్చును. బలము కలుగ జేయును. పాలు రుచిగానుండును. చెన్న ఆంతగట్టిగానుండదు.

మినపకుడితి

ఈ మినపపిండి చెన్న ఆగ్నిబలముగా నచ్చి గట్టిగానుండును. దీనిని తరుచుగా వాడరాదు. వాతరోగము లెక్కువగా కలుగును. కండ్లకు జలుబుచేయును.

జావలు

జబ్బుగల పశువులకు పైనచెప్పిన కుడితుల మరియొకటి రెండాలనే జావలుగా కాచి ఆయారోగపశువులనుబట్టి జ్వరమెక్కువగా నెట్టులనుచుచిది. సజ్జజావ, గోధుమజావల వలన పాలెక్కువగా పడును. వాతరోగములు నశించును. పథ్యములుగా నుపయోగించును. ప్రతి జావలోను తగినంత ఉప్పుకలిపి పెట్టుటనుచిది. తైలుజావ కొకపశువులవసంచిది. రోగపశువులకు ఆరోగ్యముగానుండి త్రిప్పిన కలిగించును. మొక్కజొన్నజావ వాలు నెక్కువజేయును గాని నీతము కలిగి యుండు. పరూకెలజావ పసిపిల్ల లకూ హానిము తీసనప్పుడు పెట్టరాదుచిది. ఎక్కువగా పెట్టిన శీతలము గావించును.

పాలుపితుకు యంత్రము

పూర్వము ఎంతయోకష్టపడి చేయుచుండిన చేయవలసిన పనులన్నియు నేడు మిక్కిలి సులభముగ యంత్రము వలన నెరవేర్చబడుచున్నవి. ఈయంత్రములవలన చేతితో చేయుటకానికంటె మిక్కిలి సులభముగను, అత్యల్పకాలమునను జేయబడును. ప్రస్తుతము కనిపెట్టబడిన యంత్రములలో పశువుల పాలు పిండు యంత్రమొకటి యున్నది.

ఇది తక్కిన యంత్రములంత యుపయోగకరము కాకున్నను నేర్పరియైన గొల్ల వానితో పనిచేయు గాపున్నను పరిశ్రమ మార్పులు కొలదికాలములో జేయబడినచో మిక్కిలి ఉపయోగకారియై ప్రవర్తిల్లుటయైనను. మనదేశములో నింకను యీ యంత్రము విశేషముగా నుపయోగింపబడుటలేదు పాలను పిండుటమ మిక్కిలి నేర్పరి తనమును అనుభవముగల వారుండవలెను. పాలను పిండువిద్య యొకిష్టమైన

ఆసుస్తుపచేత ఆనుగుపడును.



పాడిపశువుల కొట్టము.



ఇంగ్లీషు జాతి పెయ్య



శ్రీ నల్లపాటి విజయరామయ్యగారి పొట్టిగిత్త
తెనాలి



శ్రీ ముక్కామల వీరయ్యగారి ఎద్దులతో బండపట్టు
ఎడ్లపల్లి (గుం. జి.)

విద్యయేయని నుడువవచ్చును. చిన్నతనమునుండియు పశువులలో దిరుగుచు వాటిని సంరక్షించుచు పాలను పిండువారి కాపరి తేలికగనే యుండును. పాలయుత్పత్రమును గురించి ఇదివరకే చెప్పబడియున్నది. గొల్లకాపుల బిడ్డలు చిన్నతనమునుండే యీపని నేర్చుకొనుచుండుట ఎల్లరకు దెలిసినవిషయమే. వారల కపనితుండు యూపస్థమెండును. చిన్నతనమునం దీపని కడు సుస్సాధ్యమయ్యు కొంతకాల మనుసరించి యీ విద్యయుండు కడు నేర్పుగల్గి సునాయాసముగా పాలను పిండుచుండు.

పాలను పిండుట

పూర్వమెన్నడును పాలు చెడియుండని క్రొత్తగా పనిచేయు నుద్యమించినవానికి మిక్కిలి ఆశ్చర్యమును, కష్టమును దోచును. ఇతరులు పిండి వదలిన మిక్కిలి సులభముగా నగుపడిన నాపని వానికిప్పుడు అతికష్టముగా నోమును. వాడు బిలికినపాలపాత్రయనుసంధించి పిదుకుచుండును. కనుక పాలను పిండుటకు కొంతకాలము పరిశ్రమచేయవలెను. పశువునకడ నొక ధారయైనను లేనండ పాలను పిండగలిగినపుడే ఆపని యందాతడు నేర్పరియని చెప్పవచ్చును. పాలను సులభముగ ముఖ్యముగ పిండువాడు రెండువిషయములు నేమరియుండవలసును. ఆవేవియన ఏతీతగ బితికిన పశువు ఆధికముగ పాలిచ్చునోయను విషయమును, పాలను పిండినపుడు యితర మలిన పదార్థములతో నేకీభవింపక పాలు శుభ్రముగనుండు విషయము జ్ఞాపకముందుకొనవలెను. పశువేవిధముగ నధికపాలిచ్చునో ఆయాపశువునుబట్టి గ్రహింపవలెను. పాలను పిండునపుడు ఏ భాగము ముందు పిండవలెనను విషయమున నియమము నేర్పరుపబీలులేదు. కొందరు ముందుభాగమును మొదటబిండుదురు. ఎట్లుపిండిన చేతులకనుకూలముగను ఆవతికొలము లోను పిండుటవీలగునో అట్లు పశువున కవాంకొనము కలుగకుండునట్లు పిండవలెను. ఆసమయమున పశువుప్రవర్తనను బాగుగాకతో పరికించిన ఏకీతి పిండిన చీకాకుపడకుండ పాలనియగలదో తేలియగలదు.

పితుకునపుడు బాధ కలుగనీయరాదు

సాధారణముగా పాలను పిండువేర్చుకొనువారు ధృతముచే పశువునకు మూకముగ గూర్చుందురు. ఇట్లు చేయుట నుక్కిలి పొరపాటు. సరిగా పాలను పిండువాడు పశువునకు మిక్కిలి దగ్గరగ కూర్చుండి రెండు మోకాళ్లసంధునను పాత్రిని గట్టిగా నొక్కిపట్టి పాత్ర పొదుగునకు నూటిగా నుండునట్లు గూర్చుండవలెను. అట్లు గూర్చున్నయెడల పశువు గ్రహించి పెమ్మదిగ విడువబడును. లేనిచో పెదరి చిందులు ద్రొక్కి పాలవీయదు. పశువు బాధమాత్రము పెదరకుండునట్లు చూడవలెను. పశువు చీకాకు పడి తన్నినచో దానిని గొట్టి యింకను పెదరునట్లు చేయుక పెమ్మదిగా చేరి లోబరచుకొనవలెను. పాలుపిండు మనిషి పశువు నెదలేను బాగుగా గుర్తించి దాని కనుకూల

ఎరువు సత్వపచేత వెన్నుతిను.

ముగ ప్రవర్తించవలెను. పాలను పితుకునపుడు చేతులు పొడిగ నుండవలయునని కొందరు చెప్పుదురు. చేతులు పొడిగ నున్నయెడల పాలలోనికి మలినము రాకపోవచ్చును, గాని పశువున కాగ్రహము తప్పక కలుగును. చేతులు పొడిగనుండిన పాలుపిండుటధికముగ నొత్తిడి కియవలసి యుండును. అందువలన పశువునకు బాధ కలిగి నిలువబడదు. చేతులు కొంచము తడిజేసుకొని పిండినచో పిండువానికిని పశువునకును గూడ ఆనందకరముగ నుండును. పిండుపాలలో చేతులు తడిజేసికొనగూడదు. ఆయాదేశముల పశువులనుబట్టియు, వానివయస్సునుబట్టియు అవి యొసగుపాలపరిమితియు భేదించుచుండును.

ముట్టుపాలు

పాలలో పిదప క్రొవ్వుతో గూడిన మీగడ, పంచదార, బూడిద, ప్రోటీన్ యుండును. చివర నాలుగు భాగములు ఘనపదార్థము లనబడుచున్నవి. పశువు పాలిచ్చు కాలములో ఈ పదార్థముల పరిమాణములు భేదించుచుండును. మొదటిసారి పశువు ఈనినపుడు పాలు చిక్కగను, పసుపువర్ణముగను, మంచి వాసన, రుచిగ యుండి జున్నుపాలు అని పిలువబడును. ఈ మొదటి పర్యాయము తీయబడిన పాలు వివిధపశువులలో వివిధరకములుగా నుండును. ఈ జున్నుపాలనే ముట్టుపాలందురు. ఈ పాలకును సామాన్యపాలకును కొంత భేదము కలదు. సామాన్యపాలు మిగుల చిక్కగను, పసుపుపచ్చగను, సాంద్రత యెక్కువకలదిగ నుండును. ఇంతియేగాక అందలి చమురుపదార్థాలు పెద్దవిగ నుండును. ముట్టుపాలయందు అల్బూమినద్రవ్యము లెక్కువగా నుండును. ఇందుచేతనే ఈ పాలు కొంచెమెడల గడ్డకట్టి జున్నువంటి పదార్థమగును. ముట్టుపాలు విశేషకారి యగుటచే అప్పుడు పుట్టిన దూడ ప్రేగు యందలి ఒకవిధమగు మాలిన్యమును గొట్టివేయును. పశువు ఈనిన వెంటనే పాలు పిండిన తరువాత తొట్టెలో పోయవలెను. తరువాత దూడను విడుపవలెను. దూడను విడిగా కట్టివేయక తన తల్లిదగ్గరనే యుంచవలెను. ఆట్టుంచినయెడల దూడ యిష్టము వచ్చినపుడెల్ల పాలు త్రాగుచుండును. ఆ పాలు దూడ ఆప్పుడప్పుడు త్రాగుచుండుట వలన చన్నులలోని పాలనిచ్చు పాలగొట్టములు విజృంభించును. దూడ ఆకలితో నుండుటచేతి చన్నులను గీరి బలముతో త్రాగును. అందువలన చన్నులయందు నొప్పితగ్గును. పశువు ఈనిన తరువాత మూడు దినములవరకు రెండుమూడుసార్లు క్రమము తప్పక పాలు పితుకవలయును. మూడవదినమున పిండుపాలు త్రాగుటకు రుచిగా నుండును. మొదటిదినమున రెండవదినమున నిచ్చుపాలను జున్నుగా పండుకొని తిందురు. ఇది చాల పొరపాటు. ఇటువంటి పాల నుపయోగించుటవలన వాతరోగములు మొదలగునవి జనించును. గాన నవి యెంతమాత్రము నుపయోగించక దూడకే విడిచిపెట్టవలయును.

ఆదును పదును చెరుకునది వేపనాగేలు.



పొదుగు

పాడిపశువులకు పొదుగను అంగముండును. ఈ పొదుగునందు నాలుగు పాల గ్రంధులుండును. ఈ గ్రంధులు పశువుయొక్క వెనుకకాళ్ళ సందున యుండును. ఒక ప్రక్క నున్న రెండు గ్రంధులును ఒక తంతుపంయుత్తమైన తొడుగుచే పరివేష్టింప బడియుండును. రెండవప్రక్క నున్నవి మరియొక తొడుగుచే పరివేష్టింపబడియుండును. ప్రతి గ్రంధికి ఒక్కొక చన్ను యుండును. ఈ చన్నులు పాడిపశువులకు 3, 4 న్ను, ఆడగట్టలకు, ఆడుగొట్టెలకు 2 ను, ఆడుపందికి 10 లేక 14 ను, యుండును. ఆప్పు డప్పు డీ నాలుగు గ్రంధులుగాక మరియొక రెండు మాంసగ్రంధులు కలిగియుండును. ప్రతిదానికి ప్రత్యేక ద్వారము లుండును. చంటిపైని ప్రతి గ్రంధిలోను పాలతిత్తియొకటి యుండును.

క్షీరనాళములు

ఇందులోనికి పాల కాలువ లన్నియు ప్రవహించును. ఈ పాలతిత్తుండి చంటి గుండ పైభాగమున నొక కాలువ గలదు. పాలగ్రంధికి రబ్బరువంటి తొడుగు గలదు. ఈ గ్రంధికి క్షీరవాహికలచుట్టు సమర్పబడియుండు కణముల గుంపులచే నేర్పడిన యుం గము క్షీరవాహిక లనేకములు చేరి పెద్దవాహికలుగ నేర్పడును. ఇవియన్నియు చంటిపై నుండు పాలతిత్తులలోనికి ప్రవహించును. ప్రతి పాలతిత్తుండియు నొక కాలువ చంటిగుండ పైకి వెలువడుచుండును. చంటిచివరనుండు మాంసకండరములు పాలు తమంతట తాము కారిపోవుండ ని కాలువలను మూసికొనియుండునట్లు చేయును.

దుక్కిదున్నిన భూమికి శాంతము.

పాలసంచి

పాలగ్రంధికి కొన్ని రక్తనాళములుండి రక్తము పచ్చును. ఆ రక్తమునుండి గ్రంధికణములు, పాలకు పనికివచ్చు ద్రవ్యములు తీసికొనినతరువాత మిగిలినభాగము దుష్టరక్తనాళములుండి మరలిపోవును. ఈ దుష్టరక్తనాళములలో కొన్ని లోపల నున్నను మరికొన్ని పైభాగమున నుండును. పైభాగమునుండువానినే పాలనాళము అని చెప్పుదురు. పశువుల లోపలిభాగమున నుండు రక్తనాళము లెంత పెద్దవిగ, స్పుటముగ నున్న అవి యంత బాగుగా పాలిచ్చును. పాలగ్రంధులలో తమ మూంల పోషణకై పాలు చట్టునుండును. చంటి మొనలగు ఏ పోయిన మార్గములగుండ పాలు ప్రవహింపదును. ఆ మార్గమునకు పైభాగమున క్రిందిభాగమున ద్వారమును మూయుచల కండరము లేర్పడి యున్నవి. చనుమొనకు పైని పాలతొట్టి సుమారు $1\frac{1}{2}$ పైంటు పాలు పట్టుకలిగినదిగా నుండును. దానినుంచి చంటిద్వారమునుండి పాలు లాగబడును. తిత్తులలో మాంసకండరములున్న భాగములకు పొదుగుభాగమునకు మధ్యగా పాలగ్రంధులు చెదిరి ఏకముగా చేరి పాలను నిలువచేయుచున్నవి. ఈ గ్రంధులు ఒక్కొక్కటి అంగుళములో 30-వ వంతు వెడల్పు గలిగియుండును. పొదుగుసంచికంటె దానిలో నుండు పాలయొక్క బరువు మొక్కువగా నుండును. ప్రాయముపచ్చినపుడు పొదుగు వికసించి యీనుటకుముందు నది పెద్దదగును. ఈనిన నది దురుపదనము గలిగియుండును. పాలిచ్చుకాల మంత్యమునప్పటికి మరల సంకోచము నొంది తమ వ్యాపారమును మానును. క్షీరగ్రంధులవలన పుట్టుపాలు మూలపు సంపూర్ణాహారము.

పాలలోనుండు నస్తువులు

పాలలో నీరు, క్రొవ్వుతోగూడిన మీగడ, పంచదార, బూడిద, ప్రోటీన యుండునని యిదివరకే చెప్పబడినది. 87.40 నీరు, 3.75 మీగడ, 5.00 పంచదార, 3.15 ప్రోటీన్, .70 బూడిద మొత్తము 100.00. తూకానికిగా పాలలో భాగములున్నవి. ఈ భాగములు పశువులనుబట్టి భేదించుచుండును. ముఖ్యముగా మీగడ విశేషముగా మార్పుచెందుచుండును. కొన్ని ఆవులు నూటికి 8 భాగములును, కొన్ని 3 భాగముల లోపును యిచ్చుచున్నవి. పాలిచ్చు చివరభాగములో మీగడ మొక్కువగా వచ్చును. కాని పాలరుచి తగ్గును. పాలయొక్క పరిమాణముగూడ చాలవరకు తగ్గును. ఈనూర్పు లనుబట్టి బేధిగాండ్రిందరు వేరుము చేయుటలో సఫలీకృతులగుదురు.

పదార్థముల భాగములను తెలుపు పట్టిక

జంతువు		నీరు 100 కి	మీగడ 100 కి	ప్రోటీన్ 100 కి	చక్కెర 100 కి	బూడిద 100 కి
ఆవు	...	84.40	3.75	3.15	5.00	.70
మేక	...	85 71	4 78	4.29	4 46	.76
గొఱ్ఱె	...	80.82	6.86	6 52	4.91	.89
గుఱ్ఱము	...	90.78	1.21	1.99	5.27	35

ఈ పట్టికనుబట్టి గొఱ్ఱెలనుండి మేకలనుండి పశ్చు పాలు ఎక్కువ. ప్రొటీన్, కొవ్వున్నువు, గుఱ్ఱమునకు పశ్చు పాలలో మిగడ, ప్రొటీనున్నువు, ఆవుపాలలో పశ్చు పరిమాణముకంటె తక్కువగను, దీనిలో చక్కెర ఎక్కువగను, మేక, గొఱ్ఱెపాలలో నీరున్నువు, మిగత రెండు జంతుజాలకంటె తక్కువగను తయారగునట్లు తెలియుచున్నది.

కొవ్వుతో గూడిన మిగడ

ఒక చిన్న పాలబొట్టెలో 3 కోట్లనుంచి 10 కోట్లవరకు చిన్న కణములు చేరి మిగడగా నగుచున్నవి. ఇవి పశువులనుబట్టి మారుచుండును. ఈ కొవ్వు పాలలోని తేలిక పదార్థమైయుండి పాలను కదలించకుండ యుంచినచో కణములు పైకితేలును. జెర్సి, గెరప్సీజాతి జంతువుల పాలలో నుండు కణములు షార్థారన్ లేక హాల్స్టీన్ జాతుల పాలలో నుండు కణములకంటె పెద్దవి. షార్థారన్ జాతిలోనుండు కణములు ఒకటిని, గెరప్సీజాతి 1.25 న్ను, జెర్సీజాతి 1. 6 న్ను గలిగియుండును.

మిగడ (Cream)

పాలలోని ఒకభాగమై, ఎక్కువ కొవ్వుతో చేరియుండును. పాలు గిలకొట్టగా పైకితేలిన పదార్థము మిగడగా నగును.

ప్రొటీన్ (Protein)

దీనిలో కేసిన్ ఆల్బ్యుమిన్ అను రెండుభాగములు చేరి ప్రొటీన్ అగుచున్నది. దీనిలో కేసిన్ అను భాగము ఎక్కువగా నుండును. ఇది పాలను గిలకొట్టినగాని పైకి తేలదు. పాలవలన తయారగు పెరుగులో ఈ కణములు చేరియుండును. క్రొవ్వుకణములు పెరుగును. కదలించగానే పసుపుపచ్చరంగుగల ద్రవపదార్థము తేలును. పాలను వేడిచేయగా పచ్చు పదార్థమును ఆల్బ్యుమిన్ అందురు. పాలలో ని పదార్థము తక్కువగను, ముర్రుపాలలో కొంచెమెక్కువగను యుండును. ఈ పదార్థము పాలను విరుగకుండ జేయును.

చక్కెర (Sugar)

పాలలో తేలునట్టి చక్కెరను లాక్టోజ్ అందురు. ఈ చక్కెర రుచికి తక్కువగనుండి పాలను కొంచెము తియ్యగనుచు. ఇది ఔషధకారిగను, పిల్లలకు వాడుకొనుటకు నుపయోగించుదురు. పాలకు రుచి యిచ్చునది చక్కెరపదార్థము. శేరుపాలలో $1\frac{1}{4}$ చటాకుల చక్కెర యుండును.

బూడిద (Ash)

ఇది పాలలో నుండు ఒక ముఖ్యమైన పదార్థమై యున్నది. ఇంక ని పదార్థము పాలు, పెరుగులలో నుండు నీటిలో పెక్కువగా నుండును. పాలలో తక్కువగా నుండును.

మూగిలిదున్ని తే మాదిగవాడైనా పైరు పెట్టును.

పశుజాతులనుబట్టి పాలవర్ణన

జాతి	నీరు 100 కి	క్రొవ్వు 100 కి	ప్రొటీన్ 100 కి	చక్కెర 100 కి	బూడిద 100 కి
జెర్సీజాతి	85.66	4.78	3.96	4 85	0.75
గెరన్సీజాతి	85.52	5.02	3.92	4 80	0.74
ఆయిర్‌షైర్ జాతి	87.30	3.68	3.48	4.44	0.70
హోల్‌స్టీన్ జాతి	87.88	3.51	3.28	4 69	0.64
షార్తార్ జాతి	87.55	3.65	3.27	4.80	0.73

ఈ పట్టికనుబట్టి వివిధజాతులలో పాలలోనిపదార్థములను, మార్పులను, చూపించుచున్నవి. జెర్సీ, గెరన్సీ, పశువులు క్రొవ్వునకు ప్రసిద్ధి. ఆయిర్‌షైర్ జాతి రెండవరకము. ఆన్నిటికంటె హోల్‌స్టీన్ జాతి క్రొవ్వునకు తిక్కవప్రసిద్ధి. షార్తార్ జాతి క్రొవ్వునకు తక్కువ ప్రసిద్ధి. చక్కెర విషయములో పశుజాతులలోకొద్ది భేదములు గలవు. సరాసరిమీద జెర్సీ, గెర్నీజాతి పాలు ఇతర జాతుల పాలకంటెశ్రేష్ఠమైనవి.

విదేశపు ఆవుల పాడి

సంఖ్య	జాతి	ఆవు వయస్సు సంవత్సరములు	ముత్తంమీద ఎన్ని గతుల పాలిచ్చినది	ఎన్ని దినములుపాలిచ్చినది	పాల వెల రు. ఆ. పై.
1	జరన్‌సీ	7	6937	302	477—11—0
2	జరన్‌సీ	6	5470	305	657—12—0
3	హోల్‌స్టీన్	12	5057	284	608— 0—0
4	ఆయిర్‌షైర్	7	5044	294	606— 8—0
5	జెర్సీ	8	4740	340	569—13—0
6	జరన్‌సీ	8	4459	348	536— 9—0
7	5, 6 జాతుల మిశ్రమము	8	4425	271	532— 0—0
8	జరన్‌సీ	10	3471	300	417— 2—0
9	జరన్‌సీ	11	2458	340	297—13—0

ఈ పట్టికనుబట్టి స్వదేశి ఆవులకంటె విదేశపు ఆవులే ఆధికముగా పాలిచ్చునని స్పష్టముగా తెలియుచున్నది. అనగా ఐరోపాదేశపు ఆవులను అన్యదేశములకు గొని పోయిన పాడి హెచ్చుగానే యున్నది. ఐరోపాదేశపు ఆవులే యెక్కువ దినములు పాలిచ్చుచున్నవి. ఆరేండ్లు వయస్సుగల జాతియావు ఒకప్పుడు ఎన్ని పాలిచ్చునో, ఎడేం

మాగిలిదున్నితే మంచిపంటను.

డ్లప్పుడు ఆ జాతియావు ఆంతకంటె యెక్కువ పాలిచ్చును. 6 సంవత్సరములు వయస్సున్నప్పుడు 7 సంవత్సరములకంటె తక్కువ పాడి వచ్చును. కాబట్టి ఆవులు ఏడవ సంవత్సరమున అధికముగా పాలిచ్చునని యు ఆటుతరువాత క్రమక్రమముగా పాడి తగ్గి పోవునని యు గ్రహించవలెను. జూన్‌సి ఆవులు 6వ యేట 5470 రతుల పాలను, 7వ యేట 6937 రతుల పాలను, 8వ యేట 4459 రతుల పాలను, 10వ యేట 3471 రతులపాలను, 11వ యేట 2453 రతులపాలను ఇచ్చినట్లు పైపట్టికవలన మనకు తెలియుచున్నది. స్వదేశీ ఆవులలో ఇట్లే యున్నది.

పాలు తీయు కాలములో జరుగుచుండు మార్పులు

నిత్యము ఒకేకాలమందు పాలుతీయుచున్నపుడు ఒక విధముగానుండును. కొంచె మాలస్యముగా పాలను తీసినచో క్రొవ్వు ఎక్కువగా నుండును. ఉదయము తీసిన పాలకంటె సాయంకాలము తీసిన పాలు శ్రేష్ఠముగా నుండును.

వరుస	క్రొవ్వు	క్రొవ్వుకాని ఇతర పదార్థములు
మొదటి పర్యాయము	1.70	8.77
రెండవ పర్యాయము	1.76	8.99
మూడవ పర్యాయము	2.10	8.75
నాల్గవ పర్యాయము	2.54	8.69
ఆయిదవ పర్యాయము	3.14	8.49
ఆరవ పర్యాయము	4.08	8.59

మొదటి పర్యాయము తీయబడిన పాలలో క్రొవ్వు తక్కువగను, క్రమేపి ఎక్కువగను అగుచుండును. మొదటిపర్యాయము తీయబడిన పాలలోని క్రొవ్వు తక్కువగా నుండుటను ఆరవపర్యాయములో తీయబడిన పాలలో క్రొవ్వు ఎక్కువగా నుండుటను కారణ మేమన పాదుగుక్రిందిభాగమున నుండు పాలలోని క్రొవ్వును తిరిగి లోపలకు లాగుకొనుటవలన పోగొట్టుకొనబడునని తెలియుచున్నది. కాని ఇది సరియైన సిద్ధాంతము గాదని నా యభిప్రాయము. జంతువును బాగుగా మేసినకొలది క్రొవ్వు ఎక్కువగును. పచ్చిమేత, ఎండుమేత వేయుటలో ఈ మార్పు కలుగుచుండును. పచ్చిగడ్డి వేసినచో క్రొవ్వుయొక్క పాలయొక్క రంగు పసుపువర్ణముగా నుండును. ఆహారమును బట్టి పాలయొక్క రుచి మారుచుండును. కొన్నిచుంపదినుసులు తినుటవలన పాలయొక్క రుచి తగ్గును.

ఏగిలిచెప్తే ఏలనివానికయినా పండును.

పాలలోని వాసనలు

పాలు, మీగడ, వెన్న, మజ్జిగ మొదలగునవి దగ్గరనుంచి వానియొక్క వాసనలను సులభముగా గ్రహింపవచ్చును. కొన్నిపాలు మేకివాసన కొట్టుచున్నవనియు, నుట్టికంపు కొట్టుచున్నవనియు, గొఱ్ఱెవాసన కొట్టుచున్నవనియు, బూజుకంపు కొట్టుచున్నవనియు, చెప్పుచుందురు. పశువులనుండి బయలుదేరు కొన్నివిధములగు వాయువులు పాలుపిండు వేళలయందు పాలతోగూడ కలసి వచ్చుటచే వివిధవాసనలు బయలుదేరును. ఇంకనిట్టి వాసనలు మనము పాలపదార్థములు పాత్రలు శుచిగా లేకుండుట వలనను, పాత్ర ఆడుగుభాగమున నుండు మలినము కడుగక పోవుటవలనను, పాలు సరిగా కాగనీయకుండ తోడుపెట్టుటవలనను, పాలు చల్లారినతరువాతి చుండులు మొదలగు జంతువులు వాటుటవలనను, గలుగుచుండును. కొన్నిపశువులు మనుష్యుల పులుము, నీరుల్లి, వెల్లుల్లి, మొదలగు వస్తువులు తినుటవలన అవి యిచ్చుపాలుకూడ ఆ మాదిరి గనే వాసన వేయుచుండును.

పాలగుణములు

పశుజాతినిబట్టియు, ఆహారమునుబట్టియు, ఆవి తినిన రుతువులనుబట్టియు పాలగుణములు మారుచుండును. పసుపురంగుగల పాలలో వెన్నను కలుగజేయు పదార్థము ఎక్కువగా నుండును. నీలిరంగుగల పాలు రుచికి తీపిగనుండును. కాని అందులో మీగడ, పెరుగు, వెన్న ఎక్కువగా రావు. చిక్కనిపాలకంటె పలుచనిపాలే శిశువులకు శ్రేష్ఠము. సేరు మచిపాలలో నొకసవటాకు వెన్నయుండును. పశువు బయన్ను ముదిరికొలది పాలు చిక్కబడును. చూడిపశువులపాలు శిశువులకు సుంచివి గావు. ఇంకను పాలలోనుండు ద్రవ్యములలో కొన్నియెక్కువగా నుండుటవలనను, మరికొన్నితక్కువగా నుండుటవలనను పాలగుణములు మార్పుజెందుచుండును.

నీరసముగా నుండు పశువులపాలు

నీరసముగా నుండు పశువులయొక్క పాలు ఒకొక్కప్పుడు నిలిచినట్లుగానుండి పలుచగనుండును. పాలొకొక్కప్పుడు తీసినవెంటనే కరుగుచుట్టును. ఇందుకు కొన్ని సూక్ష్మజీవులే కారణము. ఒకొక్కప్పుడు పాలు తీసినకొంతసేపటికి అవి చిక్కగను జిగురుగనయుండును. ఈ రంగు పాదుగులోనుండు పాలలో రక్తము కలియుటవలన కలుగును. ఈపాలను కలుపకుండ నుంచినచో రక్తసంబంధమగు పదార్థములు క్రిందికి దిగును. ఈరీతిగనే పాలుతీసిన కొంతసేపటికి ఎర్రబడుటయు, పుగుల పల్చబడుటయు, చేదగుటయు వివిధములగు సూక్ష్మజీవులచేతనే యని కొందరి యభిప్రాయము.

పాలస్వభావము, మేత మార్పుట

పాడుగు కొంతవరకు మాత్రమేండమువలె శరీరమునందుండు కొన్నివిధముల మూలిన్యములను దీసివేయుటకుగూడ నుపయోగపడును. మేతయందుండు కొన్నిద్రవ్యము లిట్లు తొలగింపబడుట. కొవ్వున పాలస్వభావము మేతమార్చగలదు. కొన్నిద్రవ్యము లతో గూడిన మేత మేసిన పాడిపశువుల పాలు నూనెమ్యలతు జబ్బుచేయును. పాలనుండి తృణయ మొదలగు వ్యాధులు రాగలవు. పశువులవయస్సునుబట్టియు, ఆవితినెడి మేతను బట్టియు, పాలను పితుకునట్టి వేళలనుబట్టియు, వాని కొక్కొక్కయినములు మారుచుండును. పాలలో నిటిని కలుసువలసి వచ్చినప్పుడు పరిశుభ్రమైన నీటిని వాడవలెను. లేనియెడల చెడునీటిలోనుండు సూక్ష్మజీవులు పాలలో జేరి అనేక వ్యాధులు కలిగించును. కొన్ని రకపు లొక్కొక్కప్పుడు ఈనుసమయము వచ్చినను పాలిచ్చుచుండును. ఇది రొంప వ్యాధిగా పరిణమింపనవసరములేకున్నను జంతువులయొక్క బల మిందువలన క్షీణించును. కావున ఈరకపు కొన్ని నెలలముందు పాలిచ్చుట మాన్పవలయును. ఇంకను పాల గ్రంధులకు విశ్రాంతి కలుగజేయునియెడల ఈనినవెనుకి పాలు తగ్గవచ్చును.

పులుపు గలిగించు బీజములు

పాలు తీయగానే పులియుట కారంభించును. బ్యక్టీరియా (Bacteria) అను ఒక విధమైన బీజములవలన యీ మార్పులు గలుగుచుండును. ఈ బీజములు పాలలో నానేక విధములుగా నుండును. పాలను శుభ్రముగా తీసివేసినచో ఈ బీజములంతగా యుండవు. అశుభ్రముగా నున్న పరిస్థితులలో పాలు తీసినచో ఈబీజము లెక్కువగా నుండును. అందువలన పాలుతీయుసపుడు శుచిగా నుండవలెను. ఆహారము మిక్కుటముగా యున్న చోటులందును, గాలి ధారాళముగా ప్రసరించుటలందును, వేడి ఎక్కువగా నున్న ప్రదేశములందును, ఈ సూక్ష్మబీజములు విశేషముగా వృద్ధియగుచుండును. ఈ బీజములు రెప్పపాటులో లక్షోపలక్షలుగా పెరుగును. బొక్కొక్క-బీజము మధ్యగా చీలి రెండేసి యగుచుండును. ఈరీతిగా ఇవి సంఖ్యాభివృద్ధి యగుచున్నుండును. ఇవి ద్రవపదార్థ ముగా నుండు పాలు, నేయి, నీరు మొదలగువానిలోనే అభివృద్ధిచెందుచుండును. పంచ దార, మాంసకర పదార్థములు కొంచలగువని యున్నచోట నెక్కువగా నుండును.

బీజములు చనిపోవుట

ఇవి నివి ఆహారసాధ్యములో కన్పట్టుచుండును. బూడ, నుంరికిపిరు, ఎరువు మొదలగు పదార్థములలో నేదైన పాలలోకలసినయెడల ఈ బీజములు తప్పక యుండును. పాలలో నుండుటకు మంచిఆవకాశములున్నవి. పెంపకేచరు సరిగానుండి పాలు వేడిగానున్నయెడల బీజములంతగానుండవు. 130 డిగ్రీలవేడిమి యున్నపుడు ఈ బీజ

మూలి చాలవరకు నశించును. 180 లేక 210 డిగ్రీలున్నపుడు అన్నిజాతుల బీజములు నిరభ్యంతరముగా చనిపోవును.

నిమబీజములు పాలలో చేరుట

పొరలకు గాయములు తగులుచుండును. వానినుండి రక్తము, చీము పాలతో కలసి పాత్రలోనికి చేరును. శాస్త్రజ్ఞులు నమ్ముకొనువారు ఈ రక్తపూతమును గూర్చి ఆలోచించుచుండగా. ఇంతియేగాక వడపోతవలన ఈదోషము నివారింపదు. పాలలో నివి కొంతవరకు మనుజులకు హానికరములుగావు. కాని పాలు నిలువయున్నకొలదిని విపరీతముగ వృద్ధిచెందును. మరియొకవిధమైన సూక్ష్మజీవులు (Micro-organisus) ఉండుట కనిపెట్టవచ్చును. అవి భూరిరోగబీజములు. అవులలో వాపూణులు ఉదాసీనములై యుండును. వాటిని బాధితపశువును మనుజునిశరీరములోనికి రాగానే వృద్ధిచెంది బాధించును. వానిలో ఒకరకపు బీజములు క్షయరోగము (Phthisis) ను కలిగించును. ఈబీజములను వాలవు మయగొట్టి చంపవచ్చును. పచ్చిపాలు త్రాగువారు పితికిన వెంటనే పాలవు పొంగుతో త్రాగుదురు. ఈవిషయమై చక్కగా గమనింపవలయును.

తొలనుబట్టి పాలు

పాలు ప్రతిదినముకొలుచుట మంచిది. సంవత్సరమునకు 300 నుంచి 500 గాలనుల పాలిచ్చుఅవులను పెంచుట అంతలాభమైనపని కాదు. రెండుమూడు తొలిచిన అవులను 700 నుండి 1000 గాలనులవరకు యిచ్చు అవులను సంపాదించవలెను. పాలు కొలుచుటవలన లాభమేమనగా పాలు తగ్గుచున్నయెడల దానికేమైన వ్యాధి యున్న జేమో గ్రహించవలెను. తరువాతి వ్యాధియున్నచో పశువైద్యునిచే చికిత్స చేయించవలెను. ప్రతిదినము ఉదయ సాయంకాలములందు పాలు కొలిచి డైరీ (Dairy) వ్రాసి సంవత్సరమున కెంతపాలు యిచ్చినదో తెలిసికొనుట మంచిది. పాలను పొదుగులో మిగల్చరాదు. ఆట్లు మిగిల్చినయెడల పొదుగు (Udder) చెడిపోవును. చివరనున్న పాలలో మీగడ ఎక్కువగా నుండునుగాన తప్పకుండతీయుటమంచిది. పాలలో తున్నలు తడిచేసి పిండరాదు. ఆట్లుపిండుటవలన పాలు చెడిపోవును.

పాలిచ్చు వేళలు

సామాన్యముగా పాడిపశువులలో ఆసేకరములుండును. కొన్ని, పాలు నుదా యాసముగా నిచ్చును. మరికొన్నిటికి చియతిండి ఆసగా ఉలవలు, తవుడు, జనుపట్టలు మున్నగు దాణాదినుసులుపెట్టి వాలుతీయుదురు. కొన్ని దొంగపశువులు తమయాడలతో పాలతక్కువగనుండు యుద్దేశ్యములో సగమువరకు పాలనిచ్చి తరువాత ఎగజేపు కొనును. మరికొన్ని తిన్నను. తరువాత ఆపాలను దూడకు పుడుపును. కొబట్టి పశువు యొక్క గుణమును కనిపెట్టి పాలుపితుకవలెను. ప్రతిదినము ఉదయము 6½ గంటలకును,

---

పైచాలు లేనిపయిరు, పగటి అంబలిలేని తునిసి.

సాయంకాలము 7½ గంటలవను పాలుతీయుట నుంచిది. కొన్ని ఆవులు ఎల్లవేళల నిద్దును. ఇట్టిపాలు అంత రుచికరముగా నుండవు. కాని దినమునకు రెండుపూటలు పిండుటే మంచిది.

పాలుపితుకుటకు పూర్వము పశువును తనిఖీచేయుట

పాలుపితుపటకు పూర్వము పశువు సంతోషముగా నున్నదో, జబ్బుగానున్నదో పరీక్షించి పాలుతీయవలయును. పశువాలను శుభ్రముగా బాగుచేసిన తరువాత పాలను తీయుటమంచిది. పాలుపితుపునవ్వుడు తదితరులెవరును యుండరాదు. అట్లుండుటవలన దృష్టిదోషము తగులును. పాలలో దుమ్ము ఎంతమాత్రము పడరాదు. పాలు పిండినతరువాత పాలబిందె నెవరికీ చూపించరాదు. దృష్టియున్నది యున్నదా యని కొందరు చమత్కార ప్రశ్నలు వేయుదురు. నా అనుభవము మీద దృష్టిదోషము యున్నదని చెప్పగలను.

పాలలోని కలగలుపులు

ఆడపశువులు వాని బిడ్డలకొరకు స్తనసంబంధమును నాళములు తయారు చేయు ఒకవిధమైన తెలుపుగను, చిక్కగ నునుపుగనుండు ద్రవమునకు పాలు అందురు. కొన్ని జాతువుల వానిబిడ్డలకు పాలు అవసరము లేనప్పుడు పాలిచ్చుట ఆపివేయును. కొన్ని పాడిపశువులు దూడలకు అవసరము లేదన్నను పాలిచ్చుచునే యుండును. ఆవుపాలు (Cow Milk) అన్నిటికంటె పేరుగాంచినవి. గొఱ్ఱె, మేక గాడిద గుఱ్ఱము మొదలగు జంతువులిచ్చుపాలుగూడ ఒక్కొక్కప్పుడు మనుష్యులకు నుపయోగముగ వాడబడుచున్నవి. పాలనుండి మిగడతీసినచో మిగడపాలనియు, మిగడ తీయని పాలనియు, ఆ వేరుజాతువుల పాలు కలసినప్పుడు మిశ్రమపాలుఅనియు పిలువబడుదుండును.

మన దేశములో పాలను మిక్కిలి కల్తీచేయుచుందురు పాలలో దక్కారను నీటిని చేర్చెదరు. ఉదయము పితికిన పాలను సాయంకాలపు పాలలో కలుపుదురు. మరికొందరు ఆవుపాలలో గేదెపాలను కలుపుదురు. పాలు పెరుగు నెయ్యి వెన్న మున్నగువాటిని అమ్మెడువారిలో అన్యాయమునకు జంకనివారు లాభము నధికముగా గడించుటకు బుద్ధిపూర్వకముగనే పాలలోనున్న మిగడను తీసికొని పాలలో పిండిని, గంజిని కలుపుదురు. పాలలో సహజముగా నీరు చక్కెర వెన్న పెరుగు మొదలగునవి యును శరీరపోషణ కవసరములగు కొన్ని లవణములును యుండును. పాలనమ్మువారు ప్రత్యేకముగా పాలలో కలుపనీయ తరుముగా అపరిశుద్ధముగా నుండును. అందువలన ఆట్టిపాలను త్రాగినచో చెడుసీటివలన కలుగు నట్టి కలరా టైఫాయిడ్ మున్నగు వ్యాధులు కలుగుటకు కూడ నవకాశ మేర్పడును.

ఆవుపాలు

ఈ పాలు తీపిగనుండును. చలువచేయును. జగటగ నుండును. ఆయుర్వారోగ్య ములను కీర్తిపుష్టిని యిచ్చును. నలుపు రంగుగల ఆవుపాలు శ్రేష్ఠమైనవి. తెలుపురంగు గల ఆవుపాలు గురుత్వముచేయును. లేతనూడగల ఆవుపాలు, దూడలేని ఆవుపాలు త్రిదోషముల కలుగచేయును. తెలకపిండి మొదలగు వస్తువులు తిన ఆపాలు గురు త్వముచేయును. నలుపురంగు గల ఆవుపాలు వాతరోగములను హరించును. పసుపుర ంగు గల ఆవుపాలు పైత్యము, వాతముచేయును. తెలుపురంగుగల ఆవుపాలు శ్లేష్మమును పోగొట్టును. గురుత్వము చేయును. ఎరుపు రంగుగల ఆవుపాలు వాతమును పోగొట్టును. లేగపెయ్యకలదాని యొక్కయు గూడి చచ్చినదాని యొక్కయు పాలు త్రిదోషములను హరించి బలము కలుగ జేయును.

పొట్టులు, కడ్డిఱాతులు, ప్రస్తిగింజలు తినిన ఆవుల పాలు రోగులకు హితముగా నుండును. ఆవుపాలు తీపిగా, చల్లగా, చిక్కగా నుండును. పసుపు ముడ్డికొట్టిన తరువాత ప్రతిదినము శేరు పాలలో నాలుగు తోడిగుడ్లు కలిపిపెట్టిన బలము కలిగించి ఎట్టలు చిగియును. కిరోవాతములకు, కొమ్మడోల్లలకు ఆవుపాలలో సొంటి, పసు, కలిపి పక్షముతినిమములు పెట్టిన యెడల లేచును. పసుపు ఈనినవెంటనే శేరుపాలలో 4 తులముల యిందుపు కలిపి పెట్టిన నాలుక నీళ్లు, గర్భవాతియు హరించును. పసుపులకు గలుగు వాత రోగములకు ఆవుపాలు చాలమంచివి. మలమూత్రములు చక్కగా గావి చును. ప్రసూత కష్టపడి గలిగి చును. నీడువాసన లున్నవి, విరిగినవి, గడ్డకట్టినవి వాసిరాదు.

గేదె పాలు

ఆవుపాలకంటె గేదెపాలు చాల బలకరమైనవి. పీనియంగు రుటికి పదవవంతు వెన్న, గ్రొవ్వు యుండును. సుమారు రేశేర గేదెపాలలో ఆరశేరువెన్న తేలికగా పడ్డును. మంచివెన్నలో 70 నుండి 80 వఱకు నేయివచ్చును. పాలయొక్క గుణా గుణములనుబట్టి మీగడయొక్క హెచ్చుతగ్గులు కలుగుచుండును. ఈపాలు తీపిగ, జగటగ నుండును. గురుత్వముచేయును. చలువచేయును. ఆవుపాలు దొరకనప్పుడు వాడదగిన వ్యాధులకు వాడవచ్చును.

మేక పాలు

ఈపాలు ఆవుపాలగుణము కలిగియుండును మలబద్దకము కలిగించును. పశువులపై కలుగు రక్తవాత క్షారరోగములకు బాగుగా పనిచేయును. మేక ఆల్పశరీరముగలదిగ నుండుట వలనను, కొరుకు చేదు మున్నగు రసములుగల వస్తువులను తినుటవలనను, తెప్పచ్చవియు త్రాగుటవలనను, విశేషముగా తిరుగుటవలనను మేకపాలు సర్వరోగముల నణగింపజేయును. మేకపాలు పశువులకుకలిగెడి వాతరోగములు, ఎగ్మ్వాతము, పిత్తరోగములకు రెండు మాసములపాటు పెట్టిన నమ్మదియగును.

పోషణము పది సేద్యాల పట్టు.

వెన్నయొక్క గుణములు

వెన్నను నిత్యకృత్యములయందు మాత్రమే గాక వైద్యులుచేయు చికిత్సలన్నిటి లోను తగుదునగా వాడుచుండుట మనకంతట తెలిసినవిషయమే. వెన్న పళువులను మించి చలువచేయును. బలమునకలిగించును. చర్మసంబంధమగు రోగములను బెణుకులకును మర్దనచేసిన భాగుగా పనిచేయును. జీర్ణసంబంధపుగు వ్యాధులకు తరుదుగా వాడవచ్చును.

ఆవువెన్న:—ఇది కొంచెము పసుపురంగుగలిగి మెరయుచుండును. చూచుట కింపుగానుండును. నేత్రరోగములకు, విరేచనములకు వాడవచ్చును. పారుచున్న మూడ లకు దీనిని నిమ్మకాయంత లోపలికి పెట్టవచ్చును.

గేదెవెన్న:—ఆవువెన్నవలె పసుపురంగుగా నుండక తెలుపుగా నుండును. దీనిలో చమురుపదార్థ మెక్కువగా నుండును. బలమునకలిగించును. చర్మవ్యాధులకు నిది భాగుగా పనిచేయును. గాయముల కప్పుడప్పుడు వాకించుట మంచిది.

పచ్చివెన్న:—చలువచేయును. నేత్రవ్యాధులకు భాగుగా పనిచేయును. బలము కలిగించును.

నిలువయుండువెన్న:—ఇది పులుపువాసనగలిగి వగరుగా నుండును. చర్మసంబంధ మగు రోగముల కన్నిటికి వాడవచ్చును.

క్రొత్తవెన్న:—చలువచేయును. శరీరకాంతినిచ్చును. అన్ని వాతనొప్పులకు బాగుగా పనిచేయును.

కొబ్బరివెన్న

ఎండుకొబ్బరిని చిన్నచిన్న ముక్కలుగా చితుకగొట్టి వానినుండి యంత్రమూలమున చమురును తీయుదురు. ఈపచ్చి నూనెయందు క్రొవ్వుపదార్థము లుండుటచే దానియందు సువాసన యుండదు. దానిలో చెమువాసన యేనియు లేకుండ జేయుటకు మొదట నొక పెద్దతొట్టిలో యీ నూనెపోసి అగ్గులో పాడిగా నుండు సీమసున్నమును కలుపు దురు. అట్లు కలుపుటవలన యందలి క్రొవ్వుపదార్థముతో కూడిన క్రిందికి చేరి ప్రశస్త మైన నూనెమాత్రమే పైన యుండును. దైకితేలిననూనెను వేరొక తొట్టిలోనికి తోడి వేయుదురు. అట్లు చేయుచున్నపుడు నాలుగైదుసార్లు వడపోయుదురు. పిమ్మట ఆవిరి గొట్టమునుండ దానిని మరగనిచ్చెదరు. నూనెస్థటికమువలె తేల్లబడి పొంగువరకు పైవిధ మున వడపోసి కాచుదురు. బాగుగ కాగి తెల్లబడినతరువాత దానిని చల్లారనిచ్చెదరు.

సీమసున్నమును తోలిపి ఆరుగునపుడు దానిని క్రొవ్వుపదార్థములో సల్ఫూరిక్ ఆసిడ్‌ను చేర్చినయెడల సీమసున్నము కరిగిపోయి ఆద్రావకముపై యీ క్రొవ్వుపదార్థము తేలును. ఈ కొబ్బరివెన్న కొన్ని మాసములవరకు చెడిపోకుండ నిలువయుండును. ఉష్ణకాలము

కలుపు తియ్యని పైరు కర్ర వెలపడును.

అందుకూడ కొడదు. ఈ కొన్నట్లో దెబ్బలు పుండ్లు పడకుండ కట్టుట అసాధ్యమని తెలియుచున్నది. దీనికి భగకూడ యెప్పుడుగా నుండును.

వెన్నలో కల్తీపదార్థములు కలుపుట

కొంచె మిండుమిందు వెన్నతోలి యుండునదియు దానితో తరుచు కల్తీచేయు బడుచుండునదియు మార్గలిచము అను పదార్థము మొదట పశువుల క్రొవ్వునుండి తీయు బడుచున్నంటచే చాలనుంది కనుక్కోవడానికి నుండెడిది. ఇప్పుడిది పలువిధములుగా చమురులనుండి దీయు విధానమును గనుగొనుటచే ఎట్టి యుష్ణతేతనములు లేకయే యనేక చోట్ల పటకములలో నుపయోగింపబడుచున్నది. ఐరోపాఖండములో చాలదేశము లలో దీని వెన్నతో కలుపుకుండ జేయుటకు చట్టములు గలవు. నూటికి 10, 15, పాళ్లు దీని వెన్నతోకలిపి తెలియకొనుట కష్టము. చమురులను పరిశుద్ధముచేసి కొన్నియంత్రములతో పచ్చిక్రొవ్వు దీసిన యాంత్రతో గలిసి హోని ప్రస్ఫుటమెడల సామాన్యపు మిగడలోనుండి వెన్న పచ్చులనే తగు మిశ్రమమునుండి మార్గలిచము వచ్చునట. వెన్నవలెనే ఇదియు నూకిరు యాస్పు కుముగలిగి ఆహారోపయోగ్యముగ నుండునట. ఈ రీతిగా వెన్నవర్తకులు, వెన్ననమ్మ స్త్రీలు మైదానపుడి బీద్యప్రసిండి, ఆటికాయగుజ్జు కలిపి ఇతరుల కమ్ముచున్నారు. కొందరు వెన్నను పరిశుద్ధపుచ్చుటకు కలిసిన పదార్థములు అడుగున పడ్డిగా తేలుకొనుటచే దగా బడతము కనుపడుచున్నది. ఇటువంటి పెరుగుకూడ కలుపురుగు. ఇట్లు కలుపులనలవ వెన్న చెడిపోవుటయేగాక కరగించిన నేయి కూడ ఎక్కువకాలము నిలువయుండుటకు దుర్వాసన వేయును.

మజ్జిగయొక్క గుణములు

పాలను తోడుపెట్టి చిగురడలీసినపిమ్మట మిగిలిపెరుగులో నీరు పోసి కవ్వముతో చిలికి వెన్నతీసిగా మిగిలిపుచ్చేదే మజ్జిగ. దీనియందు మజ్జిగ చిక్కగా, సువాసనగా, తెలుపుగా నుండును. దీనిలో చాలగుణములు గలవు. ఎండలోగాని దాహము గొనినప్పుడు గాని శీతితరరోగముల కుంగుగాని మజ్జిగసేవనాన్ని మొదటి చాలుగా పనిచేయును. వాత రోగముల పోగొట్టును. భుక్తిను పశువులకు పోసి కలిగినపుడు మజ్జిగను త్రాగించిన చలు పగవచ్చును. శరీరకాంతినిచ్చును. మనుష్యులు త్రాగగా మిగిలిన మజ్జిగ పడితితోట్లలో పోయుట మంచిది. ఆపడితి త్రాగిన చెట్లు జేయును. నీరు కలుపకుండ జేసిన మజ్జిగ చాల చిక్కగా, పొడ్డుగానుయు డును. బలమునిచ్చిను. మూత్రరోగములకు భాగుగా పనిచేయును. పడదెబ్బలకు ఆముదాకులుగా పనిచేయును. పాలు పెరుగు నీరు పోసిచేసిన మజ్జిగ రక్తపిత్తవ్రణములు కట్టించును. గూడలకు సంభవించు పిళ్ళనివారణములకు గూడ భాగుగాపనిచేయుచు. వేడిగ లగ్గిరగు. పెరుగు పిగుకలిసిన మజ్జిగ నేత్ర రోగములకు పనిచేయును. చలువచేయును. కొంచిన మజ్జిగ వాతరోగములకు నోటి

కలుపుకొనియుండుట కోతి కోయకు.

రోగములకు బాగుగా పనిచేయును. పులుపుగుజ్జిగ ఆహారమును త్వరగా జీర్ణము చేయును. కొకరోగములుగల పశువులకు పెట్టుట మంచిది.

ఈసుధ్వ నామిత్రులొకరు రు40 0 0ల విలువగల గేదె నొకదానిని తెచ్చి యున్నారు. ఈ పశువును వారు కల్పతరువుగ భావించి లాలించుట చూడ నాశ్చర్యము గొడమి తత్కారణములు తెలుపగోరింతి. ఆతనవారు రైతు తల్లడిల్లుట కింకను అంతిమ కాలము దాపురించ లేదనియు, శ్రద్ధ వహించి కృషిసల్పిన ఇంకను తరుణోపాయము కలదనియు నుడివి, సర్వవిధముల రైతు త్రుంగిపోవుచున్నాడని భ్రమించుచున్న నాకు విస్మయము తోపజేసెను. వారు తమ అనుభవమువలన తమ పశు ఆదాయము క్రిట్లు వర్ణించిరి.

పాడిగేదెమీద వచ్చు ఆదాయము

గేదె కొనుగోలుఖర్చు రు 40-0-0 లని ఇదివరకు చెప్పియుంటినిగదా? ఇయ్యది పూటకు రెండుశేర్లవంతున 4 నేర్లకాలు లభ్యమగుచున్నది. పాలనే విక్రయించినచో శేరు 1 కి రు 0-3-0 వంతున 4 శేర్లకు రు 0-12-0 గిట్టుబాటున్నది. అట్లుగాక వాడిచేయు నవసరము;—నేయి తయారుచేసినపు డొకానొక సమయమున సగానేయినన్ను వచ్చును. ఈవెన్న ఖర్చు రు 0-6 0, పట్టగ, పెరుగు నిమిత్తమున రు 0-2-0. మిడతలవలన రు 0-1-0 మొత్తము అనుదినము వచ్చురాబడి 0-8-0 యై యున్నది.

ఈ గేదెకెగుళ్ళుచ్చు దినమునకు తప్పకు ఒకరుంచెము వెల రు 0-1-0, చిట్టు రుంచెడు రు 0-0-8. మొత్తము వెలశి రు 0-1-0. నామిత్రులు రైతులగుటవలన గడ్డి ఖర్చు లేకున్నది. గడ్డిహాకి కొనదలచిన నెల 1 కి రు1-4-0. అనగా దినమునకు రు0-0-9 లోపుగా అగుచున్నది. మొత్తము దినవ్యయము రు 0-2-3 అనగా నికరాదాయము దినమునకు రైతునకు రు 0-5-9. ప్రతిబీద భారతీయునకు ఇంతకన్న లాభప్రదమైనకృషి వేరొండుగలదేమొ ప్రాజ్ఞులు వచించుదురుగాక. ఇదివినిన నాకు "వాడి,పంటను మించు" నను లోకోక్తి తథ్యమని నమ్మితిని. పెంటబోగును సంపత్సరాంతమున విక్రయించిన కనిసము రు 4-0-0 వచ్చునట. దీనివలన వస్త్రాదివ్యయము కొంతవరకు తగ్గునుకదా!

పాడిపశువులవలన వచ్చు ఆదాయము

ఇక గోమాతవిషయమ్మై చూచి అయిన, సర్వశుభమునకు చిహ్నమైన ఆవు నుమాయి ఏబది రూకలకు మించుటలేదు ఇట్టి ఆవు దినమునకు 4 శేర్లపాలు చిప్పుటలో వింతలేదు. ఈ పాల్లుశేర్ల ఖర్చు సేరు 1 కి రు 0 4-0 వంతు లేఖించున్నది. ఆవులవలన నేయి తక్కువ వచ్చినను మూల్యాధిక్యముగదా? వెన్న దినమునకు ఆర్ధసేరునవటాపు వచ్చును. ఈ వెన్న దినమునకు ఆర్ధసేరునవటాపు వచ్చును. ఈ వెన్న ఖర్చు రు 0-3-0, పెరుగువగైరాలకు

కలుపు తీస్తేనే బలుపు.

రు 0-2-0, పిడకలు 0-1-0. మొత్తము రు 0-6-6. దీనికగు ఖర్చులు తవుడు చిట్టు వగైరా దినమునకు రు 0-2-0. కోడిదూడ అయిన దూడ గ్రాసము రు 0-0-6. గడ్డి కూడ కొనవలసివచ్చిన రు 0-1-0. మొత్తము దినఖర్చు రు 0-3-6. దీనికి పెంటపోగు నుంచి సంవత్సరాంతమున నుమారు రు 6-0-0 వరకు రాగలదు. నికరాదాయము దినమునకు రు 0-3-0. సంవత్సరాంతమున, ఆవగా పాలు విడిచిన తరువాత కోడె అయిన చో కనీసము రు 30-0-0, 40-0-0 వరకు రాగలదని యునని. ఇప్పుడు రైతునకు పశువుపై వచ్చు సంవత్సరాదాయమును నిర్ణయింతము.

గేదె వలన

	రు.	ఆ.	పై.
దినమునకు రు 0-6-3 వంతున సంవత్సరమునకు.	140	10	0
పెంటపోగు	4	0	0
దూడ	5	0	0
మొత్తము	149	10	0

సంవత్సరము తరువాతకూడ పాలిచ్చునట. నుమారు రెండేండ్లవరకు పాలు ఇచ్చు ననికూడ తెలియుచున్నది. కాని సంవత్సరమునకే నేను అంచన వేయుచున్నాను. దీని దూడలనుంచి ఎన్నదగిన ఆదాయము రాదని తలంచి విడిచితిని. కాని అందువలనను కనీసము రు 5-0-0 లు వరకు రాగలదు.

ఆవు వలన

దినమునకు రు 0-3-0 ల వంతున.

	రు.	ఆ.	పై.
సంవత్సరమునకు	67	8	0
పెంటపోగు	6	0	0
దూడ	40	0	0
మొత్తము	113	8	0

రైతు ఒక గోవును, ఒక గేదెను పెంచినచో ఎంతటి లాభప్రదమో ఇప్పటికైన రైతుసోదరులు గ్రహించుదురుగాక. ఆ పశువును కొన్నఖరీదు పోను మొదటి సంవత్స రమునకే యెంత నిలువచేయగలడో గ్రహింపుడు. ఇకనైనను రైతుసోదరులు తమ అజ్ఞానమును పోద్రోలి ఇంతవరకు తాము పశువులపై వహించిన ఉపేక్షను వీడి, తా మింత వరకొనర్చిన అకృత్యములకు, అత్యాచారములకు సిగ్గునొందియైన, "ఆత్మపత్నీర్వ ధూతాని" యను ధర్మస్థాపనార్థమైనను కామధేనువనదగిన గోవును, తదితర పశువు లను పోషించుచు నేటి ఆర్థిక చిక్కులనుండి రక్షించబడి ప్రపంచమున కారద్ద ప్రాయులై సుఖింతురుగాక.

గరికచేను గాడిదపాలు.

పాడిపశువుల రోగములు

పాలు చేపకుండుట

పాడిపశువుల చన్నుల గొట్టములలో నసేకమైన సూక్ష్మములు నాళములుండును. ఈపాలగొట్టముల కన్నిటికి తుదిమొదళ్ళలో మూసముతో చేయబడిన ద్వారములుండును. ఈ ద్వారములు తెరచికొని యున్నయెడల పాలతిత్తులలోని పాలు పీనుగుండ ప్రవహించగలవు. పశువుశరీరము శ్రమకు కలిగినప్పుడుగాని, జ్వరము వచ్చినప్పుడుగాని, పశువులకు పాలుపిండనప్పుడుగాని, పశువుమూడకు పాలుదాదుకొనవలెనను యుద్దేశమున్నప్పుడుగాని, మనోవ్యాకులము కలిగినప్పుడు గాని ఈ ద్వారములు మూసుకొనును. ఆప్పుడు పశువు చేపుటలేదందురు. పశువు దూడను దగ్గరకు రానియ్యదు. చన్నులపైన నీరుపోసి పితికినప్పుడు పాలురావు. దొడరిదొడరి చూచుచుండును, సరిగా నిలబడక ఆటునిటు తిరుగును. కొన్నిపశువుల కొట్టిపయుయములలో దాణాదినుసులు పెట్టిన పాలు చేపుటకూడ కలదు.

చికిత్స

ఆవుమజ్జిగ ఆర్ధసేరు, తాడికాయలు 1 తు, కాచలవణము ½ తు, ముగ్గధపాల గసము 2 తు కలిపి రెండుపర్యాయము లీయవచ్చును.

లేక గోధుమగంజి ఆర్ధసేరు, సెయ్యి ½ తు కలిపి మూడుపూటలు త్రాగింతుము.

లేక సామశారవట్లులెచ్చి ఉడికించి దానిలోనున్న తెలుపుపలుకులుతీసి మజ్జిగలో కలిపి త్రాగించవలెను.

లేక పుల్లతీగనుంచి గసముతీసి చన్నుల పైభాగమున నుర్దించి చేతులతో కొంచెము గా గొట్టిన పశువు చేపును.

లేక కొండగోగు ఆకురసము తీసి పాలు పిదుకబోవు ముందు పశువు శరీరమునకు రాచిన తప్పక చేపును.

చన్నుల ద్వారములు ముడుచుకొనుట

పశువులొక్కొ చన్నులు పాలతిత్తులలోనికి వ్యాపించును. పాలతిత్తులలో నిగొట్టములు ప్రవేశించుచోట నొక ద్వార ముండును. ఈ ద్వారము తినంత నదియే ముడుచుకొన గలదు. అట్లు ముడుచుకొనినపుడు చన్నులనుండి పాలురావు. పాడిపశువు పొదుగులో రెండు తిత్తులుండును. రెండు గొట్టములలోకి తిత్తిలోనికిని, తక్కిన రెండు గొట్టములు మరియొక పాలతిత్తిలోనికిని ప్రవేశించును. కొన్ని పశువులపాలు ఈ గొట్టములుండి

పిదుకకుండగనే వానియంత టవియే కారిపోవును. కొన్ని పశువులకు బాగుగా పిండి నప్పటికి పాలు రాజాలవు. కారణమేమన పశువుచన్నులలో ఒకటిగాని, అంతకెక్కువ గాని పూడిపోయిన రంధ్రములుగలవై యుండును.

ఈనిన వెంటనే కొన్ని పశువుల గ్రంధులలో పాలుపుట్టి చన్నులు లావుగా కన బడినను పాలుమాత్రము పైకి రాజాలవు. పాలు పైకివచ్చు ద్వారమున కడ్డముగా చంటి చివర నొకవిధమగుపొర పెరుగుటయే యిందుకు కారణము. కైతు లిట్టి పశువులను గూర్చి చాలవిచారపడుచుందురు. కొన్ని పశువులు ఈనినవెంటనే చన్నులద్వారములు మూసికొనిపోయి పట్టిపోవును. కొన్ని పశువుల నాలుగు చన్నులకుగాని, రెండు చన్నులకుగాని యిది రాపడును. ద్వారములు గట్టిగా ముడుచుకొనిపోయిన పశువుల కెన్ని చికిత్సలు చేసినను లాభములేదు. ఆ ఈతకంతియేయని గ్రహించవలెను. మరల రెండవ కొన్నునకుకూడ రావచ్చును.

చంటి రంధ్రములు పొంతోముడుచుకొని పోయినపుడు సలాక (Probe) తోగాని, కతీటరు (Catheter) అను పనిముట్టుతోగాని వాడిచి పాలు పైకివచ్చునట్లు చేయవచ్చును. లేక పిడుగుగల సన్నని నూదితో సమ్మదిగా నాపాలరంధ్రములోనికి పొడిచి పాలను గప్పించవచ్చును. కాని తెలిసి తెలియనివారు రంధ్రభాగమునకు వాడిచిన యెడల పశువున కపాయము సంభవించును. అంతకు తెలియకనీవో మీతాలూకా వెటరినరీ చికిత్సాలయమునకు తీసికొని వెళ్లి చికిత్స చేయుడు.

కండర సంకోచము

ఒకొక్కప్పుడు చంటి చివరనుండి పాలు తమంతటవి కారిపోకుండ కొంపడు కండరము సంకోచము నొందుటచే రంధ్రము మిగుల చిన్నదయి పాలుతీయుటకు దుర్లభముగా నుండును. దీనికి చికిత్స చేయుట దుర్లభము. శస్త్ర మవసరముగా నుండునుగాని యీపని మిగుల నేర్పరియైన వైద్యుడు చేయవలసి యుండును. అందువలన సైతను తప్పక లాభముండదు ఇటువంటి శస్త్రసంబంధమైన వ్యాధులు కలిగినపుడు మీ తాలూకా వెటరినరీ డాక్టరుగారికి చూపించుట మంచిది. ఆయుర్వేద పశువైద్యులవలన యేమియు లాభముండదు. లేక గ్రహించినను నొక సన్నని నూదిని లోనికి జొన్పి పాలను దీయుడు వచ్చినయెడల రంధ్రము పెద్దది కావచ్చును.

చన్నులమీద కాయలు

పశువు చన్నులమీద చిటిపొటి కాయలు పెదవలగునవి యుండుటచే పాలు పితుకుట కాటంకము కలిగించును. ఒకొక్కప్పుడవి చేగినయెడల పుండు పడి పశువు బాధపడును. పాలుకూడ తగ్గవచ్చును, కాబట్టి అటువంటి కాయలను కోసి వేయుట వలనగాని, పాదరసకలతో బిగించి కట్టుటవలనగాని అవి పోవచ్చును.

గంపెడిచ్చిన తినకు గరిసెడిచ్చును.

చన్నులకొటంకము గలుగుట

పాలలో సమురుగాక కొన్ని ఘనపదార్థములుండును ఈ పదార్థములు విస్తారముగా నున్నయెడల పాలు బరువుగానుండును. ఈ ఘనపదార్థములు పాలువిరుగ నప్పుడు చేతికి చిన్నచిన్న ముద్దలవలె శర్కరగా తగులుచుండును. ఇవి పేయకొనిన పాలముద్దలుగాని, లోపలచర్మముపై బయలుదేరిన కంతులుగాని, లేక ఒక విధమైన శిలలు గాని ఆయియుండవచ్చును. ఇవి పాలుతీయుట కవరోధమును కలిగించుటచేగాక ఒక్కొక్కప్పుడు పొదుగునందుగూడ వాపుపుట్టించును. కావున ఆ యవరోధమును దీసివేయుట యావశ్యకము తీసివేయుటకు వీలులేనియెడల పైనుండు పాలతిత్తిలోనికి త్రోసివేయుట మంచిది.

చంటికి రంధ్రము పడుట

ఏదైన ఆపత్యపమువలనగాని, పుండుపుట్టుట వలనగాని, చంటిలో సామాన్యముగ పాలుతీయు మార్గముగాక పాలతిత్తిలోనుండి చుట్టుప్రక్కలకు కన్నముపడవచ్చును. అచటినుండి పాలుకారిపోవును. ఇంగువలన పొదుగంటికిగూడ వాపు తగులవచ్చును. పాలిచ్చుచున్నంతకాలమును ఈ రంధ్రమును పూడ్చునట్లు చేయుట మిగుల కష్టము. పాలిచ్చుట మానినతరువాత శీఘ్రముగనే పడుర్చవచ్చును. అయినను పాలతిత్తిలో పాలెప్పుడును లేకుండ కొరునట్లు మామూలుమార్గములో నొకగొట్ట ముంచి యాపుండును మాన్పవచ్చును. కాని యిది కష్టసాధ్యము.

కొరివిచన్ను

పాడిపశువులలో నేదైన కొరివిచన్ను కావచ్చును. అనగా నాచన్ను తిత్తి పలెపై పాలు స్రవించకుండ నుండును. పశువున కతివేడిజేసినపుడుగాని, విషసంబంధమైన పదార్థములు తినుటవలనగాని ఈవ్యాధి యొప్పడవచ్చును. పశువు ఉపమాసములు పచ్చిన తరువాత యేదైన విషపుమొక్కలు తినియెడల ఈనిన తరువాత ఈ వ్యాధి కన పడవచ్చును. కొన్నిపశువుల చన్నులనుండి నెత్తురుపడుచుండును. మరికొన్నిటికి చీము, నెత్తురు కలిసి పడుచుండును. ఆప్పుడు స్టిమిటోషను తగిలినదని ఆనేక చికిత్సలు చేయుచురు. కొరివిచన్నుగల పశువు ప్రతితూతెపు పాలు సరిగా తీయును. తక్కిన మూడుచన్నులనుండి పాలు వచ్చుచుగాని, ఈ చక్కనుండిమాత్రము రావు. ఒక్కొక్కప్పుడు అన్ని చన్నులకు నీ వ్యాధి రావచ్చును.

పాలుతగ్గిపోవుట (Loss of milk)

పశువుయొక్క తెల్విమను బట్టియు, ఆరోగ్యమును బట్టియు, సాంప్రదాయమును బట్టియు పాలెక్కువ తక్కువగా పట్టుచుండును. పశువులకు ప్రతిదినము పెట్టుదాణా

దినములు తగ్గించి పెట్టుటవలనను, బొత్తిగా పెట్టక పోవుటవలననుకూడ పాలుతగ్గవచ్చును. ఇంకను పశుశుశ్రూషలోగాని తగిన శరీరపుష్టి లేకపోవుటవలనను, క్రొత్త మనుష్యులు పితుకుటవలనను, ఎండలో నెక్కువగా నుండుటవలనను, పాముగులోనున్న పాలను పూర్తిగా పిండకపోవుటవలనను, విషసంబంధమైన మొక్కలు తినుటవలనను, దూడ చచ్చినపుడుగాని, పాలన్నియు మూడవభాగమును యుద్దేశముతో కుడపటియక పోవుటవలనకూడ పాలుతగ్గుచుండును. ఇట్టి శారీరిక కారణములవలన పాలు తగ్గినయెడల ఆహారమును మార్చవలెను.

చికిత్స

వాతముగల పశువునకు ప్రతిదినము సాయంకాలమందు సబ్బాసేగు తెలికపిండి పెట్టుటవలన పాలవృద్ధి గలుగును. లేక ఆపిండిని నీటిలో నానవేసి సాయంకాలము పెట్టు కుడితితోకలిపి పెట్టవచ్చును.

లేక కాకరకాయముగల పశువునకు ఉలవలు నానవేసి గుగ్గిలి కుడితిగా పోయవచ్చును. లేక తెనగలు నానవేసి గుగ్గిలి కుడితిగా పోయవచ్చును. పశువుయొక్క శరీరతత్వములు గ్రహించి వానికి తగిన ఆహార పదార్థములు పెట్టుచుండిన యెడల పాలువృద్ధియగుచుండును.

దూడకు పాలు మరపించుట

కొన్ని పశువులు దూడలు పెద్దవైనపుడుకూడ పాలిమ్ముచుండును. ఇట్లు దూడవయస్సు వచ్చిన తరువాతకూడ తల్లిపాలు పడుచుటవలన యజమానికి కొంత నష్టము కలుగును. కాబట్టి దూడకు ప్రత్యేకముగా దాణాదినములుగాని ద్రవపదార్థములు ఆసగా నూకలనీళ్ళు, లేక పచ్చిగడ్డి మొక్కజొన్నపిండి వేసి పాలు మరపించవలెను.

అధిక పాలప్రవాహము

కొన్నిపశువు లొక్కొక్కప్పుడేసుమారుము వచ్చినను పాలిచ్చుచుండును. ఇది యొక శరీరముగా పరిణమించక పోయినను జబ్బుపశువుయొక్క బలమందువలన క్షీణించదు. కావున తీసుటకు కొన్నిపలలపు మూడు పాలిచ్చుట మాన్పవలెను. పాలగ్రంథులకు విశ్రాంతిగలుగుని యెడల తరువాత వేసిన చూలు నిలువక పడ్డును.

పాడిపశువును పాలుపితుకుటకు తగ్గకుండా మాత్రమే పితుకుటవలనగాని మేత మిక్కుటముగా మేసి పాలు బాగుగులో నిండి యుండుటవలనగాని, ఒక్కొక్కప్పుడు చంటిచివర నుండు కండరమునొక్క పటుత్వము తెగిపోయి పాలు కారుచుండును. పాలు విస్తారముగా కారుటవలన చంటిచివర నొక్కపట్టుటకు రబ్బరు ఉంగరమువంటి దోడ్డిని పెట్టిన యెడల పాలుకారుట తగ్గును.

పాలు విశేషముగా పోవుటవలన తల్లికి కొంగ్రుచి బలహీనత కలుగును. కాబట్టి తగిన వేళలు కనిపెట్టి గూడను పశుపుత్రులచేగాని యజమాని పాలుతీయుటగాని చేయవలెను.

శస్త్రవైద్యము

ఇరువది రెండవ భాగము

దహ్యతే దహనే నపక్వాశేనేవ ప్రపచ్యతే
పిపీలికాగణైనేవ దశ్యతే ఛిద్యతే తథా॥

శస్త్రమనుచున్న వ్రణము (కంతి) నిప్పులో కాల్చుచున్నట్లును, ఆహారము చే పక్వ మగు చున్నట్లును, చీమలచే కరవబడుచున్నట్లును, చీల్చబడుచున్నట్లును.

ఛిద్యతే ఖైవ శస్త్రేణ దండేనేవ చ తాడ్యతే
పీడ్యతే పాణినే వాతః సూచీభివర తుద్యతే॥

శస్త్రముచే ఛేదింపబడుచున్నట్లును, కర్రలతో కొట్టుచున్నట్లును, చేతితో లోపల పిసుకు చున్నట్లును, సూదులతో పొడుచుచున్నట్లును, అపరిమితమైన బాధకలిగి యుండును.

ఉష్మచోషే వివర్ణస్వాదంగుల్యేవా వ పీడ్యతే
ఆసనే శయనేస్థానే శాంతిం పృశ్చిక విద్ధవత్॥

ఇంతియేగాక తీవ్రమైన మంటలు, వేల్చివేయుచున్నట్లు బాధకలిగి యుండును. శరీరము మరొకరంగుగా నుండును. వేళ్లితో నొక్కుచున్నట్లు బాధయుండును. పరున్నను, నిలుచున్నను తేలు కుట్టుచున్నట్లు బాధపడుచు శాంతిని పొందజాలరు.

వేదనోపశమః శోథో లోహితోల్పేన చోన్నతిః
ప్రాదుర్భావో వలీనాం చతోదః కండూర్మ హుర్ముహుః
ఉపద్రవాణాం ప్రశమో నిమ్నతాస్ఫుట నంత్వచాం॥

పక్వమైన వ్రణమందు మంట బాధతగ్గి సుఖతలుగ్గలిగి, కొద్ది చురుకుగ, దురదగ, ఎరుపుగ, ఆకార పరిమాణములెగ్గి జ్వరము వగైరాలన్ని తగ్గిపోవును.

బుతేనిలాద్రుజే న వినానపిత్తం పాకః కఫంచాపి వినానపూయః
తస్మాన్నిస్సర్వే పరిపాకకాలే పంచతి శోఫాస్త్రిభిరేవదోషైః॥

గొర్రె తొక్కినా చాలును.

వ్రణము గుంటలుగానీ లేక గుంటగానీ యున్నచో అందలి చర్మము పొరలులేచి యుండును. వేలితోవాచు మీద నొక్కినచో యెడల లోపలితిత్తిలో పిసికి కదలుచున్నట్లు కదలుచుండును. ఒకచోట పత్తిన మరియొకచోట ఎత్తుగనుండును. పక్వమైన వ్రణములవానికి ఆకలిఎక్కువగానుండును.

వస్తావివాంబు సంచారః స్పర్శోచ్ఛే గులిపీడితే
పూయశ్చపీడయే దేకమంతే మంతే చ పీడితే
బుభుక్షావ్రణశోధస్య భవేత్వ క్వస్య లక్షణం॥

వ్రణము ఉబ్బుగాగానీ లేక గుంటగాగాని యున్నచో అందలి చర్మము పొరలు లేచియుండును, వాపుమీద వేలితో నొక్కినయెడల లోపలియున్నట్లు చీము కదలుచుండును. ఒకచోటనొక్కిన మరొకచోట ఉబ్బుగానుండును. పక్వమైన వ్రణములవాటికి ఆకలిఎక్కువగానుండును.

బుతేని లాద్రుజే న వినానపిత్తం పాకః కఫంచాపి వినానపూయః
తస్మాద్విసర్పే పరిపాకకాలే వచంతిధీరా స్త్రిభిరేవదోషైః॥

వాతములేకుండ పోటుగలుగదు, పిత్తములేకుండ పాకమునపరాదు. కఫము లేకుండ చీము పుట్టదు. కాబట్టి వ్రణపరిపాకకాలమందు త్రిదోషములచేత పక్వమగుచున్నది.

గాయములో చీమున్నప్పుడు త్వరగమాన్పరాదు

న చైనం త్వరమాణః సాన్నద్దోషం రోపయేత్
సృహ్యాల్పే నాప్యపచారేణాభ్య న్తరమున్నద్ధం
కృత్వాభుయోపి వికరోతి॥

వ్రణమును శస్త్రముచేసిన తరువాత గాయములో చీమున్నప్పుడు తొందరపడి గాయమును మాన్పరాదు అట్లుచేసినయెడల ఆగాయము స్వల్పమగు అపచారము వలన లోపలగడ్డకట్టి మరల బాధించును.

సులభముగా శస్త్రచికిత్స చేయుట

తత్రాయతో విశాలః సమః సువిభక్తోనిరాశ్రయ ఇతివ్రణగుణాః॥

స్పష్టముగా తేలినదియు, అన్నివైపుల పక్వముబొందినదియు, బాగుగా ఆర్ద్రమైనదియు, బాలుకదుపులు మున్నగు భాగములనుండు నదియునగు వ్రణమును తేలికగా శస్త్రము చేయవలెను.

పూసిన తంగేడు వేసినా కాచిన వెంపలి వేసినా చేయు పండు.

ఏకేన వావ్రణేనా శుధ్యమానే నా న్తరాబుద్ధ్యా
వేక్ష్యాపరాన్ వ్రణాన్ కుర్యాత్॥

వ్రణమును చిల్చిన తరువాత చీము సరిగా కారనిచో తన స్వంతబుద్ధితో విశాల మనస్సుతో ఆలోచించి చేయవలెను. అన్ని వ్రణములను ఈరీతిగా చేయవద్దును.

యతోయతో గతిం విద్యాదుత్సర్గో యత్రయత్ర చ
తత్ర తత్ర వ్రణం కుర్యాద్యథా దోషోన తిష్ఠతి॥

ఏ భాగమునుంచి చీము కారుచున్నదో, ఎచ్చటెచ్చట నొక్కిన గుంటలుపడునో అచ్చటనుంచి నీరును తీయుటకు మరియొక దెబ్బను వేయవలెను.

శస్త్రము చేయవలసిన భాగములు

తత్ర భ్రూ గండ శంఖ లలాటా క్షిపుటో ష్ఠ దన్తవేష్ట
కత్వ కుక్షి వఙ్క్షణేషు తిర్యం ఛేద ఉక్తః॥

కనుబొమలు, చెక్కిళ్లు, కణతలు, నొసలు, కనురెప్పలు, పెదవులు, దంతమాంస ములు, చంకలు, ఉదరము, గజ్జలు, ఈ స్థానములందు అడ్డముగా శస్త్ర చికిత్స చేయ వలెను. ప్రాణము పోవునని అనుమాన మున్నపుడుకూడ చేయవద్దును.

అన్యథా తు సిరాస్నాయుచ్ఛేదనం అతిమాత్రం వేదనా
చిరాద్వ్రణ సంరోహో మాంసకర్ద్ర ప్రాదుర్భావశ్చేతి॥

అట్లుచేయక అడ్డము చేసినయెడల సిరలు, స్నాయువులు తెగి విపరీతమైన బాధ కలుగును. గాయములు సరిగా మానక కుర్మాంసము, కంతులు పెరుగును.

శస్త్ర చికిత్సలలో కలుగు ప్రమాదములు

హీనాతిరిక్తం తిర్యక్ చ గాత్రచ్ఛేదన మాత్మనః
ఏతాశ్చతస్రోష్టవిధే కర్మణి వ్యాపదః స్మృతాః॥

శస్త్రచికిత్స తక్కువగాగాని, ఎక్కువగాగాని, అడ్డముగులుగాగాని జరుగుట, వైద్యుని శరీరము తెగుట ఇట్టివి ప్రమాదములని గ్రహించవలెను.

అజ్ఞానలోభాహిత వాక్యయోగ భయప్రమోహైర పరైశ్చవిభావైః
యథాప్రయుఙ్క్తే బిషక్ కుశస్త్రం తథా సశేషాన్ కురుతేవికారాన్॥

వెర్రితో వెంపలి వేసినారా కాయలతో కాసంగిలు వేసినారా?

తెలియకపోవుట, డబ్బుయందు ప్రీతి, తదితరులు తనయందు నిందావాక్యములు పలుకుట, భయము, తబ్బిబ్బు, ఇతర ఉద్దేశ్యములు, వైగ్యుడు వీటినన్నిటిని కలిగియుండి శస్త్రచికిత్స కొంతవరకే చేసినటువంటి రోగికి తదితర వ్యాధులుకూడ సంప్రాప్తమగును.

గాయవుసంధి తదితర నష్టములు కలుగుట

సురేన్ద్ర గోపప్రతిమం ప్రభూతం రక్తంనవేద్వ్యాప్తతశ్చ వాయుః
కరోతి రోగాన్ వివిధాన్ యథోక్తాంశ్చాన్యాసుభిన్నాస్వధవాసిరాసు॥

ప్రత్యేకముగా పిరలు తెగినయెడల ఆ గాయమునుండి ఆర్ద్రపుగుతో సమానమగు కాంతిగల రక్తము పెక్కువగా కారుచుండును. అట్లు తెగుటవలన వాతము ప్రకోపించి శిరోరోగములు కలిగించును.

కౌబ్జ్యం శరీరావయవావసాదః క్రియాన్యశక్తిస్తుములా రుజశ్చ
చిరాద్వ్రణో రోహతి యస్యచాపితం స్నాయువిద్ధంమనుజంవ్యవస్యేత్॥

స్నాయువులు తెగినయెడల కుంటితనముగలిగి అవయవములు పనిచేయజాలవు. పనులు చేయుటయందు శక్తికూడ తగ్గును. బాధ ఎక్కువగానుండి చాలాకాలమునకు గాని గాయము మానజాలదు.

శోషాతి వృద్ధిస్తుములా రుజశ్చ బలక్షయః పర్వసుభేదశోఫౌ
స్నుతేషు సంధిష్వ చలాచలేషు స్నాతస్థికర్మోపరతిశ్చ లిఙ్గమ్॥

కదలునవి, కదలకుండునట్టి సంధులు తెగినచో వాపు తీవ్రముగా నుండి ఎక్కువ బాధ కలుగును. బలము క్షీణించును. కణుపులు పగులును. వాచును. సంధులు పని చేయలేక పోవును.

ఘోరా రుజోయస్య నిశాదినేషు సర్వాస్వవస్థాసు న శాన్తిరస్తి
తృష్ణాజ్గసాదౌ శ్వయథుశ్చరుక్షః తమస్థి విద్ధమనుజం వ్యవస్యేత్॥

అస్థులు తెగినయెడల రాత్రింబవళ్ళు విడువకుండ విపరీతమైన బాధలు కలుగుట, శాంతిలేకుండుట, దాహము, అవయవయములు కృశించుట, పోటు, వాపు కలుగును.

శస్త్రచికిత్సచేయు వైద్యుని లక్షణములు

శౌర్య మాశుక్రియా శస్త్రతైక్ష్ణ్య మస్వేదవేపథు
అసమ్మోహశ్చ వైద్యస్య శస్త్రకర్మణి శస్యతే॥

భయముశేకుండుట, శస్త్రచికిత్స సుగమము చేయుట, పరుసుగల శస్త్రపనిముట్లను గలిగియుండుట, చెమట, వణుకు, సమ్మోహము లేకుండుట, శస్త్రచికిత్స చేయు వైద్యుని లక్షణములైయున్నవి.

శల్యాకృతి విశేషాంశ్చ స్థానాన్యావేక్ష్య బుద్ధిమాన్
తథాయస్త్ర పృథక్త్వం చ సమ్యక్ శల్యమథాహరేత్॥

తెలిసిన వైద్యుడు శల్యముల రూపములను, స్థానభాగములను, వాటికి పనికి వచ్చు శస్త్రపనిముట్లను చక్కగా తెలిసికొని శల్యములను తీయవలయును.

కర్ణన్తి తు శల్యాని దుఃఖోహార్యాణి యాని చ
ఆదధీతభిమృక్తాన్మాత్రాని యుక్త్యా సమాహితః॥

కర్ణులంగవిగాని, ఎక్కువ కష్టముతో తీయదగినవిగా నుండు శల్యము లను తీయుటలో చాలా జాగ్రత్తతో ఆలోచించి, యూహతో, యుక్తితో, నిపుణ తతో వైద్యుడు తీయవలెను.

శోధపాకౌ రుజశ్చోగ్రాః కుర్యాచ్ఛల్యమ నిర్హృతమ్
వైకల్యం మరణం చాపి తస్యాద్యత్నాద్వి నిర్హరేత్॥

శల్యములను తీయుటయెడల ఆచ్చటవాపు, పాకము, తీవ్రమగుబాధ, అంగవై కల్యము, మరణముకూడ కలుగును. కాబట్టి సాధించి శల్యములను తీయవలెను.

తదేవయక్ష్వస్థితిమర్మ సన్ధీన్ హింసాత్సిరాః స్నాయుమథాస్థి చైవ
మూర్ఛాభయుక్తం పురుషం త్యజన ప్రాగ్గరీయుష్టదధవా కథంచిత్॥

మూర్ఛావ్యాధిగల శస్త్రచికిత్స ఎక్కువగా చేసినయెడల మర్మములు, అవయవ సంధులు, సిరలు, స్నాయుబ్రములు, ఆసుంగ మొదలగు పాడుజేసి బాధపెట్టుటయే గాకుండ రోగి ప్రాణమునుకూడ తీయును. లేదా అట్టి రోగిచాలా కష్టముతో బ్రతుకును.

గాయములను కుట్టుట

తతోవ్రణం సమున్నమ్య స్రావయిత్వా యథాస్థితమ్
సీవ్యేత్ సూక్ష్మేణ సూత్రాణ వల్క- నాశ్వస్త కన్యవా॥

శల్యమును పరీక్షించి తీసిన తరువాత గాయమును పైకొత్త పరియు స్థితిలో నుంచి సూక్ష్మమగు దారముతోగాని, గోవాలనారతోగాని, జనుము, ఉన్ని మున్నగు దారాలతోగాని

వేపపిండి ఎనుబుతు సమాసము.

శణజక్షోమసూత్రాభ్యాం స్నాయ్వా వాపేన వాపునః
మూర్వా గుడుచీ తాన్తైర్వా సీవ్యేద్వ్రణ్లితకం శనైః॥

స్నాయువుల చేతగాని, వెండ్రుకలతోగాని, పాకశాల తిప్పతీగనారలతోగాని కుట్టవలయును.

సీవ్యేద్గోధణికాం వాపి సివ్యేద్వా తున్నసేవనీమ్
ఋజుగ్రన్థిమధో వాపి యథాయోగమథాపి వా॥

కుట్టుటలో జడలు తిల్లినట్లుగాగాని, పైకి క్రిందపు కట్లు దింపువట్లుగాగాని, చిరిగిన గుడ్డను సేతగాండ్రు కుట్టినట్లుగాగాని, తిమ్మనయుడి కలుగునట్లుగాగాని, ఏరీతిగా కుట్టిన బాగుండునో ఆరీతిగా చేయవలయును.

కుట్టుసూదుల పరిమాణము

దేశేల్పమాంసే సన్ధౌ చ సూచీవృత్తాఙ్గులద్వయమ్
అయతా త్ర్యఙ్గులా త్ర్యస్రా మాంసలే వాపి పూజితాః॥

స్వల్ప మాంసముగల ప్రదేశము, సంధులు వీటియందు కుట్టుటకట్టి సూది గుండ్రముగానుండి రెండంగుళముల పొడవుండవలెను. మూడంగుళముల పొడవుండి ముక్కోణముగానుండు సూదిని ఎక్కువ మాంసముగల ప్రదేశమునందు కుట్టుటకు పనికివచ్చును.

ధనుర్వక్రో హితా మర్మఫల కోశోదరోపరి
ఇత్యేతాస్త్రివిధాః సూచీస్తేష్వగ్రా సు సమహితాః॥

మర్మస్థానములు, అండకోశములు, కడుపు వీని పైభాగములందు కుట్టుటకు విల్లువలె వంగియుండు సూదుల నుపయోగించవలెను. తక్కు మూడురకముల సూదులయొక్క కొనలు పదునుగలవిగ, కుట్టుకొనుటకు వీలుగ నుండునట్లును,

కారయేన్మాలతీ పుష్పవన్తాగ్రపరి మణ్డలాః
నాతిదూరే నికృష్టే వా సూచీం కర్మణి పాతయేత్
దూరాద్రుజోవ్రణౌష్ఠస్య సన్నికృష్టే వలుఞ్చనమ్॥

మాలతీ పుష్పముల లోడిమ కొనలవలె గుండ్రముగా తయారుచేయించవలెను. గాయములను కుట్టునపుడు సూదులను మిక్కిలి దూరముగాగాని, సమీపముగాగాని గ్రుచ్చరాదు. గాయమునకు దూరముగా కుట్టినయెడల యెప్పుడు బాధ కలుగును. మిక్కిలి దూరముగా కుట్టినచో కట్లు తెగిపోవును.

పుట్టమన్ను వేస్తే భూమిపండును.

కట్టుకట్టుట

తత్రక్షునాం కవలికాం దత్వా వామహస్త పరిక్షేప మృజు
మనవిద్ధము సంకుచితం మృదుపట్టం నివేశ్య బద్నీయాత్
న చ వ్రణస్యోపరి కుర్యాద్గ్రన్థి మా బాధకరం చ॥

గాయమునైన దళసరిగుడ్డ కవలికనుచేసి తిన్నగిగ విడిపోకుండ ముడులు లేకుండ, మృదువుగనుండు పట్టను ఎడమచేతితో సరిగామాచి సుళువుగా నొత్తుకట్లు కట్టవలెను. కాని గాయముమీదపడ వత్తుకట్లు వేయరాదు.

ఉబధ్యమానోదంశ మశక తృణ శార్కరోపల పాంశు శీత
వాతాతప ప్రభృతిభిర్విశేషై రభిహన్యతే వ్రణో వివిధవేదనో
పద్రుతశ్చ ముష్ణతామున్నైత్యాలేపనా దీనిచాస్య విశోషముపయాన్తి

గాయమును బంధించక పోయినయెడల ఈగలు, దోమలు, చిన్నచిన్న పుల్లలు, రాళ్లు, గుమ్మ, చలి, గాలి, ఎండ, మున్నగునవి గాయముమీద పడుటవలన పలువిధ బాధతోగూడి దుష్టత్వము నొందును. కట్టులేని గాయములోని లేపనములు త్వరలో ఆరిపోవును.

కట్లభేదములు

పీడయన్నరుజో గాఢః సోచ్ఛ్వాసః శిథిలః స్మృతః
నైవ గాఢో న శిథిలః సమో బన్ధః ప్రకీర్తితః॥

గాయమునకు గట్టిగ కట్టుకట్టుటవలన బాధపెట్టునట్లున్నను బాధపెట్టనిదిగా నుండు బానికి గాఢ బంధనమందురు. వదులుగానుండి గాలిపోవుటకు వీలుగానుండు దానిని శిథిల బంధనమందురు. ఎక్కువ బిగువుగ ఎక్కువ వదులుగ నుండక సమానముగానుండు దానికి సమబంధన మందురు.

తత్రస్థి కుక్షి కక్షా వక్ష్ణ ణోరు శిరః సుగాఢః
శాఖా వదన కర్ణ కణ్ఠ మేఢ ముష్క పృష్ఠ పార్శ్వోన్వాద రోరసుసమ. అక్ష్ణోః సన్ధిషు చ శిథిల ఇతి॥

కటిప్రదేశము, కడుపు, చంక, గజ్జలు, తొడలు, శిరస్సు బాగములందు గాఢ బంధనమును కాళ్ళుచేతులు ముఖము, చెవులు కంఠము శిశ్నము వృషణములు, పీపు పార్శ్వములు, ఉదరము, పక్కలములందు సమబంధనమును జేత్రములు సంధులందు శిథిల బంధనమును ఉపయోగించవలయును.

చూరితం మథితం భగ్నం విశ్లిష్ట మతిపాతితమ్
అస్థిస్నాయు సిరాచ్ఛిన్న మాశుబద్ధేన రోహతి॥

ముక్కలుగా జేయబడినదియు, చిలుకబడినదియు, విరిగినదియు, నంధులనుండి యూడినదియు, స్వస్థానము విడచి జారిపోలాడునదియు, అస్థులు, స్నాయువులు, సిరలు మున్నగునవి విరుగుటవలన కలిగినదియు నగు గాయములు కట్టుకట్టుటవలన శ్వరగా మానును.

స్వబుద్ధ్యా చాపి విభజేత్కృత్యా కృత్యాంశ్చ బుద్ధిమాన్
దేశం దోషం చ విజ్ఞాయ వ్రణం చ వ్రణ కోవిదః
భుతూంశ్చ పరిసంఖ్యాయ తతో బన్ధాన్ని వేశయేత్॥

తెలివిగల వైద్యుడు సాధ్యాసాధ్యములు కనిపెట్టి గాయములను స్వబుద్ధితో పరిశీలించి కట్టుకట్టవలెను. గాయములవిషయమై బాగుగా తెలిసినవైద్యుడు ఆయా భాగములను, వాతాది దోషములను ఆయా భూతువ్యూహములను తెలిసికొనిన తరువాత కట్టు కట్టుట ప్రారంభించవలెను.

"సుశ్రుత సంహిత"

శల్యతంత్రపు లక్షణములు

తత్రశల్యం నామవివిధతృణ కాష్ఠ పాషాణ పాంసు లోహా
లోష్టాస్థి బాలసఖ పూయాస్రావ దుష్టవ్రణాన్తర్గర్భశల్యోద్ధరణార్థం
యత్ర్పశస్త్రయోగాగ్ని ప్రణిధాన వ్రణవినిశ్చయార్థంచ॥

పలువిధములగు తృణములు, కట్టెలు, రాళ్ళు, ధూళి, ఇసుపమేకులు, మట్టి గడ్డలు, ఎముకలు, గోళ్ళు, చీము, మున్నగువానిని వ్రణమునుండి తీయుటయు, గర్భమునంది శల్యమును బయటకు దీయుటయు, యంత్ర, శస్త్ర, క్షార, అగ్నుల నుపయోగించుటయు, వ్రణముల నిర్ధారణజేయుటయు ప్రయోజనముగా నుండుటకై శల్యతంత్ర లక్షణ మందురు.

యస్మింస్త్వోదాదయో దేశేసు స్తతాగురుతాపి చ
ఘట్టతే బహుశోయత్ర స్రూయతేశుద్యతేపిచ॥

శరీరభాగమునందు ఏ అవయవములలో నోటు. స్పర్శ తెలియకుండుట, భారముగా నుండుట, మూటిమాటికి కదిలించుట, స్రవించుట, నోటు మెత్తగానుండుట, లక్షణములున్న అచ్చటచ్చట శల్యములున్నవని తెలిసికొనవలెను.

అయితే అరిక లేకపోతే కుదిరి.

అస్థ్యాత్మకం భజ్యతే తు శల్యమస్తశ్చశీర్యతే
ప్రాయో నిర్భజ్యతో వారమాయసం చేతి నిశ్చయః ॥

ఎముక సంబంధమగు వస్తువులు శరీరములో నున్నచో వెలుపలికి తీయునపుడు రెండు మూడు ముక్కలై విరిగిపోవును. ఇంకను అది లోపలనే జీర్ణించును. కొమ్ము, ఇనుము సంబంధమగు శల్యములున్నచో జీర్ణించక వంకరతిరిగి యుండును. బంగారము, వెండి, తగరము, ఇత్తడి, సీసము మున్నగునవి తీసివేయుక శరీరములోనున్నయెడల పిత్తాగ్నులచే కరగిపోవును.

వార్ధ్రవైణపతార్ణాని నిర్హ్రియన్తేతు నోయది
పచన్తి రక్తం మాంసం చక్షిప్రమేతాని దేహినామ్॥

కర్ర. వెదురు, తృణములు, మున్నగునవి శరీరములోనుండి తీయునిచో అవి త్వరలోనే రక్తమును, మాంసమును పచింపజేసి నాటంతటివియే కడిపోవును.

ఎముకలు విరుగుట, తొలగుటలో బాధలు

ప్రసరణాకుంచనవ్యథోగ్రా రుక్స్పర్శవిద్వేషణమేతదుక్తం
సామాన్యతస్సంధిగతస్య లింగముత్పిష్ట సందేశ్వయధుస్సమాం
తాత్ విశేషతోరాత్రిభవా రుజా చ విశ్లిష్టకే తౌ చరుజా చ నిత్యమ్॥

చాచుట, ముడుచుట, త్రిప్పుట, కలిగినపుడు తీవ్రమైన బాధ, తాకినయెడల సహించరాని బాధమాత్రము సంధి విరిగినప్పుడు సామాన్యలక్షణములుగా నుండును. సంధియందుండు రెండు ఎముకలు నలిగినపుడు సామాన్య లక్షణములే గాక సంధియందంటను శోషగలిగియుండును. రాత్రులయందెక్కువగా బాధయుండును. సంధియంత వాపుండును. మరియు ఎల్లప్పుడు తీవ్రమైన బాధకూడ నుండును.

విపర్యస్తే పార్శ్వరుజశ్చ తీవ్రా స్తిర్యగ్గతే తీవ్రరుజోభవన్తి
శ్లిష్టేతిశూలం విషమం రుజశ్చశ్లిష్టే త్వధోరుగ్విక్షుటశ్చసంధేః॥

సంధిఎముకలు మెలికలు తిరిగినపుడు సంధియందలి రెండుఎముకలయొక్క ప్రక్కభాగములందు తీవ్రమైన బాధకలిగియుండును. ఎముకతో నెముక ఆనుకొనియుండక అడ్డముగ పాడుచుకొని పడ్చుట కలిగినపుడు తీవ్రమైనపోటు కలిగియుండును. ఇవి ఒక్కొక్కప్పుడుండును. మరొకప్పుడుండవు. సంధియందలి రెండస్థులలో ఒక ఎముకక్రిందికి మరియొక ఎముకపైకి విరిగినపుడు బాధయు, సంధియొక్క రూపిడియు నెక్కువగ నుండును.

పైరుపెట్టక చెడిపోవుటకంటె పైరు పెట్టి చెడిపోవుటమేలు.

ఎముకలు విరుగుట

భగ్నం తు కాండే బహుధాప్రయాతి విశేషతో నామభిరేవతుల్యం
కాండే త్వతః కర్కటకాశ్వకర్ణ విచూర్ణితం పిచ్ఛితమస్థిచల్లితం ॥

ఎముకలు విరుగుటలో అనేకరీతులుగా నుండును. పండ్రెండు రకములుగా విరుగునని తెలియుచున్నది. ఆస్థియొక్క చివరభాగములు నలిగి సుధ్యయంగు నలుకయెత్తుగ నున్నయెడల భగ్నమని (విరిగినదని) తెలిసికొనవలయును. ఎముకలు విఱిగి గుట్టలుగానివలె పాడుకొని వచ్చినపుడును, ఎముక చూర్ణముగా నలిగినపుడు ధ్వనివలనను, తాపటవలనను విరిగినట్లు తెలిసికొనవచ్చును.

కాండేషు భగ్నంహ్యతిపాతితం చ మజ్జాగతం విస్ఫుటితం చ వక్రం
చిన్నం ద్విధా ద్వాదశధాపి కాండే సామాన్యమగ్రే కీలితస్యలింగమ్ ॥

ఆస్థి మూక్కలు నలిగి విడిగా నుండును. కీలయందు నాపు హెచ్చుగానుండును. ఎముకయొక్క ఒక ప్రక్క భాగము నలిగి పేలుటచే బైటకు వచ్చినపుడును. మధ్యము విరిగి ప్రత్యేకముగా కనబడుటాకి కాండభగ్నమందురు. దీనిని కదల్చిన యెడల విరిగిన భాగము వ్రేలాడుచుండును. పూర్తిగా విరిగిన ఎముకయు అతిశాంతమనియు, విరిగిన మూక్క ఆస్థిసుధ్యనుండు మజ్జగోచూరి మజ్జను పైకిత్రోయుటచేత దీనిని మజ్జాగతమనియు, చిట్లిపోయిన ఎముకకు విస్ఫుటితమనియు, కొన కొంచె వదలి వంగిన ఎముకకు వక్రమనియు, నామములు గలవు. ఛిన్నము రెండువిధములు. అందు నొకటి పగిలి ఆటులనే అతుకుకొని యుండుట, మఱొకటి పగిలి రెండుగ నుండుట. ఈ పండ్రెండు విధములు.

విరిగిన భాగపు సామాన్యలక్షణములు

నస్తాంగతా శోధరుజాతివృద్ధిస్థధా వృథావృద్ధిరతీవనిత్యం
నంపీడ్యమానే భవతిహ్యశబ్దః స్పర్శాసహం స్పందనతోదశూలః
నర్వాస్వవస్థాసు న శర్మలాభో భగ్నస్యాకాండే భుజచిహ్నమేతత్ ॥

అవయవములు శిథిలమగుట, వాపు బాధ ఎల్లపుడు ఎక్కువగా నుండుట, నొక్కినయెడల ధ్వని కలుగుట, స్పర్శను సహించలేకపోవుట, ఆవయవములు ఆదరుట, నురుపులు, పోట్లు, పరున్నాను, లేచినను సుఖముతోచకపోవుట, యీ లక్షణములు కాండభగ్నముసకు (ఎముకలు విరిగినచో) లక్షణములని గ్రహించవలెను.

పుచ్చిన విత్తనాలు చచ్చినా మొలవవు.

భిన్నం కపాలం కర్ట్యాం తు సంధీముక్తం తథాచ్యుతం
జఘనం ప్రతిపిష్టం చ వర్జయేత్తు చికిత్సకః॥

మోకాలు, పిరుదులు, అంసఫలకము, గండములు, తాలువులు, శంఖములు, నిజ్జలు, వీనస్సు వీటియందుండు కపాలాస్థులు విరిగినను, కంటియందు అస్థిజారినను, తొలగినను లేక పిరుదులయందలి కపాలాస్థివిరిగినను చికిత్సించక వదలిపెట్టవలెను.

అసంశ్లిష్టకపాలం చ బలాత్తే చూర్ణితం చ తత్
భగ్నం స్తనే గుదే పృష్ఠే శంఖే మూర్ధని వర్జయేత్॥

కపాలము విరిగి కలియనిపుడు, అలాటభాగము చూర్ణముగ నలిగినపుడు, స్తనము లతు మధ్యభాగము, గుదము, వెన్ను శంఖములు, శిరస్సు పైభాగములందున విరిగినయెడల విడిచిపెట్టవలెను.

సమ్యక్సంహితమప్యస్థి దుర్న్యాసాద్దుష్టబంధనాత్
సంక్షోభాద్వాపియద్గచ్ఛే ల్వైక్రియాం తచ్చ వర్జయేత్॥

విరిగిన యెముకనుబాగుగ కలిపి కట్టబడినప్పటికి సరియగు స్థానములో నుంచక పోవుటవలనను, స్వస్థానమునందు బాగుగా బంధించిన పరి బంధించక పోవుటవలనను, బంధముకదలి పోవుటవలను ఎముక వికృతిపొందుము కొంటి ఆట్టివి చికిత్సించరాదు.

తరుణాస్థీని నమ్యంతే భిద్యంతే నలకానిచ
కపాలాని విభజ్యంతే స్ఫుటంతి రుచికానిచ॥

ముక్కు చెవులు కన్నులు గుదమునందుండు లేతఎముకలు విరిగినపుడు వంగిపోవును. కొంకు మెదలగు వాటి యందుండునవి, రంధ్రములు గలిగి గొట్టమువలె నుండునవి విరిగి పోవును. మోకాలు, పిరుదులు, అంసము, తాలు, శంఖ, శిరస్సునందుండునవి చితికి పోవును. వలయాస్థులు, ప్రక్కభాగములందు, పృష్ఠమందు, వక్షస్థలమందు, ఉదర మందు, పాయువు పందు, పాదమునందుండునవికూడ చితికిపోవును.

ఆదౌ భగ్నం విదిత్వాతు సేచయే చ్ఛీతలంబునా
పంకేనా లేపనం కార్యం బంధనం చ కుశాన్వితమ్॥

విరిగిన వెంటనే ఆభాగమును చల్లని నీటితో తడుపవలెను. తరువాత బురద, జిగురు పదార్థాలను గుడ్డపట్టించి మునుపుగానుండు బద్దలతో కట్టు కట్టవలెను.

అవనామితమున్న హ్యాదున్నతం చావపీడయేత్
ఆంచేదధః క్షిప్తమథోగతం చోపరివర్తయేత్॥

ఎడు ఎండల వివరణములు ఎంతెపర్తైను చూచును.

విరిగినభాగములు క్రిందికి సంగినయెడల పైకెత్తియు, పైకియెక్కిన వాటిని క్రిందికి లాగి సరిచేసియు, క్రిందికిజారిన పైకిత్రోసియు, వెనుకకు తిరిగినచో సరిగా పాటునకు త్రిప్పవలెను.

మధుకోదుంబరాశ్వత్థ కదంబ నిచులత్వ చః
వంశసర్జార్జునానాం చ బందార్థ ముపసంహరేత్
పటస్సోపరిబధ్నీ యాన్నగాఢం శిథిలం న చ॥

తరువాత ఇప్ప, మేడి, కడిమి, ప్రబ్బలి, వెగురు, సర్జవృట, మద్ది, వీటిపట్టలతో బాగుగా పైభాగమునవేసి గుడ్డకట్టినట్లు చుట్టి అంత బిగువుగ, అంత వదులుగ గాకుండ సాధారణముగ మెత్తని త్రాడు మొదలగువానిచే కట్టవలెను.

ప్రథమే వయసి త్వేవం మాసాత్యంధి స్సినో భవన్
మధ్యమే ద్విగుణా త్కాలాదంతిమే తి క్తగుణా త్తధా॥

మొదటివయస్సున విరిగిన ఒకనెలలో ఎముకలు కలసిపోవును. మధ్యవయసును నందు రెండు నెలలలోను, అంతిమవయసులో మూడునెలలలోను ఎముకలు కట్టుకొనును.

భగ్నసంధి మనావిద్ధమహీ నాంగమనుల్బణం
సుఖచేష్టా ప్రచారం చ సమ్యక్సంధి తమాదిశేత్॥

ఎముక కట్టుకొనినయెడల పైకి పొడుచుకొస్నట్లుగాక అవయవము చిన్నదిగాక, పెద్దదిగాక చూడుట, మూసుమట, కదల్చుట, మొదలగు వాటియందు బాధలేక యుండిన చో సరిగా ఎముక కట్టుకొనినదని తెలిసికొనవలెను.

"సుశ్రుతసంహిత"

గాయములు (Wounds)

పశువులను మందలుమందలుగా నుంచునపుడు వానిలోనవి కలహించి కొమ్ములతో పొడుచుకొనునపుడును, పనిచేయునపుడుకూడ పశువుల పాదములుతగిలి, తడితర భాగములుతగిలి దెబ్బలు తగులునపుడును, గోతులలోనికి వంకెనలమీదనుండి కాలుపలలోనికి ఆకస్మికముగా పడినపుడును, రోడ్లనుండి నడదుటవలనను, కొళ్ళపలనను, మోటారులవలనను, తదితర ప్రమాదములవలనను గాయములు (Wounds) ఏర్పడుచుండును.

ఎన్ని ఎండలు కొట్టిన ఆన్నివగపులు ఆగును.

గాయములలోని రకములు

పోటుగాయములు:—కత్తి, ముండ్లు మొదలగు గట్టిగానుండు పనిముట్లతో పశువులను పొడచుటవలన ఈ గాయము లేర్పడును.

శస్త్ర గాయములు:—మిక్కిలి పదునుగల క్షౌరకత్తితోగాని, తదితర వడుపుగల ఆయుధములతోగాని చెదరలేయుట చీల్చుట (గీచుట, నరకుట) వలన ఈ గాయము లేర్పడును.

ప్రేటుగాయములు:—బుడిపి బుగల కట్టెతో కొట్టుటవలనను, పెద్దపులి మొదలగు ఘోరజంతువులు గోళ్లతో రక్కుట (గ్రిచ్చుట, కొరుకుట) వలనను ఈ గాయము లేర్పడును.

నలుగుడు గాయములు:—పశువులు గోడులకు గోకుటలతో ఆకస్మికముగా పడుట, గుమ్ముట, కొమ్ములక్రింద, మోటుగుకోలలక్రింద పడుటవలన చర్మము క్రింది భాగములు నలుగునట్లు దెబ్బలు తగులుటవలన ఈ గాయము లేర్పడును.

తుంటుగాయములు:—తుపాకి, పిస్తోలు మున్నగు ఆయుధములలో గుండునేసి పశువులను కొట్టుటచే ఈ గాయము లేర్పడును.

గాయములనుండి రక్తమును పోనీయరాదు

గాయము తగిలిన వెంటనే రక్తమును పోకయుండ ముఖ్యముగా వైద్యుడుగాని, పశువు యజమానిగాని మానుచుండవలెను ఈ గాయమునపు వెంటనే తగు చికిత్స ఆలస్యములేకుండ చేయవలెను. ఇటువంటి చికిత్సలు నేర్చుకొనుటకు శ్రోత్రియ ఆతురత పడుట్యవసరము. శ్రోత్రియుగాని, వైద్యుడుగాని ఆట్టి చికిత్సచేయుట ఆలస్యము చేసినచో రక్తమంతయు ప్రవించి గాయముతగిలిన పశువునపు ప్రాణాపాయముకూడ కలుగును.

రక్తనాళములు (Arteries)

పశువు దేహమునందు శుద్ధ రక్తనాళములు, మలినరక్తనాళములు, సూక్ష్మ రక్తనాళములు మున్నగునవి యుండును. వీటికి ప్రమాదము పట్టినవాడు రక్తము స్రవించును. రక్తముయొక్క రంగును, ఆది స్రవించు విధమును బట్టి, ఆది యెక్కడినుండి కారు రక్తమో తెలిసికొనవచ్చును. రక్తమెక్కువగా పోవుటవల్లనొడలి బలహీనత, ధనుర్వాతము కలిగి మరణము సంభవించును. గాయములలో రక్తము పేరుకొని గడ్డకట్టును. నెత్తురుకారకుండ ఆపుటకు ప్రకృతిసిద్ధమైన ఉపాయములలోనిదియొకటి. రక్తము గట్టు పేరుకొనియుండు రక్తమును ఏకారణముచేతనైన కదుపరాదు.

ఆదునో పదునో అన్నారు.

శుద్ధ రక్తనాళములనుండి రక్తము కారుట

(Arterial Bleeding)

ఈ రక్తనాళములనుండి స్రవించురక్తము కొంతగలిగి ఎరుపురంగుగా నుండును. లోపల నాడులు కొట్టుకొనుటవలన రక్తము కొంచె మురపడిగా వచ్చుచుండును. ఇట్లు పశువు రక్తనాళములనుండి రక్తము కారుచున్నట్లు తెలిసికొనినతరువాత వెంటనే చికిత్సచేయుటకు ప్రారంభించవలెను. ఈ నాళములు (ధమనులు) పశువు దేహమునం దంతట నుండును. కనుక వాటిస్థలములనుబట్టి చికిత్సలు ప్రత్యేకముగానుండును. ధమనుల కపాయము గలిగినప్పుడు మొదట రక్తము నాపుజేయుటకు బొటనవ్రేలితో (Digital Pressure) నొక్కవలెను. ధమనులను ఎక్కడ నొక్కిన రక్త మాగునో తెలిసికొనవలెను. ముఖ్యముగా ఈరక్తనాళములు పశువుదేహములో ఎట్లు వ్యాపించి యున్నవో తెలిసికొనుట ఆత్యవసరము.

రక్తము ప్రవహించు భాగములను పరీక్షించుటకుముందు వైద్యుడు చేతులను శుభ్రముగా నుండునట్లు చూచుకొవలెను. ఎముకలు విరిగినప్పుడు, పేళ్లు గాజాముక్కలు గాయములలో నున్నప్పుడు మాత్రము పెద్దశుద్ధరక్తనాళమును పట్టాకులతో నొక్కవలెను. తల, నొసలు, కంఠము, జెఱ్ఱి, పొదుగు, తొడ, నాలుక, చెవి మున్నగు భాగములకు దెబ్బలుతగిలి, ఆకస్మికముగా రక్తము స్రవించినప్పుడు చాల జాగ్రత్తగా చికిత్సలు చేయవలెను. పైనచెప్పిన భాగములకు గాయములు తగిలినయెడల పైకియెత్తియుందుము. ఇట్లుచేసినయెడల, ఆ భాగమందలి రక్తము కొంతవరకు తగ్గును. రక్తము స్రవించు భాగమందు వ్రేళ్లను మోపిగాని, తడిలేకుండ పరిశుభ్రముగానుండు వీడు, దూది, పొడిగుడ్డ మున్నగువని గాయముపైనుంచిగాని నొక్కవలెను. ఇట్లు చేయుటవలన రక్తముఆగును. అంతట తగ్గనిచో గాయము ప్రమాదముగా నున్నదని సందేహము తోచినయెడల మిఘీర్కా ఆయుర్వేద పశువైద్యాచార్యునిగాని మీ కాలూకా వెటరినరీ డాక్టరునుగాని పిలిపించి చికిత్స చేయించుము.

మలినరక్తనాళములనుండి రక్తముకారుట

(Venous Bleeding)

గాయములనుండి రక్తము మలినముగా స్రవించుచున్న యెడల సిరలకు గాయము తగిలినదని తెలిసికొనవలెను. వీటినుండి చెడునెత్తురు తిన్నగా ప్రవహించుచుండును. ఈ రక్తనాళములు తెగినభాగములు వాపుదలకొంది యుండును. వీటిని గట్టిగా బిగించి కట్టు కట్టవలెను.

వెద ఆదును ఆయినప్పుడు వెలుగులోనయినా పోయవలెను.

సూక్ష్మనాళములనుండి రక్తముకారుట
(Capillary Bleeding)

ఇవి పళ్ళుదేహమునం దంతటను వలయల్లికలవలె నుండును. ఇవి కోసుదలనొంది నప్పుడు రక్తము చిమురుచ్చుచుండును. వీటిని చేతివాటనశ్రేలితో నొక్కిన ఆగిపోవును.

ముక్కునుండి రక్తముకారుట (Nasal Bleeding)

పళువుముక్కురంధ్రములనుండి ఆనేక కారణములవలన రక్తము స్రవించవచ్చును. అట్టి సమయములందు జాగ్రత్తగా పళువును పరీక్షించి వేడిజేయుటవలన వచ్చుచున్నదో లేక దెబ్బతగిలి వచ్చుచున్నదో విచారించవలెను. తదుపరి చికిత్స చేయవలెను.

గాయములనుగూర్చి ముఖ్యవిషయములు

1 గాయములు తగిలినవెంటనే తగు చికిత్స చేయనిచో ఈగలవలన గాయము పెద్దదై చాలప్రమాదము కలిగించును.

2 గాయములందుండు ఇతరపదార్థములను ముఖ్యముగా తొలగించి శుభ్రము చేయవలెను.

3 ఈ శస్త్రవైద్యమును గ్రంథములో చెప్పిన లోషన్ను, ఆయింట్మెంటు, ఆయుర్వేద, యునానీయౌషధ చికిత్సలు చేయును.

4 శుద్ధజలముతో గాయములను కడిగి శుభ్రముచేయవలెను.

5 గాయములో బొగ్గుపొడుమునుగాని, ఆ పొడిలో తడితర చూర్ణములుగాని కలిపి వాడినవెంటనే గారపట్టును.

6 గాయములు తగిలినప్పుకు పళువునకు విశ్రాంతి నియమవలెను. పనిపాటులు చేయరాదు.

7 గాయములు చిన్నవైనయెడల అనగా లోతులేనప్పుడు వాటిఅంచులనుదగ్గరగా పట్టుకొనజాలిన బంకవంటి పదార్థములను గుడ్డపట్టించి గాయముమూయ వేయవలెను.

8 గాయము లోతుగా తెగియున్నప్పుడు ధనుర్వాతము రాపండ కాపాడవలెను.

పోటుగాయములు

పళువును కత్తితోగాని, తదితరపనిముట్లతోగాని, చర్మమునందుగాని, కండరము లతుగాని, పొడుచుటచే ఆ భాగమంతయు ఆరంభములో రక్తమిళితమైయుండును. అట్టి సమయమునందు ఇదివరకు చెప్పినలోషన్నుతో ప్రతిదినము కడుగుచు, గాయములకు నేయు ఔషధములు వేయుచు, కట్టు కట్టుచుండవలెను. లోతుగా తెగినయెడల ఆంచులు

ఆదునున పొదిలో చల్లినా పండును.

కట్టవలసినయెడల మీతాలూకా వెటరినరీ ఆస్పత్రికి తీసికొనిపోవుట మంచిది. లేక మిఫీక్కా ఆయుర్వేద పశువుల డాక్టరును పిలిపించి చికిత్సచేయించుకొను. గాయమువేసిన కత్తి త్రుప్పుపడినదో లేక దాని ఆకారమెట్లున్నదో చూడవలెను. లేచో గాయమును మాన్పుట చాలకష్టము.

శస్త్రగాయములు

ఈ గాయములు చాల ప్రమాదము కలిగించును. ఎందుచేతనన, చర్మమును కండరములను చీల్చుకొనిలోపలికి పోవుటవలన రక్తనాళములు తెగి పశువులకు ప్రాణాపాయము కలుగును. గాన ఈ గాయములు తగిలిన వెంటనే దుమ్ములేకుండ చూడవలెను. లేచో ధనుర్వాతము సోకి చచిపోవును. కాబట్టి జాగ్రత్తగా చూడము. లోతు గాయముగా నుండి విస్తరించి చిన్నపు కండలు క్రేంగుచున్నపుడు ఆంచులను కుట్టి ప్రతి దినము చికిత్స చేయవలెను. మీ తాలూకా పశువుల ఆస్పత్రికి తీసికొని వెళ్ళుట మంచిది. పశువును తీసికొనివెళ్లుటకు వీలులేనియెడల ఈ గ్రంథములోని చికిత్సలు చేయుడు.

వేటు గాయములు

చేతికట్టలలో కొట్టినపుడు నున్ము పగిలి రక్తము కారును. ఇట్టి సమయము అందు. ఆంతగా ప్రమాదముండదు. పెద్దపుల్లి యున్నను జంతువులు కరచినప్పుడు లోతు గాయమైనయెడల చాల ఆపాయము కలుగును. గాన యిట్టి సమయములందు ఏ భాగముపైన కొటువేసినది, ఎంతవరకు ఆగ్రగాము చెడినది వెంటనే కనుగొని చికిత్స చేయవలెను. అట్లు చేయనియెడల వాతము గ్రమ్మి చచిపోవును.

కుంటు గాయములు

ఇదివరకు చెప్పిన గాయములకంటె ఈ కుంటుగాయములు చాల ప్రమాదములు కలిగించును. ఎందుచేతనన, విషసంబంధమైన వస్తువులు శరీరములో ప్రవేశించుటవలన ఆభాగమంతయు చెడిపోయి ప్రమాదము పట్టును. కాబట్టి జాగ్రత్తగా పరిశీలించి చికిత్స చేయుట మంచిది.

కట్టుకట్టుట (Bandages)

పశువులకు ఆపత్సమయమున సమీపమందు దొరకిన వస్తువుల సహాయముతో నిశ్చి కట్టు గట్టవలయును. ఆట్టి సమయములందు గాయములకు గుడ్డపీలికలు, నూలుబట్ట పీలికలు, చేతిరుమాళ్ళు, ఫ్లానలుగుడ్డపేలికలు, నారగుడ్డ పీలికలు మొదలగునవి పనికివచ్చును. కట్టు కట్టుటలో పలురకములు గలవు. ఆయుర్వేద పశువుల డాక్టరు కత్తెర, పట్కాలు, గుడ్డపీలికలు, తదితర పనిముట్లు మున్నగునవి దగ్గర నుంచుకొన

కాలములో విత్తనాలు కలలోనైన పోయవలెను.

వలెను. వీనిని వాడుటకు ముందు పనిముట్లను శుభ్రముగా చేయవలెను. ఇంకను వీరు, దూది, చేతులు తుడుచుకొనుటకు ఒక తుంపుగుడ్డ ఉండుట అవసరము.

ముఖ్యముగా చేతులు కడుగుకొనకుండ కట్లను విప్పరాదు. గాయములలో గాలి, దుమ్ము, పురుగులు మున్నగునవి దూరి బాధ కలిగింపకుండ కట్లు గాయములను సంరక్షించును. గాయములోనుండి రక్తము కారునప్పుడు దానిని నొక్కి ఆదిమిపట్టిన గాని రక్తప్రవాహము ఆగదు. అట్టి సమయములలో గాయము చుట్టును కట్టుగుడ్డను చుట్టి, గాయమును నొక్కి రక్తము వాపుజేయుచున్నది. కట్లు కండరముల (Muscles) కు శ్రమ లేకుండ నుండును. గాయముపైన కట్లుకట్టి ఆంగటను వ్యాపించునట్లును, గాలి గాయములకు సోకకుండునట్లును సమానముగా కట్టవలయును. కట్టుట చలువగుడ్డగాని, తోరాగుడ్డనుగాని యుపయోగించుట మంచిది. ఆ గుడ్డలను మందుబీటిలో నానబేసి ఆరబెట్టి ఆంచులు చించవలయును. ఈ కట్టుగుడ్డలయొక్క పొడవు వెడల్పు గాయములకు తగినంతగా చింపి వాడుకొనవలయును. కట్టునుడతలు ముడతలు పడకుండ చక్కగా కట్టవలెను. అపాయపు అవయవములకు దగిలినచుట్టూ బద్దలుచేర్చి కట్టవలయును అందువలన అపాయపు అవయవములకు దగలకుండును. అపాయములు సంభవించినప్పుడు అన్నిభాగములకు కట్లు కట్టుటకు వీలుండదు. కాబట్టి ఈ పాయముతో కట్టవలెను.

గాయముపైనున్న కట్లు ఆగటుకొని యున్నచో రావిచెక్క, తుమ్మచెక్క మున్నగు వగరు వేడినీటితోగాని, తెదితీర లోషన్నుతోగాని తడిపి, నెమ్మదిగాతీసి దూరముగా పారవేయవలెను. లేనిచో పశువు ఆ రసిగుడ్డలను తినును. తెరువాతి చీము, నెత్తురు రసియున్నయెడల హైడ్రోజన్ పెరాక్సైడ్‌తో శుభ్రముచేసి తెరువాత మందు వేయవలెను. దుర్వాసను పెరిగినయెడల పొటాషు పర్మాంగనేటు ముక్కతో ఆ దుర్వాసనమంతయు పోవువరకు తాకుచుండవలయును. ముఖ్యముగా గాయములకు గాలి సెంతమాత్రము సోకియరాదు. ఎంత చిన్న గాయమైనను నిర్లక్ష్యముచేసినచో ధనుర్వాతము (Tetanus) సోకి పశువును బాధపెట్టును.

కుట్లువేయుట (Sutures)

శస్త్రగాయములు, పోటుగాయములు, వంటుగాయములు తగిలి ప్రమాదములు కలిగినపుడు అంచులనుచేర్చి కుట్లు వేయవలసియుండును. ఇట్టి సమయములందు గాయమున కుపయోగించు లోషన్ను, పనిముట్లు దగ్గర నుంచుకొనవలెను. ఏభాగమునయొక్క అవయవమునిజాద గాయముపడినదో, అది లోతుగా నున్నదో, ముక్కలుముక్కలుగా చీలినదో, రక్తనాళములకు ప్రమాదమేమైన కలిగినదో, ధనుర్వాతము వచ్చుటకు సూచనలేమైన నున్నవో, ఏయే గాయమునకు ఎయే నూదితో కుట్టిన సరిపోవునో మున్నగు విషయములన్నియు పరిశీలించి తదుపరి కుట్టవలెను. గాయము చాల వెడల్పుగ,

---

అదుముతెప్పిన పయిరున్ను మునలివాని చిడ్డలు ఒకటి.

లోతుగ, పాడుపుగనుండినయెడల దూదినిగాని పీకుగాని లోపలదూర్చి ఆంతులను పట్ట వలెను. పట్టు దారములకు నరములు, వీల్కు-దారములు, గట్టి నూలుదారములు ఉపయోగించవలెను. లేనిచో లెగిపోవును. దారములు, శస్త్రప్రనిమిట్లు కావలసిన ఇంగ్లీషు మందుల షాపులలో దొరకును. పట్టుపట్టవలసినపుడు వెటరినరీ డాక్టర్లకుగాని, ఆయుర్వేద పశువైద్యాచార్యులకుగాని చూపించుట మంచిది.

నలుగుడుగాయములు (Bruises)

ఈ గాయములు కలిగినపుడు చర్మము పైభాగమునకు భంగము కలుగును. కాని లోపలనుండు రక్తనాళములు చితికి బాగుగా నలిగిన ప్రదేశము నల్లబడును. రెండు మూడు దినము లైనతరువాత చుట్టునుండు చర్మము పసుపురంగుగాగాని, ఎరుపురంగుగాగాని, నలుపురంగుగాగాని మారును. నలిగిన చోటనుండు రక్తము ఆటునిటూ చెరుగును. అందువలన వాపుటయు, నల్లబడుటయు తటస్థించును. ఆవయవములు ఎక్కువగా నలిగినయెడల ఆయా భాగములను వేడినీటిలో గుడ్డముంచి పిడిచి కాపుటమంచిది. దెబ్బలతగిలిన గాయములును, శస్త్రచికిత్సచేసిన గాయములును కొంతకాలమువరకు మానవు. ఈ గాయములు కొంచెముగనో, గొప్పగనో వాపుగలిగి యుండును. ఈ వాపులకు వేడినీటికాపులు తీయవలెను. లేదా ఆవిసెగింజలపిండియైన కట్టవలెను.

గాయములకు చికిత్స

సామాన్యముగా అన్ని గాయములకు, గట్టిగా కట్టుకట్టినయెడల రక్తము స్రవింపకుట ఆగును. గాయములవద్ద వెండ్రుకలు కత్తిరించినయెడల త్వరగామానును. గాయములకు వెంటనే చికిత్సచేయునియెడల ఈగలు మొదలగునవి వ్రాలును. అందువలన ఈపిపట్టును. ఈ యీపి వెంటనే పురుగులగును. గాయములందు పురుగులుపడినచో అచ్చటివాంసము నవి తినుటచే గాయములు త్వరగామానును. కాబట్టి పురుగులుపడినయెడల పట్కారుతోగాని, క్రావణముతోగాని తీసివేయవలెను. లేక చేతిచూపుడువ్రేలును గాయములోపలకు పోనిచ్చి పురుగులనన్నిటిని తీసివేయవలెను. తదుపరి పుండ్లకు వాడు మందులను వాడవలెను.

ఆయుర్వేద (Native) వైద్యము

మంచినూనె 15 తులములు, కేపనూనె 8 తులములు, గాడిదగడపాపసరు అర్ధసేరు సవటూపు, సీమగగ్గిలము 4 తులములు, ముర్దారుసింగు 2 తులములు, ఏకఉల్లిపాయలు అర్ధసేరునవటూపు

తెచ్చి ఈమూడుపదార్థములు నూరి పైవానిలోకలిపి కాచి గాయములకు పట్టించవలెను. ముందు గాయమును తుమ్మచెక్క రావిచెక్క లేక చింతాకు వేపాకుతోపి కాచిననీటితో కడిగి కడువ.త మందుల నుపయోగించవలెను.

లేక పిప్పింటచెట్టు సమూల చూర్ణములో తగినంత విభూతి కలిపిచేసిన గాయములు మానును.

లేక పలిగిన గాయములకు సరమూత్రము వాడిన పనిచేయును.

లేక మునగాకు, పసు, నూరి ఉడికించి వేసిన తగ్గును.

షరా:—ఆయుర్వేద చికిత్స అనేకరకములుగలవు. పశుచికిత్సాసారమను గ్రంథములో చూచిన తెలియును.

వైరూప్య (Allopathic) వైద్యము

గాయముల కడుగు లోషన్సు

ఫినైయిల్ 1 భాగము, నీరు 100 భాగములు.

లేక కార్బాలిక్ ఆసిడ్ 2 డ్రాములు, వేడినీరు సేరు.

లేక పొటాషియం పర్మాంగనేట్ 10 గ్రెయిన్సు, నీరు 2 సేర్లు.

లేక ఆలం 1 తులం, నీరు 2 సేర్లు.

పైన చెప్పిన లోషన్సు తయారుచేసి సీసాలోనుంచి బిరడాలు పెట్టి అవసరమున్నపుడు ఉపయోగించవలయును. రావిచెక్క, తుమ్మచెక్క వీటిలో నానవేసి కాచి ఉపయోగించుము. అవసరమున్నపుడు మాత్రమే తయారుచేసికొనవలెను. నిలువయున్న చెడును.

తైలములు, మలాములు, చూర్ణములు

పుండ్లకు, గాయములకు అప్పుడప్పుడు టింక్చర్ ఆయోడిన్ రాసిని తగ్గును.

కార్బాలిక్ ఆసిడ్ $\frac{1}{2}$ ఔన్సు, వ్యాసులైను 8 ఔన్సులు కలిపి అన్ని గాయములకు పట్టించవచ్చును.

లేక బోరిక్‌ఆసిడ్ 1 భాగము, జింక్‌ఆక్సైడ్ $\frac{1}{4}$ భాగము ఓలియంవేసెప్ $\frac{1}{8}$ భాగము, క్రియోసోట్ $\frac{1}{8}$ భాగము, కొబ్బరినూనె 8 భాగములు కలిపి తయారుచేసిన అన్ని గాయములకు పుండ్లకు పనిచేయును.

లేక టర్పంటైన్ 1 భాగము, మంచినూనె 4 భాగములు కలిపి వాడవచ్చును.

పుండ్లను, గాయములను శుభ్రముచేయుటకు హైడ్రాజన్ పరాక్సైడ్‌ను ఉపయోగించిన మురికిని తీసివేయును.

ఆలిలేతి ఆరంభము మూడురు పుండవలెను.

లేక క్యాంఫర్, బోరాక్సు, జింకాక్లైడ్, సంచదార సమానభాగములు కలిపి అప్పుడప్పుడు పుండ్లపు గాయములకు పట్టించవలయును.

లేక బోరాక్సు, ఛారోక్సల్, ఆలం, కాపర్‌సల్ఫేట్ సమానభాగములు కలిపి అప్పుడప్పుడు జల్లుచుండవలెను.

వ్రణములు (Abscess)

ఇదివరకు చెప్పినగాయములకు తగిన చికిత్సలు చేయక పోవుటచే సూక్ష్మజీవులు ప్రవేశించును. పుండుపడును. ఈపుండ్లను జాగ్రత్తగా కాపాడవలయును. ఇంకను తగలు, దోమలు మొదలగునవి పుండ్లనీవ వ్రాలి గ్రుడ్లుపెట్టును. గాలిసోకుటవలన ఆగ్రుడ్లనుండి లెల్లను దారములవంటి పురుగులు ఒయలుదేరును. గాయములలో పురుగులు పడిన పశువు పనిచేయుటకు పనికిరాదు. కొబ్బట్టి ప్రతిశైతు తగినశ్రద్ధ తీసికొనవలయును. అచ్చట మాంసము క్రుళ్ళి ఆభాగమంతయు వాచి ఆపాయము కలుగును. దుర్వాయువులు చేరుటచే, చెడు ఆహారములు మేపుటచే, అతివేడి యుండుటచే, ధాతుశక్తి తగినంత లేకపోవుటచే తుమురులు, గడ్డలు మొదలగునవి యేర్పడును. ఇంకను దేహమునం దెచ్చటనైనను కలుగవచ్చును. ఎఱుపువర్ణము గలవి త్వగ్గా మానును. ఇవి పశువుశరీరమునీవ వ్యాపించినతోడనే తగినశ్రద్ధ తీసికొనకపోయినచో శరీర మంతయు వ్యాపింతును. దేహసౌఖ్యము చెడిపోవును. ఆప్రదేశమందలి మాంసము క్రుళ్ళిపోవ నారంభించును. మరికొన్ని తురుములు క్రమముగా పెద్దవై అంచులేర్పడి మిక్కిలి యెట్టగానుండి రసి కారుచుండును. ఈరసి కొన్నిటికి దుర్వాసన గలిగియుండుటయు, తురికొన్నిటికి లేపండుటయు గలదు. బలహీనములగు పశువుల కివి తరచుగాలేచి బాధపెట్టుచుండును. సామాన్యముగా తురుములన్నియు ఒంటరిగాగాని, ఆనేకములుగా గాని లేమటయుకలదు. ఇవి బటానిగింజంత పరిమాణము మొదలు కోడిగ్రుడ్డు ఆకారమువరకును ఆంతకంటె నధికముగాకూడ నుండవచ్చును. కొన్ని చీము రక్తము చేరకయే ఆంతరించిపోవును.

పిండికట్లు (Poultices)

పశువులకు కలుగు ఆనేకరోగములకు పిండికట్లు కట్టుదురు. ఇవి కట్టుటవలన మొత్తబడు స్వభావ ముండును. పశువులకు కలుగువాపులు, నెత్తురుగడ్డలు, గూటిగడ్డలు మొదలగు వానికి పిండికట్లు కట్టినచో నొప్పితగ్గి త్వరలో తురుము తేలును. జొన్నపిండి, తరిపిండి, ఆవిసెగింజలపిండి, గోధుమతవుడు మున్నగువానితో వేడినీళ్లుపోర్చి పిసికి ముద్దగాచేర్చి పలుచనిబట్టలోవేసి కట్టుట మంచిది. దుర్వాసనవేయు తురుములకు గాయములకు మసిబొగ్గుపొడి, పిండి కలిపి కట్టుటమంచిది. పశువు సహించగలిగినంత వేడిగా నుండుపిండిని వాపులమీదగాని, తదితరభాగముల మీదగాని వేసి పైన ఆరుగాని, దళ

ముందువేసిన పైరు మేలు.

సరియగు కొగితముగాని పెట్టి కంబళిగుడ్డతో కదలకుండునట్లు గట్టిగా కట్టవలయును; ప్రతి మూడు నాలుగు గంటలకు తీసివేసి క్రొత్తకట్టు కట్టవలెను. క్రొత్తకట్టు సిద్ధముచేయక ప్రాతకట్టు విప్పరాదు. పశువుయొక్క బాధనుబట్టి కట్టు బిగింపవలయును. ఆవిసెగింజలు నూరి ఉడికించి కట్టవలెను. వాపు హరించును. గడ్డను మెత్తపరచును.

వత్తు లెక్కించుట (Setons)

పశువులకుగలుగు వ్రణములు, గడ్డలు, కంతులు మొదలగునవి పగిలి సెమ్ముదించక పోయినచో ఈ వత్తులను ఎక్కించుదురు. ఇటువంటిపనులు అనుభవముగలవారిచే చేయించుట మంచిది, బద్దపాటుగల నూదితో పశువుల గాయములలో దూర్పబడెడు నున్ని పైన గుడ్డపీలికలు దారములు మొదలగువానిని వత్తులందురు. ఈ వత్తులెక్కించుట నులభమైన పని. నూదిరంధ్రమునకు దారముగాని, గుడ్డపీలిక దారమువలె చేసిగాని యుపయోగించుకొన వలయును. తరువాత చర్మమును కత్తితోచీల్చి ఆ గాయముద్వారా ఎంతదూరము పత్తి పోవలయునో అంతదూరపు నూదినిఎక్కించి ఆ కొనయందుగూడ చర్మమునుచీల్చి నూదినిలాగి దారమును ఆచ్చట సెమ్ముదిగా నిలుపవలయును. ఆ దారపుకొనలకు జీలుగ బెండు కట్టవలెను. లేదా ప్రత్యేకముగా ముడులు వేయవలయును. వత్తులు ఎక్కించుటకు ముందు కొంతమందును వాడుట మంచిది. ఆకొంతమందులు పొక్కనుండులు, ఎంత పని చేయునో ఈవత్తు లెక్కించుటవలనకూడా అంత ప్రయోజన ముండును. ప్రతి దినము వత్తి సెమ్ముదిగా క్రిందికి జారదీసి పుండును శుభ్రముగా పైచెప్పిన లోషన్సుతోకడిగి మరల ఆవత్తి ఎక్కించుదుండవలెను. ఆగత్యమైన యెడల క్రొత్తవత్తి నెక్కింపవచ్చును. ఇటువంటి పనులు వ్రణచికిత్సయందు అనుభవము గలవారిచే చేయింపవలయును.

ఆయుర్వేద (Native) వైద్యము

కవిరి పొడిలో తగినంత మూచికాయపొడి కలిపివేసిన తగ్గును,

లేక చింతబెరడు మసిలో ఆముదపు పలుపులు సమానముగా వేసి నూరి వేసిన తగ్గును.

లేక పటిక, కవిరి సమానభాగములు తీసికొని రెట్టింపు మసిబొగ్గు కలిపివేసిన పగిలి రసికారుచుండు గాయములపై పట్టించిన తగ్గును.

లేక కర్పూరము, వెలిగారము, ఒకభాగమున్ను, విభూతి రెండుభాగములున్ను కలిపి గాయములకు, పుండ్లపై పట్టించిన తగ్గును.

లేక గానుగచెక్క పొడి, తుమ్మచెక్క పొడి సమాన భాగములు కలిపి వేసిన తగ్గును.

వత్తులు చల్లుటకు వినుకగూడదు.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

జింకఆక్సైడ్ 2 భాగములు, బోరిక్‌ఆసిడ్ 2 భాగములు, ఆయింట్‌మెంట్ $\frac{1}{30}$ భాగము, యూకలిప్టస్ ఆయిల్ $\frac{1}{100}$ భాగము, కొబ్బరినూనె 8 లేక 10 భాగములు కలిసి సమస్తగా మృదువుగా ఉండును. వ్రణములు చితికినప్పుడు దీనిని వాడిన బాగుగా పనిచేయును.

లేక కార్బాలిక్ ఆసిడ్ 1 ఔన్సు, గ్లిసరీన్ 6 ఔన్సులు కలిసి ఆయాభాగములకు వాడిన బాగుగా పనిచేయును,

లేక క్రియోసోట్ 1 డ్రాము, వ్యాసులైన్ 1 ఔన్సు, కలిపి రాసిన తగ్గును.

కణతులు (Tumours)

పశువు శరీరమున నేభాగమందైనను వాపు కలుగును. ఈ వాపు పొంగి మెత్తగాగాని, గట్టిగ రాయివలెగాని యుండును. దీనినే కంతి యందురు. ఇది పశువులకు దెబ్బతగులుట వలనగాని, చలిగాలి సోకుటవలనగాని, బలహీనము వలనగాని, పిల్లి పెసర మున్నగు వాతపదార్థములు మేపుటవలనగాని, చిరుకప్పలు ఎక్కువగానుండు చెరువులలోని గుంటలలోని నీరు ఎక్కువగా త్రాగుటవలనగాని పుట్టుచుండును.

కంతియొక్క అడుగుభాగపు చర్మమునుండి మాంసము మందగించి క్రమముగా వాచియుండును. ఈ కాయలు సొట్టలుపడి బురబుర లాడుచు నీరుండునట్లు కనబడిన యెడల మెత్తని కంతియనియు, వేలితో ఆకాయపై నొక్కినయెడల అణగక నీరు సుగా నున్నపుడు గట్టి కంతి యనియు తెలిసికొనవలెను.

ఈ కంతులు ముఖ్యముగా పశువుల మెడమీదను, ప్రక్కలను, ఆబ్రుమీదను, జెబ్బలమీదను, మూత్రకోశ భాగములందును లేచును. జెబ్బలమీదను, గూళ్ళనుదను లేచు కంతులు త్వరగా మానవు. పశువును చాల బాధించును. కంతి పుట్టగనే రైతులు దానిమీద కొల్చుదురు. ఇది చాల పొరబాటు. ఎందుచేతనన అచ్చటి మాంస మంతయు వేడిపలన గడ్డకట్టి ఎన్ని మందులు వేసినను మానదు. ఇంకను అచ్చటి రక్త నాళములు కూడ చెడిపోవును. మెత్తని కంతులను శస్త్రము జేసినయెడల త్వరగా నెమ్మదియగును. రైతులు ఆతురపడి, కంతి పుట్టినదనగానే కొల్చుట తగదు. ఏకంతి ఏ కారణమువలన పుట్టినదో, కొల్చుటవలన తగ్గునా? లేక ఏమైనా పొక్కుమందులు వేసిన తగ్గునా? లేక శస్త్రముచేసిన తగ్గునా? లేక యేమయిన పసరులు, పట్టీలు వేసిన తగ్గునా మున్నగునవి విచారించి చికిత్స చేయవలెను. కొన్ని పశువుల దొడ్లలో అన్ని పశువులకు ఒకేసారి శరీరముపైన కంతులు పుట్టుచుండును. ఇట్టి సమయములందు జాగ్రత్తగా పరీక్షించవలెను. చెరు నీటిని త్రాగుటవలనగా, లేక వరుసగా ఆ దొడ్డిలో

దండిపైరు కాదు.

నున్న పశువులన్ని యు పిల్లిపెర చున్నగునని మిక్కుటముగా తిరుటవలన రక్తముచెడి వచ్చినవాయని గుర్తెరుంగవలయును. తరువాత చికిత్సలు చేసికొనవచ్చును. నొసటిమీద పుట్టిన కంతి వలన పశువు మరణించును.

అడ్డి కణతులు (Yoke Tumours)

కంతికి ఆరంభములో పశువు మెడగూడ గీదుకొనినట్లు అగును. కొడి రాపిడివలన దుమ్ము చర్మములోనికి పోయి కంతి పుట్టించును. కనుక పశువుల మూపుమీద గాయము నున మండునట్లు కొడిని రెండు ప్రక్కల సమానముగ నుండునట్లు కట్టవలెను. ఒక వైపున బరువు తక్కువగను, మరియొక వైపున బరువు ఎక్కువగను, నుంచరాదు. కొడికి మన్ను మొదలగు పదార్థము లేమియు లేకుండ శుభ్రముగ నుంచవలెను. ఎద్దుమూపు మీద కూడ మలినముండరాదు. ఇట్లుంచిన యడల కణతులు పుట్టుదుండును. కంతిపుట్టిన పశువుచే నెట్టి పనిని చేయించక వానికి పూర్తిగ విశ్రాంతినియవలయును. గాయము పూర్తిగా మానువరకు పనిచేయింపరాదు. లేదా కొడికట్టవలసిన ఆవసరము లేని పనియేదయిన అనగా తుప్పలునూర్పులు మొదలగు పనులలో పెట్టవలెను. కొడి మెడ మీద నున్నంతకాలము పుండ్లుపడకుండును. ఈ కంతులు ముదిరినయడల చాల ప్రమాదము కలిగించును. తుదకు కంతి యంతయు మాపగానగును. అప్పుడు శస్త్రముచేసిన లాభములేదు. కొట్టి అడ్డికణతులను జాగ్రత్తగా చూడకుండవలెను.

గంటిఅడ్డు

మెడనిండ కొడినిబ్బు ప్రదేశమున మంట, నొప్పితో గూడిన దద్దుర్లవలనను, ఆక్కడనుండు వెంట్రుకలు రాలిపోవుట వలనను, ఈజబ్బు ప్రారంభమైనదని తెలిసికొన వలెను. అప్పుడు జాగ్రత్తతో పనిచెయింపరాదు. పుండుపడిన పిమ్మట పశువుతో పనిచేయించినయెడల ఆపుకొనాచి పెదదై యెక్కువబాధ పెట్టును. త్రొక్కగా కలిసిన దూడలకు ఈకంతు లెక్కువగా పుట్టుదుండును. కొన్నిటికి కంతిపుట్టుటగనే ఆరు భాగము వాచి చర్మము చిట్లి మంటపుట్టుదుండును. మరికొన్నిటికి చినచిన్న కాయల వలె పుటి కొడితగిలినపుండ్లలె పశువు బాధతోర్వజాలక యుండును. సామాన్యముగా గంటిఅడ్డు మానుట కష్టము. శస్త్రము చేయవలసి యుండును.

కణతులకు దారపుకట్లు (Ligatures)

చిన్నచిన్న కణతులు పుట్టినపుడు ఆనగా వెలగకాయంత, నారింజకాయంత పరిమాణముగా నున్నపుడు పట్టు, పురికొస, నూలు మున్నగువానితో చేయ బడిన దారములతో ఆకంతుల మొదటిభాగమునకు గట్టిగా చుట్టిన సునాయాసముగా తగ్గును. ఇట్లుకట్టిన యడల కంతిలో నుండు రక్తపునాడులు బంధించును. అందువలన కంతిపరిమాణము తెగ్గిక్రమేపి కొన్నాళ్ళకు నెమ్మదించును. ఇంకను రక్తనాడులను బంధించుటవలన, విషపురుగులు కలసిన భాగముల చుట్టు కట్టివేయుటవలను, ఈ దారములు మిగుల లాభకరములు.

ఒత్తు పొత్తు చెరుచును.

చికిత్స

కణతులు వెటరినరీ డాక్టరుగారితో గాని, ఆయుర్వేద పశువైద్యాచార్యునితో గాని శస్త్రచికిత్స చేయించుట మంచిది. ముఖ్యముగా గట్టిగానుండి చాలాకాలము వరకున్న కణతులను తప్పక కోసివేయవలెను. అయినను ఆట్లుచేయుటకు వీలుకాని యడల పొక్క (కోత) మందులుగాని, పలుగురాళ్ళు ఆంటించిగాని, కారపు (నూట) మందులు రుద్దించుటచేతగాని సొన్నుదికొనివచ్చును. మరికొందరు కంతిచుట్టు గట్టిదారము చుట్టి ముడివేసి వదలిపెట్టుదురు. కొన్నాళ్లకు ఆకంతి తెగిపోవుటగలదు. ఈ కణతులను శస్త్రముచేయవలసి వచ్చిన దాని సమీపమున నున్న రక్తనాళముల దగ్గర శస్త్రచికిత్స చేయుట కంటె మరియొక విధముగా చికిత్సచేయుట మంచిది. కొందరు పశువైద్యులు కణతులను చీల్చి ఎట్టకడ్డిపిక్కాల్చి లోపలికి పాడిచెదరు. ఇదిచాల అపాయము. వెంటనే పశువు చనిపోవును.

గుంటకరాకు
గొలిమిడాకు
గాడిద గడపాకు
} సమ భాగములు

ఆముదములో వేయించి 3, 4 కట్లు కట్టవలెను.

కొట్టుపసుపు 2 తు, కస్తూరి పసుపు 2తు, సున్ని 1 తు, గంధకము 1తు, మణిశిల 1 తు, మిరపకాయలు 1 తు, ఆవుపెయ్యి పావుశేరు, ఆముదము పావుశేరు, ఆవనూనె పావుశేరు.

ఈ వస్తువులన్నియు కలిపి మెత్తగా నూరి నలగ్రక్కొక్కి ఒక పాతకుండలో పెట్టి వారము దినములవరకు ఎండలో నుంచి తీసి పశువుల కణుతులకు మూడు దినములు రాచి నాల్గవనాడు వేడి నీటితో కడుగవలెను. ఇట్లు చేసినచో కణుతులు కరగిపోవును.

లేక కటకరోహిణి 4 తు, కొప్పు 4 తు, వెలిగారము 4 తు, ఆవాలు 1/2 తు, కొంచము వెచ్చచేసి మెత్తగా పొడిచేసి బొగ్గునిండితో కలిపి నాలుగు దినములు కట్టిన యెడల యీజాడ్యము పడురును.

లేక గంగ సిందూరము 1 తు, రససిందూరము 1 తు, ఇంగిలీకము 1తు, రస కర్పూరము 1 తు, చిత్రమూలం 1 తు, మైనము 1 తు, తెచ్చి పైన వస్తువులు మైనము కలిపి వుడికించి పాకమునకు రానిచ్చి దింపవలెను. పాలస్త్రీని కంతికి సరిపడు బిళ్లచేసి వెచ్చబెట్టి తరువాత కంతిమీద వేయవలయును. దానిపైన ఒక యిత్తడిబిళ్లగాని తగరపు బిళ్లగాని వేసి పదిదినముల వరకు వరుసగా కట్టిన యెడల కంతి చక్కగా కరుగును.

పశువుల యెడమీద కంతిని శుభ్రముగా యిదివరకు చెప్పిన లోమశుతో కడిగి దినమునకు రెండుపర్యాయములు ఒక గంటసేపు చన్నీళ్ళు ధారగా పోయవలెను. ఆ

ఒత్తు వాములుకోరును పలచన పాతర్లు కోరును.

భాగము ఆరినతర్వాత హారతి కర్పూరము కలిపి మంచినూనెనుగాని, కొబ్బరి నూనెనుగాని, నొప్పిపోయి తిరిగి వెంట్రుకలు వచ్చువరకు బాగుగా పుండుమీద రాయవలెను. పుండుపడిన తర్వాత మరల ఆపశువుతో పని చేయించినయెడల ఆపుండు వాచి పెద్దదై యెక్కువ బాధపెట్టును. అప్పుడు మూడుపాళ్లు ఆవపిండియు, ఒకపాలు మిరపకాయల పొడి, వేడినీటితో కలిపి వేయుట మంచిది. ఇట్లుచేసిన కంతిలో చీమున్నయెడల పగిలి రసినోడ్చి వేయును. లేదా వాపు హరించును.

వైరూప్య (Allopathic) వైద్యము

గట్టికంతులకు హైడ్రాజరీ ఆయోడైడ్ రుబ్రం ఆయింటుమెంటు వేసిన తగ్గును. లేక మెర్క్యూరీ 16 డ్రాంస్సులు, లార్డు 16 డ్రాంస్సులు కలిపి కంతులకు పట్టించిన తగ్గును.

లేక మెత్తనికంతులకు శస్త్రముచేసి లోమన్సుతో కడుగుచు కార్బాలిక్ ఆయిల్‌గాని, తదితర మందులుగాని వేయుచు వచ్చిన తగ్గును. వాతముచేతగాని, చెడు నీటివలనగాని పుట్టిన కంతులుగల పశువులకు కాలికం సల్ఫేడ్‌ను ఆర్ద్రాముగాని, ఒక డ్రాముగాని గంజిలో కలిపి ఈయవలెను.

లేక కంతులకు టింక్చర్ కాంతారిడిస్ ను ఆరిక్షును వాడవచ్చును.

లేక ఆయోడిన్ 32 గ్రైయినులు పొటాషియం ఆయోడైడ్ 32 గ్రైయినులు లార్డు 2 డ్రాంస్సులు కలిపి మర్దన చేసిన కంతులు కరిగిపోవును.

ఎముకలు విరుగుట (Fractures)

పశువులయొక్క ఎముకలు దృఢముగా నున్నప్పటికి పెళుసుగా నుండుటవలన అవి బలమైన దెబ్బలు తగులుటచేతను, క్రిందపడుటచేతను, గుమ్ముటచేతను, సాధారణముగా పింగాణివలె విరుగుచుండును. బయట బలమైన దెబ్బలు తగులుటవలనగాని, కండరముల మూలమునగాని ఎముకలు విరుగుచుండును. ప్రక్క కటుసుసందుండు ఎముకల గూడును చూడుడు.

ప్రత్యేకముగా ఎముకమాత్రమే విరుగుట తటస్థించిన యెడల విరిగినభాగము రెండుముక్కలుగానగును. తదితర అవయవములకు హానియుండదు ఇట్టి సమయములందు గాయ మేమైన యున్నదేమో చూడవలెను.

ఎముక విరుగుటతోగూడ ప్రత్యేకముగా గాయములు కలసియున్నయెడల చర్మమునకును, చర్మముక్రింద ఎముకమీదనుండు అవయవములకును గాయముతగిలి బయట నుండి ఎముక విరిగినస్థలమునకు రంధ్రముపడియుండును. విరిగిన పొనయొకటి చర్మమును పొడుచుకొని బయటకు వచ్చియుండుటవలన రంధ్రముపడును. ఎముక విరుగుటయేగాక

పలచన పంటవేడుక; వత్తు చూపు వేడుక.



గాయముకూడ పడినయెడల ఎక్కువ ఆపాయము కలుగును. ఊరంధ్రముగుండ గాలి, విషక్రిములు, దుమ్ము చేరి ధనుర్వాతములోగాని, విషజ్వరములోనికిగాని రావచ్చును.

ఎముక విరుగుటతోకూడ పశువు దేహమందలి కొన్ని అవయవములకు హానికలుగును. తలపుర్రె ఎముకలు విరుగునప్పుడు కొన్ని సమయములందు మెదడునకు కొన్ని లపు హానికలుగును. ప్రక్కటెముకలు విరుగునప్పుడు కొన్ని సమయములలో ఊపిరితిత్తులపు హానికలుగవచ్చును.

కొన్నిటికి ఎముక చిన్నచిన్న తునకలుగా నలిగిపోవుటగాని, విరిగిపోవుటగాని తటస్థించుచుండును.

లేతవయస్సుగల దూడలఎముకలు విరుగక చిట్లిగాని వంగిగాని యుండును.

ఎముక విరిగినట్లు కనిపెట్టుట

ఎముక విరిగినభాగము బాధ, పోటుకలిగి వాచును. ఇంతియేగాక హానిపొందిన అవయవములు వంకరగ నుండును.

దెబ్బతగిలిన భాగమును నుపయోగించుటకు శక్తిలేక యుండును, ఒకప్పుడు వాచియుండును.

విరిగినభాగమును కదల్చుటకుగాని, ఏపనికైన ఉపయోగించుటకుగాని స్వేచ్ఛగా వదలివేయుటకుగాని వీలుండదు.

పలచనిపెరు పాతర్లు నిండును.

ఎముకవిరిగిన భాగమునకున్న, దేహము ఆవలివైపుననుండు ఆదే విధమైన భాగమునకున్న ఆకారమందు వ్యత్యాసముండును.

ఏఅవయవము విరుగునో దానిఆకారము కోమలత్వము, ఆందము మొదలగునవి చెడిపోయి వికృతరూపము కలుగును. ఆది కుడిభాగమైన యెడల ఎడమభాగముతోను, ఎడమభాగమైనయెడల కుడిభాగముతోను సరిపోల్చిచూచి పొట్టి, పొడుగు, లావు, సన్నము మొదలగు భేదములు కనిపెట్ట వచ్చును.

సామాన్యముగా చేతితోతిట్టి ఎముకలు కనిపెట్టవచ్చును. అప్పుడు పశువు చాల బాధపడుచు ముట్టుకొనసీయదు.

విరిగిన యెముకయొక్క గరుకైన మొనలురెండు ఒకటితో నొకటి రాచుకొనుట చేత కరకరమను శబ్దము కలుగును. ఆయితే ప్రథమచికిత్సచేయువారు ఇట్టిశబ్ద మున్నదో లేదో తెలిసికొనుటకై ఎముకలు రాపిడికలిగింప ఎన్నడును ప్రయత్నించరాదు.

ఎముక విరిగినది లేనిది వాస్తవముగా తెలిసికొనవలసి యుండునెడల, విరిగిన యెముకయొక్క వాడిమొనలు వాటిచుట్టునుండు కండరములందును, చర్మమందును గ్రుచ్చుకొనకుండునట్లు మిగుల జాగ్రత్తతోను, మెలకువతోను పరీక్షించవలెను. అట్లు గ్రుచ్చుకొనినయెడల ఎముకవిరిగియుండుటతో గూడ ప్రత్యేకగాయములు లేచా దేహమందలి కొన్ని అవయవములపై హానికలుగును.

విరిగిన ఎముకల గాయములకు చికిత్స

విరిగినయెముక ఏ ప్రకారము అతుకుపడినదో దానిని ఆరంభములో తెలిసికొనవలెను. విరిగిన కొనలయందు ఎముకతో సంబంధించిన ఒకక్రొత్తపదార్థము ఏర్పడి అవికొనలు ఒకటితో నొకటి అతుకుపడునును. ఈ క్రొత్త పదార్థము మొదట మృదువుగానుండి ఒకవేళ లేక రెండునెలలలోపుగా క్రమక్రమముగా గట్టిపడి ఎముకగా మారిపోవును. ఈ కాలమందు విరిగిన యెముకయొక్క మొనలను ఆవియుండ వలసిన చోట ఉంచి ఏ మాత్రము కదలకుండ కట్టుకట్టినయెడల ఎముక అతుకుకొని పోవును. కాబట్టి ఎముక విరిగిన గాయములపై చికిత్స చేయునపుడు గాయము తగిలిన భాగమునకు కొంచెము లాగి విరిగిన కొనలను ఆవియుండవలసిన విధమున ఒకటిగా జేర్చి అవి అతుకుకొనువరకు, ఆవియేమాత్రము విడిపోకుండ చూడవలయును. ఆవయవములు విరిగిన పశువులను మంచములలో వేసి కట్టి వ్రేలాడదీయరాదు.

వుట్టెఎముక విరుగుట (Special Fracture)

తల వుట్టెఎముకలు విరిగినపుడు ఒకచోట విరిగినది, ఎక్కువచోట్ల విరిగినది, ఎముకమాత్రమే విరిగినది, లేక రక్తనాళములపై భంగము కలిగినది మొదలగు సంగతు

పచ్చడము వేడల్పున పదిగ్రాములుండినా పైరు చెరచవద్దు.

లను, చేతితో తాకి కనుగొనవచ్చును. ఈ యెముక విరిగిన పశువులో పనిచేయించ రాదు. మీ తాలూకా వెటరినరీ డాక్టరుగారిని పిలిపించి తగిన చికిత్స చేయువలెను. డాక్టరుగారు వచ్చులోపల గాయమునుండివచ్చు రక్తమును ఆపుచేయుటకు ప్రయత్నించ వలయును. చల్లనినీటిని గాయముమీద పోయువలెను.

క్రిందిదౌడ విరుగుట (Fractured Lower Jaw)

క్రిందిదౌడ విరిగినప్పుడు పశువు నోరు తెరువలేదు. ఆరవలేదు. రక్తము గాని, చొంగగాని రెండును కలిసిగాని నోటినుండి బయలువెడలుదుండును. పశువు చాల బాధపడును. దీనముగా మనుష్యులవంక చూచుచుండును. పై పళ్ళు ఎముక విరిగిన మాదిరిగనే దీనికికూడా చికిత్స చేయవచ్చును. వెటరినరీ డాక్టరుగారిని రప్పించి దౌడను యథాస్థానమునకు తెచ్చుటకు ప్రయత్నించవలెను. ఆటుతరువాత కట్టుకట్టి మూడివేయ వలెను. పశువు గడ్డముయొక్క ఆడుగునుండి కొమ్ములపైగా ముడివేయవలెను. కట్టు గుడ్డ పొడవుగానున్నయెడల రుమాల తలపు కట్టి మూడివేయువలెను.

ప్రక్క ఎముకలు విరుగుట (Broken ribs)

పశువు కొమ్మునకును వెన్నెముకకును మధ్యను సాధారణముగా ప్రక్క-ఎముకలు విరుగును. పశువులను ఈ ఎముకలమీద దెబ్బలు కొట్టెదరు. అందుచే నివి ఎక్కువగా విరుగుచుండును. ఆట్టివేళలయందు పశువు ఊపిరిని వీల్చునపుడు హృదయభాగము బాధగా నుండును. ఆట్టిసమయమున బాధగా నున్నచో తగు చికిత్స చేయువలెను. ఇంకను ఈ ఎముకలు విరుగుటవలన కార్జమునకు పూపీరితిత్తులకు బాధ కలుగును.

ఎముకలను స్వస్థానములోనికి చేర్చి కట్టవలెను. ఇక్కడ కట్టుఆగుట చాలా కష్టము. కనుక పశువు ఎముకలచుట్టును కట్టవలెను.

కాలు విరుగుట (Broken leg)

పశువు మోకాలు క్రిందిభాగములో నేదైన విరిగినయెడల మొదట వాపు తొం దును. ఎక్కువగా విరిగినయెడల ఎముకలు చర్మమును చీల్చుకొని వెలుపలికి వచ్చును. ఇటువంటి సమయములో ఎముకలను స్వస్థానమునకు చేర్చి కట్టు కట్టవలెను. పశువులు తొడయెముకలు విరిగినయెడల కట్టుకట్టుట చాల కష్టము. అచ్చట కట్టు నిలువదు గాన యిదివరకు చెప్పిన బద్దలు వేసి కట్టుకట్టవలెను. ఈ ప్రక్కపటములో చూపిన కాళ్ళలోని ఎముకలు చూడుడు.



ఆయుర్వేద చికిత్సలు (Native)

పశువు శరీరములో ఏ భాగము విరిగినను యీ పెరువ చికిత్సలు చేయవచ్చును. విరిగిన వెంటనే చింతగింజల బెరడు రుబ్బి బురుసు వచ్చునట్లు వుడకబెట్టి ఒక మూరక గుడ్డను పట్టీగా చింపి బిగురు బాగుగా రాచి ముందు విరిగిన భాగమును స్వస్థానములో

మొదలు మోచుగిబెట్టి లోనసరిపడి పూదునా?

చేర్చి పైన ఆ పట్టీగుడ్డను వేసి, దానిమీద మరియొక పాడిగుడ్డనువేసి నున్నగా చిక్కగ బద్దలనుగాని యిదివరకు చెప్పిన ఆట్టముక్కలనుగాని పైనవేసి కట్టినచో త్వరగా ఎముకలు కట్టుకొనును. బాధ వాపు తగ్గును. కట్టు కట్టినప్పుడు బాధనొందు భాగము నకు ఆధారముగను దానిని కదలకుండునట్లు చేయుటకును, ఈకట్టు లుపయోగపడును. ఈ కట్టు 15-25 దినములవరకు నుంచవలయును. తరువాత కట్టుపైనున్న బద్దలు తీసి వేసినయెడల నొప్పి క్రమముగా తగ్గును.

విరిగినయెముకలను స్వస్థానమునచేర్చి నాలుగైదంగుళముల వెడల్పుగల ముతక గుడ్డపై మన్నరివట్టిని పూసి విరిగినంత భాగము చుట్టవలయును. కట్టు 30 దినములవరకు గాని, ఆంతకుపైగాగాని, ఈ విధమునసే యుంచవలయును. పశువునకు మేత ఎక్కువగా మేపరాదు. మట్టి యాడలకొనలు పిడికెడునూరి ఆర్ధసేరు ఆవుపాలతో కలిపి దినమునకు రెండు సారలవంతున వారము దినములు త్రాగించవలయును. ఇట్లు చేసిన చో ఎముకలు త్వరగా కట్టుకొనును.

కొందరు వైద్యులు మేక, నెల్లపూస గుడ్డమరాచి కట్టుకట్టెదరు. కాని దీనివలన నెంతమాత్రము ప్రయోజనములేదు. ఉత్తరేణి ఆకునూరి కట్టుకట్టి పక్షము దినము లుంచవలెను.

విరిగిన ఎముక భాగములకు సాధారణచికిత్సలు

ఎముకలు విరిగినప్పుడు గాయమునుండి రక్తము కారుచున్నది లేనిది పరీక్షించవలయును. ఆగాయము శుభ్రముగా నున్నది, మురికిగానున్నది పరీక్షించవలెను. రక్తము కారుచుండినయెడల గాయములో వాయువున గుంపు సూక్ష్మజీవులు ప్రవేశింపకుండుటకు గాయములను దూదితోగాని లింటుతోగాని, పీతతోగాని, కట్టుకట్టవలెను. రక్తమునాపుటకవుసరమైన యెడల కట్టుకు బిగింపుటకు టూర్ని క్వే నుపయోగించవలెను. టూర్నిక్వే అనగా జానెడుపొడవుగల చేతికిష్టమునక్కలు ఒకదానిని దెచ్చి కట్టునపను చర్మమునపను మధ్య దానికొనలలో నొకదానిని మార్చి గింగిర మెలికలు త్రిప్పవలెను. అట్లు త్రిప్పినందువలన కట్టుబిగిసి ధమనులకు తగిలిన గాయములనుండి పారుచున్న రక్తము ఆగిపోవును. ఎముకలు చర్మముక్రింద నుండి కనబడకపడవు. అవి విరిగినట్లు కంటితో చూడలేము కాని కొన్ని గుర్తులవలన ఎముకలు విరిగినట్లు తెలిసికొనవచ్చును. గాయము మటికిగా నున్నయెడల పొటాషియం పర్మాంగనేట్ లోషన్‌తోగాని, కార్బాలిక్ లోషన్‌తోగాని కడిగి శుభ్రముచేయుట మంచిది. ఇట్లు చేయుటచే సూక్ష్మజీవులు చేరజాలవు. తొడ, మోకాలు, జబ్బభాగములందు విరిగిన ఎముకలు కట్టుకొనుట చాలా కష్టముగాన చివరకు రాక్షస వైద్యముచేసినను తగ్గును.

కట్టుబద్దలు (Splints)

కట్టుకట్టుచపుడు బాధనొందిన భాగమునకు ఆధారము కలిగించుటకును, దానిని కదలకుండునట్లు చేయుటకును కట్టుబద్దలు ఉపయోగించుదురున్నవి. కట్టుబద్దలు లేక సన్నని వెదురుదువ్వలు మొదలగువానిని కట్టుబద్దలందురు. ఒకప్పుడివి దొరుకనిచో కొంగితపు ఆట్టలు వెదురుబద్దలు తడిసేర చెట్లయొక్క బద్దలు ఉపయోగించవచ్చును. వీటిని కట్టులో చేర్చినపుడు ఒత్తుడు విస్తారముగా నుండరాదు. ఆపాయము కలిగిన భాగముయొక్క కీలు దాటియుండునట్లు వీటిని చేర్చి కట్టుకట్టవలెను. లేనియెడల జాయింటుకీలు తప్పి గాయమునకు కదలికలు గలిగించి బాధను కలుగజేయును.

పశువును కదలకుకుండా, ఆట్లు కదలుటవలన ఎముకలు కదలి ప్రమాదము సంభవించును. కట్టుబద్దలు రెండంగుళముల వెడల్పుగల ముక్కలుగాజేసి జంతువు ఆవయవమునకు తగినవిగా నుండవలెను. ఎముక పగిలినచోట ఆరంగుళములనుంచి ఆరంగుళము క్రిందికి వచ్చునట్టి పొడుగుగల బద్దలు నుదుపుగాచెక్కి చీల్చవలయును. బద్దలువేసి కట్టుటకు పూర్వము విరిగినభాగమునకు గుడ్డలుచుట్టవలెను. లేనిచో చర్మమునకు చెరుపు గలుగును. లేదా బద్దలు చర్మమును చీల్చును ఒకసారి బద్దలువేసికట్టితరువాత ఆయిదు ఆరువారములకు కట్టువిప్పరాదు. ఎముక విరిగి పొడుచుకొని వచ్చినపుడు కట్టును ప్రతి వారమును తీసి మరల క్రొత్తకట్టు కట్టుచుండవలెను. లేనిచో ఆచ్చట క్రళ్ళి పశువుకు అపాయము సంభవించును. విరిగిన ఎముకలు కలిసికొనిన తరువాత ఆచ్చట చీముపట్టియుండ కత్తితో చీల్చి యెముకముక్కలను చీమును తీసివేసి దానిని గాయముగానెచ్చి అందుమీ తగిన చికిత్స చేయవలెను. పెద్దజంతువుకొమ్ము విరిగినచో చికిత్సవలన నెంతమాత్రము ప్రయోజనముండదు.

వైరూప్య (Allopathic) వైద్యము

ప్యారిస్ ప్లాస్టర్ అను తెల్లపొడిని నీటితోకలిపి గుడ్డపుగాని, దూదికిగాని పట్టించి కట్టుకట్టవలెను. ముందు గాయమెంతవరకున్నదో, విరిగిన ఎముకలను పాటునకు త్రోవీకట్టుకట్టవలెను.

ఎముకలు తొలగుట (Dislocations)

దీనినే యిండితొలగుట యందురు. కీలువద్ద ఎముకలు అమర్చబడియుండి గూటినుండి ఆది బయట త్రోయబడుటయే ఎముక తొలగుట యగును. ఎముక తొలగి పోయిన భాగము వాచి నొప్పికలుగచేయును. తొలగిపోయినభాగము అంద వికారముగ నుండును. కీలువద్ద యెముక తొలగిపోవునేగాని రెండు కీళ్ళందునుండు ఎముక తొలగి పోయినచో పశువు నడవజాలక డొక్కుచుపడే నేలమీద జారలాగుచు తిరుగుచుండును. ఎముక విరుగుటయు, విరిగిన యెనలు గరుకుగానుండి ఒరసికొనుటయు నుండదు. కరకర

మను శబ్దముండదు. కీళ్ళయందుతప్ప తదితరచోటుల చలనముండదు. ఎముకతొలగి పోయిన కీలుకదలక స్థిరముగా నుండును.

చికిత్స

స్థాన భ్రంశమొందిన యెముకను స్వస్థానమునకు త్రోయవలెను. తరువాత దానిపైన మంటమందు వేసి పశువును ఒకచోట కదలనీయక యుంచవలయును. తొలగిన ఎముకను లాగి పడగట్టిన పెరుగుమద్ద, సున్నపుసున్ని, ఆముదపుపప్పు, సుంటకారము సమ భాగములుగా కలిపి తొలగిన భాగమునకు పూయవలెను. పశువును ఆంతగా మేపరాదు. ఎక్కువగా మేపినచో పశువు జీర్ణకోశములు చెడిపోవును. ఇట్టి పశువు వెలనుంచి మూడుమాసములవరకు బాధపడును. కొన్ని పశువులు చచ్చును.

అవసరమున్నపుడు రక్షకూడ వేయవలెను. నొప్పికల్గుటవలన తంటెపాము నూరి కట్ట వలెను.

ఎముకలు గూళ్లనుండి జారుట

ఎముకలు గూళ్లనుండి తొలగిన భాగము గూళ్లయందు బాధయుండి వాపుగని పించును. ఆభాగము కదల్చుటకు వీలుండదు. ఆభాగము మీద బరువు ఆనుటకు వీలుండదు. ఆ భాగముతో నేవిధమైన పనులను చేయుటకు వీలుండదు. ఆట్టి భాగమును మనము చేతితో నెంత మెల్లగా తాకినను నొప్పికలుగును. ఆభాగముయొక్క ఆకారము చెడి యుండును. అనగా వంకరతిరుగుటయో, పొడుచుకొనుటయో తటస్థించును. ఒకప్పుడు కీళ్లుబిట్టిబిగిసి కదలుటకు వీలుండదు. ఎముకలు గూళ్లనుండి తొలగునని గ్రహించవలెను. సాధారణముగా పశువులమోకాలు చీలమండతోడ ఎముకలుగు జబ్బమొదలగు భాగ ములయందలి ఎముకలు గూటినుండి తొలగుచుండును. వీటిలో భుజాస్థియొక్క తల పెద్దదిగాను ఆదిప్రదేశించు గూడు చిన్నదిగా నుండుటనుబట్టి తరచుగా గూటినుండి తొలగుచుండును. ఇట్టిబాధలు పైవాటికి సాధారణ కలుగుచుండును. ఎముకలు గూటి నుండి తొలగినవో లేక అసలే విరిగినవో తెలిసికొనుట కష్టము. కాబట్టి మీరాలూకా వెటరినరీడాక్టరుగారికిగాని మిక్కిలి అనుభవముగల మీ గ్రామ పశువైద్యునకుగాని చూపించవలయును.

జెబ్బ కుదుళ్ళ జారుట

పల్లెలయందుండు పశువుల కీ ప్రమాదము సామాన్యముగా తటస్థించును. ఎత్తు స్థలమునుండి పల్లమునకు దూకుట వలనగాని తప్పటడుగు వేయుటవలనగాని కాలు జారుటవలనగాని యివి తటస్థించును. మడకలూరిన కొలుపైన భారమేమియు మోప జాలదు; కనుక మూడుకాళ్లతో నడచును. జారినట్టి కీలును పట్టిచూచినచోట ఎముక

పండేపంట పయిరుపాటనే తెలుసును.

యొక్క చివరభాగము మామూలు స్థలము నుంచి వెలుపలికివచ్చి చేతికి గట్టిగాతగులును. ఈసితి వెంటనే తెలుసుకొని కీలు సరిచేసినచో నష్టితావయవము భాగుపడుట కెక్కువ యవకాశము కలదు. దగ్గర లాతైన చెరువుగాని కాలువగాని యున్నయెడల దానిలో జంతువును ఈత కొట్టించవలెను. అందువలన కీలు నద్దుకోవచ్చును. లేనియెడల మంచి ప్రక్కను పడద్రోసి జబ్బుకాలునపు చినముంబుపునపు మీదుగా త్రాడుగట్టి యొకరు దానిని ముందుకు నెమ్మదిగా బలముతోను భాగుచుండగా పైకిపచ్చిన యొయ్యక కొనను సాధకుడు తన యరచేతితో మామూలుస్థలములోనికి త్రోయుటపు ప్రయత్నించవలెను. ఇట్లు త్రోసిన టక్కుమని యొయ్యక లోనికి పోవును. పిమ్మట పుంటుచిమ్ములు పోయేవరకు జంతువును నెమ్మదిగ నుంచవలెను. ఈ మాదిరిగా నే పశువుల కాలు విరిగినప్పుడుకూడ స్వస్థానమునపు చేర్చి కట్టుకట్టవచ్చును. జెబ్బఎయ్యక జాగనపుకు 24 గంటలలో త్రోసి కట్టుచో గర్తము గడ్డకట్టి కాలురాగు.

కాలు రెల్లపోవుట (Sprain)

స్వభావము (Causes)

బండి యెడులను సవారి బండ్లనుకట్టి వివాహములకు తిరిగి గ్రామాంతరములకు వెళ్లునప్పుడు స్వారి చేయుచునప్పుకును రాతిగోడ్లనిగాని ఎక్కువగా స్వారి చేయించునప్పుడును, కాలిగుతి మెలక పడి నప్పుడును ఈ ప్రమాదము సంభవించును. పశువు పరుగెత్తునప్పుడు వాలుగు పాదములను ఒకేసారి భూమిని విడుచును. ప్రతి అడుగునందును, కాలుడెక్కలు మాత్రమే భూమిని తాకియున్నవి. మరియు ప్రతి అడుగునపు పిమ్మట మోకాళ్లు తిన్నగా నుండవు. పరుగెత్తుటలో వెనుకపాదములు భూమిని విడుచునప్పుడు ఆకస్మాత్తుగా మోకాళ్లు తిన్ననగుచున్నవి. చిలమండలు కీలు సాగి బలముతో కాలి డెక్కలగుడా త్రోవుచుచ్చి దేహమును పైకి ముందుకు త్రోయుచున్నది. పాదముల యొక్క గిట్టలు భూమిమీద పడును. అట్లు పడకుండే తిన్నగానున్న యా వెనుకటి మోకాళ్లు బాగుగావంగి దాని పాదములు భూమిని విడచి కొంత దూరమువచ్చును. పైకెత్తబడిన వెనుకకాళ్లు నడకలో నున్నట్లు దానంతటదియె యీగతి అందలి కండర ములచేత బలముతో ముందునకు లాగి బడుచున్నది. ఆదుగుల త్వరితమును బట్టి యీ చలనము జరుగుచున్నది. భూమిని విడువబోవుప్పుడు వెనుకటి మోకాలు తిన్నపై అతి తొందరగా లాగుకొనుటవలన ఒకవిధమైన జంట కాళ్లతో దుముకుటయే జరుగుచున్నది. దీనికే పరుగెత్తుట యందురు. ఇటువంటి సమయములలో పశువుకాళ్లు రెల్లపోవును. యనగా పశువుడెక్కనుండి జబ్బపు పోవు నరము చెడును. పశువు రెల్లపోయిన కాలును భూమిమీద ఆనించలేదు. చాల బాధపడును. పశువు మిగుల దీనముగా నుండును. రెల్లపోయిన భాగమందు వాచి వేడిగా నుండును. మనము చేతితో తాకినయెడల గిలగిల తన్ను కొనును. బాధచే పండ్లుకొరుకును. పశువునకు జ్వరము కూడా నుండును.

పూచిన పూలెల్లా కాయలైతే భూమిన దానికి సరిపువుడుము.

ఆయుర్వేద (Native) వైద్యము

రెల్లపోయిన భాగమునపు రెండు బిందెల చన్నీళ్లు ధారగా పోయుట మంచిది. రెండు తుండవెంపలు తీసికొని పశువు డొక్కి-మునొక్కి నొప్పిగల భాగమందు వెంపలువేసి గుత్తి కిరుప్రక్కల ఒకటొకతో బిగించి ఒకబిందెడు చన్నీళ్లు తీసికొని ధారగా పోయవలెను. ఇట్లు నొప్పి తగ్గువరకు పోయుచుండిన నెమ్మది యగును. రెల్ల పోయిన భాగమునపు తవుడు వేయించి కాపులు వేయుట మంచిది. ఇట్టి పశువులకు 15 నుంచి 60 దినములవరకు చికిత్స చేయవలసియుండును.

లేక వస 1 తు, వాము 2 తు, పసుపు 1 తు, కలిపి నూరి నూనెతో ఉడికించి రెల్లపోయిన భాగమందు మర్దన చేయవలెను.

లేక నువ్వులలో చింతపండు కలిపి పట్టువేయును.

లేక పారాయిలో కోడిగ్రుడ్డు తెల్లసొన కలిపి పట్టువేయవలెను.

లేక మునగాకు 2 గుప్పెళ్ళు, వస 1 తులము, వాము 6 తులములు నూనెలోకలిపి ఉడికించి రెండు కట్లు కట్టవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

కాలు పైకి ఎగలాగిన వెంటనే చన్నీటిలో అమ్మోనియము క్లోరైడ్ కలిపి ధారగా ప్రతిపూట పోయుచుండినచో తగ్గును.

లేక టర్పెంటైన్ ఒకటి లేక రెండు ఔన్సులు ఆ భాగమునపు వేని వేడినీటి కాపులు వేసిన తగ్గును. లేక వైడ్‌లోషను వాడిన తగ్గును.

చెమటగుల్ల (Foul)

స్వభావము (Causes)

పశువులు తిరుగునప్పుడు వాని గొరిజలచుట్టు అప్పుడప్పుడు మన్ను పేరుకొనును. దానిని పరిశుభ్రముగా చేయనియెడల ఆచ్చట వాచి వేడిగా నుండును. తుటభూములందును, రాతినేలలందును, అరణ్యములయందును, బీడుభూములయందును, తిరుగు పశువులకు తరచుగా ఈ గుల్లలు లేవును. ముఖ్యముగా నిని వెనుకకాళ్లపై వచ్చును. కాలు తుంటిన వెంటనే తగు చికిత్స చేయనిచో ఆ భాగము చీముపట్టి బాధపెట్టును. కాలు భూమిమీద ఆనించలేను. మేక నీరు మాని విచారముగా నుండును. ఇంకను ఆర్ద్ధ చేసినయెడల పశువు కృశించి మరణమునపు సిద్ధమగును.

పై పెట్టయిన పయిరున్న పగవాని మోమున్ను చూడరాదు.

ఆయుర్వేద (Native) వైద్యము

గుల్ల పెద్దదిగానుండి మెత్తబడినయెడల శస్త్రముచేసి లోషను నీటితో కడిగి మందులు వాడవలెను. తరువాత ఆ గాయముపైన ఒక దట్టమైన గుడ్డవేసి కెముడు చెక్క, ఆవాలు, వాము సమభాగములుగా చేర్చి నలగద్రొక్కి వెచ్చజేసి కాయవలెను. ఈరీతిగా నాలుగుదినములు చేయుము.

లేక ఆముదపుత్తివేసి పాడిసున్నము ఆది కట్టవలెను.

లేక ముండ్లతోటకూర వెచ్చనిది ఉదయ సాయంకాలములందు కట్టవలెను.

లేక నల్లఉమ్మెత్తాకు పసరు, ఉప్పు మెత్తగా నూరి 3 దినములు కట్టుకట్టవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

శస్త్రము చేసినతరువాత మురికిని బాగుటకు హైడ్రాజారీ పరాక్లోరైడ్‌ను ఉపయోగించవలెను. తదుపరి టించర్ ఆయోడిన్‌గాని, కార్బాలిక్ ఆయిల్‌గాని, క్యాంఫర్ లినిమెంటునుగాని వాడిన బాగుగా పనిచేయును.

బెణుకులు (Sprains)

పశువు కాలియొక్క ప్రతికీలు రెండుగాని, అంతకు పైనగాని యెముకలతో గూడి నారవంటి తాళ్లతో కట్టబడియుండును. ఈ తాళ్లనే బెండెన్సు అందురు. ఈ తాళ్ళు కీళ్ళను తొలగకుండ బంధించి యుండును. పశువు కాలుజారినను, తప్పటడుగులు వేసినను, అధిక వేగముగా పరుగెత్తినను, అధికమైన బరువులు లాగినను ఈ బెండెన్సు [పట్టుదారములు] కొలదిగనో గొప్పగనో విస్తరించి సాగినయెడల బెణుకుట యందురు. బెణికిన కొంచెము సేపటికి ఆ భాగము వాచి నల్లబడును. పై చర్మము పగలనిచో మొదటనే రంగుమారినట్లు కనబడును. రెండుమూడు దినములైనతరువాత చుట్టునుండు చర్మము నలుపుగానైనను, ఎరుపుగానైనను కొంచెము పసుపువర్ణముగానైనను ఉండును. బెణికినచోటునుండు రక్తము ఆటునిటు చెదరుచుండును. గనుక వాచుటయు నల్లబడుటయు తటస్థించును. పశువులకు సామాన్యముగా మణికట్టు, మోకాళ్ళు, జబ్బలు, ఏమనములుగు మొదలగు అవయవములు బెణుకుచుండును. ఒక్కప్పుడు అపాయములు సంభవించిన యెడల ఎముకలు గూటినుండి తొలగక కీళ్లమీద నుండు సంధి బంధములు కండరములు మొదలగునవి మెలికలుతిరిగి నలిగి బాధను కలిగించును. అట్టి బాధలకు బెణుకులని పేరు.

ఆయుర్వేద (Native) వైద్యము

బెణికిన అవయవమును సాధ్యముగా నూచనలయ్యును. కదలనియ్యరాదు. బెణికిన భాగమునకు తడిగుడ్డదుట్టి తడపవలెను. ఇట్లు తడిపినచో ఆ భాగము బిగియును. కొం

పెన్ను మూడెడు దంటు బారెడు.

దరు వేడినీటికాపులు చెణికిన భాగములకు కాపు తీయుచుండను. వేడినీటి కాపులకంటె ఇనుకకాపులు చాల శ్రేష్ఠము. చెణికిన భాగమును చాలాకాలము వాడుకచేయని యెడల ఆ అవయవము లిగిసిపోవును.

ముద్దకర్పూరము 1 తులము, కొబ్బరిపూనె పావుసేరు, కలిపి చెణికినచోట రుద్దవలెను.

లేక హారతికర్పూరము $1\frac{1}{4}$ తులము, కర్పూరతైలము 6 తులములు, సబ్బు 2 తులములు, కలిపి మర్దన చేయవలెను.

లేక పచ్చిజేముడుచెక్కను త్రొక్కి చెణికినచోట కట్టవచ్చును.

లేక రావిచెక్క మెత్తగా నలగద్రొక్కి యెండబెట్టి చూర్ణముచేసి నీటిలో కలిపి బిళ్లచేసి చెణికినచోట కట్టుకట్టి ఆకట్టుపైన చన్నీళ్లు ధారగా పోయవలెను.

లేక కొడిగ్రుడ్డు సొనతో మంచినూనె కలిపి పట్టువేయుము.

లేక మంచిఘాటయిన సారాయి ఆరగా ఆరగా రుద్దుచుండవలెను. చెణికిన అవయవమునకు ఎన్ని చికిత్సలు చేసినను లొంగని యెడల బొత్తులు పెట్టవచ్చును.

వైరూప్య (Allopathic) వైద్యము

ఆంగు ఎంటంపంబ్లం అసిటేట్ నుగాని, ఫ్లు ఆయింటుమెంటుగాని, టర్పెంటైన్ నుగాని, బోరిక్ ఆయింటుమెంటుగాని, జింకుఆక్సైడ్ ఆయింటుమెంటుగాని ఆయా చెణుకులకు మర్దనచేయుచు వేడికాపులు తీయుచుండిన యెడల తగ్గును.

మోర్లుదిగుట

పశువును మితముతిప్పి మేపుటవలనను, చర్మములో నుండు బలహీనతవలనను, దుమ్ము, లేమ వగైరాల కొట్టములో నుండుటవలనను, తిదిరిగి వాతగోముల వలనను ఈ వ్యాధి కలుగుచున్నది. వెనుక మోకాళ్ళుగాని ముందుమోకాళ్ళుగాని వాపుచెందును. ఈవాపును తాకినయెడల గట్టిగ నుండును. మరికొన్నిటికి మెత్తగ నుండును. నడచునపుడు కాళ్ళు వంగనియువు. ఆ వాపులదగ్గర గుగకకుండును. ఆరంభములో పశువు మోకాలి చిప్పలకట్టు గుండ్రని వాపుండును. ఈవాపు వ్యాపించెడి కొలదిది భాగమునకూడ సోకును. ఈవాపులలో ఒక విధమగు జిగురుపదార్థముండును. ఇట్టివి తగ్గుట కష్టము.

ఆయుర్వేద (Native) వైద్యము

జిల్లేడుపుల్ల, ఇప్పపిండి, ఉల్లిపాయలు సమభాగములుగా చేర్చి మెత్తగానూరి బిళ్ళవలెచేసి పశువు మోకాళ్ళ మీద కట్టవలెను.

దూస్తే దోసెము, వూదితే ఊళికి— అన్నట్టు గావుంది ఏ సేద్యం.



సాంప్రదాయముగల ఇంగ్లీషుజాతి గోవులు



శ్రీ శరణు రామమోహనరావుగారి చక్కని ఆవుపెయ్య. కూచిపూడి గుం. జి.



శ్రీ గడ్డిపాటి కోటయ్యగారి అందములోను, బండపట్టులోను పేరొందినవి.
ప్యాపర్రు (తెనాలి తాలూకా)



శ్రీ పోపూరి వీరయ్యచౌదరిగారి ధాలెంజి ఎద్దులు పెద్దవైజు—ఇసుకపట్టు
శిరివూరం (తెనాలి తాలూకా)

ఉప్పు, వెల్లుల్లిపాయలు, పెద్దకిరుము సమభాగములుగా చేర్చి మెత్తగానూరి బిళ్ళచేసి పైమాదిరిగా కట్టవలెను. వాగుచుదినములు ఒకసారి విరేచనమునకు మందీయవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

మొర్లుదిగిన భాగములకు బ్లిస్టర్సు వాడవలెను. లేక లినిమెంట్సునుగాని ఆయంటి మెంట్సునుగాని వాడుచు పచ్చిచతగ్గును.

మలిమిడి (Sprain)

స్వభావము (Causes)

దీనినే గుడ్డమలిమిడి యందురు. ఇది ఒకవిధమైన దెబ్బ. పశువులకు ఆప్యుడప్పుడు వచ్చుచుండును. పశువు మోకాలి నుత్తిలోనున్న నరములు సాగును. మన మచ్చట తాకినయెడల పశువు చాలా బాధపడుచుండును. అక్కడ వాపుగా నుండును. మూడుకొల్లమీదనే నడచును లేకుండగా దెబ్బతినిన కాలు భూమిగాని నిలబెట్టును. ఆ వాపు వేడిగా నుండును. ఈ నొప్పి వాపు లేక సప్తముదినముల వరకుండును. ఇక్కడ చెరుకు క్రిందకారడం గుచ్చుకొనును. క్రమముగా ఆ వాపు పొక్కిపుండుబడి తుంటును. ఇంక వాపుపు పెరపడకుండ తగ్గవచ్చును.

ఆయుర్వేద (Native) వైద్యము

పశువు కాలిగుత్తిలో గుడ్డ కడియముగా నుండుటచేతనే కాబోలు నొప్పివచ్చుచుండి పోయవలెను. ఇట్లు నొప్పులుండినయెడల నొక్కిపట్టి కడియములను తీసివేసి నెమ్మదించును. ఇట్లుచేయక మన రీతులు నానాటిలో కడియములుగా చుట్టుదురు. బెడిసిన సలమును కదలనియ్యరాదు.

ఆముదమునకో చిత్రమూలము నూరి పండి ఆనాప్రులకు రెండుపూట్లు పట్టిన తగ్గును.

లేక చిత్రమూలము, నవ్వా నూరి ఆనాపుపుకు మూడు కట్లు కట్టిన వేటనే తగ్గును. ఇట్లు చేసినయెడల ఆ పి నమ్మకం. తినువాత వెన్నపూస రాసిన తగ్గును.

లేక నల్లవుమ్మెత్తాకు రసము, ఒక్క మెత్తగా నూరి ఆ వాపుపుకు కట్టవలెను.

లేక సాంబ్రాణి 1 తులము, పిప్పళ్ళు 1 తులము, మిరియాలు 1 తులము, చిత్రమూలం 1 తులము నూరి ఆముదములో కలిపి వండి వేడిగా పట్టవలెను.

లేక గొలిమిడాసు నుప్పిసు- మిరియాలు 2 తులములు మెత్తగా నూరి ఆముదముతో కలిపి వండిపెట్టవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

వాపుగల ఆప్పుడప్పుడు టర్పెంటైన్ రుద్దుచుండిన తగ్గును. లేక టింక్చర్ ఆయోడిక్ రెండువేళల రాసిన తగ్గును. లేక టర్పెంటైన్‌లో ముద్దకర్పూరము, సోపు, అమ్మోనియా ఫార్టప్ కలిపి రాసిన తగ్గును.

గిట్టలకు క్రుళ్లుపుట్టుట

పశువునకు కాలిగొట్టుపడుటవలనగాని, తదితర వ్రణములవలనగాని, మోటారు కారు, బండి మొదలగునవి గిట్టల మీదుగా పోవుటవలనగాని, లేపలుపడి గిట్టలు తెగి పోవుటవలనగాని, గాయములకు చేతగాని చికిత్సలు చేయుటవలనగాని, ఈ వ్రుళ్లుదు పుట్టును.

ఆయుర్వేద (Native) వైద్యము

ఈవ్యాధికి చికిత్సచేయుట చాలకష్టము. ప్రతిదినము కట్టుకట్టవలెను. వ్రుళ్లిపుండ నుండు పదార్థములువేసి చికిత్స చేయవలెను.

ముద్దకర్పూరము—2 తు, వస 1 తు, వ్యాసులైను 2 తు, కలిపి అచ్చట రాయవలెను.

లేక బోరిక్ లిక్విడ్ అను తెల్లనిపొడివేసి కట్టుకట్టవలెను.

లేక జీడిత్తులు సేరుతెచ్చి త్రొక్కి చమురు తీయవలెను. తరువాత సేరు గొట్టి క్రొవ్వు, ఆర్ద్రసేరు మైనము, ఆర్ద్రసేరు ఆవునెయ్యి, ఆర్ధసేరు నువ్వులనూనె, ఆర్ద్రసేరు ఆముదము, తినికొని వచ్చి పై చమురు కలిపి కాచవలెను.

తరువాత పశువుగిట్టను రక్తమువచ్చునట్లు క్రిందుత్రీసివేసి దానిపై చుయప్కమును కట్లు కాచిన తైలము పోసువలెను. తరువాత మైనము బిళ్ళగాజేసి దానిపైనవేసి మ్రి యాము వేసికట్టుకట్టవలెను. ఆకట్టు మూడుదినములుంచి నాల్గవనాడు ఇదివరకు చెప్పిన లోషనుతోకడిగి మరల మైనపుబిళ్ళవేసి కట్టుకట్టవలెను. వుండుమానువరకు నిట్లే చేయవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

ఇదివరకుచెప్పిన లోషన్సుతోకడిగి కార్బాలిక్ లినిమెంటుగాని, క్యాంఫర్ లినిమెంటుగాని, ఆయిడోఫారంగాని వాడినెగ్గును.

రొహిడి కొత్తలో పిత్తుటకంటే వోనిలో పిత్తుట మేలు.

కాలిగొట్టు

పశువును నాగలికట్టి దున్నునపుడును జీకగాడు నాగలిమేడిసరిగా పట్టుకొనక పోవుటచేతగాని యేమరుపాటున దున్నుటచేతగాని పశువుల కాలిడెక్కలకు నాగలిగొట్టు గ్రుచ్చుకొనిన యెడల పశువునకు ప్రాణాపాయముకూడ రాగలదు. ఈగాయముచే పశువు చాలవిచారముగా నుండును. తగినచికిత్స చేయనిచో కాలుచెడిపోవును. కాలు పిరుపట్టి వాచును. పోటుండును. పశువు నడువజాలదు. లోతుగాయమునప వెంటనే చికిత్స చేయనిచో ధనుర్వాతముసోకి మరణించును.

వైరూప్య (Allopathic) వైద్యము

ఆ గాయమునకు ఈగలను ముసరనీయరాదు. చాల జాగ్రత్తగా నుండవలెను. గాలి ప్రవేశించకుండ కట్టు కట్టవలెను. గాయమును పొటాసియం పర్మాంగనేట్ లోషనుతో గాని తదితర లోషన్సుతోగాని కడిగి టింక్చర్ ఆయోడిక్ స్వచ్ఛమైనది వేసి దానిపైన బోంక్ ఆసిడ్ ఆను తెల్లని పొడివేసి కట్టుకట్టవలెను. వాపులున్న యెడల వేడికాపులు కాయవలెను.

లేక నల్లజీడిగింజ కొల్చి ఆ భాగమునకు ఆంటించవలెను.

లేక గాయపాపువేసి నాలుగుకట్టులు కట్టవలెను.

పశువు కాలిడెక్కలకు మేపు గ్రుచ్చుకున్నయెడల జాగ్రత్తగా తీసివేసి పిరుపట్ట కుండ చేయవలెను.

కొల్చిన యిటుకరాతినీరు గుడ్డ మడతలుగా పెట్టి దానిపైన చన్నీళ్లు ధారగా పోయుచుండవలెను. ఈప్రకారము మూడు నాలుగుదినములు చేయవలెను.

లేక టింక్చర్ ఆయోడిన్ ఆ వాపుకు రాయుము.

ఇనుకతో వేసికాపులు తీయుట మంచిది. వాము, వెల్లుల్లిపాయలనూరి నాలుగు కట్టులు కట్టుము.

మందగుది (String Halt)

పశువునకు ఈ వ్యాధి వాతమువలన వచ్చును. కొన్ని పశువులు ఈచ్చుచుండును. కొన్ని టికి తేలికగా తనులుటవలన కొద్దిగా పుంటుదుండును. వ్యాధి ముదిరినకొంది కాలు పైకి లాగుకొని నడువలేకపోవును.

ఆయుర్వేద (Native) వైద్యము

వాము 15 తులములు, దిరిసెనచెక్క 15 తులములు, సొంటి 12 తులములు, చేదుపొట్లకాయలు 10 తులములు, పొగబంతిచెక్క 13 తులములు, చేమబీరకాయలు

రోహిణి పత్తెము రోళ్లకైనా పడదు.

12 తులములు, పెన్నేరువేరు 10 తులములు, ఇవన్నియు కలిపి నూరి నిమ్మకాయంత ఉండలు చేసి రెండుపూటల తినిపించవలెను. వ్యాధి ముదిరిన ఈ చికిత్సకూడ లాభములేదు.

వైరూప్య (Allopathic) వైద్యము

కార్బొలైడ్ స్పిరిట్ టింక్చర్ ఆయోడిన్‌ను గర్భనాళములకు ఇంజెక్షన్ యిచ్చిన తగ్గును. ఇంతకంటె మంచివైద్యము లేదు.

గిట్టలపగుళ్లు

పశువులను బండ్లుకట్టి రాతినేలలందు కంకరరోడ్లమీద తోలుటచేతను, దీర్ఘ ప్రయాణములు చేయుటచేతను, సరియుయిన నాళములు డెక్కల ఆడుగు భాగమున కట్టించక పోవుటచేతను, పశువుల గిట్టలు అరిగిపోవుట చేతను ఈ వ్యాధి కలుగుచుండును. ఈవ్యాధి మందరికొళ్ళకును వెనుక కొళ్ళకును అప్పుడప్పుడు వచ్చుచుండును. గోరిజలు పగిలి చీపుపుట్టును. ఆభాధచేత పశువు ఆడుగు పెయజాలదు. అజాగ్రత్తగానున్నచో ఆచీపు పుండుగా మారి గిట్టలూడిపోవును.

ఆయుర్వేద (Native) వైద్యము

(1) వేడినీటిలో ఉప్పుకలిపి డెక్కలమీద పోయుము.

(2) గుగ్గిలము, పైనము, లక్క, సింధూరము ఒక్కొకటి పావుతులము వంతున తెచ్చి మెత్తగానూరి పొడిచేసి నూనెలో కలిసి కాచి డెక్కలలో పోసి దానిపై కాచిన వేడియిటుకరాతి పాదుముతో కాచవలెను.

(3) ముద్ద తోటకూరఆకు తెచ్చి ఉడికించి వెచ్చనిది కట్టవలెను.

(4) కరక్కాయపొడి, గొత్తనున్నము పటికిబెల్లము సమానముగా తెచ్చి మెత్తగానూరి నొప్పిగల గొరిజలకు పట్టించి ఉప్పునీటితో కాచవలెను.

(5) తవుడు నీరు చిక్కగా కలిపి ఉడికించి దినమునకు ఒకసారి కట్టవలెను.

(6) గుగ్గిలము బెల్లము నెయ్యి పైనము కలిపి రాయవలెను.

(7) నిమ్మరసము, సైంధవలవణము, మేకపాలు, జిల్లేడుపాలు, గుగ్గిలము ఆవు వెన్నతో కలిపి రాయవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

బీంటు ఆక్సైడ్ ఆయింటుమెంటుగాని సీసపు ఆయింటుమెంటుగాని బోరిక ఆయింటుమెంటుగాని వాడిన బాగుగా పనిచేయును.

మృగశిరలో వేసిన పైరు మీసములు రాపడమున పుట్టిన తొడుము మేలు చేయును.

గిట్టల సందున దుర్మాంసము పెరుగుట

గిట్టలపై దెబ్బతగిలినపుడు తగుచికిత్స చేయనపుడుగాని కాలిగొట్టుపడి గిట్ట చీలినపుడుగాని, యే దెబ్బయైన తగిలినపుడు శస్త్రముచేసి సరిగా చికిత్స చేయనపుడుగాని, యీ దుర్మాంసము పెరుగుచుండును. పశువు పనిచేసినపుడు గిట్టలసందున నున్న ఈ దుర్మాంసమునపై పుల్లలు, గడ్డలు, గ్రుచ్చుకొని బాధనొందును. దుర్మాంసము పెరిగి బాగుగానుదికిన యెడల శస్త్రము జేయుట చాలకష్టము. కాబట్టి యిటువంటి పశువునకు వెంటనే దుర్మాంసమునపై చికిత్స చేయుట మంచిది.

ఆయుర్వేద (Native) వైద్యము

మీ తాలూకా వెటరినరీ డాక్టరుగారితో శస్త్రము చేయించి తగు చికిత్స చేయించవలెను.

అట్లు వారు దొరకనిచో దుర్మాంసమును పదునైన కత్తితే కోసివేసి దానిపైన ముసాంబ్రము 1 తులము, పటిక 1 తులము, తెచ్చి పొడిచేసి జల్లెడుపాలలో కలిపి నూరి కోసినభాగమందు వేసి కట్టుకట్టవలెను.

లేక హరిదళము 2 తులములు, కరిరి 2 తులములు, కరక్కాయ 2 తులములు, కరిమూపము 4 తులములు, ఉశిరికపప్పు 3 తులములు, ఉత్తరేణిచెక్క 6 తులములు కాల్చి పొడిచేయగా వచ్చినది మూడు తులములు తీసికొని మెత్తగ నూరి ఆముదముతో కలిపి మలాముగా పండి దానిపై వేయవలయును.

పురుగు తొలుచుట

పశువు చర్మమును క్రిందనుండు రక్తమాంసములలో ఈ పురుగులు చేరి చర్మమును తినును. ఈ పురుగులు తొలవగా నేరక్తము కారుచుండును. ఇట్లు శరీరమంతటనుకూడ తొలచుచుండును. ఒక్కొక్కప్పుడు నెత్తురు కారుచుండుట చూచిన చాలా భయంకరముగా నుండును. దీనివలన పశువునకు ప్రమాదములేదు. గాని ఆగాయమునపై ఈగలు వ్రాలినయెడల పుండ్లయందు పురుగులుపడి పశువును బాధించును. కాబట్టి ఆరంభములోనే చికిత్స చేయవలెను.

చికిత్స

మైలుతుత్తపు నీరుగాని, పటికపొడిగాని, అద్దుచుండవలెను. లేక వసపొడి అంటించవలెను. గంగసింధూరము వెన్నయు కలిపి రాయవలెను. మైలుతుత్తము దొండాకు రసము కలిపి రాయవలెను.

యుద్ధునంలో పుట్టిన మొక్క మీసం తిరిగినప్పుడు పుట్టిన కొడుకు పుండవలయును.

లేక పుసగు లొలదుపుము సిప్పుదిగా పట్కారుతో పట్టుకొని లాగవలెను.

పులిపిరికాయలు

పశువు శరీరముమీద ఈ పులిపిరికాయలు వాటంత టవే పుట్టును. కొన్నికాయలు వాటంతటవే వూడిపోవును. వాటిని కోయరాదు. అట్లు కోసిన రక్తము నాపుట చాల కష్టము. ఈ కాయలు రక్తనాళము వాకిలించి యుండును. ఇవి చర్మమున కెత్తుగా నుండినయెడల బలమైన దారముగాని, గుఱ్ఱపువెంట్రుకలుగాని తెచ్చి గట్టిగా దుట్టి జారకుండ ముడివేయవలెను. కొన్నిదినముల కవియే వాటంతటవి యూడిపడును.

మెడనరము పట్టుట

దీనినే మిడియందురు. సాధారణముగా రైతులు ఎద్దులతో పందెములు వేసికొని బండ్లమీద ధాన్యముగాని గడ్డిగాని బరువుగాని వేసి బురదగానుండు కాలువలలో లాగించెదరు. అటువంటి సమయములలో పశువునకు మెడనరము సాగి ఒకవిధమైన నొప్పిని కలిగించును. ఆప్పుడు మెడ నటుఇటు త్రిప్పజాలదు. ఏపని చేయజాలదు. మేతమానును. మందమతిగానుండును. క్రమేణ తెలివి తప్పిపోవును.

చికిత్స

ఆముదముగాని వ్యాసులైనుగాని నొప్పిగల భాగమందు నుంట పుట్టునట్లు తోమి వేడియినుక కాపులుతీసిన తగ్గును. ఈప్రకారము బాధతగ్గువరకు చేయవలెను. ఇది సాప్రత్యక్షానుభవము.

లేక కొమ్ముల సందు మొదలుకొని తోకముడివరకు ఒక దారముచే కొలతతీసి ఆదారమును మడతిపేయవలెను. మడచిన దారమును మరల కొమ్ములసందునుంది వెన్ను మీదికి కొలతవేయగా మొదటికొలతలో సగము అగును. ఆచోటగుర్తుపెట్టి వెన్నుకు అడ్డముగా ఆగుర్తుమీద వాతవేయవలెను.

లేక జిల్లేడువేరుపొడి వేపనూనెలో కలిపి నొప్పిగలచోట మర్దనచేయవలెను.

లేక దెమూడుపాలు ఆముదముకలిపి మర్దన చేయవలెను.

లేక వెన్నలో దుష్టపాపసరు కలిపి రుద్దవలెను.

లేక మెడపు పెద్దదుంగకట్టి చెరువులో యీదించిన తగ్గును.



మాద వగైరా వ్యాధులు

ఇరువది మూడవ భాగము

తోకమాద (Cancerous tail)

దీనినే తోకగురుజు అందురు. పశువుతోకయొక్క తుచ్చుండు స్థానమునందు ఈ వ్యాధి పుట్టును. తుచ్చుపైభాగమంతయు నల్లబడి వెంట్రుక లూడిపోవును. తోక చివరభాగమున ఉంగరములవలె మొలికలు తిరిగి బిరుసుగానుండును. క్రమముగా తోక తుచ్చు వెంట్రుక లూడిపోయి మొండితోకగానుండును. పశువు సరిగా మేతమేయక వెల్తిచూపులు చూచుచు తిరుగుచుండును.

చికిత్స

పశువుతోక చివరభాగము కత్తితో తెగగొట్టి గోరువెచ్చని నీటిలో ముంచవలయును. తరువాత కలబందగుట్టలు, సైంధవలవణము, ఆవాలు, ఆల్లము సమభాగములుగా తెచ్చి నూరి పులికలిలో మూడుదినములు నానవేసి పూటకు గొట్టము త్రాగించవలెను. వెండ్రుకలు మొలచుటకు ఉమ్మితో నీలిమందును నూరి 4, 5 దినములు రెండు పూటలు పట్టించుచుండవలెను.

లేక తోక తెగగొట్టినప్పటికి కూడ మగల తోక చెడిపోవుచుండును. కాన ఎక్కడకు తోక కుళ్ళి ఎండిపోవునో అంతవరకు అనుమానములేకుండ తెగగొట్టి మూనెలో ముంచవలెను. తరువాత టింక్చర్ ఆయోడిన్ ఆపుండుకు రాయవలెను. ఈగలు ముసరనీయరాదు. తోకయొక్క ఉంగరములమాదిరిగా ఊడినపుడు తోకమాదయని గ్రహించి అనుమానములేకుండ నరకవలయును.

నైరూప్య (Allopathic) వైద్యము

ప్రతిదినము లోషనునీటితో కడుగుచు టింక్చర్ ఆయోడిన్ ఘాటయిన కార్బాలిక్ ఆయిల్‌గాని రాయుచుండిన తిగ్గును. లేక ఫార్మలిన్ ఆయంటుమెంటునుగాని ఫినైల్ ఆయంటుమెంటులో కొద్దిపుక్కలు కార్బాలిక్ ఆసిడ్ కలిపిగాని రాసిన తగ్గును.

కొమ్ముమాద (Cancerous horn)

పశువుయొక్క కొమ్ములు మనచేతిగోళ్ళకును, కాలిగ్రోళ్లమునందు గోళ్ళలోని పదార్థముతో నిర్మింపబడినవిగా నున్నవి. ఇట్టికొమ్ములు జంతువులయొక్క యావజ్జీవమునకు

ఆర్ద్ర ప్రథమ వాదమున విత్తనము వేస్తే అరంభములు చెడును.

పెరుగుతుండును. అక్కస్మికముగా నూడవలయునేగాని తమంతటవి ఊడవు. ఒకొనొకప్పు డేదైన దెబ్బతగిలినపుడు ఇట్టికొమ్ము లూడిపోవును. కొమ్ము తిరిగి క్రిందపడినపుడు నిజమైన కొమ్ముఆమర్చబడియుండును. ఆకొయచట్టును స్పర్శగ్రహణ శక్తిగల చర్మ తుతుర్పుబడి యుండును. దానియం దనఖ్యాకములగు నాడులును, రక్తవాహికలును



గలవు. నిజమైనకొమ్మును నటికిశను బాధకలుగనేరదుగాని, ఈకొయభాగము సెంత స్వల్పముగ గ్రుచ్చినను ఎక్కువబాధ కలుగును. కొయచట్టునుండు చర్మములో నాడు లును, రక్తవాహికలు నుండుటచేతనే ఈబాధకలుగుచున్నది. ఈ కొయ ఆడుగు భాగ మున మెదడను పదార్థముండును. పై పటమును చూచిన మీకే అర్థమగును.

ఈ మెదడుభాగమునకు చీము సంబంధమైన సూక్ష్మజీవులు ప్రవేశించి కొమ్ము మూలమున వ్యాధిని కలిగించును. ఈ మూల ఒక కొమ్ముకుమాత్రమే, రెంటికిగాని రావచ్చును. తలకు కొంచెము గురుదు ప్రారంభమయి, యెఱ్ఱని వర్ణముగల బొబ్బలు కనపడును. ఇవి క్రమముగా పసుపువర్ణముగా మారును. ఇవి చితికి తేనెతుట్టె ఆకారమువహించి పొక్కులగట్టును. ఈపొక్కుల యడుగున పుండ్లుయేర్పడును. ఈవ్యాధిని ఆశ్రద్ధ చేసిన యెడల పశువున కపాయము కలుగును. ఇది బహుమొండివ్యాధి. పశువు తలలోనున్న మెదడుకు ప్రవేశించి క్రమముగా కొమ్ములోపలి భాగముకూడ తినుచుండును. ముక్కులనుండి చీముగాని, చీమునెత్తురగుగాని, పడుచుండగట్టన పశువు కొమ్ము వాలిపోవును.

విరిగిన కొమ్ము మానదగిన పశువు చాల తుప్పుంచి పోవుదుండును.ప్రత్యేకముగా ఈవ్యాధికలిగిన పశువు ఎక్కువగా బలియుదుండును. పశువునకు కొంతిగలుగును. ఈస్థితిలో పశువు చనిపోవును. నెత్తుచిగుర్చుచూచి నెమ్మదికొను.

హెచ్చరిక

ఈ వ్యాధి సామాన్యముగా చికిత్సపులొంగదు. కాబట్టి ఆరంభములోనే తగు చికిత్స చేయవలయునుగాని కొమ్ములువాలిన తరువాత నేమియు లాభములేదు.

అనేకమంది పశువైద్యులు మేము నెమ్మదిచేసెదమని కొంతడబ్బు ముందుఖర్చుచేయించి తీసికొని తరువాత మావల్ల కాదందురు. ఇది నా స్వానుభవము.

మన రైతులలో చాలమంది నెమ్మది యగునేమోయని ఆతురతతో అనేక చికిత్సలు చేయించెదరు. కొన్ని మంచి బండిగిత్తలకు వచ్చినపుడు రైతు విచారము, ఆతురత చెప్పనలవికాదు. మా పశు చికిత్సాలయము దగ్గరపడుడు ఆపుడపుడు చక్కని గిత్తలు వచ్చును. వాటిని చూచిన వాకే చాల విచారముగ నుండును.

చికిత్స

కాని ఇటువంటి వ్యాధిగల పశువు కొమ్ములోసి ఈ దిగువ చికిత్సలు చేయవలెను.

కొమ్ములోసి వెంటనే కల్లుబెల్లము వెండుకలు తెచ్చి పైనశేసి యినుపకడ్డితో కాల్చవలయును. ఇట్లు కాల్చినచో కొమ్ములోపలనుండు పురుగులపు వేడితగిలి చని పోవును. తరువాత కాల్చిన భాగములో మానువరకు మర్రిపాలు పోయవలెను. లేక ఇంగిలీకము, ఇటుకరాతిపాషాణము, దంతిచెక్క చూర్ణము కలిపి కొమ్ముగాయములో పోసి కట్టుకట్టవలెను. తరువాత సారాయి చటాపు, కొజఆవరసము చటాపు కొమ్ములోసిన వైపు చెవిలో పోసి కట్టుకట్టవలెను.

అప్పుడప్పుడు ఫినైల్ద్రావకముతో కడుగుదుండవలెను.

లేక వామింటాపు మూడుగు ప్పెర్లు, పిరుల్లిపాయలు 2 తులములు, వస 1 తులము తీసికొనివచ్చి నూరి రసముతీసి ఎప్రక్క కొమ్ములొచ్చినవో ఆప్రక్క ముక్కురంధ్రము లలో పోయవలెను.

వల్లజేడిగింజలు నువ్వులుకలిసి పండు జిల్లేడాపరసమునను నూరి కొమ్ములచుట్టు పట్టించుము.

ఆంగ్లేయ (Allopathic) వైద్యము

కొమ్మును కోసివేసి లోషన్సుతోకడిగి ఘాటుగల మందులను వాడవలెను. కట్టి పడుటకు అప్పుడప్పుడు ఫార్మలిక్ లోషనును వాడుట మంచిది.

పార్శ్వపుమాద

పశువు మెదడులో ఒకవిధమైన సూక్ష్మజీవులు పుట్టిన ఈరోగము కలుగును. దీనినే ఆర్థాంగవాతమనియు, పార్శ్వపు వాతమనియు చెప్పవచ్చును. ఈ రోగము

ఆంధ్రలో ఆడ్డెము చల్లితే పుట్టెడు పండును.

శీతలప్రదేశములో ఉన్న పశువులకు కలుగుచుండును. పశువు మొదడు సగభాగమునకే సోకును. క్రింది పటమును చూచిన విశదముగా తెలియును.



పశువు తలతలను ఆరంభములో అటునిటు ఆడించుచుండును. ఒకముక్కునుండి మూత్రమే చీమిడివంటి పదార్థముకారుచుండును. చెవిలోనుండి కూడ ఒకవిధమగు ద్రవము స్రవించుచుండును. ఒక కొమ్ముభాగముసకు, కొమ్మువైపు నున్న చెవికి ముక్కురంధ్రములకు ఈ వ్యాధిసోకును. ఒకకన్ను లోపలికిపోవును. నోటినుండి చొంగ పడుచుండును. ఈ వ్యాధిని ఆరంభములో గుర్తించలేక కొమ్ముడొల్లలందురు. కాబట్టి జాగ్రత్తగ పరీక్షించవలెను. పసుపు పచ్చని, చిక్కని చీమిడి చెవులనుంచి ముక్కులనుంచి పడుచుండును. చాల గుర్వాసనవేయును. వ్యాధి ముదిరినకొలది తుప్పెతుప్పెలుగ చీమిడి పడుచుండును. ఈ చీమిడి కొడిగుడ్డులోనుండు పచ్చని ఆకారమునగనుండును. పశువు తుష్కించిపోవును. చెవిలోపురుగులు పడును. పశువు చూరుటకు చాల అసహ్యముగా నుండును.

చికిత్స

ఈ వ్యాధికికూడ తగిన చికిత్స లేదు. ఇదియును మొండివ్యాధియై యున్నది. ఈ వ్యాధి తగిలిన పశువు 5, 6 మాసములవరకు జీవించును. తరువాత చనిపోవును. కాబట్టి ఈ వ్యాధిగల పశువును ప్రత్యేకస్థలమం దుంచవలెను. ఇది అంటువ్యాధియై యున్నది. పశువుముక్కులను, చెవులను, లోషనుటితో కడిగి టింక్చర్ అయోడిన్ చెవిలో వేయు వలెను.

పశువుకొమ్ములనుండిమూతివరకు దుక్కలు పెట్టవలెను. చెవిరుట్టు మూడు చుక్కలు పెట్టవలెను. ముచ్చిలిశుంటయొద్ద ఒకచుక్క పెట్టవలెను. ఈవ్యాధి నెల రెండు నెలలవరకు యుండునుగాని త్వరగా తిగ్గదు.

చిన్న పుళ్ళాల కొత్తెలో చిట్టెడు పప్పు చల్లితే పుట్టెడు పప్పు పండును.

చెవిమాడ (Cancerous ear)

స్వభావము (Causes)



చెవిగూబలో వాతసంబంధమైన పుళుగులుపట్టి పురుపులు లేకుటగాని, పర సంబంధముగు అస్వస్థతవలనగాని, ఈ వ్యాధి కలుగును. ఇది లేకుటచే చెవిమధ్యభాగము, లోపలి భాగము, వెలుపలిభాగముకూడ వాపుపుట్టును. ఆ వాపువలన పోటు అధికమై బాధ కలుగును. పశువునకు చలిగాలి తగిలింపకుండును, ఆటునిటు తిరుగునపుడును, మేత తినునపుడును నొప్పిగలుగును. ఈవ్యాధికితగిన చికిత్సచేయనిచో పురుపులు పెద్దవై చెవిని వ్రేలాడవేయును. చెవిమొదట చాల వాపువలనొంది యుండును. చెవిబయిట భాగము నండుకూడ పురుపు లుండును. ఈ పురుపులు ఎట్టిగానుండును. పురుపులు చితికి దుర్వాసనవేయును. ఈగలు ఆ రసిపైనవ్రాలి పుళుగులుపట్టును. క్రమముగా చెవిభాగమునంతను పుళుగుచు తినును. పశువు క్షీణించును చాల విచారముగా నుండును. ఈ దుర్వాసనను తిక్కిన పశువులు పసిపట్టును. పైపటమునందు చూచిన మీకే తెలియును.

ఆయుర్వేద (Native) వైద్యము

ఈ వ్యాధి మూడిరికలయెడల నెమ్మదియగుట చాల కష్టము. పెద్దజంతువులకు, విశేషముగను మందీయువలెను. చెవిదుట్టు వాపున్నయెడల వేడికాపులు తీయువలెను.

చెవిలో బొక్కవాపుపసరు పోసి దూది పెట్టవలెను.

లేక వామిటాకు ఉప్పులోనూరి రసముతీసి చెవిలో పోయుము.

లేక మూర్కొండాకుపసరు 4 తు, చిగురుప్పు 1 తు, కిరోసిను 1 తు, కొద్ది గోమూత్రముతో కలిపి చెవిలో పోయుము.

లేక సీమకసిందాకు, కాతినున్నము నూరి చెవిలో పిండుము.

లేక వేపనూనె ½ తులము, గోరింటాకుపసరు ½ తులము, వేపాకుపసరు ½ తులము, మిరియాలపొడి ½ తు కలిపి పోయవలెను.

చెవి మొదటి భాగమునందు రీ, 6 చుక్కలు పెట్టవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

హైడ్రాజరీ బరాక్లైడ్‌తోగాని, పర్మాంగనేట్ లోషనుతోగాని చెవిని కడుగుదు టింక్చర్ ఆయోడిన్‌లో వేపనూనెకలిపి కొన్ని చుక్కలు వేయుచువచ్చిన తగ్గిపోవును.

తలమాద (Cancerous head)

వాతము వలనగాని, తలకుభ్రముగాతేకపోవుటవలనగాని, మొదడులో యేవ్యాధి యైన కలుగుట వలనగాని, పశువుల కీవ్యాధి కలుగుచున్నది. ఈవ్యాధి ఒకవిధమయిన సూక్ష్మజీవివలన కలుగుచున్నది. మొదటి భాగమందు పురుగులుచేరి ఈ వ్యాధి కలుగు చున్నది.

తలలో చీము సంబంధమైన పరుపులులేదును. ఆరంభములో దురదయుండును. ఈపరుపులు ఎరుపురంగుగా నుండును. ఈ పరుపులు శామరపలె గుండ్రముగ నుండక వంకరులుగ నుండును. కొంచెము పసుపు వర్ణము గల చీముండును. ఈచీమువలన పశువు భూమిమీద తనశిలను ఆన్చుచు విచారముగ నుండును. వ్యాధి ముదిరికొలది ముక్కులవెంట ఆచీము పడుచుండును. మొదడు క్రమేణ తేని తుట్టిఆకారము వహించి తల మొత్తబడి పశువునకు బాధ యెక్కువై చనిపోవును.

చికిత్స

ఆవుపాలు ఆర్ధశేరు, సొంటి 1½ తు, వస ఆరతులము కలిపి ప్రతిదినము ఈ మోతాదు వంతున పక్షము దినములు త్రాగించవలెను.

తలపైన పురుగులను చంపు మందుచే మర్దనచేయుచుండవలెను.

లేక నూశేకారము ½ తు. నీరు ఆర్ధశేరు కలిపి మొదటిపైన పోయవలెను.

గుల్లపుకూత్రము, నిమ్మకాయరసము, వారతికర్పూరము కలిపి రాయుము.

గంధకపుపొడి 2 తులములు, మైలుతుత్తమపొడి 1 తు, పటికపొడి 1 తు వ్యానులైను రీ తు. కలిపి పూయుము.

పుబ్బలో పుట్టెడు చల్లుటకంటే ఆశ్లేషలో అడ్డెడు చల్లుట మేలు.

వైరూప్య (Allopathic) వైద్యము

కార్బాలిక్ ఆయింటుమెంటుగాని, లేలిక కాపర్ సల్ఫేట్ ఆయింటుమెంటు గాని లేక అయోడిన్ ఆయింటుమెంటుగాని రాసిన తగ్గును.

పంపరవాపు (Scrofulous Tumours)

పశువు చెవిక్రిందుగా మెడపను, దవుడ క్రిందుగా నుండు స్థానమునందును ఈ వ్యాధి కలుగును. ఈ వాపు తరచుగా చలిగాలి తగులుటచేత కంఠమువరకు వ్యాపించును. గడ్డలు గడ్డలుగా లేచి వాచును. ఈవాపుగల భాగము గట్టిగ రాయివలె నుండును. అందువలన వెంటనే చేయనిచో ఆవాపు పెద్దపుండ్లుగా మారి పశువున కూపిరి యాడక చనిపోవుటయు గలదు. కొన్ని పశువులకు గుండెలోని రక్తమునెడి విరుగా మారి వాపుగావుట్టి చనిపోవును.

చికిత్స

దీనికి వేడికాపులు తీయవచ్చును.

లేక చవుకు నువ్వులు కలిపి వెచ్చనివెంట దుక్కలు పెట్టవలెను.

లేక తురకవేపాకు నిటిలోవేసి కాపులు తీయవలెను.

లేక బండిగురివిందాకు పసుపు పావుసేరు, నువ్వులు 4 తులములు కలిపి వాపులకు రాయవలెను.

లేక చింతపండు పులుసు అన్నిసోలెను, నువ్వులపిండి గిడెము కలిపి రాయవలెను.

ఇదివరకు కల్లవాపులకు చూపించినరీతిగా ఈ వ్యాధికి కూడ వాతలు చేయవచ్చును.

చేరు వాపు

ఇదివరపన్న పాతగాయములలో సూక్ష్మజీవులు చేరుటవలనగాని చలిగాలికి లోనగుటవలనగాని చేరుయొక్కలేదవలనగాని గనేరియావ్యాధివలనగాని అతిమూత్ర వ్యాధివలనగాని ఈవాపు కలుగవచ్చును.

లక్షణములు

ముపశువు అంగముమీదగాని లేక అంగముమీదనుండు తిత్తిమీదగాని వాపు పుట్టును. అది క్రమముగా పెద్దదై చితికి పుండగును. పశువు చాల బాధపడుచుండును. అప్పుడప్పుడు కండ్లనుండి నీరు గార్చును. వాపు ఎక్కువైనకొలది పశువు నడువజాలదు. మూత్రకోశము వాచును. మూత్రము పోయలేక బాధపడుచుండును. ఈవ్యాధి వేగులకు కూడ వ్యాపించును. ఇట్టి సమయములో పశువుకు ఆపాయము కలుగును.

ఆశ్లేషలో వూడిచినట్టయితే ఆడిగినన్ని ధాన్యం.

చికిత్స

ఆరంభములోనే ఈ వాపుపట వేడికాపు ఎతీయుట మంచిది. తేలికయగు ఆహారపదార్థములు పెట్టుచుండవలెను.

నల్లజీలకర్ర 4 తులములు, ఉప్పు 1 తులము, నల్లఉమ్మెత్తాకు రసములో మెత్తగా నూరి కుండలో పోసి ఉడికించి ఆతైలమును వాపునప రాయవలెను. తరువాత వేడక నిప్పుచే కాచవలెను.

లేక చిన్నపిల్లల సిరుదు 2 భాగములు, ఉప్పు 1 భాగము కలిపి ఆ సిరుదు బాగుగా ఇగురనిచ్చి అందులో ఉప్పు 2 తు. ఉత్తరేణిభస్మం 1 తు. కలిపి పశువునప బాణాగా పెట్టుచుండవలెను.

లేక గచ్చాకు 5 పిడికిళ్లు, ఆవాలు 1 తు. నల్లజీలకట్ట 1 తు. వెల్లుల్లిపాయలు 1 తు. త్రొక్కి ఉండలుచేసి దినమునకొకటి వంతున తినిపించుచుండవలెను.

అట్టువాపు (Yoke gall)

ఎద్దు లెక్కువగా బరువులు మోయుటవలనను బురదచేలలలో బండ్లులాగుట వలనను, విసుగునిరామములేక రాత్రింబవళ్ళు బండిపని చేయుటవలనను, మెడమీద ఆనెడికాడి గరుకుగా నుండుటవలనను, పగ్గపురాపిడివలనను, బండి నుంగు వెనుక బరువులు సమానముగ లేకపోవుటవలనను, అచ్చటి చర్మము ఒరసికొని పోవుటవలనను, క్రొత్తమూడలను కలుపుసపుడు మెడపైభాగకొడి ఆనెడు ప్రదేశమందు, చెమట ఎక్కువగా పట్టుటవలనను, పశువుచర్మము ఎక్కువగా బిగుసుగా నుండుటవలనను ఈవాపు కలుగు చున్నది. కొన్ని వాపులు మెత్తగాను దును. మరికొన్ని గట్టిగా నుండును.

ఆస్థలములలో ఆరంభమందు దుదగానుండి క్రమముగా ఆది గట్టిపడి వాపుగా పైకి కొంచెము దేలును. ఈవాపు వానాటికి పెద్దదియై పెద్దగుమ్మడికాయంత పరిమాణము కలదగును. ఈ వాపులో చిరుపిరుగును. మరికొన్ని వాపులు గట్టిగానుండి పశువు పనిచేయలేక మెడ నటునిటు త్రిప్పరుండును. బలవంతముగాని పనిచేసినయెడల మెడ నటునిటు త్రిప్పలేక మిక్కిలి బాధపడుచుండును. మిగుల విచారముగానుండును. గట్టిగానుండి వాపు కొన్నిదినములవరకుండి పగిలి రసికారును. గుమ్మడికాయవలె నుండు వాపును శస్త్రము చేసినచో దానినుండి మురికినీరు గారును. ఈనీరు తగ్గినతరువాత పశువులకు బాధతగ్గును. కొన్నిమూడలపగటిఅట్టువాపు కలుగును. ఈవాపు క్రొత్తచేసి అట్టునీరు పుండుపడును. ఈపుండు పొరలుపొరలుగా నుండి ఎరుపురంగుగానుండును. ఆది త్వరగామానదు. కాని అట్టువాపువలన పశువులంత ప్రాణాపాయము లేదు గాని మిగుల బాధనొందును. ఆది భాగపుంత వాపుయుండి నెత్తురున్న పశువు కొంత కాలములో మరణించును.

చికిత్స

గట్టిగానుండు వాపులపు వెంటనే ఇనుకవేయించి కాపులు తీసిన వెంటనే తగ్గును.

వాపు కురుపుగాతేలి పుండయి పగిలినయెడల పటికి పిటిచే కడగవలెను.

ఆల్లులయందు ఎరుపు, నలుపు, తెలుపు రంగులుగల కొయ్యగండలు పెరిగిన యెడల శస్త్రముచేసి తరువాత కల్లుబెల్లము తలవె ద్రుక్కలు మెత్తగానూరి ఆ పుండుపైన పెట్టి అగ్నిచే కాల్చవలెను.

వాపులకు

బండిగురివెందాకు పసరు 6 తు, తడిరాతిసున్నము 2 తు, కలిపి రాయుము.

లేక బిళ్లడుమని 2 తు, నిమ్మకాయంత వెన్నపూస కలిపి ప్రతిదినమూ వాపునకు రాయుము.

లేక పసిపాలముందుండు నత్తలలో పొల్లనివితెచ్చి కాల్చి సున్నముచేసి ఆముదములో కలిపి రాయుము.

లేక బొంతజెముడుపాలు గిద్దెడు, ఆవుపేడనసు 2 గిద్దలు, కలిపి వాపునకు పట్టించుము.

లేక కొండగు ముష్కకొనసుండి తోకతుదివరకు క్రాటిచే కొలిచి ఆక్రాటిని సగభాగముచేసి మరల కొలిచి ఆసలసుందు చురకలు వేయుదురు.

గంగడోలుక్రిందవాపు (Amasarca)

ఈ వాపు వాతదోషమువలన పద్మునని నా యభిప్రాయము. ఈ వాపు ముఖ్యముగా పశువు ముందురెండు కాళ్లమధ్య పైభాగమున వచ్చును. దీనినే మనవారు పేడ పురుగు పట్టుటవలన కలుగునని తిలంచెదరు. ఈ వాపువలన పశువున కేమియు అపాయము లేదుగాని వ్యాధియుదిరి వాపు పగిలినయెడల క్రమేణ తగ్గును.

ఆరంభములో కొంచెము వాపుండును. దినదినమునకు వ్యాధి పెంపొంది పశువు యొక్క గొంతుమొదలు గంగడోలు వరకును, ముందుకాళ్ళను వ్యాపించును. తగిన చికిత్స చేయక ఆపధముగానే యుంచిచో ఈవాపు చాల కష్టదైపశువునకు బాధ కలిగించును. క్రమముగా వాపు ఎక్కువగుచుండును.

చికిత్స

ఒక పసుపైన చావతోగాని, సామల్లుతోగాని ఆ వాపుపైన కొత్తురువచ్చినట్లుగా గీయవలెను. తరువాత ఉడికించిన పేడనసును, ఆ వాపుమీద చీపురుకట్టచే కొట్ట

పుబ్బలో పుట్టిన చెల్లుటకంటె మఖలో మానెను చెల్లుట మేలు.

వలెను. కాని కొందరు వైద్యులు ఆ వాపును కత్తిచే చీల్చుదురు. వెంటనే రక్తము ఎక్కువగా కారి గాయము పెద్దదగును. మరల వెంటనే చెరువునీరుచేరి పశువును బాధించును. ఇటువంటి సమయములలో వేడికాపులు తీయుటమంచిది.

బండిగురివెందాపసరు నీరునున్నముతో నూరి పశువు వాపునపు పట్టించ వలెను.

లేక ఆవిసె ఆకు నీరునున్నములో నూరి వాపునపు రాయుము.

లేక జిల్లేడాపసరు గుప్పుపాపసరు వెన్నపూస, పసుపు కలిపి ఆ వాపు భాగమునపు పూయుము.

బుడ్డ కొట్టుట

సాధారణముగా మనదేశములో గిత్తలకు రెండు సంవత్సరములు మొదలు అయిదు సంవత్సరములలోపుగా, అనగా 2 పండ్లు మొదలు 6 పండ్లు వచ్చినప్పటికిగాని బుడ్డకొట్టరు. గిత్తకు బుడ్డకొట్టునప్పుకు త్రాడుగట్టి క్రిందకు పడద్రోసి వృషణములను గట్టిగా పట్టుకొని దానిపైనున్న నరమును చేతితో మెల్లగా క్రిందికి జారతీయుదురు. తర్వాత వృషణముల పైభాగమున నొక రోకలియు క్రిందిభాగమున నొక రోకలియు పెట్టి వృషణముల పైభాగమున గట్టిగా నొక్కి రెండవనరమును, కడుపులోనికి త్రోయుదురు. తరువాత పైనున్న నరమును రోకళ్లమధ్యనుంచి వృషణములలోనికి జారతీసి క్రింద కొట్టెదరు. అంతట వృషణములలోని మూలపదార్థము పిండిపలె నగును. తరువాత రోకళ్ళు తీసి వృషణములకు ఆవుపేడ, పసుపు కలిపి రాచెదరు. వెంటనే కొడిగ్రుడ్లు, పాలు పెట్టుదురు. పొగరుబోతు గిత్తలకు రెండుముక్కల మధ్యనున్నకండను లాగు గాకట్టి దానిగుండ ఒక ఆంగుళము త్రాడు ముక్కలో దూర్చి కొమ్ములకు గట్టెదరు. ఇందుచే గిత్తపొగరు తగ్గును. 10, 15 దినములకెల్ల పశువు ఆరోగ్యముగా నుండును.

కాని యిప్పటి పరిస్థితుల ననుసరించి పశువులకు బుడ్డలు సరిగా కొట్టకపోవుట వలన ఆ భాగము వాచి పుండ్లై నులి వెటరినరీ ఆసుపత్రులకు తీసికొనిపోవుదున్నారు. కాబట్టి లోపలి పలుకంతయు పూర్తిగా నలుగునట్లు కొట్టినచో ఆవులమీదికి పోజాలదు. వృషణముల పైభాగ ముబ్బి 10, 15 దినములలో దానిలోపలి పలుకంతయు కరగ్గొని తిత్తిమాత్రమే వ్రేలాడుచుండును. బుడ్డకొట్టినతరువాత ఇరువదిపాళ్ళ నేతిలో 1 పాలు కార్బాలిక్ ఆసిడ్‌ను కలిపి కొన్ని దినములు ఆ పుండుమీద వేసిన నెమ్మదియగును. బుడ్డకొట్టుట ఆరగంట పట్టును.

బర్డోజీ మాస్కు లెటరు

ఇదియొక పెద్ద పట్కారువలె నుండును. ఇది వెటరినరీ ఆస్పత్రులలో నుండును. దీని పిడివద్ద కొద్ది బలము నుపయోగించిన ఎక్కువ బలముగా నొక్కినట్లు యేర్పాటు చేయబడినదిగ నుండును. ఇది మూసినపుకు నొక్కుటకు ఏర్పాటైన భాగములు ఒక

పుబ్బలో విత్తడంకంటే వూరికేవుండడం మేలు.

దానికి ఒకటి సందులేకుండా కలిసికొనియుండును. ఆంగువలన వీటిసందున ఏమియుంది సప్పటికి ఆదియంతయు నలిగిపోవును. దీనివల్ల ఒళ్ళొక్కసారమున నిమిషమాత్రము నొక్కుటచేత గుల్లలు వారిందుకొనిపోయి జంతువులు నవ్వుసకర్తృమును పొందును. ఈ ఆపరేషను అయినతరువాత ఏవిధమైన చికిత్సయు అవసరములేదు. పశువులలో ఈ ఆపరేషన్ విత్తులు తీయకుండగను, వెత్తుకు రాకుండగను చేయవచ్చును. ఈ పనిముట్లుచే వృషణముల దగ్గరనున్న నరములు నొక్కినప్పుడు బాధమును శబ్దము వినబడును. తరువాత బోరిక్ ఆయింటుమెంటు గాని సల్ఫర్ ఆయింటుమెంటు గాని రాచి విడిచిపెట్టుదురు. తరువాత ఒకటిరెండు దినములువాచి క్రిమీ తగ్గును. ఈ పశువులకు జ్వరముగాని మరియొక బాధకాని కలుగదు. కనుక పులపే మనలో కలుపవచ్చును. కొని యీ ఆపరేషను చేయించుటవలన పశువు బుడ్డికొట్టబడి బలము గలదిగా నుండునని ఆనేక మంది రైతులు చెప్పిరి.

కొని బుడ్డికొట్టుట ఒక ఆపరేషన్ పద్ధతి. ఈ పనిముట్లుచే నొక్కినచో రెండు నిమిషములు పట్టును. బుడ్డికొట్టిన జంతువు తొమ్మిదినెలలు వాపువల్ల బాధ పొందును. చాలకాలము వరకు వాపు తియ్యకి గిడకట్టి గుంటుటకు ఎక్కువ కాలము పట్టును. పై పనిముట్లుచే చేసిన, వాపు బొదిగా యుండి ఇరువది రెండు దినములలో తగ్గును. బుడ్డి కొట్టినపుడు జంతువు పడు బాధ చూడలేము కొని యీ పనిముట్లు వలన కలుగు బాధ చాల తక్కువ.

గిత్తపు బుడ్డికొట్టకుండ నపుంసకత్వం లేకుండ జేయుటవు చికిత్స మనకైతులు, గిత్తలు మొదలను వాని బీజములను తీసి వేస్తూ, కత్తిచే తీసివేయుట మొదలగు పనులు మానివేయుచున్నారు. కొని యిట్టి పనులు చేయ ఔషధ ప్రయోగముల వలన వానికి నపుంసకత్వము కల్గింప వచ్చునని పలువురు ఔషధజ్ఞులైన యూనాని వైద్యులనందు జెప్పబడి యున్నది.

ఆవు త్రొవ్వు పావుశేరు, నక్క పాపుశేరు కలిపి రెండు గిడియల ప్రొద్దెక్కిన తరువాత తినిపించ వలెనని ఒక వైద్యులలో ప్రాయబడి యున్నది.

గొంతులో పుచ్చులు

పశువులొక్క గొంతుక ఉచిగా లేకపోవుట వలనగాని గొంతుకలో ఒక విధమైన సూక్ష్మజీవులు ప్రవేశించి నిలుచుటవలనగాని, గాలిసంటు, మకూది మున్నగు వ్యాధులు సోకుటవలన గాని ఈ కురుపులు పుట్టుచుండును.

గొంతుక వాపులను నొందవచ్చును. నోటిలో కి జంతువిధమైన చొంగ పడుచుండును. నోటినుండి దుర్వాసన వచ్చుచుండును. చిగుళ్లు ఎఱుపురంగుగా నుండును. పశువు అపరిమితముగా బాధపడుచుండును. గొంతుకలో పొట్లు పొక్కుచున్నట్లుం

పుబ్బలో చల్లేవి మబ్బుతో మొత్తుకొనేది.

డును. తోపిరివీల్చుట కష్టముగా నుండును. మేత మున్నగువానిని తినజాలడు. జాత మొదలగు ద్రవపదార్థములను త్రాగును.

చికిత్స

వెదురుగొట్టముగాని, వేముచువ్వగాని పశువు నోటియం దుంచవలెను. తరువాత ఆ గొట్టముగుండా మన చేతిని పోనిచ్చి ఆ మరపులను తాకి కనుగొనవలెను. తరువాత పక్వమునకు వచ్చినచో ఆ మరపులను చిదుపవలెను. ఆపైన పటికనీటిలో కడిగి తగిన మందు వేయవలెను.

ఉప్పు 3 తులములు, వేడినీరు ఆర్ధసేరు కలిపి త్రాగించవలెను.

లేక పాతచింతపండు రసము ఆర్ధసేరు త్రాగించవలెను.

లేక వాతుడుపండురసము 10 తులములు లోపలి కీయవలెను.

లేక వెల్లుల్లిపాయ రసము రీ తులములు త్రాగించవలెను.

గొంతుకలో వస్తువు లడ్డముపడుట

ఆహారవాహిక పశువుయొక్క గొంతునకు ఎడమభాగమందుండును. దీనికి స్పర్శ జ్ఞాన మధికము. ఆహారపదార్థములు దీనికి తాకిన వెంటనే దానిని లోపలికి పోనిచ్చి



వెనుకభాగమందు ముళుకుకొనును దానిని ముందునకు జరుపును. ఇట్లు మేత నీరు కొంత పోయిన తరువాత తిరిగి వెనుకభాగము ముడుచుకొనుటవలన ఇది కిందు మూగా జరుగుచు జీర్ణాశయములోనికి పోవును. ఇది జాలరుసంచివలె నుండును. మరియు పశువునోటికి సమరు తెమ్చుకొనుట కూడ ఈమార్గమునకే. ఈగొట్టము

యొక్క లోపలిభాగమై యెల్లప్పుడు తడిగా నుండును. అందువలన ఆహారము ఈ గొట్టమునుండా జారిపోవును వెనుకపుటయం౦డు బొమ్మను చూచిన ఆహారశాళము నుంచి ఆహారకోశముపరకుండు భాగములను చూడుము.

పశువులు నమలమండగ౫ే చెరుకుగడలు, దుంపలు, కాటిపండ్లు, నారదినుసులు, గుడ్డపీలికలు మొదలగువానిని ఆతురతతో తినునప్పుడు గొంతుక్రోవిలో అనగా పైన చెప్పిన ఆహారనాళములో చిక్కుకొని అడ్డుతగులును. వానికి వాడిగల అంచులుగాని, మొనలుగాని యున్న యెడల గొంతునపు గాయము లేర్పడును.

లక్షణములు

జంతువుయొక్క గొంతుక నొప్పిగా నుండును. దగ్గుచుండును. చొంగ కార్చు చుండును. కడుపుబ్బును. కడుపుబ్బినయెడల పశువు చనిపోవచ్చును. ఆహారనాళము కొన్నిటికి వాదును. ముక్కులగుండ నీరు కార్చుచుండును. కడుపుబ్బకుండ నుండిన యెడల కొంతకాలము జీవించును.

చికిత్స

వెటరినరీ వైద్యశాలలో ఒకవిధమైన పరిమట్లు గొంతులోనికి దూర్చి అడ్డును తొలగించుదురు. పశువు గొంతుకను ఒత్తరాదు. ఒక యినుపకడ్డీని పశువు నోటికి పోనిచ్చి జాగ్రత్తగా లోపలికిగాని బయటికిగాని లాగవలెను. లాగినతరువాత మెత్తని మేత, నూకలజావ పెట్టవలెను.

సర్పి

ఈ వ్యాధి వాతరోగములోగాని, పాండురోగములోగాని, రక్తప్రసరణమునకు అటంకము గలుగుటవలనగాని, వేడిగల పదార్థములను మేపుటవలనగాని రావచ్చును. సర్పము ఏమాదిరిగా త్వరగా అటునిటు ప్రాకుచుండునో ఆదేమాదిరిగా ఈ సర్పి పశువు శరీరమంతటను వ్యాపించును.

లక్షణములు

ఆరంభములో పశువునకు జ్వరము కలుగును. పశువు కంఠములోపలనో, తదితర భాగములందో ఒకవిధమైన తురుపులు లేచును. ఇవి లేచినవెంటనే త్వరత్వరగా ఆయా ప్రదేశములకు ప్రాకును. నోరు తెరువజాలదు. నోటివెంట ఒకవిధమైన చొంగ కారు చుండును. దాహ మెక్కువగా నుండును. వ్యాధి ముదిరినకొలది నోరు తెరువజాలక ఒకవిధమైన దుర్వాసన కొట్టును. నాలుక నటునిటు త్రిప్పజాలక రెండు దవుడల మధ్యగా కరచుకొనియుండును. మూతిభాగమంతైనచో ఆ భాగమంతయు వాచును. ఉచ్ఛ్వాస నిశ్వాసముల నాటంకపరచును. క్రమేణ కంఠముదగ్గరగాని, మూతిమీద

వుత్తరలో చెల్లినపయిను కత్తరలో నరికిన కొయ్య.

గాని, యున్న వాళ్ళు గంగడోలునందిగునం తటుపుగా 3, 4 దినములుండి ఉచ్ఛ్వాస నిశ్వాసము లాడక మృతినొందును.

చికిత్స

చేదుజీలకర్ర 1 తులము తీసికొని తేనెతోకలిపి ఆ పర్పిభాగములకు రాయవలెను.

లేక నల్ల ఉమ్మెత్తాకురసము రాయవచ్చును.

తప్పకుండ విశేషనమునకు నుగీయవలెను. పటికకరితితో నోటిని కడుగుకుండ వలెను.

హెచ్చరిక

ఈవ్యాధి తగిలిన పశువును ప్రత్యేకపరచుటందు టత్యవసరము. అనుభవముగల వైద్యుపకు చూపించి తగిన చికిత్సచేయవలెను. కొందరు మంత్రములను పెట్టించెదరు. ఎన్నిమంత్రములు పెట్టినప్పటికి ఆయంధిమల్ల నే తగినచికిత్స చేయుయెడల లాభముతేదు. ఈ వ్యాధి మనుష్యులకు సోకుటకంటె పశువులకు సులభముగా నాలుగురెట్లు వ్యాపించును.

చెవిలో చీము

చెవిగూబలోగాని, మధ్యగూబలోగాని, వాపు కలుగును. ఇది వాతమువలనగాని, శ్లేష్మవలనగాని, లోపల వ్యాధి ఉన్నదని బయటివాళ్ళుగా తెలియును. చలిగాలి తగులుట వలన ఈవాపు ఎక్కువై లోపల ఒకవిధమైన శబ్దమును ప్రుగును కలుగజేయును. ఒకటిరెండు దినములైన తరువాత దురదపుట్టి పశువు చెవిని గోక్కొనుటవలన కారును. దీనినే చీము అందురు. ఈ చీము వచ్చినతరువాత కొన్ని పశువులకు చెవిలో వ్రణముగా తేలును ఈ వ్యాధి త్వరగా నెమ్మదిగాదు.

చికిత్స

ఈ వ్యాధిగల పశువులో పనిచేయుంచరాదు. చెవిలో తుండు పోయినతర్వాత చెవిని కొమ్మునకు కట్టవలెను. సబ్బుతోటితో పిచికారీ చేయవలెను. వాతమువలన చెవులో నుంచి రసి కారుచున్న చాలకొంతనుపుగాని తగ్గదు.

కలబందమట్టను కాచి రసము తీసి చీముచేసే చెవులో రెండు మూడుపూటలు పోయవలెను.

లేక గవ్వసున్నము కొల్చి పొడిచేసి బాగుగా చెవిలోవేసి, తరువాత నిమ్మ రసమును అరతులము పోయవలెను.

లేక వేపనూనె 10, 15 దుక్కలు పోయుము.

లేక పటిక 2 తులములు, పసుపు 1 తులము కలిపి పాలతోదుము.

మాలపున్నమనుగారు మూడిగవాడైన చల్లడు.

లేక గంజాయియాకురసము చెవిలో పోయుము.

లేక నిమ్మపండురసము ½ తు, వేపచెక్కరసము ½ తు, రసకర్పూరము ¼ తు కలిపి చెవిలో పోయుము.

లేక నీరుల్లిపాయల రసము 3 తు, మిరియపగంధం ½ తు కలిపి పోయవలెను.

చెవిలో యేవ్యాధివలన నైన పుళుగులుపడినచో పండుజిల్లేడాకుల రసము పోయుము.

లేక సారాయి 5, 6 చుక్కలు పోయవలెను.

లేక పసుపు, తురకవేపాకురసము కలిపి పోయవలెను.

వంటినొప్పి

పంటియొక్క నరము లేగుదల నొందుటవలనగాని, దెబ్బతగులుట వలనగాని, ఈనొప్పి కలుగుచుండును. పండ్లమధ్య నుండెడి ఆహారము క్రళ్లుటవలనను, నోటియం దుండెడి పుట్టకొవ్వుజాతి సంబంధమును నొక పురుగు పన్నులనావరించి పంటినితినును. ఇంక నీవ్యాధి వాతగోగమువలన కూడి రావచ్చును.

చికిత్స

చిర్రిమూలము వేరురసము కొప్పిగిలి గ్రుగ్గుమునకు పట్టించిన తగ్గును.

లేక టింక్చర్ ఫెర్రి-పర్ క్లోరైడ్ ఔషధము దూదితోముంచి పంటినొప్పి పైన పెట్టుము.

లేక పొగాకుపొడి అంటించిన యెడలతగ్గును.

లేక పిప్పరమెంటుఆయిల్ 4, 5 చుక్కలు దూదితో ముంచి పండ్లసందున పెట్టుము.

లేక మూర్కొండాకు పసరు పట్టింపుము.

ప్రక్కదంతములు

పశువు పండ్లు సమానములేక హెచ్చు తెగ్గులుగా పెరుగుటచే మేత సరిగా తిన జాలదు. దవుడలపై నొప్పికలుగును. వాతరోగమువలనకూడ దంతములు హెచ్చుతగ్గులుగా కలుగవచ్చును. లేక దంతము ప్రక్కన నుండొక దంతము కలుగవచ్చును.

షరా:—ఇటువంటి దంతములను తీసివేయుటగాని లేక ఆపరాతితో అరగ తీయుటగాని మంచిది. పశువులను కొనువారు పండ్లుగాని, దంతములుగాని కదలుచున్న పశువులను కొనుట తగదనియు చాలజాగ్రత్తగా ఆలోచించి కొనుటమంచిదనియు సాయపీస్తాయము.

మాస్తపోయిన ఆరుదినాలపై ఆడగకుండా విత్తు.

దంతముల రంగు మారుట

కొన్నిపశువుల దంతముల రంగుమారి నలుపుగా నుండును. దంతములందలి రక్తముచెడి రంగుమారును. ఈరంగు ముదిరినకొలది దంతములు గుల్లయై ఒకవిధమైన ద్రవము గలుగును. క్రమక్రమముగా ఆగుల్లలో పురుగులుపడి పశువు బాధనొందును.

చికిత్స

ఇంగువను నూరి ఆదంతములో పెట్టుము.

లేక పురుగులుపడిన యెడల జాగ్రత్తగా వగరుటిటితో కడిగి ఇదివరకు చెప్పిన పురుగులకు వాడుమందు లుపయోగించవలెను.

దంతములు కదలుట

వాతకోపమువలనగాని, నిక్కొక్కవలనగాని, యేదైన దెబ్బతగులుటవలనగాని, గట్టి పదార్థములు తినుటవలనగాని, వృద్ధాప్యము వచ్చిన పశువులకుగాని దంతములు కదలును. దవుడభాగములకు వాతలు వేయుటవలన తగ్గును.

తామర (Eczema)

పశువు శరీరములోనుండు రక్తము చెడుటవలన ఈవ్యాధి కలుగుచున్నది. పంగాయుడ్ అను సూక్ష్మజీవివలన కూడ ఈవ్యాధి కలుగుచున్నది. ఇది లేతజంతువులకు తరచుగా వచ్చుచుండును. పశువుతలమీదను, ముఖము, కాళ్ళు, మెడ మొదలగు భాగములందును లేచును. చర్మముమీద మచ్చలుపడి నలుపువర్ణముగా నుండును. ఈ మచ్చలు గుండ్రముగానుండి ఒకనాణెము పరిమాణము కలిగియుండును. ఈవ్యాధి గాలివలనను, తాకుడువలనను మనుష్యులకు కూడ వ్యాపించును.

చికిత్స

పశువు కేవలము బలము చెడియుండినయెడల విశేషనమునకు మందీయవలెను. మరుశాడు పశువుదేహము సబ్బుతో కడిగి ఆరిన తరువాత 2½ తు. గంధకపు పొడిని, ఆర్ధసేర నూనెలో కలిపి రాయవలెను. ప్రతిదినము ఔషధప్రమాణముగా గంధకము కడుపులోనికి యిచ్చుట మంచిది. పశువు నిక్కిలి శుష్కించినయెడల ఆస్నభేది, వేలవేము, సొంటి, ఉప్పు కలిపి ప్రతిదినము బలము వచ్చువరకు పెట్టుచుండవలయును. ఉప్పును మాత్రము మేతతోచేర్చి తప్పక పెట్టవలెను.

లేక పశువులకు తామరపన్ను ఒకటియుండును. ఆది ఆనుభవము గలవారితో తీయించిన తామరపోవును. ఈపన్ను ప్రత్యేకముగా ఒక ప్రక్కను విడిగానుండును.

హస్తవాసిలోనే విత్తినవాడు ఒకటే విత్తినవాడు ఒకటే.

గజ్జి

ఇది పశువులకు సంభవించును. ఒకానొక చెడుగాలివలన యీ సూక్ష్మజీవులు పశువుదేహములోపల ప్రవేశించును. ఈపురుగులను "ఫారసైటు" జీవులందురు. ఇవి చర్మములోనుండు రోగపదార్థము తిని చర్మమును తొలచి లోపల గ్రుడ్డుపెట్టి పాడుచును. ఇది వేడిరోగపదార్థ మండలమువలన కూడ కలుగును. కొన్ని పశువులకు ఈగజ్జి దట్టముగానుండి దురద హెచ్చుగా నుండును. ఇది మెత్తని దేహమునందెక్కువగా వ్యాపించును. ఈవ్యాధి ఎక్కువగా మగపశుప్రులకు కలుగును. వెండ్రుకలు రాలిపోవును. పొక్కులులేచి పక్వమై పగిలి పసిమివర్ణముగల ద్రవము కారును. ఇది ఎక్కువైనకొలది గోడలకు కట్టుగొయ్యలకు రుద్దుకొనుచుండును.

చికిత్స

గంధకము 1 తు, మైలతుత్తం $\frac{1}{3}$ తు, బోరిక్ ఆసిడ్ 2 తు, వ్యాసులైను 4 తు కలిపి రాయవలెను.

లేక సన్నని గోనెపట్టాతునక లెచ్చి కాల్చి మసిజేసి ఆముదములో కలిపి రాయవలెను.

లేక పెరుగుతో తుషామందు కలిపి రాయవలెను.

లేక పచ్చిపొగాకురసము పట్టించిన మంచిది.

లేక కామంచాకుపసరు పట్టించుము.

కాలిన బొబ్బలు (Burns)

సాధారణముగ పశువుశరీరముమీద వేడినీరు, వేడిగంజి మొదలగు కాలిన యితర పదార్థములు మున్నగునవి ఆకస్మికముగా పడినపుడును గంధకద్రావకము మొదలైన ద్రావకములు తగులునపుడును, పశువుశరీరము కాలును. దేహముమీద లేలికగా కాలినచో యెఱ్ఱబడును. దేహము మాడకాలినచో బొబ్బలగును. పశువుదేహము యెక్కువగా కాలినయెడల దాని కపాయముకూడ సంభవింపవచ్చును. శరీరముమీద పుండ్లు పడినపుడు సూక్ష్మజీవులు గాలివలన లోపలికి ప్రవేశించును. జాగ్రత్తగా కాపాడవలయును. బొబ్బ అను చిదుపరాదు.

చికిత్స

సున్నపుదీరు కొబ్బరినూనెలో సమానముగ కలిపి చేతితో గిలకొట్టగా వచ్చిన వెన్నవంటి పదార్థమును రాయుము.

మజ్జిగలో పిడకబూడిదను (కచ్చిక) కలిపిరాయుము.

వంట ఆముదము పీసెడు, తడిరాతి సున్నము పీసెడు, పిరు అడ్డెడు తీసికొని ముందు పిటిలో ఆవస్తువులను నేసి చేతితో గిలకొట్టగా వచ్చిన వెన్నవంటి పదార్థము రాయుము.

కాలిన ప్రదేశమున మనుష్యుని పీరుడు ఆరగా ఆరగా పోసిన యెడల మంట ఆగిపోవును.

నుసిమిరి (Magué)

ఈ వ్యాధి పేనుసంబంధమైనట్టియు, బూజుసంబంధమైనట్టియు, సూక్ష్మజీవులవలన పశువులకు కలుగుచున్నది. ఇది అంటురోగము. ఇది ఉష్ణరోగపదార్థ మండలమువలన ఉత్పత్తియగును. మొదట పశువుశరీరమునం దక్కడక్కడ ఈ నుసిమిరి పుట్టి క్రమేపి వృద్ధియగుచుండును. పశువునకు ఎక్కువగా దురద, మంట పుట్టి అప్పు డప్పుడు తన పండ్లతో గీయుకొనుచుండును. బొబ్బలుకూడ పుట్టవచ్చును. క్రమముగ నల్లమచ్చలుగ మారి అవి గ్రుడ్డుపోసి పలుచని ద్రవము స్రవింపజేయును. వెండ్రుకలు రాలిపోవును. ఈవ్యాధి గిత్తలకు తరుచుగా వచ్చుచుండును. పశువు అప్పుడప్పుడు నుసిమిరియున్న చోట గోడలకు, గుంజకు, కట్టుగొయ్యకు నేసి రుద్దుకొనుచుండును. పశువు ఆకారము చెడి క్షీణించుచు కాంతి తగ్గును. ఈ వ్యాధియుదిరినంగా తగ్గుట చాలకష్టము.

చికిత్స

సైంధవలవణము కలబందమట్టరసముతో కలిపి రాయవలెను.

మేకపదరు వేడియైనది తీసికొనివచ్చి శరీరమునకు మూడు నాలుగు పూతలుపెట్టి తరువాత వేడినీటితో కడుగవలెను.

2 తులముల పసుపు, అర్ధసేరు ఆవుపాలతో కలిపి ఒకపూట త్రాగించిన తరువాత ఆడ్డసరపు విత్తులు, నువ్వులు, ఉప్పు, కొట్టుపపుపు, వెట్టిపుచ్చవేళ్ళు, బావంచాలు, జిల్లేడుమొగ్గలు ఒక్కొక్కటి తులముపంతున తీసికొనివచ్చి మెత్తగానూరి వేపనూనెతో కలిపి నుసిమిరియున్నచోట రాయవలెను. మూడవనాడు మేకపాట్లలో నుండు వెచ్చని పదరు రుద్ది నాల్గవనాడు వేడినీటితో శరీరమంతయు కడుగవలెను. శరీరమంతా వ్యాపించి మచ్చలుపడి బాధజెందు నుసిమిరి తగ్గుట చాలాకష్టము.

తోక నుసిమిరి

పేడ మన్ను మొదలగు కల్మషపదార్థములు పశువుతోకను అంటుకొని యుండుట చేతను కొరుకులు వానిని పరిశుభ్రముగా కడుకొన పోవుట చేతను ఈవ్యాధి కలుగుచున్నది. ఒక విధమైన బూజు సంబంధమైన సూక్ష్మజీవులు తోకలోపలిభాగమున ప్రవేశించి దురదను పుట్టించును. తోక నల్లబడి వెండ్రుకలూడిపోవును. ఈవ్యాధి పశువుతోక

హస్తలో కేస్తే, హస్తములోనికి రావు.

తుప్పుకు పైభాగమునకే యుండును. ఇది యెక్కువగా వ్యాపించిన కొంది పశువుతోక సరిగా నెత్తలేక తుప్పుతో నటునిటు విసరుకొనును.

చికిత్స

మైలుత్థము పావుతులము, గంధకము 1 తు, వస 1 తు, వ్యానులైను 2 తు కలిపి నుసిమిరికి రుద్దవలెను.

లేక ఒక పిడకవంటలెచ్చి తోకపైనున్న నుసిమిరిపై ఎట్టబడునట్లు రుద్దవలెను. తదువాత దానిపైని పసుపు మిగడ కలిపి రాయవలెను. ఇట్లు రెండుమూడు దినములు చేసిన నెమ్మదియగును.

పసుపు నల్లేరుతో కలిపి బాగుగా రుద్దవలెను.

విషబొద్ది కొబ్బరినూనెలో కలిపి రాయవలెను.

వెన్నతో ముర్రారుసింగు కలిపి రుద్దవలెను.

ఆముదపు పలుకులు, నూరోకారము, ఉప్పు మొత్తగానూరి పెరుగుతో కలిపి రాయుము.

పొడలు - మచ్చలు (Scabs)

పశువు శరీరముమీద గుబురు గుబురుగ ఒకవిధముగ మచ్చలేర్పడును. కాని వీని వలన ప్రమాదములేదు. పశువు ఆకారము చెడును. వాటంత టవి పుట్టుచుండును. ఇవి చలిగాలి సోకగానే పోవుచుండును.

చికిత్స

విభూతి, వుల్లముజ్జిగ కలిపి నాలుగైదుదినములు రాయవచ్చును. ముజ్జిగలో పిడక బూడిదకలిపి రాయవచ్చును. ఆవనూనెలో వెల్లుల్లిపాయలు వేసి కాచి రాయవచ్చును. వేపాకు కాల్చిన బూడిదలో నెయ్యి కలిపి రాయవచ్చును. రావిచెక్క బూడిద క్రొత్త కడిసున్నముతో కలిపి రాయవలెను.

వెంట్రుక లూడిపోవుట

పశువునకు పెద్దరోగము, జ్వరము, గాలికుంటు మొదలను రోగములు తగిలి నెమ్మదించిన తరువాతను, పశువు ఈనినతరువాతను లేతమూడలకు దుర్బలత్వముచేతను వెండ్రుకలూడిపోవుట తటస్థించును. పొట్టివెండ్రుకలను కత్తిరించవలెను.

తరువాత పోకచెక్క నీటితో కడిగి నీలిమందుతో ఉమ్మిచేర్చి రాయవలెను.

లేక వ్యానులైనులో నీలిమందు తగినంత కలిపి రాయుము.

లేక ముసాంబ్రము ఘాటుసారాయిలో కలిపి రాయుము.

లేక వెల్లుల్లిపాయల పొట్టు కాల్చి నీటునూనెలో కలిపి రాయుము.

హస్తలో ఆడ్డెడు కావు.

గోమారులు, ఱుడ్డవుంజాలు

ఈ గోమారులు కాలబుఱువులనుబట్టి పుట్టుచుండును. మరల వాటంత టవి పోవుచుండును, కాని ఇవి పశువును పట్టుకొని నెత్తురును పీల్చుటచేత పశువు దుర్బల త్వము చెంది పలువిధ సంకటములు పొందుచున్నది. కాబట్టి వెంటనే వీటికి తగు చికిత్స చేయవలెను. గోమారులు బహు మొండిజాతి. వీటికి పశువు శరీరమును తొలుచుకొని పోవునంతటి శక్తిగలదు. ఈ గోమారులున్న పశువును చూచిన మనకు చాల అసహ్య కరముగ నుండును. ఈ గోమారులవల్ల రక్తమూత్రమును వ్యాధి సోకునని ఇదివరకే ఈ గ్రంథములో చెప్పియుంటిని. పశువు పొదుగుమీదను, కాళ్లమీదను, కండ్లరెప్పలమీదను వీలులేని స్థలములమీదను పట్టి బాధించును.

చికిత్స

ఫినైల్ అర్ధసేరు, ఫ్యించివార్నీను పావుసేరు, కార్బాలిక్ 1 తులము, గంధకపొడి 4 తులములు, వేడినీరు సేరు కలిపి దీనిని గుడ్డతో ముంచి రాయవలెను.

లేక మంచినూనె దేనామంతటికి రాచి యెండలో నుంచినయెడల చావువుగాని పోడిపోవును. కాబట్టి ఈ చికిత్స చేయు పశువును దూరముగా నుండు ప్రత్యేకస్థలము దుంచి చికిత్స చేయవలెను.

హెచ్చరిక

గోమారులున్న కొట్టములలో పశువుల నుంచి చిన్న మంటపోయుడూరు. ఇది చాల ప్రమాదకరమైన విషయము. నేను ఈ గోమారులవలన తగులబడిన కొట్టములను ప్రత్యక్షముగా చూచియున్నాను. కాబట్టి ఇటువంటి ప్రమాదకరమైన పనులు చేయుటచేత కొన్ని పశువులు కూడ మరణించినవి.

తీటరోగము

ఈ వ్యాధి పశువునకు ఒకవిధమైన పురుగువలన కలుగును. చర్మము అడుగుభాగమున ఈ పురుగు లుండి అన్ని అవయవములకు దురద కలిగించును. ఈ దురద పశువు సహింపలేక ఏ చెట్టునకో, ఏ గోడకో వేసి రుద్దుకొనును. వెంటనే యెట్టని పుండ్లగును. ఈ పుండ్లపైన ఈగలు వాలి చీము పట్టును. దద్దురు దద్దురుగా శరీరమంత పొక్కును. ఈ దద్దురు ఎట్టగానై వాపుకొంది పుండ్లుకూడ పడవచ్చును. శరీరకాంతి తగ్గును. మల బద్ధక ముండును.

చికిత్స

ఈగలను వ్రాలనియరాదు. చమురుగుడ్డతో అన్నివైపుల అద్దుచుండవలెను. పశువును శుభ్రమైన స్థలమునం దుంచవలెను. కార్బాలిక్ ఆసిడ్ ఒకపాళ్ళు, కొబ్బరినూనె మూడుపాళ్లు కలిపి రాయవలెను.

లేక వేపాళవిత్తులు మెత్తగా నూరి పెరుగులో కలిపి కాచి ఒక గంటసేపుంచి తరువాత కడగవలెను. లేక ఆవిసె ఆకురసము పూయుము. లేక ముషిడిచెట్టు చిగుళ్లు ఉప్పు కలిపి నూరి రాయవలెను.

పశువు దేహము ఉడుకొత్తుట

పశువును ఆతిశీతలమైన ఎండలో పనిచేయించు చుండుటవలనను అసమశుభ్రము లోనే దాన మెక్కువై శరీరము ఉడుకొత్తి యుండునపుడు చన్నీళ్ళతో దేహము కడుగుటచేతను, జ్వరముకలిగి యుండునపుడు ఎండలో పనిచేయించుటచేతను, అవ్యాధి కలుగును. పశువు ఎండలో నుండజాలదు. పగర్చుచుండును. వీడపడిపోవుచుండును. ఒకొకొప్పుడు నీటిలోకూడ పడును. దేహ మంతయు మంటలెక్కును.

చి కి త్స

నూరేకారము 2 తులములు నీటిలోకలిపి స్నానించవలెను.

చన్నీటిలో గుడ్డ ముంచి తలపు కొట్టవలెను.

శరీరముపైన కూడ చన్నీటికాపులు తీయవచ్చును.

దో మ లు (Musquitoes)

పల్లప్రదేశములలోను, మురికిగుంటలలోను ఇవి ఎక్కువగా నుండును. వీటి వలనవే పశువులకు అనేక విధములైన వ్యాధులు ప్రబలుచుండును. కాబట్టి వీటినిగూర్చి లమునకు తగిన చికిత్స చేయవలెను. దోమలు పశువులకు మిక్కిలి హానిని కలిగించు శత్రువులు. కొన్ని దోమలు విషకరమైన కాటుగలవి. ఏనుగుకాలు అను వ్యాధి వీటి వలనవే కలుగుచున్నది. కాని వానిని పరీక్షచేయుట కష్టము. కనుక నన్నిదోమలును విషము గలవని తలంచి జాగ్రత్త తీసికొనుట యుక్తము. ఈగలవలెనే దోమలకు జన్మ పారంపర్య మున్నది. ముయ్యగుడ్లువలు, బురదనేలలు దోమలకు మిగుల నిష్టము. వడితొట్లలోను, పగిలిపోయిన డబ్బాలలోను నీరు నిలిచియుండకుండ జూడవలెను.

చి కి త్స

ఆవుపేడతోకలిపిన చెత్తను తెచ్చి దానిలో గవ్వసాంబ్రాణి ఆమరణిల గంధకము కలిపి పొగవేసిన మరల నవి రాజాలవు. లేక దాల్చినఆకు లవంగాలఆకు నీటిలో కలిపి చల్లిన దోమలు రావు.

లేక ధూతులనిచెట్లను కొట్టములలో కట్టిన రాజాలవు.

పే లు

ఇవి మనుష్యుల తలలోనుండు పేలకంటె కొంచెమెక్కువ పరిమాణము కలిగి యుండును. ఇవి పుట్టినచోట దద్దురుపుట్టి చర్మము వాచును. వాటిని పేలికగా చంప వచ్చును. కాని తీసి వేయుట కష్టము.

చిత్తలో చల్లితే చిత్తీగా పండును.

చికిత్స

కొబ్బరిచిప్పలను కాల్చి తీసినచమురు పేలాన్నచోట రాయవలెను.

లేక వెల్లుల్లిపాయల రసము పూయుము.

జోరీగలు

జోరీగలు పశువుకడుపున కడుగు భాగమునను, తదితర భాగములందును, వండల కొలదిగా వేసవికాలపు చివరదినములలో ఎక్కువగా కాన్పించును. జోరీగపిల్లలను పశువు మ్రింగినపుడు గుండునూది పరిమాణము గలిగియుండును, కాని రెండునెలల పిమ్మట యవి పెద్దవై జూన్ జూలైవరకు లోపలనేయుండి తరువాత మలముతోపాటు బైటికి వచ్చును. తగుళ్ళుగులు కడుపు లోపలిభాగమునకుండి యేమైన హానిచేయునదియు, లేనిదియు పశువైద్యు లేమియు చెప్పజాలరు. పశుశరీరము వెలుపల నిపిండు జోరీగలు చర్మముపైన గ్రుడ్డుపెట్టి సంతానవృద్ధిని పెంపొందించును. పశువుర క్తమును పీల్చుచుండును. ఇవి ఎక్కువగానున్న పశువు క్రమేపి క్షీణించుచుండును. పశువునకు దురద పుట్టును. ఇవి అంటువ్యాధులను వ్యాపింపజేయును.

చికిత్స

పీటి కింతవరకు సరియైన చికిత్స కుదురలేదు.

ఫినైలు 1 భాగము, నీరు 2 భాగములు కలిపి దేహమంతయు రాయవలెను.

లేక కర్పూరతైలముగాని, తారుగాని ఆయాభాగములందు రాయవలెను.

మిన్నల్లులు (hleas)

కొన్నిదూడలకు మిన్నల్లులు పట్టి బాధించును. వెండ్రుకలు రాలిపోవును. పుండ్లుపడి దూడ నాకకొనుచుండును. తుదకు ఎక్కువైనకొలది దూడచనిపోవును. ఇవి పాలదూడలకు తరచుగా పట్టుచుండును. మిన్నల్లులు చర్మమునందు రంధ్రముల జేసి గ్రుడ్డుపెట్టును. ఆగ్రుడ్లు పిల్లలై చర్మముపై దురదను పుట్టించును. ఇవి రోగములు గల పశువుర క్తమును పీల్చి యితరపశువుల దేహములలో దీనిని విడుచుటవలన అంటు వ్యాధులు కలుగుచుండును.

చికిత్స

ఫినైల్ 1 భాగము, నీరు 2 భాగములు కలిపి శరీరమునకు పట్టించుము.

లేక వేపనూనె 1 భాగము, కిరసనాయిల్ 2 భాగములు కలిపి పట్టించిన వెంటనే తగ్గును.

లేక వేపాకు నీటిలోవేసి మరగకాచి ఆనీటితో దూడను కడుగవలెను.

సంపూర్ణము

తూనికలు - కొలతలు

30 చిన్నములెత్తు—1 తులము
3 తులములు—1 ఫలము
8 ఫలములు—1 సేరు
12 తులములు—1 అర్ధసేరు
5 సేర్లు—1 వీసె

2

5 తులములు ఎత్తు—1 గిద్ద
2 గిద్దలు—1 అరసోల
2 అరసోలలు—1 సోల
2 సోలలు—1 తవ్వ
2 తవ్వలు—1 మానిక
2 మానికలు—1 అడ్డెము
2 అడ్డలు—1 కుంచము

3

60 చుక్కలు—1 డ్రామ

8 డ్రామలు—1 ఔన్సు
20 ఔన్సులు—1 పైంటు
24 ఔన్సులు—1 క్వార్టు
8 పైంట్సు—1 గాలను

4

2 పడ్లగింజల ఎత్తు—1 గ్రైయిను
20 గ్రైయినులు—1 గ్రూప్సీలు
3 గ్రూప్సీల్సు—1 డ్రాము
8 డ్రాములు—1 ఔన్సు
12 ఔన్సులు—1 పౌను
2⅔ ఔన్సులు—1 తులము
180 గ్రైయిన్సు—1 తులము
5 తులములు—1 చటాకు
16 చటాకులు—1 సేరు

N. B:- ఈ చింతామణిలో నున్న చికిత్సలుగాక ఇంకా కావలెనని కోరిక గలవారికి పశువైద్య ఔషధ యోగావళి (అను) గ్రంథము చూడుడు.

సహదేవ పశువైద్యఫార్మసీ (రిజిష్టర్డు)

ఈ అనుభవ పశువైద్య చింతామణిని చదివి అనుభవము సంపాదించిన తరువాతను, మీ గ్రామములో సరియగు మూలికలు వగైరా దొరకనప్పుడు ఈ దిగువ మందులను తెప్పించుకొని వాడుట మంచిది. శ్రీరాములుగారు వారి అనుభవముతో పరిశోధించిరి. ఈ మందులు నోరులేనిపశువులకు ఎంతో లాభకరముగానున్నవని ఆంధ్ర దేశములోని రైతు లెందరో తెలుపుచున్నారు, ఏజెన్సీలుకూడ తీసికొని డాక్టర్లవలె గ్రామాలలో పాటువడుచున్నారు గాన కావలసిన వారు ఫార్మసీవారి కేట్లాగునకు వ్రాసి సలహాలు తీసికొనండి.

ఫార్మసీ మేనేజర్, తెనాలి.

పశువైద్య ఔషధములు

1. జంతురక్షణి

కింక,వొమ్ము,గురక, తరమ, తెబ్బవాపు మున్నగునవి మీ గ్రామములో నున్నపుడు మంచి పశువులకు రోగపశువులకు ఈ రక్షణిని ఇచ్చిన చాలును. శాస్త్రసమ్మతముగా తయారైన లేహ్యము.

2. పశుబలవర్ధని

పశువులకు, గొఱ్ఱెలకు, మేకలకు, బలము, చురుకుదనము, సత్తువ కావలెనని ఈ బలవర్ధని పక్షముకోవాలు అనుపానపత్రికలో ప్రకారము వాడిన చాలును. ఎంతో మంది వాడిరి.

3. అశ్వబలవర్ధని

గుట్టములు బలియుటకు, నరపటుత్వము కలుగుటకు దీనికి మించిన మందులేదు. మసాలాతంపె బాగుగా పనిచేయును.

4. క్షీరోజన్

పాడిపశువుల రోగములకు, పాలెక్కువ యిచ్చుటకు రుచిగలుగుటకు ఈ క్షీరోజన్‌ను పక్షము దినములు వాడిన చాలును.

5. పశుమిత్ర

కడుశ్రబ్బు, అజీర్తి, కడుపునొప్పి వివిధశూలలు పగైరా వ్యాధులన్నిటికి ఈ మందు బాగుగా పనిచేయును.

6. వాతారి

శిరోవాతము, నక్క, ఎముక, కోళ్ల పక్షవాతములు పగైరా అన్నిటికి ఈ వాతారి లేగ్గించుటలో పెట్టెవది పేరు.

7. సాన్‌టాల్

మీహచురుకు, రక్తమూత్రము, అధికమూత్రము, ఉచ్చబుడ్డలోనొప్పి, శుక్లశుక్లము మున్నగు రోగములలో పనిచేయును.

8. బేల్ పౌడర్

విరేచనములు, రక్తవిరేచనములు, జిగటవిరేచనములలో ఈ పౌడర్‌ను వాడిన చాలును.

9. విబ్రో

చూడిపశువులకు పడ్చురోగములలోను, పిండ మభివృద్ధి నొందుటకు ఈ మందు బాగుగా పనిచేయును.

10. క్రిమిహర్

లేగ దూడలకు, తుక్కలకు వివిధరకముల పురుగులు మలముగుండ పడుచుండును. అట్టి పురుగులకు ఈ క్రిమిహర్ చాలును.

11. కనకాసవ

గుల్మములకు, పశువులకు వచ్చు వగర్పు, గుండెవగర్పు ఊర్ధ్వశ్వాసల నణచుటలో కనకాసవకు మించినదిలేదు.

12. ఉల్బం

పశువులకు మాని పడనప్పుడు, మేయిరాగానే త్రోసిన తరువాత ముక్కుడు గలిగినప్పుడు ఈ ఉల్బంను వాడిన ఆశ్చర్యద్భుతముగా పనిచేయును.

13. విషఘ్ని

పశువులను పిచ్చితుక్క కక్కలు కరచినపుడు విషవస్తువులు తినినపుడు ఉంగిడికి ఈ విషఘ్నిని వాడిన తగ్గును.

14. గర్భక

గొడ్డుబోతు పశువులు మరల చూడికట్టి ఈనుటకు ఈ గర్భక పెట్టినది పేరు. అనుభవయోగము.

15. అనోడైన్

చెవిలో తుమ్రపులు, చెవి వాలుడు, చెవి వాపు యున్నచోటికి బాగుగా పని చేయును.

16. గ్లయిమాల్

కాలిన పుండ్లకు, చర్మప్రపగుళ్ళకు, పాక్కిన భాగములకు పనిచేయును.

17. కార్నెక్స్

కొమ్ములు విరుగుట, పై తొడుగూడుట, కత్తిరించిన కొమ్ము గాయములకు పనిచేయును.

18. ప్రోకాల్

గోమారులు, మిన్నల్లులు, తుండీగలు పశువుల చర్మమును బాధించునపుడు ఈ తులాముపై పట్టించిన చచ్చును.

19. పశు నేత్రాంజనము నెం. 1

పువ్వులు, కంటికలుపులు, కొయ్యగండలకు బాగుగా పనిచేయును.

20. పశు నేత్రాంజనము నెం. 2

కండ్లనుండి నీరు కారుట, ఎరుపులకు, రోగపశువులకు కలికెము వేయుటకు దీనిని వాడవలెను.

21. హిలాక్

వివిధ రకముల గాయములకు, కత్తిదెబ్బలు, కాలుగొట్టు పుండ్లకు బాగుగా పనిచేయును.

22. కీటారి

తలనుసిమిరి, ఆపుసుసిమిరి, తామర ముస్నగు చర్మవ్యాధులకు పనిచేయును.

23. వెటరినరీప్లాస్టర్

అర్రు వాపులకు, పంపరకు, కల్లవాపులకు, కులిమిడికి ఈ ప్లాస్టరు బాగుగా పని చేయును.

24. స్ప్రెయిన్‌కిల్లర్

బెణుకులు, మిడిపట్టుట, వాతనొప్పులు, కీళ్ళవాపులకు, కాళ్లు పట్టుపట్టి పుంటు నపుడు ఈ తైలము బాగుగా పనిచేయును.

25. ధక్‌ధక్

పశువులు వాటి మాత్రము ఆవియే త్రాగుచు కృంచుశవుకు ధక్‌ధక్‌ను వాడిన బాగుగా పనిచేయును.

సరా:- కావలసినవారు కేట్లాగునకు వ్రాసిన ధరలు తెలుపబడును.
ఈ రీతిగనే గుట్టిములకు కూడ మందులు గలవు.

పీటిలో కొన్ని క్రెడ్‌మార్కు చేయించితిమి

ప్రింటగుచున్న గ్రంథములు

1. అశ్వవైద్య శాస్త్రము
2. పశువైద్య ఔషధ యోగావళి
3. కోళ్ల పరిశ్రమ
4. ప్రాచీన పశు సంజీవి
5. శునక వైద్యము

Printed at the Lakshmi Power Press, Tenali.